పురాతన నామ కోశం

సంకలనం

బూదరాజు రాధాకృష్ణ

సహాయకుడు

దోనెపూడి నరేష్‌బాబు



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన భవన్, 4-1-435 బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్-500 001.

PURATHANA NAAMAKOSHAM - Dr B Radhakrishna

ప్రచురణ నెం 1978

ప్రథమ ముద్రణ జులై 1996

వె. సాదా ప్రతి 100/-
లైబ్రరీ ప్రతి 150/-

ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435 విజ్ఞానభవన్ బ్యాంకు స్ట్రీట్
హైదరాబాదు - 500 001

విశాలాంధ్ర బుక్ హౌస్
విజయవాడ హైదరాబాదు, గుంటూరు విశాఖపట్నం
అనంతపురం తిరుపతి హన్మకొండ
కాకినాడ

అక్షరాలు ట్వెంటీ ఫస్ట్ సెంచరీ ఫోన్ 4066986

ముద్రితము : శ్రీ కళాంజలీ గ్రాఫిక్స్, 3-5-323 విఠల్‌వాడి
నారాయణగూడ హైదరాబాదు-500 029 * ఫోన్ . 597831

అంకితం

నన్ను పెంచి, పోషించి, చదివించిన

మాతామహి

శ్రీమతి పంగులూరు సీతారావమ్మ

మాతామహుడు

శ్రీ పంగులూరు వేంకటసుబ్బారావులకు

గ్రంథ పరిచయం

తెలుగులో పురాణనామచంద్రిక, పూర్వగాథాలహరివంటి పుస్తకాలు ఇంతకు ముందే ఉన్నాయి. వాటిలో వివరణ లెక్కువ, ఆరోపాలు తక్కువ. అవి గ్రాంథిక భాషలో ఉన్నందువల్ల ఇప్పటి వారికి అంతరుచించవు. ఆరోపాల సంఖ్య పెంచి, వివరణలను సంగ్రహించి, పాఠకులకూ, ప్రచురణకర్తకూ క్రయవిక్రయాలు అందుబాటులో ఉండేలాగు ఈ పురాతన నామకోశం సిద్ధం చేశాం. ఇందులో 7,500 పైగా ఆరోపాలున్నాయి. అకారాదిక్రమం వృత్తిపదకోశాల్లో ఉన్నట్లుంటుంది. ఒకే పేరు అనేక స్థలాలకూ వ్యక్తులకూ ఉన్నప్పుడు మిగిలిన నామాలను ఉపారోపాలుగా భావించి వాటి సంఖ్యను అంకెల్లో ఒకే ఆరోపం కింద ఇచ్చాం. ఉదాహరణకు సుమతి అనే ఆరోపం కింద అదే పేరుగల మరి పద్నాలుగురికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిని కూడా ప్రత్యేకారోపాలుగా పరిగణిస్తే ఆరోప సంఖ్య పదివేలకు చేరుతుంది. ఇంతకన్నా విపులంగా వివరణ లివ్వవచ్చు. గ్రంథం పెరుగుతుంది. ఇంకా అనేకారోపాలను చేర్చవచ్చు. గ్రంథవిస్తృతి పెరుగుతుంది. ఆయా ఆరోపాలకింద ఎంత విపుల వివరణ లిచ్చినా మూలగ్రంథాల్లోని అన్నివిషయాలనూ విశదీకరించటం సాధ్యంకాదు. ఇందులో వేదసాహితినుంచి కూడా ఆరోపాలను సమకూర్చాం.

ఈ కాలంలో ఈ పురాతన కథ లెందుకని విమర్శకులు ప్రశ్నించవచ్చు. ప్రాచీన సాహిత్యం పఠన పాఠనాల్లో ఉన్నంతకాలం ఇటువంటి గ్రంథాల ఉపయోగం ఉంటుంది. అలా జరగనప్పుడు కూడా స్వయం కృషితో ప్రాచీన గ్రంథాలను చదివే సాహిత్యాభిమాను లుంటారు. వారికిది ఎంతో కొంత తోడ్పడుతుంది. ఆయా వివరాలకు ఆధారాలేమిటో సూచించాం. ఆయాగ్రంథాల విషయసూచికల ద్వారా అవి ఎక్కడెక్కడ ఉంటాయో తెలుసుకోవచ్చు. పద్య సంఖ్య, విభాగ సంఖ్య మొదలైనవి ఇచ్చినా భిన్నకాలాల్లో భిన్నవ్యక్తులో భిన్నసంస్థలో ప్రచురించిన గ్రంథాలు అన్నీ ఒకే రకంగా ఉన్నాయని చెప్పలేం. ప్రక్షిప్తాలూ అధికపాఠాలూ తప్పవు. అందువల్ల ఆధార సూచన స్థూలంగానే చేశాం. అభినివేశమున్నవారు మూలగ్రంథ పరిశీలన చేయవచ్చు. ఇది ఎంత విపులంగా ఉన్నా ఏవిధంగానూ మూలరచనలతో పోలదు - అది అసాధ్యం.

ఈ కోశాన్ని సంప్రదించే వారికి పూర్వులు పేర్కొనే 'అధికారం'తో నిమిత్తం లేదు. ఏయే పుణ్యస్థలాలనూ, తీర్థాలనూ సేవించి ఏయే పుణ్యాలను ఎంత్సాపొంద సూచనప్రాయంగా ఇందులో ఉంది. పురాణగాథల్లో

విషయాలు ఇక్కడ లభిస్తాయి. కేవలం సాహిత్య దృక్పథమున్న వారికే ఇందులో పురాణ వ్యక్తి స్థల విశేషాదులు తెలుస్తాయి. విషయ వివరణ సాధ్యమైనంత సులభ భాషలో చిన్నవాక్యాల్లో లభిస్తుంది. సాహితీపరు లిచ్చే ప్రోత్సాహం మీద ఆధారపడి భవిష్యత్తులో దీన్ని ప్రపంచించి ప్రచురించవచ్చు.

ఈ గ్రంథ నిర్మాణంలో నాకు అనేక విధాల సాయపడిన చిరంజీవి దోనెపూడి నరేష్‌బాబుకు నా ఆశీస్సులు. గ్రంథ ప్రచురణకు అంగీకరించిన విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారికి, చక్కగా కూర్పుచేసిన ట్వెంటిఫస్ట్ సెంచరీ బిజినెస్ కమ్యూనికేషన్సు వారికీ, "ముద్రాపకులకు" నా కృతజ్ఞతలు.

సంకలనకర్త

ప్రధానాధార రచనల సంకేత వివరణ సూచిక

తెలుగు, సంస్కృతం

అగ్ని.	అగ్ని పురాణం
అధర్వ.	అధర్వ వేదం
అద్భుత.రామా.	అద్భుత రామాయణం
అ.చ.	అనిరుద్ధ చరిత్ర
అభినయపర	అభినయపర
అష్టా.	అష్టాధ్యాయి
అధ్యా.రామా.	అధ్యాత్మ రామాయణం
ఆనంద రామా.	ఆనంద రామాయణం
ఉ.రామా.	ఉత్తర రామాయణం
ఐ.బ్రా.	ఐతరేయ బ్రాహ్మణం
కంబ రామా.	కంబరామాయణం
కఠో.	కఠోపనిషత్
కథాసరి.	కథాసరిత్సాగరం
కన్యకా.	కన్యకా పురాణం
కల్కి.	కల్కి పురాణం
కాదం.	కాదంబరి
కాళికా.	కాళికా పురాణం
కాశీ.	కాశీ ఖండం
కూర్మ.	కూర్మ పురాణం
కౌ.బ్రా.	కౌషీతకీ బ్రాహ్మణం
గణేశ.	గణేశ పురాణం
గయో.	గయోపాఖ్యానం
గరుడ.	గరుడ పురాణం
గీత	గీత(భగవద్గీత)
జ్ఞా.వా.	జ్ఞాన వాసిష్ఠం
ఛాన్దో.	ఛాన్దోగ్యోపనిషత్
జగన్నాథం	జగన్నాథం
జై.భా.	జైమినీ భారతం
జై.గృ.	జైమినీయ గృహ్య సూత్రం
తు.కా.	తులా కావేరీ మాహాత్మ్యం
తైత్తి.ఆర.	తైత్తిరీయారణ్యకం
తై.సం.	తైత్తిరీయ సంహిత
తైత్తిరీయో.	తైత్తిరీయోపనిషత్
ది.చ.	దివ్య చరితం
దే.భా.	దేవీభాగవతం
దే.మా.	దేవీమాహాత్మ్యం
నాగా.	నాగానందం
నారదీయ.	నారదీయపురాణం
నిరు.	నిరుక్తం
నీ.సు.	నీలాసుందరీ పరిణయం
పంచ.	పంచతంత్రం
పం.బ్రా.	పంచవింశ బ్రాహ్మణం
పద్మ.పు.	పద్మ పురాణం
పా.సూ.	పాణినీయ సూత్రాలు
పు.నా.చం.	పురాణ నామ చంద్రిక
పూర్వ.	పూర్వ గాథా లహరి
బసవ.	బసవ పురాణం
బృహ.	బృహదారణ్యకోపనిషత్
బ్రవై. పురా.	బ్రహ్మవైవర్త పురాణం
బ్ర.భా.	బ్రహ్మ సూత్ర భాష్యం
బ్రహ్మాం.	బ్రహ్మాండ పురాణం
భగ.	భగవద్గీత
భ.ప.	భవిష్య పర్వం
భవిష్య.	భవిష్య పురాణం
భాగ.	భాగవతం
భార.	భారతం
భీమే.	భీమేశ్వర ఖండం
మత్స్య.	మత్స్య పురాణం
మను.	మనుస్మృతి
మాండూ.	మాండూక్యోపనిషత్
మార్క.	మార్కండేయ పురాణం
ముద్రా.	ముద్రారాక్షసం
యో.వా.	యోగవాసిష్ఠం
రఘు.	రఘువంశం
రామా.	రామాయణం
రుగ్వేదం	రుగ్వేదం
రు.భా.	రుగ్వేద భాష్యం
లింగ.	లింగ పురాణం
వరా.	వరాహ పురాణం
వామన.	వామన పురాణం
వాయు.	వాయు పురాణం
వా.రామా.	వాల్మీకి రామాయణం
విక్ర.చ.	విక్రమాంకదేవ చరిత్రం
విచి.రామా.	విచిత్ర రామాయణం
విష్ణు.	విష్ణు పురాణం

వేంక.	వేంకటాచల మాహాత్మ్యం
శతపథ.	శతపథ బ్రాహ్మణం
శాంభవ.	శాంభవ పురాణం
శివ.	శివపురాణం
శివ.మా.	శివపురాణ మాహాత్మ్యం
శి.మా.	శివరాత్రి మాహాత్మ్యం
శివ.సం.	శివరుద్ర సంహిత
శివలీల.	శివలీలామృతం
శి.శ.	శివస్తోత్ర శతకం
శ్రీ కాళహస్తి.	శ్రీకాళహస్తిమాహాత్మ్యం
శ్రీధరీయం.	శ్రీధరీయం
శ్వేతాశ్వ.	శ్వేతాశ్వతరోపనిషత్
సాంఖ్యా.బ్రా.	సాంఖ్యాయన బ్రాహ్మణం
సేతు.	సేతుమాహాత్మ్యం
సేతు.పురా.	సేతుపురాణం
స్కంద/స్కాంద.	స్కం(స్కాం)ద పురాణం
హరి.	హరి వంశం

ఇంగ్లీష్

C.S.L.	Classical Sanskrit Literature (A.B. Keith).
H.C.S.L.	History of Classical Sanskrit Literature.
H.S.L	History of Sanskrit Literature.
P.E.	Puranic Encyclopaedia.
S.E.D.	Sanskrit-English Dictionary (M.Williams).

పురాతన నామకోశం

అ

అకంపనుడు : 1. కృతయుగంలో ఒక రాజు. తన కుమారుడు హరి యుద్ధంలో మరణించినందుకు బాధపడుతుండగా నారదుడు వచ్చి దుఃఖోపశమనం కలిగిస్తాడు. - భార. 2.సుమాలి కొడుకు. రామ లక్ష్మణులు ఖరదూషణ త్రిశిరుల్ని సంహరించారన్న విషయాన్ని రావణుడికి చెబుతాడు. సీతాపహరణమే రామ వధకు మార్గమని చెప్పిందితడే. వేక. వికటాదులు సోదరులు. హనుమంతుడి చేతిలో మరణిస్తారు. - రామా.

అకర్కారుడు : ఒక సర్పం. కద్రువ కొడుకు. - భార.

అకూపారం : ఇంద్రద్యుమ్నమనే కొలనులో నివసించే తాబేలు. దీన్నే ఆది కూర్మమనీ అంటారు. ఇంద్రద్యుమ్నుడనే రాజు స్వర్గం నుంచి కింద పడ్డప్పుడు ఇదే గుర్తించి అతని కీర్తి గురించి చెప్తుంది. - భార.

అకృతవ్రణుడు : శాంతుడనే ముని కొడుకు. పరశురాముడి శిష్యుడు. శివుడి వల్ల వరాలు పొంది తిరిగి వస్తున్న పరశురాముడికి అడవిలో ఒక బాలుడి ఆక్రందన వినిపిస్తుంది. అక్కడకు వెళ్ళి పులి వాత పడుతున్న బాలుణ్ని రక్షిస్తాడు. ఆ బాలుడే అకృతవ్రణుడు. ధర్మరాజుకు పరశురాముడి మహిమ గురించి చెప్పిందితడే. భీష్ముడిపై పగ తీర్చుకోవడానికి ఇతడు అంబకు బాగా సహాయపడతాడు. -భార.

అకృత శ్రముడు : ఆశ్రమ జీవితం గడపడానికి స్వర్గానికి వెళ్ళిన సన్యాసుల్లో ఒకడు. భారత యుద్ధ సమయంలో భీష్ముడి దగ్గరకు వెళ్ళినప్పుడు అతడు అకృత శ్రముణ్ణి గురించి ధర్మరాజుకు చెప్తాడు. - భార.

అక్రూరుడు : 1. శ్వఫల్కుని కొడుకు. ధనుర్యాగానికి బలరామ కృష్ణుల్ని ఆహ్వానించడానికి కంసుడు అక్రూరుణ్ని పంపితే విషయమంతా కృష్ణుడికి చెప్పి, కంసుణ్ని చంపమని ప్రోత్సహిస్తాడు. - భార. 2. సత్రాజిత్తు తన కూతుర్ని శతధన్వుడి కిస్తానని మాట తప్పి కృష్ణుడికిస్తాడు. ఇది చూసి అక్రూరుడు శతధన్వుణ్ని సత్రాజిత్తు మీదకి పంపించి చంపిస్తాడు. దీంతో కృష్ణుడు శతధన్వుడి మీదకు దండెత్తి వస్తాడు. ఇతడు అక్రూరుణ్ని ఆశ్రయిస్తాడు. కానీ కృష్ణుడి మీది భయంతో అక్రూరుడు ఆశ్రయ మివ్వక పారిపోతాడు. తర్వాత కృష్ణుడు అక్రూరుడికి అభయ మిచ్చి ద్వారకకు రప్పిస్తాడు. దేవలుడు, అనుపదేవ్యుడు, దేవక, ఉపదేవకులు ఇతడి కొడుకులు.- భార.

అక్రోధనుడు : పూరు వంశ రాజు. అయుతానీకుడు కొడుకు. భార్య కరంభ. దేవాతిథికి తండ్రి.- భార.

అక్షప్రపతనం : ఆనర్త దేశంలోని ఒక ప్రదేశం. తాళకేతు, గోపతులను శ్రీకృష్ణుడిక్కడే వధిస్తాడు. - భార.

అక్షమాల : చూ. అరుంధతి.

అక్షయకుమారుడు : రావణాసురుడి కొడుకు. లంక చేరిన హనుమంతుణ్ని బంధించడానికి వచ్చి అతడి చేతిలో మరణిస్తాడు. - రామా.

అక్షయపాత్ర : అరణ్యవాసం చేస్తున్న ధర్మరాజు తనవెంట ఉన్న బ్రాహ్మణుల భోజనార్థం సూర్యుణ్ని ప్రార్థిస్తాడు. సూర్యుడు ఒక తామ్ర పాత్ర నిస్తాడు. దాంట్లో కొంచెం వండినా అక్షయమౌతుంది. దాంతో ధర్మరాజు నిరతాన్న దానం చెయ్యగలుగుతుండే వాడు.- భార.

అక్షయవటం : ఒక కొలను. పాండవులు పులస్త్యాశ్రమానికి వెళ్ళినపుడు పులస్త్యుడు భారతదేశం లోని పవిత్ర సరస్సుల గురించి చెప్తాడు. ఇది గయలో ఉంది. దీంట్లో స్నానం చేస్తే ముక్తి లభిస్తుంది. - భార.

అక్షర పురుషుడు : యుద్ధం ముందు అర్జునుడు నిస్పృహను, వైరాగ్యాన్ని వ్యక్తీకరిస్తాడు. అపుడు

శ్రీకృష్ణుడు క్షరం, అక్షరం అనే వాటి గురించి ఉపదేశిస్తాడు. ఇంద్రియగోచరమైందంతా క్షరం. వాటి వెనుక అతీతంగా ఉన్న శక్తి అక్షరం. ఈ క్షరాక్షరాలకతీతంగా ఉండే వాడే భగవంతుడైన అక్షర పురుషుడు. - భార.

అక్షసూత్ర : ఆపస్తంబుడి భార్య. ఈమె కుమారుడు కర్కి.

అక్షహృదయం · ఒక మంత్ర విద్య. ఋతుప ర్ణుడీ విద్యను నలుడికి ఉపదేశిస్తాడు. దీనివల్ల లెక్కపెట్ట కుండానే ఏవైనా ఎన్ని ఉన్నాయో చెప్పవచ్చు. దీనివల్ల కళంక విముక్తులు అవు తారు.నలుడిది నేర్చుకోగానే అతడిలో ఉన్న కలి బైట కెళ్తాడు. - భార.

అక్షితయం : మీనాక్షి, కామాక్షి, విశాలాక్షులు.

అక్షీణుడు : విశ్వామిత్రుడి కొడుకు. చూ. విశ్వామిత్రుడు.

అక్షుడు : చూ. అక్షయ కుమారుడు.

అక్షౌహిణి : సైన్యంలోని ఒక పెద్ద విభాగం. ఒక రథం, ఒక ఏనుగు, మూడు గుర్రాలు, ఐదుగురు సైనికులను కలిపి పత్తి అంటారు. మూడు పత్తులు ఒక సేనాముఖం. మూడు సేనాముఖాలు ఒక గుల్మం. మూడు గుల్మాలు ఒక గణం. మూడు గణా లొక వాహిని. మూడు వాహిను లొక పృతన. ఇట్లాంటివి చాలా కలసి ఒక అక్షౌహిణి. దీంట్లో 21,870 రథ సారథులు, అన్నే ఏనుగులు, 65,160 గుర్రాలు, 1,09,350 మంది సైనికులు ఉంటారు. - భాం.

అగజాత : చూ. పార్వతి.

అగతి : ఒక పట్టణం. లక్ష్మణుడు తన కొడుకు తక్షకుడికి దీన్ని నిర్మించి ఇచ్చాడు. - ఉ. రా.

అగస్తి : ఒకముని. బ్రహ్మశిరమనే అస్త్రప్రయో గాన్ని అగ్నివేశుడికి నేర్పాడు. అగస్త్యుణ్ణికూడా అగస్తి అని వ్యవహరిస్తారు.

అగస్త్యకూటం : అగస్త్యుడు తపస్సు చేసిన ప్రదేశం.

అగస్త్య తీర్థం : పంచ తీర్థాలలో ఒకటి. మిగతా నాలుగు సౌభద్ర, పులోమ, కారంధమ, అతిపావన తీర్థాలు. - భార.

అగస్త్యపర్వతం : దక్షిణ భారతదేశంలోని కాలంజర పర్వతాల్లో ఒకటి. ఇక్కడే అగస్త్య కూటముంది.

అగస్త్య సరస్సు : అగస్త్య తీర్థానికి ఇంకొక పేరు.

అగస్త్యాశ్రమం : 1. పంచవటి దగ్గర ఉంది. నాసిక్‌కు ఇరవై నాలుగు మైళ్ళ దూరంలో ఆగ్నేయదిక్కులో ఉంది. దీన్నిప్పుడు అగ స్త్యగిరి అంటున్నారు. పాండవులు దీన్ని దర్శించారు.- భార. 2. ప్రయాగ దగ్గర ఒక అగస్త్యాశ్రమముంది. లోమశుడితో కలిసి ధర్మ రాజిక్కడ కొన్నాళ్ళున్నాడు. రామలక్ష్మణులు దీన్ని దర్శించారు. - రామా.

అగస్త్యభ్రాత : అగస్త్యుడి సోదరుడు. ఇతడికి తల్లి గర్భంలోనే జ్ఞానం కలిగింది. కాబట్టి వ్యవ హారానికి అనర్హుడని వ్యవహారనామం పెట్టలేదు. అరణ్యవాసం చేస్తున్న రామలక్ష్మణులు ఇతడి ఆశ్రమాన్ని దర్శిస్తారు. రామాయణంలో ఎక్కడా ఇతడి పేరు చెప్పలేదు.- పు.నా.చ.

అగస్త్యుడు : మిత్రావరుణులు ఊర్వశిని మోహిం చడం వల్ల అగస్త్యుడు, వశిష్ఠుడు పుట్టారు. అస్త్రవిద్యలో ఇతడు ప్రవీణుడు. అడవుల్లో సంచరిస్తున్న ఇతడికి తలకిందులుగా వేలాడు తున్న తన పితరులు కన్పించి సంతానాన్ని పొందమంటారు. అప్పుడు విదర్భరాజు కో కన్యను ప్రసాదించి తానే ఆమెను వివాహమాడి సంతానాన్ని పొందగోరతాడు. ఆమె ఆభరణాలు, వస్త్రాలు కోరుతుంది. అగస్త్యుడు డబ్బు కోసం శ్రుతపర్వుడు, ప్ర(బ్ర)ధ్నశ్వుడు మొదలైన వాళ్ళ దగ్గర కెళ్తా చివరికి ఇల్వలుడి దగ్గరకు వెళ్ళి

అతడు చేసే మోసాన్ని గ్రహించి వాతాపిని సంహరించి ఇల్వలుడి దగ్గర ధనం తీసుకెళ్తారు. తర్వాత వీరికి దృఢస్యుడనే కొడుకు పుడతాడు. అగస్త్యుడు వింధ్య గర్వభంగం చేస్తాడు. నహుషుణ్ణే సర్పంగా మారమని శపిస్తాడు. కాలకేయులు సముద్రంలో దాక్కుంటూ దేవతల్ని బాధిస్తున్నందువల్ల అగస్త్యుడు సముద్ర జలాన్నంతా తాగుతాడు. కవేరతనయ (కావేరి) అనే ఆమెను కూడా వివాహమాడతాడు. రాముడికి ఆదిత్యహృదయాన్ని బోధిస్తాడు. మణిమానుడనే గంధర్వుణ్ణే మానవుల చేతిలో మరణిస్తారని శపిస్తాడు.

అగ్గి : చూ. అగ్నిదేవుడు.

అగ్గికంటి : శివుడు.

అగ్గిచూలి : కుమారస్వామి.

అగ్ని : 1. శుచిష్మతి విశ్వానరుల కొడుకు. అందుకే వైశ్వానరు డన్నారు. 2. ఒక వసువు శాండిలీ ప్రజాపతుల పుత్రుడు. 3. అష్టదిక్పాలకులలో ఒకడు. పంచభూతాల్లో ఒకడు. శ్రీరాముడికి మాయా సీత నిచ్చాడు. - దే.భా. 4. శ్వేతికి అనే రాజర్షి హవనం వల్ల అగ్నికి మాంద్యం పట్టుకుంది. ఖాండవ దహనంతో ఇది పోతుంది. దుర్యోధనుడనే మను వంశపు రాజు కూతురు సుదర్శనను చూసి మోహించి సుదర్శనుడనే పుత్రుణ్ణి కంటాడు. ఇంద్రాగ్నులు కలిసి శిబి దానశీలతని పరీక్షిస్తారు. భృగు మహర్షి అగ్నిని 'సర్వభక్షకుడవు కమ్మని' శపిస్తాడు. ఇతని భార్య స్వాహా దేవి. అగ్ని ముని పత్నులను మోహించినపుడు ఆమె వారి వారి వేషాల్లో భర్తతో సంగమిస్తుంది. ఆమెకు కుమారస్వామి జన్మిస్తాడు. అగ్ని సముద్రంలో, అరటి చెట్లో, శమీవృక్షంలో దాక్కుంటాడు. అందుకని వీటికి పవిత్రత కలిగింది. అగ్ని శమీవృక్షం నుంచి పుట్టాడని చెప్పడం కూడా ఇందువల్లే. - భార.

అగ్ని కుమారుడు : కుమార(సుబ్రహ్మణ్య) స్వామి పేరు.

అగ్నికేతుడు : రాక్షసుడు. రావణుడి స్నేహితుడు. రాము డితణ్ణే వధిస్తాడు.

అగ్నిచయనం : ఒక యజ్ఞకర్మ. తపుడి కొడుకులు యజమానుల యజ్ఞఫలాలను అపహరిస్తూండటంతో వారి శాంతి కోసం యాగాల్లో ఈ కర్మ చేస్తుంటారు.

అగ్నితీర్థం : గంగానదిలో ఒక తీర్థం. అగ్నికి అగ్రజుడైన జాతవేదుణ్ణే మధువు అనే రాక్షసుడు సంహరిస్తాడు. దానిని తెలిసికొన్న అగ్ని గంగానదిలో దాక్కొంటాడు. దేవతలందరూ స్తుతించిన తర్వాత బైటకు వస్తాడు. అదే అగ్నితీర్థం. - బ్ర.వై.

అగ్నిదత్తుడు : చూ. దేవదత్తుడు.

అగ్నిదేశ్యుడు : ఇతడి వల్లే ద్రోణాచార్యుడు ధనుర్విద్యాపారంగతు డయ్యాడు.

అగ్నిదైవత్యం : కృత్తికా నక్షత్రం. మునిపత్నులు అగ్నితో వ్యభిచరించారన్న అపవాదు విని మునులు తమ భార్యల్ని వదిలేస్తారు. మునిపత్నులు తమను పుణ్య స్థానంలో నిల్పమని కుమారస్వామిని ప్రార్థిస్తారు. కుమార స్వామి ఇంద్రుడి సలహా ప్రకారం వీరిని అభిజిత్తు అనే నక్షత్ర స్థానంలో ఉంచుతాడు. వీరిని అగ్నిదైవత్యమనే నక్షత్రం చేసి అక్కడ పెట్టడం వల్ల దీనికీ పేరొచ్చింది. - భార.

అగ్నిద్యోతనుడు : రుక్మిణి తనను వివాహం చేసుకొనమని కృష్ణుడికి ఇతని ద్వారానే వర్తమానం పంపిస్తుంది. - భాగ.

అగ్నిధార (తీర్థం) : గౌతమ వనానికి దగ్గరున్న ఒక పవిత్ర స్థలం. - భార.

అగ్నిపుడు : వేదనిధి అనే బ్రాహ్మణుడి కొడుకు. ఐదుగురు గంధర్వ కన్య లితణ్ణే వివాహమాడమని కోరతారు. ఇతడు కోపించి వారిని పిశాచాలుగా మారుస్తాడు. లోమశుడి

సలహా ప్రకారం వారు ప్రయాగలో స్నానం చేసి పిశాచత్వాన్ని పోగొట్టుకొంటారు. లోమశుడి సలహా ననుసరించి అగ్నిపుడు ఈ ఐదుగురినీ వివాహమాడతాడు. - పద్మ.పు.

అగ్నిపురం : నర్మదానది తీరాన ఉన్న ఒక పుణ్య తీర్థం - భార.

అగ్నిపురాణం : అష్టాదశ పురాణాల్లో ఒకటి. ఆగ్నేయ పురాణమనీ అంటారు. అగ్ని దీన్ని ఋషులకు, దేవతలకు, వశిష్ఠుడికి చెప్తాడు. మార్గశిర మాసంలో పౌర్ణమినాడు దీన్ని బ్రాహ్మణుడికి దానమివ్వడం మంచిది. దీంట్లో 420 అధ్యాయాలున్నాయి. ఇది విజ్ఞానసర్వస్వం వంటిది.

అగ్నిపూర్ణుడు : సూర్య వంశపు రాజు. సుదర్శనుడి కొడుకు. ఇతడి కొడుకులు శీఘ్రుడు, మరులతో సూర్య వంశం ఆగిపోయింది.

అగ్నిబాహుడు : మొదటి మనువు కొడుకు.

అగ్నిభువు : కుమారస్వామి.

అగ్నిమిత్రుడు : 1. పైలుని శిష్యుడైన బాష్కలుని శిష్యుడు. ఋగ్వేదసంహితను ఉపదేశం పొందుతాడు. - భాగ. 2. శృంగుడనే రాజ కుమారుడు. ఇతడి కుమారుడు సుజ్యేష్ఠుడు.- భాగ. 3. కాళిదాసు మాళవికాగ్ని మిత్ర కావ్య నాయకుడు. శుంగ వంశపు రాజు. పుష్యమిత్రుడి కొడుకు. - మాళ.

అగ్నిముఖుడు : ఒక రాక్షసుడు. మాయకూతురికి, శూరపద్మాసురుడికి ఇతడు పుడతాడు. - స్కాంద.

అగ్నిలోకం : మహా మేరువు మీద ఉన్న దేవలోకాల్లో ఒకటి. ఇంద్ర, యమ, శివ, కైలాస, సత్య, వైకుంఠ లోకాలు కూడా ఈ పర్వతం మీదే ఉన్నాయి. - దే.భా.

అగ్నివర్చస్సు : సూతుడి శిష్యుడు. గొప్ప పౌరాణికుడు.

అగ్నివర్ణుడు : 1. కల్మాషపాదుని పౌత్రుడైన సుదర్శనుడి పుత్రుడు. - రామా. 2. రఘు వంశ రాజు. స్త్రీలోలుడు. భోగపరాయణుడు. పుష్యుని పౌత్రుడైన సుదర్శనుడి పుత్రుడు. - భాగ.

అగ్నివేశుడు : ఒక ముని. 'బ్రహ్మశిర' మనే అస్త్ర ప్రయోగం నేర్చుకొన్నాడు. ద్రోణ, ద్రుపదులకు గురువు. అగస్త్యుడి మంచి విలువిద్య నేర్చుకొన్నాడు.- భార

అగ్నిశిఖ : వర రుచి తండ్రి. ఇతణ్ని సోమదత్తుడనీ అంటారు. -కథాసరి.

అగ్నిశిర స్తీర్థం : యమునానది తీరంలోని ఒక పుణ్యక్షేత్రం. సహదేవుడిక్కడ యాగం చేశాడు. - భార.

అగ్ని శౌచం : నలుడికి కర్కోటకు డిచ్చిన మాయా వస్త్రం. కర్కోటకుడి కాటు వల్ల నలుడికి వికృత రూపం వస్తుంది. ఈ వస్త్రం కప్పుకున్నప్పుడు స్వస్వరూపం వస్తుంది. - కథాసరి.

అగ్నిష్టుతుడు : అగ్ని సోముడనీ అంటారు. చాక్షుష మనువు, నడ్వల ల కొడుకు. -అగ్ని.

అగ్నిష్వాత్తులు : మరీచి పుత్రులు. ఒక పితృదేవతా గణం. -భార.

అగ్నిసంభవుడు : సూర్య వంశపు రాజు. ఉపగుప్తుడి కొడుకు.

అగ్ని సోముడు : అగ్నిదేవ, సోమదేవుల సంగమం వల్ల పుట్టిన వాడు. హవిస్సులు స్వీకరించే వాళ్ళలో ఇతడొకడు.

అగ్ని సోమసులు : అగ్ని, సోముడు. భాను (దనిశ) అగ్నులకు ఇద్దరు కొడుకులు. అగ్ని, సోముడు. వీళ్ళిద్దర్నీ కలిపి అగ్నిసోమసులంటారు.

అగ్నిస్తంభం : అగ్నికి కాల్చే శక్తిని కోల్పోయేట్టు చేసే మంత్రం.

అగ్నిస్థలి : మా.. పుమూచవుడు.

అగ్నిహోత్రం : అగ్ని దేవుడికిచ్చే ఉపహారం. ఇది నిత్యం, కామ్యం అని రెండు రకాలు.

అగ్నీధ్రుడు : బర్హిష్మతి, ప్రియవ్రతుల పది మంది కొడుకుల్లో ఒకడు. వారికి ఊర్జస్వతి అనే కూతురు కూడా ఉంది. ఇతడు పూర్వచిత్తిని వివాహ మాడతాడు. వీరికి తొమ్మిది మంది సంతానం. వీరిలో కురు వున్నాడు. కురు వంశం ఇక్కడినుంచే ప్రారంభమైంది. జంబూద్వీపాన్ని అగ్నీధ్రుడు చాలా కాలం పరిపాలించాడు. – దే.భా. ఇతడు తపస్సు చేస్తుంటే బ్రహ్మ విప్రచిత్తిని పంపిస్తాడు. ఇతడా మోహంలో పడి ఆమెను వివాహమాడతాడు. – భాగ.

అగ్రజన్ముడు : బ్రహ్మ.

అగ్రణీ : ఒక అగ్ని. నిశాదేవి, భానుల ఐదోకొడుకు. – భార.

అగ్రయణి : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. ఇతడిని అనుయాయి అనీ అంటారు.– భార.

అగ్రయాయి : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. ఇతడికి అనుయాయి అనే పేరు కూడా ఉంది. భార.

అగ్ర సంధని : మనుషుల పాప పుణ్యాల్ని నమోదు చేసే యముడి పుస్తకం.

అగ్రహుడు/అగ్రహ : భానువనే అగ్ని కొడుకు. ఇతడి తల్లి సుప్రజ. చాతుర్మాసిక యజ్ఞంలో ఇతడు ఎనిమిది రకాల హవిస్సుల్ని స్వీకరిస్తాడు. – భార.

అఘమర్షణం : ఒక తీర్థం. ఇక్కడే దక్షుడికి విష్ణువు ప్రత్యక్షమై అసిక్నిని భార్యగా ఇస్తాడు. – భాగ.

అఘమర్షణ సూక్తం : ఋగ్వేదంలోని ఒక ఋక్కు. నీటిలో ఉండి దీన్ని మూడు సార్లు ఉచ్చరిస్తే సర్వపాపాలు నివారమౌతాయి.

అఘాశ్వుడు : ఒక రాజర్షి. – ఋగ్వేదం.

అఘాసురుడు : చూ. అఘుడు.

అఘుడు : రాక్షసుడు. కంసుడి అనుచరుడు. శ్రీకృష్ణుని సంహరించమని కంసుడు పంపితే గోకులానికి వెళ్ళి సర్పాకారంలో శ్రీకృష్ణుని వధించాలని ప్రయత్నించి అతడి చేతిలో మరణిస్తాడు. ఇతడు పూతన, బకాసురుల సోదరుడు. – భాగ.

అంగకర్మ : రంగస్థలం మీది అభినయ విశేషాలు. ఇవి రెండు రకాలు. తల మొ॥వాటితో వ్యక్తపరిచే వాటిని అంగ కర్మ లంటారు. కనుబొమలు మొ॥వాటితో వ్యక్తకపరిచే వాటిని ప్రత్యంగ కర్మ లంటారు. – అగ్ని.

అంగజుడు : చూ. మన్మథుడు.

అంగదపురం : లక్ష్మణుడి కుమారుడు అంగదుడు నిర్మించిన పట్టణం. – రామా.

అంగదుడు : 1. లక్ష్మణుడి కుమారుడు. ఇతనిని, ఇతని సోదరుడైన చంద్రకేతుని పశ్చిమ దేశాలకు రాజులుగా చేశారు. ఇతని నగరం అంగదపురం. – రామా. 2. ఒక వానరుడు. వాలి, తారల పుత్రుడు. కిష్కింధకు సుగ్రీవుడు రాజైనపుడు ఇతడు యువరాజయినాడు. సీతను వెదకడానికి దక్షిణ దిశకు వెళ్ళాడు. సముద్రాన్ని దాటలేనని చింతించి, ప్రాయోపవేశం చెయ్యబోతాడు. రాముడు రావణుడి దగ్గర కితణ్నే రాయబారిగా పంపుతాడు. యుద్ధంలో రావణుడి సేనాపతి మహాకాయుణ్నే ఇతడు చంపుతాడు. రావణుడు చేస్తున్న హోమాన్ని ధ్వంసం చేస్తాడు. సుగ్రీవుడు అయోధ్యకు చేరిన తరువాత ఇతడు కిష్కింధకు రాజవుతాడు.– రామా. 3. ఇతడు కృష్ణావతారకాలంలో బోయవాడై జన్మిస్తాడు. ఇతడు వేసిన బాణాలే కృష్ణ నిర్యాణానికి కారణమవుతాయి. నిష్కారణంగా రామావతార సమయంలో వాలిని చంపిన పాపం ఈ విధంగా తొలగిపోయింది. – జగన్నాథ మాహాత్మ్యం.

అంగదేశం : 1. సరయూ గంగా నదులు కలిసే చోట ఉన్న దేశం. పూర్వం శివుడు దగ్ధం చేసిన మన్మథుడి అంగాలు బూడిదై ఇక్కడ పడ్డాయి. కాబట్టి దీనికీ పేరు వచ్చింది.– రామా. 2. చూ. అంగ రాజు.

అంగన : ఉత్తరపు దిక్కున ఉన్న ఆడ ఏనుగు.

అంగ ప్రదక్షిణ : దేవాలయం చుట్టూ రథంతో ప్రదక్షిణం చెయ్యడం.

అంగ మలజం : ఒక దేశం. రామ లక్ష్మణులు విశ్వామిత్రుడితో తాటకి ఉండే అడవిలో ప్రవేశించారు. అప్పుడు విశ్వామిత్రుడు వారి ప్రశ్నలకు సమాధానం చెప్తూ పూర్వం ఈ ప్రదేశాన్ని అంగ మలజమనే వారని చెప్తారు. దీన్ని మలజమనీ అంటారు. - వా.రామా.

అంగ మొల వేల్పు : చూ. శివుడు.

అంగరాజ వంశం : అంగ వంశం తుర్వసుడితో ప్రారంభమౌతుంది. ఇతడు యయాతి కొడుకు. యదువు, తుర్వసుడు, ద్రుహ్యుడు, అనుద్రుహ్యుడు ఇతడి సోదరులు. పృథుసేనుడితో ఈ వంశం ముగుస్తుంది.-అగ్ని.

అంగరాజు : 1. బలి అనే రాజ కుమారుడు. ఇతడి తల్లి సుదేష్ణ. ఈమె భర్తృవియోగం వల్ల దీర్ఘతముడు కారణంగా ఇతడిని పొందింది. ఇతడు రాజ్యం ఏలాడు. ఇతడు పాలించిన దేశమే అంగదేశం. 2.చూ. కర్ణుడు.

అంగవాహుడు : వృష్ణి వంశపు రాజు. ధర్మరాజు రాజసూయానికి వస్తాడు. - భార.

అంగారకుడు : 1. ఏకాదశ రుద్రులలో ఒకడు. 2. నవగ్రహాల్లో ఒకడు. భూదేవి విష్ణుమూర్తిని కామించి స్త్రీ రూపం ధరించి తన కోరిక తీర్చమంది. విష్ణుమూర్తి అంగీకరించాడు. భూదేవి పవడపు రూపంలో ఒక బీజాన్ని విడిచింది. దాన్నుంచి అంగారకుడు పుట్టాడు.- బ్ర.వై. ఒకసారి విష్ణువు స్వేదబిందు వొకటి భూమిమీద పడింది. దాన్నుంచి లోహితాంగుడనే వాడు పుట్టాడు. ఇతడు తపస్సు చేసి బ్రహ్మను మెప్పించి గ్రహమయ్యాడు. ఇతడే అంగారకుడు - పద్మ. దాక్షాయణి ఎడబాటు వల్ల శివుడు విలపిస్తున్నాడు. అప్పుడతని శరీరం నుంచి ఒక స్వేదబిందువు రాలింది. దాన్నుంచి లోహితాంగుడు పుట్టాడు. ఇతణ్ని భూదేవి కొడుకుగా స్వీకరించింది.ఇతడే అంగారకుడు. 3. పంది అవతారాన్నెత్తిన రాక్షసుడు. కూతురు అంగారవతి చేతిలోనే మరణిస్తాడు. ఆమె భర్త మహేంద్రవర్మ (చండ మహాసేనుడు). వీరి కూతురు వాసవదత్త. - కథాసరి. 4. జయద్రథుడి కొడుకు. సౌవీర రాకుమారుడు. - భార. 5. మంగళమనే గ్రహాన్ని కూడా ఈ పేరుతో పిలుస్తారు. - భార. 6. సూర్యుడి 108 కొడుకుల్లో ఒకడు. - భార.

అంగారపర్ణుడు : ఒక గంధర్వుడు. కుబేరుడి మిత్రుడు. ద్రుపద నగరానికి పోతున్న పాండవులతో గొడవ పెట్టుకొని అర్జునుడితో యుద్ధం చేసి ఓడిపోతాడు. తర్వాత అర్జునుడి బలపరాక్రమాలకు మెచ్చి చాక్షుషి అనే గంధర్వ విద్యనుపదేశించి స్నేహాన్ని కోరతాడు. యుద్ధంలో అర్జునుడు దగ్ధం చేసిన రథాన్ని తన మహిమతో తిరిగి నిర్మిస్తాడు. అప్పట్నుంచి చిత్రరథుడని పేరు మార్చుకున్నాడు. ధౌమ్యుణ్ని పురోహితుడిగా తీసుకొమ్మని పాండవులకు చెప్పిందితడే.

అంగారం : ఒక దేశ పరిసర ప్రాంతం.- భార.

అంగారవతి : చూ. అంగారకుడు.

అంగారుడు : ఒక రాజు. మాంధాత ఇతణ్ని ఓడిస్తాడు. - భార.

అంగాలమ్మ : శివుడి సేవకుడు వీరభద్రుడి భార్య. ఈమె ఎడమ చేతిలో ఒక తాడు ఉంటుంది. దాంతో ప్రాణాల్ని బైటకు లాగుతుంది.

అంగిరసుడు : 1. ఒక ముని. ప్రసిద్ధోపాస్యభూతమైన ముఖ్య ప్రాణాన్ని ఆత్మదృష్టితో ఉపాసన చేశాడు. అందు వల్ల ముఖ్యప్రాణాన్ని ఆంగిరస ముని రుషులు భావిస్తారు. -చాన్దో. 2. ఆగ్నేయా ఊరువుల కుమారుడు.- మత్స్య. 3. పథ్యుని శిష్యుడు. అథర్వ వేదం పఠించాడు.- భాగ. 4. చూ.

అంగిరుడు 5 బ్రహ్మ మానస పుత్రుడు అగ్ని తన రూపాన్ని ఉపసంహరించుకొని తపస్సు చేస్తున్నపుడు బ్రహ్మ ఇతణ్ణే అగ్నిస్థానంలో నిల్పాడు పదవీ వ్యామోహంతో అగ్ని తపస్సు మాని వచ్చి అంగిరసుణ్ణి చూసి చింతిస్తాడు అంగిరసుడు అగ్ని పదవిని అతని కిచ్చి తన కుమారుడుగా ఉండటానికి అంగీకరిస్తాడు ఇతడి భార్య శివ (శ్రద్ధ) ఇతడికి బృహత్కీర్తి బృహజ్జ్యోతి బ్రహ్మదృష్టి బృహన్మనసుడు బృహస్పతి సంవర్తనుడు ఉతథ్యుడు ఆంగిరసుడు బృహన్మంతుడు బృహద్భానుడు అనే పుత్రులూ భానుమతి రాక సినీవాలి గుహ అర్చిష్మతి మహిష్మతి మహోద్యుతి యోగసిద్ధి అనే పుత్రికలూ ఉన్నారు – భార –

అంగిరసులు : 1 మునులు సత్రయాగం చేస్తూ ఆరవ రోజున అర్హకర్మలు తోచక మూఢులైనారు వారికి నాభాగుడు వైశ్వదేవ సూక్తాలు రెండు తెలిపాడు మునులు సంతోషించి స్వర్గానికి పోతూ సత్ర పరిశిష్ట ధనాన్ని ఇతని కిచ్చారు – భాగ 2 అంబరీషుడి మనుమలు హరితుని కుమారులు వీళ్ళు నాగలోకానికి వెళ్లి పాముల్ని బాధిస్తుండే వాళ్లు నాగులు పురుకుత్సుని ప్రార్థించగా అతడు వీళ్ళను నాగలోకం నుంచి వెళ్ళగొట్టాడు – విష్ణు

అంగిరుడు . ఉల్ముకుని కుమారుడు అంగుని తమ్ముడు ఇతని భార్య స్మృతి

అంగిరోభవుడు . క్షత్రివానుడనే రుషి – దుర్వేదం

అంగుడు : 1 ఊరుని కొడుకు ఇతని భార్య సునీథ యాగాలు దానధర్మాలు చెయ్యడంలో ప్రసిద్ధి చెందాడు దైవ బ్రాహ్మణ భక్తి ఎక్కువ – విష్ణు భార 2 దధివాహనుడి కొడుకు అపుత్రకుడని ఇతడి యాగానికి దేవతలు రాలేదు అందుకని పుత్రేష్టి చేసి వేనుడు అనే కొడుకును పొందాడు ఇతడు బ్రాహ్మణ వైదిక కర్మ ద్వేషి వేనుడి వల్ల వచ్చే అపకీర్తి సహించలేక అంగుడు పారిపోయాడు – భాగ

అచల : కుమారస్వామి మాతృగణంలోని ఒక స్త్రీ – భార

అచలుడు : 1 గాంధార రాజు సుబలుడి కొడుకు శకుని సోదరుడు నైపుణ్యం గల సారథి ఇతడి సోదరుడు వృషకుడు భారత యుద్ధంలో వీరిద్దర్నీ అర్జునుడు సంహరిస్తాడు – భార 2 ఒక ఎద్దు పేరు స్కందుడి పారిషదుల్లోనిది – భార 3 విష్ణుమూర్తి సహస్ర నామాల్లో ఒకటి – భార

అచ్యుతుడు · చూ విష్ణువు.

అచ్ఛోదం : ఒక కొలను సోమకులనే వారి మానస పుత్రిక పితరులను చూడాలనే ... ఆకాశం లో వెళ్తున్న (అ)మావసు అద్రికలే తన పితరులని భ్రమించి పైకెగురుతుంది వ్యత్యస్తమైన పని చెయ్యడం వల్ల పాపం వచ్చి కింద పడబోతుంది తండ్రులు రక్షిస్తారు కానీ కర్మఫలం అనుభవించడానికి మత్స్యయోనిలో పుట్టి పరాశర శంతనుల వల్ల సంతానాన్ని పొందుతుంది ఈమే మత్స్యగంధి – బ్రహ్మ

అచ్యుతాయువు · కౌరవ పక్షాన పోరిన యోధుడు ఇతడు శ్రుతాయువు సోదరుడు వీరిద్దర్నీ అర్జునుడు సంహరిస్తాడు – భార

అజకాశ్వుడు : పూరు వంశపు రాజు జహ్నువు కొడుకు – అగ్ని

అజకుడు 1 జహ్నుడి కొడుకైన సునహుడి పుత్రుడు ఇతడి కొడుకు బలకాశ్వుడు బ్రహ్మ 2 ప్రద్యోతనులనే రాజులలో ఒకరు ప్రద్యోతుడి కొడుకైన శాఖీయూపుని పుత్రుడు ఇతడి కొడుకు నందివర్ధనుడు – బ్రహ్మ 3 కశ్యప దనుల కొడుకు వృషపర్వుడి సోదరుడు – భార

అజగరుడు ప్రహ్లాదుడికి శమం వచ్చే విధానాన్ని పరమహంస ధర్మాన్ని కావేరీ తీరంలో తెల్పిన బ్రాహ్మణుడు నిత్యతృప్తి శౌచనిరతి తాల్మి

పడేసి వెళ్ళారు. భటు లితన్ని బంధిస్తారు. శూలంతో గుచ్చి బాధిస్తారు. తర్వాత తప్పు తెలిసికొని శూలం తీసేద్దామను కుంటారు. కానీ అది రాదు. పై కొన (అణి) అలానే ఉంటుంది. అందుకని అణీ మాండవ్యుడన్నారు. ఇతడు 12 ఏళ్ళ వరకు పిల్లలు చేసే పాపాలకు ప్రాయశ్చిత్తముండదని శాసిస్తాడు.- భార.

అణువు : శుకుడి అల్లుడు. శుకుడి కూతురు కీర్తి. ఇతడు దిగ్భ్రాజుడి కొడుకు. - దే.భా.

అణుహుడు : విభ్రాజుడి కొడుకు. శకున కూతురైన కీర్తిమతిని వివాహమాడతాడు. - భార.

అణుహుడు : ఒక రాజు.- భార.

అతనుడు : మన్మథుడు.

అండ కటాహం : బ్రహ్మాండం. విశ్వం. దీంట్లోనే భూలోక, భువర్లోక, స్వర్లోక, మహ ర్లోక, జనలోక, తపోలోక, సత్యలోక, పాతాళ, రసాతల, మహాతల, తలాతల, సుతల, వితల, అతలా లనే పద్నాలుగు లోకా లున్నాయి.

అండం : విశ్వావిర్భావాన్ని గురించి నైమిశార ణ్యంలో సూతుడు మునులకు చెప్తూ గాఢాం ధకారంలో అండం ప్రత్యక్షమైందని చెప్తాడు.- భార.

అతలం : పాతాళంలోని ఏడు విభాగాల్లో ఒకటి - దే.భా.

అతికాయుడు : మధు కైటభులు ఇరుడు, అతికాయులుగా జన్మిస్తారు. రావణుడు కుబే రుణ్ణి జయించి వస్తూ మయూరగిరిలో కొందరు కన్యల్ని చూసి మోహిస్తాడు. వాళ్ళలో చిత్రాంగదుడి భార్య చిత్రాంగితో రమిస్తాడు. ఆమె ఒక బాలుణ్ణి కని రావణుడికిచ్చి వెళ్తుంది. ఇతడే అతికాయుడు. ఇతడు లక్ష్మణుడి చేతిలో మరణిస్తాడు.- కంబ. రామా.

అతిచాంద్రుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. ఇంద్రుడు.

అతిథి : 1. పూర్వం అతిథి సత్కారాన్ని ఒక యజ్ఞంగా పరిగణించేవారు. మనుస్మృతిలో దీన్ని కాదని చేసిన మంచి పనులెన్నైనా వ్యర్థమని ఉంది. భోజన సమయంలో బ్రాహ్మణుడింటికి వచ్చినా వైశ్య, శూద్రులు వారిని తప్పక ఆద రించాలి. - మనుస్మృతి. 2. కుశుడి కొడుకు. ఇతడి కొడుకు నిషధుడు. ఇతడి పట్టాభిషేక సమయంలో చెరలో నున్న వారితో పాటు పంజరాల్లో ఉన్న పిట్టల్ని కూడా విముక్తుల్ని చేయించాడు. - రఘు.

అతిధన్వుడు : శునకర్షి వంశం లోని వాడు. శిష్యుడైన శాండిలుడితో ఈ సంతతి వారు ఎంతవరకు ఉద్గీథ విద్యను నేర్చుకొంటారో అంత వరకు మహైశ్వర్యంతో ఉంటారని చెబుతాడు.- ఛాన్దో. ఉ.

అతిథిగ్వుడు : ఋగ్వేదంలోని రాజు. ఇతడినే 'దివోదాసు' అంటారు. చాలామంది రాక్షసులతో పోరాడాడు. ఒక సారి రాక్షసులకు భయపడి నీటిలో దాక్కుంటాడు. - ఋగ్వేదం.

అతిబల, బల : మంత్రాలు. బ్రహ్మ సంతానం. వీటిని పఠిస్తే ఆకలి, దప్పి, మార్గాయాసం ఉండదు. జ్ఞానం కలుగుతుంది. వీటిని విశ్వా మిత్రుడు రామలక్ష్మణులకు ఉపదేశించాడు. - రామా.

అతిబాహుడు : ప్రధ, కశ్యపుల కొడుకు. గంధర్వుడు హాహా హూహూ, తుంబురు లితడి సోదరులు. - భార.

అతిభీముడు : అగ్నులలో ఒకడైన తపుడి కొడుకుల్లో ఒకడు. - భార.

అతిమన్యుడు : మనువు పదిమంది కొడుకుల్లో ఒకడు.

అతియముడు : వరుణుడు స్కందుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. వేరొకడు యముడు - భార.

అతిరథుడు : 1. మతినారుడి కొడుకు. భార. 2. సత్యకర్ముడి కొడుకు. ధృతరాష్ట్రుడి

మిత్రుడు నదిలో కొట్టుకొని వస్తున్న కర్ణుణ్ణి తీసుకవచ్చి పెంచుతాడు ఇతడి భార్య రాధ
భాగ

అతిరాత్రుడు : చాక్షుష మనువు కుమారుడు
మత్స్య

అతిలోముడు : శ్రీకృష్ణుడు వధించిన రాక్షసుల్లో ఒకడు - భార

అతివర్చసుడు : స్కందుడికి హిమవంతుడిచ్చిన ఇద్దరి అనుచరుల్లో ఒకడు రెండో వాడు సువర్చసుడు - భార

అతిశృంగుడు : స్కందుడికి వింధ్య ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు రెండో వాడు ఉచ్ఛృంగుడు - భార

అతిషండుడు బలరాముడు అనంతుడి వేషంలో పాతాళానికి వెళ్ళాడు అప్పుడతన్ని ఆహ్వానించిన వారిలో ఒకడు అతిషండుడు - భార

అతిసారుడు : వితంతువి పుత్రుడు ఇతడు ఇతని సోదరులు కూడా అజిత అనే ఆమెనే వివాహమాడారు - భార

అతిస్థిరుడు . స్కందుడికి మేరువు బహూకరించిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు రెండో వాడు స్థిరుడు - భార

అత్రి 1 బ్రహ్మ మానస పుత్రుడు సప్తర్షుల్లో ఒకడు ప్రజాపతుల తండ్రి అనసూయ భర్త అత్రి పుత్రుల కోసం తపస్సు చేస్తుంటే త్రిమూర్తులు ప్రత్యక్షమై మా కళలతో నీకు సంతానం కలుగుతుందని వరమిస్తారు బ్రహ్మ వల్ల చంద్రుడు విష్ణ్వంశ వల్ల దత్తాత్రేయుడు శివుడి అంశ వల్ల దుర్వాసుడు పుడతారు - భాగ. దేవాసుర యుద్ధసమయంలో అత్రి సూర్య చంద్రులుగా మారతాడు యుద్ధానంతరం రాముడయోధ్యకు వచ్చేటప్పుడు అతణ్ణే దర్శించాడు 2. శుక్రాచార్యుడి కొడుకు అత్రి కూడా పురాణాల్లో కనిపిస్తాడు. భార. 3 శివుడి కున్న మరో పేరు అత్రి - భార

అదితి : దక్షప్రజాపతి కూతురు కశ్యపుడి భార్య ద్వాదశాదిత్యులు ఈమె కుమారులు మహావిష్ణువు వామనావతారంలో ఈమెకు జన్మిస్తాడు యాగం కోసం కశ్యపుడు వరుణుడి అశ్వాన్ని దొంగిలించి తిరిగి ఇవ్వడు దానికోసం కశ్యపుడి ఆశ్రమానికి వస్తే అదితి సురసలు కూడా తిరస్కరిస్తారు దాంతో కోపించిన వరుణుడు వారిని భూలోకంలో జన్మించమని శపిస్తాడు అదితి కశ్యపులే దేవకీ వసుదేవులుగా జన్మిస్తారు -దేవీ భా

అదృశ్య : ఒక నది - భార

అదృశ్యంతి . వశిష్ఠుడి పుత్రుడైన శక్తి భార్య గర్భవతిగా ఉన్నపుడు ఈమె భర్తను ఒక రాక్షసుడు మింగుతాడు తర్వాత ఈమెకు పరాశరుడు పుట్టి తల్లి అమంగళంగా ఉండటానికి కారణం తెలుసుకొంటాడు - భార

అదృష్టభయం : దేవశుని సరమ జనమేజయుడికిచ్చిన శాపం సరమ కొడుకు జనమేజయుడు యాగం చేసే చోటుకెళ్ళి అతడి సోదరుడివల్ల దెబ్బలు తింటాడు సరమకు కోపం వచ్చి అదృష్టభయ మనే శాపమిస్తుంది యాగం పూర్తయింతర్వాత సోమశ్రవసుడనే ముని వల్ల జనమేజయుడా శాపం నుంచి విముక్తుడౌతాడు

అద్భుతుడు అగ్ని ఆపుడు అనే వహ్నికి ముదిత యందు కలిగిన కుమారుడు

అద్రి : విశ్వగశ్వుడి కొడుకు యువనాశ్వుడి తండ్రి - భార

అద్రిక : 1 ఒక అప్సరస అమావసుడి భార్య - బ్రహ్మ 2 ఈమె ఒక ముని పాదం పై పడగా ఆడచేపగా పుట్టమని బ్రహ్మ శపిస్తాడు - దే భా 3 శాపం వల్ల చేపగా మారి యమునానదిలో తిరుగుతుంటుంది ఒకసారి ఉపరిచర వసువు రేతస్సును ఈ చేప మింగుతుంది అప్పుడీమెకు మత్స్య రాజు

మత్స్యగంధి పుడతారు. అంతటితో శాపం తీరి అమరలోకానికి వెళ్తుంది.-భార.

అద్రుడు : ఒక సూర్య వంశపు రాజు. చూ. సూర్య వంశం.

అద్వయవాది : జైనుల దేవత.

అద్వైతం : స్మార్త మతం. దీంట్లో బ్రహ్మం, అవిద్య అని రెండు పదార్థా లున్నాయి. బ్రహ్మం, సత్యం, జ్ఞానానందాత్మకం, నిర్వికారం, నిరవయవం, నిత్యం, నిర్దోషం, విభువు. చైతన్య రూపమైన ఈ బ్రహ్మం 1.శుద్ధ చైతన్యం, 2. మాయావచ్ఛిన్న చైతన్యం, 3. అంతఃకరణావ చ్ఛిన్న చైతన్యం, 4.వృత్త్య వచ్ఛిన్న చైతన్యం, 5.విషయావచ్ఛిన్న చైతన్యం అని ఐదు రకాలు. అవిద్య అపారమార్థికం, సదసద్విలక్షణం, జడం, సవికారం, సావయవం, అనాది, సాంతం, అజ్ఞాన రూపం. దీంట్లో ఈ రెండింటి గురించిన చర్చ ప్రధానంగా ఉంటుంది

అథర్వణుడు : వశిష్ఠుడి కొడుకు. - భాగ.

అథర్వం : వేదాల్లో నాల్గవది. వశిష్ఠుడి కొడుకు అథర్వణుడు దీని కర్త. దీన్ని మొదట సుమం తుడు కబంధుడికి బోధించాడు. కబంధుడు దీన్ని రెండుగా విభజించి దేవదర్శుడికి, పథ్యుడికి బోధించాడు. దీంట్లో నక్షత్రకల్పం, వేద కల్పం, సంహితాకల్పం, అంగీరస కల్పం, శాంతి కల్పం అనే ఐదు విభాగాల్ని ముంజికేశుడు కూర్చాడు. - అగ్ని.

అధర్మం : అగ్ని పురాణంలో దీని ప్రస్తావన ఉంది. హింస, అధర్మాలకు అనృతం, నికృతి పుడతారు. వీరి నుంచి భయం, నరకం, మాయ, వేదన మొదలైనవి పుడతాయి. - అగ్ని.

అధర్వాంగిరసుడు : చూ. అంగిరసుడు.

అధర్ముడు : అధర్మాల రూపమే అధర్ముడు. భార్య నిర్మతి. వీరికి భయ, మహాభయ, మృత్యువులు పుడతారు. ఇతడికి నర్ముడనే కొడుకు కూడా ఉన్నాడు. - భార.

అధర్వుడు : 1.ఛందో వేత్త.-భార. 2. భృగుమహర్షి శాపం వల్ల అగ్ని సముద్రంలో దాక్కుంటే ఇతడు వెళ్ళి అగ్నిని కనుక్కుంటాడు. ఇతడు బ్రహ్మ ముఖం నుంచి పుడతాడు. భార్య కర్దముడి కూతురు శాంతి. ఈమెనే చిత్తి అంటారు. - భార. 3. శివుడి పేరు. - భార. 4. అధర్వ వేద కర్త. అగ్నిని భూమి మీదకు తీసుకొచ్చిందితడే. - భాగ.

అధశ్శిరసుడు : 1. ఋషి. హస్తినాపురానికి వెళ్ళేటప్పుడు శ్రీకృష్ణు డితణ్ని కలుసుకొంటాడు. - భార. 2. ఒక నరకం. - విష్ణు.

అధశ్శిరస్సు : 1. ఒక ఋషి. శ్రీకృష్ణుడితణ్ని హస్తినకు వెళ్లేటప్పుడు కలుసుకోమంటాడు. - భార. 2. లంచం తీసుకొనే వాళ్లు అనుభవించే నరకం పేరు. - విష్ణు.

అధిరథుడు : 1. కర్ణుణ్ని పెంచిన తండ్రి. ధృతరాష్ట్రుడి ప్రాణ మిత్రుడు. అంగరాజు. - భార. 2. చైత్రుడి కొడుకు. ఇతడి కొడుకు సురథుడు. - బ్ర.వై.

అధీరుడు : ఒక రాజు. శివభక్తుడు. ఒక అమాయకురాలికి మరణ శిక్ష విధించడం వల్లా శివాలయాన్ని ధ్వంసం చెయ్యడం వల్లా మర ణానంతరం ప్రేతమౌతాడు. కానీ శివానుగ్రహం వల్ల శివుడి అనుచరుడవుతాడు. - పద్మ. పు.

అధోక్షజుడు : చూ. విష్ణువు. - అమరకోశం.

అధ్యాపయనుడు : సుమంతుడి శిష్యుడు. అథ ర్వణ వేదాన్ని రెండుగా విభజించి ఒక భాగాన్ని ఉతథ్యుడికి రెండో భాగాన్ని వేదధర్ముడికి ఇచ్చాడు. - భాగ.

అధ్యాత్మరామాయణం : రాముడిని ఆత్మ స్వరూపంగా, సీతను మోక్షలక్ష్మిగా నిరూపించి రామకథను ఆత్మ విషయంగా చెప్పే గ్రంథం. కర్త విశ్వామిత్రుడు. దీనిని ఆంధ్రీకరించారు.

అధ్యాత్మలు : పదమూడు రకాలైన వాయు

వులు. పిండాండంలోనూ, బ్రహ్మాండంలోనూ ఉంటాయి.

అధిరాజ్యం : ఒక రాజ్యం. దీన్నిపుడు 'రేవా' అంటున్నారు. - భార.

అధిష్ఠాన పురం : చేది దేశానికి రాజధాని. - భాగ.

అధ్రిగుడు : ఋగ్వేదకాలంలో నివసించిన ఒక ఋషి. - ఋగ్వేదం.

అనగ్నులు : పితృదేవతలు. అగ్నిష్వాత్తులు, బర్హిషదులు, అనగ్నులు, సాగ్నులు బ్రహ్మ సంతానం. స్వధ వల్ల వీరికి మేన, ధరణులు పుడతారు. - అగ్ని.

అనఘం : భారతదేశంలో ఒక ప్రాంతం.

అనఘుడు : 1. వశిష్ఠుడి కొడుకు. భార్య ఊర్జ. వీరికి ఏడుగురు కొడుకులు. మూడో మనువు కాలంలో వీరు సప్తర్షులౌతారు. 2. ఒక గంధర్వుడు.- భార. 3. ఒక రాజు. - భార. 4. స్కందుడు.(కుమారస్వామి) - భార. 5. గరుడుడి సంతానంలో ఒకరు. - భార. 6. శివుడి పేరు. - భార. 7. విష్ణువు పేరు.- భార.

అనంగ : ఒక నది. - భార.

అనంత : 1. కృష్ణ, సూర్య, శివ, విష్ణువులకు పర్యాయపదం. 2. ప్రజాపతులలో ఒకరు. కశ్యపుడి కొడుకు. - రామా. 3. పురూరుని కుమారుడైన జనమేజయుడి భార్య. ప్రాచీకుని తల్లి. భార. 4. కద్రూ వినతల వివాదంలో అధర్మానికి పాల్పడటానికి ఇష్టపడక కద్రూ శాపానికి గురైన ఆదిశేషుడి రూపం. సంకర్షణుడనీ ఇతణ్నే పిలుస్తారు. - దే.భా.

అనంత ముని : విద్రుముడనే బ్రాహ్మణుడికి వృద్ధాప్యంలో పుట్టిన పుత్రుడు. షండుడుగా పుట్టాడు. కుమారుడి పుంస్త్వంకోసం విద్రుముడు శివుణ్నే ప్రార్థించగా శివుడు వరాన్నిస్తాడు. ఇతడికి పుంస్త్వం వస్తుంది. ఇతడోసారి సముద్రంలో స్నానం చేస్తున్నప్పుడు ఒక మొసలి లాక్కెళ్తుంది. ఎట్టకేలకు బైటపడి స్పృహతప్పి పడి ఉంటాడు. వృద్ధశర్మ అనే వాడు చూసి చేరదీసి తన కూతురు చారుమతి నిచ్చి పెళ్ళి చేస్తాడు. - కల్కి.

అనంత విజయం : ధర్మరాజు శంఖం. భార.

అనంత వ్రతం : భాద్రపద శుక్ల చతుర్దశిన కాలస్వరూపుడైన అనంత పద్మనాభునుద్దేశించి చేసే వ్రతం. మహదైశ్వర్య ప్రదమైనది.

అనంతి : స్వాయంభువుని భార్య. ప్రియ వ్రత ఉత్తానపాదుల తల్లి. - మత్స్య.

అనంతుడు : 1. ప్రజాపతులలో ఒకడు. కద్రూ కశ్యపుల కొడుకు అనీ చెప్తారు. బ్రహ్మ ఆదేశానుసారం భూ భారం వహించడానికి పాతాళానికి వెళ్ళాడు. అతడి రూపాన్ని దేవతలు కూడా సంపూర్ణంగా వర్ణించలేరు. కాబట్టి అనంతుడన్నారు. - వి.పు. 2. ఇతడి దయవల్లే గర్గుడు ఖగోళ శాస్త్రంలో పండితుడయ్యాడు. ఇతణ్నే సంకర్షణుడనీ అంటారు. - దే.భా. 3. సూర్యుడు.- భార. 4. శ్రీకృష్ణుడు .- భార. 5. స్కందుడి సేనాధిపతి. - భార. 6. విష్ణువు. - భార. 7. శివుడు. - భార.

అనంగుడు : కర్దమ ప్రజాపతి కొడుకు. అతిబల తండ్రి. - భార. చూ. కామదేవుడు.

అనపాయ చోళుడు : చోళ రాజు. తమిళ కవి సెకిలార్ ఇతడి మంత్రి.

అనమిత్రుడు : 1. సూర్య వంశపు రాజు. నిఘ్నుడి కొడుకు. -అత్మ. 2. ధృష్టుడి కొడుకు.యాదవుల రాజు. - అత్మ. 3. వృష్ణి కొడుకు. శని తండ్రి. - మత్స్య. 4. క్రోష్టు, మాద్రుల కొడుకు. 5. చాక్షుష మనువు తండ్రి. - ఆనంద. 6. యుధాజిత్తు కొడుకు. నిమ్నుడు, శిని, పృశ్ని ఇతడి కొడుకులు. - భాగ.

అనరక తీర్థం : పవిత్రమైన కొలను. బ్రహ్మ,

విష్ణువు మొదలైన వారిక్కడే నిత్యం స్నానం చేస్తారు. ఇక్కడ స్నానం చేస్తే పాపరహితులౌ తారు.

అనరణ్యుడు : 1. బాణుడి కొడుకు. పృథుడి తండ్రి. – రామా. 2. త్రసదస్యుడి కొడుకు. హర్యశ్వుడి తండ్రి. – భాగ. 3. ఇక్ష్వాకు వంశపు రాజు. రావణుడితో యుద్ధం చేసి మరణిస్తూ 'నువ్వు రాముడి చేతిలో మరణిస్తావని' శపిస్తాడు. – బ్రహ్మాండ.

అనర్కుడు : కపిల వంశం లోని ఒక రాజు. – అగ్ని.

అనల : 1. దక్షుడి కూతురు. మరీచి కొడుకు కశ్యపుడు ఈమెను, ఈమె చెల్లెళ్ళను వివాహమాడతాడు. లతావృక్షాదులు ఈమె నుంచి ఉద్భవిస్తాయి. – వా. రామా. 2. కశ్యపుడి భార్య. రోహిణి కూతురు. – భార.

అనలుడు : 1. మాలి కొడుకు. విభీషణుడి అనుచరుడు. 2. అగ్ని. 3. కుశుని వంశం వాడైన నిషధుడి కొడుకు. 4. అష్టవసువులలో ఒకడు. ఇతడి భార్య శివ. మనోజవుడు, అవిజ్ఞాతగతి ఇతడి పుత్రులు. – మత్స్య.

అనవద్య : కశ్యపుడి భార్య. – భార.

అనశ్యుడు : విదూరథుడి కొడుకు. ఇతడి భార్య అమృత. ఇతడి కొడుకు పరీక్షిత్తు. – భార.

అనసుడు/అసంగుడు : అక్రూరుడి సోదరుడు. – భాగ.

అనసూయ : దేవహూతి కర్దముల కూతురు. అత్రి భార్య. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఈమె పాతివ్రత్యాన్ని పరీక్షించ దలచి అతిథుల రూపంలో వచ్చి దిగంబరంగా వడ్డించమంటారు. ఈమె వారిని శిశువులుగా మార్చి వడ్డిస్తుంది. త్రిమూర్తులు ఈమెకు చంద్ర, దత్తాత్రేయ, దూర్వాసులుగా పుడతారు. క్షామ నివారణం చేస్తుంది. దేవ కార్యాల కోసం పది రాత్రుల్ని ఒక రాత్రిగా చేస్తుంది. సీతకు సతీ ధర్మాల్ని బోధిస్తుంది. – రామా.

అనాగత : ఒక చేప పేరు. జాలరులు వస్తున్నారని ముందు జాగర్త పడాలని తన మిత్రులు ఉత్పన్నమతి, యద్భవిష్యలకు చెప్తుంది. వారు వినిపించుకోక పోవడంతో ఇది ముందే ఆ చెరువు వదిలి వెళ్తుంది. – పంచతంత్రం.

అనాదిపక/అనూదిపక : కాకుల రాజు మేఘవర్ణుడి మంత్రులలో ఒకడు. గుడ్లగూబల రాజు అమర్దనుడి దాడి నుంచి బతికి బైటపడ్డ వాళ్ళలో ఇతడు ఒకడు. – పంచతంత్రం.

అనాధృష్టి : 1. పూరు వంశపు రాజు. మిశ్రకేశి, రౌద్రాశ్వుల కొడుకు. ఇతడిని అన్వగ్భానుడనీ, రుచేయువని పిలుస్తారు. – భార. 2. ఏడుగురు గొప్ప యాదవులలో ఇతడొకడు. అభిమన్యుడి వివాహానికి హాజరౌతాడు. కురుక్షేత్రంలో శ్రీకృష్ణార్జునులను చుట్టుముట్టిన వారిలో ఇంకో అనాధృష్టి ఉన్నాడు. ఇతడు వృద్ధక్షేముడి కొడుకు. అందుకని ఇతన్ని వార్ధక్షేమి అనీ పిలుస్తారు. – భార.

అనాధృష్యుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. – భార.

అనానతుడు : ఒక రుషి. – ఋగ్వేదం.

అనామిక : నాలుగో వేలు. శివుడు బ్రహ్మ ఐదో తలని ఈ వేలుతో నరికాడు. కాబట్టి అది అపవిత్రం అయింది. అందుకనే యజ్ఞయాగాది కర్మలలో ఆ వేలుకు పవిత్రం పెడతారు.

అనాయువు : ధరణి దక్షుల కూతురు కశ్యపుడి భార్య. విక్షరుడు, బలుడు, వృతుడు వీరుడు ఈమె కొడుకులు. – భార.

అనాలంబ : పవిత్రమైన కొలను. ఇక్కడ స్నానం పురుష మేధ యజ్ఞంతో సమానం – భార.

అనావు : యయాతి శర్మిష్ఠల కొడుకు. – భాగ.

అనికేతుడు : 1. కుబేరుడి అనుచరుడు. యక్షుడు. - భార. 2. అంగ వంశపు రాజు. - అగ్ని.

అనిమిషుడు : 1. గరుడుడి కొడుకు. - భార. 2. శివుడి పేరు. - భార. 3. విష్ణువుపేరు. - భార.

అనిరుద్ధుడు : ప్రద్యుమ్నుడి కొడుకు. బాణాసురుడి కూతురు ఉష ఇతణ్ని స్వప్నంలో చూసి మోహిస్తుంది. చెలికత్తె చిత్ర లేఖ ఇతణ్ని తీసుకొని వచ్చి ఉషకు అప్పగిస్తుంది. వీరు సుఖిస్తూ ఉంటారు. బాణాసురుడికి ఈ విషయం తెలిసి అనిరుద్ధుణ్ని బంధిస్తాడు. శ్రీకృష్ణుడు బాణాసురుణ్ని ఓడించి అనిరుద్ధుణ్ని విడిపిస్తాడు. ఇతడికి వజ్రుడు, ప్రజుడు అనే కొడుకులున్నారు. - భాగ.

అనిలుడు : 1. అష్టవసువులలో ఒకడు. శాఖ, విశాఖ, సైగములు ఇతడి పుత్రులు. మత్స్య. 2. గరుడుడి కొడుకు. - భార. 3. శివ విష్ణువులకు పర్యాయపదం - భార. 4. వృషాదర్భి కొడుకు. - భార. 5. శ్వసా ప్రజాపతుల కొడుకు. ఒక వసువు. భార్య శివ. మనోజవుడు, అవిజ్ఞాతగతి ఇతడి కొడుకులు - భార.

అనీకవిదారణుడు : సింధురాజు జయద్రథుడి సోదరుడు. అర్జును డితణ్ని వధిస్తాడు. - భార.

అనీకిని : సైన్యంలోని ఒక విధానం. చూ. అక్షౌహిణి.

అనీకుడు : వసుదేవుడి తమ్ముడు.

అనీలుడు : కద్రువ కొడుకు.

అనుకంపనుడు : రావణుడి సేవకుడు. రాముడు ఖరదూషణులను చంపాడనీ సీత నపహరించమని రావణుడికి చెప్తాడు. - రామా.

అనుకర్మ : విశ్వ దేవుడు. - భార.

అనుగ : అవాయువు.

అనుగోప్తుడు : విశ్వదేవుడు. - భార.

అనుచక్రుడు : కుమారస్వామికి (స్కందుడికి) త్వష్ట ఇచ్చిన అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు చక్రుడు. - భార.

అనుతాపకుడు : దనువు కొడుకు.

అనుదాత్తం : పాంచజన్యుడు తపశ్శక్తితో సృష్టించిన పదార్థం.

అనుదాత్తుడు : పాంచజన్యుడి ఐదుగురు కొడుకుల్లో ఒకడు. - భార.

అనుద్రుహ్యుడు : యయాతి కొడుకు.-అగ్ని.

అనుపదేవుడు : అక్రూరుడి రెండో కొడుకు.

అనుపమ : నైరుతి దిక్కున ఉండే ఆడ ఏనుగు.

అనుమదు : హనుమంతుడు.

అనుమతి : అంగిరసుడి కూతురు. తల్లి స్మృతి. - విష్ణు.

అనుమ్లోచ : ఒక అప్సరస. - హరి వంశం.

అనుయాయి : ధృతరాష్ట్రుడి కొడుకు. ఇతణ్ని అగ్రయాయి అనీ పిలుస్తారు. భీముడితణ్ని వధిస్తాడు. - భార.

అనువిందుడు : 1. ధృతరాష్ట్రుడి 100 మంది కొడుకుల్లో ఒకడు. చిత్రసేనుడనే గంధర్వుడితణ్ని బంధిస్తాడు. యుద్ధంలో భీముడితణ్ని వధిస్తాడు. - భార. 2. అవంతి రాజకుమారుడు. విందు డితడి సోదరుడు. సహదేవు డితణ్ని ఓడిస్తాడు. దుర్యోధనుడికి ఒక అక్షౌహిణి సైన్యాన్నిస్తాడు. మిత్రవింద వీరి సోదరి. - భాగ. 3. కేకయ రాజు కొడుకు. కౌరవుల పక్షాన పోరాడి సాత్యకి చేతిలో మరణిస్తాడు.

అనుశ్రుత శ్రవసుడు : సోమాపి కొడుకు. - విష్ణు.

అనుష్ణ : భారత దేశంలోని ఒక నది. భార.

అనుష్టుప్ : సూర్యుడి సప్తాశ్వాల్లో ఒకటి గాయత్రి, బృహతి, ఉష్ణిక్, జగతి, త్రిష్టుప్,

పంక్తి అనేవి మిగిలినవి - విష్ణు

అనుసాల్వుడు : సాల్వుడి తమ్ముడు తన అన్నను చంపిన కృష్ణుడిపై పగపట్టి ఉన్నారు ధర్మజుడి యాగాశ్వాన్ని ఆపాదు వృషకేతుడు ప్రద్యుమ్నుడు ఇతనిని ఓడించి బంధించి కృష్ణుడి దగ్గరకు తీసుక వెళ్ళి క్షమాపణ చెప్పించారు - భాగ

అనుహ్లాదుడు : హిరణ్యకశిపుడి కొడుకు (హ్రాద) హ్లాద ప్రహ్లాద సంహ్లాదులితడి సోదరులు ఇతడి భార్య సూర్మి వీరికి బాష్కలుడు మహిషుడు అనే కొడుకులున్నారు - మత్స్య/భాగ

అనూచాన : ఒక అప్సరస అర్జునుడి జన్మోత్సవానికి భూమి మీదకి వస్తుంది - భార

అనూదరుడు : గాంధారీ ధృతరాష్ట్రుం కొడుకు - భార చూ కౌరవులు

అనూపకుడు అనూప దేశపు యోధుడు

అనూపతి : కార్తవీర్యుడి పేరు - భార

అనూపం : భారత దేశంలోని ఒక ప్రసిద్ధ ప్రాంతం

అనూపావృత్తం/అనుపావృత్తం : భారత దేశంలోని ఒక ప్రాంతం - భార

అనూరుడు వినతా కశ్యపుల కొడుకు. కద్రువ సంతానాన్ని చూసి వినత కూడా తన అండాల్లో ఒక దానిని పొడిచి చూస్తుంది అందులోనుంచి సగం శరీరమే (పైభాగం) ఉన్న కొడుకు బైటకు వచ్చి తల్లి తొందర పాటుకు కోపించి వెయ్యేళ్ళు కద్రువకు దాసిలా ఉండమని శపిస్తాడు ఇతడే అనూరుడు సూర్యుడి రథ సారథి ఇతడి భార్య శ్యేని సంపాతి జటాయువులు ఇతడి పుత్రులు

అనృతం · హింసకు అధర్మం వల్ల పుట్టిన కూతురు - అగ్ని

అనృతుడు : హింస అధర్మల కొడుకు - విష్ణు

అనేనసుడు : 1 చంద్రవంశపు రాజు నహుషుడి సోదరుడు 2 ఇక్ష్వాకు వంశపు రాజు కకుత్స్థుడి కొడుకు పృథుని తండ్రి

అనౌపమ్య : బాణాసురుడి భార్య కుటుంబ కలహాలకు దారి తీసే విధంగా నారదుడి మీద అభిమానాన్ని ప్రదర్శిస్తుంది - పద్మ పురా

అంతకుడు : 1 ఒక రాజర్షి - ఋగ్వేదం 2 దేవతలు భూమిని ఆవుగా మార్చి పాలు పిండుతారు అప్పుడు 12 మంది యములు వచ్చారు వారిలో ఇతడొకడు - భార

అంతచారం : భారత దేశంలోని ఒక ప్రదేశం - భార

అంత పాలుడు · చూ కేతుమానుడు/కేతుమంతుడు

అంతరిక్షుడు : 1 మురాసురుడి ఏడుగురి కొడుకుల్లో ఒకడు తండ్రి మరణానంతరం ఈ ఏడుగురూ శ్రీకృష్ణుడితో పోరాడి మృతి చెందారు - భాగ 2 ఒక రాజు - భాగ

అంతర్గిరి : హిమాలయాల్లోని ఒక ప్రాంతం అర్జునుడు దీన్ని జయిస్తాడు - భార

అంతర్ధానం · కుబేరుడి ఆయుధం - భార

అంతర్ధానుడు : 1 పృథువు కుమారుడు ఇతడే విజితాశ్వుడు - భార 2 శిఖండి నభస్వతి ఇతని భార్యలు నభస్వతి అంతర్ధామలకు హవిర్ధానుడు పుట్టాడు - విష్ణు

అంతర్ధాముడు · అంశుడి కొడుకు ఇతడి కొడుకు హవిర్ధాముడు - భార

అంతర్ధి పృధువు కొడుకు - అగ్ని

అంతర్వాసం . భారత దేశంలోని ఒక ప్రాంతం - భార

అంతశ్శిల వింధ్య పర్వతంనుంచి వెలువడే ఒక నది

అంతినారుడు : పూరుని వంశం వాడు భార్య మనస్విని సుమతి అప్రతిరథులు పుత్రులు -విష్ణు

అంతిసారుడు : పూరుని వంశస్థుడు రుచేయువు కొడుకు ఇతణ్ణే మతిసారు డనికూడా పిలుస్తారు

అంధకం : ఒక పుణ్య తీర్థం ఇక్కడ స్నానం చేస్తే పురుష మేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార

అంధకారకం : క్రౌంచ ద్వీపంలోని ఒక ప్రాంతం ఒక పర్వతానికీ ఇదే పేరు - భార

అంధకాసురుడు. 1 సింహికా విప్రచిత్తుల కొడుకు బ్రహ్మ ఇచ్చిన వరాల వల్ల గర్వించి పార్వతిని కూడా పొందాలని ప్రయత్నించి శివుడి చేతిలో మరణించాడు - విష్ణు బ్రహ్మ 2 హిరణ్యాక్షుడికి పెంపుడు కొడుకు శివుడు ఇతణ్ణే హిరణ్యాక్షుడికి ప్రసాదించాడు బ్రాహ్మణుల్ని వధించడం జగన్మాతని మోహించడం వంటి చెడ్డ పనులు చేసినప్పుడు నేనే వాడిని వధిస్తానని శివుడు చెప్పాడు ఆ రకంగానే పార్వతిని మోహించినప్పుడు చంపాడు - వామన

అంధకుడు : 1 యదువంశపు రాజుల్లో ఒకరు ఇతని వంశంలోని వారందర్నీ అంధకులంటారు 2 ఒక రాజు సైనిక సహాయాన్నర్థిస్తూ పాండవులు ఇతడికి వర్తమానం పంపిస్తారు - భార 3 ఒక రాక్షసుడు హిరణ్యాక్షుడి పెంపుడు కొడుకు ఇతడి అసలు తండ్రి శివుడు - వామన పు ఇతడు పార్వతినే మోహిస్తాడు శివుడితడి రాక్షసత్వాన్ని పోగొడతాడు ఇతడే భృంగి - వామన పు. 4 సాత్వతి కొడుకు. భజమానుడు కింకరుడు శుచి కంబళబర్హి ఇతడి కొడుకులు - భాగ

అంధకూపం : ఒక నరకం దేవీ భాగవతంలో విష్ణువు నారదుడికి ఇరవై ఎనిమిది రకాల నరకాల గురించి చెప్తాడు వాటిలో ఇదొకటి భక్తుల్ని బ్రాహ్మణుల్ని సన్యాసుల్ని వధించిన వారీ నరకానికి వెళ్తారు ఇది ఎలుగు బంట్లు చిరుత పులులు గద్దలు పాములు తేళ్ళు క్రిమి కీటకాదులు మొదలైన వాటితో నిండి ఉంటుంది - దేభా

అంధతామిస్రం : ఇరవై ఎనిమిది నరకాల్లో ఇది ఒకటి భార్యాభర్తల్లో ఎవరెవర్ని మోసం చేసినా ఈ నరకానికి వెళ్తారు యమభటులిక్కడ పాపుల్ని తాళ్ళతో కట్టేస్తారు - దేభా

అంధుడు : 1 కద్రూ కశ్యపుల కొడుకు - భార 2 ఒక జంతువు దీని వల్ల విశ్వామిత్రు డొసారి నరకానికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది - భార 3 ఉపమన్యువు చూ అమోదధౌమ్యుడు 4 ద్రుహ్యుడి వంశం వాడు 5 పృథువు కొడుకైన దృషదశ్వుని కొడుకు ఇతడి కుమారుడు యువనాశ్వుడు - బ్రహ్మ

అంధ్రకుడు · 1 ఒక ఆంధ్ర రాజు పాండవుల మయసభలో ఇతడికి స్థానముండేది ధర్మరాజు రాజసూయ యజ్ఞంలో కూడా పాల్గొన్నాడు - భార 2 ఆంధ్రదేశ యోధుడు పాండ్య రాజు ఇతణ్ణే ఓడిస్తాడు ఆంధ్ర పులిందుల్ని వధించమని కృష్ణుడు అర్జునుణ్ణే ప్రేరేపిస్తాడు - భార 3 ఒక మ్లేచ్ఛుడు - భార

అన్నపూర్ణ · కాశీ విశ్వేశ్వరుడి భార్య

అన్యాభానుడు · పూరు వంశపు రాజు మిత్రకేశి మనస్యుల కొడుకు ఇతణ్ణే రుచేయువనీ అనాధృష్టి అనీ పిలుస్తారు - భార

అపరకాశి భారత దేశంలోని ఒక ప్రాంతం - భార

అపరకుంతి : భారత దేశంలోని ఒక ప్రాంతం - భార

అపరనంద : నది అర్జునుడోసారి దీన్ని దాటుతాడు పవిత్రమైన నదుల్లో ఇదొకటి - భార

అపరబ్రహ్మ : చూ పరబ్రహ్మ

అపరమ్లేచ్ఛం : భారతదేశంలోని ఒక ప్రాంతం - భార

అపరశేకం : భారతదేశంలో ఒక ప్రాంతం

అపర్ణ : పార్వతి ఏకపర్ణ ఏకపాటల ల సోదరి వీళ్ళు ముగ్గురూ తపస్సు చేశారు ఈమెను ఉమ అనీ పిలుస్తారు - హరి

అపరాంత : 1 ఒక పట్టణం - భార 2 శూర్పారక దేవాలయానికున్న మరో పేరు

అపరాజితుడు : 1 గాంధారీ ధృతరాష్ట్రుల పుత్రుడు 2 కద్రూ కశ్యపుల కొడుకు 3 కాలకేయులలో ఒకడు - భార 4 చాక్షుష మనువు కుమారుడు - మత్స్య 5 మహావిష్ణువుకు మరో పేరు - భార 6 ఏకాదశ రుద్రులలో ఒకడు - అగ్ని

అపరావిద్య జ్ఞానం రెండు రకాలు పరా విద్య అపరా విద్య బ్రహ్మ ఉనికిని తెలుసు కోడాని కుపయోగపడేది పరావిద్య రెండోది 4 వేదాల 6 వేదాంగాల శిక్షా కల్ప, నిరుక్త జ్యోతిష ఛందో వ్యాకరణాలనే షడంగాల వల్ల కలిగేది దీన్ని అపరావిద్య అటారు

అపవుడు · ఒక ముని ఇతరున్న వనాన్ని హయహయుడు సూర్యుడి కాపోరంగా ఇచ్చాడు అతడి ఆశ్రమం కాలిపోయింది ముని కోపించి హయహయుడి వెయ్యి చేతుల్ని బలరాముడు ఖండించి వధించేట్లు శపించాడు - మత్స్య

అపాంతరతమసుడు/అపాంతరతముడు మహర్షి విష్ణువు భు అన్నపుడితడు జన్మించాడు ఇతణ్ణే సారస్వతుడనీ అపాంతరతముడనీ అంటారు అజ్ఞాన శూన్యుడు కాబట్టి ఈ పేరొచ్చింది వేదాల్ని విభజించాడు ఇతడే వ్యాసుడూ పుడతాడు -ముండకోపనిషత్తు బ్రహ్మ సూత్ర భాష్యం

అపాల అత్రి మహర్షి కూతురు కుష్ఠురోగంతో బాధపడుతూ తండ్రి దగ్గరే ఉండేది ఇంద్రుడి గురించి తపస్సు చేస్తూ సోమ రసాన్ని రుచి చూస్తుంది ఇంద్రుడు ఈమె వ్యాధి నయం చేస్తాడు - ఋగ్వేదం

అప్రతిరథుడు : అంతిసారుడి కొడుకు ఇతడి కొడుకే కణ్వుడు - భాగ

అప్రతిష్ఠం : ఒక నరకం

అప్రాచి : ఒక నరకం - విష్ణు

అప్సరసలు : 1 దేవతా స్త్రీలు క్షీర సాగర మథన సమయంలో పుట్టారు అరిష్ట పదమూడు మంది అప్సరసలకు కంటుంది నలుగురు గంధర్వుల్ని కూడా - రామా, విష్ణు 2 ఇంద్రుడి కొలువులో ఉండి దేవతల్ని రమింప చేస్తుంటారు ఇంద్రుడు మునుల తపస్సులను భగ్నం చెయ్యడానికి తరచుగా వీరిని ప్రయోగిస్తుంటారు

అప్నుహోమ్యుడు ఒక మహర్షి ధర్మరాజు సభలో ఉండేవాడు - భార

అబల : పాంచజన్యుడి పదిహేనుమంది కొడుకుల్లో ఒకడు వీరొక దేవగణంలోని వాళ్ళు - భార

అబ్జజుడు బ్రహ్మ

అబ్జుడు : 1 చంద్రుడు 2 ధన్వంతరి

అభయం : 1 ప్లక్ష ద్వీపాన్ని ఇధ్మజిహ్వుడు ఏడు భాగాలు చేసి ఏడుగురు కొడుకుల కిచ్చాడు అభయం అనేది వాటిలో ఒకటి - భాగ 2 తర్వాత దీన్ని భీముడు జయించాడు - భార

అభిజిత్తి : రోహిణి పక్కనుండే ఒక నక్షత్రం దక్షుడి కూతురు చంద్రుడి భార్య చంద్రుడికి ఇష్టమైన భార్య కావడానికి తపస్సు చేస్తుంది అప్పుడీమె స్థానంలో కుమారస్వామి అగ్ని దైవత్యమనే నక్షత్రాన్ని ఉంచుతాడు - భార

అభిజిత్తు : ఒక యాదవుడు దవిద్యోతుడు

అభిప్రతారి : ఒక ముని కక్షసేనుడి వంశం వాడు చూ శౌనకుడు

అభిభువు పాండవుల బంధువు కాశీరాజు కొడుకు వసుదానుడి కొడుకు ఇతణ్నే వధిస్తాడు. ఇతడి దగ్గర అద్భుతమైన గుర్రముండేది - భార

అభిమన్యుడు : సుభద్రార్జునుల కొడుకు. ఇతడు పూర్వ కాలంలో వర్చ అనేవాడు. సోముని పుత్రుడు. దేవకార్యార్థం ఇతణ్ని ఇమ్మని దేవతలు కోరారు. ఇతడి ఎడబాటును సహింపలేని సోము, పదహారేళ్ళ లోపు తిరిగి రావాలనే షరతు మీద భూలోకానికి పంపిస్తాడు. అతడే అభిమన్యుడు. ఇతడు అర్జునుడితో వనవాసానికి వెళ్ళకుండా ద్వారకకు వెళ్ళాడు. అజ్ఞాతవాసానంతరం ఉత్తరను వివాహమాడతాడు. బలరాముడి కూతురు శశిరేఖను కూడా వివాహమాడాడు. ఉత్తరాభిమన్యులకు పరీక్షిత్తు పుడతాడు. పద్మవ్యూహంలో మరణిస్తాడు. - భార.

అభిష్యంతుడు : వాహిని, కురు ల కొడుకు. చైత్రరధుడు, ముని, జనమేజయులితడి సోదరులు. - భార.

అభిసారి : అర్జునుడు తన దిగ్విజయ యాత్రలో జయించిన ఒక నగరం.

అభిసారులు : కాశ్మీరానికి దగ్గరున్న ఒక దేశపు కాపులు.

అభీరుడు : ఒక రాజర్షి.

అభ్రముపు : తూర్పు దిక్కున ఉండే ఆడ ఏనుగు.

అమంతుడు : ప్రియవ్రతుడు వంశానికి చెందిన ఒక రాజు.

అమధ్యుడు : శ్రీకృష్ణుడి పేరు.- భార.

అమరకంటకం : ఒక పర్వతం. ఇక్కడి జ్వాలేశ్వరం లో స్నానం చేస్తే స్వర్గం వస్తుంది. ఇక్కడ మరణిస్తే పునర్జన్మ ఉండదు. - పద్మ. పురాణం.

అమరగుప్తుడు : అవంతిని పరిపాలించిన విక్రమసింహుడి మంత్రి. - కథాసరి.

అమర పర్వతం : భారతదేశంలో ఒక ప్రాచీన ప్రదేశం. నకులుడు దీన్ని జయించాడు. - భార.

అమరబాహువు : అనరణ్యుడి కొడుకు. అనరణ్యుణ్ని రావణుడు వంచన చేసి చంపుతాడు. అమరబాహువు రావణుణ్ని చంప దలచి నారాయణుణ్ని ప్రార్థిస్తే నారాయణుడు ప్రత్యక్షమై నీ వంశంలో జన్మించి నేనే సంహరిస్తానని చెబుతాడు. - వి.రా.

అమర ప్రాదం : ఒక పుణ్య తీర్థం. ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది. - భార.

అమరావతి : దేవేంద్రుడి పట్టణం. మహామేరువు మీద ఉన్న తొమ్మిది పట్టణాల్లో ఇదొకటి. మిగతావి బ్రహ్మ, మనోవతి, అగ్ని, తేజోవతి, యముడి సంయమని, నిర్ఋతి, కృష్ణాంజనం, వరుణుడి శ్రద్ధావతి, వాయువు గంధవతి, కుబేరుడి మహోదయం, శివుడి యశోవతి నగరాలు. -దే.భా.

అమర్కుడు : శుక్రుడి కొడుకు. రాక్షసుల యాజ్ఞికుడు. - భార.

అమర్కుడు : శుక్రుడి కొడుకు. రాక్షసుల యాజ్ఞికుడు. - భార.

అమర్దనుడు : గుడ్ల గూబల రాజు పేరు. చూ. పంచతంత్రం.

అమర్షణుడు : సంధి కుమారుడు. ఇతడి కొడుకు మహస్వంతుడు.

అమావసి : అమావసి అంటే కొత్త చంద్రుడని అర్థం. ఒకే రాశి సూర్య చంద్రుల కలయికను అమావసి అంటారు. పూర్ణమాసిన అగ్నిలో సమర్పించిన ద్రవ్యాలు దేవతలకు, అమావాస్య రోజున సమర్పించినవి పితృదేవతలకు చెందుతాయి. - భార.

అమావసువు : పురూరవుడికి ఊర్వశికి పుట్టిన కొడుకు. - భార.

అమావాస్య : ఒక పర్వ దినం. అచ్ఛోదమనే ఆమె పితరుల మానస పుత్రిక. ఈమె అచ్ఛోదమనే కొలను దగ్గర తపస్సు చేసింది. ఈమె తండ్రులు ఒకసారి దివ్యాలంకార భూషితులై కనబడతారు. వీరిలో మావసుడు అనే వాణ్నే ఈమె వరిస్తుంది. కానీ ఇతడు చలింపలేదు.

అందువల్ల ఆ రోజు అమావాస్యయై పర్వ దినమైంది ఆమె మాహాత్మ్యం పోగొట్టుకొని కిందబడి పితరులను వేడుకొంది వారు నీవు మత్స్య యోనిలో జన్మించి పరాశరుడి వల్ల వ్యాసుడిని కని తర్వాత చిత్ర విచిత్రవీర్యులను కని పుణ్యలోకాన్ని పొందుతావని చెప్తారు" - పునా చ

అమాహథ . ఒక సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

అమితధ్వజుడు • ఒక రాక్షసుడు - భార

అమితాశ్వుడు • ఇక్ష్వాకు వంశస్థుడు చూ బర్హిణాశ్వుడు

అమితౌజుడు : పాంచాల రాజు కేతుమంతు డనే రాక్షసుడి అంశతో జన్మించాడు యుద్ధానికి వెళ్ళబోయే ముందు పాండవులితనికి ఆహ్వానం పంపిస్తారు - భార

అమిత్ర జిత్తు : ఒక రాజు ఇతడి దేశంలో అసంఖ్యాకంగా శివాలయాలుండేవి ఈ దేశాన్ని చూసి సంతోషించిన నారదుడు ఇతడి దగ్గరకు వచ్చి చంపకావతి నగరంలో మలయ గంధిని ఉండేది ఆమెను కంకాళకేతు డపహరించాడు ఆమె తనను విముక్తురాల్ని చేసిన వారినే వివాహ మాడతానని చెప్తుంది కాబట్టి ఆమెను రక్షించి వివాహమాడమని చెప్తాడు ఇతడలానే చేస్తాడు వీరి కొడుకు వీరుడు -స్కంద

అమూర్త రాయుసుడు ఒక రాజు గయుడి తండ్రి పూరువు నుంచి ఇతడో ఖడ్గాన్ని స్వీకరిస్తాడు - భార

అమోఘ • మహర్షి శంతనుడి భార్య ఇతడు లేని సమయంలో బ్రహ్మ ఆశ్రమానికి వచ్చి ఈమె సేవలు స్వీకరించి అందానికి ముగ్ధుడౌతాడు అతడికి రేత పతనమౌతుంది బ్రహ్మ తన బలహీనతకు సిగ్గుపడి ఆశ్రమాన్ని వదలి వెళ్తాడు ఇతడు వచ్చి ఆ రేతస్సును వ్యర్థం చేయకుండా ఆమెను భరించమంటాడు ఆమె దాన్ని స్వయంగా భరించలేక నీళ్ళలో ఉంచుతుంది అదే లోహితమనే తీర్థంగా ప్రసిద్ధి కెక్కుతుంది పరశురాముడిక్కడే క్షత్రియులను వధించి పాపాలనుండి విముక్తుడౌతాడు పద్మ పురా

అమోఘం : బృహస్పతి వంశం లోంచి వచ్చిన అగ్ని - భార

అమోఘుడు . 1 శివుడి పేరు 2 విష్ణువు పేరు 3 స్కందుడి పేరు - భార 4 శివుడు భద్రవటానికి వచ్చినపుడు అతణ్ణి అనుసరించిన యక్షుడు - భార

అమృత అనశ్వుడి భార్య - భార

అమృతం : క్షీరసాగర మధనంలో అమృతం పుట్టింది ఇంద్రుడు దూర్వాసుడు బహూకరించిన పారిజాతం పూల దండను నిర్లక్ష్యం చేస్తాడు దూర్వాసుడు ఆగ్రహించి దేవలోకమంతా కాంతి వైభవహీన మయ్యేట్లు శపిస్తాడు దేవతలందరూ విష్ణువును ప్రార్థిస్తారు విష్ణువు ఔషధులన్నీ తెచ్చి పాలసముద్రంలో వేసి చిలికితే అమృతం పుడుతుంది దాన్ని సేవిస్తే కాంతి వైభవం వచ్చి మరణంలేని వార మౌతామని చెప్తాడు ఈ పని దేవాసురులు కలిసి చేసినా దేవతలే అమృతం స్వీకరిస్తారు విష్ణువు మోహినీ రూపంలో రాక్షసులను మోసం చేస్తాడు భార

అమృత మధనం • చూ క్షీర సాగర మధనం

అమృతలింగం : చూ శ్రీకాళహస్తి

అమృతాంశుడు . చంద్రుడు ఇత డమృత స్వరూపం దీన్ని కళల రూపంగా దేవతలు పానం చేస్తుంటారు

అంబ • కాశీ రాజు కూతురు స్వయంవరంలో రాజులందర్ని జయించి భీష్ముడు ఈమెను ఈమె చెల్లెళ్లను హస్తినాపురానికి తీసుకొస్తాడు నేను సాళ్వుణ్ణి ప్రేమించానని అంబ చెప్పగానే భీష్ముడు వదిలేస్తాడు కానీ అంబను సాళ్వుడు

తిరస్కరిస్తాడు దీనికంతకూ కారణం భీష్ముడని భావించిన అంబ అతణ్ని సంహరించాలని తపస్సు చేస్తుంది శివుడు ప్రత్యక్షమై వచ్చే జన్మలో ద్రుపదుడికి జన్మించినప్పుడు నీకో రిక తీరుతుందని వరమిస్తాడు. ఆ రకంగానే శిఖండి గా జన్మించి హిరణ్యవర్మ కూతుర్ని వివాహమాడి భీష్ముణ్ని వధిస్తుంది అంబ శిఖండిగా ఉన్నప్పుడు స్థూణాకర్ణుడనే యక్షుడీమెకు పురుషత్వాన్నిస్తాడు - భార

అంబరీషుడు · 1 ఇక్ష్వాకు వంశపు రాజు ఇతడు యజ్ఞం చేస్తున్నప్పుడు యజ్ఞ పశువు మాయమౌతుంది వేరే దాని కోసం వెతికి విసిగి రుచికుడనే ముని దగ్గరకు వెళ్ళి అతడి కుమారుణ్నిమ్మంటాడు రుచికుడు లక్ష గోవులను తీసుకొని శునశ్శేపుడనే కొడుకును ఇస్తాడు దారిలో శునశ్శేపుడికి విశ్వామిత్రుడు ఒక మంత్రం ఉపదేశిస్తాడు దాని ప్రభావం వల్ల ఇంద్రు డతణ్ని విడిచి పెడ్తాడు - రామా 2 నాభాగుడి కొడుకు ఇతడు ద్వాదశీ వ్రతం చేస్తున్నప్పుడు దుర్వాసుడు వస్తే భోజనానికి ఆహ్వానిస్తాడు స్నానానికి వెళ్లిన దుర్వాసుడు ఎంతసేపూ తిరిగి రాడు ద్వాదశి ఘడియలు మించిపోతున్నాయని వ్రత ఫలం కోసం ఉదక పారణం చేస్తాడు ఇది తెలిసిన దుర్వాసుడు అంబరీషునిపై కృత్యను ప్రయోగిస్తాడు అది రాజును తాకే లోపునే సుదర్శన చక్రం కృత్యను సంహరించి దుర్వాసుడి వెంటపడుతుంది ఋషి బ్రహ్మనూ శివుణ్ని కాపాడమంటాడు కాని ఫలితం లేకపోయింది అప్పుడు విష్ణువు దగ్గరకు పోతే ఆయన అంబరీషుణ్నే ఆశ్రయించమంటాడు దుర్వాసుడు అంబరీషుణ్ని శరణు వేడగానే సుదర్శనం వెనుతిరిగి పోతుంది ఋషి బతికి పోయాడు - భాగ 3 ఇక్ష్వాకు వంశపు రాజు పద్మావతి పుత్రుడు విష్ణువు గురించి తపస్సు చేస్తాడు విష్ణు వింద్రుడి రూపంలో వస్తే తిరస్కరిస్తాడు అప్పుడు విష్ణువు స్వస్వరూపంతో ప్రత్యక్షమౌతాడు రాజు తనకు అవసరం వచ్చినప్పుడు విష్ణుచక్రం వచ్చి కాపాడేట్లు వరమిమ్మంటాడు - లింగ

అంబష్ఠ దేశం . ఉశీనరుడి కొడుకు సువ్రతుడు నిర్మించిన రాజ్యం ఈ దేశస్థులను అంబష్ఠులంటారు

అంబష్ఠుడు · 1 కంసుడి ఏనుగులను కాపలా కాసే వాడు కంస దర్శనానికి కృష్ణ బలరాములు వస్తున్నప్పుడు వాడు కువలయాపీడ మనే ఏనుగును వారిపైకి తోల్తాడు కృష్ణుడు వీడినీ ఏనుగునూ వధిస్తాడు -భాగ 2 కౌరవుల్లో ఒకడయిన శ్రుతాయువనే వాడు అంబష్ఠ ప్రదేశాన్ని పాలిస్తుండే వాడు ఇతడినే అంబష్ఠుడనీ పిలుస్తారు యుద్ధంలో అర్జునుడి చేతిలో మరణిస్తాడు - భార 3 పాండవ యోధులలో అంబష్ఠుడనే వీరుడున్నాడు అతడు చేది రాజుతో పోరాడి అతణ్ని సంహరిస్తాడు - భార

అంబా జన్మ నారదుడు నివసించే పుణ్య తీర్థం ఇక్కడ మరణిస్తే మోక్షం వస్తుందని నారదుడి ఆశీర్వచనం - భార

అంబా త్రయం · జ్ఞానాంబ భ్రమరాంబ మూకాంబలు

అంబాలిక కాశీరాజు కూతురు అంబిక అంబాలికలు విచిత్రవీర్యుణ్ని వివాహమాడతారు వీరికి సంతానం కలక్క ముందే విచిత్రవీర్యుడు మరణిస్తాడు అత్త సత్యవతి ఆజ్ఞతో ఈమె వ్యాసుడి వల్ల సంతానం పొందటానికి అంగీకరిస్తుంది కానీ సంభోగ సమయంలో వ్యాస రూపం చూసి వెలవెల బోతుంది అందువల్లనే ఈమెకి పాండుదేహం కలిగిన కొడుకు పుడతాడు అతడే పాండురాజు భా

అంబిక కాశీరాజు కూతురు అంబిక అంబాలికలు విచిత్రవీర్యుణ్ని వివాహమాడతారు

వీరికి సంతానం కలక్కా ముందే విచిత్రవీర్యుడు మరణిస్తాడు అత్త సత్యవతి ఆజ్ఞమీద వ్యాసుడి వల్ల సంతానం పొందటా నికి అంగీకరిస్తుంది కానీ సంభోగసమయంలో వ్యాస రూపాన్ని చూసి భయపడి కళ్ళు మూసుకొంటుంది అందువల్లే గుడ్డివాడైన ధృతరాష్ట్రుడు పుడతాడు ఇతడి కుమారులు వంశనాశనం చేస్తారని వ్యాసుడు చెప్పగా విని సత్యవతి అంబాలికతో కలిసి అడవులకు పోయి తపస్సు చేసుకొంటుంది - భార

అంబుమతి : ఒక నది - భార

అంబువాహిని : ఒక నది ఉభయ సంధ్యల్లో దీన్ని స్తుతిస్తే దైవత్వం వస్తుంది - భార

అంబువీచుడు : మగధ రాజు ఇతడి మంత్రి మహాకర్ణి - భార

అంభోరుహుడు : విశ్వామిత్రుడి కొడుకు - భార

అంశావతారం : భూమి మీద దేవుడు ఉద్భవించడాన్ని అవతారమంటారు ఇది పాక్షికమైనప్పుడు అంశావతార మంటారు కశ్యపుడు వసుదేవుడిగా ఆదిశేషువు బలరాముడిగా యముడు ధర్మరాజుగా అశ్వినీ దేవతలు నకుల సహదేవులుగా ఈరకంగా దేవతలు అంశావతారాలెత్తారు చూ అవతారం

అంశుడు . మరీచి వంశంలోని రుషి అదితి కశ్యపుల కొడుకు ఇతడు ద్వాదశాదిత్యుల్లో ఒకడు - భార

అంశుధన పట్టణం : ఉత్తర భారతదేశంలోని పట్టణం దశరథుడి మరణం తర్వాత కేకయనుంచి అయోధ్యకు వెళ్లేటప్పుడు భరతుడు దీని మీదనుంచి వెళ్లాడు

అంశుమతి · ద్రమిళుడనే గంధర్వుడి కూతురు ప్రదోష వ్రతం వల్ల కల్గే లాభాల గురించి చెప్పా ్వ పురాణంలో ఈమె కథ చెప్పారు ఈమెను ్వ భక్తుడైన ధర్మ గుప్తుడు వివాహమాడతాడు.

అంశుమంతుడు : 1 సూర్య వంశపు రాజు సగరుడి మనుమడు భగీరథుడి తండ్రి పుత్రులు మరణించిన తర్వాత యాగాశ్వం కోసం సగరుడు ఇతణ్నే పంపిస్తాడు ఇతడు కపిలుడి దగ్గరకు వచ్చి మెప్పించి వరాలు పొంది అశ్వాన్ని తెచ్చి సగరుడి కిస్తాడు - భాగ 2 అంశుమంతుని పుత్రుడు దిలీపుడు దిలీపుడు పెద్దవాడైన తర్వాత రాజ్యాన్ని అతడికి అప్పగించి అంశుమంతుడు తపస్సు చేసుకోవడానికి అడవులకు వెళ్లాడు - భాగ బ్రహ్మ

అంశుమాలి : సూర్యుడు

అంశువు యదు వంశం వాడు పురోహితుడి కొడుకు

అంహుడు : రుగ్వేద కాలంలోని ఒక రాక్షసుడు మునులను బాధించే వాడు ఇంద్రు డితణ్నే ఇతడి ఏడు నగరాలనూ నిర్మూలిస్తాడు - రుగ్వేదం

అయుశ్శంకుడు : ఒక రాక్షసుడు కేకయ రాకుమారుడిగా పుడతాడు - భార

అయుశ్శిరసుడు : దను కశ్యపుల కొడుకు కేకయ వంశపు రాకుమారుడిగా పుడతాడు - భార

అయాతి నహుషుడి కొడుకు యయాతి సోదరుడు - భార

అయావహం · భారత దేశంలోని ఒక స్థలం

అయాస్యుడు · ఒక రుషి ముఖ్య ప్రాణాన్నే ఉద్గాతృ స్వరూప భావన చేసి కర్మాంగంగా ఉపాసించాడు - ఛాందోగ

అయుత జిత్తు : సహస్ర జిత్తు తమ్ముడు

అయుతనాయి : పూరు వంశపు రాజు భౌముడి కొడుకు తల్లి సుయజ్ఞ భార్య కామ కొడుకు అక్రోధుడు పదివేల పురుష మేధ యజ్ఞాలను చేశాడు కాబట్టి అయుతనాయి అన్నారు - భార

అయుతానీకుడు : మహా భౌముడి కొడుకు. కాముక ఇతడి భార్య. వీళ్ళ కొడుకు అక్రోధనుడు. - భార.

అయుతాయువు : 1. సింధుద్వీపుడి కొడుకు. రుతుపర్ణుడి తండ్రి. - విష్ణు. 2. రథికుడి కొడుకు.

అయోధధౌమ్యుడు : ఒక రుషి. ఆయొధ ధౌమ్యుడు, ఆపోదధౌమ్యు డనీ అంటారు. ఇతడికి అరుణి, ఉపమన్యువు, వేదుడు అనే శిష్యులున్నారు. - భార.

అయోధ్య : కోసల దేశపు రాజధాని. సూర్య వంశపు రాజులు చాలా మంది దీన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన సాగించారు. కల్మాష పాదుడు పాలించే కాలంలోనే వశిష్ఠుడు అయోధ్యకు వచ్చి రాజ భార్యకు అశ్మకుడనే కొడుకును పొందారు. శ్రీరాముడి పాలనానంతరం ఈ నగరం క్రమ క్రమంగా పతనమైంది.

అయో బాహువు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. కురుక్షేత్ర యుద్ధంలో భీముడు ఇతణ్ని సంహరిస్తాడు. - భార.

అయోముఖి : రామ లక్ష్మణులు సీతను వెతుక్కుంటూ మతంగాశ్రమానికి వెళ్తున్నప్పుడు దారిలో కనిపించిన రాక్షస స్త్రీ. ఈమె లక్ష్మణుణ్ని పెళ్ళాడమని ప్రార్థిస్తుంది. శూర్పణఖకు లాగా ఈమెక్కూడా లక్ష్మణుడు ముక్కు, చెవులు కోసి పంపిస్తాడు. - రామా.

అయోముఖుడు : దనువు కొడుకుల్లో ఒకడు.

అరజ : శుక్రుడి కూతురు. ఇక్ష్వాకుడి కొడుకు దండుడు ఈమెను బలవంతంగా అనుభవిస్తాడు. ఇది తెలిసిన శుక్రుడు అగ్ని వర్షం కురిపించి దండుడి రాజ్యాన్ని నాశనం చేస్తానంటాడు. ఈమెను తపస్సు చెయ్యమంటాడు. అగ్ని వర్షం వల్ల నాశనమైన తర్వాత దానికి దండకారణ్యం అని పేరు వచ్చింది. - ఉ. రా.

అరణ్యుడు : ఒక ఇక్ష్వాకు వంశపు రాజు.

అరంతకుడు : కురుక్షేత్ర ప్రదేశంలోని సరిహద్దు దళంలోని వాడు. - భార.

అరంతుకం : పవిత్రస్థలం. ఇది సరస్వతీ నదిలో ఉంది. ఇక్కడి స్నానం అగ్నిష్టోమ యజ్ఞంతో సమానం. - భార.

అరాళి : విశ్వామిత్రుడి కొడుకులయిన బ్రహ్మవాదుల్లో ఒకడు. - భార.

అరిచ్ఛత్రం : భారత యుద్ధంలో కురుసేనకు ఇది ఒక విడిది.

అరిందముడు : ఒక రాజు. దముడి తండ్రి. - శివ.

అరిమేజయుడు : పూరు వంశపు రాజు. - అగ్ని.

అరిష్టనేమి : 1. కశ్యపుడికి అరిష్టనేమి అనే పేరు కూడా ఉంది. - రామా. 2. వినత ఆరుగురు కొడుకుల్లో ఒకడు. సగరుడి భార్య సుమతి ఇతని కూతురు. ఇతడు సగరుడికి మోక్షధర్మాలుపదేశించాడు. - భార. 3. కశ్యపుడి రెండో కొడుకు పేరు అరిష్టనేమి. 4. అజ్ఞాతవాసంలో సహదేవుడి పేరు. 5. శ్రీకృష్ణుడి మారు పేరు. 6. ఒక రాజు. ఐహిక చింతలు వదలి తపస్సు చేస్తాడు. ఇంద్రుడు మెచ్చి విమానాన్ని పంపుతాడు. అక్కడ కూడా హెచ్చు తగ్గులుంటాయని తెలిసిన రాజు స్వర్గానికి వెళ్ళడానికి నిరాకరిస్తాడు. ఇంద్రుడితణ్ని వాల్మీకి ఆశ్రమానికి పంపుతాడు. - యోగవాశిష్ఠం.

అరిష్టుడు : ఒక రాక్షసుడు. వృషభుడనీ అంటారు. వృషభ రూపంలో వచ్చి గోవులను బాధిస్తుంటే కృష్ణుడు వాడిని పొడిచి చంపుతాడు. - విష్ణు.

అరిష్ట : కశ్యపుడి భార్య. వీరికి గంధర్వులు పుడతారు. - అగ్ని.

అరిహుడు : చంద్ర వంశపు రాజు. పూరు వంశా

నికి చెందిన అర్వాచీనుడి కొడుకు మహాభౌముడి తండ్రి - భార

అరుజం . రాక్షసుల్లోని ఒక తెగ - భార

అరుణ. 1 ప్రధ కశ్యపుల కూతురు అప్సరస - భార 2 సరస్వతీ నది ఉపనది - భార

అరుణసంగమం . సరస్వతీ నదిలో అరుణు డస్తమించే ప్రదేశం - భార

అరుణాచలం : పంచ లింగ క్షేత్రాలలో ఒకటి దీన్నే తిరువణ్ణామలై అంటారు

అరుణాస్పదం . గంగానది ఒడ్డున ఒక పట్టణం ప్రవరుడి నివాస స్థానం -మార్క

అరుణాశ్వుడు : బర్హిణాశ్వుడి రెండో కొడుకు

అరుణి 1 ఉద్దాలకుడి తండ్రి - బ్రవై 2. ఒక ముని అరణ్యంలో భిల్లుడొకడు వచ్చి నిన్ను చంపుతా నన్నా భయపడక పోవడం చూసి భక్తుడై ముక్తి మార్గం చూపమంటాడు అరుణి మౌనంగా వెళ్తాడు భిల్లడరుణి వెంటే వెళ్తుంటాడు దారిలో అరుణిని చంపడానికి వచ్చిన పులిని ఈ భిల్లుడు సంహరిస్తాడు అరుణి సంతోషించి అబద్ధం ఆడవద్దు శకల పలము తినొద్దు అని చెప్తాడు ఈ భిల్లడే సత్యతపుడయ్యాడు - వరా 3 బ్రహ్మ నాసారంధ్రంనుంచి పుట్టిన వాడు

అరుణుడు 1 శ్వేతకేతుడి తండ్రి తండ్రి దగ్గర శ్వేతకేతుడు వేదవేదాంగాలు నేర్చుకొని ప్రవహణుడనే పాంచాల రాజు దగ్గరకు వెళ్తాడు రాజడిగిన కొన్ని ప్రశ్నలకు ఇతడు నిరుత్తరుడై తండ్రి దగ్గరకు వెళ్ళి ఇవి నాకెందుకు నేర్పలేదంటాడు తండ్రి నాకూ తెలీదని చెప్పి ప్రవహణుడి దగ్గరకువెళ్ళి ఆ విద్య నేర్చుకుంటాడు - ఛాన్దోగ 2 అనరణ్యుని కుమారుడైన హర్యశ్వుడి కొడుకు ఇతడి కొడుకు త్రిబంధనుడు - భాగ 3 మురాసురుడి కొడుకు

అరుణోదం : ప్లక్షద్వీపం నుంచి పారే నది దీని చుట్టు పక్కల పది యోజనాల వరకు సువాసనగల గాలి వీస్తూంటుంది -దేభా

అరుంధతి . దేవహూతి కర్దమ ప్రజాపతుల కూతురు ఆరంజోతి అనీ అంటారు వశిష్ఠుడి భార్య పతివ్రత అగ్ని భార్య స్వాహా అగ్నిని సంతృప్తి పరచడానికి అరుంధతి రూపాన్ని పొంద లేకపోయింది ఈమె నక్షత్రమైంది వివాహ సమయాల్లో వధూవరులకు ఈమెను చూపి స్తారు మరణం దగ్గర పడ్డవాళ్ళు అరుంధతిని చూడలేరు - భార

అరుపత్తి మూవర్ . శివుడి భక్తులు వీరు అరవై ముగ్గురు వీళ్ళను నయనార్లు అంటారు వీళ్ళనేక భక్తి గేయాలను సమకూర్చారు వీళ్ళలో తిరుజ్ఞాన సంబంధ తిరునావుక్కరశ సుందర మూర్తులు ప్రసిద్ధులు

అరుల్ మోలి తేవర్ తిరుమురల్లో పన్నెండు పాటలు ఉంటాయి మొదటి ఎడిటినీ తిరుజ్ఞాన సంబంధ తిరునవుక్కరశ సుందర మూర్తులు సంకలనం చేశారు పన్నెండో పాటను పెరియపురాణ మంటారు దీన్ని అరుల్ మోలి తేవర్ సమకూర్చారు ఇతన్ని సెఖిలార్ శెక్కిఝూర్ అనీ పిలుస్తారు తేవర్ చోళుల ప్రధానమంత్రి - Some great lives

అరూప దక్షుడి కూతుళ్ళలో ఒకతె భార

అర్కపర్ణుడు ముని కశ్యపుల కొడుకు ఇతడు దేవ గంధర్వుడు - భార

అర్కుడు . 1 రుక్షుడి మరో పేరు 2 సూర్యుడు - భార 3 ఇంద్రుడు 4 ఒకరాజు - భార 5 రుచికుడనే ఒక రాజర్షి - భార

అర్చనానసుడు అత్రి వంశంలోని ముని ఇతడు రథవతిని వివాహమాడాలనుకుంటాడు రథవతి తండ్రి ఆమెను మహర్షి ఇస్తానంటాడు

ఇస్తానంటాడు మరుత్తుల సహాయంతో ఇతడు మహర్షిగా మారి ఆమెను వివాహమాడతాడు శ్యావ(వా)శ్వుడు వీరికొడుకు

అర్చి : వేనుడి బాహువు మర్దించగా పుట్టిన యువతి ఈమె లక్ష్మి అంశతో జన్మించింది ఈమెను పృథువు వివాహమాడాడు విజితాశ్వుడు ధూమ్రకేశుడు హర్యశ్వుడు ద్రవిణుడు వృకుడు ఈమె కుమారులు - భార

అర్చిక పర్వతం : వైడూర్య పర్వతానికి మరో పేరు

అర్చిరాది మార్గం : సగుణ బ్రహ్మోపాసకులు బ్రహ్మలోకం పోయే మార్గం సూర్య చంద్ర విద్యుల్లోకాలను దాటిన తర్వాత ఇది వస్తుంది

అర్చిష్మతి : అంగిరసుడి నాలుగో కూతురు - భార

అర్చిష్మంతులు : ఒక పితృగణం - భాగ

అర్చిస్సు . వేనుడి నుంచి పృథువు అర్చిస్సులు పుట్టారు వీరు తపస్సు చేసి వైకుంఠానికి చేరుకుంటారు - భాగ

అర్జుని . 1 బాణాసురుడి కూతురు 2 బాహుద అనే నది

అర్జునికి ధర్మవ్యాధుడి కూతురు ఈమెను మతంగ ముని కొడుకైన ప్రసన్నుడికిచ్చి వివాహం చేస్తారు అత్తగారు పిలిస్తే వినపడక పోవడం వల్ల ఈమె పలకదు అత్తగారు కోపించి మృగాల్ని చంపి తినే వాడి కూతురువి నీకింతకన్నా బుద్ధి ఉంటుందా? అని నిందిస్తుంది అర్జునికి ఈ మాట తండ్రికి చెబుతుంది ధర్మవ్యాధుడు అందర్ని మందలించి కూతుర్ని అత్తగారింట్లో దిగబెట్టి వస్తాడు - వరా

అర్జునుడు · ఇంద్రుడి వరం వల్ల కుంతికి పుట్టిన వాడు పాండురాజు మరణానంతరం కుంతి తన కొడుకులతో హస్తినాపురం వెళ్తుంది అక్కడ వీరు దుర్యోధనాదులతో విద్యలు నేర్చుకొనే అస్త్రవిద్యలో నిపుణుడు ద్రోణుడు అడిగిన గురుదక్షిణ ఇతడొక్కడే తీర్చగలిగాడు వీళ్ళు లక్క ఇంట్లో ఉన్నప్పుడు అంగారపర్ణుడితో యుద్ధం చేసి గంధర్వ హయాలను పొందాడు తర్వాత బ్రాహ్మణ వేషంతో ద్రుపదుడి నగరానికి వెళ్ళి మత్స్య యంత్రాన్ని కొట్టాడు కుంతి ఆజ్ఞ ప్రకారం పాండవులు ఐదుగురు ద్రౌపదిని వివాహమాడారు అర్జునుడు సంతానగోపాలుడనే బ్రాహ్మణుడి బాలుణ్ని రక్షించడానికి ఆయుధాగారానికి వెళ్ళి ధర్మరాజు ద్రౌపదులను చూసి వ్రత భంగమైంది కనుక తీర్థయాత్రలకు పోతాడు ఆ సమయంలో ఉలూచి చిత్రాంగదా సుభద్రలను వివాహమాడతాడు ఖాండవ దహనం చేస్తాడు శివుడి దగ్గర పాశుపతాస్త్రం పొందుతాడు ఈ సమయంలోనే మూకుడనే రాక్షసుడు పంది లా మారి ఇతడి చేతిలో మరణిస్తాడు కురుక్షేత్ర యుద్ధ మయిన తరువాత అశ్వ మేధాశ్వం వెంట తిరుగుతాడు కృష్ణుడి అవతార సమాప్తి తెలుసుకొని నిర్వీర్యుడై సోదరులతో కలిసి మహాప్రస్థానం చేస్తాడు శ్వేతవాహనుడు కిరీటి ఫాల్గునుడు మొదలైనవి ఇతడి పేర్లు - భార

అర్థకీల తీర్థం : దర్భి అనే ముని నిర్మించిన కొలను - భార

అర్థదేవులు : గుళ్ళలో ఉండే వసునాగ అసుర పైశాచ భేతాళాదుల్ని అర్థదేవులంటారు

అర్థపతి నిషధ దేశపు రాజు ఇతడు కూతుర్ని రఘువంశపు రాజైన అతిథికి ఇచ్చి వివాహం చేశాడు ఆమె కొడుకు నిషధుడు - రఘు

అర్థసాధకుడు · దశరథుడి మంత్రి వా రామా

అర్థి : పృథు చక్రవర్తి కొడుకు ఇతడి భార్య శిఖండిని వీరికి హవిర్ధానుడు జన్మించాడు - బ్రహ్మ

అర్థనారీశ్వరి : 1 భృంగి అనే గణ నాథుడు శివుడి నొక్కడినే ఆరాధిస్తాండే

వారు అందుకు పార్వతి కోపించి భృంగిని పిల్లి పిప్పి చేస్తుంది. శివుడు రక్షిస్తాడు పార్వతి కోపించి కేదారానికి వెళ్ళి కేదారేశ్వరుణ్ని ప్రార్థిస్తుంది శివుడు ప్రత్యక్షమౌతాడు అక్కడ పార్వతి శివుడి అర్ధాంగాన్ని పొందుతుంది - పు.నా చ 2 శివుడు జ్యోతిర్లింగంగా ఉన్నపుడు విష్ణువుకి ప్రత్యక్షమై వరం కోరుకోమంటాడు విష్ణువు గర్వంతో శివుడిని సేవ చేయమంటాడు ఆ దోషం వల్ల విష్ణువే శివుడికి అర్ధనారిగా పుట్టాడు - క. సా

అర్ధనారీశ్వరుడు : 1 ప్రజాభివృద్ధి సరిగా కాక పోవటంతో బ్రహ్మ దుఃఖించి అర్ధనారీశ్వరుడిని ప్రార్థిస్తాడు అతడు ప్రత్యక్షమై తన నారీ భాగాన్ని విడి పొమ్మంటాడు. ఆ విడి భాగానికి బ్రహ్మ నమస్కరిస్తాడు ఆమెను దక్షపుత్రికగా పుట్టమని శివుడాజ్ఞాపిస్తాడు - శివ 2 సగం దేహం స్త్రీరూపంలో ఉండే ఈశ్వరుడు చూ అర్ధనారీశ్వరి

అర్ధావసువు రుషి రైభ్యుని కొడుకు పరావసుని సోదరుడు

అర్యముడు : అదితి కశ్యపులకు పుట్టిన ద్వాదశాదిత్యులలో ఒకడు - భార

అర్యశ్వుడు : సూర్య వంశపు రాజు

అర్వావసుడు : రైభ్యుడి పెద్దకొడుకు పరా వసుడి సోదరుడు బృహద్ద్యుమ్నుడనే రాజుకు రుత్విజుడుగా వెళ్ళినప్పుడు పరావసువు పొరపాటున తండ్రిని చంపుతాడు సోదరుడి బ్రహ్మ హత్యాపాతకం పోవడానికి అర్వావసుడు హోమాలు చేస్తాడు తర్వాత బృహద్ద్యుమ్నుడి దగ్గరకు వెళ్తే అక్కడున్న పరావసువు ఇతడు బ్రహ్మ హత్య చేశాడు ఇక్కడికి రాతగడు అంటాడు. అర్వావసుడి సత్యనిష్ఠ తెలిసిన దేవతలు ప్రత్యక్షమై వరం కోరుకోమంటే రైభ్య యవక్రీత భరద్వాజుల్ని బతికించమంటాడు. - భార

అర్ష్టిషేణుడు : ఒక ముని ఇతడి ఆశ్రమంలో పాండవులు కొంత కాలమున్నారు -భార

అర్బుదం : 1 ఒక సర్పం - భార 2 ఆబూ పర్వతం - భార

అర్బుదుడు : ఒక రాక్షసుడు ఇంద్రుడితణ్నే వధిస్తాడు - ఋగ్వేదం

అర్వుడు : రిపుంజయుడి కొడుకు - విష్ణుపు

అలక : కుబేరుడి పట్టణం

అలకనంద . దేవలోకపు గంగానది పితృలోకాలలో ప్రవహించే టప్పుడు దీన్నే వైతరిణి అంటారు - భార

అలఘుడు · ఊర్జా వశిష్ఠుల కొడుకు - అగ్ని

అలంకారవతి : నరవాహన దత్తుడి భార్య కాంచన ప్రభ అలంకార శాలల కూతురు ఈమె సోదరుడు ధర్మశీలుడు - కథాసరి

అలంబ తీర్థం పవిత్రస్థలం గరుడుడు దేవలోకంనుంచి అమృతాన్ని తీసుకొని రావడానికి వెళ్ళినప్పుడిక్కడ విశ్రమిస్తాడు - భార

అలంబలుడు : ఒక రాక్షసుడు నరమాంస భక్షకుడు జటాసురుడి కొడుకు కౌరవ పక్షాన పోరాడతాడు ఘటోత్కచు డితణ్నే వధిస్తాడు - భార

అలంబస . తృణ బిందుని కూతురైన ఇలబిల కూతురు ఈమె తృణ బిందునే వివాహమాడి ఇలబిల అనే కూతురిని శూన్య ఒంధుడు విశాలుడు అనే కొడుకుల్ని కంటుంది

అలంబుస · ఒక అప్సరస శాలకటంక(టీ) అనీ లంటారు దధీచి తపో నియమాలను విఘ్నం చెయ్యడానికి ఇంద్రుడీమెను పంపుతాడు. - భార

అలంబుసుడు . 1 ఋష్యశృంగుడి కొడుకు కౌరవుల పక్షాన యుద్ధం చేశాడు - భార 2 జటాసురుడి కొడుకు కౌరవుల పక్షాన యుద్ధం చేసి అర్జునుడి కొడుకు ఇరావంతుణ్నే చంపాడు

ఘటోత్కచుడి చేతిలో మరణించాడు. - భార.

అలర్కం : పరశురాముడు కర్ణుడి తొడపై నిద్రిస్తున్నప్పుడు కర్ణుణ్ణి కరిచిన కీటకం. పరశురాముడు దానిని చూడంగానే దానికి శాపవిమోచనమై ప్రాగ్దంశుడనేవాడుగా మారింది. - రామా.

అలర్కుడు : మదాలస కువలయాశ్వుల కొడుకు. అన్నలున్నా తానే రాజ్యమేలుతూ భోగలాలసుడై ఉన్నాడు. ఇతడి సోదరుడు సుబాహువు కాశీరాజు దగ్గరకు వెళ్ళి అలర్కుడి రాజ్యం తన కిప్పించమంటాడు. కాశీరాజు దాడి చేసి రాజ్యాన్ని లోబరచుకొంటాడు. అప్పుడు జ్ఞానోదయమైన అలర్కుడు ధర్మ మార్గంలో ప్రవర్తిస్తుంటాడు. పంచేంద్రియాల్ని ధ్యాన,యోగ, మార్గాలలో వశపరచుకొంటాడు. - మార్క, రామా.

అలాటాక్షి : కుమార స్వామి అనుచరి. - భార.

అలాయుధాసురుడు : బకాసురుడి సోదరుడు. భీముడి మీది కోపంతో దుర్యోధనుడి పక్షం చేరి ఘటోత్కచుడి చేతిలో మరణిస్తాడు.

అలోలుడు : అలోలుపుడనీ పిలుస్తారు. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

అవంతి : పూర్వం మాళవ దేశంగా వ్యవహృతమైన ప్రాంతం. దీనికి ఉజ్జయిని రాజధాని. ఇది శిప్రానది ఒడ్డున ఉంది. ప్రసిద్ధులైన కాళిదాసాదు లీనగరంలోనే నివసించారు. మోక్ష దాయకమైన ఏడు నగరాలలో ఇది ఒకటి. - భార.

అవక్రీతుడు : భరద్వాజుడి కొడుకు. రైభ్యుడి, అతడి కొడుకుల విద్య చూసి ఈర్ష్య పడి తపస్సు చేసి చదవకనే అన్ని విద్యలూ వచ్చేట్టు వరం పొందాడు. ఆ గర్వంతో రైభ్యాశ్రమానికి వచ్చి అతడి కోడల్ని కామిస్తాడు. ఆమె భయంతో అంగీకరించి విషయమంతా రైభ్యుడికి చెబుతుంది. రైభ్యుడు కోపించి హోమం చేసి ఒక సుందరిని, ఒక రాక్షసుని సృష్టిస్తాడు. ఈ సుందరి అవక్రీతుడి దగ్గరకు వెళ్ళి కమండలం మడగంగానే మోహావేశం వల్ల ఇస్తాడు. వెంటనే రాక్షసుడు మీద పడి సంహరిస్తాడు. తర్వాత దేవతలు అర్వావసువు కోరిక మీద ఇతణ్ణి బతికిస్తారు. - భాగ.

అవగాహుడు : వృష్ణి వంశపు యోధుడు. - భార.

అవతారం : భగవంతుడు భూమి మీద ఎత్తే జన్మను అవతారం అంటారు. ఇది అవతార, ఆవేశ, అంశలని మూడు రకాలు. భృగు మహర్షి శాపం వల్ల విష్ణువు అనేక రకాల అవతారాలెత్తాల్సి వచ్చింది. సంపూర్ణావతారాలు పది. అవి మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశు(రామ), (రఘు)రామ, (బల) రామ, బుద్ధ, కల్కి అవతారాలు. - అగ్ని.

అవధూతేశ్వరుడు : శివుడి అవతారం. - శివ. పు.

అవబృధం : యజ్ఞం చివర్లో చేసే స్నానం. - భార.

అవరోధుడు : భరత వంశపు రాజు.

అవసానము : ఒక తీర్థం. ఇక్కడ స్నానం చేస్తే సహస్ర గోదాన ఫలితం వస్తుంది. - భార.

అవాకిరణం : సరస్వతీ నది తీరానున్న ఒక పవిత్ర స్థలం. - భార.

అవాచీనుడు : శుశ్రవ జయత్సేనుల కొడుకు. ఇతడికీ, మర్యాదకు అరిహుడనే వాడు పుడతాడు. - భార.

అవికంపనుడు : ఒక రాజు. - భార.

అవిజ్ఞాతగతి : వసువులలో ఒకడైన అనిలుడికి శివ అనే ఆమె వల్ల అవిజ్ఞాతగతి, మనోజవుడు అనే వాళ్ళు పుడతారు. - భార.

అవింధ్యుడు : రావణుడి నమ్మిన బంటయిన రాక్షసుడు. రాముడు సుగ్రీవుడితో కలిసి ఉన్నాడని

త్వరలో లంకకు వచ్చి రావణుణ్ని జయిస్తాడని త్రిజట ద్వారా సీతకు వర్తమానం పంపిస్తాడు ఇంద్రజిత్తు మరణానంతరం సీతను సంహరించడానికి పోతున్న రావణుణ్ని ఆ ప్రయత్నం నుంచి మరలిస్తాడు చివర్లో రాముడికి సీతను అప్పగించింది అవింధ్యుడే - భార రామా

అవిముక్తం : కాశీనగర మధ్య ప్రదేశం ఇక్కడో దేవాలయముంది ఇక్కడ ఆత్మహత్య చేసుకున్నా స్వర్గం వస్తుంది - మా దివోదాసు

అవిరథుడు · కర్దముడి వంశములోని ఒక రుషి

అవీక్షిత్తు కరంధముడి కొడుకు మరుత్తు తండ్రి బృహస్పతి కూడా ఇతణ్ని గౌరవిస్తాడు ఇతడికి ఎనుగురు భార్యలున్నారు వైశాలిని అనే ఇంకో భార్యను స్వయంవరంలో పొందాడు ఈ స్వయంవరంలో రాజుల కుట్రవల్ల ఓడిపోయి రాజ్యం మీద కాంక్ష లేక తండ్రితో బాటు అడవిలో తపస్సు కెళ్ళాడు - మార్క

అవీచి ఇరవై ఎనిమిది నరకాల్లో ఇదొకటి తప్పుడు సాక్ష్యాలిచ్చిన వారీ నరకానికి వెళ్తారు - దేభా

అవ్యయం ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

అవ్వెయ్యార్ . తమిళ కవయిత్రి పంచమ కులంలో పుట్టింది పుట్టగానే తల్లి వదిలేస్తే శూద్రులు పెంచుతారు ఆత్తి చూడి కొంద్రై వెంత ముత్తురై నల్వళి కల్వళి నల్లక్క నన్నూల్కోవ వంటి గ్రంథాలు రచించింది ఒక నిఘంటువు కూడా తయారుచేసింది

అశన : బలి చక్రవర్తి భార్య ఈమె కొడుకు బాణుడు - భాగ

అశని రుషి శ్రీకృష్ణుడు హస్తినకు వెళ్ళేటప్పుడు ఇతడు శ్రీకృష్ణణ్ని కలుసుకుంటాడు - భార

అశిలోముడు మహిషాసురుడి సేనానాయకులలో ఒకడు మహిషాసురుడి కన్నా ముందు దేవితో యుద్ధం చేసి మరణిస్తాడు - దేభా

అశోకతీర్థం : శూర్పారక దేవాలయ సమీపంలోని పుణ్య స్థలం - భార

అశోకదత్తుడు . గాలవుడి శాపానికి గురై మనిషిగా మారిన అశోకవేగుడనే విద్యాధరుడే అశోకదత్తుడు ఇతడి సోదరుడు విజయ దత్తుడు మానవ జన్మలో మదన రేఖను విద్యుత్ప్రభను వివాహమాడతాడు చివరకు ప్రజ్ఞప్తి కౌశికుడి ద్వారా శాపవిమోచనమై విద్యాధరుడిగా మారి గోవింద కూటంలో నివసిస్తుండే వాడు - కథాసరి

అశోకవనిక · లంకలోని ఉద్యానవనం సీతను రావణుడు ఉంచిందిక్కడే - వా రామా

అశోకవర్ధనుడు చంద్రగుప్తుడి కొడుకైన వారిసారుడి కొడుకు ఇతడి కొడుకు సుయశస్సు - భాగ

అశోక సుందరి మా నహుషుడు

అశోకుడు · 1 దశరథుడి మంత్రి దశరథుడికి ఎనిమిది మంది మంత్రులున్నారు - వా రామా 2 భీముడి రథసారథి - భార 3 అశ్వుడి వంశానికి చెందిన రాజు కళింగను పాలించే వాడు - భార

అశ్మ · ప్రాచీనుడి భార్య సంయాతి తల్లి - భార

అశ్మక దాయాదుడు : అశ్మకుడి కొడుకు కౌరవ యోధుడు అభిమన్యుడితణ్ని వధిస్తాడు - భార

అశ్మకుడు . 1 కల్మాషపాదుడి భార్యకు వశిష్ఠుడికి పుట్టిన వాడు ఇతడు ఏడేళ్లైనా గర్భంలోనుంచి బయటకు రాకపోవటం వల్ల తల్లి మదయంతి తన కడుపును రాతి (అశ్మము)తో కొట్టుకుంటుంది అప్పుడితడు బయటకు వస్తాడు అందుకే ఇతడికి అశ్మకుడని పేరు పౌదన్యా అనే నగరాన్ని నిర్మిస్తాడు ఇతడి

కొడుకు మూలకుడు. - భాగ, విష్ణు, భార. 2. జనకుడి బంధువియోగ దుఃఖాన్ని పోగొట్టిన బ్రాహ్మణుడు - భార. 3. గోదావరి, మాహిష్మతి మధ్య ప్రదేశాన్ని పాలించిన రాజు. పాండవుల పక్షాన యుద్ధం చేశాడు. - భార.

అశ్మ నగరం : పాతాళంలోని ఒక పట్టణం. కుబేరుడి పుష్పక విమానంలో స్వస్థలానికి వెళ్తూ వెళ్తూ రావణుడు దీన్ని దర్శిస్తాడు.

అశ్మంతకుడు : మగధ రాజు కొడుకు. యుద్ధంలో అభిమన్యు డితణ్ణి చంపాడు. - భార.

అశ్మపృష్ఠం : గయ దగ్గరున్న ప్రేతశిల మనే కొలను. ఇక్కడ కర్మ చేస్తే బ్రహ్మ హత్యాపాతకం కూడా పోతుంది.

అశ్ముడు : ఒక రుషి.

అశ్మోపాఖ్యానం : దీన్ని అశ్మగీత అనీ అంటారు. భారత యుద్ధం తర్వాత ధర్మరాజు నోదారుస్తూ వ్యాసుడు చెప్పిన తాత్విక విష యాలను అశ్మగీత అంటారు. దీన్నే ఒకసారి అశ్ముడు జనకుడికి చెప్తాడు. - భార.

అశ్వకృత : ఒక నది. రుచికుడు గాధి దగ్గరకు పోయి అతడి కూతుర్నిమ్మంటాడు. గాధి ఒక చెవి ఉన్న వెయ్యి నల్ల గుర్రాలను ఇమ్మంటాడు. రుచికుడు వరుణుడిని ప్రార్థించి వీటిని పొందుతాడు. వీటి వల్ల ఏర్పడిందే పైనది. - బ్రహ్మాండ పురాణం.

అశ్వకేతుడు : గంధర్వ రాజు కొడుకు. పాండవుల పక్షాన పోరాడి అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార.

అశ్వగ్రీవుడు : దను కశ్యపుల కొడుకు. - భార.

అశ్వఘోషుడు : ప్రసిద్ధ సంస్కృత కవి. బుద్ధ చరితం, సౌందర నందం అనే గ్రంథాలు, శారీపుత్రప్రకరణ మనే రూపకం రచించాడు. ఇతడి బుద్ధ చరితాన్ని క్రీ.శ. 414 - 421 మధ్య చైనీయు లనువదించారు. ఇతణ్ణే ఆచార్యుడు, భదంతుడు, మహావాది, భిక్షు అని పిలుస్తారు.

అశ్వతరుడు : 1. ఒక నాగేంద్రుడు. కొడుకు స్నేహితుడైన కువలయాశ్వుడు భార్యా వియోగ దుఃఖంలో ఉన్నాడని తెలుసుకొని దాన్ని నివా రించడానికి సరస్వతి కోసం తపస్సు చేసి గాన విద్యను వరంగా పొంది, కైలాసంలో దాన్ని వినిపించి శివుణ్ణి సంతృప్తపరచి కువలయాశ్వుడి భార్య మదాలసను తిరిగి బతికిస్తాడు. - మార్క. 2. ప్రయాగలోని పవిత్ర తటాకం. - భార.

అశ్వతీర్థం : కన్యాకుబ్జం సమీపంలోని ఒక తీర్థం. గాధి కూతురు సత్యవతిని రుచీక మహర్షి కోరినప్పుడు గాధి ఒక చెవి నలుపు, శరీరం తెలుపు ఉన్న వెయ్యి గుర్రాలు కావా లంటాడు. రుచీకుడు వరుణుణ్ణే ప్రార్థిస్తాడు. వరుణుడు నీకు తలచిన చోట, తలచినపుడు అవి లభిస్తాయంటాడు. రుచికుడు గంగానదికి ఉత్తరాన కావాలని కోరుకుంటాడు. అందుకని ఆ ప్రదేశానికి అశ్వతీర్థమనే పేరు వచ్చింది. - భార.

అశ్వత్థవృక్షం : పార్వతీ పరమేశ్వరుల సంగమ సమయంలో అగ్ని ప్రత్యక్షమవడంతో పార్వతి కోపించి దేవతలందర్నీ వృక్షాలు కమ్మని శపి స్తుంది. విష్ణుమూర్తి అశ్వత్థవృక్ష మయ్యాడు. - పద్మ.

అశ్వత్థామ : 1. కృపి, ద్రోణులకు పుట్టిన వాడు. పుట్టగానే ఉచ్చైశ్శ్రవంలా అరిచాడు. కాబట్టి అశ్వత్థామ అనే పేరు వచ్చింది. కురు పాండవులతో పాటు అన్ని అస్త్ర విద్యలు నేర్చుకున్నాడు. ద్రోణుడు పుత్రవాత్సల్యంతో బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని ఇతడికి ప్రసాదిం చాడు. పాండవుల్ని చంపాలని పాండవ శిబిరానికి పోతున్నపుడు శివుడు భూత రూపంలో ఉండటం గ్రహించి ప్రార్థించి ఒక ఖడ్గాన్ని వరంగా పొందు తాడు. పాండవ శిబిరంలో ఉపపాండవుల్ని,

ధృష్టద్యుమ్నుణ్ణి చంపుతాడు ఇతడు రాగల ద్వాపరంలో వ్యాసుడౌతాడు బాలఘాతి ఐన ఇతణ్ణి కృష్ణుడు మూడు వేల ఏళ్ళు ఆహారం లేకుండా ఒంటిగా తిరగమని శపిస్తాడు - భార 2 మాళవరాజు ఇంద్రవర్మ ఏనుగు పేరు దాన్ని యుద్ధంలో భీముడు చంపుతాడు - భార

అశ్వత్థుడు : ఒక రాక్షసుడు వృక్ష రూపం ధరించి తన నీడలోకి వచ్చిన బ్రాహ్మణుల్ని భక్షిస్తుండే వాడు బ్రాహ్మణులు శనిని ప్రార్థిస్తారు శని చెట్టు కింద చేరగానే అశ్వత్థుడు భక్షిస్తాడు శని దాన్ని సంహరించి బైటికి వస్తాడు ఇతడితో బాటు తిరుగుతున్న పిప్పలుడనే వాణ్ణి కూడా శని సంహరిస్తాడు - బ్రహ్మ

అశ్వనది : కుంతిభోజ రాజ్యంలోని నది ఇది చర్మణ్వతిలో కలుస్తుంది కుంతీదేవి కర్ణుణ్ణి వదిలింది ఈ నదిలోనే. - భార

అశ్విని : భరణీ దక్షుల కూతురు చంద్రుడి భార్య - భార

అశ్వపతి : 1 కేకయ దేశపు రాజు బ్రాహ్మణులు ఇతడి దగ్గరకి వచ్చి ధనాన్ని నిరాకరించి బ్రహ్మ జ్ఞానా న్నుపదేశించమంటే అలాగే చేస్తాడు - ఛాన్దోఉ 2 కేకయ దేశపు రాజు ఇతడి కూతురు కైకేయి కొడుకు యుధాజిత్తు 3. మద్రదేశపు రాజు సంతానం లేకపోవటంతో సావిత్రిదేవిని బ్రహ్మను ప్రార్థిస్తాడు వాళ్ళు నీకు కూతురు పుడుతుందంటారు ఇతడు కొడుకు కావాలంటాడు ముందు కూతురు తర్వాత కొడుకు పుడతారని చెప్పి వారదృశ్యమౌతారు. పుట్టిన కూతురుకు సావిత్రి అని పేరు పెట్టి యుక్త వయస్సు రాగానే సత్యవంతుడి కిచ్చి వివాహం చేస్తాడు తర్వాత యముడు సావిత్రి కిచ్చిన వరాల వల్ల ఇతడికి కొడుకులు పుడతారు - భార

అశ్వ మేధం : 1 కోచమామడు పరిపాలించిన దేశం భీమసేనుడితణ్ణి జయిస్తాడు - భార 2 ఒక యాగం పాప రాహిత్యం కోసం రాజులు దీన్ని నిర్వహిస్తారు గుర్రం మొహాన పట్టం కట్టి దాన్ని వదిలేస్తారు దీన్నడ్డుకొంటే రాజు వచ్చి యుద్ధం చేస్తాడు లేదా ఆ అశ్వం తిరిగిన భూమి అంతా రాజుదే అని అర్థం ఇలాంటివి వంద చేస్తే ఇంద్ర పదవి లభిస్తుంది.

అశ్వమేధదత్తుడు : శతానీకుడి కొడుకు

అశ్వమేధుడు : సహస్రానీకుడి కొడుకు చూ సహస్రానీకుడు

అశ్వరథ : ఆర్ష్టిసేనుడి ఆశ్రమతీరాన ప్రవహించే ఒక నది గంధమాదనంలో చంద్ర వంశపు రాజులు చాలామంది ఈ ఆశ్రమందగ్గర నివసించేవారు - భార

అశ్వలాయనుడు : శౌనకుడి శిష్యుడు గృహ్య సూత్రాల్ని రచించాడు

అశ్వవతి : ఒకనది దీన్ని తల్చుకున్నా మోక్షం వస్తుంది - భార

అశ్వవానుడు : కురుమహారాజు మొదటి కొడుకు తల్లి వాహిని ఇతణ్ణి అవీక్షిత్తు అని కూడా పిలుస్తారు ఇతడికి ఎనిమిది మంది కొడుకులు - భార

అశ్వశంకుడు : దను కశ్యపుల కొడుకు భార

అశ్వశిరస్థానం : భారత దేశంలోని పవిత్ర స్థలం శ్రీకృష్ణుడితో కలిసి శివుణ్ణి దర్శించడానికి వెళ్ళినట్లు అర్జునుడికి వచ్చిన స్వప్నంలో ఈ స్థలం కనబడుతుంది - భార

అశ్వశిరసుడు : 1 దను కశ్యపుల కొడుకు. - భార 2 వరనారాయణాశ్రమ తీరంలోని వైహాయసకుండం దగ్గర వేదాన్ని బోధించే హయగ్రీవుడు - భార

అశ్వశిరుడు : 1. కశ్యపుడి కొడుకు. - భార. 2. ఒక రాజు. యాగం చేస్తున్నపుడు తన దగ్గరకు వచ్చిన కపిలుడు, జైగీషవ్యుడు అనే మునుల్ని విష్ణుమూర్తిని ఏ విధంగా ప్రార్థిస్తే వశుడౌతాడో చెప్పమంటారు. వారు మేమే భగవత్స్వరూపుల మంటారు. రాజు కోపిస్తాడు. చివరికి మునుల వల్ల భగవంతుడు సర్వాంతర్యామి అని తెలుసుకొని కుమారుడైన స్థూలశిరుడికి రాజ్య మప్పగించి తపస్సుకు అడవుల కెళ్తాడు. - వరా.

అశ్వ సేనుడు : ఖాండవ వనంలో నివసిస్తున్న ఒక-సర్పం. ఖాండవ దహన సందర్భంలో తప్పించు కోవాలని తల్లి నోట్లో దూరతాడు. కానీ అర్జునుడు తల్లి శిరస్సు కూడా ఖండిస్తాడు. ఈ లోపల ఇంద్రుడి మాయ వల్ల అర్జునుడు స్పృహకోల్పోతాడు. ఈ ద్వేషాన్ని చివరి వరకు ఉంచుకొని అశ్వసేనుడు కర్ణుడు ప్రయోగించి నప్పుడు అర్జునుణ్ణి చంపాలని ప్రయత్నిస్తాడు. కానీ కృష్ణుడు అర్జునుడి రథాన్ని కిందకి అణగదొక్కడం వల్ల అర్జునుడి కిరీటుమొక్కటే కింద పడుతుంది. మళ్ళీ వచ్చినప్పుడు దీన్ని అర్జునుడు సంహరిస్తాడు. - భార.

అశ్వహృదయం : అశ్వాల్ని నిరోధించగలిగే మంత్రం. చూ. అక్షహృదయం.

అశ్వాటకం : భారతం పేర్కొన్న ఒక దేశం.

అశ్వినీకుమార తీర్థం : ఈ తీర్థంలో స్నానం చేస్తే భౌతిక (శారీరక) సౌందర్యం పెరుగుతుంది. - భార.

అశ్వినీ దేవతలు : చూ. అశ్వినులు

అశ్వినీసుతుడు : సుతపస్సు భార్యా సూర్యుల కొడుకు. సుతపస్సు భార్య ఒప్పుకోక పోయినా సూర్యుడు బలాత్కరిస్తాడు. ఇతడు పుడతాడు. ఈ విషయమంతా ఆమె సుతపస్సుకు చెప్తుంది. వీళ్ళిద్దరినీ ఇతడు బైటకు గెంటుతాడు. సూర్యుడితడికి జ్యోతిశ్శాస్త్రాన్ని బోధిస్తాడు. ఇతడు వ్యాధి గ్రస్తుడయ్యేట్లు శపించిన సుతపస్సు సూర్యారాధన వల్ల అది పోతుందని చెప్తాడు.

అశ్వినులు : 1.నకుల సహదేవులు వీరి కొడుకులు. ఎడారిలో ఉన్న గౌతముడికి జలదానం చేస్తారు. - ఋగ్వేదం. 2. అశ్వినుల గాడిద వాహనం తోడేలు రూపంలో ఉన్నపుడు ఋజ్రాశ్వుడు తండ్రి గొర్రెల్ని చంపి దానికి పెడతాడు. తండ్రి అందుడివి కమ్మని శపిస్తాడు. అశ్వినులితడి అంధత్వం పోగొడ్తారు. - ఋగ్వేదం. 3. సూర్యుడి కూతుర్ని వివాహమాడ్తారు. - ఋగ్వేదం. 4. అశ్వ రూపంలో ఉన్న సంజ్ఞాదేవి, సూర్యులకు పుట్టిన నాసత్యుడు, దస్రుడు అనే వారిని అశ్వినులు(అశ్వినీ కుమారులు, అశ్వినీ దేవతలు) అంటారు. వీరు దేవతల వైద్యులు. శర్యాతి కూతురు సుకన్య వృద్ధుడైన చ్యవనుడి భార్యగా ఉండటం చూసి తమలో ఒకర్ని వివాహమాడమంటారు. సుకన్య కోపిస్తుంది. అప్పుడు వీరు చ్యవనుడికి యౌవనం కలిగించి, అంధత్వం తొలగించి తాముకూడా అదే రూపాలు ధరించి మాలో ఒకర్ని వివాహమాడమంటారు. సుకన్య చ్యవనుణ్ణే వరిస్తుంది. -భార.

అశ్వుడు : 1. ఒక మహర్షి. ఇతడి కొడుకు వశుడు - ఋగ్వేదం. 2. ఒక రాక్షసుడు. వీడే కళింగ రాజు అశోకుడిగా పుడతాడు. - భార.

అష్టకపాలం : పురోడాసుడు ఎనిమిది కపాలాలు తయారుచేశాడు. - భార.

అష్టకాలాస్యం : కథాకళి నృత్యంలోని అభినయం. కల్యాణ సౌగంధిక నాటకంలో హనుమంతుడూ, కాలకేయవధలో అర్జునుడూ దీన్నభినయిస్తారు. ఇది ఒక దాని వెంట ఒకటి వెంబడెంబడే ఎనిమిది రకాలుగా మారుతుంది. - కథాకళి.

అష్టకుడు : 1. యయాతి దౌహిత్రుడు. ఇతడో రాజర్షి. ఇతడు తన పుణ్య మంతటినీ యయాతికి ధార పోశాడు. - భార. 2. విశ్వామిత్రుడికి, మాధవికి పుట్టిన వాడు. పూరు వంశంలోని వాడు. శునశ్శేపుడికి, బలికి సోద

రుడు అష్టకుడు నారదాదులతో ఆకాశయానం చేస్తూ దివ్య విమానంలో ఒకళ్లే ఉండాలనే నియమముంటే మనలో ఎవరు మిగులుతారని అడుగుతాడు కన్న కొడుకు బృహద్గర్భుణ్నే కూడా వండి బ్రాహ్మణుడికి పెట్టిన బలే అర్హుడని నారదుడు చెప్తారు

అష్ట జిహ్వుడు : కుమారస్వామి సైన్యంలోని వాడు - భార

అష్ట తారిణి : తారిణీదేవి ఎనిమిది పేర్లు తార ఉగ్ర మహోగ్ర వజ్ర కాళి సరస్వతి కామేశ్వరి చాముండి

అష్టదిక్పాలకులు :
తూర్పున ఇంద్రుడు (అమరావతి)
ఆగ్నేయాన అగ్ని (తేజోవతి)
దక్షిణాన యముడు (సంయమని)
పడమర వరుణుడు (శ్రద్ధావతి)
నైరృతిన నిర్రుతి (కృష్ణాంజనం)
వాయవ్యాన వాయువు (గంధవతి)
ఉత్తరాన కుబేరుడు (మహోదయం)
ఈశాన్యాన శివుడు (యశోవతి) - దేభా

అష్టదిగ్గజాలు/అష్టదిక్కరిణులు :

దిశ	దిగ్గజాలు	దిక్కరిణులు
తూర్పు	ఐరావతం	అభ్రం
ఆగ్నేయం	పుండరీకం	కపిల
దక్షిణం	వామనం	పింగళ
నైరృతి	కుముదం	అనుపమ
పడమర	అంజనం	తామ్రకర్ణి
వాయవ్యం	పుష్పదంతం	శుభ్రదంతి
ఉత్తరం	సార్వభౌమం	అంగన
ఈశాన్యం	సుప్రతీకం	అంజనావతి

ఇవి గాక విరూపాక్షం మహాపద్మసమం, సీమనసం భద్ర అనేవి కూడా అష్టదిగ్గజాల్లో ఉన్నాయి

అష్టధర్మ మార్గాలు : యాగ వేదాభ్యాస దాన తప సత్య క్షమ దయ నిష్కామ మార్గాలు మోక్షం పొందటానికి సాధనాలు.

అష్టనాగులు : వాసుకి తక్షకుడు కర్కోటకుడు శంఖుడు గులికుడు పద్ముడు మహాపద్ముడు అనంతుడు - అనేవారు

అష్ట భార్యలు : శ్రీకృష్ణుడి ఎనిమిది మంది భార్యలను అష్టభార్య అంటారు రుక్మిణి జాంబవతి సత్యభామ కాళింది మిత్రవింద సత్య భద్ర లక్షణలు అష్టభార్యలు

అష్ట మంత్రులు : ఇక్ష్వాకుల ఎనిమిది మంది మంత్రులు జయంతుడు దృష్టి విజయుడు సిద్ధార్థుడు అర్థసాధకుడు మంత్రపాలుడు సుమంత్రుడు

అష్టమి : ఈరోజే భద్రకాళి ఆవిర్భవిస్తుంది కాబట్టి దీన్ని ప్రముఖంగా పవిత్రంగా భావిస్తారు.

అష్టమూర్తులు : బ్రహ్మ భ్రూమధ్యం నుంచి వెలువడిన రుద్రుడి రూపాలు వీటికి వేర్వేరు నామాలు స్థానాలు ఉన్నాయి

నామం	స్థానం/రూపం	భార్య	కొడుకు
1 భవుడు	జలము	ఉష	శుక్రుడు
2 శర్వుడు	మహి	సుకేశి	అంగారకుడు
3 ఈశానుడు	వాయువు	శివ	హనుమంతుడు
4 పశుపతి	వహ్ని	స్వాహా	స్కందుడు
5 భీముడు	ఆకాశం	దిశ	స్వర్గం
6 ఉగ్రుడు	స్వధర్మనిష్ఠుడైన బ్రాహ్మణుడు	దీక్ష	సంతానం
7 మహాదేవుడు	సోముడు	రోహిణి	బుధుడు
8 రుద్రుడు	సూర్యుడు	సువర్చల–శని	

అష్టమూర్తులు : భూమి జలం వాయువు నిప్పు ఆకాశం హోత సూర్యుడు చంద్రుడు - అనేవి

అష్ట యోగినులు : దుర్గాదేవి అనుచారిణులు మార్జలి కర్పూర తిలక కౌముదిక భేరుండ మాతలి నాయకి జయ (సుభాచార)

అష్టవసువులు : గణ దేవతల్ని అష్టవసువులంటారు వీరు వసు, ధర్మ దేవతలకు పుడతారు. ధర ధ్రువ, సోమ అహర అనిల, అనల

ప్రత్యూష, ప్రభాసులు అష్ట వసువులు. వశిష్ఠుడి నందినిని అపహరించినందుకు భూమిమీద జన్మిస్తారు. - విష్ణు.

అష్టవిధ ప్రతిమలు : శిలామయి, ధాతువులు, లోహాలు, లేప్య, లేఖ్య, మృణ్మయి, మణిమయి, మనోమయి.

అష్ట వివాహాలు : ఎనిమిది రకాల వివాహాలు. బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, గాంధర్వ, ఆసుర, రాక్షస, పైశాచికాలు.

అష్టవిశిఖరం : భారత దేశంలోని ఒక గ్రామం. భార.

అష్టాదశ ఉపపురాణాలు : సనత్కుమార, నారసింహ, నారదీయ, శివ, దూర్వాస, కాపిల, మానవ, ఉశన, వారుణ, కాలిక, సాంబ, సౌర, ఆదిత్య, మాహేశ్వర, దేవీ భాగవత, వాశిష్ఠ, విష్ణు ధర్మోత్తర, నీలమత పురాణాలు పద్దెనిమిది ఉపపురాణాలు. వీటిలో చివరి రెండూ కాశ్మీరానికి చెందినవి. -H.O.S.L.

అష్టాదశ పురాణాలు : (అ) విష్ణుపురాణాలు: 1.విష్ణు పురాణం, 2.భాగవత పురాణం, 3.నారదీయ పురాణం, 4.గరుడ పురాణం, 5.పద్మ పురాణం, 6.వరాహ పురాణం. (ఆ) బ్రహ్మ పురాణాలు: 7.బ్రహ్మ పురాణం, 8.బ్రహ్మాండ పురాణం, 9.బ్రహ్మ వైవర్త పురాణం, 10.మార్కండేయ పురాణం, 11.భవిష్య పురాణం, 12.వామన పురాణం. (ఇ) శివపురాణాలు: 13.వాయు పురాణం, 14.లింగ పురాణం, 15.స్కంద పురాణం, 16.అగ్ని పురాణం, 17.మత్స్య పురాణం, 18.కూర్మ పురాణం.

అష్టావక్రుడు : 1. ఉద్దాలకుడు కూతురు సుజాతను, శిష్యుడు ఖగోదరుడి కిచ్చాడు. ఈమె గర్భవతిగా ఉన్నప్పుడు గర్భంలోని పిండం ఖగోదరుడి మంత్రోచ్చారణ తప్పంటుంది. ఖగోదరుడు కోపించి నీ మనసు లానే శరీరం కూడా వక్రంగా ఉండాలని శపిస్తాడు. ఇతడే అష్టావక్రుడు. జనకుడి సభకు వెళ్ళి ఓడి శిక్షననుభవిస్తున్న తండ్రిని విడిపిస్తాడు. వదాన్యుడి కూతురు సుప్రభను వివాహమాడతాడు. సమంగమనే నదిలో స్నానం చేసి వంకరలు పోగొట్టుకుంటాడు. - భార. 2. అసితుడు శివుణ్ణి ప్రార్థించి దేవలుడనే కొడుకును పొందు తాడు. రంభ దేవలుణ్ణి కోరుతుంది. దేవలుడు తిరస్కరిస్తాడు. రంభ అతణ్ణి శపించి ఎనిమిది వంకరలుండేట్టు చేస్తుంది. అప్పట్నుంచి దేవలుణ్ణి అష్టావక్రుడని వ్యవహరిస్తున్నారు. ఇతడు ఆరువేల సంవత్సరాలు తపస్సు చేసి స్వర్గానికి వెళ్తాడు.

అసంగుడు : అక్రూరుడి తమ్ముళ్లలో ఒకడు.

అసమంజసుడు : సగరుడికి, కేశినికి పుట్టిన వాడు. క్రూరుడు. చిన్న పిల్లల్ని నదిలో వేసి ఆనందించేవాడు. ప్రజ లితణ్ణి అసహ్యించుకొని రాజుకు మొరపెట్టుకున్నారు. రాజితణ్ణి దేశంనించి వెళ్ళగొట్టాడు. ఇతడి కొడుకు అంశుమంతుడు. - రామా.

అసంప్రేక్ష్య కారిత్వం : మంద బుద్ధులైన సుదర్శనుడి ఐదుగురు కొడుకుల్ని తెలివి గల వాళ్ళుగా చేయడానికి విష్ణుశర్మ చెప్పిన కథల్లో ఒకటి. మా. దేవశర్మ.

అసి : కాశీ పక్కన ప్రవహించే ఒక నది.

అసిక్ని : 1. పంజాబ్ గుండా ప్రవహించే ఒక నది. దీన్ని చంద్రభాగ అనీ పిలుస్తారు. ఋగ్వేదం కూడా దీన్ని ప్రస్తావించింది. - భార. 2. వీరణ (పంచజన) ప్రజాపతి కూతురు. దక్షుడి భార్య. అసిక్నీదక్షులకు గ హర్యశ్వుడు, శబలాశ్వుడు అనే కొడుకులు, భానువు, లంబ, కకుబ్దేవి, విశ్వ, సాధ్య మొదలైన అరవై మంది కూతుళ్లు పుట్టారు. శివుడి భార్య సతి ఈమె కూతురు. - భాగ.శివ.

అసికృష్ణుడు : చంద్రవంశపు రాజైన అశ్వమేధుడి కొడుకు. - భాగ

అసిత : ఒక అప్సరస అర్జునుడి జన్మోత్స వాలలో పాల్గొంటుంది - భార

అసితకాశ్యపుడు : చూ జైగీషవ్యుడు/దేవలుడు

అసితదేవలుడు : ప్రజల్లో భారతాన్ని వ్యాపింప చేసిన వారిలో ఒకడు. వ్యాసుడు భారతాన్ని మొదట శుకుడికి బోధిస్తారు నారదుడు దేవ లోకంలో దేవలుడు పితృలోకంలో శుకుడు గంధర్వుల్లో సుమంతుడు నాగలోకంలో వైశం పాయనుడు మనుషుల్లో దీన్ని వ్యాప్తికి తెస్తారు. - భార

అసితధన్వుడు : వేద కాలంలోని రాజు సాంఖ్యాయన సూత్రాలు అసుర విద్యకు సంబంధించిన వేదాన్నితడు రాశాడని చెప్తాయి.

అసిత ధ్వజుడు : వినత కశ్యపుల కొడుకు. అర్జునుడి జన్మోత్సవాల్లో పాల్గొంటాడు - భార

అసిత పర్వతం : ఆనర్త దేశంలో నర్మదానద తీరాన ఉన్న పర్వతం - భార

అసితుడు . 1 అసితుడు జనకుడికి పునర్జన్మ వృత్తాంతాన్ని బోధిస్తాడు - బ్రహ్మం 2 సగరుడి తండ్రి సూర్య వంశం వాడైన భరతుడి కొడుకు శత్రువులకు భయపడి భృగుమహర్షి ఆశ్రమంలో ఉన్నపుడు అతడి భార్య కలిందికి ఒక సవతి విషాహారాన్ని పెడుతుంది ఆశ్రమానికి వచ్చిన చ్యవనర్షిని చూసి కొడుకు పుట్టేట్టు ఆశీర్వదించమంటుంది కలింది చ్యవనుడు గర సహితుడైన కొడుకు పుడతాడంటాడు ఇతడే సగరుడు

అసిద్ధార్థుడు : దశరథుడి మంత్రి -వా రామా

అసిపత్రవనం : 1 ఇరవై ఎనిమిది నరకాల్లో ఒకటి. అకారణంగా అరణ్యాన్ని నాశనం చేస్తే ఈ నరకానికి వెళ్తారు. - విష్ణు 2 ఇక్కడ అనేక బాధలు అనుభవించడం పెద్ద బండరాళ్ళు కొట్టుకొని పడి మూర్ఛ పోవడం మొదలైనవి ఉంటాయి. - దేభా

అసిలోముడు : మహిషాశ్వాధిపతి దేవాసుర యుద్ధంలో వాయువుతో పోరాడతాడు విష్ణు వితణ్ని సంహరిస్తాడు - దేవీ భాగ

అసుర : పృధా కశ్యపుల ఎనిమిదిమంది కూతుళ్లలో ఒకతె - భార

అసురులు : 1 కశ్యపుడికి దనువు వల్ల పుట్టిన వారు దానవులు దితి వల్ల పుట్టిన వారు దైత్యులు వీళ్లే అసురులు 2 బ్రహ్మ జఘనం నుంచి పుట్టి అతడి తోనే మిథునకర్మను కోరిన వారు బ్రహ్మ నారాయణుణ్ని ఆశ్రయిస్తారు నారాయణుడు బ్రహ్మను ఆ దేహాన్ని విడవ మంటాడు అప్పుడు సంధ్యారూపంలో ఒక స్త్రీ పుడుతుంది రాక్షసు లామెని మోహించి పట్టుకొంటారు - భాగ

అసూర్తరజసుడు : వైదర్భి కుశుల కొడుకు. - వా రామా

అస్త్రాలు : 1 భృశాశ్వుడి కొడుకులు 2 తాటకిని వధించిన తర్వాత రామ లక్ష్మణులకు విశ్వామిత్రుడు దివ్యాస్త్రాలను ఉపయోగించే రహస్యాలను బోధిస్తాడు వాటిలో 1 దండచక్ర 2 ధర్మచక్ర 3 కాలచక్ర 4 విష్ణుచక్ర 5 ఇంద్రచక్రాలనేవి వజ్ర బ్రహ్మ బ్రహ్మశిరస్ వారుణ పరమ పినాక నారాయణ ఆగ్నేయ శిఖర వాయవ్య ప్రథన క్రౌంచ హయశిర కంకాళ ముసల కల్ప కంకణ మానవ ప్రస్థాపనాస్త్రాదులు కొన్ని ఇవన్నీ రాముడు తూర్పు ముఖంగా నుంచొని నేర్చుకొన్నాడు - వా రామా

అస్త్ర హృదయం : సకల శత్రు నాశకరమూ యశస్కరమూ అయిన ఒక విద్య దీన్ని రుద్రుడు స్వాయంభువుడికి ఇతడు వశిష్ఠుడికి అతడు చిత్రాయుధుడనే గంధర్వుడికి అతడు తన దౌహిత్రి అయిన మనోరమకు ఇవ్వగా ఆమె స్వరోచి కిస్తుంది - స్వారోచిష మనుసంభవం

అస్తి : మగధ రాజైన జరాసంధుడి కూతురు

ఈమె ఈమె సోదరి ప్రాప్తి కంసుడి భార్యలు కృష్ణుడు కంసుణ్ని చంపాడని వీరు జరాసంధుడితో చెప్తారు జరాసంధుడు మధురపైకి దండెత్తుతాడు - విష్ణు

అహంయూతి : సంయాతి కొడుకు. ఇతడి భార్య భానుమతి కొడుకు సార్వభౌముడు - భార

అహారుడు : దను కశ్యపుల కొడుకు. - భార

అహల్య : 1 ముద్గలుడి కూతురు అహల్య గౌతముణ్ని వివాహమాడి ఒక కూతుర్ని కంటుంది సూర్య చంద్రుల వల్ల చెరొక కొడుకును కంటుంది ఈ సంగతి కూతురు తండ్రితో చెబుతుంది అతడు భార్యను శపిస్తాడు ఈమె కూతుర్ని శపిస్తుంది - వి రా 2 అహల్యని మోహించిన ఇంద్రుడు గౌతమాశ్రమానికి వచ్చి కోడిలా కూసి గౌతముడు స్నానానికి పోగానే గౌతముడి రూపంలో వచ్చి అహల్యతో రమిస్తాడు ఈ లోపల గౌతముడు వెనక్కి వచ్చి భార్యను రాయిగా ఇంద్రుడిని వృషణాలు లేని వాడిగా కమ్మని శపిస్తాడు భార్య తప్పు లేదని తెలుసుకొని శ్రీరామ పాద స్పర్శతో నీ అసలు రూపం వస్తుందని శాప విమోచనం చెప్తాడు ఈమెకు శతానందుడనే కొడుకున్నాడు - రామా

అహిక్షేత్రం : ఉత్తర పాంచాలాలకు రాజధాని

అహిచ్ఛత్రం · పాంచాల రాజు అధికారంలోని రాజ్యం అర్జునుడు ద్రుపదుణ్ని ఓడించి ద్రోణుడి దగ్గరకు తీసుకవచ్చినపుడు ద్రోణుడికి ఈ రాజ్యాన్నిచ్చి ద్రుపదుడు బంధవిముక్తుడౌతాడు - భార

అహిత : ఒక నది

అహిర్బుధన్యుడు : సురభి విశ్వకర్మల కొడుకు.

అహీనుడు · సూర్య వంశపు రాజు దేవానీకుడి కొడుకు పారియాత్రుడి తండ్రి - భాగ

అహీరధుడు : పూరు వంశపు రాజు

అహుడు : అష్టవసువులలో ఒకడు ధర్మ రతీదేవులు తల్లిదండ్రులు - భార

అహువు : 1 అష్టవసువులలో ఒకడు రతీదేవి ధర్ముల కొడుకు - భార 2 సరస్సు దీంట్లో స్నానంచేస్తే సూర్యలోకానికి వెళ్తారు - భార 3 రాక్షస వంశంలోని వాడు చూ హేతి

అహోవీరుడు : ఒక ఋషి వానప్రస్థాశ్రమంలోని నియమాల్ని అనుసరించాడు. - భార



అకధుడు . మంకణుడి కొడుకు గొప్ప శివభక్తుడు ఒకసారి ఇతడి ఇల్లు కాలిపోయి శివుడి విగ్రహం కూడా పాక్షికంగా కాలిపోతుంది ఇతడు కూడా తన శరీరంలో సగభాగాన్ని అగ్నికి ఆహుతి ఇవ్వాలనుకుంటాడు శివుడు ప్రత్యక్షమై వరమిస్తాడు - పద్మ.పు.

అకర్కారుడు . కద్రువ కొడుకు - భార

అకర్షులు/అకర్షసులు · అకర్ష దేశ ప్రజలు - భార

అకాశజనని : కోటగోడకుండే రంధ్రాలు వీటినుంచే బాణాలు విసురుతారు - భార

అకాశరాజు . సుధర్ముడి కొడుకు ఇతడి కూతురు పద్మావతి ఈమెను వేంకటేశ్వరుడు వరిస్తాడు అకాశరాజీమెను వేంకటేశ్వరుడికిచ్చి వివాహం చేసి తిరుపతిలో ఇతడికో గుడి కూడా కట్టించాడు -వేంమ

అకూతి : 1 స్వాయంభువు కూతురు రుచి ప్రజాపతి భార్య ఈమెకు యజ్ఞుడనే కొడుకు దక్షిణ అనే కూతురు కవలపిల్లలుగా పుట్టారు - భాగ 2. విభుడి కొడుకైన పృధుషేణుడి భార్య ఈమె కొడుకు నక్తుడు - భాగ

అకూపారుడు · ముసలి తాబేలు మార్కండేయుడి కంటే పెద్దది ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన ఇంద్రద్యుమ్నుడనే రాజును ఇదే గుర్తు పట్టింది - భార

అకృతి/ అకృతుడు : భరతవర్షపు రాజు ఇతడు సౌరాష్ట్ర దేశాన్ని పరిపాలించాడు - భార

ఆకృతి పుత్రుడు : రుచి పర్వుడు పాండవుల పక్షాన పోరాడుతాడు భగదత్తుడి చేతిలో మరణిస్తాడు - భార

అక్రోశుడు : భరతవర్షపు రాజు ఇతడి దేశం మహోత్థం నకులుడు తన జైత్రయాత్రలో ఇతణ్ణి ఓడిస్తాడు - భార

అగమాలు · ఈశ్వర ప్రోక్తాలై విశేష ధర్మాలను చెప్పే శాస్త్రాలు ఇవి శైవ వైష్ణవ భేదాలతో రెండు రకాలు శైవాగమాన్ని పాశుపత మని వైష్ణవాగమాన్ని పాంచరాత్రం వైఖానసం అనీ పిలుస్తా రు వీటిలో ప్రధానంగా పూజా విధుల గురించి చెప్పారు

అగ్రాయణుడు . భానుడనే అగ్ని నాలుగో కొడుకు - భార

ఆగ్నీధ్రుడు · ప్రియవ్రత బర్హిష్మతు (మన్ను)ల కొడుకు పూర్వచిత్తి అనే అప్సరసను వివాహ మాడారు తొమ్మిదిమంది పుత్రుల్ని కన్నారు జంబూద్వీపాన్ని పాలించి తొమ్మిది ఖండాలుగా చేసి కొడుకులకు పంచి పెట్టారు విప్రచిత్తి అనే అప్సరసకు లోబడ్డారు - భాగ

ఆగ్నేయపురాణం · చూ అగ్నిపురాణం

ఆగ్నేయాస్త్రం : ఒక అస్త్రం దీన్ని మొదట బృహస్పతి భరద్వాజుడి కిస్తారు తర్వాత భరద్వాజుడు అగ్నివేశుడికి అతడు ద్రోణుడికి అతడు అర్జునుడికి ఇస్తారు - భార

ఆగ్నేయి 1 మనువు కొడుకైన కురు భార్య - విష్ణు 2 ఊరుని భార్య -మత్స్య

అగ్రేయం : కర్ణుడు జయించిన ఒక దేశం - భార

అంగిరిష్ఠుడు ఒక రాజు ధర్మార్థ కామ విషయాల గురించి కామందకుడనే ముని నడిగి తెలుసుకున్నాడు - భార

అంగి : అరిహుడి భార్య మహాభౌముడి తల్లి - భార

అంగిరస కల్పం : అధర్వ వేదం లోని భాగం - విష్ణు పు

అంగిరసి · ఒక బ్రాహ్మణ స్త్రీ వశిష్ఠుడి కొడుకు శక్తి శాపం వల్ల కల్మాషపాదుడు రాక్షసుడిగా మారతాడు వాడు ఈ అంగిరసి భర్తను సంహరిస్తాడు ఈమె నీవు నీ భార్యను తాకితే మరణిస్తావని శపిస్తుంది అందుకే కల్మాషపాదుడు తన భార్యను వశిష్ఠుడికి అప్పగించి వంశం నిలుపుకుంటాడు - భార

అంగిరసుడు : చూ బృహస్పతి

అంగిరసులు : రథీతరుడి భార్యకు అంగిరసుడికి పుట్టిన వాళ్ళు వీళ్ళు రథీతర గోత్రులై తేజోవంతులై వెలుగొందారు - భాగ

అంఘ్రికుడు : బ్రహ్మ వాదులైన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు - భార

ఆచార కాండ · విజ్ఞానేశ్వరీయం అనే ధర్మశాస్త్రంలో ఒక కాండ నాలుగు వర్ణాల వాళ్లూ ఆచరించాల్సిన ధర్మాలు దీంట్లో ఉంటాయి యజన యాజన అధ్యయన అధ్యాపన, దాన ప్రతిగ్రహాలు బ్రాహ్మణుడి విధులు ప్రజాపాలనం దానం యజ్ఞం వేదాధ్యయనం క్షత్రియుడి విధులు పశుపాలన దాన యజ్ఞ వేదాధ్యయనాలు స్థల జలాల్లో ధాన్య రత్నాల వ్యాపారం ధనాన్ని వడ్డీ రూపంలో పెంచడం పైరు పెట్టడం వైశ్యుడి ధర్మాలు పై మూడు వర్ణాల వారికి శుశ్రూష చెయ్యడం శూద్రుడి ధర్మం

అజగర వ్రతం : అజగరుడాచరించిన వ్రతం ఏది లభ్యమైతే దాన్ని స్వీకరించి జీవితాన్ని గడపడం దీని ప్రధాన లక్షణం తిండి కోసం శ్రమ పడి ప్రయత్నించకపోవటం తిన్నదానితో సంతృప్తి పడటం కర్తవ్యాలు - భాగ

అజగరుడు : ఒక రుషి ప్రహ్లాదు డితడితో సంభాషిస్తాడు - భార

అజగవం : పృథుమాంధాతల ధనుస్సు అర్జునుడి గాండీవానికి కూడా ఈ పేరుంది - విష్ణుపు.

అజమీఢుడు : అజామీఢుడి వంశంలోని ఒక రాజు

అజానేయం : ఒక రకం మేలు జాతి గుర్రం - భార

అజ్యపులు : 1 పులహుడి వంశానికి చెందిన పితృగణాల్లోని వారు యాగాల్లో మేక పాలతో వచ్చిన నెయ్యి తాగేవారు కాబట్టి ఆ పేరొచ్చింది - మత్స్యపు. 2 కర్దమ ప్రజాపతి దగ్గర వీరుంటారు వీరి కూతురు విరజ నహుషుడి భార్య - పద్మపు

అంజనకులం : సైన్యంలోని గజ ఒలం - భార

అంజనేయుడు : చూ హనుమంతుడు

అంజలుడు : శౌనకుడి సహాధ్యాయి ఒక రుషి - భాగ

అటకం : కౌరవ వంశంలోని సర్పం సర్ప యాగంలో మరణిస్తుంది - భార

అటకి ఉషస్తి అనే వాడి భార్య వీళ్ళిద్దరూ కురు దేశంలో ఉంటారు ఒకసారి అక్కడ పాషాణ వర్షం కురిసి క్షామం వచ్చింది ఉషస్తి కొన్ని అలచందలు తెచ్చి భార్యకిస్తాడు కాని ఆమె అంతకు ముందే కొంత ఆహారం తిని ఉండటంతో వాటిని దాచి పెడుతుంది మర్నాడు ఉషస్తి తనకు ఆహారం లేదుగదా అని బాధ పడుతున్నప్పుడు ఈమె ఆ అలచందలను తెచ్చి ఇతని కిస్తుంది -చాన్దోడ

అటవీ పురి సహదేవుడు జయించిన ఒక పట్టణం - భార

అడంబరుడు · బ్రహ్మ స్కందుడి కిచ్చిన ఐదుగురు పారిషదుల్లో ఒకడు కుంద కుసుమ కుముద దంబ ఆడంబరుల్ని బ్రహ్మ స్కందుడి కిచ్చాడు

అణిమాండవ్యుడు . చూ మాండవ్యుడు

ఆత్మదేవుడు · చూ గోకర్ణ క్షేత్రం

ఆత్రేయం : భారతదేశంలోని ఒక స్థలం - భార

ఆత్రేయి 1 ఊరు భార్య వీరికి అంగ సుమనస స్వాతి క్రతు అంగిరస గయులు పుడతారు - అగ్నిపు 2 అత్రి కూతురు అగ్ని కొడుకు అంగిరసుడిని వివాహమాడుతుంది భర్త ఎప్పుడూ బాధిస్తుండేవాడు ఈమె తండ్రి సలహా ప్రకారం నదిగా మారి అతణ్ని శాంతుణ్ణి చేస్తుంది దాన్నే పరుష్ణి నది అంటారు - బ్రపు. 3 ఒక నది 4 అత్రి భార్య అనసూయను కూడా ఆత్రేయి అంటారు

ఆత్రేయుడు : 1 ఒక ముని ఒక గ్రహం నుంచి ఇంకో గ్రహానికి వెళ్ళే శక్తి సంపాదించాడు ఒకసారి ఇంద్రుడి అతిథిగా వెళ్ళి అమృతం తాగి అప్సరసల నాట్యం చూసి ఆనందిస్తాడు తరువాత విశ్వకర్మ నడిగి ఇంకో స్వర్గాన్ని నిర్మించుకుంటాడు దేవతలు దీన్ని స్వాధీన పరుచుకున్నాక గోమతీ తీరంలో చాలాకాలం తపస్సు చేసి కైవల్యం పొందుతాడు - బ్రహ్మ 2 వామదేవుడి శిష్యుడు - భార 3 నిర్గుణ బ్రహ్మ గురించి శిష్యులకు బోధించాడు - భార 4 విశ్వకర్మ సృష్టించిన స్వర్గాన్ని రాక్షసులు వశపరుచుకుంటారు మళ్ళీ దీన్ని విశ్వకర్మ చేజిక్కించుకున్నా విరక్తుడై గోమతీతీరంలో తపస్సు చేశాడు మోక్షం పొందాడు - బ్రహ్మ

ఆది : అంధకాసురుడి కొడుకు బ్రహ్మ నుంచి శివుడిపై ప్రతీకారం తీర్చుకొనేట్టు వరాన్ని పొందుతాడు పార్వతి రూపంలో శివుడి దగ్గర కెళ్తాడు శివుడితణ్ని వధిస్తాడు - పద్మపు

ఆదికూర్మం · క్షీరసాగర మదనంలో ఉప

యోగించిన మందర పర్వతం సముద్రంలోకి జారిపోతున్నప్పుడు విష్ణువు కూర్మ రూపం ధరించి దాన్ని పైకెత్తుతాడు దీన్నే ఆది కూర్మమని పిలుస్తారు - భార

ఆది గదాధరుడు · మొదట గదను ధరించిన వాడు విష్ణువు ఈ గదతోనే హేతి మొదలైన రాక్షసుల్ని చంపాడు - వాయు

అదితేయులు . అదితి సంతానం ఇది దేవతలకు నామాంతరం

అదిత్యకేతువు : ధృతరాష్ట్రుడి కొడుకుల్లో ఒకడు యుద్ధంలో ఇతణ్ణి భీముడు చంపుతాడు - భార

అదిత్య తీర్థం : సరస్వతి నది తీరాన ఉన్న పవిత్ర స్థలం - భార

అదిత్యవర్ణుడు : వెనక ముందులు చూడ కుండా ఆజ్ఞలు జారీ చేసి బాధ పడే వాడు కథాసరిత్సాగరంలో ఈ రాజు కథ ఉంది

అదిత్యసేనుడు · శూరుడైన రాజు కథాసరి త్సాగరంలో ఇతడికి సంబంధించిన కథలున్నాయి - కథాపీఠలంబకం

అదిత్యహృదయం ఒక స్తోత్రం దీన్ని పఠించే వాళ్ళకు సూర్యానుగ్రహం కలుగుతుంది శత్రునాశం చేయగలుగుతారు రావణ వధ నిమిత్తం అగస్త్యుడు దీన్ని రాముడి కుపదేశిస్తాడు - వా రామా

అదిత్యుడు : చూ సూర్యుడు

అదిత్యులు · అదితి కశ్యపుల పన్నెండు మంది కొడుకుల్ని ఆదిత్యులంటారు ధాత మిత్ర అర్యమ రుద్ర వరుణ సూర్య భగ వివస్వాన పూష సవిత త్వష్ట విష్ణులు ద్వాదశాదిత్యులు - వా రామా కల్పాదిలో బ్రహ్మ సృష్టించిన జయులు అనే ఈ పన్నెండు మంది సృష్టి చెయ్యక బ్రహ్మ ఆజ్ఞ నతిక్రమించి ప్రతి మన్వంతరంలో పుట్టేట్లు శాపాన్ని పొందుతారు

ఆదినాథుడు . జైనగురువు మొదటి తీర్థం కరుడు

ఆది పర్వతం హిమాలయాల్లోని శివుడి నివాస స్థానం - భార

ఆదిరాజు . పూరు వంశపు రాజు కురుమ హారాజు కొడుకు చూ పూరుడు

ఆది వరాహం : భూమి రసాతల మగ్నమై ఉన్నప్పుడు విష్ణువు వరాహ రూపం ధరించి దంతాలతో భూమిని పై కెత్తి నిలుపుతాడు అదే ఆదివరాహరూపం - విష్ణు

ఆది శిశిరుడు శాకల్యుడి శిష్యులలో ఒకడు - భాగ

ఆది శేషువు . కద్రూ కశ్యపుల సంతానంలో మొదటి వాడు ఇతడు తన తల్లి కద్రువ వినత పట్ల చేసే ఉక్రమానికి ఓర్చుకోలేక అనేక పుణ్యక్షేత్రాల్లో తపస్సు చేసి బ్రహ్మ వల్ల భూభారాన్ని వహించే శక్తి మొదలైన వరాలు పొందుతాడు ఇతడికి భృగు మహర్షి శాపం వల్ల బలరామావతారం కలుగుతుంది

అదిష్టి · కొన్నేళ్ళు బ్రహ్మచర్యాన్ని పాటించమనే గుర్వాజ్ఞ పొందినవాడు

అద్యకథుడు . ప్రాచీన ఋషి ఉపరిచర వసువు నిర్వహించిన యజ్ఞానికి హాజరయ్యాడు - భార

అధూర్త రజా రజసుడు కుశుడి కొడుకు ధర్మారణ్యాన్ని పాలించాడు - రామా

అన · క్రోధవశ కశ్యపులకు మాతంగి పుడుతుంది మాతంగికి ఏనుగులు పుడతాయి - వా రామా

అనకదుందుభి వసుదేవుడు కృష్ణుడు జన్మించినప్పుడు ఇతడి ఇంట్లో దుందుభులు మోగినాయి - హరి

అనకుడు వసుదేవుడి తమ్ముడు

ఆనంద తీర్థులు మధ్వాచార్యుల పేరు

ఆనందం : మేరుపర్వతం మీది అరణ్యాం దేవ గంధర్వ అప్సరసాదు లిక్కడ నివసిస్తారు - పద్మ.పు.

ఆనందుదు : అనమిత్రుడి కొడుకు ఇతడే చాక్షుషుదు (ఆరో మనువు) గా పుడతాదు విక్రాంతుడి ఇంట్లో పెరుగుతున్నప్పుదు విక్రాంతుడి భార్య ఇతడికీ పేరు పెట్టింది - మార్కం.పురా.

ఆనర్తం . యవన సముద్రతీరంలో ద్వారకకు దగ్గరా ఉన్న ఒక దేశం దానిని ఆనర్తుడనే ~~వాదు పాలించాదు~~ అందుకే ఈ పేరొచ్చింది

ఆనర్తుదు : శర్యాతి కొడుకు. కుశస్థలి (ద్వారక)లో కోటలు కట్టించాదు వరుణుదు వీటన్నింటిని సముద్రం పాలు చేశారు కొన్నాళ్ళ ప్రాంతం అరణ్యంగా ఉంది తర్వాత శ్రీకృష్ణుదు దీన్ని బాగు చేసి ద్వారక అని పేరు పెట్టారు ఇతడి కాలంలో రేదరథుడనే వాదు జీవించాదు ఆనర్తుదు పరిపాలించాదు కాబట్టి దీన్ని ఆనర్తమనీ అంటారు ఇతడి కొడుకు రోచమానుదు/రైవతుదు - భాగ/మత్స్య

ఆనీకుదు : వసుదేవుదు తమ్ముడైన అనీకుడి రెండో కొడుకు యదువంశం వాదు

ఆంధుదు : సుతపుడి కొడుకైన బలి కొడుకు. అంగుదు వంగుదు కళింగుదు సింహుదు పుళిందుదు ఇతడి సోదరులు వీళ్ళు తూర్పు దేశాన్ని పాలించారు ఆంధుదు పాలించిన దేశానికతని పేరును బట్టే ఆంధ్ర దేశమనే పేరొచ్చింది - భాగ

ఆంధ్ర/అంధ్ర : మహాభారత కాలంలో ఇది ప్రసిద్ధి చెందిన ప్రాంతం - భార

ఆంధ్రభృత్యులు . శూద్రుడి వంశస్థులైన మగధ దేశపు రాజులు శాలివాహన శక ప్రారంభంలో రాజ్యం పరిపాలించారు వీళ్ల తర్వాత ఆభీరులు గర్దభులు శకులు యవనులు మొదలైన వాళ్ళ పరిపాలించారు

ఆంధ్రం : ఆంధ్రదేశ వ్యవహార భాష దీన్నే తెనుగు/తెలుగు అనీ అంటారు కణ్వాదులతో ఇది ప్రవర్తిత మైందని చెప్తారు.

ఆంధ్రులు : ఆంధ్ర దేశస్థులు పంచ ద్రావిడులలో ఒక తెగ వారు ప్రాంతీయ యోధులు - భార

ఆపగ : పవిత్రమైన నది దీని ఒడ్డున ఒక్క బ్రాహ్మణుడికి భోజనం పెడితే మిగతా చోట్ల లక్ష బ్రాహ్మణులకు భోజనం పెట్టినంత ఫలితం వస్తుంది - భార

ఆపవనుదు : 1 వశిష్ఠుడి పేరు 2 ఒక రుషి కార్తవీర్యార్జును డితడి ఆశ్రమాన్ని దగ్ధం చేస్తారు ఇతదు అగ్నినీ కార్తవీర్యార్జునుణ్ని ఇద్దర్నీ శపిస్తారు - భార

ఆపస్తంబుదు ఒక రుషి ఒక బ్రాహ్మణుదు ఇతణ్ని శ్రాద్ధ భోజనానికి ఆహ్వానిస్తారు అన్నం పెట్టి సంతృప్తి చెందావా అంటే ఇతదు లేదంటారు బ్రాహ్మణు దాగ్రహించి శపించ బోతారు శాప జలాన్ని ఇతదు మధ్యలోనే ఆపేశారు కాబట్టి ఆపస్తంభుదు అనే పేరు వచ్చింది ఇతదు తపస్సు చేసిన చోటుకు ఆపస్తంభ తీర్థమని పేరు ఇతడికి అక్షసూత్ర అనే భార్య ఉంది వీరి కొడుకు గార్గి గృహ్య సూత్ర సంహిత రచించాదు ఇంద్రియ నిగ్రహాన్ని ప్రజలు పాటించక పోవటం వల్లనే రుషులు సంఖ్యలో తగ్గుతున్నారని చెప్పాదు

ఆపుదు : 1 ఒక అగ్ని భార్య ముదిత కుమారుదు అద్భుతుదు ఇతదు దేవతలకు హవ్యం మోసుకెళ్తాదు తర్వాత ఆ పని చేయలేక దాన్ని అథర్వుడి కప్పగించి సముద్రంలో దాక్కుంటాదు దేవతలకు ఇతడి జాడ చేపలు చెబుతాయి కాబట్టి చేపల్నితదు శపించాదు ఇతడి శరీరం నుంచే గంధకం పుట్టింది భార 2 అష్టవసువులలో ఒకదు వైతండుదు శ్రమ శాంత ధ్వని ఇతడి సంతానం - విష్ణు 3 శాంతుదు దండుదు మణివక్త్రుదు ఇతడి

కొడుకులు - మత్స్య

అపూర్ణుడు : కశ్యప కులంలోని ప్రసిద్ధ సర్పం - భార

అపోదధౌమ్యుడు : చూ అయోధ ధౌమ్యుడు

అప్తుడు : కశ్యప కులంలోని ఒక ప్రసిద్ధ సర్పం

అప్రవానుడు చ్యవనుడి కొడుకు ఇతడి భార్య రుచి వీరి పుత్రుడు ఔర్వుడు - బ్రహ్మ

అభీరం సింధు నదికి పడమట ఆర్యావర్తానికి దగ్గరగా ఉండే ఒక దేశం

అభీరసులు : తక్కువ కులపు వాళ్ళు సింధు సరస్వతీ నదుల తీరాన నివసించే వాళ్ళను ఇలా పిలుస్తారు వీళ్ళు కూడా కలియుగంలో రాజులౌతారని మార్కండేయుడు చెప్తారు నిజానికి వీళ్లు రాజులే పరశురాముడికి భయపడి శూద్రులుగా మారారు - భార

అమురథం : భరతఖండం లోని ఒక ప్రదేశం భార

అంబికేయుడు · చూ ధృతరాష్ట్రుడు

అయతి మేరువుకూతురు ధాత భార్య ఈమె కొడుకు ప్రాణుడు - బ్రహ్మ/విష్ణు

అయువసుడు · రాజు ఋగ్వేదంలో ఇతడి ప్రస్తావన ఉంది

అయూతి నహుషుడి కొడుకుల్లో ఒకరు

అయుధ పరీక్ష విద్యాభ్యాసం పూర్తయిం తర్వాత విద్యార్థులకు పెట్టే ఈ పరీక్షను అస్త్రవిద్యాప్రదర్శనమనీ అంటారు - భార

అయువు . 1 ఊర్వశీ పురూరవుల కొడుకు. పురూరవుడి మరణ కారకులైన మునులను సంహరించడానికి సోదరులు బయలు దేరి వెళ్తుంటే ఇతడు మందలించి విరమింపచేస్తాడు భార్య స్వర్భానవి నహుషుడు వృద్ధశర్మ గయుడు అనేనసుడు. ఇతడి కొడుకులు - బ్రహ్మ/భార 2 మండూక రాజు సుశోభన తండ్రి ఈమె పరీక్షిత్తును వివాహమాడింది మారువేషాల్లో రాజుల్ని మోసం చేస్తున్నందుకు అయు వీమెను శపిస్తారు -భార

అయుర్వేదం : ధన్వంతరి సుశ్రుతుడికి బోధించిన శాస్త్రం రోగాలు రోగనివారణ దీంట్లో విషయం రోగాలు శారీరక మానసిక అగంతుక సహజ భేదాల్తో నాలుగు రకాలు - అగ్ని

అయుష్మంతుడు : 1 ప్రహ్లాదుడి కొడుకు - మత్స్య 2 హిరణ్యకశిపుడికి నలుగురు కొడుకులు అనుహ్రాదుడు హ్రాదుడు ప్రహ్లాదుడు సంహ్రాదుడు వీరిలో వాలుడు వ్రతుల్ని కంటారు సంహ్రాదుడికి అయుష్మంతుడు శిబికి బాష్కలుడు పుడతారు ప్రహ్లాదుడికి విరోచనుడు పుడతాడు - అగ్ని

అయోగవులు · ఒక తెగ వారు నాటక కళ వీరి వృత్తి చేతిపనుల్లో నేర్పరులు - అగ్ని చూ చాతుర్వర్ణ్యం

అయోధధౌమ్యుడు · చూ అయోధధౌమ్యుడు.

అరంజోతి · చూ అరుంధతి

అరాధ్యులు లింగధారి బ్రాహ్మణులు చూ బసవడు వీళ్ళు బసవ పురాణాన్ని ప్రమాణంగా తీసుకొని వీరభద్రుడిని ఉపాసిస్తుంటారు

అరాళికుడు . మదమెక్కిన ఏనుగులను నియంత్రించే మావటివాడు - భార

అరుణి/అరుణి · 1 అయోద ధౌమ్యుడి శిష్యుడు 2 ధృతరాష్ట్రుడి వంశం లోని ఒక సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార 3 వినత కశ్యపుల కొడుకు - భార 4 కౌరవ సేనలోని ఒక యోధుడు శకునితో కలిసి అర్జునుడితో పోరాడతాడు - భార 5 నూటెనిమిది ఉపనిషత్తుల్లో ఒకటి.

అరుషి : మనువు కూతురు చ్యవనుడీమెను వివాహమాడతాడు వీరి కొడుకు ఔర్వుడు ఇతడి కొడుకు ఋచికుడు ఇతడి కొడుకు జమదగ్ని ఇతడి కొడుకు పరశురాముడు వాళ

అరోచకం : భారతంలోని ఒక దేశం ఈ ప్రాంతపు ప్రజలని అరోచకులనే వాళ్ళు - భార

అర్జవుడు : సుబలుడి కొడుకు శకుని సోదరుడు అర్జునుడి కొడుకు ఇరావంతు ఇతణ్ణి వధిస్తాడు - భార

అర్తాయని : శల్యుడు ఋతాయనుడి కొడుకు సత్యనిష్ఠకు ప్రసిద్ధుడు - భార

అర్తిమానం : భయాల్ని పోగొట్టే మంత్రం - భార

అర్య : సుబ్రహ్మణ్య స్వామి ఏడుగురు తల్లుల్లో ఒకతె - భార

అర్యక : దుర్గాదేవి పేరు - అగ్ని

ఆర్యకుడు : 1 ఒక సర్ప రాజు విషాహారం పెట్టి భీముడిని దుర్యోధనాదులు కొలనులో పడేసి నప్పుడు సర్పాలు అతణ్ణి కాటేస్తాయి దాని వల్ల విషం విరిగి శరీరం మామూలు స్థితికి వస్తే ఆ సర్పాలన్నిటినీ భీముడు చంపుతాడు వాటిలో కొన్ని తప్పించుకొని వాసుకి దగ్గర కెళ్తాయి వాటిలో ఆర్యకుడు కూడా ఉన్నాడు ఇతడు భీముడికి రసపానం ఇమ్మని వాసుకికి సలహా ఇస్తాడు - భార 2 ఆర్యకుడి కొడుకు చికురుణ్ణి గరుడుడు సంహరించి మీ మనుమడు సుముఖుణ్ణి గూడా సంహరిస్తానని బెదిరించి పోతాడు అప్పుడే మాతలి వచ్చి సుముఖుణ్ణి తన కూతురుకు ఇమ్మంటుంది ఆర్యకుడు విషయమంతా చెప్తాడు మాతలి ఇంద్ర విష్ణుల సహాయంతో సుముఖుణ్ణి రక్షిస్తుంది - భార

ఆర్యావర్తం : భారత దేశం పేరు ఈ పేరుతో ఒక స్థలం కూడా ఉంది హిమాలయాలకు వింధ్య పర్వతానికి మధ్య ఉన్నది ఆర్యావర్తమని స్మృతి చెబుతున్నది - భార

ఆర్యావర్తుడు : విశ్వకర్మ వంశానికి చెందిన ఒకరాజు - దక్షిణ భారత

ఆర్యులు : వేద కాలంలో ఉత్తర భారత దేశానికి వచ్చిన ఆర్యుల గురించి సమాచారం ఋగ్వేదంనుంచి లభిస్తుంది లోహం చెక్కతోలు పనులు చేయటంలోనూ వైద్యశాస్త్రంలోను వీళ్ళు నేర్పరులు పరిశ్రమలు కూడా ఉన్నట్లు ఋగ్వేదం వల్ల తెలుస్తున్నది నేత వీటిలో ఒకటి ఇనుమును ఉపయోగించేవారు కొన్ని గ్రామాలను కలిపి విషయాలని కొన్ని విషయాలను జనం అని పిల్చేవారు రాజరికం ఉండేది రాజు శిక్షకు అతీతుడు దివోదాస సుదాస అంబరీష నహుష పురూరవాదులు ప్రసిద్ధి చెందిన రాజులు రాజ పురోహితుడు రాజకీయ సలహాదారుడుగా కూడా ఉండేవాడు. విశ్వామిత్ర, వశిష్ఠ-లటువంటి వారే కుటుంబంలో తండ్రి సర్వాధికారి అతడికి పిల్లల్ని అమ్మే హక్కు కూడా ఉంది శునశ్శేఫుడి కథ ఇందుకు ఉదాహరణ బహు భార్యాత్వం ఉండేది విధవా వివాహం కూడా ఉండేది యుద్ధాలు ఎక్కువగా జరగడం వల్ల అభద్రతా భావం ఎక్కువగా ఉండేది పణి అనే తెగ వారు వీరికి ప్రధాన శత్రువులు శివుణ్ణి దేవిని లింగాన్ని ఆరాధించడం వీరు దస్యుల నుంచి నేర్చుకున్నారు కాలక్రమంలో ఆర్యులు యమునా నది వరకు విస్తరించి దస్యులతో కలిసి హిందూ నాగరకత ఏర్పడటానికి కారకులయ్యారు

ఆర్షం : ఒక వివాహ విధానం ఒక జత ఆవులను వరుడి దగ్గరనుంచి స్వీకరించి కన్యాదానం చేయటం ఆర్ష సంప్రదాయ వివాహం - అగ్ని

ఆర్ష్టిషేణుడు : 1 ఒక రాజు భార్య జయ కొడుకు భరతుడు రాజ్యం కొడుక్కప్పగించి గంగా తీరానికెళ్తాడు అక్కడ యాగం చేస్తుంటే ఇతనిని భార్యను ఋత్విజుణ్ణి మిధువనే రాక్షసుడు రసాతలానికి తీసుకుపోతాడు. వీళ్ళందర్నీ ఋత్విజుడి కొడుకు దేవాపి బైటకు తీసుకొస్తాడు - బ్రహ్మ 2 ఒక మహర్షి పాండవులితణ్ణి దర్శిస్తారు భరద్వాజాశ్రమానికి

కుబేరుడి రాజధానికి మధ్యలో ఇతడి ఆశ్రమం ఉంది. కృతయుగంలో పృథూదక తీర్థంలో ఘోర తపస్సు చేస్తారు. దేవలోకం వెళ్తారు. – భార.

అల : చూ. యమబ్బా.

అలంబాయనుడు : ఇంద్రుడి సోదరుడు. – భార.

అలంబుదు : ఒక రుషి. ధర్మరాజు సభలోని వాడు. – భార.

అళ్వార్ : చూ. నమ్మాళ్వార్.

అవంతిక : ఉదయనుడి కథలోని యౌగంధ రాయణుడి కూతురు. చూ. యౌగంధ రాయణుడు.

అవరణుడు : విశ్వకర్మ వంశం లోని ఒక రాజు. – భాగ.

అవర్త నందం : పవిత్ర తీర్థం. ఇక్కడ స్నానం చేస్తే నందనవన జీవితాన్ని అనుభవించ గలరు. – భార.

అవశీరం : భారత దేశంలోని ఒక పవిత్ర స్థలం. కర్ణుడు దీన్ని జయించాడు. – భార.

అవస్త్యం : ఒక అగ్ని. – భార.

అవహం/అవహుడు : ఒక వాయువు. – భార.

అవిర్హోత్రుడు: విశ్వకర్మ వంశం లోని ఒక రాజు. రుషభుడి కొడుకు. భరతుడి సోదరుడు.

అశావహుడు : 1. అదితి, కశ్యపుల కొడుకు. – భార. 2. వృష్ణి వంశపు రాకుమారుడు. ద్రౌపది స్వయంవరానికి వస్తారు. – భార.

అశౌచం : జాత, మృత భేదాలతో ఇది రెండు రకాలు. జాతాశౌచాన్నే వృద్ధి పురుడు అని కూడా అంటారు. బ్రాహ్మణుల్లో పిత్రాది సపిండులు మృతులైతే అశౌచం పది రోజులు. క్షత్రియులకు 12 రోజులు. శూద్రులకు 30 రోజులు. చూడాకర్మ విహీనులైన శిశువులు మృతి పొందితే అశౌచం ఒక రోజు. చూడా కర్మ చేస్తే అశౌచం 3 రోజులు. పై వర్ణాల వాళ్ళు జాతాశౌచాన్ని కూడా మృతాశౌచం లానే ఆచరిస్తారు. పన్నెండో రోజు దాకా పిండ ప్రదానం చెయ్యాలి. పదకొండో రోజు వృషోత్స ర్జనం చేసి పదకొండు మంది బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి.

ఆశ్రమం : ఆశ్రమ వాసులు నాలుగు దశల జీవితాన్ని గడపాలి. బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాసాశ్రమాలని ఇవి నాలుగు. 1. బ్రహ్మచర్య వ్రతాన్ని ఉపనయనం అయినవాడు ఆచరించాలి. గురువు దగ్గర వేదాధ్యయనం చెయ్యాలి. ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండాలి. ప్రాతస్సాయం సంధ్యల్లో సూర్యాగ్నులను ఉపాసిస్తూ గురుపూజ చేస్తుండాలి. గురువేది చేస్తే అది చెయ్యాలి. యాచించడం ద్వారా దొరికిన ఆహారాన్ని స్వీకరించాలి. 2. వేదాధ్యయనం తర్వాత గురుదక్షిణ సమర్పించి గురువు ఆజ్ఞతో గృహస్థాశ్రమం స్వీకరించాలి. పితరులను పిండ దానంతో, దేవతలను యాగా లతో, రుషులను స్వాధ్యాయంతో, ప్రజాపతులను సంతానాన్ని పొందడంతో, భూతాలను బలులతో, ప్రపంచాన్ని ప్రేమతో సంతృప్తి పరిచే గృహస్థు స్వర్గాన్ని పొందుతాడు. బ్రహ్మచారులకు, సన్యాసులకు గృహస్థే ఆధారం. కాబట్టి వారిని తప్పక ఆదరించాలి.అతిథి అభ్యాగతులను తప్పక ఆదరించాలి. 3. గృహస్థాశ్రమ దశను గడిపిన తర్వాత భార్యతో గాని, ఒంటరిగా గాని వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించాలి. ఆహారంగా ఆకులు, దుంపలు, పళ్ళు వంటివే తీసుకోవాలి. నేల మీద నిద్రించాలి. చర్మాంబరధారి కావాలి. రోజుకు మూడుసార్లు స్నానం చెయ్యాలి. 4. దీని తర్వాతది సన్యాసాశ్రమం. ఈ దశకు వచ్చేటప్పుడు ధనాన్ని, భార్యను త్యజించాలి. ధర్మార్థ కామాల్ని వదలి సర్వ జీవుల్ని ఒకే రకంగా చూడగలగాలి. మనోవాక్కాయ కర్మల్లో

ఏ జీవిని హింసించకూడదు. బంధ విముక్తుడై సంచార జీవితాన్ని గడుపుతుండాలి. గ్రామంలో ఒక రాత్రికి మించి, పట్టణంలో అయిదు రాత్రులకు మించి ఉండకూడదు.

అశ్రావ్యుడు: ఇంద్ర సభలోని ఒక రుషి. - భార.

అశ్రితుడు : దుష్యంతుడి పౌత్రుడు. ఇతడికి పాండ్యుడు, చోళుడు, కేరళుడు అని ముగ్గురు కొడుకులున్నారు.

అశ్వలాయనుడు : 1. విశ్వామిత్రుడి కొడుకు. - భార. 2. ఒక ఆచార్యుడు. శౌనకుడి శిష్యుడు. అశ్వలాయన గృహ్య సూత్రాలు, అశ్వలాయన శ్రౌతసూత్రాలు, అశ్వలాయన స్తుతి ఇతడి రచనలు.

అషాఢకుడు : ఉదయనుడి కథలోని మావటివాడు. కథాసరిత్సాగరంలో భద్రావతి అనే ఏనుగు, అషాఢకుడనే మావటి వాడు ఉంటారు. - కథాసరి.

అషాఢభూతి : దేవశర్మ అనే సన్యాసి పిసినారి. ఎవరేమిచ్చినా డబ్బు చేసుకొని ఒక బొంతలో పెట్టుకొని దాన్ని తన దగ్గరే ఉంచుకుంటుండేవాడు. దీన్ని అషాఢభూతి అనే వాడు కనిపెట్టి ఆ డబ్బు దొంగిలించాలనుకొని శిష్యుడి రూపంలో దేవశర్మ దగ్గర సేవ చేస్తుండేవాడు. చిట్టచివరకు దేవశర్మ వీడిని నమ్మి బొంతను పట్టుకోమని ఒకసారి వీడికిస్తాడు. దాన్ని తీసుకొని అషాఢభూతి పారిపోతాడు. - పంచతంత్రం.

అషాఢం : 1. ఒక నెల పేరు. - భార. 2. నక్షత్రం పేరు. ఈ నక్షత్రం ఉన్న రోజున ఉపవాసముండి నక్షత్రదర్శనం చేసి బ్రాహ్మణుడికి పెరుగు దానమిస్తే అవు లెక్కువగా ఉన్న కుటుంబంలో పుడతారు. - భార.

అషాఢుడు : 1. రాజు. క్రోధవశుడి అవతారం. - భార. 2. శివుడు.

అసంగుడు : మా. అనసుడు.

అసంగ ప్లాయోగి : సహజంగానే ఉదారుడైన ఒక రాజు. పురుషత్వం పోగొట్టుకొని స్త్రీగా మారి మేధాతిధి వల్ల తిరిగి పురుషుడిగా మారతాడు. - రుగ్వేదం.

అసందివ్రుడు : ఒక బ్రాహ్మణ బాలుడు. తండ్రి పెళ్ళి చెయ్యబోతుండగా ఒక రాక్షసి వీడిని అపహరించి తానే ఒక కన్యను తెచ్చి వివాహం చేస్తుంది. అసందివ్రుడు భార్యను చూసి ఏడుస్తాడు. ఎందుకేడుస్తున్నావంటే తల్లి రూపంలో ఉన్నామె రాక్షసి అని చెప్తాడు. ఆమె గౌతమీ తీరానికి వెళ్లి తపస్సు చెయ్యమని సలహా ఇస్తుంది. ఇద్దరూ వెళ్లి తపస్సు చేస్తారు. విష్ణువు ప్రత్యక్షమై వీళ్ళని రక్షించి రాక్షసిని సంహరిస్తాడు. - బ్రహ్మ.

అసవ భాండేశ్వరుడు : కాశీలోని దేవత. ఒకప్పుడు కాశీ విశ్వేశ్వరుడు ఒక కల్లు కుండ లోనుంచి ప్రత్యక్షమై ఈడిగ వాడికి, వాడి భార్యకు మోక్షం ఇచ్చినట్లుంది.

అసురం : ఒక వివాహ విధానం. -మా. వివాహం.

అసురాయణుడు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

అసురి : 1. మహర్షి. కపిల సాంఖ్య దర్శనాచార్యుడు. పంచశిఖుడి గురువు. ఇతడి భార్య కపిల. - భార. 2. బ్రాహ్మణుడు. విష్ణువు కపిలావతారంలో ఇతడికి తత్త్వగ్రామ నిర్ణయ మున్న సాంఖ్యాన్ని ఉపదేశించాడు. - భాగ.

ఆస్తీకుడు : జరత్కారుడి కొడుకు. ప్రమతి దగ్గర వేదశాస్త్రాలభ్యసించి చిన్నతనంలోనే సకలవిద్యాపారంగతుడయ్యాడు. జనమేజయుడు చేస్తున్న సర్పయాగం మాన్పించడానికి అతడి దగ్గరకు జరత్కారుడు ఆస్తీకుడిని పంపిస్తాడు. - భార.

ఆహవనీయం : ఒక అగ్ని. - భార.

ఆహుక : ఆహుకుడి భార్య ఆహుక. చూ. ఆహుకుడు.

ఆహుకి : దేవకుడి మేనత్త.

ఆహుకుడు : భిల్ల వంశం వాడు. భార్య ఆహుక. వీళ్లు శివ భక్తులు. శివుడు వీళ్ళను పరీక్షింప దలచి యతి వేషంలో వచ్చి వాళ్ళ చోటును తన కిమ్మంటాడు. మొదట ఆహుకుడు ఒప్పుకోడు కాని భార్య ఒత్తిడి మీద యతిని పిలిచి 'నేను బైటపడుకొంటాను నువ్వు గుడిసెలో పడు:కో' అంటాడు. ఆహుకుడిని ఆ రాత్రి ఒక పులి మింగేస్తుంది. తెల్లవారి లేచి ఆహుక సహగమనం చెయ్యబోతుంది. శివుడు ప్రత్యక్షమై ఇతడు నలుడుగా, నువ్వు దమయంతిగా పుడతారని, అప్పుడు తను హంసగా వచ్చి దౌత్యం నిర్వహిస్తానని చెప్పి అదృశ్యమౌతాడు. - శివ.

ఆహృతి : ఒక రాజు. కృష్ణుడితణ్ని ఓడిస్తాడు. - భార.



ఇక్షుమతి : కురుక్షేత్రానికి సమీపంగా ప్రవహించే ఒక నది. తక్షక, అశ్వసేను లనే నాగులు దీంట్లోనే నివసించే వారు.-భార.

ఇక్షుల : ఒక నది. - భార.

ఇక్ష్వాకు(వు) : వైవస్వత మనువు కొడుకు. మనువు తుమ్మగా ఇక్ష్వాకు పుడతాడు. ఇతడికి వంద మంది కొడుకులు. వారిలో వికుక్షి పెద్దవాడు. అష్టకాశ్రాద్ధం కోసం విశుద్ధమైన మాంసాన్ని తెమ్మని ఇక్ష్వాకు కొడుకును ఆదేశిస్తాడు. ఇతడో కుందేల్ని వేటాడి అలసి ఉండటం వల్ల దాన్ని కొంత భక్షించి మిగిలింది తెస్తాడు. వశిష్ఠుడు దాన్ని నిరాకరిస్తాడు. ఇక్ష్వాకు కొడుకును దేశం నుంచి వెళ్ళగొడతాడు. ఇక్ష్వాకు తర్వాత వికుక్షే రాజ్యాన్ని పరిపాలిస్తాడు. భాగ.

ఇడ : 1. మనువు భార్య. దేవాసురులు యజ్ఞం చేస్తున్నారని తెలుసుకొని ఇడను పంపిస్తాడు. అది సరిగాదని ఈమే త్రివిధాగ్నులతో యజ్ఞం మొదలుపెట్టమని మనువుతో చెబుతుంది. దీని ఫలితంగా దేవతలు సౌభాగ్యాన్ని పొందుతారు. - తైత్తిరీయ సంహిత. 2. వాయువు కూతురు. ధ్రువుడి వల్ల ఈమెకు ఉత్కళుడనేవాడు పుడతాడు.

ఇతర : ఒక రుషి భార్య. ఈమె కొడుకే ఐతరేయుడు. భర్త అన్య భార్యల మీద, వారి పుత్రుల మీద ప్రేమను ప్రదర్శించడం, తన కొడుకును అనాదరించడం ఈమె సహించలేక భూదేవిని ప్రార్థిస్తుంది. భూదేవి ఐతరేయుడిని సింహాసనారూఢినిగా చేస్తుంది.

ఇతిహాసాలు : రామాయణ, భారతాలు. ఇవి ఛందో బద్ధాలైన కావ్య నాటకాదుల లాగ కరిన శైలి లోని కావు. చరిత్రను చెపుతూ మానవాళికి జ్ఞానాన్ని కలిగిస్తుంటాయి.

ఇధ్మజిహ్వుడు : స్వాయంభువ మనువుకి ప్రియ వ్రతుడు, ఉత్తాన పాదుడు అనే కొడుకులున్నారు. సురూప, ప్రియవ్రతుల కొడుకు ఇధ్మజిహ్వుడు. ఇతడికి తొమ్మిదిమంది సోదరులు. ఏడుగురు కొడుకులు. ప్లక్ష ద్వీపాన్ని ఏడు భాగాలు చేసి ఒక్కోకొడుక్కి పంచి ఇస్తాడు. - దేవీ. భాగ.

ఇధ్మవాహుడు : లోపాముద్ర అగస్త్యులకొడుకు. ఇతడి అసలు పేరు త్రిదస్యుడు. తండ్రికి యజ్ఞయాగాదులకు కావలసిన సమిధలు/ఇధ్మాలు తెచ్చి ఇస్తుండే వాడు. కాబట్టి ఇధ్మవాహుడనే పేరు వచ్చింది. - మహాదేవీ భాగవతం.

ఇనుడు : సూర్యుడు.

ఇనుప భీముడు : ధృతరాష్ట్రుడికి భీముడిమీద ఉన్న కోపాన్ని గుర్తించి కృష్ణుడు తయారు చేయించిన ఇనుప విగ్రహం. ఇది భీముడి ఆకారంలో ఉంది. దీన్నే భీముడని భ్రమించి ధృతరాష్ట్రుడు కసిదీరా కౌగిలించు కుంటాడు.

వాంతో అది ముక్కలైపోతుంది. తర్వాత పైకి విచారాన్ని నటిస్తున్న ధృతరాష్ట్రుడికి కృష్ణుడు 'అది ఇనప విగ్రహమేలే' అని చెప్పి అవమాన పరుస్తారు. ఉక్కు భీముడన్నా ఇదే. - భార.

ఇందీవరసేనుడు : ఇరావతీ నగరాన్ని పాలించిన పరిత్యాగ సేనుడి కొడుకు. ఇందీవర సేనుడి తల్లి అధిక సంగమ. - కథాసరి.

ఇందీవరాక్షుడు : నలనాభుడనే గంధర్వుడి కొడుకు. బ్రహ్మమిత్రుడనే మునిదగ్గరకు వెళ్ళి ఆయుర్వేదం నేర్ప మంటాడు. ముని నేర్పనంటాడు. ఇతడు అదృశ్యుడై ఆ విద్య నేర్చుకొని మునిని పరిహసిస్తాడు. ముని రాక్షసుడవు కమ్మని శపిస్తాడు. ఇతడు రాక్షసుడిగా ఉండి తన కూతురు మనోరమనే భక్షింపబోతాడు. స్వరోచి ఈమెను కాపాడి రాక్షసుని సంహరిస్తాడు. దాంతో ఇతడికి శాపవిమోచనమౌతుంది. - మార్క.

ఇందుడు : 1. చంద్రుడు. 2. అతి చాంద్రుడు. శాశ్వతుడి కొడుకు.

ఇందుప్రభుడు : చూ. మలయ ప్రభుడు.

ఇందుమతి : 1. భోజుడి కూతురు. స్వయంవరంలో అజుణ్నే వరించింది. వీళ్ళు ఉద్యానవనంలో విహరిస్తున్నపుడు సుర పుష్ప మాల ఈమె మెడమీద పడి మరణిస్తుంది. అజుడు దుఃఖిస్తుంటే నారదుడు వచ్చి ఈమె పూర్వ జన్మ వృత్తాంతం చెప్పి దుఃఖోపశమనం చేస్తాడు. - రఘు. 2. సింహళరాజు చంద్రసేనుడి కూతురు. 3. నహుషుడి తల్లి.

ఇంద్రకీలం : హిమాలయ గంధమాదన పర్వతాలకు ముందున్న ప్రదేశం. ఈ పర్వతాధిపతి కుబేరుడి భక్తుడు. - భార.

ఇంద్రజిత్తు : రావణుడి పెద్ద కొడుకు. ఇతడి మరో పేరు మేఘనాథుడు. మహేశ్వర క్రతువు చేశాడు. ఇంద్రుడి మీదకు యుద్ధానికి వెళ్ళాడు. తన మాయతో ఇంద్రుణ్నే బంధించి లాక్కొస్తుంటాడు. బ్రహ్మ వచ్చి బలిమాలి విడిపిస్తాడు. ఇంద్రుణ్నే జయించాడు కాబట్టి ఇంద్రజిత్తు అనే పేరు వచ్చింది. బ్రహ్మాస్త్రంతో హనుమంతుణ్నే బంధిస్తాడు. రాముణ్నే జయించడానికి యజ్ఞం చేస్తూ లక్ష్మణుడి చేతిలో మరణిస్తాడు. ఇతడి భార్య సులోచన. - రం.రా.

ఇంద్రతాపుడు : ఒక రాక్షసుడు. వరుణుడి భక్తుడు.- భార.

ఇంద్రతీర్థం : సరస్వతీ నదీ తీరాన ఉన్న పవిత్ర స్థలం. ఇంద్రుడు వంద యజ్ఞాలు చేసిందిక్కడే. - భార.

ఇంద్ర తోయం : గంధమాదన పర్వతానికి దగ్గరనున్న నది. ఇక్కడ స్నానం చేసి మూడు రాత్రులు నిద్రించడం అశ్వమేధ యాగం చెయ్యడంతో సమానం. - భార.

ఇంద్రదత్తుడు : చూ. వరరుచి

ఇంద్రదమనుడు : బ్రాహ్మణులకు భూరి విరాళాలిచ్చిన ఒక రాజు. - భార.

ఇంద్రదైవతం : సంతానం కలగడానికి చేసే యజ్ఞం. యువనాశ్వుడు దీన్ని నిర్వహించి స్వయంగా సంతానం పొందుతాడు. చూ.మాంధాత. దే.భా.

ఇంద్రద్వీపం : సహస్ర బాహుడు ఆక్రమించిన భూభాగం. - భార.

ఇంద్రద్యుమ్నం : ఒక కొలను. నాడీజంఘుడనే కొంగ, అకూపారమనే తాబేలు దీంట్లో నివసిస్తుండేవి. ఇంద్రద్యుమ్నుడనే రాజు దానం చేసిన గోవుల తొక్కిళ్ల వల్ల ఇది ఏర్పడింది కాబట్టి దీని కాపేరు వచ్చింది. గంధమాదన పర్వతానికి దగ్గరగా ఉన్న దీన్ని పాండవు లొకసారి దర్శించారు.

ఇంద్రద్యుమ్నుడు : 1.అవంతి రాజు. భగవత్ప్రతిమను సంపాదించాలని దక్షిణాపథానికి వచ్చి విశ్వకర్మ వల్ల వాటిని పొందుతాడు. - బ్రహ్మ. 2. ఇంద్రలోకంలో ఉండేరాజు. ఇ కీర్తి లోపించింది కాబట్టి భూలోకానికి

వెళ్లమంటారు. భూలోకానికి వచ్చిన రాజు మార్కండేయాదుల దగ్గర్నుంచీ అకూపారమనే తాబేలు దాకా వెళ్లి తన కీర్తి చిరస్థాయిగా ఉందని తెలుసుకొని తిరిగి స్వర్గానికి వెళ్లారు - భార. 3. స్వాయంభువమను వంశపు రాజు. ద్రవిడ దేశపువారు. రాజ్యం కొడుకుల కిచ్చి తపస్సు చేయటంకోసం మలయ పర్వతాలకు వెళ్లారు. అక్కడికోసారి అగస్త్యుడొచ్చారు. దీన్నితడు గుర్తించలేదు. అగస్త్యుడు కోపించి ఏనుగుగా మారమని శపిస్తారు. విష్ణువు వల్ల తర్వాత శాపవిమోచనమై వైకుంఠానికి వెళ్లారు - భాగ. 4. ఒక బ్రాహ్మణుడు. మోహినీ స్వరూపాన్ని చూసి 'నీ వెవరు? నిన్ను జయించే మార్గమేది?'అని ప్రశ్నిస్తాడు. ఆమె నేను మాయను. నన్ను జయించే మార్గం ఈశ్వరారాధనమే అని చెప్తుంది. - కూర్మ.

ఇంద్రధ్వజం : ఒక ధ్వజస్తంభం. వర్షం పడటం కోసం దీన్ని స్థాపిస్తారు. ఇది విరిగి నట్టు, పడిపోయినట్లు కలవస్తే అది అశుభ సూచకం. - అగ్ని.

ఇంద్రపర్వతం : విదేహ దేశంలోని ఒక పర్వతం - భార.

ఇంద్రపూజ : దీన్నే ఇంద్రోత్సవమనీ అంటారు. చంద్రవంశపు రాజు వసువు కాలం నుంచీ ఇంద్రోత్సవం జరపడం ఒక ఆచారంగా వస్తున్నది. వసువుకు ఇంద్రుడు వేణుదండాన్ని బహూకరించారు. కాబట్టి ఇంద్రోత్సవంలో దానికి ప్రాధాన్యం ఎక్కువ. - భార.

ఇంద్రప్రమితి : పైలుడి శిష్యుడు. ఋగ్వేద సంహితని బాష్కల, యాజ్ఞవల్క్యాదులకు బోధించారు. ఇతడి శిష్యుడు మాండుకేయుడు.

ఇంద్రప్రస్థం : ఖాండవప్రస్థంలో పాండవులు నిర్మించుకున్న పట్టణం. దీని నిర్మాణం సంగతి కృష్ణుడు ఇంద్రుడికి చెప్పగా అతడు విశ్వకర్మను రప్పించారు. అతడు దేవతల పట్టణంతో సమానంగా దీన్ని నిర్మించారు. - భార.

ఇంద్రమార్గం : ప్రాచీన పవిత్ర స్నాన ఘట్టం. ఇక్కడ స్నానం చేసిన వారికి స్వర్గం వస్తుంది. - భార.

ఇంద్రమాల : ఒక కమలంమాలిక. ఎప్పుడూ వాడదు. దీన్ని ధరించిన వారిని ఆయుధాలు ఏమీ చేయలేవు. దీన్ని ఇంద్రుడు ఉపరిచరవసువు కిచ్చారు. - భార.

ఇంద్రవతి/ఇంద్రావతి : గోదావరితో కలిసే ఒక ఉపనది.

ఇంద్రవర్మ : మాళవ దేశపు రాజు. కురుక్షేత్రంలో దుర్యోధనుడి వైపు యుద్ధం చేశారు. ఇతడి ఏనుగు పేరు అశ్వత్థామ. దీన్ని భీముడు చంపారు. - భార.

ఇంద్రవాహనుడు : ఇక్ష్వాకు వంశానికి చెందిన కకుత్స్థుడనే రాజు. ఇంద్రుడు రాక్షసులతో యుద్ధం చేసేటప్పుడు వృషభ రూపంలో ఇతణ్నే వాహనం చేసుకున్నారు. అందుకని ఇతడిని ఇంద్రవాహనుడనీ అంటారు.

ఇంద్రసావర్ణి : పద్నాలుగో మనువు. ఇతడి కాలంలోని ఇంద్రుడి పేరు శుచి. దేవతలు సా(పా)క్షుష్యాదులు.

ఇంద్రసేన : 1. నలదమయంతుల కూతురు - భార. 2. మౌద్గల్యుడి భార్య. ఈమెనే నాలాయని అనీ అంటారు. భర్తకు కుష్ఠువ్యాధి వచ్చినా శ్రద్ధగా సేవ చేస్తుండేది. ఒకసారి భర్త ఉచ్ఛిష్టంలో రోగం వల్ల ఊడిన వేలు వస్తుంది. ఐనా ఆమె అసహ్యించుకోకపోవడం చూసి మౌద్గల్యుడు వరం కోరుకోమంటారు. ఆమె ఐదు రూపాల్లో నన్ను రమించి నా కామేచ్ఛ తీర్చమంటుంది. అత డాదకంగా చేసి తపస్సుకెళ్తారు. తరువాత జన్మలో ఈమె ద్రౌపదిగా పుడుతుంది. - భార.

ఇంద్రసేనుడు : 1. నలదమయంతుల కొడుకు - భార. 2. శర్యుడనే రాజు కుమారుడు ఇతడి పుత్రుడు వీతిహోత్రుడు. - భాగ

పరీక్షిత్తు కొడుకు - భార. 4. కౌరవుల పక్షాన పోరాడిన రాజు. - భార.

ఇంద్రాణి : ఇంద్రుడి భార్య. అసలు పేరు శచీదేవి. పులోముడి కూతురు కాబట్టి పౌలోమి అనీ పిలుస్తారు. ఒకసారి శూరపద్ముడనే రాక్షసుడు ఈమెను వివాహం చేసుకోవాలని అనేక రకాలుగా ప్రయత్నించి విఫలుడౌతాడు. ద్రౌపది ఈమె అంశతో జన్మించిందని నమ్ముతారు - భార.

ఇంద్రావరజుడు : ఉపేంద్రుడు.

ఇంద్రుడు : అదితి కశ్యపుల కొడుకు. దిక్పాలురలో ఒకడు. తూర్పు దిక్కుకు అధిపతి. ఇంద్ర శబ్దం పదవిని సూచించేది. వ్యక్తి నామం కాదు. నూరు యజ్ఞాలు చేసినవాడు ఇంద్రుడౌతాడు. ఉత్తమమన్వంతరంలో సుశాంతుడు, రైవత మన్వంతరంలో విభుడు, చాక్షుష మన్వంతరంలో మనోజవుడు ఇంద్రులయ్యారు. తల్లిని దాస్యాన్నుంచి తొలగించడానికి గరుడుడు దేవలోకం నుంచి అమృతం తీసుకుపోతున్నప్పుడు ఇంద్రుడు వజ్రాయుధం ప్రయోగించి విఫలుడౌతాడు. తిలోత్తమ అందాన్ని/నాట్యాన్ని చూడటానికి రెండు కళ్ళూ చాలవని ఇంద్రుడు ఒళ్లంతా కళ్లు చేసుకున్నాడు. ఇంద్రప్రభావంతోనే కుంతికి అర్జునుడు పుట్టాడు. దధీచి ఎముకతో వృత్రాసురుడిని సంహరిస్తాడు. అశ్వినీ దేవతలకు అమృతం పంచి ఇవ్వకుండా తర్వాత చ్యవనుడి మాటమీద అంగీకరిస్తాడు. విశ్వరూపుడనే తమ్ముడి కొడుకును సంహరిస్తాడు. యయాతిని భూలోకంలోకి తోసివేస్తాడు. ఖాండవ దహన సమయంలో తక్షకుణ్ణి రక్షిస్తాడు. పాండవులు ఇంద్రప్రస్థాన్ని నిర్మించే సందర్భంలో నారదుడితడి 'ఇంద్రసభ'ను వర్ణిస్తాడు. దమయంతీ స్వయంవరమైన తరవాత కలి వలుణ్ణి శపించబోతే ఇంద్రుడు నివారిస్తాడు. భృగుమహర్షి ఆశ్రమంలో మంత్రజలం తాగిన యువనాశ్వుడి కడుపున పుట్టిన మాంధాత నోట్లో తన చూపుడు వేలును పెట్టాడు. అతడికి 'నన్ను తాగేవాడు' అనే అర్థంగల ఆపేరు పెట్టినవాడు ఇంద్రుడే. మహాశని తన్ను బంధించినప్పుడు విష్ణువునాశ్రయించి శివ, విష్ణువుల అంశలో జన్మించిన పురుషుడి సహాయంతో శనిని సంహరిస్తాడు. - బ్రహ్మ. తనని ఆహ్వానించకుండా ఇంద్రద్విష్ట మనే యాగం చేశాడని భంగాశ్వనుణ్ణి స్త్రీగా మార్చి అతడి కొడుకుల మధ్య వైరాన్ని కల్పించి చివరకు అతడు క్షమించమన్న తర్వాత అతడి రెండు వందల మంది కొడుకులను బతికిస్తాడు. భంగాశ్వనుడి కోరిక ప్రకారం అతణ్ణి స్త్రీగానే ఉంచుతాడు. - భార. భరద్వాజుడి కూతురు శ్రుతావతి దగ్గరకు అగస్త్యుడి వేషంలో వెళ్లి కొన్ని ఫలాలిచ్చి వాటిని ఉడికించమని చెప్తాడు. వాటిని ఉడికించడం కోసం ఆమె తన అవయవాల్ని కూడా పొయిలో పెట్టడంతో సంతోషించి ఆమెను వివాహమాడతాడు - భార. శక్రుడు, మరుత్వానుడు, జిష్ణుడు, మొదలైనవి ఇతడి పేర్లు.

ఇంద్రోతుడు : శుకుడి కొడుకు. శౌనకుడు. జనమేజయుడి బ్రహ్మహత్యాపాతకం పోయే మార్గం చెప్తాడు. - భార.

ఇంద్రోత్సవం : చూ. ఇంద్రపూజ.

ఇర : 1. కశ్యపుడి భార్యల్లో ఒకతె. ఈమెకు వృక్షలతాదులు జన్మించాయి. - గరుడ, అగ్ని పురాణాలు. 2. కుబేరుడి పరిచారికల్లో 'ఇర ఒకతె - భార.

ఇరామ : ఒక నది. మార్కండేయుడు బాల కృష్ణుడి ఉదరంలో దీన్ని చూస్తాడు. - భార.

ఇరావంతుడు : ఉలూపి/చి కి, అర్జునుడికి పుట్టిన వాడు. కురుక్షేత్రయుద్ధంలో విందానువిందుల్ని ఓడిస్తాడు. శ్రుతాయువుతో పోరాడతాడు. శకుని సోదరు లైదుగురిని వధిస్తాడు. అలంబుసుడు ఇతణ్ణి సంహరిస్తాడు. - భార.

ఇరావతి : 1. కశ్యపుడి మనుమరాలు - వా. రామా. 2. ఒక నది. - భార. 3. ఉత్తరుడి కూతురు. పరీక్షిత్తు భార్య - భాగ.

ఇల : 1. వైవస్వత మనువు కూతురు. శ్రద్ధ, మనువులకు చాలా కాలం సంతానం లేకపోవడం వల్ల యజ్ఞం చేయిస్తారు. అపుడీమె పుడుతుంది. ఈ యజ్ఞంవల్ల కొడుకు ఎందుకు పుట్టలేదని మనువు వశిష్ఠుడిని ప్రశ్నిస్తారు. వెంటనే వశిష్ఠ డీమెను బాలుడిగా మారుస్తారు. అతడికి సుద్యుమ్నుడని పేరు పెడతారు - భాగ. 2. ఒకసారి ఇతడు వేటాడుతూ కుమారవనంలోకి ప్రవేశిస్తాడు. (ఆ వనంలో ప్రవేశించినవారు స్త్రీలౌతారని దేవతల శాపం ఉంది). వెంటనే కన్యగా మారతాడు. బుధుణ్ని ప్రేమించి పురూరవుణ్ని కంటాడు. - భాగ.

ఇలబిల : 1. తృణబిందుడి కూతురు. ఈమెకు అలంబుస అనే కూతురు పుడుతుంది. ఈమెను తృణబిందువే వివాహమాడతాడు. ఈమెకు ఇలబిల అనే కూతురూ విశాలాది పుత్రులూ పుడతారు. - విష్ణు. 2. దేవకన్య అలంబుసకూ తృణబిందువుకు పుట్టిన కూతురు. విశ్రవసుడికి, ఈమెకు కుబేరుడు పుట్టాడు. - భాగ. 3. పౌలస్త్యుడి వల్ల ఈమెకు కుబేరుడు పుట్టాడు.

ఇలబిలుడు : మూలకుడి కొడుకు. ఇతడి కొడుకు ఖట్వాంగ దిలీపుడు. - విష్ణు.

ఇలవు : చూ. వాయువు.

ఇలావంతుడు : ఉలూపి, అర్జునుల కొడుకు.

ఇలావృతవర్షం : జంబూద్వీపంలోని ఒక దేశం. నిషధ, హేమకూట, హిమవత్పర్వతాలకు ఉత్తరాన ఉంది. దీన్ని ఇలావృతుడు పరిపాలించాడు. - భాగ.

ఇలావృతుడు : అగ్నీధ్రుడి కొడుకు. జంబూద్వీపంలో ఒక వర్షాన్ని పాలించాడు. అందువల్ల దీనికి ఇలావర్షమనే పేరొచ్చింది. - విష్ణు.

ఇలాస్పదం : పుణ్యప్రదమైన, ప్రాచీన తీర్థ క్షేత్రం. ఇక్కడ స్నానం చేస్తే దరిద్రంపోవడమేకాక వాజపేయ యజ్ఞం చేసిన ఫలితం కూడా వస్తుంది. - భార.

ఇలిలుడు : పూరు వంశపు రాజు. దుష్యంతుడి తండ్రి. భార్య రథంతరి. కొన్ని పురాణాలితడి పేరును ఈలినుడనీ, ఇతడి భార్య పేరుమ రథందరి అనీ పేర్కొన్నాయి. ఇతడు మతినారుడి మనుమడు. తంసు కొడుకు. - భార.

ఇలుడు : కర్దముడి కొడుకు. వేటకుపోయి పార్వతీ పరమేశ్వరులు క్రీడించే ప్రదేశానికి వెళ్తాడు. అపుడు ఈశ్వరుడు స్త్రీ రూపంలోనే ఉంటాడు. అది చూసిన ఇలుడు, అతడి పరివారం కూడా స్త్రీలౌతారు. ఇతడు శంకరుణ్ని ప్రార్థిస్తాడు. శంకరుడు పురుషుడుగా మారడం తప్ప మరేవరమైనా కోరుకోమంటాడు. ఇలుడు పార్వతిని ప్రార్థించి ఒకనెల స్త్రీగా, ఒకనెల పురుషుడిగా ఉండేట్లు వరం పొందుతాడు. రామా.

ఇల్లకుడు : ఆదర్శ జీవితాన్ని గడిపినవాడు. వైశ్యుడు. ఇతడి భార్య ఇతడితోబాటు వేరే ప్రదేశానికి వస్తానంటుంది. కానీ ఇతడు వారిస్తాడు. ఇతడి విరహాన్ని భరించలేక ఆమె మరణిస్తుంది. ఈ వార్త విన్న వెంటనే తిరిగి వచ్చి అతడు కూడా మరణిస్తాడు. - కథాసరి

ఇల్వలుడు : మణిమతి పట్టణంలో ఉండే రాక్షసుడు. సోదరుడు వాతాపితో కలిసి చాలా మంది బ్రాహ్మణుల్ని సంహరిస్తాడు. ఇతడు కోరికలన్నీ తీర్చే మంత్రాన్ని ఉపదేశించమని ఒక బ్రాహ్మణుణ్ని కోరతాడు. ఆ కోరిక తీరదు. అందుకని బ్రాహ్మణుల మీద ద్వేషం పెంచుకున్నాడు. మేక రూపంలోని వాతాపిని వండి బ్రాహ్మణులకు పెట్టి వారు తిన్న తర్వాత బైటకు రమ్మని పిల్చేవాడు. అగస్త్యుడిది గమనించి ఇల్వలుడి దగ్గరకు భోజనానికి వెళ్లి

తిన్న తర్వాత వాతాపి జీర్ణం అంటాడు దాంతో వాతాపి మరణిస్తాడు -భార

ఇషుపాదుడు : ఒక రాక్షసుడు దనుకశ్యపుల కొడుకు ఇతడే నాగ్నజితిగా పుడతాడు - భార

ఇషుమంతుడు : వసుదేవుడి తమ్ముడైన దేవశ్రవసుడి రెండో కొడుకు

ఇష్టరశ్మి : ఋగ్వేదం ప్రస్తావించిన రాజు చాలా యజ్ఞాలు చేశాడు - ఋగ్వేదం

ఇష్టాశ్వుడు . ఋగ్వేదంలోని రాజు చాలా యజ్ఞాలు చేశాడు - ఋగ్వేదం



ఈరి (ఈరులు) యముణ్ని ఆరాధిస్తూ అతడి భవంతిలో ఉండే వందమంది రాజుల్ని ఈరులంటారు - భార

ఈర్ణిక ఒక ప్రదేశం - భార

ఈలినుడు : పూరు వంశానికి చెందిన తంసువనే రాజు కొడుకు. భార్య రధంతరి కొడుకులు ఐదుగురు - దుష్యంత శూర భీమ, ప్రవసు వసులు - భార

ఈలినుడు : రైభ్యుడి పేరు

ఈశానాధ్యుషిత తీర్థం : ప్రాచీన తీర్థక్షేత్రం ఇక్కడి నీటిని తాగడం వల్లనే అశ్వమేధ యాగం చేసిన సర్వఫలితాలు లభిస్తాయి - భార

ఈశానుడు : 1 కృష్ణుడు గోలోకంలో ఉన్నప్పుడు ఎడమ కంటి నుంచి భయంకరుడు త్రినేత్రుడు వ్యాఘ్రచర్మపరిధానుడైన ఈశానుడు పుట్టాడు. 2 అష్టదిక్పాలకులలో ఒకరు ఈశ్వరుడి మూర్తి - బ్రవై

ఈశుడు : ఒక విశ్వదేవుడు - భార

ఈశ్వరుడు : చూ శివుడు.



ఉ : శివుడు అని అర్థం - అగ్ని

ఉక్కు భీముడు : చూ ఇనుప భీముడు

ఉక్థ : ఒక అగ్ని పరావాణి తండ్రి మూడు రకాల రుక్కులతో దీన్ని ప్రార్థిస్తారు -భార

ఉక్థం . సామవేదంలోని భాగం

ఉగ్రకర్ముడు · 1 సాళ్వ రాజు భీముడితణ్ని వధిస్తాడు -భార 2 కేకయ రాజు విశోకుడి సైన్యాధికారి కర్ణుడితణ్ని వధిస్తాడు -భార

ఉగ్రకుడు : కద్రువ కొడుకు ఒక సర్పం -భార

ఉగ్రతపసుడు : సుతపసుడి కొడుకు శ్రీకృష్ణుణ్ని ధ్యానించి తర్వాత జన్మలో గోపికగా పుట్టి సేవిస్తాడు -పద్మ

ఉగ్రతీర్థుడు : క్రోధవశుడి అంశతో జన్మించిన ఒక రాజు -భార

ఉగ్రతేజసుడు 1 శివుడి పేరు -భార 2 ఒక సర్పం పాతాళానికి బలరాముణ్ని ఆహ్వానిస్తుంది -భార

ఉగ్రదంష్ట్రి : మహామేరువు కూతురు -భాగ.

ఉగ్రపాండ్యుడు : మధురానగరపు రాజు తండ్రి సుందరేశ్వరుడు తల్లి తటాతక భార్య కాంతిమతి. కొడుకు వీరపాండ్యుడు ఇతడు తొంభై తొమ్మిది యజ్ఞాలు చేశాడు మూరో యజ్ఞం చెయ్యబోతుంటే ఇంద్రుడు దద్దుపడతాడు -స్కాంద.

ఉగ్రవసుడు : ముని దుష్పణ్యుడనే క్రూరుడైన వర్తకుణ్ని మరణించమని శపిస్తాడు -సేతుమాహాత్మ్యం

ఉగ్రశ్రవసుడు : 1 రో(లో)మహర్షుడి కొడుకు సూతుడు వైశంపాయనుడి వల్ల పుణ్యకథల్ని నేర్చుకొని శౌనకాది ఋషులకు చెప్తాడు - భాగ/భార 2 ధృతరాష్ట్రుడి కొడుకు. యుద్ధంలో ఇతణ్ని భీముడు చంపుతాడు. -భార 3 శీలవతి భర్త

ఉగ్రసేనుడు : 1. కంసుడి తండ్రి. మధురకు రాజయ్యాడు. ఇతణ్ని కొడుకు కారాగారంలో బంధిస్తాడు. (కంసుడితనికి పుట్టిన కొడుకు కాదు. ఉగ్రసేనుడి భార్యను ద్రమిలుడనే గంధర్వుడు అనుభవించడం వల్ల పుట్టినవాడు). కంసుణ్ని కృష్ణుడు సంహరించిన తర్వాత తిరిగి మధురకు రాజౌతాడు. 2. జనమేజయుడి తమ్ముడు. సత్రయాగం చేసే చోటుకు సారమేయం వస్తే దాన్ని కొడతాడు. సరమ జనమేజయుడి కీవి షయం చెప్తుంది. పూర్వజన్మలో ఇతడు స్వర్భానుడు. -భార. 3. కశ్యపుడి కొడుకు. ఒక గంధర్వుడు -భార. 4. ధృతరాష్ట్రుడి కొడుకు. చిత్రసేనుడనీ అంటారు. -భార. 5. పరీక్షిత్తు కొడుకు.

ఉగ్రాయుధుడు : 1. గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు. పాంచాలి స్వయంవరానికొస్తాడు. -భార. 2. కౌరవుల పక్షాన పోరాడిన రాజు. 3. ఒకరాజు. సత్యవతిని తన కిమ్మని భీష్ముడి దగ్గరకు దూతను పంపిస్తాడు. భీష్ముడితణ్ని సంహరిస్తాడు. -హరి.

ఉగ్రుడు : 1. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు -భార. 2. శివుడి మారుపేరు. -భార. 3. బ్రహ్మ కొడుకు. బ్రహ్మకు పుట్టిన రాక్షసులను ఇతడు సంహరిస్తాడు. పుత్రశోకంతో బ్రహ్మ కోపంతో చూడగా ఉగ్రుడు భస్మమౌతాడు. పుత్ర హత్యకు విచారించిన బ్రహ్మ దక్షిణ కాశికి వెళ్లి తపస్సు చేస్తాడు. అపుడితడికీ సరస్వతికీ రుభుడు పుడతాడు. -కాశీ.

ఉచకుడు : సూర్య వంశపు రాజు. -భాగ

ఉచథ్యుడు : సోముడి అల్లుడు. ఇతడు స్నానానికి యమునా నదికి వెళ్లినపుడు వరుణుడితడి భార్యను అపహరిస్తాడు. దీన్ని నారదుడు ఉచథ్యుడికి చెబితే దిక్పాలుడి కిది తగదని చెప్పమని నారదుడినే పంపిస్తాడు. వరుణుడు దీన్ని లక్ష్యపెట్టడు. ఉచథ్యుడు వరుణలోకానికి వెళ్లి నీరంతా ఇంకింపచేసి దాన్ని ధూళిమయం చేస్తాడు. దాంతో వరుణుడు భయపడి ఇతడి భార్యను తిరిగి ఇస్తాడు. -భార.

ఉచ్చైశ్శ్రవం : 1. పాలసముద్రం నుంచి పుట్టిన గుర్రం. ఇంద్రుడి వాహనం. కద్రూవినతల కలహానికి కారణభూతమైనదిదే. -భార. 2. సూర్యుడి కొడుకు రేవంతుడు, ఇంద్రుడు ఉచ్చైశ్రవా న్నెక్కి వైకుంఠాని కెళ్తారు. లక్ష్మీదేవి ఉచ్చైశ్రవాన్ని చూసిన ఆనందంలో ఉండి విష్ణువు ప్రశ్నకు బదులివ్వదు. దాంతో విష్ణువు 'నువ్వు చంచలంగా ఉండు' అనీ ఆడగుర్రంగా పుట్టమనీ శపిస్తాడు. -దేవీ భాగవతం.

ఉచ్ఛిఖం : తక్షకుడి వంశంలోని ఒక సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. -భార.

ఉచ్ఛృంగుడు : వింధ్యుడు స్కందుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు అతి శృంగుడు. -భార.

ఉజ్జాలకం : ఉత్తంకముని ఆశ్రమం దగ్గరున్న ఎడారి. మధు, కైటభుల కొడుకు ధుంధుడు ఒక్కడే నివసిస్తుంటాడు. -మా. ధుంధు.

ఉజ్జయంత పర్వతం : సౌరాష్ట్రంలోని పిండారకం దగ్గరున్న పర్వతం. -భార.

ఉజ్జయిని : పురాతన భారతంలోని ఏడు పుణ్య స్థలాల్లో ఒకటి. దీని ప్రాచీన నామం అవంతి. అయోధ్య, మధుర, మాయ, కాశీ, కాంచి, అవంతిక, ద్వారవతి అనేవి పవిత్ర పట్టణాలు. -భార.

ఉజ్జయుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. -భార.

ఉజ్జానకం : మానస సరోవరం దగ్గరున్న సరస్సు. ఇక్కడి స్నానం సర్వపాపాల్ని నివారిస్తుంది. -భార.

ఉంఛవృత్తి : బ్రాహ్మణుడు. అడుక్కుతిని జీవించేవాడు. ఒకసారి పిండి దానంగా పొంది కొంత అగ్నికి సమర్పించి మిగిలింది కొడుకులకు సమానంగా పంచాడు. తన భాగం తాను

తినబోతుండగా ధర్మదేవత బ్రాహ్మణ వేషంలో వస్తుంది తన భాగమంతా సమర్పిస్తాడు ఐనా ధర్మదేవత సంతోషించదు కొడుకుల భాగాన్ని కూడా ఇస్తాడు దీంతో సంతోషించిన ధర్మదేవత వారిని స్వర్గలోకానికి తీసుకెళ్తుంది -భార

ఉంద్రం/ఉత్రం : దక్షిణ భారత దేశంలోని స్థలం సహదేవుడు దీన్ని వశపరుచుకుంటాడు ఈ ప్రాంత ప్రజలు ధర్మరాజు రాజసూయ యాగానికి వచ్చి కానుకలిస్తారు -భార

ఉతథ్యుడు : బృహస్పతి సోదరుడు ఇతడి భార్య మమత దీర్ఘతముడి పుత్రుడు ఇతడి భార్యతోనే బృహస్పతి బలవంతంగా రమించాడు -భార

ఉత్కాచం : పుణ్య తీర్థం ధౌమ్యుడు పాండవులకు పురోహితుడైందిక్కడే

ఉత్కలుడు · సుద్యుమ్నుడు స్త్రీయై బుధుడి వల్ల పొందిన కొడుకు -భాగ

ఉత్తంకుడు . ధౌమ్యుడి శిష్యుడు గురుదక్షిణగా పౌష్యుడి భార్య కుండలాలను అనేక కష్టాలకు ఓర్చి తెచ్చి గురుపత్నికిస్తాడు తక్షకుడి గురించి జనమేజయుడికి చెప్పి సర్పయాగానికి కారకుడౌతాడు

ఉత్తమాశ్వం · పురాతన భారత దేశంలోని స్థలం -భార

ఉత్తముడు . 1 సురుచి ఉత్తానపాదుల కొడుకు ధ్రువుడికి సవతిసోదరుడు ఉత్తానపాదుడు రాజ్యం ఇతడికే ఇచ్చాడు ఇతడి భార్య బహుళ వీరి కుమారుడు ఉత్తముడు (మనువు) భార్య ఉపేక్షాభావం వల్ల కోపించి అడవుల్లో వదిలివేసిన తర్వాత భార్యావిహీనులు పొందే అవమానాలు ఇత డనుభవించి చివరకు మళ్లీ భార్యను తెచ్చుకుంటాడు 2 మూడోమనువు. ప్రియవ్రతుడి కొడుకు -భార

ఉత్తమౌజుడు : ద్రుపదుడి కొడుకు అశ్వత్థామ ఇతణ్నే నిద్రిస్తున్నప్పుడు సంహరిస్తాడు -భార

ఉత్తర . విరాట రాజు కూతురు అర్జునుడీమెకు నృత్యాది విద్యలు నేర్పుతాడు ఈమెను అభిమన్యుడికిచ్చి వివాహం చేస్తారు ఈమె కొడుకు పరీక్షిత్తు -భార

ఉత్తర ఉలూకం : ఉత్తర భారత దేశంలోని రాజ్యం అర్జునుడు దీన్ని జయిస్తాడు -భార

ఉత్తరకుమార ప్రజ్ఞలు : -చూ ఉత్తరుడు

ఉత్తరకురు(భూములు) : జంబూద్వీపంలో భాగం అర్జునుడు దీన్ని ఆక్రమిస్తాడు ఇక్కడే క్షీరి అనే వృక్షముంది ఇది అన్ని కోరికలను తీరుస్తుందని నమ్ముతారు ఇక్కడ భా(భే)రుండ మనే పక్షి ఉంది -భార

ఉత్తరకోసలం . భరత వర్షంలోని పట్టణం భీముడు దీన్ని ఆక్రమిస్తాడు -భార

ఉత్తరగీత · భారతంలో ఒక భాగం వేదాంత విషయాలుంటాయి

ఉత్తర జ్యోతిషం : భారతదేశానికి పశ్చిమాన ఉన్న ఒక పట్టణం నకులుడు దీన్ని జయిస్తాడు -భార

ఉత్తర దిశ · -చూ గాలవుడు

ఉత్తర పాంచాలం . భారత దేశంలోని ఒక రాజ్యం వృషతుడి మరణం తర్వాత ద్రుపదుడు దీనికి రాజౌతాడు -భార

ఉత్తర పారియాత్రం : ఒక పర్వతం -భాష భారతం

ఉత్తర రామాయణం : రామాయణం రెండో భాగం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చినప్పటి నుంచి ఈ కథ మొదలౌతుంది ఆయన అవతార సమాప్తిదాకా విస్తరిస్తుంది

ఉత్తరా పథం : వింధ్యకు ఉత్తరంగా ఉన్న భారతదే(భాగ)ం -భార

ఉత్తరుడు : 1 విరాట రాజు కొడుకు సుశర్మ గోగ్రహణానికి రాగా విరాటుడు యుద్ధానికి వెళ్తాడు ఇంకాకొందరు శత్రు రాజులు వేరేవైపు నుండి యుద్ధానికి వస్తారు. అపుడు యుద్ధానికి

41689

ఉత్తరుడు వెళ్లాల్సి వస్తుంది సారథి లేడని ఉత్తరుడు దిగులు పడుతుంటే సైరంధ్రి బృహన్నల గురించి చెప్తుంది యుద్ధరంగంలో భీష్మాదుల్ని చూసి ఉత్తరుడు నిరుత్తరుడౌతారు రథందిగి పారిపోబోతారు బృహన్నల ధైర్యం చెప్పి అతణ్ని సారథిగా చేసి తాను యుద్ధం చేస్తారు పని చెయ్యలేకపోయినా బీరాలు పలికేవారి మాటలను ఉత్తరకుమార ప్రజ్ఞ అంటారు -భార 2 ఇతడు తన కూతురు ఇరావతిని పరీక్షిత్తుకిచ్చి వివాహం చేస్తారు -భాగ.

ఉత్తర్మానసం : తీర్థయాత్రా స్థలం దీన్ని దర్శించిన వారు భ్రూణహత్యవల్ల వచ్చిన పాపంనుంచి విముక్తులౌతారు -భార

ఉత్పలావతి : 1 దృఢధన్వుడి కూతురు క్రీడింపబోయే రెండు మృగాల్లో మృగిని బెదిరించి పారదోలుతుంది మృగం మనుష్యరూపం ధరించి నన్ను పరిణయమాడమంటుంది (ఈ మృగం నిజానికి సుతపుడనేవారు) ఈమె నిరాకరిస్తుంది అతడు నీవు మృగివి కమ్మని శపిస్తారు ఆమె శరణు వేడుతుంది జన్మాంతరంలో మృగివౌతావు అపుడు నీ కడుపున లోలుడనే ముని పుడతారు నీకు శాపవిమోచనం కలుగుతుందని చెబుతారు ఈమె తర్వాత సురాష్ట్రుడనే వాడిని వరించి చనిపోయి మృగిగా జన్మిస్తుంది ఈ సురాష్ట్రుడు ఒకసారి ఏరు దాటబోతూ ఈ మృగి తోక పట్టుకొని దాని పుచ్ఛమూలాన్ని స్పృశిస్తారు ఆమె(అది) గర్భవతి ఐ తామసుడనే వాడిని కంటుంది -మార్క 2 ఒక అప్సరస

ఉత్పలావనం : పంజాబ్‌లోని పుణ్యస్థలం విశ్వామిత్రుడిక్కడో యజ్ఞం చేశారు. -భార

ఉత్పలిని : నైమిశారణ్యం దగ్గర ప్రవహించే నది ఎర్జునుడు దీన్ని చూశారు -భార

ఉత్సవ సంకేతం : దక్షిణ భారతదేశంలోని ఒక ప్రదేశం -భార

ఉత్సవాలు : ప్రాచీనకాలం నుంచీ దేవాలయాల్లో జరిపే వేడుకలు వీటిని 137 రోజుల పాటు జరపవచ్చు విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో తప్పని సరిగా సామాన్యంగా ఉత్తరాయణంలో జరుపుతారు

ఉత్తానపాదుడు : ఒక రాజు తండ్రి స్వాయంభువ మనువు సోదరుడు ప్రియవ్రతుడు భార్య సురుచి కొడుకు ఉత్తముడు ఇంకోభార్య సునీతి/సూనృత ఈమెకు పుట్టిన వాడు ధ్రువుడు -దేవీభాగ./మత్స్య

ఉత్తానబర్హిషులు : వైవస్వత మనువు వంశానికి చెందిన శర్యాతి కొడుకులు -భాగ.

ఉత్తేజి : స్కందుడి అనుచరుడు -భార.

ఉత్పాతకం : ఒక పుణ్యతీర్థం ఇక్కడి స్నానం ఉపవాస ఫలితాన్నిస్తుంది -భార

ఉత్కోచకం : పురాతన పుణ్యస్థలం ధౌమ్యుడిక్కడే తపస్సు చేశారు -భార

ఉత్కోచం : ఒక పుణ్యస్థలం దేవలుడి సోదరుడు ధౌమ్యుడు ఇక్కడే నివసించారు పాండవులిక్కడే ధౌమ్యుణ్ని తమ పురోహితుడుగా చేసుకుంటారు -భార

ఉత్క్రోధిని : స్కందుడి అనుచరి -భార

ఉత్క్రోశుడు : ఇంద్రుడు స్కందుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకరు ఇంకొకరు పంచకుడు. -భార

ఉదంకుడు · 1 భృగువంశం వాడు గౌతముడి శిష్యుడు కొన్నాళ్లు గౌతముడి నిరాదరణకు గురై తర్వాత అతని కూతుర్నే పరిణయమాడి గురుపత్ని దగ్గరకివెళ్లి ఏం కావాలని అడుగుతారు. ఆమె మిత్రసహుడి భార్య మదయంతి కుండలాలు తెచ్చిమ్మంటుంది ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వాటిని తీసుకొస్తుంటే ఒక పన్నగం వాటిని అపహరించి నాగలోకానికి తీసికెళ్తుంది ఇతడు కూడా నాగలోకం వెళ్లి ఒక అశ్వం సహాయంతో వాటిని తెచ్చి గౌతముడి భార్య అహల్యకిస్తారు

–భార. 2. పైలుడి శిష్యుడు. గురుపత్ని ఆజ్ఞ మీద పౌష్యమహాదేవి కుండలాలు తెస్తుండగా తక్షకు డపహరించి నాగలోకానికి తీసుకుపో తాడు. ఇతడు కూడా నాగలోకానికి వెళ్ళి ఒక దివ్యపురుషుడి సాయంపొంది నాగలోకాన్ని క్షోభపెడ్తాడు. తక్షకుడు అప్పుడు కుండలాలను తిరిగి ఇస్తాడు. వాటిని ఉదంకుడు గురు భార్యకిస్తాడు. తరువాత సర్పయాగం చేయమని జనమేజయుణ్ని ప్రోత్సహించి తక్షకుడి మీద పగ తీర్చుకుంటాడు –భార. 3. ఒక ముని. విష్ణువును గురించి తపస్సు చేస్తుండేవాడు. కువలయాశ్వుడనే రాజు సాయంతో ధుంధువనే రాక్షసుణ్ని సంహరిస్తాడు. –భార.

ఉదక్సేనుడు : బృహదిషుడి వంశస్థుడు. విష్వక్సేనుడి కొడుకు.

ఉదపాన తీర్థం : సరస్వతీ నదీ తీరానున్న పుణ్యతీర్థం. బలరాముడు దీన్ని దర్శిస్తాడు. గౌతముడికి ఏకతుడు, ద్వితుడు, త్రితుడు అని ముగ్గురు కొడుకులు. ఒకసారి ఏకత, ద్వితులు త్రితుణ్ని మోసగిస్తారు. త్రితుడు దేవతలను ప్రార్థించి అపాయం నుంచి తప్పించుకొని ఏకత ద్వితులను తోడేళ్లయ్యేట్లు శపిస్తాడు. త్రితుడికి దేవతలు ప్రత్యక్షమైన స్థలమే ఉదపాన తీర్థం. –భార.

ఉదయగిరి : 1. తూర్పు కొండ. 2. ఒక తీర్థయాత్రా స్థలం. ఇక్కడ సంధ్యావందనం చేస్తే పన్నెండేళ్ల నిరంతరం తపస్సు చేసిన ఫలితం వస్తుంది. –భార.

ఉదయనుడు : చంద్ర వంశానికి చెందిన రాజు.విష్ణుమతి, శతానీకుల కొడుకు సహ స్రానీకుడు. ఇతడి భార్య మృగావతి. వీరి కొడుకు ఉదయనుడు. ఇతడి భార్యలు పద్మా వతి, వాసవదత్తలు. వాసవదత్త చండ మహా సేనుడి కూతురు. యౌగంధరాయణుడు, రుమణ్వానుడు, వసంతకుడు ఇతడి మంత్రులు. వాసవదత్త, ఉదయనుల కొడుకు నరవాహన దత్తుడు. – కథాసరి.

ఉదయాశ్వుడు : అజాత శత్రువి పౌత్రుడు. శైశునాగులలో ఒకడైన మగధ దేశపు రాజు. పాటలీపుత్రం/కుసుమపురాన్ని నిర్మించిందితడే.

ఉదర శాండిల్యుడు : ఒకరుషి. ఉద్గీథ విద్య నేర్చిన వాడు. అతిధన్వుడి శిష్యుడు. – ఛాన్దో.ఉ.

ఉదరాక్షుడు : స్కందుడి సేవకుడైన యోధుడు. – భార.

ఉదర్కుడు : మహిషాసురుడి మంత్రి. చూ. మహిషాసురుడు.

ఉదానం : పంచప్రాణాల్లో/వాయువుల్లో ఒకటి. ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానాలు పంచ ప్రాణవాయువులు.

ఉదాపేక్షి : విశ్వామిత్రుడి కొడుకు. వేదాంతి. భార.

ఉదీచ్యుడు : వ్యాసుడి శిష్యగణంలోని వాడు –భాగ.

ఉద్దాలకుడు : 1. అరణికొడుకు. ప్రాచీన శాలుడు, సత్యయజ్ఞుడు అనే వారు బ్రహ్మ స్వరూపం తెలుసుకోవడానికి ఇతడి ఆశ్రమానికి వస్తుంటే ఇతడా విషయాన్ని ముందే గ్రహించి ఆ బ్రహ్మ స్వరూపం నాక్కూడా పూర్తిగా తెలీదు, మనం అశ్వపతి దగ్గరకి వెళ్దామని వీరితో కలిసి అతని దగ్గరకు వెళ్ళి బ్రహ్మ స్వరూ పాన్ని తెలుసుకుంటారు. 2. బ్రాహ్మణుడు. చండిక అనే దానిని వివాహం చేసుకున్నాడు. చెప్పిందానికి వ్యతిరేకంగా చెయ్యడం ఈమె అలవాటు. ఇతడు కౌండిన్యమునిని శరణు వేడితే నీకు కావల్సిన పనికి వ్యతిరేకమైంది చెప్పమని ఉపాయం చెబుతాడు. ఒకరోజుపితృ కార్యం చేస్తూ ఆమె సవ్యంగా చేసే పనులన్నీ చూసి ఆనందం పట్టలేక అక్కడ పారణ ఉంది – దాన్ని జాగ్రత్త చేయ్యమంటాడు. ఆమె దాన్ని పెంట మీద పారేస్తుంది. అతడు కోపించి శిలవై వింధ్యపర్వతాల్లో నివసించమని

శపిస్తారు ధర్మజుడి యాగాశ్వ పాదస్పర్శతో శాప విమోచన మవుతుందని అనుగ్రహిస్తారు - జైభా 3 ఒక ముని శ్వేతకేతువు తండ్రి అష్టావక్రుడి మేనమామ - భార

ఉద్దీపకం : మా పంచతంత్రం

ఉద్ధవుడు : 1 ఐదేళ్ళ బాలుడుగా ఉన్నప్పుడే తన తోటి బాలకుణ్ణి కృష్ణుడని భావించి సపర్యలు చేస్తూ తల్లి అన్నానికి పిల్చినా వెళ్ళని వాడు తీర్థయాత్ర చేసి వచ్చిన వారికితడే కృష్ణ నిర్యాణాన్ని తెలియజేస్తారు - భార 2 దేవభాగుడి కొడుకు వృష్ణివంశం వాడు కృష్ణుడి స్నేహితుడు కంసుణ్ణి సంహరించిన తర్వాత నందాదులకు కృష్ణుడి ద్వారా సందేశం పంపిస్తారు - భాగ

ఉద్రపారకం . ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది -భార

ఉద్వహుడు · 1 క్రోధవశుడి అంశతో జన్మించిన రాజు - భార 2 వాయువులో భాగం మొత్తం వాయువులు నలభై తొమ్మిది వాటిలో ప్రవహ ఆవహ ఉద్వహ సంవహ వివహ పరీవహ పరావహ అనే ఏడు ముఖ్యమైనవి సముద్ర జలాల్ని పైకి తీసికెళ్లే వాయువు ఉద్వహం -భార

ఉన్నాభుడు : శిలుడి కొడుకు ఇతడి కొడుకు వజ్రనాభుడు - రఘు

ఉన్మత్తుడు మాల్యవంతుడి కొడుకు రామ రావణ యుద్ధంలో మరణిస్తాడు - అగ్ని

ఉన్మాథుడు : 1 యముడు స్కందుడికిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు ఇంకొకడు ప్రమాథుడు - భార 2 పార్వతి స్కందుడికిచ్చిన అనుచరుడు - భార

ఉన్మాద దేవకన్య దుర్మదుడనే వాడికి ఊర్వశిని మోసగించి సంభోగించడంలో సహాయపడి ఆమె శాపానికి గురౌతుంది తర్వాతి జన్మలో హరిణీగా పుట్టి ఒకరిని ప్రేమించి వేరొకరిని వివాహమాడి చివరకు మరణించి స్వర్గానికి వెళ్తుంది - బ్రహ్మ

ఉన్మాదిని · అందమైన స్త్రీ శ్రావస్తి పురంలోని ఒక వైశ్యుడి కూతురు తండ్రి రాజు దేవసేనుడి దగ్గరకు వెళ్ళి తన కూతురిని వివాహం చేసుకోమని ప్రార్థిస్తాడు రాజు అంగీకరించడు కానీ తర్వాత ఆమె అందాన్ని చూసి మోహితుడై వివాహం చేసుకోనందుకు విచారిస్తూ మరణిస్తాడు - కథాసరి

ఉమ్ముచుడు · దక్షిణ భారతపు రుషి భార

ఉపకీచకులు కీచకుడి తమ్ముళ్లు విరాటరాజు బావ మరుదులు కీచకుడి మరణానికి కారణం సైరంధ్రేనని భావించి కీచకుడితోపాటు ఆమెనుకూడా శ్మశానానికి తీసుకెళ్తుంటే భీముడు అందర్నీ సంహరిస్తాడు - భార

ఉపకృష్ణకుడు : స్కందుడి పరివారంలోని యోధుడు - భార

ఉపకోశ : ఉపవర్షుడనే ఆచార్యుడి కూతురు మా వరరుచి

ఉపకోసలుడు కమలుడికొడుకు సత్యకాముడు శిష్యులందరికీ గృహస్థాశ్రమానికిఅనుమతి నిచ్చి ఇతడికి బ్రహ్మ విద్య నేర్పదలచి బ్రహ్మచారిగానే ఉంచాడు గ్రామాంతరం వెళ్తూ గురువు ఇతణ్ని అగ్నులకు పరిచర్య చేయమని ఆదేశించాడు ఇతడు గృహస్థాశ్రమానికి అనుమతి లభించలేదని చింతిస్తూ అన్నం కూడా తినకుండా అగ్నులకు పరిచర్యచేస్తుండటంతో అగ్నులు సంప్రీతులై ఇతడికి బ్రహ్మ జ్ఞానం బోధిస్తాయి గురువు తిరిగి వచ్చి ఇతడి ముఖాన బ్రహ్మ తేజస్సు చూసి నీకెవరు బోధించారంటే అగ్నులు అని చెబుతాడు. కానీ బ్రహ్మ జ్ఞానం గురుముఖతః నేర్చుకోవాలని గురువు వద్దే ఉపదేశం పొందుతాడు - ఛాన్దో

ఉపగాహుడు : విశ్వామిత్రుడి కొడుకు బ్రహ్మవాది - భార

ఉపగిరి : ఉత్తర భారతంలోని పర్వత ప్రాంతం - భార

ఉపగుప్తుడు : ఒక చంద్ర వంశపు రాజు

ఉపచారము : సత్కారం ఇది 16 రకాలు ఆసనం పాద్యం అర్ఘ్యం స్నానీయం అనులేపనం ధూపం దీపం నైవేద్యం తాంబూలం శీతల జలం వసనం భూషణం మాల్యం గంధం ఆచమనీయకం సుతల్పం

ఉపచిత్రుడు : గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు - భార

ఉపజల . ఒక నది ఉశీనరు డిందులో స్నానం చెయ్యడం వల్ల ఇంద్రుడి కన్నా గొప్ప గౌరవాన్ని శక్తిని పొందాడు - భార

ఉపత్యకం . భరత వర్షం లోని ఒక రాజ్యం - భార

ఉపదానవి : వైశ్వానరుడి కూతురు హిరణ్యాక్షుడి భార్య - భాగ

ఉపదేవి . దేవకుడి కూతురు వసుదేవుడి భార్య కల్పవృష్టి మొ॥న పదిమంది ఈమెకొడుకులు

ఉపదేవుడు . పూరు వంశపు రాజు

ఉపనందుడు 1 గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు భీముడి చేతిలో మరణిస్తాడు - భార 2 ఒక సర్పం - భార

ఉపనిషత్తులు : వేదాన్నివివరించేవి బ్రాహ్మణాలు ఆరణ్యకాలు కూడా ఇవే పని చేస్తాయి ఉపనిషత్తులను వేదాంతాలని పిలుస్తారు ఉపనిషత్ అంటే చాలా దగ్గరి అని అర్థం ఇవి బ్రహ్మ స్వరూపాన్ని వర్ణిస్తాయి షడ్దర్శనాలకు మూలాలు వీటిలో ఉన్నాయి ఉపనిషత్తులు చాలా ఉన్నాయి వాటిలో ముఖ్యమైనవి నూట ఎనిమిది

ఉపపాండవులు : ప్రతివింధ్యుడు శ్రుతసోముడు శ్రుతకీర్తి శతానీకుడు శ్రుతసేనుడు అనే వాళ్లు వీరికి వరుసగా ధర్మజ భీమ అర్జున నకుల సహదేవులు తండ్రులు తల్లి ద్రౌపది పూర్వ జన్మలో వీళ్లు విశ్వులనే దేవతలు హరిశ్చంద్రుడి భార్య చంద్రమతిని విశ్వామిత్రుడు త్వరగానగరం విడచి వెళ్లమనడం చూసి ఇతడికి పుణ్యలోకం ఎక్కడుంది? అని తమలో తాము అనుకుంటారు ఇది విన్న విశ్వామిత్రుడు వారిని నరులుగా పుట్టమని శపిస్తాడు -భార

ఉపపాతకాలు/ఉపపాపాలు : నేరాలు ఉపపాతకాలు పాతకాలు అని రెండు రకాలు పరస్త్రీ సంభోగం ఆడి తప్పడం భార్య కొడుకు మొ వారిని విక్రయించడం ధనం తీసుకొని వేదం నేర్పడం ఔషధాల్ని నాశనం చేయడం పచ్చటి చెట్లను నరకడం దొంగతనం మొదలైనవి ఉపపాతకాలు -రాష్ట్రమీమాంస

ఉపపురాణాలు : సనత్కుమార నారసింహ నారదీయ శివ దుర్వాస కాపిల మానవ ఉశన వారుణ కాలిక సాంబ సౌర ఆదిత్య మాహేశ్వర దేవీ భాగవత వాశిష్ఠ విష్ణుధర్మోత్తర నీలమత పురాణాల్ని ఉపపురాణాలంటారు వీటిలో చివరి రెండు కాశ్మీర దేశానికి చెందినవి -HOSL

ఉపప్లావ్యం : విరాటరాజ్యంలో ఒక ప్రదేశం అజ్ఞాతవాసం తర్వాత యుద్ధానికి ముందు పాండవులిక్కడే నివసించారు -భార

ఉపబర్హణుడు : 1 ఇంద్ర సభలో రంభనాట్యం చేస్తుంటే ఉపబర్హణుడికి రేతఃపతనమౌతుంది అపుడే బ్రహ్మ ఇతన్ని చూసి శూద్రయోనిలో పుట్టమని శపిస్తాడు ఇతడు కళావతి అనే గోపికకు కొడుకుగా పుడతాడు -బ్ర వై 2 ఒక గంధర్వుడు విశ్వస్రష్టలైన బ్రహ్మలు దేవసత్రమనే యాగం చేస్తూ నారాయణ కథలు గానం చెయ్యడానికి గంధర్వుల్ని అప్సరసల్ని పిలుస్తారు ఇతడు కొంచెం సేపు పాడి అప్స

రసల్ని మోహించి తప్పుకున్నారు అందుకు కోపగించి బ్రహ్మలు శూద్రయోనిలో పుట్టమని శపిస్తారు ఇతరు అలానే పుట్టి తర్వాత నారదు డౌతారు -భాగ.

ఉపమన్యువు : బ్రాహ్మణ బాలుడు బాల్యంలో తల్లి ఇతరు అడవిలోనే నివసించేవారు ఒకసారి ఇతరు పాలు అడిగారు తల్లి నీళ్లలో పిండి కలిపి ఇచ్చింది అవి పాలు కావని గ్రహించి ఏడుస్తారు అడవిలో పాలెలా తెచ్చేదని ఆమె బాధపడుతుంది ఇతరు శివుడి గురించి తపస్సు చేస్తారు శివుడు ఇంద్రుడి రూపంలో ప్రత్యక్షమై ఏంకావాలంటాడు ఏం వద్దు శివుడి గురించి తపస్సు చేస్తున్నానంటారు ఇంద్రుడు వెళ్లకపోతే మంత్రపూతమైన విభూతి చల్లబోతాడు శివుడు నిజరూపంలో వచ్చి ఇతడికోసం దధి క్షీర అంబుధులు సృష్టిస్తారు -శివ

ఉపయాజి : ఒక బ్రాహ్మణుడు యాజి తమ్ముడు ద్రుపదుడు ద్రోణుణ్ని సంహరించగల పుత్రుణ్ని ప్రసాదించమని ఇతణ్ని ప్రార్థిస్తారు ఇత డంగీకరించడు ద్రుపదు డొక సంవత్సరం సేవ చేస్తారు. ఉపయాజి ఆనందించి యాజి దగ్గరకుపోయి రమ్మంటాడు చివరకు యాజోపయాజులు కలిసి పుత్రకామేష్టి చేయిస్తే ధృష్టద్యుమ్నుడు పాంచాలి పుడతారు -భార

ఉపరిచర వసువు చేది దేశపు రాజు ఇతడి తపస్సుకు మెచ్చి ఇంద్రుడు ఇతడికి ఒక రథాన్ని బహూకరిస్తాడు దాంతో ఇతడు గాలిలో ప్రయాణిస్తుండేవాడు అందుకని ఉపరిచరవసువనే పేరొచ్చింది ఇతడికి ఇంద్రుడు వైజయంతీమాలతోబాటు ఒక వేణుదండాన్నిచ్చి పూజించమంటాడు అప్పట్నుంచే ఇంద్రోత్సవం భూలోకంలో మొదలైంది ఇతడికైదుగురు కొడుకులు కోలాహల పర్వతాన్ని తునిమి శుక్తిమతికి స్వేచ్ఛ కల్పించి ఆమె కూతురు గిరికను వివాహమాడతాడు ఇతడికి ఉపరిచరుడనే పేరుకూడా ఉంది -భార

ఉపరిచరుడు ! చూ ఉపరిచర వసువు

ఉపవర్షుడు : శంకరస్వామి కొడుకు వర్షుడనే ఆచార్యుడి సోదరుడు ఇతడు కూడా ఆచార్యుడే -చూ వరరుచి

ఉపవాసం : పాప జీవితాన్ని వదిలి మంచి జీవితాన్ని గడపడాన్ని ఉపవాస మంటారు ఉపవాసాన్ని పాటించే వారు మాంసం కొన్ని ధాన్యాలు తేనె స్త్రీ మొ వాటిని విసర్జించాలి పుష్పాలు ఆభరణాలు అందమైన దుస్తులు విసర్జించాలి -అగ్ని

ఉపవీతం : జంధ్యం లేదా ఉత్తరీయం బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు దీన్ని ధరిస్తారు ఎడమ భుజం మీద ధరిస్తే ఉపవీతం కుడి భుజం మీద ధరిస్తే ప్రాచీనవీతం మెడ చుట్టూ ధరిస్తే నివీతం -మనుస్మృతి

ఉపవేణ : ఒక నది అగ్ని దీన్నుంచి ఉద్భవించింది -భార

ఉపశ్రుతి : ఉత్తరాయణంలోని దేవత శచీదేవి ఇంద్రులు కలుసుకున్నది ఉపశ్రుతి వల్లే -భార

ఉపశ్రుత్యధిదేవత · ఉపశ్రుతికి అధిష్ఠానమైన దేవత తామనుకున్న పనులు అవుతాయో లేదో తెలిపే ఆకస్మికపు మాటను ఉపశ్రుతి అంటారు శచీదేవిని ఇంద్రుడిని కలిపిందితడే.

ఉపశ్లోకుడు : త్రివక్ర శ్రీకృష్ణులకు పుట్టినవాడు సాత్వత తంత్రమనే వైష్ణవ స్మృతిని కల్పించాడు -భాగ

ఉపసుందుడు : నికుంభుడనే రాక్షసుడి కొడుకు. సుందుడి తమ్ముడు -భార

ఉపస్మృతులు · మొత్తం పద్దెనిమిది 1 కణ్వ 2 కపిల 3 లోహిత 4 దేవల 5 కాత్యాయన 6 లోకాక్షి 7 బుధ 8 శాతాతప 9 అత్రి 10 ప్రచేత 11 దక్ష 12 విష్ణు 13 వృద్ధవిష్ణు 14 వృద్ధమను 15 ధౌమ్య 16 నారద 17 పౌలస్త్య 18 ఉత్తరాంగిర స్మృతులు

ఉపాయాలు : చూ చతురుపాయాలు.

ఉపావృత్తం : భారత వర్షంలోని ఒక రాజ్యం -భార.

ఉపేంద్ర : ఒక నది -భార

ఉపేంద్రబలుడు : శ్రీదత్తుడి మంత్రి కొడుకు. చూ శ్రీదత్తుడు

ఉపేంద్రుడు : విష్ణువు పేరు అదితి కశ్యపులకు పుట్టినపు డితడి పేరు ఇదే వామనుడని కూడా పిల్చేవాళ్లు -భాగ.

ఉమ : చూ అపర్ణ

ఉమాపతి · రుద్రుడు

ఉమ్లోచ : దేవకన్య అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్నది -భార

ఉరగులు : ఒక జాతి సర్పాలు క్రోధవశ కశ్యపులకు పదిమంది సంతానం కద్రువ కొడుకులు ఉరగులు సురస కొడుకులు నాగులు -వా రామా

ఉరుక్రముడు · నాభికీ మేరుదేవికీ ఉరుక్రముడిగా పుట్టి విష్ణుమూర్తే విద్వజ్జనులకు పరమహంస మార్గాన్ని బోధించాడు -భాగ

ఉరువల్కుడు : ఇళ వసుదేవుల కొడుకు

ఉరుశ్రవుడు : సత్యశ్రవుడి కొడుకు ఇతడి కొడుకు దేవదత్తుడు -భాగ.

ఉర్మిళ : యముడి భార్య

ఉర్వి : భూమి పరశురాముడు భూమినంతా-కశ్యపుడికి దానం చేశారు భూమిమీద పాపభారం పెరగడం వల్ల అది పాతాళానికి కుంగుతుంది కశ్యపుడు దాన్ని తన ఊరువులతో పైకెత్తుతాడు ఊరువులతో ఎత్తడం వల్ల ఉర్వి అనే పేరొచ్చింది -భార

ఉర్వర : కుబేరుడి సభలోని దేవకన్య అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది -భాష

ఉర్వరీయానుడు : పులహప్రజాపతి కొడుకు. క్షమ కర్దముడు సహిష్ణుడు ఇతడి సోదరులు -విష్ణు.

ఉర్వశీతీర్థం : పుణ్య స్థలం/తీర్థం ఇక్కడ స్నానం చేసిన వారిని ప్రపంచం గౌరవిస్తుంది -భార

ఉర్వుడు/ఔర్వుడు : భృగు వంశానికి చెందిన ప్రసిద్ధ రుషి చ్యవనుడి కొడుకు రుచికుడి తండ్రి త్రిలోకాలనూ దగ్ధం చెయ్యగలిగే అగ్నిని సృష్టించాడు -చూ ఔర్వుడు

ఉలూకం : బృహంతుడనే రాజు పాలించిన దేశం -భార

ఉలూకాశ్రమం : ఒక పుణ్య స్థలం -భార

ఉలూకుడు : 1 శకుని కొడుకు యుద్ధానికి ముందర దుర్యోధనుడు చెప్పమన్న మాటల్ని ధర్మరాజుకు ధర్మరాజు చెప్పమన్న మాటల్ని దుర్యోధనుడికి చెబుతాడు యుద్ధంలో సహదేవుడి చేతిలో మరణిస్తాడు -భార 2 హిరణ్యాక్షుడి కొడుకు -మత్స్య

ఉలూచి : కౌరవ్యుడనే వాడి కూతురు నాగకన్యక అర్జునుణ్ని మోహించి తనలోకానికి తీసుకొనిపోయి క్రీడించి ఇరావంతుడనే వాణ్ని కంటుంది అర్జునుడికి నరకం తప్పించడానికి బభ్రువాహనుణ్ని ప్రోత్సహించి యుద్ధం చేయించి వాళ్లిద్దరూ మూర్ఛిల్లగా నాగలోకానికి వెళ్ళి సంజీవనిమణి ఔషధాన్ని తెచ్చి మేల్కొల్పుతుంది -భార/జైభా

ఉలూతం : భారత వర్షంలోని రాజ్యం -భార

ఉల్ముకుడు : చాక్షుషుడి కొడుకు భార్యపుష్కరిణి అంగుడు సుమనసుడు ఖ్యాతి క్రతువు అంగిరసుడు గయుడు ఇతడి కొడుకులు

ఉశన : 1 భృగువు భార్య -భాగ. 2 శుక్రుడి తల్లి

ఉశనసుడు : భృగువు కొడుకు రాక్షసుల పురోహితుడు -భార

ఉశనుడు : శుక్రుడు

ఉశిక : 1 దీర్ఘతమసుడి భార్య వీరి కొడుకు కాక్షివానుడు -ఋగ్వేదం

ఉశికుడు : 1 యదు వంశం వాడు కృతి కొడుకు చేది తండ్రి 2. ఋగ్వేదం ప్రస్తావించిన ఒక ఋషి

ఉశీనరుడు : 1 పౌరవ వంశపు రాజు మహామహుడి కొడుకు ఇతణ్ణి పరీక్షించడానికి ఇంద్రాగ్నులు శ్యేని కపోత రూపాలు ధరించారు కపోతం ఇతణ్ణి ఆశ్రయించగా అభయమిస్తారు డేగ నా ఆహారాన్ని అడ్డుకుంటే పాపం వస్తుందంటుంది చివరకు కపోత పరిమాణంగల మాంసాన్ని తన శరీరం నుంచి ఇస్తున్న ఇతన్ని మెచ్చుకొని ఇంద్రాగ్నులు ప్రత్యక్షమై వరాలిస్తారు -హరి

ఉశీరబీజం . 1 ఉత్తర భారతంలోని ఒక పర్వతం -భార 2 ~~హిమాలయాలను~~ ఉత్తరాన ఉన్న ప్రదేశం ఇక్కడ మరుత్తుడోసారి యుద్ధం చేస్తాడు -భార

ఉశేనస్సు : వేదశిరుడి కొడుకు

ఉష : బాణాసురుడి కూతురు అనిరుద్ధుడి భార్య ఈమె తగిన భర్త కోసం పార్వతీ పరమేశ్వరుల్ని ప్రార్థించింది కలలో ఒకడు కనిపిస్తాడు ఆ విషయం చెలికత్తె చిత్రరేఖతో చెప్తే ఆమె నానాదేశ రాజకుమారుల చిత్రపటాలు చెప్తుంది వాటిలో ఉష అనిరుద్ధుణ్ణి గుర్తుపట్టగా చిత్రరేఖ ద్వారకకు వెళ్ళి నిద్రిస్తున్న అనిరుద్ధుణ్ణి రహస్యంగా తీసుకవస్తుంది కొన్నాళ్లకు ఉష గర్భవతి అవుతుంది ఇది తెలిసిన బాణుడు అనిరుద్ధుణ్ణి బంధిస్తాడు కృష్ణుడు వచ్చి బాణుణ్ణి ఓడించి వీరిద్దరికీ వివాహం చేస్తాడు కొడుకు వజ్రుడు -భాగ

ఉషంకుడు/ఋషంకుడు : ఒక ఋషి వార్ధక్యం వస్తున్నదని గమనించి తన శరీరాన్ని పృథూదక తీర్థంలో వదిలేస్తాడు విశ్వామిత్ర సింధుద్వీపాదులు ఇతడి ఆశ్రమంలో తపస్సు చేసి బ్రాహ్మణత్వం పొందుతారు -భార

ఉషంగవుడు : యమసభలోని సభ్యుడు -భార

ఉషంగుడు : 1 పాశ్చాత్య దేశంలో నివసించిన ఒక ఋషి -భార 2 యదు వంశానికి చెందిన రాజు వృజినవంతుడి కొడుకు చిత్రరథుడి తండ్రి -భార 3 శివుడి పేరు

ఉషస్తి : 1 ఒక ఋషి భార్య ఆటకి వీళ్లుంటున్న కురు దేశంలో కాటకం వచ్చింది ఇతడాకలికి బాధపడుతూ ఒక మావటి వాడింటికి వెళ్లి అతని ఎంగిలి కుండలో అడుగున ఉన్న ఉలవలు ఇమ్మంటాడు మావటివాడు సందేహిస్తాడు చివరకు ఋషి ఉలవలు తింటాడు మావటివాడు నీళ్లివ్వబోతే తాగకూడదు వద్దంటాడు మావటి ఉలవలు ఎంగిలికాదా? అని అడిగితే ప్రాణం నిల్పుకోడానికేమైనా తినవచ్చని చెప్తాడు ఆ ఎంగిలి ఉలవలే భార్యకు ఇస్తాడు తర్వాత రోజు రాజు దగ్గరకు పోయి ధనం సంపాదించుకుంటాడు - ఛాన్దోఉ 2 అనగా చిన్న వయస్సుది

ఉషాపతి : అనిరుద్ధుడు

ఉష్ట్రకర్ణిక : దక్షిణాన ఒక దేశం దిగ్విజయార్థం వెళ్లిన సహదేవుడు ఈ దేశపు రాజునుంచికూడా ధనం తీసుకుంటాడు

ఉష్ణదేశం : క్రౌంచ ద్వీపంలోని పురాతన ప్రదేశం క్రౌంచ పర్వతం దీని దగ్గరే ఉంది -భార

ఉష్ణికం : సూర్యుడి సప్తాశ్వాలలో ఒకటి -విష్ణు

ఉష్ణిగంగ : భారతవర్షంలోని ఒక పుణ్యస్థలం -భార

ఉష్ణినాభుడు : ఒక విశ్వదేవుడు -భార

ఊ

ఊ : రక్షణ అని అర్థం - అగ్ని

ఊరుడు : వద్వల చాక్షుష మనువుల కొడుకు ఇతడి భార్య ఆగ్నేయ అగ్ని సుమనుసుడు అంగురు ఖ్యాతి గయురు క్రతువు అంగిరసులు ఇతని కొడుకులు - అగ్ని /మత్స్య

ఊర్జ : 1 వశిష్ఠుడి భార్య వీరికి రాజసుడు గోత్రుడు ఊర్ధ్వబాహువు సవనుడు అనఘుడు సుతపసుడు శుక్రుడు అనే ఏడు గురుకొడుకులు వీరు మూడో మన్వంతరంలో సప్తర్షులు - విష్ణుపు. 2 వీరికి చిత్రకేతుడు సురోచి విరజుడు మిత్రుడు ఉల్బణుడు వసు బృద్యానుడు, ద్యుమంతుడు అనే ఏడుగురు కొడుకులు ఉన్నారు - భాగ. 3 హైహయ వంశపు రాజు జరాసంధుడి తాత - అగ్ని

ఊర్జ కేతువు : జనక వంశపు రాజు - భాగ.

ఊర్జని : సూర్య పుత్రి - రుగ్వేదం

ఊర్జ యోని : వేద విస్తారకులైన వ్యాఖ్యాతలైన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకరు - భార

ఊర్జస్వతి : 1 ప్రియవ్రతుడి కూతురు ఈమెకు పదిమంది సోదరులున్నారు - దేవీ భాగ 2. ప్రియవ్రతుడీమెను శుక్రాచార్యుడికిచ్చారు వీరికి దేవయాని జన్మించింది - భాగ.

ఊర్జితుడు · కార్తవీర్యార్జునుని కొడుకైన శూరుడు

ఊర్ణ : మరీచి భార్య వీరికి ఆరుగురు కొడుకులు వీళ్ళు ఆరుగురు బ్రహ్మను కూతురిని చేసుకున్న తండ్రి అని ఎగతాళి చేసి అతని శాపానికి గురై భూమి మీద కాలనేమి కొడుకులుగా పుడతారు - దే.భా

ఊర్ణ నాభుడు : 1 గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు - భార 2 విశ్వకర్మ కొడుకు ఇతడు తన శివ పూజా ప్రభావం వల్ల బ్రహ్మసృష్టికి ప్రతిసృష్టి చేస్తుండేవాడు. బ్రహ్మ సాలెపురుగుగా మారమని శపించి కుజారణ్యంలో శివలింగాన్ని పూజించినప్పుడు మోక్షం వస్తుందని చెబుతాడు - శ్రీ.భార

ఊర్ణాయువు : దేవగంధర్వుడు అర్జునుడి జన్మ దినోత్సవాలలో పాల్గొంటాడు. మేనక మోహంలో పడతాడు - భార

ఊర్ధ్వ పుండ్రం : నుదుటిమీద జేగురు రంగుతో ధరించే చిహ్నం పర్వతాగ్రాల నదీ తీరాల సముద్ర తీరాల దగ్గరి మట్టితోగాని జేగురు రంగుతో కాని దీన్ని ధరించవచ్చు మట్టిలోని వర్ణ భేదాల్ని బట్టి అదిచ్చే ఫలితం రకరకాలుగా ఉంటుంది ఏ వేలితో ధరించామనేదాన్నిబట్టి కూడా ఫలితం మారుతూ ఉంటుంది నుదుటి మీద ధరిస్తే కేశవ అని పొట్టమీద నారాయణ హృదయం మీద మాధవ మెడ మీద గోవింద అని స్మరించాలి - దే.భా

ఊర్ధ్వబాహుడు : 1 వశిష్ఠుడి కొడుకు తల్లి ఊర్జ - అగ్ని 2 ఇతడు దక్షిణ భారత దేశంలో తపస్సు చేశాడు - భార.

ఊర్ధ్వ భాక్/భాక్కు : అగ్ని బృహస్పతి కొడుకు - భార

ఊర్ధ్వవేణీధరుడు: స్కందుడి అనుచరుడు. - భార

ఊర్మిళ : 1 ఒక గంధర్వ స్త్రీ. సోమద తల్లి - రామా 2 సీత పినతండ్రి కూతురు లక్ష్మణుడి భార్య లక్ష్మణుడు రాముడితో వనవాసానికి వెళ్ళినంత కాలం ఈమె నిద్రిస్తూనే ఉంది వీరికి తక్షకుడు చత్రకేతువు అనే కొడుకులున్నారు వీరిలో తక్షకుడు అగరీ పట్టణానికి చత్రకేతుడు చంద్రమతీ పట్టణానికి అధిపతులయ్యారు లక్ష్మణుడు సరయూ నదిలో మునిగిన తర్వాత ఊర్మిళ అగ్ని ప్రవేశం చేసి విష్ణులోకాన్ని చేరుకుంటుంది - ఉత్తర రామా

ఊర్వశి : 1 అప్సరస నారాయణుడి ఊరువు నుంచి పుట్టింది కాబట్టి ఊర్వశి అనే పేరు వచ్చింది అప్సరసల్లో అందంలో

ఈమెకు ప్రథమ స్థానం, గానంలో పదకొండో స్థానం ఉంది. బ్రహ్మ, మిత్రావరుణుల శాపం వల్ల భూలోకానికి వచ్చి కొన్ని షరతులమీద పురూరవుణ్ణి వివాహమాడుతుంది. పురూరవుడు ఒకసారి నియమం (నగ్నంగాకనిపించక పోవడం) తప్పుతారు. ఊర్వశి అతణ్ణి వదలి వెళ్తుంది. చివరకు కురుక్షేత్రంలో కలుసుకున్నా ఊర్వశి అతడికి – రాజులు స్త్రీలను, దొంగల్ని నమ్మకూడదని చెప్పి వెళ్ళిపోతుంది. ఊర్వశీ పురూరవుల వియోగానికి కారణం పురూరవుడికి తుంబురుడిచ్చిన శాపమే. ఈమెకు మిత్రావరుణుల వల్ల అగస్త్యుడు, వశిష్ఠుడు పుడతారు. ఈమె తన పొందు నంగీకరించలేదని అర్జునుణ్ణి షండుడవు కమ్మని శపిస్తుంది. 2. గంగ మరో పేరు. భగీరథుడి తొడల మీద కూచుంది కాబట్టి ఆ పేరొచ్చింది.

ఊర్వుడు : ఇతడు ఘోర తపస్సు చేస్తుంటే నారదాదులు వచ్చి ఒక కొడుకును కనమంటారు. ఇతడో రెల్లు పోచను తీసుకొని తన ఊరువును అగ్నిలో ఉంచి మథిస్తాడు. అందులోనుంచి జ్వాలా మాలి అయిన కొడుకు ఒకడు పుడతాడు. బ్రహ్మ ప్రార్థన ప్రకారం కొడుకు సముద్రంలోని బడబా ముఖంలో నివసించేట్లు ఆ నీటిని అతడాహారంగా తీసుకొనేట్లు నియమిస్తాడు. చూ. ఔర్వుడు.

ఊష్మపులు : ఒక పితృగణం. యముడి దగ్గర నివసిస్తారు. – భార.

ఊష్ముడు : పాంచజన్యుడనే అగ్ని కొడుకు. భార.



ఎలి పూచ్చులు : విదిశా నగర సమీపంలో అరటి చెట్టు మీద /దగ్గర ముంగిస, గుడ్లగూబ, పిల్లి, ఎలుక నివసించేవి. వీటిలో ఎలుకను మిగతా మూడు చంపగలవు. పిల్లి మిగతా మూడింటిని చంపగలదు. ముంగిస ఎలుకలు పిల్లి గురించి భయపడుతుండేవి. ఒకసారి వేటగాడు పిల్లిని పట్టుకుంటాడు. దీన్ని చూసి మిగతా మూడు సంతోషిస్తాయి. కాని ముంగిస, గుడ్లగూబలు ఎలుకను చంపాలని ప్రయత్నిస్తాయి. ఎలుక వెంటనే పిల్లి వలను కొరికి దాన్ని వలనుంచి తప్పిస్తుంది. వెంటనే ముంగిస, గుడ్లగూబలు పారిపోతాయి. ఎలుక కలుగులో దూరుతుంది. విపత్కర స్థితిలో శత్రువే మిత్రుడుగా మారతాడంటానికి ఇది ఉదాహరణ. – కథాసరి.



ఏకచక్రపురం : పాండవులు అరణ్యవాస సమయంలో కొన్నాళ్ళు గడిపిన గ్రామం. ఈ గ్రామ ప్రజలకు బకాసురుడి బాధ తొలగించడానికి భీముడు అతణ్ణి సంహరిస్తాడు. – భార.

ఏకచక్రుడు : రాక్షసుడు. దను, కశ్యపుల కొడుకు. శంబర, విప్రచిత్తాదుల సోదరుడు. – భార.

ఏకచంద్రుడు : స్కందదేవుడి అనుచరుడు. – భార.

ఏకచూడ : స్కందదేవుడి అనుచరుడు. – భార.

ఏకజట : రావణుడి అంతఃపురంలోని స్త్రీ. రావణుడికి లొంగి పొమ్మని సీతను అనేక రకాల ఇబ్బందులు పెడుతుంది. – వా.రామా.

ఏకజటుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. భార.

ఏకతుడు, ద్వితుడు, త్రితుడు : ప్రజాపతి కొడుకులు. ఏకతుడు, ద్వితుడు కలసి త్రితుణ్ణి మోసగిస్తారు. అతడు వీరిద్దర్ని తోడేళ్ళుగా మారమని శపిస్తాడు. ఉపరిచర వసువు చేసే యజ్ఞంలో ఏకతుడు కూడా ఉంటాడు. నారాయణుణ్ణి దర్శించడానికి వీరు శ్వేతద్వీపం వెళతారు. – భార.

ఏకత్వచుడు : స్కంద దేవుడి అనుచరుడు. - భార.

ఏకదంతుడు : వినాయకుడి పేరు.

ఏకపర్ణ : మేనకాహిమవంతుల కూతురు. నిరాహారిగా ఉండి చాలాఏళ్లు తపస్సు చేసింది. అసితుణ్ని వివాహమాడి దేవలుడనే పుత్రుణ్ని కన్నది. - హరి.

ఏకపాత్/ఏకపాత్తు : 1. దను కశ్యపుల కొడుకు. ఏకచక్రుడి సోదరుడు. - భార. 2. విష్ణువు పేరు.

ఏకపాదం : ఒక దేశం. ధర్మరాజు రాజసూయ యాగానికి ఈదేశపు ప్రజలు వస్తారు. - భార.

ఏకపాదుడు : బ్రాహ్మణుడు. భార్య సుజాత. నిత్యం శిష్యుల చేత వేదాలను వల్లె వేయించడం విని సుజాత గర్భం లోని శిశువు ఎందుకు వారిని బాధ పెడతా వంటాడు. ఇతడు 'అధ్యాయానికి వక్రంగా పలికావు కాబట్టి అష్టవంకరలతో పుట్టమని' శపిస్తాడు. ఇతడి కొడుకే అష్టావక్రుడు. - భార.

ఏకపింగుడు/ఏకపింగళుడు : వైశ్రవణుడి పేరు. ఒకసారి ఇతడు పరమేశ్వరుడి ఒడిలో కూచున్న పార్వతి వైపు ఈర్ష్యతో చూస్తాడు. అతడి కన్ను కాలిపోతుంది. పార్వతి శాంతించిన తర్వాత పింగళ వర్ణంలోకి మారుతుంది. చూ.కుబేరుడు.

ఏకరాత్రతీర్థం : పవిత్ర క్షేత్రం. ఇక్కడ పవిత్రంగా ఒకరోజు గడిపితే బ్రహ్మలోకం ప్రాప్తిస్తుంది. - భార.

ఏకలవ్యుడు : 1. హిరణ్యధన్వుడనే ఎరుకల రాజు కొడుకు. ద్రోణుడి దగ్గర శిష్యరికం చేద్దామని వస్తే అతడు నిరాకరించడంతో మట్టితో ద్రోణాకారం చేసి దాన్నే గురువుగా భావించి విద్య నభ్యసిస్తుండే వాడు. కురుపాండవు లితడున్న అరణ్యానికి వేటకొస్తారు. వారి కుక్క నితడు కొట్టగా వీరు ద్రోణుడికి చెప్తారు. ద్రోణుడు గురు దక్షిణగా కుడిచేతి బొటన వేలు అడిగిన వెంటనే ఇస్తాడు. - భార. 2. జరాసంధుడి సేనాపతి. గోమంతంలో ఉన్న బలరామ కృష్ణుల చుట్టూ నిప్పు పెడతాడు. కానీ వారు తప్పించుకుంటారు. 3. నిషాద రాజు. పౌండ్రక వాసుదేవుడికి సహాయుడై ద్వారక మీదకు యుద్ధానికి వెళ్తాడు. - ఉ.పా.

ఏకలుడు : వసుదేవుడి తమ్ముడైన దేవశ్రవసుడి కొడుకు. నిషాదు లితణ్ని వధిస్తారు.

ఏకవీరుడు : ఇతడే హైహయుడు. ఇతణ్ని హరివర్మ పెంచి ఏకవీరుడని పేరు పెట్టాడు. విష్ణు శాపం వల్ల గుర్రంగా మారిన లక్ష్మికి, విష్ణువుకి పుట్టాడు. కాబట్టి హైహయుడనే పేరొచ్చింది. పాతాళానికి పోయి రైభ్యుడి/రభ్యుడి కూతురు ఏకావలిని కాలకేతువనే రాక్షసుడినుంచి విడిపించి ఆమెను వివాహం చేసుకుంటాడు. వీళ్ళ కుటుంబంలోనే కార్తవీర్యార్జునుడు పుడతాడు. - దేవీ.

ఏకశృంగుడు : సప్తర్షులలో ఒకడు. - భార.

ఏకశ్రుత : చూ. వరరుచి.

ఏకహంసతీర్థం : ఉత్తర భారతంలోని పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యి గోదానాల ఫలితం వస్తుంది. - భార.

ఏకాక్షుడు : 1. దనువు, కశ్యపుల కొడుకు. ఒక రాక్షసుడు. - భార. 2. స్కంద దేవుడి అనుచరుడు. - భార.

ఏకాపాటల : మేనకా హిమవంతుల కూతురు. చాలా ఏళ్ళు తపస్సు చేసి జైగీషుడనే మునిని వివాహమాడి శంఖ లిఖితులకు తల్లి అయింది. - హరి.

ఏకాదశ రుద్రులు : సనక సనందనులు ఊర్ధ్వ రేతస్కులై వందున తర్వాత సృష్టి జరగటం లేదు. దీంతో బ్రహ్మకు కోపం వచ్చి స్త్రీ పురుష రూపం ఉన్న వాడై రెండు శరీరాలను ఏర్పరచాడు. అందులోని పురుషుడు ఏకాదశ

రూపాలు ధరించారు. వారే ఏకాదశ రుద్రులు. - మార్క. విష్ణు పురాణం ప్రకారం అజై కపాత్రుడు, అహిర్బుధన్యుడు, విరూపాక్షుడు, సురేశ్వరుడు, జయంతుడు, బహురూపుడు, అపరాజితుడు, సావిత్రుడు, త్రయంబకుడు, వైవ స్వతుడు, హరుడు అనే పదకొండుగురు ఏకాదశ రుద్రులు. మరో అభిప్రాయం ప్రకారం అజైక పాదుడు, అహిర్బుధ్న్యుడు, త్వష్ట, రుద్రుడు, హరుడు, త్ర్యంబకుడు, వృషాకపి, శంభుడు, కపర్ది, మృగవ్యాధుడు, శర్వుడు అనే వాళ్ళు ఏకాదశ రుద్రులు. మతాంతరంలో అజుడు, ఏకపాదుడు, అహిర్బుధ్న్యుడు, త్వష్ట, రుద్రుడు, హరుడు, శంభుడు, త్ర్యంబకుడు,అపరాజితుడు, ఈశానుడు, త్రిభువనుడు ఉన్నారు. ఈ విషయంలో పురాణాదుల మధ్య ఏకవాక్యత కనిపించదు.

ఏకాదశ సంకర వర్ణాలు : కరణుడు (శూద్ర స్త్రీకి వైశ్యుడికి పుట్టిన వాడు), అంబష్ఠుడు (వైశ్య స్త్రీకి బ్రాహ్మణుడికి పుట్టిన వాడు), ఉగ్రుడు (శూద్ర స్త్రీకి, క్షత్రియుడికి పుట్టిన వాడు), మాగధుడు (క్షత్రియ స్త్రీకి వైశ్యుడికి పుట్టిన వాడు), మాహిష్యుడు (వైశ్య స్త్రీకి క్షత్రియుడికి పుట్టిన వాడు), క్షత్తుడు (క్షత్రియ స్త్రీకి శూద్రుడికి పుట్టిన వాడు), సూతుడు (బ్రాహ్మణ స్త్రీకి క్షత్రియుడికి పుట్టిన వాడు), వైదేహకుడు (బ్రాహ్మణ స్త్రీకి వైశ్యుడికి పుట్టిన వాడు), రథ కారుడు (కరణ స్త్రీకి మాహిష్యుడికి పుట్టినవాడు), పారశవుడు (శూద్ర స్త్రీకి, బ్రాహ్మణుడికి పుట్టిన వాడు), చండాలుడు (బ్రాహ్మణ స్త్రీకి, శూద్రుడికి పుట్టినవాడు).

ఏకాదశాధిపతులు :

1.దేవతలకు ఇంద్రుడు; 2.తారలకు చంద్రుడు; 3.ప్రజాపతులకు దక్షుడు; 4.ధనానికి, యక్షరా క్షసులకు కుబేరుడు; 5.మానవులకు మనువు; 6.రుషులకు వశిష్ఠుడు; 7.గ్రహాలకు సూర్యుడు; 8.వర్షాలకు వరుణుడు; 9.నదులకు సముద్రుడు; 10.భూతగణాలకు శివుడు; 11.పక్షులకు గరుడుడు-అధిపతులు.

ఏకాదశి : అమావాస్య/పౌర్ణముల తర్వాత వచ్చే పదకొండో రోజు. ఈ రోజున చేసే వ్రతాన్ని ఏకాదశి వ్రతం అంటారు. ఇంద్రుడితో సమావం కావడానికి అంబరీషుడు దీన్ని నియమ నిష్ఠలతో ఆచరిస్తాడు. ఇది ముక్తి దాయకం. దీన్ని ఆచ రించే వారు ఆహార నియమాలను పాటించాలి. మాంసాహారాన్ని వదిలివెయ్యాలి. దశమి, ఏకాదశులలో సంభోగించకూడదు. నెలలో వచ్చే రెండు ఏకాదశులలోను ఉపవాసం ఉండాలి. ఏకాదశి, ద్వాదశి కలిసే సమయాన్ని హరివాసరం అంటారు. ఈ సమయంలో యజ్ఞయాగాదులు చెయ్యడం మంచిది. త్రయోదశిన ఉపవాస భంగం చెయ్యాలి. దశమి, ఏకాదశి కలిసి ఉన్న రోజున ఏ యజ్ఞ యాగాదులు చెయ్యకూడదు. అట్లా చేస్తే నరకానికి వెళ్తారు. పుష్యమాసంలో పౌర్ణమి ముందర వచ్చే ఏకాదశిన ఏ పనైనా చెయ్యవచ్చు. శ్రావణమాసంలో ఏకాదశి, ద్వాదశి కలిసి వచ్చిన రోజు విజయానికి చిహ్నం. - అగ్ని.

ఏకానంగ : యశోద కూతురు. శ్రీకృష్ణుడి సోదరి. ఈమె మూలకం గానే కృష్ణుడు కంసుడిని వధిస్తాడు. - భార.

ఏకావళి : రైభ్యుడి ఒక్కగానొక్క కూతురు. కాలకేతుడు నిర్బంధించి పాతాళంలో పెడితే హైహయుడు విడిపించి పరిణయమాడతాడు. - దే.భా.

ఏడి : స్కందుడి అనుచరుడు. - భార.

ఏతశం : సూర్యుడి గుర్రాల్లో ఒకటి - రుగ్వేదం.

ఏతశుడు : రుగ్వేదం ప్రస్తావించిన ఒక రుషి. శ్వశుడనేరాజు కొడుకు ఇతడితో పోట్లాడతాడు. అప్పుడు ఏతశుణ్ని ఇంద్రుడుకాపాడతాడు. - రుగ్వేదం.

ఏరకం : కౌరవుడి వంశంలో పుట్టిన సర్పం సర్పయాగ సమయంలో మరణిస్తుంది - భార.

ఏలా పుత్రుడు : కద్రువ కొడుకు జనమేజయుడు చేసే యాగంలో దగ్ధులు కండని తల్లి ఇచ్చిన శాపం గురించి దేవతలకు బ్రహ్మకు జరిగిన సంభాషణ వితడు విన్నాడు ఆస్తీకుడి వల్ల జనమేజయుడు సర్ప యాగం మానుకుంటాడనే విషయాన్ని వాసుకి మొదలైన వారికి చెప్తాడు - భార



ఐక్ష్వాకి : భుమన్యుడి కొడుకైన సహోత్రుడి భార్య వీరికి అజమీఢుడు సమీఢుడు పురుమీఢుడు పుడతారు - భార

ఐతరేయుడు : ఇతర కొడుకు ఒక రుషికి ఇతర తోబాటు మరికొందరు భార్యలున్నారు వారి కొడుకుల మీదే రుషికి ప్రీతి యజ్ఞశాలలో ఐతరేయుడు తండ్రి తొడమీద కూచోబోతే అతడు వెళ్ళగొడతాడు తల్లి విచారించి భూదేవిని ప్రార్థిస్తుంది ఆమె ఐతరేయుణ్ని సింహాసనం మీద కూచోబెడుతుంది - ఐ బ్రా

ఐందవుడు : మరీచి మొ॥ వారు నిర్మించిన పందిరిలో నివసించే ఇందు అనే బ్రాహ్మణుడు చాలాకాలం పిల్లల్లేక శివుణ్ని ప్రార్థించాడు అప్పుడతనికి ఐందవాడులు పదిమంది పుడతారు వాళ్ళు తల్లిదండ్రుల మరణానంతరం జీవితంలోని క్షణికత్వాన్ని విరసించి తపస్సు చేసి బ్రహ్మలుగా మారతారు. - జ్ఞానవాసిష్ఠం.

ఐరావతం : 1 తూర్పు దిక్కునుండే తెల్ల ఏనుగు ఇది క్షీరసాగర మథనం జరిగినప్పుడు పుట్టింది ఇంద్రుడి వాహనం - భాగ. 2 కద్రువ కొడుకు. ఇతడు తక్షకుడి కొడుకైన అశ్వసేనుణ్ని పెంచాడు - భార

ఐరావతి :ఒక ఏరు హిమాలయానికి దక్షిణావపుట్టి చంద్రభాగలో కలుస్తుంది

ఐరావతుడు : శ్రీకృష్ణుడి చేతిలో మరణించిన ఒక రాక్షసుడు - భార

ఐలబిలుడు : ఇలబిల కొడుకు చూ కుబేరుడు.

ఐలుడు : 1 ఇలుడి కొడుకు పురూరవుడు 2 యముడి సభలో సభ్యుడు శాకాహారి



ఓ : బ్రహ్మ - అగ్ని

ఓఘరథుడు : ఓఘవంతుడి కొడుకు -భార

ఓఘవంతుడు : 1 సుదర్శనుడి కొడుకు. ఇతడి కొడుకు ఓఘరథుడు ఓఘవతి ఇతని కూతురు ఈమెకు సరైన వరుడు దొరకక తండ్రి తనతండ్రికే ఇచ్చి పెళ్ళిచేస్తాడు - భార 2 వైవస్వత మనువు కొడుకైన నృగుడి వంశంలోని ప్రతీతుడి కొడుకు ఇతడి కూతురు ఓఘవతిని సుదర్శనుడు పరిణయ మాడతాడు. - భాగ

ఓఘవతి : ఓఘవంతుడి కూతురు తండ్రి సరైన వరుడిని వెదక లేక ఈమెను తాత సుదర్శనుడి కిచ్చి పెళ్ళి చేస్తాడు గృహస్థాశ్రమంలో ఉండే మృత్యువును జయించిన వాడని ధర్మదేవత సుదర్శనుణ్ని కీర్తిస్తుంది - భార

ఓం : ఇది అ ఉ మ ల సంగమం అ విష్ణువుకి ఉ శివుడికి మ బ్రహ్మకు చిహ్నాలు అకారో విష్ణు రుద్దిష్టః ఉకారస్తు మహేశ్వరః మకారస్తు స్మృతో బ్రహ్మ ప్రణవస్తు త్రయాత్మకః - వాయు దీన్ని ప్రణవ మంటారు అన్ని మంత్రాలు దీంతోనే మొదలౌతాయి - మాండూక్యోపనిషత్

ఓషధీశుడు : చంద్రుడు



ఔతథ్యుడు : ఉతథ్యుడి కొడుకు

ఔదుంబరుడు : ఉదుంబర దేశపు రాజు ధర్మరాజును సత్కరిస్తాడు భార

ఔద్దాలకం : భారతవర్షంలోని ఒక పవిత్ర స్థలం. ఉద్దాలకుడనే ముని ఇక్కడ నివసించడం వల్ల దీనికీ పేరొచ్చింది. ఇక్కడ స్నానం చేస్తే సర్వ పాపాలు హరిస్తాయి.

ఔద్దాలకి : ఒక ముని. స్నానం చేసి నది ఒడ్డునే దర్భలు, కలశం మర్చిపోతారు. వాటిని తీసుకు రావడానికి కొడుకు నాచికేతుడిని పంపిస్తారు. అవి నదిలో కొట్టుకు పోవడంతో ఇతడు ఖాళీగా వస్తారు. తండ్రి కోపించి 'నువ్వు యముణ్ని దర్శించు' అని తిడతారు. వెంటనే నాచికేతుడు స్పృహ తప్పి పడిపోతారు. తండ్రి ఇతడి కోసం విలపిస్తారు. తర్వాత నాచికేతుడు మేల్కొంటారు. – భార.

ఔధేయులు : ఉశీనరుడి కొడుకైన నృగుడి వంశస్థులు.

ఔనికుంభుడు : కాశీనగరంలోని బ్రాహ్మణుడు. ఇతడి కలలో నికుంభుడు కనిపించి విశ్వేశ్వరుడికి గుడి కట్టించమని చెప్తారు. దీన్నితడు దివోదాసుతో చెప్తారు. అతడు గుడి కట్టిస్తారు. – బ్రహ్మ.

ఔరశీకం : భారతంలోని ఒక దేశం. శ్రీకృష్ణుడీ ప్రాంతాన్ని ఆక్రమిస్తారు. – భార.

ఔర్వానలం : ఔర్వుడు ఘోర తపస్సు చేస్తూ తపోనలం తనను దగ్ధం చెయ్యకుండా ఉండటానికి పితృ దేవతల ఆజ్ఞ ప్రకారం దాన్ని సముద్రంలో విడిచి పెడతారు. అదే ఔర్వానలమై అశ్వ రూపంలో ఉంది. సంతానం నిమిత్తం ఔర్వుడు ఘోర తపస్సు చేస్తూ ఊరువును మధించి అగ్నిని రప్పిస్తారు. అగ్నే పుత్రుడుగా పుడతారు. ఇతడి తేజస్సు దిగంతాలకు వ్యాపిస్తుంది. లోకాలు ఓర్చుకోలేవు. బ్రహ్మ ఔర్వుణ్ని అతడి కొడుకును అంగీకరింప జేసి అతణ్నే సముద్ర గర్భంలో అశ్వరూపంలో ఉంచుతారు. – హరి.

ఔర్వుడు : భృగు వంశంలోని ఒక ముని. అప్రవానుడి/చ్యవనుడి కొడుకు. కృతవీర్యుడి వంశం వారు ధనం కోసం భార్గవుల్ని బాధిస్తున్నారు. చ్యవనుడి భార్యను కూడా తరుముతారు. ఔర్వుడి తేజస్సు వల్ల అంధులౌతారు. తన వంశం వారినందరిని చంపిన వారిపై పగ తీర్చుకోడానికి ఘోరతపస్సు చేస్తారు. ముల్లో కాలు దీనికి ఓర్చుకోలేక పోతుంటే పితృదేవతలు వచ్చి ఇతని తపస్సుని నివారిస్తారు. తర్వాత తపోగ్ని నంతా అశ్వరూపంలో సముద్రంలో నిక్షిప్తం చేస్తారు. ఇతడి కొడుకు రుచీకుడు. అతడికి కందళి అనే కూతురుంది. ఆమెను దుర్వాసుడి కిచ్చారు. – భార./బ్ర.వై.

ఔశనసం : సరస్వతీ నదీతీరానున్న పవిత్ర స్థలం. బ్రహ్మాదులిక్కడే నివసించారు. మహోదరుడనే ముని కాల్లో గుచ్చుకున్న ఎముక ఇక్కడ ఊడిపోవడంతో దీనికి కపాల మోచన మనే పేరొచ్చింది. – భార. 2. ఉపపురాణాల్లో ఒకటి.

ఔశికుడు : 1. ఒక రుషి. ఋగ్వేదంలో ఇతడి ప్రస్తావన ఉంటుంది. అంగిరసుడి కొడుకు. ధర్మపుత్రుడి సభలో సభ్యుడు. – భార. 2. ఒక రాజు. ఇంద్రుడితో సమానుడు. – భార.

ఔశీనరపతి : అజిత తండ్రి. ఈమెను స్వయం వరంలో అన్నదమ్ము లిద్దరు వివాహమాడతారు.

ఔశీనరి : ఒకశూద్ర స్త్రీ. గిరివ్రజంలో ఉంటుందేది. ఈమెకు గౌతముడికి కాక్షీవాదులు పుట్టారు. – భార.

ఔష్ణికం : భరత వర్షంలోని స్థలం. ఈ దేశపు రాజు ధర్మరాజును సత్కరిస్తారు. – భార.



కకుత్థ్సుడు : 1. శశాదుడి కొడుకు. అనేనసుడి తండ్రి. 2. చూ. పురంజయుడు.

కకుద్మి : రేవతుడి కొడుకు. ఇతడి కూతురు రేవతి. ఈమెకు వరుణ్నే వెదకలేక బ్రహ్మ దగ్గరకు వెళ్తే బలరాముడి కిమ్మంటారు. ఇతడు మనువు ఔతాడు. – విష్ణు.

కకుద్దేవి : దక్షుడి కూతురు. ధర్ముడి భార్య.

కకుభ : ఓఢ్ర దేశంలోని ఒక పర్వతం.

కక్కయ్య : ఒక శివభక్తుడు. ఇతడి ప్రసాదం పొందాలని బసవన్న పన్నెండేళ్ళు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఒకరోజు కబీరు ప్రసాద కణాన్ని తీసుకెళ్ళడం చూసి బసవడు దాన్ని తలపాగలో మూటగట్టి తాను స్నానానికి వెళ్తాడు. అప్పుడు దాన్ని అతడి సోదరి కన్య తింటుంది. దాంతో ఆమెకు చెన్నబసవడు పుడతాడు. – చె.బ.

కక్ష : భారత దేశంలోని ఒక నివాస ప్రాంతం. – భార.

కక్షకం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం. ఇది జనమేజయుడు సర్పయాగం చేస్తున్నప్పుడు మరణిస్తుంది. – భార.

కక్షసేనుడు : 1. అవీక్షిత్తు మనవడు. పరీక్షిత్తు కొడుకు. ఉగ్రసేన, చిత్రసేన, ఇంద్రసేన, సుషేణ, భీమసేను లితడి సోదరులు. – భార. 2. ధర్మరాజు సభలో ఒక రాజున్నాడు. అతడి పేరూ కక్షసేనుడే. – భార.

కక్షదేశం : ఇప్పటి 'కచ్చి'ని కక్షదేశమనీ భరుకచ్ఛమనీ పిలిచేవాళ్ళు.

కక్షసేనాశ్రమం : అసిత పర్వతం మీద ఉన్న ఆశ్రమం. బహుశా దీన్ని కక్షసేనుడు నిర్మించి ఉండవచ్చు. – భార.

కక్షీవంతుడు : 1. ఒక రుషి. కళింగ రాజుకు చాలాకాలం వరకు సంతానం లేకపోవడం వల్ల దీర్ఘతముడి వల్ల (గౌతముడు) సంతానం పొందాలని భావించి అందుకు భార్యను నియోగిస్తాడు. కానీ భార్య తిరస్కరించి తన దాసి 'ఉశి'ని ముని దగ్గరకు పంపిస్తుంది. వీరికి పుట్టినవాడే కక్షీవంతుడు. ఇతడింద్రుడికి గురువు. కక్షీవానుడు స్వనయుడి కూతుర్ని వివాహమాడతాడు. – ఋగ్వేదం. 2. ఒక రాజు. ఇతడు భద్రుడి తండ్రి.

కక్షేయుడు : మిశ్రకేశి, రౌద్రాశ్వుల కొడుకు. ఇతడికి తొమ్మిదిమంది సోదరులు.–భార.

కంక : ఉగ్రసేనుడి కూతురు. వసుదేవుడి భార్య.

కంకణుడు : 1. స్కందదేవుడి అనుచరుడు. – భార. 2. విరోచి తమ్ముడు.

కంకుడు : 1. వృష్ణి వంశంలోని ధనుర్విద్యాపారంగతుల్లో ఒకడు. – భార. 2. అజ్ఞాతవాసంలో ధర్మరాజు పెట్టుకున్న పేరు. – భార. 3. ఒక పక్షి. ప్రలోపుడి కొడుకు. విద్యుద్రూపుడనే రాక్షసుడు భార్యతో క్రీడిస్తున్న సమయంలో ఇతడక్కడకు వెళ్తాడు. విద్యుద్రూపుడు ఇతణ్నే పట్టుకొని చంపుతాడు. – మార్క.

కచుడు : బృహస్పతి కొడుకు. శుక్రాచార్యుడికి మాత్రమే తెలిసిన, బృహస్పతికి తెలీని మృత సంజీవని విద్యను నేర్చుకోవడానికి శుక్రాచార్యుడి దగ్గరికి వెళ్తాడు. అతడంగీకరిస్తాడు. శుక్రాచార్యుడి కూతురు దేవయాని ఇతణ్నే ప్రేమిస్తుంది. తమ విద్యలు దేవతలకు తెలియడం ఇష్టం లేని రాక్షసులు కచుణ్నే అమితంగా బాధిస్తారు. చంపుతారు. దేవయాని తండ్రిని ప్రార్థించి మృతసంజీవని సహాయంవల్ల అతణ్నే బతికిస్తుంది. ఈ తడవ రాక్షసులు కచుణ్నే చంపి బూడిద చేసి 'సుర'లో కలిపి శుక్రాచార్యుడి కిస్తారు. దాన్నతడు తాగుతాడు. తర్వాత విషయమంతా తెలుసుకొని తనలోపల ఉన్న కచుడికి మృత సంజీవని ఉపదేశించి అతడిని బైటకు రమ్మని, తనను బతికించమని అంటాడు. కచుడలాగే చేసి, తనపని ఐపోవడంతో వెళ్ళివస్తానంటాడు. అతణ్నే విడిచి ఉండలేని దేవయాని తనను పెండ్లాడ మంటుంది. గురుపుత్రి సోదరి వంటిది కాబట్టి నిరాకరిస్తాడు. ఆమె కోపించి అతడు నేర్చిన విద్య అతనికి పనికిరాదని శపిస్తుంది. కచుడు: నిన్ను బ్రాహ్మణుడు వివాహమాడడని ప్రతిశాపమిస్తాడు. మృతసంజీవని కచుడి దగ్గర నేర్చుకొన్న వాళ్ళకు పనికివస్తుంది. – భార.

కచ్ఛపం : 1. గరుత్మంతుడు అమృతం కోసం వెళ్ళేముందు ఆహారంగా స్వీకరించిన తాబేలు. దానికీ ఒక గజానికీ నిరంతరం పోరాటం జరుగుతుంటుంది. రెంటినీ గరుత్మంతుడు చంపితిని బలం సంపాదించి అమృతం తేవటానికి పోతాడు. 2. కుబేరుడి నవ నిధుల్లో ఒకటి

కచ్ఛపి : 1. సరస్వతి వీణ - పూర్వ. 2. నారదుడి వీణ - P.E.

కచ్ఛం : ప్రాచీన నివాస స్థలం. - భార.

కంజల : చూ. ధర్మశర్మ.

కం(జ)జుడు : బ్రహ్మ.

కట్వాకుడు/ఖట్వాకుడు : వైవస్వత మనువు కొడుకు. ఇతడు ఇక్ష్వాకు కన్నా పూర్వీకుడు - బ్రహ్మ. అయోధ్యా నగరాన్ని నిర్మించిందితడే.

కఠోపనిషత్తు : చూ. నచికేతుడు.

కణికుడు : 1. భారద్వాజ వంశంవాడు. కూటనీతి బాగా తెలిసిన వాడు. సౌవీర రాజు శత్రుంజయుడికి సలహాదారు. - భార. 2. దుర్యోధనుడి మంత్రి. దుర్యోధనుడికి ఇతడిచ్చిన చెడు సలహా, 'కణికుడి కూటనీతి' గా ప్రసిద్ధి చెందింది. శత్రువు - తండ్రి, గురువు, కొడుకు, సోదరులలో ఎవరైనా సరే - వధించాల్సిందే అని చెప్తాడు. ఒక నక్క కథ చెప్పి తన వాదాన్ని సమర్థించుకుంటాడు.

కణ్వుడు : 1. అప్రతిరథుడి కొడుకు. ఇతడి కొడుకు మేధాతిథి.-భాగ./అగ్ని. 2. కాశ్యపగోత్రంలోని ఒక ముని. అందువల్ల కాశ్యపుడంటారు. శకుంత పక్షులు ఒక బాలికను ఎండనుంచి రక్షించడం చూసి ఆమెను ఆశ్రమానికి తెచ్చి శకుంతల అని పేరు పెట్టాడు. కొంతకాలం తర్వాత ఇతడరణ్యంలో సమిధల కోసం వెళ్ళినప్పుడు దుష్యంతుడు శకుంతలని గాంధర్వ వివాహం చేసుకుంటాడు. కణ్వుడు శకుంతలను మందలించక ఆశీర్వదించి శిష్యులనిచ్చి దుష్యంతుడి దగ్గరకు పంపిస్తాడు. ఋగ్వేదంలోని మొదటి మండలంలోని యాభై సూక్తాలు, ఎనిమిదవ మండలమంతా కణ్వుడు రచించాడు.- భార. ఇతనికి ఇందీవరప్రభ అనే కూతురుంది. - కథాసరి. కణ్వుడి వంశంవారు కాణ్వాయులు.

కంటకి : స్కందుడి అనుచరుడు. - భార.

కంటారికుడు : ఒక ఋషి. బ్రహ్మ దత్తుడు పుట్టిం దితడి వంశంలోనే. - భార.

కండ : సప్తర్షుల్ని సేవించే దాసి. ఈమె భర్త పశుసఖుడు.

కందుడు : ఒక ముని. ఇతడే కంధుడు.

కండూతి : స్కందుడి అనుచరుడు. - భార.

కథకుడు : స్కందుడి సైనికుడు. - భార.

కథాసరిత్సాగరం : చూ. బృహత్కథ.

కథ్మోరుడు : ఒక రాజు. ప్రాతఃస్మరణీయుడు. - భార.

కదలీగర్భ : మంకణుడనే ముని కూతురు. ఇక్షుమతీనదీ తీరంలో ఇక్షుమతి అనే నగరముండేది. దీన్ని నిర్మించిన వాడు విశ్వామిత్రుడు. ఈ నదీతీరంలోని అడవిలోనే మంకణుడుండేవాడు. ఒకసారి మేనకను చూసి ఇతడికి రేతఃపతనమై అది కదలీ వృక్షమూలంలో పడి అక్కడి నుండి ఒక కన్య ఉద్భవిస్తుంది. ఆమే కదలీగర్భ. ఈమెను దృఢవర్మ వివాహమాడతాడు. - కథాసరి.

కదలీజాతి : కందలి వల్ల ఏర్పడ్డ జాతి.

కదలీవనం : కుబేరపుష్కరిణి తీరంలో ఉన్న పొద. హనుమంతు డిక్కడే ఉండేవాడు. - భార.

కదుడు : తీర్థయాత్రలు చేస్తున్న అర్జునుడికి సుభద్రను గురించి చెప్పిన వాడు. భార.

కద్రువ : కశ్యపుడి భార్య. దక్షుడి కూతురు. వినత సవతి. ఈమెకు వెయ్యిమంది (సర్ప)

పుత్రులున్నారు. కద్రూవినతలు సముద్రతీరాన విహరిస్తూ ఉచ్చైశ్శ్రవమనే గుర్రాన్ని చూసి దాని తోక నలుపా తెలుపా అనే విషయంలో పోటీ పెట్టుకుంటారు. ఎవరోడితే వారితరులకు దాస్యం చెయ్యడం పందెం. కావాలని అబద్ధం చెప్పిన కద్రువ దాన్ని నిజం చెయ్యడానికి తన కొడుకులను వెళ్ళి ఆ గుర్రం తోకకు వేళ్ళాడమంటుంది. ఎవరూ ఒప్పుకోరు. వీరందర్నీ జనమేజయుడు చేసే యాగంలో నశించండని శాపం పెడుతుంది. దానికి భయపడి కర్కోటకుడనేవాడు తల్లి చెప్పినట్లే గుర్రం తోకపట్టుకొని వేళ్ళాడతాడు. కద్రువకు వినత దాసి అవుతుంది. – భార.

కనకధ్వజుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. యుద్ధంలో భీముడితణ్ని వధిస్తాడు. ఇతడినే కనకాంగదుడనీ అంటారు. – భార.

కనకం : మహామేరువుకు దక్షిణానున్న పెద్ద అరణ్యం. అంజనాదేవి హనుమంతుణ్నే కన్న దిక్కడే. – ఉ.రామా.

కనకరేఖ : కనకాపుర ద్వీపపు రాజు కూతురు. శాపంవల్ల వర్ధమాన దేశపురాజు పరోపకారి కూతురుగా పుట్టి శక్తిదేవుడనే బ్రాహ్మణుడిని వివాహమాడుతుంది.–కథాసరి.

కనకవర్షుడు : గంగానది తీరంలో ఒక గ్రామాన్ని పాలించిన వాడు. – కథాసరి.

కనకాక్షుడు : స్కందుడి అనుచరుడు.–భార.

కనకాంగదుడు : చూ. కనకధ్వజుడు.

కనకాయువు : ధృతరాష్ట్రుడి కొడుకు. కరకాయుడని ఇతడికింకో పేరుంది. ద్రౌపది స్వయంవరానికి వచ్చాడు. – భార.

కనకావతి : స్కందుడి అనుచరి. – భార.

కనఖలం : 1. గంగానది తీరంలోని పవిత్రస్థలం. ఇక్కడి స్నానం అశ్వమేధ యజ్ఞంతో సమానం. – ఉ. రామా. 2. దక్షయజ్ఞాన్ని నిర్వహించిన చోటు. – భార.

కంతుడు : చూ. మన్మథుడు.

కంథుడు : గోమతీ తీరంలో తపస్సు చేసుకునే ముని. ఇంద్రుడితని తపస్సును భంగపరచదలచి ప్రమ్లోచనను పంపిస్తాడు. ఆమెతో చాలా సంవత్సరాలు సుఖించి, ఆమెను గర్భవతిని చేసి తన పతనాన్ని చూసి దుఃఖించి ఆమెపై కోపగిస్తాడు. ఆమె భయపడుతుంది. ఆ భయం వల్ల కంథుని వీర్యమామె శరీరంపైకి చెమటలా వస్తుంది. దాన్నామె చెట్ల చిగుళ్లతో తుడుస్తుంది. దాన్నించి మారిష పుట్టింది. – విష్ణు.

కందరుడు : ఒక పక్షి సంపాతి వంశం వాడు. ప్రలోపుడి కొడుకు. ఇతడి సోదరుడు కంకుణ్నే విద్యుద్రూపుడనే రాక్షసుడు సంహరిస్తాడు. అందుకని ఇతడు విద్యుద్రూపుణ్నే సంహరిస్తాడు. విద్యుద్రూపుడి భార్య మదనిక పక్షిలా వచ్చి ఇతణ్ణే కలుస్తుంది. ఇతడామెను భార్యగా అంగీకరిస్తాడు. వీరికి తార్క్షి పుడతాడు. – మార్క.

కందర్పుడు : కామదేవుడి పేరు. బ్రహ్మమానస పుత్రుడు. – కథాసరి.

కందళి : ఔర్వుడి కూతురు. తిలోత్తమా సాహసికులు రమించడం చూసిన దుర్వాసుడికి కూడా సంసార సుఖాల మీద ఆసక్తి ఏర్పడుతుంది. అప్పుడే ఔర్వుడు కూడా కందళిని తీసుకొనివచ్చి దుర్వాసుడికిస్తాడు. దుర్వాసుడిలాగే ఈమెకూ కోపం ఎక్కువ. కొంతకాలం సంసారం చేసిన దుర్వాసుడు విసుగుపుట్టి మళ్ళీ తపస్సు కెళ్తాడు. అక్కడికో బ్రాహ్మణబాలుడు వచ్చి భార్యను విడవటం నీతి కాదనీ ఈమే అతనికి జన్మజన్మలకూ భార్య అవుతుందనీ చెప్తాడు. ఈమెవల్లే భూలోకంలో కదళీజాతి ఏర్పడింది.– బ్ర.వై.

కందుడు : సంపాతి వంశస్థుడైన కంకుడి తమ్ముడు.

కపలు : ఒక రాక్షస గణం. వీరిని బ్రాహ్మణులు

వధిస్తారు. చ్యవనుడు అశ్వినీదేవతలకు సోమ రసాన్నివ్వాలని ప్రయత్నించి యాగం చేస్తాడు. ఇంద్రాదులు దీనికొప్పుకోరు. అప్పుడు చ్యవనుడి కోపం వల్ల అగ్నిగుండం నుంచి పుట్టిన మదుడనే రాక్షసుడి అనుచరులే కపలు. - భార.

కన్నడు : చూ. కృష్ణుడు.

కన్నప్ప : చూ. తిన్నడు.

కన్య : విదర్భుడి భార్య. జ్యామఘు డీమెను వివాహం చేసుకుందామని తీసుకొనివచ్చి కొడుక్కిచ్చి పెళ్ళి చేస్తాడు.

కన్యకాంబ : వైశ్యుల కులదేవత. ఈమె అసలుపేరు వాసవాంబ. తండ్రి కుసుమ శ్రేష్ఠి. తల్లి కుసుమాంబ. వీరు పుత్ర కామేష్టి చేయగా విరూపాక్షుడు, వాసవాంబ పుట్టారు. విష్ణువర్ధనుడనే రాజు ఈమెను కోరతారు. ~~వీరంగీకరించరు. రాజు యుద్ధానికి~~ వస్తాడు. వీరు భయపడి అగ్ని ప్రవేశం చెయ్యబోతుంటే ఈమె తాను శచీదేవినని, శాపవశాన ఇట్లా పుట్టానని చెప్పి అగ్నిప్రవేశం చేస్తుంది. కన్యగా తనువు చాలించడంతో కన్యకాంబ అనే పేరొచ్చింది. - కన్య.

కన్యకాగుణం : ప్రాచీన భారతీయుల నివాస స్థలం. - భార.

కన్యాకుబ్జం : గంగాతీరంలోని పట్టణం. ఇప్పటి కనౌజ్. కుశ మహర్షి తన నలుగురు కొడుకుల్ని దేశాల్ని పాలించమని అడిగినపుడు వారిలో ఒకడైన కుశనాభుడు మహోదయపురాన్ని నిర్మించాడు. ఇతడి వందమంది కూతుళ్ళూ వాయువు ప్రేమను తిరస్కరించగా అతడు వీరిని కుబ్జలుగా మారండని శపిస్తాడు. అందుకని దీనికి కన్యాకుబ్జమనే పేరొచ్చింది. బ్రహ్మదత్తుడు వీరిని వివాహం చేసుకోగానే వీరి కుబ్జాత్వం పోతుంది. కుశనాభుడి కొడుకు గాధి. గాధి కొడుకు విశ్వామిత్రుడు. కూతురు సత్యవతి. ఈమె భర్త ఋచికుడు. - భార.

కన్యాకుమారి : కన్యాకుమారి నీటిని స్పృశిస్తేనే సర్వపాపాలు పోతాయి - భాషా భారత. పుణ్యకాశి అనే కన్య శివుడి గురించి తపస్సు చేసిందిక్కడే. - సేతు, స్కంద పురాణాలు.

కన్యాశ్రమం : పవిత్ర స్థలం. ఇక్కడ మూడు రాత్రులు గడిపిన వారికి స్వర్గం వస్తుంది. - భార.

కన్యాసంవేద్య తీర్థం : ప్రాచీన పవిత్ర స్థలం. దీన్ని దర్శించిన వారికి ప్రజాపతి మనులోకం వస్తుంది. - భార.

కన్యాహ్రదం : పవిత్ర స్థలం. ఇక్కడ కొంతసేపు గడిపితే దేవలోకాన్ని పొందుతారు. - భార.

కపట భిక్షువు : దొంగ సన్యాసి. మోసం చేసిన వాళ్ళు భంగపడ్డపుడు వారి స్థితి ఎలా ఉంటుందో ఈ కథ చెప్తుంది. గంగానది తీరంలోని మాకంది నగరంలో ఒక సన్యాసి మౌనంగా కాలం గడుపుతుండేవాడు. ఒకసారి ఒక వైశ్యుడి కూతురు అందాన్ని మోహించి ఆమె పొందుకోరి వైశ్యుడి దగ్గరకు పోయి ఆమెను పెట్టెలో పెట్టి నదిలో వదలమంటాడు. మౌనయోగి నోరు విప్పి చెప్పడం చూసి వైశ్యుడు నమ్మి అలానే చేస్తాడు. ఈ సన్యాసి ఆపెట్టెను తీసుకురమ్మని శిష్యులను ఆదేశిస్తాడు. నదిలో ఇంతకుముందే ఆపెట్టెను చూసిన ఒక రాజకుమారుడు ఆపెట్టెను తెరిచి ఆ వైశ్యకన్యను రక్షించి అందులో ఒక వల్లకోతిని పెట్టి నదిలో వదుల్తాడు. సన్యాసి ఆ పెట్టెను ఒక గదిలో దాచిపెట్టి మూతతీయగానే బయటకు వచ్చిన కోతిచేతిలో భంగపడతాడు. - కథాసరి.

కపటుడు : దను, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. - భార.

కపర్ది : ఏకాదశ రుద్రులలో ఒకరు. - అగ్ని.

కపాలం : చూ. బ్రహ్మ.

కపాల మోచనం : 1. కాశీలో ఒక తీర్థం.

బ్రహ్మ శివులకు వచ్చిన తగాదాలో బ్రహ్మ శిరస్సును శివుడు భైరవుడి చేత ఖండింపజేస్తాడు అది భైరవుడి చేతి కంటుకుంటుంది ఇతడు విష్ణువు సలహా ప్రకారం దీన్ని కాశిలో పాతిపెడతాడు అదే కపాలమోచన తీర్థం - భవి 2 సరస్వతీ తీరంలోని ఒక పవిత్రస్థలం ఇక్కడే శుక్రుడు తపస్సు చేశాడు శ్రీరాముడు మహోదరుడనే రాక్షసుణ్ని సంహరించగా అది మహోదరుడనే ముని చేతికంటుకొని ఊడి రాలేదు శుక్రుడు తపస్సు చేసిన స్థలంలో అతడు స్నానం చేశాడు అది ఊడింది అందుకని దీనికి కపాలమోచనమని పేరు

కపాలి : 1 ఏకాదశ రుద్రులలో ఒకరు బ్రహ్మ మనవడు స్థాణువు కొడుకు - భార 2 శివుడు త్రిలోకాధిపత్యం ఎవరిదనే విషయం మీద బ్రహ్మ విష్ణువులకు వివాదం జరుగుతున్నపుడు వారి మధ్య శివుడు ఆవిర్భవిస్తాడు బ్రహ్మ ఆ సందర్భంలో లింగం మొదటి భాగాన్ని చూశానని అబద్ధం చెప్తాడు శివుడు బ్రహ్మ తల నరికేస్తాడు అపుడు బ్రహ్మ శివుణ్ని కపాలంతో అడుక్కుతినమని శపిస్తాడు అందుకే శివుడు కపాలి అయ్యాడు చూ శివ/విష్ణు

కపింజరం . పక్షి ఇంద్రుణ్ని వధించడానికి త్వష్ట త్రిశిరసుణ్ని సృష్టిస్తాడు త్రిశిరసుడికి మూడు తలలుంటాయి ఇంద్రుడి ఆజ్ఞ ప్రకారం తక్షకుడనే వాడు ఈ మూడు తలల్ని నరికేస్తాడు అక్కడి నుండి కపింజల తిత్తిరి కలపింగళ అనే పక్షులు వస్తాయి - భార

కపింజల · ఒక ప్రాచీన నది - భార

కపిధ్వజుడు . చూ అర్జునుడు

కపిల : 1 ధరణీదక్షుల కూతురు కశ్యపుడి భార్య ఘృతాచీమేనక లీమె కూతుళ్లు - భార 2 కురుక్షేత్రంలోని ఒక పవిత్ర స్థలం - భార 3 ఒక నది - భార

కపిలకేదారతీర్థం : భారతదేశంలోని పవిత్ర స్థలం కపిలుడు కొన్నాళ్ళిక్కడున్నాడు ఇక్కడ స్నానం చేస్తే ఇతరులకు కనిపించకుండా అదృశ్యమయ్యే విద్యను సాధించగలరు - భార

కపిలతీర్థం : పవిత్రమైన కొలను ఇది కపిలుడనే రాజుది - భార

కపిలహ్రదం : కాశిలోని పవిత్ర స్థలం ఇక్కడ స్నానం చేస్తే రాజసూయ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది

కపిలావటం : ఒక పవిత్ర స్థలం అక్కడ ఉండి కొన్నాళ్ళు ఉపవసిస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది - భార

కపిలాశ్రమం : గంగ సముద్రంలో కలిసే ప్రదేశంలో ఉండే సగర ద్వీపంలోని ఆశ్రమం

కపిలాశ్వుడు : కువలాశ్వుడి కొడుకు ధుంధు అనే రుషి ఇతణ్ని వధిస్తాడు - భార

కపిలుడు · 1 దేవహూతీ కర్దముల కొడుకు చక్రధనుస్సనే పేరుంది విష్ణ్వంశతో పుట్టాడు సాంఖ్యాన్ని ఉపదేశించాడు వేదాలే ప్రమాణా అని స్యూమరశ్మి అనే వాడితో వాదించి బోధించాడు ఇతడి భార్య శ్రీమతి తల్లికి భక్తి మార్గాన్ని బోధిస్తాడు పాతాళంలో తపస్సు చేసుకుంటున్నప్పుడు సగరుడి యాగాశ్వాన్నితడే బంధించాడని భావించి ఇతణ్ని బంధింపబోయిన సగరపుత్రులందర్నీ మసి చేస్తాడు - భార/భాగ/బ్రహ్మ ఒక రాజితణ్ని ఎవిధంగా పూజిస్తే విష్ణువు వశమవుతాడని అడగగా నేనే విష్ణువును పూజించమని విష్ణురూపాన్ని ధరిస్తాడు తర్వాత భగవంతుడు సర్వాంతర్యామి అని చెప్పి ఎవరి కర్మను వారు సరిగా నిర్వర్తిస్తే మోక్షం వస్తుందని చెప్తాడు - వరా 2 సూర్యుడి మరోపేరు - భార 3 ఒక సర్పరాజు భూమిని మోసే ఎదు సర్పాల్లో ఇదొకటి - భార 4 భాను వనే అగ్నికి

పుత్రుడు 5 శాలిహోత్రుడి తండ్రి ఉపరిచర వసువు చేసిన యజ్ఞానికి వెళ్లారు - భార 6 విశ్వామిత్రుడి కొడుకు బ్రహ్మవాది 7 శివుడి నామాంతరం 8 విష్ణునామాంతరం

కపిస్తంభుడు . స్కందుడి యోధుడు - భార

కపోత తీర్థం : గౌతమీతీరంలో ఒక తీర్థం లుబ్ధకుడనేవాడు జంటగా ఉన్న పావురాల్లో ఆడపావురాన్ని పంజరంలో బంధిస్తాడు మగపావురం పంజరం చుట్టూ తిరిగి విలపిస్తుంటే ఆడపక్షి ధైర్యం చెబుతుంది కాని మగపక్షి అగ్నిహోత్రం తెచ్చి మంటచేసి దాంట్లో పడుతుంది లుబ్ధకుడు జాలిపడి ఆడపక్షిని వదిలేస్తాడు ఇదీ అగ్నిప్రవేశం చేస్తుంది లుబ్ధకుడు ఆశ్చర్యపడి తనకు సన్మార్గం చూపమని వాటిని ప్రార్థిస్తాడు గౌతమిలో స్నానం చేసి ఉ మలిన దేహాన్ని వదలమంటాయి - ఇతడలాగే చేస్తాడు - స్వర్గానికెళ్తారు ఇదంతా జరిగిన ప్రదేశమే కపోతతీర్థం - బ్రహ్మ

కపోతలోముడు · 1 శిబి కొడుకు 2 విలోమతనయుడి కొడుకు

కపోతుడు గరుడుడి కొడుకు - భార

కబంధుడు : దండకారణ్యంలో సీతను వెదుకుతున్న రామలక్ష్మణుల్ని ఎదిరించినవాడు వీడికి తల కాళ్ళు లేవు యోజనం విస్తీర్ణమున్న పొట్ట దాన్ని మించిన చేతులూ ఉన్నాయి చేతుల్ని తిప్పుతూ చిక్కిన వారిని పొట్టలో వేసుకుంటాడు రామలక్ష్మణులితడికి చిక్కుతారు కాని రాముడితణ్ణి సంహరిస్తాడు ఇతడు పూర్వం నేను దనువు (దనువునే విశ్వావసు అనీ అంటారు) అనే వాడినని శాపం వల్ల ఇలా అయ్యానని చెప్పి తన శరీరాన్ని దహించమని కోరతాడు వారు దహిస్తారు అతడు రావణుడు సీత నపహరించాడని చెప్పి సుగ్రీవుడితో స్నేహం చెయ్యమని చెప్తాడు - రామా

కబళబర్హిషుడు · వృష్ణి వంశపు రాజు

కమల · ప్రహ్లాదుడి తల్లి - పద్మ పురా

కమలభవుడు : బ్రహ్మ చూ తోయజగర్భుడు

కమలపాలిక : ఇది హిడింబి పేరని వ్యాసుడు పాండవులకు చెప్పాడు - భార

కమలాక్షుడు : 1 త్రిపురాసురులలో ఒకడు తారకాసురుడి కొడుకు 2 కౌరవుల పక్షాన పోరిన యోధుడు అర్జునుణ్ని ఎదుర్కోవడానికి శకునితోబాటు దుర్యోధను డితణ్ణి పంపిస్తాడు - భార

కమలాక్షి . స్కందుడి అనుచరి - భార

కమలావృతం : చూ జయశర్మ

కమలుడు : స్కందుడి అనుచరుల్లో ఒకడు - భార

కంపన : ఒక నది ఇక్కడ స్నానం చేస్తే పుండరీక యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార

కంపనుడు . 1 ఒక రాజు ధర్మరాజు ఆస్థానికుల్లో ముఖ్యుడు - భార 2 ఒక రాక్షసుడు

కంపుడు వృష్ణివంశపు రాకుమారుడు మరణానంతరం విశ్వదేవు డౌతాడు - భార

కంబళబర్హిషుడు . యదువంశంవాడు అంధకుడి కొడుకు

కంబళం కుశద్వీపంలో ఒక భాగం - భార

కంబళుడు పన్నగ రాజు ఇతడు మరణించిన తర్వాత ఇతడి సోదరుడు అశ్వతరుడు మదాలసను బతికింపగోరి సరస్వతిని ప్రార్థిస్తాడు ఆమె ప్రత్యక్షమై ఇతణ్ణి గూడా బతికించి ఇతడికి గానవిద్య నేర్పుతుంది - మార్క

కంబుగ్రీవుడు మద్ర రాజు సుధన్వుడి కొడుకు చంద్రసేనుడు తన కూతుర్ని ఇతడికివ్వాలనుకుంటాడు కానీ వీలుపడదు - దేభా

కంస : ఉగ్రసేనుడి పెద్ద కూతురు. దేవభాగుడి భార్య.

కంసవతి : ఉగ్రసేనుడి కూతురు. దేవశ్రవసుడి భార్య.

కంసారాతి : కృష్ణుడు. కంసుడిని వధించడంతో ఇతడికీ పేరు వచ్చింది.

కంసుడు : 1. ఉగ్రసేనుడి భార్యకు ద్రవిడుడు/ద్రమిళుడనే గంధర్వుడి వల్ల పుట్టినవాడు. తండ్రిని బంధించి మధురకు రాజయ్యాడు. జరాసంధుడి కూతుళ్ళు అస్తి, ప్రాప్తి అనేవారిని వివాహమాడాడు. దేవకీ వసుదేవుల్ని కారాగారంలో ఉంచాడు. ప్రలంబుడు, చాణూరుడు, కేశి మొదలైన వారిని రాజ్యం నలుమూలలకూ పంపి యాదవుల్ని హింసించాడు. దేవకి అష్టమ గర్భంలో పుట్టిన వాడు వేరే చోట పెరుగుతున్నాడని తెలిసి అంతకు ముందు పదిరోజుల క్రితం పుట్టిన షడర్భకుల్ని చంపిస్తాడు. కృష్ణుడిని ఇంటికి ఆహ్వానించి మల్లయోధుల చేత, ఏనుగుల చేత చంపాలని చూస్తాడు. చివరకు కృష్ణుడి చేతిలో మరణిస్తాడు. - హరి/భాగ/భార. 2. కృష్ణుడి చేతిలోనే మరణించిన మరో కంసుణ్ణి గురించి భారతం ప్రస్తావిస్తుంది. - భార.

కయాధువు : హిరణ్యకశిపుడి భార్య. వీరికి ప్రహ్లాదుడు పుడతాడు.

కరంజనిలయ : అనల. వృక్షమాత. దక్షుడి కూతురు. కశ్యపుడి భార్య. ఈమెనే విరూధ అనీ పిలుస్తారు. అందుకే వృక్షాలకు వీరుత్తులనే పేరొచ్చింది. కరంజ వృక్షంలో అనల ఉంటుందని నమ్మి ఈమె ఆశీస్సులు పొందడానికి ప్రజలు ఈ వృక్షాన్ని పూజిస్తారు. - భార.

కరందమనుడు : చూ. కరంధముడు.

కరంధముడు : ఇక్ష్వాకు వంశపు రాజు. ఖనీనేత్రుడి కొడుకు. ఇతడి మొదటి పేరు సువర్చసుడు/కర్దముడు/బలాశ్వుడు. శత్రువులు నగరాన్ని ముట్టడించినప్పుడు తగిన సైన్యం లేక చేతులు నలుపుకుంటుంటే అక్కడినుంచి సైన్యం పుడుతుంది. అందుకని కరంధమనుడు, కరంధముడనే పేర్లొచ్చాయి. ఆ సైన్యంతో శత్రువుల్ని ఓడిస్తాడు. ఇతడి భార్య వీర. కొడుకు అవిక్షిత్తు. - మార్క/భార/విష్ణు.

కరంధ : కళింగదేశ రాకుమారి. అక్రోధనుడి భార్య. దేవాతిథి తల్లి. - భార.

కరంభి : యదు వంశంవాడు. శకుని కొడుకు. ఇతడిని కుంతి అనికూడా పిలుస్తారు.

కరంభుడు : 1. దనువు కొడుకు. రంభుడి సోదరుడు. దేవతల్ని గెలవగలిగే కొడుకుల కోసం రంభ కరంభులు ఒక సరస్సులో తపస్సు చేస్తుంటే ఇంద్రుడు మొసలిగా మారి వారిని సంహరిస్తాడు. - దే.భా. 2. ఇతడి తండ్రి మహిషాసురుడు.

కరకంఠుడు : గరళకంఠుడు. రుద్రుడు.

కరకం : భరతవర్షంలోని ఒక నివాస స్థలం. - భార.

కరకర్షకుడు : చేది రాజు సోదరుడు. శరభుడు ఇంకొక సోదరుడు. వీళ్ళు ముగ్గురు భారత యుద్ధంలో పాండవులకు సహాయం చేస్తారు. భార.

కరకాశుడు : కౌరవుల పక్షాన పోరాడిన యోధుడు. ద్రోణుడు పన్నిన గరుడ వ్యూహంలో ఉండి పోరాడతాడు. - భార.

కరటక దమనకులు : పంచతంత్రంలోని మిత్రభేదంలో ఉన్న జంబుకసోదరులు. వీటికి రాజనీతి మొదలైనవి తెలుసు. మృగరాజు కొలువులో ఉండేవి. ఐకమత్యంలో ఎంత పనైనా చేస్తుండేవి. అడవిలో తిరుగుతున్న ఎద్దంటే సింహానికి భయం పుట్టేలా చేసి కొలువులో చేర్పించాయి. తర్వాత వీటి ప్రాముఖ్యం తగ్గడంతో ఆ రెండింటికి మధ్య పోట్లాట పెట్టి

ఎద్దుని సింహం చేత చంపిస్తాయి మోసగాళ్ళను వీటితో పోలుస్తారు - పంచ

కరటం : ప్రాచీన భారతీయుల నివాస స్థలం - భార

కరణుడు : యుయుత్సువునే కరణుడంటారు చూ యుయుత్సుడు

కరతోయ : పవిత్రమైన నది వరుణుడి సభలో ఉంటుంది ఈ నదీతీరంలో ఉండి ఉపవసిస్తే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార

కరభాజనుడు : 1 ఋషభదేవుడి తొమ్మిదిమంది కొడుకుల్లో ఒకరు విదేహ రాజు యజ్ఞం చేస్తున్నప్పుడు దివ్యజ్ఞానాన్ని బోధిస్తారు - భాగ 2 భరతవర్షంలోని ఒక రాజు

కరభాంజకం : భారత దేశంలోని ఒక నివాస స్థలం - భార

కరభి . శకుని కొడుకు - మత్స్య

కరభుడు · మగధ రాజు జరాసంధుడికి లొంగిన ఒక రాజు - భార

కరమాలాసంప్రదాయం · ప్రార్థనల్ని వేళ్ళతో లెక్కించె విధానం చూ గాయత్రి

కరవీరపురం : పవిత్ర స్థలం ఇక్కడ స్నానం చేస్తే బ్రహ్మ రూపాన్ని పొందుతారు - భార

కరవీరం 1 ఒక దేశంపేరు దీని పాలకుడు సృగాల వాసుదేవుడు పరశురాముడి సూచన ప్రకారం బలరామకృష్ణు లితణ్ణి సంహరిస్తారు - భాగ 2 మహామేరువుకు దక్షిణాన ఉన్న ఒక పర్వతం

కరవీరాక్షుడు · రాక్షసుడు ఖరదూషణులతో కలిసి రామలక్ష్మణులపైకి దండెత్తుతాడు - వా రామా

కరవీరుడు . కద్రువ కొడుకు - భార

కరహాటకం దక్షిణ భారతంలోని దేశం సహదేవుడు దీన్ని జయిస్తాడు - భార

కరాలాక్షుడు : స్కందదేవుడి యోధుడు - భార

కరాళజనకుడు : మిథిల రాజు వశిష్ఠు డితడికి ఆధ్యాత్మిక విషయాలని బోధిస్తాడు - భార

కరాళదంతుడు : గొప్ప ఋషి. ఇంద్ర సభలో ముఖ్యుడు - భార

కరాళుడు : ఒక దేవ గంధర్వుడు అర్జునుడి జన్మ దినోత్సవాలలో పాల్గొంటాడు - భార

కరుషుడు : 1 కారూష దేశపు రాజు భద్ర అనే ఆమె ఇతణ్ణే భర్తగా పొందడానికి తపస్సు చేసింది - భాగ 2 వైవస్వతమనువు తొమ్మిదిమంది కొడుకుల్లో ఒకడు - భాగ 3 ఒక యక్షుడు సోదరులతో కలిసి దేవి కోసం తపస్సు చేశాడు ఆమె మన్వంతరంలో ~~సూర్య (ప్రభువు) దేవుడవాతావని చెప్తుంది~~ భాగ

కరూశదేశం : ఇంద్రుడు వృత్రాసురుడిని చంపడం వల్ల బ్రహ్మహత్యాపాతకం వచ్చి ఆకలి మలం పుట్టాయి మునులా మలినాన్ని కడగడంతో నిష్కళుషుడయ్యాడు ఆ ప్రదేశానికి కరూశదేశమని పేరొచ్చింది మొదట ధనధాన్యాదులతో ఉన్నా తాటక అక్కడి వారిని బాధపెట్టి ధ్వంసం చేసింది (ఇది ఇప్పటి బుందేల్‌ఖండ్ ప్రాంతం) - రామా దంతవక్త్రుడేలిన దేశం

కరూశుడు : వైవస్వతమనువు కొడుకు ఇక్ష్వాకు తమ్ముడు కరూశదేశాన్ని పాలించాడు ఇతణ్ణే బట్టే ఆదేశానికా పేరొచ్చింది

కరీతి : ప్రాచీన భారతదేశంలోని నివాసస్థలం - భార

కరీషకం : ప్రాచీన భారతీయుల నివాస స్థలం - భార

కరీషిణి : ఒక నది - భార

కరుణుడు : చూ ధనంజయుడు

కరేణువతి : చేదిరాజు శిశుపాలుడి కూతురు. నకులుడీమెను వివాహమాడతాడు వీరికి నిర మిత్రుడనే వాడు పుడతాడు. – భార

కరోటకుడు : కద్రువ కొడుకు

కర్కఖండం : ప్రాచీన భారతీయుల నివాస స్థలం దుర్యోధనుడి కోసం కర్ణుడు దీన్ని జయిస్తాడు. – భార.

కర్కటి : హిమాలయాల్లో నివసిస్తున్న రాక్షసి ఎక్కడెక్కడున్న ఆహారం కూడా సరిపోక బ్రహ్మ గురించి తపస్సు చేసి 'విషూచిక'గా మారి చెడు ఆహారం తీసుకున్న వారిని, క్రూరుల్ని, నిర్దయుల్ని కబళిస్తుంటుంది. చివరకు విసుగుపుట్టే మళ్ళీ రాక్షసిగా మారి దీర్ఘకాలం తపస్సు చేసి సత్త్వస్థితిని పొందుతుంది. ఒక రాజు అభ్యర్థన మేరకు అతడి దగ్గరకు వెళ్ళి క్రూరులను శిక్షించి తిరిగి హిమాలయానికి వస్తుంది – జ్ఞానవాసిష్ఠం.

కర్కరుడు : కద్రువ కొడుకు

కర్ణకుడు : కాశీలో నివసించే ఒక క్షురకుడు – హరివంశం.

కర్ణనిర్వాహుడు : వానప్రస్థాశ్రమాన్ని సరిగా నిర్వర్తించి స్వర్గాన్ని పొందిన ఒక రుషి. భార.

కర్ణప్రావరణం : దక్షిణ భారతంలోని ఒక ప్రాంతం దుర్యోధనుడి సైన్యంలో ఈ దేశపు వారున్నారు – భార

కర్ణప్రావరణుడు : స్కందదేవుడి అనుచరుడు. – భార.

కర్ణప్రావరణులు : దక్షిణ సముద్రతీరంలో నివసించే ఒక తెగ ప్రజలు వీరి చెవులు చాలా పెద్దవి పాదాలదాకా వేళ్లాడుతుంటాయి సహదేవుడు వీరిని జయించి ఈ ప్రదేశాన్ని ఆక్రమిస్తాడు వీళ్ళు ధర్మరాజుకు కానుకలు సమర్పిస్తారు. – భార.

కర్ణవేష్టుడు : క్షత్రియ రాజు. క్రోధవశుడే ఈ రాజుగా అవతరించాడు. – భార.

కర్ణశ్రవసుడు : ధర్మరాజు సభలోని ఒక రుషి. – భార.

కర్ణాటకం : ద్రవిడ, ఆంధ్ర దేశాల మధ్య పశ్చిమ పార్శ్వాన ఉండే దేశం ఈ దేశపు బ్రాహ్మణులను కర్ణాటకులంటారు. వీళ్ళు పంచ ద్రావిడులలో ఒకరు వీరి భాషని కర్ణాటం/కన్నడం అంటారు

కర్ణిక : 1 అనకుడి భార్య 2 ఒక అప్సరస 3 అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్న పదకొండుమంది దేవకన్యకలలో ఒకతె – భార

కర్ణికావనం : సుమేరు పర్వతానికి ఉత్తరాన ఉన్న లరణ్యం ఇది సర్వవేళలా పుష్పాలతో నిండి ఉంటుంది – భార

కర్ణికారుడు : జటాయువు కొడుకు – మత్స్య

కర్ణుడు : 1 అంగదేశాధిపతి కుంతి పెద్దకొడుకు సూరసేనుడి కూతురు కుంతి భోజుడి దగ్గర పెరిగింది ఆమె దుర్వాసుడికి చేసిన సేవలకు సంతోషించి అతడో మంత్రాన్ని ఉపదేశిస్తాడు. దాన్ని ఉచ్చరించి ఏదేవుడు కావాలంటే ఆదేవుడు వచ్చి ఏవరం కావాలంటే అది ఇస్తాడు కుంతి కన్యగా ఉన్నపుడే మంత్రాన్ని పరీక్షించదలచి సూర్యుణ్ని ఆరాధించి పుత్రుడు కావాలంటుంది కర్ణుడు పుడతాడు ఈమె లోకానికి భయపడి ఇతణ్ని ఓ పెట్టెలో పెట్టి నదిలో వదిలి వెళ్తుంది అతడు అతిరథుడనే సూతుడికి దొరుకుతాడు బ్రాహ్మణున్నని అబద్ధం చెప్పి తనదగ్గర అస్త్రవిద్యలు నేర్చినందుకు పరశురాముడు ఇతణ్ని శపిస్తాడు కుమారాస్త్ర విద్యాప్రదర్శన సమయంలో కృపుడు కులీనుడుగాని కర్ణుడు యుద్ధానికి అనర్హుడంటాడు. అప్పుడు దుర్యోధను డితణ్ని అంగరాజ్యాధిపతిని చేస్తాడు కర్ణుడి తల భారత'మనే మాట పుట్టింది – భార 2 ధృతరాష్ట్రుడి కొడుకు యుద్ధంలో భీముడు చంపుతాడు. 3. పరీక్షిత్తు మనవడు జనమేజయుడి కొడుకు

కర్కాండుడు : ఒక రాజు. - ఋగ్వేదం.

కర్కోటకుడు : భయంకరమైన సర్పం. కద్రువ కొడుకు. ఒకసారి ఇతడు నారదుణ్ణి మోసగిస్తాడు. కదలికలు లేకుండా నలుడువచ్చే వరకు అడవిలో పడుండమని నారదుడు శపిస్తాడు. అడవిలో దావానలం వ్యాపిస్తే భరించలేక నలుణ్ణి పిలుస్తాడు. దమయంతిని వదలి పెట్టి తిరుగుతున్న నలుడు ఇతణ్ణి రక్షిస్తాడు. జనాలు గుర్తించకుండా ఉండటానికీ, నలుడిలో ఉన్న కలిని బాధించడానికి కర్కోటకు డితణ్ణి కాటేస్తాడు. నలుడి శరీరం నీలం/నల్లగా మారుతుంది. ఋతుపర్ణుడికి సారథిగా వ్యవహరించి అక్షహృదయం నేర్చి, అశ్వహృదయాన్ని బోధించమని అదృశ్యమౌతాడు. తల్లి శాపానికి భయపడి ఉచ్చైశ్రవం తోకపట్టుకొని వేళ్ళాడతాడు. - భార.

కర్త : ఒక విశ్వదేవుడు. - భార.

కర్దముడు : 1. త్రేతాయుగం నాటి ఒక ముని. సరస్వతీ నదీతీరంలో విష్ణుస్తుతి చేస్తూ విష్ణువు ప్రత్యక్షమైతే సంతానం నిమిత్తం భార్యనడుగుతాడు. విష్ణువు స్వాయంభువు నీకు కూతుర్నిస్తాడంటాడు. స్వాయంభువ మనువు తన కూతురు దేవహూతిని కర్దముడి కిస్తాడు. వీరికి తొమ్మిదిమంది పుత్రికలు, ఒక కొడుకు (కపిలుడు) పుడతారు. ఇతడు ప్రజాపతులలో ఒకడు. 2. ఒక సర్పం. 3. బ్రహ్మకొలువులోని ఒక ముని. 4. విరజుడి మనుమడు. ఇతడికి అనంగుడనే కొడుకున్నాడు.

కర్దమిలక్షేత్రం : సమంగ పర్వత తీరంలోని దేవాలయప్రాంతం. - భార.

కర్బురుడు : చూ. ఘటుడు.

కర్మజిత్తు : అర్జునుడి వంశంలోని రాజు. బృహత్సేనుడి కొడుకు. శ్రుతంజయుడి తండ్రి. భాగ.

కర్మభూమి : భారత భూమి. ఇక్కడ జన్మించిన వారందరూ వారి ప్రవృత్తిని బట్టి స్వర్గాన్ననుభవిస్తారు. - దే.భా.

కర్వటం : ప్రాచీన భారతంలోని దేశం. ఈ దేశపు రాజుని భీముడు వధిస్తాడు. - భార.

కలపింగ : 1. పవిత్రస్థలం. - భార. 2. ఒక రకం పక్షి

కలశపోతకుడు : కద్రువ కొడుకు.

కలశభవుడు : అగస్త్యుడు, వశిష్ఠుడు, ద్రోణాచార్యుడు. ఈ ముగ్గురి తండ్రుల రేతస్సులనూ కలశాల్లో ఉంచడం వల్ల వీళ్ళకు ఈ పేరొచ్చింది.

కలశం : కశ్యపుడి వంశంలో జన్మించిన సర్పం. - భార.

కలశి : పవిత్రస్థలం. ఇక్కడి నీటిని కొంచెం తాగినా అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

కలశోదరుడు : స్కందుడి అనుచరుడు. - భార.

కలహ : సౌరాష్ట్ర పట్టణంలో నివసించే భిక్షు వనే బ్రాహ్మణుడి భార్య. భర్త అడిగిందానికి వ్యతిరేకంగా చేస్తుండేది. అందుకని తనక్కావల్సిందానికి వ్యతిరేకమైనది కావాలని అడుగుతుండేవాడు. ఒకసారి పొరపాటున శ్రాద్ధ పిండాన్ని నీటిలో వెయ్యమంటాడు. ఆమె పెంటకుప్పలో వేస్తుంది. భర్తశాపంవల్ల ఆమె రాక్షసగర్భంలో పుడుతుంది. తర్వాత జన్మలో వీరు కౌసల్యా, దశరథులుగా పుడతారు. - ఆనంద రామా.

కలహకంటకి : కాలకౌశికుడి భార్య. హరిశ్చంద్రుడి భార్య చంద్రముఖినీ, కొడుకు లోహితుణ్ణి అనేక కష్టాలపాలుచేసిన గయ్యాళి.

కలాపుడు : గొప్ప ఋషి. రాజసూయ యజ్ఞాంతంలో ధర్మరాజితణ్ణి పూజిస్తాడు. - భార.

కలి : 1. కశ్యపప్రజాపతి, మునుల కొడుకు. ఇతడో దేవగంధర్వుడు. ఇతణ్ణి పరీక్షిత్తు తన రాజ్యం నుంచి వెళ్ళగొడతాడు. భూమి అంతా

పరీక్షిత్తుదే కాబట్టి కలికి చోటుండదు. కలి ప్రార్థిస్తే పరీక్షిత్తు జూదం, మద్యపానం, స్త్రీ, హత్య, బంగారాల్లో నువ్వుండ వచ్చంటాడు. తాను చేసుకుందామనుకున్న దమయంతిని నలుడు వివాహమాడాడని తెలిసి అతణ్ణి నానాకష్టాల పాలు చేస్తాడు. ఇతడి స్నేహితుడు ద్వాపరుడు. 2. కృథుడి కొడుకు. తల్లి హింస. వీరిద్దరూ తోబుట్టువులే. అన్ని పాపాలకు కారకుడు. 3. శివుడి నామాంతరం. 4. సూర్యుడి నామాంతరం.

కలిప్రియ : వేశ్య. కార్తిక వ్రతాన్ని ఆచరించి స్వర్గాన్ని పొందుతుంది. - పద్మ పురా.

కలియుగం : చూ. మన్వంతరం.

కల్పకం : కైలాసంలో ఉన్న శివుడి తోటపేరు. - కథాసరి.

కల్పం : 1. వెయ్యియుగాల కాలం లేదా 14 మన్వంతరాల కాలం. 2. యాగాల్లో సాధారణ ప్రవర్తన/అలవాటు. ఇవి సూత్రరూపంలో ఉన్నాయి. ఇవి బ్రాహ్మణాలు, మంత్రాలు ఎలా ఉపయోగించాలో వర్ణిస్తాయి. ప్రతిసంహితకూ ప్రత్యేక శ్రౌతసూత్రాలుంటాయి. ఇవి సాంకేతిక పదాలతో దుర్గ్రాహ్యంగా ఉంటాయి.

కల్పవృక్షం : దేవలోకంలోని వృక్షం. ఎవరేది డిగితే దాన్నిచ్చే శక్తి దీనికుంది. దేవలోకంలో ఐదు కల్పవృక్షాలున్నాయి. మందార, పారిజాత, సంతాన, కల్పవృక్ష, హరిచందనాలు. ఇది క్షీరసాగర మథన సమయంలో ఆవిర్భవించింది. - అగ్ని.

కల్పుడు : భ్రమీధ్రువుల కుమారుడు.

కల్మాషపాదుడు : చూ. మిత్రసఖుడు.

కల్మాషాంఘ్రి : చూ. కల్మాషపాదుడు.

కల్మాషి : ఒక నది. భృగుమహర్షి ధర్మజుణ్ణి ఆశీర్వదించిం దిక్కడే. యమున, కల్మాషి ఒకటేనని కొందరంటారు. - భార.

కల్మాషుడు : కద్రువ కొడుకు.

కల్యాణమిత్రుడు : సుతపుడి కొడుకు. చూ. సుతపుడు. - బ్ర.వై.

కల్యాణి : 1. స్కందదేవుడి సహచరి. - భార. 2. ధరుడనే వసువు భార్య. - మత్స్య.

కల్యాణుడు : ఒక రుషి. ఇతడితో బాటు కొంతమంది స్వర్గం కోసం యజ్ఞం చేస్తారు. - పంచవింశ బ్రాహ్మణం.

కల్కి : మహావిష్ణువు పదో అవతారం. ఇతడి పేరు విష్ణుయశుడు. శంబళపురంలో విష్ణువు సుమతికి జన్మిస్తాడు. ఇతడి వద్ద విశాఖయూపుడు ధర్మాలు నేర్చుకుంటాడు. ఇతడికి పద్మావతితో వివాహమౌతుంది. ఈ అవతారంలో ఇతడు అధర్మాలను, మ్లేచ్ఛుల్ని సంహరిస్తాడు. ఇచ్ఛామాత్రంతోనే సేనల్ని సృష్టించగల శక్తి ఉంటుంది. - కల్కి/అగ్ని.

కళ : కర్దమ ప్రజాపతి కూతురు. మరీచి భార్య. వీరికి కశ్యపుడనే కొడుకు, పూర్ణిమ అనే కూతురు పుట్టారు. - భాగ.

కళావతి : 1. కాశీరాజు కూతురు. ఈమెకు దుర్వాసుడు చిన్నప్పుడే పంచాక్షరీ మంత్రాన్నుపదేశిస్తాడు. ఈమెకు దాశార్హుడితో వివాహమౌతుంది. అతడామె దగ్గరకు రాబోతే ఆమెనుంచి వేడి పుట్టి దగ్గరకు చేరనీయదు. పాపాత్ముడికి ఈరకంగా జరుగుతుందని ఆమె చెప్తుంది. వారు గర్గుడి దగ్గరకు వెళ్తారు. కాళిందీనదిలో స్నానం చేసింతర్వాత అతడు పునీతుడౌతాడు. తర్వాత వారికో కొడుకు కూడా పుడతాడు - శివపురాణం [పంచాక్షర మాహాత్మ్యం.] 2. తుంబురుడి వీణ 3. ఒక అప్సరస 4.మలయకేతుడి భార్య. చూ. సుశీల. 5. మృగావతి తల్లి. మృగావతి ఉదయనుడి తల్లి. 6. బ్రహ్మ శపించిన ఉపబర్హణుడి తల్లి. ద్రమిళుడనే గోపకుడి భార్య. మేనకను చూసిన కశ్యపుడికి రేతఃపతనమయితే ఈమె దాన్ని భద్రపరుస్తుంది. అప్పుడు పుట్టినవాడే ఉపబర్హణుడు. ఈమె ఒక

బ్రాహ్మణుడి ఇంటిదాసిగా ఉంటూ పాముకా టుకు మరణించి విష్ణులోకంచేరుకుంటుంది. - బ్ర.వై. 7. పారుడనే మునికూతురు. మనోరమ చెలికత్తె. దేవాపి అనే గంధర్వుడు ఈమెను ఆశిస్తాడు. ఈమె తండ్రి అంగీకరించలేదని దేవాపి సంహరిస్తాడు. ఈమె ఆత్మహత్య చేసుకోబోతుంది. అప్పుడు పార్వతి ప్రత్యక్షమై నీకు స్వరోచి భర్త అవుతాడని చెప్తుంది. - మను. 8. దక్షుడి మనుమరాలు. సనత్కుమారుణ్ని అగౌరవపరచిన పాపానికి వరజన్మ ఎత్తి రాధకు తల్లి అవుతుంది. ఈమె భర్త వృషభానుడు. - శివ/బ్ర.వై.

కళింగదత్తుడు : చూ. ధర్మదత్తుడు.

కళింగం : దక్షిణ భారతదేశంలోని ఒక ప్రదేశం. - భార.

కళింగసేన : చూ. మదన మంచుక.

కళింగుడు : 1. కళింగరాజు రుతాయువు ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. రుక్మి ఇతడి సహాయంతోనే బలరాముడితో పాచికలాడతాడు. కళింగుడి భార్యకు, దీర్ఘతమసుడనే మునికి కాక్షీవానుడనే కొడుకు పుడతాడు. - ఋగ్వేదం. 2. స్కందుడి యోధుడు. - భార. 3. కృత యుగంలోని రాక్షసుడు. దేవిచేతిలో మరణిస్తాడు. - స్కంద. పురా.

కవచి : ధృతరాష్ట్రుడి కొడుకుల్లో ఒకడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

కవచుడు : ఇంద్రసభలోని ఒక రుషి. - భార.

కవి : 1. వైవస్వత మనువు కొడుకు. ఇతడు రాజ్యాన్ని త్యజించి తపస్సుకు వెళ్తాడు. - భాగ. 2. భృగుమహర్షి కొడుకు. శుక్రుడి తండ్రి. అగస్త్యుడి పద్మం/కమలం అపహరించిన వాళ్ళలో ఇతడూ ఉన్నాడు. - భార.

కవిషుడు : రుషి. శ్రీరాముడు అరణ్యవాసం పూర్తిచేసి వచ్చిన తర్వాత అతణ్ని చూడటానికి వచ్చిన రుషులలో ఇతడుకూడా ఉన్నాడు. - ఉ. రామా.

కవేరుడు : శివుణ్ని ముక్తి ఇమ్మని కోరిన రాజర్షి. ముక్తి నిచ్చేవాడు బ్రహ్మ అని శివుడు చెప్తే అతణ్ని గురించి తపస్సు చేస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై నా కూతురు విష్ణుమాయ నీకు కూతురుగా పుట్టి ముక్తి ప్రసాదిస్తుందని చెప్తాడు. కొన్నాళ్ళ కతడికి కూతురు పుట్టి తపస్సు చేసి - ఒక అంశ లోపాముద్రగా, ఇంకో అంశ కావేరీనదిగా ఔతుంది. కవేరుడు కావేరిలో స్నానం చేసి ముక్తి పొందుతాడు. - తు.కా/అగ్ని.

కవ్వడి : అర్జునుడి పేరు.

కశేరకుడు : యక్షుడు. కుబేరుడి సభలో ఉండేవాడు. - భార.

కశేరు : త్వష్ట ప్రజాపతి కూతురు. సౌంద ర్యవతి. ఈమెకు 14 సంవత్సరాలున్నపుడు నరకాసురు డెత్తుక పోతాడు. శ్రీకృష్ణుడి భార్యల్లో ఈమె ఒకతె. - భార.

కశేరుమానుడు : రాక్షసుడు. యవనుడు. శ్రీకృష్ణుడితణ్ని వధిస్తాడు. - భార.

కశ్యప ప్రజాపతి : 1. అదితి శాపం వల్ల ఇతడు నరుడై వసుదేవుడిగా జన్మిస్తాడు. - బ్ర.వై. 2. సూర్యమానస పుత్రుడు. మరీచుడి కొడుకు. పుత్రుడి కోసం మద్యం తాగినందుకు దక్షు డితణ్ని శపిస్తాడు. దీంతో పరమేష్ఠికి కోపం వచ్చి దక్షుణ్ని తన పుత్రికలను కశ్యపుడి కిమ్మంటాడు. ఇతడు దక్షుడి కూతుళ్ళను వివాహం చేసుకొని సంతానం పొందుతాడు. దేవతలు, దానవులు, నరులు, మృగాలు, వృక్షాలు ఇతడి సంతానం. - భార.

కశ్యపుడు : 1. ప్రజాపతులలో ముఖ్యుడు. ఒక రకంగా బ్రహ్మ మనుమడు. (బ్రహ్మ - మరీచి - కశ్యపుడు). వాల్మీకి రామాయణం ప్రకారం మరీచి సోదరుడు. బ్రహ్మ కొడుకు. ఇతడికి ఇరవైఒక్కమంది భార్యలున్నారు. బ్రహ్మ ఇతడికి

పాము విషానికి విరుగుడు చెప్తారు. ఇతడు వసుదేవుడుగా జన్మిస్తాడు. పరశురాము డితడికి భూమినంతా దానం చేస్తాడు. పాతాళానికి మునగబోతున్న 'శూర్పారక' ప్రదేశాన్ని పైకి తెచ్చి అక్కడి వారిని రక్షిస్తాడు. అదే కేరళ అని నమ్ముతున్నారు. ఇతడికి అరిష్టనేమి అనే ఇంకోపేరుంది. వృషాదర్భికి దానం వల్ల వచ్చే ఫలితాన్ని బోధిస్తాడు. - భార. 2. విషవైద్యం తెలిసిన బ్రాహ్మణుడు. తక్షకుడు పరీక్షిత్తును కాటు వేయబోతున్నాడని చెప్పి రాజునుంచి ధనం సంపాదించటానికి బయల్దేరతాడు. కానీ దారిలో తక్షకుడే ఎదురై కోరిన ధనమిచ్చి తిప్పి పంపుతాడు. - భార.

కశ్మీరం : ఉత్తర భారతదేశంలోని ఒక ప్రాంతం. అర్జునుడు దీన్ని జయిస్తాడు. ధర్మ రాజు రాజసూయానికి ఈ దేశపు ప్రజలు వచ్చి కానుకలిస్తారు. శ్రీకృష్ణుడోసారి ఈ దేశపు రాజును జయిస్తాడు. - భార.

కస్తూరిగంధి : వ్యాసుడి తల్లి సత్యవతి/మత్స్యగంధి/కాళి పేరు. చూ. సత్యవతి.

కహోడుడు/కహోడకుడు/ఖగోడకుడు/ఖగోదరుడు : ఋషి. ఉద్దాలకుడి శిష్యుడు. అల్లుడు. అష్టావక్రుడి తండ్రి. ఉద్దాలకున్నే శ్వేతకేతు వంటారు. ఇతడు సరస్వతీదేవితో ప్రత్యక్షంగా మాట్లాడినవాడు. ఈ సమయంలోనే కహోడకుడితడి శిష్యు డౌతాడు. గురుకృపకు పాత్రు డౌతాడు. ఉద్దాలకుడు తన కూతురు సుజాతను ఇతడికిచ్చి పెండ్లి చేస్తాడు. వీరికి అష్టావక్రుడు పుడతాడు. చూ. అష్టావక్రుడు.

కహోలుడు : ఇంద్రసభలోని ఋషి. - భార.

కహ్వాడు : యదు వంశంవాడు. కంసుడి తమ్ముడు.

కాకకర్ణుడు : శిశునాగుడనే రాజు కొడుకు. ఇతడి తర్వాత ఇతడి కొడుకు క్షేమవర్ముడు రాజ్యాన్ని పరిపాలించాడు. - భార.

కాక(ం) : 1. తామ్ర, కశ్యపుల సంతానం. - అగ్ని. దాశార్హుడనే రాజు పాపాలే గర్గుడి వల్ల కాకులుగా మారాయని శివపురాణం చెప్తుంది. 2. భారతదేశంలో ఒక పట్టణం. - భార.

కాకాసురుడు : రాక్షసుడు. మందాకినీ తీరంలో సీత నిద్రిస్తున్నప్పుడు ఆమె పమిట తొలగించి స్తనాల్ని గోళ్ళతో గీరతాడు. రాముడు బాణం వేస్తాడు. ఇతడు శరణు కోరతాడు. తన బాణమమోఘమైంది కాబట్టి ఒక అంగమన్నా లోపించాలంటాడు రాముడు. కాకాసురుడు తన కన్నిచ్చి ఆ బాధనుంచి విముక్తుడవుతాడు. - రామా.

కాకుడు : కంసుడి కొడుకు. - భాగ.

కాకి : 1. సప్తమాతృకల్లో ఒకరు. కాకి, హలిమ, బ్రహ్మిక, మాలిని, పలాల, ఆర్య, మిత్రలు సప్తమాతృకలు. - భార. 2. కాకుల తల్లి. చూ. కాక(ం).

కాక్షీవత్సుత : కాక్షీవంతుడి కూతురు ఘోషను ఇలా పిలుస్తారు. కుష్ఠువ్యాధి ఉన్న ఈమెను ఎవరూ వివాహమాడరు. ఈమె అశ్వినీ దేవతలను ప్రార్థించడానికో మంత్రాన్ని ఏర్పరుస్తుంది. తర్వాత ఆమెకు కుష్ఠువ్యాధి తగ్గుతుంది. వివాహం జరుగుతుంది.

కాక్షీవదాదులు : సుదేష్ణ దాది కూతురికీ, దీర్ఘతముడికి పుట్టిన సంతానం.

కాక్షీవానుడు : ఉశీనరదేశపు శూద్రస్త్రీకి, గౌతముడికి పుట్టినవాడు. ఈ గౌతముడు అహల్య భర్త కాదు. కాక్షీవానుడికి చండకౌశికు డనే కొడుకు, భద్ర, ఘోష అనే కూతుళ్ళు ఉన్నారు. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార.

కాంచనమాల : 1. శూరసేనుడి కూతురు. మలయధ్వజుడి భార్య. ఈమెకు లేకలేక పుట్టిన కూతురికి మూడు కుచాలుంటాయి. కాంచనమాలకు శివుడు ప్రత్యక్షమై కూతురికి

తటాతక అని పేరు పెట్టమంటారు. ఈమె పూర్వజన్మలో విద్యావతి. విశ్వావసుడనే గంధర్వరాజు కూతురు. - స్కాంద. 2. ఉదయనుడి భార్య ఐన వాసవదత్త చెలికత్తె. - కథాసరి.

కాంచనాక్షి : నైమిశారణ్యం నుంచి ప్రవహించే నది. ఇది సరస్వతీనదిలోని భాగం. - భార.

కాంచనాక్షుడు : స్కందుడి యోధుడు. - భార.

కాంచనుడు : 1. మేరువు సుబ్రహ్మణ్యస్వామికిచ్చిన అనుచరుల్లో ఒకడు. 2. పూరు వంశపు రాజు. చూ. పూరు వంశం. 3. పురూరవుడి కొడుకైన అమవసువు పౌత్రుడు.

కాంచి : చోళుల రాజధాని. పవిత్రమైన నగరాల్లో ఒకటి. మొదట్లో దీనిపేరు సత్యవ్రతక్షేత్రం. ఇక్కడే బ్రహ్మ విష్ణువు గురించి అశ్వమేధయాగం చేశాడు. దీన్ని చూడ్డానికి వచ్చే వారి సౌకర్యం కోసం బ్రహ్మ విశ్వకర్మనడిగి ఒక పట్టణం కట్టిస్తాడు. అదే కాంచి/కంచి.

కాటకం - సప్తరుషులు : ఒకప్పుడు మహాకాటకం వచ్చింది. సప్తర్షులు, అరుంధతి మొదలైన వాళ్ళందరూ ఆహారంకోసం అడవంతా గాలిస్తున్నారు. వీలుడనే వాడి శవం చిలిపై కవిపిస్తే దాన్ని తినబోతారు. వృషాదర్భి నేను మీకు సంపదల విస్తానంటాడు. మేము ప్రతిగ్రహం చేయమని చెప్పి తిరస్కరిస్తారు. రాజింటికి వెళ్ళి కృత్రిమఫలాలలో హిరణ్యాన్ని పెట్టి మంత్రులచేత వర్తమానం పంపిస్తాడు. దాన్ని వీళ్ళు స్వీకరించరు. రాజు కోపించి 'కృత్తి'ని సృజించి పంపిస్తాడు. వీళ్ళు ఆహారం (తామరతూడుల) కోసం ఒక చెరువులోకి వెళ్ళబోతుంటే కృత్తి అడ్డుకొని ఇది నాదంటుంది. వీరితోపాటున్న శునస్సఖుడు దీన్ని సంహరిస్తాడు. వీళ్ళ అప్రతిగ్రహానికి మెచ్చుకొని శునస్సఖుడి రూపంలోని ఇంద్రుడు ఇంద్రలోకానికి తీసుకపోతాడు. - భార.

కాణభూతి : పిశాచి. పూర్వం ఇతడి పేరు సుప్రతీకుడు. గుణనిధికి బృహత్కథ చెప్పిం తర్వాత స్వస్వరూపం పొందుతాడు. చూ. గుణాఢ్యుడు.

కాణాచి : ఒక యక్షుడు. కుబేరుడి సేవకుడు. ఇతడు స్థూల శిరుడనే రాక్షసుడితో స్నేహం చేసినందుకు వింధ్యాటవిలో తిరుగుతుండమని కుబేరుడు శపిస్తాడు. పుష్పదంతుడి వల్ల విన్న కథను మాల్యవంతుడికి చెబితే శాపవిమోచన మౌతుందని చెప్తాడు. - క.సా.

కాణాదుడు : రుషి. వైశేషిక శాఖను స్థాపించాడు. ఇతన్నే కణభక్షకుడనీ అంటారు. - భార.

కాణ్వాశిరసులు : ఒక కులం. మొదట్లో వీరు క్షత్రియులు. బ్రాహ్మణుల మీద వీరికి ఈర్ష్య ఎక్కువగా ఉండటంతో వీరిని తక్కువ కులంవారిగా పరిగణించారు. - భార.

కాణ్వాయులు : చూ. కణ్వుడు.

కాత్యాయని : యాజ్ఞవల్క్యుడి భార్య బృహదారణ్యకోపనిషత్.

కాత్యాయనుడు : 1. పాణిని అష్టాధ్యాయికి వ్యాఖ్యానం రాసినవాడు. శ్రౌత సూత్రాలను, ధర్మశాస్త్ర గ్రంథాలను కూడా రాశాడు. 2. వరరుచి మరో పేరు. - కథాసరిత్సాగరం. 3. ఇంద్రసభలో గొప్ప రుషి. - భార. 4. గోభిలుడి కొడుకు. 5. విశ్వామిత్రుడి వంశంవాడు.

కాదంబరి : 1. చిత్రరథుడనే గంధర్వ రాజు కూతురు. ఈమె తన సఖి మహాశ్వేత వివాహం చేసుకోనని చెప్పడం వల్ల యౌవనం వచ్చినా తానూ వివాహం చేసుకోదు. తారాపీడుడి కొడుకైన చంద్రాపీడుడు మహాశ్వేత ఆతిథ్యాన్ని స్వీకరించినప్పుడు మహాశ్వేత అతన్ని కాదంబరి దగ్గరకు తీసుకెళ్తుంది. కొన్ని అవాంతరాల తర్వాత వీరిద్దరికి వివాహమౌతుంది. - కాదం. 2.

భట్టబాణుడు రాసిన గ్రంథం పేరు. ఆ రచనలో కాదంబరి నాయిక. 3. జంబూద్వీపంలోని ఒక నది. కదంబవృక్షం మొదలు దీని మూలంలో ఉంది. - భాగ.

కానీనుడు : అవివాహిత కన్యకు పుట్టినవాడు. వ్యాస, కర్ణ, శిబి, అష్టక, ప్రతర్దన, వసుమంతులు కానీనులు.

కాంతారకం : దక్షిణ భారతదేశంలోని ఒక నగరం. సహదేవుడు దీన్ని జయిస్తాడు. - భార.

కాంతి : భారతదేశంలోని ఒక పట్టణం. - భార.

కాంతిమతి : 1. ఉగ్రపాండ్యుడి భార్య. వీరపాండ్యుడి తల్లి. - స్కాంద. 2. సుప్రతీకుడనే రాజు భార్య. సుద్యుమ్నుడి తల్లి. - వరా.

కాంతి వ్రతం : కార్తీక మాసంలో చేసే ఒక వ్రతం. శ్రీకృష్ణ బలరాముల్ని పూజించి రాత్రి భుజించడం దీని నియమం. దీన్ని ఒక సంవత్సరం ఆచరిస్తే అందం, ఆరోగ్యం చేకూరుతాయి. - అగ్ని.

కాందిని : అక్రూరుడి తల్లి. భర్త శ్వఫల్కుడు.

కాపల్యుడు : పారియాత్రాచలంలో ఉన్న బోయ. ధర్మగుణ సంపన్నుడు.

కాపవ్యుడు : అస్త్రవిద్యలో నేర్పుకల బోయవాడు. ఇతడి సమీపంలో నివసిస్తున్న దస్యులు అతణ్ని ప్రభువుగా ఉండమన్నారు. ఇతడుపదేశించిన ధర్మాల ప్రకారమే వారు ప్రవర్తించారు. - భార.

కాపాలికం : ఒక మతం. ఇది ఈశ్వరుడికి, జగత్తుకు భేదాభేదాల్ని ప్రతిపాదిస్తుంది. వీళ్ళు నరాస్థిమాలా ధారణం, శ్మశాన వాసం, నర కపాల భోజనం మొదలైన పనులు చేస్తారు.

కాపి : ఒక నది. - భార.

కాపిలం : 1. కుశద్వీపంలోని ఏడోభాగం. - భార. 2. ఒక మతం. కపిలుడు దీన్ని స్థాపించాడు. 'కాపిల సూత్రం' దీనికి ఆధారం. దీంట్లో ప్రకృతి జగత్సృష్టికి కారణమనీ, పురుషుడు నిర్లిప్తుడనీ నిరూపిస్తారు. 3. ఉపపురాణాల్లో ఒకటి.

కాపిల శాస్త్రం : కపిలుడు ఏర్పరిచిన శాస్త్రం. దీన్ని తన తల్లి దేవహూతికి తెలియజేస్తాడు. - దే.భా.

కాపిలేయుడు : 1. చూ. పంచశిఖుడు. 2. విశ్వామిత్రుడి కొడుకు. విశ్వామిత్రుడు శునశ్శేపుణ్ని రక్షించిన తర్వాత అల్లారుముద్దుగా పెంచుతున్నాడు. కొన్నాళ్ళ తర్వాత శునశ్శేపుడి తండ్రి అజీగర్తుడు తన కొడుకును తన కిమ్మంటాడు. కాపిలేయుడు బాభ్రవ్యుల్లాగానే నా కొడుకే అంటాడు విశ్వామిత్రుడు. - ఐతరేయ బ్రాహ్మణం.

కాపోతుడు : ఒక ఋషి. చిత్రాంగద ఇతడి భార్య. ఈమెకు తుంబురుడు, సువర్చసుడు అని ఇద్దరు కొడుకులు. కాపోతుడు కుబేరుడి దగ్గర్నుంచి విశేషంగా ధనం తీసుకొని దాన్ని తన కొడుకుల కిస్తాడు. ఒకసారి ఇతడు తారావతి అనే రాణిని శపిస్తాడు. - కాళికా పురాణం.

కామక : పృథుశ్రవసుడి కూతురు. అయుతానీకుడి భార్య. అక్రోధనుడి తల్లి. భార.

కామచరి : స్కందుడి అనుచరి. - భార.

కామతీర్థం : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అన్ని పాపాలూ పోతాయి. - భార.

కామఠ(క)ం : ధృతరాష్ట్రుడి వంశంలో పుట్టిన సర్పం. జనమేజయుడి సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

కామఠుడు : 1. ఋషి. తపస్సు చేసి ముక్తి పొందాడు. - భార. 2. కాంభోజ దేశపు రాజు. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార.

కామద : స్కందుడి అనుచరి. - భార.

కామదేవుడు : చూ. కాముడు.

కామధేనువు : ప్రపంచంలోని పశుసంతాన మంతా దీన్నించే పుట్టింది. దీన్నే సురభి, నందిని అంటారు చూ భాషాభారతం
దీన్ని దక్షుడి కూతురుగా పరిగణిస్తారు. విశ్వామిత్రుడు దీన్ని ఎత్తుకుపోదామని ప్రయత్నించి విఫలుడౌతాడు ఇది అజస, ఏకపాత, అహిర్బుధ న్యాదులకు జన్మనిస్తుంది. - భార

కామందకం : రాజనీతి గురించి చెప్పే గ్రంథం

కామందకుడు : అంగిరసుడికి రాజధర్మాల్ని బోధించిన రుషి. - భార అంగరిష్ఠుడికి ధర్మార్థకామాలు బోధించాడు - భార

కామపాలుడు : శ్రీకృష్ణుణ్ణి ఆశ్రయించిన యాదవుడు. - భాగ.

కామరూపం : ఆర్యావర్తానికి ఆగ్నేయ దిక్కున ఉన్న దేశం

కామాక్షి : కాంచీపురంలోని దేవత

కాముడు : 1 సౌందర్యాధిదేవత భార్య రతి ఇతడు జన్మించగానే బ్రహ్మ' దగ్గరకు వెళ్ళి 'కం దర్పయామి?" అని అడుగుతాడు. అందుకని ఇతణ్ణే కందర్పుడనీ అంటారు కామదేవుడనే పేరుకూడా ఉంది శివుడి నేత్రాగ్నికీలలకు భస్మమౌతాడు ఆయుధం చెరుకుగడ. పంచకుసుమాలు బాణాలు 2 స్వాహాదేవి కొడుకు. - అగ్ని/భార 3 పరమేశ్వరుడి పేరు. - భార మహావిష్ణువు పేరు - భార రుషి. - భార 4 ధర్ముడనే మనువు కొడుకు. శముడు, హషుడు ఇతడి సోదరులు ఇతడి భార్య రతి - భార 5 శ్రద్ధ/సంకల్ప, ధర్ముల కొడుకు. భార్య రతి మన్మథుడి నామాంతరం

కాంపిల్యం : ద్రుపదుడి రాజధాని. తన వివాహం తర్వాత శిఖండి ఈ పట్టణానికి వస్తుంది. దశార్ణుడు దీన్ని దర్శిస్తాడు పూర్వం దీన్ని బ్రహ్మదత్తుడు పరిపాలించేవాడు - భార

కాంపిల్యుడు : పాంచాల దేశపు రాజు. హర్యాశ్వుడి కొడుకు.

కాంభోజకటకుడు : దిగ్విజయం కోసం వెళ్ళిన అర్జునుణ్ణి పూజించిన ఒక రాజు - భార

కాంభోజం : భారతదేశానికి పశ్చిమోత్తరానున్న రాజ్యం ఇప్పటి కాబూల్ -భార

కామ్య : దేవకన్య అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటుంది - భార

కామ్యకవనం : పాండవులు వనవాసం చేస్తున్నప్పుడు ఇక్కడ కొంతకాలం నివసించారు ఆ సమయంలో అనేక రుషులు అక్కడ యాగాలు చేశారు. పాండవుల్ని వెదుకుతూ వెళ్ళిన విదురుడు వాళ్ళనిక్కడే కలుసుకున్నాడు తర్వాత సంజయు డక్కడికి విదురుణ్ణి తీసుకొస్తాడు నారదుణ్ణి మార్కండేయుణ్ణి పాండవులు కలుసుకొన్న దిక్కడే - భార

కామోద : క్షీరసాగర మథన సమయంలో వెలువడ్డ దేవత చూ విహాండుడు

కాయవ్యుడు : చండాలుడు క్షత్రియుడికి చండాలస్త్రీకి పుడతాడు ఇతడి సత్ప్రవర్తన వల్ల గ్రామాధిపతి అవుతాడు. ఇతడు అందరూ బ్రాహ్మణుల్ని పూజించాలని, దేశాన్ని ప్రేమించాలని చెప్తాడు - భార

కాయశోధన తీర్థం : కురుక్షేత్రంలోని పవిత్ర స్థలం ఇక్కడ స్నానం చేస్తే దేహం శుభ్రపడుతుంది - భార.

కారంధమం : నారీ తీర్థాల్లో ఒకటి. చూ నారీతీర్థాలు

కారపర్వం : ఒక పవిత్ర స్థలం సరస్వతీ నదీతీరంలో ఉంది - భార

కారస్కరం : పూర్వులు నిర్లక్ష్యం చేసిన ఒక దేశం - భార

కారీషుడు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

కారూశవంశం : వైవస్వత మనువు కొడుకుల్లో ఒకడైన కరూశుడివల్ల పుట్టి పెరిగిన వంశం

కారూషుడు : వైవస్వత మనువు ఒక కొడుకు - భార

కార్కి/కర్కి : ఆపస్తంభుడి కొడుకు. ఇతడి తల్లి అక్షసూత్ర

కార్కోలను : గోదావరీ తీరాన ఉండే పట్టణం ఇక్కడ ఉండే శివుడికి కర్కోటకేశ్వరు డని పేరు.

కార్కోటకం : తూర్పు సముద్రం అవతలున్న భూప్రదేశం ఇక్కడి నుంచి శీతోద నది దగ్గరే ఉదయ పర్వతం కూడా దగ్గరే -కథాసరి

కార్తవీర్యార్జునుడు/కార్తవీర్యుడు : హైహయ వంశపు రాజు నారదుడి సలహా ప్రకారం భద్రదీప ప్రతిష్ఠ చేసి దత్తాత్రేయుణ్ని మెప్పించి వెయ్యి చేతులుండేటట్లు వరం పొంది ఎనభై ఆరువేల సంవత్సరాలు మాహిష్మతిని పరిపాలిస్తాడు. కార్తవీర్యుణ్ని ఒక బ్రాహ్మణుడు శపిస్తాడని వాయువు సూచిస్తాడు అలాగే ఆపవుడు పరశురాముడు నీవెయ్యి చేతులూ ఖండించుగాక' అని శపిస్తాడు రావణుణ్ని ఓడించి సంవత్సరం బంధించి పులస్త్యుడి కోరికమీద విడిపిస్తాడు -ఉ రా.

జమదగ్ని కోపానికి రేణుక గురికావడానికి ఇతడు పరోక్షకారకుడు నన్ను గెలిచే వాడెవడో చెప్పమని వరుణున్ని అడుగుతాడు అతడు జమదగ్ని కొడుకు పరశురాముడి దగ్గరకు పొమ్మంటాడు ఇతడు సేనాసమేతంగా వెళ్ళి జమదగ్నిని చంపుతాడు. ఇది విన్న పరశురాముడు ఇరవై ఒక్కసార్లు ప్రపంచమంతా తిరిగి క్షత్రియులందరినీ సంహరిస్తానంటాడు, కార్తవీర్యుడితో సహా. అలాగే చేస్తాడు కార్తవీర్యుడి నూరుగురు పుత్రులూ పరశురాముడి చేతిలో హతులవుతారు

షట్చక్రవర్తులలో చివరివాడు. హరిశ్చంద్రుడు, నలుడు, పురుకుత్సుడు, పురూరవుడు, సగరుడు ఇతనికన్నా ముందు ఆగౌరవం సంపాదించిన వాళ్ళు.

కార్తస్వరుడు : ఒక రాక్షసుడు ఒకసారి ఇతడు ప్రపంచవిజేత అవుతాడు

కార్తికేయుడు : శివుడి కొడుకు. స్కందుడు. చూ. స్కందుడు.

కార్పాసిక : ప్రాచీన భారతంలోని ఒక దేశం. ధర్మరాజు రాజసూయయజ్ఞంలో ఈదేశపు కన్యలు సేవలు చేస్తారు -భార

కార్ష్ణి : దేవ గంధర్వుడు అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్నారు - భార

కాల : ధరణీ దక్షుల కూతురు కశ్యపుడి భార్య వినాశన, క్రోధన ఈమె సంతానం - భార

కాలక : రాక్షస స్త్రీ. వైశ్వానరుడి కూతురు కాలకేయుల తల్లి ఈమె బ్రహ్మను ప్రార్థించి తన కొడుకులు ఎప్పుడూ ఓడిపోకుండేట్లు వరం కోరింది ఈమె సోదరి పౌలోమ - విష్ణు/భార

కాలకక్షుడు : స్కందుడి యోధుడు - భార

కాలకంఠుడు : చూ శివుడు

కాలకన్య : కాలుడి కూతురు చూ పురంజనుడు

కాలకలి : విరోచనుడి కొడుకు. బలికన్నా పెద్దవాడు దేవతలకు భయపడి కపిత్థవృక్షమై ఉన్నాడు. దాని కాయలు, పళ్ళనుంచి దుర్గంధం వస్తుండటంతో పశువులకు రోగాలు వచ్చాయి దాని నివారణకు నందాదులు శివపూజ చేశారు నందాదులే దాన్ని నరికెయ్యాలని వాళ్ళచేతనే దాన్ని కొట్టించారు చూ కాలకవి - హరి

కాలకవి : దితి వంశంవాడు విరోచనుడి కొడుకు బలి సహోదరుడు ద్వాపర యుగాంతంలో రాక్షసుల సహాయం కోసం వ్రేపల్లెలో విషకపిత్థ వృక్షంగా పుట్టి గోపాలకులకు రోగం కలగజేస్తుండేవాడు. శంఖకర్ణుడనే భూతం ఈ విషయాన్ని బలరామ కృష్ణులకు తెలుపుతుంది వీళ్ళావృక్షాన్ని పిడుగ్గొలిస్తారు చూ. కాలకలి

కాలకవృక్షీయుడు : ముని కోసల దేశాన్ని పాలించే క్షేమదర్శి మిత్రుడు. క్షేమదర్శి రాజ్యా

లోని ఉద్యోగులు అవినీతి పరులుగా ఉన్న సమయంలో ఇతడా రాజ్యానికి పంజరంలో ఉన్న ఒక కాకితో వచ్చి ఆ కాకి గత విషయాల్ని చెప్తుందంటాడు. ఇది విన్న మంత్రి భయపడి దాన్ని రహస్యంగా చంపిస్తాడు. ఇదంతా ముని రాజుకు చెప్పి మంత్రి లాంటి ఉద్యోగులే అన్యాయం చేస్తున్నారని చెప్తాడు రాజు మంత్రిని తొలగించి ఇతణ్ని మంత్రిగా చేసుకొని సక్రమంగా రాజ్యాన్ని పాలిస్తాడు. - భార.

కాలకాక్షుడు : ఒక రాక్షసుడు. గరుడు డితణ్ని సంహరిస్తాడు. - భార

కాలకాముఖుడు : ఒక రాక్షసుడు రావణుడి మంత్రి ప్రహస్తుడి సోదరుడు. - వా రామా.

కాలకార్ముకుడు : రాక్షసుడు సుమాలి కొడుకు.

కాలకీర్తి : క్షత్రియ రాజు సువర్ణుడి కొడుకు. ఈ సువర్ణుడు మయూరుడి సోదరుడు. - భార

కాలకుడు : కాలిక కశ్యపుల కొడుకు - వా రామా

కాలకూటం : క్షీరసాగరమథన సమయంలో వెలువడిన విషం శివుడు దీన్ని మింగి కంఠంలో నిలుపుకున్నాడు కాబట్టి నీలకంఠుడయ్యాడు - భార

కాలకేతుడు : 1 రావణుడి సారథి - రామా. 2 దనువు కశ్యపుల కొడుకు ఏకవీరుడి భార్య ఏకావళిని దొంగిలించి పాతాళానికి తీసుకువెళ్తాడు ఏకవీరుడు యుద్ధంచేసి ఆమెను తిరిగి తెచ్చుకుంటాడు

కాలకేయులు : మరీచి కొడుకులు. కాల (కాలిక) కొడుకులందర్నీ (60 000) కాలకేయులనే అంటారు కొన్నాళ్ళు వృత్రాసురుడు వీరికి నాయకుడుగా ఉన్నాడు వీళ్ళు సముద్రం అడుగున దాక్కొని ఉండి బ్రాహ్మణుల్ని బాధిస్తుండేవాళ్ళు. వాళ్ళు లగస్త్యుడితో మొరపెట్టుకుంటే అగస్త్యుడు సముద్రాన్నంతా తాగుతాడు. అప్పుడు కొందరు కాలకేయుల్ని దేవతలు సంహరిస్తారు. ఇంకా కొందరు పాతాళానికి పారిపోతారు కాలకేయులు నివాతకవచులతో కలసి దేవలోకం మీదకు దండెత్తితే అర్జునుడు వారిని సంహరిస్తాడు. వీరిని కాలఞ్జులనీ అంటారు. భార

కాలకోటి : నైమిశారణ్యం లోని ఒక పవిత్ర స్థలం. - భార

కాలకాక్షేయుడు : క్షేమదర్శి అనే కోసల రాజు మంత్రి రాజధర్మాలు ఇతడికి బాగా తెలుసు

కాలకౌశికుడు : కాశీపట్టణంలోని బ్రాహ్మణుడు విశ్వామిత్రుడి ప్రేరణ వల్ల హరిశ్చంద్రుడి భార్య చంద్రమతి చేత పనులు చేయించుకొని చాలా బాధపెడతాడు - మార్క

కాలఘటుడు : వేదాల్లో నిపుణుడైన బ్రాహ్మణుడు. - భార.

కాలఞ్జులు : కాలకేయుల నిలా పిలుస్తారు చూ కాలకేయులు.

కాలంజనం : ఒక గిరి దీనిమీద ఒక దేవాలయముంది దాని పూజారి దేవ, బ్రాహ్మణధనమపహరించి కుక్కగా పుట్టగా దాన్నో భిక్షుకుడు కొడతాడు లది శ్రీరాముడితో మొరపెట్టుకొని ఆ భిక్షువును ఆ దేవాలయానికి పంపడమే సరైన శిక్ష అని చెప్తుంది.

కాలతీర్థం : అయోధ్యలోని పవిత్రస్థలం ఇక్కడి స్నానం పదకొండు గోదానాలతో సమానం - భార

కాలతోయకం : ప్రాచీన భారతదేశంలోని పట్టణ ప్రాంతం - భార

కాలదంతకం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం జనమేజయుడి సర్పయాగంలో మరణిస్తుంది - భార.

కాలదం : భారతదేశంలోని నగర ప్రాంతం. - భార

కాలద్విజం : మోక్షాన్ని పొందిన సర్పం. ఒక రాతి పగులులో ఇరుక్కొని బాధపడుతుండేది. విష్ణువు దయవల్ల దీనికి మోక్షం వస్తుంది. - పద్మ పురా.

కాలనాభుడు : దితి వంశంవాడు. హిరణ్యాక్షుడి కొడుకు. తారకుడనీ పిలుస్తారు.

కాల నిర్ణయం: చూ. కాలమానం.

కాలనేమి : 1. మారీచుడి కొడుకు. సముద్రుడి మిత్రుడు. ఇతడి కూతురు బృందను జలంధరుడి కిచ్చి వివాహం చేస్తారు. లక్ష్మణుడి కోసం సంజీవని తేబోతున్న ఆంజనేయుణ్ణి మాయోపాయంలో పడవెయ్యబోతాడు. ఇది గ్రహించిన ఆంజనేయుడు అతణ్ణి సంహరిస్తాడు. - రామా./అధ్యాత్మ రామా. 2. రాక్షసుడు. తర్వాత కంసుడిగా పుడతాడు. 3. మాళవ దేశపు బ్రాహ్మణుడు. ఇతడి తండ్రి యజ్ఞసేనుడు. - కథా సరిత్సాగరం.

కాలపథుడు : విశ్వామిత్రుడి కొడుకు. తత్త్వ శాస్త్రంలో పండితుడు. - భార.

కాలపర్వతం : 1. లంకాతీరంలోని ఒక పర్వతం.- భార. 2. అర్జునుడు శ్రీకృష్ణుడితో కలిసి కైలాసం వెళ్తున్నట్లు కలగన్నపుడు దారిలో చూసిన పర్వతం. - భార.

కాలపృష్ఠం : ఒక సర్పం. - భార.

కాల బంధకుడు : మహిషాసురుడి సలహాదారు. తామ్రుడు, చిక్షురుడు, అసిలోముడు, ఉదర్కుడు మొదలైన వారు మంత్రులు. - దే.భా.

కాల బ్రాహ్మణుడు : కాలుణ్ణి జయించిన బ్రాహ్మణుడు. రెండువందల సంవత్సరాలు తపస్సు చేసిన ఇతడి తేజస్సు దేవతల్ని భయపెట్టింది. దేవకన్యలు ఇతణ్ణి ఏమీ చెయ్యలేకపోతారు. కాలుడు కూడా ఓడిపోతాడు. చివరకు ఇక్ష్వాకుడు ఇతడి తపస్సులో సగం దానంగా స్వీకరిస్తాడు. - కథాసరి.

కాలభీతి : శివభక్తుడు. ఇతడి తండ్రి మాంటి ఇతడి కోసం తపస్సు చేసినా తల్లి గర్భంనుంచి బైటకురాడు. కాలమార్గుడనే రాక్షసుడి భయం వల్ల బైటకు రాకపోవడం వల్ల కాలభీతి అనే పేరొచ్చింది. - స్కంద పురాణం.

కాలభైరవుడు : శివుడి వల్ల పుట్టిన మూర్తి. బ్రహ్మ తన ఐదోతలతో శివుణ్ణి నిందిస్తుంటే ఇతడు ఆ శిరస్సును ఖండిస్తాడు. ఆ కపాలం ఇతడి చేతికంటుకొని ఊడిరాదు. శివుడు విష్ణువు దగ్గరికి పొమ్మంటాడు. విష్ణువు దాన్ని కాశిలో పారిపెట్టమని చెప్తాడు. అది ఊడి వస్తుంది. అదే కపాలమోచన తీర్థమైంది. దక్ష యజ్ఞ ధ్వంసంలో ఇతడు శివుడికి తోడ్పడతాడు. - శివ.

కాలమానం : కాలాన్ని కొలవడం. కాలనిర్ణయం చెయ్యడం. పూర్వం అల్పకాలం, త్రుటి, కల, కాష్ఠ, నిమిష (నిమేష), గణిత, వినాఘిక, ఘటిక, యామం అహోరాత్రం, పక్షం, చాంద్ర మాసం, ఋతువు, సంవత్సరం, దివ్యవర్షం, యుగం, మన్వంతరం, మొదలుగా కాలాన్ని కొలిచేవారు. - శ్రీధరీయం.

కాలముఖులు : మనుష్య, రాక్షస జాతుల సంగమం వల్ల పుట్టిన సంకర జాతి. సహదేవుడు వీరిని జయిస్తాడు. - భార.

కాలయవనుడు : గర్గుడి/యవనుడి కొడుకు. నారదుడు కాలయవనుణ్ణి ప్రేరేపించి కృష్ణుడి మీదకు యుద్ధానికి పంపిస్తాడు. కృష్ణుడు ధైర్యంగా ఎదుర్కొని పోరాడలేక పోయినా, ఎదురునడిచి "నీకు ధైర్యముంటే నన్ను పట్టుకో!" అని చెప్పి పరిగెత్తడం మొదలెట్టాడు. కాలయవనుడు వెంటపడ్డాడు. కృష్ణుడు ముచికుందుడున్న గుహలోకి వెళ్ళాడు. ఇతడు కూడా లోపలికివెళ్ళి కృష్ణుడనుకొని ముచికుందుణ్ణి తన్ని అతడి చూపులకు భస్మమౌతాడు. - విష్ణు/భాగ.

కాలవేగం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం. జనమేజయుడి సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

కాలశైలాలు : ఉత్తర ఖండంలోని పర్వతశ్రేణులు. - భార.

కాలసూత్రం : ఒక నరకం.

కాలానలుడు : అణువు పౌత్రుడు. సభానలుడి కొడుకు.

కాలాంతకుడు : ఘంటాకర్ణుడి సోదరుడు. కుబేరుడి సేవకుడు. - హరి.

కాలాపుడు : గొప్ప రుషి. ధర్మరాజు సభలోని వాడు. - భార.

కాలామ్రము : చూ. భద్రశాలం

కాలికేయుడు : సుబలుడి కొడుకు. అభిమన్యుడితణ్ని వధిస్తాడు. - భార.

కాలుడు : 1. ధ్రువుడనే వసువు కొడుకు. 2. భైరవుంలో ఒకడు. 3. ఇంద్రుడి సభలోని ఒక రుషి.

కాలులు : ఒక పితృగణం. వీరు బ్రహ్మ సభలో ఉంటారు. - భార.

కాలేయులు : కాల, కశ్యపుల సంతానం. రాక్షసులు. కొంతమంది కాలకేయులు, కాలేయులు ఒకటే అన్నారు. - భార.

కాలేహిక : స్కందుడి అనుచరి. - భార.

కాలోదకం : పవిత్రస్థలం. భ్రూణహత్య చేసిన వారిక్కడ స్నానం చేస్తే వారి పాపం పోతుంది. - భార.

కాల్య : వ్యాసుడి తల్లి. - అగ్ని.

కాళం : శివుడి అలంకారాలైన సర్పాల్లో ఒకటి. శివుడు రమ్మన్న సభకు ఇది రాకుండా భార్యతో విహరిస్తుంది. కైలాసంలో ఉండవద్దని శివుడు శపిస్తే శరణు వేడుతుంది. "నేను గజారణ్యంలో లింగంగా ఆవిర్భవించినప్పుడు నీవు పాతాళం నుంచి మణుల్ని తెచ్చి నన్ను పూజించు. దాన్ని ఒక ఏనుగు పాడుచేస్తుంది. మీరిద్దరూ పోరాడి నా సాయుజ్యం పొందుతా" రంటాడు శివుడు. దీన్ని బట్టే శ్రీకాళహస్తి అనే పేరొచ్చింది.

కాళరాత్రి : ఒక దేవత. - భార.

కాళహస్తి : ఒక దివ్యక్షేత్రం. శ్రీకాళహస్తి వ్యవహారనామం. ఇక్కడ ఉండే లింగాన్ని వాయులింగమంటారు.

కాళి : 1. వ్యాసుడి తల్లి సత్యవతి మారుపేరు. - భార. 2. పార్వతి అవతారం. చూ. పార్వతి. చండముండుల్ని సంహరించే చండికకు కోపం వచ్చి ముఖం నల్లబడుతుంది. దాన్నించి దేవి పుట్టింది. ఈమే కాళి. శుంభ నిశుంభుల్ని చంపిందీమే. 3. భీముడి భార్య. ఈమె కొడుకు సర్వగతుడు. - భాగ.

కాళిక : 1. స్కందుడి అనుచరి. - భార. 2. పూషణుడు స్కందుడి కిచ్చిన అనుచరుల్లో ఒకడు. - భార.

కాళికాశ్రమం : పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేసి మూడు రాత్రులు గడిపితే జీవిత దుఃఖం నుంచి, మరణభయం నుంచి విముక్తులౌతారు. - భార.

కాళికాసంగం : పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే కాళికాశ్రమంలో స్నానం చేసినట్టే.

కాళింగుడు : కళింగ దేశపు రాజు. శ్రుతాయువు. యుధిష్ఠిరుడి సభలో ఉంటాడు. - భార.

కాళింది : 1. సూర్యుడి కూతురు. విష్ణుమూర్తిని వివాహమాడగోరి తపస్సుచేసింది. కృష్ణుడీమెను వివాహమాడతాడు. 2. కాళింది (యమున) పవిత్రమైనది. కళింద పర్వతంలో పుట్టింది కాబట్టే కాళింది అనే పేరొచ్చింది. ప్రయాగ దగ్గర గంగలో కలుస్తుంది. బాలకృష్ణుణ్నే తీసుకుపోయే వసుదేవుడికి దారినిస్తుంది. బలభద్రుడు/బలరాముడు ఈమెను తనవైపు రాలేదని హలాయుధంతో లాగుతుంటే ఈమె శరణువేడుతుంది. అతడు ఈమె నీటిలో గోపికలతో జలకమాడి వెళ్తాడు. ఈమెను పదిమంది

కొడుకులు. - భార.

కాళిందీద్వీపం : వ్యాసుడి జన్మస్థలం. పరాశర, సత్యవతుల సంగమం వల్ల వ్యాసుడు పుట్టినది ఈ ద్వీపం మీదే. - భార.

కాళీయుడు : కద్రువ కొడుకు. రమణక ద్వీపంలో ఉండే ఇతడు గరుడుడికి భయపడి కాళిందీ సరస్సులో దాక్కున్నాడు. ఇతనివల్ల ఆ సరస్సంతా విషమయమై గోపాలకాది బాలురు మరణిస్తున్నారు. ఇది తెలిసిన కృష్ణుడు ఇతని పడగలపైనెక్కి మర్దిస్తాడు. కాళీయుడి భార్యల ప్రార్థన ఆలకించి విడిచిపెట్టి పాతాళంలో బతకమంటాడు. - భాగ.

కాళేశ్వరం : పయోష్ణీ గోదావరీ సంగమ స్థానంలో ఉండే దివ్యక్షేత్రం.

కావేరి : 1. దక్షిణ భారతదేశంలోని పవిత్రనది. శ్రీరంగ, కుంభకోణాది పవిత్రస్థలాలు దీని తీరాన్నే ఉన్నాయి. 2. కవేరుడు తపస్సు చెయ్యగా బ్రహ్మ అనుగ్రహం వల్ల విష్ణుమాయ కవేరుడి కూతురుగా పుడుతుంది. ఈమె అంశమే లోపాముద్ర. కవేరుడి కూతురు శివుణ్ని ప్రార్థించి తండ్రికి మోక్షం కలిగిస్తానని తపస్సు చేస్తుంది. ఈ స్థితిలో అగస్త్యుడి దగ్గరకు బ్రహ్మ వచ్చి కవేరుడి కూతుర్ని వివాహం చేసుకోమంటాడు. అగస్త్య డీమెను తనను వివాహం చేసుకోమని కోరతాడు. ఆమె తాను నది కాబోవడం తెలుపుతుంది. ఐనా అగస్త్య డంగీకరించి వివాహమాడి ఆమెను తన కమండలంలో ఉంచుకుంటాడు.

కావ్యమాత : రాక్షస గురువు శుక్రుడి తల్లి. ఈమె విష్ణువుని, ఇంద్రుణ్ని శక్తిహీనులను చేయగలిగినంత శక్తిమంతురాలు. విష్ణువును అనేక జన్మలు ఎత్తమని శపిస్తుంది. - దే.భా.

కావ్యవాహాలు : ఒక పితృగణం. బ్రహ్మ కూతురు సంధ్యను చూసి దక్షాదులు చెమర్చినప్పుడు వీరు జన్మించారు. - దే.భా.

కావ్యుడు : 1. ప్రజాపతులలో ఒకడైన కవి కొడుకు. 2. శుక్రుడికి కూడా ఈ పేరుంది. - భార.

కాశి : 1. విశ్వనాథుడి గుడి ఉన్న పవిత్రక్షేత్రం. దీన్లో లింగాన్ని బ్రహ్మ స్వయంగా ప్రతిష్ఠించారు. - హాలాస్యమాహాత్మ్యం. 2. భక్తులు కాశికి నడిచివచ్చి గంగలో స్నానం చేసి భౌతిక బంధాల్నించి విముక్తులౌతారు. దీన్ని దివోదాసుడు నిర్మింపజేశాడు. - బ్రహ్మ. 3. కాశీనివాసి. 4. కవిప్రజాపతి కొడుకు.

కాశికుడు : పాండవుల రథసారథి. - భార.

కాశీశ్వర తీర్థం : కురుక్షేత్ర సమీపంలోని అంబుమతీ నదీతీరంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే పాపాలన్నీ పోయి బ్రహ్మలోకం పొందుతారు. - భార.

కాశ్మీర మండలం : కాశ్మీర దేశంలో ఋషులం దరూ సమావేశమైన స్థలం. నహుష, యయాతి, అసి, కశ్యపాదులు దీనికి వచ్చారు. ఈ ప్రదేశంలో స్నానంచేసినవారు ఋషులౌతారు. - భార.

కాశ్య : జనమేజయుడి భార్య. చంద్రాపీడ సూర్యాపీడులీమె కొడుకులు. - భవిష్యపర్వం.

కాశ్యపద్వీపం : చందమామలో కనిపించే కుందేలు వంటి ఆకారమున్న ద్వీపం. - భార.

కాశ్యపి : కశ్యపుడికి పరశురాముడు భూమి నంతా దానం ఇవ్వడంతో దానికి కాశ్యపి అనే పేరొచ్చింది. - భార.

కాశ్యపుడు : 1. ఒక బ్రాహ్మణుడు. పృథుచక్రవర్తి దగ్గర వాదించుకుంటున్న అత్రి, గౌతముల వాదాన్ని సనత్కుమారుడు గాని నిర్ణయించలేడని, అతనిదగ్గరకు వెళ్ళమని చెప్తాడు. - భార. 2. వసుదేవుడి పురోహితుడు. 3. కశ్యపుడి కొడుకు. ఒక అగ్ని. 4. ఒక వైశ్యుడు. 5. మా. కాశ్యుడు.

కాశ్యుడు : 1. కాశిరాజు. అంబ, అంబిక,

అంబాలికల తండ్రి. ఇతణ్నే క్రోధవాసుడనీ అంటారు ఇతడి అసలుపేరు సేనాబిందువు. - భార. 2. భీష్ముడు అంపశయ్యమీద ఉన్నపుడు దర్శించిన రుషులలో ఒకడు 3 మహోత్రుడి కొడుకు ఇతడి కొడుకు కాశి - భాగ.

కాసారుడు : బాష్కలి శిష్యుడు వాలఖిల్య సంహితను నేర్చుకున్నాడు. - భాగ.

కింకణుడు : చంద్రవంశంలో పుట్టిన ఒకరాజు. మహాభోజుడికి నమ్రోచి, కింకణుడు, వృష్ణి అనే కొడుకులున్నారు. వాళ్ళలో ఇతడొకడు. - భాగ.

కింకరుడు : 1 రాక్షసుడు వశిష్ఠుడి కొడుకు శక్తికి, కల్మాషపాదుడికి వివాదం వస్తుంది. రాజు శక్తిని శపించి రాక్షసుడిగా మారుస్తాడు అప్పుడు విశ్వామిత్రుడు వచ్చి కింకరుడనే రాక్షసుడిని కల్మాషపాదుడి శరీరంలోకి పంపి వశిష్ఠుడి కొడుకులందర్నీ చంపిస్తాడు - భార 2. కాలుడి దండం పేరు - భార

కింకరులు : రాక్షస జాతి పాండవుల కోసం మయసభకట్టి మయుడు ఎనిమిదివేల మంది కింకరుల్ని దానికి కాపలా పెడతాడు వీళ్ళే భవనాన్ని ఒకచోటునుంచి ఇంకోచోటుకు మార్చగలరు - భార

కింకిణికాశ్రమం : పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది - భార

కింజప్య : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేస్తే అనేక శుభఫలితాలు కలుగుతాయి

కితవులు : ఒక తెగ ప్రజలు. ధర్మరాజును దర్శించి కానుకలు సమర్పిస్తారు - భార

కిందత్తకూపం : పవిత్రమైన కొలను. దీంట్లో నువ్వుగింజలు వదిలితే రుషి, పితృ, దేవరుణాల నుంచి విముక్తులౌతారు - భార

కిందముడు : ఒక రుషి కిందముడూ అతడి భార్యా మృగరూపంలో విహరించేప్పుడు పాండురాజు తణ్ని చంపుతాడు ఆ ముని మరణిస్తూ నీభార్యను స్పృశించిన వెంటనే నువ్వూ మరణిస్తావని శపిస్తాడు. అందుకే తర్వాత మాద్రిని తాకిన వెంటనే పాండురాజు మరణిస్తాడు. - భార

కిందానం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అసంఖ్యాకమైన శుభాలు జరుగుతాయి

కింపున : దేవలోకంలోని నది వరుణుడి సభలో ఉంటుంది - భార

కింపురుషుడు : అగ్నీధ్రుడి కొడుకు ఇతడు పరిపాలించిన రాజ్యం కింపురుషవర్షం ఇది హేమకూట పర్వతానికి దక్షిణాన ఉంది. హనుమంతుడు తన చివరి రోజుల్ని గడిపిందిక్కడే - భాగ

కింపురుషులు : దేవతలలో ఒక తెగవారు వీళ్ళకి అశ్వశరీరం, నరముఖం ఉంటాయి అగ్ని

కిన్నరుడు : పులహుడి కొడుకు.

కిన్నరులు : దేవతలలో ఒక తెగవారు పులస్త్యుడి కొడుకులు వీరికి నరశరీరం అశ్వముఖం ఉంటాయి - అగ్ని

కిమ్మీరుడు : బకాసురుడి తమ్ముడు కామ్యక వనంలో నివసించే ప్రజల్ని బాధిస్తుండేవాడు ఇతడు పాండవులను అడ్డగించి భీముడి చేతిలో మరణిస్తాడు. - భార

కిరాతుడు : చూ శివుడు.

కిరీటి : 1 అర్జునుడి పేరు. చూ. అర్జునుడు. 2 స్కందుడి అనుచరుడు. - భార.

కిర్మీరుడు : రాక్షసుడు బకుడి సోదరుడు. హిడింబుడి స్నేహితుడు భీముడి చేతిలో బకాసురుడు మరణించాడని విని భీముడి మీద పగతీర్చుకోవాలనుకుంటాడు పాండవులు అరణ్యవాసానికి వచ్చినపుడు భీముడితో తలపడి మరణిస్తాడు - భార

కిలి : దక్షుడి కూతురు తామ్రని కశ్యపుడు.

వివాహమాడతాడు. వీరికి ఐదుగురు కూతుళ్ళు. వాళ్ళలో శుకి ఒకరి. ఈమె సంతానమే కీరి/చిలుకలు/శుకాలు. వీటికి అగ్నిదేవుడి వరంవల్ల మాట్లాడే లక్షణం వచ్చింది. - కథాసరి.

కిష్కింధ : పంపానదీ తీరానున్న దేశం. దీన్ని మొదలు ఋక్షవిరజుడు, తర్వాత వాలి సుగ్రీవులు పాలించారు. - రామా.

కిష్కింధాగుహ : దక్షిణ భారతదేశంలోని పర్వతశ్రేణి ఉన్న ప్రాంతం. కొంతమంది పండితులు ఇదే నిజమైన కిష్కింధ అంటారు.

కీకటం : కీకటుడనే రాజు పరిపాలించిన దేశం. ఈ దేశంలో ఓ గాడిద పవిత్రమైన రుద్రాక్షలు మోస్తూ మరణించి మోక్షాన్ని పొందుతుంది. దే.భా.

కీకటుడు : మనువు కొడుకు ప్రియవ్రతుడి వంశంలో పుట్టిన రాజు. ఇతడు భరతుడి పందొమ్మిది మంది కొడుకుల్లో ఒకడు. - భాగ.

కీచకుడు : విరాటరాజు బావమరిది. ఇతడి పేరు సింహబలుడు. చూ. సింహబలుడు.

కీచకులు : వీళ్ళు వందమంది అన్నదమ్ములు. విరాటుడి భార్య సుదేష్ణ తోబుట్టువులు. వీళ్ళలో పెద్దవాడైన సింహబలుడు ద్రౌపదిని బలాత్కరించబోయినందువల్ల భీముడు వీళ్ళందర్నీ సంహరిస్తాడు.

కీటకుడు : క్రోధవశుడి అంశతో జన్మించిన రాజు. - భార.

కీనాశుడు : యముడికి కీనాశుడనే పేరుంది. చూ. యముడు.

కీర్తి : 1. శుకుడి కూతురు. శుకుడు పీవరిని వివాహమాడతాడు. కృష్ణ, గౌరప్రభ, భూరి, దేవశ్రుతులు వీరికి జన్మిస్తారు. కీర్తి అనే కూతురు కూడా పుడుతుంది. ఈమె కుశిక్షోణువు. - దే.భా. 2. దక్షుడి కూతురు. కుశస్థుడి భార్య. - విష్ణు.పు. 3. దేవి నామం

కీర్తిధర్ముడు : ధర్మరాజు పక్షం వహించిన క్షత్రియుడు. - భార.

కీర్తిమతి : 1. ధరణీదక్షుల కూతురు. ధర్ముడనే మనువు భార్య. - భార. 2. అణుహుడి భార్య. 3. బ్రహ్మదత్తుడి తల్లి.

కీర్తిమాలిని : చంద్రాంగదుడి కూతురు. భద్రాయువు భార్య. పూర్వం ఈమె పింగళ అనే వేశ్య. - బ్రహ్మ.

కీర్తిముఖుడు : శివుడి కేశాలనుంచి మూడుముఖాలతో, మూడు తోకలతో, మూడు కాళ్ళతో, ఏడు చేతులతో ఆవిర్భవించిన ప్రమథుడు. శివుడితడి ధైర్యానికి మెచ్చుకొని శివభక్తులందరూ ఇతణ్ని స్మరించాలని చెప్తారు. - పద్మ.పు.

కీర్తిరథుడు : ప్రతిరథకుడి కొడుకు.

కీర్తిరాతుడు : మహాభ్రకుడి కొడుకు.

కీర్తిసేన : పాటలీపుత్రంలోని ధనపాలుడనే వర్తకుడి కూతురు. దేవసేనుడి భార్య. దేవసేనుడు వర్తకానికి విదేశాలకు వెళ్ళినపుడు దేవసేనుడి తల్లి ఈమెను బంధిస్తుంది. ఈమె తప్పించుకొని అడవిలో ఒక చెట్టుమీద విశ్రాంతి తీసుకుంటుంటే అదే చెట్టుకింద ఒక రాక్షసి వసుదత్తపురపు రాజు రోగాన్ని ఎట్లా తగ్గించాలో తన పిల్లలకు చెప్తుంటుంది. అదివిని ఈమే రాజు దగ్గరకు వెళ్ళి వైద్యంచేసి రాజాశ్రయంలో ఉండి భర్త తిరిగి రాగానే అతడిని కలుసుకుంటుంది. - కథాసరి.

కీర్తిసేనుడు : వాసుకి సోదరుడి కొడుకు. శ్రుతార్థ అనే బ్రాహ్మణ స్త్రీని ప్రేమించి వివాహమాడతాడు. - కథాసరి.

కుకర్దముడు : పిండారక దేశాధిపతి. క్రూరుడు. పాపఫలితంగా ప్రేతయోనిలో జన్మించాడు. ఒకసారి కహోడకుడి ఆశ్రమానికి వస్తాడు. కహోడకు డితణ్ని తన పూర్వశిష్యుడుగా గుర్తించి పాపరహితుణ్ని చేస్తాడు. - పద్మపురాణం.

కుకుద్మినుడు : వైవస్వత మనువు కొడుకు

కుండోదరుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార 2 ప్రసిద్ధమైన ఒక సర్పం -భార. 3 జనమేజయుడి ఆరోకొడుకు - భార.

కుతపకాలం : మధ్యాహ్నం. ఈ సమయంలో పితృతర్పణం చెయ్యడం మంచిది. - భార

కుత్సుడు : రురువు కొడుకు. ఋగ్వేదంలో ఇంద్రుడితో బాటు ఇతడి ప్రస్తావన ఉంటుంది

కుధారం : ధృతరాష్ట్రుడి వంశంలో జన్మించిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది - భార

కునడీకుడు : స్కందదేవుడి యోధుడు - భార

కుని : మిథిలాధిపతి సీతధ్వజుడి కొడుకు అంజకుడి తండ్రి.

కుంతలం : బళ్ళారికి సమీపంలో ఉన్న దేశపు పూర్వనామం

కుంతలుడు : కుంతల దేశపు రాజు - భార.

కుంతి : 1. పాండురాజు భార్య పాండవుల తల్లి వసుదేవుడి సోదరి అసలుపేరు పృథ దుర్వాసుడు ఉపదేశించిన మంత్రాన్ని పరీక్షించడంకోసం సూర్యుణ్ని ప్రార్థించి పుత్రుణ్ని అనుగ్రహించమని కర్ణుడికి జన్మనిస్తుంది. తర్వాత పాండురాజును వివాహమాడుతుంది. వేటాడుతూ కిందముణ్ని చంపిన పాండురాజు శాపానికి గురౌతాడు దీనివల్ల భార్యల్ని స్పృశిస్తే అతడు మరణిస్తాడు సంతానం కలగకముందే ఈ శాపం వస్తుంది. అపుడు కుంతి తన వరాన్ని గురించి చెప్పి ముగ్గురు పుత్రుల్ని ధర్మ వాయు, ఇంద్రుల వల్ల కంటుంది పాండురాజు శాపాన్ని విస్మరించి మాద్రిని తాకి మరణిస్తాడు మాద్రి సహగమనం చేస్తుంది పిల్లల సంరక్షణకోసం కుంతి హస్తినకు వస్తుంది భారతయుద్ధం తరువాత నెలకోసారి ఆహారం తీసుకుంటూ గంగాతీరంలో తపస్సు చేస్తుంది. ఈమె దావానలంలో చిక్కుకుని మరణించి దేవలోకం చేరుకుంటుంది. - భార 2 ఒక ప్రాంతంపేరు

కుంతిపురి : ఇప్పటి గ్వాలియర్.

కుంతిభోజుడు : యాదవ రాజు శూరుడి మేనత్త కొడుకు. శూరుడి కూతుర్ని పెంచుతాడు. ధర్మరాజు చేసిన రాజసూయ యజ్ఞానికి వచ్చాడు కురుక్షేత్రయుద్ధం మొదటి రోజున కుంతి భోజుడు, అతడి కొడుకులు విందానువిందులతో పోరాడతారు - భార

కుపటుడు : రాక్షసుడు దను కశ్యపుల కొడుకు. - భార

కుబేరతీర్థం : సరస్వతీ నదీతీరంలోని పవిత్ర స్థలం ఒకసారి దేవతలు ఇక్కడ కుబేరుడికి ప్రత్యక్షమై అనంతమైన ధనాల్ని, శివుడితో స్నేహాన్ని, దైవత్వాన్ని, లోకపాలకత్వాన్ని వరాలుగా ఇస్తారు మరుద్గణా లితణ్ని రాజును చేస్తాయి. ఇతడి కిక్కడే నలకూబరుడు జన్మిస్తాడు ఇన్ని కారణాలవల్ల దీన్ని కుబేర తీర్థ మన్నారు - భార

కుబేరుడు : విశ్రావసువు, ఇలబిలల కొడుకు. అందుకని వైశ్రవణుడు, ఐలబిలుడు అనీ పిలుస్తారు. సముద్రాధిపతి శివుడి స్నేహితుడు. బ్రహ్మవల్ల లోకపాలకుడయ్యేట్టు వరం పొందాడు తండ్రి అనుజ్ఞ మీద లంకలో నివసిస్తుంటాడు కానీ రావణుడి చేతిలో ఓడి, పుష్పకవిమానం కూడా పోగొట్టుకొని గంధమాదన పర్వతానికి చేరుకుంటాడు కుబేరుడి సభ ప్రసిద్ధి చెందింది ఇతడు మరుత్తుడి యజ్ఞానికిపోయి అక్కడికి రావణుడు రావడం చూసి ఊసరవెల్లిగా మారతాడు బ్రాహ్మణుల్ని చంపినందుకు విరూపాక్షుడనే గంధర్వుణ్ణి కుబేరుడు శపిస్తాడు - కథాసరిత్సాగరం. పార్వతిని అసూయతో చూసినందుకు పింగళాక్షుడిగా మారతాడు హిమవంతుడి ఏకపింగుడు, ఏకపింగళుడు అనీ తలపడి అగస్త్యుడు కుబేరుణ్ని శపిస్తాడు.

-మా కుశవతి

కుబ్జామ్రకం : పవిత్రతీర్థం. దీన్ని దర్శిస్తేనే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది. స్వర్గం కూడా లభిస్తుంది. - భార.

కుబ్జ : కంసుడి దాసి. ఇతడికి గంధం తీసి ఇస్తుండేది. కృష్ణస్పర్శతో ఈమె కుబ్జాత్వం పోతుంది. తర్వాత ఈమె తిలోత్తమగా అవతరించి సుందోపసుందుల సంహారానికి కారకురా లౌతుంది. దీనికి బ్రహ్మ సంతోషించి సూర్యలోకంలో ఆమెకు స్థానం కల్పిస్తాడు. - పద్మపురాణం.

కుభ : ఋగ్వేదం ప్రస్తావించిన ఒక నది. కుభ, సింధు, సువాస్తు, వితస్త, అసిక్ని, పరుష్ణి, విపాశ, శతద్రు, సరస్వతి, యమునా నదులు ఋగ్వేదం ప్రస్తావించిన వాటిలో ముఖ్యమైనవి.

కుమందాక్షుడు : కద్రువ కొడుకు.

కుమారకం : కౌరవ వంశంలోని సర్పం. జనమేజయుడు నిర్వహించిన సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

కుమారకోటి : పవిత్రస్థలం. దీన్ని దర్శించడం వల్ల వెయ్యి గోవులు దానం చేసిన ఫలితం వస్తుంది. - భార.

కుమార తీర్థం : గంగానదిలో ఒక తీర్థం. కుమార స్వామి దేవతాస్త్రీలను వలచి వారి వెంట వెళ్తున్నప్పుడు పార్వతే వారి వేషాల్లో వస్తుంది. ఇది తెలుసుకున్న కుమారస్వామి స్త్రీలందరూ తల్లితో సమానమని గుర్తించి ఇక్కడ స్నానం చేసి పుణ్యం పొందుతాడు. ఈయన స్నానం చేశాడు కాబట్టి దీనికీ పేరు వచ్చింది. - బ్ర.వై.

కుమారదత్తుడు : మూషికుడనే వైశ్యుడి తల్లికి సంరక్షకుడు. చూ. మూషికుడు.

ఇక్కడ . ర : బ్రహ్మసరస్సు నుంచి ప్రవ

కుశద్వీపం: ఇక్కడ స్నానం చేసిన వారికి

కుశస్థలి/ర్యాం వస్తాయి. - భార.

నామం. వనం : సుద్యుమ్నుడు స్త్రీగా మారిన ప్రదేశం. సనకాదులు శివుణ్ణి చూట్టానికి కుమారవనం వెళ్ళినపుడు పార్వతి శివుడి ఒళ్ళో కూచొని ఉంటుంది. వీళ్ళను చూసి కోపించిన పార్వతి ఇకమీద ఈ వనంలో ప్రవేశించిన పురుషులు స్త్రీలుగా మారతారని శపిస్తుంది. ఈ శాపం తెలీని సుద్యుమ్ను దావనంలో ప్రవేశించి స్త్రీగా మారతాడు. బుధుడికి, ఈమెకు పురూరవుడు పుడతాడు. - దేవీ భాగవతం.

కుమారవర్షం : రైవతక పర్వతం దగ్గరి స్థలం - భార.

కుమారస్వామి : శివుడి కొడుకు. పార్వతీ పరమేశ్వరుల సంభోగ వార్త తెలిసిన ఇంద్రుడు వారికి తనకన్నా గొప్పవాడు పుడతాడని భావించి దాన్ని నిరోధించడానికి అగ్నిని ప్రేరేపిస్తాడు. అగ్ని పార్వతీపరమేశ్వరుల ముందుకు వస్తాడు. శివుడు పార్వతిని వదిలి దూరంగా వెళ్తాడు. దీంతో పార్వతి దుఃఖించి శివుడి వీర్యాన్ని నువ్వే ధరించమంటుంది. అగ్ని కొంతకాలం భరించి గంగను ప్రార్థించి దాన్లో వదుల్తాడు. గంగ కూడా కొన్నాళ్ళు భరించి రెల్లుపొదమీద వదుల్తుంది. అక్కడనుంచే కుమారస్వామి జన్మిస్తాడు. - బ్రహ్మ. యుద్ధంలో ఇంద్రుణ్ణి ఓడించి ఇంద్రః దవిని త్యజించి సేనానాయకుడుగా ఉండటాని మాత్రం అంగీకరిస్తాడు. ఇంద్రుడు తనకూతుర దేవసేనను ఇతనికిచ్చి వివాహం చేస్తాడు. కుమారస్వామి శూరపద్మాసురుణ్ని సంహరిస్తాడు శివుడు శివభక్తిని వ్యాప్తం చెయ్యడానికి చెన్న బసవడుగా భూలోకంలో జన్మించమంటాడు. - చె.బ. ఇతడు తారకాసురుణ్ని సంహరిస్తాడు. అందువల్ల తారక జిత్తని పిలుస్తారు. - శివ. మహిషాసురవధ, క్రౌంచపర్వతాన్ని భేదించటం ఇతడి ఘనకార్యాలు. సుబ్రహ్మణ్యుడి మరో పేరు.

కుమారిక : భీముడి భార్య. ప్రతిశ్రవసుడి తల్లి. - భార.

కుమారీపూజ : నవరాత్రిపూజలో ఇది

ప్రత్యేకాంశం 'కుమారికా తు సా ప్రోక్తా ద్వివర్షా యా భవే దిహ' అనే వాక్యాన్ని బట్టి రెండేళ్ళ అమ్మాయిని కుమారి అని పిలుస్తారు మూడేళ్ళుంటే త్రిమూర్తి అనీ నాలుగేళ్ళుంటే కల్యాణి అని, ఐదేళ్ళుంటే రోహిణి, ఆరేళ్ళుంటే కాళి, ఏడేళ్ళైతే చండిక, ఎనిమిదైతే శాంభవి, తొమ్మిదైతే దుర్గ అని పిలుస్తారు ఆయురారోగ్యైశ్వర్యాదుల కోసం కుమారీపూజ చేస్తారు - ఈ సందర్భంలో ఏకకన్యకల్ని పూజిస్తారు - దేభా

కుమారులు : సనక, సనందన సనత్కుమార సనత్సుజాతులు బ్రహ్మ కొడుకులు వీళ్ళు నిత్య యౌవనులు వీళ్ళనే కుమారులంటారు

కుముదవతి : వింధ్యపర్వతాన పుట్టిన ఒక నది

కుముదాక్షం : ప్రసిద్ధమైన సర్పం - భార

కుముదాక్షుడు : విష్ణు పరిచరులలో ఒకడు

కుముదుడు : 1 పథ్యుడి శిష్యుడు అథర్వవేదాన్ని పఠించాడు - భాగ 2 సరయూనది కింద ఉండే తక్షుడి ఐదో తరానికి చెందిన నాగరాజు కుశుడికి లొంగిపోయి కూతురు కుముద్వతి నిచ్చి వివాహం చేస్తాడు - రఘు

కుముదమాలి/కుముదమాని : స్కందుడికి బ్రహ్మ ఇచ్చిన నలుగురు అనుచరుల్లో ఒకడు ఈ నలుగురికీ సంభోగ శక్తి ఎక్కువ - భార మిగిలిన వారు నందిసేన, ఘంటాకర్ణ లోహితాక్షులు

కుముదాది : వ్యాసుడి శిష్యగణంలోని వాడు ఇతడి ప్రత్యేకాంశం అథర్వవేదం జాబాలి, కుముదాది, శౌనకులు పథ్యుడి శిష్యులు - విష్ణు

కుముదోదరం : శక ద్వీపంలోని ఒక ప్రాంతం - భార

కుముద్వతి : 1 నిషాదదేశాధిపతి దాశరాజు భార్య - బ్రహ్మాండ 2 కుశుడి భార్య అతిథి తల్లి ఈమె భర్తతో సహగమనం చేస్తుంది

కుయవుడు : ఒక రాక్షసుడు ఋగ్వేదంలో ఇతడి ప్రస్తావన ఉంది - ఋగ్వేదం

కురపర్వతం : మహామేరువును చుట్టి ఉన్న పర్వతాల్లో ఒకటి - దేభా

కుంభకర్ణాశ్రమం : పవిత్రస్థలం దీన్ని దర్శించిన వారిని ఇతరులు గౌరవిస్తుంటారు - భార

కుంభకర్ణుడు : విశ్రవసుడికి కైకసికి రావణ విభీషణ కుంభకర్ణులు పుడతారు కైకసిని పుష్పోత్కట అనీ పిలుస్తారు - అగ్ని రావణ కుంభకర్ణులు పూర్వం జయవిజయులనేవాళ్ళు వైకుంఠ ద్వారపాలకులు సనకాదుల శాపంవల్ల మూడు రాక్షసజన్మలు ఎత్తారు అవి 1 హిరణ్యాక్ష హిరణ్య కశిపులు 2 రావణ కుంభకర్ణులు 3 శిశుపాల దంతవక్త్రులు రెండువేల సంవత్సరాలు తపస్సు చేసిన తర్వాత బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమంటే నిర్దేవత్వం' అంటానికి బదులు నిద్రావత్వం' అంటాడు సంవత్సరంలో ఆరునెలలు ఏకధాటిగా నిద్రించేట్లు వరం పొందుతాడు రాక్షసుడేగాని దుర్మార్గుడు కాదు శ్రీరాముడి చేతిలో మరణిస్తాడు - రామా

కుంభకుడు : విదేహ దేశంలోని ఒక యాదవుడు వీడి ఇంట కాలనేమి కొడుకులు ఏడుగురు ఆబోతులుగా పుట్టారు ఇవి ప్రజలను హింస చెయ్యడం చూసి ఆదేశపు రాజు వీటిని చంపిన వారికి తన కూతుర్నిస్తానని ప్రకటిస్తాడు కృష్ణుడు వాటిని సంహరించి నీలను పరిణయమాడతాడు

కుంభయోని : 1 చూ అగస్త్యుడు 2 అర్జునుడు ఇంద్రుడి దగ్గరకు వెళ్ళినప్పుడు నృత్యం చేసిన దేవతాస్త్రీ - భార వంతుడి తలపడి

కుంభరేతుడు : (రథప్రభు, రథధ వీర కమ్ముడు కొడుకు - లక్ష్మీభా

కుంభవక్త్రుడు : స్కందదేవుడి యోధుడు - భార

కుంభశ్రవసుడు : స్కందుడి అనుచరుడు

కుంభాండకోదరుడు : స్కందుడి యోధుడు - భార

కుంభాండుడు : బాణాసురుడి మంత్రి ఉష చెలికత్తె చిత్రరేఖకు తండ్రి - విష్ణు

కుంభీనది : కేతుమతి, సుమాలుల కూతురు మధుపుడనే రాజు ఈమెను అపహరిస్తాడు రావణు డితణ్ణి వధిస్తాడు

కుంభీనసి : 1 మాల్యవంతుడి కూతురి కూతురు రావణుడి చెల్లెలు మధువనే రాక్షసు డీమెను ఎత్తుకొని పోతాడు రావణుడు మధువును చంపబోతే ఈమె అడ్డుకుంటుంది వీరికి లవణు డనేవాడు పుడతాడు - ఉరా 2 సుమాలి కూతురు కైకసి తోబుట్టువు 3 అంగారపర్ణుడనే గంధర్వుడి భార్య

కుంభీనసి : 1 అంగారపర్ణుడనే గంధర్వుడి భార్య భర్తను అర్జునుడి నుంచి కాపాడు కోవడానికి ధర్మరాజును ఆశ్రయిస్తుంది చూ అంగారపర్ణుడు 2 అనల, విశ్వావసుల కూతురు మధుపుడనే రాక్షసు డీమెను అపహరించి వివాహం చేసుకుంటాడు వీరి కొడుకు లవణాసురుడు

కుంభీపాకం : ఇరవై ఎనిమిది నరకాల్లో ఒకటి ఆహారం కోసం పశుపక్ష్యాదులను వధించేవా డక్కడికి పోతాడు బాగా మరిగే నూనెలో వీరిని తోస్తారు చంపిన జంతువు మీద ఎన్ని రోమాలుంటాయో అన్నేళ్ళు వధించిన వాడు మరిగే నూనెలో ఉంటాడు - దే భా

కుంభుడు : కుంభకర్ణుడికి కొడుకు అంగదుడి వాలిని కూడా యుద్ధంలో ఓడిస్తాడు ఇక్కడ సుగ్రీవుడి చేతిలో మరణిస్తాడు - కుశద్వీపం

కుశస్థలి/నామం
తీర్థం : పవిత్ర స్థలం ఇక్కడ స్నానం చేసి మూడు రాత్రులు ఉపవాసం ఉంటే మోక్షం వస్తుంది - భార

కురంగం : మహామేరువు చుట్టు పక్కల ఉన్న పర్వతాల్లో ఒకటి శంఖపర్వతం మొదలైనవి ఇక్కడే ఉన్నాయి - దే భా

కురుక్షేత్రం : సరస్వతీనదికి దక్షిణాన ఉన్న పవిత్రక్షేత్రం కౌరవులు పాండవులు యుద్ధం చేసిన ప్రదేశం పరశురాముడు శత్రువుల్ని చంపి వారి రక్తంతో మడుగులు నింపిన ప్రదేశం అప్పుడు దానికి శమంత పంచకమని పేరు మునులు సత్రయాగం చెయ్యడం వల్ల పవిత్రమైన ప్రదేశం కురుడనేరాజు దున్నించబట్టి కురుక్షేత్రమనే పేరువచ్చిన ప్రదేశం - భార

కురుజాంగలం : హస్తినాపురం రాజధానిగా ఉన్న రాజ్యం కురు మహారాజు పాలించినప్పట్నుంచీ దీనికీ పేరొచ్చింది -భార

కురుజిత్తు : జనకవంశపు రాజు అజుడి కొడుకు అరిష్టనేమి తండ్రి -భాగ

కురుటుడు : ఋషి ఇతడి ప్రస్తావన ఋగ్వేదంలో ఉంది ఇతడినే ఋజ్రాశ్వుడనీ అంటారు చూ ఋజ్రాశ్వుడు

కురుడు : 1 సంవరణుడి కొడుకు ఇతడు తపస్సు చేశాడు కాబట్టి కురుక్షేత్రం పవిత్రమైంది ఇతడి భార్య శుభాంగి 2 విదూరథు డితడి కొడుకు పరీక్షిత్తు సుధనువు జహ్నువు నిషధుడు ఇతడి కొడుకులే - భార 3 తపతీసంవరణుల కొడుకు కురువంశం ఇతడితో ప్రారంభమైంది ఇతడి వంశంవారే కౌరవులు 4 అగ్నీధ్రుడి కొడుకు

కురుతీర్థం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేసిన వారు బ్రహ్మలోకానికి వెళ్తారు - భార

కురుదేశం : దీని రాజధాని హస్తినాపురి కురువు అనేరాజు పరిపాలించడం వల్ల ఈ పేరు వచ్చింది

కురుధాముడు : దుష్యంతుడి కొడుకు

కురుపాంచాలం : కురు, పాంచాల దేశాలను కలిపి పెట్టినపేరు. - భార

కురువంశం : చూ కురుడు*

కురువర్ణకం : భారతదేశంలోని ఒక నగర ప్రాంతం - భార

కురువర్షం : కురుమహారాజు పాలించిన దేశం

కురువశుడు : యదువంశంవాడు రెండో మధువు కొడుకు

కురువిందం : భారతదేశంలో ఒక నగర ప్రాంతం ఈ నగర ప్రజల్ని కురువిందులంటారు - భార

కులంపున : 1 నిత్యం స్మరింపదగిన ఒక నది. 2 పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేస్తే కుటుంబం మొత్తం పవిత్రమౌతుంది - భార

కులత్థం : ఒక పవిత్రస్థలం - భార

కులశేఖరుడు : మధురానగరాన్ని నిర్మించిన రాజు ఇతడి కుమారుడు మలయధ్వజుడు - స్కాంద

కులాచలం : కులపర్వతాలు ఏడు . 1 మహేంద్ర 2 మలయ 3 సహ్య 4 శుక్తిమతి 5 ఋక్షవాన 6 వింధ్య 7 పారియాత్రాలు - భార

కులిక : కద్రువ సంతానం ఒక సర్పం - భార

కుల్యుడు : ఒక ఋషి వ్యాసుడి శిష్యగణంలోని వాడు - భాగ

కుళిందకుడు : చందనావతి నగరాధిపతి ఇతడికి సంతానం లేదు ఒకరోజు వేటకు వెళ్ళి అక్కడ వేలు తెగిపోయి ఏడుస్తున్న బాలుణ్ని చూసి తీసుకొనివచ్చి చంద్రహాసుడని పేరుపెట్టి పెంచి పెద్దచేశాడు - జై భా.

కువలయాపీడ(న)ం : కృష్ణుణ్ని చంపడానికి అతడి మీదకు తోలిన కంసుడి ఏనుగు కృష్ణుడు దీన్నీ, మావటీణ్ణీ కూడా సంహరిస్తాడు - భాగ

కువలయాశ్వుడు : శత్రుజిత్తు కొడుకు ఇతడి పేరు ఋతధ్వజుడు గాలవుడనే మునికి కువలయాశ్వాన్నిచ్చాడు కాబట్టి ఇతడి కీపేరు వచ్చింది పాతాళకేతుని సంహరించి మదాలసను వివాహమాడతాడు విక్రాంతుడు, సుబాహువు శత్రుమర్దనుడు, అలర్కుడు, కువలయాశ్వుడు ఇతడి కొడుకులు - మార్క.

కువలాశ్వుడు : బృహదశ్వుడి కొడుకు ఇతడే ధుంధుమారుడు

కువీరం : ఒక నది - భార

కుశద్వీపం : సప్తద్వీపాల్లో ఒకటి ఇది ముత్యాలకు ప్రసిద్ధి - దేశా జ్యోతిష్మంతుడు దీని అధిపతి ఇతడికి ఏడుగురు కొడుకులు ఇక్కడ దేవతలతోబాటు రాక్షస, మనుష్య గంధర్వ, కిన్నరులు కూడా నివసిస్తారు ఇక్కడ హరిమందిరం మొదలైన ఆరుపర్వతా లున్నాయి ఏడు నదు లున్నాయి కుశస్తంభ మనే పవిత్రక్షేత్ర ముంది - భాగ

కుశధార : ఒక నది పూర్వు లీనదినీటిని తాగేవారు - భార

కుశధ్వజుడు : 1 హంసధ్వజుడి కొడుకు ధర్మధ్వజు డితడి సోదరుడు కుశధ్వజుడి భార్య మాలావతి వేదవతి ఇతని కూతురు - బ్రవై 2 జనకుడి తమ్ముడు హ్రస్వరోముడి కొడుకు జనకుడు సుధన్వుణ్ని సంహరించి ఆ రాజ్యం ఇతడి కిచ్చాడు ఇతడి కూతురు ఊర్మిళ ఈమెను లక్ష్మణుడి కిచ్చి వివాహం చేశారు - రామా 3 వేదవతి తండ్రి - ఉరా

కుశనాభుడు : విదర్భ రాజు కుశికుడి కొడుకు ఇతడికి, ఘృతాచికి నూరుగురు కూతుళ్ళు పుట్టారు వీరిని వాయుదేవుడు కావాలంటుడి వీ రతణ్ని తిరస్కరిస్తారు వీరిని కందని అతడు శపిస్తాడు చూ తలపడి బ్రహ్మదత్తుడి స్పర్శవల్ల వీరు తిరిగి పాలు పొందుతారు ఇతడు చేసిన : ్యపుర.

యజ్ఞంవల్ల ఇతడికి గాధి పుడతాడు గాధి కొడుకే విశ్వామిత్రుడు - రామా

కుశప్లవ(న)ం : పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేసి మూడు రాత్రులు గడిపితే అశ్వమేధ యాగం చేసిన ఫలితం వస్తుంది కశ్యపుడి భార్య దితి ఇంద్రుడితో సమానమైన కొడుకు కావాలని తపస్సు చేసింది ఇంద్రుడు దితి గర్భంలో దూరి శిశువును ముక్కలు ముక్కలు చేసింది ఇక్కడే - భాగ/వా రామా

కుశబిందువు : భారతదేశంలోని ఒక నగర ప్రాంతం - భార

కుశంబీర : ఒక నది పూర్వు లీనది నీటిని తాగేవారు - భార

కుశవతి : దేవలోకంలో ఒక పట్టణం దేవత లిక్కడ మంత్రయజ్ఞం నిర్వహించారు అగస్త్యుడు కుబేరుణ్ని మణిమంతుణ్ని శపించిం దీసందర్భంలోనే - భార

కుశవానం మానస సరోవరం దగ్గర ఉన్న ఉజ్జానక సరస్సులోని లోతైన ప్రాంతం - భార

కుశలవులు : సీతారాముల కొడుకులు సీత గర్భిణీగా ఉన్నపుడు శ్రీరాము డామెను అరణ్యంలో వదిలి వెయ్యడంవల్ల అడవిలో జన్మించిన వీరికి పేరుపెట్టడం విద్యాబుద్ధులు నేర్పించడం వంటివి వాల్మీకే చేశాడు శ్రీరాముడు చేస్తున్న అశ్వమేధ యాగానికి వాల్మీకి కుశలవుల్ని తీసుకవెళ్తాడు అక్కడ వారిచేత రామాయణగానం చేయిస్తాడు వీరిని చూసి దుఃఖిస్తున్న రాముడితో వాల్మీకి విషయమంతా చెబుతాడు రాముడు వీరికి రాజ్యం అప్పగిస్తాడు - రామా

కుశస్తంభం : కుశద్వీపంలోని పవిత్రక్షేత్రం ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది చూ కుశద్వీపం

కుశస్థలి/కుశావతి : ద్వారకాపురి పూర్వ నామం దీన్ని మొదట రైవతుడు నిర్మించాడు - భాగ శ్రీరాముడి కొడుకు కుశుడు నిర్మించిన పట్టణం జరాసంధుడు మధురానగరాన్ని కాల్చిన తర్వాత కృష్ణ డీనగరంలో కాపురమున్నాడు

కుశాగ్రుడు : కురువంశస్థుడు బృహద్రథుడి కొడుకు జరాసంధుడి సోదరుడు

కుశాద్యం : భారతదేశంలోని ఒక రాజ్యం - భార

కుశాంబుడు : 1 కుశుడి కొడుకు ఇతడి కుమారుడు గాధి ఇతడు కౌశాంబి పట్టణానికి రాజయ్యాడు - భాగ 2 ఉపరిచరవసువు మూడో కొడుకు ఇతణ్ని మణివాహుడనీ పిలుస్తారు

కుశాలం : క్రౌంచపర్వతానికి దగ్గరున్న ఒక పవిత్ర స్థలం - భార

కుశాల్య : భారతదేశంలోని ఒక పవిత్రస్థలం - భార

కుశావర్తం : భారతవర్షంలోని ఒక పవిత్రస్థలం - భార

కుశావర్తుడు : ఋషభుడి కొడుకు ఇతడికి పందొమ్మిదిమంది సోదరులు - భాగ

కుశాశ్వుడు : ఇక్ష్వాకు వంశం వాడైన సహదేవుడి కొడుకు ఇతడి కొడుకు సోమదత్తుడు - రామా

కుశికుడు : 1 ఒక రాజు ఇతడి వంశంలో భృగువంశం కలుస్తుందని విన్న చ్యవనుడు దాని కిష్టపడక కుశికవంశ నిర్మూలనం చెయ్యదల్చుకొని ఎన్నో తిప్పలు పెడతాడు కానీ వాటన్ని టిని ఓర్చుకొన్నందువల్ల సంతోషించి వరాలిచ్చి వెళ్తాడు 2 పాముకాటువల్ల మరణించిన ప్రమద్వరని చూడటానికి వచ్చిన ముని 3 జహ్నుడి మనమడైన పల్లవుడి కొడుకు ఇతడి కొడుకే గాధి భార

కుశికాశ్రమం కౌశీనది తీరానున్న ఒక ఆశ్రమం ఇక్కడే కుశికుడు నివసించాడు - భార

కుశీదం • డబ్బును వడ్డీ కివ్వటమని ఈ మాటకర్థం వ్యవసాయం వాణిజ్యం పశుపోషణంతోబాటు అత్యవసర పరిస్థితుల్లో ఇదికూడా బ్రాహ్మణుడు చేయదగ్గ వృత్తి - అగ్ని

కుశీదుడు : ఒక ముని వ్యాసుడి శిష్యగణంలోని వాడు - భాగ

కుశీలవుడు : మైత్రేయుడి తండ్రి

కుశుడు • 1 క్షత్రవృద్ధుడి రెండో కొడుకు ఇతడి కొడుకు ప్రీతి ప్రీతి కొడుకు సంజయుడు - భాగ. 2 పూరుడి మనమడైన అజుడి కొడుకు - భాగ. 3 సుహోత్రుడి కొడుకు కృత్స్నమదుడి సోదరుడు - భాగ 4 ఒక ముని వసువు ఆధూర్తరజసుడు కుశాంబుడు కుశనాభుడు ఇతడి కొడుకులు 5 సీతారాముల కొడుకు లవుడి సోదరుడు ఇతడి పేరుతోనే కుశస్థలి అనే పట్టణాన్ని నిర్మించారు అర్థశాస్త్రవేత్తలలో అగ్రగణ్యుడు ఇంద్రుడికి సహాయంగా దుర్జయుడనే రాక్షసుడి మీదకు యుద్ధానికి పోయి వాణ్ని చంపి వాడిచేతిలో మరణిస్తాడు - రఘు

కుశేశయం కుశద్వీపంలోని ఆరు పర్వతాల్లో ఒకటి - భార

కుసుంబుడు కురు వంశస్థుడు ఉపరిచర వసువు కొడుకు

కుసుంభపర్వతం . మహామేరువుకు దగ్గరున్న ఒక పర్వతం - దేభా

కుసుంభి . ద్వారక దగ్గరున్న అరణ్యం - భార

కుసుమ పురం : పాటలీపుత్రానికి మరోపేరు

కుసుమ శ్రేష్ఠి • కన్యకాంబ తండ్రి తన ఇంటికి విష్ణువర్ధనుడనే రాజును తీసుకొనివచ్చి సత్కరిస్తాడు రాజితడి కూతుర్ని మోహిస్తాడు రాజు బలవంత పెడితే మొదట అంగీకరించి తర్వాత అందరితో అగ్నిప్రవేశం చేస్తాడు ఇతడు పూర్వజన్మలో నలకూబరుడు తాను చెయ్యమన్న యుద్ధం చెయ్యనందుకు బ్రహ్మ ఇతణ్ని వైశ్యుడుగా పుట్టమని శపిస్తాడు - కన్య

కుసుముడు • ధాత స్కందుడి కిచ్చిన ఐదుగురు అనుచరుల్లో ఒకడు - భార

కుసుమేషువు చూ మన్మథుడు

కుస్తుంబురుడు : కుబేరుడి సభలోని ఒక రాక్షసుడు - భార

కుహరుడు : కళింగాధిపతి క్రోధవశుడి అంశతో జన్మించాడు - భార

కుహుడు • సౌవీర రాజకుమారుడు ఇతడు జయద్రథుడి అనుచరుడు - భార

కుహువు • ప్రజాపతులలో ఒకడైన అంగిరసుడి కూతురు స్మృతి అంగిరసులకు సినీవాలి కుహు రాక అనుమతి అనే కూతుళ్ళు పుడతారు - విష్ణుపురాణం

కుహూదేవి . ధాత భార్యలలో ఒకతె

కూటుడు ధనుర్యాగాన్ని చూడటానికి బలరామకృష్ణులు మధురకు వచ్చినపుడు వారిని వధించడానికి కంసుడు నియమించిన మల్లయోధులలో ఒకడు - భాగ

కూర్చాముఖుడు బ్రహ్మవాదులయిన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు - భార

కూర్మపురాణం : పద్దెనిమిది పురాణాల్లో ఒకటి చూ పురాణాల

కూర్మావతారం • దేవదానవులు సముద్రమథనం చేస్తున్నారు కొంతకాలం తర్వాత పర్వతం సముద్రంలో కూలింది అపుడు దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించగా ఆతడు కూర్మమై మందర పర్వతం అడుగున చేరి దాన్ని పైకెత్తుతాడు - భాగ.

కూష్మాండకం . ప్రసిద్ధమైన ఒక సర్పం భార

కృకణేయుడు : మిశ్రకేశి రౌద్రాశ్వుల కొడుకు - భార

కృతకుడు : యదువంశంవాడు. వసుదేవుడి కొడుకు.

కృతకృత్యుడు : త్రికకుత్తుడి కొడుకు.

కృతక్షణుడు : విదేహ దేశపు రాజు. ధర్మరాజుకు పధ్నాలుగువేలఅశ్వాల నిస్తాడు.-భార.

కృతఘ్నుడు : చూ. ధనశర్మ.

కృతచేతసుడు : ఒక రుషి. - భార.

కృతద్యుతి : చిత్రకేతువనే రాజు పెద్దభార్య. ఈమెకు సంతానం లేకపోవడంతో రాజు పుత్రకామేష్టి చేసి యజ్ఞశేష మీమెకు ఇస్తాడు. దాంతో ఈమెకు సంతానం కలుగుతుంది. దీన్ని సహించలేక సవతులు ఈమె కొడుక్కి విషం పెట్టి చంపుతారు. - భాగ.

కృతధ్వజుడు : జనక వంశపు రాజు.

కృతపర్వుడు : యాదవ వంశపు రాజు.

కృతప్రవణుడు : ఒక రుషి. పరశురాముడి అనుచరుడు.

కృతమాల : మహావిష్ణువు మొదటిసారి మత్స్యావతారం ఎత్తినపుడు దీంట్లోనే ఉన్నాడు. చూ. మత్స్యావతారం.

కృతయుగం : యుగాలు నాలుగు. కృతయుగం మొదటిది. త్రేతాయుగం, ద్వాపరయుగం, కలి యుగం మిగిలినవి. కృతయుగంలో ప్రజలు నీతిమంతులుగా ఉంటారు. దీన్నే సత్యయుగ మనీ అంటారు.

కృతవర్మ : హృదికుడి కొడుకు. దేవమీఢుడి తమ్ముడు. భోజదేశాధిపతి. దుర్యోధనుడి స్నేహితుడు. సరస్సులో దాగి ఉన్న దుర్యోధనుడి దగ్గరకుపోయి అతణ్ణి ఓదారుస్తాడు. రాత్రిపూట పాండవేయుల్ని సంహరిస్తానని అశ్వత్థామ ఇతడితో కూడా చెప్తాడు.

కృతవాక్కు : ధర్మరాజును అభిమానించే ఒక రుషి. - భార.

కృతవీర్యుడు : ధనికుడి కొడుకు. కార్తవీర్యార్జునుడి తండ్రి. ఇతడి కుమార్తె భానుమతిని అహంయాతి వివాహమాడతాడు. - భార.

కృతవేగుడు : రాజర్షి. యమసభలో సభ్యుడు. - భార.

కృతశౌచం : కురుక్షేత్రంలోని ఒక పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే పుండరీక యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

కృతశ్రముడు : ఒక రుషి. శరీరత్యాగం చేసి స్వర్గాన్ని పొందుతాడు. - భార.

కృతాగ్ని : యదువంశపు రాజు. ఇతడు కార్తవీర్యార్జునుడి తండ్రి కృతవీర్యుడి సోదరుడు. కృతవర్మ, కృతౌజసులు కూడా ఇతడి సోదరులే. కృతౌజసుణ్ణి కృతాయువనీ అంటారు.

కృతాంతుడు : చూ. యముడు.

కృతాయువు : అరిష్టనేమి కొడుకు. కృతాగ్ని సోదరుడు.

కృతాశ్వుడు/కృశాశ్వుడు : 1. దక్షప్రజాపతి అల్లుడు. దక్షుడి అరవైమంది కూతుళ్ళలో ఇద్దరు కూతుళ్ళను ఇతడు వివాహం చేసుకున్నాడు. - దేవీ.భా. 2. బర్హిణాశ్వుడి కొడుకు. యువనాశ్వకుడి తండ్రితాత. - భాగ.

కృతి : 1. వేదవ్యాసుడి శిష్యవర్గానికి సంబంధించినవాడు. హిరణ్యనాభుడి శిష్యుడు. సామవేదంలో ఇరవై సంహితలు కూర్చాడు. - విష్ణు. 2. సన్నతమంతుడి కొడుకు. - పు.నా. 3. యముడి సభలోని ఒక రాజర్షి. - భార. 4. ఒక విశ్వదేవుడు. - భార. 5. విష్ణుమూర్తి నామాంతరం. - భార. 6. ధర్మరాజుకు వంద ఏనుగులు బహూకరించిన శూకరదేశరాజు. 7. నహుషుడి కొడుకు. 8. చ్యవనుడి కొడుకు. 9. బహులాశ్వుడి కొడుకు.

కృతిమంతుడు : యమీనరుడి కొడుకు.

కృతుడు : 1. జనక వంశపు రాజు. విజయుడి కొడుకు. శునకుడి తండ్రి. - భాగ. ఇతడికి ఏడుగురు అందమైన కూతుళ్ళున్నారు. శరీర

త్యాగం చేసి మోక్షాన్ని పొందుతారు. - కథాసరి. 2. ఒక విశ్వదేవుడు. - భార.

కృతేయువు : అంగవంశపు రాజు.

కృతౌజసుడు : చూ. కృతాగ్ని.

కృత్తిక : ఒక నక్షత్రం. చూ. అగ్నిదైవత్యం.

కృత్తికలు : 1. సుబ్రహ్మణ్య (కుమార) స్వామికి పాలివ్వడానికి దేవతలు నియోగించిన ఆరుగురు స్త్రీలు. కుమారస్వామికి ఆరుముఖా లుండటానికి కారణం ఇదే అని కొన్ని పురాణాలు చెబుతున్నాయి. కొన్ని పురాణాలు పార్వతే ఈ ఆరురూపాలు ధరించిందని చెబుతున్నాయి. - రామా. 2. పవిత్ర ప్రదేశం. ఇక్కడ స్నానం చేసిన వారికి అతిరాత్ర యజ్ఞం చేసిన ఫలితం కలుగుతుంది.

కృత్తికాశ్రమం : ఒక పవిత్ర క్షేత్రం. ఇక్కడ స్నానం చేసి పితృదేవతల్ని ఆరాధిస్తే పాపరహితు లౌతారు. - భార.

కృత్తికాంగారకం : పవిత్రక్షేత్రం. ఇక్కడ స్నానం చేసి రెండువారాలు ఉపవసిస్తే పాపరహితు లౌతారు. - భార.

కృత్తివాసేశ్వరుడు : కాశిలోని ఒక శివలింగం. కాశీకి వచ్చే భక్తుల్ని ఒక రాక్షసుడు గజరూపంలో బాధిస్తుంటే శివుడు వాణ్ణి చంపి వాడి చర్మాన్ని ధరించాడు. అందువల్ల శివుడి కాపేరు వచ్చింది. - లింగ.

కృత్య : రాక్షసి. ఇది మగరూపంలో కూడా కనిపిస్తుంటుంది. అశ్వనీదేవతలకు సోమరసాన్ని ప్పించడానికి ఇంద్రుణ్ణి భయపెట్టాలని చ్యవనుడు దీన్ని సృష్టిస్తాడు. అప్పుడు దీనిపేరు మదనుడు. దుర్వాసు డొకసారి కృత్యను అంబరీషుడి మీదకు ప్రయోగిస్తాడు. అప్పుడు సుదర్శనచక్రం దాన్ని సంహరిస్తుంది.-భాగ.

కృత్వి : ఈమెనే కీర్తిమతి అనీ అంటారు. శుకుడి కూతురు. అణుహు డీమెను వివాహ మాడతాడు. వీరి కొడుకు బ్రహ్మదత్తుడు.

కృత్స్నమదుడు : సుహోత్రుడి కొడుకు. శునకుడి తండ్రి.

కృథుడు : విదర్భుడి కొడుకు.

కృపావతి : ఒక గోరువంక. కుక్కలు తరమగా కిందపడింది. దానిని సురథుడనే రాజర్షి కాపాడాడు. అతడి అంగయష్టి వల్ల కుమారిక జన్మించింది. ఆమెకు సురథుడు కృపావతి అని పేరుపెట్టారు. ఈమె చెలికత్తెతో కూడి వశిష్ఠుడి ఆశ్రమం దగ్గర ఆడుకొంటుంటే వీరి అల్లరికి కోపం వచ్చి వశిష్ఠు డీమెను వైశ్యబాలికవై జన్మించమని శపించాడు. ఈమే సుప్రభగా జన్మించింది. - మార్క.

కృపి : కృపాచార్యుడి చెల్లెలు. శరద్వంతుడి కూతురు. శరద్వంతుడి తపస్సు భంగం చెయ్యడానికి ఇంద్రు డొక అప్సరసను పంపి స్తాడు. ఆమెను చూసి ఇతడికి రేతఃపతన మౌతుంది. అది శరస్తంభంలో రెండు రకాలుగా పడి పెరిగింది. అందులోంచే కృపుడు, కృపి పుట్టారు. వేటకు వచ్చిన శంతనుడు వీళ్ళను చూసి జాలిపడి పెంచాడు. ఈమెను ద్రోణుడి కిచ్చి వివాహం చేశారు. ఈమె కుమారుడు అశ్వత్థామ. - భార.

కృపీటజన్ముడు : ఉదకం నుంచి జన్మించిన వాడని అర్థం. అగ్ని, చంద్రుడు.

కృపీటయోని : చూ. కృపీటజన్ముడు.

కృపుడు : 1. సుచ్ఛాయాశిష్టుల కొడుకు. - మత్స్య. 2. శరద్వంతుడి కొడుకు. వీరిని శంతనుడు పెంచుతాడు. శరద్వంతుడు శంతనుడి దగ్గరకు వచ్చి వీళ్ళు తన సంతానమని చెప్పి కృపుడికి ఉపనయనంచేసి ధనుర్వేదం నేర్పిస్తాడు. భీష్ముడు కృపుణ్ణే పిలిపించి ధర్మజాదులకు విలువిద్య నేర్పించమంటాడు. మానసికంగా పాండవపక్షపాతి. అర్జునుడి చేతిలో ఓడి పోతారు. చివరకు ధృతరాష్ట్రుడితోబాటు అడవులకు వెళ్ళి తపస్సు చేసుకుంటాడు. - భార.

కృమి : 1. అంగవంశపు రాజు. కృమి, ఉశీనరుల కొడుకు. – అగ్ని. 2. ఉశీనరుడి భార్య. 3. ఒక క్షత్రియ వంశం. – భార. 4. ఒక నది. – భార.

కృమిభోజనం : ఇరవైఎనిమిది నరకాల్లో ఒకటి.

కృశకుడు : కశ్యప వంశంలో జన్మించిన సర్పం. – భార.

కృశద్రథుడు : శిబి సోదరుడు తితిక్షుడి కొడుకు. – భాగ.

కృశానుడు : కుత్సుడు చేసే యజ్ఞంలో సోమరసానికి కాపలాకాసే ముని. – ఋగ్వేదం.

కృశానురేతుడు : శివుడు.

కృశానువు : అగ్ని.

కృశాశ్వుడు : 1. విశ్వామిత్రుడి అస్త్రగురువు. 2. కృశాశ్వుడనే ప్రజాపతి జయ, సుప్రభ అనేవారిని వివాహమాడతాడు. వారికి చెరి యాభై మంది కొడుకులు పుడతారు. వారు 'సంహార' మనే పేరుగల బాణాలు. విశ్వామిత్రుడు తపోమహిమవల్ల వారిని నిజమైన కొడుకులుగా మారుస్తాడు. వీటినే విశ్వామిత్రుడు రామలక్ష్మణుల కిస్తాడు. – రామా. 3. సూర్యవంశపు రాజు. 4. సహదేవుడి కొడుకు. ఇతడి కొడుకు సోమదత్తుడు. – భాగ.

కృశుడు : 1. శృంగి స్నేహితుడు. ధర్మరక్షణకు అనేక త్యాగాలుచేసి శరీరాన్ని కృశింప చేసుకుంటాడు. అందుకనే అతణ్ని కృశుడన్నారు. శమీకుడి మెడపై సర్పశవాన్ని వేసింది పరీక్షిత్తేనని ఇతడే శృంగితో చెబుతాడు. – భార. 2. ఐరావత వంశంలో పుట్టిన సర్పం. జనమేజయుడి యజ్ఞంలో ఇది బూడిదైపోతుంది. భాగ. 3. దివ్యశక్తులున్న ఒక ముని. అంపశయ్య మీదున్న భీష్ముణ్ని దర్శించినవారిలో ఇతడూఉన్నాడు.–భార.

కృషీవలుడు : ఇంద్ర సభలోని ఒక ఋషి. – భార.

కృషేయుడు : పూరు వంశంలో జన్మించిన రాజు. చూ. పూరువంశం.

కృష్ణ : 1. ద్రౌపది నామాంతరం. 2. దక్షిణభారతదేశంలో ఒక నది. 3. దుర్గ నామాంతరం. 4. స్కందదేవుడి సేవకురాలు. 5. పరావసుడి భార్య. రైభ్యుడి కోడలు. రైభ్యుడి దగ్గర చదివే నవక్రీతు డీమెను కామిస్తాడు: అతడు శపిస్తాడేమోనని భయపడి ఈ విషయం రైభ్యుడికి చెబుతుంది. అతడు నవక్రీతుణ్ని చంపిస్తాడు. – భార.

కృష్ణకర్ణి : స్కందదేవుడి అనుచరి. – భార.

కృష్ణకేశుడు : స్కందదేవుడి యోధుడు. – భార.

కృష్ణ జయంతి : శ్రావణ బహుళ అష్టమి. ఈ రోజున విష్ణువు కృష్ణావతారం ఎత్తినందువల్ల జనులు దీన్నో పుణ్యదినంగా భావించి వ్రతంగా ఆచరిస్తుంటారు.

కృష్ణదేవి : కృష్ణానది పేరు.

కృష్ణదేవుడు : చూ. దీననాథుడు.

కృష్ణద్వైపాయనుడు : సత్యవతీ పరాశరుల కొడుకు. ఇతణ్నే వ్యాసుడంటారు. సద్యోయౌవనుడు. ఎప్పుడు కోరితే అప్పుడు వస్తానని తల్లికి వరమిచ్చి వెళ్తాడు. శంతనుడి వంశం నిలపడానికి ఆమె వ్యాసుణ్ని స్మరిస్తుంది. అంబిక, అంబాలికలకు ధృతరాష్ట్ర పాండురాజు లితడివల్లే జన్మిస్తారు. ధర్మరాజుచేత రాజసూయం చేయిస్తాడు. ఒక కీటకానికి కీటకత్వం పోగొడతాడు. వేదాలు ఒకటిగా ఉన్నపుడు పైల, వైశంపాయన, సుమంత, జైమినులతో చతుర్వేదాల్ని ఏర్పరుస్తాడు. జనమేజయుడికి భారతకథ తెలపడానికి వైశంపాయనుణ్ని పంపిస్తాడు. శుకరూపంలో ఉన్న ఊర్వశికి, ఇతడికి పుట్టినవాడే శుకుడు. శుకుడి కితడు బ్రహ్మవిద్య నేర్పించాడు – భార.

కృష్ణపర్వతం : కుశద్వీపంలోని పర్వతం విష్ణువుకు ప్రీతిపాత్రమైనది - భార

కృష్ణవర్త్మ్మడు : అగ్ని పేరు ఆస్తీకుడి సర్పయాగంలో అగ్ని వీపేరుతో పిల్చారు - భార

కృష్ణవేణి : దక్షిణ భారతదేశంలో పవిత్రమైన నది ఇక్కడ స్నానం చేస్తే పూర్వజన్మస్మృతి వస్తుంది అగ్ని ఉద్భవించిం దిక్కడే - భార

కృష్ణాంగన : నైరృతుడి రాజధాని

కృష్ణాంజనం అష్టదిక్పాలకుల్లోని నిర్ర్తి రాజధాని - దేభా

కృష్ణాత్రేయుడు . రుషి ఆయుర్వేదం మొత్తాన్ని నేర్చుకున్నాడు - భార

కృష్ణానుభౌతికుడు · ఒక రుషి భీష్ముడు అంపశయ్య మీద ఉన్నపుడు దర్శిస్తాడు - భార

కృష్ణుడు . 1 దేవకీవసుదేవుల కొడుకు చిన్న తనంలోనే తనను సంహరించడానికి కంసుడు పంపిన తృణావర్త పూతన ధేనుకాసుర బకాసుర శకటాసుర కేశివ్యోమాసురాదులను అవలీలగా చంపాడు నలకూబర మణిగ్రీవులు చెట్లరూపంలో ఉంటే శాపవిమోచనం కలిగి స్తాడు యశోదకు నోటిలో పధ్నాలుగు లోకాలు చూపి తన శక్తిని తెల్పుతాడు కంసుణ్ని సంహ రిస్తాడు రుక్మిణిని వివాహం చేసుకుంటాడు జాంబవంతుడితో యుద్ధం చేసి శ్యమంతక మణిని సత్రాజిత్తుకిచ్చి సత్యభామను వివాహం చేసుకుంటాడు ఇతడు కాళింది మిత్రవింద భద్ర నాగ్నజితి లక్షణ అనే వారితోపాటు పదహారువేలమంది గోపికలతో క్రీడిస్తుండేవాడు ద్రౌపదీ స్వయంవరంలో పాండవులను కలుసు కుంటాడు శిశుపాల దంతవక్త్రు నరకాసురులను సంహరిస్తాడు ఇంద్రుణ్ని ఓడించి పారిజాతం తెచ్చి సత్యభామ కిస్తాడు పాండవులను పరా భవించదలచిన దుర్వాసుడికీ ఆతడి శిష్యులకూ కడుపునింపటానికి ద్రౌపదికి అక్షయపాత్రనిస్తాడు కురుపాండవుల మధ్య సంధిప్రయత్నంచేసి కౌరవు లకు విశ్వరూపం ప్రదర్శిస్తాడు భారతయుద్ధంలో అర్జునుడి రథసారథిగా గీతోపదేశంచేసి గెలిపి స్తాడు తపస్సుకని అడవిలో ఉండి అక్కడ జరుడనే బోయవాడి చేతిలో మరణిస్తాడు దామోదరుడు కన్నడు శ్రీకృష్ణుడు మొదలైన పేర్లతో పిలుస్తారు 2 ఒకముని దేవకి కొడుకు ఘోరుడనే ముని శిష్యుడు - ఛాన్దో 3 ఆంధ్రరాజు వృషలుడి తమ్ముడు శతకర్ణుడి తండ్రి - భాగ.

కేకటుడు : సంకటుడి కొడుకు ఇతడికి దుర్గాభిమాన దేవతలు పుట్టారు

కేకయ రాజు : 1 కేకయ రాజు ధర్మంగా రాజ్యం పరిపాలిస్తుండేవాడు ఇతణ్ని ఒక రోజు ఒక రాక్షసుడు పట్టుకుంటాడు నా రాజ్యంలో ఎవరూ ధర్మం తప్పకపోయినా నువ్వు నన్నెందుకు పట్టుకున్నా వంటాడు ఈ రకంగా వర్ణరక్షణం చేసే రాజుకు ఎప్పటికీ కీడు కలగదని చెప్పడానికే పట్టుకున్నానని చెప్పి రాక్షసుడు వెళ్ళిపోతాడు - భార 2 కైకేయి తండ్రి సిద్ధుడి వరంవల్ల మృగాల భాష ఇతడికి తెలుస్తుంది ఒకరోజు చీమల సంభాషణ విని నవ్వుతాడు ఎందుకు నవ్వా వంటుంది భార్య ఇది చెబితే తనకు మరణం సంభవిస్తుంది కాబట్టి చెప్పనంటాడు - రామా

కేకయుడు · సూర్యవంశపు రాజు ఇద్దరు మాళవ రాజకుమారికల్ని వివాహమాడతాడు వీరికి వరుసగా కీచక ఉపకీచకులు పుడతారు రెండోభార్యకు సుదేష్ణ (కైకేయి) కూడా పుడు తుంది ఈ సుదేష్ణ విరాటరాజు మత్స్యుణ్ని వివాహమాడుతుంది - భార

కేకరలోహితం చ్యవనుణ్ని పాతాళానికి తీసుక వెళ్ళిన సర్పం - వామన పురాణం

కేతకి · మొగలి పువ్వు ఇది పూజకు పనికిరాదు శివలింగం ఆద్యంతాలను కనుక్కొనే

సందర్భంలో బ్రహ్మ తాను మొదలు చూసి వచ్చానని విష్ణువుతో చెప్తాడు ఈ పుష్పం కూడా బ్రహ్మ కనుకూలంగా తప్పుడు సాక్ష్యం చెప్తుంది శివుడు కోపించి దీన్ని పూజార్హం కాకూడదని శపిస్తాడు

కేతుమంతం : ద్వారకలోని ఒక ప్రాంతం కృష్ణుడి భార్య సుదత్త ఇక్కడే నివసించేది

కేతుమంతుడు : 1 ఒక రాక్షసుడు 2 ధర్మరాజు సభలోని రాజు ఇతణ్ని భీముడు సంహరిస్తాడు 3 కళింగదేశ రాజు శ్రుతాయువు కొడుకు 4 అంబరీషుడి కొడుకు హరి గురించి తపస్సు చెయ్యడాని కడవులకు వెళ్ళాడు - భాగ 5 ధన్వంతరి కొడుకు భానురథుడి తండ్రి - భాగ 6 పాండవపక్షాన పోరాడిన ఒక రాజు 7 దక్షిణ దిక్పతి - అగ్నిపురాణం 8 ఏకలవ్యుడి కొడుకు దుర్యోధనుడి పక్షాన పోరాడి భీముడి చేతిలో మరణిస్తాడు

కేతుమతి . సుమాలి భార్య

కేతుమాల జంబూద్వీపంలో ఒక పవిత్రప్రదేశం

కేతుమాలుడు 1 అగ్నీధ్రుడి కొడుకు జంబూద్వీపంలో ఒక వర్షాన్ని పాలించాడు 2 ప్రియవ్రతుడి మనవడు

కేతురథుడు : కాశ్యుని వంశస్థుడు కేతుమంతుడి కొడుకు భగీరథుడి తండ్రి

కేతువర్మ . త్రిగర్త దేశాధిపతి సూర్యవర్మ సోదరుడు ధర్మరాజాదులు అశ్వమేధయాగం చేస్తున్న సందర్భంలో యాగాశ్వాన్ని వదులుతారు దాని వెనకాల వెళ్ళిన అర్జునుడికి సహాయంగా కేతువర్మ కూడా వెళ్తాడు - భార

కేతువు · 1 విప్రచిత్తికీ సింహికకు కొడుకు - పురా 2 అగ్నికీ వికేశికీ పుట్టినవాడు 3 శివుడి నామాంతరం - భార 4 భరతవంశపు రాజు - భాగ

కేతుశృంగుడు ప్రాచీన భారతదేశపు రాజు - భార

కేదారం 1 హిమాలయ పర్వతాల్లో ఒక శిఖరం అక్కడ ఒక శివలింగం ఉంది 2 కురుక్షేత్రంలోని పవిత్ర స్థలం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి ఇక్కడ ఉంది -భార

కేదారేశ్వరవ్రతం . ఆశ్వయుజ బహుళ చతుర్దశిన ముత్తైదువలు భర్త అనుగ్రహం కోరి చేసే వ్రతం చూ అర్ధనారీశ్వరి

కేదారేశ్వరుడు · ఒక శివమూర్తి చూ అర్ధనారీశ్వరి

కేరకులు · దక్షిణ భారతంలోని ఒక ప్రాచీన ప్రాంతం ప్రజలు మాద్రి కొడుకు సహదేవుడు కేరకుల్ని కేరళుల్ని జయిస్తాడు - భార

కేరళ ఇండియాకు నైరుతి మూలనున్న చిన్న దేశం ఒకసారి ఇది సముద్రంలో మునిగిపోతుంది కాని పరశురాముడి వల్ల తిరిగి బైటికి వస్తుంది దీన్నే శూర్పారకమనీ అంటారు - బ్రహ్మం యదువు సోదరుడైన తుర్వసుడి వంశంలో గాంధారుడనే రాజు జన్మించాడు ఇతడి నుంచే గాంధార కేరళ చోళ పాండ్యాది కుటుంబాలు జన్మించాయి - అగ్ని

కేరళుడు . మరుత్తు వంశపు రాజు సుధృతి కొడుకైన నరుడి కొడుకు ఇతడు పాలించిందే కేరళదేశం ఇతడి కొడుకు బంధుమంతుడు - విష్ణు

కేవలం భారతదేశంలో ఒక పట్టణం కర్ణుడు దీన్ని జయిస్తాడు - భార

కేవలుడు సాధృతేయుడి కొడుకు ఇతడి కొడుకు బంధుమంతుడు - భాగ

కేశయంత్రి : స్కందుడి అనుచరుడు - భార

కేశవుడు కేశి అనే రాక్షసుణ్ని సంహరించాడు కాబట్టి కృష్ణుణ్నే కేశవుడంటారని నారదుడన్నాడు - విష్ణు

కేశి : 1 ఒక రాక్షసుడు ఇంద్రుడితో పోరాడి ఓడిపోతాడు విష్ణువుకు కేశికి మధ్య పదమూడు రోజులు భీకరయుద్ధం జరుగుతుంది - భార 2 కంసుడి అనుచరుడు శ్రీకృష్ణుణ్ణి చంపడానికి అశ్వరూపంలో గోకులానికి వెళ్ళి కృష్ణుడి చేతిలోనే మరణిస్తాడు ఇతణ్ణి సంహరించినందుకే కృష్ణుడికి కేశవుడనే పేరువచ్చింది - విష్ణు 3 వసుదేవుడి కొడుకు కౌసల్య ఇతని తల్లి - భాగవద్గీత

కేశిధ్వజుడు : కృతధ్వజుడి కొడుకు తండ్రి సోదరుడైన ఖాండిక్యుడితో యుద్ధం చేసి అతడి రాజ్యం లాక్కున్నాడు ఇతడి యాగధేనువును పులి మింగుతుంది దానికి పరిహారాన్ని చెప్పమని అందర్నీ అడుగుతాడు వారు అది ఖాండిక్యుడికే తెలుసంటారు ఇతడు అడగంగానే ఖాండిక్యుడు పరిష్కారం చెబుతాడు సంప్రీతుడైన కేశిధ్వజుడు గురుకట్నంగా ఏం కావాలని అడిగితే ఖాండిక్యుడు యోగవిద్యను నేర్పమంటాడు - విష్ణు

కేశిని 1 కశ్యపుడికి ప్రధకి పుట్టిన పన్నెండుమంది అప్సరసల్లో ఒకతె మిగతావాళ్ళు - అలంబుస మిశ్రకేశి విద్యుత్పర్ణ తిలోత్తమ అరుణ రక్షిత రంభ మనోరమ సురత సురజ సుప్రియ 2 అజమీఢుడి భార్య - అగ్ని 3 దమయంతి పరిచారిక రుతుపర్ణుడి సారధి బాహుకుడి వేషంలో నలుడు కుండిన పురం చేరుకున్నప్పుడు ఇతణ్ణి పరీక్షించడానికి వచ్చింది ఈమే - భార 4 పార్వతి సేవకురాలు - భార 5 సగరుడి భార్య అసమంజసుడి తల్లి - భార 6 సుధన్వుడి భార్య విరోచను డీమె కోసం యత్నించి విఫలుడౌతాడు

కేసరం శాకద్వీపంలోని ఒక పర్వతం దీనిమీది గాలి ఎప్పుడూ సువాసనతో ఉంటుంది - భార

కేసరి • ఒక వానరుడు ప్రభాస తీర్థంలో మునులను బాధిస్తున్న శంఖశబలాలనే ఏనుగుల్ని సంహరిస్తాడు భరద్వాజుడు మెచ్చుకొని ఇతడికి కేసరి అని పేరుపెట్టి వరం కోరుకొమ్మంటాడు కామరూపి బలాఢ్యుడు ఐన కొడుకు కావాలంటాడు ఇతడికి అంజనతో వివాహమైన తర్వాత వరప్రభావం వల్ల ఆంజనేయుడు పుడతాడు - రామా

కేసి : ఒక రాక్షసుడు అరిష్టనేమి కూతురు దేవసేనను ఎత్తుకొని పోతాడు ఆమె ఏడుస్తుంటే ఇంద్రుడువచ్చి ఇతణ్ణి సంహరించి ఆమెను రక్షిస్తాడు - భార

కైక • 1 అయోధ్యకు ఎదు రోజుల ప్రయాణం పట్టే కేకయదేశపు రాజు కూతురు దశరథుడి భార్య ఇంద్రుడికి సహాయంగా యుద్ధం చెయ్యడానికి వెళ్ళినప్పుడు దశరథుడు కైకేయినికూడా తనతో తీసుకొని వెళ్తాడు యుద్ధంలో దశరథుడి రథచక్రం సీల ఊడిపోతుంది చక్రం ఊడిరాకుండా కైకేయి తన బొటనవేలు అడ్డం పెడుతుంది దశరథుడు సంప్రీతుడై రెండు వరాలు కోరుకొమ్మంటాడు ఈమె తర్వాత కోరుకొంటానని చెప్పి మంథర దుర్బోధలకు లోనై రాముడు పధ్నాలుగేళ్ళు వనవాసం చెయ్యాలని భరతుడికి పట్టం కట్టాలని కోరుకుంటుంది దశరథుడు ప్రాణాలు విడుస్తాడు రాము దశ్వమేధం ముగించిన తర్వాత ఈమె ప్రాణం విడుస్తుంది - రామా 2 అజామీఢుడి భార్య 3 సుదేష్ణకు కైకేయి లనేపేరు కూడా ఉండేది

కైకసి : సుమాలి కూతురు విశ్రవసుడి భార్య రావణ కుంభకర్ణ విభీషణ శూర్పణఖల తల్లి - ఉరా

కైకేయి : అజమీఢుడి భార్యల్లో ఒకతె భార

కైటభుడు • మధు వనేవాడి సోదరుడు వీరిద్దర్నీ మధుకైటభులంటారు వీళ్ళు మహావిష్ణువు చెవులనుంచి పుట్టారు వెయ్యి సంవత్సరాల

దేవిని పూజించి అనేక వరాలు పొందు తారు. వేదాల్ని దొంగిలించారు. మహావిష్ణువు వీరిని మాయచేసి తొడలమీద కూచోపెట్టుకొని చంపుతాడు. వీరికి ధుంధువనే కొడుకున్నాడు. ఇతణ్ని చంపాడు కాబట్టి కువలయాశ్వుడికి ధుంధుమారుడనే పేరొచ్చింది. - భార.

కైటవం : భరతవర్షంలోని ఒక ప్రాంతం. - భార.

కైటవుడు : శకుని కొడుకు ఉలూకుడి మరొకపేరు.

కైలగిల : ఒక పట్టణం. ఇది సుమారు ఎనిమిది వందల సంవత్సరాలకు ముందు కొంకణానికి రాజధానిగా ఉండేది.

కైలాసకం : కశ్యపవంశానికి చెందిన సర్పం. - భార.

కైలాసం : మహామేరువుకు దక్షిణానున్న కైలాస, కరవీర పర్వతాల్లో ఒకటి. వ్యాసుడు, సగరుడు, భగీరథుడు మొ॥వారు దీన్ని దర్శించి అక్కడే తపస్సు చేసి వరాలు పొందారు. ఇది వందయోజనాల ఎత్తు ఉంది. దేవతలు రోజూ ఇక్కడకు వస్తుంటారు. పాండవులు కూడా దీన్ని దర్శించారు. - భార.

కైశికుడు : కృథ, కైశికులు జ్యామఘుడి మనమలు. విదర్భుడి కొడుకులు. జ్యామఘుడు యుద్ధంలో తెచ్చిన కన్యను విదర్భుడు వివాహమాడటం వల్ల వీరు జన్మించారు.

కైశికం : భరతవర్షంలోని ఒక ప్రాంతం. విదర్భరాజు భీష్మకుడు దీన్ని జయిస్తాడు. - భార.

కొంకణం : దక్షిణ భారతంలోని ప్రాచీన ప్రాంతం. - భార.

కొట్టువ : కొట్టువ అంటే ఆవలించడం. బ్రహ్మనుంచి వరాలు పొందిన తర్వాత వృత్రాసురుడు ఇంద్రుణ్ని మింగుతాడు. దేవతలందరూ బృహస్పతి సలహా ప్రకారం వృత్రాసురుడు ఆవలించేట్టు/నోరు తెరిచేట్టు చేస్తారు. నోరు తెరిచిన తర్వాత మూసుకోవడం అతడికి కష్టమౌతుంది. ఈ వ్యవధిలో ఇంద్రుడు బయటికి వస్తాడు.

కొమరసామి : కుమారస్వామి.

కొల్లగిరేయం : దక్షిణ భారతంలోని ప్రాచీన ప్రాంతం. అర్జునుడు దీన్ని జయిస్తాడు. - భార.

కొల్లవర్షం : మలయాళ శక సంవత్సరం. దీని ప్రారంభ విషయంలో అనేక వాద వివాదాలున్నాయి.

కోకనదుడు : 1. ఒక రాజు. ఇత దర్జునుణ్ని క్షమించమని కోరుతాడు. - భార. 2. స్కందదేవుడి యోధుడు. - భార.

కోకవకం : భారతంలోని ఒక ప్రాంతం. - భార.

కోకాముఖం : ఒక పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే పూర్వజన్మ గుర్తుకు వస్తుంది. - భార.

కోకిలకుడు : స్కందుడి అనుచరుడు. - భార.

కోకిలాదేవి : ద్రుపదుడి భార్య. - భార.

కోటర : 1. బాణాసురుడి తల్లి. దిగంబరిగా కృష్ణుడి ఎదుట నిలిచి కొడుకు ప్రాణాన్ని రక్షించుకుంటుంది. - భాగ. 2. స్కందుడి పరిచారిక. - భార.

కోటరకం : కశ్యపుడి వంశంలో జన్మించిన ఒకానొక సర్పం. - భార.

కోటికాస్యుడు : జయద్రథుడి అనుచరుడు. పాండవులు కామ్యకవనంలో ఉన్నపుడు ఒంటరిగా ఉన్న పాంచాలి దగ్గరకు జయద్రథుడు కోటికాస్యుణ్ని పంపిస్తాడు. ఇతడు సురథుడి కొడుకు. భీము డితణ్ని సంహరిస్తాడు. - భార.

కోటితీర్థం : ఒక పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

కోటీశం : వాసుకి వంశంలో జన్మించిన ఒక సర్పం. - భార.

కోపవేగుడు : ఒక రుషి. ధర్మరాజుకు సహాయం/సేవ చేస్తాడు. - భార.

కోలగిరి : దక్షిణ భారతదేశంలోని ఒక పర్వతం. సహదేవుడు ఈ ప్రాంత ప్రజల్ని జయిస్తాడు. - భార.

కోలశ్వాపి : కేరళలోని ఒక రాజవంశం.

కోలాహలం : ఒక పర్వతం. హిమవంతుడి కొడుకు. శుక్తిమతి అనే నదిని కామిస్తాడు. వీరికి వసుపదుడు, గిరిక పుడతారు. శుక్తిమతీ ప్రవాహానికి అడ్డుగా ఉన్నందున దీన్ని వసురాజు కాలితో తన్ని మార్గం చేశాడు. - భార.

కోలాహలుడు : రాక్షసుడు. దేవదానవుల యుద్ధంలో మాల్యవంతుణ్ని ఎదుర్కొని మరణిస్తాడు. - పద్మ. పు.

కోలిక/కోకిల : ఒక ఎలుక పేరు. ధృతరాష్ట్రుడికి నారదుడు చెప్పిన బిడాలోపాఖ్యానంలోని పాత్ర. గంగానదీ తీరంలో ఒక పిల్లి తపస్సు చేస్తుండేది. కొన్నాళ్ళకు పక్షులు, ఎలుకలు దాన్ని నమ్మి దగ్గరగా వస్తుండేవి. అవి పిల్లిని తమ నాయకుడిగా చేసుకున్నాయి. పిల్లి రోజుకో ఎలుకను రహస్యంగా తింటుండేది. దీన్ని కనిపెట్టి కోకిల అనే ఎలుక మిగతా వాటితో పారిపోతుంది. - భార.

కోలిసర్పులు : ఒక జాతి. మొదట్లో వీరు క్షత్రియులు. ఒక బ్రాహ్మణుడు వీరిని శపించి శూద్రులుగా మారుస్తాడు. - భార.

కోశకారుడు : చూ. నిశాకరుడు.

కోష : ఒక నది. పూర్వం ప్రజ ఈనది నీటినే త్రాగేవారు. - భార.

కోష్ఠవానం : ఒక పర్వతం. చుట్టుపక్కల ఉన్న పర్వతాలకన్నా ఇది పెద్దది. - భార.

కోసలం : సరయూతీరంలోని దేశం. దీనికి రాజధాని అయోధ్య. దీన్ని మనువు నిర్మించాడు.

కోసలులు : కోసల దేశపు క్షత్రియులు. జరాసంధుడికి భయపడి దక్షిణదేశాలకు పారిపోతారు. - భార.

కోహలుడు : 1. ఒక సంగీత శాస్త్రకర్త. 2. ఒకానొక పండితుడు. సర్పయాగంలో పాత్రధారి. భగీరథుడు ఇతడికి లక్షధేనువులను ఇస్తాడు.

కౌండిన్యుడు : 1. రుషి. ఇతడు తన ఆశ్రమాన్ని హస్తిమతీ సభ్రమతీ సంగమంలో ఏర్పరచుకున్నాడు. ఒకసారి అది వరదలకు కొట్టుకొనిపోతుంది. ఈ రుషి నదిని ఎండిపొమ్మని శపిస్తాడు. - పద్మ.పు. 2. ధర్మరాజు సభలోని రుషి. - భార. 3. చూ. మిత్రభేదం.

కౌకులికుడు : స్కందదేవుడి అనుచరుడు. - భార.

కౌకుహకం : దక్షిణభారతంలోని ప్రాచీన ప్రాంతం. - భార.

కౌటిల్యుడు : చూ. చాణక్యుడు.

కౌణపం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం. ఇది సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

కౌణపాషణం : కౌరవుడి వంశంలో జన్మించి ప్రసిద్ధి చెందిన సర్పం. - భార.

కౌణికుత్స్యుడు : బ్రాహ్మణుడు. పాముకాటువల్ల మరణించిన ప్రమద్వరను ఇతడు చూశాడు. - భార.

కౌత్సుడు : 1. వరతంతుడి శిష్యుడు. విద్య పూర్తైన తర్వాత గురుదక్షిణగా ఏం కావాలని అడుగుతాడు. గురువేమీ వద్దన్నాగానీ ఇతడు బలవంతపెడతాడు. గురువు పధ్నాలుగు కోట్ల సువర్ణాలిమ్మంటాడు. ఇతడు రఘువు దగ్గరకు వెళ్తాడు. రఘువు కుబేరుణ్ని బెదిరించి ఇతడికి ధనమిచ్చి పంపిస్తాడు. - రఘు. 2. బ్రాహ్మణుడు. పండితుడు. జనమేజయుడి సర్పయాగానికి హాజరౌతాడు. - భార.

కౌథుమి : హిరణ్యనాభుడనే బ్రాహ్మణుడి

కొడుకు. జనకుడి ఆశ్రమానికి వెళ్ళి అక్కడి బ్రాహ్మణులతో పోట్లాడతాడు. అది ముదిరి ఇతడు ఒక బ్రాహ్మణుణ్ని చంపేవరకు వస్తుంది. అప్పట్నుంచీ కుష్ఠువ్యాధిగ్రస్తు డౌతాడు. తండ్రి సలహా ప్రకారం సూర్యారాధన చేసి కుష్ఠువ్యాధిని, బ్రహ్మహత్యను పోగొట్టుకుంటాడు. భవిష్య.

కామోదకి : శ్రీకృష్ణుడి గద. ఖాండవ వనాన్ని దహించేటప్పుడు దీన్ని శ్రీకృష్ణుడికి వరుణుడు ఇచ్చాడు. - భార.

కౌరవుడు : కద్రువకొడుకు. - భార.

కౌరవ్యుడు : ఐరావతుని వంశంలోని ఒక సర్పం. కద్రువ కొడుకు. ఉలూచి తండ్రి. వసువుల శాపంతో అర్జునుడికి వచ్చిన నరకం ఎట్లా తప్పుతుందో వసువుల నడిగి తెలుసుకొని తన కుమార్తెకు తెలుపుతాడు. - భార./జైభార.

కౌశాంబి : బ్రహ్మ కొడుకు కుశుడికి విదర్భ రాకుమారి వల్ల కుశాంబ, కుశనాభ, అసూర్తరజ, వసువులు పుడతారు. కుశాంబుడు నిర్మించి పరిపాలిస్తున్న నగరం కౌశాంబి. ఇది వత్సరాజ్యానికి మధ్యలో ఉంది. - వా.రామా. కథాసరి.

కౌశిక : దేవి. గౌరి అంశతో జన్మించింది. చండముండు లీమె లావణ్యాన్ని శుంభనిశుం భులకు చెప్తారు. వారు అనేక రాయబారుల్ని పంపి, చివరకు వారే వచ్చి బలాత్కరించబోయి ఈమె చేతిలో మరణిస్తారు.

కౌశికకుండరం : పవిత్రస్థలం. విశ్వామిత్రుడు మోక్షాన్ని పొందిం దిక్కడే.-భార.

కౌశికచిత్రసేనులు : వీరే హంసడిభకులు. జరాసంధుడికి ముఖ్యులు.

కౌశికపత్ని : కౌశికుడనే బ్రాహ్మణుడి భార్య. ఈమెపేరు సుమతి. కుష్ఠురోగి ఐన భర్తను భక్తితో సేవచేస్తుండేది. భర్త ఒక స్త్రీని కామించి ఆమె దగ్గరకు తీసుకొని వెళ్ళమని భార్య నడుగుతాడు. భార్య అలా చేస్తుండగా దారిలో మాండవ్యుడి భుజానికి కౌశికుడు తగులుతాడు. మాండవ్యుడు తెల్లవా రేలోపల మరణించమని శపిస్తాడు. ఇది విన్న సుమతి 'సూర్యు డుదయించకుండుగాక!' అని శపిస్తుంది. లోకం బాధపడుతుంటే అనసూయ ప్రార్థన మీద సూర్యుణ్ని ఉదయించమని కోరుతుంది. - మార్క.

కౌశికాచార్యుడు : ఆకృతి అనే రాజు. సౌరాష్ట్ర దేశాన్ని పరిపాలించాడు. ఇతణ్నే కౌశికాచార్యుడనీ పిలుస్తారు. - భార.

కౌశికాశ్రమం : పవిత్రస్థలం. కాశీరాజు కూతురు అంబ తపస్సు చేసిం దిక్కడే. - భార.

కౌశికుడు : 1. బ్రాహ్మణుడు. సావిత్రీదేవి ప్రత్యక్షమై వరం కోరుకోమంటే జపనిష్ఠ కావాలని కోరుకొని చివర్లో మోక్షం పొందుతాడు. 2. సత్యవ్రతం చేస్తున్న బ్రాహ్మణుడు. ఒకరోజు కొందరు జనులు ఆశ్రమంలో దాక్కుంటారు. వారి వెనకే దొంగలు వచ్చి జనాలు ఎక్కడ? అని అడుగుతారు. నిజమే చెప్పాలని కౌశికుడు ప్రజలున్న స్థలం చూపెడతాడు. దీనివల్ల అతనికి నరకమే వచ్చింది. - భార. 3. విష్ణుగానం చేసే బ్రాహ్మణుడు. 4. వేదాధ్యయనం చేసే బ్రాహ్మణుడు. కొంగ తనమీద రెట్ట వేసిందని దాన్ని తనచూపులతో భస్మం చేసి భిక్షాటనకు వెళ్తాడు. అక్కడ ఒకామె పతిసేవలో ఉండి బిచ్చం వెయ్యటంలో ఆలస్యం చేస్తుంది. ఇతడు కోపంగా చూస్తే సీచూపులకు మాడిపోవడానికి నేను చెట్టు మీది కొంగను కానంటుంది. ఆ సంగతి నీకెలా తెలిసిందంటే పాతివ్రత్య మహిమవల్ల నంటుంది. ధర్మవ్యాధుడి దగ్గరకు వెళ్ళి కర్తవ్యం తెలుసుకోమంటుంది. ఇతడలాగే చేసి ఉపదేశం పొంది ఇంటికిపోయి తలిదండ్రుల సేవచేసి తరిస్తాడు. - భార.

కౌశిక్యరుణాసంగమం : పవిత్రస్థలం. ఇక్కడ ఉపవాసం ఉంటే సర్వపాపాలు పోతాయి. - భార.

కౌషీతకి : ఒక ముని. తన కొడుకును పిలిచి నేను సూర్యుణ్ణి ఒకేరకంగా పూజించడం వల్ల నువ్వొక్కడవే పుట్టావు. నువ్వు బహుముఖాలుగా ఉద్గీథ ప్రణవంతో పూజించు; అనేకమంది కొడుకులు పుడతారని చెప్పాడు. - ఛాన్దో.ఉ.

కౌసలుడు : స్కందుడు ఒకసారి తన ముఖాన్ని మేక ముఖంగా మార్చుకుంటాడు. అప్పు డతణ్ణి కౌసలు డని పిల్చారు. - భార.

కౌసల్య : 1. పూరుడి భార్య. ఈమె కొడుకు జనమేజయుడు. 2. దశరథుడి భార్య. శ్రీరాముడి తల్లి. - రామా. 3. కాశీరాజు భార్య. అంబ, అంబిక, అంబాలికలు ఈమె కూతుళ్లు. అంబాలికను కూడ కౌసల్య అని పిలిచేవాళ్లు. ఈమె అంబికతో కలిసి అడవికి వెళ్తుంది. - భార. 4. యాదవరాజు భార్య. కేశిని తల్లి. - దే.భా. 5. మిథిలరాజు జనకుడి భార్య.

కౌసల్యుడు : వ్యాసుడి శిష్యవర్గంలోని వాడు. ఇతణ్నే హిరణ్యనాభుడనీ అంటారు. ఇతణ్నే గురువు సుకర్ముడు. - విష్ణు.

కౌస్తుభం : రత్నం. క్షీరసాగర మథన సమయంలో వెలువడింది. దీన్ని విష్ణువు తన వక్షస్సుమీద ధరిస్తాడు. - భార.

క్రతువు : 1. బ్రహ్మమానసపుత్రుడు. కర్దముడి కూతురైన క్రియ ఇతడి భార్య. ఇతడి కొడుకులు వాలఖిల్యులు. - భార./భాగ. 2. ఊరుని కొడుకు. ఇతడి భార్య సన్నతి. - మత్స్య.

క్రతుస్థల : ఒక యువతి. ఈమె వసురుచి అనే గంధర్వుణ్ణి ప్రేమిస్తే యక్షు డనేవాడీమెను ప్రేమిస్తుంటాడు. యక్షుణ్ణి ఈమె నిరాకరిస్తుంది. అతడు వసురుచి వేషంలో వచ్చి ఈమెను అనుభవిస్తాడు. వీరికి రజితనాభుడు పుడతాడు. తర్వాత యక్షుడి నిజస్వరూపం తెలుసుకొని ఏమీ చెయ్యలేక అతడితోనే కాపురం చేస్తుంటుంది. - బ్రహ్మ.

క్రథుడు : 1. ఒక రాజు. క్రోధవశుడే ఇలా జన్మిస్తాడు. - భార. 2. భీముడి చేతిలో ఓడిపోయిన ఒక రాజు. - భార. 3. రుషి. శ్రీకృష్ణుణ్ణి దర్శిస్తాడు. - భార. 4. కౌరవుల పక్షాన ఉన్న యోధుడు. - భార. 5. స్కందదేవుడి అనుచరుడు. 6. యక్షుడు. దేవలోకం చేరిన గరుడుడితో పోరాడతాడు. 7. రాక్షసుడు. ఇతడే సూర్యాక్షుడనే రాజుగా పుడతాడు. - భార. 8.ధృతరాష్ట్రుడి కొడుకు పేరు. - భార.

క్రమజిత్తు : ధర్మరాజు నిత్యానుచరుడు. - భార.

క్రమపాఠం : వేదాలని బోధించే విధానం. ఈ విధానాన్ని తప్పకుండా అనుసరించడం వల్లే వేదాల్లో పాఠాంతరాలకి అవకాశం లేకుండా పోయింది. వీటిలో 'పదపాఠం' అని ఒక విభాగం ఉంది. దీంట్లో ఉపసర్గలను, అంతస్సర్గలను విడదీసి పదాలను వేరుచేస్తారు. రెండోది క్రమపాఠం. దీంట్లో పదాలను ఉపసర్గాదులను చేరుస్తారు. మూడోది జటాపాఠం. పదాలను ఉపసర్గలతో కలుపుతారు. నాలుగోది ఘంటాపాఠం. ఉపసర్గాదులతో పదాలను కలపడాన్ని ప్రాతిశాఖ్య అంటారు.

క్రమపుడు : క్షమ, పులహుల కొడుకు. ఇతడి సోదరుడు సహిష్ణు(వు). - అగ్ని.

క్రవ్యాదులు : ఒక పితృగణం. - భార.

క్రాథం : ఒక ప్రాచీన దేశం. విదర్భ రాజు భీష్మకుడు దీన్ని జయిస్తాడు. - భార.

క్రాథుడు : 1. రాజు. సింహికుడనే రాక్షసుడి కొడుకు. రాహువే ఇలా పుట్టాడు. 'రుధి అనే నగరంలో శ్రీకృష్ణుడి చేతిలో ఓడిపోతాడు. భారతయుద్ధంలో అభిమన్యుణ్ణి ఎదిరించి ఒక రాజు చేతిలో మరణిస్తాడు. - భార. 2 పూరు వంశపు రాజు. - భార. 3. వానరసైన్యాధిపతి.

- భార. 4. స్కందదేవుడి యోధుడు. - భార. 5. ప్రసిద్ధమైన సర్పం. - భార.

క్రిమిలాపురం : ఒక పట్టణం. క్రిమి అనేవాడు నిర్మించాడు కాబట్టి దీనికిపేరు వచ్చింది.

క్రిమిలుడు : పూరువంశపు రాజు. - అగ్ని.

క్రిమిశం : ఒక నరకం. (క్రిమి భోజనం).

క్రియ : 1. కర్దమ ప్రజాపతి కూతురు. క్రతువు భార్య. - భాగ. 2. ధరణీదక్షుల కూతురు.ధర్ముడనే మనువు భార్య.-భార.

క్రీడి : మా. అర్జునుడు.

క్రూర : 1. దక్షుడి కూతురు. కశ్యపుడి భార్య. రాక్షసు లనేకులు వీరికి పుడతారు. వీళ్ళనే క్రోధవశు లంటారు. - భార. 2. భరతవర్షంలోని ఒక ప్రాంతం. - భార.

క్రోధ : 1. ధరణీదక్షుల కూతురు. కశ్యపుడి భార్య.-భార. 2.కాల కూతురు.-భార.

క్రోధనుడు : 1. ఇంద్రసభలోని ముఖ్యుడైన రుషి. - భార. 2. స్కందుడి అనుచరుడు. - భార.

క్రోధవర్ధనుడు : రాక్షసుడు. ఇతడే దండధరుడుగా పుడతాడు. - భార.

క్రోధవశ : కశ్యపప్రజాపతి భార్య. - వా.రామా. ఈమెకు పుట్టిన రాక్షసులను కూడా క్రోధవశులనే అంటారు. వీళ్ళలో చాలామంది కుబేరుడి కొలనుకు కాపలా కాస్తుంటారు. - భార.

క్రోధవశుడు : ఇంద్రజిత్తు అనుచరుడు. రామరావణ యుద్ధంలో ఇత డదృశ్యంగా ఉండి వానరుల మీద దాడి చేస్తాడు. విభీషణుడి సహాయంతో వానరా లితణ్ని వధిస్తాయి. - భార.

క్రోధశత్రువు : రాక్షసుడు. కాల కశ్యపుల కొడుకు. - భార.

క్రోధహంతుడు : రాక్షసుడు. కాల, కశ్యపుల కొడుకు. వృత్రాసురు డితడి సోదరుడు.-భార.

క్రోధుడు : భైరవులలో ఒకడు.

క్రోశన : స్కందుడి అనుచరి. - భార.

క్రోష్టుకి : ఒక ముని. మార్కండేయుడి వల్ల అనేక విషయాలు తెలుసుకొని జ్ఞానం పొందాడు. - మార్క.

క్రోష్టువు : యదుపుత్రులలో రెండోవాడు. వృజినవంతుడి తండ్రి.

క్రోష్ఠ : యదువు కొడుకు. - హరివంశం.

క్రౌంచద్వీపం : సప్తద్వీపాల్లో ఒకటి. దీంట్లో క్రౌంచ, వామన, అంధకార, మైనాక, గోవింద, నిబిడ, విష్కంభ పర్వతాలు, కుశల, మనోనుగ, ఉష్ణ, ప్రావరక, అంధకారక, మునిదేశ, దుందుభిస్వనాది దేశాలు, మాయాపురి మొదలైన నగరాలు ఉన్నాయి.

క్రౌంచనిషూదనం : సరస్వతీనదీ తీరంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేసిన వారికి ఒక విమానం లభిస్తుంది. - భార.

క్రౌంచపది : పవిత్రస్థలం. ఇక్కడ పిండప్రదానం చేస్తే బ్రహ్మహత్యాపాతకం పోతుంది. - భార.

క్రౌంచపర్వతం : మైనాకుడి కొడుకు. మహిషాసురాదులు ఇక్కడ దాక్కుంటుండటంతో కుమారస్వామి దీన్ని భేదిస్తాడు. - భార. అగస్త్యుడి శాపం వల్ల క్రౌంచుడనే రాక్షసుడు ఈ పర్వతంగా మారతాడు. కుమారస్వామి బాణంతో శాపవిమోచనం కలుగుతుంది. - స్కందపురాణం.

క్రౌంచ వ్యూహం : క్రౌంచ పక్షి ఆకారంలో ఏర్పాటు చేసే వ్యూహం. భారతయుద్ధంలో భీష్ముడు దీన్ని ఏర్పాటు చేస్తాడు. - భార.

క్రౌంచారుణ వ్యూహం : క్రౌంచవ్యూహం పేరు. దీన్ని ధృష్టద్యుమ్ను డేర్పాటుచేస్తాడు. - భార.

క్రౌంచి : తామ్ర, కశ్యపుల కూతురు. వారికి క్రౌంచి, భాసి, శ్యేని, ధృతరాష్ట్రి, శుకి పుడతారు. క్రౌంచికి గుడ్లగూబలు పుడతాయి. - వా.రామా.



క్షత్త : విదురుడు.

క్షత్రంజయుడు : ధృష్టద్యుమ్నుడి కొడుకు. ద్రోణాచార్యు డితణ్ని వధిస్తాడు. - భార.

క్షత్రదేవుడు : శిఖండి కొడుకు. గొప్ప విలుకాడు. భారతయుద్ధంలో భగదత్తుడు ఇతడి కుడిచేతిని గాయపరుస్తాడు. ఇతడు లక్ష్మణుడితో, ద్రోణుడితో పోరాడతాడు. లక్ష్మణు డితణ్ని వధిస్తాడు. - భార.

క్షత్రధర్ముడు : ధృష్టద్యుమ్నుడి కొడుకు. ద్రోణుడు ఇతణ్ని వధిస్తాడు. - భార.

క్షత్రబంధుడు : ఒక రాజు. బ్రాహ్మణుల కోసం తన ప్రాణాలు వదిలాడు. బ్రాహ్మణస్థలం నుంచి గాలికివచ్చే రేణువును చూసి భయపడి పక్కకు తొలిగే మాలవాణ్ని చూసి ఎందుకు భయపడుతున్నావంటాడు. నేను తొలిజన్మలో బ్రాహ్మణుణ్ని. ఒకనాడు నదీతీరంలో భిక్షితాన్నం తినాలని వేడుకతో తిరుగుతుంటే బ్రాహ్మణస్థలం నుంచి ధూళివచ్చి అన్నంలో పడింది. అది కడుపులోకి వెళ్ళి ఆ పాతకం వల్ల నాకీ జన్మ వచ్చింది. బ్రాహ్మణుల పాదరేణువు హరించినా ఇలా అవుతుంది. నిన్నరాత్రి కలలో నాకీ బ్రాహ్మణుడు కనిపించి రేపు నీకు క్షత్రబంధు సంవాదంతో దుఃఖం పోతుందని చెప్పాడని వివరించి మరణిస్తాడు. - భార.

క్షత్రవర్మ : ధృష్టద్యుమ్నుడి కొడుకు. జయద్రథుడితో పోరాడతాడు. ద్రోణు డితణ్ని సంహరిస్తాడు. - భార.

క్షత్రవృద్ధుడు : 1. పురూరవుడి కొడుకు. నహుషుడి తమ్ముడు. - భాగ. 2.సుహోత్రుడు,ముసుడు ఇతనికొడుకులు.-భాగ.

క్షత్రియులు : బ్రహ్మ హృదయం నుంచి జన్మించారు. నియమాల ననుసరించి దానాలు చెయ్యడం, వేదాధ్యయనం, యజ్ఞాలు చెయ్యడం వీరి విధులు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ వీరి ప్రత్యేక విధి. ఉపనయనం తర్వాత వీరు పులిచర్మం ధరించాలి. 'భిక్షాం భవతి దేహి' అంటూ భిక్ష నడగాలి. బ్రాహ్మణులను తప్ప ఇతరకులం వారిని వివాహమాడవచ్చు. వివాహసమయంలో క్షత్రియకన్య ధనుస్సును పట్టుకోవాలి. - విష్ణు.పురా.

క్షత్రోపేతుడు : అక్రూరుడి తమ్ముడు.

క్షమ : పులహ ప్రజాపతి భార్య. వీరికి ఉర్వరీయానుడు, కర్దముడు, సహిష్ణుడు పుడతారు.- విష్ణు.పురా.

క్షముకుడు : పూరువంశపు రాజు. - అగ్ని.

క్షమావర్తుడు : దేవలుడి పెద్ద కొడుకు.

క్షితికంపనుడు : స్కందుడి సైన్యాధిపతి. - భార.

క్షీరవతి : పవిత్ర తీర్థస్థలం. ఇక్కడ స్నానం చేస్తే వాజపేయ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

క్షీరసాగరం : 1. పాలసముద్రం. బ్రహ్మ చాలా అమృతం తాగి కక్కుతాడు. దాంట్లోంచి సురభి వస్తుంది. ఆ సురభి పాలన్నీ సముద్రంగా మారాయి. దీన్నే క్షీరసాగర మంటారు. 2. ఉపమన్యువు బాల్యంలో పాలకోసం తపస్సు చేస్తే అతడికోసం ఈశ్వరుడు క్షీరసాగరాన్ని సృష్టించాడు. - శివ.

క్షీరసాగరమథనం : రాక్షసుల ప్రాబల్యం ఎక్కువైనపుడు దేవతలందరూ విష్ణుమూర్తిని ప్రార్థిస్తారు. రాక్షసులతో స్నేహం చేసి క్షీరసాగర మథనం చేస్తే మేలు కలుగుతుందని చెప్తాడు. మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకిని తరితాడుగా చేసి మథనం ప్రారంభించగా మందరం కూలిపోతుంది. విష్ణుమూర్తి కూర్మావతారంతో దాన్ని పైకెత్తుతాడు. ఆమీదట మళ్ళీ మథించగా

హాలహాలం పుడుతుంది. దాన్ని శివుడు కంఠంలో ధరిస్తారు. దాన్నించే లక్ష్మి, అమృతం, చంద్రుడు, కల్పవృక్షం, ఐరావతం, ఉచ్చైశ్శ్రవం మొదలైనవి, అమృతకలశంతో ధన్వంతరీ పుడతారు. అమృతాన్ని మొదట దానవు లందుకుంటే విష్ణుమూర్తి మోహినీరూపంలో దాన్ని దేవతలకిస్తారు.-భాగ.

క్షీరిక : ఉత్తరకురువంశంలోని చెట్టు. దీనికి ఆరు రుచు లుంటాయి. దీన్నించి నిరంతరం పాలు కారుతుంటాయి. దీని ఫలాలనుంచి వస్త్రాల్ని, నగల్ని పొందవచ్చు. - భార.

క్షుతుడు : 1. బ్రహ్మ తుమ్మడంతో అతడి గర్భం నుంచి పుట్టినవాడు. ఇతడే బ్రహ్మ చేసే యజ్ఞానికి ఋత్విజు డయ్యాడు. - భార. 2. కృతయుగంలో దండనీతి ప్రవర్తకుడైన మనువుకు పుట్టిన ప్రజాని అనే వాడి కొడుకు. ఇతడి కొడుకు ఇక్ష్వాకుడు. - భార.

క్షేత్రపాలుడు : గ్రామ, పుర రక్షణకు దేవాలయాల్లో ఆగ్నేయ మూల క్షేత్రపాలుణ్ని ప్రతిష్ఠిస్తారు. మూడు కళ్ళతో ఉండే ఇతడు శివాంశగల దేవుడు. ఇతడి చేతిలో త్రిశూలం ఉంటుంది. - అగ్ని.

క్షేత్రాలు : పవిత్రస్థలాలు. మలయాళంలో దీనికి 'గుళ్ళు' అనే అర్థంకూడా ఉంది. భారతీయ దేవాలయాలు మానవుడి బహిరాకృతివంటివి. మానవుడిలో ఆత్మలాగా దేవాలయాల్లో విగ్రహాలుంటాయి. గుళ్ళు గ్రామదేవతలవి, దేవుళ్ళవి అని ప్రధానంగా రెండురకాలు. గ్రామ దేవతల గుళ్ళలో భద్రకాళిని పూజిస్తారు. కొన్నిచోట్ల భైరవుణ్ణి కూడా పూజిస్తారు.

క్షుద్రకం : పూర్వం భరతవర్షంలో క్షుద్రక మనే ప్రాంతం ఉండేది. అక్కడి ప్రజలను క్షుద్రకులనేవాళ్ళు. వీరు ధర్మరాజుకు కానుకలు తీసుకొస్తారు. భారతయుద్ధంలో దుర్యోధనుడు వీళ్ళసహాయంతోనే శకునిని రక్షిస్తారు. భీష్ముడి ఆజ్ఞప్రకారం వీళ్ళు అర్జునుణ్నే ఎదిరిస్తారు. పరశురాముడు క్షత్రియవధ చేసే సందర్భంలో చాలామంది క్షుద్రకులు మరణిస్తారు. - భార.

క్షుధాతీర్థం : పూర్వం కరువు వచ్చినపుడు కణ్వుడాహారం లేక అది సమృద్ధిగా ఉన్న గౌతమాశ్రమ సమీపంలోని గౌతమీనది దగ్గరకువెళ్ళి ప్రార్థిస్తాడు. గౌతమి వరం కోరుకోమంటుంది. నిన్ను వేడిన వారికి ఋణబాధలు, ఆకలిబాధలు లేకుండేట్లు వరమిమ్మంటాడు. అతడు ప్రార్థించిన నదీతీరం క్షుధాతీర్థం.

క్షుపుడు : 1. ప్రసంధి కొడుకు. ఇక్ష్వాకుడి తండ్రి. యముడి తర్వాత అతడి స్థానంలో ఉన్నాడు. వైవస్వత మనువునుంచి ఒక ఖడ్గం స్వీకరించాడు. మాంసం తినడు. - భార. 2. ఒక ప్రజాపతి. బ్రహ్మ తల నుంచి పుట్టాడు. బ్రహ్మ ఇతణ్నే తన ఋత్విక్కుగా స్వీకరించాడు. - భార.

క్షురకర్ణి : స్కందుడి అనుచరుడు. - భార.

క్షేమ : దేవకన్య. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటుంది.

క్షేమకుడు : 1. రాక్షసుడు. కాశీలో నివసించేవాడు. దివోదా సితణ్నే వధించి అక్కడో పట్టణాన్ని నిర్మిస్తాడు. - బ్రహ్మాండ. 2. కద్రూ కశ్యపుల సంతానం. ఒక సర్పం. - భార. 3. ధర్మరాజు సభలో ప్రకాశించే రాజు. భారతయుద్ధ సమయంలో పాండవు లితడికి ఆహ్వానం పంపుతారు. - భార.

క్షేమగిరి : భద్రకాళి పేరు. - అగ్ని.

క్షేమంకరుడు : రాజు జయద్రథుడి స్నేహితుడు. త్రిగర్త దేశాన్ని పరిపాలించాడు. నకులు డితణ్నే వధిస్తాడు. - భార.

క్షేమదర్శి : కోసలదేశపురాజు. ఇతడి సేవకుల కుట్రనుంచి కాలకవృక్షీయు డితణ్నే రక్షిస్తాడు. కోశాధికారి ధనం విచ్చలవిడిగా ఖర్చుపెడుతుంటాడు. ఒక కాకిని వ్యాజంగా/మిషగా తీసుకొని కాలకవృక్షీయు డీవిషయం రాజుకు తెలిపి, రాజు

చేత ఉద్యోగుల్ని శిక్షింపజేసి తాను మంత్రిగా ఉండి చక్కని పరిపాలన చేయిస్తాడు. - భార.

క్షేమధన్వుడు/క్షేమధన్వి : పుండరీకుడి కొడుకు. ఇతడి కొడుకు దేవానీకుడు. - భాగ.

క్షేమధూర్తి : కులూతాధీశ్వరుడు. క్రోధవశుడి అంశతో జన్మించాడు. కౌరవుల పక్షాన పోరి భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

క్షేమనర్ముడు : కాకవర్ణుడి కొడుకు. ఇతడి తర్వాత ఇతడి కొడుకు క్షేత్రజ్ఞుడు రాజ్యం పరిపాలించాడు. - భాగ.

క్షేమమూర్తి : ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

క్షేమవాహుడు : స్కందుడి యోధుడు. - భార.

క్షేమవృద్ధి : సాళ్వుడి సేనాధిపతి. సాంబుడి తన్నే ఓడిస్తాడు. - భార.

క్షేమశర్మ : కౌరవుల పక్షాన పోరాడిన యోధుడు. గరుడవ్యూహంలో పాల్గొంటాడు. - భార.

క్షేముడు : 1. కాశ్యుని వంశస్థుడు. సునీతుని కొడుకు. సుకేతుని తండ్రి. 2. ఒకరాజు. క్రోధవశుడనే రాక్షసు డిలా జన్మిస్తాడు. ఇతడు పాండవుల పక్షాన పోరాడి ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

క్షేమ్యుడు : ఉగ్రాయుధుడి కొడుకు. - భార.

ఖ

ఖగణుడు : శ్రీరాముడి వంశంలో జన్మించిన రాజు. వజ్రనాభుడి కొడుకు. విధృతి తండ్రి. - భాగ

ఖగం : కశ్యపుడి వంశంలో పుట్టిన సర్పం. - భార.

ఖగముఖుడు : సహస్రపాదుడి సహాధ్యాయుడు. ఇతడిపై సహస్రపాదుడు పరిహాసానికి గడ్డిపాము వెయ్యగా బలహీనమైన పాముగా మారమని శపిస్తాడు. సహస్రపాదుడు శాపవిమోచనం అడుగుతాడు. గరుడుడు నిన్ను పట్టడానికి వచ్చినపుడు శాపవిమోచన మౌతుందంటాడు.

ఖగముడు : ఒక బ్రాహ్మణుడు. ఇంకో బ్రాహ్మణుణ్ని సర్పంగా మారుస్తాడు. ఇతడి స్నేహితుడు సహస్రపాదుడనే వాడు గడ్డిపామును చేసి అగ్నిహోత్రం దగ్గర ఇతణ్ని భయపెడతాడు. ఇతడు కోపించి సహస్రపాదుణ్ని సర్పంగా మార మని శపిస్తాడు. రురుదర్శనం వల్ల శాపవిముక్తి కలుగుతుందని చెప్తాడు. - భార.

ఖగేంద్రుడు : పక్షిరాజు. చూ. గరుత్మంతుడు.

ఖగోదరుడు : చూ. కహోడుడు.

ఖట్వాంగ దిలీపుడు : 1. భగీరథుడి కొడుకు. ఇతడి తల్లి భానుమతి. 2. ఇలబిలుడి కొడుకు. దిలీపుడి దాయాది.

ఖట్వాంగుడు : భైరవుల్లో ఒకడు. ఇతడి కొడుకు దీర్ఘబాహుడు. - భాగ./విష్ణు./రఘు.

ఖడ్గబాహువు : చూ. దుశ్శాసనుడు.

ఖడ్గం : బ్రహ్మ తపః ప్రభావం వల్ల పుట్టిన భూతం ఖడ్గాకారం దాల్చింది. బ్రహ్మ దాన్ని శివుడి కిచ్చాడు. దాంతో శివుడు దైత్యసంహారం చేశాడు. తర్వాత దాన్ని విష్ణువు కిస్తాడు. దీనికి నక్షత్రం కృత్తిక. అధిదేవత అగ్ని. గురుడు రుద్రుడు. - భాగ.

ఖడ్గుడు : స్కందుడి యోధుడు. - భార.

ఖండఖండ : స్కందుడి అనుచరి. - భార.

ఖండపరశువు : శివుడు. దక్ష యజ్ఞ ధ్వంసం తర్వాత శివుడి శూలం బదర్యాశ్రమంలో తపస్సు చేస్తున్న నారాయణుడికి గుచ్చుకుంటుంది. నరుడు శివుడి మీదకు బాణాన్ని వేస్తాడు. అది గొడ్డలిగా మారి శివుడి మీదకొస్తే శివుడు దాన్ని విరగ్గొడతాడు. అప్పట్నుంచీ అది శివుడి ఆయుధ మౌతుంది. దీన్నే శివుడు పరశురాముడి కిస్తాడు. అప్పట్నుంచీ శివుడు ఖండపరశుడు అయ్యాడు. - భార.

ఖనకుడు : లక్క ఇంట్లో నివసిస్తున్న పాండవులకు విదురుడు పంపిన సమాచారాన్ని రహస్యంగా చేరవేసిన దూత - భార

ఖనిత్రుడు : ప్రాంసు సుప్రజాపతి కొడుకు ఇతడి కొడుకు క్షుపుడు

ఖని(నీ)నేత్రుడు · 1 సూర్యవంశపు రాజు వివంశుడి పెద్దకొడుకు ప్రజల్ని వేధిస్తున్నందుకు ఇతణ్ని దేశంనుంచి వెళ్లగొట్టారు - భార 2 రంభుడి కొడుకు ఇతడి కొడుకు కరంధనుడు - భాగ

ఖనిపుత్రిక ఖని గార్గ్యవంశపు ముని ఇతడు తన తపోబలంతో ఒక కూతుర్ని పొందాడు ఈమె కన్యగానే ఉండి స్వర్గం పొందా లను కుంటుంది నారదుడు దది అసాధ్యమంటాడు నారదుడి సహాయంతో ఈమె గాలవాత్మజుణ్ని వరించి ఒక రాత్రి అతడితో గడిపి స్వర్గం చేరుతుంది

ఖమిత్త్రిరుడు ప్రమతి కొడుకు ఇతడి కొడుకు చాక్షుషుడు - భార

ఖరకర్ణి : స్కందుడి అనుచరి - భార

ఖరజంఘుడు : స్కందుడి అనుచరి - భార

ఖరి : స్కందుడి అనుచరి - భార

ఖరుడు : 1 రావణుడి పిన్ని కొడుకు ఇతడి సోదరుడు దూషణుడు శూర్పణఖ వీరి దగ్గరే ఉంటుండేది లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు చెవులు కోశాడని విని వీరు రామలక్ష్మణుల మీదకు దండెత్తి వెళ్ళి మరణిస్తారు ఖరుడి కొడుకు మకరాక్షుడు 2 విశ్రవసుకి పాకను పుట్టినవాడు శూర్పణఖ ఇతడి సహోదరి - భార

ఖలి : 1 విష్ణువు పేరు - భార 2 ఒక రాక్షస వంశం ఒకసారి వశిష్ఠు డీవంశాన్ని నాశనం చేస్తాడు - భార

ఖలు : భరతవర్షంలోని ఒక నది - భార

ఖశ · కశ్యప ప్రజాపతి భార్య - - విష్ణు

ఖసం : భరతఖండంలోని ఒక ప్రాంతం - భార

ఖస్రుముడు . దనువు వంశంవాడు

ఖాండవ ప్రస్థం హస్తినాపుర సమీప ప్రదేశం ఇక్కడే పాండవులకు విశ్వకర్మ నగరాన్ని నిర్మించాడు - భార

ఖాండవవనం : దివ్యౌషధాల్తో కూడిన దివిజ వనం దీన్ని ఇంద్రుడు రక్షిస్తుండేవాడు శ్వేతకి యాగాలవల్ల అగ్నికి అగ్నిమాంద్యం దప్పిక కలిగాయి బ్రహ్మతో చెప్తే ఖాండవవనాన్ని భక్షించమంటాడు అది అగ్నికి సాధ్యంకాదు బ్రహ్మ కృష్ణార్జునుల రూపంలో ఉన్న నరనారాయణుల నడగమంటాడు అగ్ని బ్రాహ్మణ రూపంలో వచ్చి వారి సాయుధసహాయంచేసి దాన్ని భక్షించడం మొదలెడతాడు ఇంద్రుడు వీరితో పోరాడబోయి ఆకాశవాణి మాటలు విని వారితో స్నేహంచేస్తాడు - భార

ఖాండవాయనులు · పరశురాముడు తాను జయించిన దేశా లన్నిటిని కశ్యపుడి కిస్తాడు దాంతోబాటు బంగారు తిన్నెనుకూడా ఇస్తాడు ఖాండవాయనులనే మునులు దాన్ని ముక్కలుచేసి తీసుకుంటారు - భార

ఖాండిక్యుడు : అమితధ్వజుడి కొడుకు ఇతడి సోదరుడు కృతధ్వజుడు కృతధ్వజుడి కొడుకు కేశిధ్వజుడు ఖాండిక్యుణ్ని ఓడించి రాజ్యం స్వాధీనం చేసుకుంటాడు కేశిధ్వజుడు యాగం చేస్తున్నప్పుడు యాగధేనువును పులి మింగుతుంది దీనికి పరిష్కారం ఖాండిక్యుడు చెప్తారు కేశిధ్వజుడు గురుకట్నంగా ఏం కావాలని అడిగితే యోగవిద్యను నేర్పమంటాడు - విష్ణు/నారదీయ

ఖార్యి : ఊరుని కొడుకు - మత్స్య

ఖాశిరం : భరతవర్షంలో ఒక ప్రాంతం - భార

ఖిలం : మహాభారతానికున్న అనుబంధం దీన్నే హరివంశమనీ అంటారు దీన్ని రచించింది కూడా వ్యాసుడే

ఖ్యాత : స్కందుడి అనుచరుడు. - భార.

ఖ్యాతి : 1. కర్దముడి కూతురు. భృగువు భార్య. దానవులకు ఆశ్రయ మిచ్చిందని ఈమెను విష్ణుమూర్తి సంహరిస్తాడు. భార్యా వియోగం పొందమని విష్ణుమూర్తి నీమె శపిస్తుంది. దీనివల్లే రామావతారంలో భార్యా వియోగం పొందుతాడు. - భాగ./రామా. 2. దక్షప్రజాపతి కూతురు. భృగువు భార్య. లక్ష్మి అనే కూతురు, ధాత విధాత అనే కొడుకులు ఉన్నారు. - అగ్ని పురాణం. 3. కురు మహారాజు కూతురు.



గగనమూర్ధుడు : దనువు, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. తర్వాత ఐదుగురు కేకయ రాజుల్లో ఒకడుగా పుడతాడు. - భార.

గంగ : ప్రసిద్ధమైన, పవిత్రమైన నది. విష్ణుపాదాల దగ్గర పుట్టింది. బ్రహ్మ శాపం వల్ల భూలోకంలో శంతనుడి భార్యగా పుట్టింది. భగీరథుడి తపస్సుకు మెచ్చి సగరపుత్రులు భస్మమైన చోట ప్రవహించిం తర్వాత ఇది సముద్రంలో కలిసి దాన్ని నింపుతుంది. ప్రతీపుణ్ణి ప్రేమిస్తుంది. కానీ అత డంగీకరించక, తన కొడుకు శంతనుడు నిన్ను వివాహం చేసుకుంటాడని చెప్తాడు. అనేక షరతులమీద గంగ శంతనుణ్ణి వివాహం చేసుకొని చివర్లో మాట తప్పాడని అతణ్ణి విడిచి వెళ్ళిపోతుంది. భాగీరథి అనే పేరుకూడా ఉంది. ఈమె రంగు తెలుపు. వాహనం మకరమత్స్యం. - భార.

గంగాదత్తుడు : భీష్ముడి పేరు. చూ. భీష్ముడు.

గంగాద్వారం : హిమాలయాల మీదనుంచి గంగపడే ప్రదేశం. దీన్నే హరిద్వారమనీ అంటారు. ప్రతీపు డిక్కడే తపస్సు చేశాడు. భరద్వాజు డిక్కడ నివసించాడు. అర్జునుడు దీన్ని దర్శించాడు. ఇది స్వర్గానికి ప్రవేశద్వారం. ఇక్కడి కోటితీర్థంలో స్నానం చేస్తే పుండరీక యజ్ఞం చేసినంత ఫలితం వస్తుంది. జయద్రథుడికి శివుడు ప్రత్యక్షమైం దిక్కడే. - భార.

గంగామహాద్వారం : హిమాలయాల మీదనుండి గంగపడే ప్రాంతం. నరనారాయణులిద్దరే దీన్ని దాటారు. - భార.

గంగాయమునాసంగమం : ప్రయాగలోని పవిత్రతీర్థం. ఇక్కడ స్నానం చేస్తే పది అశ్వమేధయాగాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

గంగాసరస్వతీసమాగమం : ప్రయాగలోని పవిత్రతీర్థం. ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది. - భార.

గంగాసాగర సంగమం : పవిత్రతీర్థం. ఇక్కడ చేసిన స్నానం పది అశ్వమేధయాగాలతో సమానం. - భార.

గంగాహ్రదం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. - భార.

గంగోద్భేదం : పవిత్రస్థలం. ఇక్కడ మూడు రాత్రులు ఉపవాసం ఉంటే వాజపేయ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

గజకచ్ఛపాలు : ఒకానొక ఏనుగూ (గజం), తాబేలూ (కచ్ఛపం) వేల సంవత్సరాలుగా పోరాడుకుంటుంటాయి. ఎడతెగని వైరానికి గజకచ్ఛపాలు ప్రతీకలయినాయి. తల్లిని దాస్యం నుంచి విముక్తురాలిని చేయటం కోసం అమృతం తెచ్చే ప్రయత్నంలో ఉన్న గరుత్మంతుడు తండ్రి కశ్యపుడి సూచన ప్రకారం ఆరెంటినీ పట్టుకొని తింటాడు. అందువల్ల ఇంద్రలోకానికి పోయిరాగల శక్తి వస్తుంది. - భార.

గజకర్ణుడు : కుబేరుడి సభలోని యక్షుడు. భార.

గజశిరసుడు : స్కందుడి అనుచరుడు. భార.

గజాసురుడు : మహిషాసురుడి కొడుకు. శివుడి

చేతిలో మరణించాలనే కోరికతో అనేక అకృత్యాలు చేసి అలాగే మరణిస్తారు ఇతడి చర్మం ధరించి శివుడు కృత్తివాసుడయ్యాడు - శివ

గజాస్యుడు : వినాయకుడి పేరు చూ వినాయకుడు

గజుడు : 1 రామ రావణ యుద్ధంలో రాముడి పక్షాన పోరాడిన వానరరాజు - భార 2 శకుని చిన్న సోదరుడు సుబలుడి కొడుకు కౌరవుల పక్షాన పోరాడి ఇరావంతుడి చేతిలో మరణిస్తాడు - భార

గజేంద్ర మోక్షం ఇంద్రద్యుమ్నుడు అనే పాండ్యరాజు అగస్త్యుడి శాపం వల్ల ఏనుగుగా మారడం స్వర్గం పొందడం గురించి చెప్పే కథ. చూ ఇంద్రద్యుమ్నుడు

గజేంద్రుడు : ఒక ఏనుగు. ఇదొకసారి దాని అనుచరులతో ఒక కొలనులో దిగితే మొసలి దాని కాలు పట్టుకొని వదలదు ఇది చాలా ప్రయత్నం చేస్తుంది చివరకు శక్తి సన్నగిల్లి విష్ణుమూర్తిని ప్రార్థిస్తే విష్ణువు చక్రంతో మొసలిని సంహరించి ఏనుగును రక్షిస్తాడు ఇది పూర్వజన్మలో ఇంద్రద్యుమ్నుడనే ద్రవిడాధీశుడు అగస్త్యుడి శాపం వల్ల ఇట్లా మారతాడు మొసలి హూహూ అనే గంధర్వుడు దేవలుడి శాపం వల్ల ఇలా ఔతాడు - భాగ

గణ · స్కందుడి అనుచరి - భార

గణపతి · గజముఖం ఉన్న శివుడి కొడుకు శివు డితణ్ణే గణాధిపతిని చేశాడు ఇంద్రుడి సలహా ప్రకారం అగస్త్యుణ్ణే బాధించడానికి కాకిగా మారతాడు సిద్ధి బుద్ధి భార్యలు మూడు సంవత్సరాలు వ్యాసుడు చెప్పిన భారతాన్ని రాశాడు.

గణం . సైన్య విభాగం మూడు గుల్మాలు కలిసి ఒక గణ మౌతుంది చూ అక్షౌహిణి

గణేతుడు : ఒక విశ్వదేవుడు - భార

గణేశుడు : వినాయకుడు

గండ : సప్తర్షులకుసేవచేసిన దాసి - భార

గండకండుడు : కుబేరుడి సభలోని యక్షుడు. - భార

గండకం : గండకీనది తీరప్రాంతం భీముడు దీన్ని జయిస్తాడు - భార

గండకీనది · 1 గంగానదిలో కలిసే ఒక నది విష్ణువు మోహినీరూపాన్ని చూసి శివుడు మోహిస్తాడు వారి ఆలింగన మాధుర్యం గండకీనదిగా పుట్టి భూమిమీద ప్రవహిస్తుంది - స్కాంద దీన్ని నారాయణి సాలగ్రామి హిరణ్వతి హిరణ్యవతి అనీ అంటారు అగ్ని పుట్టుకకు కారణమైన వాటిల్లో ఇదొకటి - భార 2 హిమాలయాలకు దక్షిణాన ఉన్న నది తులసి శివుడి వరం వల్ల గండకీనది అయింది దీంట్లోనే సాలగ్రామా లేర్పడ్డాయి - శివ

గతి : 1 కర్దమప్రజాపతి కూతురు పులహుడి భార్య - భాగ. 2 సంహ్లాదుడి భార్య పంచజనుడి తల్లి - భాగ

గతితాలి . స్కందుడి అనుచరుడు - భార

గద : ఆయుధం దితి కశ్యపులకు గదుడు పుడతాడు విష్ణువు గదుణ్ణే సంహరిస్తాడు విశ్వకర్మ గదుడి ఎముకతో ఒక ఆయుధం తయారు చేస్తాడు గదుడి ఎముకతో తయారు చేశారు కాబట్టే దానికి గద అనే పేరు వచ్చింది

గదాధరం · ఒక తీర్థం విష్ణుకు డిక్కడ స్నానం చేసి బ్రాహ్మణహత్యా పాతకాన్ని పోగొట్టుకున్నాడు - బ్రహ్మ

గదాధరుడు · మహావిష్ణువు పేరు గయలో గయుడనే రాజు అశ్వమేధ నరమేధ మహామేధ యాగాల్ని చేసినపుడు విష్ణువు ద్వారపాలకుడుగా ఉన్నాడు అక్కడ గద పట్టుకొని ఉండటం వల్ల అప్పట్నుంచి గదాధరు డయ్యాడు వామన

గదావసానం : మధురాపురిలో ఒక స్థలం. కృష్ణుడు కంసుణ్ని వధించినపుడు జరాసంధుడికి కోపం వచ్చి తన గదను గిరివ్రజపురం నుంచి తొంభయితొమ్మిదిసార్లు విసిరేస్తాడు. చివరిసారి గద పడిన స్థలాన్ని గదావసానమంటారు. - భార.

గదుడు : బలభద్రరాముడి సోదరుడు. రోహిణీ, వసుదేవుల కొడుకు. - భాగ.

గంధకాళి : సత్యవతి పేరు. - భార.

గంధమాదనం : హిమాలయాలకు తూర్పున ఉన్న పర్వతం. కశ్యపప్రజాపతి దీనిమీదే తపస్సు చేశారు. అనంతుడు (ఆదిశేషువు) ఒకసారి దీనిమీద తపస్సు చేశారు. తపశ్శక్తి సంపన్నులే దీన్ని అధిరోహించగలరు.

గంధమాదనుడు : 1. కుబేరుడి కొడుకు. వానరం. రాముడికి సహాయం చేశాడు. - వా.రామా. ఇది గంధమాదన పర్వతం మీద వసిస్తుంది. - భార. 2. రాక్షసరాజు. కుబేరుడి సభలో ఉంటాడు. - భార.

గంధర్వ తీర్థం : సరస్వతీనది తీరంలోని స్థలం. విభావసుడనే గంధర్వు డిక్కడ తన అనుచరులతో నృత్యం చేసేవాడు. బల(భద్ర)రాముడు ఒకసారి దీన్నిదర్శిస్తాడు.-భార.

గంధర్వసేన : కైలాసనగం మీది స్వయంప్రభా నగరంలో నివసించే ధనవాహను డనే గంధర్వుడి కూతురు. సోమవారవ్రతం ఆచరించి కుష్ఠవ్యాధి నయం చేసుకుంటుంది. - స్కందపురాణం.

గంధర్వి/గాంధర్వి : అశ్వజాతికి తల్లి. క్రోధ వశ, కశ్యపులకు పదిమంది కూతుళ్ళున్నారు. వాళ్లలో సురభి ఒకతె. ఈమెకు రోహిణీ, గంధర్వి పుడతారు. గంధర్వికి అశ్వాలు జన్మిస్తాయి. - వా.రామా.

గంధర్వులు : 1. కశ్యప ప్రజాపతికి, అరిష్టకు పుట్టినవారు. దేవజాతివారు. - అగ్ని. 2. బ్రహ్మ జఘనం నుంచి రాక్షసులు పుట్టి అతనితోనే మిధునకర్మను కోరారు. బ్రహ్మ నారాయణుణ్ని పరిష్కారం అడిగితే ఈ శరీరాన్ని వదిలి వెయ్యమంటాడు. బ్రహ్మదేహం వదిలేస్తాడు. అందులోంచి సంధ్యారూపంలో స్త్రీపుడుతుంది. రాక్షసు లామెను పట్టుకుంటారు. బ్రహ్మ వాళ్ళనుచూసి సంతోషించి తన కర మాఘ్రాణించగా గంధర్వులు, అప్సరసలు పుట్టారు. - భాగ.

గంధవతి : చూ. మత్స్యగంధి.

గభస్తిమంతం : ఒక ద్వీపం. సహస్రబాహువు దీన్ని ఆక్రమిస్తాడు. - భార.

గంభీరుడు : రభసుడి కొడుకు.

గయ : ఉత్తర భారతదేశంలోని ప్రదేశం. ఇక్కడే గయ పర్వతం ఉంది. బుద్ధు డిక్కడే తపస్సు చేశాడని ఒక నమ్మకం ఉంది. ఇక్కడి ప్రజలు ధర్మరాజుకు అనేక కానుక లిచ్చారు. భార. గయుడనే రాక్షసు డిక్కడ తపస్సుచేసి అన్ని పుణ్యతీర్థాలకన్నా ఇదే పవిత్రతరం అయ్యేట్లు వరం సాధించాడు. ఇక్కడ తర్పణాలు వదిలితే నరకవాసులు కూడా స్వర్గం పొందుతారు. - అగ్ని.

గయపర్వతం : పర్వతం. దేవత లందరూ నివసించే బ్రహ్మ సరస్సు ఇక్కడే ఉంది. ఇక్కడ శ్రాద్ధం పెట్టడం ఉత్తమం. చూ. గయాతీర్థం.

గయశిరస్సు : గయ పర్వత శిఖరం. దీన్ని గయశీర్షమనీ అంటారు. - భార.

గయశీర్షం : చూ. గయశిరస్సు.

గయాతీర్థం : గయుడనే రాక్షసు డిక్కడ తపస్సు చేసేవాడు. దేవత లితడి తపస్సుకు భయపడి విష్ణువును ఆశ్రయిస్తారు. విష్ణువు గయుడికి ప్రత్యక్షమై అతడడిగినట్లుగానే ప్రపంచంలోనే గొప్ప పుణ్యతీర్థమయ్యేట్లు వరమిస్తాడు. బ్రహ్మ ఇతడి శరీరం మీద యజ్ఞం చేస్తాడు. అప్పట్నుంచీ అది తీర్థక్షేత్రమనే పరిగణన పొందుతుంది. - అగ్ని.

గయాసురుడు : ఒక రాక్షసుడు. విష్ణువుని

ప్రార్థించి శక్తిమంతుడయ్యాడు బ్రహ్మ గయుణ్ని మాయచేసి పవిత్రమైన నీశరీరం మీద యాగం చేస్తానని చెప్పి యాగసమయంలో కదలకుండా ఉండటానికి దేవరూపిణి అనే శిలను ఇతడి శరీరం మీద పెడతాడు ఐనా ఇతడు కదు లుతూనే ఉంటాడు బ్రహ్మ విష్ణుమూర్తిని కూర్చోబెడతాడు ఇదంతా చూస్తున్న గయుడు విష్ణువు నాపై కూర్చోవడం ఎందుకు? నేనే కదలకుండా ఉంటాను కానీ ఈ ప్రదేశం నా పేరుతో ఉండేట్లు ఇక్కడ పిండప్రదానం చేసి నవారి పితరులు తరించేట్లు వరమిమ్మంటాడు దేవతలు అనుగ్రహిస్తారు - వాయు.

గయుడు · 1 పుష్కరిణి ఉల్మకుల కొడుకు అంగుడు ఖ్యాతి మొ॥వారి సోదరుడు - భాగ. 2 హవిర్ధానుడి కొడుకు బర్హిష్మతి జితవ్రతుల సోదరుడు - భాగ. 3 నక్తుడి కొడుకు భార్య జయంతి చిత్రరథుడు స్వాతి అవరోధుడు వీరి కొడుకులు ఇతడు రాజర్షి - భాగ. 4 సుద్యుమ్నుడి కొడుకు - భాగ. 5 ఊరువు కొడుకు ఇతడి తల్లి ఆగ్నేయి - మత్స్య 6 స్వర్భాను ఆయువుల పుత్రుడు నహుషుడి సోదరుడు 7 ఒక రాక్షసుడు 8 పృథుచక్రవర్తి వంశంలోని రాజు 9 ధ్రువుడి వంశంలోని రాజు - అగ్ని 10 అగ్ని నారాధించి బ్రహ్మచర్యవ్రతం శమం దానం పొందిన రాజు ఇతడి వల్లనే గయ పుణ్యతీర్థమయింది - భార 11 ఒక గంధర్వుడు మణిపుర రాజు శివుణ్ని పూజించి వస్తూ ఉమ్మివేస్తాడు అది సంధ్యవారుస్తున్న కృష్ణుడి దోసిట్లో పడుతుంది ఇతణ్ని వధిస్తానని కృష్ణుడు ప్రతిజ్ఞ చేస్తాడు ఇది విన్న గయుడు బ్రహ్మనూ శివుణ్నీ ఆశ్రయిస్తాడు. కానీ ఫలితం లేకపోయింది ఈలోగా నారదుడు కనిపించి అర్జునుణ్ని ఆశ్రయించమంటాడు అర్జును డితడికి అభయ మిస్తాడు ఫలితంలో కృష్ణార్జునుల యుద్ధం వస్తుంది - గయో

గరిష్ఠుడు . ఇంద్రుడి సభలోని ఋషి - భార

గరుటా(ల)మంతుడు : గరుత్మంతుడు

గరుడతీర్థం : ఒక తీర్థం

గరుడపంచమి శ్రావణ శుక్ల పంచమి ఇది సుమంగళుల కో వ్రతదినం

గరుడపురాణం . పద్దెనిమిది మహాపురాణాల్లో ఒకటి దీన్ని విష్ణువు గరుడుడికి చెప్తాడు దీంట్లో ఎనిమిదివేల శ్లోకాలున్నాయి దీంట్లోని "తార్క్ష్యకల్ప"మే విష్ణువుదని కొందరి వాదన గరుడుడి జన్మ దీని ఇతివృత్తం - అగ్ని మర ణించిన వ్యక్తికీ అతడి బంధువులకూ పుణ్యం కలగాలని శౌచదినాల్లో ఈ పురాణం పఠించడం చెప్పించడం ఒక ఆచారంగా ఉండేది

గరుడవ్యూహం · యుద్ధభూమిలో సైనికుల్ని గరుడాకారంలో ఏర్పరిచే విధానం

గరుడాచలం · వరాహావతారానంతరం విష్ణు మూర్తి లక్ష్మి ఎదురుకు వెళ్ళడం ఇష్టంలేక గరుత్మంతుణ్ని క్రీడాచలం తెమ్మని పంపిస్తాడు గరుడుడు తెచ్చిన పర్వతం కాబట్టి గరుడా చలమైంది దీన్నే వేంకటాచలమనీ అంటారు - వేంక

గరుత్మంతుడు · పక్షిరాజు అనూరుడి సోద రుడు తల్లి వినత కాబట్టి వైనతేయు డంటారు తండ్రి కశ్యపుడు ఇంద్రుణ్ని ఓడించి అమృతం తెచ్చి తల్లిని దాస్యవిముక్తు రాల్ని చేస్తాడు ఇతడి రెక్కల గట్టితనం వల్ల ఇతణ్ని సుపర్ణుడనీ అంటారు ఇతడి స్నేహితుడు గాలవుడు కాళిందీనదిలో ప్రవేశిస్తే మరణిస్తాడని సౌభరిమహర్షి గరుత్మంతుణ్ని శపిస్తాడు ఇది చూసుకొనే కాళియ మనే సర్పం ఇతడికి భయపడి ఆ మడుగులో నివసిస్తుంటుంది - భాగ. ఇతడు జీమూతవాహనుణ్ని బతికిస్తాడు - నాగా రోహిణవృక్షంమీది వాలఖిల్యాదులు కూడా ఇతడి జన్మకు కారకులు - భార

గర్గుడి శిష్యులు . చూ బ్రహ్మదత్తుడు

గర్గుడు • 1 జయుడి కొడుకు శని తండ్రి యాదవ గురువు ఇతడి సలహామీదే బలరామ కృష్ణులు విద్యాభ్యాసం నిమిత్తం సాందీపని దగ్గరకు వెళ్ళారు ముచికుందుడి ఆతిథ్యం స్వీకరించి సంతోషించి శ్రీకృష్ణుణ్ణి వ్యక్తిగతంగా కలుస్తావని చెప్తాడు అయోధ్యకు శ్రీరాముడు తిరిగి వచ్చేటప్పుడు దర్శించిన మునుల్లో ఇతడు కూడా ఉన్నాడు

గార్గస్రోతంలో తపస్సు చేసిన ఇతడికి జ్యోతిశ్శాస్త్రంలో ప్రావీణ్యం ఉంది - భార

2 హైహయుడి రాజపురోహితుడు జమదగ్ని హోమధేనువును తీసుకురావాలని మంత్రి చెప్పినపుడు బ్రాహ్మణ ధనం తీసుకోవడం పాతకమని చెప్తాడు - బ్రహ్మ

గర్భం : జీవుడు తల్లి గర్భంలో ప్రవేశించడాన్ని గురించి భిన్నాభిప్రాయాలున్నాయి శిశువు ఆవిర్భావ విధానాన్ని అసితుడు జనకుడికి చెప్తాడు శుక్ల రక్తాలు కలిసే విధానాన్ని బట్టి శిశువులింగభేదం ఏర్పడటం జరుగుతుందని చెప్తాడు అగ్నిపురాణంకూడా శిశువు ఆవిర్భావాన్ని గురించి వర్ణిస్తుంది

గర్భుడు దుష్యంతుడి మనమడు భరతుడి కొడుకు - అగ్ని

గవయుడు వానరరాజు రాముడికి సహాయ పడతాడు - భార

గవల్గణుడు సంజయుడి తండ్రి - భార

గవాక్షుడు : 1 వానరరాజు అరవైవేల వానరాలతో శ్రీరాముడికి సహాయపడతాడు - భార 2 శకుని చిన్నసోదరుడు సుబలుడి కొడుకు అర్జునుడి కొడుకు ఇరావంతుడు ఇతణ్ణి సంహరిస్తాడు - భార

గవా(మ)యనం : ఒక యజ్ఞం - భార

గవిజాతుడు : 1 శృంగి నాగభూషణుడి కొడుకు 2 నీటిలో తపస్సు చేసుకుంటున్న చ్యవనుణ్ణి జాలరులు చేపలకై వలవేసి వలతో బైటకు లాగారు చ్యవనుడికి తగిన విలువ జాలరుల కిస్తానని నహుషుడనే రాజు వచ్చాడు రాజ్యమంతా ఇస్తానంటాడు అది సరైంది కాదని చ్యవను డంటాడు ఈ సమయంలో గవిజాతుడు బ్రాహ్మడితో సమానమైంది గోవు అని చెప్తాడు - భార

గవిష్ఠుడు రాక్షసుడు ఇతడే ద్రుమసేనుడనే రాజుగా పుడతాడు - భార

గహ్వుడు కంసుడి సోదరుల్లో ఒకడు పోరాడి బలరాముడి చేతిలో మరణిస్తాడు - భాగ

గాంగేయుడు 1 చూ భీష్ముడు 2 సుబ్రహ్మణ్యుడు

గాండీవం • అర్జునుడి ధనుస్సు బ్రహ్మ దీని సృష్టికర్త ఒకేసారి లక్షమందితో పోరాడటానికి యోగ్యమైన దిది ఖాండవ దహన సమయంలో ఇది అర్జునుడికి లభించింది కురుక్షేత్రయుద్ధానంతరం పాండవులకు అగ్ని ప్రత్యక్షమై నేను వరుణుడినుంచి పొందిన గాండీవంతో అర్జునుడికి పనైపోయింది కాబట్టి దాన్ని వరుణుడికి తిరిగి ఇవ్వడం మంచిదంటాడు వెంటనే అర్జునుడు దాన్ని సముద్రంలో పడేస్తాడు - భార

గాత్రుడు . వశిష్ఠుడి కొడుకు మహర్షి ఇతడికి ఊర్జవల్ల ఎదుగురు కొడుకులు పుడతారు - అగ్ని

గాధి • 1 కుశికుడి కొడుకు 2 విశ్వామిత్రుడి తండ్రి ఇతడి కూతురు సత్యవతి

గానబంధుడు ఒక గుడ్లగూబ పూర్వం భువనేశుడనే రాజు ఇది మానసోత్తరమనే కొండదగ్గర శవాల్ని తింటుండేది హరమిత్రుడితడికి గానం నేర్పి శుకజన్మం రాకుండా తప్పిస్తాడు - రామా

గాందిని : కాశీరాజు కూతురు ఈమెను శ్వఫల్కుడు వివాహమాడతాడు పన్నెండేళ్ళు గర్భంలో ఉన్న ఈమె గోదానం చేస్తేగాని బైటకు రాలేదు గోదానం వల్ల జన్మించింది

కావడం వల్ల ఈమెకు గాందిని అని పేరు పెట్టారు ఈమె కొడుకే అక్రూరుడు - హరి

గాంధర్వనగరం : భ్రమ జనిత నగరాన్ని గాంధర్వ నగరమంటారు గాలిమేడవంటిది

గాంధర్వం : యువతీ యువకులు ఎవరి ప్రమేయం లేకుండా తమ స్వయం నిర్ణయంతో చేసుకొనే వివాహం పేరు

గాంధారం : భారతదేశంలో విస్తరించి ఉన్న ప్రదేశం సుబలుడు దీని రాజు ఇతడి కూతురు గాంధారి ధృతరాష్ట్రుడి భార్య - అగ్ని

గాంధారి : 1 ధృతరాష్ట్రుడి భార్య సుబలుడి కూతురు శివవస్త్రాలు వందమంది కొడుకులు పుడతారని శివుడు వరమిస్తాడు భర్త అంధుడని తానూ జీవితాంతం అంధురాలిగానే ఉండదల్చుకొని కళ్ళకు గంతలు కట్టుకుంటుంది ఈమె కూతురు దుస్సల కురుక్షేత్ర యుద్ధం తర్వాత వ్యాసుడి హితవచనాలు విని పాండవుల్ని తన కొడుకులుగానే చూస్తుంది తర్వాత అడవులకు పోయి దావానలంలో మరణించి కుబేరలోకం చేరుకుంటుంది - భార 2 ఉజమీఢుడి భార్యల్లో ఒకతె

గాంధారుడు : యయాతి కొడుకైన ద్రుహ్యుడి పౌత్రుడికి పౌత్రుడు ఇతడి పేరుతో గాంధారమనే దేశం ఉండేది

గాంగుకుడు సుబ్రహ్మణ్య స్వామి యోధుడు - భార

గాయత్రి 1 సూర్యుడి సప్తాశ్వాల్లో ఒకటి - విష్ణు 2 ఒక వేదమంత్రం ఇరవైనాలుగు అక్షరాలుంటాయి సృష్టిలో చరాచరవస్తువులు పందొమ్మిది పంచభూతాలు అయిదు మొత్తం ఇరవైనాలుగు గాయత్రీమంత్రంలో ఇరవైనాలుగు అక్షరాలుండటానికి కారణం ఇదే - భార దీన్ని పదికోట్ల సార్లు జపిస్తే జీవన్ముక్తు డౌతాడు గాయత్రిని మధ్యవేళతో ప్రారంభించి పూజించే విధానాన్ని కటమాలా సంప్రదాయ మంటారు - దేభా

గాయత్రీస్థానం : ఉత్తర భారతదేశంలోని పవిత్రస్థలం ఇక్కడో రాత్రి ఉంటే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది - భార

గార్గస్రోత : సరస్వతీ నదీతీరంలోని ప్రదేశం గర్గు డిక్కడ తపస్సు చేసి జ్యోతిష/ఖగోళ శాస్త్రానికి సంబంధించిన కొన్ని సూత్రాలను రూపొందించాడు చూ గర్గుడు - భార

గార్గాయని చూ గురుపరంపర

గార్గి 1 ఒక బ్రాహ్మణస్త్రీ వేదాంత విషయాలు యాజ్ఞవల్క్యుడితో వాదిస్తుంది 2 వచక్నుడి కూతురు

గార్గ్యం ప్రాచీన భారతీయుల నివాసస్థలం శ్రీకృష్ణుడు దీన్ని ఆక్రమిస్తాడు - భార

గార్గ్యుడు బాష్కలి శిష్యుడు గర్గుడి కొడుకైన శని కొడుకు వాలఖిల్యాఖ్య సంహితను నేర్చుకున్నాడు ఇతణ్నుంచే బ్రాహ్మణ కులం మొదలైంది గర్గస్మృతి రాశాడు ఇంద్రసభలో ప్రధాన సభ్యుడు

గార్ధభాసురుడు : 1 పూర్వజన్మలో సాహసికుడిగా ఉన్న ఒక రాక్షసుడు - భాగ/బ్రహ్మ 2 ధేనుకాసురుడు గార్ధభరూపంలోకూడా ఉండేవాడు అందు కతడికి ఈపేరుకూడా ఉండేది చూ ధేనుకాసురుడు - భాగ

గార్ధభి : విశ్వామిత్రుడి కొడుకు బ్రహ్మవాది - భార

గార్హపతి 1 ఒక అగ్ని 2 సప్త పితరుల్లో ఒకడు వైరాజస అగ్నిష్వాత్త గార్హపతి సోమప ఏకశృంగ చతుర్వేద కలలు సప్తపితరులు - భార

గార్హస్థ్యం జీవితంలో పాటించాల్సిన నాలుగు ధర్మాల్లో ఒకటి తనకున్న దాంట్లో సంతృప్తిగా జీవించాలి అతిథులను ఆదరించాలి స్వోత్కర్ష పనికిరాదు - భార

గాలవుడు 1 విశ్వామిత్రుడి కొడుకు వీడి

కంఠానికి గాలం వేసి వీడిని తీసుకొని ఎవరైనా నూరు గోవులిస్తారా? అని విశ్వామిత్రుడు కరువురోజుల్లో వీధివీధినా తిరిగాడు నేను మీ కుటుంబాన్ని పోషిస్తానని సత్యవంతుడు ఇతణ్ని విడిపిస్తాడు కంఠానికి ఉరి వేశారు కాబట్టి గాలవుడనే పేరొచ్చింది 2 విశ్వామిత్రుడి శిష్యుడు తన స్నేహితుడు గరుడుడి సహాయంతో విశ్వామిత్రుడికి గురుదక్షిణగా ఒక చెవి నల్లగా ఉండి రెండోది తెల్లగా ఉన్న ఆరువందల గుర్రాల్ని ఇస్తాడు - హరి/భార

గిందముడు : ముని ఇతడు ఇతడి భార్య లేళ్ళరూపంలో విహరిస్తుంటే వేటకు వచ్చిన పాండురాజు కొడతాడు మగలేడి చచ్చిపోతూ రాజైనా ఏయే జంతువుల్ని చంపకూడదో చెబుతుంటాడు దీంతో పాండురాజుకు కోపం వచ్చి పరుషంగా మాట్లాడతాడు ముని కోపించి నువ్వు నీ భార్యతో రమిస్తే మరణిస్తావని శపిస్తాడు

°రిక శుక్తిమతీ కోలాహలుల కూతురు శుక్తిమతి ఈమెను ఉపరిచరవసువు కిస్తుంది ఈమెను మాంసం తేవడానికి అడవికి పోయి వసురాజు ఈమె అందాన్ని స్మరించడంతో రేత పతన మౌతుంది దాన్ని గిరిక కిమ్మని ఒక ఆకులో పెట్టి డేగతో పంపుతాడు అది ఒక చేప నోట్లో పడుతుంది - భార

°రిగహ్వరం భారతదేశంలోని ఈశాన్యవాసుల నివాసస్థలం - భార

°రినాథ దీక్షితుడు · చూ గుణనిధి

°రిప్రస్థం నిషధ దేశంలోని పర్వతం ఒకసారి ఇంద్రుడిక్కడ దాక్కుంటాడు - భార

°రిభద్ర మిత్తుడనే రాజు భార్య చాక్షుషమను వీమెకు పుడతాడు జాతహారిణి అనే పిశాచి ఈ శిశువు నెత్తుకుపోతుంది - మార్క

°రివ్రజపురం . జరాసంధుడి పట్టణం దీన్ని వసువు నిర్మించాడు ఇది °రథం రుషభం వైహారం రుషగిరి చైత్రకాద్రి అనే ఐదు పర్వతాల మధ్య ఉంది ఇతరులు ప్రవేశిస్తే ఆనగరంలోని భేరులు మోగుతాయి -భార

గిల్గమిష్ : బాబిలోనియన్ల ఆదిగ్రంథం రుగ్వేద మంత ప్రాచీనమైనది ఈజిప్టు వాళ్ళ "Book of the Dead" కూడా దీనంత పాతదే

గీత : చూ భగవద్గీత

గీతప్రియుడు : స్కందుడి అనుచరుడు

గీతవిద్యాధరుడు గంధర్వులలోని సంగీత విద్వాంసుడు పులస్త్యుడికి సంగీతం ఇష్టం లేదని తెలిసి అతణ్ని ఏడిపిస్తాడు పులస్త్య డితణ్ని అడవి పందిగా మారుస్తాడు ఇక్ష్వాకు డితణ్ని వధించినపుడు స్వస్వరూపాన్ని పొందుతాడు - పద్మపురా

గీతుడు/గీధుడు భరతవంశపు రాజు -భాగ

గుజరాత్ . ఘూర్జర దేశం దీన్ని పూర్వం ఆనర్త దేశమనే వారు

గుడాకేశుడు . అర్జునుడి పేరు నిద్రను జయించాడు కాబట్టి ఈ పేరు వచ్చింది - భార

గుణకేశి మాతలి కూతురు సుముఖుడి భార్య ఈమె వల్లే ఈమె భర్త కాయుష్యం పెరుగుతుంది - భార

గుణనిధి : 1 పాపజీవితాన్ని గడిపినా స్వర్గాన్ని పొందినవాడు కోసలదేశంలోని గిరినాథదీక్షితుడి కొడుకు గురుపత్ని తోనే అక్రమసంబంధం పెట్టుకుంటాడు గురువును చంపుతాడు గురువుభార్యతో కలిసి తల్లిదండ్రులకు విషం పెడతాడు ఉన్న ఆస్తినంతా హరించి క్రమక్రమంగా అన్ని వ్యసనాలకు అలవాటుపడి జూదరిగా తాగుబోతుగా తయారౌతాడు చివరకు గ్రామ బహిష్కారానికి గురౌతాడు అడవికి పోయి దోపిడీ దొంగగా జీవితం ప్రారంభిస్తాడు ఇలా పాపజీవితాన్ని గడిపి రుద్రాక్ష చెట్టుకింద మరణించడం వల్ల

స్వర్గానికి పోతారు. రుద్రాక్ష మహిమ తెలపడానికి శివుడే ఈ కథ చెప్తాడు. - దేవీ భాగవతం. 2. యజ్ఞదత్తుడి కొడుకు. కుబేరుడు.

గుణముఖ్య : అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్న అప్సరస. ఈమె అపుడక్కడ నృత్యం చేస్తుంది. - భార.

గుణవతి : 1. మండోదరి తల్లి. 2. వజ్రనాభుడి సోదరుడు సునాభుడి కూతురు. ఈమె సోదరి చంద్రమతి. వీళ్లిద్దరూ గదసాంబుల్ని వివాహమాడతారు. - హరివంశం.

గుణవర : భర్తసేవకు అంకితమైన నాయిక. వీరభుజుడి రాణి. ఇతడి కీమె గాక తొంభయి తొమ్మిదిమంది భార్యలున్నారు. కానీ ఎవరికీ పిల్లల్లేరు. రాజవైద్యుడు మేకమాంసంతో చేసిన మందు అందరికీ ఇస్తాడు. ఈమె రావడం ఆలస్యం అవడం వల్ల మేక కొమ్ములతో చేసినది ఇస్తాడు. అందరికీ పిల్లలు పుడతారు. ఈమె కొడుకు పేరు శృంగభుజుడు. గొప్ప వీరుడు. అగ్ని శిఖుడనే రాక్షసుడి కూతురు రూపశిఖను వివాహమాడతాడు. రాజు భార్యలు గుణవర మీద రాజుకు చాడీలు చెప్తారు. రాజు గుణవరను పరీక్షించి అవి అబద్ధాలని తెలుసుకొని ఆమెను మరింతగా ప్రేమిస్తాడు. - కథాసరి.

గుణవర్మ : ఉజ్జయిని రాజు ఆదిత్యసేనుడు. ఇతడి భార్య తేజస్వతి. ఈమె తండ్రి గుణవర్మ. - కథాసరి.

గుణశర్మ : కళా,శాస్త్ర రంగాల్లో నిష్ణాతుడైన ఒక పాత్ర. ఉజ్జయినిలోని ఆదిత్యశర్మ కొడుకు. ఆదేశపు రాజు మహాసేనుడి ఆదరణపొంది రాజాస్థానంలోనే ఉంటుంటాడు. మహాసేనుడి భార్య గుణశర్మని ప్రేమిస్తుంది. ఇతడు తిరస్కరిస్తాడు. రాణి ఇతణ్ణి గురించి రాజుకు చెడుగా చెప్తుంది. రాజితణ్ణి వెళ్ళగొడతాడు. ఇతడు అగ్నిదత్తుడనే బ్రాహ్మణుడి ఇంట్లో ఉంటూ అతడి కూతురు సుందరిని వివాహమాడుతాడు. తర్వాత రాజును జయించి తానే రాజౌతాడు. - కథాసరి.

గుణాఢ్యుడు : బృహత్కథారచయిత. పైశాచిక భాషలో రాశాడు. దీన్ని బృహత్కథామంజరి పేరుతో సంస్కృతంలోకి క్షేమేంద్రుడు అనువాదం చేశాడు. దీనికి సోమదేవుడు చేసిన అనువాదాన్ని కథాసరిత్సాగరమని పిలుస్తున్నారు. గుణాఢ్యుడు శివుడి పారిషదుడైన మాల్యవంతుడి అవతారమని నమ్ముతారు. ఇతడు కాణభూతి తనకు చెప్పిన కథలు ప్రజలకు చెప్తే శాపవిమోచన మౌతుంది. శ్రుతార్థ, కీర్తిసేను లితడి తల్లిదండ్రులు. ఇతడు శర్వవర్మతో పందెం కాసి ఓడిపోతాడు. చివరకు సా(శా)తవాహనుడనే రాజు తన గ్రంథాన్ని తిరస్కరించాడని దాన్ని అగ్నిలో వేస్తుంటే రాజు వచ్చి దాన్ని రక్షిస్తాడు. ఇతడామంటల్లోనే పడి కాలిపోతాడు. దాంతో శాపవిముక్తి లభిస్తుంది. - పీఠానుబంటకం కథాసరి.

గుణావతి : ఒక నది. ఈనదీ తీరంలోనే పరశురాముడు కొందరు క్షత్రియుల్ని వధిస్తాడు. - భార.

గుణావర : దేవకన్య. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొని నృత్యం చేస్తుంది. - భార.

గుప్త : ఒక కులం పేరు. - అగ్ని.

గుప్తకుడు : సౌవీర రాకుమారుడు. జయద్రథుడి స్నేహితుడు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

గుప్తులు : కొందరు సామంతరాజులు. ఆంధ్ర భృత్యుల కాలంలో మగధరాజ్యం అనేక భాగాలైంది. అందులో ప్రయాగ వరకున్న గంగగట్టు భూమిని వీళ్ళు పరిపాలించారు.

గురుడు : చూ. బృహస్పతి.

గురుదారుడు : గరుడుడి కొడుకు. - భార.

గురుపరంపర : వేదవిభజన మీద గురుపరంపర ఆధారపడి ఉంది. నిజానికి వేదం ఒక్కటే. వ్యాసుడు దాన్ని నాలుగుగా విభ

జించారు రుగ్వేదంలో పైలుడు ఇంద్రప్రమతి బాష్కలుడు బోధి ఆదిమాధవుడు యాజ్ఞవల్క్యుడు పరాశరుడు మాండుకేయుడు గార్గ్యాయని మొదలైనవారు ముఖ్యులు. యజుర్వేదాన్ని విస్తరింపజేసిన వారిలో వైశంపాయనుడు బ్రహ్మరాతుడు, యాజ్ఞవల్క్యుడు మొదలైన వారు ముఖ్యులు జైమిని సుమంతుడు సుత్వుడు సుకర్మ హిరణ్యనాభుడు మొదలైన వారు సామవేదాన్ని సుమంతుడు కబంధుడు దేవాదర్శుడు పథ్యుడు మొదలైనవారు అథర్వణ వేదాన్ని విస్తరింపజేశారు ఇంకా బోధాయన యాతుపర్ణ శాలి సంసార సామాదులు కూడా వేదవిస్తారకుల్లో ఉన్నారు

గురువు . తల్లి తండ్రి గురువు అగ్ని ఆత్మల్ని గురువులుగా భావించాలి - భార

ఏలిక ఉత్తంగుడి వల్ల మోక్షాన్ని పొందిన వేట గాడు సౌవీర అంత పురందగ్గరి విష్ణ్వాలయపు బంగారాన్ని దొంగిలిద్దామనుకుంటాడు అప్పుడు ఉత్తంగు డెదురుపడితే ఇతడు చంపాలనుకుంటాడు ఉత్తంగు డితణ్ణి శపించి వధిస్తాడు. తర్వాత జాలిపడి గంగాజలాన్ని చల్లుతాడు దాంతో మోక్షం వస్తుంది - నారదీయపురాణం

గుల్మకుడు . గుణాఢ్యుడి పెదతండ్రి గుణాఢ్యుడు బృహత్కథను రచించాడు సుప్రతిష్ఠ పురంలో సోమశర్మ అనే బ్రాహ్మణు డుండేవాడు అతడికి వత్సుడు గుల్మకుడు శ్రుతార్థుడు అనే కొడుకులున్నారు శ్రుతార్థుడి కొడుకు గుణాఢ్యుడు - కథాసరి

గుల్మం చూ అక్షౌహిణి

గుహసేనుడు : చూ దేవస్మిత

గుహుడు నిషాదరాజు శృంగిబేరపురం ఇతడి నగరం శ్రీరాముడికి ఆతిథ్యం ఇచ్చాడు సీతారామలక్ష్మణుల్ని నది దాటిస్తాడు భరతుడు రాముడి మీదకు యుద్ధానికి వెళ్తున్నాడని వెళ్ళనివ్వడు కానీ భరతు డంతా వివరంగా చెప్పిన తరువాత అంగీకరిస్తాడు - రామా

గుహులు • భారతదేశంలోని ఒక తెగ ప్రజలు - భార

గుహ్యకులు : కృష్ణుడు గోలోకంలో ఉన్నప్పుడు అతడి గుహ్యదేశం నుంచి పుట్టినవారు వాళ్ళలో మొదటివాడు కుబేరుడు - బ్రవై

గూఢసేనుడు : పుష్కరావతి దేశపు రాజు

ఘూర్ణిక . దేవయాని సహచరి - భార

గృత్సపతి . పూరు వంశపు రాజైన కపిలుడి కొడుకు కౌశికు డితడి సోదరుడు. ఇతడికి నాలుగు కులాల్లోనూ కొడుకు లున్నారు - అగ్ని

గృత్సమదుడు 1 వీతహవ్యుడి కొడుకు. బృహస్పతితో సమానుడు ఇంద్రుడి స్నేహితుడు. శివుడి వైభవాన్ని గురించి యుధిష్ఠిరుడికి బోధిస్తాడు ఇతడికి సుచేతుడనే కొడుకున్నాడు - భార 2 భార్గవవంశపు రాజు సుహోత్రుడి కొడుకు కాశ్య కుశల సోదరుడు శునకుడి తండ్రి - భాగ 3 ఇంద్రుడి కొడుకు

గృధ్రకూటం • ఉత్తర భారతదేశంలోని పర్వతం - భార

గృధ్రగోమాయు సంవాదం : మరణించిన శిశువును పీక్కుతినాలనే ఆశతో గద్ద నక్కలు శిశువు బంధువుల దగ్గర మాట్లాడే మాటలే గృధ్రగోమాయు సంవాదం చీకటి పడితే శిశువును తినడానికి కుదరదని గద్ద మిమ్మల్ని కూడా రాక్షసులెత్తుకపోవచ్చు త్వరగా ఇంటికి వెళ్ళండ"ని చెప్తుంది చీకటి పడితేగానీ తినడం కుదరదని నక్క ఏ ముని అయినా వచ్చి రక్షించవచ్చుగదా వాళ్ళని దుఃఖం తీరేదాకానన్నా ఏడవనివ్వవా?" అని గద్దతో అంటుంది ఇదే సంవాదం

గృధ్రపత్రుడు స్కందుడి అనుచరుడు -భార

గృధ్రవటం హిమాలయాల్లోని ఒక పర్వతం మహాదేవుడి నివాసస్థలం దీన్ని బ్రాహ్మణుల

దర్శిస్తే మోక్షం వస్తుంది. ఇతర కులాల వాళ్ళు దర్శిస్తే వాళ్ళు అన్ని పాపాలనుండి విముక్తులవుతారు. - భార.

గృధ్రిక : ఒక పక్షి. తామ్ర, కశ్యపులకు పుట్టిన ఆరు పక్షులలో ఒకటి. - అగ్ని.

గృహదేవి:జర అనే రాక్షసి పేరు.-చూ.జర.

గృహపతి : రుషి. శుచిష్మతి, విశ్వానరుల కొడుకు. పరమేశ్వరుడి కృపవల్ల పుట్టారు. - శివపురాణం.

గొడుగు : చూ. జమదగ్ని.

గో/గా : పులస్త్యుడి భార్య. వీరికి వైశ్రవణుడు పుడతాడు. ఇతడు తండ్రిని వదిలి బ్రహ్మదగ్గరికి వెళ్తాడు. - భార.

గోకర్ణ : భారతయుద్ధంలో అర్జునుడి మీదికి కర్ణుడు అశ్వసేనుడనే నాగాస్త్రాన్ని వదుల్తాడు. అశ్వసేనుడి తల్లి గోకర్ణ. - భార.

గోకర్ణ క్షేత్రం : కేరళలోని పుణ్యక్షేత్రం. ఆత్మదేవుడనే బ్రాహ్మణుడికి పిల్లల్లేక ఒక సన్యాసినిని వరం వేడుతాడు. ఆ సన్యాసిని "నీ గ్రహచారం వల్ల నీకు సంతానం లేదు. నువ్వు సన్యాసం స్వీకరించు" అంటుంది. కానీ ఆత్మదేవుడు సంతానమే కావాలంటాడు. ఆమె ఒక ఫలమిచ్చి భార్యకిమ్మని చెప్పి ఇది తిన్నాక ఆమె ఒక సంవత్సరం ఉపవాసం ఉండాలని చెప్తుంది. ఆత్మదేవుడు ఇదంతా భార్యకు చెప్తాడు. గయ్యాళి అయిన భార్య ధుంధులి ఉపవాసానికి అంగీకరించక, ఆమె చెల్లెలు బిడ్డ దుంధుకారిని తన బిడ్డగా భావించాలని నిశ్చయించుకొని ఆత్మదేవుడిచ్చిన ఫలాన్ని ఒక ఆవుకు పెడుతుంది. ఆ ఆవుకు పుట్టినవాడే గోకర్ణుడు. ఇతడు తన సోదరుడి పాపనివారణ కోసం ఏడురోజులు భాగవతపారాయణ చేసిన స్థలమే గోకర్ణక్షేత్రం. - భాగవత మాహాత్మ్యం.

గోకర్ణి : స్కందుడి అనుచరుడు. - భార.

గోకులం : యమునాతీరంలో బృందావనం దగ్గరుండే గొల్లపల్లె. కృష్ణుడిక్కడే పెరిగాడు. దీన్నే వ్రేపల్లె అంటారు.

గోఖలి : వ్యాసుడి శిష్యులలో ఒకడు. శాకల్యుడి శిష్యుడు. - భాగ

గోతముడు : రహూగణుడి కొడుకు. రుగ్వేదంలోని మొదటి మండలంలోని పదమూడో అనువాకంలోని డెబ్బైనాలుగో సూక్తాన్నితడే రూపొందించాడు. - రుగ్వేదం.

గోతీర్థం : సరయూనది దగ్గరి తీర్థం. ఇక్కడే శ్రీరాముడు, కొందరు ప్రజలు నదిలో మునిగి స్వర్గానికెళ్ళారు. ఆ దిగిన జనాల సమ్మర్దం ఆవుల రీతలా ఉండటంతో దానికాపేరొచ్చింది. - రఘు.

గోత్రుడు : వశిష్ఠుడి కొడుకు. ఊర్జ, వశిష్ఠులకు ఏడుగురు కొడుకులు. వాళ్ళలో ఇతడొకడు. వీళ్ళు మూడో మన్వంతరంలో సప్తర్షులు. విష్ణు.

గోథ:భారతదేశంలోని ఒక గ్రామం. -భార.

గోదావరి : 1. దక్షిణ భారతదేశంలోని నది. దీనికి వరుణుడి ఆస్థానంలో సభ్యత్వం ఉంది. నాసిక్ జిల్లాలోని త్ర్యంబక జ్యోతిర్లింగాల దగ్గరున్న బ్రహ్మగిరి దగ్గర పుట్టింది. దీంట్లో స్నానం చేస్తే గోమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. అగ్ని గోదావరి నుంచే పుట్టాడు. గోదావరి తీరంలోని పంచవటి దగ్గర సీతారామలక్ష్మణులు చాలాకాలం ఉన్నారు. - రామా. 2. అశ్వినీకుమారుడు తీర్థయాత్రకు పోతున్న బ్రాహ్మణకాంతను బలాత్కరిస్తాడు. ఆమెకు కొడుకు పుడతాడు. భర్త సుతపుడామెను వదిలేస్తాడు. ఆమె నది అవుతుంది. అదే గోదావరి. - బ్ర.వై. 3. గంగలో ఒక భాగం. కరువురోజుల్లో వరంవల్ల గౌతముడికి పంటలు పండుతుండేవి. ఇదిచూసి ఓర్వలేని మునులు మాయాగోవును సృష్టించి అది పొలాల్లో మేస్తున్నదని గౌతముడికి చెప్తారు. అతడు

దానిమీద నీళ్ళు చల్లగానే అది మరణిస్తుంది. గంగను తెస్తేగాని ఆ పాపం పోదని మునులు చెప్పారు. గౌతముడు శివుణ్ణి ప్రార్థించి ఒక జడను తెచ్చుకొని దాన్ని గోవుమీద పిండుతాడు. గోవు బతుకుతుంది. ఆ జడే గోదావరి. దీన్నే గౌతమి అనికూడా అంటారు. - వరా.

గోదిలుడు : 1. ఒక సామవేదమూర్తి. ఇతడి శాపం వల్ల ఉతథ్యుడు మందబుద్ధి గలవాడై తర్వాత సత్యతపుడు/సత్య తపసు డయ్యాడు. చూ. సత్యతపుడు. 2. వైశ్రవణుడి సేవకుడు. ఇతడు విమానయానం చేస్తున్నపుడు ఉగ్రసేనుడి భార్య పద్మావతిని చూసి కామించి ఉగ్రసేనుడి రూపంలో వెళ్ళి ఆమెతో సుఖించి వెళ్ళిపోతాడు. - పద్మ.పురా.

గోదుడు : స్కందుడి అనుచరుడు. - భార.

గోదేవి : బ్రహ్మదత్తుడి భార్య. ఈమె కొడుకు విష్వక్సేనుడు. - భార.

గోనందుడు: స్కందుడి యోధుడు.-భార.

గోపతి : 1. శిబి మనమడు. పరశురాముడికి భయపడి అడవులకుపోయి గోవుల్ని కాస్తుండేవాడు. - భార. 2. పిశాచం. కాలకేతు స్నేహితుడు. మహేంద్ర పర్వతం మీద శ్రీకృష్ణుడితణ్ణి చంపుతాడు. - భార. 3. శివుడి మారుపేరు. 4. విష్ణువు మారుపేరు.

గోపరాష్ట్రం : భారతదేశంలోని ఒక నివాస స్థలం. - భార.

గోపాయనం : గోపకుల/గోవుల సైన్యం. - భార.

గోపాలకుడు : అంగారవతి, చండమహాసేనుల కొడుకు. ఇతడేకాక వీరికి పాలకుడనే మరోకొడుకు కూడా ఉన్నాడు. - కథాసరి.

గోపాలి : 1. అప్సరస. అర్జునుడి ఆరవార్థం దేవలోకంలో నృత్యం చేస్తుంది. - భార. 2.స్కందుడి అనుచరి. - భార.

గోప్తతార : సరయూనదీ తీరంలోని ప్రదేశం. శ్రీరాముడిక్కడినుంచే స్వర్గానికి వెళ్లారు. - భార.

గోబిలుడు : ఒక బ్రాహ్మణుడు. దేవదత్తుడు చేసే యజ్ఞంలో ఉద్గాతగా ఉన్నాడు. స్వరం తప్పు చెప్పినందుకు దేవదత్తు డితణ్ణి 'మూర్ఖుడా' అంటాడు. గోబిలుడికి కోపంవచ్చి నీకు మూర్ఖుడే పుడతాడంటాడు. దేవదత్తుడు క్షమించమంటే కొన్నాళ్ళ తర్వాత నీ కొడుకు కవి ఔతాడని అనుగ్రహిస్తాడు. - దే.భా.

గోభానుడు : పూరు వంశంవాడైన తుర్వసుడి మనమడు. వర్గుడి కొడుకు. త్రైశాని తండ్రి. - అగ్ని.

గోమతి/కౌశికి : దేవతగా ప్రజలు ఆరాధించే నది. ఈమె విశ్వామిత్రుడి సోదరి. భర్త రుచికుడి శాపం వల్ల నదిగా మారుతుంది. - వా.రామా. శ్రీరాముడీ నదితీరానే అశ్వమేధయాగం చేశాడు. - ఉ.రామా.

ఈ నది నీటిని తాగిన వారి పాపాలు పోతాయి. - భార.

గోమతీమంత్రం : గోవుల ఆశీస్సులు పొందడానికి వాడే మంత్రం. ఈ మంత్రాన్ని గోవుల మధ్య నిల్చొని చదివితే అధిక సంతానం, అధిక ధనం లభిస్తాయి. స్త్రీలు చదివితే భర్త అనురాగాన్ని పొందుతారు. - భార.

గోమంతం : 1. ద్వారక దగ్గరున్న ప్రసిద్ధమైన పర్వతం. దీన్నే గోమ/రైవతక మనీ అంటారు. బలరాముడు దీనిమీదే జరాసంధుణ్ణి పట్టుకొని వదిలేస్తాడు. - భాగ. 2. భారతదేశంలోని ఒక నివాస ప్రాంతం. - భార. 3. కుశద్వీపంలోని పర్వతం - భార.

గోముఖుడు : 1. శాకల్యుడి శిష్యుడు. ఋగ్వేద సంహితను జాతుకర్ణి అనేవాడికి ఉపదేశిస్తాడు. 2. క్రోధవశుడి వంశంలోని రాజు. - భార. 3. కూరపద్ముడి అనుచరుడు. రాక్షసుడు. - స్కాంద. 4. మాతలి కొడుకు.

గోమేదకం : నవరత్నాలలో ఒకటి. ముక్తా మాణిక్య వైడూర్యా గోమేదవజ్ర విద్రుమౌ; పద్మరాగో మరకతం నీలశ్చేతి యథాక్రమం.

గోరథం : మగధలోని భవనం. ఇది గిరివ్రజం దగ్గరి పర్వతంమీద ఉంది. - భార.

గోలకి : మధుపుడనే రాక్షసుడి తల్లి. కృత యుగంలో ఈమె బ్రహ్మ ముఖం నుంచి పుడుతుంది. - ఉ.రామా.

గోలోకం : దివ్యలోకం. అన్ని లోకాలకన్నా పైనున్న దీంట్లో చాలా గోవులు నివసిస్తాయి. ఇక్కడ తపస్సు చేసి దక్షుడి కూతురు సురభి కొన్ని శక్తులు పొందుతుంది. - భార.

గోళకుడు : శాకల్యుడి శిష్యుడు.

గోవర్ధన గిరి : గిరిరాజమనే పర్వతం. దీని సమీపంలోని గోకులవాసులు వర్షంకోసం ఇంద్రుణ్ని పూజిస్తుండేవారు. వర్షం రావడం గోవర్ధన గిరిమీద ఆధారపడి ఉంటుంది కాబట్టి దాన్ని పూజిస్తే చాలంటాడు శ్రీకృష్ణుడు. ఇంద్రుడు కోపించి కుంభవృష్టి కురిపిస్తాడు. శ్రీకృష్ణుడా పర్వతాన్నెత్తి వీళ్ళని రక్షిస్తాడు. - భాగ. చూ. రాళ్ళవాన.

గోవాసనం : భారతదేశంలోని ఒక ప్రాంతం. ఇక్కడి ప్రజలు ధర్మరాజుని ధనంతో సత్కరిస్తారు. - భార.

గోవాసనుడు : శివి దేశపు రాజు. ఇతడి కూతురు దేవిక ధర్మరాజును స్వయంవరంలో వివాహమాడుతుంది. కాశీరాజు కొడుకుతో ఒకసారి గోవాసనుడు యుద్ధం చేస్తాడు. - భార.

గోవితతం : ఒక రకమైన అశ్వమేధయాగం. కణ్వుడు దీన్ని చెయ్యమని భరతుడినడుగుతాడు. - భార.

గోవిందగిరి: క్రౌంచద్వీపంలోని పర్వతం.-భార.

గోవింద దత్తుడు : గంగానది తీరానున్న బహుసువర్ణక పట్టణంలో నివసించే బ్రాహ్మణుడు. భార్య పతివ్రత. వీరికి ఐదుగురు పిల్లలు. వీళ్ళింట్లో లేనపుడు వైశ్వానరుడు అనే ముని వీరి ఇంటికి వస్తాడు. ఇంట్లో ఉన్న పిల్లలు అతణ్ని ఆదరించరు. గోవింద దత్తుడికిది తెలిసి పిల్లలందర్నీ వదిలేస్తాడు. - కథాసరి.

గోవింద భగవత్పాదాచార్యులు : శంకరాచార్యులవారి గురువు. గౌడపాదాచార్యుల శిష్యులు.

గోవిందశర్మ : పూర్వం కాశీలో నివసించిన ఒక బ్రాహ్మణుడు.

గోవిందుడు : శ్రీకృష్ణుడి పేరు. గోవర్ధనగిరి నెత్తి గోపాలకుర్ని, గోవుల్ని రక్షించడం వల్ల ఈ పేరొచ్చింది. - దాక్షిణాత్యపాఠం - భార.

గోవులు : సుమిత్రుడి గోవులు. రంతిదేవుడి యాగంలో పశువులై గోలోకానికి వెళ్తాయి. చూ. సుమిత్రుడు. "మనం సుమిత్రుడి ధనం. అతడి అనుమతి లేకుండా ఎట్లావెళ్తామని" ఒక ఆవు అంటుంది. అతణ్ని చంపుదామని కొన్ని ఆవులంటాయి. అవి కామరూపంలో వెళ్ళి అతణ్ని చంపుతాయి. - భార. వీటిలో అగ్ని, లక్ష్మిలున్నారు. - భార. చూ. సురభి.

గోవ్రజుడు : స్కందుడి యోధుడు. - భార.

గోశృంగం : దక్షిణ భారతదేశంలోని పర్వతం. సహదేవుడు దీన్ని ఆక్రమిస్తాడు. - భార.

గోసవం : ఒక యజ్ఞం. - భార.

గోస్తని : స్కందుడి అనుచరుడు.

గోహత్య : గోహత్య మహాపాపం. దీనికి శిక్ష వరుసగా ఒక నెలపాటు బార్లీనీళ్ళు తాగడం, గోశాలలో నివసించడం, గోమూత్రంతో రెండు నెలలు స్నానం చెయ్యడం, గోరక్షణ చెయ్యడం, మొదలైనవి. - అగ్ని.

గౌడపాదాచార్యులు : శ్రీశుకుల శిష్యుడు. యతిగోవింద భగవత్పాదులకు గురువు. ఉత్తరగీతకు భాష్యం రాశారు.

గౌడపురి : లక్ష్మణవతి అనే పట్టణం. వంగ

దేశంలో ఉంటుంది. ఇక్కడ జహ్ను మహర్షి ఆశ్రమం ఉండేది. ఇక్కడి బ్రాహ్మణులను గౌడులంటారు. పరీక్షిత్తు కాలంలో వీళ్ళు కురుకోసలదేశం నుంచి వచ్చారు.

గౌడం : వంగదేశం. ఈ దేశస్థులు పంచగౌడులలో ఒకరు.

గౌతమాశ్రమం : విశాలపురం నుంచి మిథిలా పురానికి పోయేదారిలో ఉంది. దీనికి దగ్గర్లోనే నిమి నిర్మించిన జయంతపురమనే పట్టణం ఉంది.

గౌతమి : 1. బ్రాహ్మణ స్త్రీ. తన పిల్లవాడిని పాము కరిస్తే ఈమె విలపిస్తుంటుంది. దీన్ని బోయవాడు విని పిల్లవాడి మరణానికి కారణమైన పామును చంపుతానంటాడు. కానీ తర్వాత యముడి వల్ల ఇది కర్మానుసారం జరిగేదని తెలుసుకొని దాన్ని వదిలేస్తారు. - భార. 2. కృపి ఇంకోపేరు. 3. చూ. గోదావరి.

గౌతముడు : 1. ప్రచేతసుడి కొడుకు - బ్ర.వై. 2. ముని. బ్రహ్మ సృష్టించిన అహల్యకోసం అందరూ భూప్రదక్షిణం చేస్తుంటే ఈయన సగం ఈనిన గోవుకు ప్రదక్షిణం చేసి వస్తాడు. బ్రహ్మ అహల్య నితడికే ఇస్తాడు. వీరికి శతానీకుడు పుడతాడు. ఇంద్రుడహల్యతో ఉండటం చూసి అహల్యను శిల అయ్యేట్లు, ఇంద్రుడికి ఒళ్ళంతా యోనులుండేట్లు శాపం ఇస్తాడు. రామస్పర్శ వల్ల శిల మనిషయ్యేట్లు, ఇతరుల కళ్ళకు ఒంటిమీది యోనులు కళ్ళుగా కన్పించేట్లు శాపవిమోచనం చెప్తాడు. - భార.

గౌతముడి గోవు : గౌతముడి కాలంలో ద్వాదశవర్ష క్షామం వస్తుంది. గౌతముడు తన తపశ్శక్తితో అనుష్ఠానం చేసుకొనే లోపలే పంట పండిస్తూ పరిసరాల్లోని ఋషులను రక్షిస్తుండే వాడు. క్షామం తీరినాక ఋషులితణ్ని తమతో రమ్మంటారు. ఇత డంగీకరించడు. ఋషు లొక మాయాగోవును సృష్టించి ఇతడి పొలం మీదకు వదుల్తారు. ఇతడు దాన్నదిలించగానే మరణిస్తుంది. ఋషు లితరు గోహత్య చేశాడని చాంద్రాయణవ్రతం చెయ్యాలనీ చెప్తారు. నిష్కారణంగా బాధలకు గురైన వారిని 'గౌతముడి గోవు' అని చెప్తుంటారు.

గౌర పృష్ఠుడు : యమసభలోని రాజర్షి. భార.

గౌరప్రభుడు : పీవరి, శుకుల కొడుకు. ఇతడికి కృష్ణుడు, భూరి, దేవశ్రుతుడు అనే సోదరులు, కీర్తి అనే సోదరి ఉన్నారు.-దే.భా.

గౌరం : కుశద్వీపంలోని పర్వతం. - భార.

గౌరముఖుడు : 1. శమీకుడి కొడుకు. శృంగి ఇతడితోనే పరీక్షిత్తుకు వర్తమానం పంపిస్తాడు. - భార. 2. విష్ణుమూర్తి అనుగ్రహం వల్ల ఏదికోరితే దాన్నిచ్చే మణిని వరంగా పొందిన ఒక ముని. దీన్ని దుర్జయుడనే రాజు స్వీకరించదలచి నీలుడనే వాణ్నే తెమ్మని పంపిస్తాడు. మణినుంచి సైన్యం పుట్టి ఘోరయుద్ధం జరుగుతుంటుంది. ముని విష్ణువును ప్రార్థించి యుద్ధమాపిస్తాడు. శత్రువుల్ని జయిస్తాడు. - వరా.

గౌరవాహనుడు : యుధిష్ఠిరుడి రాజసూయా నికి వచ్చిన ఒక రాజు. - భార.

గౌరశిరసుడు : ఇంద్రసభలోని ఋషి. - భార.

గౌరి : 1. పార్వతి అనుచరి. - భార. 2. వరుణుడి భార్య. - భార. 3. భారతదేశంలోని ఒక నది. - భార. చూ. పార్వతి.

గౌరీగంగ : కైలాస పర్వతం మీది నది.

గౌరీశిఖరం : హిమాలయాల్లోని పవిత్రస్థలం. ఇక్కడ స్థానకుండంలో స్నానం చేస్తే, వాజ పేయ, అశ్వమేధ యాగాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

గౌరీశుడు : యముడి సభలోని రాజర్షి. - భార.

గౌళులు : చూ. పంచగౌళులు.

గ్రంథికుడు : విరాటుడి సభలో ఉన్నప్పుడు నకులుడు పెట్టుకున్న పేరు. - భార.

గ్రసనుడు : తారకయుద్ధంలో విష్ణువు చేతిలో మరణించిన రాక్షసుడు.

గ్రస్తుడు : రాక్షసుడు. భృగుపత్నిని బలవంతంగా ఎత్తుకొని పోతుంటే కీటకం కమ్మని శపిస్తుంది. ఈ కీటకమే పరశురాముడు నిద్రపోయే సమయంలో కర్ణుడి తొడను తొలుస్తుంది. పరశురాముడి మొహం చూడగానే దీనికి శాపవిమోచనమౌతుంది. - భార.

గ్రహపీడ : గ్రహాలు మానవుల మీద ప్రభావాన్ని చూపెడతాయని విశ్వసిస్తారు. పిల్లలమీద పాపిని, భీషణి, ఘంటాలి, కాకోలి, హంసాధిక, ఫల్కారి, ముక్తకేశి, శ్రీదండి, ఊర్ధ్వగ్రాహి, రోదని, పూతన, ముకుట, గోముఖి, పింగళ, లలన, పంకజ, నిరాహార, యమున, కుంభకర్ణి, తాపసి, రాక్షసి, చంచల, రోదని, చటుక మొదలైన గ్రహాలు వాటి ప్రభావాన్ని చూపెడతాయి.

గ్రామణి : 1. గంధర్వుడు. దేవవతి తండ్రి. కుమార్తెను సుకేశుడి కిచ్చి వివాహం చేస్తాడు. - ఉ.రా. 2. శివుడి భూతగణం. ఈ గణాన్ని పూజించే వారి పాపాలన్నీ పోతాయి. - భార.

గ్రామణీయుడు : క్షత్రియుడైన గ్రామపరిపాలకుడి ఇంట్లో పుట్టిన వాడు. ధర్మరాజు రాజసూయయాగ సందర్భంలో నకులుడు గ్రామణీయుణ్ని ఓడిస్తాడు. - భార.

గ్రామదేవత : దక్షిణ భారతీయులకు 'దేవి' ప్రధాన గ్రామదేవత. ఈమెనే దుర్గ, కాళి అనీ పిలుస్తారు. ఈమెను ఇంకా అరవైనాలుగు రూపాల్లో పూజిస్తారు. గ్రామదేవతల్లాగే మునీశ్వరుడు, భైరవుడు, వీరుడు వంటి గ్రామదేవుళ్ళు కూడా ఉంటారు. - నామ్‌వనమ్‌గమ్ దైవంగళ్.

గ్రీవ : ఒక పక్షి. తామ్ర కశ్యపుల కూతురు. - అగ్ని.

గ్లావుడు : చూ. బకుడు.

ఘ

ఘటజానుకుడు : ధర్మరాజు సభలోని ఋషి. ఒకసారి శ్రీకృష్ణుడితణ్ని కలుసుకుంటాడు. - భార.

ఘటం : భారతదేశంలోని ఒక పట్టణ ప్రాంతం. - భార.

ఘటిక : కాలమానం. ఇరవైనాలుగు నిమిషాలతో సమానం. అరవై వినాడికలు ఒక ఘటిక. చూ. కాలమానం.

ఘటుడు : దొంగ. ఇతడి స్నేహితుడు కర్పరుడు. వీళ్ళిద్దర్ని ఘటకర్పరులంటారు. వీళ్ళిద్దరూ రాజుగారింటికి దొంగతనానికి వెళ్తారు. ఘటుణ్ని తలుపుదగ్గర ఉంచి కర్పరుడు లోపలికెళ్తాడు. అక్కడ రాజకుమారి ఇతణ్ని శారీరక సుఖాల్లో తేల్చి డబ్బులిచ్చి మళ్ళీ వస్తుండమని చెప్తుంది. రాజుకిది తెలిసి కర్పరుణ్ని ఉరితీయమని చెప్తాడు. కర్పరుడు ఘటుణ్ని పిల్చి రాకుమారిని రక్షించమంటాడు. ఇతడు రక్షిస్తాడు. ఆమె మళ్ళీ ఒక సన్యాసి ప్రేమలో పడి ఘటుణ్ని చంపుతుంది.

ఘటోత్కచుడు : హిడింబీ భీముల కొడుకు. పాండవ పక్షపాతి. బదరికాశ్రమానికి పాండవుల్ని భుజాలపై మోసుకొని వెళ్తాడు. ఇతడి కొడుకు అంజనపర్వుణ్ని అశ్వత్థామ చంపుతాడు. మేఘవర్ణుడనే ఇంకో కొడుకితడికున్నాడు. ఇంద్రుడిచ్చిన వైజయంతీశక్తితో కర్ణుడు ఘటోత్కచుడిని సంహరిస్తాడు. బ్రాహ్మణుల్ని, వారి యజ్ఞాల్ని ఇతడసహ్యించుకుంటాడు.- భార.

ఘంటాకర్ణుడు : రాక్షససోదరులు. కానీ కొన్నాళ్ల తర్వాత ఒకడినే ఘంటాకర్ణుడనేవాళ్ళు. ఇతడు మొదట్లో విష్ణువుకు శత్రువు. విష్ణువు పేరుకూడా చెవిన పడకూడదని ఎప్పుడూ ఒక గంట మోగించుకుంటూ వెళ్తుండేవాడు. కష్టంలో ఘంట మోగించుకొనేవాడు కాబట్టి ఘంటాకర్ణుడయ్యాడు.

భార. కుబేరుడి సేవకుడిగా మారి మోక్షం కోసం శివుడి గురించి తపస్సు చేస్తాడు. శివుడు ప్రత్యక్షమై విష్ణువును గురించి ప్రార్థించమంటాడు. అప్పట్నుంచీ విష్ణుభక్తుడౌతాడు. ఇతడికి గుర్ఫుకూడా ఉన్నాయి.

ఘంటుడు : వశిష్ఠుడి వంశంలో జన్మించిన బ్రాహ్మణుడు. శివుణ్ణి ఆరాధిస్తూ వందేళ్ళు గడిపాడు. దేవలుణ్ణి కూతుర్నిమ్మని అడుగుతాడు. దేవలుడు తిరస్కరిస్తాడు. ఇతడు బలవంతంగా తీసుకెళ్ళి వివాహం చేసుకుంటాడు. దేవలుడి తణ్ణి గుడ్లగూబగా మార్చి ఇంద్రద్యుమ్నుడు సహాయం చేసినపుడు స్వస్వరూపం వస్తుందని చెప్తాడు. - స్కంద.పు. మా. ఘంటాకర్ణుడు.

ఘంటోదరుడు : వరుణుడి సభలోని రాక్షసుడు. - భార.

ఘనాపాఠం : వేదాభ్యాస విధానం. ఇట్లాంటివి నాలుగు విధానాలున్నాయి. 1. జటాపాఠం, 2. ఘనాపాఠం, 3. పదపాఠం, 4. క్రమపాఠం. ఒక పదాన్ని విడదీసి వాటి ముందువెనకలున్న పదాలతో కలిపి చదవడం జటాపాఠం. దీంట్లో తప్పులు సందిద్దడం ఘనాపాఠం. మిగిలినవి రెండూ ఘనాపాఠంలోని భేదాలే.

ఘర్మ్కుడు : అంగ వంశపు రాజు.

ఘర్మ్యుడు : గాంధారుడి కొడుకు.

ఘూర్జరం : ఒక దేశం. పశ్చిమ సముద్రతీరంలో ఉంది. దీన్నే గుజరాత్ అంటారు.

ఘూర్జరులు : ఘూర్జర దేశస్థులు. పంచద్రావిడులలో ఒకరు.

ఘూర్ణిక : 1. దేవయాని పరిచారిక. శర్మిష్ఠ దేవయానిని నూతిలో తోసిన తర్వాత ఈమె దేవయానిని వెదుకుతూ వస్తుంది. - భార. 2. శుక్రాచార్యుడి కూతురు. దేవయానిని పెంచిన తల్లి. - భార.

ఘోరకం : భారతదేశానికి నైరుతి దిక్కునున్న పట్టణ ప్రాంతం. ఇక్కడి ప్రజలు ధర్మరాజుకు ధనాన్ని బహూకరించారు. - భార.

ఘోరుడు : అంగిరసుడి కొడుకు. శిష్యుడైన కృష్ణుడికి పురుషయజ్ఞవిజ్ఞానం నేర్పాడు. - ఛా.ఉ.

ఘోషమణి : నకులుడి శంఖం పేరు.

ఘోషయాత్ర : పాండవులు ద్వైతవనంలో బాధలు పడుతున్నారని ధృతరాష్ట్రుడు వినాలని స్తుంటే కర్ణ, దుర్యోధనాదులు గోరక్షణ మిషతో పాండవులను అవమానించడానికి అక్కడికి వెళ్తారు. కానీ అక్కడ సరోవరం దగ్గర గంధర్వులతో యుద్ధంచేసి అవమానం పొంది భీమార్జునులు విడిపించగా తిరిగివస్తారు. - భార.

ఘోషవతి : ఉదయనుడి వీణపేరు. - కథాసరి.

ఘోషుడు : 1. పులిందుడనే రాజు కొడుకు. ఇతడి కొడుకు వజ్రమిత్రుడు. - భాగ 2. ఋగ్వేదంలో ప్రసిద్ధి చెందిన తపస్విని. కక్షీవంతుడి కూతురు. చిన్నతనంలోనే కుష్ఠురావడం వల్ల ఎవరూ పెళ్ళి చేసుకోవడానికి ముందుకు రారు. ఈమె అశ్వినీదేవతల్ని స్తుతిస్తూ ఒక మంత్రం రూపొందిస్తుంది. వారి అనుగ్రహం వల్ల కుష్ఠు మాయమై ఈమెకు వివాహమౌతుంది. - ఋగ్వేదం.

ఘృతపసుడు : నెయ్యి తాగి బతికే ఋషి. బ్రహ్మ శిష్యుడు. సనాతన ధర్మాన్ని బోధిస్తాడు. - భార.

ఘృతపృష్ఠుడు : ఉత్తానపాదుడి సోదరుడైన ప్రియవ్రతుడి కొడుకు. ఇతడి తల్లి సురూప. సోదరి ఊర్జస్వతి. అగ్నీధ్రాదులు సోదరులు. - దే.భా.

ఘృతవతి : భారతదేశంలోని ఒక నది. - భార.

ఘృతాచి : కుశనాభుడు, వ్యాసుడు, భరద్వాజుడు మొదలైన వారి తపస్సు భగ్నం చేసిన

అప్సరస్త్రీ. కపిల కూతురు. రురుడి తల్లి. - భార.
విశ్వకర్మా, ఈమే పరస్పరం శపించుకొని భూలోకంలో పుట్టి కంసాలి, వడ్రంగుల జన్మకు కారకులయ్యారు. - బ్ర.వై.
వ్యాసుడికి, శుకరూపంలోని ఘృతాచి వల్ల శుకుడు పుడతాడు. ఈమెకు భరద్వాజుడి వల్ల ఇద్దరు కొడుకులు పుడతారు. - భార.

ఘృతుడు : అంగవంశపు రాజు. ఘర్మనుడి కొడుకు. విదుషుడి తండ్రి. - అగ్ని.

ఘృతేయుడు : అంగవంశంలోని రాజు. - అగ్ని.

ఘ్రాణశ్రవసుడు : స్కందుడి అనుచరుడు. బ్రాహ్మణుల శుభంకోసం ప్రయత్నించాడు. - భార.



చకోరం : తూర్పు కనుమలలోని ఒక కొండ.

చక్రకుడు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

చక్రదేవుడు : వృష్ణి వంశంలోని యోధుడు. - భార.

చక్రద్వారం : ఒక పర్వతం. దీనిమీద ఇంద్రుడో యజ్ఞం చేశాడు. - భార.

చక్రధనుస్సు : కపిలుడి పేరు. - చూ. కపిలుడు.

చక్రధరుడు : ప్రజ్ఞావంతుడైన బ్రాహ్మణుడు. 'వత్సరాజ చరితం' లోని పాత్ర.

చక్రధర్మ : విద్యాధరుల్లో ముఖ్యుడు. సోదరుడితో కలసి కుబేరుణ్ణి స్తుతించేవాడు.- భార.

చక్రనేమి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

చక్రం : విష్ణువు ఆయుధం. దీన్ని దధీచి ఎముకల్తో చేశారు. - బ్రహ్మ.

చక్రమందం : ఒక సర్పం.- భార.

చక్రవంతం : ప్రసిద్ధమైన పర్వతం. సుగ్రీవుడు సీతను వెదకాల్సిన స్థలాల గురించి వానరులకు చెప్తూ దీన్ని ప్రత్యేకంగా చెప్తాడు. విశ్వకర్మ సుదర్శన చక్రాన్ని చేసింది దీనిమీదే. - వా. రామా.

చక్రవాళం : లోకాలోక పర్వతం. చక్రాకారంగా భూమిని చుట్టి ఉంటుంది. కాబట్టి దీనికీ పేరు వచ్చింది.

చక్రవ్యూహం : ఒక సైనిక వ్యూహం. ద్రోణుడు ఈ వ్యూహాన్ని కురుక్షేత్ర యుద్ధంలో ఏర్పాటు చేస్తాడు. అభిమన్యుడు దాన్నుంచి బైటపడలేక మరణిస్తాడు. బండి చక్రాల మాదిరిగా దీన్ని ఏర్పాటుచేస్తారు.-భార.

చక్రసమీర దైత్యుడు : - చూ. తృణావర్తుడు.

చక్రాలి : ప్రాచీన భారతదేశంలోని ఒక నగరం. - భార.

చక్రికుడు : వేటగాడు. విష్ణు భక్తుడు. ఏదైనా తాను తిని రుచి చూసి భగవంతుడి కర్పించేవాడు. ఒకసారి రుచి చూస్తున్నప్పుడు అది గొంతులో ఇరుక్కుంటుంది. దాన్ని భగవంతుడికే అర్పించాలని గొంతు కోసి తీస్తాడు. విష్ణు వితణ్ని బతికిస్తాడు. తర్వాత ఇతడు మరణించి మోక్షాన్ని పొందుతాడు. - పద్మ. పు.

చక్రుడు : 1. వాసుకి కొడుకు. సర్ప యాగం చేసినపుడు మరణిస్తాడు. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామికి విష్ణువు ఇచ్చిన ముగ్గురు అనుచరుల్లో ఒకడు. సంక్రమణ, అతిక్రమణులు మిగిలినవారు.-భార. 3. సుబ్రహ్మణ్యస్వామికి త్వష్ట ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు అనుచక్రుడు. - భార.

చక్రోద్ధత్తుడు : యయాతి వంశపు రాజు. - భాగ.

చక్షుర్నది : గంగలో కలిసే ఒక నది.

చక్షుర్మనువు : సర్వతేజస్సు కొడుకు. తల్లి

ఆకూతి. భార్య నడ్వల. పురుకుత్సాదులు కొడుకులు. వీళ్లు పన్నెండు మంది.

చక్షుర్వర్ధనిక : శాక ద్వీపం నుంచి ప్రవహించే నది. - భార.

చక్షువు : 1. సర్వ తేజస్సు కొడుకు. ఇతడి తల్లి ఆకూతి. ఇతడి భార్య నడ్వల. త్రితుడు, ద్యుమ్నుడు మొదలైనవా రితని కొడుకులు. 2. యయాతి పౌత్రుడు. తండ్రి అనువు.

చక్షుషువు : సుచ్ఛాయ, శిష్టుల కొడుకు. పుష్కరిణి భర్త. వీరి కొడుకు చాక్షుష మనువు. - విష్ణు. 2. భార్య బృహతి. రిపుడి వల్ల ఈమెకు చాక్షుషువు జన్మించాడు. - బ్రహ్మ.

చంచలాక్షి: 1. ద్వాపర యుగంలో నివసించిన వేశ్య. విటుడి కోసం ఒక చోటు కెళ్తే అక్కడో కుష్ఠువా డీమెను హత్య చేస్తాడు. విష్ణు భటులు వచ్చి దేవాలయాన్ని శుభ్రం చేసిందని యమభటులతో చెప్పి వైకుంఠానికి తీసికెళ్తారు. - పద్మ.పు. 2. విద్యాధర కన్య. రావణుడు తనను ధ్యానంలో ఉన్నప్పుడు బలాత్కరించాడని లక్ష్మీవల్ల మరణించేట్లు శపిస్తుంది. - కంబరామా.

చండకుడు : శివలింగాన్నారాధించి మోక్షం పొందిన బోయవాడు. శిథిలమైన శివాలయాన్ని చూసిన బోయవాడు దుఃఖించి విషయాన్ని 'సింహకేతు' వనే రాకుమారుడికి చెప్తాడు. అతడు శివలింగాన్ని పూజిస్తూ భస్మధారణ చేయుమని చెప్తాడు. ఇతడికి ఒకసారి భస్మం దొరకదు. భార్య పుళింది తానే భస్మంగా మారతానంటుంది. అనిష్టంతోనే ఒప్పుకుంటాడు. పూజ పూర్తయిన తర్వాత అలవాటుగా భార్యను పిలుస్తాడు. ఆమె ఆశ్చర్యకరంగా తిరిగి వస్తుంది. ఒక విమానం వీరిద్దర్నీ శివలోకానికి తీసుకువెళ్తుంది. - శివపురాణం.

చండకౌశికుడు : బృహద్రథుడికి సంతానాన్ని ప్రసాదించిన ముని. జరాసంధుడు ఇతడి అనుగ్రహం వల్లే పుడతాడు. ఇతడు పుట్టిన తర్వాత చండకౌశికుడు రాజ నగరానికి వెళ్ళి ఇతణ్ణి చూసి బలవంతుడైన రాజు అవుతాడని చెప్పాడు. - భార.

చండతుండకుడు : గరుడుడి కొడుకు.- భార.

చండదేవుడు : మతంగుడనే బ్రాహ్మణుడు. ఇంద్రుడి వరంవల్ల కామరూపం పొంది చండ దేవుడిగా ప్రసిద్ధి చెంది స్త్రీల పూజలు పొందుతుండేవాడు.

చండబల : ఒక వానరం. ఇది కుంభకర్ణుణ్ణి అనేక ఇబ్బందులు పెట్టింది. - భార.

చండభార్గవుడు : చ్యవనుడి వంశంలోని ముని. జనమేజయుడి సర్పయాగాన్ని నిర్వహించిం దితడే. - భార.

చండమహాసేనుడు : ఉజ్జయినీ రాజు. జయసేనుడి కొడుకు. వాసవదత్త తండ్రి. ఇతడి అసలు పేరు మహాసేనుడు. దేవి ఉపాసన చేసి ఒక ఖడ్గాన్ని, మంచి భార్యను వరంగా పొందడంవల్ల చండమహాసేను డయ్యాడు. గోపాలకుడు, పాలకుడు కొడుకులు. - చూ. ఉదయనుడు.

చండముండులు : రాక్షస సోదరులు. ఇతర రాక్షసుల్ని సమీకరించి జీవితాన్ని గడుపుతుండేవారు. తర్వాత వీళ్ళు శుంభనిశుంభులకు సేవకులయ్యారు. పార్వతి అంశ అయిన కౌశికను చూసి ఆమె అందాన్ని శుంభనిశుంభులతో చెప్తారు. చివరకు వీరు దేవిచేతిలో మరణిస్తారు. - మార్క.

చండవేగుడు : ఒక గంధర్వ రాజు. ఇతడు పురంజయుడి నగరంపై దాడిచేస్తాడు. ఇతణ్ణి ప్రజాగరుడనే పురాధ్యక్షుడు ఓడిస్తాడు. - భాగ.

చండామార్కులు : శుక్రుడి కొడుకులు. దైత్యులకు పురోహితులు. ప్రహ్లాదుడి గురువులు.

చండాలుడు : - చూ. చాతుర్వర్ణ్యం.

చండిక : 1. పార్వతి అంశ. చండముం

డులలో చండుణ్ణి సంహరించడంతో చండిక అనే పేరొచ్చింది. – మార్క. 2. ఉద్దాలకుడి భార్య. దుశ్శీల. భర్త చెప్పిందానికి వ్యతిరేకంగా చెయ్యడం ఈమె లక్షణం. ఇది గమనించి అన్నీ వ్యతిరేకంగా చెప్తూ పొరపాటున పితృకార్యం నాటి పొరణ జాగర్త చెయ్యమంటాడు. ఈమె పెంటమీద పడేస్తుంది. ఉద్దాలకుడు శిలగా మారమని శపిస్తాడు. ధర్మజుడి యాగాశ్వం తొక్కితే శాప విమోచన మౌతుందని చెప్తాడు. – జై.భార.

చండుడు : శుక్రుడి కొడుకు. రాక్షసుల యాజ్ఞికుడు. హిరణ్యకశిపుడి కోరిక మీద ప్రహ్లాదుడికి విష్ణుద్వేషం పుట్టించాలనుకుంటాడు. కానీ ఓడిపోతాడు.– భార/భాగ.

చతురంగుడు : 1. శాంతా ఋష్యశృంగుల కొడుకు. ఇతడి కొడుకు పృథులాక్షుడు. – పద్మ. 2. అంగరాజు. హేమపాదుడి కొడుకు. పృథులాక్షుడి తండ్రి. – అగ్ని.

చతురశ్వుడు : ఒక రాజర్షి. యముడి సభలో సభ్యుడు. – భార.

చతురాస్యుడు : రాక్షసుడు. రంభను ప్రేమించి రంభ అనుచరి స్వయంప్రభ ద్వారా కార్యాన్ని సాధిస్తాడు. వీళ్ళు వీరి నివాసాన్ని చతురాస్యుడి కోసం మయుడు కట్టిన భవనం లోకి మారుస్తారు. కానీ ఇంద్రుడు ఈతణ్ణి సంహరించి రంభను తీసుకెళ్తాడు. స్వయంప్రభను భూమిమీదే ఉండమని శపిస్తాడు. – కంబ. రామా.

చతురిక : వేశ్య. బ్రాహ్మణుడి దగ్గర బంగారాన్ని స్వీకరించి ఒక విటుడి సలహా ప్రకారం దాన్ని తిరిగి అతడికే ఇస్తుంది. – కథాసరి.

చతురుపాయాలు : సామ భేద దాన దండోపాయాలు. కొడుకులు, సోదరులు ఇతర బంధువర్గాల విషయంలో సామాన్ని వాడాలి. సామం అంటే ప్రియ భాషణాదులు. దానం చెయ్యడం రెండోది. భేదోపాయాన్ని పిల్చి అవమానించిన వారి మీద ఉపయోగించాలి. దండోపాయం ప్రకాశ, అప్రకాశ భేదాల్తో రెండు రకాలు– లోక కంటకులను ప్రకాశ దండోపాయంతో జయించాలి. ఇంకో మూడు ఉపాయాలు కూడా ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి సప్తోపాయా లంటారు. – అగ్ని.

చతుర్థీవ్రతం : శివలోకాన్ని పొందటానికి ఉపయోగపడే వ్రతం. గణపతిని పూజించాలి. చతుర్థి రోజే మంగళవారమైతే మరీ మంచిది. – అగ్ని.

చతుర్దంష్ట్రుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. బ్రాహ్మణులంటే భక్తి ఎక్కువ. – భార.

చతుర్దశి మాహాత్మ్యం : చతుర్దశి రోజు శివుణ్ణి పూజిస్తే అన్ని కోరికలూ నెరవేరతాయి.

చతుర్ముఖ లింగం : సరస్వతీ నదీ తీరంలో బ్రహ్మ స్థాపించిన లింగం. ఒక కన్య పట్ల కామభావాన్ని ప్రదర్శించినందువల్ల బ్రహ్మ శిరస్సుల్లో ఒకటి పగిలి పోతుంది. అప్పుడతడు స్థాణుతీర్థానికి వెళ్ళి లింగప్రతిష్ఠాపన చేస్తాడు. – వామన.

చతుర్యుగాలు : ఒక మనువు జీవిత కాలాన్ని మన్వంతర మంటారు. ప్రతిమన్వంతరంలో డెబ్బై ఒక్క చతుర్యుగా లుంటాయి. త్రేత, ద్వాపర, కలి యుగాలు కలిసి ఒక చతుర్యుగం. ఇట్లాంటి డెబ్బైఒక్క చతుర్యుగాల తర్వాత – అంటే ప్రతి రెండువందల ఎనభై నాలుగు యుగాల తర్వాత – ఒక మనువు జీవితం పూర్తవుతుంది.

చతుర్వేదులు : సప్త పితరుల్లో ఒకరు. 1.వైరాజసులు, 2.అగ్నిష్వాత్తులు, 3.గార్హపత్యులు, 4.సోమపులు, 5.ఏకశృంగులు, 6.చతుర్వేదులు, 7.కాలు రవి పితరులు ఏడు రకాలు.– భార.

చతుర్వ్యూహాలు : వాసుదేవుడు, ప్రద్యు

మ్నుడు, అనిరుద్ధుడు, సంకర్షణుడు చతుర్వ్యూహాలు. మనో, బుద్ధి, చిత్త, అహంకారాలే ఈ పేర్లతో ఉంటాయి. శివుడీ నాలుగు రూపాల్లో ఉంటాడు.

చతుష్కర్ణి : స్కందుడి అనుచరుల్లో ఒకరు. - భార.

చతుష్పథరత : స్కందుడి అనుచరి.-భార.

చత్వరవాసిని : స్కందుడి అనుచరి. - భార.

చందన : అంగదేశం నుంచి ప్రవహించే నది.

చంద్ర : ఒక నది. - భార.

చంద్రకాంత : వేదరాశి అనే బ్రాహ్మణుడి భార్య. ఈమెను విద్యావతి అనే ఆమె జారిణిగా మారుస్తుంది. వేదరాశి ఇంటినుంచి గెంటేస్తారు. ఈమె జారిణిగా జీవితాన్ని గడిపి మరణించి మళ్ళీ దాసిగా జన్మిస్తుంది. ఒకసారి కావేరికి వచ్చి స్నానం చేసి దాని మహిమ బ్రాహ్మణుల వల్ల విని స్వర్గానికివెళ్తుంది. - తు.కా/అ.స్నే.

చంద్రకేతుడు : 1. శత్రుఘ్నుడి కొడుకు. - ఉ.రా. 2. విద్యాధర రాజు. 3. సౌబలుడి అనుచరుడు. దుర్యోధనుడి పక్షాన పోరాడి యుద్ధంలో మరణించాడు. - భార.

చంద్రగుప్తుడు : 1. కార్తవీర్యార్జునుడి మంత్రి. 2. రావణుడి రెండో కొడుకు. ఇతడు సుగ్రీవుడి కూతుర్ని, విభీషణుడి కోడల్ని అపహరిస్తాడు. - కంబ. రా. 3. నందుడి దాసికొడుకైన మౌర్యుడి కొడుకు. పాటలీ పుత్ర రాజీతన్నే అనాదరిస్తాడు. నందుణ్నే హతమార్చడానికి చాణక్యుడు పనికివస్తాడని చంద్రగుప్తు డతనితో స్నేహం చేస్తాడు. చివరకు చంద్రగుప్తుడే పాటలీపుత్రపు రాజౌతాడు. ఇతడి కొడుకు వారిసారుడు. వారిసారుడి మనుమడే అశోకుడు. - ము.రా. 4. శ్రీశైలం దగ్గరి రాజు. తన కూతుర్నే మోహిస్తాడు. - శ్రీమ. 5. శృంగారశేఖరుడి నగరంలోని బ్రాహ్మణుడు. రాజు కూతురు రాగమంజరి, దండనాయకుడి కూతురు మదనరేఖా ఇతణ్నే ప్రేమిస్తారు. రాజాజ్ఞతో వీరిద్దరినే గాక పురోహితుడి కూతురు శీలవతిని కూడా వివాహం చేసుకుంటాడు. వరరుచి, విక్రమార్కుడు, భట్టి, భర్తృహరి ఇతడి కొడుకులు. - విక్ర.చ.

చంద్రప్రభ : సోమప్రభ తల్లి.

చంద్రభాగ : ఒకనది. ఇది పుట్టిన పర్వతాలంపై బ్రహ్మ చంద్రుణ్నే విభజించాడు.

చంద్రమతి : హరిశ్చంద్రుడి భార్య. విశ్వామిత్రుడికిచ్చిన మాట ప్రకారం అతడికివ్వాల్సిన డబ్బుకోసం హరిశ్చంద్రు డీమెను కాలకౌశికుడికమ్ముతాడు. లోహితాస్యుడు పాముకాటు వల్ల మరణించాడని విని అర్ధరాత్రి వరకు యజమాని ఇంట్లో పనులన్నీ చేసి మరణించిన కొడుకును చూసి దుఃఖిస్తూ శ్మశానానికి తీసుకెళ్తుంది. అప్పుడే రాజు నగ లపహరించిన నేరం ఈమె మీదకు వస్తుంది. చివరకు హరిశ్చంద్రుడే ఈమె శిరశ్ఛేదం చేయాల్సిన స్థితి వస్తుంది. అతడు ఖండించబోతుండగా దేవతలు, విశ్వామిత్రాదులు వచ్చి కరుణించి వరాలిస్తారు. - మార్క. 2. ఒక పట్టణం. ఊర్మిళా లక్ష్మణుల కొడుకు చిత్రకేతువు దీని కధిపతి. - ఉ.రా.

చంద్రమసుడు : సంపాతికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించిన ఋషి. వానరాలకు దారి చూపించమని జటాయువుకు సలహా చెప్పాడు. - వా.రామా.

చంద్రరేఖ : ఒక అప్సరస.

చంద్రలోకం : స్వర్గంలో పితరులుండే లోకం. దీన్ని పితృలోకమనీ అంటారు.

చంద్రవక్త్రుడు : చంద్రకేతుడి పేరు.

చంద్రవంశం : భారత దేశాన్ని చాలాకాలం పరిపాలించిన రాజ వంశం. పురూరవ, నహుష, యయాతుల వంటి వారు ఈ వంశం వారే.- అస్నే.

చంద్రవతి : చంద్రగుప్తుడనే వాడు కూతుర్ని మోహిస్తాడు. ఇది విని ఆమె శ్రీశైలం వెళ్ళి శివుణ్ణి ప్రార్థిస్తుంది. శివుడు ప్రత్యక్షం కాగానే మల్లికాదామం ఇచ్చి అతనిలో ఐక్యం చేసుకోమంటుంది. దాన్ని తీసుకొని శివు దర్శనత పొందాడు. కాబట్టి మల్లికార్జును డయ్యాడు. అతడిలో ఈమె ఐక్యం పొందింది. - భో.మ.

చంద్రవత్సం : చంద్రవత్సుడనే రాజు నుంచి పుట్టిన క్షత్రియ వంశం.- భార.

చంద్రవర్మ : కాంభోజ రాజు. చంద్రుడనే రాక్షసుడి కులంలో పుట్టాడు. ధృష్టద్యుమ్నుడి చేతిలో మరణిస్తాడు. - భార.

చంద్రవినాశనుడు : రాక్షసుడు. జానకి అనే రాజుగా ప్రసిద్ధి చెందాడు. - భార.

చంద్రశర్మ : 1. గురువును చంపిన పాతకుడు. గంగలో మునిగి ఆ పాతకాన్ని పోగొట్టుకుంటాడు. - పద్మ. పురా. 2. దేవశర్మ శిష్యుడు. అల్లుడు. దర్భ లేరుకుంటూ ఒక రాక్షసుడి చేతిలో మరణిస్తాడు. చంద్రశర్మ వైకుంఠం చేరతాడు. ఇతడే అక్రూరుడిగా జన్మిస్తాడు. - పద్మ. పురా.

చంద్రశేఖరుడు : రాజు. పౌష్యుడి కొడుకు. ముగ్గురు భార్యల శరీరాల నుంచి పుట్టాడు కాబట్టి త్ర్యంబకు డన్నారు. ఇతడి భార్య తారావతి. దముడు, ఉపరిచరుడు, అలర్కుడు ఇతడి ఔరస పుత్రులు. భృంగి, మహాకాళలు తారావతికి పుట్టారు.

చంద్రశ్రీ : బాలవర్మ భార్య. శీలహరుడనే వాణ్ణి చూసి మోహిస్తుంది. భర్తతో బాటు సహగమనం చేస్తుంది. - కథాసరిత్సాగరం.

చంద్రసీత : స్కందుడి అనుచరి. - భార.

చంద్రసేనుడు : ఉజ్జయిని రాజు. ఇతడికి మణిభట్టు అనే యోగి చింతామణి నిచ్చాడు. దీని వల్ల ఇతని వస్తువులన్నీ బంగారాలవుతున్నాయి. ఇది చూసి శత్రురాజులందరూ దండెత్తి వచ్చారు. ఇతడు శివారాధన ప్రారంభించాడు. ఇది చూసి ఒక గోపబాలకుడు కూడా శివారాధన ప్రారంభిస్తాడు. బాలుడు భోజనానికి రాలేదని తల్లి ఆ లింగాన్ని తన్నేస్తుంది. పిల్లవాడు విచారంగా ఉంటాడు. అక్కడ బంగారు ఆలయం వెలుస్తుంది. దీన్ని చూసిన శత్రురాజులు రాజుతో విరోధం మాని స్నేహం చేస్తారు. - భార.

చంద్రస్వామి : సూర్యుణ్ణి ఆరాధించి తిరిగి బతికిన బ్రాహ్మణుడు. భార్య దేవమతి. కొడుకు మహీపాలుడు. కూతురు చంద్రమతి. వీళ్ళం దరూ తప్పిపోయి తిరిగి కలుసుకుంటారు. - కథాసరి.

చంద్రహంతుడు : 1. శునకుడుగా పుట్టిన రాక్షసుడు. - భార. 2. క్రూర అనే దాసి కొడుకు. - భార.

చంద్రహర్త : సింహిక, కశ్యపుల కొడుకు. భార.

చంద్రహాసం : రావణుడి ఖడ్గం. రావణుడు కైలాస పర్వతాన్ని విసిరి అవతల వేద్దామని దాని కింద తన ఇరవై చేతులూ పెడతాడు. శివుడు పర్వతాన్ని కిందకు నొక్కుతాడు. రావణుడా చేతులు బయటకు తీసుకోలేక వెయ్యేళ్ళు శివుణ్ణి ప్రార్థిస్తూ, విలపిస్తూ అక్కడే ఉంటాడు. అప్పుడు శివుడితడికి ప్రత్యక్షమై చంద్రహాసాన్నిస్తాడు. - ఉ.రా.

చంద్రహాసుడు : కేరళ రాజు కొడుకు. చిన్నతనంలోనే తండ్రిని శత్రువులు చంపుతారు. తల్లికూడా మరణిస్తుంది. ఇతడనాథమై కుంతల దేశానికి వస్తాడు. కుంతలదేశ మంత్రి దుష్టబుద్ధి ఇతణ్ణి చంపమని కింకరులకు చెప్తాడు. కానీ వాళ్లకు చేతులు రాక చిటికెన వేలొక్కటే తెగ్గొట్టి చంపామని చెప్తారు. కుళిందకుడనే వాడు ఇతణ్ణి పెంచుకొని చంద్రహాసుడనే పేరు పెడతాడు. దుష్టబుద్ధి ఇతణ్ణో సారి చూసి పాత కథంతా జ్ఞాపకం వచ్చి, అతడు చావలేదని

తెలుసుకొని మళ్ళీ చంపడానికి ప్రయత్నిస్తారు. కానీ అది బెడిసి కొట్టింది. దుష్టబుద్ధి కూతురునే ఇతడు వివాహం చేసుకొంటాడు. మకర ధ్వజుడు, పద్మాక్షుడు ఇతడి కొడుకులు. - జైభా.

చంద్రాంగదుడు : నలుడి మనుమడు. ఇంద్ర సేనుడి కొడుకు. సీమంతిని భర్త. ఒకసారి నదిలో అందరూ పడిపోతారు. నాగకన్య లితణ్నే మోహించి తమ లోకానికి తీసుకెళ్తారు. అక్కడితడు మూడేళ్లుంటాడు. సీమంతిని అలం కారాలన్నీ తీసేసి శివ పూజ చేస్తూ ఒక రోజు నదికి స్నానానికి వస్తుంది. అప్పుడే చంద్రాంగదుడు నదిపైకి వచ్చి భార్యను చూసి గుర్తిస్తాడు. వీళ్ళకు మళ్ళీ పెళ్ళవుతుంది.

చంద్రాపీడుడు : జనమేజయుడి కొడుకు. ధనుర్విద్యా పారంగతులైన వందమంది కొడుకు లితని కున్నారు. వాళ్ళలో సత్యకర్ణుడు పెద్దవాడు. - భవిష్య.

చంద్రావతి : 1. సునాభుడనే రాక్షసుడి కూతురు. గదుడు ఈమె భర్త. 2. పూర్వ జన్మలో హరిశ్చంద్రుడి భార్య. చూ. హరిశ్చంద్రుడు.

చంద్రావలోకుడు : చిత్రకూట నగరపు రాజు. కణ్వుడి కూతురు ఇందీవరప్రభను వివాహమా డతాడు. జంతువధ చెయ్యనని కణ్వాశ్రమంలో ప్రతిజ్ఞ చేస్తాడు. - కథాసరి.

చంద్రాశ్వుడు : 1. ఇక్ష్వాకు వంశపు రాజు. కువలయాశ్వుడి కొడుకు. దృఢాశ్వ, కపిలాశ్వ లితడి సోదరులు - భార. 2. దండాశ్వుడి పేరు.

చంద్రుడు : 1. బ్రహ్మ అంశతో పుట్టిన అత్రి అనసూయల కొడుకు. - మార్క. అత్రి తపః ప్రభావంవల్ల అతని నేత్రం నుంచి పుట్టిన వాడు - మత్స్య. చంద్రుడు విష్ణుమూర్తి ఎడమ కన్ను. అమృతం తాగుతున్న రాహువు గురించి ఇతడు విష్ణువుకు చెప్తాడు. అప్పట్నుంచీ వీరిద్దరికీ పడదు. - భార.

సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడటానికి కారణం ఇదే. గురుపత్ని తారతో సంబంధం పెట్టుకొని బుధుడికి జన్మ నిస్తాడు. - భాగ.

దక్షుడి కూతుళ్ల ఇరవయ్యేడు మందిని వివాహ మాడతాడు. దక్షు డితణ్నే శపిస్తాడు. అందువల్లే వృద్ధి క్షయా లేర్పడ్డాయి. - భార. సరస్వతీ సాగరసంగమంలో దూకితే సగం రోజులు బాగుంటాడని దక్షుడు చెప్తాడు. బ్రహ్మ చంద్రు డుగా జన్మిస్తాడు. - దే.భా. క్షీరసాగర మథన సమయంలో ఉద్భవించాడు. 2. ఒక రాజు. సూర్యవంశపు వాడు. విశ్వరంధి కొడుకు. యువనాశ్వుడి తండ్రి.

చంద్రోదయుడు : విరాట రాజు సోదరుడు. - భార.

చపలుడు : ఒక రాజు. - భార.

చపుడు : ఒక విద్యాధరుడు. మదాలస భర్త. తుర్వసుడి ఆశ్రమం దగ్గర దొరికిన బాలుణ్నే తీసుకొని వెళ్ళి ఇంద్రుడి కిచ్చి అతడి మాట ప్రకారం ఆ బాలుణ్నే కాళింది తీరంలో వదుల్తాడు. - దే.భా.

చమత్కారాలు : క్షేమేంద్రుడు కావ్యగత రమణీయతను ప్రదర్శించే పదిరకాల చమత్కా రాలను చెప్తాడు. అవిచారిత రమణీయ, విచార్యమాణ రమణీయ, సమస్త సూక్తవ్యాపి, సూక్తైకదేశ వ్యాపి, శబ్దగత, అర్థగత, ఉభయగత, అలంకారగత, వృత్తిగత, రసగత చమత్కారాలు.

చమరం/చమరి : మృగం. క్రోధవశ, కశ్యపు లకు పదిమంది కూతుళ్ళు. వీరిలో మృగమదకు చమర, శ్రమరలు పుడతారు. - వా.రామా.

చమసుడు : మనువు కొడుకైన ప్రియవ్రతుడి వంశం లోని వాడైన భరతుడి చిన్నసోదరుడు. యోగి. - భాగ.

చమసోద్భేదం : సౌరాష్ట్రంలోని పవిత్ర స్థలం.

ఇక్కడ స్నానం చేస్తే జ్యోతిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

చమువు : సైన్యంలోని ఒక విభాగం. చూ. *అక్షౌహిణి.*

చమోహరుడు : ఒక విశ్వదేవుడు. - భార.

చంపకమాల : కుంతల దేశపు రాజు కూతురు. చంద్రహాసుడి భార్య. - జైభా.

చంపకారణ్యం : ఉత్తర భారతదేశంలోని పవిత్రస్థలం. ఇక్కడో రోజుండి, స్నానం చేయడం వల్ల వెయ్యి గోవులను దానం చేసిన ఫలితం వస్తుంది. - భార.

చంపకుడు : చపుణ్నే చంపకుడనీ అంటారు. చూ. చపుడు.

చంపానగరం : చంపుడు నిర్మించిన నగరం. - భాగ.

చంపుడు : 1. హితుడి కొడుకు. ఇతడు తన పేరుతో చంపానగరాన్ని నిర్మించాడు. ఇతడి కొడుకు సుదేవుడు. 2. పృథులాక్షుడి కొడుకు. ఇతడి పేరుతోనే చంపానగరాన్ని కట్టారు.

చర్మణ్వతి : దశార్ణదేశంలోని ఒక నది. రంతిదేవుడి యాగంలో వేట్చిన గోవుల రక్తం నదై ప్రవహించింది. అదే చర్మణ్వతి. ఆ పశువుల చర్మాలే ఆ నది గట్లయ్యాయి. - భార.

చర్మమండలం : భారతదేశంలోని ఒక గ్రామం. - భార.

చర్మవంతుడు : సుబలుడి కొడుకు. శకుని సోదరుడు. అర్జునుడి కొడుకు ఇరావంతుడి చేతిలో మరణిస్తాడు. - భార.

చర్మాంగి : భద్రశ్రేణ్యుడి భార్య. కుశాంబుడి కూతురు. - బ్రహ్మాం.

చల : లక్ష్మీదేవి. సూర్యుడి కొడుకు రేవంతుడు ఇంద్రుడి ఉచ్చైశ్రవాన్ని ఎక్కి వైకుంఠానికి వచ్చినప్పుడు లక్ష్మీదేవి ఆ అశ్వ సౌందర్యాన్ని చూసి ముగ్ధురాలై విష్ణువు మాటలు వినదు. విష్ణువు ఈమెను గుర్రంగా పుట్టమని శపించి "నీవు చంచల స్వభావం కలదానివి కాబట్టి రమ, చల అని ఇప్పట్నుంచి వ్యవహృతవవుతావని" చెప్తారు. - దే.భా.

చలుడు : బలుడి కొడుకు. వజ్రనాభు డితడి కొడుకు. - భాగ.

చాక్యార్కూత్తు : కేరళ దేవాలయాల్లో అభ్యసించే ప్రధాన కళ. చాక్యారులనే తెగ వాళ్ళు దీన్ని ప్రదర్శించారు. కాబట్టి దీనికీపేరొచ్చింది. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరగటానికి ఇది దోహదపడేది. - అభినయదర.

చాక్షుషి : ఒక విద్య. దీనివల్ల త్రిలోకాలూ చూడవచ్చు. దీనివల్లే గంధర్వులు మానవుల కన్నా విశిష్టు లయ్యారు. దీనికి షాణ్మాస వ్రతం చెయ్యాలి. ఇది చెడ్డ వాళ్ళకు లభించదు. - భార.

చాక్షుషుడు : ఖమిత్రుడి కొడుకు. ఇతడి కొడుకు వివింశతి. - భార.

చాక్షుషువు : పద్నాలుగురు మనువుల్లో ఆరోవాడు. బృహతి, రిపుల కొడుకు. పుష్కరిణి ఇతడి భార్య. వీరి కొడుకు మనువు. ఇతడే చాక్షుషమనువు. పూర్వజన్మలో ఇతడు అనమిత్రుడి కొడుకైన ఆనందుడు. ఇతడి కాలంలో నరనారాయణులు ధర్ముడి కొడుకులుగా పుట్టారు. బ్రహ్మ చంద్రుడిగా, విష్ణువు దత్తాత్రేయుడిగా, శివుడు దుర్వాసుడుగా పుట్టడం కూడా ఈ కాలంలోనే జరిగింది. - దేవీ.భా.

చాణకం : చాణకం అంటే ఆవుపేడ అని అర్థం. లక్ష్మీదేవి ఒక ఆవుల మందను చూసి ముచ్చట పడి వరం కోరుకోమంటుంది. గోవులు తిరస్కరిస్తాయి. కానీ లక్ష్మీదేవి బలవంతం మీద వాటి పేడ కూడా పవిత్రం కావాలని కోరుకుంటాయి. అప్పట్నుంచి ఆవుపేడ పవిత్రమైంది.

చాణక్యుడు : తంత్రజ్ఞుడైన బ్రాహ్మణుడు.

అర్థశాస్త్రాన్ని రచించిన వాడు. చాణక్య కుటి లనీతి అనేది ఇతణ్నుంచే వాడుకలోకి వచ్చింది. కొంతమం దితణ్నే కౌటిల్యు డంటారు. నందుల్ని మ్లేచ్ఛుల చేత చంపించి చంద్రగుప్తుణ్నే రాజుగా చేసి, నందుల మంత్రి రాక్షసుణ్నే చంద్రగుప్తుడి మంత్రిగా చేస్తాడు. - ముద్రా.

చాణూరుడు : 1. మయసభలో ధర్మరాజుకు సేవచేసిన రాజు. - భార. 2. కంసుడి అను చరుడు. కృష్ణుణ్నే చంపడానికి మల్లయోధుణ్నే కంసుడు పంపిస్తాడు. ఇతణ్నే, ఇతడితోబాటు వచ్చిన బలభద్రుణ్నే ముష్టికుణ్నే కృష్ణుడు వధిస్తాడు. - భాగ.

చాతుర్వర్ణ్యం : పురాణాల ప్రకారం బ్రహ్మ చతుర్వర్ణాల వారిని సృష్టించాడు. బ్రహ్మ ముఖం నుంచి బ్రాహ్మణులు, హృదయం నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, కాళ్ళ నుంచి శూద్రులు జన్మించారు. - విష్ణు.

చాతుర్మాస్యం : నాలుగు నెలల పాటు చెయ్యాల్సిన వ్రతం. ఈ వ్యవధిలో సద్బుద్ధితో వేద పఠనం చెయ్యాలి. పాండవులు దీన్ని గయ దగ్గర చేశారు. - భార.

చాతూకర్ణుడు : పరాశరు డితడికి పురాణా లుపదేశిస్తాడు. ఇతడు వాటిని వ్యాసుడికి చెప్తాడు. - బ్రహ్మ.

చాంద్రమసి : బృహస్పతి భార్య తార. చంద్రుడి ప్రేమలో పడ్డప్పుడీమెను చాంద్రమసి అని పిలిచారు. - భార.

చాంద్రవ్రతం : ప్రజల్లో కీర్తి, సంతోషం, ఆనందం, అందాలు పొందటానికి చేసే తపస్సు. ధనుర్మాసంలో పౌర్ణమి రోజు దీన్ని చెయ్యాలి. - భార.

చాంద్రాయణం : ఒక వ్రతం.

చాప యజ్ఞం : ధనుస్సును పూజించడం. కంసుడు దీన్ని పధ్నాలుగు రోజులు చేశాడు. - భాగ.

చామరం : ఈకల గొడుగు. రాజు గొడుగు కు బంగారు కాడ ఉండాలి. హంస, నెమలి, బలాకాది పక్షుల ఈకలుండాలి. కానీ వీటిని కలగలపకూడదు. వృత్తాకారంలో ఉండాలి. కాడకు మూడునుంచి ఎనిమిది అడుగుల దాకా ఉండాలి. - అగ్ని.

చాముండ : పార్వతీదేవి పేరు. చూ. పార్వతి.

చాముండి : త్రికళ ఈశ్వర శక్తి. ఆమె రురు డనే రాక్షసుడి చర్మాన్ని, మొండేన్ని రెండుగా చేసింది కాబట్టి చాముండి అనే పేరొచ్చింది. - వ.రా.

చాంపేయుడు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

చారణులు : దేవతా భేదం. ఇంద్రాదులను పొగట్టం వీరి వృత్తి.

చారుగుప్తుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు. భాగ.

చారుచంద్రుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు - భాగ.

చారుదేహుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు - భాగ.

చారుధి : మహామేరువుకు దగ్గరున్న పర్వతం. - దే.భా.

చారునేత్ర : దేవకన్య. కుబేరుడి సభలో ఉండేది. - భార.

చారుపదుడు/చారువు : పూరుని వంశ స్థుడు. మనస్యుడి కొడుకు.

చారుభద్రుడు : ఇతణ్నే భద్రచారువనీ అంటారు రుక్మిణీ కృష్ణుల కొడుకు.- భాగ.

చారుమతి : రుక్మిణీ కృష్ణుల కూతురు. కృత వర్ముడి కొడు కీమెను వివాహం చేసుకుంటాడు - భాగ.

చారుమత్స్యుడు : విశ్వామిత్రుడి కొడుకు - భార.

చారుయశసుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు.

చారువక్త్రుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. బ్రాహ్మణుల పట్ల భక్తి ఎక్కువ. - భార.

చారువు : రుక్మిణీ కృష్ణుల కొడుకు. - భాగ.

చారువు/చారుచిత్రుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

చారువేశుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు.

చారు వేష్ణుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు. - భాగ.

చారుశీర్షుడు : ఆలంబ గోత్రపు మహర్షి. ఇంద్రుడి స్నేహితుడు. ధర్మరాజుకు శివుడి గొప్పతనాన్ని గురించి చెప్తాడు. - భార.

చారుశ్రవసుడు : రుక్మిణీ కృష్ణుల కొడుకు.

చార్వాకం : ఒక మతం. ఈ మతస్థులు ఇంద్రియ గోచరమైన ప్రత్యక్ష విషయాలను తప్ప వేరే వాటిని నమ్మరు. అంతా స్వభావ సిద్ధమనీ దైవం లేదని వాదిస్తారు. ఈ మతావలంబకులను చార్వాకులని చైతన్యులనీ అంటారు.

చార్వాకుడు : రాక్షసుడు. దుర్యోధనుడి సన్నిహితుడు. బ్రాహ్మణుల వల్ల తప్ప అన్యుల వల్ల చావు లేనట్లు బ్రహ్మనుంచి వరం పొందాడు. యుద్ధానంతరం మునుల మాట విని రాజ్యమేలడానికి వస్తున్న ధర్మరాజును నిందిస్తాడు. ఇతడు రాక్షసుడని తెలుసుకొని బ్రాహ్మణులు కోపంగా చూస్తారు. ఆ తేజస్సు కితడు మరణిస్తాడు. - భార.

చావేట్టుపరం : సైన్యంలో ఒక భాగం. విజయమో వీరస్వర్గమో అనేది వీరి నినాదం. ఈ విధానం కేరళలో ఉంది. ఈ విభాగంలో ఉండి చనిపోయిన వీరుల కుటుంబాలకు రాజ మర్యాదలు లభించేవి.

చాషవక్త్రుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. బ్రాహ్మణుల మీద భక్తి ఎక్కువ. - భార.

చికితాయనుడు : చైకితాయనుడి తండ్రి. - చాన్దో. ఉ.

చికురుడు : సర్పరాజు. ఆర్యకుడి కొడుకు. ఇతడి కొడుకు సుముఖుడు. గరుడుడు చికురుణ్ణి భక్షిస్తాడు. - భార.

చిక్షురుడు : మహిషాసురుడి సేనాని. దేవి చేతిలో మరణిస్తాడు. - దేవీ. భా.

చిచ్చుకుడు : రెండుతలల పక్షి. ఇతణ్ణి చూసి పవమానుడనే రాజు ఎందుకు విచారిస్తున్నావంటాడు. పూర్వం మానవుడినైన నేను బ్రాహ్మణ హత్యలవల్ల ఇలా అయ్యాను. పాప పరిహారం కోసం తపస్సు చేస్తున్నాను. ఇక్కడ గదాధరం అనే తీర్థం ఉంది. అందులో స్నానం చేస్తే పాతకం పోతుందని చెప్తాడు. - బ్రహ్మ.

చితల్ : చితల్ అంటే చెదపురుగులు. విష్ణుమూర్తి ధనుస్సు మీద తల పెట్టి నిద్రపోతున్నప్పుడు అతడికి భంగం కలిగించడానికి బ్రహ్మ వీటిని సృష్టించాడు. యజ్ఞ భాగాల్లో కొంత వీటికి చెందేట్లు ఇవి వరాన్ని పొందాయి. - దేవీ మాహాత్మ్యం.

చితాయువు : పూరు వంశపు రాజు. భద్రాశ్వుడి కొడుకు. - అగ్ని.

చిత్తావస్థలు : మానసికావస్థలు. కామ, సంకల్ప, విచికిత్స, శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి, అధృతి, లజ్జ, ధీ, భీతులు పదింటిని చిత్తావస్థ లంటారు.

చిత్ర : 1. కుబేరుడి కూతురు. ఈమెను బుధుడు గాంధర్వ పద్ధతిలో పెండ్లాడాడు. ఈమె కొడుకు చైత్రుడు. - బ్ర.వై. 2. చిన్నప్పుడు సుబ్రహ్మణ్యస్వామి ఆడుకున్న ఏనుగు.

చిత్రకుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

చిత్రకుండకుడు/దీర్ఘలోచనుడు : కౌరవులలో ఒకడు. ఇతణ్ణి భీముడు వధిస్తాడు.-భార.

చిత్రకూటం : మందాకినీ తీరాన ఉన్న పర్వతం. కొంత కాలం సీతారామ లక్ష్మణులు ఇక్కడ నివసించారు. మందాకినిలో స్నానం చేసి ఈ పర్వతం మీద ఉపవాసం ఉన్న వారిని రాజ్యలక్ష్మి వరిస్తుందిట. (ఇది ఉత్తర ప్రదేశ్ లోని బాందా జిల్లాలో ఉంది.) - భార.

చిత్రకేతువు : 1. పిల్లల్లేని రాజు. అంగిరసుడి దయవల్ల ఒక కొడుకు పుడతాడు. కొన్నాళ్ళకు మరణిస్తాడు. ఇతడు అమితంగా దుఃఖిస్తాడు. బ్రహ్మ, నారదాదులు దుఃఖోపశమనం కలిగిస్తారు. ఇతడి చిత్తం శాంతించి గంధర్వుడుగా మారి విమానాన్ని సంపాదించి భార్యతో సహా విహరిస్తుంటాడు. కైలాసం మీద ఎగురుతూ శివుడి తొడపై కూచున్న పార్వతిని (సభలో) చూసి నవ్వుతాడు. పార్వతి రాక్షస యోనిలో జన్మించమని శపిస్తుంది. ఇతడే వృత్రాసురుడు. - భాగ. 2. గరుడుడి కొడుకు. - భార. 3. పాండవ పక్షపాతమున్న పాంచాల రాజకుమారుడు. - భార. 4. శిశుపాలుడి కొడుకు. - భాగ.

చిత్రకేశి : అప్సర స్త్రీ. వత్సరాజుకు, ఈమెకు వృషాదులు పుడతారు. - భాగ.

చిత్రగుప్తుడు : ఇతడికి చిత్రాదిత్యుడనే పేరు కూడా ఉంది. సూర్యుణ్ని ఆరాధించి ప్రాధాన్యాన్ని, సర్వజ్ఞత్వాన్ని పొందాడు. యముడితణ్ని తన మంత్రిగా నియమించుకున్నాడు. సర్వ ప్రాణుల కార్యక్రమాల్ని వివరించడం, లిఖించడం ఇతడి పని. - భార.

చిత్రచాపుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

చిత్రదేవుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. బ్రాహ్మణులంటే భక్తి ఎక్కువ. - భార.

చిత్రధర్ముడు : రాజు. విరూపాక్షుడనే రాక్షసుడే చిత్రధర్ముడుగా పుట్టాడు. యుద్ధంలో సహాయం చెయ్యమని పాండవులితణ్ని అర్థిస్తారు. - భార.

చిత్రపుష్పం : ఒక పుష్పోద్యానవనం. ఇది సుకక్ష పర్వతం మీద ఉంది. - భార.

చిత్రబర్హుడు : గరుడుడి కొడుకు. - భార.

చిత్రబాణుడు : చిత్రుడు, చిత్రకుడు అనే పేర్లు కూడా ఉన్నవాడు. ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడితణ్ని సంహరిస్తాడు. - భార.

చిత్రముఖుడు : ఒక ఋషి. వైశ్యుడిగా పుట్టి బ్రాహ్మణుడుగా మారతాడు. - భార.

చిత్రరథ(ం) : ఒక నది. - భార.

చిత్రరథుడు : 1. అంగార పర్ణుడు. దేవగంధర్వుడు. కశ్యప ప్రజాపతి, మునుల కొడుకు. అర్జునుడి చేతిలో ఓడి అతడికి చాక్షుషీ విద్య నేర్పుతాడు. ఇతడికి భగ్నరథుడనే పేరుంది. - దేవీ.భా. 2. దశరథుడి మంత్రి. సూత వంశం వాడు. - రామా. 3. సాల్వ రాజు. భార్యతో కలిసి ఇతడు చేస్తున్న స్నానాన్ని చూసి రేణుక ఆలస్యంగా ఇంటికెళ్తుంది. అందుకే జమదగ్ని పరశురాముణ్ని ఈమె తల నరకమంటాడు. - బ్రహ్మ. 4. భరత వంశపు రాజు. గయుడి కొడుకు. - భాగ. 5. పాంచాల రాజకుమారుడు. ద్రోణుడితణ్ని వధిస్తాడు. - భార. 6. అంగరాజు. - భార. 7. శశిబిందుడి తండ్రి.

చిత్రరూపుడు : శివుడి అనుచరుడు. ఒకసారి ఇతడి ద్వారానే శివుడు విష్ణువుకు ఒక సమాచారం పంపిస్తాడు. - దే.భా.

చిత్రరేఖ : 1. బాణాసురుడి మంత్రి కుంభాండుడి కూతురు. ఉష చెలికత్తె. ఈమె ఆకాశమార్గాన వెళ్ళి అనిరుద్ధుణ్ని తీసుకొని వచ్చి ఉష అంతఃపురంలో పెడుతుంది. భార. 2. అప్సరస. నాట్యం చేస్తున్నప్పుడు సభలోకి కొన్ని లేళ్ళు వస్తాయి. ఈమె వాటివైపే చూడటంతో ఇంద్రుడు కోపించి మృగివై పుట్టమని శపిస్తాడు. మృగి రూపంలో ఉండి ఋష్యశృంగుణ్ని కన్నది ఈమె. ఇతణ్ని

కనడంతో ఈమెకు శాపవిమోచనమౌతుంది. – వివి.రా.

చిత్రలేఖ : 1. బాణుడి కూతురు ఉష అనుచరి. గొప్ప చిత్రకారిణి. చూ. అనిరుద్ధుడు. 2. అప్సరస. పాండవ సభలో నృత్యం చేస్తుంది. – భార.

చిత్రవర్మ : సీమంతిని తండ్రి. జ్యోతిష్కులీమెకు వైధవ్యం ఉందని చెప్తారు. రాజీవిషయం కూతురుకు చెప్పకుండా ఆమెను చంద్రాంగదుడనే వాడికిచ్చి వివాహం చేసి అతన్ని కూడా తన దగ్గరే ఉంచుకుంటాడు. పడవ ప్రయాణం చేస్తూ చంద్రాంగదుడు తుఫాను వల్ల మునిగి పోయి పాతాళలోకం చేరుకుంటాడు. అందరూ ఇతను చనిపోయాడనుకుంటారు. కానీ చిత్రవర్మ స్నేహితుడు, పాతాళ రాజు ఐన నాగేంద్రుడు ఇతన్ని చిత్రవర్మ కప్పగించడంతో అందరూ ఆనందిస్తారు. – స్కాం./బ్ర. 2.ధృతరాష్ట్రుడి కొడుకు.-భార. 3.పాంచాల రాజకుమారుడు.-భార.

చిత్రవాహ : ఒక నది. – భార.

చిత్రవాహనుడు : మణిపూరు రాజు. ఒక్క కొడుకే పుట్టడం వీరికి వంశాచారం. కానీ ఇతడికి ఒక కూతురే పుడుతుంది. ఈమెను అర్జునుడి కిచ్చి వివాహం చేసి వారికి పుట్టే కొడుకును తనకు కొడుకుగా ఇచ్చేట్లు ఒప్పందం కుదుర్చుకుంటాడు.

చిత్రవేగిక : ధృతరాష్ట్ర వంశానికి చెందిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. – భార.

చిత్రశరాసనుడు / శరాసనుడు / చిత్రచాపుడు : ధృతరాష్ట్రుడి కొడుకుల్లో ఒకడు. భీము డితన్ని వధిస్తాడు. – భార.

చిత్రశిఖండి : సప్తర్షుల సమూహనామం. మరీచి, అంగిరస, అత్రి, పులస్త్య, పులహ, క్రతు, వశిష్ఠులు సప్తర్షులు. – భాగ.

చిత్రశిల : ప్రాచీన నది. దీని నీటిని తాగవచ్చు. – భార.

చిత్రసేన : 1. కుబేరుడి సభలో అప్సరస. – భార. 2. ఒక నది. – భార.

చిత్రసేనుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. 2. గంధర్వుడు. ఘోషయాత్ర నెపంతో వచ్చిన కౌరవుల్ని బంధిస్తాడు. పాండవుల కోరిక మేరకు వారిని విడిపిస్తాడు. 3. వైవస్వత మనువు కొడుకైన అరిష్యంతుడి కొడుకు. ఇతడి కొడుకు దక్షుడు. – భాగ. 4. సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. – భార.

చిత్రాక్షుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. భీము డితన్ని వధిస్తాడు. – భార.

చిత్రాంగద : 1. చిత్రవాహనుడి కూతురు. అర్జునుడి భార్య. బభ్రువాహనుడి తల్లి. – భార. 2. కుబేరుడి సభలోని అప్సరస. అష్టావక్రుడి గౌరవార్థం నాట్యం చేస్తుంది. – భార. 3. విశ్వకర్మ కూతురు. సురథుణ్ని ప్రేమించి తండ్రి శాపానికి గురౌతుంది. ఋతధ్వజుడి ఆశీస్సులతో సురథుణ్ని వివాహమాడుతుంది. ఋతధ్వజుడు విశ్వకర్మను కోతిగా మారమని శపిస్తాడు. – భార.

చిత్రాంగదుడు : 1. సత్యవతి, శంతనుల కొడుకు. విచిత్ర వీర్యుడి సోదరుడు. భీష్ముడితన్ని రాజును చేస్తాడు. ఒక గంధర్వుడితో జరిగిన యుద్ధంలో ఇతడు మరణిస్తాడు. – భార. 2. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. – భార.

చిత్రాంగి : 1. ద్రుమదుడి భార్య. 2. రాజరాజ నరేంద్రుడి రెండో భార్య. ఈమె రాజరాజనరేంద్రుడి మొదటి భార్య కొడుకు సారంగధరుణ్ని ప్రేమిస్తుంది. అతడు తిరస్కరించడంతో తనను బలాత్కరించబోయాడని రాజుతో చెప్తుంది. రాజితన్ని చంపిస్తాడు. తర్వాత ఈమె నేరాన్ని తెలుసుకొని ఈమెను చంపిస్తాడు.

చిత్రాదేవి : కుబేరుడి భార్య. ఈమెను చిత్రరేఖ అనీ అంటారు.

చిత్రాయుధుడు : 1. ఇతణ్ని చిత్రబాహుడనీ అంటారు. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార. 2. సింహపుర రాజు. అర్జునుడితణ్ని ఓడిస్తాడు. - భార.

చిత్రాశ్వుడు : సత్యవంతుడి మారు పేరు. - భార.

చిత్రుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార. 2. గర్గ్య కొడుకు. ఇతడు అరుణిని హోతగా రమ్మని ఆహ్వానిస్తే అతడు తన కొడుకు శ్వేతకేతుని పంపుతాడు. నువ్వు నన్ను దాచగల రహస్య ప్రదేశముందా అని చిత్రుడు శ్వేతకుణ్ని అడిగితే అతడు చెప్పలేక తండ్రి నడుగుతాడు. తండ్రికీ తెలియదు. తండ్రీకొడుకులు ఇతడి దగ్గరికి వచ్చి ఉపదేశం పొందుతారు. కేఉ. 3. పాండవులకు వ్యతిరేకంగా పోరాడిన కౌరవ రాజు. ప్రతివింధ్యుడి చేతిలో మరణిస్తాడు. - భార. 4. పాండవుల పక్షాన పోరిన చేదిరాజు. కర్ణు డితణ్ని సంహరిస్తాడు. - భార.

చిత్రోపచిత్రుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు.- భార.

చిత్రోపల : ఒక నది. - భార.

చింతామణి : ఒకమణి. క్షీరసాగర మథన సమయంలో బైటకు వచ్చిన విలువైన వస్తువుల్లో ఒకటి. - కంబ. రామా.

చిదంబరం : దివ్య క్షేత్రం. పంచలింగాల్లో ఒకటైన ఆకాశలింగం ఇక్కడుంది.

చిబుక : నందిని సంతానం. - భార.

చియ్యాలి : దక్షిణ భారతదేశంలోని పవిత్ర స్థలం. చూ. అగస్త్యుడు.

చిరకం : ఒక నివాసస్థలం. కర్ణుడోసారి దీన్ని జయిస్తాడు. - భార.

చిరకారి : గౌతముడి కొడుకు. ఏ పని చెయ్యాలన్నా దీర్ఘంగా ఆలోచించే వాడు. కాబట్టి ఈ పేరొచ్చింది. తండ్రి ఒకసారి ఇతడికి తల్లిని చంపమని చెప్తాడు. ఇతడా విషయాన్ని దీర్ఘంగా ఆలోచిస్తుంటాడు. ఈలోపల గౌతముడి కోపం తగ్గి, కొడుకు భార్యను చంపాడేమోనని భయపడుతూ వచ్చి, భార్య బతికి ఉండటం చూసి సంతోషిస్తాడు. - భార. చిరకారి మేధాతిథి కొడుకు అని కూడా చెప్తారు. - భాగ.

చిరంజీవి : పంచతంత్రంలోని ఒక పాత్ర. కాకి. చూ.పంచతంత్రం.

చిరంతకుడు : గరుడుడి కొడుకు. - భార.

చిరదాత : చిరపుర రాజ్యంలోని రాజు. చిరదాత చెడు సలహాలు విని పాడైపోయాడు. కొడుకు మరణంతో వివేకం తెచ్చుకొని తనను కలవాలని ఎదురుచూసే వారిని ఆదరిస్తాడు. - కథాసరి.

చిరవాసుడు : 1. క్రోధవశుడే చిరవాసుడనే రాజుగా పుడతాడు. - భాగ. 2. యక్షుడు. కుబేరుడి ఆస్థానంలో ఉండేవాడు. - భార.

చిరాయువు : చిరాయు దేశపు రాజు. నాగార్జును డితడి మంత్రి. నాగార్జునుడి మహిమవల్ల నిత్య యౌవనుడుగా ఉంటూ ఎనిమిది వందల సంవత్సరాలు పరిపాలన చేస్తాడు. చివరకు నాగార్జునుడి మరణం తర్వాత అడవుల్లో ప్రశాంత జీవనం గడుపుతాడు. - కథాసరి.

చిరుతొండడు : కంచి కోమటి. పూర్వజన్మలో తుంబురుడనే వాడు. దుర్వాసుడి శాపం వల్ల ఇలా పుట్టాడు. ఇతడి భార్య తిరువెంగనాంచి. కొడుకు సిరియాళుడు. శివభక్తులైన వీళ్ల జంగాలకు పెడితే గానీ తినే వాళ్ళు కాదు. శివపార్వతులు ముసలి జంగాల వేషాలతో వచ్చి కొడుకు మాంసంతో వంట చేసి పెట్టమంటారు. ఇత డలానే చేస్తాడు. పార్వతీ పరమేశ్వరులు ప్రత్యక్షమై సిరియాళుడు కుమారస్వామి అని చెప్పి ఇతడికి శాపవిమోచనం కలిగిస్తారు. - పార.

చీరిణి : నది. వైవస్వత మనువు తపస్సు చేసింది దీని ఒడ్డునే. - భార.

చుచుకం : భారతదేశంలోని ఒక స్థలం. - భార.

చుచుకులు : దక్షిణ భారతం లోని హీన జాతి ప్రజలు. - భార.

చుంచుడు : హేహయ వంశపు రాజు. రోహి తాశ్వుడి మనుమడు. హరీతుడి కొడుకు. ఇతడి కొడుకు విజయుడు. - బ్రహ్మ.

చుదాల : శిఖిధ్వజుడి భార్య. ఒకసారి భర్త రాజ్యం వదిలి అరణ్యాలకు వెళ్తే ఈమె ఆత్మజ్ఞానం గురించి చెప్పి మళ్ళీ రాజ్యానికి వచ్చేట్లు చేస్తుంది. - యోగవాసిష్ఠం.

చురమ్కా : పృథువు భూమిని పరిపాలిస్తున్న ప్పుడు భూమి గోవుగా మారుతుంది. అప్పుడు నాగులు విషాన్ని పొందుతారు. దాన్ని వాళ్లు కుండ లాంటి పాత్రలో పిలుకుతారు. ఆ పాత్రనే 'చురమ్కా' అంటారు.

చులుక : నది. ప్రాచీన భారతీయు లనది నీటిని తాగేవారు. - భార.

చూటు : జూదం, వేట, మద్యం, స్త్రీ- వీటిలో అంతర్నిహితంగా పాపం ఇమిడి ఉంటుం దని పురాణ కాలంలో ఊహించే వారు. చ్యవనుడు చేస్తున్న యజ్ఞాన్ని నిరోధించడానికి ఇంద్రుడు వస్తే ఆ యజ్ఞగుండం నుంచి పుట్టిన ఒక రాక్షసుడు ఇంద్రుణ్ణి సంహరించబో తాడు. ఇంద్రుడు చ్యవనుణ్ణి శరణు వేడతాడు. అప్పుడు చ్యవనుడు ఆ రాక్షసుణ్ణి నాలుగు భాగాలు చేసి జూదం, వేట, మద్యం, స్త్రీలలో ఉండమంటాడు. - దే. భా.

చూడాకర్ణుడు : పంచతంత్రం లోని ఒక సన్యాసి పాత్ర. చూ. పంచతంత్రం.

చూలి : ఒక ముని. గంధర్వ స్త్రీ ఊర్మిళ కూతురు సోమద చేసే పరిచర్యలకు సంతోషించి వరం కోరుకోమంటాడు. ఆమె కొడుకును ప్రసాదించమంటుంది. ఇతడు బ్రహ్మదత్తుడనే కొడుకును ఇస్తాడు. ఈ బ్రహ్మదత్తుడే కుశనాభుడి వందమంది గూని కూతుర్లను వివాహమాడి వారి కురూపతను పోగొడతాడు. - రామా.

చెంకణ్ణరాజు : చూ.జంబుకేశ్వరుడు.

చెంబు : గంగానదిలో పడిన శివుడి రేతస్సు సుబ్రహ్మణ్యస్వామికి జన్మనిచ్చింది. సుబ్రహ్మ ణ్యస్వామితో బాటు గంగానదినుంచి బంగారు, వెండి కూడా వచ్చింది. - వా.రామా.

చెన్నబసవడు : భూమిమీద పుట్టిన కుమా రస్వామి. తల్లి నాగమాంబ. బిజ్జలుడి మంత్రి బసవడు ఇతడి మేనమామ. బసవడు తెచ్చిన ప్రసాదాన్ని నాగమాంబ భుజించి గర్భం ధరిస్తుంది. బసవడు దుఃఖిస్తాడు. శివుడు ప్రత్యక్షమై పార్వతి చెలికత్తె అని చెప్తాడు. రాజు బసవణ్ణి పిలిచి సంజాయిషీ అడిగితే తన చెల్లినే అడగమంటాడు. చెల్లి తన కొడుకును అడగమంటుంది. గర్భస్థ పిండం గర్భంలో ఎలా ప్రవేశించిందో చెప్పి ఆమె ఎడమ చెవినుండి బయటకు వచ్చి పన్నెండేళ్ళ బాలుడుగా మారతాడు. - చె.బ.

చేకితానుడు : 1. ఒక యాదవ రాజు. పాండవ పక్షాన కృపుడితో పోరాడతాడు. - భార. 2. వృష్ణి కులంలోని ధనుర్విద్యా వేత్త. ద్రౌపదీస్వయంవరానికి హాజరౌతాడు. రాజసూయ యాగానికి వస్తాడు. సుశర్మ నోడి స్తాడు. ద్రోణాచార్యుడి చేతిలో ఓడి దుర్యోధనుడి చేతిలో మరణిస్తాడు. - భార.

చేదిపురం : ఉపరిచర వసువు పాలించిన దేశం. శిశుపాలుడు పాలించిన దేశం.

చేదిషుడు : కురు వంశస్థుడు. ఉపరిచర వసువు చివరి కొడుకు.

చేపలు : వీటికి - ప్రజలు మిమ్మల్ని వధింతురు గాక అని అద్భుతుడు శాపమిచ్చాడు. చూ. మత్స్యాలు.

చేరుడు : సర్పరాజు.

చైకితాయనుడు : చికితాయనుడి కొడుకు. శిలకుడూ, ఇతడూ ఉద్గీథ విద్య గురించి తర్కించుకున్నారు. ఇతడికి విద్య సరిగా రావం దున శిలకుడి శిష్యుడై దీన్ని నేర్చుకుంటాడు. - ఛా.ఉ.

చైతన్యులు : లింగధారుల్లాగా వర్ణాశ్రమ ధర్మాల్ని నిరాకరించేవారు. వీళ్ళకు భక్తి ముఖ్యం. విష్ణుపూజ చేస్తారు. చూ. వార్త్యాకం.

చైత్యకం : ఒక పర్వతం. మగధ రాజధాని గిరివ్రజం దగ్గరుంది. అక్కడి ప్రజలు దీన్ని పూజిస్తుంటారు. - భార.

చైత్రరథం : 1. ఒక పర్వతం. మేరుమందరం మీద ఉంది. - భార. 2. కుబేరుడి ఉద్యానవనం.

చైత్రరథుడు : వాహిని, కురుల కొడుకు. - భార.

చైత్రుడు : 1. విక్రాంత హైమినుల కొడుకు. జాతహారిణి అనే పిల్లి గిరిభద్ర శిశువైన చాక్షు షుణ్ని తెచ్చి హైమిని పక్కలో పెట్టి చైత్రుణ్ని విశాలపురంలోని బోధకుడనే బ్రాహ్మణుడి భార్య పక్కలో ఉంచుతుంది. విక్రాంతుడి కొడుకు చైత్రుడే - అని చాక్షుషువు చెప్పగానే అతడు చైత్రుణ్ని తెప్పించుకుంటాడు. - మార్క. 2. చిత్రాయుధుల కొడుకు. ఇతడి కొడుకు అధిరథుడు. - బ్రహ్మ.

చైద్యుడు : చేది దేశపు రాజు శిశుపాలుడు. ధృష్టకేతును కూడా ఇలానే పిలుస్తారు. - భార.

చైద్యులు : యాదవులలో ఒక తెగ వారు. విదర్భుడి కొడుకైన రోమపాదుడి వంశస్థుడైన చేది వల్ల జన్మించిన వాళ్ళు కాబట్టి వీళ్లకి పేరొచ్చింది.

చోళం : ఒక దేశం. ఈ దేశపు రాజులు రుక్మిణి స్వయంవరానికి వచ్చారు. అర్జునుడు చోళరాజుల్ని జయిస్తాడు. - భార.

చోళుడు : కాంచీపురరాజు. విష్ణుభక్తుడు. - పద్మ.పు.

చౌరసులు : బ్రాహ్మణుల శాపం వల్ల శూద్రులుగా మారిన క్షత్రియులు. పాండ్య, కాండ్య, సిరాఖ్య, లాట, ద్రావిడ, కేరళ, చౌర, దర్వ, దరద, శౌండ్య, శబర, అర్బుర, కిరాత, యవను లందరూ మొదట క్షత్రియులే.

చ్యవన సరోవరం : పవిత్ర స్థలం. పితరులను స్మరించడానికి, తర్పణం వదలడానికి ఇది సరైన స్థలం. - భార.

చ్యవనాశ్రమం : పవిత్ర స్థలం. ఇక్కడికి దగ్గరగా ఉన్న కొలనులో కాశీరాజు కూతురు అంబ స్నానం చేస్తుండేది. - భార.

చ్యవనుడు : 1. భృగువు కొడుకు. తల్లి పులోమ. పులోముడనే వాడు ఈమెను ఎత్తుకొని పోతుంటే గర్భంనుంచి జారి పడతాడు. అందుకని చ్యవనుడనే పేరొచ్చింది. ఇతడి చూపుల కారాక్షసుడు భస్మమౌతాడు. తపస్సు చేసుకుంటున్న ఇతడి కళ్ళని శర్యాతి కూతురు సుకన్య పొడవడం వల్ల శర్యాతి రాజ్యంలో క్షామం ఏర్పడుతుంది. కూతురి వల్ల విషయం విని చ్యవనుడిని క్షమించమంటే అతడు నాకు నీ కూతుర్నిచ్చి పెళ్ళి చెయ్యటమే దీనికి ప్రాయశ్చిత్తమంటాడు. అశ్వినీ దేవతల వల్ల చ్యవనుడు యౌవనుడౌతాడు. అప్రవానుడు, దధీచి ఇతడి కొడుకులు. ఇతడు చేస్తున్న యజ్ఞ కుండంలోనుంచి మదుడనే రాక్షసుడు వచ్చి ఇంద్రసంహారానికి ప్రయత్నిస్తాడు. - భార. 2. సుహోత్రుడి కొడుకు. కృతి తండ్రి. - భాగ.



ఛత్రకేతువు : ఊర్మిళ, లక్ష్మణుల రెండో కొడుకు. పెద్ద కొడుకు తక్షకుడు. చంద్రమతి నగరానికి ఇతణ్ని అధిపతిని చేస్తారు. - ఉ.రామా.

ఛత్రవతి : పూర్వం అహిచ్ఛత్రం అనే దేశం ఉండేది. ఛత్రవతి దాని రాజధాని. ఆ దేశాన్ని కూడా ఛత్రవతి అని పిలుస్తారు. - భార.

ఛందోదేవుడు : మతంగుడు పూర్వజన్మలో ఛందోదేవుడు. చూ. మతంగుడు.

ఛాగముఖుడు : సుబ్రహ్మణ్యస్వామి. అజా ముఖం ఉన్న వాడుగా ప్రతిష్ఠాపితుడు. - భార.

ఛాయ : విశ్వకర్మ కూతురు. సూర్యుడి భార్య సంజ్ఞ మారురూపం. సంజ్ఞకు మనువు, యమి, యముడు; ఛాయకు శని, సావర్ణమను, తపతులు సూర్యుడివల్ల పుడతారు. వీరి పోట్లాట వల్ల సూర్యుడికి ఛాయ సంగతి తెలుస్తుంది. - విష్ణు.

ఛాయాగ్రాహి : సముద్ర లంఘన సమయంలో హనుమంతుణ్ణి బాధించిన రాక్షసి. హనుమంతు డీమెను సంహరిస్తాడు. - కంబరామా.

ఛాయాసుతుడు : చూ. శని.



జగతి : సూర్యుడి సప్తాశ్వాల్లో ఒకటి. గాయత్రి, బృహతి, ఉష్ణిక్కు, త్రిష్టుప్పు, అనుష్టుప్పు, పంక్తి అనేవి మిగిలినవి. - విష్ణు. పురా.

జగన్నాథం : పురుషోత్తమ క్షేత్రం. కృష్ణ నిర్యాణం తర్వాత ఆయన దేహాన్ని దహనం చేస్తుంటే సముద్రం ద్వారకా పట్టణాన్ని ముంచుతుంది. అపుడు పూర్తిగా కాలని అతడి దేహాన్ని కొందరు భక్తులు దారువులో సంపుటంచేసి పూరీలో స్థాపించారు.

జగన్నాథమూర్తి : కృష్ణుడు మరణించిన తర్వాత అతడి శరీరమే దారువయింది. అదే జగన్నాథ మూర్తి విగ్రహం. - జగన్నాథ.

జగన్మోహిని : అమృతాన్ని దేవతలకే ఇవ్వాలనే ఉద్దేశంతో రాక్షసులను మాయచేయడానికి విష్ణువు ఎత్తిన అవతారం. శివుడీరూపాన్ని విష్ణువు చేత తిరిగి ధరింపజేసి అపు డామెతో రమిస్తాడు. అపుడామెకు వచ్చిన చెమటే గండకీనది. వీరికి పుట్టినవాడు కాలభైరవుడు. - భాగ.

జంగారి : విశ్వామిత్రుడి కొడుకు. బ్రహ్మవాది. - భార.

జంఘాబంధుడు : ధర్మరాజు సభలోని రుషి. - భార.

జటాధరుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

జటాపారం : చూ. ఘనాపారం.

జటాయువు : శ్యేని, అనూరుల కొడుకు. సంపాతి సోదరుడు. శ్యేనిని 'మహాశ్వేత' అనీ అంటారు. సంపాతి, జటాయువు లిద్దరూ పోటీపడి సూర్యమండలం దాకా ఎగురుతారు. సూర్యుని వేడిమికి కిందపడతారు. సీతనెత్తుకొని వెళ్తున్న రావణుడితో జటాయువు పోరాడి ఓడిపోతాడు. ఇతడు దశరథుడి స్నేహితుడు. చివరకు రాముడికి సీతాపహరణ వృత్తాంతం చెప్పి ఈ పక్షి ప్రాణాలు విడుస్తుంది. రాముడే దీనికి దహనకార్యాలు చేస్తాడు. - రామా/మత్స్య.

జటాలిక : స్కందుడి అనుచరి. - భార.

జటాసురుడు : 1. ధర్మరాజు సభలో ఒక రాజు. - భార. 2. బ్రాహ్మణ వేషంలో పాండవులతో అరణ్యంలో నివసిస్తున్న రాక్షసుడు. ద్రౌపదిని, పాండవుల ఆయుధాలను అపహరించాలని వీడి ప్రయత్నం. భీమార్జునులు లేని సమయంలో ఈ పని చెయ్యాలని ప్రయత్నించి భీముడి చేతిలో మరణిస్తాడు. ఇతడి కొడుకు శంపకుడు. - భార. 3. అలంబుసుడి తండ్రి. ఈ అలంబుసుడు ఘటోత్కచుడి చేతిలో మరణిస్తాడు. - భార.

జటి : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

జటిల : 1. గౌతమ వంశంలో పుట్టిన స్త్రీ. ఒకసారి సప్తర్షుల సహాయాన్ని కోరుతుంది. - భార.

జటిలుడు : 1. ఒక రుషి. ఇతడి కూతురు

తన తపఃప్రభావం వల్ల ఏడుగురు రుషులకు ఒక్కతే భార్య అయింది - భార 2 శివుడు బ్రహ్మచారి వేషంలో పార్వతిని పరీక్షించడానికి వచ్చినపుడు అతని పేరు - శివ పురాణం

జరర పర్వతాలు : నీల నిషధ పర్వతాల మధ్య ఉండే పర్వతాలు ఇక్కడి జనులు జరరులు

జరరం : 1 మహామేరువు సమీపంలోని ఒక పర్వతం - దేభా 2 ప్రాచీన భారతదేశంలోని పట్టణ ప్రాంతం.

జరరుడు . వేదపండితుడైన బ్రాహ్మణుడు సర్పయాగంలో ఇతడికి ప్రముఖస్థానముంది - భార

జడుడు : ఒక నీతిలేని బ్రాహ్మణుడు వ్యాపారం చేసే ఇతణ్ని దొంగలు వధిస్తారు పూర్వం చేసిన పాపాల వల్ల పిశాచిగా మారతాడు కానీ కొడుకు చేసిన పుణ్యకార్యాలవల్ల ఇతడి పిశాచత్వం తొలగిపోతుంది - పద్మ.పురా

జతుగృహం : లక్క ఇల్లు

జనకుడు 1 హ్రస్వరోముడి కొడుకు సీరధ్వజుడనే పేరున్నవాడు మిథిలరాజు రత్నమాల భర్త కుశధ్వజుడి సోదరుడు కొడుకుకోసం యజ్ఞం చెయ్యదలచి భూమిని దున్నుతుంటే సీత దొరుకుతుంది ఈమెను తనకిచ్చి పెళ్ళి చెయ్యకపోతే యుద్ధం చేస్తానంటాడు సుధన్వుడు జనకు డతణ్ని ఓడించి ఆ రాజ్యాన్ని కుశధ్వజుడి కిస్తాడు సీతను రాముడికిచ్చి వివాహం చేస్తాడు యాజ్ఞవల్క్యుడి వరంతో బ్రాహ్మణత్వాన్ని పొందుతాడు - రామా/శబ్రా 2 నిమికొడుకు ఇతడు నిర్మించిన పట్టణం మిథిల ఇతడి కొడుకు ఉదావసుడు - భాగ. 3 రాజు భిక్షాటనకు పోబోతుంటే భార్య విరోధిస్తుంది బంధువియోగంతో ఇల్లు వదిలి పోబోతుంటే అశ్మకుడు ఉపదేశించి విరోధిస్తాడు - భార

జనదేవుడు · మిథిలను పాలించిన జనక రాజు మహావిష్ణువితణ్ని పరీక్షించి వరాలిచ్చాడు - భార

జనమేజయుడు : 1 యముడి సభలోని వాడు మాంధాత ఇతణ్ని ఓడిస్తాడు మూడు రోజుల్లో ప్రపంచాన్ని జయించాడు - భార 2 క్షత్రియుడుగా పుట్టిన క్రోధవశుడనే రాక్షసుడు ధృతరాష్ట్రుడి కొడుకు దుర్ముఖుడితణ్ని వధిస్తాడు - భార 3 కురు వాహినుల కొడుకు - భార 4 పరీక్షిత్తు వంశంలోని రాజు ఇతడి కొడుకు ధృతరాష్ట్రుడు 5 పురు కౌసల్యల కొడుకు ఇతణ్ని ప్రవీరుడనీ అంటారు ఇతడి కొడుకు ప్రాచిన్వానుడు (ప్రాచీనుడు) - భార 6 వరుణసభలోని సర్పం - భార 7 సిప వంశపు రాజు - భార 8 దుర్ముఖుడి కొడుకు ధర్మరాజు పక్షం వాడు కర్ణుడితో పోరాడతాడు - భార 9 సుమతి కొడుకు - భాగ 10 పరీక్షిత్తు కొడుకు సువర్ణవర్మ కూతురు వపుష్టకు భర్త చంద్రాపీడుడు సూర్యాపీడుడు శతానీకుడు శంకుడు కర్ణుడు ఇతడి కొడుకులు ఇతడికే వైశంపాయనుడు భారతకథ వినిపిస్తాడు తండ్రి మరణానికి కారణం తక్షకుడని తెలుసుకొని సర్పయాగం సర్పసత్రం చేస్తాడు ఆస్తీకుడి హితవచనాలు విని మానుకుంటాడు - భార

జనలోకం : పధ్నాలుగు లోకాల్లో ఒకటి ఇది ధ్రువపదం నుంచి మూడుకోట్ల యోజనాల దూరంలో ఉంది - విష్ణుపురా

జనస్థానం దండకారణ్యంలోని ఒక భాగం శ్రీరాముడిక్కడ చాలాకాలం నివసించాడు శ్రీరాముడు పధ్నాలుగు వేలమంది రాక్షసుల్ని చంపిందిక్కడే రావణుడు సీతను ఎత్తుకొని పోయిందీ లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు కోసిందీ ఇక్కడే - భార

జనార్దనుడు : 1 మిత్రసహుడనే బ్రాహ్మణుడి కొడుకు హంసడిభకులతోటే ఇతడూ పుడతాడు కృష్ణుణ్ని పొగుడుతున్నాడని హంసడిభకు

లితణ్ణే వగరంనుంచి వెళ్లగొడతారు. - ఉ.పా. 2. మహావిష్ణువు మరోపేరు.-భార.

జంతుడు : పూరువంశపు రాజు. సోమకుడి కొడుకు. సోమకుడికి మూర్గురు భార్యలు. ఒకడే కొడుకు. ఇతడికి చీమకుట్టిందని భార్యలందరూ ఏడుస్తూ రాజుదగ్గర కెళ్తారు. కొడుకుల్లేకపోయినా పరవాలేదు కానీ ఒక్క కొడుకుండకూడదని పురోహితుణ్ణి సలహా అడుగుతాడు. ఇతణ్ణి త్యాగం చేస్తే వందమంది పుడతారు. వారిలో ఇతడూ ఉంటాడని చెప్తాడు. వారలానే చేసి వందమంది కొడుకుల్ని పొందుతారు. - భార.

జంతుధన : అజుడనే కోతి కూతురు. ఈమె అడవిలో తిరుగుతున్నప్పుడు ఒక రాక్షసుడు అరుస్తాడు. అందరూ భయపడతారు కానీ ఈమె భయపడదు. ఈమె చెల్లెలూ భయపడదు. వీరి తండ్రి వీరిద్దర్నీ ఆ రాక్షసుడికిచ్చి పెళ్ళి చేస్తాడు. - బ్రహ్మ.

జప(సు)లు : మూడో మన్వంతరంలోని ఒక దేవతాగణం. అప్పుడు మనువు ఉత్తముడు. ఇంద్రుడు సుశాంతి.

జపాసురుడు : ఇతడే పూర్వం వేదాన్ని దొంగిలించిన సోమకుడు. - వి.రా.

జపేశ్వరం : నైమిశారణ్యంలోని దివ్యక్షేత్రం.

జబాల : సత్యకాముడి తల్లి. ఒక బ్రాహ్మణుడి భార్య. కొడుకు తండ్రిపేరు చెప్పమని అడుగుతాడు. 'నేను యౌవనంలో విచ్చలవిడిగా తిరిగాను. కాబట్టి నీ తండ్రి పేరు చెప్పలేను. ఐనా జబాలకొడుకు నని చెప్పమంటుంది.

జమదగ్ని : సత్యవతి రుచీకుల కొడుకు. విశ్వామిత్రు డితడికి మేనమామ. రేణుక భర్త. రేణుక చిత్రరథుణ్ణి కామించిందని అనుమానించి ఆమెను వధించమని కొడుకు లతో చెప్తాడు. పరశురాముడు తప్ప మిగిలిన వారు దాని కంగీకరించరు. పరశురాముడు వధిస్తాడు. జమదగ్ని వరం కోరుకోమంటాడు. తల్లిని బతికించమంటాడు. జమదగ్ని రేణుకను బతికిస్తాడు. ఇతడు హైహయుడికి ఆతిథ్యం ఇస్తాడు. కామధేనువు నిమ్మని హైహయుడు బలవంతపెడతాడు. ఇతడివ్వడు. సైన్యమితణ్ణి చంపుతుంది. భృగుమహర్షి ఇతణ్ణి బతికిస్తాడు. - భార.

వేడి కలిగిందని సూర్యుడి మీద అస్త్రాలు వెయ్యబోతాడు. సూర్యుడు మానవ రూపంలో వచ్చి చెప్పులు, గొడుగు ఇచ్చి వీటి వల్ల ఆ వేడిబాధ కలగదని చెప్తాడు. వాటిని దానం చెయ్యటం పుణ్యమనీ చెప్తాడు. - భార. పితరుల శాపం వల్ల ముంగి(స)గా పుడ్తాడు. - భార.

జంబుకుడు/జంబుమాలిక/జంబూకుడు: శూద్రరుషి. రామరాజ్య కాలంలో ఓ బ్రాహ్మణ పిల్లవాడు మరణిస్తాడు. అతడకా రణంగా మరణించడానికి కారణం శూద్రుడి తపస్సని నారదుడు చెప్తాడు. శ్రీరాముడు జంబుకుణ్ణి వధిస్తాడు. బ్రాహ్మణ బాలుడు తిరిగి జీవిస్తాడు.-ఉ.రామా.

జంబుకుమారుడు : విద్యుజ్జిహ్వుడి కొడుకు. తల్లి శూర్పణఖ. తండ్రిని దేవతలు చంపారని వారిపై పగ తీర్చుకోవడానికి ఇంద్రుడి గురించి తపస్సు చేస్తాడు. చంద్రహాసమనే ఆయుధాన్ని ఇస్తే తిరస్కరిస్తాడు. అది అలానే నెత్తిమీద వేళ్ళాడుతూ ఉంటుంది. ఒకసారి లక్ష్మ ణుడక్కడికి వచ్చి ఆ కత్తితో ఇతడిచుట్టూ ఉన్న వెదురుపొదల్ని కోస్తాడు. వాటితోపాటు ఇతడూ మరణిస్తాడు. - రామా.

జంబుకేశ్వరుడు : మైసూర్‌లోని శివలింగం పేరు. జంబు అనేది వృక్షం. జంబుకే శ్వరాలయాన్ని కట్టించింది చెంకణ్ణరాజు. - తిరువానక్కావు పురాణం.

జంబుమాలి : ప్రహస్తుడి కొడుకు. సీతను వెదకటానికి లంకకు వెళ్ళిన హనుమంతుడితణ్ణి వధిస్తాడు. - రామా.

జంబుమాలిక : చూ. జంబుకుడు.

జంబూకుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

జంబూద్వీపం : మేరుపర్వతానికి దక్షిణాన ఉన్న ద్వీపం. అక్కడి జంబూవృక్షాన్ని బట్టి దానికాపేరు వచ్చింది. దీనికి సుదర్శనమనీ పేరుంది. దీన్నిబట్టి ఈ ద్వీపాన్ని సుదర్శనద్వీపమని కూడా అంటారు. - భార. ఇక్కడ తొమ్మిది ఖండాలున్నాయి - కురు, హిరణ్మయ, రమణక, ఇలావృత, భద్రాశ్వ, కేతుమాల, హరివర్ష, భారతవర్ష, కింపురుషా లనేవి.

జంబూనది : మేరుపర్వతానికి దక్షిణానవున్న జంబూవృక్ష ఫలరసాలతో ఏర్పడిన నది. ఈ నీరు సోకిన చోటంతా బంగారమౌతుంది. ఈ నీళ్ళు తాగిన వారికి జరావ్యాధులుండవు. దప్పిక ఉండదు. ఇక్కడ జంబ్వాదివి అనే దేవత ఉంది. - దేవీ. భాగ.

జంబూమార్గం : పవిత్రస్థలం. దీన్ని దర్శిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. - భార.

జంబూవృక్షం : మేరువుకు దక్షిణాన సుదర్శనమనే పేరున్న ఒక వృక్షం. ఈ వృక్షాన్ని బట్టే ఈ ద్వీపాని కాపేరువచ్చింది. - భార.

జంభకుడు : రాజు. శ్రీకృష్ణుడి చేతిలో మరణిస్తాడు. ఇతడి కొడుకు రాజౌతాడు. కానీ ఇతణ్ని సహదేవుడు వధిస్తాడు. - భార.

జంభాసురుడు : కుజంభుడి సోదరుడు. ఇంద్రుణ్ని బాధపెడుతుండేవాడు. వజ్రాయుధం పని చెయ్యకపోవడం వల్ల ఇంద్రుడు విశ్వావసుడి రథం తీసుకొని శమీకుడి కొడుకును సారథిగా చేసుకొని జంభాసురుడితో యుద్ధం చేసి వధిస్తాడు. - రామా.

జంభారి : ఇంద్రుడు. జంభుడనే రాక్షసుణ్ని వధించాడు కాబట్టి ఈ పేరువచ్చింది.

జంభుడు : 1. తాటక భర్త సునందుడి తండ్రి. - రామా. 2. రాక్షసుడు. దేవదానవయుద్ధంలో ఇంద్రుడు ఇతణ్ని సంహరిస్తాడు. - భాగ. 3. యజ్ఞాలను ధ్వంసంచేసే రాక్షసుడు. విష్ణుమూర్తి యజ్ఞపురుషుడుగా అవతరించి ఇతణ్ని వధిస్తాడు. - భార.

జయంతపురం : గౌతమాశ్రమ సమీపంలో ఉండే పట్టణం. దీన్ని నిర్మించింది నిమి.

జయ : 1. అర్ష్టిషేణుడనే రాజు భార్య. ఈమె కొడుకు భరుడు. - బ్రహ్మ. 2. పుష్పదంతుడనే విద్యాధరుడి భార్య. శివపార్వతులు రహస్యంగా చెప్పుకున్న కథను పుష్పదంతుడు జయకు చెప్తే ఆమె పార్వతికి చెప్తుంది. పార్వతి పుష్పదంతుణ్ని శపిస్తుంది. - క.సా. 3. పార్వతి పేరు.4. దక్షుడి కూతురు. - రామా.

జయత్సేనుడు : 1. మగధరాజు. కాలకేయ వంశానికి చెందినవాడు. జరాసంధుడి కొడుకు. పాండవుల స్నేహితుడు. భారతయుద్ధంలో ఒక అక్షౌహిణీ సైన్యాన్ని తీసికెళ్ళి పాండవులకు సహాయం చేస్తాడు. - భార. 2. పూరు వంశపురాజు. సునంద, సార్వభౌముల కొడుకు. సుశ్రవసను వివాహమాడతాడు. వీరికొడుకు అర్వాచీనుడు. - భార. 3. అజ్ఞాతవాసంలో నకులుడి పేరు. - భార. 4. కౌరవుల పక్షాన పోరిన రాజు. జరాసంధుడి కొడుకు. అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భార. 5. ధృతరాష్ట్రుడి కొడుకు. శతానీకుడి చేతిలో ఓడిపోతాడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

జయంతి : 1. ఇంద్రుడి కూతురు. శుక్రుడి తపస్సు భంగం చెయ్యడానికి ఇంద్రుడీమెను పంపుతాడు. ఈమెకే దేవయాని పుడుతుంది. - మత్స్య. 2. ఋషభుడి భార్య. - భాగ. 3. నక్షుడి కొడుకైన గయుడి భార్య. చిత్రరథుడు, స్వాతి, అవరోధుడు ఈమె కొడుకులు. 4. సరస్వతీనదీ తీరంలో పవిత్ర ప్రదేశం.

జయంతుడు : 1. ఇంద్రుడి కొడుకు. కాకి

వేషంలో సీత వక్షాన్ని గిరి ఒక కంటిని పోగొట్టు కుంటాడు. అగస్త్యుడి గౌరవార్థం ఇంద్రుడేర్పాటు చేసిన సభలో ఊర్వశి నాట్యం చేస్తుంటే ఆమె ఎదురుగా నిల్చి సమ్మోహ పరిచి నాట్యభంగం చేస్తాడు. అగస్త్యు డితణ్ని వెదురుగా మారమని శపిస్తాడు. ప్రద్యుమ్నుడితో పోరాడి ఓడిపోతాడు. శూరపద్మాసురుడి చేతిలో కూడా ఓడిపోతాడు. - వాయు/స్కాంద/విష్ణు. 2. విశ్వామిత్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. 3. విరాట నగరంలో ఉన్నపుడు భీముడి పేరు. 4. ఏకాదశ రుద్రుల్లో ఒకడు. 5. విష్ణుమూర్తి పేరు. 6. ద్వాదశాదిత్యుల్లో ఒకడు. 7. దశరథుడి మంత్రుల్లో ఒకడు.

జయద్రథుడు : సింధుదేశపు రాజు. ఇతడి భార్య దుస్సల. పాంచాలిని మోహించి ఆమెను బలవంతంగా తీసుకొని పోబోతే పాండవులు అవమానించి విడిచిపెట్టారు. అర్జునుణ్ని తప్ప మిగిలిన నలుగుర్నీ ఓడించేట్లు శివుడిచేత వరం పొందుతాడు. ఇతడే సైంధవుడు. - భార.

జయద్బలుడు : అజ్ఞాతవాసంలో సహదేవుడి పేరు. - భార.

జయధ్వజుడు : కార్తవీర్యార్జునుడి కొడుకు. ఇతడు పరశురాముడికి భయపడి దాక్కున్నాడు. ఇతడికొడుకు తాలజంఘుడు. - బ్రహ్మ.

జయప్రియ : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

జయం : ఒక శుభ సమయం. దీన్నే విజయమనీ అంటారు. - భార.

జయరాతుడు : కౌరవుల పక్షాన పోరాడిన యోధుడు. కళింగ రాజకుమారుడైన ఇతణ్ని భీమసేనుడు వధిస్తాడు. - భార.

జయవిజయులు : చూ. *జయుడు-12.*

జయశర్మ : కమలావ్రతాన్ని చేపట్టి ధనవంతు డైన బ్రాహ్మణుడు. ఇతడు శివశర్మ కొడుకు. చివరివాడు. దుష్టుడు. బంధువులు వెలివేస్తారు. దేశదిమ్మరిలా తిరుగుతూ తిరుగుతూ త్రివేణీమ హాతీర్థం చేరుకుంటాడు. అలసిపోయి ఉండటంవల్ల దాంట్లో స్నానం చేసి హరిమిత్రుడి ఆశ్రమానికి వెళ్ళి అక్కడ కమలావ్రతాన్ని చూస్తాడు - ఆరోజే దేవి ఇతడికి ప్రత్యక్షమౌతుంది. - పద్మ.పురా.

జయసేనుడు : 1. చండమహాసేనుడి తండ్రి. చూ. చండమహాసేనుడు. 2. మగధ రాకుమా రుడు. యుధిష్ఠిరుడి సభలో ఉంటాడు. - భార. 3.అవంతీదేశపు రాజు. ఇతడికి రాజాధిదేవి వల్ల విందానువిందుడనే కొడుకు, మిత్రవింద అనే కూతురు పుడతారు.

జయాదిదేవులు : సృష్టి చెయ్యడానికి బ్రహ్మ సృజించిన వారు. వీరు వివాహం చేసుకోకుండా జన్మరాహిత్యాన్ని కోరుకున్నారు. బ్రహ్మ కోపించి ఏడు జన్మలెత్తమని శపిస్తాడు. వీరు బ్రహ్మను ప్రార్థించగానే ఏడు సంవత్సరాల తర్వాత ముక్తి పొందమని చెప్తాడు. - బ్రహ్మ.

జయానీకుడు : 1. ద్రుపదుడి మనమడు. ఇతణ్ని అశ్వత్థామ వధిస్తాడు. - భార. 2. విరాటరాజు సోదరుడు. - భార.

జయాశ్వుడు : 1. ద్రుపదుడి కొడుకు. భారత యుద్ధంలో ఇతడు అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార. 2. విరాటరాజు సోదరుడు. - భార.

జయుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార. 2. ఒక దేవుడు. ఖాండవ దహన సమయంలో కృష్ణార్జునులతో పోరాడతాడు. - భార 3. యమసభలోని రాజు. - భార. 4. సూర్యుడి ఇంకోపేరు. - భార. 5. విరాటనగరంలో ధర్మరాజు పేరు. - భార. 6. కశ్యపవంశంలోని ఒక సర్పం. - భార. 7. కౌరవ పక్షపాతి. ఇతడూ, శకునీ అర్జునుడితో పోరాడతారు. - భార. 8. పాంచాల దేశరాజు. కర్ణు డితణ్ని ఓడిస్తాడు. - భార. 9. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు.

– భార. 10. విష్ణువు మారుపేరు. – భార. 11. విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. 12. విష్ణుమూర్తి ద్వారపాలకుల్లో ఒకడు. సనకసనందుల శాపం వల్ల రాక్షసుడుగా పుట్టి మూడు జన్మల తరువాత విష్ణుసాయుజ్యం పొందుతాడు. ఇతడితోపాటు శాపంపొందిన వాడు విజయుడు. హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా, రావణ కుంభకర్ణులుగా, శిశుపాల దంతవక్త్రులుగా జన్మించిన వారిలో మొదటివాడు జయుడు. – భాగ. 13. విరాధుడి తండ్రి. శతహ్రద భర్త. – రామా.

జయులు : కల్పాదికాలంలోని ద్వాదశ (పన్నెండుమంది) దేవఘ్లు. వీళ్ళు ప్రతి మన్వంతరంలోనూ దేవతలుగా పుడుతుంటారు. చూ. ఆదిత్యులు.

జర : బృహద్రథుడి భార్యలు పారవేసిన అసంపూర్ణ శిశుదేహాల్ని కలిపిన రాక్షసి. జర అనే రాక్షసి ఈ దేహాల్ని కలిపింది కాబట్టి ఆ శిశువుకు జరాసంధుడని పేరుపెట్టారు. జరని గృహదేవి అనికూడా పిలుస్తారు. – భార.

జరత్కారి/జరత్కారువు : వాసుకి చెల్లెలు. జరత్కారుడి భార్య. సంధ్యాసమయం దాటుతున్నదని భర్తను నిద్రలేపినందుకు అతడు కోపించి వెళ్ళిపోతాడు. ఈమెకు మనస, జగద్గౌరి, సిద్ధయోగిని, వైష్ణవి, నాగభగిని, శైవి, నాగేశ్వరి, జరత్కారుప్రియ, ఆస్తీకమాత, విషహారి, మహాజ్ఞానవతి అనేపేర్లున్నాయి. – భార.

జరత్కారుడు : యాయావరీయుడి కొడుకు. చాలారోజుల వరకు అవివాహితుడుగా ఉంటాడు. ఒకసారి చెట్టునంటుకొని వేలాడుతున్న వారిని చూసి మీరెవరంటాడు. వారు మేము జరత్కారు పితరులము. అతనికి సంతానం లేకపోవడం వల్ల మాకు ఉత్తమగతులు రావేదని చెప్తారు. అప్పుడు జరత్కారుడు తన పేరేఉన్న వాసుకి చెల్లెల్ని వివాహం చేసుకుంటాడు. వీరి కొడుకు ఆస్తీకుడు. – భార.

జరంధర : భీముడి భార్య. కొడుకు సర్వగుడు. – భార.

జరాయువు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. – భార.

జరాసంధుడు : 1. మగధరాజు. బృహద్రథుడి కొడుకు. ఇద్దరు స్త్రీలకు సగంసగం శరీరభాగాలతో పుట్టిన ఇతణ్ని వారిద్దరూ పారేస్తారు. జర అనే రాక్షసి ఈ రెండు ముక్కల్ని కలుపుతుంది. దాంతో ఇతడు బతుకుతాడు. జర అనే రాక్షసి కలిపింది కాబట్టి జరాసంధుడనే పేరు వచ్చింది. గిరివ్రజపుర మితడి రాజధాని. జరాసంధుడి కూతుళ్లైన అస్తి, ప్రాప్తులు కంసుడి భార్యలు. భీముడి చేతిలో మరణిస్తాడు. – భార. 2. పూర్వం విప్రచిత్తి అనే రాక్షసుడు. – భార/భాగ. 3. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు – భార. 4. జయత్సేనుడి కొడుకు – భార.

జరిత : 1. ఒక పక్షి. మందపాలుడనే ముని సంతానం కోసం పక్షిగా మారి దీనితో రమిస్తాడు. వీరికి ద్రోణుడు మొదలైన వారు పుడతారు. చూ. జరితారి. – భార. 2. ఖాండవవనం దహనమయ్యేప్పుడు ఆ మంటల్లో బాధపడ్డ పిల్లల పక్షి. – భార.

జరితారి : జరిత, మందపాలులనే పక్షుల కొడుకు. సారిసృకుడు, అపస్తంబ మిత్రుడు, ద్రోణుడు ఇతడి సోదరులు. వీరు బ్రహ్మవిదులు. ఖాండవ వనంలో ఉండేవారు. ఆ వనం తగలబడుతుంటే వేదాలు పఠించి అగ్నిమంచి తప్పించుకుంటారు. – భార.

జరుడు : వేటకాడు/ఆటవికుడు/బోయవాడు. శ్రీకృష్ణుణ్ని జంతువనుకొని బాణంవేసి వధించిందితడే. చూ. కృష్ణుడు.

జర్జరాననుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. – భార.

జర్తిక : వాహికుల్లో ఒక తెగ. వీళ్ళు నీచజాతి వాళ్ళు. – భార.

జలదం : శాకద్వీపంలోని పర్వతం. కుముదోత్తర వర్షమనే దేశం దీనికి దగ్గర్లోనే ఉంది. - భార.

జలంధముడు:సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

జలంధర : భీముడి భార్య. సర్వగుడు వీరి కొడుకు. - భార.

జలంధరుడు : రాక్షసరాజు. బృంద భర్త. శుక్రుడు క్షీరసాగర మథనం గురించి చెప్పగా విని దేవతలు సముద్రుడి సంపద అపహరించారని వారితో యుద్ధం చేస్తారు. విష్ణువు కూడా ఇతణ్ని గెలవలేరు. జలంధరుడు విష్ణువును భార్యాసహితంగా తన ఇంట ఉండమని కోర తారు. విష్ణువు అంగీకరిస్తారు. నారదుడు ఇతణ్ని పురిగొల్పి పార్వతిని మోహించేలా చేస్తారు. శివుడు కోపించి యుద్ధం చేస్తారు. ఇతడి భార్య పాతివ్రత్యం భగ్నమైతేగాని ఇతని శక్తిపోదు. అందుకే పార్వతి విష్ణువును ప్రార్థించి బృంద పాతివ్రత్యాన్ని పాడుచేయమంటుంది. విష్ణు వలాగే చేస్తారు. శివుడు జలంధరుణ్ని వధిస్తారు. - శివ.

జలధార : శకద్వీపంలోని పర్వతం. - భార.

జలధి : వరుణుడి వాహనం. మొసలి. - వామన పురాణం.

జలపద : ఒక అప్సరస.

జలపది : జానపది ఇంకొక పేరు. చూ. జానపది.

జలసంధుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

జలుడు : ఒక జలదేవత. బ్రహ్మ సభలో ఉంటాడు. - భార.

జలేయుడు : మిశ్రకేశి, రౌద్రాశ్వుల కొడుకు. - భార.

జలేలుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

జలేశ్వరి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. భార.

జవుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. భార.

జహ్నుడు : 1. అజహ్నుడి తండ్రి. విశ్వామిత్రుడు వీరి వంశంలో వాడే. - భార. 2. హోత్రకుడి కొడుకు. భగీరథుడి వెంటవచ్చే గంగ ఇతడి యాగస్థలాన్ని ముంచేస్తుంది. ఇతడు కోపించి గంగాజలాన్నంతా తాగుతాడు. భగీరథు డితణ్ని ప్రార్థించి గంగను విడిపిస్తాడు. ఇతడి కొడుకు పూరుడు. - బ్రహ్మ/భాగ.

జహ్నువు : 1. పురూరవుడి కొడుకైన విజయుడి వంశంలోని వాడైన విజహోత్రుడు. - భాగ. 2. కురుని కొడుకు. ఇతడి కొడుకు సురథుడు. - భాగ 3. సుధనుడి వంశంవాడు. పుష్పవంతుడి కొడుకు. - భాగ.

జాగుడం : ప్రాచీన భారతదేశంలోని ఒక ప్రాంతం. ధర్మరాజు చేసిన రాజసూయ యజ్ఞంలో ఇక్కడి రాజు పాల్గొంటాడు. - భార.

జాగ్రదవస్థ : ఋషుల దర్శనాల ప్రకారం ప్రతిజీవికి జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయ మనే దశలుంటాయి. జాగ్రదవస్థలో ఆత్మ చైతన్యవంతంగా ఉంటుంది. పంచేంద్రియాలూ పనిచేస్తుంటాయి. ఈ పంచేంద్రియాలతో ప్రపంచాన్ని చూడటాన్ని బహిఃప్రజ్ఞ అంటారు. - మాండూక్యోపనిషత్.

జాంగలం : ప్రాచీన భరతవర్షంలోని ఒక ప్రాంతం. - భార.

జాజలి : ఒక ముని. ఇతడి తలమీద పిచ్చుకలు గూళ్ళు పెట్టుకుంటే వాటికిబ్బంది కలక్కుండా కదలకుండా తపస్సుచేసుకుంటుంటాడు. పిచ్చిక లితణ్ని పొగుడుతుంటే ఆకాశవాణి తులాధరు డితడి కంటే గొప్పవాడని పలుకుతుంది. ఇత డక్కడికి వెళ్ళగా తులాధరు డితడికి కొన్ని బోధలు చేసి, బ్రహ్మగీతల గురించి చెప్తాడు. - రామా./భాగ.

జాండకారుడు : సూర్యుడి దగ్గర ఉండే పద్దెనిమిది మంది వినాయకులలో ఒకడు. - శాంభవపురాణం.

జాతరూపశిల : ఒక పర్వతం. సీతను వెదక డానికి వానరులు ఇక్కడికొచ్చాడా వచ్చారు. - వా.రామా.

జాతవేదుడు : అగ్ని. చూ. పురూరవుడు.

జాతహారిణి : ఒక పిల్లి. చాక్షుషువు పుట్టిన ఏడోరోజున అతణ్ని తీసుకొని వెళ్ళి విక్రాంతుడి భార్యపక్కన ఉంచి, ఆమె శిశువును ఇంకోచోట ఉంచి ఆ మూడోశిశువును భక్షిస్తుంది. - మార్క.

జాతిస్మరకీటం : వ్యాసుడి సలహా విని ముక్తిపొందిన ఒక కీటకం. ముందటి జన్మలో ఇది ఒక శూద్రుడు. తర్వాత జన్మలో రాజు. ఆ తర్వాత బ్రాహ్మణుడుగా పుట్టి మోక్షాన్ని పొందుతుంది. - భార.

జాతిస్మరం : పవిత్రతీర్థక్షేత్రం. ఇక్కడ స్నానం చేస్తే శరీరం, మనస్సు, పరిశుద్ధమౌతాయి. - భార.

జాతిస్మర హ్రదం : పవిత్రక్షేత్రం. ఇక్కడ దానం చేస్తే పూర్వజన్మ గుర్తుకు వస్తుంది. - భార.

జాతుకర్ణి : 1. ఇంద్రియనిగ్రహం కల ముని. యుధిష్ఠిరుడి సభలో సభ్యుడు. - భార. 2. శాకల్యుడి శిష్యులైన వాత్స్యుడు, మౌద్గలుడు, శాలీయుడు, గోముఖుడు, శిశిరుడు అనేవాళ్ళు తాము నేర్చుకున్న ఋగ్వేదసంహిత భాగాల్ని ఇతడికి ఉపదేశిస్తారు. వాటి న్నితడు బలాకుడు, పైంగుడు, వైతాళుడు, విరజులకు ఉపదేశిస్తాడు. - భాగ.

జాథరుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు.

జానకి : రాజు. చంద్రవినాశనుడనే రాక్షసుడిగా పుట్టాడు. భారతయుద్ధానికి రమ్మని పాండవు లితణ్ని ఆహ్వానిస్తారు. - భార.

జానపది : శరద్వంతుడి తపోభంగం చెయ్య డానికి ఇంద్రుడు పంపిన అప్సరస. ఈమెను చూడగానే మునికి రేతఃపతన మౌతుంది. వీరికే కృపుడు, కృపి పుడతారు. జానపదినే జలపది అనీ అంటారు. - భార.

జానశ్రుతి : జనశ్రుతి కొడుకు. భక్తుడు. ఇతడు పోషించిన ఋషులు హంసల రూపంలో సమీపించి పొగుడుతూ రైక్వముని ప్రస్తావన తెచ్చి అతడికంటే ఇతడు ఘనుడా? అంటారు. రాజది విని రైక్వుడి దగ్గరకువెళ్ళి గోవుల్ని, ఆభరణాల్ని, రథాల్ని ఇచ్చి తన కూతుర్ని కూడా ఇచ్చి బ్రహ్మజ్ఞానాన్ని నేర్చుకుంటాడు.

జానుజంఘుడు : ప్రాతస్సాయంవేళల్లో స్మరిం చాల్సిన రాజు. - భార.

జాపకుడు : నిత్యం గాయత్రి చేసే బ్రాహ్మణుడు. ఇతడు ఇక్ష్వాకు సమకాలికుడు. గాయత్రి ఉచ్చా రణలో దోషాలు దొర్లడం వల్ల ఇతణ్ని నరకానికి తీసుకపోవాలని ప్రయత్నిస్తారు. కానీ సావిత్రీదేవి ప్రత్యక్షమై ఇతణ్ని స్వర్గానికి పంపిస్తుంది. - భార.

జాబాలి : 1. ఒకముని. విశ్వామిత్రుడి కొడుకు. కానీ ఇతడి జీవితమంతా వశిష్ఠుడితో గడిచింది. దశరథుడి ఏడుగురు ఆధ్యాత్మిక బోధకుల్లో ఇతడొకడు. శ్రీరాముణ్ని రాజ్యానికి తీసుకొని రావడానికి ఇతడు చేసిన వాదన రాముడికి కోపం తెప్పిస్తుంది. కానీ వశిష్ఠుడి ఓదార్పుమాటలవల్ల శాంతిస్తాడు. ఇత డథర్వవేద వ్యాఖ్యాత. - విష్ణు. 2. పథ్యుడి శిష్యుడు.

జామఘుడు : యయాతివంశపు రాజు. భాగ.

జామదగ్న్యుడు : పరశురాముడిపేరు. చూ పరశురాముడు.

జాంబవతి : జాంబవంతుడి కూతురు. శ్రీకృ ష్ణుడి భార్య. సాంబుడి తల్లి. - దేవీ.భాగ.

జాంబవంతుడు : మధుకైటభులు బ్రహ్మను

యుద్ధానికి పిలిస్తే బ్రహ్మకు చెమటపడుతుంది. అందులోంచి జాంబవంతుడు పుట్టాడు. అందుకే అతణ్ని అంబుజాతుడంటారు. జంబూనదంలో మొదట ప్రవేశించాడు కాబట్టి జాంబవంతుడ య్యాడు. సుగ్రీవుడి మంత్రి. హనుమంతుడికి అతడి శక్తినే తెలిపి సముద్రాన్ని లంఘించమం టాడు. అంగదుణ్ని ఆత్మహత్యా ప్రయత్నం నుంచి విరమింపజేస్తాడు. ఇతడు విష్ణువు దశావతా రాలూ చూస్తాడు. శ్యమంతకమణి విషయంలో కృష్ణుడితో యుద్ధం చేసి ఓడి, కూతుర్నిచ్చి వివాహం చేస్తాడు. - రామా./భాగ

జారుధి/జారూధి : 1. భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార. 2. ఒక పట్టణం. శ్రీకృష్ణుడు శిశుపాల జరాసంధాదుల్ని జయించిందిక్కడే. - భార.

జాలపాదుడు : చూ. దేవదత్తుడు.

జాహుషుడు : ఋగ్వేద కాలంనాటి రాజు. ఇతణ్ని శత్రువులు చుట్టుముట్టినపుడు అశ్వినీదేవతలు వచ్చి రక్షిస్తారు. - ఋగ్వేదం.

జాహ్నవి : గంగానది.

జితవతి : ఉశీనరుడి కూతురు. అష్టమ వసువైన ప్రభాసుడి భార్య స్నేహితురాలు. ఈమె కోసమే వసువులు వశిష్ఠుడి హోమ ధేనువును దొంగిలించి శాపంపొందుతారు. - భార.

జితాత్ములు : ఒక దేవగణం. - భార.

జితారి : పూరువంశంలోని అవిక్షిత్తు కొడుకు. అవిక్షిత్తు కురురాజు కొడుకు. - భార.

జితాశ్వుడు : పృథుచక్రవర్తి కొడుకు. పృథువు యాగాశ్వాన్ని ఇంద్రుడపహరిస్తాడు. ఇతడింద్రుణ్ని ఓడించి గుర్రాన్ని తెస్తాడు. అందుకే ఈ పేరొచ్చింది. - భాగ

జితుడు : జయవిజయుల కింకరుడు. ఇతణ్ని సనకసనందాదులు వధించారు. ఇతడే మారీచుడుగా పుట్టాడు. - బ్ర.వై.

జిష్ణుకర్మ : పాండవుల పక్షాన పోరాడిన యోధుడు. చేదిదేశీయుడు. - భార.

జిష్ణువు : 1. అర్జునుడి పేరు. చూ. అర్జునుడు. 2. శ్రీకృష్ణుడి పేరు. అన్ని యుద్ధాల్లోనూ గెలవడం వల్ల ఇతడికీ పేరొచ్చింది. - భార. 3. పాండవుల పక్షాన పోరిన యోధుడు. చేది దేశీయుడైన ఇతణ్ని కర్ణుడు వధిస్తాడు. - భార.

జిహ్వా : యజమానుల ఆభరణాల్ని దొంగిలించిన ఒక పరిచారిక.

జీబలుడు : ప్రవాహణుడి తండ్రి. - ఛా.ఉ.

జీమూతకేతువు : 1. శివుడి పేరు. ఎండబాధ భరించలేక పార్వతి శివుణ్ని "ఒక ఇల్లు కట్టుకుందా"మని అడుగుతుంది. నాకిల్లు లేదు కాబట్టే ఇలా తిరుగుతున్నానని చెప్తాడు. పార్వతి వర్షాకాలంలో మళ్ళీ అడుగుతుంది. ఈసారి శివుడు పార్వతికి వర్షబాధ తప్పించ డానికి మేఘాలపైకి తీసుకెళ్తాడు. ఆ మేఘం శివుడి కేతనంలా ఉంది. అందుకని అప్పట్నుంచీ అతడికి జీమూతకేతువనే పేరొచ్చింది. - వామన. 2. చూ. జీమూతవాహనుడు.

జీమూతవాహనుడు : విద్యాధరుడు. జీమూతకేతువు కొడుకు. కల్పవృక్షాన్ని జనులంతా సుఖించేలా చెయ్యమంటాడు. అది బంగారాన్ని భూమిమీద కురిపిస్తుంది. దీంతో ఇతడి కీర్తి ముల్లోకాల్లో వ్యాపిస్తుంది. ఇతడు తన స్నేహితుడి సోదరి మలయవతిని వివాహమాడతాడు. స్నేహితుడు మిత్రావసువు వల్ల నదీతీరంలోని ఎముకల కథ విని నాగుల్ని రక్షించాలనుకొని శంఖచూడుడికి బదులు గరుడుడికి తానే ఆహారంగా వెళ్తాడు. కానీ దేవి దయవల్ల బతికి నాగుల్ని తినడం ఆపమని గరుడుణ్ని కోరతాడు. - కథాసరిత్సాగరం.

జీర్ణోద్ధారం : ఆలయాల్లో శిథిలమైన విగ్రహాల్ని పునర్నిర్మించి పవిత్రం చెయ్యడాన్ని జీర్ణోద్ధార మంటారు. పూర్తిగా పాడైపోయిన వాటిని

వదిలివెయ్యాలి. పగిలిన రాతి విగ్రహాల్ని లోతైన నీళ్ళలో వెయ్యాలి. చెక్కవైతే తగలబెట్టాలి. - అగ్ని.

జీమూతుడు : యయాతివంశంలో పుట్టిన రాజు. - భాగ.

జీవజీవకుడు : పక్షిరాజు. - భార.

జీవల : 1. తక్షుడి కూతురు. ఈమె భర్త రుష్టుడు. కొడుకు మతినారుడు. - భార. 2. నీలధ్వజుడి భార్య.

జీవలుడు : ఋతుపర్ణుడి కొలువులోని వాడు. నలదమయంతుల కెందుకు ఎడబాటు కలిగిందని వలున్నే అడుగుతాడు. - భార.

జీవాత్మ : సూక్ష్మమైన అపరబ్రహ్మను జీవాత్మ అంటారు. పరబ్రహ్మ (పరమాత్మ), సర్వవ్యాపి అయిన భగవంతుడే. అపరబ్రహ్మ పదార్థరూపమే శరీరం. దాని సూక్ష్మ రూపం ఆత్మ. పదార్థరూపమైన శరీరాన్ని అన్నమయకోశమనీ అంటారు. దీంట్లో ప్రాణమయ కోశ ముంటుంది. ప్రాణమయ కోశం మానవాకృతిలో ఉంటుంది. తైత్తిరీయోపనిషత్.

జీవుడు : బృహస్పతి. చూ. బృహస్పతి.

జుహుడు : యయాతి వంశపు రాజు. - భాగ.

జృంభాదేవి : చూ. కొట్టువ.

జైగీషవ్యుడు : తపఃప్రభావం వల్ల మోక్షం పొందిన ఒక ఋషి. కపిలుడితో కలిసి అశ్వశిరుడి యాగానికెళ్లాడు. విష్ణుమూర్తి నెలా కొలవాలని రాజడిగితే సర్వం తాముగానే కనిపించి విష్ణువు సర్వవ్యాపి అని బోధిస్తారు. - వరా.

జైత్రం : హరిశ్చంద్రుడి రథం. దీనిమీద వెళ్లానే అనేక దిగ్విజయ యాత్రలు ముగించాడు. - భార.

జైత్రుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడితన్నే వధిస్తాడు. - భార.

జైనులు : ఒక మతంవారు. వేదాలు ఈశ్వరప్రోక్తా లనిగానీ, అవన్నీ సత్యా లనిగానీ నమ్మరు. జీవహింసను వ్యతిరేకిస్తారు. వీళ్ళు శ్వేతాంబర, దిగంబరు లని రెండురకాలు.

జైమిని : వ్యాసుడి శిష్యుడు. 'జయ'మనే పేరున్న వ్యాసభారతానికి ఇతడూ, వైశంపాయనుడూ మరికొంత చేరుస్తారు. అశ్వమేధపర్వం మాత్రమే ఉన్న జైమిని భారతం అనేది ఉంది. జనమేజయుడి సర్పయాగానికి వస్తాడు. - భార.

జ్ఞానపావన తీర్థం : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

జ్ఞానప్రసూనాంబ : పార్వతి. చూ. శ్రీకాళహస్తి.

జ్యామఘుడు : 1. ఇక్ష్వాకువంశరాజు. రుక్మకవచుడి కొడుకు. సోదరులితన్నే రాజ్యంనుంచి వెళ్ళగొడతారు. ఇతడి భార్య శైబ్య. వీరికి చాలాకాలం సంతానం లేదు. ఒకసారి ఇతడు భోజ అనే ఒక కన్యను తన రథంమీద తీసుకొని వచ్చి ఈమె నీ కోడలని భార్యతో చెప్తాడు. తర్వాత వీరికి విదర్భుడనే వాడు పుడతాడు. - పద్మపురాణం. 2. రుచికుడి కొడుకు.

జ్యేష్ఠపుష్కరం : పవిత్రస్థలం. దీన్ని దర్శించిన వారికి అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

జ్యేష్ఠసామం : జ్యేష్ఠుడనే ఋషి ధ్యానించిన సామం. - భార.

జ్యేష్ఠాదేవి : 1. క్షీరసాగర మథనంలో బయటికి వచ్చిన దేవి. ఈమెనెలా పూజించాలో బోధాయన సూత్రాల్లో ఉంది. పదో శతాబ్దం కన్నా ముందర ఈమెను పూజించేవారు. తర్వాత మానేశారు. ఈమె పరాశక్తి అంశ అని శైవపురాణం వర్ణిస్తుంది. 2. ఒక నక్షత్రం. 3. బ్రహ్మ మానసపుత్రిక. వరుణుడికి అధర్ముడనే కొడుకును కన్నది.

జ్యేష్ఠిల : ఒక నది. వరుణుడి దగ్గర ఉంటుంది. - భార.

జ్యేష్ఠుడు : సామవేదంలో ప్రవీణుడయిన ఒక బ్రాహ్మణుడు. బర్హిషదుల సలహా తీసుకున్నవాడు. - భార.

జ్యోతి : 1. అహుడనే వసువు కొడుకు. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామికి అగ్ని ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. రెండోవాడిపేరు జ్వాలాజిహ్వుడు. - భార.

జ్యోతికం : ప్రసిద్ధసర్పం. కద్రూకశ్యపుల సంతానం. - భార.

జ్యోతిరథ : ప్రసిద్ధమైన నది. భారతీయులీనది నీటినే తాగేవారు. - భార.

జ్యోతిరథ్య : నది. ఇది శోణభద్రానదిలో కలిసేచోట స్నానం చేసేవారికి అగ్నిష్టోమ యజ్ఞంచేసిన ఫలితం వస్తుంది. - భార.

జ్యోతిర్వసుడు : పురూరవ వంశంలో పుట్టిన రాజు. సుమతి కొడుకు. ప్రతీకుడి తండ్రి. - భాగ.

జ్యోతిర్ధాముడు : తామసమను కాలంలో సప్తర్షుల్లో ఒకడు. - బ్రహ్మ.

జ్యోతిష్కం : 1. ప్రసిద్ధ సర్పం. కద్రూకశ్యపుల సంతానం. - భార. 2. సుమేరు పర్వత శిఖరం. - భార.

జ్యోతిష్మంతుడు : ప్రియవ్రతుడి కొడుకు. కుశద్వీపానికి రాజు. - బ్రహ్మ.

జ్యోత్స్నా కాళి : చంద్రుడి రెండో కూతురు. అతిలోకసుందరి అయిన ఈమెను సూర్యుడు వివాహమాడతాడు. - భార.

జ్వరం/జ్వరుడు : భయంకరప్రాణి. గంగా ద్వారంలో దక్షయజ్ఞానికి శివుణ్ణి ఒక్కణ్ణే ఆహ్వానించకపోవడం పార్వతికి బాధ కలిగించింది. పార్వతిపడే బాధవల్ల శివుడికి కోపం వచ్చింది. అప్పుడతడి మూడోకంటినుంచి చెమటబిందువు రాలింది. దాంట్లోంచి ఈ భయంకర ప్రాణి ఉద్భవించింది. దీని తాకిడిని తట్టుకోలేని దేవతలు శివుణ్ణి ప్రార్థిస్తారు. చివర కతడు దాన్ని చాలా భాగాలుగా విభజిస్తాడు. - భార. శివజ్వరం, విష్ణుజ్వరం వంటి భేదాలున్నాయి. - ఉ.హరి.

జ్వాల : 1. ఋక్షుడి భార్య. మతినారుడి తల్లి. తక్షకుడి కూతురు.- భార. 2. నీలధ్వజుడి భార్య.

జ్వాలాజిహ్వుడు : సుబ్రహ్మణ్యస్వామికి అగ్నిదేవుడిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడి పేరు జ్యోతి. - భార.

జ్వాలేశ్వరుడు : చూ. త్రిపుర



ఝర్ఝరుడు : సుందుడనే రాక్షసుడి తండ్రి. సుందుడు మారీచుడి తండ్రి. - వా.రామా.

ఝర్ఝరుడు : హిరణ్యాక్షుడి కొడుకు.

ఝల్లి : వృష్ణి వంశంలోని యాదవుడు. శ్రీకృష్ణుడి మంత్రి. - భార.

ఝీంకు : ఒక కీటకం. - భార.

ఝీల్లికం : ప్రాచీన దక్షిణ భారతదేశంలోని పురాతన పట్టణం. - భార.



టిట్టిభసరస్సు : వాల్మీకి ఆశ్రమం దగ్గరి సరస్సు. దీంట్లో రెండు నీటికోళ్ళు నివసిస్తుండేవి. ఒకసారి మగనీటికోడి ఆడనీటికోడి పవిత్రతను శంకిస్తుంది. ఆడనీటికోడి అష్టదిక్పాలకాదులను ప్రార్థించి తన పవిత్రతను నిరూపించుకుంటుంది. సీతకూడా ఈ సరస్సులో దిగి తన పవిత్రతను నిరూపించుకుంటుంది. - కథాసరి.

టిట్టిభుడు : రాక్షసుడు. వరుణుడి సభలోని వాడు. - భార.

41601



ఠింతాకరాళుడు : ఉజ్జయినిలో నివసించిన జూదగాడు. పాచికలాటలో అందర్నీ ఓడిస్తుండేవాడు. మహాకాలుడి ఆలయంలో నివాసం. చివరకు విగ్రహంతోనూ పాచికలాడి ఓడిస్తుండేవాడు. చివరకు దేవత ఠితనితో ఆడమని చెప్తారు. మహాకాలుణ్ని ఆటకు పిలుస్తాడు. అతడుకూడా తిరస్కరిస్తాడు. అపుడు తపస్సు చేసి మహాకాలుణ్ని ప్రసన్నుణ్ని చేసుకొని అతడి ఆశీర్వచనం పొందుతాడు. ఇంద్రుడి శాపాన్ని పొందిన కాలవతి అనే అప్సరస ఇతడి భార్య అవుతుంది. వీళ్ళిద్దరూ స్వర్గంలో ఆనందంగా నివసిస్తుంటారు. – కథాసరి.



డంబరుడు : సుబ్రహ్మణ్యస్వామికి బ్రహ్మ ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు ఆడంబరుడు. – భార.

డిచికుడు : డిభక చిత్రసేనులని పేర్లు. జరాసంధుడి స్నేహితుడు. హంసుడి సోదరుడు. ఏ ఆయుధం వల్లా మరణం లేకుండేట్లు సోదరులిద్దరూ వరం పొందటంతో కృష్ణుడు వీరి దగ్గరకు విడివిడిగా వెళ్ళి ఒకడు మరణించాడని ఇంకొకడికి చెప్తాడు. అప్పుడు మనోవ్యథతో ఇద్దరూ మరణిస్తారు. – ఉ.హ.

డిండికం : ఓడాలోపాఖ్యానంలోని ఒక ఎలుక. పిల్లి తపస్సు చేస్తూ దాని భౌతికావస రాలను ఎలుకలను తీర్చమంటుంది. అవి ఒప్పుకుంటాయి. పిల్లి రోజుకో ఎలుకను భక్షిస్తుంటుంది. డిండికమనే ఎలుక దీన్ని కనిపెట్టి మిగతావాటితో చెప్తుంది. కానీ పిల్లి చేతిలో మరణిస్తుంది. తర్వాత కోకిల అనే ఎలుక నాయకత్వంలో ఎలుకలన్నీ స్వాతంత్ర్యం ప్రకటించుకొని వేరేచోటు కెళ్తాయి.–భార.

డిభకుడు/డింభకుడు : హంసుడిసోదరుడు. చూ. డిచికుడు, హంసుడు.

డింభకుడు : చూ. డిభకుడు.

డుండుభం : ఒక పాము. రురుడు దీన్ని కొట్టబోతాడు. పాము మునిగామారి 'ఎందుకు కొడుతున్నా'వంటుంది. నా భార్యను పాము కరిచింది కాబట్టి అప్పట్నుంచి ప్రతిపామునూ కొడుతున్నానని రురుడు చెప్పి నువ్వెవరంటాడు. ఆముని – నేను సహస్రపాదుడనే వాణ్ని. శాపవశాన ఇలా అయ్యానని చెప్పి జీవహింస చెయ్యడం బ్రాహ్మణధర్మం కాదని చెప్పి రురుడిని ఆపని చెయ్యకుండా చూస్తాడు. చూ. సహస్రపాదుడు. – భార.



ఢాకిని మంత్రాల సహాయంతో లీలలు, అద్భుతాలు చేసే ఒక జాతిస్త్రీ.



తక్షకుడు : 1. కద్రువ కొడుకు. ఉదంకుడి నగలను అపహరిస్తాడు. శృంగి శాపం ప్రకారం పరీక్షిత్తును కరుస్తాడు. ఇతడింద్రుడి స్నేహితుడు. ఖాండవ వనంలో తగలబడి పోయేప్పుడు ఇంద్రుడే ఇతణ్ని రక్షిస్తాడు. ఇతడి భార్యని అర్జునుడు వధిస్తాడు. ఇతడు వరుణసభలో ఉంటాడు. – భార. 2. లక్ష్మణుడి పెద్ద కొడుకు. లక్ష్మణుడితణ్ని అగతీ పట్టణాధిపతిని చేస్తాడు. – ఉ.రా.

తక్షశిల : భారతదేశానికి వాయవ్యమూలనున్న పురాణప్రసిద్ధమైన స్థలం. ప్రాచీనకాలం నుంచీ కూడా ఇది సాంస్కృతికంగా, విద్యాపరంగా ప్రసిద్ధి చెందింది. క్రీ॥పూ॥లో నలంద, తక్షశిలలు గొప్ప విశ్వవిద్యాలయాలు. ఇక్కడి వితస్తా నదీతీరంలోనే సర్పయాగం జరిగింది. – భార.

తక్షుడు : రాముడిసోదరుడైన భరతుడి కొడుకు.

గంధర్వ, శైలూషులను చంపి భరతు డితడికి పట్టం కడతాడు. ఇతడి పట్టణం తక్షశిల. - రామా.

తంగణం : భారతదేశంలోని పురాతన నివాసస్థలం. - భార.

తటాతక : మలయధ్వజుడి కూతురు. కాంచనమాల ఈమె తల్లి. ఈమె మూడు కుచాలతో జన్మించింది. శివుడు ప్రత్యక్షమై వివాహమైనాక మూడోకుచం పోతుందంటాడు. యుద్ధం చెయ్యడానికి సోమసుందరుడి దగ్గరకు పోయి అతణ్ణే వివాహమాడుతుంది. వీరికి ఉగ్రపాండ్యుడు జన్మించాడు. తర్వాత ఈమె సోమసుందరుడి గుళ్ళోకి వెళ్ళి అదృశ్యమౌతుంది. - స్కాంద.

తడిత్ప్రభ : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

తండి : ఋషి. శివసహస్రనామాలు బ్రహ్మకు చెప్పిందితడే. - భార.

తనయుం : ప్రాచీన భారతదేశంలోని నివాసస్థలం. - భార.

తనువు : పురాతన ఋషి. వీరద్యుమ్నుడి సభలో చాలాకాలం ఉన్నాడు. - భార.

తంతువు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

తంత్రీపాలుడు : అజ్ఞాతవాసంలో ఉన్న సహదేవుడి పేరు.

తందులికాశ్రమం : భారతదేశంలోని పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారు బ్రహ్మలోకానికి వెళ్తారు. - భార.

తపతి : సూర్యుడి కూతురు. ఈమెకు సంవరణుడితో వివాహమౌతుంది. వీరికి కురు మహారాజు పుడతాడు. తపింపజేసేది కాబట్టి తపతి అనే పేరొచ్చింది. తర్వాత ఈమె నర్మదానదిగా మారుతుంది. - భవిష్య.

తపనుడు : పాంచాల దేశపు యోధుడు. యుద్ధంలో కర్ణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

తపస్వి : నడ్వల, చాక్షుష మనువుల కొడుకు - విష్ణు.

తపుడు : అగ్నిలా ప్రకాశించే దేవుడు. కశ్యప, వశిష్ఠ, ప్రాణక, చ్యవన, త్రివర్చసుల తపశ్శక్తి వల్ల జన్మించాడు. అందుకని పాంచజన్యుడని కూడా పిలుస్తారు. తీవ్రంగా తపస్సుచేసి తపుడనే పేరు పొందాడు. - భార.

తపోలోకం : అగ్నికి కాలని వైరాజసుల నివాసస్థలం. ఇది ధ్రువ పదానికి పైన ఉంది. - విష్ణు.

తప్తకుంభం : ఒక నరకం. మొత్తం ఇరవై ఎనిమిది నరకాలున్నాయి. - విష్ణు.

తప్తమూర్తి : ఒక నరకం.

తమస : 1. ఒక నరకం. 2. ఒక నది. వాల్మీకి ఆశ్రమం ఈనదీతీరంలోనే ఉండేది. 3. ఆత్మకు చెందిన త్రిగుణాలలో ఒకటి. మిగిలినవి సత్త్వ, రజస్సులు. వీటి కలయిక వల్లే జీవి శరీరాన్ని ధరిస్తుంది. నిద్ర, ప్రమాదత్వం, మాంద్యం మొ॥ దీని లక్షణాలు. - మనుస్మృతి.

తముడు : శ్రవుడి కొడుకు. ఒక రాజు. - భార.

తమోంతకృత్తు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

తంశుడు : పూరు వంశానికి చెందిన రాజు. మతినారుడి కొడుకు. ఇలీనుడి తండ్రి. - భార.

తరంతుకుడు : యక్షుడు. కురుక్షేత్రం సమీపాన ఇతణ్ణే ప్రతిష్ఠించారు. ఇక్కడో రాత్రి గడిపితే వెయ్యిగోవులను దానమిచ్చిన ఫలితం వస్తుంది. - భార.

తరళం : భారతదేశంలోని పురాతన నివాసస్థలం. కర్ణుడు దీన్ని జయిస్తాడు. - భార.

తరుణకం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

తర్దముడు : శారదండాయని క్షేత్రజపుత్రుడు. ఇతడి తల్లి శ్రుతసేన. - భార.

తలాతలం : ఒక అధోలోకం. ఇది గులకరాళ్ళతో నిండి ఉంటుంది. కాలనేమి మొదలైన రాక్షసులు దీని అధిపతులు.

తలుడు : శలుని తమ్ముడు. చూ. శలుడు.

తాటక : సుకేతుడి కూతురు. బ్రహ్మ ఈమెకు వెయ్యి ఏనుగుల బలం ఇచ్చారు. సుందు డీమె భర్త. మారీచసుబాహు లీమె కొడుకులు. శ్రీరాముడి చేతిలో మరణించి శాపవిమోచనం పొందుతుంది. - రామా./కంబ.

తాటంకుడు : సింహళరాజు సింహధ్వజుడి పూర్వజన్మలోని పేరు. చూ. సింహధ్వజుడు.

తాండ్యుడు : ఋషి. ఇంద్రుడి స్నేహితుడు. ఉపరిచరవసువు చేసే యజ్ఞంలో పాల్గొంటాడు. వానప్రస్థాశ్రమ విధుల్ని సక్రమంగా నిర్వర్తించి స్వర్గానికి వెళ్తారు. - భార.

తాండ్ర చెట్టు : విభీతక వృక్షం. నలుడి శరీరంనుంచి కలి దాంట్లోకి ప్రవేశిస్తాడు. దీని ఆకుల్ని, కాయల్ని లెక్కపెట్టకుండానే ఋతుప ర్ణుడు అవి ఎన్నో తన అక్షవిద్యతో చెప్తాడు. భార.

తాతకాయనుడు : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

తాపత్యుడు : తపతి, సంవరణుల కొడుకు కురురాజు. కురురాజు కొడుకులందరు కౌర వులు. తపతివంశానికి చెందిన వారు కాబట్టి 'తాపత్యులు' కూడా. అర్జునుడితో పోరాడిన చిత్రరథుడనే గంధర్వుడు అర్జునుడిని 'తాపత్యా!' అని సంబోధిస్తాడు. - భార.

తాపసారణ్యం : మునులుండే పుణ్యస్థలం. - భార.

తామసుడు : నాలుగోమనువు. ఉత్పలావతి అనే ఆమె శాపవశాన మృగిజన్మలో ఉంది. దీని తోక మొదట్లో సురాష్ట్రుడు స్పృశించడంతో అది గర్భం దాల్చింది. లోలుడు ఆమె గర్భాన పడ్డాడు. ఆ మృగి లోకాలన్నీ చీకటిగా ఉన్నపుడు అతణ్ని ప్రసవించింది. ముని లతనికి తామ సుడని పేరుపెట్టారు. ఇతడి మన్వంతరంలో శిబి ఇంద్రుడయ్యాడు. - మార్క.

తామిస్రం : ఒక నరకం.

తామ్ర : దక్షుడి కూతురు. కశ్యపుడి భార్య. వీరికి ఐదుగురు కూతుళ్ళు. క్రౌంచి, భాసి, శ్యేని, ధృతరాష్ట్రి, శుకి. - రామా.

తామ్రచూడం : కుమారస్వామి ననుసరించే మాతృగణం. - భార.

తామ్రద్వీపం : దక్షిణ భారతానికి చెందిన ప్రాచీన నివాసస్థలం. సహదేవుడు దీన్ని వశ పరుచుకుంటాడు. - భార.

తామ్రధ్వజుడు : మయూరధ్వజుడి కొడుకు. ఇతడు ధర్మరాజు యాగాశ్వాన్ని పట్టుకుంటే కృష్ణార్జును లితనితో పోరాడి ఓడిపోతారు. ఇతడు గుర్రాన్ని తండ్రికిస్తాడు. కృష్ణార్జునులు బ్రాహ్మణవేషంలో మయూరధ్వజుడి దగ్గరకు పోయి అతడి శరీరభాగాన్ని కోసి ఇమ్మంటారు. తామ్రధ్వజుడు తన శరీరాన్నిస్తా నంటాడు. కృష్ణు డపుడు నిజస్వరూపం చూపెడతాడు. - జైభా.

తామ్రపర్ణి : గోకర్ణక్షేత్రందగ్గర ప్రవహించే నది. దీని ఒడ్డునే దేవతలు తపస్సుచేశారు.

తామ్రం : కార్తికేయుడి వీర్యం.

తామ్రలిప్తకం : భారతదేశానికి చెందిన ప్రాచీన నివాసస్థలం. - భార.

తామ్రలిప్తి : గంగానది సముద్రంలో కలిసే చోటున ఉన్న పట్టణం.

తామ్రలిప్తుడు : భారతదేశపు రాజు. సహదేవు డితణ్ని జయిస్తాడు. - భార.

తామ్రవతి : ప్రాచీనమైన నది. అగ్ని దీన్నించే ఉద్భవించింది. - భార.

తామ్రారుణ తీర్థం : పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారికి అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. బ్రహ్మలోకానికి కూడా వెళ్తారు. - భార.

తామ్రుడు : మురాసురుడి కొడుకు. మహిషాసురుడి కోశాధికారి. ఇతడూ, ఇతడి తండ్రీ శ్రీకృష్ణుడి చేతిలో మరణిస్తారు. - దేవీభాగ.

తామ్రోష్ఠుడు : కుబేరుడి సభలోని యక్షుడు. - భార.

తార : 1. వాలి భార్య. పాలసముద్రం నుంచి వచ్చిందనీ, సుషేణుడి కూతురనీ రెండురకాలుగా చెప్తారు. అంగదు డీమె కొడుకు. మాయావి అనే వాడిమీదకు వాలి యుద్ధానికి వెళ్లి ఎంతకూ రాకపోవడంతో ఈమె సుగ్రీవుడి భార్య ఔతుంది. వాలి వచ్చి సుగ్రీవుణ్ని తరిమేస్తాడు. ఈమె వాలి భార్య ఔతుంది. రాముడు వాలిని చంపుతాడు. సుగ్రీవుడు రాజవుతాడు. ఈమె మళ్ళీ సుగ్రీవుడి భార్య ఔతుంది. - రామా. 2. బృహస్పతి భార్య. చంద్రుడి ప్రేమికురాలు. చంద్రుడి వల్ల ఈమెకు బుధుడు పుడతాడు. బ్రహ్మ చంద్రుడికి బుధుణ్ణి, బృహస్పతికి తారనూ ఇచ్చి బృహస్పతీచంద్రుల పోట్లాటను తీరుస్తాడు. - భాగ.

తారకజిత్తు : చూ. కుమారస్వామి.

తారకాక్షుడు : త్రిపురాసురుల్లో ఒకడు. ఇతడి కొడుకు హరి అనేవాడు. - భార.

తారకాసురుడు : 1. రాక్షసరాజు. శివుడి కొడుకు వల్ల తప్ప మరణం ఉండదని శివుడి దగ్గర వరం పొందుతాడు. సుబ్రహ్మణ్య స్వామి శివుడి కొడుకుగా పుట్టి ఇతణ్ని వధిస్తాడు. - భార. 2. సురస, కశ్యపుల కొడుకు. శూరపద్మాసురుడు, సింహవక్త్రుడు ఇతడి సహోదరులు. - స్కాంద.

తారాదత్త : వితస్తానదీతీరాన ఉన్న తక్షశిల రాజు కళింగదత్తుడి భార్య. ఇంద్రుడి శాపంవల్ల సురభిదత్త అనే అప్సరస వీరి కూతురుగా పుడుతుంది. ఆమె పేరు కళింగసేన. చూ. ధర్మదత్తుడు.

తారుడు : తారతండ్రి. బృహస్పతి తనయుడు.

తార్క్షి : పూర్వజన్మలో వసువు. ఒక పక్షి కందరుడి కూతురు. మందపాలుడి కొడుకు ద్రోణుడితో ఈమెకు వివాహం అవుతుంది. భగదత్తుడి గుర్రం మీద అర్జునుడు వేద్దామనుకున్న బాణం ఈమెకు తగిలి గర్భంచీలి గుడ్లు కింద పడతాయి. దాంతో ఈమెకు శాపవిమోచన మౌతుంది. - మార్క.

తార్క్ష్యుడు : 1. ముని. ఇతడి ఆశ్రమ సమీపంలో హైహయ రాజు ధుంధుమారుడనే వాడు మృగమనుకొని ఒక బ్రాహ్మణ బాలుణ్ని చంపుతాడు. పశ్చాత్తాపంలో ఈ ముని దగ్గరకు వస్తే ముని పరిచర్యలు చేస్తుంటాడు. రాజు - నేను బాలుణ్ని చంపాను; ఈ పరిచర్యలకు తగనంటాడు. ముని తన కొడుకును లోపల్నుంచి పిలిచి వాడేనా మీరు చంపిందంటాడు. రాజు ఆశ్చర్యంతో మరణించిన వాడు ఎలా బతికాడంటే, సత్యం, శుచి బ్రహ్మచర్యాదులున్న వారికి మరణభయం ఉండదని చెప్తాడు. - భార. 2. గరుత్మంతుడు.

తాల : ఒక నరకం. నీటి అడుగుభాగాన ఉండే నరకాలలో ఇది ఒకటి. - విష్ణు.

తాలచరం : ప్రాచీన భారతదేశంలోని నివాస స్థలం. - భార.

తాలధ్వజుడు : నారదుడి కాల్పనిక భర్త. నారదుడు స్త్రీగా మారినపుడు తాలధ్వజుడనే రాజు వివాహమాడతాడు. - దేవీ పురాణం. బుద్ధిని మాయ కప్పివేస్తుందని నిరూపించడానికి విష్ణువు నారదుడివి స్త్రీగా మారుస్తాడు. దే.భా. 2. చూ. సింహధ్వజుడు.

తాలాకటం : దక్షిణ భారతదేశంలోని నివాసస్థలం - భార

తాళకేతుడు : రాక్షసుడు పాతాళకేతుని తమ్ముడు కువలయాశ్వుడు ఇతడి అన్నను సంహరించాడు కాబట్టి ఇతడు కువలయాశ్వుణ్ని చంపాలని చూస్తుంటాడు ముని వేషంలో రాజు కంఠమాల తీసుకొని దాన్ని రాజు భార్యకు చూపి రాజు మరణించాడంటాడు ఈ వార్తవిని రాజభార్య ప్రాణాలు విడుస్తుంది - మార్క

తాళజంఘుడు : కార్తవీర్యుడి పౌత్రుడు

తాళజంఘులు : తాళజంఘుని వంశస్థులు యాదవులలో ఒక శాఖ

తాళవనం . 1 దక్షిణ భారతానికి చెందిన ప్రాచీన స్థలం సహదేవుడు దీన్ని జయిస్తాడు - భార 2 ద్వారక దగ్గరున్న లతావేష్ట పర్వత సమీపానున్న ఉద్యానవనం - భార

తితిక్ష : ప్రసూతి దక్షుల పదహారుగురు కూతుళ్ళలో ఒకతె వీరిలో పదముగ్గురు ధర్మదేవుణ్ని వివాహమాడతారు వారిలో తితిక్ష ఒకతె - స్కంద భాగవతం

తితిక్షుడు తుర్వసు వంశంలోని రాజు ఉశీనరుడి కొడుకు రుషద్రథుడి తండ్రి - లక్ష్మీ

తిత్తిరం భారతదేశంలోని పురాతన నివాసస్థలం - భార

తిత్తిరి కద్రువ కొడుకు

తిన్నడు 1 ఒక వేటవాడు కన్నడనీ పిలుస్తారు శివభక్తుడు వేటకుపోయి శివలింగాన్ని చూసి దాన్నారాధిస్తూ అక్కడే ఉంటాడు మాంసపు ముక్కలతో నోటిలోని కల్లుతో శివపూజ చేస్తుండేవాడు శివుడితణ్ని పరీక్షింపదలచి లింగం కంటినుంచి నీరుకార్చేట్లు చేస్తాడు తిన్నడు ఎన్ని పసరులు పూసినా లాభంలేక తన కన్నే పీకి శివుడికంటి కతికిస్తాడు రెండోకంటినుంచి కూడా నీరు కారుతుంటుంది రెండోకన్ను కూడా పీకి అతికించబోయేలోపల శివుడు ప్రత్యక్షమై ఇతడి కోరిక ప్రకారం సాయుజ్యం ఇస్తాడు - శ్రీకాళహస్తి 2 పూర్వజన్మలో అర్జునుడు - శ్రీకాళహస్తి

తిమింగిలుడు : రాజు దక్షిణ దిగ్విజయ యాత్రలలో సహదేవు డితణ్ని జయిస్తాడు వా రామా

తిమిధ్వజుడు : వైజయంత పురాన్ని పాలించే రాక్షసుడు ఇతణ్ని శంబరుడనీ పిలుస్తారు ఒకసారి దేవలోకాన్ని ముట్టడిస్తాడు ఇంద్రు డితణ్ని ఓడించలేక దశరథుడి సహాయాన్ని కోరతాడు తిమిధ్వజుడు దశరథుణ్ని కూడా మూర్ఛితుణ్ని చేస్తాడు కైకేయి అప్పుడు సపర్యలు చేస్తుంది దశరథుడు సంతోషించి రెండు వరాలు కోరుకోమంటాడు వాటినే కైకేయి శ్రీరామపట్టాభిషేక సమయంలో కోరుకుంటుంది - వా రామా

తిరుపతి దివ్యక్షేత్రం ఇక్కడ విష్ణువు వేంకటేశ్వరుడు/శ్రీనివాసుడు అనేపేరుతో సాక్షాత్కరించాడు ఇతణ్ని అగస్త్య పులస్త్యాదులు పూజించారు దీని ప్రాశస్త్యాన్ని వివరిస్తూ వేంకటాచల మహాత్మ్యం మొదలైన రచనలు వచ్చాయి

తిరువెంగనాంచి చిరుతొండడి భార్య పతివ్రత అతిథి కోసం కొడుకు సిరియాళుణ్ని చంపుకొంటుంది కాసీ తర్వాత పార్వతీపరమేశ్వరులు ప్రత్యక్షమై కొడుకును బతికించి ఆమెకు ముక్తినిస్తారు - పార

తిలభారం భారతదేశానికి ఈశాన్యాన ఉన్న స్థలం - భార

తిలోత్తమ అప్సరస సుందోపసుందుల సంహారానికి బ్రహ్మ ఆజ్ఞప్రకారం విశ్వకర్మ ఈమెను తయారుచేస్తాడు ఈమె పూర్వ రూపంలో వృక్షక ఈమెను పొందాలని సుందోపసుందులు ఒకర్నొకరు పొడుచుకొని

మరణిస్తారు. – భార/పద్మ. సాహసికుడనే వాడితో రమిస్తూ దుర్వాసుడి తపస్సుకు భంగం కలిగించి 'రాక్షసిగా పుట్టేట్లు' శాపం పొందుతుంది. అందువల్లే బాణాసురుడి కూతురుగా పుడుతుంది. – బ్ర.వై.

తీరగ్రహం : భారతదేశానికి ఈశాన్యదిక్కునున్న స్థలం. – భార.

తీర్థకారులు : జైన గురువులు. వీళ్ళు ఇరవైనాలుగుమంది. వీళ్ళలో మొదటివాడు ఆదినాథుడు.

తీర్థకోటి : పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారికి పుండరీక యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. తర్వాత విష్ణులోకాన్ని కూడా పొందుతారు. – భార.

తీర్థనేమి : సుబ్రహ్మణ్యుడి అనుచరి. – భార.

తుగ్రుడు : ఋగ్వేదం ప్రస్తావించిన రాజు. కొడుకు భుజ్యుణ్ని ద్వీపాంతరం పంపిస్తాడు. సముద్రమధ్యంలో తుఫాను వచ్చి భుజ్యుడు మరణించబోతే అశ్వనీ దేవత ఇతణ్ని రక్షిస్తారు. – ఋగ్వేదం.

తుంగకారణ్యం : పుణ్య స్థలం. సారస్వతుడు దేవతాధ్యయనం చేసిందిక్కడే. – భార.

తుంగప్రస్థం : రామగిరికి తూర్పున ఉండే కొండ.

తుంగవేణ : భారతదేశపు పురాతన నది. – భార.

తుండికేరం : భారతదేశంలోని పురాతన స్థలం. ఈ ప్రాంత ప్రజలు మహాభారత యుద్ధంలో పాల్గొన్నారు. – భార.

తుండుడు : 1. రాజు. యుద్ధానికి రమ్మని పాండవు లితణ్ని ఆహ్వానిస్తారు. – భార. 2. రాక్షసుడు. రావణుడి సేనలోని వాడైన ఇతడు వానరసైన్యంలోని నలుడితో పోరాడతాడు. – భార.

తుంబురుడు : దేవగంధర్వుడు. రంభమీది మోహంతో కుబేరుణ్ని కొలవడం మానెయ్యడంతో కుబేరుడు 'రాక్షసుడుగా పుట్ట'మని శపిస్తాడు. ఇతడే విరాధుడుగా పుట్టి రాముడి చేతిలో మరణించి శాపవిముక్తుడౌతాడు. ఇతడి వీణపేరు కళావతి. – రామా.

ఇతడు, ఇతడి భార్య ఈశ్వర సేవకు వెళ్తూ దారిలో దుర్వాసుడు లేళ్ళను పెంచే విధానం చూసి ఆశ్చర్యపోతారు. తుంబురు దానందంతో చిటికె వెయ్యగానే లేడి పారిపోతుంది. దుర్వాసుడు కోపించి వీరిని మనుష్యులుగా పుట్టమని శపిస్తాడు. వీరే చిరుతొండడు, తిరువెంగనాంచిగా పుడతారు.– పార.

తురీయం : ఒక అవస్థ. చూ. జాగ్రదవస్థ.

తుర్వయాణుడు : ఋగ్వేదం ప్రస్తావించిన రాజు. – ఋగ్వేదం.

తుర్వసుడు : 1. ఋగ్వేదం ప్రస్తావించిన రాజు. – ఋగ్వేదం. 2. దేవయాని యయాతుల కొడుకు. యదువు సోదరుడు. ఇతడి యౌవనాన్ని తండ్రికివ్వ, తండ్రి ముసలితనాన్ని తాను తీసుకోలేదని యయాతి ఇతడికి రాజ్యార్హత లేకుండేట్లు శపిస్తాడు. – భార.

తుర్వీతి : 1. ఋగ్వేదం ప్రస్తావించిన రాజు. 2. రాజని కొందరు, ఋషి అని కొందరు చెప్పారు. రాజుగా ఉండి తర్వాత సన్యాసాశ్రమాన్ని స్వీకరించాడు. ఇతణ్ని ఇంద్రుడొకసారి రక్షించాడు. – ఋగ్వేదం.

తులసి : లక్ష్మి స్వరూపం. ఒక మొక్క. సరస్వతి శాపం వల్ల లక్ష్మి తులసిగా జన్మించింది. శంఖచూడు డీమెను వివాహమాడతాడు. లక్ష్మి మొదట మాధవి, ధర్మధ్వజులకు పుట్టి తులసిగా మారుతుంది. – బ్ర.వై. శంఖచూడుడు దేవతల్ని బాధిస్తుండటంతో శివుడితణ్ని సంహరించడానికి వస్తాడు. వీరిద్దరూ యుద్ధం చేస్తున్న సమయంలో విష్ణువు శంఖచూడుడి వేషంలో వచ్చి తులసితో రమించి అసలు

విషయం చెప్పి అతడు గోలోకం వెళ్ళాడని, ఈమెను విష్ణులోకం రమ్మని చెప్తాడు. - దే.భా.

తులాధరుడు : ధార్మికుడు, సత్యపరుడైన వర్తకుడు. కాశీనివాసి. ఇతడు జాజలికి ధర్మోపదేశం చేస్తాడు. వీళ్ళిద్దరూ స్వర్గానికి వెళ్తారు.

తులాపురుషదానం : మేరు దానాదుల వంటి ఒక దానం. ఇట్లాంటివి చెయ్యడం వల్ల సత్ఫలితాలు వస్తాయి.

తుల్యభాగ : ఒక నది. తుల్యభాగుడనే వాణ్ని బట్టి ఈ పేరు వచ్చింది. భీమేశ్వరుడు ప్రత్యక్షమౌతాడని దేవతలు, మునులు వస్తున్నారు. వారి వెనుక గోదావరి వస్తున్నది. వస్తూ నదీతీరాన దానవులు తపస్సు చేసుకుంటుంటే వారి పదార్థాలను ముంచేస్తుంది. వాళ్ళీమెను శుష్కతోయవు కమ్మని శపించారు. మునులు వాళ్ళున్న నది అపవిత్రం, అస్పృశ్యం అయ్యేట్లు శపిస్తారు. తుల్యభాగుడనే రాక్షసుడు సధర్ముడు కాబట్టి పరస్పర శాపాలు పనికిరావంటాడు. వీళ్ళున్న నదిలో పర్వదినాల్లో, ఆదివారాల్లో స్నానం చేస్తే, పుణ్యం వచ్చేట్లు చేస్తాడు. - భీమే.

తుల్యభాగుడు : రాక్షసుడు, ధర్మపరుడు. దేవదానవుల మధ్య సమోధ్య కుదురుస్తాడు. - భీమే.

తుషారం : భారతీయుల పురాతన నివాసస్థలం. ఇదే ఇప్పటి తుఖారిస్తాన్ అని పండితుల అభిప్రాయం. ఈ ప్రాంత ప్రజలు తుషారులు. వీరి రాజు తుషారుడు. ధర్మరాజు రాజసూయ యజ్ఞంలో ఇతడు గిడ్డంగి కాపలాదారు. అయినా యుద్ధంలో కౌరవుల పక్షం వహించారు. - భార.

తుషిత : స్వారోచిషమనువు కాలంలో వేదశిరుడనే బ్రాహ్మణుడి కూతురు. ఈమెకు విష్ణుమూర్తి విభుడుగా పుడతాడు. - భాగ.

తుషితులు : దేవతలు. తోషుడు, ప్రతోషుడు, సంతోషుడు, భద్రుడు, శాంతి, ఇడస్పతి, కవి, విభుడు, వహ్ని, సుదేవుడు, లోచనుడు అనే వాళ్ళు. ఆకూతి కొడుకైన యజ్ఞుడు, ఆమె కూతురు దక్షిణ వీరి తల్లిదండ్రులు. - భాగ.

తుష్టి : దక్షుడి కూతురు. ధర్మదేవుడి భార్య. - విష్ణు.

తుష్టిమానుడు : యయాతి వంశపురాజు. భాగ.

తుహరుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. భార.

తుహుండుడు : రాక్షసుడు. దను,కశ్యపుల కొడుకు. గణపతి చేతిలో మరణిస్తాడు. - వాయు. తర్వాతి జన్మలో సేనాబిందుడుగా జన్మిస్తాడు. - భార.

తూవలకుడు : రాక్షసుడు. చాణూర ముష్టికులతో సహా మల్లయుద్ధంలో కృష్ణుడు వధించిన రాక్షసుడు.

తృణకుడు : రాజర్షి. యమసభలో ఉండి అతణ్ని ఆరాధిస్తుంటాడు. - భార.

తృణపుడు : దేవ గంధర్వుడు. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటాడు. - భార.

తృణబిందుడు : 1. వేగవంతుడి కొడుకైన బుధుడి కొడుకు. ఇతడికి ఇలబిల అనే కూతురుంది. ఆమె కూతురు అలంబుస ఇతణ్ని ప్రేమిస్తుంది. వీరికి ఇలబిల, విశాల పుడతారు. ఇతడి నివాసానికి సమీపంలోనే పులస్త్యుడు తపస్సు చేసుకుంటుండేవాడు. తృణబిందుడు కూతుర్ని పులస్త్యుడి కిచ్చి వివాహం చేస్తాడు. - ఉ.రా. 2. వేదవంతుడి కొడుకైన బంధుడి కొడుకు. అలంబుస అనే దేవకామిని ఇతణ్ని మోహిస్తుంది. వీరికి ఇలబిల పుడ్తుంది. ఈ ఇలబిలకూ విశ్రవసుడికీ కుబేరుడు పుడతాడు. తృణబిందుడికి విశాలుడు, శూన్యబంధుడు, ధూమకేతుడు అనే ముగ్గురు కొడుకులున్నారు. - భాగ

తృణసోమాంగిరసుడు : దక్షిణ భారతదేశంలో నివసించిన రుషి. – భార.

తృణావర్తుడు : ఒక రాక్షసుడు. పూర్వం సహస్రాక్షుడనే రాజు. కృష్ణుణ్ని చంపడానికి కంసు డితణ్ని పంపిస్తాడు. వీడు సుడిగాలిగా వచ్చి కృష్ణుణ్ని పైకెగరగొట్టాడు. కానీ కృష్ణుడు బరువు కావడంతో కిందపడతాడు. తృణావర్తుణ్నే చక్రసమీరదైత్యుడనీ అంటారు. – భాగ.

తృతీయ : ఒక నది. వరుణుడి సభలో ఉండి అతణ్ని ఆరాధిస్తుంటుంది. – భార.

తేజశ్చందుడు : సూర్యుణ్ని పిత్యం పూల మాలతో పూజించే దేవుడు. ఇతడి విగ్రహాన్ని కూడా దేవాలయాల్లో ప్రతిష్ఠిస్తుంటారు. – అగ్ని.

తేజశ్శ్రవ : గాంధారి తోబుట్టువు. ధృతరాష్ట్రుడు ఈమెను కూడా వివాహమాడతాడు. భార.

తేజస్వతి : 1. ఉజ్జయిని రాజు విక్రమసేనుడి కూతురు. అందగత్తె. మగవాళ్ళెవర్నీ ఇష్టపడదు. అందుకనే పెళ్ళి కూడా చేసుకోదు. అలాంటిది ఒకసారి దారినపోయే యువకుణ్ని చూసి మోహించి చెలికత్తెను పంపి రాత్రికి ఒక గుళ్ళో కలుసుకోమని చెప్తుంది. యువకు డంగీకరిస్తాడు. ఆ రాత్రే ఒక రాకుమారుడు తండ్రినీ, రాజ్యాన్నీ పోగొట్టుకొని తిరుగుతూ అదే గుళ్ళోకి వస్తాడు. రాకుమారి తన ప్రియుడే అనుకొని ఇతణ్నే వివాహమాడుతుంది. మంచిచెడులన్నీ విధిననుసరించే జరుగుతాయని చెప్పడానికి ఈ కథ చెప్తారు. – కథాసరి. 2. ఉజ్జయినిరాజు ఆదిత్యసేనుడి భార్య.

తేజస్వి : ధృఢస్యుడి కొడుకు. అగస్త్యుడి పౌత్రుడు. ఇత డపారమైన ఇధ్మభారాన్ని వహించడంతో ఇధ్మవాహు డనే పేరుకూడా వచ్చింది. – భార.

తేజేయుడు : మిశ్రకేశి, రౌద్రాశ్వుల కొడుకు. – భార.

తేజోవతి : అగ్ని (దేవుడి) రాజధాని పట్టణం. మహామేరువుకు ఆగ్నేయదిశలో ఉంది.–దే.భా.

తైజసం : పుణ్యస్థలం. కురుక్షేత్రంలో ఉంది. ఇక్కడే దేవతలందరూ సుబ్రహ్మణ్యుణ్ని తమ సేనానాయకుడుగా ఎన్నుకున్నారు. – భార.

తైత్తిరి : రుషి. ఉపరిచరవసువు చేసిన యాగానికి వెళ్ళాడు. – భార.

తైత్తిరీయం : ఒక ఉపనిషత్తు. యాజ్ఞవల్క్యుడు గురుద్రోహం చెయ్యడంతో వైశంపాయనుడు కోపించి నేర్చుకున్న విద్యను తిరిగి ఇమ్మంటాడు. యాజ్ఞవల్క్యుడు యజుర్వేదాన్ని కక్కుతాడు. అప్పుడు యజుర్వేదాధిష్ఠిత శాఖాధిదేవతలు తిత్తిరిపక్షులై దాన్ని భుజిస్తారు. అప్పట్నుంచీ ఆ శాఖలు తైత్తిరీయాలయ్యాయి.

తౌమరం : భారతానికి ఈశాన్యాన ఉన్న నివాసస్థలం. – భార.

తోయజగర్భుడు : చతుర్ముఖ బ్రహ్మ. ఇతడికి కమలజుడు (కమలభవుడు), కమలాసనుడు, పద్మజుడు, వనజజుడు, అరవిందజుడు, నాళీకజన్ముడు, పద్మాసనుడు, వనజాసనుడు, అరవిందాసనుడు, నాళీకాసనుడు మొదలైన పేర్లున్నాయి.

తోరణస్ఫాటికం : పాచికలాడి పాండవులను అడుక్కుతినేలా చెయ్యాలని దుర్యోధను డనుకుంటాడు. ధృతరాష్ట్రుడు దీనికోసం ఒక భవనం కట్టిస్తాడు. దానిపేరే తోరణస్ఫాటికం. దీన్నే ద్యూతభవనమనీ అంటారు. – భార.

త్రయీ : వేదం. ఋగ్యజుస్సామ వేదాల్ని కలిపి త్రయీ అంటారు. చూ. వేదం.

త్రయ్యారుణి : వ్యాసుడి శిష్యుడు. ఋక్షయుడి కొడుకు.

త్రయ్యారుణుడు : సూర్యవంశపు రాజు. త్రిధన్వుడి కొడుకు. త్రిశంకుడి తండ్రి. – బ్రహ్మ.

త్రసదస్యుడు : ఇక్ష్వాకువంశపు రాజు. సన్యా

పాశ్రమాన్ని స్వీకరించి రాజర్షి అయ్యాడు. దస్యులను భయావహుల్ని చేశాడు కాబట్టి త్రస దస్యుడన్నారు. - దే.భా. ప్రాతస్మరణీయుల్లో ఇతడొకడు. - భార.

త్రసరేణువు : లోహం బరువుల్ని కొలిచే సాధనం. "జాలాంతరాగతే భానౌ యత్సూక్ష్మం దృశ్యతే రజః ప్రథమం తత్ ప్రమాణానామ్ త్రసరేణుం ప్రచక్షతే॥"- మనుస్మృతి.
ఎనిమిది త్రసరేణువులొక ఈరు. మూడు ఈరువులు ఒక మంకటుకం. మూడు మంకటు కాలు ఒక వెంకటుకం. ఆరు వెంకటుకాలు ఒక మధ్యస్త్రీయువం. మూడు మధ్యస్త్రీయువాలు ఒక కుస్నిక్కురం. ఐదు కున్నిక్కురాలు ఒక మాషం. పదహారు మాషాలు ఒక సువర్ణం. ఇది రెండున్నర వరహాల బరువుంటుంది. నాలుగు సువర్ణా లొక పలం. పదిపలా లొక ధరణం. ఇంకా పరమాణు మొదలైన భేదాలు కూడా ఉన్నాయి.

త్రసుడు : మతినారుడి కొడుకు. ఇతడి భార్య కాళింది. వీరి కొడుకు ఇలులుడు. - భార.

త్రికకుత్తు : రజస్సు కొడుకు.

త్రికకుద్ధాముడు : మహావిష్ణువు పేరు. - భార.

త్రికళ : మహామాయ. బ్రహ్మ విష్ణు మహేశ్వ రుల వీక్షణం వల్ల పుట్టింది. ఈమె దేహంలోని మూడు వర్ణాల్లో ఒకటి శ్వేతపర్వతానికి వెళ్ళి తపస్సు చేసుకొని బ్రహ్మను ప్రత్యక్షం చేసుకొని అతనిలో లీనమైంది. రెండోదైన నారాయణి మందరనగరంలో ఉండి నారదుడి ప్రేరణతో మహిషాసురుణ్ని సంహరిస్తుంది. మూడోదైన ఈశ్వరశక్తి రురుణ్ని చంపుతుంది. అతడి చర్మాన్ని, మొండేన్ని రెండునా చేసింది కాబట్టి చాముండి అనే పేరొచ్చింది.- వరా.

త్రికాలజ్ఞుడు : ఒక ముని. సుశర్మ తన భార్య ఎక్కడుందో అడగడానికి వస్తే ఇతడు శిష్యుణ్ని అర్ఘ్య మిమ్మంటాడు. ఇతడు భార్యా విహీనుడవడంవల్ల శిష్యు డివ్వడు. గురు వది గ్రహించి సుశర్మ వచ్చిన పని తెలుసుకొని అతడు భార్యని బలాకు డెత్తుకొని పోయాడని చెప్తాడు. రాజు అర్ఘ్యం ఎందుకు ఇవ్వలేదంటే - భార్యావిహీనులకు అర్ఘ్యం ఇవ్వకూడదని చెప్తాడు. - మార్క.

త్రికూటం : పర్వతం. మహామేరువుకు నాలు గుపక్కలా ఇరవై పర్వతాలున్నాయి. త్రికూట పర్వతం మీదే లంకానగరం ఉంది.

త్రిగంగ : పుణ్యస్థలం. - భార.

త్రిగర్తం : 1. సుశర్మ పాలించిన దేశం. - భార. 2. అరణ్యావాస సమయంలో పాండవు లీనగరంమీదనుంచి వెళ్తారు. త్రిగర్తరాజు సుర థుణ్ని నకులుడు సంహరిస్తాడు. ఈ దేశపు రాజు సుశర్మ కౌరవులతో కలిసి గోగ్రహణానికి పాల్పడతాడు. - భార.

త్రిజట : రావణుడి అంతఃపుర కన్య. అశోక వనంలో సీతకు రక్షకురాలు. త్రిజట రాముడు జయిస్తాడని తనకు వచ్చిన స్వప్నాన్ని సహచరులకు వినిపిస్తుంది. వారంతా భయపడుతుంటారు. రామరావణయుద్ధం తర్వాత రాము డీమెకు బహుమతులిస్తాడు. - రామా.

త్రిజటుడు : విశ్వామిత్రుడి కొడుకు. వ్యవ సాయం చేసుకొని బతికే బీదబ్రాహ్మణుడు. రాము డరణ్యవాసానికి వెళ్తూ దానాలు చేస్తు న్నాడని విని ఇతడూ వెళ్ళి అభ్యర్థిస్తాడు. రాముడొక కర్రనిచ్చి దాన్ని గోవులమధ్యకు విసరమని చెప్పి, ఆ కర్ర పడినదాకా ఉన్న గోవులన్నిటిని ఇతడికి దానంగా ఇస్తాడు. రామా.

త్రితుడు : గౌతముడి కొడుకు. ఏకతుడు, ద్వితుడు ఇతడి సోదరులు. ఏకతుణ్ని అతడి సోదరులు బావిలోకి తోసేసి బండిచక్రం అడ్డు పెడతారు. ఇతణ్ని అశ్వినీదేవతలు రక్షిస్తారు. - ఋగ్వేదం.

త్రిదస్యుడు : లోపాముద్ర, అగస్త్యుల కొడుకు. చూ. ఇధ్మవాహుడు.

త్రిదివ : భారతదేశంలోని ఒక నది.-భార.

త్రిధన్వుడు : 1. సూర్యవంశపురాజు. త్రిశంకుడి తాత. – దే.భా. 2. సుమనుడి కొడుకు. సూర్యారణ్యుడి తండ్రి.

త్రిధామ : శివుడి పదో అవతారం. ఈ సమయంలో వ్యాసుడు భృగువు. – శివపురాణం.

త్రినేత్రుడు : మహిషాసురుడి మంత్రి. – దే.భా.

త్రిపాదుడు : రాక్షసుడు. దేవాసుర యుద్ధంలో సుబ్రహ్మణ్యు డితణ్ణి వధిస్తాడు. – భార.

త్రిపురం : మయుడు నిర్మించిన మాయా నగరం. కమలాక్ష, తారకాక్ష, విద్యున్మాలులు బ్రహ్మ గురించి తపస్సు చేసి మూడు నగరాల్ని వరంగా పొందుతారు. ఈ మూడింటినీ కలిపి త్రిపురమంటారు. శివుడు జ్వాలేశ్వరరూపంలో వీటిని దహిస్తాడు. – భాగ.

త్రిపురాసురులు : 1. విద్యున్మాలి, తారకాక్షుడు, కమలాక్షుడు అనేవాళ్ళు తారకుడి కొడుకులు – బ్రహ్మను ప్రత్యక్షం చేసుకొని కాలగమనం కలిగిన త్రిపురాల్ని కోరతారు. బ్రహ్మ మీరు విడివిడిగా ఉంటే ప్రమాదముండదని చెప్పి వరమనుగ్రహిస్తాడు. చివరకు వీరిని శివుడు సంహరిస్తాడు. – భార. 2. త్రిపురాలతో రాక్షసులు చేసే బాధల్ని తట్టుకోలేక విష్ణువు ఒక బాణాన్ని వేస్తాడు. కానీ సిద్ధరసమయమైన బావిలో ఉండటంవల్ల వారి దేహాలకి ఏమీ జరగదు. విష్ణువు ధేనువై ఆ రసాన్ని తాగుతాడు. రాక్షసులు నిర్వీర్యులౌతారు. శివుడు వారిని సంహరిస్తాడు. – భాగ.

త్రిపురి : దక్షిణ భారతదేశంలోని రాజ్యం. సహదేవుడు దీన్ని జయిస్తాడు. – భార.

త్రిపృష్ఠుడు : యాదవుడు. ధృతి, వసుదేవుల కొడుకు.

త్రిబంధనుడు : అరుణుడి కొడుకు. ఇతడి కొడుకు సత్యవ్రతుడు. ఈ సత్యవ్రతుడే త్రిశంకుడు. – భాగ.

త్రిభానుడు : యయాతి వంశంలోని రాజు. – భాగ.

త్రిమూర్తులు : బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు త్రిమూర్తులు. వీరిలో నిర్గుణ స్వరూపుడైన ఈశ్వరుడు (శుద్ధబ్రహ్మం/శుద్ధచైతన్యం) 'బహుస్స్యాం' అని సృష్టి చెయ్యడానికి సంకల్పించాడు. ఇక్కడి నుంచే తమస్, తిర్యక్, దేవ, అర్వాక్, అనుగ్రహ, కౌమార, మహత్, పంచతన్మాత్ర, పంచభూతేంద్రియాత్మకమైన నవవిధ సృష్టి జరిగింది. సత్వం జ్ఞాన సుఖా లనేవాటిలో ఇచ్ఛ పుట్టిస్తుంది. అదే విష్ణుస్వరూపం.

త్రిరథికులు : అశ్వత్థామ, కృప, సాత్యకులను త్రిరథికులంటారు. చూ. అశ్వత్థామ.

త్రిరావుడు : గరుడుడి సంతానంలో ఒకడు. – భార.

త్రిలోకీ తిలకం : ఒక యోగేశ్వరీ మంత్రం. రోజూ నూట ఒక్క సార్లు దీన్ని జపిస్తే సర్వజ్ఞులౌతారు. అంతేగాక ఎక్కడికి కావాలంటే అక్కడకు ఎగురుతూ వెళ్ళవచ్చు. – దే.భా.

త్రిలోచనుడు : రుద్రుడు. మూడుకన్నులున్న వాడని అర్థం.

త్రివక్ర : కంసుడి దాసి. మధురలో కృష్ణుణ్ణి చూసి కంసుడికోసమని తీసుకెళ్తున్న సుగంధాల్ని కృష్ణుడి కిస్తుంది. కృష్ణు డీమె గూని పోగొడతాడు. ఈమె ఆరాత్రి తనతో గడపమని కోరుతుంది. కానీ కృష్ణుడు తర్వాత రోజు వస్తానని చెప్పి వెళ్తాడు. వీరి కొడుకు ఉపశ్లోకుడు. – భాగ.

త్రివర్షుడు/త్రివర్షకుడు : ఋషి. అంగిరసుడి కొడుకు. ఇంకో నలుగురితో కలిసి అగ్నితో సమానమైన తేజస్సుగల కొడుకును జన్మనిస్తాడు. అతడి పేరు పాంచజన్యుడు.

మిగిలిన వారి పేర్లు కశ్యపుడు, ప్రాణుడు, చ్యవనుడు, అగ్ని. - భార.

త్రివిక్రమసేనుడు : ఒకరాజు.

త్రివిక్రముడు : వామనుడి పేరు.

త్రివిష్టపం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసి శివారాధన చేస్తే స్వర్గానికెళ్తారు. - భార.

త్రివృష్ణుడు : ధృతి, వసుదేవుల కొడుకు.

త్రిశంకుడు : 1. త్రిబంధనుడి కొడుకు. - భాగ. 2. త్రిధన్వుడి కొడుకు. బ్రాహ్మణకన్యను ఎత్తుకొని వచ్చాడని తండ్రి వెళ్ళగొడతాడు. అన్నీ తెలిసిన వశిష్ఠుడు అడ్డుకోలేదని ఇతడికి కోపంగా ఉండేది. త్రిధన్వుడి రాజ్యంలో క్షామం వస్తుంది. అక్కడే విశ్వామిత్రుడు కూడా ఉంటాడు. ఆకలిబాధ తాళలేక తన కొడుకును కొనమని విశ్వామిత్రుడు వీధుల్లో తిరుగుతూంటే సత్యవ్రతు డడ్డుకొని వారిని పోషిస్తుంటాడు. సత్యవ్రతు డొకసారి నందినిని భక్షిస్తాడు. దానితో వశిష్ఠుడికి కోపం వచ్చి శపిస్తాడు. తండ్రిని ఎదిరించడం, పరభార్యను అపహరించడం, గోమాంసం తినటం అనే మూడు పాపాలు (శంకులు) చేశాడు కాబట్టి త్రిశంకుడైనాడు. ఇతడు బొందితో స్వర్గానికి పోవాలనుకుంటాడు. కానీ వశిష్ఠుడు ఎవరూ సాయపడరు. చివరకు విశ్వామిత్రుడిద్వారా ఈ కోరిక తీరినా ఇంద్రుడి తిరస్కారంవల్ల స్వర్గం నుంచి కిందకు పడుతుంటాడు. విశ్వామిత్రుడు ఇతడికోసం వేరే స్వర్గం నిర్మించబోతుంటే ఇంద్రుడు అడ్డుకొని త్రిశంకుడు ఉన్నచోటనే ఉండటానికి అంగీకరిస్తాడు. దీన్నే త్రిశంకు స్వర్గమంటారు. 3. తైత్తిరీయోపనిషత్తులో వినిపించే తత్త్వవేత్త.

త్రిశంకు స్వర్గం : త్రిశంకుడు భూ స్వర్గలో కాలకు మధ్య నిలచిన స్థానం. చూ. త్రిశంకుడు.

త్రిశిఖుడు : తామసమనువు కాలంలో ఇంద్రుడు. - భాగ.

త్రిశిరుడు : 1. రాక్షసుడు. రావణుడి స్నేహితుడు. లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు కోసేసినపుడు ఖరదూషణులు, త్రిశిరుడు కలిసి రాముడిమీద దాడి చేస్తారు. ఇతడు రాముడి నుదుటికి గాయం చేశాడు. - రామా. 2. రేచన, త్వష్టల కొడుకు. ఇతడి పేరు విశ్వరూపుడు. మూడు తలలున్నాయి కాబట్టి త్రిశిరుడన్నారు. ఇతడి ఘోర తపస్సుకు భయపడి ఇంద్రుడితణ్ని సంహరిస్తాడు. - దే.భా.

త్రిశూలఖాతం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసి దేవతల్ని, పితరుల్ని ప్రార్థిస్తే గణపతితో సమానమైన స్థానాన్ని పొందుతారు. - భార.

త్రిశూలం : శివుడి ఆయుధం. సూర్యుణ్ని మధించగా వచ్చిన వైష్ణవ తేజస్సు దీంట్లో ఉంది. - విష్ణు.

త్రిశృంగం : పర్వతం. మహామేరువుకు ఉత్తరాన ఉంది. - దే.భా.

త్రిశోకుడు : ఋషి. కణ్వుడి కొడుకు. అశ్వినీదేవతలు ఇతడి గోవులను విడిపిస్తారు. - ఋగ్వేదం.

త్రిస్రోతసి : పుణ్యనది. వరుణుడి సభలో ఉంటుంది. - భార.

త్రిషవణుడు : ఋషి. శాంతిదూతగా హస్తినాపురం వెళ్ళిన శ్రీకృష్ణుణ్ని కలుసుకుంటాడు. - భార.

త్రిష్టుప్పు : సూర్యుడి రథానికి కట్టిన సప్తాశ్వాల్లో ఒకటి. - విష్ణు.

త్రిస్థానం : పుణ్యస్థలం. ఇక్కడ ఒక నెల ఉండి ఉపవసిస్తే దేవుణ్ని చూడగలరు. - భార.

త్రుటి : 1. ముప్పై అల్పకాలా లొక త్రుటి చూ. కాలమానం. 2. సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

త్రేతాగ్నులు : ఊర్వశిని ఇప్పించమని పురూరవుడు గంధర్వుల్ని ప్రార్థిస్తాడు. గంధర్వులితడికి

అగ్ని నిచ్చి పూజించమంటారు. ఇతడు దాన్ని మూడుభాగాలుగా చేసి పూజించి స్వర్గాన్ని పొందుతాడు. ఉపాసనార్థమైన అగ్ని ఆరకంగా మూడుగా విభజింపబడి త్రేతాగ్నులైంది. ఇవి శిఖండికి పావకుడు, పవమానుడు, శుచులుగా పుడతాయి. - భాగ.

త్రేతాయుగం : నాలుగు యుగాల్లో రెండోది. ఈ యుగంలో మూడువేల దేవవర్షాలు న్నాయి. శ్రీరాముడు ఈ యుగాంతంలో పుట్టాడు. ఇది క్రీ॥పూ॥ 867100లో అంత మైంది. శ్రీరాముడు 11000 సం॥లు రాజ్యాన్ని పరిపాలించాడు.

త్రైబ(వ)లి : రుషి. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార.

త్రైవర్ణికులు : బ్రాహ్మణ, క్షత్రియు, వైశ్యుల్ని కలిపి త్రైవర్ణికులంటారు.

త్రైశానుడు/త్రైశాని : తుర్వసు వంశానికి చెందిన రాజు. కరంధముడి తండ్రి.

త్ర్యంబకుడు : 1. ఏకాదశ రుద్రులలో ఒకడు. చూ. ఏకాదశరుద్రులు. 2. రుద్రుడు. మూడుకన్నులున్న వాడని అర్థం.

త్ర్యంశుడు : రాక్షసుడు. విప్రచిత్తి కొడుకు.

త్ర్యక్షం : పురాతన నివాస స్థలం. ఇక్కడి రాజు ధర్మరాజుకు కానుకలు తీసుకొని వెళ్తే ద్వారపాలకుడు లోపలికి పోనీడు. - భార.

త్వష్ట : 1. ఒక ప్రజాపతి. రాక్షసుడు. - ఋగ్వేదం. 2. ఒక ప్రజాపతి. మొదట్నుంచీ ఇంద్రుడంటే ద్వేషం. అందుకని విశ్వరూపుణ్ని సృష్టిస్తాడు. ఇంద్రు డతణ్ని సంహరిస్తాడు. వృత్రాసురుణ్ని సృష్టిస్తాడు. ఇంద్రు డితణ్ని సంహరిస్తాడు. చివరకు పుత్రదుఃఖంతో బాధప డమని శపించి మేరు పర్వతం మీదకు వెళ్తాడు. - భార. 3. విరజుడి తండ్రి. - భాగ.

త్వష్టాధ్వరుడు : శుక్రాచార్యుడి ఇద్దరు కొడు కుల్లో ఒకడు. ఇంకొకడు అత్రి. - భార.

త్వష్ట్ర : సూర్యుడి భార్య అయిన సంజ్ఞాదేవి. సూర్యుడి వేడిమి భరించలేక ఛాయను సృష్టించి తాను పుట్టింట్లో ఉంటుంది. తర్వాత బడబా (ఆడగుర్రం) రూపంలో తిరుగుతూ ఉంటుంది. సూర్యుడు త్వష్ట నడిగి ఈమె గురించి తెలుసుకొని అతడుకూడా గుర్రం రూపంధరించి ఈమెను కలుస్తాడు. వీరి కొడుకులే అశ్వనీదేవతలు.

త్వాష్ట్రుడు : శుక్రుడి కొడుకు. - భార.



దక్షసావర్ణి : 1. తొమ్మిదో మనువుపేరు. ఇతడి మన్వంతరంలో కుమారస్వామే అద్భు తుడనే పేరుతో-ఇంద్రు డయ్యాడు. - మార్క. 2. వరుణుడి కొడుకు. తొమ్మిదో మనువౌతాడు. ఇతడి కొడుకులు ధృతకేతువు, దీప్తకేతువు మొదలైనవారు రాజు లౌతారు. అద్భుతుడనే వాడు ఇంద్రుడు. - భాగ.

దక్షిణ : రుచి, ఆకూతుల కూతురు. ఆకూతి సోదరుడైన యజ్ఞుణ్నే భర్తగా పొందింది. వీరికి తోషుడు, రోచనుడు మొదలైన వారు పుట్టారు. వీరే తుషితులనే దేవతలైనారు. - భాగ.

దక్షిణ కాశి : చూ. శ్రీకాళహస్తి.

దక్షిణ పాంచాలం : పురాణాల్లో ప్రసిద్ధి చెందిన ప్రదేశం. - భార.

దక్షిణమల్లం : ప్రాచీన భారతంలోని ఒక దేశం. దీన్నే మల్లరాజ్యమనీ అంటారు. కుశీ వరం/కుశీనగరం దీని రాజధాని. భీముడు దీన్ని ఆక్రమిస్తాడు. - భార.

దక్షిణసింధువు : పవిత్ర స్థలం. దక్షిణ సముద్ర తీరాన ఉంది. ఈ స్థలాన్ని దర్శిస్తే దేవతల విమానంలో ప్రయాణించడానికి అవకాశం వస్తుంది. అగ్నిష్టోమ యాగం చేసిన ఫలితం వస్తుంది. - భార.

దక్షిణాగ్ని : పాంచజన్యుడనే అగ్ని ముఖం నుంచి వెలువడే గాలి. - భార.

దక్షుడు : 1. శ్రీరాముడి తమ్ముడైన భరతుడి కొడుకు. ఇతని పేరుతోనే దక్షపురాన్ని నిర్మిం చారు. 2. నరిష్యంతుని కొడుకైన చిత్రసేనుడి కొడుకు. ఇతడి కొడుకు మీఢావంశుడు. - భాగ. 3. బ్రహ్మకుడి బొటనవేలినుంచి పుట్టాడు. అశిక్ని/వీరణి/ధరణిని వివాహమాడాడు. దక్షయ జ్ఞానికి పిలవలేదని శివుడితణ్ని సంహరిస్తాడు. దేవతలు మేకతలకాయ తగిలించి బతికిస్తారు. అందుకని ఇతడిని అజముఖుడనీ అంటారు. - దే. భా. ప్రచేతసులకు, మారిషకు ఇతడు మళ్ళీ పుడతాడు. ఇతడికి హర్యశ్వులు (5,000 మంది) పుడతారు. నారదుడి ప్రోత్సాహంతో వీరు తలో దిక్కుకు వెళ్లడం వల్ల దక్షుడు శబలాశ్వులకు (1,000 మంది) జన్మనిస్తాడు. నారదుడు వీళ్లనీ పంపిస్తాడు. దక్షుడు కోపించి నారదుణ్ని తిరుగుబోతువు కమ్మని శపిస్తాడు. ఇతడు చేసే బృహస్పతి సవనానికి సతీశివులను ఆహ్వానించడు. పిలవని యజ్ఞానికి వెళ్ళిన సతి అవమానం పాలై యోగాగ్నిలో మరణిస్తుంది. శివుడు వీరభద్రుణ్ని పంపి దక్షయజ్ఞాన్ని ధ్వంసం చేయిస్తాడు. తన కూతుళ్ళందర్నీ సమంగా చూడటంలేదని చంద్రుడికి క్షయవ్యాధి వచ్చేట్లు శపిస్తాడు. ఇరవై యేడు నక్షత్రాలూ ఇతడి కుమార్తెలే. వారినుంచే జీవకోటి ఉద్భవించింది.-భార.

దండకరుడు : విష్ణుపంచకం పఠించి నర కాన్ని తప్పించుకున్న శూద్రుడు. త్రేతాయుగంలో నివసించేవాడు. - పద్మ. పు.

దండకారణ్యం : వింధ్య పర్వతానికి దక్షిణాన ఉన్న అరణ్యం. దండుడిపురం మట్టిలో కలిసి అరణ్యంగా మారడంతో దండకారణ్యమనే పేరొచ్చింది. - రామా. లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు చెవులు కోసిందీ, ఖరదూషణ త్రిశిరులు యుద్ధం చేసిందీ, సీతను అపహరించిందీ, మారీ చుడు మరణించిందీ, జటాయువు చనిపోయిందీ ఇక్కడే.-రామా.

దండకుడు : ద్వాపరయుగం వాడు. దొంగ. విష్ణ్వాలయంలో ఆభరణాలపహరించి పట్టుబడి తప్పించుకొని పారిపోయి పాముకాటుకు గురై మరణిస్తాడు. ఇతడికి వైకుంఠం లభిస్తుంది. - పద్మ.పు.

దండగౌరి : దేవకన్య. అర్జునుడు ఇంద్రలోకం వెళ్ళినపుడు అతడి గౌరవార్థం ఈమె నృత్యం చేస్తుంది. - భార.

దండధారుడు : మగధరాజు. క్రోధవర్ధనుడే దండధారుడుగా పుట్టాడు. భారతయుద్ధంలో ఇతణ్నీ ఇతని ఏనుగునూ అర్జునుడు సంహరి స్తాడు. - భార.

దండనీతి : శిక్షాసూత్రాన్ని దండనీతి అంటారు. 250 నాణేల వరకు వేసే శిక్షని ప్రథమ సాహస దండమనీ, 500 వరకు మధ్యమ సాహస దండమనీ, 1000 వరకు ఉత్తమ సాహస దండమనీ పిలుస్తారు. ధనం పోకపోయినా పోయిందని చెప్తే ఎంత పోయిందని చెప్పాడో అంత జరిమానా చెల్లించాలి. దొంగ దొంగిలిం చాడని చెప్పిందానికీ యజమాని పోయిందని చెప్పిందానికీ తేడా వస్తే ఇద్దరూ రెట్టింపు జరిమానా చెల్లించాలి. తప్పుడు సాక్ష్యం చెప్తే బ్రాహ్మణుణ్ని కులం నుంచి వెలివేస్తారు. మిగిలిన మూడు కులాల వారికి జరిమానా విధిస్తారు. ఈ రకంగా దండనీతి పలురకాలుగా ఉంది. - అగ్ని పురాణం.

దండపాణి : 1. యయాతి వంశపు రాజు. విభీనరుడి కొడుకు. నిమి తండ్రి.- భాగ. 2 కాశీరాజు పౌండ్రకుడి కొడుకు. పౌండ్రకుణ్ని శ్రీకృష్ణుడు వధించాడు. శివుణ్ని ఆశ్రయించి పౌండ్రకుడు ద్వారక మీదకు కృత్యను ప్రయోగింప జేస్తాడు. కానీ అది ఫలించదు. - పద్మ.పు. 3.యమధర్మరాజు.

దండబాహువు : సుబ్రహ్మణ్యస్వామి అనుచ రుడు. - భార.

దండం : బ్రహ్మ యజ్ఞం చెయ్యాలనుకొని తనలాంటి ఋత్విజుడు దొరక్క వెయ్యేళ్ళు గర్భం ధరించి తుమ్మి ఒకణ్ని వెలువరించాడు. వాడికి క్షుతుడని పేరు పెట్టారు. ఇతడు యాగం చేస్తున్నప్పుడు దండం మాయమైంది. శివుణ్ని ప్రార్థిస్తే తన ప్రభావాన్ని దండంగా చేసి ఇచ్చాడు. అతడు దండనీతి కాశ్రయుడయ్యాడు. దండాన్ని, ఆ విద్యల్ని విష్ణువశం చేశాడు. అత డాంగిరసుడికి అతడింద్ర మరీచులకు వాటిని ఇచ్చారు. మరీచి భృగుడికిచ్చాడు. అతడితరులకు తెలిపాడు. - భార.

దండాశ్వుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. దృఢాశ్వుడి పేరు. తండ్రి మందుమారుడు. కొడుకు హార్యశ్వుడు.

దండి : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార. 2. ఒక దేవుడు. సూర్యుడి సేవకుడు. - అగ్ని.

దండుడు : 1. ఇక్ష్వాకు కొడుకు. దుర్మార్గుడు. తండ్రి వెళ్ళగొడితే వింధ్య పర్వత ప్రాంతాల్లో మధుమంతమనే నగరాన్ని నిర్మించి పరిపాలిస్తుండేవాడు. శుక్రాచార్యు డితడి గురువు. గురుపుత్రినే బలాత్కరిస్తాడు. శుక్రుడితడి నగరంపై వంద యోజనాల వరకు మట్టి వర్షం కురిసేట్టు శపిస్తాడు. మధుమంత నగరం మట్టిలో కలుస్తుంది. అక్కడ అరణ్యం పెరుగుతుంది. అదే దండకారణ్యం. - ఉ.రా. 2. అపుడనే వసువు కొడుకు. - మత్స్య.

దత్త : జంభాసురుడి కూతురు. ఈమెకు హిరణ్యకశిపుడి వల్ల ప్రహ్లాదుడు పుట్టాడు. - భాగ.

దత్తమిత్రుడు : సౌవీర రాజు. సుమిత్రుడు పేరు. అర్జును డితణ్ని జయిస్తాడు. - భార.

దత్తాత్ముడు : ఒక విశ్వదేవుడు. - భార.

దత్తాత్రేయుడు : అత్రి, అనసూయల కొడుకు. మహావిష్ణువు అవతారం. కార్తవీర్యార్జును డితడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం మొదలైనవి వరాలుగా పొందుతాడు. - బ్రహ్మ. ఇతడు రావణాసురుణ్ని జలాపహరణం చేసినందుకు శపిస్తాడు. - రామా.

దత్తిలుడు : ఒక సంగీత శాస్త్ర కర్త.

దత్తోలి : ప్రీతి, పులస్త్యుల కొడుకు. పూర్వం స్వాయంభువ మన్వంతరంలో ఇతడు అగస్త్యుడు. - విష్ణు.

దధిమండోదకం : సముద్రం. ఇది ఘృతోద సముద్రానికి దగ్గరగా ఉంది. - భార.

దధిముఖుడు : 1. కద్రువ కొడుకు. 2. వానరుడు. సుగ్రీవుడి సేవకుడు. మధువనాన్ని రక్షిస్తుండే వాడు. మధువనంలో ప్రవేశించిన వానరుల చేతిలో తన్నులు తిని సుగ్రీవుడికి చెప్పుకుంటాడు.

దధివక్త్రుడు : శ్రీరాముడికి సహాయం చేసిన వానరం.

దధివాహనుడు : భారతదేశపు రాజు. గౌతము డితడి కొడుకును పరశురాముడి దాడి నుంచి తప్పిస్తాడు. - భార.

దధీచం : కురుక్షేత్రంలోని పవిత్ర స్థలం. సరస్వతి కొడుకు అంగిరసుడు పుట్టిందిక్కడే. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలితం వస్తుంది. సరస్వతీ లోకం ప్రాప్తిస్తుంది. - భార.

దధీచి : ఒక ముని. చ్యవనుడి కొడుకు. సారస్వత తీర్థంలో తపస్సు చేస్తుంటే ఇంద్రుడు అలంబుసను పంపిస్తాడు. ఇతడికి రేతఃపతనమౌతుంది. సరస్వతీ నది దాన్ని తన గర్భంలో ధరించి సారస్వతుడిని కంటుంది. దధీచి భార్య సువర్చ/లోపాముద్ర. వీరికి పిప్పలాదుడు పుడతాడు. ఇతడి ఎముకల నుంచే బ్రహ్మచక్రం, వజ్రాయుధం మొదలైనవి తయారైనాయి.

దధ్యంగుడు : అధర్వుడి కొడుకు. ఇతడి కింద్రుడు మధు విద్యను, ప్రవర్గ విద్యను నేర్పి దాన్నెవరికీ చెప్పద్దంటాడు. అశ్వినీదేవతలు దధ్యం

గుడి తలతీసి అతనికి గుర్రంతల అతికించి ఆ విద్యలు నేర్చుకొంటాడు. ఇంద్రుడితడి గుర్రపు తలను ఖండిస్తాడు. అశ్వినీదేవతలు ఇతడి తలను తెచ్చి అతికిస్తారు. – ఋగ్వేదం.

దనాయువు : దక్షుడి కూతురు. కశ్యపుడి మెను వివాహమాడతాడు. విక్షరుడు, బలుడు, వీరుడు, వ్రతుడు వీరి కొడుకులు. – భార.

దనుడు : బదరికాశ్రమంలో ఉండే ముని. ఇతడి దగ్గరకు వీరద్యుమ్నుడు వచ్చి తన కొడుకు భూరిద్యుమ్నుడు కనబడటం లేదని చెప్పి విచారిస్తుంటాడు. ఇతడు దేని మీదా ఆశ పనికి రాదని చెప్పి తపోమహిమతో భూరిద్యుమ్నుణ్ని తెచ్చి ఇస్తాడు. – భార.

దనువు : 1. ఒక గంధర్వుడు. చూ.కబంధుడు. 2. ఒక రాజు. గంభకరంభు లితడి కొడుకులు. 3. ధరణ దక్షుడి కూతురు. కశ్యపుడి భార్య. రాక్షసు లీమె సంతానం. ఈమెకు వంద మంది కొడుకులు ఉన్నారు. దనువు సంతానం కాబట్టి దానవులని పిలుస్తారు. – భార.

దంతఘాతుకుడు : హరిశ్చంద్రుణ్ని భ్రమింప చేసి బేతాళవటం కింద చేర్చడానికి విశ్వామిత్రుడు సృష్టించిన రాక్షసుడు.

దంతధ్వజుడు : తామసుడనే మనువు కొడుకు. ఒకసారి దంతధ్వజుడు పిల్లల కోసం రక్త మాంసాలను హోమంలో అర్పిస్తాడు. కానీ ఫలితముండదు. చివరకు శరీరాన్ని కూడా అర్పిస్తాడు. అప్పు డితడికి ఏడుగురు పిల్లలు పుడతారు. వీళ్ళే మరుత్తులు. తామస మన్వంతరంలో వీరే మనువులు. – వామన. పురా.

దంతవక్త్రుడు : జయవిజయుల్లో విజయుడు దంతవక్త్రుడుగా పుడతాడు. శిశుపాలుడి తమ్ముడు. వృద్ధశర్మ శ్రుతదేవ ల కొడుకు. కరూష దేశాధిపతి. – భార.

దంతిముఖుడు : రాక్షసుడు. సుబ్రహ్మణ్యస్వామితో పోరాడి మరణిస్తాడు. – స్కంద.పురా.

దందశూకం : ఒక నరకం. చూ. నరకం.

దధీతి : ఋగ్వేదంలో ప్రస్తుతి కెక్కిన ఋషి. ఇతడూ తుర్వీతి, ధ్వసంతి, పురుషంతులూ ఇంద్రుడి కొడుకులు. వీరిని అశ్వనీదేవతలు ఒక ప్రమాదం నుంచి రక్షిస్తారు. – ఋగ్వేదం.

దమ : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.

దమఘోషుడు : శిశుపాలుడి తండ్రి. కృష్ణుడి మేనత్త సాత్వతి ఇతడి భార్య. సాళ్వుడు ఇతడి కొడుకు. – భార.

దమనకం : ఒక చెట్టు. దీన్ని పూజించడాన్ని దమనకారోహణవిధి అంటారు. భైరవుడు శివుడి శాపవశాన ఈ చెట్టుగా మారతాడు. – అగ్ని.

దమనకుడు : 1. పంచతంత్రంలోని నక్క. కరటకుడి మిత్రుడు. 2. రాక్షసుడు. విష్ణువు మత్స్యావతారంలో ఇతణ్ని సంహరిస్తాడు. – స్కంద.

దమని : వాతాపి ఇల్వలుల తల్లి. హ్లాదుడి భార్య. – భాగ.

దమనిక : ఒక అప్సరస. మేనక కూతురు. కందరుడనే పక్షి భార్య.

దమనుడు : 1. దమయంతి సోదరుడు.- భార. 2. ముని. విదర్భరాజు భీముడు ఇతణ్ని పూజించి సంతానం పొందుతాడు. – భార. 3. పౌరవుడి కొడుకు. యుద్ధంలో ధృష్టద్యుమ్ను డితణ్ని వధిస్తాడు. – భార. 4. భరద్వాజుడి కొడుకు. గర్గుడివల్ల కాశీ మాహాత్మ్యాన్ని విని తపస్సు చేసి స్వర్గం చేరతాడు. స్కాంద.

దమయంతి : విదర్భరాజు భీముడి కూతురు. నలుడి భార్య. కలి దమయంతిని వివాహం చేసుకోవాలనుకుంటాడు. కానీ నలు డామెను వివాహమాడాడన్న మాట విని అతడిపై కోపం పెంచుకుంటాడు. పుష్కరుడితో పాచికలాడుతూ నలుడు రాజ్యభ్రష్టుడై అడవుల్లో తిరుగుతుంటాడు. ఒకసారి దమయంతిని వదిలేసి వెళ్తాడు.

సుదేవుడనే బ్రాహ్మణు డీమెను వెదకటానికి వెళ్తాడు. ఆమె అష్టకష్టాలు పడి తండ్రి ఇల్లు చేరి రెండో స్వయంవరం ప్రకటించి బాహుకుడి రూపంలో ఉన్న నలుణ్ణే వివాహమాడుతుంది. ఈమె కీర్తనం కలి నాశనం. - భార. 2. ప్రమ్లోచ కూతురు.

దమలిప్తులు : గంగకు పశ్చిమాన ఉండే దేశస్థులు.

దమి : ప్రసిద్ధిచెందిన పవిత్రస్థలం. బ్రహ్మ ఇక్కడ కూచొని ఈశ్వరుణ్ణి ప్రార్థించే వాడు. ఇక్కడ స్నానం చేస్తే పాపాలన్నీ పోతాయి. - భార.

దముడు : 1. అరిందముడనే రాజకుమారుడు. పూర్వం ఇతడు యజ్ఞదత్తుడనే బ్రాహ్మణుడి కొడుకు. దముడికి పార్వతీపరమేశ్వరులు ప్రత్యక్షమైనప్పుడు పార్వతీ సౌందర్యాన్ని వర్ణిస్తాడు. పార్వతి కోపించి ఇతడి కన్ను పగిలేట్టు చేస్తుంది. శివుడామెకు నచ్చచెబుతాడు. దృష్టిచెడకుండా వరమిచ్చి, అలకాపట్టణం కూడా ఇస్తాడు. - శివ. 2. మరుత్తు కొడుకు. ఇతడి కొడుకు రాజవర్ధనుడు. - భాగ. 3. దమయంతి సోదరుడు. భీముడి కొడుకు. - భార. 4. నరిష్యంతుడి కొడుకు. సుమన భర్త. - మార్క. 5. శతశృంగుడి కొడుకు. రాక్షసుడు. సుదేవుడి చేతిలో మరణిస్తాడు. - భార. 6. ఋషి. భీష్ముడు అంపశయ్య మీద ఉన్నప్పుడు అతణ్ణి దర్శించిన ఋషుల్లో ఇతడొకడు. - భార.

దంభుడు : విప్రచిత్తి కొడుకు. రాక్షసుడు. శంఖచూడుడి తండ్రి. శుక్రుడి నుంచి విష్ణుమంత్రాన్ని నేర్చుకొని లక్ష సంవత్సరాలు పుష్కరతీర్థంలో తపస్సు చేస్తాడు. దీని ప్రభావం వల్లే శంఖచూడుడు పుడతాడు. - దే.భా.

దంభోద్భవుడు : 1. రాజు. ప్రపంచాన్నంతా జయించాడు. బ్రహ్మ ఇతనికి నరనారాయణుల్ని గెలవమని సలహా ఇస్తాడు. ఇతడు వారిచేతిలో ఓడిపోయి సిగ్గుతో బతుకుతుంటాడు. - భార. 2. చూ. పరశురాముడు.

దంశుడు : అలర్కమనే కీటకంగా పుట్టిన రాక్షసుడు. పేడ పురుగు రూపంలో వచ్చి కర్ణుడి తొడను తొలుస్తాడు. ఈ రూపం ధరించడంకన్నా పూర్వం, ఇతడు భృగువు భార్యని ఎత్తుకు పోయాడు. అందుకని ఈ రూపం వచ్చింది. పరమేశ్వరుడే నీరూపాన్ని పోగొడతాడని చెప్తాడు. - భార.

దంష్ట్రు : శుక్రుడి కొడుకు. దైత్యగురువు.

దరదుడు : బాహ్లికుడనే రాజు. సూర్యుడనే రాక్షసుడి అంశతో జన్మించాడు. - భార.

దరదులు : ఒక తెగవాళ్లు. మొదట వీరు క్షత్రియులు. బ్రాహ్మణుల మీద ఈర్ష్యపడి శూద్రులుగా మారారు. వాయువ్య భారతంలోని ఒక ప్రాంతం దరద దేశం. అక్కడి ప్రజలు దరదులు. ఈ ప్రాంతాన్ని అర్జునుడు వశపరచుకుంటాడు. ఈ దేశస్థులు భారతయుద్ధంలో కౌరవుల పక్షాన పోరాడి సాత్యకి చేతిలో మరణిస్తారు. - భార.

దరుడు : యాదవుడు. అణువు కొడుకు. అంధకుడి పేరు.

దర్పకుడు : మన్మథుడి పేరు.

దర్బుడు : యయాతి వంశపు రాజు. - భాగ.

దర్భకుడు : అజాత శత్రువు కొడుకు. శిశునాగుడి వంశంలో వాడు. ఇతడి కొడుకు అజయుడు.

దర్భలు : గరుత్మంతుడు తెచ్చిన అమృతాన్ని సర్పాల కివ్వడానికి దర్భలపై పెట్టాడు. అందువల్ల దర్భలకు పవిత్రత కలిగింది. వీటిని నాకడం వల్ల పాముల నాలుకలు చీలి రెండయ్యాయి. కుమారస్వామి దర్భల మధ్యనే పెరిగాడు. భార.

దర్భశయనం : రాముడు సేతు బంధ నిమిత్తం ప్రాయోపవేశం చేసిన చోటు.

దరిద్రుడు : యయాతి వంశంలో పుట్టిన

రాజు. దుందుభి కొడుకు. వసువు తండ్రి. - భాగ.

దర్దురం : ఒక పర్వతం. - భార.

దర్భి : ఋషి. కురుక్షేత్రంలో అర్ధకీల తీర్థాన్ని నిర్మిస్తారు. ఇక్కడ స్నానం చేస్తే బ్రాహ్మణత్వం వస్తుంది. దర్భి నాలుగు సముద్రాల్నీ ఇక్కడకు తీసుకొస్తారు. - భార.

దర్భీసంక్రమణం : పవిత్రస్థలం. దీన్ని దర్శిస్తే అశ్వమేధ యాగఫలితం, స్వర్గం వస్తాయి. - భార.

దర్మషణుడు : సృంజయుడి రెండో కొడుకు.

దర్శకం : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

దర్శుడు : సినీవాలి, దాతల కొడుకు. - భార.

దలుడు : సుశోభనా, పరీక్షిత్తుల కొడుకు. శలుడి తమ్ముడు. ఇతడో బ్రాహ్మణుణ్ణి అవమానించి శాపం పొందుతాడు. తిరిగి ఆ బ్రాహ్మణుడి దయవల్లే శాపవిముక్తుడౌతాడు. - భార.

దల్భుడు : దవిద్యోతుడి (అభిజిత్తు) కొడుకు. ఇతడి కొడుకు దుందుభి.

దవిద్యోతుడు : యదు వంశస్థుడు. దుందుభి కొడుకు. అభిజిత్తు పేరు.

దశకంఠుడు/దశగ్రీవుడు : చూ.రావణుడు.

దశగ్రీవుడు : రావణుడు. చూ.

దశజ్యోతి : సుభ్రాతుడి కొడుకు. - భార.

దశద్ర్యుడు : ఒక ఋషి. పరాక్రమవంతుడు. - ఋగ్వేదం.

దశమాలిక : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

దశముఖ రావణుడు : చూ.రావణుడు.

దశరథుడు : 1. అజుడి కొడుకు. అసలు పేరు నేమి. కౌసల్య, కైకేయి, సుమిత్ర ఇతడి భార్యలు. వేటలో శ్రావణుడనే బ్రాహ్మణ బాలుణ్ణి పొరపాటున వధించి పుత్రశోకంతో మరణించేట్టు ఆ బాలుడి తల్లిదండ్రులవల్ల శాపం పొందుతాడు. శాంత ఇతని కూతురు. పుత్రకామేష్టిచేసి నలుగురు కొడుకుల్ని కంటాడు. రామ పట్టాభిషేకం చెయ్యబోతుండగా కైక వరాలు కోరుతుంది. ఆ వరాలు విని తట్టుకోలేక ప్రాణం విడుస్తాడు. - రామా.

దశాననుడు : చూ. రావణుడు.

దశార్ణ : ధృతరాష్ట్రుడి భార్య. గాంధారి తోబుట్టువు.

దశార్హుడు : దృష్టుడి కొడుకు. క్రోష్టు వంశంవాడు.

దస్యులు : ఉత్తర భారతీయులు. ఆర్యుల కన్నా వీరు నాగరకంగా ఉండేవారని ఋగ్వేదం వల్ల తెలుస్తున్నది. వీరి రాజు శంబరుడు. ధుని, చుమురి, పిప్రు, వర్చస్సు మొదలైన గొప్ప గొప్ప రాజులు కూడా దస్యులలో ఉన్నారు.

దస్రులు : అశ్వినీదేవతల్లోని మొదటి ఇద్దరు. దస్రుడు, నాసత్యుడు వీళ్ళిద్దర్నీ కలిపి అశ్వినీ దేవతలంటారు. - భార.

దహతి : అంశుడు సుబ్రహ్మణ్యస్వామి కిచ్చిన అనుచరుడు. - భార.

దహదహుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

దహుడు : 1. ఏకాదశ రుద్రులలో ఒకడు. బ్రహ్మ మనమడు. స్థాణువు కొడుకు. భార 2. అంసుడనే దేవుడు సుబ్రహ్మణ్యస్వామి కిచ్చిన అనుచరుడు. - భార.

దాక్షాయణి : దక్షుడి కూతురు. పదకొండు మంది ప్రచేతసులకు ఈమె ఒక్కతే భార్య. - భార.

దాక్షిణాత్యులు : దక్షిణభారతదేశపు ప్రజలు. భీష్మకుడు వీరి నాయకుడు.-భార.

దాతకచ్ఛ : నర్మదానదీతీరానున్న ఒక దేశం. - కథాసరి.

దానదారి : భారత దేశంలోని ఒక పట్టణం. - భార.

దానవులు : దనువు, కశ్యపుల కొడుకులు. చూ.దనువు.

దాంత : అలకాపురిలోని అప్సరస. అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది.-భాగ.

దాంతుడు : విదర్భ రాజు భీముడి కొడుకు. దమయంతి సోదరుడు. - భార.

దామగ్రంథి : అజ్ఞాతవాస కాలంలో అశ్వపాలక వేషాన్ని ధరించిన నకులుడి పేరు.

దామచంద్రుడు : రాజు. ధర్మరాజు స్నేహితుడు. - భార.

దామోదరుడు : శ్రీకృష్ణుడు. యశోద కృష్ణుడి నడుముకు కట్టిన తాడు తెంచుకున్నా ఇంకా మిగలడంతో ఇతణ్ని అప్పటినుంచి దామోదరు డన్నారు. చూ.కృష్ణుడు.

దామోషుడు : ఋషి. ఒకసారి శ్రీకృష్ణుణ్ని కలుసుకుంటాడు. - భార.

దారకుడు : బోయవాడు. పింగాక్షుడి పినతండ్రి. - కాశీ.

దారదం : భారతదేశంలోని ఒక ప్రదేశం. - భార.

దారి : ధృతరాష్ట్రుడి వంశంలో జన్మించిన సర్పం. జనమేజయుడు చేసిన సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

దారుక వనం : ఆర్యావర్తంలో ఒక అరణ్యం. ఇక్కడ మునులు తపస్సు చేసుకుంటుంటారు. శివుణ్ని మునులిక్కడే శపిస్తారు. లింగం ఇక్కడే ఆవిర్భవించింది. - బ్రహ్మ.

దారుకుడు : 1. శ్రీకృష్ణుడి రథ సారథి. - భార. 2. మహిషాసురుడి రథసారథి. - దే.భా 3. గరుడుడి కొడుకు. - భార.

దారుణం : ఒక నరకం. చూ. నరకం.

దార్వం : 1. ఒక తెగ క్షత్రియుల్ని తెలిపే పదం. వీరు ధర్మరాజును విశేష ధనంతో సత్కరిస్తారు. - భార. 2. భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

దార్వాభిసారసులు : నీచ జాతి ప్రజలు. భార.

దార్వి : భారతదేశంలోని ఒక నగరం. భార.

దార్వ్యుడు : ఒకరాజు. - భార.

దాల్భ్యఘోషం : దాల్భ్యునికే మరో పేరు.

దాల్భ్యం : ఉత్తర భారతదేశంలోని ఒక పవిత్ర స్థలం. - భార.

దాల్భ్యుడు : నైమిశారణ్యంలోని మహర్షి. కొందరు మునులు ధనంకోసం ధృతరాష్ట్రుణ్ని ఆశ్రయిస్తారు. వీరి నాయకుడు దాల్భ్యుడు. రాజు వీరిని అవమానిస్తాడు. దాల్భ్యుడు హోమం చేసి అతడి రాజ్యానికి అతడికి అపకారం చెయ్యాలని ప్రయత్నిస్తాడు. కాని రాజు శరణు వేడడంవల్ల విరమిస్తాడు.- వామన. పురా.

దాశ : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

దాశరాజు : 1. ఒక రాజు. జాలరి యమునా నదిలో దొరికిన కన్యను ఈ రాజుకిస్తాడు. ఆమె పెద్దదై ఓడ నడుపుతుంది. శంతను డామెను చూసి మోహించి దాశరాజు దగ్గరకు వచ్చి ఆమెను తన కిమ్మంటాడు. ఈమె కొడుకును రాజుగా చేస్తానంటే ఇస్తానంటాడు దాశరాజు. శంతనుడు విచారంగా వెళ్ళిపోతాడు. భీష్ముడు దాశరాజు కోరినట్లే ఔతుందని చెప్పి మత్స్యగంధిని శంతనుడికిచ్చి వివాహం చేస్తాడు. - భార. 2. నిషాదదేశపు రాజు. దురాచారుడు. అయినా శివభక్తుడు. ఇతడి భార్య కుముద్వతి. రాజు భార్య పూర్వజన్మల గురించీ, తన పూర్వ జన్మల గురించి వివరించి ప్రస్తుతం తాను శివభక్తుడుగా ఉండటానికి కారణం చెప్తాడు. - బ్రహ్మ/స్కాం.

దాశరాజ్ఞం : భారతదేశంలో జరిగిన గొప్ప యుద్ధాల్లో ఒకటి. ఋగ్వేద కాలం కన్నా ముందున్న ఆదిమజాతి వారికీ, ఆర్యులకూ జరిగిన యుద్ధమిది. ఆర్యుల నాయకుడు సుదాసుడు. సుదాసుడే ఈ యుద్ధంలో గెల్చాడు. దీని ఫలితంగా ఆదిమవాసుల, ఆర్యుల సంగమం వల్ల ఒక కొత్త మిశ్రజాతి ఏర్పడింది. - ఋగ్వేదం.

దాశార్ణం : ఒక దేశం. ఇప్పటి పాట్నా ప్రాంతం. విదిశ దీని రాజధాని. ఇదిప్పుడు భిల్సా. పాండురాజు దీన్ని జయించాడు. సుదాముడు దీని రాజు. ఇతడి మొదటి కూతుర్ని విదర్భ రాజు భీముడికి, రెండోకూతుర్ని చేది రాజు వీరబాహుకు ఇచ్చాడు. భీముడి కూతురు దమయంతి. వీరబాహు కూతురు సునంద. దాశార్ణ రాజు యుద్ధంలో కౌరవుల పక్షం వహిస్తాడు. ధర్మరాజు రాజసూయయాగం చేసే సందర్భంలో చిత్రాంగదుడు ఈదేశపు రాజు. - భార.

దాశార్హి: 1. దాశార్హుడి వంశానికి చెందిన స్త్రీ. ద్రుమన్యుడి భార్య విజయ, వికంఠనుడి భార్య సుదేవ, కురు భార్య సుభాంగి, పాండురాజు భార్య కుంతి - వంటి వాళ్ళందర్నీ 'దాశార్హి' అనే పిలుస్తారు. - భార. 2. యాదవ వీరుల సమావేశాన్ని కూడా 'దాశార్హి' అంటారు. - భార.

దాశార్హుడు : రాజు. కాశీరాజు కూతురు కళావతిని వివాహమాడతాడు. కానీ ఇతడు పాపి అని ఆమె ఇతడి దగ్గరకు రాదు. కళావతికి దుర్వాసుడు పంచాక్షరీమంత్ర ముపదేశిస్తాడు. దాన్ని తన కుపదేశించమంటాడు దాశార్హుడు. ఆమె ఒప్పుకోదు. ఇతడు గర్గుడి వల్ల మంత్రోపదేశం పొందుతాడు. - బ్రహ్మ/స్కాం.

దాశావరుడు : రాక్షసుడు. వరుణుణ్ని సేవిస్తూ ఇతడి కొలువులో ఉండేవాడు. - భార.

దాశాశ్వమేధం/దాశాశ్వమేధికం : కురుక్షేత్రంలో ఉన్న పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

దాశాశ్వుడు : ఇక్ష్వాకుడి పదో కొడుకు. మాహిష్మతీ నగరాన్ని పరిపాలించాడు. ఇతడి కొడుకు మదిరాశ్వుడు. - భార.

దాశూరుడు : ఒక ఋషి. చూ. శరలోమ.

దాశేరకం : స్థల నామం. ఇక్కడ శ్రావణ ద్వాదశినాడు ఒక వైశ్యుడు ఉపవసించి మోక్షాన్ని పొందుతాడు.

దాశేరకులు : ఒక క్షత్రియ తెగలోని సభ్యులు. - భార.

దాసి : భారతదేశంలోని ముఖ్యమైన నదుల్లో ఒకటి. - భార.

దిక్కు : ఒక నది. భారతదేశపు ప్రజలు ఈ నది నీటినే తాగేవారు. - భార.

దిక్కన్యలు : బ్రహ్మ సృష్టి గురించి ఆలోచిస్తున్నప్పుడు అతడి చెవినుంచి పూర్వ, ఉత్తర, దక్షిణాది దిక్కులు పుట్టి మేము నిలవడానికి స్థానమేదని బ్రహ్మనడుగుతారు. ఇది బ్రహ్మాండం కాబట్టి మీ ఇష్టం వచ్చిన చోటులో నిలవండి. మీకు అక్కడికే భర్తల్ని పంపుతానని చెప్పి బ్రహ్మ ఇంద్రాది దిక్పతుల్ని పంపిస్తాడు.

దిక్పాలకులు : చూ. అష్టదిక్పాలకులు.

దిగ్గజాలు : చూ. అష్టదిగ్గజాలు.

దితి : కశ్యపుడి భార్య. దక్షుడి కూతురు. దితి, కశ్యపుల కొడుకులు రాక్షసులు. అదితి, వినత, కద్రువలు ఈమె సవతులు. ఒకసారి ఈమె ఇంద్రుణ్నే గెలవగలిగిన కొడుకును ప్రసాదించమంటే, కశ్యపుడావరమిస్తాడు. ఇంద్రుడిది విని బాలకుడి వేషంలో దితికి పరిచర్యలు చేస్తూ ఆమె గర్భాన్ని ఏడు ముక్కలుగా కోసి, మళ్ళీ వాటిని ఏడేడు ముక్కలుగా కోస్తాడు. వీటిని దితి ఇంద్రుడికే అప్పగిస్తుంది. వీరే

దేవతలు - బ్రహ్మ ఇంద్రుడు వీరిని మా-రుద (ఏడవ వద్దు) అని అడిగాడు కాబట్టి వీరు మరుత్తులయ్యారు - విష్ణ

దిలీపాశ్రమం : పవిత్ర క్షేత్రం అంబ తపస్సు చేసింది ఇక్కడే మా అంబ

దిలీపుడు : 1 ఇక్ష్వాకు రాజు భార్య సుదక్షిణ వశిష్ఠుడివల్ల సంతానం కలగని కారణం తెలుసుకొని నందినీ ధేనువును పూజిస్తుంటాడు ఒకసారి గుహలోకి వెళ్ళిన నందినిని సింహం తినబోతుంది ఇతడు బాణం వెయ్యబోతాడు కాని వెయ్యి పనిచెయ్యదు సింహం నా ఆహారం నేను తినబోతుంటే నువ్వెందు కడ్డగిస్తావంటుంది దిలీపుడు తనను ఆహారంగా స్వీకరించి నందినిని విడవమంటాడు నందిని ఇదంతా తన మాయ అని చెప్పి అతడు కోరిన వరమిస్తుంది - రఘు/పద్మ వీరసేనుడిని వధిస్తాడు - కంబరా 2 దిలిదుహుడి కొడుకు 3 సర్పం - భార

దివఃపుత్రుడు : ద్వాదశాదిత్యుల్లో ఒకడు - భార

దివాకరుడు : 1 రాజు ఈ రాజు కాలంలోనే మత్స్యపురాణం వచ్చింది 2 గరుడుడి కొడుకు - భార 3 సూర్యుడి పేరు 4 మానిశాకపుడు

దివిరథుడు : 1 భరతవంశపు రాజు భరతుడి మనుమడు భుమన్యుడి కొడుకు - భార 2 దధి వాహనుడి కొడుకు పరశురామ వధ నుంచి గౌతము డితణ్ని కాపాడతాడు - భార

దివోదాసు : 1 కాశీరాజైన సుదేవుడి కొడుకు ఇతడి కొడుకు ప్రతర్దనుడు గాలవుడికి రెండువందల తెల్లగుర్రాలిచ్చి అతడి వల్ల మాధవిని పొందుతాడు 2 భీమరథుడి కొడుకు ఇతడి పేరు ద్యుమంతుడు ఇతడే దివోదాసు - భాగ భద్రశ్రేణ్యు డితడిపై దండెత్తుతాడు 3. ముద్గలుడి కొడుకు ఇతడి కొడుకు మిత్రాయువు - భాగ 4 కాశీరాజు ఔనికుంభుడనే బ్రాహ్మణుడు గుడి కట్టించమని చెప్తాడు ఇతడు కట్టిస్తాడు అందరికీ అన్నీ ఇచ్చే ఆ గుళ్ళో దేవుడు దివోదాసుకు ఏమీఇవ్వడం లేదని గుడి పగలగొట్టిస్తాడు - బ్రహ్మ

దివ్యకటం : ఒక పట్టణం నకులుడు దీన్ని జయిస్తాడు - భార

దివ్యకర్మకృతుడు ఒక విశ్వదేవుడు భార

దివ్యవర్షం . 365సంవత్సరాలు దేవతలకు ఒక సంవత్సరంతో సమానం దీన్నే దివ్యవర్షమం టారు కృతయుగంలో 4800 త్రేతాయుగంలో 3 600 ద్వాపర యుగంలో 2 400 కలి యుగంలో 1200 దివ్యవర్షాలు ఉంటాయి 12 000 దివ్యవర్షాలు ఒక చతుర్యుగం 71 చతుర్యుగాలొక మన్వంతరం 14 మన్వంతరాలు ఒక కల్పం ఒక కల్పం బ్రహ్మకు ఒక పగలు ప్రళయం తర్వాత సృష్టి జరిగే వరకు ఉండేకాలం రాత్రి ఇట్లాంటి 360 రోజుల్ని బ్రహ్మ వర్షమంటారు బ్రహ్మ ఆయుఃకాలం 120 సంవత్సరాలు - భాగ

దివ్యశానుడు : ఒక విశ్వదేవుడు - భార

దివ్యాదేవి · ప్లక్ష ద్వీపానికి రాజైన దివోదాసుడి కూతురు దివోదాసు డీమెను రూప దేశ రాజైన చిత్రసేనుడి కిచ్చి వివాహం చేద్దామనుకుంటాడు కానీ వివాహానికి ముందు రోజే చిత్రసేనుడు మరణిస్తాడు ఈమె పెద్దల సలహా ప్రకారం రూపసేనుణ్ని వివాహమాడుతుంది ఇతడు కూడా మరణిస్తాడు ఇలా 21మందిని వివాహమాడుతుంది అందరూ మరణిస్తారు స్వయంవరం ఏర్పాటు చేస్తే రాజకుమారు లందరూ కొట్టుకొని మరణిస్తారు ఈమె తపస్సుకు వెళ్తుంది అప్పుడు ఒకూన్యశయన వ్రతాన్ని ఆచరించమని ఉజ్వలుడనే వాడు చెప్తాడు ఈమె దాన్ని ఆచరించి వైకుంఠానికి వెళ్తుంది

దివ్యుడు : యదువంశం వాడు. సాల్వతుడి కొడుకు.

దిశాచక్షువు : గరుడుడి సంతానంలో ఒకడు. – భార.

దిషణ : హవిర్ధానుడి భార్య. ప్రాచీనబర్హి, శుక్లుడు మొదలైన వారీమె కొడుకులు. – బ్రహ్మ.

దిష్టుడు : ఇక్ష్వాకు తమ్ముడు.

దిష్యంతుడు : దుష్యంతుడి తమ్ముడు.

దీననాథుడు : ద్వాపర యుగంలోని రాజు. సంతానం లేదు. గాలవుణ్ని సంప్రదిస్తాడు. అతడు వర్చస్సు కలిగిన బాలుణ్ని బలిఇస్తే పుత్రసంతానం కలుగుతుందని చెప్తాడు. రాజ భటులు దేశమంతా తిరిగి దశపురంలోని కృష్ణ దేవుడి రెండో కొడుకును పట్టుకొని పోతారు. విశ్వామిత్రుడు వారిని అడ్డగించి బాలుణ్ని విడిచిపెట్టమంటాడు. వారొప్పుకోరు. ఇతడు కూడా వారితో పాటే వెళ్ళి నరబలి లేకుండానే యాగ ఫలితం వచ్చేట్లు చేస్తానని, రాజు నొప్పించి బాలుణ్ని విడిచిపెట్టిస్తాడు. – పద్మ.పు.

దీపకర్ణి : గుణాఢ్యుడి బృహత్కథలోని ఒక పాత్ర. రాజు భార్య శక్తిమతి. పాముకాటు వల్ల మరణిస్తుంది. ఇతడు బ్రహ్మచర్యం అవలంబిస్తాడు. ఒక సారి శివుడు కలలో కనబడి "నువ్వు వేటకు వెళ్ళినప్పుడు సింహం మీద ఒక బాలుడు కనిపిస్తాడు. అతణ్ని నీకొడుకుగా స్వీకరించమని" చెప్తాడు. ఆ బాలుడే సాతవాహనుడు. – కథాసరి.

దీప్తకేతువు : పూర్వపు రాజు. – భార.

దీప్తరోముడు : ఒక విశ్వదేవుడు. – భార.

దీప్తాక్షం : ఒక క్షత్రియ వంశం. పురూరవుడీ వంశంలోనే జన్మించాడు. – భార.

దీప్తి/దీప్తుడు : ఒక విశ్వదేవుడు. – భార.

దీప్తుడు : ఉత్తముడనే మనువు కొడుకు. ఉత్తముడు మూడో మనువు. అజ, పరాసు, దీప్త లితడి కొడుకులు. – విష్ణు.

దీర్ఘకర్ణం : కుందేలు. పంచతంత్రంలో క్రూరుల నమ్మకూడదని చెప్పే కథలోని పాత్ర. చూ. పంచతంత్రం.

దీర్ఘజంఘుడు : పుష్పదత్తుడనే యక్షుడి పెద్ద సోదరుడు. – కథాసరి.

దీర్ఘజిహ్వుడు : దనువు, కశ్యపుల కొడుకు. – భార.

దీర్ఘతపుడు : రాష్ట్రుడి కొడుకు. ఇతడి కొడుకు ధన్వంతరి. – భాగ.

దీర్ఘతముడు : ఉతథ్యుడి కొడుకు. ఇతడు తల్లి గర్భంలో ఉన్నప్పుడు ఉతథ్యుడి సోదరుడైన బృహస్పతి మమతను బలాత్కరిస్తాడు. బృహస్పతి రేతస్సును దీర్ఘతముడు బైటకు నెట్టేస్తాడు. బృహస్పతి కోపించి ఇతడికి అంధత్వం వచ్చేట్టు శపిస్తాడు. అందుకే దీర్ఘతము డయ్యాడు. ప్రద్వేషి(ణి) అనే ఆమెను వివాహమాడి సంతానాన్ని కంటాడు. భార్యాపిల్లలు ఇతణ్ని నదిలో తోసేస్తారు. బలి ఇతణ్ని కాపాడి తన భార్యకు సంతానాన్ని ప్రసాదించమంటాడు. ఇతడొప్పుకున్నా అతని భార్య ఇష్టపడక దాదిని పంపిస్తుంది. తర్వాత బలి భార్యే వస్తుంది. వీరికి అంగరాజాదులు పుడతారు. – భార. ఇతడికే ఉశిక అనే మరో భార్య ఉంది. – ఋగ్వే. ఇతణ్నే దీర్ఘతమసుడనీ అంటారు.

దీర్ఘదర్శి : ఒక చేప. దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడు అనే మూడు చేపలు మడుగులో ఉండేవి. వేసవిలో జాలర్ల వల్ల ప్రమాదముంటుంది కాబట్టి ఈ చెరువును వదలాలని దీర్ఘదర్శి చెప్తుంది. ఎప్పుడో వచ్చే ఆపదలకు ఇప్పుడే దిగులెందుకంటుంది ప్రాప్తకాలజ్ఞుడు. దీర్ఘదర్శి వేరే చెరువు కెళ్తుంది. మిగతా రెండు ఇక్కడే ఉంటాయి. జాలర్లు చేపలు పట్టుకొని తాడుకు గుచ్చుతున్నారు. ప్రాప్తకాలజ్ఞుడు తానే

వెళ్ళి తాడును పట్టుకుంటుంది. దీర్ఘసూత్రుడు వారికి పట్టుబడతాడు. ప్రాప్తకాలజ్ఞుడు మెల్లగా తప్పించుకొని మళ్ళీ నీళ్ళలోకి వెళ్తాడు. - భార.

దీర్ఘప్రజ్ఞుడు : క్షత్రియ రాజు. వృషపర్వుడి వంశంవాడు. పాండవులు యుద్ధ సమయంలో ఇతడికి ఆహ్వానాన్ని పంపుతారు. - భార

దీర్ఘబాహుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార. 2. ఖట్వాంగుడి కొడుకు. ఇతడి కొడుకు రఘువు. - భాగ. 3. గర్వంగల రాజు. బ్రాహ్మణు లితణ్ని పులిగా మారమని శపిస్తారు. అయితేని భక్షించబోయి ఒతడు చేసిన నారాయణ స్మరణను విని శాపవిముక్తుడౌతాడు. - వరా.

దీర్ఘయజ్ఞుడు : అయోధ్య రాజు. భీమసేను డోసారి ఇతణ్ని గెలుస్తాడు. - భార.

దీర్ఘరోముడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

దీర్ఘలోచనుడు : ధృతరాష్ట్రుని కొడుకు. - భార.

దీర్ఘశ్రవసుడు : వర్తకం చేసే ముని. ఉశజుడి కొడుకు. దీర్ఘతముడి కొడుకు. - ఋగ్వేదం.

దీర్ఘసత్రం : పవిత్ర స్థలం. దీన్ని దర్శించిన వారికి అశ్వమేధ, రాజసూయ యాగాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

దీర్ఘసూత్రుడు : ముందుచూపు, సమయస్ఫూర్తి లేని మత్స్యం. చూ. దీర్ఘదర్శి.

దీర్ఘాదేవి : నిర్వృతి భార్య.

దీర్ఘాయువు : శ్రుతాయువు సోదరుడు. అయుతాయువు కొడుకు. తండ్రిని అర్జును డోడించాడని అతనితో పోరాడి తానూ ఓడిపోతాడు. - భార.

దీర్ఘిక : విశ్వకర్మ కూతురు. చాలా పొడగరి. ఈమెను వివాహం చేసుకున్న వారు ఆరు నెల్లో మరణిస్తారని తెలిసి ఎవరూ ఈమెను వివాహం చేసుకోరు. ఈమె తపస్సు ప్రారంభిస్తుంది. వృద్ధురాలవబోతున్నప్పుడు ఒకడు కొన్ని షరతులమీద వివాహం చేసుకుంటానంటాడు. ఈమె అంగీకరిస్తుంది. ఈమె భర్తను మాండవ్యుడు శపిస్తాడు. కానీ ఆ శాపం నిష్ఫలమౌతుంది.

దీర్ఘుడు : మగధ రాజు. పాండురా జితణ్ని వధిస్తాడు. - భార.

దుఃఖం : అధర్ముడి భార్య హింస. అనృతుడు, నికృతి వీరి సంతానం. వీరికి భయ, నరక, మాయా, వేదనలు జన్మిస్తారు. మాయకు మృత్యువు పుడుతుంది. వేదనకు రౌరవం వల్ల 'దుఃఖం' పుడుతుంది. - అగ్ని.

దుండి/దుంఠి విఘ్నేశ్వరుడు : కాశీలోని విఘ్నేశ్వరుడు.

దుందుడు : ఒక రాక్షసుడు. ఇతడిని వధించడం వల్ల కువలయాశ్వుడికి దుందుమారుడనే పేరు వచ్చింది. చూ. దుందుమారుడు.

దుందుభి : 1. మయుడి కొడుకు. మాయావి సోదరుడు. రావణుడి బావమరిది. వాలితో యుద్ధం చేసి మరణిస్తాడు. - రామా. 2. గంధర్వ స్త్రీ. మంథర అనే పేరుతో మధురా నగరంలో పుట్టింది. ఈమే కుబ్జ.

దుందుభినిర్హ్రాదుడు : రాక్షసుడు. దితి కొడుకు. దేవదానవ యుద్ధంలో దానవులు ఓడిపోవడం చూసి దానికి బ్రాహ్మణులే కారణమని వారిని చంపడం మొదలెడతాడు. అనేక దేవాలయాలు ధ్వంసం చేస్తాడు. శివశక్తి చేతిలో మరణిస్తాడు. - శివరుద్ర సంహిత.

దుందుభీస్వనం : కుశ ద్వీపంలో ఒక ప్రదేశం. - భార.

దుందుమారుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. కువలయాశ్వుడి పేరు. దుందుడు అనే రాక్షసుణ్ని చంపడంతో ఈ పేరు వచ్చింది.

దురాధర్షుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దురాధుడు/దురధారుడు/దుర్ధరుడు : ధృతరాష్ట్రుడి నూరుగురు కొడుకుల్లో ఒకడు. ఇతణ్ని భీముడు సంహరిస్తాడు. - భార.

దురాశదుడు : భస్మాసురుడి కొడుకు. శివుడి నుంచి పంచాక్షరీ విద్య నేర్చుకొని దాన్నే స్మరిస్తుంటాడు. శివుడు సంతోషించి అడిగిన వరాల్ని ఇస్తాడు. ఇతడు లోక కంటకుడై శక్తి కొడుకు దుండి చేతిలో మరణిస్తాడు. - *గణేశ పురాణం.*

దురితక్షయుడు : మహావీర్యుడి కొడుకు. త్రయ్యారుణి, కవి, పుష్కరారుణి ఇతడి కొడుకులు - *భాగ.*

దుర్గజం : భారతదేశంలోని ఒక నగరం. - *భార.*

దుర్గం : కోట. మరు, జల, పృథ్వీ, వన, పర్వత, మనుష్య భేదాలతో దుర్గాలు ఆరు రకాలు. - *భార.*

దుర్గముడు : హిరణ్యాక్షుడి వంశంలో పుట్టిన రాక్షసుడు. తరువు కొడుకు. దేవతల శక్తికి మూలం వేదాలని భావించి వాటిని నాశనం చేయాలనుకొని బ్రహ్మ గురించి తపస్సు చేసి వేదాలన్నీ తన అధీనంలో ఉండేట్లు వరం పొందుతాడు. దేశంలో బ్రాహ్మణుల్ని హింసిస్తాడు. చివరికితణ్ని జగదాంబిక సంహరిస్తుంది. - *దే.భా.*

దుర్గశైలం : శాకద్వీపంలోని పర్వతం. - *భార.*

దుర్గాదేవి : చండిక. దుర్గముడనే వాణ్ని చంపడం వల్ల దుర్గ అనే పేరొచ్చింది. - *మార్క/కాశీ.*

దుర్గాపూజ : చూ. నవరాత్రులు.

దుర్జయ : దనువు కూతురు. - *భార.*

దుర్జయుడు : 1. విద్యుత్ప్రభ సుప్రతీకుల కొడుకు. తమ్ముడు సుద్యుమ్నుడితో కలిసి ఇంద్రుణ్ని కూడా ఓడించాడు. వివాహం తర్వాత స్త్రీలోలుడయ్యాడు. ఒకసారి వేటకు పోయి అలిసిపోయి ఉంటాడు. ఒకముని ఆతిథ్యమిస్తాడు. అంతటి వైభవోపేతమైన విందు ఇవ్వడానికి కారణం ఒక మణి అని తెలుసుకొని దాన్ని తన కిమ్మంటాడు. ముని నిరాకరిస్తాడు. ఇతడు యుద్ధానికి దిగుతాడు విష్ణుమూర్తి ఇతణ్ని వధించి మునిని రక్షిస్తాడు. - *వరా.* 2. కార్తవీర్యార్జునుడి సంతతి వాడు. ఊర్వశిని మోహిస్తాడు. ఒకసారి భార్య ప్రేరణవల్ల కణ్వాశ్రమానికి వెళ్ళి వస్తూ తను ఊర్వశి కిచ్చిన హారం గంధర్వుడి దగ్గర ఉండటం చూసి దాన్ని లాక్కుని ఊర్వశిని తనతో రమ్మంటాడు. కణ్వుడికి భయపడి ఆమెరాదు. ఇతడు బలవంత పెట్టబోతాడు. ఆమె రోమమయ దేహం, పింగళ నేత్రాలు చూపుతుంది. ఇతడు విరక్తుడై మరలి పోతాడు. - *భవి.* 3. దనుకశ్యపుల కొడుకు. - *భార.* 4. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - *భార.* 5. ఒకరాజు. - *భార.* 6. సువీరుడి కొడుకు. - *భార.* 7. విష్ణువు మరో పేరు. *భార.* 8. దుర్జయ మణిమతి నగరుడికి సంక్షిప్తరూపం. - *భార.* 9. క్రూరుడైన రాజు. అనేక పాపాలు చేసి బ్రహ్మరాక్షసుడుగా పుట్టి శివయోగి శరీరం మీది భస్మ ప్రభావం వల్ల పునీతుడై స్వర్గానికి వెళ్తాడు.

దుర్మర్షుడు : రాక్షసుడు. క్షీరసాగర మథన సమయంలో దేవతలతో తగవు పెట్టుకుంటాడు. - *భాగ.*

దుర్వారణుడు : 1. కాంభోజరాజు సైన్యాధిపతి. సాత్యకి ఇతణ్ని వధిస్తాడు. - *భార.* 2. జలంధరుడి దూత. క్షీరసాగర మథన సమయంలో సముద్రం నుంచి అక్రమంగా తీసుకున్న వాటినిమ్మని ఇంద్రుడికి జలంధరుడు వర్తమానం పంపుతాడు. ఇంద్రుడు యుద్ధం ప్రకటిస్తాడు. అప్పుడు దుర్వారణుడు ముందు శివుడితో పోరాడమని జలంధరుడికి సలహా ఇస్తాడు. - *పద్మ.పు.*

దుర్వారుడు : కుండలనగర రాజు సురథుడి కొడుకు. సురథుడు యాగాశ్వాన్ని బంధించినప్పుడు శ్రీరామశత్రుఘ్నులతడితో పోరాడతాడు. ఆ సమయంలో దుర్వారుడు కూడా ఉంటాడు. - *పద్మ.పు.*

దుర్విభాగం : భారతదేశంలోని ఒక ప్రాంతం. ధర్మరాజుకు రాజసూయ యాగ సమయంలో ఈప్రాంతంవాళ్ళు డబ్బు, ఆహార ధాన్యాలు కానుకలుగా ఇస్తారు. - భార.

దుర్విమోచనుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

దుర్విరోచనుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

దుర్గుడు : రాక్షసుడు. మునులితడి బాధను తట్టుకోలేక ఈశ్వరుడితో చెప్తారు. ఈశ్వరుడు పార్వతితో చెప్తాడు. పార్వతి కాళరాత్రికి చెప్తుంది. ఆమె గెలవలేక మళ్ళీ పార్వతి దగ్గరకు వస్తుంది. పార్వతి ఇతణ్ని సంహరిస్తుంది. - కాశీ.

దుర్దముడు : 1. రైవతమనువు తండ్రి. ఇతడికి ప్రముఖుడనే ముని (ఇతడి మామ) వరంవల్ల మనువు కాగలిగిన కొడుకు పుడతాడు. ఇతడి భార్య రేవతీ కన్య. - మార్క. 2. విశ్వావసువు కొడుకు. కైలాసం మీద అత్రి, వశిష్ఠుడు మొదలైన వారు తపస్సు చేసుకుంటుంటే ఇతడు తన వెయ్యిమంది భార్యలతో అక్కడికి వస్తాడు. నగ్నంగా జలక్రీడలాడుతుంటాడు. వశిష్ఠ డితణ్ని రాక్షసుడవు కమ్మని శపిస్తాడు. పది హేడేళ్ళ తర్వాత శాపవిముక్తి అవుతుంది.

దుర్దమ్నుడు : బోయవాడు. యుధాజిత్తుతో భారద్వాజ ఆశ్రమానికి వెళ్లాడు. - దే.భా.

దుర్ధర్షుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

దుర్మదుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. 2. హంసుడి కొడుకు. ఊర్వశిని మోసగించడం వల్ల ఆమె రాక్షసుడుగా మారమని శపిస్తుంది. 3. మయుడి కొడుకు. వాలితో పోరాడి మరణిస్తాడు. - ఆనంద రామా.

దుర్మర్షణుడు : 1. రాజు. సత్యరథుణ్ని ఓడించి అతడి రాజ్యం లాక్కుంటాడు. సత్య రథుడి కొడుకు ధర్మగుప్తు డితణ్ని చంపి రాజ్యం లాక్కుంటాడు. - బ్రహ్మ/స్కాం. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార. 3. సృంజయుడి కొడుకు. - భాగ.

దుర్ముఖి : అజముఖి అనే రాక్షస స్త్రీ సహచరి.

దుర్ముఖుడు : 1. రావణుడి మంత్రుల్లో ఒకడు. రాముడితో యుద్ధమే మంచిదని సలహా ఇస్తాడు. - రామా. 2. మహిషాసురుడి మంత్రి. మహిషాసురుడు భద్రకాళికి సందేశా న్నితడి ద్వారా పంపిస్తాడు. - దే.భా. 3. ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. సహదేవు డితడి అందమైన ఆశ్రమాన్ని ఆక్రమించుకుంటాడు. - భార. 4. సర్పం. పాతాళానికి వెళ్ళిన బలరాముణ్ని ఆహ్వానించేవాళ్లలో ఉంటాడు.

దుర్యోధనుడు : 1. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. కలి అంశతో పుడతాడు. భీముణ్ని తిప్పలు పెడతాడు. కర్ణుడికి అంగ రాజ్యాన్ని స్తాడు. పాండవుల్ని లక్క ఇంట్లో చంపాలని ప్రయత్నిస్తాడు. రాజసూయానికి వెళ్ళి మయ సభలో భంగపడతాడు. జూదంతో ధర్మరాజు మొదలైనవారిని వశపరచుకొని అరణ్య వాసానికి పంపిస్తాడు. భారత యుద్ధంలో భీముడి చేతిలో మరణిస్తాడు. ఇతడి కొడుకు లక్ష్మణుడు. - భార. 2. మను వంశపురాజు. ఇతడికి నర్మద వల్ల సుదర్శన పుడుతుంది. ఈమెను అగ్ని మోహించి రాజునడిగి వివాహమాడతాడు. - భార. 3. ఉపదానవి కొడుకు.

దుర్వాక్షి : వసుదేవుడి తమ్ముడైన వృకుడి భార్య.

దుర్వాసుడు : శివాంశ వల్ల పుట్టిన రుషి. కోపి. అత్రి అనసూయల కొడుకు. కుంతికి పంచమం త్రాన్ని ఉపదేశిస్తాడు. ముద్గలుడికి ముక్తినిస్తాడు. హంసడిభకు లితణ్ని బాధిస్తారు. కళావతికి శైవపంచాక్షరి నుపదేశిస్తాడు. శకుంతలను శపి స్తాడు. ఇంద్రుడి సభలో ఇతడికి ప్రాధాన్యం ఉంది. - భార.

దుర్విగాహుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

దుర్విషహుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

దులిదుహుడు : ఒక రాజు. - భార.

దుశ్శాసనుడు : 1. దుర్యోధనుడి తమ్ముడు. దుర్మార్గుడు. ద్రౌపదిని సభ కీడ్చుకొని వచ్చి విగతవస్త్రను చేయాలని చూస్తాడు. అభిమన్యుడితో యుద్ధం చేసి ఓడిపోతాడు. సహదేవుడితో పోరి మూర్ఛపోతాడు. భీము డితణ్ని చంపి ఇతడి రక్తాన్ని ద్రౌపది జుట్టుకు పూస్తాడు. దుష్టచతుష్టయంలో ఒకడు. - భార. 2. ఖడ్గబాహువు కొడుకు సేవకుడు.

దుశ్శీల : ప్రతిష్ఠానపురంలో నివసించే వేశ్య. దేవదాసు ఈమె భర్త. ఈమె విటుడు దేవదాసును వధిస్తాడు. కానీ ప్రజలకు తన భర్తను దొంగలు చంపారని చెప్తుంది. వీరి నాలుగేళ్ళ కొడుకు నిజం చెప్పడంతో ఈమెను ప్రజలు చావగొడతారు. - కథాసరి.

దుష్కరుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దుష్కర్ణుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. శతానీకుడి చేతిలో ఓడిపోతాడు. - భార.

దుష్టచతుష్టయం : దుర్యోధన, దుశ్శాసన, శకుని, కర్ణులు. - భార.

దుష్టబుద్ధి : కుంతలదేశపురాజు మంత్రి. మదనుడనే కొడుకు, విషయ అనే కూతురు ఉన్నారు. తన కొడుకును రాజు కూతురి కిచ్చి రాజ్యం వశంచేసుకోవాలని ఇతడి ఆశ. చంద్రహాసుడనే వాడిని చంపమని కొడుకుకు వర్తమానం పంపిస్తాడు. కానీ వర్తమానంలో కూతురు చేసిన మార్పు వల్ల ఇతడి కూతురే చంద్రహాసుడి భార్య అవుతుంది. ఐనా ఇతణ్ని సంహరించాలని చండిక ఆలయానికి ఒంటరిగా వెళ్ళమంటాడు. చంద్రహాసుడి బదులు దుష్టబుద్ధి కొడుకే చండికాలయానికి వెళ్ళి మరణిస్తాడు. ఇదంతా చూసి ఇతడు గుండెబద్దలై మరణిస్తాడు. - జైభా.

దుష్పణ్యుడు : పాటలీపుత్రంలోని వర్తకుడి చివరి కొడుకు. చాలామంది పిల్లల్ని చంపుతాడు. రాజితణ్ని బహిష్కరిస్తాడు. ముని శాపానికి కూడా గురై అనేక బాధలు పడి అగస్త్యుణ్ని ఆశ్రయించి ముక్తి పొందుతాడు. - సేతుమాహాత్మ్యం.

దుష్పరాజయుడు/దుర్జయుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. గంధర్వుల చేతికి చిక్కుతాడు. నీలుడితో పోరాడతాడు. భీముడిచేతిలో మరణిస్తాడు. - భార.

దుష్ప్రధర్షణుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దుష్యంతుడు : ఇలలుడి/రైభ్యుడి కొడుకు. తల్లి రథంతరి. వేటకు వెళ్ళి కణ్వాశ్రమంలో శకుంతలను గాంధర్వ వివాహం చేసుకుంటాడు. తిరిగి రాజ్యానికి వచ్చి దుర్వాసుడు శకుంతల కిచ్చిన శాపకారణాన ఆమెను మర్చిపోతాడు. శకుంతలను, అతడి కొడుకును స్వీకరించడానికి నిరాకరిస్తాడు. కానీ ఆకాశవాణి పలుకుల వల్ల ఆమెను పరిగ్రహిస్తాడు. - భార.

దుస్సహుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

దుస్సల : గాంధారీ ధృతరాష్ట్రుల కూతురు. సైంధవుడి భార్య. ఈమె మనుమలు ధర్మజుడి యాగాశ్వాన్ని పట్టుకున్నారని అర్జునుడు వారిని సంహరించబోతాడు. దుస్సల కోరిక మీద విడచి పెడతాడు. - భార.

దుస్సలుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

దుస్సేనుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దూషణుడు : ఖరుడి సోదరుడు. రావణుడి పిన్ని కొడుకు. శ్రీరాముడి చేతిలో మరణిస్తాడు. - రామా.

దృఢక్షత్రుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దృఢధన్వుడు : ఒక రాజు. ఉత్పలావతి తండ్రి. - మార్క.

దృఢనేమి : పూరు వంశపు రాజు. సత్యధృతి కొడుకు. సుపార్శ్వుడి తండ్రి. - భాగ.

దృఢరథాశ్రయుడు : చూ. దృఢ రథుడు.

దృఢరథుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార. ఇతణ్నే దృఢరథాశ్రయుడని అంటారు. 2. కక్షేయుడి వంశం వాడు. జయద్రథుడి కొడుకు. - భార.

దృఢవర్మ : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

దృఢవ్రతుడు : దక్షిణ భారతదేశంలో నివసించిన బ్రహ్మర్షి. - భార.

దృఢవ్యుడు : మహర్షి. ధర్మరాజు ఏడుగురు ఋత్విక్కుల్లో ఒకరు. - భార.

దృఢసంధుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు - భార.

దృఢసేనుడు : యయాతి వంశపు రాజు. పాండవుల పక్షాన పోరాడి ద్రోణుడి చేతిలో మరణిస్తాడు.- భార.

దృఢహనువు : బృహదిషుడి వంశస్థుడు. సేనజిత్తు కొడుకు.

దృఢహస్తుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు - భార.

దృఢాయుధుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భారతయుద్ధంలో మరణించాడు.- భార.

దృఢాయువు : 1. ఊర్వశీ పురూరవుల కొడుకు. 2. ఉత్తర భారత రాజు. భారతయుద్ధ కాలంలో ఉన్నారు. - భార. 3. దక్షిణ భారతదేశ బ్రహ్మర్షి. ఇతణ్నే దృఢవ్రతుడనీ అంటారు. - భార.

దృఢాశ్వుడు : 1 ధుంధుమారుడి కొడుకు. ఇతడి కొడుకు హర్యశ్వుడు. 2. కువలయాశ్వుడి కొడుకు. - భార.

దృఢాస్యుడు : లోపాముద్ర, అగస్త్యుల కొడుకు. ఇతడి కొడుకు తేజస్వి. ఇతణ్నే ఇధ్మవాహుడనీ అంటారు. - భార.

దృఢుడు/దృఢవర్ముడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

దృఢేయుడు : భారతదేశానికి పశ్చిమదిక్కున నివసించిన ఋషి - భార.

దృఢేష్వధి : భారతదేశపు రాజు. - భార.

దృశ్యుడు : అగస్త్య మహర్షి కొడుకు.

దృషద్వంతుడు : పూరు వంశపు రాజు. సంయాతి మామ. వరాంగి ఇతడి భార్య. చూ. సంయాతి.

దృషద్వతి : కురుక్షేత్రానికి దక్షిణాన ఉన్న నది. పాండవు లరణ్యవాసం చేస్తున్నప్పుడు ఈ నది నీటిని తాగారు. దీనికి ఉత్తరాన నివసించడం, స్వర్గంలో ఉండటం ఒకటే. - భార.

దృహి : శర్మిష్ఠ, యయాతుల కొడుకు. యయాతి ముసలితనాన్ని స్వీకరించడానికి నిరాకరించాడు. యయాతి కోపించి ఇతని వంశం వారికి రాజ్యార్హత లేకుండేట్లు, ముసలితనం రాకుండానే. మరణించేట్లు శపిస్తాడు. - భార.

దేవకి : 1. శ్రీకృష్ణుడి తల్లి. దేవకుడి కూతురు. ఈమె సోదరి దేవరక్షిత. కంసుడీమె పినతండ్రి కొడుకు. పూర్వజన్మలో ఈమె అదితి. దేవకిని వసుదేవుడు వివాహమాడాడు. ఈమె అష్టమ గర్భసంతానం కంసుణ్ని వధిస్తుందని ఆకాశవాణి చెబుతుంది. అది విని కంసు డామెను చంపబోతాడు. వసుదేవుడు 'బిడ్డల్ని చంపు; ఈమెను కాదు' అని బతిమిలాడటంతో ఒప్పుకుంటాడు. కానీ అష్టమ గర్భ సంతానం చేతనే కంసుడు మరణిస్తాడు. 2. స్వాయంభువ మన్వంతరంలో ప్రశ్ని సంతానంకోసం విష్ణుమూర్తిని ప్రార్థిస్తే నేనే వచ్చేజన్మలో నీ కడుపున పుడతానని వరమిస్తాడు. ఆమే దేవకి.

దేవకీసుతులు : ఆకాశవాణి మాటలు విన్న కంసుడు దేవకి సంతానాన్ని వరసగా సంహరిస్తూ వచ్చాడు. వాళ్లలో మొదటి ఆరుగురు పూర్వజన్మలో వర్ష, మరీచి కొడుకులు. బ్రహ్మ తన కూతురుతో రమించడం చూసి నవ్వుతారు. అసురులుగా పుట్టమని బ్రహ్మ వీరిని శపిస్తాడు. వారు హిరణ్యకశిపుడికి, కాలనేమికి పుడతారు. - దే.భా. యోగమాయ వీరిని తెచ్చి దేవకీ గర్భంలో ఉంచుతుంది. కంసుడు వీరిని సంహరిస్తూ ఉంటాడు. కొన్నాళ్ల తర్వాత దేవకీ వసుదేవులు వీళ్లను చూడాలనుకుంటారు. శ్రీకృష్ణబలరాములు వీరిని పాతాళం నుంచి తీసుకొని వచ్చి చూపిస్తారు. తర్వాత వీరు ఆకాశానికి వెళ్తారు.- భాగ.

దేవకుడు : 1. పారవతీ ధర్మరాజుల కొడుకు. - భాగ. 2. ఆహుకుడి కొడుకు. దేవలుడు, అనుపదేవుడు, సుదేవుడు, దేవవర్ధనుడు ఇతడి కొడుకులు. ఇతడి కుమార్తెలందర్నీ వసుదేవుడు వివాహం చేసుకుంటాడు. - భాగ. 3. ఉగ్రసేనుడి తమ్ముడు. దేవకి తండ్రి. శ్రుతదేవి, మిత్రదేవి, శ్రీదేవి, యశోధర ఇతడి కూతుళ్ళు. - భాగ. 4. విదురుడి భార్యను పెంచినవాడు. - భార.

దేవకుండం/దేవహ్రదం : 1. పవిత్రస్థలం. ఇక్కడి స్నానం అశ్వమేధయజ్ఞ ఫలితాన్నిస్తుంది. - భార. 2. కృష్ణవేణి నదిలోని ఒక భాగం. దీన్నే జాతి స్మరణ హ్రద మనీ అంటారు. ఇక్కడి స్నానం పూర్వ జన్మ స్మృతుల్ని జ్ఞప్తికి తెస్తుంది. - భార.

దేవకుల్య : 1. గంగ కూతురు. - భాగ. 2. మరీచి మనుమరాలు. స్వాయంభువు మనువు కాలంలో ఉండేది. మహావిష్ణు పాదాలు కడిగినందువల్ల తర్వాతి జన్మలో గంగగా జన్మించింది.- భాగ.

దేవకూటం : 18,000 మైళ్ల వైశాల్యం, 2000 మైళ్ల ఎత్తు ఉన్న పర్వతం. ఇది మహామేరువుకు తూర్పున ఉంది. - దే.భా. 2. పవిత్రస్థలం. ఇక్కడి స్నానంవల్ల అశ్వమేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

దేవక్షత్రుడు : యయాతి వంశపు రాజు. - భాగ.

దేవగణం : యములు, పారావతులు, మొదలైన వారిని దేవగణం అంటారు. ఆదిత్య, విశ్వదేవ, వసు, తుషిత, ఆభాస్వర, అనిల, మహారాజిక, సాధ్య, రుద్ర, విద్యాధర, పితృదేవతాదులు కూడా దేవగణాల్లోని వారే. వీళ్ళు ప్రతి మన్వంతరంలో ఒక్కో గణం చొప్పున అవతరిస్తుంటారు.

దేవగర్భుడు : ఋషి. పుష్కర దేవాలయం దగ్గర బ్రహ్మ యజ్ఞం చేస్తున్నప్పుడు ఇతడు కూడా ఒక పురోహితుడుగా ఉన్నాడు. - పద్మ.పు.

దేవగిరి : శతద్రూ నదికి యమునా నదికీ మధ్య ఉండే పర్వతం.

దేవగ్రహం : దుష్టగ్రహం. దీని దర్శనం వల్ల పిచ్చివాళ్ళవుతారు. - భార.

దేవజిత్తు : సుమతి కొడుకు. ఇతడి కొడుకు దేవద్యుమ్నుడు. - భాగ.

దేవదత్తం : అర్జునుడి శంఖం. దీన్ని యముడు అర్జునుడి కిస్తాడు. కురుక్షేత్రయుద్ధంలో అర్జునుడు శ్వేతాశ్వాన్నెక్కి దీన్ని పూరిస్తాడు. - భార.

దేవదత్తుడు : 1. కంబుకపురంలోని హరిదత్తుడి కొడుకు. చిన్నప్పుడే అన్ని విద్యలూ నేర్చుకొని యౌవనంలో వ్యసనాలకు బానిస అవుతాడు. పాచికలాటలో అన్నీ పోగొట్టుకొని ఇల్లువదిలి జాలపాదుడనే ముని దగ్గర శిష్యుడిగా చేరతాడు. తర్వాత విద్యుత్ప్రభని వివాహమాడతాడు. వీరి బిడ్డని ఇమ్మని జాలాపాదుడు కోరితే ఇతడు తిరస్కరిస్తాడు. చివరకు విద్యాధర లోకంలోని వేతాళుడనే స్నేహితుడి సహాయంతో

జాలపాదుణ్ణి సంహరించి కాత్యాయనీ దేవి అనుగ్రహాన్ని పొంది విద్యాధర రాజుగా మారతాడు. - కథాసరిత్సాగరం. 2. జయదత్తుడి కొడుకు. రాజ్యం పోగొట్టుకొని నానా కష్టాలు పడి భార్యను కూడా అనుమానిస్తాడు. తిరిగి రాజ్యం సంపాదిస్తాడు. తనసవమానించాడన్న వార్త విని భార్య మరణిస్తుంది. - కథాసరిత్సాగరం. 3. ఉతథ్యుడి తండ్రి. 4. ఉరుశ్రవుడి కొడుకు. ఇతడి కొడుకు అగ్ని వేశుడు. - భాగ. 5. ఒక బ్రాహ్మణుడు. పుత్రుల కోసం యజ్ఞం చేశాడు. ఆ యజ్ఞానికి గోబిలుడు ఉద్గాత. అతడు స్వరం తప్పుచెప్తే దేవదత్తు డతణ్ని మూర్ఖుడని నిందిస్తాడు. గోబిలుడు కోపించి మూర్ఖుడే నీకు కొడుకుగా పుడ్తాడని శపించి తరువాత అతడే కవి అవుతాడని అనుగ్రహిస్తాడు. ఇతడి కొడుకే సత్యవ్రతుడు. - దే. భా.

దేవదారు వనం : పవిత్ర క్షేత్రం. ఇక్కడ స్నానం సత్ఫలితాల నిస్తుంది. - భార.

దేవదాసు : ధనవంతుడైన వైశ్యుడు. పాటలీపుత్రంలో నివసించే వాడు. పౌండ్రవర్ధనుడి కూతుర్ని వివాహమాడతాడు. వివాహమైన తర్వాత ఆస్తినంతా పాడు చేస్తాడు. భార్య పుట్టింటికి వెళ్ళి పోతుంది. కొన్నాళ్ళలా దేశదిమ్మరిలా తిరిగి మళ్లీ భార్యను ఆశ్రయిద్దామని వెళ్ళి ఆమె తన విటుడితో "దేవదాసు ఇంట్లో నిధులున్నాయని" చెప్పడం వింటాడు. తన ఇల్లు చేరి నిధులు స్వీకరించి ధనవంతుడౌతాడు. భార్య విటుడు వచ్చి ఇంటిని అధికధరకు కొని నిధులు కనపడక దాన్ని తిరిగి అతనికే అమ్ముతానంటాడు. ఇతడు తిరస్కరిస్తాడు. భార్యను వదిలి పెట్టి వేరే పెళ్ళి చేసుకొని సుఖిస్తాడు. - కథాసరిత్సాగరం.

దేవదూత : దేవతల దూత. ఇంద్రుడు కర్ణాదులను ధర్మజుడి దగ్గరకు పంపించిందితడి ద్వారానే. ప్రాతస్సాయం సంధ్యల్లో ఇతణ్ని స్మరించాలి. - భార.

దేవద్యుతి : సుమిత్రుడి తండ్రి. విష్ణువు ప్రత్యక్షమై వరం కోరుకోమంటే భగవద్ధ్యానం మీద మనసు నిలిచేలా వరమిమ్మంటాడు. పద్మ.పు.

దేవద్యుమ్నుడు : దేవతాజిత్తు కొడుకు. ఇతడికి ధేనుమతికి పరమేష్ఠి అనేవాడు పుడతాడు. - భాగ.

దేవనది వరుణుడి సభలో ఉండే నది. భార.

దేవపథం : పవిత్ర క్షేత్రం. ఇక్కడి స్నానం దేవసత్రయజ్ఞ ఫలితాన్నిస్తుంది. - భార.

దేవపుష్కరిణి : ప్రాచీన, పవిత్ర తీర్థం. ఇక్కడి స్నానం అశ్వమేధ యజ్ఞ ఫలితాన్నిస్తుంది. - భార.

దేవప్రతిష్ఠ : దేవుడి విగ్రహాన్ని దేవాలయాల్లో ప్రతిష్ఠించే పవిత్రమైన హక్కు. దేవుడి ప్రతిమలు ఏడు రకాలుగా ఉంటాయి. వీటి రాతిని పర్వతాలనుంచి తీసుకురావాలి. - అగ్ని.

దేవప్రథుడు : యయాతి వంశపు రాజు. - భాగ.

దేవప్రయాగ : అలకనంద గంగలో కలిసే చోట ఉంది. ఇక్కడ తొమ్మిదివందల అడుగుల (900) పొడుగున రామచంద్రస్వామి గుడి ఒకటి ఉంది.

దేవప్రస్థం : భారతదేశంలోని ఉత్తర సరిహద్దులోని నగరం. రాజు సేనాబిందువు. రాజధానిగూడా ఇదే. - భార.

దేవభాగశ్రౌతార్షుడు : శ్రుతుడి కొడుకు. యజ్ఞాలలో నిపుణుడు - ఐతరేయ బ్రాహ్మణం.

దేవభాగుడు : యయాతి వంశం వాడు. వసుదేవుడి తమ్ముడు. ఉద్ధవుడి తండ్రి. - భార.

దేవభూతి : శుంగవంశం వాడైన భాగవతుడి కొడుకు. కణ్వామాత్యుడు వసుదేవుడనే వాడు ఇతణ్ని చంపి రాజ్యం ఆక్రమించాడు. - భాగ.

దేవభ్రాతుడు : రవి కొడుకు. దేవుడు. సుభ్రాతుడి తండ్రి. - భార.

దేవమతుడు : భారతదేశంలోని రుషి. ఆత్మ గురించి ఇతడోసారి నారదుడితో సంభాషిస్తాడు. - భార.

దేవమిత్రశాకల్యుడు : మాండుకేయముని కొడుకు. తన శిష్యులైన ముద్గల, గోకుల, మత్స్య, ఖాలియ, శైశిరేయులకు అయిదు సంహితలను ఉపదేశిస్తాడు. చూ. యాజ్ఞవల్క్యుడు.

దేవమిత్రుడు : మాండూకేయుడి శిష్యుడు. రుగ్వేద సంహితని నేర్చుకున్నాడు. దాన్ని సౌభరి మొదలైన వాళ్ళకి ఉపదేశించాడు. - భాగ.

దేవమీఢుడు : 1. యదు వంశపు రాజు. వసుదేవుడి తాత. శూరసేనుడి తండ్రి. - భార. 2. హృదికుడి కొడుకు.

దేవమీఢుడు : భోజుడి కొడుకైన హృదికుడి కొడుకు. ఇతణ్ని శూరుడనే వారు. ఇతడి భార్య మారిష. వీరికి సుదేవుడు, దేవభాగుడు, దేవశ్రవుడు, ఆనకుడు, సృంజయుడు, శ్యామకుడు మొదలైన వారు పుట్టారు. - భాగ. కుంతిభోజు డితడి మేనత్త కొడుకు. ఇతడికి బిడ్డలు లేకపోవటంతో పృథను ఇచ్చాడు.

దేవయజ్ఞం : ప్రయాగ. దేవత లిక్కడే యజ్ఞం చేసేవారు. అంబ తపస్సు చేసింది కూడా ఇక్కడే. - భార.

దేవయాజి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

దేవయాని : 1. జయంతి, శుక్రుల కూతురు. కచుణ్ని ప్రేమించి తిరస్కరించినందుకు శపిస్తుంది. అతడు నిన్ను బ్రాహ్మణుడు పెళ్ళి చేసుకోడని ప్రతిశాప మిస్తాడు. రాజు కూతురూ, ఈమె స్నాన మాడిన తర్వాత శర్మిష్ఠ పొరపాటున ఈమె బట్టలు కట్టుకొంటుంది. దేవయాని కోపిస్తుంది. శర్మిష్ఠను ఈమె నూతిలో తోసిపోతుంది. ఆమెను యయాతి రక్షిస్తాడు. ఆమె యయాతి భార్య అవుతుంది. శర్మిష్ఠ ఆమె దాసి అవుతుంది. యయాతి శర్మిష్ఠలు కూడా సంతానాన్ని కనడం ఈమె తండ్రికి చెప్తుంది. శుక్రుడు యయాతికి వృద్ధాప్యం వచ్చేట్టు శాపం ఇస్తాడు. - భార. 2. ప్రియవ్రతుడి కూతురైన ఊర్జస్వతి కీపేరుంది. - భాగ.

దేవరక్షిత : శ్రీకృష్ణుడి తల్లి అయిన దేవకీ సోదరి. చూ. దేవకి.

దేవరాజు : 1. యముడి సభలోని ఒక రాజు. - భార. 2. కిరాత నగరంలో వర్తకం చేస్తూ దుర్వ్యసనాలకు లోనైన ఒక బ్రాహ్మణుడు. ఒక వేశ్య కోసం తల్లిదండ్రుల్నీ భార్యనీ చంపుతాడు. పుణ్య కథాశ్రవణం వల్ల కైలాసానికి వెళ్తాడు. - శివపురాణం.

దేవరాతుడు : 1. నిమికి ఆరో సంతానం. కేతుడి కొడుకు. శివుడి చాపం ఇతడికి దేవతలిచ్చారు. దీన్నే రాముడు విరిచాడు. ఇతడి కొడుకు బృహద్రథుడు. 2. విశ్వామిత్రుడి కొడుకు. ఇతడే శునశ్శేఫుడు. యూపస్తంభం దాకా వెళ్ళినా బ్రహ్మ అనుగ్రహం వల్ల దాన్నుంచి బైటపడతాడు. కాబట్టి దేవరాతుడనే పేరొచ్చింది. - భాగ. 3. ధర్మరాజు కొలువులోని రాజు. - భార.

దేవరూపిణి : ఒక శిల. ధర్మవ్రత అనే ఆమె శాపవశాన శిలై ఆ పేరుతో ఉంది. గయాసురుడు కదలకుండా ఉండటానికి ఈ శిలనే అతడి నెత్తిన పెట్టి విష్ణువు దీనిపై ఎక్కి నిల్చున్నాడు.

దేవలుడు : 1. అష్టవసువులలో ఒకడైన ప్రత్యూషుడి కొడుకు. గజేంద్ర మోక్ష కథలో ఒక పాత్ర. - భార. 2. వేదాల్లో నిపుణుడైన ముని. ధౌమ్యుడి సోదరుడు. ఇతడికి సువర్చల అనే, కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. 3. వ్యాసుడి శిష్యుడు. శివుడి వరంవల్ల అసితుడికి పుట్టిన కొడుకు. రంభ ఇతణ్ని ప్రేమిస్తుంది.

ఇతడు తిరస్కరించడం వల్ల శపిస్తుంది. అందుకే అష్టావక్రు డయ్యాడు. ఏకపర్ణ ఇతడి భార్య. – హరి.

దేవవతి : 1. మణిమయుడి కూతురు. సుకేశుడి భార్య. మాలి, సుమాలి, మాల్యవంతుడు వీరి కొడుకులు. – ఉ.రా. 2. పూర్వ జన్మలో సీత దేవవతి. 3. మందారమాలి కూతురు. 4. గ్రామణి అనే గంధర్వుడి కూతురు. సుకేశుడి భార్య. – దే.పు.

దేవవనం : పవిత్ర స్థలం. బాహుద, నంద నదులు ఈ స్థలం నుంచి ప్రవహిస్తున్నాయి. – భార.

దేవవర్ణి : భరద్వాజుడి కూతురు. విశ్రవోబ్రహ్మ భార్య. కుబేరుడి తల్లి.

దేవవర్ధనుడు : యదు వంశం వాడు. దేవకుడి కొడుకు.

దేవవాహుడు : యయాతి వంశంలోని రాజు. – భాగ.

దేవవీతి : 1. మణి మయుడనే గంధర్వుడి కూతురు. సుకేశుడనే రాక్షసు డీమెను వివాహమాడాడు. వీరికి మాల్యవంతుడు, సుమాలి, మాలి జన్మిస్తారు. వీరు రావణుడి మీద ఆధారపడి జీవిస్తారు. – ఉ.రా. 2. సీత పూర్వజన్మలో దేవవీతి. చూ. సీత.

దేవవ్రతుడు : 1. చూ. భీష్ముడు. 2. యజ్ఞాలను నమ్మే బ్రాహ్మణుడు. తర్వాత తీర్థజలాల ప్రభావం వల్ల వెదురుగా పుడతాడు. దాంతోనే శ్రీకృష్ణుడు వేణువు తయారు చేసుకున్నాడు. అందువల్ల దేవవ్రతుడికి మోక్షం వస్తుంది. – పద్మ.పు.

దేవశర్మ : 1. ఒక ముని. ఇతడి భార్య రుచి. ఈమెను ఇంద్రుడు కామించాడు. ఇది గ్రహించి దేవశర్మ యాగానికి వెళ్తూ తన శిష్యుడు విపులుణ్ని భార్యకు కాపలాగా పెట్టి వెళ్తాడు. భార. 2. బ్రాహ్మణుడు. ఒకరోజు తన కొడుకు మాట వినలేదని ఎలుకగా మారమని శపించి, కార్తీక మాహాత్మ్యం వింటే మళ్ళీ మామూలుగా మారతావని చెప్తాడు. – పద్మ.పు. 3. ఒక బ్రాహ్మణుడు. ఇతడి తలిదండ్రులే ఇతడి ఇంటి పెంపుడు జంతువులుగా (కుక్క, ఎద్దు) పుడ్తారు. బయటివేరి బ్రాహ్మణులకు భోజనంపెట్టిన తల్లి కుక్కగానూ, శుక్ల పంచమిని చూడనందుకు తండ్రి ఎద్దుగానూ పుడ్తారు. – పద్మ. పు.

దేవశిల : బ్రహ్మ గయుడి శరీరం మీద యజ్ఞం చేస్తున్నప్పుడు అది వణుకుతుంది. అల్లా వణకకుండా ఉండేట్లు చెయ్యడానికి విష్ణువు ధర్మదేవుడిని పిలిచి దేవశిలను గయుడి మీద ఉంచమంటాడు. తర్వాత దేవతలందరూ కలసి ఆ దేవశిలమీద కూడుంటారు. అపుడు వణకటం ఆగిపోతుంది. బ్రహ్మ యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. – అగ్ని.

దేవశ్రవసుడు : 1. యయాతి వంశపు రాజు. 2. కుశిక గోత్రానికి చెందిన మాంత్రికుడు. 3. వసుదేవుడి తమ్ముడు.

దేవశ్రుతుడు : శుకముని కొడుకు. తల్లి పీవరి. దేభా.

దేవసత్రం : ఒక యజ్ఞం. – భార.

దేవసమం : పర్వతం. కొన్నాళ్ళు అగస్త్యుడిక్కడ నివసించాడు. – భార.

దేవసావర్ణి : విష్ణుసావర్ణి కొడుకు. ఇతడి కొడుకు రాజసావర్ణి.

దేవసేన : 1. కీర్తిసేనుడి భార్య. 2. అరిష్టనేమి కూతురు. ఈమె, ఈమె సోదరి దైత్యసేన విహరిస్తుంటే కేశి అనే వాడు బలవంతంగా ఎత్తుకొని పోతాడు. ఇంద్రుడీమెను రక్షించి పెద్దచేసి కుమారస్వామికిచ్చి పెళ్ళి చేస్తాడు. – భార.

దేవసేనుడు : 1. శ్రావస్తిని రాజధానిగా చేసుకొని పరిపాలించిన రాజు. చూ. ఉన్మాదిని.

2 కీర్తిసేన భర్త మా కీర్తిసేన

దేవస్థానుడు : ఒక ముని యుద్ధానంతరం ధర్మరాజుకు హితాన్ని బోధించి శాంతపరుస్తాడు - భార

దేవస్వామి : ఒక బ్రాహ్మణుడు ఇతడి స్నేహితుడు కరంభకుడు వీరికి వ్యాలి ఇంద్ర దత్తులనే కొడుకులు పుడతారు వ్యాలి బాల్యంలోనే దేవస్వామి మరణిస్తాడు ఇతడి దుఃఖం చూడలేక ఇంద్రదత్తుడి తండ్రి కరంభకుడు దేశం విడిచి వెళ్తాడు వ్యాలి ఇంద్రదత్తులిద్దరూ సుబ్రహ్మణ్యస్వామి గురించి తపస్సు చేయడానికి వెళ్తారు వర్షుడి శిష్యులూ చేరతారు

దేవస్మిత : స్త్రీరత్నం (ఉన్నత స్త్రీ) ధర్మగుప్తుడనే వైశ్యుడి కూతురు గుహసే నుడి భార్య గుహసేనుడు వర్తకానికి దూర ప్రాంతానికి వెళ్తాడు. వీళ్ళిద్దరి దగ్గర చెరొక పుష్పముండేది ఎవరికి వారికి ఆపద కలిగితే ఈ పుష్పం వాడిపోతుంది ఒకసారి దేవస్మితను కొందరు యువకులు బలాత్కరించాలని యత్నించి విఫలులయ్యారు చివరకు భార్యాభర్తలిద్దరూ కలుసుకుంటారు - కథాసరి

దేవహవ్యుడు ఋషి ఇంద్రసభలోని వాడు - భార

దేవహూతి . స్వాయంభువ మనువు కూతురు తల్లి శతరూప భర్త కర్దముడు విశ్వావసు ఈమెను మోహించి పతనం చెందుతాడు దేవ హూతీ కర్దములకు కళ అనసూయ శ్రద్ధ హవిర్భువు గతి క్రియ ఖ్యాతి అరుంధతి శాంతి అనే కూతుళ్లు పుట్టారు తర్వాత భగవంతుడి అనుగ్రహం వల్ల కపిలుడు పుట్టి ఈమెకు యోగమార్గం గురించి చెప్తాడు దీని సహాయంతో ఆమె మోక్షం పొందుతుంది - భాగ

దేవహోత్రుడు ఋషి ఉపరిచర వసువు చేసే యజ్ఞంలో ముఖ్యుడు - భార

దేవప్రాదం : కాలంజర పర్వతం మీది తీర్థం ఇక్కడి స్నానం వెయ్యి గోదానాల ఫలితాన్నిస్తుంది - భార

దేవాతిథి : పూరు వంశపు రాజు తండ్రి అక్రోధుడు తల్లి కరంభ భార్య మర్యాద కొడుకు రుచీకుడు - భార

దేవాదర్శుడు : వ్యాసుడి శిష్యవర్గంలోని వాడు కబంధుడి శిష్యుడు మేధ బ్రహ్మబలి శౌతాయనుడు పిప్పలాదుడు మొదలైన వా రితడి శిష్యులు

దేవాధిపుడు · రాజు పూర్వ జన్మలో ఒక రాక్షసుడు - భార

దేవానీకుడు : క్షేమధన్వుడి కొడుకు ఇతడి కొడుకులు అహీనుడు రుక్షుడు

దేవాంతకుడు 1 రుద్రకేతువు కొడుకు కశ్యపుడికి గణపతి పుట్టి ఇతణ్ని సంహరిస్తాడు - పద్మ పు. 2 రావణుడి కొడుకు

దేవాపి . 1 చంద్రవంశపు రాజు సునందా ప్రతీపుల కొడుకు శంతనుడు బాహ్లికుడు ఇతడి సోదరులు - ఇతడికి చర్మవ్యాధి ఉన్న దని రాజుగా అనర్హుడని ప్రకటించి శంతనుణ్ని రాజును చేస్తారు ఇత డడవులకు వెళ్ళి తపస్సు చేసుకుంటాడు చివరకు ముక్తిపొందుతాడు - భార 2 బ్రాహ్మణ బాలుడు తండ్రి లక్ష్మీసేనుడు రాజు చేత యాగం చేస్తుంటే రాజుని రాజు భార్యనీ ఇతణ్నీ రాక్షసుడొకడు పాతాళానికి తీసుకొనివెళ్తాడు. ఇతడు శివుణ్ని ప్రార్థించి వారిని తీసుకొని వస్తాడు - బ్రహ్మ 3 పాండవుల పక్షాన పోరిన చేది రాజు కర్ణు డితణ్ని వధిస్తాడు - భార

దేవాపుడు : యయాతి వంశంలోని రాజు - భాగ

దేవారణ్యం : 1 పవిత్రక్షేత్రం కాశీరాజు కూతురు అంబ తపస్సు చేసిందిక్కడే -

భార. 2. లోహిత్య నదీతీరాన ఉండే అడవి. ఇక్కడ మాణిభరుడనే యక్షుడు గుహ్యకులతో నివసిస్తుండేవాడు.

దేవావృథుడు : 1. కౌరవ పక్షపాతమున్న రాజు. - భార. 2. నదీ తీరంలో తపస్సు చేస్తుంటే నదే స్త్రీ రూపంలో వచ్చి ఇతణ్ని కామిస్తుంది. వీరికి బభ్రువు పుడతాడు. - మత్స్య.

దేవాసుర యుద్ధాలు : దేవతలకు, రాక్షసులకు మధ్య జరిగే యుద్ధాలు. ఇవి మొత్తం పన్నెండు. - పద్మ. పు.

దేవాహ్వయుడు : ఒక రాజు. - భార.

దేవి : 1. ఈమె ఆవిర్భావం త్రిమూర్తులకే తెలీదు. అనంత శక్తి స్వరూపిణి. ఆద్యంత రహిత. - దే.భా. ఈమె పంచశక్తులుగా (దుర్గ, లక్ష్మి, సరస్వతి, సావిత్రి, రాధ) అవతరించింది. భైరవి, సిద్ధలు కూడా దేవి అవతారాలే. 2. ప్రహ్లాదుడి భార్య. విరోచనుడి తల్లి. - భాగ.

దేవిక : 1. శైబ్య రాజు గోవాసుడి కూతురు. ధర్మరాజు భార్య. వీరి కొడుకు యౌధేయుడు. - భార. 2. పవిత్ర క్షేత్రం. ఇక్కడ ఒక మునక వేస్తే యజ్ఞం చేసినంత ఫలితం వస్తుంది. - భార.

దేవీతీర్థం : కురు క్షేత్రంలోని మూడు పవిత్ర క్షేత్రాల (శంఖిని, మధుమతి, మృగధూమల) పేరు. శంఖినిలో స్నానం చేస్తే శాశ్వత సౌందర్యం, మిగతా రెండింట్లో స్నానం చేస్తే వెయ్యి గోదానాల ఫలితం వస్తుంది.

దేవీపీఠం : శచీదేవి శరీరం ముక్కలు ముక్కలై భారతదేశంలో అనేక చోట్ల పడింది. ఈ పడ్డ ప్రదేశాలన్నిట్నీ దేవీపీఠా లంటారు.

దేవీస్థానం : ఒక పవిత్రస్థలం. - భార.

దేవుడు : 1. ఒక మనువు. ప్రజాపతి తండ్రి. 2. ముప్పైమూడు కోట్ల మంది దేవతలకు ముప్ఫయిముగ్గురు ప్రతినిధులున్నారు. ఆదిత్యులు - 12 మంది. రుద్రులు - 11 మంది. వసువులు - 8 మంది. అశ్వినీ దేవతలు ఇద్దరు. మొత్తం 33 మంది.

దైత్యదీపుడు : గరుడుడి కొడుకుల్లో ఒకడు. - భార.

దైత్యసేన : అరిష్టనేమి కూతురు. దేవసేన సోదరి. కేశి భార్య. చూ. దేవసేన.

దైత్యులు : దితి పుత్రులు. దితి సాయం సంధ్యలో బలవంతంగా కశ్యపుడితో రమిస్తుంది. అప్పుడు హిరణ్యాక్ష హిరణ్య కశిపులు పుట్టారు. సంధ్యాకాల దోషం వల్ల వాళ్ళు క్రూరు లౌతారు. దితికి సింహిక అనే కూతురుంది.

దైవం : ఒక వివాహ విధానం. తన కూతురుని పురోహితుడికి/ఆచార్యుడికి ఇవ్వడం ఈ వివాహ విధానంలో ఉంటుంది. చూ. వివాహం.

దైవాలికం : ఒక దేశం. ధర్మరాజు రాజసూయానికి ఈ దేశపురాజూ, ప్రజలూ వస్తారు. - భార.

దోష : పుష్పార్ణుడి రెండో భార్య. వ్యుష్టి తల్లి.

ద్యుతి : అర్జునుణ్ని రక్షించిన దేవత. - భార.

ద్యుతిమంతుడు : 1. మద్రదేశపు రాజు. ఇతడి కూతురు విజయ సహదేవుడి భార్య. - భార. 2. సాల్వ దేశపు రాజు. ఇతడు తన దేశాన్ని రుచికుడికిచ్చి స్వర్గానికెళ్తాడు. - భార. 3. ప్రియవ్రతుడి కొడుకు. క్రౌంచద్వీప రాజు. కుశలుడు, మనోనుగుడు, ఉష్ణుడు, పావనుడు, అంధకారుడు, ముని, దుందుభి ఇతడి కొడుకులు. - బ్రహ్మ. 4. మార్కండేయుడి పెత్తండ్రి ప్రాణుడి కొడుకు. ఇతడి కొడుకు స్వనవాతుడు. - బ్రహ్మ.

ద్యుమత్సేనుడు : 1. సత్యవంతుడి తండ్రి. సాల్వదేశాధిపతి. ఇతడి భార్య శైబ్య. చూపు పోగొట్టుకున్నాడు. రాజ్యం పరుల పాలైంది. అడవులకు వెళ్తాడు. కోడలు పొందిన వరాల వల్ల

ఇవన్నీ తిరిగి వస్తాయి - భార 2 శల్యుడి చక్రరక్షకుడు ధర్మరాజు ఇతణ్ణి వధిస్తాడు - భార

ద్యుమంతుడు : 1 దివోదాసు పేరు 2 భార్గవ వంశానికి చెందిన ఒక రాజు - భాగ

ద్యుముడు . సాల్వుడి మంత్రుల్లో ఒకడు ద్వారకలో యదువీరులతో యుద్ధం చేస్తూ ప్రద్యుమ్నుడి కొడుకుల్లో ఒకణ్ణి వధిస్తాడు ఇతణ్ణి ప్రద్యుమ్నుడు వధిస్తాడు - భాగ

ద్యువు అష్టవసువులలో ఒకడు ఇతణ్ణే ఆపుడనీ అంటారు చూ అష్టవసువులు

ద్రమిళుడు కన్యాకుబ్జం లోని ఒక గోప రాజు భార్య కళావతి కశ్యపుడి అనుగ్రహంతో నారదుడికి జన్మనిస్తుంది ద్రమిళుడు ఉన్నదంతా దానం చేసి గంగా తీరంలో శరీర త్యాగం చేస్తాడు - బ్రవై

ద్రవిడం/ద్రావిడం పూర్వం దక్షిణ భారత దేశాన్నంతా కలిపి తమిళకము అని పిల్చేవాళ్లు ఇదే తమిళం - దమిళం - దమిడం - ద్రమిడం - ద్రవిడం - ద్రావిడం గా మారింది - భార

ద్రవిడుడు 1 మనువు కొడుకైన ప్రియవ్రతుడి వంశంలోని రాజు - భాగ 2 గంధర్వుడు కంసుడి తండ్రి అంశుమతి ఇతడి కూతురే చూ అంశుమతి/కంసుడు

ద్రవిణసుడు ఒక ప్రచేతసుడు - భాగ

ద్రవిణుడు ధరుడి కొడుకు

ద్రవిరథుడు అంగ వంశపు రాజు దధి వాహనుడి కొడుకు దర్మరథుడి తండ్రి - అగ్ని

ద్రవిళుడు ఉగ్రసేనుడి భార్యను వలచిన రాక్షసుడు ఒకరోజీమె స్నానానికి వస్తే ఉగ్ర సేనుడి రూపంలో వచ్చి రమిస్తాడు వీరికి కంసుడు పుడతాడు ఇతడే ఆ రాక్షస కులాన్ని సంహరిస్తాడని ఈమె శపిస్తుంది - హరి

ద్రావిడులు . కాశీ బ్రాహ్మణులు - భార మారారు - - భార పర్వతం మీది తీర్థం ఫలితాన్నిస్తుంది

ద్రుపదుడు : పృషతుడు అసలు పేరు యజ్ఞసేనుడు రాజయ్యాడు ప్పుడు ద్రోణుడి స్నేహితుడు ఇతడి భార్య కోకిలాదేవి రాజైన తర్వాత ద్రోణుణ్ణి అవమానిస్తాడు ద్రోణుణ్ణి చంపగలిగిన పుత్రుడి కోసం అర్జునుడికి భార్యకాదగిన పుత్రిక కోసం పుత్ర కామేష్టి చేస్తాడు ధృష్టద్యుమ్నుడు ద్రౌపది పుడతారు మత్స్యయంత్రం ఏర్పాటు చేసి ద్రౌపదికి స్వయంవరం ప్రకటిస్తాడు చివరకు ద్రోణుడి చేతిలో మరణిస్తాడు - భార

ద్రుమసేనుడు 1 యుద్ధంలో కర్ణుడి కొడుకుతో పోరాడి అతడి చేతిలో మరణిస్తాడు - భార 2 క్షత్రియ రాజు గవిష్ఠుడి కొడుకు ధర్మరాజు చేతిలో మరణిస్తాడు - భార 3 కౌరవ పక్షపాతి ద్రుపదుడి కొడుకు ధృష్టద్యుమ్ను డితణ్ణి సంహరిస్తాడు

ద్రుముడు 1 ఒక రాజు - భార 2 శిబి ద్రుముడిగా జన్మించాడు - భార 3 కిన్నరుల (స్వర్గంలోని వాద్యగాళ్ళు) నాయకుడు కుబేరుడి ఆస్థానంలో ఉంటాడు - భార

ద్రుహ్యుడు శర్మిష్ఠ యయాతుల కొడుకు - భాగ

ద్రోణం ఔషధం చూ మృతసంజీవనం

ద్రోణ శర్మపదం ఒక పవిత్ర తీర్థం భార

ద్రోణుడు • 1 వసువుల్లలో ఒకడు ఇతణ్ణి ఇతడి భార్యని భూలోకంలో జన్మించమని బ్రహ్మ కోరతాడు విష్ణు సేవారతి తనకిస్తే పుడతానంటాడు - భాగ 2 ధర భర్త సంతానం కోసం తపస్సు చేసి విసిగి అగ్ని ప్రవేశం చేస్తాడు మరుసటి జన్మలో విష్ణువే

భార 2 లోహిత్య నదీతీర యశోదల్లు ఇక్కడ మాణిధరుడనే శాస్త్రి ఇతడి నివసిస్తుండేవాడు ఇడుడు వృతుడు

ద్వైపాయనుడు : జైమిని వీటిని ప్రశ్నించే తన సందేహాలు తీర్చుకుంటాడు - మార్క ... భరద్వాజుడి కొడుకు చిన్నపుడు ద్రుపదుడి స్నేహితుడు భార్య కృపి కొడుకు అశ్వత్థామ డబ్బుకోసం ద్రుపదుడి దగ్గరికి వెళ్ళి అవమానం పొందుతాడు కౌరవ పాండవ బాలకుల బంతులాటలో వారికి సాయం చేసి నందుకు భీష్ముడితణ్ని వారికి గురువుగా నియమిస్తారు పాండవుల్లో ఒకడైన అర్జునుడి ద్వారా ద్రుపదుడి మీద పగ తీర్చుకుంటాడు పాండవ పక్షపాతమున్నా కౌరవ పక్షాన పోరాడి అయిదు రోజులు సేనాధిపత్యం నిర్వహిస్తాడు కొడుకు అశ్వత్థామ మరణించాడన్న వార్తను ధర్మరాజు నోటివెంట విని అస్త్ర సన్యాసం చేస్తాడు ఆ సమయంలో ధృష్టద్యుమ్నుడితణ్ని వధిస్తాడు - భార

ద్రౌపది : పాంచాల రాజు ద్రుపదుడి కూతురు ఆకాశవాణి ఈమెను కృష్ణ అని పిలించింది మత్స్యయంత్రం ఏర్పాటు చేసి ఈమె స్వయం వరాన్ని ప్రకటిస్తాడు ద్రుపదుడు బ్రాహ్మణ వేషంలో ఉన్న అర్జునుడు మత్స్యయంత్రాన్ని ఛేదించి ఈమెను వరిస్తాడు పాండవులైదుగురికి భార్య అవుతుంది ధర్మరాజుకు ప్రతివింధ్యుణ్ని భీముడికి శ్రుతసేనుణ్ని అర్జునుడికి శ్రుతకీర్తిని నకులుడికి శతానీకుణ్ని సహదేవుడికి శ్రుతకర్ముణ్ని కంటుంది ధర్మజుడి రాజసూయయాగ సమయంలో దుర్యోధనుడి భంగపాటు చూసి నవ్వుతుంది ధర్మరాజీమెను జూదంలో పణంగా పెట్టి ఓడిపోతాడు దాన్ని అవకాశంగా తీసుకొని దుర్యోధనుడీమెను పరాభవిస్తాడు భర్తలతోబాటు అరణ్య అజ్ఞాత వాసాలు చేస్తుంది అజ్ఞాతవాస సమయంలో కీచకుడు ఈమెను పరాభవిస్తే ... దుశ్శాసనుడి రక్తంతో కురులను సంస్కరించుకొని ప్రతిజ్ఞ తీర్చుకుంటుంది చివరకు భర్తలతోబాటు స్వర్గం చేరుకుంటుంది పాంచాలి అనే పేరు కూడా ఉంది - భార లక్ష్మీ నీడ (ఛాయ) సీతను రావణుడు అపహరించక పూర్వం అగ్నిదేవు డామె నీడను సీతగా మార్చి అసలు సీతను దాచి పెడతాడు ఆ ఛాయే తపస్సు చేసి ద్రౌపదిగా పుట్టింది - బ్రవై పూర్వజన్మలో ఈమె ఇంద్రసేన - భార

ద్వయాక్షం భారతదేశంలోని ఒక రాజ్యం ఈ దేశపు రాజు ధర్మరాజుకు కానుకలిస్తాడు - భార

ద్వాదశభుజుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు - భార

ద్వాదశాక్షుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు - భార

ద్వాదశాదిత్యులు అదితి కశ్యపులకు పుట్టిన వారు అదితికి పుట్టారు కాబట్టి ఆదిత్యులయ్యారు వరుణుడు సూర్యుడు సహస్రాంశుడు ధాత తపనుడు సవితృడు గభస్తి రవి పర్జన్యుడు త్వష్ట మిత్రుడు విష్ణువు ద్వాదశాదిత్యులు - అగ్ని

ద్వాదశీవ్రతం : వివాహాన్ని దీపతసీ నిర్మాలించే ఒక వ్రతం దీన్ని ఫాల్గుణమాసంలో చేస్తారు ఒకి దేవతల్ని స్వర్గం నుంచి తోసేస్తాడు అదితి దీనికి విచారిస్తుంది కశ్యపుడీ వ్రతాన్ని ఆచరించమంటాడు ఆమె ఆచరిస్తుంది బాధ పోతుంది విష్ణువు వామనావతారమెత్తి ఒకిని పాతాళానికి తొక్కేస్తాడు అప్పట్నుంచీ ఇది పవిత్రమైంది - భాగ

ద్వాపరయుగం చతుర్యుగాలలో మూడోది ఈ సమయంలో విష్ణువు వ్యాసుడిగా అవతరించి వేదవిభజన చేస్తాడు

ద్వాపరుడు 1 కలి స్నేహితుడు చూ కలి 2 ద్వాపర యుగ దైవం

ద్వారక : కృష్ణుడి నగరం. రాక్షసుల బారి నుంచి తప్పించుకోడానికి కృష్ణుడు దీన్ని విశ్వకర్మ చేత సముద్ర మధ్యంలో నిర్మింప జేస్తాడు. - హరి. మధురాపుర జనులందరూ దీంట్లో ప్రవేశిస్తారు. దిక్పతుల్లో ఇంద్రుడు పారిజాతాన్ని, సుధర్మని; వరుణుడు గుర్రాన్ని, కుబేరుడు నవనిధుల్ని ఇస్తారు. - భాగ. ద్వారకనే ద్వారావతి,ద్వారవతి అనీ అంటారు.

ద్వారపాల పురం : భారతదేశంలోని పట్టణం. నకులుడు దీన్ని వశపరచుకుంటాడు. - భార.

ద్వారవతి : చూ. ద్వారక.

ద్వితుడు : బ్రాహ్మణుడు. ఏకతుడు, త్రితుడు ఇతడి సోదరులు. రాజు దగ్గర గోవులను దక్షిణగా తీసుకొని వీళ్ళందరూ వస్తున్నారు. ఏకాతుడూ, ద్వితుడూ, త్రితుణ్ణి మోసగించి గోవుల్ని అపహరిద్దా మనుకుంటారు. కానీ అతడు బావిలో పడిపోతాడు. అక్కడే యజ్ఞం చేసి దేవతల్ని ప్రత్యక్షం చేసుకుంటాడు. ఆ తీర్థానికి చమసోద్భేదన మని పేరు. - భార.

ద్వీమీఢుడు : పూరు వంశపు రాజు. ఇతడికి అజామీఢుడు పురుమీఢుడనే సోదరులున్నారు. - అగ్ని.

ద్విమూర్ధనుడు : హిరణ్యాక్షుడి కొడుకు. శంబర, శకుని, ద్విమూర్ధన, శంకు, ఆర్యులు హిరణ్యాక్షుడి కొడుకులు. - అగ్ని.

ద్విర్విమోచనుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

ద్వివిదుడు : వానరం. సుగ్రీవుడి మంత్రి. మైందుడి సోదరుడు. నరకాసురుడి స్నేహితుడు. నరకుణ్ణి కృష్ణుడు సంహరించాడన్న కోపంతో నగరాన్ని పాడుచేస్తుంటే బలరాము డితణ్ణి సంహరిస్తాడు. - భాగ.

ద్వైతం : 1. ఒక మతం. జీవాత్మ పరమాత్మలు వేరువేరని చెప్తుంది. జీవాత్మ సుకృతి, దుష్కృతి భేదాలతో రెండు రకాలు. ముక్తి కలగడానికి పంచభేద జ్ఞానం కావాలని చెప్తుంది. 1. జీవేశ్వర 2. జీవపరస్పర 3. జడజీవ. 4. జడేశ. 5. జడపరస్పరాలు పంచ భేద జ్ఞానాలు. దీని స్థాపకుడు మధ్వాచార్యుడైన ఆనంద తీర్థుడు. దీన్ని మధ్వ మతమని, దీని అనుయాయుల్ని మాధ్వులనీ అంటారు. 2. వనం. వనవాసకాలంలో పాండవులు కొన్నాళ్ళిక్కడ గడుపుతారు.

ద్వైతవనం : ఒక అరణ్యం. దీంట్లోనే పాండవులు కొంత కాలమున్నారు. - భార.

ద్వైధీభావం : ఆరు గుణాల్లో ఒకటి. మిగిలిన ఐదు సంధి, విగ్రహ, యాన, ఆసన, సంశ్రయాలు. సైన్యాన్ని రెండుగా విభజించడాన్ని ద్వైధీభావ మంటారు. - మనుస్మృతి.

ద్వైపాయనహ్రదం : కురుక్షేత్రంలోని ఒక సరస్సు. భారతయుద్ధం జరుగుతున్నప్పుడు దుర్యోధనుడు పారిపోయి ఇందులో దాక్కుంటాడు. - భార.

ద్వైపాయనుడు : వ్యాసుడి పేరు. చూ. వ్యాసుడు.



ధనకుడు : యయాతి వంశపు రాజు. భాగ.

ధనంజయుడు : 1. కద్రువ కొడుకు. భార. 2. అర్జునుడి పేరు.- భార. 3. వశిష్ఠ గోత్రంలోని బ్రాహ్మణుడు. వందమంది భార్యలు, వందమంది కొడుకులు ఉన్నారు. వీరిలో శాభాక/శలాక కొడుకు కరుణుడు. ఇతడో బ్రాహ్మణుడి శాపంవల్ల ఈగగా మారి సోదరుల చేతిలో మరణించి భార్య శుచిస్మిత/అరుంధతివల్ల తిరిగి బతుకుతాడు. తిరిగి వందేళ్ళ తర్వాత బంధువుల చేతిలో మరణించి దధీచి వల్ల తిరిగి బతకడమే కాక స్వస్వరూపాన్ని కూడా పొందుతాడు. - పద్మ.పురా.

ధనపాలుడు : అయోధ్యలో నివసించే వైశ్యుడు. సూర్యదేవాలయం నిర్మించి వేద పఠనానికి ఒక బ్రాహ్మణుణ్ని నియమిస్తాడు. ఇతడు మరణించి బ్రహ్మలోకం చేరుకుంటాడు. - భవిష్య.

ధనవర్ధనుడు : కృతయుగంలో పుష్కరద్వీపంలో నివసించిన వైశ్యుడు. వైశ్వదేవం పూర్తయింత ర్వాత ఒకసారి భోజనానికి కూర్చుంటే "అన్నం దేహి" అనే మాట వినిపిస్తుంది. లేచి వెళ్ళి చూస్తే ఎవరూ ఉండరు. మళ్ళీ వచ్చి అన్నం తింటాడు. ఒకసారి వదిలేసిన అన్నం తినడం వల్ల అతడి దేహం వంద ముక్కలవుతుంది. - భవిష్య.

ధనశర్మ : మధ్యదేశానికి చెందిన బ్రాహ్మణుడు. అడవిలో దర్భల కోసం వెళ్తే పిశాచాలు వెంటపడతాయి. "విష్ణువు మిమ్మల్ని రక్షించు గాక! నన్నేమీ చెయ్యవ"ద్దని అంటాడు. వాటిలో ఒకడైన పైశాఖుడు/కృతఘ్నుడు ఇతడి తండ్రే. అద్వైత మనే పిశాచం పూర్వ జన్మలో హరిధీ మడనే రాజు.- పద్మ.పు. ఇతడి వల్లే తర్వాత వాటికి పిశాచత్వం పోయి స్వర్గం వస్తుంది.

ధని : కపులనే రాక్షసుల దూత. - భార.

ధనుర్ధరుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

ధనుర్వేదం : భారతదేశంలోని యుద్ధాలమీది గ్రంథం. దీని మీది గౌరవంతో, ఆవశ్యకతతో దీన్ని వేదంగా పరిగణించారు. మధుసూదన సరస్వతి దీన్ని యజుర్వేదంలో భాగంగా పేర్కొన్నారు. ధనుర్వేదంలో యంత్రముఖ, పాణిముఖ, ముక్త సంధారిత, అముక్త, బాహుయుద్ధ అనే విభాగాలున్నాయి. దీన్ని బ్రాహ్మణులే నేర్వాలి. క్షత్రియ వైశ్యులే నేర్చుకోవాలి. శూద్రులు దీనికి అనర్హులు. - అగ్ని.

ధనువక్త్రుడు : సుబ్రహ్మణ్య స్వామి అనుచరుడు. - భార.

ధనుషుడు : ఒకరుషి. ఉపరిచర వసువు చేసిన యజ్ఞంలో ఇతడు పురోహితుడు. - భార.

ధనుసాక్షుడు : తపస్వి. ఇతర మునుల్ని తిట్టినందుకు మేధావి అనే వాణ్ని సంహరిస్తాడు. - భార.

ధనేశ్వరుడు : అవంతీ నగరంలోని బ్రాహ్మణుడు. పాపి. వర్తకం చేస్తూ మాహిష్మతీనగరానికి వెళ్తాడు. అక్కడ కార్తీక వ్రతాన్ని చూసి పాము కాటుతో మరణిస్తాడు. కానీ ఏ నరకంలోనూ అతడు బాధపడడు. నారదుడు కారణం చెప్పగానే యము డితణ్ని యక్షుడిగా చేసి కుబేరుడి దగ్గరకు పంపిస్తాడు. - పద్మ.పు.

ధన్య : దక్షుడి మనమరాలు. స్వధ కూతురు. విష్ణుమూర్తిని చూడటానికి వెళ్ళినప్పుడు సనత్కుమారుల్ని చూసి కూడా లేవదు. నరస్త్రీగా పుట్టమని వారు శపిస్తారు. జనకుడి భార్యగా ఉండే నీకు సీత కూతురవుతుంది. అప్పుడు శాప విమోచనమై స్వర్గానికి చేరుకుంటావని చెప్తారు. - శివ.

ధన్వంతరి : ఆయుర్వేదాచార్యుడు. ఒక దేవుడు. ఇతణ్ని అబ్జుడనీ అంటారు. క్షీరసాగర మథనంలో పుట్టాడు. ద్వాపరయుగంలో ధన్వుడి కొడుకుగా పుడతాడు. భరద్వాజుడికి శిష్యుడై ఆయుర్వేదం నేర్చుకుంటాడు. ఇతడే కాశీ రాజౌతాడు. ఇతడే దివోదాసుడు. ఇతడి కొడుకు కేతుమంతుడు. - బ్రహ్మ.

ధన్వుడు : ఒక కాశీరాజు. ఇతడి కొడుకు ధన్వంతరి. చూ. ధన్వంతరి.

ధమధముడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

ధర : ద్రోణుడి భార్య. భార్యాభర్త లిద్దరూ విష్ణుమూర్తి కోసం తపస్సు చేసి ఎంతకూ ప్రత్యక్షం కాకపోవడంతో అగ్ని ప్రవేశం చేస్తారు. తర్వాత జన్మలో యశోదా, నందులుగా పుడతారు. - బ్ర.వై.

ధరణి : బ్రహ్మ కూతురు. దక్షుడి భార్య.

వీళ్ళకు యాభై మంది కూతుళ్ళు, ఐదుగురు కొడుకులు పుడతారు. - భార.

ధరాత్రుడు : శుక్రుడి కొడుకు. - భార.

ధరాపాలుడు : రాజు. విదిశను పాలించాడు. వేతసీ వేత్రవతీ నదుల సంగమం దగ్గర పార్వతి శాపంవల్ల నక్కగా మారిన పారిషదుడు తపస్సు చెయ్యడం, అతడి దగ్గరకు దివ్య విమానం రావడం చూసి ఆ విమానం దిగిన చోట ఒక గుడి కట్టిస్తాడు. బ్రాహ్మణుల్ని పద్మపురాణం పఠించమంటాడు. తానే స్వయంగా పద్మ పురాణం చదివి మోక్షం పొందుతాడు. - పద్మ.పు.

ధరుడు : 1. అష్టవసువుల్లో మొదటి వాడు. ధూమ్రా, ప్రజాపతుల కొడుకు. భార్య కల్యాణి. ద్రవిణుడు, హుతహవ్యుడు, ప్రాణుడు, హవ్యవ హుడు, రమణుడు, శిశిరుడు ఇతడి కొడుకులు. - మత్స్య/భార. 2. ధర్మరాజు స్నేహితుడు.

ధర్మకీర్తి : చంద్రవంశపు రాజు. అధర్మ పాలన చేసేవాడు. వేటకు పోయి దారి తప్పి ఏకాదశీ వ్రతాన్ని చేసే వారిని చూసి తానూ చేస్తాడు. దాంతో పుణ్యలోకాలకు వెళ్తాడు. తర్వాతి జన్మలో భద్రశీలుడనే పేరుతో గాలవుడి కొడుకుగా పుడతాడు. - నారా.

ధర్మకేతువు : భార్గవ గోత్రానికి చెందిన రాజు. సుకేతువు కొడుకు. సత్యకేతువు తండ్రి. - భాగ.

ధర్మగుప్తుడు : 1. సత్యరథుడి కొడుకు. తల్లిదండ్రుల్ని పోగొట్టుకొని ఒక బ్రాహ్మణ స్త్రీకి దొరుకుతాడు. ఆమె తన కొడుకుతో బాటు పెంచుతుంది. ఇతడో రోజు చిత్రరథుడి కూతుర్ని చూసి మోహించి వివాహం చేసుకుంటాడు. చిత్రరథుడి సహాయంతో శత్రువు లాక్రమించిన రాజ్యాన్ని తిరిగి పొందుతాడు. ఇదంతా ప్రదోషకాలంలో సూర్యారాధన చెయ్యడం వల్ల జరిగింది. - బ్రహ్మ/స్కా. 2. చంద్రవంశపు రాజు. వేటకు పోయి దారి తప్పుతాడు. రాత్రి అడవిలోనే ఉండదల్చుకొని చెట్టెక్కి విశ్రమిస్తాడు. అప్పుడో సింహం తరుముతున్న ఎలుగుబంటి ఈ చెట్టె ఎక్కుతుంది. అది మనిద్దరం ఆపదలో ఉన్నాం కాబట్టి స్నేహితులం. కింద సింహముంది. దాన్నుంచి తప్పించుకోడానికి ఒకరు నిద్రించేటప్పుడు మరొకరు కాపలా కాద్దా మంటే ఇతడంగీకరించి నిద్రిస్తాడు. సింహం ఇతణ్ని కిందకు నెట్టమంటే ఎలుగుబంటి ఒప్పు కోదు. కానీ ఎలుగు నిద్రిస్తుండగా సింహం మాటవిని రాజు దాన్ని కిందకు తోస్తాడు. అది తప్పించుకొని ఇతణ్ని పిచ్చివాడివి కమ్మని శపిస్తుంది. చివరికి పుష్కరిణిలో స్నానం చేసి పిచ్చి పోగొట్టుకొంటాడు. - స్కంద.

ధర్మతీర్థం : 1. పవిత్రస్థలం. ఇక్కడి స్నానం పాపాలన్నిటిని పోగొడుతుంది. - భార. 2. పవిత్రస్థలం. ఇక్కడ స్నానంచేస్తే వాజపేయ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

ధర్మదత్తుడు : 1. కోసలదేశపు రాజు. భార్య నాగశ్రీ. వీరికూతురు తారాదత్త. ఈమె భర్త కళింగదత్తుడు/కళింగసేనుడు. వీరి కూతురు కళింగసేన. నాగశ్రీ, ధర్మదత్తులకు మాటల సందర్భంలో పూర్వ జన్మ జ్ఞప్తికి వస్తుంది. దాన్ని వ్యక్తీకరించిన వారు మరణి స్తారు. కానీ వీరిద్దరూ వారివారి పూర్వజన్మలు ఒకరి కొకరు తెలుపుకొని మరణిస్తారు. - కథాసరి. 2. కరవీర పట్టణంలో నివసించే బ్రాహ్మణుడు. ఒక రాక్షసి ఎదురుపడితే దాని మీదికి పూజాసామాగ్రిని విసిరివేస్తాడు. అప్పుడొక దళం తగలగానే పూర్వ విషయాలు గుర్తుకు తెచ్చుకొన్న రాక్షసి తన రాక్షసత్వం పోగొట్టమని ఇతణ్ని అర్థిస్తుంది. ఇతడు కార్తీక వ్రతం వల్ల తనకు వచ్చిన పుణ్యమంతా ధారపోస్తాడు. - పద్మ.పు. ఆ యిద్దరూ తరవాతి జన్మలో కైకేయీ దశరథులుగా పుడ్తారు. - ఆనంద.రామా.

ధర్మదుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

ధర్మధ్వజుడు : హంసధ్వజుడి కొడుకు. కృశధ్వజుడితడి సోదరుడు. భార్య మాధవి. కూతురు తులసి. - బ్ర.వై.

ధర్మనందనుడు : భార్గవ వంశపు రాజు.

ధర్మనేత్రుడు : 1. హైహయ వంశపు రాజు. హైహయుడి కొడుకు. కృతి తండ్రి. - బ్రహ్మాండ. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

ధర్మపక్షులు : పింగాక్షుడు, విరాటుడు, వృతుడు, సుముఖుడు, అనే పక్షులు. వీరి తల్లిదండ్రులు తార్క్షి, ద్రోణులు. వీటిని శమీకుడు పెంచుతాడు. ఇవి పూర్వజన్మలో సుకృశుడనే బ్రాహ్మణుడి కొడుకులు. తండ్రి ఇంద్రుడికి ఆహారం కమ్మంటే వీరు తిరస్కరిస్తారు. తండ్రి శాపం వల్ల ఇలా పుట్టారు. - మార్క.

ధర్మపాలుడు : దశరథుడి మంత్రి. సృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, రాష్ట్రవర్ధనుడు, అసకుడు, ధర్మపాలుడు, సుమంత్రుడు దశరథుడి మంత్రులు. - అగ్ని.

ధర్మప్రస్థం : పవిత్ర స్థలం. ధర్మరాజు నివాస స్థలం. ఇక్కడి నీటిని స్పృశిస్తేనే సర్వపాపాలూ నశిస్తాయి. - భార.

ధర్మబుద్ధి : చూ. మిత్రభేదం.

ధర్మభృతుడు : దండకారణ్యంలో ఉండే ముని. ఇతడు శ్రీరాముడికి పంచాప్సర సరస్సు గురించి దానిలోనుంచి వచ్చే గానధార గురించి వివరిస్తాడు. - రామా.

ధర్మరథుడు : 1. సగరుడి కొడుకుల్లో ఒకడు. కపిలుడి నుంచి తప్పించుకొని మిగిలాడు. - భార. 2. అంగరాజ వంశం వాడు. లోమపాదుడి ముత్తాత. ద్రవిరథుడి కొడుకు. - అగ్ని.

ధర్మరాజు : పాండురాజు మొదటి కొడుకు. ధర్ముడి అంశతో పుట్టాడు. ధృతి కలిగిన వాడవడంతో యుధిష్ఠిరుడని పిలిచారు. ధృతరాష్ట్రుడు వారణాశికి వెళ్ళమంటే సోదరులతో కలిసి వెళ్తాడు. అపాయాల్నుంచి బైటపడతాడు. శకునితో జూదమాడి సర్వం పోగొట్టుకొని అరణ్య, అజ్ఞాత వాసాలు చేస్తాడు. నహుష ప్రశ్నలకు సమాధానం చెప్పి భీముణ్ని విడిపిస్తాడు. యక్ష ప్రశ్నలకు సమాధానమిచ్చి సోదరుల్ని కాపాడతాడు. భీష్ముడి వల్ల సకలధర్మాలూ తెలుసుకొని కొన్నాళ్ల రాజ్యం చేసి స్వర్గానికి వెళ్తాడు. - భార.

ధర్మవతి : ధర్మదేవుడి భార్య. వీరి కూతురు ధర్మవ్రత. ఈమె బ్రహ్మ కొడుకు మరీచిని వివాహ మాడుతుంది.

ధర్మవర్ణుడు : కలియుగాంతంలో ఆనర్తదేశంలో నివసించిన బ్రాహ్మణుడు. పితరుల కోసం వివాహం చేసుకొని సంతానాన్ని కని గంధమాదన పర్వతం మీద తపస్సు చేసుకుంటాడు. - స్కంద.పురా.

ధర్మవ్యాధుడు : మిథిలానగరంలోని బోయ వాడు. కౌశికుడనే బ్రాహ్మణు డితడిదగ్గర ధర్మోపదేశం పొందాడు. అర్జునుడు ఇతడి కొడుకు. అర్జునుకి ఇతడి కూతురు. పూర్వ జన్మలో ఒక బ్రాహ్మణుడు. ధనుర్విద్యాపారంగతుడు. వేటకు పోయి మృగమనుకొని ఒక మునిని కొడతాడు. అతడి శాపంవల్ల ఇలా అయ్యాడు. - వరా/భార.

ధర్మవ్రత : ధర్ముడి కూతురు. మరీచి భార్య. భర్త నిద్రిస్తున్నప్పుడు సేవచేస్తుండగా బ్రహ్మ రావడం చూసి ఆతిథ్యమిచ్చి అతడి సేవ చేస్తూఉంటుంది. భర్త ఈమెను శిలగా మారమని శపిస్తే, ఈమె కోపించి శివుడిచే దగ్ధుడవు కమ్మని ప్రతిశాప మిస్తుంది. ఈమె దేవరూపిణీ అనే శిల అవుతుంది. దీన్నే బ్రహ్మ గయాసురుడి తలపై ఉంచుతాడు. - వాయు

ధర్మవ్రతుడు/ధర్మభృతుడు : దండకారణ్యంలోని ఒక ఋషి. రాముడికి పంచాప్సర సరస్సు కథ చెప్తాడు. - రామా.

ధర్మశర్మ : 1. కంజల మనే చిలకగా పుట్టిన బ్రాహ్మణుడు. పూర్వం విద్యాధరుడనే బ్రాహ్మణుడి కొడుకు. వ్యసన పరుడు. కానీ ఒక సిద్ధుడి దయవల్ల జ్ఞానోపదేశం పొంది తీర్థ యాత్రలు చేస్తూ దారిలో ఒక చిలుకను పెంచుతాడు. దాన్నో పిల్లి భక్షిస్తుంది. ఆ దుఃఖంలో మరణించి తానుకూడా చిలకగా పుడతాడు. కాని సిద్ధుడు చెప్పిన దాన్ని మర్చిపోడు.- పద్మ.పు. 2. చూ. శివశర్మ.

ధర్మసఖుడు : కేకయ వంశపురాజు. వందమంది భార్యలున్నా సంతానం ఉండదు. చివరకు సోదరుడి భార్యవల్ల సంతానం పొందుతాడు. వందమంది భార్యలూ బాధపడతారు. అప్పుడు మంత్రుల సలహాప్రకారం పుత్ర కామేష్టి చేస్తే ఒక్కొక్కళ్లకు ఒక్కొక్క కొడుకు పుడతారు. - స్కంద. పురా.

ధర్మసావర్ణి : పదకొండో మనువు. దక్షసావర్ణి కొడుకు. ఇతడి కొడుకు విష్ణుసావర్ణి. - బ్ర.వై.

ధర్మస్వుడు : బ్రాహ్మణుడు. గంగా నది నుంచి నీటిని తీసుకొనివస్తూ దారిలో ఒక దుష్టుడు ఎద్దు వల్ల మరణించడం చూసి జాలిపడి జలాన్ని అతడి మీద చల్లుతాడు. అతడు బతుకుతాడు. బ్రాహ్మణుడు గంగా జలానికున్న శక్తిని చూసి ఆశ్చర్యపడి అప్పట్నుంచి దాన్ని పూజిస్తాడు.

ధర్మాకరుడు : నీతిగల గృహస్థుడు. ఒకసారి ఒక రాజకుమారుడు తన భార్యను ఇతడికి అప్పగించి వెళ్తాడు. ఆరునెలల తర్వాత తిరిగి తీసుకుంటాడు. ప్రజలు ధర్మాకరుణ్ని అనుమానిస్తారు. అత డగ్నిప్రవేశం చేసి బైటికివస్తాడు. అతణ్ని అవమానించిన వారికి కుష్ఠు రోగం వస్తుంది. - పద్మ. పు.

ధర్మాంగదుడు : పూర్వజన్మ సంస్కారం వల్ల విష్ణుభక్తుడుగా మారిన బ్రాహ్మణుడు. సంధ్యావళి, రుక్మాంగదుల కొడుకు. రుక్మాంగదుడు రుతధ్వజుడి కొడుకు. ధర్మాంగదుడు వైకుంఠానికి వెళ్ళి సోమశర్మ కొడుకు సువ్రతుడుగా పుట్టి వందేళ్ళు తపస్సు చేసి వైకుంఠానికి వెళ్ళి కాశ్యపుడి ఇంట్లో జన్మించి మళ్ళీ వైకుంఠానికి వెళ్తాడు. - పద్మ.పు.

ధర్మాయువు : పూరు వంశపురాజు. తండ్రి రౌద్రాశ్వుడు. తల్లి మిశ్రకేశి. - భార.

ధర్మారణ్యం : పవిత్రస్థలం. ఈ అరణ్యంలో ప్రవేశించగానే పాపవిముక్తు లౌతారు. ఒకప్పుడిది అసూతరజసు డనే రాజు రాజధాని.

ధర్మారణ్యుడు : ఒక బ్రాహ్మణుడు. సంసారాన్ని నడపడానికే జీవితాన్ని వెచ్చిస్తాడు. స్వర్గం చేరడానికి ఆలోచిస్తూ నాగలోకం వెళ్తాడు. అక్కడ పద్మనాభుణ్ని స్వర్గానికి వెళ్లే మార్గం చెప్పమంటాడు. అతడి సలహా ప్రకారం కొన్నాళ్లు చ్యవనాశ్రమంలో తపస్సు చేస్తాడు. - భార.

ధర్ముడు : ఒక మనువు. బ్రహ్మ దక్షిణ స్తనం నుంచి పుట్టాడు. ఇతడు ధరణి కూతుళ్లైన కీర్తి, లక్ష్మి, ధృతి, మేధ, లజ్జ మొదలైన వాళ్లను వివాహం చేసుకున్నాడు. శముడు, కాముడు, హరుడు ఇతడి కొడుకులు. - భార.

ధవళగిరి : దీన్నే శ్వేతపర్వతమనీ అంటారు. అర్జును డోసారి ఇక్కడ విశ్రమించాడు.-భార

ధవళాంగుడు : ఒక ముని. రాక్షస మాయలకు ప్రతీకారం చేసే విద్యను కైకేయికి నేర్పుతాడు. - రామా.

ధాత : 1. ద్వాదశాదిత్యులలో ఒకరు. ఖాండవ దహన సమయంలో కృష్ణార్జునులకు వ్యతిరేకంగా పోరాడిన దేవతల్లో ఇతడూ ఉన్నాడు. సుబ్రహ్మణ్య స్వామికి ఐదుగురు అనుచరుల్ని ఇచ్చాడు. - భార. 2. ఖ్యాతి భృగువుల కొడుకు. విధాత సోదరుడు. ఇతడి సోదరి లక్ష్మి. మేరువు కూతురు. ఆయతి ఇతడి భార్య.- బ్రహ్మ.

ధాతకి : పుష్కరద్వీప రాజైన సవనుడి కొడుకు. ఇతణ్ని బట్టే పుష్కరద్వీపానికి ధాతకీఖండ మనే పేరువచ్చింది. - బ్రహ్మ.

ధాత్రిక : ద్రౌపది పరిచారిక. వనవాస కాలంలో కూడా ద్రౌపది వెంటే ఉండేది. సైంధవుడు ద్రౌపదిని బలాత్కరింపబోవడాన్ని పాండవులకు తెలియజేస్తుంది. ఈమెనే ధాత్రేయిక అని కూడా అంటారు.

ధాత్రేయిక : కామ్యక వనంలో ద్రౌపది పరిచారిక. జయద్రథుడు ద్రౌపదిని తీసుకవెళ్తున్నాడన్న వార్తను పాండవులకు చెప్పిందీమే. - భార. చూ. ధాత్రిక .

ధాన్యమాలి : ఈశ్వరు డిచ్చిన వాహనంతో సర్వలోకాలూ సంచరించే దివ్యాంగన. శాండిల్య డీమెను మోహిస్తాడు. రజస్వలను కాబట్టి స్నానానంతరం వస్తానంటుంది. స్నానం కాగానే రావణు డీమెను మోహించి రమిస్తాడు. వీరికి అతికాయుడు పుడతాడు. శాండిల్య డీమెను మొసలిగా మారమని శపించి రామకార్యం నిమిత్తం వెళ్లే హనుమంతుడు నిన్ను తన్నిన పుడు శాపవిమోచన మౌతుందని చెప్తాడు. - రామా.

ధాన్యమాలిని : అశోకవనం కింద సీతకు కావలి ఉన్న రాక్షస స్త్రీలలో ఒకతె. రావణుడు సీతను బలవంతపెడుతుంటే 'ఇష్టం లేని దాంతో ఎందుకు? నాతో రమించరాదా' అంటుంది. - రామా.

ధాముడు : ఋషి. - భార.

ధార : పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే దుఃఖం నశిస్తుంది. - భార.

ధారణ : రాజయోగ సాధనలో ఒకటి. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులు రాజయోగ సాధనలోని భాగాలు.

ధారణుడు : 1. చంద్రవత్సుడి వంశంలో పుట్టిన రాజు. - భార. 2 కశ్యపుడి వంశంలోని సర్పం. - భార.

ధారాపురం : విదర్భ దేశంలో భోజుడి కాలంలో రాజధానిగా ఉన్న పట్టణం.

ధారిణి : స్వాహాదేవికి, పితృగణానికి పుట్టిన కూతురు. ఈమె సోదరి మేన. ఇద్దరూ వేదాలకు వ్యాఖ్యానం చెప్పారు. - విష్ణు.

ధారేశ్వరి : జంబూద్వీపంలో నివసించే దేవత. ఈమె పార్వతి మరో రూపం. - దే.భా.

ధార్ష్టవంశం : 1. ఇక్ష్వాకు వంశంలోని ఒక తెగ. ఇది ఇక్ష్వాకు సోదరుడైన ధృష్టుడి నుంచి మొదలైంది. - దే.భా. 2. వైవస్వత మనువు కొడుకైన ధృష్టుడి వల్ల కలిగిన వంశం.

ధిషణ : హవిర్ధానుడి భార్య. ఈమె అగ్నినుంచి పుట్టింది. వీరికి ఆరుగురు కొడుకులున్నారు. ప్రాచీనబర్హి, శుక్రుడు, గయుడు, కృష్ణుడు, వ్రజుడు, అజినుడు అనే వాళ్లు. - అగ్ని.

ధీమంతుడు : ఊర్వశీ పురూరవుల రెండో కొడుకు. - భార.

ధీరథి : బ్రాహ్మణుడు. శివభక్తుడు. కాశీలో నివసించేవాడు. పూర్వజన్మలో హంస. భగవద్గీతాపఠనంవల్ల స్వర్గం పొందాడు. - పద్మ. పు.

ధీరోష్ణి : శ్రాద్ధానికి సంబంధించిన దేవుడు. - భార.

ధుంధుకారి : ఆత్మదేవుడనే బ్రాహ్మణుడి భార్య చెల్లెలి కొడుకు. చూ. గోకర్ణం.

ధుంధుమారుడు : 1. బృహదశ్వుడి కొడుకు. ఇతడి పేరు కువలయాశ్వుడు. ధుంధువనే రాక్షసుణ్ణి చంపడంతో ఈ పేరొచ్చింది. - భాగ. 2. ఒక హైహయ రాజు. మృగమనుకొని ముని కొడుకును చంపుతాడు. కానీ సజీవం కారణంగా బతుకుతాడు.

ధుంధుమూకుడు : క్రూరుడైన రాజు. భార్య వైశాల్య. ఇతడో శూద్రుడి చేతిలో భార్యతోసహ మరణిస్తాడు. - లింగ. పురా.

ధుంధురుడు : రాక్షసుడు. చిలుక రూపంలో

కశ్యపుడి ఇంటికి వెళ్ళి గణపతిని సంహరి ద్దామనుకొని అతడి చేతిలో మరణిస్తాడు - గణేశ పురాణం

ధుంధురి : చూ గోకర్ణం

ధుంధువు : మధుకైటభుల్లోని మధువు కొడుకు ఉత్తంకుడి మున్యాశ్రమ సమీపంలోని ఉజ్జపాలకమనే ఎడారిలో ఉంటూ తపోభంగం చేస్తున్న ఇతణ్ణి కువలాశ్వుడు సంహరిస్తాడు

ధురంధరం : భారతవర్షంలోని ఒక దేశం - భార

ధుర్యచిత్తుడు : యయాతి వంశం వాడు మరుత్తనే పేరున్న వాడు దుష్యంతుణ్ణి పెంచాడు

ధూతపాప : పంచనదాల్లో ఒకటి వేదశిరుడికి ఒక అప్సరస కనబడగానే రేతః పతన మౌతుంది అందులోంచి పుత్రిక పుడుతుంది ఆమే ధూతపాప బ్రహ్మ వరం కోరుకోమంటే నన్ను అన్నిటికన్నా పవిత్రమైన దానిగా చెయ్యమంటుంది ధర్ముడు ఒలవంతం చెయ్యబోతే నదివి కమ్మని శపిస్తుంది ధర్ము డీమెకు శిల అవ్వేట్లు శాప మిస్తాడు ఈ విషయం తండ్రికి చెప్తుంది. ఆమె చంద్రకాంత శిల అవుతుంది ధర్ముణ్ణే వివాహమాడుతుంది - కాశీ

ధూమపాల . ఒక నది - భార

ధూమపులు ఒక గణంగా ఏర్పడిన పితరులు దక్షయజ్ఞసమయంలో కనిపిస్తారు - భార

ధూమాది మార్గం . కర్మఠులు పితృలోకానికి పోయే మార్గం పుణ్యక్షయానంతరం వీళ్లకు పునర్జన్మ ఉంటుంది వీళ్లకు వీళ్లు చేసే అగ్నిహోత్ర ధూమం ద్వారా ఈ లోకం వస్తుంది కాబట్టే దీనికీ పేరువచ్చింది.

ధూమావతి : పవిత్ర స్థలం ఇక్కడ మూడు రోజులు ఉపవాసముంటే కోరికలు తీరుతాయి - భార

ధూమిని . అజామీఢుడి భార్య వీరి కొడుకు ఋక్షుడు - భార

ధూమోర్ణ : 1 యముడి భార్య - భార 2 మార్కండేయుడి భార్య - భార

ధూమ్ర : 1 మార్కండేయుడి భార్య ఈమె కొడుకు వేదశిరుడు - బ్రహ్మ/మార్క 2 దేవుడి కొడుకైన ప్రజాపతి భార్య ఈమె కొడుకు ధరుడు ధూమ్రావతి అన్నా ఈమే - భార

ధూమ్రకేతువు : భరతుడి కొడుకుల్లో ఒకరు 2 తృణబిందుని కొడుకు.

ధూమ్రకేశుడు : పృథుని కొడుకుల్లో ఒకరు.

ధూమ్రలోచనుడు : శుంభనిశుంభుల సేనాపతి కౌశికను బలవంతంగా తీసుకు రమ్మని శుంభు డితణ్ణి పంపుతాడు. ఆమె వీణ్ణి వధిస్తుంది - మార్క

ధూమ్రాక్షుడు : 1 సుమాలి కొడుకు. హనుమంతుడితో యుద్ధం చేసి మరణిస్తాడు. - రామా 2 తృణబిందుడి వంశం వాడైన హేమచంద్రుడి కొడుకు. ఇతడి కొడుకు సహదేవుడు -భాగ.3.రావణుడి మంత్రి

ధూమ్రావతి : చూ ధూమ్ర

ధూమ్రాశ్వుడు 1 సుదేవుడి స్నేహితుడైన నలుడి తండ్రి - మార్క 2 ఇక్ష్వాకు వంశపు రాజు సుచంద్రుడి కొడుకు సంజయుడి తండ్రి - రామా

ధూమ్రుడు : 1 సుబ్రహ్మణ్యస్వామి యోధుడు - భార 2 ఋషి ఇంద్రుడి సభలో ముఖ్యుడు - భార

ధూర్తకం : కౌరవ వంశంలో జన్మించిన సర్పం సర్పయాగ సమయంలో మరణిస్తుంది. - భార

ధూర్తుడు : ఒక రాజు - భార

ధృతకేతువు : 1 రోహితుని కొడుకు 2. భృగు వంశపు రాజు 3 సన్నతి వంశంవాడైన సుకుమారుడి కొడుకు.

ధృతదేవి : దేవకుడి కూతురు వసుదేవుడి భార్య వీరికొడుకు విప్రష్టుడు - భాగ

ధృతరాష్ట్రి : తామ్ర కశ్యపుల కూతురు ఈమెనుంచే హంసలు ఎర్ర బాతులు ఉద్భవించాయి - వా.రామా

ధృతరాష్ట్రుడు : 1 కౌరవుల తండ్రి విచిత్రవీర్యుడి కొడుకు పూర్వం హంసుడనే గంధర్వ రాజు సుబలుడి కూతురు గాంధారిని వివాహమాడతాడు. ఈమె చెల్లెళ్ల ఇంకో పదమందిని కూడా వివాహమాడతాడు పాండవుల్ని అయిష్టంతోనే వారణాశి పంపిస్తాడు. పుత్రప్రేమవల్ల దుర్యోధను డెన్ని అకృత్యాలు చేసినా మౌనంగా ఉంటాడు. కొడుకు తొడలు విరగ్గొట్టాడన్న కోపంతో భీముణ్ని నలిపివేయ బోయి ఇనప విగ్రహాన్ని పిండి చేస్తాడు. తపోవనానికి పోయి తర్వాత ఇంద్రలోకానికెళ్లాడు. ఇతడికి అంబికేయుడనే పేరుకూడా ఉంది - భార 2 కద్రువ కొడుకు ఉగ్రవాహను డితణ్ని ఓడిస్తాడు - జైమి 3. తామ్ర కశ్యపులకు పుట్టిన పక్షి 4 జనమేజయుడి కొడుకు - భార

ధృతవతి/ఘృతవతి : ప్రసిద్ధమైన నది - భార

ధృతవర్మ : సువర్మ కేతువర్మల సోదరుడు. రాజసూయ యాగాశ్వాన్ని పట్టుకొని అర్జునుడి చేతిలో ఓడిపోతాడు. - భార

ధృతవ్రతుడు : 1 యయాతి వంశపు రాజు 2 పూరు వంశం వాడైన ధృతి కొడుకు

ధృతసేనుడు : కౌరవుల పక్షాన పోరిన రాజు - భాగ

ధృతి : ధరణి దక్షుల కూతురు ధర్మదేవుడి భార్యల్లో ఒకతె మాద్రే ధృతిగా జన్మించింది వీరి కొడుకు నియముడు - విష్ణు

ధృతిమంతం : కుశద్వీపంలోని ఒక దేశం - భాగ

ధృతిమానుడు/ధృతిమంతుడు : 1 యయాతి వంశపురాజు - భాగ 2 చూ ధృష్ట బుద్ధి

ధృతుడు : 1 మిథిలాపతి అజుడి తండ్రి. 2.గాంధారుడి పౌత్రుడు

ధ్రువకుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు - భార

ధ్రువరత్నుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు - భార

ధృష్టకర్ముడు : యయాతి వంశపురాజు - భాగ

ధృష్టకేతువు : 1 ఒక రాక్షసుడు - భార 2 ధృష్టద్యుమ్నుడి కొడుకు 3 చేది దేశాధిపతి శిశుపాలుడి కొడుకు పాండవులకు స్నేహితుడు. అక్షౌహిణీ నాయకుడు భారత యుద్ధంలో మరణించాడు - భార

ధృష్టద్యుమ్నుడు : ద్రుపదుడి కొడుకు ద్రౌపది సోదరుడు. ద్రోణుణ్ని సంహరించగల కొడుకు కోసం తపస్సు చేస్తే ద్రుపదుడికి ఇతడు పుడతాడు యుద్ధంలో కౌరవులనేకుల్ని సంహరిస్తాడు. చివరకు ప్రాణం లేని ద్రోణుడి శరీరాన్నుంచి తలను ఖండిస్తాడు ఈ కోపంతో అశ్వత్థామ రాత్రిపూట ఇతణ్ని సంహరిస్తాడు ధృష్టద్యుమ్నుడి కొడుకు ధృతకేతువు - భార

ధృష్టబుద్ధి : వైశాఖ వ్రతం చేసి స్వర్గం పొందిన వైశ్యుడు. సరస్వతీ నదీ తీరంలోని భద్రావతీ దేశంలో నివసించే వాడు. ధృతిమంతుడాదేశపురాజు మొదట్లో ఇతడు తిరుగుబోతు కాని కౌండిన్యుడనే ముని ఆశీస్సుల వల్ల స్వర్గాన్ని పొందుతాడు. - పద్మ పు.

ధృష్టవర్ముడు : యదువంశం వాడు అక్రూరుడి తమ్ముడు.

ధృష్టి : దశరథుడి ఎనిమిది మంది మంత్రుల్లో ఒకరు - వా.రామా

ధృష్టుడు : వైవస్వత మనువు కొడుకు. - భాగ.

ధృష్ణుడు : 1. వైవస్వత మనువు రెండో కొడుకు. - భార. 2. ప్రజాపతి. కవి కొడుకు. వేదాభ్యాస విపునుడు. - భార.

ధేనుకం : ఒక దేశం. - భార.

ధేనుకాశ్రమం : పవిత్రస్థలం. యముడు మావ వరూపంలో కొన్నాళ్లిక్కడ తపస్సు చేస్తాడు. - భార.

ధేనుకాసురుడు/ధేనుకుడు : గాడిద రూపంలో ఉన్న రాక్షసుడు. తాళ వనంలో ఉండేవాడు. కంసుడి అనుచరుడు. బలరామ కృష్ణులితణ్నే సంహరిస్తారు. గాడిద రూపంలో ఉన్నాడు. కాబట్టి గార్ధభాసురుడనే పేరు కూడా ఉంది. - భాగ.

ధేనుతీర్థం : పవిత్రస్థలం. ఇక్కడ తిలదానం చేస్తే సర్వపాపాలు పోతాయి. - భార.

ధేనుమతి : దేవద్యుమ్నుడి భార్య. - భాగ.

ధేనువు : చూ.సురభి.

ధౌతమూలకుడు : ఒక రాజు. - భార.

ధౌమ్యుడు : 1. అంగారపర్ణుడి సలహా మీద పాండవు లితణ్నే తమ పురోహితుడుగా ఉండమంటే ఇత దంగీకరిస్తాడు. అరణ్యవాస సమయంలో కూడా ఇతడు వారితోనే ఉంటాడు. దేవలుడి సోదరుడు. 2. ఉపమన్యువు సోదరుడు, గురువు. ద్యుమత్సేను డితడి స్నేహితుడు. 3. ఒక రుషి. భీష్మణ్నే అంపశయ్య మీద ఉన్నప్పుడు పరామర్శించాడు. - భార.

ధ్యానం : ధ్యానం వల్ల మోక్షం (స్వర్గం) వస్తుందని భారతీయులు విశ్వసిస్తారు. ధ్యాత, ధ్యానం, ధ్యేయం, ధ్యాన ప్రయోజన మనేవి దీంట్లో ప్రధానాంశాలు. - అగ్ని.

ధ్వజవతి : సూర్యుడి ఆజ్ఞ ప్రకారం ఆకాశంలో నివసించే హరిమేధు డనే రుషి కూతురు. - భార.

ధ్వజిని : ఒక దేశం. - భార.

ధ్వని : అష్టవసువుల్లో ఒకడైన ఆపుడి కొడుకు. ఇతడికి నలుగురు కొడుకులు. - విష్ణు.

ధ్వన్యుడు : ఒక రాజు. లక్ష్మణుడి కొడుకు

ధ్వసంతి : రుగ్వేదకాలంలోని రుషి. అశ్వినీ దేవత లితణ్నే ఆపదనుంచి కాపాడతారు. - రుగ్వేదం.

ధ్రువసంధి : 1. పుష్యుడి కొడుకు. ఇతడి కొడుకు సుదర్శనుడు. - భాగ. 2. చూ. ధ్రువసింధువు.

ధ్రువసింధువు : కోసల దేశపు రాజు. ధ్రువ సంధి అనీ అంటారు. మనోరమా, లీలావతులు భార్యలు. మనోరమకు సుదర్శనుడు, లీలావతికి శత్రుజిత్తు పుడతారు. ఇతడు మరణించిం తర్వాత లీలావతి తండ్రి యుధాజిత్తు మనో రమా సుదర్శనుల్ని వెళ్లగొట్టి శత్రుజిత్తును రాజును చేస్తాడు. కానీ కాళికామాత అనుగ్రహం వల్ల ధ్రువసింధువు స్నేహితుడు నిషాదుడి సహాయం వల్ల, మంత్రి విదల్లుడి సహాయం తోనూ సుదర్శనుడి రాజ్యం చేజిక్కించుకొని, శశికళని వివాహమాడి చాలా కాలం రాజ్యం పరిపాలిస్తాడు. - దే.భా.

ధ్రువసేన : భరతుడి కొడుకైన సుమతి భార్య. - భాగ.

ధ్రువుడు : 1. నహుషుడి కొడుకు. యయాతి సోదరుడు. - భార. 2. యమసభలోని రాజు.- భార. 3. కౌరవ పక్షాన పోరిన యోధుడు. భీముడితణ్ని సంహరిస్తాడు.- భార. 4. ధర్మరాజు పక్షానున్న ఒక రాజు. - భార. 5. ధూమ్ర, ధర్మదేవుల కొడుకు. అష్టవసువులలో ఒకడు. - భార. 6. సునీతి, ఉత్తానపాదుల కొడుకు. తండ్రి తొడమీద కూర్చుంటే సవతి తల్లి సురుచి లేవగొడ్తుంది. ఇతడు కోపం వచ్చి అడవికి పోయి తపస్సు చేసి విష్ణుమూర్తి

దగ్గర వరాలు సంపాదించి ఇంటికి వస్తాడు తండ్రి ఇతడికే రాజ్య మిస్తాడు ఇరవై ఆరువేల సంవత్సరాలు పరిపాలిస్తాడు భార్య ధన్య కొడుకు శిష్టుడు – భాగ/మత్స్య/హరి/విష్ణు పురాణాలు కల్పాంతం వరకు ఇతడు నక్షత్రంగా ప్రకాశిస్తుంటాడు



నకులం : ధర్మరాజు అశ్వమేధాన్ని గొప్పగా చేస్తాడు ఒక్కడికో నకులం (ముంగిస) వచ్చి ఇది సక్తుప్రస్థుడి యాగంతో ఎక్కడ సరిపోలుతుంది? అంటుంది అక్కడి బ్రాహ్మణుల కోరిక మేరకు సక్తుప్రస్థుడి యజ్ఞకథ చెప్తుంది అప్పుడు దీనికి శాపవిమోచన మౌతుంది

నకులుడు : పాండురాజు ఆజ్ఞప్రకారం మాద్రికీ అశ్వినులకూ పుట్టిన కొడుకు ఇతడి భార్య (ద్రౌపది కాక) కరేణుక/రేణుమతి వీరి కొడుకు నిరమిత్రుడు ద్రౌపదీనకులుల కొడుకు శతానీకుడు అజ్ఞాతవాసంలో ఇతడి పేరు తామ్రగంధి గుర్రాల్ని నడపడంలో నేర్పుంది సౌందర్యవంతుణ్నన్న గర్వం కొంచెముంది భారతయుద్ధంలో కర్ణుడి కొడుకుల్ని చాలామందిని చంపుతాడు – భార

నక్తుడు . రెండో పృథువు కొడుకు

నక్షత్రకల్పం అథర్వవేదంలో ఒక భాగం ముంజకేశుడు అథర్వవేదాన్ని ఐదుభాగాలుగా విభజించాడు నక్షత్రకల్పంలో నక్షత్రారాధన గురించి ఉంటుంది – విష్ణు

నక్షత్రకుడు . విశ్వామిత్రుడి శిష్యుడు గురువు ఆజ్ఞ ప్రకారం హరిశ్చంద్రుడి వెంట వెళ్ళి ఇతడిచేత అబద్ధం ఆడించడానికి సకల ప్రయత్నాలూ చేస్తాడు విఫలు డౌతాడు ఇతడే హరిశ్చంద్రుణ్ని ఒక మాలవాడి కమ్ముతాడు – మార్క

నక్షత్రయోగం · ఒక్కో నక్షత్రం ఉన్న రోజున దానికి సంబంధించిన దానం ఇవ్వడంవల్ల ప్రత్యేక ప్రయోజనం లభిస్తుంది దీన్నే నక్షత్రయోగం అంటారు ఇట్లా 27 నక్షత్రాలకూ ప్రత్యేక దానాలున్నాయి

నక్షుడు : ఆకూతి పృథుసేనల కొడుకు భార్య ధృతి కొడుకు గయుడు – భాగ

నగరం : పూర్వం నగరనిర్మాణానికి నియమాలుండేవి ఒక యోజనం లేదా దాంట్లో సగం స్థలాన్ని ఎన్నుకోవాలి నిర్మాణ పథకానికి ముందు వాస్తుదేవుణ్ని పూజించాలి నగరానికి నాలుగుదిక్కులా నాలుగు ద్వారాలుంచాలి ప్రధాన ద్వారాలు ఏనుగులు కూడా వెళ్ళేంత విశాలంగా ఉండాలి ఒక్కో కులం వాళ్ళు నిర్దిష్ట ప్రదేశంలోనే ఉండాలి శ్మశానం దక్షిణాన ఉండాలి ఇదే విధానం గ్రామాలకు కూడా వర్తిస్తుంది – అగ్ని

నగ్నజిత్తు 1 కోసలదేశపురాజు ఇతడి కూతురు నాగ్నజితి ఇతడి రాజ్యంలో ఆడే యోలుగా ఉన్న వాడికొమ్ములున్న ఏడు ఎద్దుల్ని శ్రీకృష్ణు డోడించి నాగ్నజితిని వివాహమాడతాడు – భాగ 2 క్షత్రియ రాజు ఇషుపాదుడనే రాక్షసుడి అంశవల్ల జన్మించాడు ఇతడు గాంధారదేశపు రాజు కర్ణుడిచేతిలో మరణిస్తాడు – భార 3 ప్రహ్లాదుడి శిష్యుడు రాక్షసుడు తర్వాత జన్మలో సుబలుడనే రాజుగా పుడతాడు – భార

నచికేతుడు · చూ నాచికేతుడు

నచినం · ఒక దేశంలోని ఒక ప్రాంతం – భార

నడాగిరి : వివేచనాశక్తి ఉన్న ఏనుగు కథాసరిత్సాగరంలో దీని ప్రస్తావన అనేకచోట్ల వస్తుంది

నదీజుడు : రాజు భారతయుద్ధంలో పాల్గొనమని పాండవు లితణ్ని ఆహ్వానిస్తారు –భార

నద్వల : 1 చాక్షుషమనువు భార్య – అగ్ని

2 వైరాజ ప్రజాపతి కూతురు - విష్ణు

ననగాథుడు యయాతి వంశంలోని రాజు - భాగ

నంద 1 పార్షుడి భార్య ధర్మదేవుడి కోడలు 2 సాలపోతకుడనే సర్పరాజు కూతురు తండ్రి బహాళ అనే ఆమెను తల్లికి సవతిగా తీసుకురావడం చూసి ఆమెను దాచిపెడుతుంది తండ్రి మూగదానివి కమ్మని శపిస్తాడు సుశర్మ ఆమె మూగతనాన్ని పోగొడతాడు - మార్క 3 ఒక నది

నందకం 1 ఒక వాద్యం ధర్మరాజు కేత నాన్ని ఎగరేసేటపుడు నందక ఉపనందకాలనే ఈ వాద్యాల్ని మోగిస్తారు - భార 2 మహావిష్ణువు ఖడ్గం - అగ్ని

నందగోపుడు శ్రీకృష్ణుడి పెంపుడు తండ్రి పూర్వజన్మలో ఇతడు శ్రీకరుడనే వాడు శివభక్తుడు శ్రీకృష్ణుణ్ని చూడటానికి వరుణుడు ఇతణ్ని తనలోకానికి తీసకెళ్తాడు శ్రీకృష్ణుడు వెళ్ళి తండ్రిని విడిపిస్తాడు - భాగ

నందనం ఇంద్రుడి ఉద్యానవనం

నందభద్రుడు సతిపరుడైన వైశ్యుడు కపిలే శ్వరుడి దయవల్ల వృద్ధాప్యంలో ఒక కొడుకు పుడతాడు కానీ కొడుకు పెళ్ళికాగానే మరణి స్తాడు దాంతో వైరాగ్యభావన ఎక్కువై ఇతడు శివుణ్నీ సూర్యుణ్నీ ఆరాధించి స్వర్గానికి వెళ్తాడు - స్కంద

నందాశ్రమం పవిత్రస్థలం అంబ తపస్సు చేసిందిక్కడే - భార

నంది దేవగంధర్వుడు 2 శివానుచ రుల్లో ఒకడు నందికేశ్వరుడనీ అంటారు 3 శిలాదుడి కొడుకు ఇతడి భార్య సుయశ ఆమె వానరుల వల్ల రావణవంశం నాశన మౌతుందని రావణుణ్ని శపిస్తుంది - శివ/ఉరా

నందికుండం పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేస్తే భ్రూణహత్యవల్ల కలిగిన పాపం పోతుంది భార

నందికేశ్వరుడు ఇతడే నంది చూ నంది

నందిగ్రామం శ్రీరాముడరణ్యవాసం చేస్తు న్నప్పుడు భరతుడు నివసించిన గ్రామం ఇది అయోధ్యకు 14 మైళ్ళ దూరంలో ఉంది - వా రామా

నందిదుర్గం ఒక కొండ దీనికి దగ్గరుండే ఊరుని ఈ పేరుతో పిలుస్తారు మైసూరు సీమలో ఉంది ఇక్కడే క్షీర ఉత్తర పినాకిని నదులు పుడుతున్నాయి

నందిని వశిష్ఠుడి హోమధేనువు సురభి కశ్యపుల కూతురు దీన్ని వసువు లొకసారి దొంగిలిస్తారు దిలీపుడు దీన్ని సేవించి సంతానాన్ని పొందుతాడు - భాగ 2 పవిత్ర స్థలం ఇక్కడో బావి ఉంది దీంట్లో స్నానం చేసినవారికి నరమేధయజ్ఞఫలితం కలుగుతుంది

నందివర్ధనుడు 1 ప్రద్యోతనుడి కొడుకు వీరి వంశంలో చివరి వాడైన శిశునాగుడు ఇతడి తర్వాత పరిపాలన చేశాడు - భాగ 2 సూర్యవంశపు రాజు వీరధుడి కొడుకు సుకేతుని తండ్రి - భాగ 3 శిశునాగ వంశంవాడైన అజయుడి కొడుకు ఇతడి తర్వాత మహానంది రాజ్యం పరిపాలించాడు - భాగ

నందివేగం భారతదేశంలోని క్షత్రియ వంశం శముడు పుట్టం దీవంశంలోనే - భార

నందిసేనుడు బ్రహ్మ సుబ్రహ్మణ్యుడి కిచ్చిన నలుగురు అనుచరుల్లో ఒకడు లోహితాక్షుడు ఘంటాకర్ణుడు కుముదమాలి మిగిలినవాళ్ళు - భార

నందీశ్వరుడు చూ నందికేశ్వరుడు

నందుడు 1 ధృతరాష్ట్రుడి కొడుకు 2 మదిర వసుదేవుల కొడుకు 3 రేపల్లెలో ఒక గొల్లవాడు పూర్వజన్మలో ద్రోణుడనే వసువు ఇతడి భార్య యశోద వీరికి యోగమాయ కూతురుగా పుట్టింది వసుదేవుడు శ్రీకృష్ణుణ్ని

ఈమె స్థానంలో ఉంచుతాడు. యశోదానందులు శ్రీకృష్ణుడు తమ కొడుకే అనుకుంటుంటారు. - భాగ. 4. మహానందుడి కొడుకు. ఇతడికి తొమ్మిది మంది కొడుకులు. ఇతని దాసి ముర. వీరి కొడుకు చంద్రగుప్తుడు.

నందులు : చూ. నవనందులు.

నందో రాజా భవిష్యతి : ఉత్తుంగభుజుడనే రాజుకు నందుడనే కొడుకున్నాడు. రాజు భార్య, కొడుకులను నిర్లక్ష్యం చేసి ఒక వేశ్య దగ్గర ఉంటుండేవాడు. ఒకసారి వర్తకుడొకసారి నగ తీసుకొస్తే దాన్ని కొనాలని రాణి ఉవ్విళ్ళూరుతుంది. కానీ ధనంలేక విచారిస్తుంటుంది. ఈమె దాసి "ముందా నగతీసుకో! ఈలోపల రాజే మరణిస్తాడో! వర్తకుడే మరణిస్తాడో! నందుడే రాజౌతాడో! ఏం చెప్పగలం" అంటుంది. "ఉత్తుంగభుజనాశోవా, దేశకాలగతోఽపి వా, వేశ్యావణిగ్వినాశో వా, నందో రాజా భవిష్యతి." - భా.వి.

నప్త : ఒక దేవుడు. - భార.

నభకాననం : భరతవర్షంలోని ఒక ప్రాంతం. - భార.

నభగుడు : వైవస్వతుడి కొడుకు. ఇతడి కొడుకు నాభాగుడు. చూ. నాభాగుడు.

నభస్వంతుడు : 1. మురాసురుడి కొడుకు. శ్రీకృష్ణు డితణ్ని సంహరిస్తాడు. 2. నరకాసురుడి కొడుకు. - భాగ.

నభస్వతి : విజితాశ్వుడి రెండోభార్య. హవిర్ధానుడి తల్లి. - భాగ.

నభుడు : నిషధుడి (నలుడి) కొడుకు. ఇతడి కొడుకు పుండరీకుడు. - రఘు./భాగ.

నభోదుడు : విశ్వేదేవుడు. - భార.

నమస్యుడు : యయాతి వంశంలోని రాజు. - భాగ

నముచి : 1. దనువు, కశ్యపుల కొడుకు. ఇతడి భార్య ప్రభ. ఇంద్రు డితణ్ని నురుగుతో చంపుతాడు. - భార. 2. హిరణ్యాక్షుడి సైన్యాధిపతి. ఇతడు ఇంద్రుడు స్పృహతప్పేట్లు చేస్తాడు. తన మాయాజాలంతో అనేక ప్రాణుల్ని సృష్టిస్తాడు. కానీ విష్ణువు తన చక్రంతో వాటన్నిటినీ సంహరిస్తాడు. చివరకు ఇంద్రు డితణ్ని సంహరిస్తాడు. - పద్మ.

నమ్మాళ్వార్ : పన్నెండుమంది ఆళ్వార్లలో మొదటివాడు. దక్షిణ భారతదేశంలోని శివారాధకుల్ని నయనార్లని, విష్ణుభక్తుల్ని ఆళ్వార్లని అంటారు. ఆళ్వార్ శబ్దానికి భక్తుడు అని అర్థం. ఈ పన్నెండుగురు గరుడ, ఆదిశేషుల అవతారాలని చెప్తారు. నమ్మాళ్వార్‌నే 'పరాంకుశ', 'శఠకోప', 'మార' అనీ అంటారు.

నరకాసురుడు : 1. హిరణ్యాక్షుడికి, భూమాతకు పుట్టినవాడు. - భాగ. ప్రాగ్జ్యోతిషాన్ని రాజధానిగా చేసుకొని ఇతడు పరిపాలిస్తుండేవాడు. త్వష్టకూతురు కశేరును బలాత్కరించాడు. ఇతడి కొడుకు భగదత్తుడు. శ్రీకృష్ణు డితణ్ని సంహరిస్తాడు. - భాగ. దనువు, కశ్యపుల కొడుకు. మరణానంతరం ఇతడు వరుణలోకానికి వెళ్తాడు. 2. పాతాళంలోని 'నరక'మనే ప్రదేశాన్ని భగదత్తుడు పరిపాలించడంవల్ల ఇతణ్నే నరకుడంటారు.

నరకుడు : విప్రచిత్తు కొడుకు.

నరనారాయణులు : ఇద్దరు మునులు. బదర్యాశ్రమంలో వేలయేళ్ళు తపస్సు చేశారు. వీళ్ళే అర్జునుడుగా, శ్రీకృష్ణుడుగా పుట్టారు. నరనారాయణులు ధర్ముని కొడుకులు. హిరణ్యకశిపుణ్ని సంహరించిన తర్వాత నరసింహావతారంలోని నరరూపం నరుడిగా, సింహరూపం నారాయణుడుగా మారింది. ఇంద్రుడు వీరి తపస్సు భగ్నం చెయ్యాలని అప్సరసల్ని పంపిస్తే నారాయణుడు తన ఊరువునుంచి ఒక స్త్రీని సృష్టిస్తాడు. ఆమే ఊర్వశి. ఈమె అందాన్ని చూసి అప్సరసలు సిగ్గుపడి వెళ్ళిపోతారు. వీరు సహస్ర కవచుడి 999 కవచాలూ భేదిస్తారు. ఇతడే కర్ణుడుగా

పుడితే వీరు కృష్ణార్జును లౌతారు. - భార.

నర రాష్ట్రం : భారతదేశంలో ఒక రాజ్యం. సహదేవుడు దీన్ని జయిస్తాడు. - భార.

నరవాహనదత్తుడు : ప్రసిద్ధి చెందిన విద్యాధరుడు. వాసవదత్త, ఉదయనుల కొడుకు. భార్య అలంకారవతి. ఒకసారి బంగారు కమలాలను కోసేవారిని చూసి వారితోబాటు విష్ణువు దగ్గరికివెళ్ళి అతడి అనుగ్రహం వల్ల విద్యాధరుల రాజు అవుతాడు. - కథాసరి.

నరవాహనుడు : వైశాఖవ్రత మాచరించి బ్రహ్మహత్యా పాతకాన్ని పోగొట్టుకున్న ఒక రాజు. - పద్మ.పురా.

నరాంతకుడు : 1. రావణుడి సైన్యాధిపతి. అంగదు డితణ్ణి వధిస్తాడు. - రామా. 2. రుద్రకేతువనే రాక్షసుడి కొడుకు. గణపతి ఇతణ్ణి సంహరిస్తాడు. - గణేశ పురాణం.

నరిష్యంతుడు : 1. వైవస్వత మనువు కొడుకు. ఇక్ష్వాకు సోదరుడు. - భాగ. 2. మరుత్తుడి కొడుకు. ఇతడి భార్య ఇంద్రసేన. కొడుకు దముడు. ఇతణ్ణి వపుష్మంతుడు చంపుతాడు. - మార్క. 3. చిత్రసేనుడి తండ్రి.

నరుడు : 1. ఒక గంధర్వుడు. కుబేరుడి ఆస్థానంలో ఉండేవాడు. 2. ప్రాచీన భారత దేశపురాజు. ఇతడెప్పుడూ మాంసం తినలేదు. - భార. 3. చూ. నరనారాయణులు.

నర్మద : 1. నది. సూర్యపుత్రిక తపతే నర్మదగా పుట్టింది. - పద్మ. 2. పురుకుత్సుడి భార్య. - విష్ణు. 3. శివుడి శరీరంవల్ల పుట్టిన నది. దుర్యోధనుడనే మనువంశపురాజును చూసి మోహించి అతడివల్ల సుదర్శన అనే కూతుర్ని కంటుంది. - మార్క. 4. నది. చంద్రుడి కూతురు. ఈమెను పురుకుత్సుడు ప్రేమిస్తాడు. వీరికి త్రసదస్యుడు పుడతాడు. - హరి. 5. ఒక గంధర్వస్త్రీ. తన కూతుళ్ళు సుందరి, కేతుమతి, వసుధలను సుమాలి, మాలి, మాల్యవంతుల కిచ్చి వివాహంచేస్తుంది.-ఉ.రా.

నర్యుడు : ఋగ్వేదకాలంలోని రాజు. ఇంద్రుడు నర్య, తుర్వసు, యదువులను రక్షిస్తాడు.

నల : విభీషణుడి కూతురు. అశోకవనంలో సీతకు కాపలా కాస్తుండేది. ఈమె సీతను ఆదరించేది. - రామా.

నలకూబరుడు : కుబేరుడి కొడుకు. ఇతడి సోదరుడు మణిగ్రీవుడు. తన ప్రేయసిని బలాత్కరించాడని రావణుణ్ని ఇతడు శపిస్తాడు. ఈ శాపం వల్లే రావణుడు సీతను తాకలేకపోతాడు. - ఉ.రా.

ఇతడి మరో భార్య పేరు స్వయంప్రభ/సోమప్రభ. - కథాసరిత్సాగరం. విష్ణువును దర్శించి వస్తున్న నారదుణ్ని చూసికూడా వీరు దిగంబరులుగానే ఉండి విహరిస్తుంటారు. నారదుడు వీరిని మద్దిచెట్లుగా మారమని శపించి శ్రీకృష్ణపాద స్పర్శతో శాపవిమోచనమౌతుందని చెప్తాడు. శ్రీకృష్ణుడు రోటిని ఈడ్చుకొనివచ్చి చెట్లు పడగొట్టి శాపవిమోచనం కలిగించింది వీరికే. - భాగ.

నలతంతుడు : బ్రహ్మవాదులైన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

నలపాకం : నలుడు కొంచెం గడ్డి చేత్తో పట్టుకొని విసరగానే అగ్నిపుడుతుంది. నీళ్ళు వాటంతట అవే వస్తాయి. రెండుచేతులు నలిచి కొట్టంగానే సుగంధద్రవ్యాలు వస్తాయి. ఇతడి వంటరుచి గొప్పగా ఉంటుంది.

నలసేతువు : నలుడనే వానరం కట్టిన వారధి. అందుకని దీన్ని నలసేతు వన్నారు. దీనివల్లే రామాదులు లంకలో ప్రవేశించగలుగుతారు. - భార.

నలాయనుడు : ఋషి. ఇంద్రసేన తండ్రి. చూ. నాళాయని.

నలిని : 1. అజమీఢుడి భార్య. ఈమెకు

నీలుడనే కొడుకున్నారు. - భాగ. 2. గంగానది శాఖ.

నలుడు : 1. నిషధదేశపు రాజు. షట్చక్రవర్తుల్లో రెండోవాడు. వీరసేనుడి కొడుకు. పూర్వజన్మలో ఆహుకుడనేవాడు. - శివ. దమయంతిని వివాహమాడతాడు. జూదంలో రాజ్యాన్ని పోగొట్టుకొని దమయంతితో అరణ్యానికెళ్తాడు. ఆమెనక్కడ వదిలేసి కర్కోటకుణ్ణి రక్షించి అతడివల్ల వికృతరూపుడుగా మారి, ఎప్పుడు కావాలంటే అప్పుడు తన నిజరూపం వచ్చేట్లు వరం పొందుతాడు. ఋతుపర్ణుడి వంటలవాడిగా ఉంటాడు. దమయంతీ ద్వితీయస్వయంవరానికి వచ్చి ఆమెను స్వీకరించి రాజ్యం వశంచేసుకొని పరిపాలిస్తుంటాడు. - భార. 2. విశ్వకర్మ కొడుకు. వానరుడు. సముద్రానికి వారధి కట్టడం మొదలు పెట్టిన వాడితడే. - రామా. 3. కుశుడి పౌత్రుడైన నిషధుడి కొడుకు. ఇతడి కొడుకు నభుడు. - రఘు. 4. ధూమ్రాక్షుడి కొడుకు. ప్రమతి అనే ముని భార్యను ప్రేమిస్తాడు. ముని నీరుగా మారిపొమ్మని ఇతణ్ణి శపిస్తాడు. - మార్క.

నవకన్యకలు : కన్యకలను పూజించడం. నవరాత్రి పూజలో ముఖ్యమైన విషయం. ఇపుడు పూజించే నవవిధాల కన్యకల్ని నవకన్యకలని పిలుస్తారు. చూ. కుమారీపూజ.

నవఖండాలు : చూ. నవవర్షాలు.

నవగ్రహాలు : సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహువు, కేతువు.

నవగ్వులు : అంగిరసులు. వీళ్ళ ప్రస్తావన ఋగ్వేదంలో చాలాచోట్ల వస్తుంది. - ఋగ్వేదం.

నవనందులు : మహాపద్ముడి కొడుకులైన సుమాల్యాదుల తర్వాత కార్మకుడు మొదలైన తొమ్మిదిమంది నందుడనే పేరున్న వాళ్ళను జయించి రాజ్యమేలాడు. కానీ చాణక్యుడు వీరిని సంహరించి చంద్రగుప్తుణ్ణి రాజుగా చేశాడు. - భాగ.

నవమీవ్రతం : భుక్తి, ముక్తి పొందడానికి ఆశ్వయుజమాసంలో పౌర్ణమిరోజున ఆచరించే వ్రతం. ఉపవాసముండి గౌరీదేవిని పూజిస్తారు. దీన్నే గౌరీనవమి, పిష్టకనవమి అనికూడా అంటారు. - అగ్ని.

నవరథుడు : యదువంశంవాడు. భీమరథుడి కొడుకు.

నవరాత్రులు : దుర్గాదేవికి చేసే పూజను నవరాత్రిపూజ అంటారు. ఉత్తరభారతదేశంలో దీనికి ప్రాముఖ్యం ఎక్కువ. శరత్కాలంలో దీన్ని చేస్తారు. వ్యాసుడు నవరాత్రి పూజా విధానంలోని నియమాలు చెప్పాడు. చూ. కుమారీపూజ.

నవవర్షాలు : భరత, హేమకూట, నైషధ, ఇలావృత, నీల, శ్వేత, కురు, భద్రాశ్వ, కేతుమాల వర్షాలు.

నవవిధసృష్టి : చూ. త్రిమూర్తులు.

నవవ్యూహార్చన : అంటువ్యాధుల్ని నివారించడానికి చేసే పూజ. ఈ పూజావిధానం గురించి విష్ణువు నారదుడితో చెప్తాడు. - అగ్ని.

నవుడు : అను వంశస్థుడు. ఉశీనరుడి కొడుకులలో ఒకడు.

నహుషప్రశ్న : అగస్త్యుడి శాపంవల్ల సర్పంగా మారిన నహుషుడు వేసే ప్రశ్నలకు ఎవరైతే సమాధానాలు చెప్తారో అప్పుడే నహుషుడికి అగస్త్యుడి శాపం తొలగిపోతుంది. అందుకని సర్పరూపంలో ఉండి అందరినీ ప్రశ్నిస్తుండేవాడు. భీముడుకూడా ఈ పాముకు దొరుకుతాడు. ధర్మరాజు ప్రశ్నలకు సమాధానం చెప్పి భీముణ్ణి వదిలిస్తాడు. అప్పుడు నహుషుడికి శాపవిమోచన మౌతుంది.-భార.

నహుషుడు : 1. ఊర్వశీపురూరవుల కొడుకు. 2. స్వర్భానవి, ఆయువుల కొడుకు. భార్య

ప్రియంవద యతి యయాతి సంయాతి యాయాతి ధ్రువులు కొడుకులు అగస్త్యుడితణ్ని సర్పం కమ్మని శపిస్తాడు ఇంద్రపదవి పొంది గర్వించి శచీదేవి పొందు కోరతాడు అగస్త్యుడి శాపం వల్ల సర్పమై ధర్మజుడి వల్ల శాపవిమోచనం పొందుతాడు - భార 3 కద్రువ కొడుకు 4 చ్యవనుడనే మునికి విలువ కట్టాలని ప్రయత్నించిన రాజు గోవును సమానమైనదిగా ఎంచి చ్యవనుడివల్ల వరాలు పొందుతాడు - భార

నాగతీర్థం 1 కురుక్షేత్రానికి సమీపానున్న పవిత్ర స్థలం ఇక్కడి నీరు తాగినవాళ్ళకు అగ్నిష్టోమయాగం చేసిన ఫలితం వస్తుంది - భార 2 పవిత్రస్థలం గంగాద్వారం దగ్గరుంది - భార

నాగదత్తుడు గాంధారీధృతరాష్ట్రుల కొడుకు. - భార

నాగద్వీపం సుదర్శన ద్వీపంలోని ప్రాంతం ఇది చంద్రుడిలోని కుందేలు చెవి ఆకారంలో ఉంటుంది - భార

నాగధన్వం ఒక పుణ్యతీర్థం ఇక్కడ దేవతలు నాగేంద్రత్వానికి వాసుకి నభిషేకించారు - భార

నాగపురం నైమిశారణ్యంలో గోమతీ నదీతీరానున్న ప్రదేశం ఇక్కడ పద్మనాభుడనేవాడు నివసించేవాడు - భార

నాగముఖ్యులు కద్రూకశ్యపుల సంతానం శేష వాసుకి ఐరావతాదులు

నాగలోకం నాగులలోకం పాతాళం దీని అధిపతి వాసుకి ఇక్కడ ఒక కొలనులోని నీళ్ళు తాగితే వెయ్యి ఏనుగుల బలం వస్తుంది వెయ్యి యోజనాల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో ఉంటుంది - భార

నాగవీథి దక్షుడి కూతురు యమికి కూతురు - భార

గిరి ... కుంతి, మా ... తపస్సు చేసిన ప్రదేశం నాభి

నాగశ్రీ కోసలరాజు ధర్మదత్తుడి భార్య వీరి కూతురు తారాదత్త మా ధర్మదత్తుడు.

నాగారి గరుడుని సంతానంలో ఒకడు భార

నాగార్జునుడు చిరాయువు మంత్రి మా చిరాయువు

నాగాస్త్రం వినాశకర ఆయుధం వీరమహేంద్ర పట్టణంలోని నాగుడనే రాక్షసుడు కూడా దీని చేతిలో ఓడిపోతాడు శివుడు దీన్ని తన మెడలో హారంగా ధరిస్తాడు ఒకసారి ఇది గరుడుణ్ని ఎదిరించి పరాభవం పాలౌతుంది

నాగులు సర్పగణం సురస నుంచి నాగులు కద్రువ నుంచి ఉరగులు జన్మించారు - వా రామా

నాగోద్భేదం వినశన తీర్థం దగ్గర ఉన్న పవిత్ర స్థలం ఇక్కడ అదృశ్యంగా సరస్వతి ఉంటుంది ఇక్కడ స్నానం చేస్తే నాగలోకానికి వెళ్తారు - భార

నాగ్నజితి నగ్నజితి కూతురు శ్రీకృష్ణుడి అష్టభార్యలలో ఒకతె

నాచికుడు విశ్వామిత్రుడి బ్రహ్మవాది కొడుకుల్లో ఒకడు - భార

నాచికేతసుడు ఋషి ఇతడికి యముడు ఉపదేశించిందే కఠోపనిషత్తు నాచికేతసుడు తండ్రి కోపానికి గుర్రై యముడి దగ్గరకు పోయి ఆతడి అనుగ్రహానికి పాత్రుడై ఆతడివల్ల వరాలు పొంది మరణానంతరం జీవి పరిస్థితి మొదలైన విషయాలు తెలుసుకుంటాడు - కఠోపనిషత్తు. మా నాచికేతుడు

నాచికేతుడు వాజశ్రవసుడి కొడుకు నాచికేతసుడు అయ్యాడని అంటారు తండ్రిని విసిగించినందువల్ల తండ్రి "నిన్ను యముడికి ఇస్తాను" అంటాడు ఇతడు వెంటనే యమ

నిక్పంతన... ...గురోజులు ఉంట సు
నిక్షుభ ... ...ండా మూడురోజులు
ఇక్క... ...న్నవు కాబట్టే మూడు వరాలు కోరుకోమంటాడు తండ్రి శాంతుడయ్యేట్లు అగ్నిని గురించి మరణానంతర స్థితిగురించి తెలిసేట్లు వరమిమ్మంటాడు ఇ. కఠోపనిషత్తుగా రూపొందింది - కఠో 2 ఔద్దాలకి అనే ముని కొడుకు తండ్రి శాపానికి గురై యముడి దగ్గరకెళ్ళి వస్తాడు - భార

నాటకేయం : భారతదేశంలోని ఒక ప్రాంతం - భార

నాడీజంఘుడు · ఒక కొంగ ఇతణ్నే నాళీకజంఘుడు రాజధర్ముడనీ అంటారు ఇది బ్రహ్మ స్నేహితుడు గౌతముడనే బ్రాహ్మణుణ్ని ఆదరించి తన మిత్రుడు విరూపాక్షుడిచేత అతడికి అపాత్రదానం చేయించి గౌతముడి చేతిలోనే చస్తుంది విరూపాక్షుడు ఇంద్రాదుల్ని ప్రార్థించి బ్రహ్మ అనుగ్రహం వల్ల నాడీజంఘుణ్ని బతికిస్తాడు తర్వాతకూడా ఈ రకం బ్రాహ్మణుణ్ని శిక్షించడానికి ఇష్టపడదు - భార

నాభానారిష్టుడు . వైవస్వత మనువు కొడుకు. - భార.

నాభాగుడు : 1 ధృష్టుడి కొడుకు భలంధనుడి తండ్రి తండ్రి ఎదిరించి సుప్రభ అనే ఆమెను వివాహమాడతాడు తండ్రి క్షత్రియకులాన్నుంచి వెలివేసి కోమటికులంలోకి వెళ్ళమంటాడు ఇతడు వెళ్తాడు ఇతడి కొడుకు భనందుడు రాజ్యాన్ని ఇయ్యించి పరిపాలన చేయమని ఇతణ్ని కోరతాడు ఇతడంగీకరించడు కొడుకే రాజ్యం చేస్తుంటాడు - మార్క 2 మనువు కొడుకైన నభగుడి కొడుకు మొదట తండ్రిని ధనంపంచి ఇమ్మంటాడు సత్రయాగం ... తర్వాత ధనం రుద్రుడికి చెందుత... తెలిసి దాన్ని రుద్రుడికే ఇస్తాడు రుద్రు డితని సత్యవ్రతానికి సంతోషించి అంతర్ధిష్టం ... జ్ఞానం ప్రసాదిస్తాడు నాభాగుడి కొడుకు అంబరీషుడు. ఇక్ష్వాకు సోదరుడు అంబరీషుడి తండ్రి. త్యవ్రతుడై పాలిస్తుంటాడు చివరిదశలో భూమి నంతా బ్రాహ్మణులకు ధారపోస్తాడు చివరికి బ్రహ్మలోకం చేరుకున్నాడు - భార

నాభావరుడు శ్రుతుడి కొడుకు ఇతడి కొడుకు సింధుద్వీపుడు - భాగ

నాభి : 1 ఒక రాజు అగ్నీధ్రుడి కొడుకు. సంతానంకోసం తపస్సుచేస్తే తానే పుడతానని విష్ణువు చెప్తాడు నాభి సుదేవులకు వృషభుడుగా (రుషభుడు) విష్ణువు పుడతాడు ఇతడి మనమడే భరతుడు - భాగ/విష్ణు 2 మేరుదేవికి విష్ణువే ఉరుక్రముడిగా పుడతాడు పండితులకు పరమహంస మార్గాన్ని తెలుపుతాడు - భాగ

నాయనార్లు · దక్షిణాన శైవమతంలో ప్రధానమైన వాళ్ళను నాయనార్లని వైష్ణవ మతంలో ప్రధానమైన వాళ్ళను ఆళ్వార్లని అంటారు

నారది · విశ్వామిత్రుడి బ్రహ్మవాది కొడుకుల్లో ఒకడు - భార

నారదీయపురాణం పద్దెనిమిది పురాణాల్లో ఒకటి చూ పురాణాలు

నారదీయం : 1 పద్దెనిమిది పురాణాల్లో ఒకటి బృహత్కల్ప ధర్మాదులిందులో ఉన్నాయి 2 ఉపపురాణాల్లో ఒకటి

నారదుడు 1 బ్రహ్మ కంఠంనుంచి పుట్టినవాడు - బ్రవై 2 విష్ణుమూర్తే నారదుడనే దేవర్షియై కర్మనిర్మోచకమైన వైష్ణవమంత్రాన్ని చెప్తాడు - భాగ 3 బ్రహ్మ కొడుకు దక్షుడి శాపంవల్ల నిరంతర సంచారం చేస్తుంటాడు అకంపనుడి దుఃఖాన్ని పోగొడతాడు సృంజయుడి కొడుకును బతికిస్తాడు ఇతడికి కలహభోజనుడని పేరు జలంధరుడికి పార్వతి నపహరించమని చెప్పి శివుడిచేతిలో అతడు మరణించేట్లు చేస్తాడు ఇతడేడు జన్మలెత్తుతాడు విష్ణువితనికి మాయ గురించి బోధిస్తాడు రాళ్ళు

4001

కరిగేట్లు పాడి హనుమంతుడోసారి నారదుణ్ని అవమాన పరుస్తాడు. – అద్భుత రామాయణం. నలకూబరుణ్ని శపిస్తాడు.

నారసింహం : ఉపపురాణాల్లో ఒకటి.

నారాయణ గోపాలురు : కృష్ణుడితో సమాన మైన యాదవులు. యుద్ధంలో దుర్యోధనుడికి సహాయంగా వచ్చి అర్జునుడి చేతిలో మరణిస్తారు.

నారాయణవర్మ మంత్రం : త్వష్ట కొడుకు విశ్వరూపుడు ఇంద్రుడికి ఉపదేశిస్తాడు. ఇది శత్రు సంహారం చేస్తుంది. ప్రమాదంలో ఉన్నప్పుడు దీన్ని ఉచ్చరించాలి.

నారాయణ సరస్సు : సింధునది సముద్రంలో కలిసేచోట ఉన్న తీర్థం. ఇక్కడే దక్షుడి కొడుకులైన హర్యశ్వులు, శబలాశ్వులు తపస్సు చేశారు. – భాగ.

నారాయణ స్థానం/సాలగ్రామ తీర్థం : విష్ణువు ఎప్పుడూ నివసించే పవిత్రస్థలం. ఇక్కడ విష్ణువును పూజిస్తూ బ్రహ్మ, ఆదిత్య, వాసు, రుద్రాదులుంటారు. దీన్ని దర్శించిన వారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం రావడమే కాకుండా వైకుంఠ ప్రాప్తి కూడా కలుగుతుంది. – భార.

నారాయణాఖ్యానం : నారాయణ రుషి నారదుడికి చెప్పిన శ్రుతిగీత.

నారాయణాశ్రమం : పవిత్రస్థలం. – భార.

నారాయణాస్త్రం : ఒక దివ్యాస్త్రం. దీని ఎదురుగా అస్త్రసన్యాసం చేసి నమస్కరిస్తే ఏమీ చెయ్యదు. ఎదిరిస్తే తప్పకుండా ప్రాణం తీస్తుంది. దీన్ని అశ్వత్థామ ప్రయోగిస్తే అర్జునుడు అస్త్రసన్యాసం చేసి నమస్కరిస్తాడు. భీముడు తెలీక ఎదిరించబోతే కృష్ణార్జును లతడిచేత బలవంతంగా నమస్కారం పెట్టిస్తారు. – భార.

నారాయణుడు : 1. విష్ణువు. నారం. (నీటి)లో శయనించడంతో ఈ పేరు వచ్చింది. చూ. నరనారాయణులు. 2. అజామీఢుడి కొడుకు. – భాగ.

నారి : మేరువు కూతురు. భర్త భాగ.

నారీకవచుడు : ఒక రాజు. చూ. మూలకుడు.

నారీతీర్థాలు : దక్షిణసముద్రతీరాన ఉన్న తీర్థాలు. అవి సౌభద్ర, పౌలోమ, కారంధమ, ప్రసన్న, భారద్వాజాలు. వీ రప్సరసలు. అర్జునుడు వీరికి శాపవిమోచనం కలిగిస్తాడు. – భార.

నాలాయని : చూ. ఇంద్రసేన.

నాళీకజంఘుడు : ఒక కొంగ. మార్కండే యుడికన్నా పెద్దది. దీనికన్నా అకూపారుడనే తాబేలు పెద్దది. చూ. నాడీజంఘుడు.

నావ్యాశ్రమం : లోమపాదుడు నిర్మించిన ఆశ్రమం. లోమపాదుడి దగ్గరకు రుష్యశృంగుడు నావలో వస్తాడు. అందుకని దీనికీ పేరొచ్చింది. చూ. రుష్యశృంగుడు.

నాసత్యుడు : అశ్వినీకుమారుల్లో ఒకడు. భార.

నాసికుడు : లోమపాదుడి మనమడు. – భాగ.

నికుంభిలం : లంకాపురి కవతల ఉన్న అరణ్యంలోని ప్రదేశం. – ఉ.రామా.

నికుంభుడు : 1. కుంభకర్ణుడి కొడుకు. ఇతడి సోదరుడు కుంభుడు. హనుమంతుడి చేతిలో మరణిస్తాడు. – రామా. 2. ప్రహ్లాదుడి మూడో కొడుకు. – భార. 3. హిరణ్య కశిపుడి వంశంలో పుట్టిన రాక్షసుడు. ఇతడి కొడుకులే సుందోపసుందులు. – భార. 4. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. – భార. 5. ఇక్ష్వాకు వంశపు రాజు. హర్యశ్వుడి కొడుకు. సంహితాశ్వుడి తండ్రి. – బ్రహ్మం. 6. గణపతి అవతారం.

నిక్రుతి : గాంధారి సోదరి. ధృతరాష్ట్రుడిమెను కూడా వివాహమాడాడు. – భార.

నిక్రుంతనం : ఒక నరకం

నిక్షుభ : అప్సరస ఇంద్రుడి శాపంవల్ల సుజిహ్వుడనే బ్రాహ్మణుడి కూతురుగా పుదుతుంది సూర్యు డీమెను వివాహమాడతాడు - భవిష్య

నిఖర్వటుడు : రావణవర్గంలోని రాక్షసుడు తార అనే వానరంతో పోరాడతాడు - భార

నిఘ్నుడు · అయోధ్యరాజు అనరణ్యుడి కొడుకు కొడుకులు అనమిత్ర రఘూత్తములు - పద్మ పురా

నిగమశర్మ పీఠికాపురంలోని ఒక బ్రాహ్మణుడి కొడుకు భ్రష్టుడు సోదరి నగలనపహరించి పారిపోతుంటే దొంగ లవి లాక్కొని చావకొట్టి పడేసిపోతారు ఒక కాపు జాలిపడి ఇంటికి తీసికెళ్తే వాడి భార్యనే లేవదీసుకుపోతాడు నృసింహతీర్థంలో ప్రాణం పోవడంవల్ల పుణ్యలోకాలకు వెళ్తాడు - పద్మ

నిచకుడు · కురువంశస్థుడు అభిమన్యుడికి ఏడోతరం వాడు ఇతడి కాలంలో హస్తినాపురం గంగలో మునిగిపోతుంది తర్వాత కౌశాంబి రాజధాని అయింది

నిచంద్రుడు : రాక్షసుడు - భార

నిచిత : భారతదేశపు నది - భార

నితంతుడు · ఒక రాజర్షి ఇతడికి సాల్వేయుడు శూరసేనుడు శ్రుతసేనుడు ఓందుసారుడు అతిసారుడు అనే కొడుకులున్నారు వీళ్ళందరూ కూడా ఉజిత అనే ఆమెనే వివాహమాడతారు - భార

నితంభుడు : గొప్ప మహర్షి భీష్ముడు అంపశయ్య మీద ఉన్నప్పుడు అతణ్నే దర్శించిన వారిలో ఉన్నాడు - భార

నిదాఘుడు : పులస్త్యుడి కొడుకు రుభుమహర్షి ఒకరాజు ఏను గెక్కి వెళ్తుంటే చూసి ఎవరు రాజు? ఎవరు ఏనుగు? అని అడుగుతాడు ఆ రాజు రుభుమహర్షి పైకెక్కి నీలా కిందున్నది ఏనుగు నాలా పైన ఉన్నది రాజు అని చెప్తాడు రుభుమహర్షి ఇతడికి అద్వైతం బోధిస్తాడు నిదాఘుడు బుద్ధి తెచ్చుకొని ఇతడికి శిష్యు డౌతాడు - విష్ణు

నిధ్రువుడు . వత్సార రుషి కొడుకు భార్య సుమేధ కొడుకులు కుండపాయినులు - వాయు

నిబిడం · క్రౌంచ ద్వీపంలోని పర్వతం - భార

నిమి · 1 ఇక్ష్వాకు కొడుకు ఇతడు యజ్ఞం చెయ్యదలచి వశిష్ఠుణ్నే హోతగా పిలుస్తాడు అతడు పురుహూతుడి యజ్ఞం పూర్తిచేసి వస్తానని చెప్తాడు ఇతడు గౌతముడితో యజ్ఞం చేయిస్తుంటే వశిష్ఠుడు వచ్చి కోపించి విదేహుడివి కమ్మని శపిస్తాడు నిమికూడా మునికి అదే శాపాన్నిస్తాడు దేవతలు నిమిని తిరిగి బతికిస్తామంటారు కానీ ఇత దొప్పుకోడు కానీ ప్రజలకు దేహం లేకపోయినా ఉన్నట్లు కనిపించే వరం పొందుతాడు దీనివల్లే అతని దేహాన్ని విదేహమన్నారు ఇతడి కొడుకు జనకుడు - ఉరా/విష్ణు 2 దత్తాత్రేయుడి కొడుకు - భార 3 విదర్భరాజు తనకూతుర్ని అగస్త్యుడి కిస్తాడు స్వర్గం పొందుతాడు - భార

నిమిషం · కనురెప్ప నిమి విదేహుడైనా (దేహం లేకపోయినా) ప్రజలకు కనిపించాడు కాబట్టి కనురెప్పకు నిమి అనే పేరొచ్చింది

నిమేషం . చూ కాలమానం

నిమేషుడు · గరుడుడి కొడుకు - భార

నిమ్నుడు 1 అనమిత్రుడి కొడుకు సత్రాజిత్తు ప్రసేనుడు ఇతడి కొడుకులు - భాగ 2 ఒక యాదవరాజు - భాగ

నిమ్రోచి · యాదవ వంశంలోని రాజు భోజుడి కొడుకు కింకణుడు వృష్ణి ఇతడి సోదరులు

నియతి : మేరువు కూతురు విధాత

భార్య. ఈమె కొడుకు మృకండుడు. - బ్రహ్మ. మరణానంతరం ఈమె 'దేవి' అయింది. - భార.

నియుతాయువు : శ్రుతాయువు కొడుకు. అర్జునుడు శ్రుతాయువు నోడిస్తాడు. ఇతడు కూడా యుద్ధం చేసి అర్జునుడి చేతిలో ఓడిపోతాడు. - జైభా.

నియోగం : పిల్లల్లేని వాళ్ళలో భార్యకాని, భర్తగాని అన్యుల సహకారంతో సంతానం పొందే విధానం వేదకాలంలో ఉండేది. దీన్నే నియోగమంటారు. తర్వాత ఇది లోపించింది. - అగ్ని.

నిరమిత్రుడు : 1. నకులుడి కొడుకు. ఇతడి తల్లి కరేణువతి. 2. త్రిగర్త రాకుమారుడు. సహదేవుడి చేతిలో మరణిస్తాడు. - భార.

నిరవింద : పురాతన పర్వతం. దీనిమీది కొలనులో స్నానం చేసిన వారు ముక్తిని పొందుతారు. - భార.

నిరామయ : ఒక నది. - భార.

నిరామయుడు : భారతదేశపు పూర్వరాజు. - భార.

నిరామర్దుడు : భారతదేశపు రాజు. - భార.

నిర్బతి : 1. అష్టదిక్పాలకుల్లో ఒకడు. భార్య దీర్ఘాదేవి. పూర్వజన్మలో ఇతడు పింగాక్షుడనే బోయవాడు. చూ. పింగాక్షుడు. 2. ఏకాదశరుద్రుల్లో ఒకడు. ఇతడి తండ్రి స్థాణువు. తాత బ్రహ్మ. గాడిదనెక్కి, కత్తిచేత్తో పట్టుకున్నట్లు ఇతడి విగ్రహాలుంటాయి. - అగ్ని.

నిర్దోషుడు : వేదదమ్శుడి శిష్యుడు. అథర్వ వేదాన్ని పఠించాడు. - భాగ.

నిర్మోచనం : మురాసురుడి అంతఃపురం. - భార.

నిర్వృతి : యదువంశంవాడు. ధృష్టి కొడుకు.

నివాతకవచులు : దేవతల కజేయులైన రాక్షసులు. ఇంద్రుడి హేమవికారనగరంలోని దేవతల్ని పారదోలి వీరు ఉంటుండేవారు. వీరిని అర్జునుడు సంహరిస్తాడు. - భార. రావణుడితో పోరాడి బ్రహ్మ కారణంగా అతడికి స్నేహితులౌతారు.

నివితం : మంత్రం. 'ఉక్త, నివిత' అనే వాటిని యాగంలో అర్పణల తర్వాత ఉచ్చరిస్తారు. - ఋగ్వేదం.

నివీతం : బ్రాహ్మణులు ధరించే పైగుడ్డ. ఎడమ భుజంమీద ఉండే యజ్ఞోపవీతాన్ని ఉపవీతమని, కుడిభుజం మీద ఉండేదాన్ని ప్రాచీనవీతమని, మెడచుట్టూ ఉండేదాన్ని నివీతమని అంటారు.

నివృతి : యయాతి వంశపు రాజు. - భాగ.

నిశ : భానుడనే అగ్నికి మూడోభార్య. అగ్ని, సోమ, వైశ్వానర, విశ్వపతి, సన్నిహిత, కపిల, అగ్రణులు అనే కొడుకులు, రోహిణి అనే కూతురు వీరి సంతానం. - భార.

నిశాకరుడు : 1. వింధ్యపర్వతం మీద నివసించే ముని. సూర్యుడిదాకా ఎగరాలనే పందెంలో జటాయువు, సంపాతి ఎగురుతూ ఉంటారు. సంపాతి ఓడిపోయి రెక్కలు కాలి కిందపడితే ఈముని రక్షిస్తాడు. ఇతడే దానికి శ్రీరామావతారాన్ని గురించి చెప్పి సీతను వెదకడాని వానరులు వచ్చినపుడు నీకు రెక్కలొస్తాయని చెప్తాడు. - రామా. 2. స్వర్గాన్నిపొందిన ముని. ధర్మిష్ఠ, కోశకారుల కొడుకు. దివాకరుడనే రాక్షసబాలుణ్ని తల్లిదండ్రుల దగ్గర ఉంచి తాను తపస్సుకెళ్తాడు.

నిశీథుడు : ధ్రువుడి వంశంలోని రాజు. ప్రభ, పుష్పార్ణల కొడుకు. ప్రదోషుడు, వ్యూషుడు ఇతడి సోదరులు. - భాగ.

నిశుంభుడు : ఒక రాక్షసుడు. చూ. శుంభ-నిశుంభులు.

నిశ్చిర : పురాణాలు ప్రస్తుతించిన నది. ఇది త్రిలోకాల్లోనూ ప్రసిద్ధమైంది. ఇక్కడ స్నానం చెయ్యడం అశ్వమేధయజ్ఞం చెయ్యడంతో సమానం. ఈ నదీ సంగమంలో స్నానం చేసిన

వారు ఇంద్రలోకానికి వెళ్లారు. - భార.

నిశ్చ్యవనుడు : బృహస్పతి రెండో కొడుకు. పాపరహితుడు. పవిత్రుడు. - భార.

నిషంగి : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

నిషధం : 1. వింధ్యపర్వత సమీపంలో పయోష్ణీ నదీతీరంలో ఉండే దేశం. దీనిరాజు నలచక్రవర్తి. 2. మేరుపర్వతం దగ్గరి చిన్న పర్వతం. ఇక్కడ నివసించేవారు నిషధులు. అర్జునుడు దిగ్విజయయాత్రలో వీరిని ఓడించాడు. - భార.

నిషధుడు : 1. శ్రీరాముడి వంశంలోనివాడు. కుశుడి మనమడు అతిథి కొడుకు. నభుడి తండ్రి. - భాగ. 2. భరతవంశపు రాజు. జనమేజయుడి నాలుగోకొడుకు. జనరంజకమైన పరిపాలన చేశాడు. - భార. 3. మాహిష్మతీ పురాధిపతి. అగ్ని వల్ల వరాలుపొంది తన నగరస్త్రీలు జారిణులైనా దోషం పొందరని శాసిస్తాడు. - భార. 4. శ్రీరాముడి వంశంలో జన్మించిన రాజు. శ్రీరాముడికి కుశుడు, అతడికి అదితి, అదితికి నిషాదుడు జన్మించాడు. ఇతడు నభసుడి తండ్రి. - భాగ.

నిషాదనరేశుడు : భారతంలో ప్రసిద్ధమైన రాజు. కాలకేయు, క్రోధహంతుల అంశతో జన్మించాడు. - భార.

నిషాదం : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

నిషాదుడు : ఆటవికుడు. వేనుడి కొడుకు. - విష్ణు.

నిషాదులు : వేనుడి కుడితొడనుంచి పుట్టిన నిషీదుడి సంతతివారు. క్రూరులు. - భార.

నిష్కుటం : భారతదేశంలోని ఒక ప్రాంతం. ఈ ప్రాంతపు ప్రజలను అర్జునుడు ఒకసారి ఓడించాడు. - భార.

నిష్కుటిక : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

నిష్కుంభుడు : రాక్షసుడు. వృషపర్వుడి అనుచరుడు. దేవదానవులకు జరిగిన అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. - భవిష్య.

నిష్కృతి : ఒక అగ్ని. బృహస్పతి కొడుకు. ప్రజల విచారాన్ని దూరం (నిష్క్రమణం) చేశాడు కాబట్టి నిష్కృతి అనే పేరు వచ్చింది. - భార.

నిష్ఠానకుడు : కద్రూ, కశ్యపుల కొడుకు. సర్పం. - భార.

నిష్ఠురకుడు : కద్రూకశ్యపుల సంతానం. ప్రసిద్ధమైన సర్పం. - భార.

నిష్ఠురిక : కశ్యపుడి వంశంలో జన్మించిన సర్పం. - భార.

నిసుందుడు : శ్రీకృష్ణుడు వధించిన ఒక రాక్షసుడు. - భార.

నీతి : అనంగుడనే రాజు కొడుకు. భార్య సునీథ. కొడుకు వేనుడు. - భార.

నీతిగోత్రుడు : భృగువంశపు రాజు. - భాగ.

నీతిశాస్త్రం : త్రేతాయుగంనుంచి కామక్రోధాదులు ఎక్కువవడంతో వాటిని నిర్మూలించడానికి బ్రహ్మ రాసిన నూరువేల అధ్యాయాల గ్రంథం. విరూపాక్షుడు దీన్ని విశాలాక్షుడనే పేరుతో పదివేల అధ్యాయాలు చేశాడు. ఇంద్రుడు ఐదువేల అధ్యాయాలుగా, బృహస్పతి మూడువేల అధ్యాయాలుగా, శుక్రుడు వెయ్యి అధ్యాయాలుగా కుదించాడు. కర్దముడికొడుకు అంగుడు ఈ శాస్త్రం ప్రకారం భూమిని పాలించాడు. - భార.

నీథుడు : వృష్ణి వంశపు రాజు. - భార.

నీపం : 1. ఒక క్షత్రియవంశం. జనమేజయుడిది ఈవంశమే. - భార. 2. ఒక రాజ్యంపేరు. ఈ దేశపురాజు ధర్మరాజు రాజసూయ యాగంలో పాల్గొన్నాడు.

నీపాతిథి : ఋగ్వేదం ప్రస్తుతించిన ఋషి. ఇతడు సూక్తద్రష్ట. - ఋగ్వేదం.

నీపుడు : 1. పూరు వంశపు రాజు. ఇతడికి బ్రహ్మదత్తుడు పుట్టాడు. బ్రహ్మదత్తుడి వందమంది కొడుకులను నీపులని పిలిచేవారు. – భాగ. 2. ఒక రాజర్షి. భనందుడికి శస్త్రవిద్య నుపదేశించాడు. – మార్క.

నీల : 1. కపిశ కూతురు. – బ్రహ్మం. 2. గోపిక. కుంభకుడి కూతురు. నారదుడి మాటలు విని కృష్ణుణ్ని మోహిస్తుంది. కుంభకుడి ఇంట్లో ఎవరికీ వశం గాకుండా ఉన్న వృషభాల్ని శ్రీకృష్ణుడు బంధించి నీలను వివాహమాడతాడు. – నీసు.

నీలకంఠ క్షేత్రం : హిమాలయాల దగ్గర కౌశికీనది పుట్టేచోటు.

నీలగిరి : జంబూద్వీపంలోని ఇలావృతమనే ప్రాంతంలో ఉన్న పర్వతం. – దే.భా.

నీలధ్వజుడు : మాహిష్మతీ పురాధిపతి. ఇతడి పెద్ద భార్య జ్వాల. ఆమెకు స్వాహా పుడుతుంది. స్వాహాదేవి అగ్నిని వరిస్తుంది. నీలధ్వజుడు ధర్మరాజు యాగాశ్వాన్ని కట్టేస్తాడు. అర్జునుడితణ్ని ఓడిస్తాడు. నీలధ్వజుడి రెండోభార్య ఇతడి పిరికితనాన్ని నిందించి ఇతణ్ని విడిచి వెళ్తుంది.–జైభా.

నీలి : అజమీఢుడి రెండో భార్య. దుష్యంతుడు, పరమేష్ఠి వీరి కొడుకులు. – భాగ.

నీలిని : శునశ్శేపుడి భార్య. వీరి కూతురు శాంతి. – అగ్ని.

నీలుడు : 1. కద్రూ కశ్యపులకు పుట్టిన సర్పం. 2. హైహయవంశపు రాజు. ఇతణ్ని దుర్యోధనుడనీ పిల్చేవాళ్ళు. కౌరవుల పక్షాన యుద్ధం చేశాడు. – భార. 3. సుగ్రీవుడి సేనలోని వానరుడు. అగ్నికొడుకు. రావణుడి మంత్రి ప్రహస్తుణ్ని చంపుతాడు. – రామా. 4. పాండవపక్షాన పోరిన యోధుడు. ఇతణ్ని అశ్వత్థామ చంపుతాడు. – భార. 5. నళిని, అజమీఢుల కొడుకు. ఇతడి కొడుకు శాంతి. – భాగ. 6. దుర్జయుడనే రాజు పరివారంలో ఒకడు. గౌరముఖుడనే ముని మణిని లాక్కోవాలని ప్రయత్నించి విష్ణువు చేతిలో మరణిస్తాడు. – వరా.

నృగుడు : 1. వైవస్వత మనువు వంశంవాడు. క్షుపుడి కొడుకు. ఇతడు పర్వతుడనే బ్రాహ్మణుడికిచ్చిన గోవును తిరిగి అనారతుడనే బ్రాహ్మణుడికి దానమిస్తాడు. పర్వత అనారతులకు ఆవు ఎవరిదనే విషయంలో పోట్లాట వచ్చి పరిష్కారానికి రాజధాని కెళ్తారు. రాజు ఎంతకూ బయటకు రాకపోవడంతో వీరు కోపించి రాజును ఊసరవెల్లిగా మారమని శపించి శ్రీకృష్ణస్పర్శతో శాపవిమోచనమౌతుందని చెప్తారు. శ్రీకృష్ణుడితడికి మోక్షాన్నిస్తాడు. – భార. 2. ఒక రాజు. వేటాడి అలసి విద్రిస్తుంటే దొంగలు ఇతడి ధనాన్నపహరించాలని యత్నిస్తారు. ఇతని శరీరంనుంచి ఒక స్త్రీ వెలువడి రక్షిస్తుంది. ఇతడు రామదేవుడి ఆశ్రమానికి వెళ్ళి ఆమె ఎవరంటే శ్రావణశుక్ల ద్వాదశినాడు చేసిన వ్రతంవల్ల వచ్చిన పుణ్యకాంత అని అతడు వివరిస్తాడు. – వరా.

నృచక్షుషుడు : యయాతి వంశపురాజు. – భాగ.

నృషదుడు : మహర్షి. కణ్వుడి తండ్రి. – ఋగ్వేదం.

నృషర్తుడు : ఋషి. ఋగ్వేదకాలంలో జీవించాడు. – ఋగ్వేదం.

నృసింహమూర్తి : హిరణ్యకశిపుడికి బ్రహ్మ నరులవల్లగాని, మృగాలవల్ల గాని, రాత్రిగాని, పగలుగాని, ప్రాణితోగాని, అప్రాణితోగాని, మరణం లేకుండా వరమిస్తాడు. ఆ వరంవల్ల గర్వమెక్కి జనాల్ని బాధిస్తున్న హిరణ్యకశిపుణ్ని సంహరించడానికి బ్రహ్మవరానికి భంగం కలగకుండా విష్ణువెత్తిన అవతారం నృసింహమూర్తి.–భాగ.

నేపాలం : నేపాల్ రాజ్యం. కర్ణుడు తన

దిగ్విజయ యాత్రలో దీన్నికూడా జయిస్తాడు. - భార.

నేమి : దశరథుడి అసలుపేరు. చూ. దశరథుడు.

నేమిచక్రుడు : ఒకప్పుడు హస్తినాపురాన్ని పరిపాలించిన రాజు. యమునానది వరదలకు ఇది కొట్టుకొని పోతే నేమిచక్రుడు కౌశాంబి దగ్గర వేరే నగరాన్ని నిర్మిస్తాడు. - భాగ.

నేమిహంసపదం : భారతదేశంలో ప్రధానమైన స్థలం. ఆనర్తప్రాంతంలోని అక్షప్రపతనం దగ్గర ఉంది. గోపతి, తాళకేతులను కృష్ణుడు చంపిం దిక్కడే.

నైకపృష్ఠ : భరతవర్షంలోని ఒక ప్రాంతం. - భార.

నైగమేయుడు : సుబ్రహ్మణ్యుడి సోదరుడు. - విష్ణు.

నైకబాహు : పార్వతి. - అగ్ని.

నైధ్రువుడు : కశ్యపుడి వంశానికి చెందినవాడు. కశ్యపుడి మనుమడు. అవత్సర మహర్షి కొడుకు. - వాయు.

నైమిశారణ్యం : 1. గౌరముఖుడి ఆశ్రమ ప్రాంతంలోని అరణ్యం. ఈ ముని మణి నపహరించడానికి వచ్చిన రాజు సైన్యాన్ని విష్ణువు నిమిషంలో సంహరించడంతో ఆ ప్రాంతానికి నైమిశారణ్యం అనే పేరొచ్చింది. - వరా. 2. తపస్సు చేసుకోవడానికి సరైన స్థలం చెప్పమన్న బ్రాహ్మణులను చూసి బ్రహ్మ "నేనో దర్భలతోచేసిన రథాన్ని విసిరేస్తాను. అది పడ్డచోట తపస్సు చేసుకో"మంటాడు. రథనేమి పడిన చోటే నైమిశారణ్యం. - స్కాంద. 3. పరమేష్ఠి సత్రయాగం చెయ్యాలనుకొని తిరుగుతుంటే ధర్మరథచక్రం నేమి పడిపోతుంది. అదే నైమిశారణ్యం. - బ్రహ్మ.

నైమిషకుంజం : కురుక్షేత్రానికి సమీపానున్న పవిత్రస్థలం. నైమిశారణ్య ఋషులు దీన్ని నిర్మించారు. ఇక్కడ స్నానం చేస్తే అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

నైమిషేయం : పవిత్రస్థలం. సరస్వతినది ఇక్కడిదాకా పడమరకు ప్రవహించి ఇక్కడినుంచి తూర్పుకు ప్రవహిస్తుంది. - భార.

నైర్భతం : భారతదేశంలోని నగరప్రాంతం. - భార.

నైర్భతి : రాక్షసుడు. ప్రపంచ సంరక్షకుల పేర్లలో ఇతడి పేరుకూడా ఉంది. - భార.

నోధసుడు : ఋగ్వేదకాలంలోని ముని. దేవతలను స్తుతించి తన కోరికలన్నీ తీర్చుకున్నాడు. - ఋగ్వేదం.

నౌకర్ణి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

నౌబంధనం : హిమాలయ శిఖరం. హిరణ్యకశిపుడు వేదాల్ని దొంగిలించి సముద్రంలో దాక్కున్నాడు. వీటిని రక్షించడానికి విష్ణువు మత్స్యావతారం ఎత్తాడు. అప్పుడు ప్రపంచం జలమయమైంది. దాన్నించి మహర్షులు తప్పించుకున్నారు. భూమి మీద హిమాలయాల చివరిదాకా నీళ్ళు వచ్చాయి. సప్తర్షులు వారి నావను ఈ శిఖరానికి కట్టేశారు. అందుకని దీనికి పేరొచ్చింది. (నౌ = నావ; బంధనం = కట్టడం). - భార.

న్యగ్రోధ తీర్థం : ఉత్తర భారతదేశంలోని దృషద్వతి నదీతీరాన ఉన్న పవిత్రస్థలం. - భార.

న్యగ్రోధుడు : ఉగ్రసేనుడి కొడుకు. కృష్ణుడితో పోరాడాడు. బలరాముడి చేతిలో మరణించాడు. - భాగ.



పక్థుడు : వేదకాలంలోని రాజు. అశ్వినీ దేవతలితణ్ణి రక్షించారు. ఇంద్రుడికి ఇతనిమీద అభిమానముంది. దాశరాజ్ఞ యుద్ధంలో త్రసదస్యుడికి పక్షాన ఉండి సుదాసుడికి వ్యతిరేకంగా పోరాడతాడు. - ఋగ్వేదం.

పక్షం : చూ. కాలమానం.

పక్షాలిక : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.

పక్షివంశం : దక్షుడి కూతురు. తామ్రకు, కశ్యపుడికి ఐదుగురు కూతుళ్ళు పుడతారు. వీళ్ళలో క్రౌంచికి గుడ్లగూబలు, భాసికి భాసులు, శ్యేనికి గద్దలు, ధృతరాష్ట్రికి హంసలు పుడతాయి. - వా.రామా.

పంకజిత్తు : గరుడుడి కొడుకు. - భార.

పంకదిగ్ధాంగుడు : సుబ్రహ్మణ్యుడితోబాటు రాక్షసులకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఒక దేవుడు. - భార.

పంక్తి : సూర్యుడి రథాశ్వం. అతడి రథానికి ఏడు గుర్రాలుంటాయి. మిగిలినవి గాయత్రి, బృహతి, ఉష్ణిక్కు, జగతి, త్రిష్టుప్పు, అనుష్టుప్పులు. - విష్ణు

పంచకర్ణ వాత్స్యాయనుడు : వైదిక ఆచార్యుడు. యోగ పరిభాషలో శరీరంలోని ప్రాణవాయువుల్ని 'సప్తసూర్యు'లని పిలుస్తారు. పంచకర్ణ వాత్స్యాయనుడికి వీటిగురించి మంచి పరిజ్ఞానముంది. - తైత్తిరీయ ఆరణ్యకం.

పంచ కర్పటం : పశ్చిమ భారతదేశంలోని ఒక ప్రాంతం. నకులుడు దీన్ని జయిస్తాడు. - భార.

పంచకుడు : దేవాసుర యుద్ధ సమయంలో ఇంద్రుడు సుబ్రహ్మణ్యుడికిచ్చిన ఇద్దరు వీరుల్లో ఒకడు. ఇంకొకడు ఉత్క్రోశుడు. - భార.

పంచగంగ : ఉత్తర భారతదేశంలోని పుణ్యస్థలం. మృత్యుదేవత ఇక్కడే తపస్సు చేసింది. అప్పట్నుంచీ ఈ ప్రదేశం పవిత్రమైంది. - భార.

పంచగణం : ఉత్తర భారతదేశంలోని రాజ్యం. పాండవుల కాలంలో దీన్ని పాలించే రాజును అర్జునుడు ఓడిస్తాడు. - భార.

పంచగౌళులు : సారస్వత, కన్యాకుబ్జ, మిథిల, గౌడ, ఉత్కల దేశాల్లోని బ్రాహ్మణులను పంచగౌళు లంటారు.

పంచచూడ : అప్సరస. స్త్రీస్వభావమేమిటని నారదు డడిగితే పరపురుషులను కలవాలను కోవడం మొదలైనవని ఈమె చెప్తుంది. - భార.

పంచజని : విశ్వరూపుడి కూతురు. రుషభుడి భార్య. వీరికి సుమతి, రాష్ట్రభృతి (రాష్ట్రభుక్కు), సుదర్శనుడు, ఆవ(చ)రణుడు, ధూమ్రకేతు (ధూమకేతువు) అనే కొడుకు లున్నారు. - భార.

పంచజనుడు : 1. ఒక ప్రజాపతి. తనకూతురు అసిక్నిని దక్షుడి కిస్తాడు. - భాగ. 2. రాక్షసుడు. సాందీపుడి కూతుర్ని ఎత్తుకుపోతాడు. బలరామకృష్ణు లితణ్ని సంహరిస్తారు. - విష్ణు. 3. సంహ్లాదుడి కొడుకు.

పంచజనులు : బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నిషాదులను కలిపి పంచజనులంటారు. - ఋగ్వేదం.

పంచతంత్రం : చిన్నపిల్లలకు జీవితం మీద అవగాహన కలగడానికి విష్ణుశర్మ రాసిన కథల పుస్తకం. అమరశక్తి అనే రాజు కొడుకులను వివేకవంతులను చెయ్యడానికి విష్ణుశర్మ వారికి పంచతంత్రాలను బోధిస్తాడు. అవే కథా రూపంలో వ్యాప్తి చెందాయి. దీన్ని దాదాపు రెండువందల భాషలలోకి అనువదించారు. దీంట్లో ఐదు అధ్యాయాలున్నాయి. మొదటిది 'మిత్రభేదం'. 'విభజించి పాలించడం' అనే సూత్రాన్నిది నేర్పిస్తుంది. కరటక దమనకులనే నక్కలు, సంజీవకమనే ఎద్దు, పింగళకమనే సింహం దీంట్లో ప్రధాన పాత్రలు. రెండోది 'మిత్రలాభం.' స్నేహితులను ఎంత జాగ్రత్తగా ఎన్నుకోవాలో ఇది చెప్తుంది. దీంట్లో మంథర మనే తాబేలు, చిత్రాంగదుడనే జింక, లఘుపతనకమనే కాకి, హిరణ్యకమనే ఎలుక ప్రధాన పాత్రలు. చిత్రగ్రీవుడనే పావురం పాత్రకూడా ఈ అధ్యాయంలోనే వస్తుంది. ఈ అధ్యాయాన్ని 'సుహృల్లాభ'మనీ

అంటారు. మూడోది 'కాకోలూకీయం'. ఇది సహజ శత్రువుల మధ్య సాన్నిహిత్యం ఎటువంటి దుష్పరిణామాలకు దారితీస్తుందో చెప్తుంది. మేఘవర్ణుడనే కాకి, అమర్దనుడనే గుడ్లగూబ దీంట్లో ప్రధానపాత్రలు. నాలుగో అధ్యాయాన్ని "లబ్ధప్రణాశ (లబ్దనాశ)"మంటారు. చేజిక్కిం దాన్ని అవివేకంతో పోగొట్టుకొనే వారి కథ ఇది. బలీముఖమనే కోతి, శింశుమారమనే మొసలి దీంట్లో ప్రధానపాత్రలు. చివరిది, ఐదోది ఐన 'అపరీక్షితకారక (అసంప్రేక్ష్యకారిత్వ)' మనే అధ్యాయంలో ముందువెనకలు చూడకుండా పనులు చేస్తే వచ్చే నష్టాలు, మంచి మాటలు పెడచెవిన పెట్టడం వల్ల వచ్చే నష్టాలగురించి చెప్పారు. దేవశర్మ, యజ్ఞసేన మొదలైన వారిందులో ఉంటారు.

1. మిత్రభేదం : మహిలారోప్యమనే నగరంలో వర్ధమానుడనే వర్తకుడుండేవాడు. ఒకసారి ఎద్దు లబండిలో ప్రయాణిస్తున్నప్పుడు అతడి ఎద్దు సంజీవకం గాయపడుతుంది. దాన్ని తన అనుచరులకు వదిలి అతడు తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. అనుచరులుకూడా చీకటి పడ టంతో క్రూరమృగాలకు భయపడి దాన్ని అక్కడే వదిలి వెళ్ళిపోతారు. అది మెల్లిగా కోలుకొని అడవిలో గడ్డితిని బలిసి ఒకసారి భయంకరంగా రంకె వేస్తుంది. ఆ అడ వికి రాజైన పింగళకమనే సింహం ఆ రంకె విని కొత్తజంతువేదో అడవిలో ప్రవేశించిందని భయపడి గుహవదలి బైటకు రాకుండా కాలం గడుపుతుంటుంది. ఈ సింహం మంత్రి ఒక నక్క. దీనికి కరటక దమనకులని ఇద్దరు కొడుకులుండేవారు. రాజుగారిని భయపెట్టిన విషయమేమిటో కనుక్కుందామని దమనకుడు కరటకుడిని అడుగుతాడు. కరటకుడు అనవసర విషయాల్లో తలదూర్చవద్దని ఒక కథ చెప్తూ "వడ్రంగులు సగంకోసి వదిలేసిన కొయ్యమీద కూచొని వారు పెట్టిన అడ్డసీలను పీకి ఒక కోతి తోకనలిగి చచ్చింది." అని చెప్తాడు. ఈ మాటలు దమనకుడికి రుచించవు. కరట కుడికి ఎన్నో రకాలుగా నచ్చచెప్తాడు. చివరకు కరటకుడు కూడా అంగీకరిస్తాడు. దమనకుడు రాజు దగ్గరకు వినయంగా వెళ్ళి భయకారణం రాబట్టి, ఆకారాన్ని చూసి మోసపోగూడదని, దానికో కథ చెప్తూ "యుద్ధభూమిలో గాలికి శబ్దం చేస్తున్న ఢక్కాను చూసి ఒక నక్క దాన్నో జంతువుగా భావించింది. చివరకు దానితోలు తీసింతర్వాతగానీ అసలు స్వరూపం దాని కవగాహన కాలేదు" అని చెప్తుంది. ఇది విని సింహం సంతోషించి శబ్దం ఎక్కడనుంచి వచ్చిందో కనుక్కురమ్మని దమనకుడిని పంపి స్తుంది. దమనకుడు సంజీవకుణ్ని కలుసుకొని రాజుగారు పిలుస్తున్నారని చెప్పి తీసుకొస్తాడు. అప్పట్నుంచీ సంజీవక పింగళకులు గాఢ స్నేహితులౌతారు. పింగళకుడు తన అనుచర బృందాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తాడు. దీనికి దమనకుడు విచారించి కరటకుడి దగ్గరకు వెళ్ళి ఇదంతా స్వయంకృతాపరాధమేనని ఒక కథచెప్తూ "పూర్వం దేవశర్మ అనే సన్యాసి దొంగలకు భయపడి తన ధనాన్నంతా ఒక బొంతలో కుట్టి ఉంచాడు. దీన్ని కనిపెట్టిన ఆషాడభూతి అనే దొంగ ఇతడి శిష్యుడిగా చేరి నమ్మకంగా ఉంటుంటాడు. ఒకసారి దేవశర్మ స్నానానికి వెళ్తూ ఆ బొంతను ఆషాడభూతికి ఇస్తాడు. స్నానం చేసి తిరిగివస్తూ పోట్లాడుకుం టున్న రెండుమేకల తలలనుంచి వచ్చే రక్తాన్ని తాగాలని వాటి మధ్యకు వచ్చి నలిగి చచ్చిపోయిన నక్కను చూస్తాడు. తిరిగివచ్చి ఆషాడభూతి తన బొంతతోసహా ఉడాయించాడని గ్రహిస్తాడు." అని చెప్తాడు. ఇది విని కరటకుడు సంతోషి స్తాడు. వాళ్ళిద్దరూ ప్రత్యామ్నాయం గురించి ఆలోచిస్తుంటే దమనకుడు తెలివితో ఏదైనా సాధించవచ్చని ఒక కథ చెప్తూ "పూర్వం ఒక కాకి తన భార్యపెట్టే గుడ్లు మాయమౌడానికి

కారణం ఒక పాముని తెలుసుకొని దాన్నంతం చెయ్యడానికి తన స్నేహితుడైన నక్కను సలహా అడుగుతుంది. ఆ నక్క కాకికో కథ చెప్తుంది. "ఒక కొంగ ఆకలితో ఉండి సరస్సు దగ్గరకు వెళ్తుంది. సరస్సులో చాలా చేపలున్నాయి. ఇది విచారంగా సరస్సు ఒడ్డునే ఉంటుంది. దీని విచారవదనం చూసి ఒక ఎండ్రకాయ దీని దగ్గరకు వచ్చి కారణమడుగుతుంది. కొంగ "మా జీవనాధారం చేపలే అని తెలుసుకదా! ఈ సరస్సులో చేపలన్నిటిని పడదామని ఒక జాలరి వస్తున్నారు. ఇదే నా దిగులుకు కారణం"అని చెప్తుంది. ఇది విన్న చేపలు ఎలాగైనా మమ్మల్ని రక్షించమని కొంగ నడుగుతాయి. కొంగ ఒప్పుకొని దూరంగా తీసికొనివెళ్ళి ఒక్కోదాన్ని తింటుంటుంది. ఎండ్రకాయకు అనుమానం వచ్చి తననుకూడా అక్కడకు తీసుకువెళ్ళ మంటుంది. కొంగ యధాప్రకారం తన స్థానానికి తీసుకొని వెళ్ళగానే ఎండ్రకాయ చేపల ఎముకలు మొదలైనవి చూసి తనకు మరణం తప్పదనుకొని తెగించి కొంగమెడ కొరుకుతుంది. దాంతో కొంగ చచ్చిపోతుంది." కాకి దీన్ని విని సంతోషిస్తుంది. అప్పుడు నక్క ఈ సరస్సు దగ్గర స్నానం చెయ్యడానికి వచ్చే వాళ్ళ నగ తీసి ఒక కొమ్మకు తగిలించమని చెప్తుంది. దాన్ని చూసిన ప్రయాణికులు చెట్టుకింది పుట్టలో ఉన్న పాముని చంపి ఆ నగ తీసుకొని పోతారు." ఇది విన్న కరటకుడికి ఎద్దు, సింహాల మధ్య వైరం పెట్టవచ్చనిపిస్తుంది. దీన్ని ఇంకొంచెం బలపరచడానికి దమనకు డింకో కథ చెప్తారు. "పూర్వం మదోత్కట మనే సింహం ఉంది. అది అడవిలో జంతువు లన్నిటిని ఇష్టం వచ్చినట్లు వధిస్తుంటే అవి భరించలేక సింహం దగ్గరకు వెళ్ళి మేమే రోజుకు ఒకరు చొప్పున నీ గుహకు వస్తామని చెప్తాయి. సింహం అంగీకరిస్తుంది. ఒకసారి కుందేలు వంతు వస్తుంది. అది ఆలస్యంగా వెళ్ళి వేరే సింహం అడ్డగించడం వల్ల ఆలస్యమైందని చెప్తుంది. సింహం కోపించి వేరే సింహం దగ్గరకు తీసుకు వెళ్ళమనగానే కుందేలు దాన్ని నిశ్చలంగా నీరున్న ఒక బావి దగ్గరకు తీసుకువెళ్ళి తొంగిచూడమంటుంది. సింహం నీళ్ళలోని తన ప్రతిబింబాన్నే వేరే సింహంగా భావించి దాంట్లో దూకి మరణిస్తుంది." ఇది విన్న కరటకుడికి పూర్తి విశ్వాసం కలిగి సంజీవక పింగళకుల మధ్య వైరం కల్పించడానికి దమనకుడిని పంపిస్తుంది. ఇది వెళ్ళి సంజీవకుడు రాజును పదవినుంచి తొలగించాలని ఆలోచిస్తున్నాడని, ఒక్కరినే మంత్రిగా ఉంచుకోవడం మంచిది కాదని రాజుతో చెప్తుంది. ఐనా పింగళకుడి మనసు మారదు. సింహాన్ని ఎద్దు ఏం చెయ్యగలదు? అంటుంది. దమనకుడు ఎవర్నీ గుడ్డిగా నమ్మకూడదని ఒక కథ చెప్తూ "మందవిసర్పిని అనే పేను రాజుగారి శయ్యమీద నివసిస్తుండేది. ఒక నల్లి వచ్చి దీంతో స్నేహం చేస్తుంది. రాత్రి కాగానే ఇది రాజుగారిని కుట్టి తప్పించుకుంటుంది. రాజభటులకు పేనుమాత్రమే కనిపించడంతో దాన్నే చంపుతారు." సింహానికి ఈకథ బాగా నచ్చుతుంది. కానీ ఎద్దు ఏదన్నా తప్పుచేసిందని తెలిస్తే తప్ప ఏమీ చెయ్యలేనంటుంది. దమన కుడు వెంటనే ఎద్దు దగ్గరకు వెళ్ళి చిన్న ప్రాణులకు పెద్దవాళ్ళతో స్నేహం అంతమంచిది కాదని చెప్తుంది. సంజీవకుడి సత్యాన్ని బలపర చడానికి ఒక కథ చెప్తారు. "మదోత్కట మనే సింహానికి పులి, నక్క, కాకులు మంత్రులుగా ఉండేవి. ఒకసారి వీళ్ళో ఒంటెను చూస్తారు. అది యజమాని పెట్టే బాధలు పడలేక వీటితో వస్తానంటే అవి దీన్ని రాజుగారి దగ్గరకు తీసుకుపోతాయి. త్వరలోనే సింహానికి, ఒంటెకు మంచిస్నేహం ఏర్పడి మిగతావాటి నికూడా పట్టించుకోవు. మంత్రులన్నీ కలిసి ఒంటెను చంపమని సింహానికి సలహానిస్తాయి. సింహం అంగీకరించదు. అప్పుడు కాకి తనను

సంహరించమంటుంది. చిన్న ప్రాణి కాబట్టి సింహం దాన్ని చంపదు. అట్లాగే నక్క, పులులు కూడా అడుగుతాయి. వాటినికూడా సింహం చంపదు. ఇదంతా చూసి ఒంటె కూడా తనను చంపమనగానే పులి, నక్కలు కలసి దాన్ని చంపేస్తాయి." ఈ కథ చెప్పి ఆత్మరక్షణకోసం అవసరమైతే నేను సింహంతో పోరాటానికి సిద్ధంగా ఉన్నానని చెప్తుంది. వెంటనే దమన కుడు శత్రువు బలం తెలీకుండా యుద్ధానికి వెళ్ళగూడదని చెప్తూ, "ఒక సీటిపక్షి భార్యతో సముద్ర తీరాన సంతోషంగా నివసిస్తుండేది. భార్య గుడ్లు పెట్టడానికి సరైన స్థలాన్ని వెదకమంటే సముద్రతీరంలోనే గుడ్లు పెట్టమం టుంది. సీటి అలలు వాటిని లాక్కుపోతాయని భార్య చెప్తుంది. సీటిపక్షి "పూర్వం సంకట, వికటులనే తన సన్నిహితుల మాట వినక ఒక తాబేలు మరణిస్తుంది" అని చెప్పి రాబోయే కష్టాలను ఊహించుకొని విచారంగా ఉండటం అవివేకమని చెప్తూ ఒక కథ చెప్తుంది. "పూర్వం ఒక చెరువులో అనాగత, ఉత్పన్నమతి, యుద్భవి ష్యమనే చేపలుండేవి. జాలరివాడు వస్తున్నాడని తెలిసి అనాగతమనే చేప ముందే వేరేచోటుకు వెళ్తుంది. జాలరి వచ్చి వల పన్నింతర్వాత చచ్చిన దానిలా పడుండి ఉత్పన్నమతి తప్పిం చుకుంటుంది. యుద్భవిష్యం మాత్రం ఏ ఆలోచనా రాక జాలరి చేతిలో మరణిస్తుంది." కాబట్టి నేనుకూడా ఉత్పన్నమతిలా అప్పటికి ఏదో ఉపాయం ఆలోచిస్తాను. నువ్వుమాత్రం సముద్రతీరాన్నే గుడ్లు పెట్టమని చెప్తుంది. ఆడపక్షి గుడ్లు పెట్టగానే సముద్రపు అలలు వాటిని తీసుకుపోతాయి. వెంటనే సీటిపక్షి తనవారందర్నీ సమావేశపరచి గరుడుడి దగ్గరకు, దానిద్వారా విష్ణువు దగ్గరకు వెళ్ళి వరుణుడితో తన గుడ్లను వెనక్కు తెప్పించుకుంటుంది." దమనకు డిది చెప్పి పింగళకుడి దగ్గరకు వెళ్ళి సంజీవకుడిమీద లేనిపోని చాడీలన్నీ చెప్తాడు. క్రమంగా సంజీవక, పింగళకుల మధ్యవైరం పెరుగుతుంది. దమనకు డిదంతా కరటకు డితో చెప్పగానే కరటకుడు "నువ్వు అవివేకంగా ప్రవర్తించావు. ఒక పని సాధించడానికి సామ, దాన, భేద, దండోపాయాల్ని క్రమపద్ధతిలో పాటించాలి. దీనికో కథ చెప్తాను వినమం టాడు. "ఒకసారి ధర్మబుద్ధి, దుష్టబుద్ధి అనే సోదరులకు ఒక చెట్టు మొదట్లో నిధి దొరుకుతుంది. దాన్ని ఆ చెట్టుకిందే పూడ్చి పెట్టమని దుష్టబుద్ధి ధర్మబుద్ధికి చెప్పి ఆ రాత్రే దాన్ని దొంగిలిస్తాడు. ధనం పోయిందని ఇద్దరూ రాజు దగ్గరకు వెళ్తారు. ఆ చెట్టు దగ్గరకు వెళ్ళి కాలే నూనెలో చేతులు పెట్టి వారి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోమంటాడు రాజు. దుష్టబుద్ధి తండ్రి దగ్గరకు వెళ్ళి చెట్టుతొర్రలో కూర్చొని ధర్మబుద్ధే ధనాన్ని దొంగిలించాడని చెప్పమని బతిమాలుకుంటాడు. తండ్రి అంగీ కరించక ఎత్తు వేసేటప్పుడు పైఎత్తు కూడా ఆలోచించాలని "పూర్వం ఒక కొంగ ఒక చెట్టుమీద నివసిస్తుండేది. ఆ చెట్టుకిందే పుట్టలో నివసిస్తున్న పాము దీని పిల్లల్ని తింటుండేది. అప్పుడు కొంగ తన స్నేహితుడు నక్క సలహాతో కొన్ని చేపల్ని పుట్టలోకి వదలి ఆ పుట్టలోకి ముంగిస వెళ్ళేలా చేసి తన శత్రువు పీడ వదిలించుకుంటుంది." నేనటువంటి పనులు చేయనని చెప్తాడు. కానీ కొడుకు బలవంతం మీద వెళ్ళి చెట్టుతొర్రలో కూచొని రాజభటులు రాగానే దుష్టబుద్ధే అవినీతిపరుడని చెప్తాడు. దుష్టబుద్ధి దాన్ని ఒప్పుకోడు. తండ్రి బయట కువచ్చి జరిగిందంతా చెప్తాడు. రాజభటులు దుష్టబుద్ధిని వధిస్తారు." కరటకుడిది చెప్పి దమనకుడి నాప్రయత్నం నుంచి విరమింపజేయా లని ప్రయత్నిస్తాడు. సంజీవక పింగళకులు సాధు హృదయులు. క్రూరులనే మోసగించాలిగాని మంచివాళ్ళను కాదని ఒక కథ చెప్తాడు. "పూర్వం ఒక వర్తకుడు తీర్థయాత్రలకు వెళ్తూ తన

వెయ్యి బారువల ఇనుమును మిత్రుడిదగ్గర దాచి వెళ్తాడు. తిరిగివచ్చి మిత్రుణ్ణి ఇనుము నిమ్మంటే ఎలుకలు తిన్నాయని చెప్తాడు. వర్తకుడు తనకు మోసం జరిగిందని తెలిసి మౌనంగా ఉంటాడు. కొన్నాళ్ళ తర్వాత మిత్రుడి కొడుకును బంధించి గద్ద ఎత్తుకొని పోయిందని చెప్తాడు. ఇతడి మిత్రుడు రాజుదగ్గరకు వెళ్తాడు. ఇతడుకూడా రాజుదగ్గరికి వెళ్ళి మిత్రుడికి చెప్పిందే చెప్తాడు. రాజు నమ్మడు. వెయ్యి బారువల ఇనుమునంతా ఎలుకలు తిన్న దేశంలో పద్దెనిమిదేళ్ళ పిల్లవాడిని గద్ద ఎత్తుకుపోవడం అసంభవం కాదని చెప్తాడు. రాజు నిజం తెలుసుకొని వర్తకుడి మిత్రుణ్ణి శిక్షిస్తాడు." దమనకు డిది వినికూడా మౌనంగా ఉంటాడు. చివరకు సంజీవక పింగళకుల పోరాటంలో సంజీవకుడు మరణిస్తాడు.

2. మిత్రలాభం/సుహృల్లాభం : పూర్వం లఘుపతనకమనే కాకి ఒక చెట్టుమీద నివసిస్తూ వేటగా డొకడు ఆ చెట్టుకిందే వలపన్నడం చూస్తుంది. ఒక పావురాల గుంపు ఆవలలో చిక్కుకొని చిత్రగ్రీవుడనే పావురం సలహా ప్రకారం వలతో సహా వేరే చోటుకెగిరిపోయి చిత్రగ్రీవుడి స్నేహితుడు హిరణ్యకుడనే ఎలుక సహాయంతో ఆ ఆపదనుంచి బైటపడతాయి. ఎలుక ఔదార్యాన్ని చూసి కాకి దాంతో స్నేహం చెయ్యాలనుకుంటుంది. దానికి ఎలుక ఎంతకీ అంగీకరించకపోవడంతో ఆత్మత్యాగానికి ప్రయత్నిస్తుంది. ఎలుక దాన్ని నివారించి స్నేహం చేస్తుంది. ఒకసారి కరువు వచ్చి ఇవి రెండూ కాకి స్నేహితుడు మంథరమనే తాబేలు ఉన్న చోటుకు వెళ్తాయి. మంథరం హిరణ్యకుణ్ణి ఉన్నచోటును ఎందుకు వదిలావని అడుగుతుంది. "ఇన్నాళ్ళూ అక్కడ చూడాకర్ణుడనే సన్యాసి తిండివల్ల బలికే వాడినని, వినాకర్ణుడనే ఇంకో సన్యాసి రావడంతో ఆహారం దొరక్క వచ్చాన"ని చెప్తాడు. కొంతకాలానికి వీరికి చిత్రాంగదుడనే లేడికూడా స్నేహితు డౌతాడు. ఒకసారి అది వేటగాడికి దొరుకుతుంది. లఘుపతనకం ఆ విషయం చెప్పగానే హిరణ్యకుడు వెళ్ళి వల కొరికేస్తాడు. ఈలోపలే ఏమైందో అని తాబేలు కూడా అక్కడకు వస్తుంది. ఈలోపలే వేటగాడు వస్తాడు. కాకి, ఎలుక, లేడి తప్పించుకుం టాయి. తాబేలు పట్టుబడుతుంది. తాబేలును రక్షించడానికి లేడి చచ్చిందానిలా పడుంటే కాకి ముక్కుతో పొడుస్తుంటుంది. వేటగాడు తాబేలును పక్కనపెట్టి లేడికోసం వెళ్తాడు. ఎలుక తాబేలును విడిపిస్తుంది. అన్నీకలిసి తప్పించుకుంటాయి.

3. సంధి విగ్రహం/కాకోలూకీయం : ఎదుటి వారి తత్వాన్ని సరిగా తెలుసుకున్న తర్వాతే వారితో స్నేహం చెయ్యాలి. ఒక అడవిలో మేఘవర్ణుడనే వాయసరాజు తన అను చరులతో నివసిస్తుండేవాడు. కొంచెం దూరంలో అమర్దనుడనే గుడ్లగూబల రాజుకూడా తన అనుచరులతో నివసిస్తుండేవాడు. ఒక రాత్రి అమర్దనుడు ఆకస్మికంగా మేఘవర్ణాదులపై దాడి చేస్తాడు. రాత్రిపూట కాకులకు కళ్ళు కనిపిం చవు కాబట్టి చాలా కాకులు మరణిస్తాయి. మేఘవర్ణుడు అతడి మంత్రులు ఉద్దీపక, సందీపక, అనుదీపక, చిరంజీవులు ఇంకొందరు మాత్రమే ఆ దాడినుంచి తప్పించుకుంటారు. శత్రువులమీద పగతీర్చుకోడానికి ఒక్కోటి ఒక్కో మార్గాన్ని సూచిస్తాయి. మౌనంగా ఉన్న చిరం జీవిని కూడా రాజు మార్గాన్ని సూచించమని అడుగుతాడు. చిరంజీవి మన నోరు మంచిది కాకపోవడంవల్లే మనం శత్రువులమయ్యామని ఒక కథ చెప్తుంది. "పూర్వం ఒక చాకలికి గాడిదొకటి ఉండేది. వాడు దాన్ని సరిగా మేపలేక వదిలేస్తుండటంతో అది ఇతరుల పొలాలకు వెళ్ళి మేసి వస్తుండేది. ప్రజలు దాన్ని బాధిస్తున్నారని చాకలి దానికో పులితోలు కప్పి వదులుతాడు. ప్రజలు భయపడుతుంటారు. ఒక రైతు ధైర్యం చేసి ముసుగేసుకొని దానిదగ్గరకు వెళ్తే

ఇతణ్ణే ఆడగాడిద అని భ్రమించి అది ఓండ్ర పెడుతుంది. రైతు దీన్ని సంహరిస్తాడు." చిరంజీవి ఇంకా చెప్తూ "ఒకసారి కొన్ని పక్షులు తమ నాయకుడిని ఎన్నుకోవాలనుకుని గుడ్లగూబను ఎన్నుకుంటాయి. దానికో కాకి అభ్యంతరం చెప్తూ నాయకుడు ఉత్తముడైతేనే మనల్ని అందరూ గౌరవిస్తారని, పగలంతా అంధురాలిగా ఉండే దీన్ని ఎన్నుకోవడం మంచిది కాదని చెప్తుంది. దీన్ని నిరూపించడానికో కథ చెప్తుంది. "పూర్వం పన్నెండేళ్ళ క్షామం వచ్చింది. ఒక ఏనుగుల గుంపు కూడా ఈ బాధకు గురై వాటి నాయకుడిని సలహా అడుగుతాయి. గజరాజు తన అనుచరులను చుట్టు పక్కలకు పంపిస్తాడు. ఒక ఏనుగు వచ్చి తానొక సుందర సరోవరాన్ని చూశానని, దాని ఒడ్డున చాలా కుందేళ్ళు ఉన్నాయని చెప్తుంది. ఇవన్నీ కలిసి అక్కడకు వెళ్ళి ఆ సరస్సును పాడుచేస్తాయి. వీటి తాకిడికి చాలా కుందేళ్ళు మరణిస్తాయి. కుందేళ్ళనీ కలిసి మార్గాంతరం ఆలోచిస్తాంటే విజయుడనే కుందేలు దీన్ని తాను పరిష్కరిస్తానని చెప్పి ఒక కొండ శిఖరం మీదకు ఎక్కి ఏనుగులు అటువైపు రాగానే "మేము చంద్రుడి సేవకులము. ఈ సరస్సు చంద్రుడు మాకిచ్చాడు. మీరు మళ్ళీ దీంట్లో ప్రవేశిస్తే చంద్రుడి ఆగ్రహానికి గురికావల్సి ఉంటుందని చెప్తుంది. ఇదివిని ఏనుగులు భయపడి వెళ్ళిపోతాయి." చిరంజీవి తాను చెప్పేదాన్ని కొనసాగిస్తూ అల్పుల పట్ల నమ్మకముంచడం కూడా శ్రేయస్కరం కాదని ఒక కథ చెప్తుంది. "నా నివాసానికి దగ్గరగా కపింజలమనే పక్షి ఉండేది. ఒకసారి కొన్నాళ్ళది రాకపోయేసరికి కుందేలొకటి దాని నివాసాన్ని ఆక్రమిస్తుంది. నేను వద్దని చెప్పినా వినిపించుకోలేదు. కపింజల పక్షి వచ్చినా లేవదు. రెండూ కలిసి న్యాయంకోసం దధికర్ణుడనే ఒక ముసలి పిల్లి దగ్గరకు వెళ్తాయి. అది వీటి రెండింటినీ భక్షిస్తుంది." ఇది విని గుడ్లగూబను తమ నాయకుడిగా ఎన్నుకోవాలనే నిర్ణయాన్ని పక్షులు మార్చుకుంటాయి. దాంతో గుడ్లగూబ కోపించి కాకి మీద పగతీర్చుకుంటానని శపథం చేస్తుంది. అందుకని కాకులు, గుడ్లగూబలు శత్రువులయ్యారని చెప్తుంది. చిరంజీవి ఇంకా చెప్తూ అల్పులను నమ్మకూడదని "ఒక బ్రాహ్మణుడు అల్పుల మాటలు నమ్మి మేకను కుక్క అని భ్రమించి దాన్ని వాళ్ళకే వదిలి వెళ్ళి మోసపోతాడు." అని చెప్తాడు. ఇంకా ఇట్లాంటి కథలు చాలా చెప్పి గుడ్లగూబలకు తాను తగిన శాస్తి చేస్తానని చెప్తుంది. వెంటనే తలగొరిగించుకొని చచ్చిన కాకుల రక్తాన్ని నెత్తికి పూసుకొని అమర్దనాదులుండే చోటుకి వెళ్ళి మిమ్మల్ని పొగిడినందుకు మేఘవర్ణుడు తననిలా చేశాడని చెప్తుంది. అమర్దనుడు తన మంత్రి బకుడిని సలహా అడుగుతాడు. శత్రువుల మధ్య వైరం మంచిదే అనిచెప్తూ బకుడో కథ చెప్తాడు. "ఒకసారి నక్క బ్రాహ్మణుడి ఆవును దొంగిలించడానికి వెళ్తుంది. దారిలో బ్రహ్మరాక్షసుణ్ణి కలుసుకుంటుంది. ఇతడు బ్రాహ్మణుణ్ణి చంపడానికి వెళ్తుంటాడు. వీళ్ళిద్దరికీ బ్రాహ్మణుడి ఇంటిదగ్గరకు వచ్చేసరికి గొడవ మొదలౌతుంది. ఇది విని బ్రాహ్మణుడు బైటికిపోయి ఆపదనుంచి గట్టెక్కుతాడు." ఇది విని మేఘవర్ణుడు తానిప్పుడు మరణించి గుడ్లగూబగా పుట్టి మేఘవర్ణుడిమీద పగ తీర్చుకుంటానంటుంది. అమర్దనుడు దాన్ని నివారించి "పూర్వం ఒక రుషి ఎలుకను యువతిగా మార్చి ఆమె పెళ్ళి చెయ్యలేక మళ్ళీ ఎలుకగానే మారుస్తాడు." కాబట్టి నీ వంశంలోనే ఉండమని చెప్తాడు. చిరంజీవి వాళ్ళతోనే ఉంటూ పగలంతా చిదుగులన్నీ పోగుచేసి చెట్టుమీద పెట్టి ఒక పగటిపూట నిప్పంటిస్తాడు. ఆ నిప్పుకు గుడ్లగూబలన్నీ కాలిపోతాయి. చిరంజీవిని మేఘవర్ణుడు అభినందిస్తాడు. అపుడు చిరంజీవి "ఒక

పాము కప్పలను తినడానికి వాటికో కథ చెప్పి నమ్మించి వీపుమీద మోసుకొని దూరంగావెళ్ళి వాటిని తిన్నదని"చెప్పి కార్యసాధనకు ఎటువంటి కష్టాన్నైనా భరించాలని చెప్తుంది. అప్పట్నుంచీ కాకులు సుఖంగా జీవిస్తున్నాయి.

4. లబ్ధనాశం : బలీముఖమనే కోతి తనవారి నుంచి విడిపోయి ఒంటరిగా ఒకనది ఒడ్డున నివసిస్తుండేది. దీని గంతులకు చెట్టుమీదనుంచి పడే పండ్లను శింశుమారమనే మొసలి తింటుం డేది. ఆ రకంగా వాటి రెండిటికీ స్నేహం కుదిరింది. ఇది మొసలి భార్యకు తెలిసి తాను రోగంతో ఉన్నానని, కోతి గుండెతోకానీ అది బాగుపడదని చెప్తుంది. శింశుమారం భార్యకోసం స్నేహితుణ్ణే వదులుకోవడానికి సిద్ధపడి మాయమాటలు చెప్పి కోతిని తన ఇంటికి తీసుకొని వెళ్తూ దారిలో అసలు విషయం చెప్తుంది. కోతి దీన్నించి తప్పించు కోవడానికి తన గుండె చెట్టుమీదే ఉందని, అది తీసుకొని వద్దామని చెప్తుంది. మొసలి నమ్మి కోతిని వెనక్కు తీసుకొస్తుంది. కోతి చెట్టుపైకెక్కి ఎంతసేపటికీ రాకపోవడంతో మొసలి పిలుస్తుంది. కోతి నవ్వి "పూర్వం ఒక సింహానికి ఏనుగు రక్తం ఎక్కువగా తాగడం వల్ల జబ్బు చేస్తుంది. దానికి మందు గాడిద గుండె. తన మంత్రి నక్కను ఒక గాడిదను తీసుకుర మ్మంటుంది. అది ఒక చాకలి ఇంట్లో గాడిదను చూసి మాయమాటలు చెప్పి తీసుకొస్తుంది. అప్పుడు సింహం గుహలో ఉండదు. గాడిద భయంతో పారిపోతుంది. నక్క మళ్ళీ వచ్చి గాడిదలకు సంగీతం బాగా వచ్చని, సింహం సంగీతప్రియుడని చెప్పి గాడిదను తీసుకవెళ్తుంది. అపుడు గాడిద సింహం చేతిలో మరణిస్తుంది. సింహం సంధ్యావందనానికి వెళ్ళి వచ్చేలోపల నక్క గాడిద గుండెలిని గాడిదలకు గుండె ఉండదని సింహంతో చెప్తుంది." అని చెప్పి నేనటువంటి గాడిదను కాదు పొమ్మంటుంది. శింశుమారం నిరాశతో వెనక్కు వెళ్తుంది.

5. అసంప్రేక్ష్య కారితం : గౌడదేశంలో దేవశర్మ అనే బ్రాహ్మణు డుండేవాడు. ఇతడి భార్య యజ్ఞసేన. ఆమె గర్భం ధరిస్తుంది. దేవశర్మ కొడుకు మహాజాతకుడౌతాడని కలలు కంటుంటే యజ్ఞసేన మీలాంటివాడే ఒక బ్రహ్మ చారి పగటికలలు కంటూ ఉన్న పేలపిండిని కూడా నేలపాలు చేసుకున్నాడని చెప్తుంది. దేవశర్మకు తొందర్లోనే కొడుకు పుడతాడు. యజ్ఞసేన ఒకసారి కొడుకుని దేవశర్మ కప్పగించి స్నానానికి వెళ్తుంది. అప్పుడే ఒకరు దేవశర్మను రాజభవనానికి రమ్మంటారు. దేవశర్మ కొడుకును ఒక ముంగిసకు అప్పగించి తొందరగా పని ముగించుకొని వస్తాడు. అతడు వచ్చే లోపలే ఒక పాము పిల్లవాడి వైపు వస్తుంటే ముంగిస దాన్ని చంపుతుంది. దానినోరు రక్తంతో తడిసి ఉంటుంది. తిరిగి వచ్చిన దేవశర్మ ముంగిస తన కొడుకును చంపిందనుకొని దాన్ని చావగొడతాడు. కానీ లోపల పిల్లవాడు క్షేమంగా ఉండటం చూసి తాను చేసిన పనికి విచారిస్తాడు. ఈ లోపల యజ్ఞసేన వచ్చి ఇదంతా చూసి ఒక కథ చెప్తుంది. "పూర్వం ఒక బీద బ్రాహ్మణ బాలు డుండేవాడు. వాడికి కలలో తర్వాతి రోజున వాడింటికి వచ్చే ముగ్గురు బిచ్చగాళ్ళను వధిస్తే ధనం లభిస్తుందని వినిపిస్తుంది. నిజంగానే ముగ్గురు బిచ్చగాళ్ళొస్తారు. ఆ బాలుడు వారిని వధిస్తాడు. వాళ్ళంతా ధనరాసులుగా మారతారు. ఇదంతా చూస్తున్న ఒక మంగలి బిచ్చగాళ్ళను చంపితే ధనరాసులుగా మారతారని భావించి తన ఇంటికి వచ్చిన బిచ్చగాళ్ళను చావగొడతాడు. వాళ్ళు రాజుకు ఫిర్యాదు చేస్తారు. రాజితడికి మరణశిక్ష విధిస్తాడు." కాబట్టి పూర్తిగా తెలుసుకోకుండా చేసే పనులు ప్రాణాంతకాలు కూడా అవుతాయని చెప్తుంది.

పంచతీర్థం : పవిత్రస్థలం. ఇక్కడో కొలనుంది.

వర్గ అనే అప్సరస ఆమె అనుచరులు శాపవశాన మొసళ్ళుగా మారి నివసించిందిక్కడే అర్జునుడు వీరికి శాపవిముక్తి కలిగిస్తాడు అప్పట్నుంచీ దీన్ని పంచతీర్థమని సౌభద్రక తీర్థమని పిలుస్తున్నారు మా వర్గ సౌభద్రక తీర్థం

పంచదేవి : దుర్గ రాధ లక్ష్మి సరస్వతి సావిత్రి అనే వాళ్ళను పంచదేవు లంటారు వీళ్ళందరూ ప్రకృతి స్వరూపులే మా దేవి ప్రకృతి

పంచద్రావిడులు : ఆంధ్ర ద్రవిడ కర్ణాటక మహారాష్ట్ర ఘూర్జర దేశాల్లోని బ్రాహ్మణులను పంచద్రావిడు లంటారు

పంచధనుషుడు : పూరు వంశపు రాజు సృంజయుడి కొడుకు సోమదత్తుడి తండ్రి – అగ్ని

పంచనదం : 1 ధూతపాప కిరణానది ధర్మనది గంగ యమున నదులను కలిసి పంచనదా లంటారు – కాశీ 2 భారతదేశానికి వాయవ్యదిక్కున ఉన్న భూమి ప్రస్తుతం దీన్ని పంజాబ్ అంటున్నారు ఐదు నదులీ ప్రదేశంగుండా ప్రవహించడంతో దీన్ని పంచనద మన్నారు 3 కురుక్షేత్రంలోని పవిత్రస్థలం – భార

పంచపర్వాలు : సంక్రమణ అమావాస్య పూర్ణిమాసి కృష్ణాష్టమి కృష్ణ చతుర్దశలను పంచపర్వా లంటారు

పంచపాండవులు : పాండురాజు కొడుకులు – మా పంచేంద్రులు

పంచప్రాణాలు : ప్రాణ అపాన వ్యాన సమాన ఉదానాలను పంచప్రాణాలు అంటారు – దేభా

పంచబ్రహ్మాసనం : బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వరులు నాలుగు కోళ్ళుగా ఉన్న దివ్యమైన మంచం సదాశివుడు దీని పానుపు దేవి నిత్యం దీనిమీదే విశ్రమిస్తుంటుంది – దేభా

పంచభూతాలు : భూమి నీరు నిప్పు గాలి ఆకాశాల్ని పంచభూతాలంటారు దృశ్యమాన ప్రపంచం పదార్థం అంతా వీటివల్లే ఏర్పడుతుంది దీన్నే పాంచభౌతిక సిద్ధాంతమంటారు

పంచమహాయజ్ఞాలు జల్లెడ రుబ్బురోలు చీపురు రోలు కుండ – ఈ ఐదింటిని వాడటంవల్ల పాపం వస్తుంది వీటి నివారణకు చేసేవాటిని పంచమహాయజ్ఞాలంటారు అవి బ్రహ్మ పితృ దేవ భూత మానుష యజ్ఞాలు – మనుస్మృతి

పంచమి : ఉత్తర భారతదేశంలోని నది ప్రజలు ఈ నది నీటిని తాగేవారు – భార

పంచయజ్ఞం భారతదేశంలోని పవిత్రస్థలం దీన్ని దర్శించిన వారికి మోక్షం వస్తుంది – భార

పంచరాత్రం : ఒక ఆగమం – భార

పంచలింగాలు పృథివ్యాపస్తేజోవాయురాకాశాత్మకాలైన ఐదు లింగాలు పృథివీ లింగం కంచిలో అప్లింగం జంబుకేశ్వరంలో తేజోలింగం అరుణాచలంలో వాయులింగం శ్రీకాళహస్తిలో, ఆకాశలింగం చిదంబరంలో ఉన్నాయి

పంచవక్త్రుడు : సుబ్రహ్మణ్యుడి పక్షాన ఉండి రాక్షసులతో పోరాడిన యోధుడు

పంచవటం : 1 శ్రీరాముడు అరణ్యవాసంలో కొంతకాలం నివసించిన ప్రదేశం గోదావరి తీరాన ఉంది ఐదు వటవృక్షాలు ఇక్కడుండటంతో దీన్ని పంచవటి అన్నారు ఈ ఐదు వృక్షాలు పూర్వం గంధర్వులు అగస్త్యుణ్ని ఎటూ కదలకుండా చేయాలని ప్రయత్నించి అతని శాపానికిగురై వృక్షాలుగా మారారు శ్రీరామదర్శనం వల్ల శాపవిమోచన మౌతుందని ముని చెప్తాడు – కంబరా 2 గౌతమీతీరంలోని అరణ్యం ఇక్కడ రాక్షసబాధ ఎక్కువగా ఉండేది వనవాసంలో ఇక్కడుండమని రామలక్ష్మణులకు అగస్త్యుడు

చెప్పారు. ఇక్కడినుంచే సీతను రావణుడు తీసికెళ్ళాడు. - రామా.

పంచవీరుడు : సనాతన విశ్వదేవుడు. - భార.

పంచశిఖుడు : 1. అసురి శిష్యుడు. ముని. పంచస్రోతస్సులో వెయ్యేళ్ళు తపస్సుచేసి పంచ శిఖుడనే పేరు పొందాడు. జనకుణ్ని వాదంలో ఓడించి అతడికి గురువయ్యాడు. - భార. 2. బ్రహ్మకు నాభికి పుట్టిన కొడుకు. - బ్ర.వై.

పంచసాయకుడు : మన్మథుడు. అరవింద, అశోక, చూత, నవమల్లికా, నీలోత్పలాలను బాణాలుగా ఉన్నవాడు కాబట్టి ఈ పేరువచ్చింది.

పంచాక్షరమాహాత్మ్యం : నమశ్శివాయ అనే ఐదక్షరాలున్న మంత్రం. దీన్ని ఉచ్చరించడం వల్ల కలిగే ఫలితాల గురించి శివపురాణంలో వర్ణించారు. చూ. కళావతి.

పంచాగ్ని : మనువనే అగ్నికి, నిశకు పుట్టిన ఐదుగురు కొడుకులను పంచాగ్ను లంటారు. వీరి పేర్లు వైశ్వానర, విశ్వపతి, సన్నిహిత, కపిల, అగ్రణులు.

పంచాప్సరం : మాందకర్ణి అనే ముని నిర్మిం చిన సరస్సు. దేవతలు పంపిన అప్సరసల మాయలోపడి తపస్సుమాని ఈ సరస్సులో ఒక భవనం నిర్మించి వీరితో విహరిస్తుండేవాడు. ఈ అప్సరసలు ఐదుగురు కాబట్టి దీనికి పంచాప్సరమనే పేరొచ్చింది. - రామా.

పంచాయతనం : కాశీలోని శివుడి విగ్రహం. దీన్నే ఓంకారమనీ పిలుస్తారు. శివుడి ఐదు ఆత్మలు ఐదు ఆయతనాలు. అవి శాంతి, అతీతశాంతి, పరాపరవిద్య, ప్రతిష్ఠ, నివృత్తి అనేవి. ఈ ఐదు పై విగ్రహంలో ఉండటంతో దీన్ని పంచాయతన మన్నారు. - పద్మపురాణం.

పంచాశ్వుడు : పూరు వంశపు రాజు.

పంచేంద్రులు : వైవస్వతుడి సత్రయాగ ప్రభావం కారణంగా మానవులెవరూ మరణిం చడంలేదని ఇంద్రాదిదేవతలు బ్రహ్మకు చెప్పారు. యముడే వారిని సంహరిస్తాడు. మీరు ఐదుగురు భూలోకంలో జన్మిస్తారని చెప్తాడు. ఇంద్రాదులే ఈశ్వరశాపం వల్ల భూలోకంలో పాండవులుగా జన్మిస్తారు. - భార.

పటచ్చారం : భారతదేశంలోని ఒక నివాస స్థలం. ఇక్కడివాళ్ళు జరాసంధుడికి భయపడి దక్షిణభారతదేశానికి వెళ్తారు. సహదేవుడు వీరిని జయిస్తాడు. భారతయుద్ధంలో వీళ్ళు పాండవుల పక్షాన పోరాడతారు. - భార.

పటవాసకం : ధృతరాష్ట్రుడి వంశానికి చెందిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది.-భార.

పటుశుడు : రాక్షసుడు. పనస అనే వానరంతో పోరాడతాడు. - భార.

పండితకుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడు కుల్లో ఒకడు. భారతయుద్ధంలో భీముడితణ్ని సంహరిస్తాడు. - భార.

పతంగం : పర్వతం. మహామేరువు చుట్టూ ఉన్న ఇరవై పర్వతాల్లో ఇదొకటి.

పతంజలి : 1. పాణిని వ్యాకరణ సూత్రాల వ్యాఖ్యాతల్లో ఒకడు. జనాలు అతని పాదాల దగ్గర నమస్కరించేవారు కాబట్టి పతంజలి అనే పేరు వచ్చింది. చరకసంహిత, యోగసూత్రాలు ఇతడే రాశా డంటారు. ఇతడా దిశేషువు అవతారమనీ అంటారు. 2. ప్రాచీన యోగి కొడుకు. ఇతడు షట్సంహితలను రచించాడు. - బ్రహ్మ.

పతత్త్రి : కౌరవ పక్షాన పోరిన యోధుడు. భీముడితో పోరాడతాడు. - భార.

పతనులు : ఒక భూతగణం. - భార.

పతాకుడు : కౌరవసైన్యంలోని యోధుడు. దుర్యోధనుడు అర్జునుణ్ని ఎదిరించడానికి ఇతణ్ని తోడు తీసుకొని పొమ్మని శకునికి సలహా ఇస్తాడు. - భార.

పత్తి : సైన్యంలో ఒక విభాగం. చూ. అక్షౌహిణి.

పత్త్రోర్ణుడు : రాజు. ధర్మరాజు రాజసూయ

యాగం చేస్తున్నప్పుడు కానుకలు తెస్తారు. - భార.

పత్రేశ్వరం : పవిత్రస్థలం. నర్మదానదికి ఉత్తరాన ఉంది. ఇక్కడ స్నానం చేస్తే అయిదు వేల సంవత్సరాలపాటు అప్సరసలతో సుఖాన్ని అనుభవించవచ్చు. - పద్మపురా.

పథర్వాణుడు : ఋగ్వేదం ప్రస్తుతించిన రాజర్షి. - ఋగ్వేదం.

పథికృతం : ఒక అగ్ని. యాగాంతంలో ఈ అగ్నిని ఆరాధిస్తారు. - భార.

పథ్యుడు : 1. సుమంతుడి శిష్యుడి వల్ల అథర్వవేదాన్ని అభ్యసించి దాన్ని కుముదుడు, శునకుడు, జాబాలి, బభ్రువు, అంగిరసుడు, సైంధవాయనుడు అనేవారికి ఉపదేశించాడు. - భాగ. 2. చూ. గురుపరంపర.

పదపాఠం : వేదాధ్యయన విధానం. చూ. ఘనపాఠం.

పదాతి/పదాతుడు : జనమేజయుడి ఎనిమిది మంది కొడుకుల్లో ఒకరు.

పదారువేల భార్యలు : నరకాసురుడు పదహారువేల మందిని బంధించి ఉంచాడు. నరకుణ్ని సంహరించి శ్రీకృష్ణుడు వారిని విడిపించాడు. వారి కోరిక మీద శ్రీకృష్ణుడు వారందర్నీ పరిణయమాడాడు. - భాగ.

పదార్థం : చూ. పంచభూతాలు.

పద్మ : 1. కద్రూకశ్యపులకు పుట్టిన సర్పం. - భార. 2. ఒక నిధి. ఇది కుబేరుడిది. - ఉ.రా. 3. అనరణ్యుడనే రాజు కూతురు. ఒకరోజు పిప్పలాదుడి ఆశ్రమానికి వెళ్ళింది. అత డీమెను వివాహం చేసుకుంటాడు. ధర్ము డీమెను పరీక్షించి వరాలిస్తాడు. - శివ.

పద్మకల్పం : సృష్టిలో ఒక కాలం. విష్ణునాభిలోని పద్మం నుంచి బ్రహ్మ వచ్చి సృష్టి చేసిన కాలం. ఇతరకల్పాలు బ్రహ్మ, వరాహ కల్పాలు. - బ్ర.వై.

పద్మకూటం : శ్రీకృష్ణుడి భార్య సుప్రభ నివాసస్థానం. - భార.

పద్మకేతనుడు : గరుడుడి సంతానంలో ఒకరు. - భార.

పద్మకోమల : త్వష్ట ప్రజాపతి కూతురు. శూరపద్మాసురుడి భార్య. - స్కాంద.

పద్మపురాణం : పద్దెనిమిది పురాణాల్లో ఒకటి. చూ. పురాణాలు.

పద్మనాభుడు : 1. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. 2. సర్పం. నైమిశారణ్యం నుంచి ప్రవహించే గోమతీ నదీతీరాన ఉంటుంది. ఇది భీష్ముడి దగ్గరకువెళ్ళి ధర్మాన్ని గురించి సంభాషిస్తుంది. - భార.

పద్మశేఖరుడు : గంధర్వ రాజు. ఇతడి కూతురు పద్మావతి. కథాసరిత్సాగరంలో ఈమె గురించిన కథ లెక్కువగా ఉన్నాయి. పద్మావతీలంబక మనే ప్రత్యేక అధ్యాయమే ఉంది.

పద్మసరస్సు : ఉత్తర భారతంలోని సరస్సు. పాండవులు గిరివ్రజానికి వెళ్తూ ఇక్కడ శ్రీకృష్ణుడితో చాలాసేపు సంభాషిస్తారు. - భార.

పద్మసౌగంధికం : చేది దేశానికి దగ్గరున్న పద్మసరస్సు. అడవి ఏనుగులు ఒకసారి ఇక్కడ వర్తకులపై దాడి చేస్తాయి. - భార.

పద్మాకరుడు : శివపురాణంలోని ఒక పాత్ర. శివయోగిని గొప్పతనాన్ని వర్ణిస్తాడు.

పద్మాక్షుడు : చంద్రహాసుడి కొడుకు. - జైభా.

పద్మావతి : 1. మహాలక్ష్మి అవతారమైన నది. చూ. గంగ. 2. ఉదయనుడి భార్య. చూ. ఉదయనుడు. 3. సహస్రముఖ రావణుడి కొడుకైన చంద్రగుప్తుడి భార్య. చూ. సహస్రముఖ రావణుడు. 4. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార. 5. విదర్భరాజు సత్యకేతు కూతురు. ఈమెను ఉగ్రసేనుడు వివాహ మాడాడు. పుట్టింట్లో అక్రమ సంబంధంవల్ల

ఈమెకు కంసుడు పుడతాడు. - పద్మ.పు. 6. ఇక్ష్వాకు వంశంవాడైన అంబరీషుడి తల్లి. విష్ణుమూర్తి వరంవల్ల ఈమె కితడు పుట్టాడు. - లింగ. 7. ఆకాశరాజు కూతురు. ఈమెకు వేంకటేశ్వరుడితో వివాహం జరుగుతుంది. - వేంక. 8. సింహళదేశాధిపతి బృహదశ్వుడి కూతురు. శివుడిమీద భక్తి ఎక్కువ. విష్ణుమూర్తే ఈమె భర్త అవుతాడని శివుడు వరమిస్తాడు. ఈమెను కల్కి వివాహమాడతాడు. - కల్కి. 9. ప్రణిధి అనే వైశ్యుడి భార్య. ధర్మధ్వజుడనే శూద్రుడీమె అందానికి ఆకర్షితుడౌతాడు. ఈమె చెలికత్తెలు గంగా యమునలు కలిసేచోట ప్రాణాలు వదిలితే ఈమె వశమౌతుందంటారు. అతడు దూకి ప్రణిధిరూపంలో వస్తాడు. అప్పుడే అసలు ప్రణిధి కూడా వస్తాడు. విష్ణువు ప్రత్యక్షమై ఇద్దర్నీ భర్తగా అంగీకరించమంటాడు. ఒకరికన్నా ఎక్కువమంది భర్తలు ఉండకూడదని ఈమె వాదిస్తుంది. విష్ణువు వీళ్ళందర్నీ వైకుంఠానికి తీసికెళ్తాడు. - పద్మ.పు.

పద్ముడు : 1. ఒక రాజు. యమసభలో ఉండేవాడు. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార. 3. ఒక నాగరాజు. సూర్యరథాన్ని లాగటానికి పోతుండేవాడు. ఇతడి భార్య సువ్రత. ఇతడి దగ్గర ఆత్మతత్త్వం తెలుసుకోవడానికి భృగుడనే బ్రాహ్మణుడు వస్తాడు. అప్పటికే పద్ముడింటిదగ్గరుండడు. ఇంటికి వచ్చింతర్వాత ఆత్మతత్త్వాన్ని చెప్పించుకొని వెళ్తాడు. - భార.

పనసుడు : శ్రీరాముడి వానరసైన్యంలో ఒకడు. ఇతడు యాభైఒక్క కోట్ల వానర సైన్యానికి సర్వసేనాధిపతి. పటుషుడనే రాక్షసుడితో పోరాడతాడు. - భార.

పంప : రుష్యమూకాచలం దగ్గరున్న కొలను. సుగ్రీవుడు దీని దగ్గరే నివసించేవాడు. - భార.

పయస్యుడు : అంగిరసుడి కొడుకు. ఇతడికి ఎనిమిదిమంది కొడుకులు. వీరిని వరుణు లంటారు. - భార.

పయోద : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. భార.

పయోష్ణి : పవిత్రమైన నది. వింధ్య పర్వతాల్లో పుట్టింది. నలదమయంతులు దీనితీరం వెంబడి నడిచారు. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యి గోవులను దానమిచ్చిన ఫలితం వస్తుంది. దీని తీరాన్నే వరాహతీర్థ మనే పవిత్రస్థల ముంది. నృగుడు యాగం చేసిందిక్కడే. ఈ నది జలకణాల స్పర్శ వల్లే సర్వపాపాలు పోతాయి. గయుడు ఇక్కడ ఏడు అశ్వమేధయాగాలు చేశాడు. - భార.

పరతంగణం : భారతదేశంలోని నివాసస్థలం. - భార.

పరపురంజయుడు : హైహయ వంశపు రాకుమారుడు. ఒక మునిని అడవి జంతువుగా భావించి అతడిపై బాణాలేస్తాడు. చూ. అరిష్టనేమి.

పరబ్రహ్మ : విశ్వచైతన్యం/విశ్వాత్మ. సృష్టికి మూలం బ్రహ్మ. బ్రహ్మనుంచి ఆకాశం, దాన్నుంచి వాయువు, దాన్నుంచి అగ్ని, దాన్నుంచి నీరు, దాన్నుంచి భూమి ఆవిర్భవించాయి. - అగ్ని.

ఇది స్థల కాలాతీతమైంది. సచ్చిదానందాలు దీని ప్రధానధర్మాలు. - ఛాందోగ్య ఉపనిషత్.

పరమకాంభోజం : భారతదేశానికి పశ్చిమోత్తరాన ఉన్న ప్రదేశం. అర్జునుడు దీన్ని జయిస్తాడు. - భార.

పరమక్రోధి : విశ్వదేవులలో ఒకరు.-భార.

పరమాణువు : చూ. త్రసరేణువు.

పరమాత్మ : విశ్వాత్మ. చూ. జీవాత్మ.

పరమేష్ఠి : 1. ఒక వైదికసూక్త ద్రష్ట. బ్రహ్మ శిష్యుడు. - బృహదారణ్య. ప్రజాపతి శిష్యుడని జైమినీబ్రాహ్మణ మంటుంది. 2. చంద్రవంశపు రాజు. ఇంద్రద్యుమ్నుడి కొడుకు. ప్రతీహారుడి

తండ్రి. - విష్ణు. 3. పాంచాలదేశపు రాజు. అజమీఢుడికి జన్మించాడు.

పరశురామకుండం : పరశురామ హ్రదానికున్న ఇంకోపేరు. పరశురామ కుండంలో రక్తంతో నిండిన ఐదుమడుగు లున్నాయి. వీటినన్నిటిని కలిపి శమంత పంచకమంటారు. వీటిని కురు క్షేత్రం సమీపంలో పరశురాముడే నిర్మించాడు. చూ. పరశురాముడు.

పరశురాముడు : 1. మహావిష్ణువు అవతారం. రేణుకా జమదగ్నుల కొడుకు. ఆపవుడు కార్తవీర్యా ర్జునుడి కిచ్చిన శాపంవల్ల విష్ణువు ఈ అవతారం ఎత్తాడు. ధనుర్విద్యలో ఆసక్తి కలవాడు. శివుణ్ణి ప్రార్థించి పరశు, భార్గవాస్త్రాల్ని పొందుతాడు. తండ్రి ఆజ్ఞ ప్రకారం తల్లిని వధించి తిరిగి బతికించమని తండ్రినే కోరుకుంటాడు. కర్ణుడు బ్రాహ్మణుడని నమ్మి బ్రహ్మాస్త్ర ముపదేశించి, కాదని తెలుసుకొని తాను నేర్పుకున్న విద్య పనికిరాదని శాపమిస్తాడు. అకారణంగా తన తండ్రిని చంపిన హైహయుణ్ణి చూసి ఇరవైఒక్క సార్లు క్షత్రియుల్ని వధిస్తానని శపథం చేస్తాడు. వీరి రక్తంతో కురుక్షేత్రంలో ఐదు మడుగులు తవ్వించి పితృతర్పణ చేస్తాడు. వీటినే శమంత పంచకాలంటారు. భూమినంతా కశ్యపుడికి దానమిస్తాడు. శ్రీరాముణ్ణి ఎదిరించి అతడే విష్ణుమూర్తి అని తెలుసుకొని శరణువేడతాడు. గర్వం ఎంత నష్టాన్ని కలుగజేస్తుందో వివరించ డానికి కౌరవుల సభలో దంభోద్భవుడి కథను చెప్తాడు. - భార. 2. సూర్యసావర్ణికమను- కాలంలో సప్తర్షుల్లో ఒకడు. - భార.

పరశువనం : నరకంలోని అరణ్యం. వైతరణిని దాటిన తర్వాత అసిపత్రవనంలోకి, దానితర్వాత దీంట్లోకి పాపులు ప్రవేశిస్తారు. - భార.

పరసువు : కామరూపి ఐన రాక్షసుడు. బ్రాహ్మణ హంతకుడు. శాకల్యమునిని చంప బోయి విఫలుడై శరణువేడతాడు. జ్ఞానమిమ్మని కోరతాడు. అతడు గౌతమీనదిలో స్నానంచేసి సరస్వతిని ప్రార్థించమని చెప్తాడు. - బ్రహ్మ.

పరహానుడు : భారతదేశంలోని రాజు. - భార.

పరుచ్ఛేపుడు : వేదకాలంలోని సూక్త ద్రష్ట అయిన రుషి. నృమేధసుడు, ఇతడు మాంత్రిక విద్యానైపుణ్యాలలో పోటీపడతారు. ఇతడే గెలు స్తాడు. - తైత్తిరీయ సంహిత.

పరుడు : 1. భారతదేశపు రాజు. - భార. 2. విశ్వామిత్రుడి కొడుకు. బ్రహ్మవాది. - భార.

పరుణీథుడు/పురుణీథుడు : రుగ్వేదం ప్రస్తా వించిన రాజు. - రుగ్వేదం.

పరుషుడు : రాక్షసుడు. ఖరుడికి సహాయంగా వచ్చి శ్రీరాముడికి వ్యతిరేకంగా పోరాడిన పన్నెండుమంది రాక్షసుల్లో ఒకడు. - వా.రామా.

పర్వణులు : భూత, రాక్షస గణ సముదాయం. పర్వణులు, పతనులు, జంభనులు, ఖరులు, క్రోధవశులు, హరులు, ప్రరుజులు, అరుజనులు, ప్రఘసులు - అదృశ్యంగా ఉండే రాక్షసులు. వీళ్ళందరూ శ్రీరాముడితో యుద్ధం చేస్తారు. - వా.రామా.

పర్వతేశ్వరుడు : వింధ్యదేశపురాజు. పిసినారి తనంతో ప్రజల్ని బాధిస్తాడు. తర్వాతి జన్మలో కోతిగా జన్మిస్తాడు. తర్వాత హంసగా, ఆ తర్వాత మనిషిగా జన్మిస్తాడు. - పద్మపురాణం.

పరావర్తనకం : ఇరవైఎనిమిది నరకాల్లో ఒకటి.

పరావసుడు : ఒక బ్రాహ్మణుడు. రైభ్యుడి కొడుకు. అర్వావసుడి తమ్ముడు. యవక్రీతుడనే వాడు పరావసుడి భార్య కృష్ణను కామించి తన వలపు తెలుపుతాడు. రైభ్యు డతణ్ణి వధిస్తాడు. అర్వావసు, పరావసులు బృహద్యుమ్నుడి యాగం చేయిస్తారు. పరావసుడు పొరపాటున తండ్రిని వధించి, బ్రహ్మహత్యాపాతకం పోగొట్టుకోవడానికి యాగాలు చేస్తాడు.

పరావసువు : విశ్వామిత్రుడి పౌత్రుడు. పరశు రాముణ్ణి రెచ్చగొట్టి బాల, వృద్ధ క్షత్రియులను

కూడా వధింపజేస్తాడు.

పరావహం : ప్రాణవాయువు ఏడు రూపాలలో ఒకదాన్ని పరావహమంటారు. 1. ప్రవహం – మెరుపుల్ని సృష్టిస్తుంది. 2. ఆవహం – సముద్రంలోని నీరు వర్షంగా కురవడానికి దోహదపడుతుంది. 3. ఉద్వహం – ఉరుముల్ని సృష్టిస్తుంది. 4. సంవహం – పర్వతాల్ని తాడిస్తుంది. 5. వ్యవహం – ఆకాశగంగను సృష్టిస్తుంది. 6. పరివహం – ధ్యానంలో కూచున్నవాళ్ళకు బలాన్నిస్తుంది. 7. పరావహం – దేవతలను సేవిస్తుంది. – భార.

పరావిద్య : చూ. అపరావిద్య.

పరాశరస్మృతి : కలియుగంలో ఆచరించాల్సిన ధర్మాల గురించి చెప్పే శాస్త్రం. విద్యానారాయణుడు/మాధవాచార్యులు దీనికి 'మాధవీయం' అనే పేరుతో వ్యాఖ్యానం చేశాడు.

పరాశరుడు : 1. అదృశ్యంతి, శక్తుల కొడుకు. ఇతడు పుట్టకముందే తండ్రిని రాక్షసులు సంహరిస్తారు. అది తెలుసుకొని రాక్షస నిర్మూలన కోసం యాగం చేస్తే పులస్త్యాదుల కోరికమీద దాన్ని నిలిపివేస్తాడు. మత్స్యగంధిని మోహించి కన్యాత్వం చెడకుండా వరమిచ్చి ఆమెను భోగిస్తాడు. వీరికి వ్యాసుడు పుడతాడు. – భాగ. 2. పైలుడి శిష్యుడైన బాష్కలుడి శిష్యుడు. ఋగ్వేదసంహిత నుపదేశం పొందాడు. – భాగ.

పరాంతం : భారతదేశంలోని నివాసస్థలం. – భార.

పరిఘుడు : 1. అంశుడనే దేవుడు సుబ్రహ్మణ్యుడికి బహూకరించిన ఐదుగురు పారిషదుల్లో ఒకడు. – భార. 2. ఆటవికుడు. చూ. బిడాలోపాఖ్యానం.

పరిబర్హుడు : గరుడుడి సంతానంలో ఒకడు. – భార.

పరివహం : ఒక వాయువు. చూ. పరావహం.

పరివ్యాధుడు : భారతదేశానికి పశ్చిమాన నివసించిన తొమ్మిదిమంది ఋషుల్లో ఒకడు. – భార.

పరిశ్రుతుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. – భార.

పరిహారుడు : చిత్రకూటం దగ్గరున్న కాలంజర దేశాధిపతి. పరిహారుడు దీన్ని పన్నెండు సంవత్సరాలు పరిపాలించి బౌద్ధమత వ్యాప్తిని నిరోధించాడు. – భవిష్య.

పరిహ్యాంగుడు : మహర్షి. ఊర్ణ, మరీచుల కొడుకుల్లో ఒకడు. తర్వాతి జన్మలో శ్రీకృష్ణుడి బంధువుగా జన్మించి కంసుడి చేతిలో మరణిస్తాడు. – భాగ.

పరీక్షిత్తు : 1. చంద్రవంశపు రాజు. అర్జునుడి మనమడు. అభిమన్యుడి కొడుకు. ఇతడి తల్లి ఉత్తర. గర్భంలో ఉన్నప్పుడే అశ్వత్థామ ఇతణ్ని బ్రహ్మశిరోనామకాస్త్రం వేసి బాధిస్తాడు. శ్రీకృష్ణుడీబాధను నివారిస్తాడు. ఉత్తరుడి కూతురు ఇరావతిని వివాహమాడతాడు. కలిపురుషుడు ధర్మాణ్ని తన్నడం చూసి కోపించి దండిస్తానంటాడు. కలి శరణువేడితే క్షమించి రాజ్యంవదలి పొమ్మని చెప్పి ధర్మాణ్ని నాలుగుపాదాలా నడిపిస్తాడు. తక్షకుడి చేతిలో మరణిస్తాడు. 2. సూర్యవంశపురాజు. వేటకు వెళ్ళి ఒక యువతిని మోహిస్తాడు. నన్ను నీటిలో దింపకపోతే నీ భార్యగా-ఉంటానంటుంది. ఆఒప్పందంమీదే తీసుకొని వస్తాడు. కానీ ఒక రోజున పొరపాటున నీటిలో దింపుతాడు. ఆమె అదృశ్యమౌతుంది. నీటిని తోడిస్తే ఒక కప్ప బైటపడుతుంది. అదే తన భార్య నపహరించిందని కప్పలన్నిటిని సంహరిస్తుంటాడు. ఆ కప్ప బ్రాహ్మణవేషంలో వచ్చి రాజుభార్య తనకూతురని, ఆమె ఈరకంగా అందరినీ మోసం చేస్తుంటుందని చెప్తుంది. కూతుర్ని పిలిపించి 'నీప్రవర్తన కారణంగా నా కొడుకులు దుర్మార్గులవుతా'రని శపించి ఆమెను

రాజకిస్తాడు వారికి శలుడు దలుడు వలుడు అనే కొడుకులు పుడతారు 3 అవిక్షిత్తు కొడుకు - భార 4 అనశ్వుడి కొడుకు తల్లి అమృత భార్య సుయశ కొడుకు భీమసేనుడు - భార 5 కురువంశపు రాజు - భార

పరోక్షుడు చంద్రవంశపురాజు - భాగ

పరోపకారి చూ కనకరేఖ

పర్జన్యుడు ఒక దేవుడు మేఘాలకు అధిదేవత ఇది సూర్య వరుణ ఇంద్రుల పేరు కూడా

పర్ణయుడు : ఋగ్వేదకాలంలోని రాక్షసుడు కరంజయ వంగ్భదు లితడి స్నేహితులు వారితో కలిసి ఒతిథిగ్వ ఋజిశ్వలనే రాజులను ఎదిరించి వాళ్ళను ఇంద్రుడి సహాయం ఉండటంతో ఓడిపోతారు - ఋగ్వేదం

పర్ణశాల · యామున పర్వతందగ్గర ఉన్న గ్రామం ఇక్కడ శర్మి అనే బ్రాహ్మణుడు నివసించేవాడు యమభటులు ఒకసారి పొరపాటున ఇతణ్ని యమలోకానికి తీసుకెళ్తారు యముడితణ్ని తిరిగి భూలోకానికి పంపిస్తానంటాడు ఇతడు తన శేషజీవితాన్ని యమలోకంలోనే గడుపుతానంటాడు యముడు ఒప్పుకోక తిల వస్త్రదానాల గొప్పదనాన్ని వివరించి మళ్ళీ భూలోకానికి పంపిస్తాడు - భార

పర్ణాదుడు : 1 బ్రాహ్మణుడు నలుణ్ని వెదకడానికి దమయంతి ఇతణ్ని పంపించింది ఋతుపర్ణుడు తన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాడని దయమంతికి చెప్తాడు - భార 2 ధర్మరాజు సభలోని ముని - భార

పర్ణాశ పశ్చిమ భారతదేశంలోని నది ఇది అప్సరస రూపంలో వరుణుడి సభలో ఉంటుంది భారతయుద్ధంలో అర్జునుడికి వ్యతిరేకంగా పోరాడిన శ్రుతాయుధుడు ఈమె కొడుకే శ్రుతాయుధుడు తన ఆయుధం వల్లనే మరణిస్తాడు - భార

పర్యంతభూములు : ఆర్యావర్తానికి వెలుపల ఉన్న మ్లేచ్ఛాదుల దేశాలు

పర్వతాలు ప్రజాపతి సంతానం కృతయుగంలో వీటికి రెక్కలుండేవి వీటి సహాయంతో దేవ ముని గణాలపై వాలుతూ వారిని బాధిస్తుండేవి వారు ఇంద్రుణ్ని ప్రార్థించారు ఇంద్రుడు పర్వతాలని ఒకేచోట ఉండమన్నాడు లవి తిరస్కరించాయి ఇంద్రుడు వాటి రెక్కలన్నీ వజ్రాయుధంతో నరికేశాడు వాటి నుంచి వాయువు స్నేహితుడైన మైనాకుడు తప్పించుకున్నాడు - రామా

పర్వతుడు 1 శిలాదుడి కొడుకు ఈశ్వరుణ్ని ప్రార్థించి పర్వతమయ్యాడు చూ శ్రీశైలం 2 ఒక ముని నారదుడి మేనల్లుడు వీళ్ళిద్దరూ అంబరీషుడి కూతురు శ్రీమతిని మోహిస్తారు ఆమెను తానే వరించాలని ఇద్దరూ ఎదుటివారి ముఖం కోతిముఖంలా మార్చమని కోరుకుంటారు ఫలితంగా ఇద్దరికీ కోతిముఖం వస్తుంది స్వయంవరంలో ఆమె విష్ణువును వరిస్తుంది వీళ్ళిద్దరూ విష్ణువుకి భార్యావియోగం కలిగేట్లు శపిస్తారు - లింగ/శివ

వీళ్ళిద్దరూ త్రిలోక సంచారం చేస్తూ ఒకరి హృదయంలో ఉన్నది ఇంకొకరికి చెప్పాలా అనుకుంటారు అలా చెప్పని వారిని శపించే హక్కు ఎదుటివారికుంటుందని కూడా అనుకుంటారు వీళ్ళిద్దరూ ఒకసారి సృంజయుడి దగ్గరికి వెళ్తారు లతడి కూతురు సుకుమారిని నారదుడు ప్రేమిస్తాడు కానీ ఆ విషయం పర్వతుడితో చెప్పడు ఇది తెలిసిన వెంటనే పర్వతుడు నారదుడికి కోతిముఖంరావాలని శపిస్తాడు నారదుడు పర్వతుడికి స్వర్గలోకప్రాప్తి లేకుండుగాక అని ప్రతిశాపమిస్తాడు కొంతకాలం గడచిన మీదట ఒకరికొకరు శాపవిమోచనం కల్పిస్తారు - భార

పల : పూర్వపు కొలమానం చూ త్రసరేణువు

పలాల : సుబ్రహ్మణుడి ఏడుగురు తల్లుల్లో ఒకతె. మిగిలిన వారు కాకి, హలిమ, బ్రహ్మిక, మాలిని, ఆర్య, మిత్రలు. - భార.

పలాశవనం : పవిత్ర అరణ్యం. జమదగ్ని ఇక్కడ తపస్సు చేశాడు. ఇతడు యాగం చేస్తున్నప్పుడు మిగిలిన వారికందరికీ మద్యం ఇస్తాడు. - భార.

పలాశిని : నది. శుక్తిమంతంలో పుట్టి మహానదిలో సంగమిస్తుంది.

పలిత : సుబ్రహ్మణ్య స్వామి అనుచరి. - భార.

పలితుడు : బిడాలోపాఖ్యానంలో ఒకపాత్ర. ఎలుక. రోమశుడనే పిల్లితో సంభాషణ జరుపుతుంది. చెట్టుకింద కలుగులో ఎలుక ఉంటుంది. చెట్టుమీద పిల్లి ఉంటుంది. బోయ వలలో పిల్లి చిక్కుకుంటుంది. ఎలుక ఆహారం కోసం బయటకు వచ్చి గూబను, ముంగిసను చూసి వాటినుంచి తప్పించుకోవడం అసాధ్యమని అనుకొని పిల్లితో నీ ఉరితాళ్ళు కొరికి నిన్ను విడిపించగలను. కానీ గూబకు, ముంగికి భయపడుతున్నానంటుంది. నన్ను చూసి అవేమీ చెయ్యలేవు నాదగ్గరకు రమ్మని పిల్లి అనంగానే దాని దగ్గరకెళ్తుంది. ఐనా తాళ్ళు కొరకదు. ఇప్పుడే నిన్ను విడిపిస్తే నన్ను తినేస్తావు. కాబట్టి బోయవాడు వస్తున్నపుడు విడిపిస్తాను. ఆ తొందరలో చెట్టెక్కుతావంటుంది. అలాగే చేస్తుంది. తరువాత పిల్లి పిలిచినా విందుకు పోదు. బలహీనుడైన రాజు శత్రువులనుంచి ఎలా తప్పించుకోవాలో వివరిస్తూ భీష్ముడు ధర్మరాజు కీకథ చెప్తాడు. - భార.

పల్లవుడు : జహ్నుడి మనమడు. అజహ్నుడి కొడుకు. ఇతడి కొడుకు కుశికుడు. - భార.

పల్వలుడు : రాక్షసుడు. ఇల్వలుడి కొడుకు. వీడుకూడా యజ్ఞాలు పాడుచేస్తుండేవాడు. మునులు వీణ్ణే చంపమని నైమిశారణ్యానికి వచ్చిన బలరాముణ్ణే ప్రార్థిస్తారు. బలరాముడి తణ్ణే సంహరిస్తాడు. - భాగ.

పవనప్రాదం : కురుక్షేత్రం దగ్గరున్న మరుద్గణ తీర్థం. ఇక్కడ స్నానం చేసిన వారికి విష్ణులోకం వస్తుంది.

పవమానం : మేరుపర్వతం దగ్గర ఉన్న ఓ చిన్న పర్వతం. - దే.భా.

పవమానుడు : 1. అగ్ని - విష్ణు. 2. విజితాశ్వుడి ముగ్గురు కొడుకుల్లో ఒకడు. పూర్వజన్మలో ఒక అగ్ని. వశిష్ఠుడి శాపంవల్ల ఇలా జన్మించాడు. - భాగ.

పవిత్రవాణి : ధర్మరాజు, ఇంద్రుల సభల్లో ఉండే రుషి. - భార.

పశుపతి : 1. శివుడు. దక్షయజ్ఞానికి దేవతలు వెళ్తారు. శివుడు దక్షయజ్ఞ ధ్వంసంలో భాగంగా దేవతల్ని కూడా శిక్షిస్తుంటాడు. దేవతలు మేము దక్షుడి దగ్గరకువచ్చి పశువులమయ్యాము. మమ్మల్ని క్షమించమంటారు. శివుడు క్షమిస్తాడు. అప్పట్నుంచీ అతను పశుపతి అయ్యాడు. 2. శివుడు. - వా.

పశుసఖుడు : ఇతడు, ఇతడి భార్య చండి సప్తర్షుల్ని కొలుస్తుండేవారు. చూ. సప్తర్షులు. - భార.

పహ్లవం : భారతీయుల నివాసస్థలం. ఇది భరతవర్షానికి పశ్చిమ భాగంలో ఉంది. - భార.

పాఖండం : దక్షిణ భారతదేశంలోని నివాస స్థానం. సహదేవుడు ఒకసారి దీన్ని ఆక్రమిస్తాడు. - భార.

పాక : కుబేరుడు విశ్రవసుకు పంపిన ముగ్గురు రాక్షసస్త్రీలలో ఒకతె. ఈమెకు విశ్రవసుడి వల్ల ఖరుడు, శూర్పణఖ పుట్టారు. - భార.

పాకయజ్ఞం : అష్టక పార్వణ (స్థాలీపాక), శ్రాద్ధ (మాసి), సర్పబలి, ఈశానబలి, ఆగ్రహాయణి మొదలుగాగల యజ్ఞం. చూ. యజ్ఞాలు.

పాకశాసనుడు : ఇంద్రుడు. పాకుడనేవాణ్ణే

వధించాడు కాబట్టి ఈ పేరువచ్చింది.

పాకుడు : 1. జంభుడి సోదరుడు. దేవదానవ యుద్ధంలో ఇంద్రు డితణ్ని సంహరించాడు. - భాగ. 2. వృత్రాసురుడి తమ్ముడు. ఇంద్రుడితణ్ని చంపుతాడు. ఇందుకే ఇంద్రుడికి పాకశాసనుడనే పేరు వచ్చింది. - భార.

పాంచజన్యం : 1. పంచజనుడనే రాక్షసుడి శరీరంలో ఉన్న శంఖం. సాందీపుడి కొడుకు సముద్రంలో మునిగితే పంచజనుడు మింగుతాడు. బలరామకృష్ణులు గురుపుత్రుణ్ని తీసుకొని రావ డానికి పోయి పంచజనుణ్ని చీలుస్తారు. వాడిలో ఒక శంఖముంటుంది. అదే పాంచజన్యం. కృష్ణుడు దాన్ని యమలోకంలో ఊది గురువు కొడుకును తీసుకొని వస్తాడు. - భాగ. 2. శ్రీకృష్ణుడి శంఖం. - భార. 3. రైవతక పర్వతం దగ్గరి అడవి. - భార. 4. ఒక అగ్ని. దీన్ని 'తాప' అనీ పిలుస్తారు. - భార.

పాంచజన్యుడు : అగ్ని. పంచజనుల వల్ల పుట్టాడు-కాబట్టి ఈ పేరువచ్చింది. వారు కాశ్యపుడు, వాశిష్ఠుడు, ప్రాణుడు, అంగిరసుడు, చ్యవనుడు. - భార.

పాంచరాత్రం : ఆధ్యాత్మిక సిద్ధాంతాల గ్రంథం. దీన్ని నేర్చుకున్న వాళ్ళు ఉపరిచర వసువు స్థానాన్ని పొందగలరు. - భార.

పాంచాలం : 1. భారతదేశంలోని గ్రామం. - భార. 2. భారతదేశంలోని రాజ్యం. ద్రౌపది తండ్రి ద్రుపదుడు ఈ దేశాధిపతి. చూ. ద్రౌపది.

పాంచాలుడు : ఒక రుషి. వామదేవుడి సిద్ధాంతాల ప్రకారం దైవారాధన చేసి వేదాల్లోని క్రమవిభాగాన్ని పొందుతాడు. - భార.

పాంచాలి : చూ. ద్రౌపది.

పాంచాలికుడు : యక్షుడు. కుబేరుడి కొడుకు. మన్మథుడు శివుడిపై ఉన్మాదాది అస్త్రాలను వేస్తాడు. దీన్ని భరించలేని శివుడు పాంచాలికుణ్ని వీటిని తీసుకొమ్మని ప్రార్థిస్తాడు. ఇతడంగీకరి స్తాడు. శివుడు సంతోషించి చైత్రమాసంలో ప్రజలతణ్ని పూజించాలని వరమిస్తాడు. ఇదేగాక ఇప్పట్నుంచీ ప్రజలు నిన్ను పాంచాలికేశుడని పిలుస్తారనీ చెప్తాడు.

పాంచాల్యం : భారతదేశంలోని ఆశ్రమం. న్యగ్రోధుడిక్కడే చాలాకాలం తపస్సు చేశాడు. - భార.

పాటల : వానరం. ఇది కిష్కింధలో శ్రీరాముణ్ని కలుసుకుంటుంది. - పద్మ. పురా.

పాటలావతి : 1.ఉత్తర భారతదేశంలోని నది. - భార. 2.ఒక నది. ఋక్ష పర్వతంలో పుట్టింది.

పాటలి : ఒక రాజకుమారి. చూ. పుత్రకుడు, పాటలీపుత్రం.

పాటలీపుత్రం : గంగానది ఒడ్డున ఉన్న పట్టణం. పాటలి, పుత్రకులనే భార్యాభర్త లపేరును బట్టి ఈ నగరానికీ పేరువచ్చింది. పాటలి పూర్వజన్మలో మహేంద్రుడి కూతురు. పుత్రకుడికి శివానుగ్రహం ఉంది. ఇతడు మయుడి కొడుకుల్ని మోసగించి వారిదగ్గరున్న మహిమగల కర్ర, కుండ, చెప్పులను తీసుకొనివచ్చి వాటి సహాయంతోనే రాజకూతురు పాటలిని వివాహమాడ్తాడు. ఈ నగరాన్ని నిర్మిస్తాడు. - క.సా. పుత్రకుడు భోజికుడి మనుమడు. ఇతడు యజ్ఞదత్తుడి ఇంట్లో జన్మిస్తాడు. - కథాసరిత్సాగరం.

పాణికూర్చుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

పాణిఖాతం : కురుక్షేత్రం దగ్గరి పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేసి పితృగణాలకు పూజచేస్తే అగ్నిష్టోమ, అతిరాత్ర, రాజసూయ యజ్ఞాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

పాణిని : పతంజలి ఇతడు దాక్షి కొడుకని చెప్పాడు. రామభద్ర దీక్షితులు ఇతడు పాణి అనే

ముని కొడుకని చెప్పాడు. వ్యాకరణకర్త. వర్షుడి శిష్యుడు. మందబుద్ధిగల ఇతణ్ణి గురుపత్ని పిల్చి శివుణ్ణిగురించి తపస్సు చేయమంటుంది. ఇతడు చేస్తాడు. శివుడు ప్రత్యక్షమై విద్యను ప్రసాదిస్తాడు. దాంతోనే కాత్యాయనాదుల్ని కూడా ఓడించాడు. - క.సా., - కథాసరిత్సాగరం. 'అష్టాధ్యాయి' అనే గొప్ప వ్యాకరణగ్రంథం రాశాడు.

పాణిమానం : ఒక సర్పం. ఇది వరుణుడి సభలో ఉంటుంది. - భార.

పాణీతకుడు : పూషుడనే దేవుడు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడి పేరు కాలికుడు. - భార.

పాణులు : ఋగ్వేదకాలంలో ఆర్యుల నెదిరించిన తెగ. వీరి వృత్తి వ్యాపారం. - నిరుక్తం (యాస్కుడు).

పాండరం : ఐరావత వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పాండుడు : ఆర్యవలి, కణ్వుల కొడుకుల్లో ఒకడు. భార్య సరస్వతీపుత్రి. వీరికి పదిహేడుగురు సంతానం. వీళ్ళందరూ వంశకర్తలయ్యారు. - భవిష్య.

పాండురాజు : అంబాలిక, వ్యాసుల కొడుకు. పాండవుల తండ్రి. మాద్రి, కుంతుల భర్త. వేటకుపోయి మృగాల రూపంలో సంభోగిస్తున్న మునిని, అతని పత్నిని చంపుతాడు. ముని మరణిస్తూ నీ భార్యను స్పృశిస్తే మరణిస్తావని శపిస్తాడు. ఇతడరణ్యంలోనే తపస్సు చేసుకుంటుంటాడు. సంతానాన్ని పొందమని కుంతిని ఆజ్ఞాపిస్తాడు. ఆమె పాండవుల్లో ధర్మరాజ, భీమార్జునుల్ని కంటుంది. మాద్రికి కూడా అశ్వినీదేవతలవల్ల నకులసహదేవులు పుడతారు. ఇతడోసారి మాద్రిని అనుభవించాలనుకొని సమీపించి మరణిస్తాడు. మాద్రి కూడా సహగమనం చేస్తుంది. - భార.

పాండు రాష్ట్రం : భారతదేశంలోని నివాసస్థలం. - భార.

పాండురుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

పాండ్యుడు : విదర్భరాజు. శివారాధకుడు. ఒకసారి శివారాధన మధ్యలోనే ఆపి శత్రుసంహారం చేసివచ్చి పూజ ముగించకుండా భోజనం చేస్తాడు. అందువల్ల మరుసటి జన్మలో సత్యరథుడనే రాజుగాపుట్టి-శత్రువుల చేతిలో మరణిస్తాడు. - శివపురాణం.

పాతాళకేతుడు : తాళకేతుడి సోదరుడు. మదాలస నపహరించి పాతాళంలో దాచిపెడతాడు. గాలవుడు ఋతధ్వజుడికో గుర్రాన్నిచ్చి ఇతణ్ణి సంహరించమంటాడు. ఋతధ్వజుడీ రాక్షసుణ్ణి సంహరించి మదాలసను బంధవిముక్తురాల్ని చేస్తాడు. - మార్క.

పాతాళం : భూమి కింద ఉన్న ఏడులోకాలలో చివరిది. నాగుల నివాసస్థానం. అతల, వితల, సుతల, తలాతల, రసాతల, మహాతల, పాతాళ లోకాలు భూమికింద ఉన్నాయి. వీటిని మయుడు నిర్మించాడు. - దే.భా.

పాతాళ రావణుడు : రాక్షస నాయకుడు. రావణుడు, పాతాళ రావణుడు వేరువేరు. పాతాళ రావణుడు మాల్యవంతుడి—సోదరి కొడుకు. మహావిష్ణువుకు భయపడి కొందరు రాక్షసులు పాతాళానికి పారిపోతారు. వారికితడు నాయకుడై పాతాళరావణు డవుతాడు. ఇతడి సోదరుడు కుంభోదరుడు. పాతాళ రావణుడు రాముణ్ణి అదృశ్యం చేసి హనుమంతుడి చేతిలో మరణిస్తాడు. - కంబ.రామా.

పాద్మకల్పం : చతుర్ముఖ బ్రహ్మ ఆయుః పరిమాణంలో పూర్వార్థం. చూ. వారాహ కల్పం.

పాద్మం : ఒక పురాణం. పద్మగర్భ ప్రోక్తమైన పాద్మకల్ప వివరణాదు లున్నది.

పాప ప్రణాశనం : గాలవం, ధౌతపాపం అనే పేర్లుకూడా ఉన్న ఒక తీర్థం. మహీ, ధృతవ్రతులకు సనజాతుడు పుడతాడు. ధృతవ్రతుడు మరణిస్తాడు. మహీ సనజాతుణ్ణి గాలవుడి ఆశ్రమంలో ఉంచి దేశాలు తిరుగుతుంటుంది. సనజాతుడు కూడా చెడు తిరుగుళ్ళే తిరుగుతుంటాడు. ఒకసారి వీరిద్దరూ కలుసుకొని శారీరకంగా ఒకటై తల్లీకొడుకులని తెలుసుకొని దుః ఖించి గాలవుడిని ప్రాయశ్చిత్తమడుగుతారు. అతడు గౌతమిలో స్నానం చెయ్యమంటాడు. వీళ్ళు స్నానం చేసి ముక్తిపొందిన చోటే పాపప్రణాశన తీర్థం. - బ్రహ్మ.

పాపభయుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

పాపశోధనం : భారతదేశంలోని పుణ్యస్థలం. చేదిరాజు ఇంద్రదత్తుడు ఒకసారి ఇక్కడ ఆలయం నిర్మించాడు. - కథాసరి.

పాంశువు : భారతదేశంలోని ఒక రాజ్యం. ఈ దేశాధిపతి వసుదానుడు కురుక్షేత్రయుద్ధానికి ఇరవయ్యారు ఏనుగులతో, రెండువేల గుర్రాలతో వచ్చి పాండవులకు సహాయం చేస్తాడు. - భార.

పార : కౌశికీనదికున్న ఇంకోపేరు.-భార.

పారదం : భారతదేశంలోని పవిత్రస్థలం. ఇక్కడ నివసించేవారిని పారదను లంటారు. వీరు ధర్మరాజుకు అనేకకానుక లిస్తారు. వీరు భీష్ముడి అనుచరులు. - భార.

పారశవుడు : శూద్రస్త్రీకి, బ్రాహ్మణుడికి పుట్టినవాడు. విదురుడు కూడా ఈ రకంగానే జన్మించాడు. అందుకనే అతణ్ణి పారాశవు డంటారు. - భార.

పారసీకం : ఒకప్పుడు భారతదేశంలోని నివాసస్థలం. - భార.

పారావతం : ఐరావత వంశంలో జన్మించిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది.-భార.

పారాశరం : ఒక ఉపపురాణం.

పారాశర్యుడు : 1. పరాశరుడి కొడుకు. వ్యాసుడు. చూ. వ్యాసుడు. 2. ముని. ధర్మరాజు సభలో సభ్యుడు. ఇంద్రసభలో కూడా ఉండేవాడు. శ్రీకృష్ణుడు హస్తినాపురానికి పోతూ ఇతణ్ణి కలుసుకుంటాడు. - భార.

పారిజాతకుడు : ఋషి. ధర్మరాజు సభలో ప్రసిద్ధుడు. - భార.

పారిజాతం : 1. చూ. కల్పవృక్షం. 2. ఐరావత వంశంలో పుట్టిన ఒక సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పారిజాతుడు : నారదుడితోబాటు మయసభకు వచ్చిన ఋషి. - భార.

పారిపత్రం : కరూశదేశాలకు ముఖ్యపట్టణం. వింధ్యపర్వతానికి ఉత్తరాన ఉంది.

పారిప్లవం : కురుక్షేత్రం దగ్గరి పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారికి అగ్నిష్టోమ, అతిరాత్ర యజ్ఞాలు చేసిన పుణ్యం లభిస్తుంది. - భార.

పారిప్లవుడు : భరతవంశపు రాజు. నృచక్షుడి కొడుకు. నలుడి మనుమడు. ఇతడి కొడుకు మేధావి. - భాగ.

పారిభద్రికులు : పారిభద్రమనే ప్రదేశంలో నివసించేవారు. భారతయుద్ధంలో వీరు దుర్యోధనుడి పక్షాన పోరాడతారు. - భార.

పారియాత్రుడు : అహీనుడి కొడుకు. ఇతడి కొడుకు బలుడు. - భాగ.

పారుడు : 1. బృహదిషుడి వంశంవాడు. పృథుసేనుడి కొడుకు. ఇతడి కొడుకు నీపుడు. 2. బృహదిషుడి వంశంవాడు. సమరుడి కొడుకు. 3. ఋషి. ఇతడు తన కూతురు కళావతిని గంధర్వుడికి ఇవ్వడానికి ఒప్పకోడు. అందువల్ల ఆ గంధర్వుడి చేతిలో మరణిస్తాడు.

పార్థుడు : పృథ (కుంతి) కొడుకు. చూ. కుంతి.

పార్వతి : మేనకా హిమవంతుల కూతురు. పూర్వజన్మలో దక్షుడి కూతురూ, శివుడి భార్యా

ఐన సతి ఈ జన్మలో శివుడికోసం తపస్సు చేసి అతని భార్య అవుతుంది - వరా పార్వతి పిండిబొమ్మను చేసి గడపలో పెడితే అది శివుణ్ని ఎదిరిస్తుంది శివుడు దాన్ని సంహరిస్తాడు సంగతి తెలుసుకొని శివుడు దానికి ఏనుగు తలను అతికిస్తాడు అతడే విఘ్నేశ్వరుడు పార్వతీపరమేశ్వరుల సంగమసమయంలో అగ్ని ప్రత్యక్షమౌతాడు శివుడికి రేతఃపతనమౌతుంది అపుడే కుమారస్వామి పుడతాడు కుమారవనంలోకి వచ్చిన వాళ్ళందరూ స్త్రీలయ్యేట్లామె శపిస్తుంది పార్వతి అవతారమే కాళి - భాగ

పార్వతీయుడు/పర్వతీయుడు : 1 మహాభారత కాలంలో నివసించిన రాజు కుక్షి అనే రాజు అంశతో జన్మించాడు - భార 2 పార్వతీయమనే దేశంలో నివసించినవారు ధర్మరాజు రాజసూయానికి వస్తారు వీళ్ళు జయద్రథుడి పక్షాన పోరాడి అర్జునుడి చేతిలో [illegible] - భార

పార్వతేయుడు : ఒక రాజర్షి - భార

పార్శ్వమౌళి : 1 మాణిభద్రుడికి వచ్చిన పేరు 2 మణిచరుడనే రాక్షసుడి వేరేపేరు చూ మణిచరుడు

పార్శ్వరోమం భారతదేశంలో నివాసస్థలం - భార

పార్ష్ణిక్షేముడు : ఒక విశ్వదేవుడు - భార

పార్ష్ణిసేనుడు : రుషి ఇతడి ఆశ్రమంలో కొన్నాళ్ళు పాండవు లున్నారు అప్పుడే అర్జునుడు దివ్యాస్త్రాల్ని సంపాదించుకుంటాడు ఇతడి ఆశ్రమం కుబేరుడి ఉపవనానికి దగ్గరగా ఉంటుంది

పాల . వాసుకి వంశంలోని సర్పం సర్పయాగ సందర్భంలో ఆత్మహత్య చేసుకుంటుంది - భార

పాలకావ్యుడు : హస్త్యాయుర్వేద సంహితా రచయిత దీంట్లో 16 అధ్యాయాలున్నాయి దీన్నితడు అంగరాజు రోమపాదుడికి బోధిస్తాడు - అగ్ని

పాలకుడు : అంగారవతి చండమహాసేనుల కొడుకు ఇతడి సోదరుడు గోపాలకుడు - కథాసరి

పాలిత : బిడాలోపాఖ్యానంలోని పాత్ర ఎలుక లోమశుడనే పిల్లితో సంభాషిస్తుంది. - భార

పావకుడు : అగ్ని కొడుకు ఇతణ్ని మహాముడని కూడా అంటారు - భార.

పావనం : కురుక్షేత్ర సమీపంలోని ఒక పవిత్రస్థలం ఇక్కడ దేవతలను పితృగణాలను ఆరాధిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది - భార

పావనుడు : 1 విశ్వదేవుడు - భార 2 మిత్రవింద కృష్ణుల కొడుకు. - భాగ

పాశాశిని : భారతదేశంలోని ప్రాచీననది. - భార

పాశి · గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు. - భార

పాశుపతులు · భూతగణాలు శివుడికి సంబంధించినవి - వామనపురాణం

పాషాణ తీర్థం : పవిత్రస్థల సూర్పారక దేవాలయంలోని జమదగ్నివేది దగ్గర ఉంది - భార

పింగతీర్థం : ప్రాచీన పవిత్రస్థలం - భార

పింగళ : 1 ఒక వేశ్య చూ రుషభుడు అవంతీదేశపు వేశ్య రుషభుడికి చేసిన సేవవల్ల వచ్చే జన్మలో రాజకూతురుగా పుడుతుంది రాజీమెకు కీర్తిమాలిని అని పేరుపెట్టారు ఈమెను భద్రాయువు వివాహమాడతాడు చూ భద్రాయువు 2 అయోధ్యాదేశపు స్త్రీ. శ్రీరాముణ్ని మోహిస్తుంది అతడు తిరస్కరించి నువ్వు కంసుడి అనుచరురాలిగా పుట్టినపుడు నిన్ను స్వీకరిస్తానంటాడు సీత ఈమెకు మూడువంకర లుండేట్లు శపించి

దాన్ని శ్రీరాముడే పరిహరిస్తాడని చెప్తుంది. - ఆనంద రామాయణం. 3. మిథిలానగరంలోని వేశ్య. ఆత్మసఖుణ్ని మోసగించి తరువాత చింతించి పరమేశ్వరభక్తురాలై ముక్తి పొందుతుంది. - భాగ. 4. ఒక వేశ్య. ప్రియుడికోసం ఎదురుచూసి ఆశాభంగం చెంది ఆశే దుఃఖానికి మూలమని తెలుసుకొని సు స్తుంది. - భార.

పింగళరాజు : శ్మశానంలో నివసించే యక్షుడు. - భార.

పింగళుడు : 1. సూర్యుడి అనుచరుడు. - అగ్ని. 2. కద్రూకశ్యపుల కొడుకు. - భార. 3. సర్పయాగంలో పౌరోహిత్యం నిర్వహించిన ముని. - భార. 4. యక్షరాజు. శివుడి స్నేహితుడు/అనుచరుడు. - భార. 5. పంచతంత్రంలో ఒక పాత్ర. సింహం. - పంచతంత్రం. 6. చెడుబుద్ధులున్న బ్రాహ్మణుడు. సొంతభార్యే ఇతణ్ని చంపుతుంది. తర్వాత జన్మలో ఇతడు గద్దగా, ఆమె చిలకగా పుడతారు. గద్ద చిలకని చంపుతుంది. తర్వాత ఆ గద్దనో పులి తింటుంది. బ్రాహ్మణుడు చదువుతున్న భగవద్గీత వినడంవల్ల వీరికి పితృలోకం వస్తుంది. - పద్మ.పు. 7. ఒక రాక్షసుడు. ఇతడొక బోయవాణ్ని చూస్తాడు. అతడు భయపడి జమ్మి చెట్టెక్కుతాడు. అప్పుడొక కొమ్మ విరిగి కింద నున్న గణేశుడి మీద పడుతుంది. అందువల్ల వారిద్దరూ ముక్తి పొందుతారు. - గణేశ పురాణం.

పింగాక్షి : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

పింగాక్షుడు : 1. బోయవాడు. జీవహింస చేయనివాడు. బాటసారుల్ని కాపాడటానికి ప్రయత్నించి మరణించి పుణ్యలోకాలు పొందుతాడు. ఇతడే నిర్ఋతి. - కాశీ. 2. ధర్మపక్షుల్లో ఒకటి. చూ. ధర్మపక్షులు.- మార్క.

పిచ్ఛలం : వాసుకి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పిచ్ఛిల : ఉత్తర భారతదేశంలో ప్రవహించే పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

పింజరకుడు : కద్రువ కొడుకు. - భార.

పింజల : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

పిఠరకం/పీఠరకం : కశ్యపుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పిండసేక్తం : తక్షకుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పిండారకం : 1. ద్వారకకు సమీపంలోని పుణ్యతీర్థం. ఇక్కడ స్నానం చేసి ఒక రోజుంటే అగ్నిష్టోమ యజ్ఞం చేసినంత ఫలితం వస్తుంది. విశ్వామిత్ర, అసిత, దుర్వాసాదులు శ్రీకృష్ణుణ్ని దర్శించి ఇక్కడికి వచ్చేటప్పుడు యదుబాలుర శాపం పొందారు. 2. కశ్యపుడి వంశంలో పుట్టిన సర్పం. సర్పయాగంలో మరణించింది. - భార.

పిండిక :- విగ్రహ ప్రతిష్ఠాపన చేసే పీఠం. విగ్రహం ఎంత ఉందో ఇదీ అంత ఉండాలి. గర్భ గృహంలోని బ్రహ్మభాగంలో దీన్ని ప్రతిష్ఠించాలి. - అగ్ని.

పితరుడు/పిఠరుడు : దైత్యుడు. వరుణుడి సభలో ఉంటాడు. - భార.

పితరులు : 1. ఉపదేవతాగణం. సప్తర్షులు వీళ్ళను సృష్టించారు. అగ్నిష్వాత్తులు, బరిషదులు, సోమపులు, యమ, అనల, సోమ, అర్యములు మొదలైన వాళ్ళు పితరులు. చూ. శ్రాద్ధం. 2. పితృదేవతలు. వసు, రుద్ర, ఆదిత్య రూపులై చంద్రలోకంలో ఉంటారు. వీళ్ళు అగ్నిష్వాత్తులు, బరిషదులు అని రెండురకాలు. వీళ్ళలో అగ్నిష్వాత్తులు యజ్ఞం చెయ్యరు బరిషదులు యజ్ఞం చేస్తారు. చూ. అగ్నిష్వాత్తులు.

పితామహసరస్సు : హిమాలయ పర్వతాల దగ్గరున్న పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

పిత్రుతీర్థం కుంభీపాక నరకాన్ని ఇలా పిలుస్తారు - దేభా

పిత్రువర్తి . చూ బ్రహ్మదత్తుడు

పినాకం : శివుడి విల్లు నిజాని కిది శివుడి శూలం శివుడి చేతిలోనుంచి కిందపడి విల్లుగా మారింది - భార

పినాకి 1 పినాకమనే ధనుస్సు ధరించేవాడు కాబట్టి శివుణ్ణి కూడా ఇలానే పిలుస్తారు 2 ఏకాదశ రుద్రులలో ఒకడు స్థాణుడి కొడుకు అర్జునుడి జన్మోత్సవాలలో పాల్గొంటాడు - భార

పిప్పలస్థానం . జంబూద్వీపంలోని భూభాగం - భార

పిప్పలాదుడు : 1 దధీచి కొడుకు తల్లి లోపాముద్ర తల్లి పిప్పల వృక్షం కింద ప్రసవించి అగ్నిలో పడి భర్తను కలుసుకున్నది కాబట్టి ఇతడికి పిప్పలాదుడనే పేరొచ్చింది 2 సువర్చ కొడుకు ఇతడి తండ్రి దధీచి దధీచి ప్రాణాలు తీసింది దేవతలే అని తల్లి ద్వారా తెలుసుకొని వారిపై పగబట్టి శివుణ్ణి ప్రార్థించి కృత్యను వారిపై ప్రయోగిస్తాడు కానీ శివుడు చెప్పిన ప్రకారం అది గంగ యమున సరస్వతుల్లో బడబ రూపంలో ఉండటాని కంగీకరిస్తాడు - శివ

అనరణ్యుడి కూతురు పద్మను వివాహమాడతాడు - శివ 3 ఒక ఋషి మూడువేల సంవత్సరాల తపస్సుచేసి సర్వకామసిద్ధి వరాన్ని బ్రహ్మనుంచి పొంది గర్వితు డవుతాడు బ్రహ్మ హంసరూపంలో వచ్చి తల్లిదండ్రులకు సేవలుచేసే సుకర్మకన్నా నువ్వేమీ ఎక్కువ కాదని చెప్పటంతో అతడి దగ్గరకు పోయి తెలియని విషయాలెన్నో తెలుసుకుంటాడు - పద్మపురాణం

పిప్పలాయనుడు · వేదధర్ముడి శిష్యుడు అధర్వవేదాన్ని పఠించాడు - భాగ

పిప్పలుడు 1 రాక్షసుడు అశ్వత్థుడనే వాడితో కలిసి బ్రాహ్మణుల్ని తింటుండేవాడు శని ఇతణ్ణి సంహరిస్తాడు - బ్రహ్మ 2 రేవతీమిత్రుల కొడుకు - భవిష్య

పిశంగం : ధృతరాష్ట్ర వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

పిశాచక : ఋక్ష పర్వతం మీద పుట్టిన నది

పిశాచ దేశాలు పాండ్య కేకయ నేపాళ బాహ్లీక కుంతల చోళాది దేశాలను ఇట్లా పిలుస్తారు

పిశాచం · 1 క్రూరమైన ప్రాణి బ్రహ్మ సృష్టి దేవతలను మానవులకు కూడా ఇది శత్రువే కుబేరుడి ఆస్థానంలో ఉండి అతణ్ణి కొలుస్తుంటుంది రక్తమాంసాలు దీని ఆహార పానీయాలు - భార 2 యక్షుడు - భార 3 పిశాచ దేశం నివాసులు భారతయుద్ధంలో పాండవుల పక్షాన పోరాడతారు వీరు శ్రీకృష్ణుడి శాపానికి గురి అవుతారు - భార

పిష్టక నవమి · చూ నవమీ వ్రతం

పీఠుడు నరకాసురుడి దండనాథుడు శ్రీకృష్ణుడి చేతిలో మరణిస్తాడు - భాగ

పీవరి . 1 విభ్రాజులనే దేవతల కూతురు ఈమె తపస్సు చేసి బలవంతుడైన భర్త కావాలంటుంది శ్రీశుకు డీమె భర్త అవుతాడు వీరికి గౌరప్రభువు భూరి కృష్ణుడు దేవశ్రవుడు అనే కొడుకులు కీర్తి కృత్య అనే కూతుళ్ళు పుడతారు - దేభా/మత్స్య 2 వేదశిరుడి భార్య

పుచ్ఛాండకం · తక్షకుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

పుంచుడు సూర్యవంశపు రాజు హరితుడి కొడుకు విజయుడి తండ్రి - బ్రహ్మ

పుంజల స్థల : 1 బృహస్పతి శిష్యురాలు అప్సరస ఒకసారి మోహావేశంలో బృహస్పతిని తన కోరిక తీర్చమంటుంది ఈమెను కోతిగా పుట్టమని అతడు శపిస్తాడు ఈమె కేసరితో

విహరిస్తుంటుంది వీరికి శివుడి దయవల్ల హనుమంతుడు పుడతాడు - కంబరా ఈమె కుబేరుడి ఆస్థానంలో నాట్యకత్తె హనుమంతుడు పుట్టగానే ఈమెకు శాపవిమోచన మౌతుంది - భార 2 అప్సరస రావణుడీమెను బలాత్కరిస్తాడు ఈమె బ్రహ్మకు చెప్పుకొంటుంది అన్యకాంతను స్పృశిస్తే తల పగిలిపోతుందని బ్రహ్మ రావణుణ్ణి శపిస్తాడు - రామా

పుండరీక వశిష్ఠుడి కూతురు ప్రాణుడి భార్య ఈమె కొడుకు ద్యుతిమంతుడు - బ్రహ్మ

పుండరీకం 1 అష్టదిగ్గజాల్లో ఒకటి చూ అష్టదిగ్గజాలు 2 ఒక యజ్ఞవిశేషం 3 కురుక్షేత్రంలోని ఒక పవిత్రప్రదేశం ఇక్కడి స్నానం పుండరీక యజ్ఞం చేసిన ఫలితమిస్తుంది - భార

పుండరీకముఖుడు ప్రసిద్ధి చెందిన సర్పరాజు లలితుడనే గంధర్వుడు తన భార్య లలితను తల్చుకుంటూ సరిగా పాడలేదని మనిషిగా పుట్టమని శపిస్తాడు ఏకాదశీ వ్రతాన్ని ఆచరించి గంధర్వుడు శాపవిముక్తు డౌతాడు ఇతడి భార్య లలిత వీరధన్వుడనే గంధర్వుడి కూతురు - పద్మ

పుండరీకాక్షుడు : విష్ణువు పేరు తామరల వంటి కన్నులు కలవాడని అర్థం

పుండరీకుడు 1 నభుడి కొడుకు ఇతడి కొడుకు క్షేమధన్వుడు - భాగ 2 నారదుడి కాలంలోని బ్రాహ్మణుడు మహావిష్ణువును చూసి సాయుజ్యం పొందాడు - భార 3 జహ్నువనే బ్రాహ్మణుడి కొడుకు కుక్కుట ముని వద్ద తల్లిదండ్రుల సేవవల్ల కలిగే ఫలితం తెలుసుకొని ఇంతకుముందు తాను ద్వేషించిన తల్లిదండ్రులనే భక్తితో పూజిస్తాడు విష్ణువు ప్రత్యక్షమై మోక్షమిస్తాడు ఇందువల్ల ఆ క్షేత్రానికి పాండురంగక్షేత్రం/పండరీపురం/పుండరీకం అనే పేర్లువచ్చాయి - భవి

పుండరీయకుడు . ఒక విశ్వదేవుడు - భార

పుండ్రం భారతదేశంలోని ఒక ప్రాంతం అక్కడి వాళ్ళు ధర్మరాజు రాజసూయయాగానికి వస్తారు కర్ణార్జునులు ఇద్దరూ దీన్ని జయిస్తారు - భార

పుండ్రుడు : ప్రాచీన భారతదేశంలోని ఒకరాజు - భార

పుణ్యకృత్తు విశ్వదేవుడు - భార

పుణ్యజని శివపారిషదుల్లో ఒకడైన మణిభద్రుడి భార్య ఈమె తండ్రి క్రతుస్థుడు వీరికి పదముగ్గురు కొడుకులు పుడతారు బ్రహ్మ

పుణ్యజనుడు రాక్షసుడు కుశస్థలి రాజు రైవతుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళడం చూసి ఇతడు కుశస్థలి నాక్రమిస్తాడు రైవతుడి వందమంది సోదరులు ఇతడికి భయపడి దేశాన్ని వదిలి పారిపోతారు - విష్ణు

పుణ్యతోయ . బాల ముకుందుడి గర్భంలోకి వెళ్ళబోయే ముందు మార్కండేయుడు చూసిన నది చూ మార్కండేయుడు

పుణ్యనాముడు సుబ్రహ్మణ్యుడి యోధుడు - భార

పుణ్యనిధి చంద్రవంశపు రాజు విష్ణుభక్తుడు ఒకసారి రామేశ్వరం వెళ్తాడు విష్ణువితడి భక్తికి సంతోషించి సేతుమాధవుడి పేరుతో రామేశ్వరంలో ఉంటాడు - స్కంద

పుణ్యా విభాండకుడి ఆశ్రమానికి పేరు - భార

పుణ్యశీలుడు గోదావరీతీరాన నివసించే బ్రాహ్మణుడు పాపం చెయ్యడం వల్ల గార్దభముఖం వస్తుంది దీన్ని నివారించుకోడానికి స్వామితీర్థంలో ఆకాశగంగా తీర్థంలో స్నానం చేసి పాప రహితు డౌతాడు - స్కంద

పుణ్యశ్రవసుడు · రుషి విష్ణుభక్తుడు నంద గోపుడి సోదరుడికి లవంగ అనే కూతురుగా

జన్మిస్తాడు. - పద్మ.

పుణ్యుడు : దీరతమసుడి కొడుకు. తండ్రి మరణంతో విరక్తి చెందిన సోదరుడు పావనుడు అరణ్యాల వెంట తిరుగుతుంటే ఇతడు వెళ్ళి ఓదారుస్తాడు. - భార.

పుత్తు : పుత అనేది ఒక నరకం. సంతానంలేనివాళ్లు ఈ నరకానికి వెళ్తారు. దీన్నించి రక్షించే వాడే పుత్రుడు. రస, క్షేత్రజ, దత్త, కృత్రిమ, గూఢోత్పన్న, అపవిద్ధ, కానీన, సహోఢ, క్రీతక, పౌనర్భవ, స్వయందత్త, శౌద్ర (పారశవ) భేదాలతో కొడుకులు పన్నెండు రకాలు.

పుత్రకుడు : చూ. పాటలీపుత్రం.

పుత్రికాపుత్రుడు : సోదరుడు లేనిదానికిగాని, వేశ్యకుగాని జన్మించిన పుత్రుణ్నే ఇలా పిలుస్తారు. - మనుస్మృతి.

పునర్వసువు/ఆత్రేయుడు : ఆయుర్వేదాచార్యుడు. అగ్నివేశ తంత్రకర్త. అగ్నిదేవుడి [illegible]
పునర్వసు చంద్రభాగ, అత్రుల కొడుకు. ఇతడి రచన ఆత్రేయసంహిత. 2. యదువంశంవాడు. దవిద్యోతుడి తమ్ముడు. తండ్రి దుందుభి.

పునశ్చంద్రం : పుణ్యస్థలం. శూర్పారక క్షేత్రంలోని జమదగ్నివేది దగ్గర ఇది ఉంది. - భార.

పురంజనుడు : విజ్ఞాతుడనేవాడి మిత్రుడు. రాజు. ప్రమదోత్తమను భార్యగా చేసుకొని ఆమె సర్వస్వంగా బతుకుతుంటాడు. కాలపుత్రిక దాడిచేస్తే లొంగిపోతాడు. మరణిస్తూ భార్యనే తల్చుకోవడం వల్ల తర్వాత జన్మలో విదర్భ గృహంలో స్త్రీగా పుడతాడు. ఈమెను మలయకేతుడు వివాహం చేసుకుంటాడు. - భాగ.

పురంజయుడు : 1. ఒక రాజు. బృహద్రథుడి కొడుకు. ఇతడి మంత్రి శౌనకుడు. ఇతడు పురంజయుణ్నే చంపి తాను రాజ్యం చేస్తుంటాడు. - భాగ. 2. సూర్యవంశపురాజు. వికుక్షి కొడుకు. రాక్షసులను జయించాడు. కకుత్థ్సంలో కూర్చోవడంతో కకుత్థ్సుడని, ఇంద్రవాహనుడని పేర్లువచ్చాయి. ఇతడి కొడుకు అనేనసుడు. - విష్ణు/భాగ.

పురందరుడు : 1. ఇంద్రుడు. 2. పాంచజన్యుడనే అగ్ని కొడుకు. ఇంద్రుడొకసారి ఇతడి కొడుకు అవుతాడు. - భార. 3. వైవస్వత మన్వంతరంలో ఇంద్రుడి పేరు. 4. శివుడు రాసిన 'వైశాలాక్ష' (వెయ్యి అధ్యాయాలు) అనే గ్రంథాన్ని ఇతడు 5వేల అధ్యాయాలకు తగ్గిస్తాడు. దీనిపేరు బాహుదంతకం. - భార.

పురమాలిని : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

పురయుడు : వేదకాలంలోని రాజు. ఋగ్వేదంలోని దానస్తుతిలో ఇతడి ప్రస్తావన ఉంది. - భార.

పురాణ ప్రవర్తకులు : త్రయ్యారుణి, కశ్యపుడు, సావర్ణి, అకృతవ్రణుడు, వైశంపాయనుడు, హారీతకుడు అనే వాళ్ళు. వీరి గురువు వ్యాసుడి శిష్యుడు రోమహర్షణుడు. - భాగ.

పురాణం, పురాణాలు : (సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ, వంశానుచరితం చాపి, పురాణం పంచలక్షణము (అమరకోశం). అనేది పురాణలక్షణం.)

విష్ణుపురాణాలు 1. విష్ణు పురాణం, 2. భాగవత పురాణం, 3. నారదీయ పురాణం, 4. గరుడ పురాణం, 5. పద్మ పురాణం, 6. వరాహ పురాణం బ్రహ్మపురాణాలు 7. బ్రహ్మ పురాణం, 8. బ్రహ్మాండ పురాణం, 9. బ్రహ్మ వైవర్త పురాణం, 1 . మార్కండేయ పురాణం, 11. భవిష్య పురాణం, 12. వామన పురాణం శివ పురాణాలు 13. వాయు పురాణం, 14. లింగ పురాణం, 15. స్కాంద పురాణం, 16. అగ్ని పురాణం, 17. మత్స్య పురాణం, 18. కూర్మ పురాణం.

పురావతి : భారతదేశంలోని పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

పురిక : భారతదేశంలోని నగరం. దీన్ని పౌరికుడు పరిపాలిస్తాడు. - భార.

పురుకుత్సుడు : బిందుమతి, మాంధాతల కొడుకు. ముచికుందు డితడి సోదరుడు. ఇతడి భార్య నర్మద. ఇతడికి త్రసదస్యుడనే కొడుకు న్నాడు. షట్చక్రవర్తుల్లో ఇతడు మూడోవాడు. - భాగ/విష్ణు.

పురు(వు) : ఒక రాజు. మనువు కొడుకు. నడ్వల, మనువులకు పదకొండుమంది కొడుకులు.

పురువు : ఒక పర్వతం - భార.

పురుచ్ఛేపుడు/పరుచ్ఛేపుడు : ఋగ్వేదం ప్రస్తు తించిన ఋషి. దివోదాసుడి కొడుకు. ఋగ్వేదం.

పురుజిత్తు : కుంతిభోజుడి కొడుకు. కుంతి సోదరుడు. సోదరుడు కుంతిభోజుడు. భారతయు ద్ధంలో దుర్ముఖుడితో పోరాడతాడు. మరణించిన తర్వాత యమలోకానికి వెళ్తాడు. - భార.

పురుజాడు : పూరుని వంశస్థుడు. సుశాంతి కొడుకు.

పురుడు : ఒక రాక్షసుడు.

పురునీథుడు : ఋగ్వేదకాలంలోని రాజు. - ఋగ్వేదం.

పురుమిత్రుడు : 1. ధృతరాష్ట్రుడి నూరు గురు కొడుకుల్లో పదకొండుమంది ప్రధానులు. వారిలో ఇతడు ఒకడు. భారతయుద్ధంలో అభి మన్యు డితణ్ని గాయపరుస్తాడు. - భార. 2. విమదుడనే రాజర్షికి మామగారు.

పురుమీఢుడు : పూరు వంశానికి చెందిన రాజు. బృహత్పుత్రుడి కొడుకు. అజమీఢుడు, ద్విమీఢుడు ఇతడి సోదరులు. - పురాణ.

పురుయశసుడు : పాంచాలరాజు. భూరి యశసుడి కొడుకు. - స్కంద.

పురుషంతి : ఋగ్వేదం ప్రస్తుతించిన ఋషి. ఒకసారి అశ్వనీదేవత లితణ్ని రక్షిస్తారు. - ఋగ్వేదం.

పురుషాదకం : ఒక పురాతన స్థలం. - భార.

పురుషుడు : చూ. ప్రకృతి.

పురుషోత్తముడు : శ్రీకృష్ణుడు. పూరణ, సదన శక్తులవల్ల ఈ పేరొచ్చింది. - భార.

పురుహోత్రుడు : యదువంశంవాడు. అనువు కొడుకు.

పురూధుడు : యదువంశంవాడు. సహదేవి, వసుదేవుల కొడుకు.

పురూరవుడు : 1. చంద్రవంశపు రాజు. ఇల, బుధుల కొడుకు. భార్య కౌసల్య. కొడుకు జనమేజయుడు. ఇతడు బ్రాహ్మణుల ధన మపహరించి సనత్కుమారాదులవల్ల పిచ్చి వాడ య్యేట్టు శాపం పొందాడు. ఊర్వశిని మోహించి శ్రుతాయువు, సత్యాయువు మొదలైన వారిని కంటాడు. - భాగ. నగ్నుడైన ఇతణ్ని చూసి ఊర్వశి విడిచి వెళ్తుంది. ఇతడామెకోసం తిరుగుతూ గురుక్షేత్రంలో ఆమెతో సంభాషి స్తాడు. త్రేతాగ్నులు (జాతవేదులు) ఏర్పడటానికి కారణమితడే. నైమిశారణ్యంలో మునులు చేసే సత్రయాగం చూడాలని వెళ్ళి అక్కడి బంగారాన్ని అపహరించాలనుకుంటాడు. మునుల దెబ్బ లకు మరణిస్తాడు. - బ్రహ్మ. షట్చక్రవర్తులలో ఇతడు నాలుగోవాడు. 2. దీప్తాక్షుడి వంశంలోని ఒక రాజు. - భార.

పురోచనుడు : దుర్యోధనుడి మంత్రి. పాండ వులకు లక్క ఇల్లు కట్టించిం దితడే. ఇతడి గృహానికి భీముడే నిప్పంటించడంతో మరణిస్తాడు. - భార.

పురోజవుడు : వసువు చిన్న కొడుకు. - భాగ.

పురోవసుడు : అంగవంశపు రాజు. బభ్రుసే తువు కొడుకు. గాంధారదేశాన్ని పరిపాలించాడు. - అగ్ని.

పులకుడు . రాక్షసుడు శివుడి గురించి తపస్సుచేసి తన శరీరంనుంచి అద్భుతమైన పరిమళం వచ్చేట్లు వరం పొందుతాడు దీంతో అందరినీ వశపరచుకొనేవాడు శివు డిది విని ఇతణ్ని జంతువు అయ్యేట్లు శపిస్తాడు కానీ జంతుజన్మలో కూడా ఇతడికి ఆ పరిమళం ఉంటుంది

పులస్త్యుడు 1 ఋషి బ్రహ్మచెవుల నుంచి పుట్టాడు బ్రహ్మ ఆజ్ఞ ప్రకారం యదుమహాముని ఆశ్రమానికెళ్తాడు అతడు తన కూతురు ప్రియమతినిచ్చి వివాహం చేస్తాడు వీరి కొడుకులు విశ్రవుడు అగస్త్యుడు 2 బ్రహ్మ మానసపుత్రుడు తృణబిందుడి కూతుర్ని వివాహమాడతాడు వీరికి విశ్రవోబ్రహ్మ పుడతాడు ఇతడు కర్దముడి కూతురు హవిర్భువును కూడా వివాహమాడతాడు - ఉరా/భాగ రావణుణ్ని రక్షిస్తాడు ఇరవైఒక్కమంది ప్రజాపతుల్లో ఒకడు

పులహుడు బ్రహ్మ మానసపుత్రుడు బ్రహ్మ నాభినుంచి పుట్టాడు కర్దముడి కూతురు గతి ఇతడి భార్య కిన్నర కింపురుషాదులు పుట్టిం దితడికే - భార/భాగ

పులోమ భృగువు భార్య చ్యవనుడి తల్లి పులోముడు ఈమె నెత్తుకొని పోతాడు ఈమె గర్భంలోని పుత్రుడు ఈ రాక్షసుడిని చూపులతో మాడ్చివేస్తాడు ఇతడే చ్యవనుడు - భార

పులోముడు దనువు కశ్యపులకు పుట్టిన రాక్షసుడు చూ పులోము

పుల్కసుడు . శూద్రుడివల్ల క్షత్రియ కన్యకు జన్మించినవాడు

పులింది చూ వందనుడు

పులిందుడు · 1 భద్రకుడనే రాజు కొడుకు ఇతడి కొడుకు ఘోషుడు - భాగ

పులిందులు 1 పులింద దేశపు ప్రజలు మౌలికంగా వీళ్ళు క్షత్రియులు బ్రాహ్మణుల శాపంవల్ల శూద్రులౌతారు భారతయుద్ధంలో వీళ్ళు కౌరవుల పక్షాన ఉంటారు 2 దక్షిణ భారతదేశానికి చెందిన మ్లేచ్ఛజాతి - వామన

పుష్కరధారిణి . సత్యుడనే ఋషి భార్య ఇత డహింసతో కూడిన యాగాన్ని చేస్తాడు దీనికి బలి ఇవ్వమని శాపవశాన జింకగా మారిన ఒక ఋషి ఇతణ్ని ప్రార్థిస్తాడు ఇత డంగీక రించడు సావిత్రీదేవి ఇతణ్ని బలవంతపెడితే ఒప్పుకుంటాడు దీనివల్ల ఇతడి శక్తి పోతుంది అప్పుడు పుష్కరధారిణి తపస్సు చేసి ఇతడి శక్తుల్ని తిరిగి తెప్పిస్తుంది - భార

పుష్కరమాలిని సుశీల అనె స్త్రీ విదర్భ దేశంలోని సత్య అనే ఋషి భార్య యాగాల్లో బలివ్వడానికి ఈమె వ్యతిరేకి - భార

పుష్కరవతి ఒక పట్టణం దీన్ని శ్రీరాముడి తమ్ముడైన భరతుడి రెండో కొడుకైన పుష్కరుడు నిర్మించాడు

పుష్కరశాలి : కుండల అనే స్త్రీ భర్త శుంభుడనే రాక్షసు డితణ్ని చంపుతాడు - మార్క

పుష్కరాక్షుడు భరతుడి కొడుకు చూ పుష్కరుడు

పుష్కరారణ్యం పుష్కరతీర్థం దగ్గరుండే అరణ్యం

పుష్కరారుణి · పూరుని వంశంవాడు దుక్షయుడి కొడుకు ఇతడి వంశస్థులు బ్రాహ్మణులౌతారు

పుష్కరిణి 1 చక్షుడి భార్య మనువు తల్లి - విష్ణు 2 భుమన్యువు భార్య వీరికి ఆరుగురు కొడుకులు - భార 3 ఉన్ముఖుడి భార్య వీరికి ఆరుగురు కొడుకులు - భాగ

పుష్కరుడు : 1 వరుణుడి కొడుకు సోముడి కూతురు ఇతడి భార్య - భార 2 నలుడి సోదరుడు ఇతడే కలితో కలిసి నలుడితో జూదమాడి అతణ్ని దేశం నుంచి వెళ్లగొడతాడు

- భార. 3. పరశురాముడి గురువు. ఒక రుషి. - అగ్ని. 4. రాముడి సోదరుడైన భరతుడి కొడుకు. భరతుడు గంధర్వశైలూష పుత్రులను చంపి ఇతడికి, ఇతడి సోదరుడు పుష్కరాక్షుడికి పట్టం కడతాడు. ఇతడిది పుష్కలావతీనగరం. - భాగ/రామా.

పుష్కలుడు : 1. భరతుడి చిన్న కొడుకు. మాండవి ఇతడి తల్లి. - వాయు/బ్రహ్మాండ/విష్ణు/అగ్ని. ఇతడి భార్య కాంతిమతి. ఇతడి పట్టణం పుష్కలావతి. 2. రావణుడి అనుచరుడు. హనుమంతు డితడితో భీకరమైన యుద్ధం చేశాడు. - పద్మపురాణం.

పుష్టి : ప్రసూతి, దక్షుల కూతురు. ధర్ముడీమెను వివాహమాడతాడు. ఈమెకు పన్నెండు మంది చెల్లెళ్ళు. ధర్ముడు వీళ్ళనూ పెళ్ళాడతాడు. వీళ్ళుగాక దక్షుడికి ఇంకో పదకొండుమంది కూతుళ్ళున్నారు. - విష్ణు.

పుష్టిమతి : భరతుడనే అగ్ని పేరు. ఇతడు శాంతిస్తే/అనుగ్రహిస్తే ఆరోగ్యం చేకూరుతుంది. - భార.

పుష్ప : కశ్యపుడి వంశంలో జన్మించిన సర్పం. - భార.

పుష్పకం : బ్రహ్మ కుబేరుడి కిచ్చిన విమానం. దీన్ని బ్రహ్మకు విశ్వకర్మ ఇచ్చాడు. దీన్నితడు సూర్యుడి కాంతితో చేశాడు. - విష్ణు.

దీన్ని కుబేరుడి దగ్గర్నుంచి రావణుడు లాక్కుంటాడు. దీంట్లోనే ఒక యక్షకన్యను బలవంతంగా ఎత్తుకుపోతుంటే సంపాతి రావణుణ్ని ఓడిస్తుంది. సీతను అపహరించింది కూడా దీంట్లోనే. రామరావణ యుద్ధం తర్వాత విభీషణుడు దీన్ని శ్రీరాముడికి బహూకరిస్తాడు. శ్రీరాముడు దీన్ని తిరిగి కుబేరుడి కిస్తాడు. రాముడు శంబూకుడి దగ్గరికి దీన్నధిరోహించే వెళ్తాడు. - ఉ.రా.

పుష్పదంతం : అష్టదిగ్గజాల్లో ఒకటి.

పుష్పదంతి : చిత్రసేనుడనే గంధర్వుడి బంధువు. ఇంద్రసభలో మాల్యవంతుడితో నృత్యం చేస్తూ అతడి అందానికి ముగ్ధురాలై నృత్యం సరిగా చేయదు. ఇంద్రుడు వీళ్ళిద్దర్నీ శపిస్తాడు. వీళ్ళు 'జయ' అనే ఏకాదశీవ్రతాన్నాచరించి శాపవిముక్తులౌతారు. - పద్మ.

పుష్పదంతుడు : 1. సుబ్రహ్మణ్యస్వామికి పార్వతి ఇచ్చిన ముగ్గురు అనుచరుల్లో ఒకరు. - భార. 2. శివుడి అనుచరుల్లో ఒకరు. శాపంవల్ల ఇతడు వరరుచిగా పుట్టాడు. 3. గంధర్వుడు. రాజు పూలతో శివపూజ చేస్తుండటంతో రాజు శివనిర్మాల్యాన్ని దారిలో పోయిస్తాడు. గంధర్వుడది దాటిపోవడంతో అతడి ప్రభావం తగ్గుతుంది. కానీ మహిమ్నస్తోత్రం చేసి తన ప్రభావాన్ని తిరిగి పొందుతాడు. 4. యుగంధరదేశపురాజు. శివభక్తుడు. శివుడు పార్వతికి రహస్యంగా చెప్పిన కథని దాన్ని భార్య దేవదత్తకు చెప్తాడు. అది తెలిసి శివుడు శపిస్తాడు. ఇతడు భేతాళు డౌతాడు. - దేవీ. 5. దేవతలు శంఖచూడుడి దగ్గరకు పంపిన దూత. - శివ.

పుష్పదంష్ట్రుడు : కద్రువ కొడుకు. - భార.

పుష్పరథం : వసుమనసుడి రథం. ఇది గాలిలో, సముద్రాల్లో, పర్వతాలపైన ప్రయాణించగలదు. - భార.

పుష్పరాగ ప్రాకారం/రత్నశాల : బ్రహ్మలోకానికి పైనున్న మణిద్వీపంలో వజ్రాలతో నిర్మించిన భవనం. ఇది ఏడుయోజనాల ఎత్తుంది. దిక్పాలకు లందరూ ఇక్కడే నివసిస్తారు. దీన్నే రత్నశాల అనికూడా పిలుస్తారు. - దే.భా.

పుష్పవతి : పుణ్యస్థలం. ఇక్కడ మూడు రాత్రులు గడిపి కొలనులో స్నానం చేస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది. కుటుంబం పాపరహిత మౌతుంది. - భార.

పుష్పవానుడు : రాజు. త్రిలోకాధిపతి అయి కూడా మరణిస్తాడు. ప్రతిదీ నశ్వరమే అని

చెప్పడానికి ఇతడి కథ నుదాహరిస్తారు - భార

పుష్పవాహనుడు : రథంతర కల్పానికి చెందిన రాజు భార్య లావణ్యవతి పదివేలమంది కొడుకులున్నారు పూర్వజన్మలో వేటగాడు ద్వాదశీ వ్రతాన్నాచరించే వేశ్యకు రోజూ పూలిచ్చేవాడు భృగుమహర్షి ద్వారా పూర్వజన్మ వృత్తాంతం తెలుసుకొని మళ్ళీ ద్వాదశీవ్రతాన్ని ఆచరిస్తాడు - పద్మ

పుష్యమిత్రుడు . మగధదేశపు రాజులయిన మౌర్యులలో చివరివాడైన బృహద్రధుడి సేనాపతి ఇతడు రాజును చంపి తానే రాజౌతాడు ఇతడి కొడుకు అగ్నిమిత్రుడు ఇతడి వంశజుల్ని శృంగులు అంటారు

పుష్పానసుడు : యక్షుడు కుబేరుడి సభలో ఉంటాడు - భార

పుష్పార్ణుడు . ధ్రువుడి వంశంలోని వాడు సర్వర్తి వత్సరుల కొడుకు. ప్రభ దోష ఇతడి భార్యలు - స్కంద.

పుష్పోత్కట సుమాలి కూతురు విశ్రవసు భార్యల్లో ఒకతె మహోదరుడు మహాపార్శ్వుడు ఈమె కొడుకులు - ఉరా

పులస్త్యుడు వైశ్రవణునిపై కోపించి అతడిపైకి విశ్రవసుని పంపిస్తాడు వైశ్రవణుడు ఇతడికి నమస్కరించి పరిచర్యలు చేయడానికి పుష్పోత్కట మాలిని పాక అనే రాక్షసస్త్రీలను పంపిస్తాడు ఈమెకూ విశ్రవసుకూ రావణకుంభకర్ణులు పుడతారు - భార

పూజని ఒక గోరువంక బ్రహ్మదత్తుడి రాజ్యంలో ఉండేది దాని పిల్లతోబాటు రాజకుమారుడికి కూడా మంచి ఫలాలు తెచ్చి పెడుతుండేది ఒకరోజు రాజకుమారుడు గోరువంకపిల్లని చంపేస్తాడు గోరువంక రాజకుమారుడి గుడ్లుపీకి రాజు స్నేహాన్ని విడిచి వెళ్ళిపోతుంది - భార

పుష్యుడు హిరణ్యనాభుడి కొడుకు ఇతడి కొడుకు ధ్రువసంధి - భాగ.

పూతకి/పూతన : పూర్వజన్మలో రత్నమాల అనే స్త్రీ. కైతవి కూతురు కంసుడి సేవకురాలు అతడి ఆజ్ఞప్రకారం అందమైన స్త్రీ ఆకారంలో వెళ్ళి పసిబిడ్డలకు పాలిస్తూ చంపుతుండేది ఆ రకంగా శ్రీకృష్ణుడి దగ్గరకూడా చెయ్యబోయి మరణిస్తుంది - భాగ/బ్ర వై

పూతాత్ముడు : కశ్యపుడి దాయాది కాశీ నగరంలో శివుణ్ని ఆరాధించాడు. శివుడితడికి దిక్పతిత్వాన్ని ప్రాణాపానాది పంచమూర్తిత్వాన్ని సర్వగత్వాన్ని సర్వసత్త్వావబోధకత్వాన్ని ప్రసాదించాడు ఇతడే వాయుదేవుడయ్యాడు - కాశీ

పూతిక : ఒక లత యాగాల్లో సోమలత బదులు దీన్ని ఉపయోగిస్తారు - భార

పూయువహం . ఒక నరకం

పూరణుడు . 1 కద్రువ కొడుకు - భార 2 ఒక రుషి భీష్ముడంపశయ్యమీద ఉన్నప్పుడు ఇతడూ సందర్శిస్తాడు - భార

పూరుడు 1 చాక్షుషమనువు కొడుకు ఇతడి తల్లి నడ్వల - మత్స్య 2 చంద్రవంశపురాజు యయాతి కొడుకు ఇతడి తల్లి శర్మిష్ఠ తండ్రి ముసలితనాన్ని తీసుకోవడానికి ఇతను తప్ప ఎవరూ అంగీకరించరు కాబట్టి యయాతి రాజ్యాధికారం కూడా ఇతడికే ఇస్తాడు. ఇతడి భార్య కౌసల్య వీరి కొడుకు జనమేజయుడు ఆదిరాజాదులు ఇతడి వంశంవారే - భార 3 అర్జునుడి రథసారథి పేరు - భార

పూర్ణభద్రం కశ్యపుడి వంశానికి చెందిన ప్రసిద్ధ సర్పం - భార

పూర్ణభద్రుడు . గంధమాదన పర్వతం మీద నివసించే రత్నభద్రుడనే యక్షుడి కొడుకు ఇతడి కొడుకు హరికేశుడు/పింగళుడు హరికేశుడు శివభక్తుడు పూర్ణభద్రుడు కుబేరుడి భక్తుడు.

కాబట్టి కొడుకును ఇంట్లోంచి గెంటేస్తారు. హరికేశుడికి శివుడి ఆశ్రయం లభిస్తుంది. - మత్స్య.

పూర్ణం : 1. వాసుకి వంశంలో జన్మించిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 2. పంచమి, దశమి, పంచదశులను కలిపి పూర్ణ అంటారు. ధర్మరాజు పంచమి తిథిన జన్మించాడు. - భార.

పూర్ణముఖం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పూర్ణాంగద : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

పూర్ణాయుషుడు : ప్రధ కశ్యపుల కొడుకు. దేవగంధర్వుడు. - భార.

పూర్ణిమ : మరీచి కూతురు. ఈమె తర్వాత జన్మలో గంగ అనేపేరుతో పుట్టింది. - భాగ.

పూర్ణుడు : ఒక గంధర్వుడు. ప్రధ, కశ్యపుల కొడుకు. - భార.

పూర్వచిత్తి : అప్సరస. బ్రహ్మ అగ్నీధ్రుడి దగ్గరకు ఈమెను పంపిస్తాడు. వీరికి నాభి, కింపురుషులు మొదలైనవారు పుడతారు. - భాగ.

పూర్వదిశ/ పూర్వదిక్కు : తూర్పు. అన్ని దిక్కులకన్నా ఇది ప్రముఖమైంది. సూర్యుడు తూర్పునే ఉదయిస్తాడు. సంధ్యా కాలంలో సాధ్యులు ఇక్కడే తపస్సు చేస్తారు. చంద్రోదయం జరిగేదీ ఇక్కడే. అగ్నికిచ్చిన హవ్యఫలితాల ప్రసారం జరిగేదిటే. దీనికి అధిపతి - దేవాధిపతి ఇంద్రుడు. దేవతలు సోమరసాన్ని ఈ దిక్కుకు తిరిగే సేవిస్తారు. మానవాత్మ స్వర్గానికి వెళ్ళాలన్నా, స్వర్గం నుంచి రావాలన్నా ఈ దిక్కునుంచే రావాలి. - భార.

పూర్వపాలి/పూర్వపాలి : రాజు. భారతయుద్ధానికి రమ్మని పాండవులితణ్ణి ఆహ్వానిస్తారు. - భార.

పూర్వాభిరామ : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

పూర్వాశ్రమం : సరయూనది తీరాన ఉన్న పుణ్యస్థలం. శివుడు మన్మథుణ్ణి దహించింది క్కడే. - వా.రామా.

పూషణుడు : సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార.

పూషుడు : 1. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్నాడు. శివుడి పక్షాన ఉండి ద్వాదశాదిత్యులకు వ్యతిరేకంగా పోరాడేటప్పుడితడి పన్ను పోతుంది. - భార. 2. సూర్యుడిపేరు. - భార.

పృతన : సైన్యంలోని ఒక విభాగం పేరు. చూ. అక్షౌహిణి.

పృథ : 1. సోముడనే వసువు కూతురు. - భార. 2. కుంతిపేరు. చూ. కుంతి.

పృథాశ్వుడు : రాజు. యముణ్ణి ఆరాధించేవాడు. - భార.

పృథుకం : రైవత మన్వంతరంలోని దేవగణం.

పృథుకర్ముడు, పృథుకీర్తి, పృథుజయుడు, పృథుదాసుడు, పృథుయశుడు : యదువంశంవారు. శశిబిందువు కొడుకులు.

పృథుగ్రీవుడు : ఖరదూషణుల సేనలో ముఖ్యమైన పన్నెండుమంది యోధులలో ఒకడు. - వా.రామా.

పృథుడు : అనేనసుడి కొడుకు. ఇతడి కొడుకు విశ్వగంధుడు. - భాగ.

పృథుదర్భుడు : అంగవంశపు రాజు. - అగ్ని.

పృథురశ్మి : యతి అని పేరుపొందిన వాళ్ళలో ఒకడు. వీళ్ళు యజ్ఞాదులకు వ్యతిరేకులు. ఇంద్రుడి కోపాగ్నికి బలౌతారు. కానీ బృహద్గిరి, రయోవాజుడు, పృథురశ్మి అనే ముగ్గురు మాత్రం జీవిస్తారు. ఇంద్రుడు వీళ్ళకు బ్రహ్మ, క్షత్రియ, వైశ్య విద్యలు నేర్పిస్తాడు. ఇతడింద్రుణ్ణి క్షత్రియ తేజస్సుకూడా ఇమ్మని

బలవంతపెడతాడు. - పంచవింశ బ్రాహ్మణం.

పృథులాక్షుడు : 1. అంగవంశపురాజు. యముడి సభలో ఉండి అతణ్ణి ఆరాధిస్తుండేవాడు. - భార. 2. చతురంగుడి కొడుకు.

పృథులాశ్వుడు : ఇక్ష్వాకు వంశపు రాజు. పృథువు కొడుకు. అద్రుడి తండ్రి. - బ్రహ్మ.

పృథువక్త్ర : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

పృథువు : వేనుడి బుజాలు మర్దింపగా పుట్టిన రాజు. అర్చి ఇతడి భార్య. వేనుడెంత అధర్మంగా పాలించాడో ఇతడంత ధర్మబద్ధంగా పరిపాలన చేశాడు. ప్రజాసంరక్షణ కోసం గోరూపంలోఉన్న భూమిపై బాణమేయబోతాడు. కానీ భూదేవి నాకు 'వత్సాన్ని కల్పించి పాలను పితక' మన టంతో ఊరుకుంటాడు. 99 అశ్వమేధయాగాలు చేశాడు. వందోయాగంలో ఇంద్రు డశ్వాన్ని అపహరించడంతో యుద్ధం చెయ్యబోతాడు. కానీ బ్రహ్మ సలహావల్ల ఆ ప్రయత్నం మాను కొని ఇంద్రుడి స్నేహితుడౌతాడు. ఇతడికైదుగురు కొడుకులు. - భాగ.

పృథువేగుడు : యమసభలో ఉండేరాజు. - భార.

పృథుశ్రవసుడు : 1. ఋగ్వేదకాలపు రాజు. ఇతడి శత్రువుల్ని ఇంద్రుడు సంహరిస్తాడు. - ఋగ్వేదం. 2. ధర్మరాజు స్నేహితుడు. 3. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. 4. ఒక సర్పం. 5. ద్వారకాపుర పరిరక్షకుడు. అర్జునుడు సుభద్రను తీసుకొనిపోతుంటే ఇత డడ్డగిస్తాడు. - భార.

పృథుశ్రవుడు : రఘువు కొడుకు. ఇతడి కొడుకు అజుడు. - భాగ.

పృథుసేనుడు : 1.బృహదిషుడి వంశస్థుడు. ప్రాజ్ఞుడి కొడుకు. పారుని తండ్రి. 2.భారతదేశపు రాజు. - భాగ.

పృథూదకం : ఒక తీర్థం. వశిష్ఠుడి హోమధే నువు చేతిలో ఓడిపోయిన తర్వాత విశ్వామిత్రు డిక్కడే తపస్సుచేశాడు. ఇక్కడ స్నానం చేస్తే శూద్రుడు బ్రాహ్మణుడౌతాడు. బ్రాహ్మణుడు సిద్ధిపొందుతాడు. - భార.

పృథూదరుడు : ప్రసిద్ధుడైన యక్షుడు. కూతురు సౌదామిని అట్టహాసుడనే యక్షుణ్ణి ప్రేమి స్తుంది. వివాహం నిశ్చయిస్తారు. ఈ లోపల అట్టహాసుడు నలకూబరుడి శాపానికి గురై మనిషిగా జన్మిస్తాడు. నలకూబరుడి దయ వల్ల సౌదామిని మనిషిరూపంలోవి అట్టహాసుడికి భార్య అవుతుంది. వీరికి సంతానం కలగంగానే శాపవిమోచన మవుతుంది. - కథాసరి.

పృథ్వీతీర్థం : కురుక్షేత్రం దగ్గరి పవిత్రమైన కొలను. ఇక్కడ స్నానం చేసినవారికి సహస్ర గోదానాలు చేసిన ఫలితం వస్తుంది. - భార.

పృథ్వీరూపుడు : ప్రతిష్ఠానపురానికి రాజు. ఒకసారి ఇతడి దగ్గరకు ముగ్గురు యోగినులు వచ్చి ముక్తిద్వీపంలోని రూపలత మీకు తగిన కన్య అని చెప్తారు. ఇతడు తన చిత్రపటాన్ని ఆమెకు పంపి ఆమె చిత్రపటం తాను తెప్పించుకొని ఆమెను వివాహమాడతాడు. - కథాసరి.

పృశ్ని : 1. స్వాయంభువ మన్వంతరంలో సుతపుడనే ప్రజాపతి భార్య. వీళ్ళే అదితి కశ్యపులు. వీళ్ళే దేవకీ వసుదేవులు. - భాగ. 2. ఋషి. ద్రోణుడి దగ్గరికెళ్ళి కురుపాండవ యుద్ధాన్నాపమంటాడు. స్వర్గానికి వెళ్తాడు. - భార.

పృశ్నిగర్భుడు : మహావిష్ణువు పేరు. అన్నం, వేదం, జలం, అమృతాలను కలిపి పృశ్ని అంటారు. వీటిని గర్భంలో ధరించిన వాడు కాబట్టి విష్ణువు పృశ్నిగర్భుడయ్యాడు. - భార. పృశ్ని, సుతపుల గర్భాన పుట్టాడు కాబట్టి పృశ్నిగర్భుడు. - భాగ.

పృషతాశ్వుడు : సూర్యవంశపురాజు. ఇతణ్నే విరూపుడనీ అంటారు. తండ్రి అంబరీషుడు.

కేతుమంతుడు శంభువులు సోదరులు - భాగ.

పృషతుడు : సుజన్మకృత్తు చివరి కొడుకు పాంచాలదేశపు రాజు భరద్వాజుడి స్నేహితుడు మేనకను చూసి ఇతడికి రేత పతనమౌతుంది దాన్ని కాలితో కప్పిపెడతాడు దాన్నుంచి ద్రుపదుడు పుడతాడు - భార

పృషదశ్వుడు వియాపుడి కొడుకు ఇతడి కొడుకు రథేతరుడు - భాగ

పృషద్ధ్రువు . వైవస్వత మనువు కొడుకు. ఇతడు గోవులను కాస్తుండేవాడు ఆవులమందలోకి పులి వచ్చిందనుకొని పొరపాటున ఒక ఆవును చంపుతాడు అది వశిష్ఠుడు విని ఇతణ్ని శూద్రుడవు కమ్మని శపిస్తాడు - భాగ. ఇతణ్ని కరూషుడనీ పిలుస్తారు - భాగ

పెదు : అంకాశ్వుడనే రాజర్షి - ఋగ్వేదం

పెరుక · వేదకాలంలో రాజు భరద్వాజుడికి ఆశ్రయదాత - ఋగ్వేదం

పైంగుడు జాతుకర్ణి వల్ల ఋగ్వేద సంహితను ఉపదేశం పొందినవాడు - భాగ.

పైజవనుడు . ఒక శూద్రుడు ఐంద్రాగ్నయజ్ఞంతో సమానమైన యజ్ఞం చేసి బ్రాహ్మణులకు లక్ష ఒంగారు పాత్రలు దానం చేశాడు - భార

పైఠకుడు : రాక్షసుడు శ్రీకృష్ణ ఓతణ్ని వధిస్తాడు - భార

పైలార్గుడు ఋషి కాశీరాజు కూతురు ఒంబ ఇతడి ఆశ్రమంలోనే తపస్సు చేసింది చూ అంబ

పైలుడు : వ్యాసుడి శిష్యుడు ఋగ్వేదాన్ని పఠించాడు ఉదంకు డితడి శిష్యుడు - భాగ./భార

పైలూషుడు : కవషుడి కొడుకు దరిద్రం పోగొట్టుకోవడానికి ఈశ్వరుణ్ని ఆరాధించాడు - బ్రహ్మ

పైశాచం : ఒక వివాహ విధానం చూ వివాహం

పోతకం . కశ్యపుడి వంశంలోని సర్పం - భార

పోతురాజు : ఒక పురుషదేవత శంకరావతారమైన వీరభద్రుణ్ని ఈ పేరుతో గ్రామాల చావళ్ళలో ప్రతిష్ఠచేసి ప్రజలు పూజిస్తుంటారు

పోలేరమ్మ ఒక గ్రామదేవత పరశురాముడి తల్లి పరాశక్తి అవతారం అయిన రేణుకాదేవిని ఈ పేరుతో అనేక ప్రాంతాల్లో పూజిస్తుంటారు

పౌండ్రకం యముడి వాహనం

పౌండ్రక వాసుదేవుడు · కరూశదేశాధిపతి శ్రీకృష్ణుడు కైలాసానికి వెళ్ళినపుడు ఇతడు ద్వారకకు వెళ్ళి నేనే నిజమైన వాసుదేవుణ్ణని చెప్పుకున్నాడు. సాత్యకి ఇతణ్ని వెళ్ళగొడతాడు ఇతడు కాశీరాజు నాశ్రయించి వాసుదేవనామం తీసేసుకోమని శ్రీకృష్ణుడి మీదకు యుద్ధానికి వస్తాడు శ్రీకృష్ణుడు వీళ్ళిద్దర్నీ సంహరిస్తాడు - భార

పౌండ్రకుడు : 1 నికుంభుడి కొడుకు రాముడి చేతిలో మరణిస్తాడు - ఆనందరామా 2 కరూషదేశాధిపతి నేనే అసలు వాసుదేవుణ్నని శ్రీకృష్ణుడికి వర్తమానం పంపించి ఒతడిచేతిలో మరణిస్తాడు - భాగ.

పౌండ్రం భీముడి శంఖం - భార

పౌండ్రమాత్స్యకుడు . రాజు దనాయువు వీసల కొడుకు - భార

పౌదన్యం . భారతదేశంలోని నగరం అశ్మకుడు దీన్ని నిర్మించాడు దీన్నిప్పుడు పైఠాన్ అని పిలుస్తున్నారు

పౌనర్భవుడు : చూ బంధు దాయాద

పౌరవకం · క్షత్రియ తెగ యుద్ధంలో కౌరవులకు వ్యతిరేకంగా పోరాడతాడు - భార

పౌరవతి · ధర్మరాజు భార్య వీరి కొడుకు దేవకుడు - భాగ.

పౌరవుడు · 1 రాజర్షి ఇతడు పర్వత రాజౌతాడు అర్జునుడు ఇతణ్ని ఓడిస్తాడు

భారతయుద్ధంలో కౌరవుల పక్షాన చేరి అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. అంగరాజు. సృంజయుడు అశ్వమేధం చేసినపుడు ఇతడు కూడా ధనమిస్తాడు. - భార. 3. విశ్వామిత్రుడి కొడుకు. - భార.

పౌరవులు : పురువంశానికి చెందిన రాజులు. కౌరవపాండవులు ఉభయులూ పౌరవులే. - భార.

పౌరికుడు : పురికానగరి రాజు. క్రూరుడు. తర్వాతి జన్మలో నక్కగా పుట్టాడు. దీనికి పూర్వజన్మ స్మృతి ఉంది. రాలిన ఆకులు, పండ్లు మాత్రమే తింటూ తోటినక్కలు మాంసం తెచ్చిచ్చినా తినేదికాదు. 'వ్యాఘ్ర గోమాయు సంవాదం' లోనిది ఈనక్కే. - భార.

పౌరుషేయుడు : జ్యేష్ఠమాసంలో సూర్యుడి తోబాటు ప్రయాణించే రాక్షసుడు. - భాగ.

పౌర్ణమాసుడు : మరీచి కొడుకు. తల్లి సంభూతి. విరాజుడు, పర్వతుడు ఇతడి కొడుకులు. - విష్ణు.

పౌలస్త్యులు : పులస్త్య వంశంలోని రాక్షసులు. దుర్యోధనుడి సోదరులుగా జన్మించారు. రావణుణ్నికూడా పౌలస్త్యుడంటారు. - భార.

పౌలోమ : 1. పంచతీర్థానికి మరోపేరు. చూ. పంచతీర్థాలు. 2. నారీతీర్థాల్లో ఒకటి. చూ. నారీతీర్థాలు.

పౌలోమి : శచీదేవి. ఇంద్రుడి భార్య. చూ. శచి.

పౌలోములు : పులోముడనే రాక్షసుడి కొడుకులు.

పౌషజిత్తు : వ్యాసుడి శిష్యగణంలోని వాడు. ఋషి. చూ. గురువు.

పౌష్పంజి : జైమిని కొడుకైన సుమంతుడి కొడుకు. తండ్రి దగ్గర సామవేదాన్ని పఠించి దాన్ని అవంత్యులు, ఉదీత్యులు అనేవారికి ఉపదేశించాడు. - భాగ.

పౌష్యంజి : వ్యాసుడి శిష్యగణంలో ఒకడు. చూ. వ్యాసుడు.

పౌష్యమహాదేవి : పౌష్యమహారాజు భార్య. అశుచిగా ఉన్నవాళ్ళ కీమె కనిపించదు. ఉదంకుడికి మొదట ఈమె కనిపించలేదు. ఆచమించి వచ్చిన తర్వాత కనిపించి కుండలా లిచ్చింది. - భార.

పౌష్యమహారాజు : 1. రాజు. ఉదంకుడనే ముని శిష్యుడు ఇతడి భార్య కుండలాలిమ్మంటాడు. తన భార్య నడిగి తీసుకోమంటాడు. కుండలాలిచ్చిన తర్వాత రాజు ఇచ్చిన అతిథ్యంలో ఈ శిష్యుడికి తలవెంట్రుక వచ్చిందని ఉదంకుడు రాజును 'అంధుడవు కమ్మని' శపిస్తాడు. రాజుకూడా ఉదంకు డపుత్రకుడయ్యేట్లు ప్రతిశాపమిస్తాడు. రాజు శాపాన్ని మరల్చలేదు కానీ ఉదంకుడు శాపవిమోచనమయ్యేట్లు అనుగ్రహిస్తాడు. - భార. 2. పూషుడి కొడుకు. ఇతడికి ముగ్గురు భార్యలు. శివుడి దయవల్ల చంద్రశేఖరుడనే కొడుకు పుట్టాడు. - కాళికాపురాణం.

పౌషమాసం : జనవరినెల. ఈనెలలో పౌర్ణమి రోజున పుష్యతారాగణం, చంద్రుడు ఒకేరాశిలో ఉంటారు. ఈ నెల్లో పగటిపూట మాత్రమే భోజనం చేసిన వారికి సౌందర్యం, కీర్తి వృద్ధి పొందుతాయి. - భార.

పౌష్టి : పురుమహారాజు భార్య. ప్రవీరుడు, ఈశ్వరుడు, రౌద్రాశ్వుడు వీరి కొడుకులు. పౌష్టిని కౌసల్య అనికూడా పిలుస్తారు. - భార.

ప్రకాలం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

ప్రకాశుడు : భృగువంశంలో జన్మించిన బ్రాహ్మణుడు. గృత్సమదుడి వంశానికి చెందిన తమసుడి కొడుకు. - భార.

ప్రకృతి; పురుషుడు : ప్రకృతి (పదార్థం) పురుషుడు (చైతన్యం) అనేవి ప్రపంచ సృష్టికి

అవసరమైన ముఖ్యవస్తువులు. పురుషుడి నుంచి (సూక్ష్మ) ప్రకృతి ఆవిర్భవించింది. అపుడు వీళ్ళిద్దరూ కలిసి ప్రపంచాన్ని సృష్టించారు. పంచదేవులు ప్రకృతిస్వరూపులే.

ప్రఘసుడు : సుమాలి కొడుకు. - రామా.

ప్రఘస : 1. ఒక రాక్షసి. లంకలో సీతకు కాపలాగా పెట్టిన రాక్షస స్త్రీలలో ఒకతె. సీతను అనేక రకాలుగా బాధిస్తుంది. - వా.రామా. 2. సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

ప్రఘసులు : ఒక రాక్షస గణం. - భార.

ప్రఘోషుడు : శ్రీకృష్ణుడి కొడుకు. - భాగ.

ప్రచండుడు : రాక్షసుడు. త్రిపురాసురులకు, శివుడికి జరిగిన యుద్ధంలో ఇతడు కార్తికేయుడికి వ్యతిరేకంగా పోరాడతాడు. - గణేశ పురాణం.

ప్రచేతసుడు : 1. వాల్మీకి తండ్రి. 2. బ్రహ్మ కొడుకు. ఇతడి మానసపుత్రుడు గౌతముడు. బ్ర.వై.

ప్రచేతసులు : ప్రాచీనబర్హి, సముద్రి (సావర్ణ) కొడుకులు. వీళ్ళు పదకొండుమంది అన్నదమ్ములు. అందర్నీ ఈ పేరుతోనే పిలుస్తారు. ప్రజాపతిత్వ మిమ్మని శివుణ్ణి కోరతారు. మీ కొడుకు దక్షుడు ప్రజాపతి అవుతాడని శివుడు చెప్తారు. వీరు తపస్సు చాలించి భూమి అంతా నిండిన వృక్షాల్ని నరుకుతుంటే చంద్రుడడ్డుపడి వాటి కూతురు మారిషను వీరికిచ్చి వివాహం చేస్తాడు. ఆమె కడుపున దక్షుడు పుట్టాడు. - విష్ణు/మత్స్య.

ప్రజంఘుడు : రావణుడి వర్గంలోని రాక్షసుడు. అంగదు డితణ్ణి సంహరిస్తాడు. - వా.రామా.

ప్రజాగర : దేవకన్య. అర్జునుడు దేవలోకం వెళ్ళినపుడు అతడి గౌరవార్థం నృత్యం చేసింది. - భార.

ప్రజాపతివేది : కురుక్షేత్రంలోని తరంతుక, అరంతుక, పరశురామకుండ, మచక్రుకాలనే నాలుగు పుణ్యస్థలాల మధ్య ఉన్న పవిత్ర స్థలం. దీన్ని ఉత్తరవేది అని కూడా అంటారు. ఇదేగాక ప్రతిష్ఠానపురి, కంబళ, అశ్వతర, భోగవతులను కూడా ప్రజాపతివేదు లంటారు. - భార.

ప్రభాకరుడు : 1. కశ్యపుడి వంశంలోని ఒక సర్పం. 2. అత్రి వంశంలో పుట్టిన రుషి. భద్రాశ్వుడికి, ఘృతాచికి పుట్టిన పది మంది కూతుళ్ళ నితడు వివాహమాడతాడు. - హరివంశం. 3. సూర్యుడు.

ప్రభాత : 1. దేవుడి కొడుకైన ప్రజాపతి భార్య. ప్రత్యూషుడు, ప్రభాసుడు ఈమె కొడుకులు. - భార. 2. బ్రహ్మ రాజసగుణం నుంచి సృష్టించిన మనిషి ప్రభాతంగా మారాడు.

ప్రభావంతుడు : ప్రభావతి, ప్రద్యుమ్నుల కొడుకు. వజ్రనాభుడి మరణం తర్వాత అతని నగరానికి కృష్ణుడితణ్ణే రాజును చేశాడు.

ప్రభావతి : 1. మయాసురుడి నివాసంలో తపస్సు చేసుకున్న స్త్రీ. సీతను వెదకడానికి వెళ్ళిన వానరసైన్యంలోని ఒక విభాగం ఈమెను కలుసుకుంది. - భార. 2. సూర్యుడి భార్య. - భార. 3. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార. 4. చిత్రరథుడి భార్య. ఈమె దేవశర్మ భార్యకి రుచికి సోదరి. - భార. 5. వజ్రనాభుడి కూతురు. ప్రద్యుమ్నుడి భార్య. ప్రభావంతుడి తల్లి. - ప్ర./విష్ణు. 6. భరద్వాజుడి కూతురు. ఇంద్రుణ్ణి తపస్సులో మెప్పించి స్వర్గం పొందింది. - భార. 7. యౌవనాశ్వుడి భార్య. - జైభా.

ప్రభాసం : పుణ్యతీర్థం. దీన్ని సోమతీర్థమని అంటారు. దక్షుడి శాపాన్ని తప్పించుకోవడానికి చంద్రుడు స్నానం చేసిన చోటు ప్రభాసతీర్థం. అర్జును డిక్కడే తపస్సు చేశాడు. - భార.

ప్రభాసుడు : 1. సత్యభామ శ్రీకృష్ణుల కొడుకు. 2. ప్రభాత, ధర్మదేవుల కొడుకు. ఇతడష్టవసువుల్లో ఒకడు. ఇతడి భార్య యోగసిద్ధి. కొడుకు విశ్వకర్మ. వశిష్ఠుడి శాపంవల్ల ఇతడే

భీష్ము డయ్యారు. - భార.

ప్రభువు : సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార.

ప్రమగంధుడు : ఋగ్వేదం ప్రస్తావించిన కీకటుల రాజు. - ఋగ్వేదం.

ప్రమతకుడు : ఋషి. సర్పయాగం చేసేవాళ్ళలో ఒకడు. - భార.

ప్రమతి : 1. ప్రాంశువు కొడుకు. ఇతడి కొడుకు ఖమిత్రుడు. - భాగ. 2. ముని. ఇతడి భార్యను పలుడనేవాడు మోహిస్తాడు. ఇతడు పలుడు సిరయ్యేట్లు శపిస్తాడు. - మార్క. 3. చ్యవనుడి కొడుకు. ఇతడి తల్లి సుకన్య. ఇతడికి ఘృతాచివల్ల రురుడు పుడతాడు. - భార.

ప్రమథగణం : శివుడి అనుగ్రహంవల్ల కైలాసంలో ఉండే భక్తుల సమూహం. ధర్మాధర్మవిచక్షణ కలవాళ్ళు.

ప్రమదుడు : వశిష్ఠుడి కొడుకు. ఉత్తమ మన్వంతరంలోని సప్తర్షులలో ఒకడు. - భాగ.

ప్రమదోత్తమ : హిమవత్పర్వత ప్రాంతాల దగ్గర బంగారు గోపురాలు, నవద్వారాలు ఉన్న నగరాన్ని పరిపాలించిన స్త్రీ. - భాగ.

ప్రమద్వర : రురువు భార్య. విశ్వావసు మేనక లీమె తల్లిదండ్రులు. ఈమెను అడవిలో పడేసి మేనక దేవలోకానికి వెళ్తుంది. ఈమెను స్థూలకేశుడు పెంచుతాడు. రురువు ఈమెను ప్రేమిస్తాడు. వీళ్ళ పెళ్ళికి ఒకరోజు ముందు ఈమెను పాము కరుస్తుంది. ఈమె మరణిస్తుంది. రురువు తన ఆయుష్యంలో సగం ఈమెకిచ్చి ఈమెను బతికించుకుంటాడు. - భార.

ప్రమంథుడు : యక్షుడు. హరిశ్చంద్రుడి ధనానికి కాపలాకాస్తుంటాడు. పవిత్రజలాన్ని చల్లి విశ్వామిత్రుడు ఇతడి శరీరంనుంచి వచ్చే దుర్గంధాన్ని పోగొడతాడు. - స్కంద.

ప్రమాణకోటి : గంగానది ఒడ్డున ఉన్న పుణ్యస్థలం. ఇక్కడ ప్రమాణకోటి అనే పేరున్న పెద్దఅరటిచెట్టు ఉంది. భీముణ్ని దుర్యోధనుడు కాళ్ళూచేతులూ కట్టేసి విషంపెట్టి నీళ్ళలోకి తోసిం దిక్కడే. పాండవు లరణ్యవాసంలో మొదటిరాత్రి గడిపిం దిక్కడే. - భార.

ప్రమాథిని : దేవకన్య. అర్జునుడి జన్మోత్సవాలలో నృత్యం చేస్తుంది. - భార.

ప్రమాథుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. - భార. 2. యముడు సుబ్రహ్మణ్యుడికిచ్చిన ఇద్దరు పారిషదుల్లో ఒకడు. ఇంకొకడు ఉన్మాథుడు. - భార. 3. రాక్షసుడు. ఖరదూషణుల మంత్రి. - వా.రామా.

ప్రమీల : హిమాలయ పర్వతాల్లో ఉన్న స్త్రీలు పరిపాలించే దేశపు రాణి. ధర్మజుడి యాగాశ్వాన్ని ఈమె కట్టేస్తుంది. అర్జునుణ్ని ఈమె జయిస్తుంది. చివరకు ప్రమీలను వివాహం చేసుకుని అర్జునుడు యాగాశ్వాన్ని విడిపించుకుపోతాడు. - జైభా.

ప్రముచుడు : ఋతధ్వంతుడి శాపంవల్ల కిందపడ్డ రేవతిని పెంచిన ముని. ఈమెను దుర్గముడనే రాజుకిచ్చి వివాహంచేసి అతడి కొడుకు 'మనువు' అయ్యేట్లు వరమిస్తాడు. - మార్క.

ప్రమృతం : ధనం సంపాదించే విధానాల్లో ఒకటి. ఋతం, అమృతం, మృతం, ప్రమృతం, సత్యానృతం అనే ఐదు విధానాల ద్వారా ధనం సంపాదించవచ్చు. పొలాల్లోని ధాన్యసేకరణ ద్వారా ధనం సంపాదించడం ఋతం. యాచించకుండా సంపాదించింది అమృతం. యాచన వల్ల పొందేది మృతం. వ్యవసాయం వల్ల సంపాదించిన ధనం ప్రమృతం. వ్యాపారం వల్ల సంపాదించింది సత్యానృతం. - మనుస్మృతి.

ప్రమోచన : అప్సరస. వరుణుడి కొడుకు పుష్కరుడివల్ల ఈమెకు మాలిని పుడుతుంది. ఆమెను రుచి అనే రాజుకిచ్చి వివాహం చేస్తారు. - మార్క.

ప్రమోదుడు : 1. ఐరావత వంశంలో జన్మిం

చిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 2. సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార. 3. బ్రహ్మమానసపుత్రుల్లో ఒకడు. బ్రహ్మ మెడనుంచి పుడతాడు. - మత్స్య.

ప్రమోహిని : గంధర్వ కన్య. శుకసంగీతి కూతురు. నర్మదానది నీటిముక్కువల్ల శాప విముక్తురాలౌతుంది. ఈమె తన చెలికత్తెలు సుశీల, సుస్వర, చంద్రిక, సుతారలతో కలిసి అచ్ఛోద తీరానికి వెళ్లి అక్కడ వేదనిధిని చూసి ప్రేమిస్తుంది. చెలికత్తెలుకూడా ప్రేమిస్తారు. కానీ వేదనిధి వీరందర్నీ పిశాచాలు కమ్మని శపిస్తాడు. వాళ్ళుకూడా ఇతణ్ని పిశాచం కమ్మని శపిస్తారు. చివరకు లోమశుడనే ముని సలహా ప్రకారం నర్మాదానది తీరానికి వెళ్లి శాపవిముక్తు లౌతారు. - పద్మ.పురా.

ప్రమ్లోచన : కంధుడనే ముని తపస్సు భంగపరిచిన అప్సరస. ఇతణ్ని కుంజాడనీ అంటారు. కొంతకాలం తర్వాత తన తప్పు తెలుసుకొని కంధు డీమెపై కోపిస్తాడు. అప్పటికామె గర్భవతి. ఇతడి వాక్కులకు భయపడివందువల్ల ఆమెలో ఉన్న మునిరేతస్సు చెమటరూపంలో శరీరంపైకొస్తుంది. దీన్నామె చెట్ల చిగుళ్ళతో తుడిచేస్తుంది. వాటినుంచే మారిష పుడుతుంది.

ప్రయాగ : గంగాయమునల సంగమ స్థలంలో ఉన్న పవిత్రక్షేత్రం. ఇక్కడ స్నానం చేసినవారికి పది అశ్వమేధయాగాలు చేసిన ఫలితం వస్తుంది. ఇది ప్రజాపతి యాగవేదిక. - అగ్ని./విష్ణు.

ప్రయుతుడు : దేవగంధర్వుడు. ముని, కశ్యపుల కొడుకు. - భార.

ప్రరుజం : రాక్షస, పిశాచగణం. - భార.

ప్రరుజుడు : అమృతానికి కాపుగా ఉండేవాడు. దివ్యుడు. ప్రరుజ గరుత్మంతుల మధ్య యుద్ధం జరిగింది. - భార.

ప్రలంబుడు : 1. దనువు, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. - భార. 2. రాక్షసుడు. గోపవేషంలో వెళ్ళి బలరాముణ్ని చంపాలని పైకెత్తుతాడు. కానీ బలరాము డితణ్ని చంపేస్తాడు. - విష్ణు.

ప్రళయం : ఇది నాలుగు రకాలు. 1. నిత్యప్రళయం, 2. బ్రహ్మప్రళయం (నైమిత్తక ప్రళయం), 3. ప్రాకృత ప్రళయం, 4. ఆత్యంతిక ప్రళయం.- అగ్ని.

ప్రవరాఖ్యుడు : అరుణాస్పదపురంలోని నిష్ఠాపరుడైన బ్రాహ్మణుడు. ఒక సిద్ధు డిచ్చిన పాదలేపనం పూసుకొని తీర్థయాత్రలకు బయల్దేరి ముందు హిమాలయపర్వతాల కెళ్తాడు. అక్కడ ఇతణ్ని వరూధుని ప్రేమిస్తుంది. ఇతడెగిరి పోదామనుకుంటాడు. మంచువల్ల పాదలేపనం కరిగిపోయి ఎగరలేకపోతాడు. ఇది తగదని ఆమెకు రకరకాలుగా నచ్చచెబుతాడు. కానీ ఆమె వినదు. చివరకు అగ్నిని ప్రార్థించి అతడి సహాయంతో ఇల్లు చేరుకుంటాడు. - మార్క.

ప్రవర్ధనుడు/ప్రతర్దనుడు : మాధవి, దివోదాసుల కొడుకు. - భార. ఇతడు తన తండ్రిని రాజ్యభ్రష్టుణ్ని చేసిన, తాతను చంపిన వీతహవ్యుణ్ని సంహరించాలని బయల్దేరతాడు. వీతహవ్యుడు భృగువు ఆశ్రమంలో దాక్కుంటాడు. భృగు వితణ్ని రక్షించడానికి ఇక్కడందరూ బ్రాహ్మణులే అని చెప్తాడు. ప్రవ(త)ర్దనుడు "నా శత్రువును నా కులాన్నుంచి తొలగించావు. అదే చాలు" అని చెప్పి వెళ్ళిపోతాడు. - భార.

ప్రవర్షణగిరి : జరాసంధుడు వెంటపడితే బలరామకృష్ణు లీపర్వతం మీదే దాక్కున్నారు. అతడా పర్వతం చుట్టూ మంటలు పెట్టాడు. - భాగ.

ప్రవసుడు : రథంతరి, ఈలినుల కొడుకు. దుష్యంతుడు, సూర్యుడు, భీముడు, వసువు ఇతడి సోదరులు. - భార.

ప్రవర : పురాణ ప్రసిద్ధమైన నది.

ప్రవరుడు : యాదవుడు. శ్రీకృష్ణుడి మంత్రులలో ఒకడు. - విష్ణు.

ప్రవహం ఒక వాయువు ఈ ప్రాణవాయువు నిత్యం శరీరంలో సంచరిస్తుంటుంది - భార

ప్రవాలకుడు : కుబేరుడి ఆస్థానంలో ఉండే యక్షుడు - భార

ప్రవాహణుడు : పాంచాలదేశపు రాజు జీబలుడి కొడుకు ఇతడు శిలకుడు చైకితాయనుడు ఉద్గీథవిద్య నేర్చుకుంటుండేవాళ్ళు. ఉద్దాలకుడి సమకాలికుడు తాత్త్వికుడు కావడంవల్ల తత్త్వజ్ఞాన పరిషత్తును నిర్వహిస్తాడు ఇతణ్ని ఓడించడానికి శ్వేతకేతువు వస్తాడు కానీ అతడడిగిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పలేడు ఇతడవమానంతో తండ్రి దగ్గరికిపోయి వాటికి సమాధానా లడుగుతాడు ఒతడికీ వీటిగురించి తెలీదు ఇద్దరూ రాజు దగ్గరికే వెళ్ళి వాటిగురించి తెలుసుకుంటారు - ఛాన్దో ఉ

ప్రవాహుడు . సుబ్రహ్మణ్యుడి అనుచరుడు - భార

ప్రవీరుడు · 1 పూరు వంశపురాజు తండ్రి సంతురోధుడు దుష్యంతుడు సుమంతుడు ఇతడి సోదరులు - అగ్ని 2 పూరు మహారాజు కొడుకు తల్లి పౌష్టి ఈశ్వరుడు రౌద్రాశ్వుడు ఇతడి సోదరులు భార్య శూరసేని కొడుకు మనస్యుడు ఇతడినే జనమేజయుడనీ అంటారు మూడు అశ్వమేధయాగాలు చేసి వానప్రస్థాశ్రమాన్ని స్వీకరిస్తాడు - భార 3 చండాల రూపంలోని శివుడు హరిశ్చంద్రుడు అమ్ముడుపోయిం దితడికే మా హరిశ్చంద్రుడు

ప్రవీరులు క్షత్రియుల్లో ఒక తెగవారు వృషధ్వజు డీతెగలో జన్మించాడు - భార

ప్రవృత్తం : అన్ని మత సంస్కారాల్ని/క్రియల్ని రెండురకాలుగా విభజించారు లౌకిక జీవితానికి సంబంధించిన వాటిని ప్రవృత్తమనీ అలౌకిక/ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన వాటిని నివృత్తమనీ అంటారు - అగ్ని

ప్రవేణి నది కణ్వాశ్రమం దీని ఒడ్డునే ఉంది - భార

ప్రవేపనం . తక్షకుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

ప్రశమి : అలకాపురిలోని గంధర్వకన్య అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది - భార

ప్రశస్త . పుణ్యనది పాండవులిక్కడ స్నానం చేశారు - భార

ప్రశాంతాత్మ · సూర్యుడిపేరు - భార

ప్రశుశుక్రుడు మరుత్తు కొడుకు ఇతడి కొడుకు సంధి - భాగ

ప్రశ్రములు/ప్రశ్రితులు : యదువంశంవారు శాంతి వసుదేవుల కొడుకులు

ప్రశ్రయుడు : మనువంశపురాజు - భాగ

ప్రశ్రుతుడు . రాక్షసుడు గరుడు డితణ్ని సంహరిస్తాడు - భార

ప్రస్కణ్వుడు : 1 కణ్వుడి కొడుకు రుషి రుగ్వేదంలోని మొదటి మండలంలోని తొమ్మిదో అనువాదంలోని నలభైనాలుగో సూత్రాన్ని ఇతడే రచించాడు 2 రాజు మేధాతిథి కొడుకు తర్వాత ఈ వంశంవాళ్ళు బ్రాహ్మణు లౌతారు - భాగ

ప్రసంధి . వైవస్వత మనువు కొడుకు ప్రసంధి కొడుకు క్షుపుడు - భార

ప్రసన్న : నాగతీర్థాల్లో ఒకట చూ నాగతీర్థాల

ప్రసన్నుడు : మతంగుడి కొడుకు ధర్మవ్యాధుడి అల్లుడు ఇతడి భార్య అర్జునకి - వరా

ప్రసాదుడు : 1 మనువంశంలోని రాజు - భాగ 2 ఇంద్రద్యుమ్నుడి వంశంవాడైన రాజు

ప్రసుశ్రుతుడు : శ్రీరాముడి వంశంలోని రాజు - భాగ

ప్రసుహ్మం . భీముడు జయించిన దేశాల్లో ఒకటి - భార

ప్రసూతి స్వాయంభువ మనువు కూతురు దక్షుడి భార్య - భాగ

ప్రసేనజిత్తు : 1 కృతాశ్వుడి కొడుకు యువనాశ్వుడి తండ్రి - భాగ 2 సుయజ్ఞ తండ్రి గోదానాలు చేసి పుణ్యలోకాలకు వెళ్ళాడు - భాగ 3 జమదగ్ని భార్య రేణుక తండ్రి - బ్రహ్మాండ 4 సత్రాజిత్తు సోదరుడు - దాక్షిణాత్యపఠం 5 శ్రావస్తిపుర రాజు తన తెలివితేటలతో ధనం పోగొట్టుకున్న బ్రాహ్మణుణ్ని ఓదార్చి దొంగను పట్టుకొని ఆతని ధనాన్ని అతని కిప్పిస్తాడు - కథాసరిత్సాగరం

ప్రసేనుడు 1 సత్రాజిత్తు సోదరుడు సత్రాజిత్తు దగ్గర్నుంచి శమంతకమణి తీసుకుంటాడు కృష్ణు డడిగినా ఇవ్వడు ఒకసారి సింహమితణ్ని చంపుతుంది మణికోసం కృష్ణుడే ఇతణ్ని చంపించాడని అపవాదు పుడుతుంది - భాగ 2 కర్ణుడి కొడుకు సాత్యకి చేతిలో మరణిస్తాడు - భార

ప్రస్థల 1 సుశర్మ భవనం చూ సుశర్మ 2 ఒక నిషిద్ధస్థలం - భార

ప్రస్రవణం కిష్కింధ దగ్గరున్న పర్వతం దీని గుహ దగ్గరే రామలక్ష్మణులు వర్షాకాలాన్ని గడిపారు - రామా

ప్రహస్తుడు సుమాలి కొడుకు రావణుడి మంత్రి విభీషణుడితో పోరాడి ఆతడి చేతిలోనే మరణిస్తాడు ఇతడి కొడుకు జంబుమాలి - రామా

ప్రహాసం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

ప్రహాసుడు : సుబ్రహ్మణ్యుడి అనుచరుల్లో ఒకడు - భార

ప్రహుతం : ఒక యజ్ఞం దేవతల్ని గౌరవించడం ఆహుతం అతిథిని గౌరవించడం హుతం సేవకుల్ని గౌరవించుకోవడం ప్రహుతం తల్లిదండ్రుల్ని గౌరవించడం బ్రాహ్మ్యహుతం తన్నుతాను గౌరవించుకోవడం ప్రాశితం - మనుస్మృతి

ప్రహేతి . 1 స్వాయంభువ మనువు కొడుకు హేతి సోదరుడు వీళ్ళిద్దరూ ఇంద్రాదులను ఓడిస్తారు విష్ణుమూర్తి వీరిని ఓడిస్తాడు ఇతడి కూతురు మిశ్రకేశి ఈమె భర్త దుర్జయుడు - వరా హేతి భయను వివాహమాడి విద్యుత్కేశుడిని కంటాడు 2 రాక్షసుడు ఇతడు అర్యముడనే సూర్యుడితో వైశాఖమాసంలో ప్రయాణిస్తాడు - భాగ

ప్రహ్లాది · విశ్వకర్మ భార్య - బ్రహ్మ

ప్రహ్లాదుడు 1 హిరణ్యకశిపు లీలావతుల కొడుకు గర్భంలోనే నారదుడి తత్త్వోపదేశం వినడంవల్ల విష్ణుభక్తుడయ్యాడు తండ్రి ఇతణ్ని నానాబాధలూ పెడతాడు ఐనా విష్ణుభక్తి వదలడు చివరకు తండ్రి నీ విష్ణువును చూపెట్టమంటే అతడు సర్వాంతర్యామి అని చెప్తాడు తండ్రి ఈ స్తంభంలో చూపమని దాన్ని పగలగొడతాడు దాంట్లోంచి నృసింహమూర్తి వెలువడి హిరణ్యకశిపుణ్ని వధిస్తాడు - భాగ ఇతడి భార్య దేవి ఆయుష్మంతుడు శిబి విరోచనుడు కుంభుడు నికుంభుడు ఇతడి కొడుకులు నరనారాయణుల్ని అవమానించి వారిచేతిలో ఓడిపోతారు - దేభా బలిని శపిస్తాడు - వామ 2 బాహ్లికుడి వంశంవాడు - భార 3 వరుణుడి సభలోని సర్పం - భార

ప్రాకృతుడు : ఒక యక్షుడు పన్నెండు రోజుల్లో ధనవంతు డౌతాడు - భార

ప్రాక్కోసల : కోసలకు తూర్పున ఉన్న ప్రదేశం సహదేవుడు దీన్ని జయిస్తాడు - భార

ప్రాగహి ఆచార్యుడు సాంఖ్యాయన బ్రాహ్మణమనే రచనలో యజ్ఞాల గురించిన వివరాలు అభిప్రాయాలు తెలియజేశాడు యజ్ఞంలో ఎదన్నా చెయ్యాల్సిన కర్మ/పని/విధి

చెయ్యకపోతే ఏంచెయ్యాలో వర్ణించాడు. - సాంఖ్యాయన బ్రాహ్మణం.

ప్రాగ్గంశుడు : భృగువు భార్య నపహరించి అతడిచేత కీటకమయ్యేట్లు శాపంపొందిన రాక్షసుడు. ఇత దంశ్య అనే పురుగయ్యాడు. పరశురాముడు కర్ణుడి తొడమీద పడుకున్నప్పుడు కర్ణుడితొడను కరిచిం దీపురుగే. పరశురాముణ్ని చూడగానే దీనికి శాపవిమోచనమైంది.

ప్రాగ్జ్యోతిషం : భగదత్తుడి పురం. నరకాసురుడి భవంతి. ఇతణ్ని భూమాసురుడనీ అంటారు. నరకాసురుడి మరణం తర్వాత ఇది భగదత్తుడి వశమైంది. ఇతడి తర్వాత వజ్రదత్తుడు దీన్ని పాలించాడు. - భార.

ప్రాజ్ఞుడు : పూరువంశస్థుడు. రుచిరాశ్వుడి కొడుకు.

ప్రాచిన్వానుడు : రాజు. జనమేజయుడి కొడుకు. తల్లి అనంత. తూర్పుదేశాలన్నిటిని ఒక్కరోజులో జయించి ప్రాచిన్వానుడనే పేరు పొందాడు. భార్య అశ్మకి. కొడుకు సంయాతి. ఇంకో కొడుకు మనస్యుడు. - అగ్ని.

ప్రాచీనబర్హి : 1. ఒక ప్రజాపతి. సముద్రుడి కూతురు సవర్ణను వివాహమాడతాడు. ధనుర్విద్యానిపుణులైన ప్రచేతసుల్ని కన్నాడు. - విష్ణు./మత్స్య. 2. ఇతడు బర్హిష్మంతుడు. ఇతడి భార్య సముద్రి. కూతురు శతధృతి.

ప్రాచీనశాలుడు : ఉపమన్యుడి కొడుకు. వేద వేదాంగాలు నేర్చుకున్నాడు. కానీ బ్రహ్మ స్వరూపం తెలుసుకోలేదు. దీన్ని తెలుసుకోడానికి ఇతడు, సత్యయజ్ఞుడు కలిసి ఉద్దాలకుడి దగ్గరకు వెళ్లారు. అక్కడినుంచి అశ్వపతి దగ్గరకు పోయి అతడినుంచి నేర్చుకుంటారు. మా. ఉద్దాలకుడు.

ప్రాచీనావీతం : ఎడమ భుజం మీదనుంచి కుడిచేతి కిందగా ధరించే జంధ్యాన్ని ఉపవీతమనీ, దీనికి వ్యతిరేకంగా ధరించేదాన్ని ప్రాచీనావీతమనీ అంటారు. మెడచుట్టూ ధరిస్తే నివీతమంటారు. - మనుస్మృతి.

ప్రాచీశుడు : జనమేజయుడి (పురూరవుడి కొడుకు) కొడుకు. భార్య అశ్మకి. వీరి కొడుకు సంయాతి. - భార.

ప్రాచ్యం : పురాణ ప్రసిద్ధమైన నివాసస్థలం. - భార.

ప్రాజాపత్యం : వివాహ విధానాల్లో ఒకటి. బ్రహ్మచారిని ఇంటికి పిలిచి గౌరవించి కన్యనివ్వడం ప్రాజాపత్యం. - మనుస్మృతి.

ప్రాజాపత్యుడు : అంగిరసుడి వంశస్థుడైన ఒక అగ్ని పేరు. పురందరుడి కొడుకు.

ప్రాణకుడు : ప్రాణుడనే అగ్ని కొడుకు. - భార.

ప్రాణధరుడు : పురాణ ప్రసిద్ధుడైన వడ్రంగి. కంచిని బాహుబలుడు పరిపాలిస్తున్నప్పుడు ప్రాణధరుడు రాజ్యధరుడు అనే ఇద్దరు వడ్రంగు లుండేవారు. వీళ్ళు మయుడి దగ్గర్నుంచి అనేక మెళకువలు నేర్చుకున్నారు. ప్రాణధరుడు వ్యసనాలకు లోనై ధనమంతా ఖర్చుచేసి దరిద్రు డౌతాడు. తన డబ్బులు ప్రాణధరుడికిచ్చి రాజ్యధరుడుకూడా దరిద్రుడౌతాడు. ఇద్దరూ కలిసి ఒక వింతపక్షిని తయారుచేసి రాజు కోశాగారంలోకి దాన్ని పంపి వజ్రవైఢూర్యాదులు అపహరిస్తుంటారు. కొన్నాళ్ళకి విషయం బైటపడుతుంది. ఇద్దరూ చెరొకదిశకు పారిపోతారు. మళ్ళీ కలుసుకోరు. - కథాసరి.

ప్రాణరోధ : ఇరవైఎనిమిది నరకాల్లో ఒకటి.

ప్రాణాయామం : ప్రాణమంటే శరీరంలోని వాయువు. ఆయామం అంటే నిరోధం. శ్వాసను నిరోధించడాన్ని ప్రాణాయామమంటారు. రేచక, పూరక, కుంభకాలని ఇది మూడురకాలు. - అగ్ని.

ప్రాణుడు : 1. ధాత కొడుకు. మృకండుడి సోదరుడు. వశిష్ఠుడి కూతురు పుండరీక ఇతడి భార్య. వీరి కొడుకు ద్యుతిమంతుడు. - బ్రహ్మ.

2. సోముడనే వసువు కొడుకు. - భార.

ప్రాగ్నది : పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వాళ్ళు ఇంద్రలోకానికి వెళ్తారు. - భార.

ప్రాతరుడు : 1. ద్వాదశాదిత్యుల్లో ఏడోవాడైన ధాతకు, రాకకు పుట్టిన కొడుకు. - భాగ. 2. కౌరవ వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

ప్రాతికామి : దుర్యోధనుడి సేవకుడు. మొదటిసారి ద్రౌపదిని సభలోకి తీసుకొని రావడానికి వెళ్ళి ఆమె ప్రశ్నను సభకు వినిపిస్తాడు. దానికెవరూ సమాధానం చెప్పరు. రెండోసారి జూదమాడటానికి ధర్మరాజును పిల్చుకురావడానికి వెళ్ళిందీ ఇతడే. ఇతణ్ని యుద్ధంలో పాండవులు సంహరిస్తారు. - భార.

ప్రాతిశాఖ్య : చూ. క్రమపాఠం.

ప్రాధ : దక్షుడి కూతురు. కశ్యపుడి భార్యలలో ఒకతె.

ప్రాప్త కాలజ్ఞుడు : చూ. దీర్ఘదర్శి.

ప్రాప్తి : 1. కంసుడి భార్య. జరాసంధుడి కూతురు. - విష్ణు. 2. శముడి భార్య. - భార.

ప్రాంశున్నగుడు : ఒక మనువు. ఇక్ష్వాకువు, నాభాగుడు, ధృష్టుడు, శర్యాతి, నరిష్యంతుడు, ప్రాంశున్నగుడు, దిష్టుడు, కరూషుడు, ప్రసధ్రువు మనువులు. - దే.భా.

ప్రాంశువు : వత్సప్రీతి కొడుకు. ఇతడి కొడుకు ప్రమతి.

ప్రాయోపవేశం : దేహత్యాగం చేసే నిమిత్తం దర్భాసనంమీద శయనించడం.

ప్రావరకం/ప్రావారం : క్రౌంచద్వీపంలోని స్థలం. పురాణ ప్రసిద్ధమైనది. - భార.

ప్రావారకర్ణుడు : ఒక గుడ్లగూబ. వయసులో మార్కండేయుడికన్నా పెద్దది. - భార. హిమాలయాల్లో నివసించే ఇది చిరంజీవి.

ప్రావృషేయం : ప్రాచీన భారతదేశంలోని నివాసస్థలం. - భార.

ప్రాశితం : పంచమహాయజ్ఞాల్లో ఒకటి. అహుత, హుత, ప్రహుత, బ్రాహ్మ్యహుత, ప్రాశితాలు పంచమహాయజ్ఞాలు. - మనుస్మృతి.

ప్రాప్తి : జరాసంధుడి కూతురు. అస్తి చెల్లెలు. కంసుడి రెండో భార్య.

ప్రియ : దక్షుడి కూతురు. దక్షు డీమెను బ్రహ్మ కిచ్చాడు. వీరి కొడుకు నారదుడు. - బ్రహ్మ.

ప్రియకుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

ప్రియదర్శనుడు : 1. ద్రుపదుడి కొడుకు. కర్ణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

ప్రియభృత్యుడు : భారతదేశపు రాజు. భార.

ప్రియమాల్యానులేపనుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

ప్రియంవద : 1. రాధిక సహచరి. అర్జునుడు అర్జుని పేరుతో జలానుష్ఠానం చేసేప్పుడు అతడికి సేవలందిస్తుంది. - పద్మ. 2. సహుషుడి భార్య. - భార. 3. శకుంతల చెలికత్తె.

ప్రియంవదుడు : ఒక గంధర్వుడు. మతంగ మహామునిని తిరస్కరించి ఏనుగువు కమ్మనే శాపం పొందుతాడు. అజుడు నీ కుంభస్థలంపై కొట్టినప్పుడు శాపవిమోచనమౌతుందని చెప్తాడు. శాపవిమోచనానంతరం ఇతడజుడికి సమ్మోహనాస్త్రం ఉపదేశిస్తాడు. - రఘు.

ప్రియవర్చస్సు : కుబేరుడి సభలోని అప్సరస. శాపంవల్ల మొసలిగా పడిఉన్న ఈమెకు అర్జునుడు శాపవిమోచనం కలిగిస్తాడు. - స్కందపురాణం.

ప్రియవ్రతుడు : అనంత, స్వాయంభువుల కొడుకు. ఇతడి సోదరుడు ఉత్తానపాదుడు.

ఆకూతి దేవహూతి ప్రసూతులు ఇతడి అక్కచెల్లెళ్ళు కుక్షి బర్హిష్మతిలు ఇతడి భార్యలు అగ్నీధ్రుడు మేధాతిథి మొదలైన వాళ్ళితడి కొడుకులు ఇతడు మొదట రాజ్యం చెయ్యడాని కొప్పుకోలేదు బ్రహ్మ బోధలవల్ల అంగీకరించాడు - భాగ

ప్రీతి పులస్త్యుడి భార్య పీరి కొడుకు దత్తోళి ఇతడు పూర్వజన్మలో అగస్త్యుడు - విష్ణు

ప్రేక్షాగృహం . నాటకాలు వెయ్యడానికి ఉత్సవాలు నిర్వహించడానికి అందంగా నిర్మించిన భవనం సమారాస్త్ర విద్యాప్రదర్శనం ఇట్లాంటి భవనంలోనే జరిగింది - భార

ప్రోషకం • పశ్చిమ భారతదేశంలోని నివాసస్థలం - భార

ప్రోష్ఠ•భారతదేశంలోని ఒకనగరం -భార

ప్లక్షజాత . గంగానదిలో కలిసేనది ఇది సరస్వతి అవతారం అని నమ్ముతారు ఈ నది నీటిని తాగినవారికి పాపాలన్నీపోతాయి - భార

ప్లక్షద్వీపం సప్తద్వీపాల్లో ఒకటి

ప్లక్షప్రస్రవణ తీర్థం • సరస్వతీనది జన్మస్థలం ఇది అత్యంత పవిత్రమైంది - భార

ప్లక్షవతి ఒకనది - భార

ప్లక్షావతరణం యమునానది జన్మస్థలం పూర్వులు దీన్ని స్వర్గద్వారంగా భావించి పూజించేవారు - భార

ప్లాక్షాయణుడు • వైయాకరణుడు తైత్తిరీయ ప్రాతిశాఖ్యలో విసర్గసంధి గురించి ఇతడి అభిప్రాయాలున్నాయి



ఫలకక్షుడు . యక్షుడు కుబేరుడి సభలో ఉంటాడు - భార

ఫలకీవనం పుణ్యస్థలం వెయ్యేళ్ళపాటు దేవతలిక్కడ తపస్సు చేశారు అప్పట్నుంచి ఇది పుణ్యస్థలమైంది - భార

ఫలోదకుడు : కుబేరుడి ఆస్థానంలోని యక్షుడు - భార

ఫలౌదకుడు . యక్షుడు కుబేరుడి సభలో ఉంటాడు - భార

ఫల్గు • పవిత్రమైన నది దీన్ని దర్శించినవారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది - భార

ఫల్గుణుడు • అర్జునుడి పేరు ఉత్తరాఫల్గునిలో జన్మించాడు కాబట్టి ఈ పేరువచ్చింది - భార

ఫల్గుతంత్రుడు : సగరుడి తండ్రి హైహయుల దాడికి తట్టుకోలేక అయోధ్యను వదలి ఔర్వుడి ఆశ్రమంలో ఉంటుండేవాడు సగరుడు జన్మించకముందే ఇతడు మరణించాడు - బ్రహ్మాండ

ఫాల్గుణం : ఒక మాసం మార్చినెల ఫల్గుణీ నక్షత్రయోగం ఈ నెలలో జరుగుతుంది కాబట్టి ఈ పేరుతో పిల్చారు ఈ నెలలో అన్నదానం చేస్తే భార్య ప్రేమను పొందుతారు చంద్రలోకానికి వెళ్తారు - భార

ఫేనపుడు భారవసుల బ్రాహ్మణుడు సుమిత్రుడనేవాడు ఆవులపాలు దూడలు తాగేటప్పుడు వచ్చే నురుగును తాగేవాడు కాబట్టి ఆ పేరొచ్చింది మా సుమిత్రుడు

ఫేనుడు : ఉశీనర వంశంలోని రాజు కొడుకు సుతపుడు మనమడు ఔశీనరుడు - హరివంశం



బక/బకం • సుమాలి అనే రాక్షసుడి కూతురు - ఉదా

బకదాల్భ్యుడు : ఒక ముని అరణ్యంలో దుఃఖిస్తున్న ధర్మరాజును మంచి జరుగుతుందని

చెప్పి వెళ్తాడు. - భార.

బకాసురుడు : 1. పూర్వజన్మలో గంధర్వుడు. శివపూజ చేయడానికి పార్వతి కొలనులోని పూలు కొయ్యబోయి ఆమె శాపానికి గురై రాక్షసుడుగా పుడతాడు. శ్రీకృష్ణదర్శనంతో శాపవిమోచన మౌతుంది. - బ్ర.వై. 2. కొంగరూపంలో కృష్ణుణ్ని మింగిన రాక్షసుడు. శ్రీకృష్ణ డితడి కంఠం చీల్చి బైటకు వస్తాడు. - భాగ. 3. ఏకచక్రపురంలోని రాక్షసుడు. ఇతడి తమ్ముడు కిమ్మీరుడు. భీము డితణ్నే సంహరిస్తాడు. - భార.

బకుడు (వకుడు) : 1. దల్భుడి కొడుకు. ఇతడిని గ్లావుడనీ అంటారు. నైమిషీయ రుషులకు ఉద్గాతగా ఉన్నాడు. కొన్ని శునకాలు రుత్విజుల్లా ఉద్గాతృ పురుషుల్లా అరుస్తాయని ఇతడు గ్రహిస్తాడు. - ఛాన్దో.ఉ. 2. ముని. ధృతరాష్ట్రుడి దగ్గరకు వెళ్ళి ధేనువును కోర తాడు. అతడు తిరస్కరిస్తాడు. ముని యాగం ప్రారంభించగానే జననష్టం జరుగుతుంటుంది. రాజు తప్పుతెలుసుకొని క్షమించమంటాడు. - భార.

బటువు/వటువు : గీతను రోజూ చదివే బ్రాహ్మణుడు. మరణానంతరం స్వర్గానికి వెళ్తాడు. ఇతడి అస్థిపంజరాన్ని ఒక పాపి తాకుతాడు. వాడికీ మోక్షం వస్తుంది. - పద్మ.పు.

బడబాగ్ని : చూ. ఔర్వుడు.

బదరి : హిమాలయాల్లోని పవిత్రక్షేత్రం. నరనారాయణు లిక్కడే తపస్సు చేశారు.

బదరికాశ్రమం/బదర్యాశ్రమం : హిమా లయాల్లోని పవిత్రక్షేత్రం. నరనారాయణులు తపస్సు చేసిం దిక్కడే.

బదరిపాచం : కురుక్షేత్రంలో పవిత్రస్థలం. ఇక్కడ ప్రభావతి అనే ఆమె వశిష్ఠుడి రూపంలో వచ్చిన ఇంద్రుడికి బదరీఫలాలు వండిపెట్టడానికి తన కాళ్ళుకూడా పొయ్యిలో పెడుతుంది. చూ. ప్రభావతి. - మత్స్య.

బదరీపచన తీర్థం/బదరపాచనం : కురుక్షే త్రంలోని పవిత్రస్థలం. పగటిపూట మాత్రమే ఆహారం తీసుకుంటూ ఇక్కడ పన్నెండేళ్ళుంటే వశిష్ఠుడంత గొప్పవా ళ్ళవుతారు. - భార.

బధిరం/బధిరుడు : కశ్యపవంశంలోని సర్పం. - భార.

బంధుడు : తృణబిందుడి తండ్రి. వేదవంతుడి కొడుకు. - భాగ.

బంధుదాయాదుడు : ఉత్తరాధికారిగా ఉండే కొడుకు. స్వయంజాత, ప్రణీత, పుత్రికాపుత్ర, పౌనర్భవ, కానీన, భాంజ భేదాల్తో వీళ్ళు ఆరుగురు. - భార.

బంధుమతి : ఉదయనుడి భార్య వాసవదత్త అనుచరి. చూ. వాసవదత్త.

బంధుమంతుడు : 1. విదేహదేశపురాజు. - బ్రహ్మ. 2. కేవలుడి కొడుకు. ఇతడి కొడుకు వేదవంతుడు. - భాగ.

బంధుమానుడు : విదేహదేశపురాజు. - బ్ర.పు.

బభ్రుదైవావృధుడు : యాదవరాజు. నార దపర్వతుల శిష్యుడు. ఇతడు శ్రీకృష్ణుణ్నే దర్శించబోయినప్పుడు శిశుపాలు డితడి భార్యను ఎత్తుకుపోతాడు. - భార. చివరకు యాదవుల కలహంలో మరణిస్తాడు. - భార.

బభ్రుమాలి : రుషి. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార.

బభ్రువాహనుడు : చిత్రాంగద, అర్జునుల కొడుకు. ఇతడి రాజధాని మణిపురం. ధర్మజుడి యాగాశ్వం వెనకాల వస్తున్న అర్జునుడికి నమ స్కరించి అతడెగతాళి చెయ్యడంతో యుద్ధం చేస్తాడు. ఇద్దరూ మరణిస్తారు. ఉలూచి వీరిద్దర్నీ బతికిస్తుంది. - భార. శ్రీకృష్ణు డితడి కో రథమిస్తాడు. - భార

బభ్రువు : 1. పథ్యుడి శిష్యుడు. అథ ర్వణ వేదాన్ని పఠించాడు. - భాగ. 2.సాత్వతుడి

కొడుకైన దేవాపృధుడి కొడుకు ఇతడు ప్రసిద్ధుడు మనుష్యుల్లో ఇతడికన్నా ఉన్నతుడు లేడు ఇతడు చెప్పిన యోగాన్ననుసరించి చాలామంది ముక్తిపొందారు - భార 3 రోమపాదుడి కొడుకు ఇతడి కొడుకు విభువు - భాగ. 4 కాశీరాజు శ్రీకృష్ణుడివల్ల రాజ్యలక్ష్మిని పొందాడు - భార 5 విరాటరాజు కొడుకు - భార 6 విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు - భార

బభ్రుసేతువు : గంధర్వరాజు ద్రుహ్యుడి సోదరుడు పురోవసువు తండ్రి - లక్ష్మి

బర్బరం పురాణ ప్రసిద్ధిచెందిన దేశం ఇక్కడ నివసించేవారిని బర్బరు లంటారు వీళ్ళను హీన జాతి ప్రజలుగా పరిగణిస్తారు భీమసేనుడు వీరిని జయిస్తాడు ధర్మజుడి రాజసూయ మప్పుడు వీరతణ్ణి సత్కరిస్తారు - భార

బర్బరికుడు ఘటోత్కచుడి కొడుకు పూర్వ జన్మలో యక్షుడు - భార

బర్హణాశ్వుడు పృథువంశంలోని రాజు - దేభా

బర్హిణాశ్వుడు నికుంభుడి కొడుకు ఇతడి కొడుకు కృతాశ్వుడు - భాగ.

బర్హిషదుడు ప్రాచీనబర్హి మరోపేరు

బర్హిషదులు ఒక పితృగణం బ్రహ్మ అగ్నిష్వాత్తులు బర్హిషదులని రెండురకాల పితృగణాల్ని సృష్టించాడు - విష్ణు

బ్రహ్మ వీళ్ళ ద్వారానే జ్యేష్ఠుడికి సాత్వత ధర్మాన్ని బోధించాడు - భార

వీరు అత్రికొడుకులు దైత్య దానవ యక్ష గంధర్వ ఉరగ రాక్షస సువర్ణ కిన్నరులకు పితరులు - మనుస్మృతి

బర్హిష్మతి • విశ్వకర్మ కూతురు ప్రియవ్రతుడి భార్య ప్రియవ్రతుడే విశ్వకర్మ మరోకూతురు సురూపనుకూడా వివాహమాడతాడు -దేభా

బర్హిష్మంతుడు : హవిర్ధానుడి కొడుకు నిరంతర యాగదీక్షవల్ల ప్రాచీనాగ్ర కుశలతో భూమినంతా కప్పాడు కాబట్టి ఈ పేరువచ్చింది - భాగ.

బర్హిస్సులు : దేవగంధర్వులు వీరు పృథు కశ్యపుల సంతానం - భార

బల : ఒక మంత్రం చూ అతిబల

బలదుడు • భానువనే అగ్నికి మొదటి కొడుకు. ప్రాణులన్నిటికీ జవసత్వాలు ప్రాణాన్ని ఇచ్చేది ఈ అగ్నే - భార

బలంధనుడు . నాభాగుడి కొడుకు

బలంధర కాశీరాజు కూతురు భీమసేను డీమెను వివాహమాడతాడు వీరికొడుకు సర్వగుడు - భార

బలబంధుడు భారతదేశపురాజు - భార

బలచంద్రరాముడు 1 శ్రీకృష్ణుడి సోదరుడు తల్లి రోహిణి గద సారణ దుర్దమ విపుల ధ్రువ కృతు లితడి సోదరులు భార్య రేవతి ఇతణ్ణి హలధరుడని బలరాముడని బలభద్రుడని కూడా పిలుస్తారు - భార 2 సర్పం - భార చూ బలరాముడు

బలభద్రుడు చూ బలరాముడు

బలం జ్ఞాన ప్రజ్ఞ వీర్య క్షమ శీల దాన బల ఉపాయ ధ్యాన ప్రణిధులను బలాలంటారు బుద్ధి క్షమ వీర్య, ధ్యాన జ్ఞాన కృప శీల బల దాన ఉపేక్షలు బలాలని ఇంకో బధి ప్రాయం మూలబల బంధుబల రాజసైన్యబల స్వకీయసేనాబల బాహ్యసేనాబల కోట్టబల గజబల తురగబల బందుసైన్యబల పదాతిబల భేదాలతోకూడా బలం పదిరకాలని అంటారు

బలమిత్రుడు రాజు యాగాశ్వం కోసం శత్రుఘ్నుడు పోరాడుతుంటే బలమిత్రుడు వీరమణికి సహాయం చేస్తాడు - పద్మ పు

బలమోదకుడు కుండల నగరాధిపతి సురథుని కొడుకు - పద్మ పు.

బలరాముడు : రోహిణి వసుదేవుల కొడుకు ఇతడాదిశేషుడు ఇతణ్ణి సంకర్షణుడని రామ

డని, బలుడని అంటారు. ప్రలంబాసురుణ్ణి, ధేనుకాసురుణ్ణి వధిస్తాడు. దుర్యోధనుడికి గదా యుద్ధం నేర్పుస్తాడు. సుభద్రను అర్జునుడి కివ్వడం ఇతడి కిష్టంలేదు. రేవతి ఇతడి భార్య. రుక్మిని చంపుతాడు. ద్వివిదుడనే వావరాన్ని చంపుతాడు. తన కూతురు శశిరేఖను దుర్యోధనుడి కొడుకు లక్ష్మణుడి కివ్వాలనుకుంటాడు కానీ అది పడదు. నైమిశారణ్యంలోని మునులకోసం ఇల్వలుడి కొడుకు పల్వలుడిని చంపుతాడు. చివరకు వైకుంఠానికి వెళ్తాడు. బలభద్రుడనీ అంటారు. - భార.

బలసూదనుడు : ఇంద్రుడి పేరు. బలుడనే రాక్షసుణ్ణి వధించడంతో ఈ పేరు వచ్చింది.

బలాకాశ్వుడు : జహ్నువు మనమడు. అజుడి కొడుకు. అజుణ్ణే సింధుద్వీపుడనీ పిలుస్తారు. ఇతడి కొడుకు కుశికుడు. - భార.

బలాకి : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

బలాకుడు (వలాకుడు) : రాక్షసుడు. రాక్షసులను చెరుకలగాలని యజ్ఞం చేసే సుశర్మ భార్యను దాచిపెడతాడు. ఉత్తముడు ఇతణ్ణి జయించి బ్రాహ్మణుడి భార్యను అతడికి ఇప్పిస్తాడు. ఉత్తముడి భార్యను కూడా వెదికి తెచ్చిస్తాడు. - మార్క.

బలాతీర్థం : గంధమాదన పర్వతం దగ్గరి పుణ్యక్షేత్రం. ఇక్కడ స్నానం చేస్తే దేవతలతో సములౌతారు. - భార.

బలానీకుడు : ద్రుపదుడి కొడుకు. అశ్వత్థామ ఇతణ్ణి వధిస్తాడు.

బలాయుశుడు : ఊర్వశీపురూరవుల ఎనిమిదిమంది కొడుకుల్లో ఒకడు. - పద్మ.పు.

బలాశ్వుడు : ఖనిత్రుడి కొడుకు. ఇతడే కరంధముడు. చూ. కరంధముడు.

బలాహకం : 1. పురాణాల్లో ప్రసిద్ధమైన సర్పం. వరుణుడి దగ్గర ఉండేది. - భార. 2. శ్రీకృష్ణుడి రథానికుండే గుర్రాల్లో ఒకటి. - భార.

బలాహకుడు : 1. ఒక రాజు. - స్కంద. 2. సింధురాజు జయద్రథుడి సోదరుడు. ద్రౌపదిని ఎత్తుకపోవాలనే ప్రయత్నంలో సోదరుడికి సాయపడ్తాడు. - భార.

బలి : 1. ఇతడినే మహాబలి అంటారు. రాక్షస రాజు. విరోచనుడి కొడుకు. భార్య అశన. ఇతడి కొడుకు బాణుడు. కూతురు రత్నమాల. బాణుడికి నివాతకవచులనే నాలుగు కోట్లమంది రాక్షసులు పుడతారు. దేవేంద్రుడి ధనాన్ని అపహరిస్తాడు. అది సముద్రంలో పడుతుంది. ఇంద్రుడితో యుద్ధం చేస్తాడు. ప్రహ్లాదుడి శాపాన్ని పొందుతాడు. వామనుడి వల్ల పరాజితుడై పాతాళంలో నివాసం ఏర్పరచుకుంటాడు. రావణుణ్ణి పరాభవించి పంపిస్తాడు. ఇత డోసారి గాడిదగా పుడతాడు. - భార. 2. ఒక రుషి. హస్తినాపురంలో నివసించాడు. - భార. 3. శివావతారం. సుధామ, కశ్యప, వశిష్ఠ, విరాజసు లితడి కొడుకులు. 4. యాదవ రాజు. కృతవర్మ కొడుకు. భార్య చారుమతి. ఈమె రుక్మిణి కూతురు. - భాగ. 5. ప్రసిద్ధ వానరరాజు. సగరుడి సమకాలికుడు. - భార. 6. సూర్యసావర్ణి కాలంలో విష్ణుమూర్తే బలిని ఇంద్రపీఠం మీద పెడతాడు. - భాగ. 7. సుతపుడి కొడుకు. రాజు. దీర్ఘతముణ్ణి రక్షించి తన భార్యకు కొడుకుల్ని కనమంటాడు. భార్య దాసిని పంపుతుంది. వారికి కొడుకులు పుడతారు. ఇది తెలిసి బలి మళ్ళీ భార్యని నియోగిస్తాడు. అప్పుడు వంశకరుడు మొదలైనవారు పుడ్తారు. అంగరా జితడి కొడుకే. - భార./భాగ.

బలివాక్కు : రుషి. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార.

బలీహుడు : అహుడి వంశంలోని రాజు. - భార.

బలుడు (వలుడు) : 1. దనాయు, కశ్యపుల

కొడుకు విక్షర వీర వృత్రు లితడి సోదరులు ఇతడే పాండ్యదేశపు రాజౌతాడు ఇంద్రు డితణ్ని వధిస్తాడు – భార 2 వరుణుడి కొడుకు. – భార 3 పరీక్షిత్తు కొడుకు శల దలం భర్త – భార 4 కోతి 5 సుబ్రహ్మణ్యస్వామికి వాయువిచ్చిన అనుచరుల్లో ఒకడు – భార 6 రుషి అంగిరసుడి కొడుకు – భార 7 విశ్వదేవుడు – భార 8 విష్ణుపారిషదుడు – భాг 9 మయాసురుడి కొడుకు అతలంలో ఉంటాడు తొంభైఆరు రకాల తంత్రాలు సృష్టించి రాక్షసుల కిచ్చాడు భార్య ప్రభావతి భర్త ఇంద్రుడి చేతిలో మరణించిన తరువాత ఆమె నదిగా మారుతుంది – పద్మ పు 10 అనాయువు కొడుకు – భార 11 పారియాత్రుడి కొడుకు ఇతడి కొడుకు చలుడు – భాг

బలోత్కటు . సుబ్రహ్మణ్యస్వామి అనుచరి – భార

బల్లవం · భారతంలోని ఒక దేశం – భార

బల్లవుడు/వల్లవుడు చూ వలలుడు (చూ భీముడు/భీమసేనుడు)

బల్లాలుడు . కల్యాణుడనే వైశ్యుడి కొడుకు గణపతి భక్తుడు ఇతడు పూజించిన చోటనే గణపతి విగ్రహం ఆవిష్కవించింది – గణే పు

బల్లేశ్వరుడు · ఒక లింగం బల్లేసు మల్లయ్య అనే భక్తుడు మంచాన్ని లింగంగా భావించి పూజచేస్తాడు అది నిజంగానే లింగంగా మారు తుంది అందుకని ఈ పేరు వచ్చింది – పూ గాల

బల్వలుడు/వల్కలుడు రాక్షసుడు నైమిశా రణ్యంలో మునుల్ని బాధించేవాడు బలభద్ర రాము డితణ్ని వధిస్తాడు

బసవడు : లింగధారి మతస్థాపకుడు తండ్రి శిలా దుడు ఈ మతస్థులు శివారాధకులు వేదాన్ని శంకరాచార్యులను నమ్ముతారు జాతిభేదాన్ని బ్రాహ్మణుల ఔన్నత్యాన్ని ఒప్పుకోరు ఈ మతాన్నంగీకరించిన బ్రాహ్మణులను ఆరాధ్యులు అంటారు

బసవన్న : మండెంగి మాదిరాజు కొడుకు ఇతడి తల్లి మాదమాంబ కొడుకులు లేక పోవడంతో నందికేశ్వరుణ్ని ఆరాధించింది బస వన్న పుడతాడు బిజ్జలు డనేరాజీ తణ్ని తన మంత్రిగా రమ్మంటాడు ఇతడు భక్తులు కోరిందల్లా ఇస్తాడు దానికి తన భార్య ఒంటి మీది చీరకూడా ఇవ్వడమే నిదర్శనం – బసవ పురా

బహిర్గిరి : ప్రాచీన భారతదేశంలోని పర్వత ప్రాంతం అర్జునుడు జైత్రయాత్రలో దీన్ని స్వాధీన పరుచుకున్నాడు

బహిష్పవమానం · ఒక మతకర్మ

బహుగవుడు · యయాతి వంశంలోని రాజు – భాг

బహుదంతకం : బ్రహ్మ రాసిన నీతిశాస్త్ర గ్రంథం దీంట్లో పదివేల అధ్యాయాలున్నాయి పురందరుడు దీన్ని అయిదువేల అధ్యాయాలతో సంక్షిప్తం చేశాడు – భార

బహుదంతి వైవస్వత మనువు కాలంలో ఇంద్రుడుగా ఉన్న పురందరుడి తల్లి

బహుదాముడు సుబ్రహ్మణ్యస్వామి అనుచ రుడు – భార

బహుపుత్రిక · సుబ్రహ్మణ్యస్వామి అనుచరి – భార

బహుపుత్రుడు ఒక ప్రజాపతి బ్రహ్మమానస పుత్రుల్లో ఒకడు – వాయు పు

బహుమూలకుడు : కద్రువ కొడుకు – భార

బహుయోజన సుబ్రహ్మణ్యస్వామి అనుచరి – భార

బహురథుడు భరతవంశపు రాజు – భాг

బహురూపుడు : ఏకాదశరుద్రుల్లో ఒకడు

సురభి కశ్యపుల సంతానం - అగ్ని పు.

బహుళ • 1 ఒక నది - భార 2 సుబ్రహ్మణ్యస్వామి అనుచరి - భార 3 విదురుడి భార్య ఈమె గుళ్ళూ గోపురాలు దర్శించడం వల్ల భర్తను నరకంనుంచి తొలగిస్తుంది 4 ఉత్తముడి భార్య ఉత్తము మనువు తల్లి భర్తను నిరాదరించడం వల్ల అతడడవిలో వదిలేస్తారు అక్కడ ఈమెను సొంపోతకుడనే సర్పరాజు ప్రేమిస్తారు కొన్నాళ్ల తర్వాత ఉలాకుడనేవాడు ఈమెను ఉత్తముడి దగ్గరకు తీసుకెళ్తారు వీరికొడుకు ఉత్తముడు - మార్క

బహుళాశ్వుడు • 1 మిథిల రాజు శ్రీకృష్ణు డితడి నగరానికి వస్తారు - భాగ 2 శ్రీరాముడి వంశంలోని రాజు - భాగ

బహువాద్యం : భారత ప్రాంతంలోని దేశం - భార

బహువిధుడు : అంగవంశపురాజు - అగ్ని

బహుసువర్ణకం • గంగానది తీరానున్న పట్టణం - కథాసరి

బహ్వాశి : గాంధారీధృతరాష్ట్రుల కొడుకు - భార

బహ్వృచ ప్రవరుడు శౌనకుడి కొడుకు - భాగ

బాణాసురుడు • 1 మహాబలి కొడుకు రాక్షసుడు శోణితపుర మితడి రాజధాని శివుడి గురించి తపస్సుచేసి పార్వతికి కొడుకయ్యేట్టు వెయ్యిచేతులు వచ్చేట్లు వరం పొందాడు శత్రుభయం లేకుండా శివుణ్నే తన నగరా నికి కాపలా ఉండమంటాడు తన కూతురు ఉషకు అనిరుద్ధుడివల్ల గర్భం వచ్చిందని తెలిసి బాణాసురు డతణ్నే నాగపాశంతో బంధిస్తాడు శ్రీకృష్ణుడు వచ్చి అనిరుద్ధుణ్నే విడిపించి ఇతడి వెయ్యి చేతులు నరికేస్తాడు శివుడి ప్రార్థన విని చంపకుండా వదిలేస్తారు - భాగ 2 బలి కొడుకు - భాగ 3 సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు - భార 4 శ్రీరాముడి కాలంలో ఉన్న రాక్షసుడు - కంబరామాయణం

బాణుడు సూర్యవంశపురాజు వికుక్షికొడుకు ఇతడి కొడుకు అనరణ్యుడు - రామా

బాదరాయణుడు : వ్యాసుడిపేరు

బాదులి • విశ్వామిత్రుడి కొడుకు - భార

బాభ్రవ్యం • భారతదేశంలోని బ్రాహ్మణుల్లో ఒక గోత్రం గాలవుడిది ఈ గోత్రమే

బాభ్రవ్యుడు : కామశాస్త్రం మీద మొదట రాసినవాడు శ్వేతకేతువు అతడి గ్రంథాన్ని బాభ్రవ్యుడు కేవలం సంక్షిప్తం చేశాడు

బార్హదిషులు : బృహదిషుడి వంశంవారు ఇందులో చివరివాడు భల్లాదుడు

బార్హద్రథులు : మగధదేశపు రాజులు బృహ ద్రథుడు మొదలుకొని రిపుంజయుడి వరకు సుమారు వెయ్యేళ్ళు మగధను పరిపాలించారు

బార్హస్పత్యం : బ్రహ్మ నీతిశాస్త్రం బృహస్పతి దీన్ని సంక్షిప్తం చేస్తాడు దీంట్లో మూడువేల అధ్యాయాలున్నాయి - భార

బాలధి : ఋషి సంతానం కోసం తీవ్రంగా తపస్సు చేశాడు అప్పు డితడికి దేవతల వరంవల్ల మేధావి పుడతాడు ఇతడు ధనుశాక్షుణ్నే లక్ష్యరి పెట్టి అతడి చేతిలో మరణించేట్లు శాపం పొందుతాడు - భార

బాలయోగి • అంగదేశపు రాజు బలి కొడుకు - అగ్ని పు.

బాలవత్స సత్యవంతుడి తల్లి ద్యుమత్సేనుడి భార్య

బాలవినష్టకుడు • ఎదుటివారికి కోపం తెప్పించడం మంచిది కాదు అనేనీతిని చెప్పే కథాసరిత్సాగరపు కథలోని నాయకుడు సవతి తల్లి సరిగా చూడటంలేదని తండ్రి దగ్గరికి వెళ్లి "నాకిద్దరు తండ్రులున్నా రని చెప్తాడు తండ్రికి అనుమానం వచ్చి భార్యను సరిగా చూడడు

సవతితల్లి ఇతణ్ని పిల్చి కారణమడుగుతుంది. తనను సరిగా చూసుకుంటే తండ్రి ప్రవర్తనను మారుస్తానంటాడు. తల్లి ఒప్పుకుంటుంది. మళ్ళీ తండ్రి దగ్గరకువెళ్లి అతడి ముందరో అద్దం పెట్టి "నాకిద్దరు తండ్రు"లంటాడు. తండ్రి అనుమానం తీరిపోతుంది. - కథాసరి.

బాలస్వామి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

బాలాయని : ఒక ఆచార్యుడు. బాష్కలు డితడికి వాలఖిల్య సంహిత నుపదేశిస్తాడు. - భాగ.

బాలావతి : కణ్వుడి కూతురు. భర్తకోసం సూర్యుణ్ని ప్రార్థిస్తుంది. సూర్యుడు ఖర్జూరపు పళ్ళిచ్చి ఉడికించి తీసుకురమ్మంటాడు. ఎన్ని కట్టెలు వాడినా అవి ఉడకవు. చివరకు తన కాళ్ళే కట్టెలుగా పొయ్యిలో పెడుతుంది. అపుడు సూర్యు డనుగ్రహిస్తాడు. అప్పట్నుంచీ ఆప్రదేశాన్ని 'బాలాప' మని పిల్చేవాళ్ళు. - పద్మ.పు.

బాలిశిఖం : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

బాలురు : పధ్నాలుగేళ్ళ వరకు పురుషుడు బాలుడని, అపుడతడేం చేసినా పాతకం పొంద డని మాండవ్యుడు శాసించాడు. "తూసీగలని కొర్రు పెట్టడం వల్ల నీకు కొరత వేస్తున్నా" మని యముడు చెప్పడంతో కోపంవచ్చి ఈ రకంగా శాసించాడు. - భార.

బాష్కలి : రుషి. బాష్కలుడి కొడుకు. వాలఖిల్య సంహితను గార్గ్యాది శిష్యులకు చెప్తాడు.

బాష్కలుడు : 1. పైలుడి శిష్యుడు. పైలుడితడికి రుగ్వేదాన్ని ఉపదేశించాడు. ఇతడు దాన్ని నాలుగు రకాలుగా చేసి బోధ్యుడు, యాజ్ఞవల్క్యుడు, పరాశరుడు, అగ్నిమిత్రుడు అనే వారికి ఉపదేశిస్తాడు. ఇతడి కొడుకు బాష్కలి. - భాగ. 2. సంహ్లాదుడి కొడుకు. మహిషాసురుడి మంత్రి. ఇతడు దేవిచేతిలో మరణిస్తాడు. - భాగ. 3. ప్రహ్లాదుడి కొడుకు. - మత్స్య. 4. అనుహ్లాదుడి కొడుకు. - భాగ.

బాహుకుడు : 1. కౌరవుల వంశంలో పుట్టిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 2. నలుడి మారుపేరు. దమయంతి రెండో స్వయంవరానికి రుతుపర్ణుడి రథ చోదకుడుగా వెళ్తాడు. కర్కోటకుడి వరంవల్ల ఇతడికి పూర్వరూపం తిరిగి వస్తుంది. - భార. 3. వృష్ణి వంశపు రాజు. - భార. 4. వృకుడి కొడుకు. బాహువనీ అంటారు. భార్య గర్భవతిగా ఉన్నప్పుడు మరణించాడు. వీరి కొడుకే సగరుడు. - భాగ.

బాహుద : పవిత్ర తీర్థక్షేత్రం. పోయిన తన చేతిని లిఖితుడు ఇక్కడే పొందుతాడు.

బాహుదాసుయశ : కురువంశ రాజైన పరీక్షిత్తు భార్య. వీరికి భీమసేనుడు పుడతాడు. - భార.

బాహువు : వృకుడి కొడుకు. సగరుడి తండ్రి. అయోధ్యరాజు. హైహయు లితణ్ని రాజ్యం నుంచి వెళ్ళగొడతారు. భార్యలతో అరణ్యానికి వెళ్ళి అక్కడ మరణిస్తాడు. ఇతడి మరణం తర్వాతే సగరుడు పుడతాడు. చూ. బాహుకుడు. - విష్ణు.

బాహుశాలి : అవంతీ రాకుమారుడు. శ్రీదత్తుడి స్నేహితుడు. చూ. శ్రీదత్తుడు.

బాహ్య కర్ణుడు : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

బాహ్యాకుండుడు : కశ్యప వంశంలోని వాడు. సర్పం. - భార.

బాహ్యోశ్వనుడు : పూరు వంశపురాజు. పురు జాతి కొడుకు. ఇతడ్ని ఐదుగురు కొడుకులు. వీళ్ళను పాంచాలులనే వాళ్ళు. - అగ్ని.పు.

బాహ్లికం : ఒక దేశం. సింధు, శతద్రూ నదుల మధ్య ఉంది.

బాహ్లికుడు : ప్రతీపుడి కొడుకు. శంతనుడి సోదరుడు. ఇతడి కొడుకు – సోమదత్తుడు. భారతయుద్ధంలో దుర్యోధనుడి పక్షాన పోరాడతాడు. భీముడు, సాత్యకి కలిసి ఇతణ్ని వధిస్తారు. – భార.

బిడాలుడు : మహిషాసురుడి సేనలోని వాడు. దేవితో యుద్ధంచేసి మరణించాడు. – దే.భా. 2. మహిషాసురుడి మంత్రి. – దే.భా.

బిడాలోపాఖ్యానం : చూ. డిండికుడు.

బిడౌజసుడు : విష్ణువు ఆశీస్సుల వల్ల అదితికి పుట్టిన కొడుకు. – పద్మ.పు.

బిందుగుడు : బాష్కలం గ్రామంలోని బ్రాహ్మణుడు. వ్యసనపరుడు. భార్య చంచల. వ్యభిచారిణి. వ్యభిచారం వల్ల సంపాదించిందంతా బిందుగుడు తనకిమ్మంటాడు. వీరు మరణించి పిశాచాలుగా మారతారు. శివపురాణం వినడంవల్ల వీరికి పిశాచరూపాలు పోతాయి. – శివపురాణ మాహాత్మ్యం.

బిందుమతి : మాంధాత భార్య. శశిబిందువు కూతురు. పురుకుత్సుడు, ముచికుందుడు, (అంబరీషుడు) వీరి కొడుకులు. – దే.భా./విష్ణు.

బిందుసరస్సు : పవిత్రస్థలం. కైలాస పర్వతం మీద ఉంది. గంగను భూమి మీదకు దింపటానికి భగీరథుడు తపస్సు చేసిందిక్కడే. శ్రీకృష్ణుడిక్కడ వేల సంవత్సరాలు తపస్సు చేశాడు. – భార. చూ. బిందుసరోవరం.

బిందుసరోవరం : స్వాయంభువు కర్దముణ్ని చూసి కూతురుకు తగ్గవరుడు దొరికాడని ఆనంద బాష్పాలు రాలుస్తాడు. అవే బిందు సరోవరంగా మారాయి. – భాగ. చూ. బిందుసరస్సు

బిందుసారుడు : వితంతుడి కొడుకు. ఇతడూ, ఇతడి సోదరులు అతిసారాదులూ అజిత అనే ఒకేస్త్రీని వివాహమాడతారు. – భార.

బిల్వకతీర్థం : హరి(ర)ద్వారంలోని పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది.

బిల్వకం/బిల్వకుడు : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. – భార.

బిల్వతేజం : తక్షకుడి వంశంలో పుట్టిన సర్పం. సర్పయాగం చేసినప్పుడు మరణిస్తుంది. – భార.

బిల్వపత్రం : కశ్యప వంశంలోని సంతానం. సర్పం. – భార.

బిల్వపాండురం : ఒక సర్పం. కద్రూకశ్యపుల సంతానం.

బిల్వుడు : విష్ణుభక్తుడు. ఇతడికి కపిలుడు అనే స్నేహితుడుండేవాడు. ఇంద్రుడు బిల్వుడికి వజ్రాయుధాన్నిచ్చి భూపరిపాలన చెయ్యమంటాడు. ఒక సందర్భంలో బిల్వుడికి విష్ణువిచ్చిన వరం వ్యర్థమౌతుంది. అప్పట్నుంచీ ఇతడు శివభక్తుడుగా మారతాడు.

బీభత్సుడు : అర్జునుడి పదిపేర్లలో ఒకటి. – భార.

బుద్ధి : ధరణీదక్షుల కూతురు. ధర్ముడనే మనువును వివాహమాడింది. – భార.

బుద్ధికాముడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. – భార.

బుద్ధుడు : విష్ణువు అవతారం. క్రీ॥పూ॥ 566–486 నాటివాడు. ప్రజలందరూ ధర్మప్రవర్తనతో స్వర్గానికే వెళ్తున్నారని దేవతలు విష్ణుమూర్తికి చెప్తారు. వారికి వేదాలంటే గౌరవం లేకుండా చేసి, కర్మభ్రష్టుల్ని చెయ్యడానికి నేను భూలోకంలో పుడతానని చెప్తాడు. అందుకు మాయా, శుద్ధోదనుల కడుపున పుడతాడు. ఇతడు బౌద్ధమతాన్ని వ్యాపింపజేస్తాడు. సిద్ధార్థుడనీ గౌతముడనీ అంటారు. – భాగ.

బుద్బుద : అప్సరస. ఈమె చెలికత్తెల్లో

భూలోకానికి వచ్చి తపస్సు చేసుకుంటున్న ఒక బ్రాహ్మణుణ్ని పరిహసిస్తుంది అతడు వీరందర్నీ మొసళ్ళు కమ్మని శపిస్తాడు వీళ్ళు మొసళ్ళై పడి ఉన్న తీర్థమే నారీతీర్థం అర్జునుడివల్ల వీరికి శాపవిమోచన మౌతుంది - భార

బుధుడు : 1 బృహస్పతి భార్య తారకు చంద్రుడికి పుట్టిన వాడు ఇతడికోసం గురు చంద్రులు పోట్లాడుకుంటుంటే బ్రహ్మ ఇతణ్ని చంద్రుడికి ఇప్పిస్తాడు చంద్రుడి భార్య రోహిణి ఇతణ్ని పెంచుతుంది ఇతడి భార్య శాపవశాన స్త్రీగా మారిన సుద్యుమ్నుడు (ఉపుడామె పేరు ఇల) వీరి కొడుకు పురూరవుడు బుధుడు తపస్సుచేసి గ్రహపథాల్లో నిలుస్తాడు - భా 2 ముని - భార 3 నీతిశాస్త్రవేత్త ధర్మశాస్త్ర కర్త 4 గౌడదేశంలో ఒక బ్రాహ్మణుడు

బృధ్నాశ్వుడు : రాజు అగస్త్యుడితణ్ని ధనమిమ్మని కోరతాడు - భార

బృందారకుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు - భార

బృందావనం యమునానదీ పశ్చిమతీరాన మధురదగ్గర ఉండే వనం దీని ఎదుట గోకులం ఉంది

బృబుతక్షుడు వేదకాలంలోని రాజు ధనుర్విద్యాసక్తుడు భరద్వాజ మహర్షికి కానుకలు సమర్పించాడు - ఋగ్వేదం

బృహకుడు : ఒక దేవగంధర్వుడు అర్జునుడి జన్మదినోత్సవంలో పాల్గొంటాడు - భార

బృహతి : 1 విశ్వావసుడి వీణ 2 చక్షుషుడి భార్య భద్రుడి కొడుకైన రిపుడికి ఈమెకు చాక్షుషువు పుడతాడు - బ్రహ్మ

బృహత్కథ : మా గుణాఢ్యుడు

బృహత్కరుడు : అంగదేశపు రాజు భద్రరథుడి కొడుకు

బృహత్కర్మ : అంగవంశపు రాజు - అగ్ని

బృహత్కాయుడు : భరతవంశపురాజు - భాగ

బృహత్కీర్తి అంగిరసుడి కొడుకు ఇతడి తల్లి శుభ సోదరి భానుమతి బృహజ్జ్యోతి బృహద్బ్రహ్మ బృహన్మనుడు బృహన్మంత్రుడు బృహద్భాసుడు బృహస్పతి ఇతడి సోదరులు - భార

బృహత్కేతువు : భారతదేశపు రాజు - భార

బృహత్క్షత్రుడు : 1 రాజు భగీరథుడి వంశంలోని వాడు - భార 2 కేకయ దేశపు రాజు కురుక్షేత్రయుద్ధంలో మొదటిరోజు కృపుడితో పోరాడతాడు క్షేమధూర్తిని వధిస్తాడు ద్రోణుడితో పోరాడి మరణిస్తాడు - భార 3 నిషధ దేశపురాజు కౌరవుల పక్షాన పోరాడి ధృష్టద్యుమ్నుడి చేతిలో మరణిస్తాడు - భార 4 భుమన్యుడి కొడుకు

బృహజ్జ్యోతి శుభ అంగిరసుల కొడుకు - భార

బృహత్తం : పాంచజన్యుడి శిరస్సునుంచి వచ్చిన పాట - భార

బృహత్తుడు 1 సూర్యుడి పేరు - భార 2 కాలేయుడనే రాక్షసుడికి పుట్టిన రాజు - భార

బృహత్పుత్రుడు : పూరువంశపురాజు తండ్రి సుహోత్రుడు. అజమీఢుడు ద్విమీఢుడు పురుమీఢుడు కొడుకులు - అగ్ని

బృహత్ప్వుడు : ఒక దేవగంధర్వుడు - భార

బృహత్సామం : ఒక ఋక్కు పేరు - ఋగ్వేదం

బృహత్సాముడు : అంగిరసుడి వంశంలో పుట్టిన గురువు ఇతడి కాలంలోని క్షత్రియులితణ్ని వేధిస్తారు - అధర్వవేదం

బృహత్సేనుడు : 1 భరతవంశపు రాజు - భాగ 2 క్రోధవశుడి అంశతో పుట్టిన రాక్షసుడు శ్రీకృష్ణుడి భార్య లక్ష్మణ

ఇతడి కూతురు యుద్ధంలో ఇతడు కౌరవుల పక్షాన పోరాడాడు - భార 3 గురువు వారడు డితడికి బ్రహ్మవిద్య నుపదేశిస్తాడు - గరుడపురాణం

బృహదంతుడు : 1 ఉలూకదేశపు రాజు అర్జునుడితణ్ని ఓడిస్తాడు అప్పట్నుంచీ పాండవు లతో సఖ్యంగా ఉంటుండేవాడు కురుక్షేత్రంలో పాండవుల పక్షాన పోరి మరణిస్తాడు - భార 2 క్షేమధూర్తి అనే రాజు సోదరుడు పాండవుల పక్షాన పోరి మరణిస్తాడు - భార

బృహదశ్వుడు : 1 ముని ఇతడు ధర్మరాజుతో బాటు కామ్యకవనానికి వెళ్లాడు ధర్మరా జుకు నలోపాఖ్యానం చెప్పాడు అక్షహృదయం అశ్వశిరస్సనే మంత్రాలను ఉపదేశించాడు - భార 2 ఇక్ష్వాకువంశపు రాజు ఇతడి తండ్రి శ్రావస్తి కొడుకు కువలయాశ్వుడు ఇతడు తపస్సుకు పోయేటప్పుడు ఉత్తంకుడనే బ్రాహ్మణుడు వచ్చి ధుంధువనే రాక్షసుణ్ని సంహరించమని కోరతాడు ఇత డాపని చేయమని కొడుకుకు చెప్పి తాను అడవులకెళ్తాడు 3 సూర్యవంశపురాజైన సహదేవుడి కొడుకు ఇతడి కొడుకు భానుమంతుడు - భాగ

బృహదాత్మ : అంగదేశపు రాజు - అగ్ని

బృహదారణ్యకోపనిషత్తు : బౌద్ధపూర్వయు గానికి చెందిన ప్రధాన ఉపనిషద్ గ్రంథాల్లో ఒకటి

బృహదిక్షుడు : భారత వంశంలోని రాజు - భాగ

బృహదిష్టుడు : పూరువంశపు రాజు - అగ్ని

బృహదుక్తుడు : పాంచజన్యుడనే ముని కొడుకు దేవుడుగా మారతాడు - భార

బృహద్గర్భుడు : శిబి చక్రవర్తి కొడుకు మా అష్టకుడు

బృహద్గిరి : యతి అనే పేరున్నవాడు యాగాదులు ఇష్టంలేని వాడు మా పృథురశ్మి

బృహద్గురుడు : ఒక రాజు - భార

బృహద్ధనువు : బృహదిషుడి వంశంవాడు బృహదిషుడి కొడుకు బృహత్కాయుడి తండ్రి

బృహద్దలధ్వజుడు : కుష్ఠురోగమున్న ముని సూర్యుణ్ని ఆరాధించి ఆ రోగంనుంచి విముక్తు డౌతాడు - భవిష్యపురాణం

బృహద్ధ్వజుడు : రాక్షసుడు ఇతరుల స్త్రీలను ధనాన్ని అపహరిస్తూ తిరుగుతుండేవాడు ఒకసారి భీమకేశుడి భార్య కేశినిని కలుస్తాడు ఆమె భర్తను వదిలిపెట్టి ఇతడితో వస్తుంది ఇద్దరూ గంగాసాగర సంగమం దగ్గరకు చేస్తారు ఆ ప్రాంతంకూడా భీమకేశుడిదే అని తెలిసి ఆమె భయంతో మరణిస్తుంది ఈమెను వదిలి ఉండలేక రాక్షసుడు కూడా మరణిస్తాడు ఇద్దరూ విష్ణులోకం చేరుకుంటారు - స్కంద

బృహద్ధ్వని : భారతదేశంలోని నది - భార

బృహద్బలుడు : 1 గాంధార రాజు సుబడి కొడుకు ద్రౌపది స్వయంవరానికి వస్తాడు - భార 2 కోసలదేశపు రాజు భీము డితణ్ని ఓడిస్తాడు ఇతడు ధర్మరాజు రాజసూయానికి పద్నాలుగువేల గుర్రాలిస్తాడు యుద్ధంలో అభి మన్యుడితో ఘటోత్కచుడితో పోరాడతాడు అభిమన్యు డితణ్ని సంహరిస్తాడు - భార 3 విశ్వసాహ్యుడి కొడుకు ఇతడి కొడుకు బృహద్రథుడు - భాగ

బృహద్ద్యుమ్నుడు : ఒకరాజు ఇతడు చేసిన సత్రయాగానికి అర్వావసుణ్ని రుత్విజుడుగా పిలుస్తాడు - భార

బృహద్రథుడు : 1 ఉపరిచర వసువు కొడుకు - భార 2 రాజు కొడుక్కి రాజ్యమప్పగించి తాను తపస్సుకు వెళ్తాడు ఒకరోజు శాకాయన ముని కనబడి వరం కోరుకోమంటాడు నిత్యస త్యమైందేదో చెప్పి ఆధ్యాత్మిక జ్ఞానాన్నివ్వమని కోరతాడు ముని వాటిని అనుగ్రహిస్తాడు - మైత్రీ ఉపనిషత్ 3 అంగదేశపు రాజు

జయద్రధుడి కొడుకు. విశ్వజిత్తు తండ్రి. - అగ్ని./భార. 4. పూరువంశపు రాజు. గిరిక ఏడుగురు కొడుకుల్లో ఒకడు. కుశాగ్రు డితడి కొడుకు. - అగ్ని. 5. ఒక అగ్ని. వశిష్ఠుడి కొడుకు. ప్రణీతి ఇతడి కొడుకు. - భార. 6. కృత కొడుకైన వసువు పుత్రుడు. 7. మగధరాజు జరాసంధుడి తండ్రి. సంతానంకోసం కౌశికుణ్ని ప్రార్థిస్తే ఒక మామిడిపండిచ్చి దీన్ని తింటే కొడుకులు పుడ్తారని చెప్తాడు. ఇతడు దాన్ని రెండుగా చీల్చి భార్యలకిస్తాడు. వారికి సగం శరీరమున్న వాడే పుడ్తాడు. వారు భయపడి పారవేస్తారు. జర అనే రాక్షసి ఆ రెండు భాగాలనూ కలపగానే శిశువు రూపు కడ్తాడు. అలా అతికినవాడు జరాసంధు డయినాడు. ఈ బాలుణ్ని జర రాజు కిస్తుంది. - భార. 8. పురంజయుడి తండ్రి. - భాగ. 9. శతధన్వుడి కొడుకు. శుంగు డితణ్ని వధిస్తాడు. - భాగ. 10. నిమి కొడుకు. ఇతడి కొడుకు సుదాసుడు. - భాగ.

బృహద్రతుడు : సింహళదేశపురాజు. పద్మావతి తండ్రి. కూతుర్ని కల్కి కిచ్చి వివాహం చేస్తాడు. - కల్కి.

బృహద్బాలిక : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

బృహద్బ్రహ్మ : చూ. బృహత్కీర్తి.

బృహద్భానువు : అగ్ని. వేదవేదాంగాల్లో మంచి జ్ఞానమున్న మరోమునికి కూడా ఈ పేరుంది. - భార.

బృహద్భాస : సూర్యసుత. భాను వనే అగ్ని భార్య. - భార.

బృహద్భాసుడు : చూ. బృహత్కీర్తి.

బృహద్వతి : భారతదేశంలోని నది. పురాణ ప్రసిద్ధమైంది. - భార.

బృహద్విషుడు : భారతవంశంలోని రాజు. - భాగ

బృహన్నల : విరాటనగరంలో అర్జునుడు పెట్టుకొన్న పేరు. - భార.

బృహన్మనసుడు : 1. ముని. సుమన, అంగిరసులకు పుట్టిన ఏడుగురు కొడుకుల్లో ఒకడు. - భార. 2. చూ. బృహత్కీర్తి.

బృహన్మేదసుడు : యాదవ రాజు. వపుష్మంతుడి కొడుకు. శ్రీదేవుడి తండ్రి. - కూర్మపురాణం.

బృహస్పతి : 1. రుషి. ముఖ్యప్రాణదృష్టితో ఉద్గీథ ప్రణవోపాసన చేశాడు. కాబట్టి ముఖ్య ప్రాణాన్ని బృహస్పతి రూపంగా తలుస్తారు. - ఛాన్దో.ఉ. 2. అంగిరసుడి కొడుకు. అందువల్ల ఆంగిరసుడనీ పిలుస్తారు. దేవతల గురువు. కాబట్టి గురుడు అంటారు. ఉతథ్యుడు, సంవర్తనుడు ఇతడి సోదరులు. భార్య తార. కొడుకు శంయుడు. శివుడు భస్మం చేసిన ఇంద్రుణ్ని జీవించనిమ్మని ప్రార్థించాడు కాబట్టి ఇతడికి జీవుడనే పేరు వచ్చింది. ఇతడు సోదరుడి భార్య మమతను కామించి ఆమె వద్దన్నా బలాత్కరిస్తాడు. ఆమె గర్భంలోని శిశువు బృహస్పతిని నిందిస్తుంది. ఇతడది గుడ్డిదయ్యేట్టు శపిస్తాడు. ఆ శిశువు బృహస్పతి వీర్యాన్ని బైటకు తంతాడు. అదే భరద్వాజుడుగా మారుతుంది. ఇతడొకసారి శుక్రుడిరూపంలో వెళ్లి రాక్షసుల రహస్యాలు తెలుసుకుంటాడు. - మత్స్య. తనకూతురు సులేఖను బలాత్కరించబోయిన రావణుణ్ని రాముడిచేతిలో మరణించమని శపిస్తాడు. - కంబరామా. హనుమంతుణ్ని తన శిష్యుడిగా స్వీకరించడు. అందువల్ల హనుమంతుడు సూర్య శిష్యుడవుతాడు. - ఉత్తర.రామా. శుకుడి గురువు. - దే.భా. భరద్వాజుడికి ఆగ్నేయాస్త్రమిస్తాడు. - భార. జలదేవతలను శపిస్తాడు. - భార.

బృహద్బలుడు : 1. కోసల దేశపురాజు. ధర్మరాజుకు రాజసూయ యాగం చేసేటప్పుడు పద్నాలుగువేల గుర్రాలనిస్తాడు. యుద్ధంలో కౌర

వుల పక్షాన పోరాడి అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భాగ. 2. గాంధారరాజు సుబలుడి కొడుకు. - భార. 3. యాదవ రాజు. వసుదేవుడి తమ్ముడు దేవభాగుడి కొడుకు. - భాగ.

బృహంతుడు : 1. ఉలూకదేశపు రాజు. ధర్మరాజు అశ్వమేధయాగం చేస్తాడు. అర్జునుడు యాగాశ్వం వెంట వెళ్తుంటే బృహంతుడు ఎదుర్కొంటాడు. అర్జును డితణ్ణి ఓడిస్తాడు. యుద్ధంలో పాండవుల పక్షాన పోరి దుశ్శాసనుడి చేతుల్లో మరణిస్తాడు. - భార. 2. కౌరవులపక్షాన పోరిన యోధుడు. క్షేమధూర్తి సోదరుడు. సాత్యకితో పోరాడి మరణిస్తాడు. - భార.

బేతాళుడు : పిశాచాధిపతి. శ్మశానాల్లో ఉంటాడు. పూర్వజన్మలో పుష్పదంతుడనే వాడు. చూ. పుష్పదంతుడు.

బోధన : రామగిరికి తూర్పున ఉండే కొండ.

బోధం : ఒక స్థలం. - భార.

బోధాయనుడు : గురుపరంపరలోని వాడు. చూ. గురుపరంపర.

బోధిసత్త్వుడు : మంచి ప్రవర్తన కలిగిన భర్త. ఇతడో వైశ్యుడి కొడుకు. బాల్యం ముగుస్తున్నప్పుడు తల్లి మరణిస్తుంది. తండ్రి తాను వేరే పెళ్ళి చేసుకొని కొడుక్కూ కూడా పెళ్ళి చేసి ఇంటినుంచి వెళ్ళగొడతాడు. ఇతడు భార్యతో ఏడురోజులపాటు ఎడారుల్లో తిరిగి చివరకు ఒక అడవి చేరుకుంటాడు. అక్కడ కాళ్ళూచేతులూ తెగిన మనిషి నదిలో మునిగిపోవడం చూసి రక్షించి ఉపచారాలు చేస్తుంటాడు. ఇతడి భార్య ఆ కాళ్ళుచేతులు లేనివాడి ప్రేమలో పడి భర్తను చంపాలనుకొని బావిలోకి తోస్తుంది. కాని ఇతడు బైటపడి ఒక నగరం చేరుకొని రాజవుతాడు. ఈమె ఒకసారి ఆ నగరానికి వస్తుంది. కానీ ఇత డామెను ఊరినుంచి వెళ్ళగొడ్తాడు. - కథాసరి.

బోధుడు : 1. విశాల అనే గ్రామంలోని బ్రాహ్మణుడు. ఇతడి భార్య ప్రసవించిన శిశువును ఒక పిల్లి తీసికొని వెళ్ళి ఆ స్థానంలో విక్రాంతుడనే శిశువును పెడుతుంది. బోధుడితడికి చైత్రుడని పేరు పెడతాడు. - మార్క. 2. రాజు. జరాసంధుడికి భయపడి బంధువులతో కలసి దక్షిణ భారతదేశంవైపు వస్తాడు. - భార.

బోధ్యుడు : పైలుడి శిష్యుడైన బాష్కలుడి శిష్యుడు. ఋగ్వేద సంహితను ఉపదేశం పొందాడు. ఇతడికి, నహుషుడికి తాత్త్విక చర్చలు, వాదోపవాదాలు జరిగాయి. బోధ్యుడు చెప్పింది సంగ్రహంగా ఇది: "నేనాచరించిగాని ఇతరులకు చెప్పను. నేనెవరికీ గురువును కాదు. జగత్తే నాగురువు." యయాతికి తత్త్వోపదేశం చేస్తాడు. - భాగ.

బౌద్ధాయనుడు : బోధకుడు. కల్పసూత్రాలు చెప్పినట్లు ప్రవర్తించిన ఆచార్యుడు.

బౌద్ధులు : బౌద్ధ మతావలంబకులు. స్థాపకుడు గౌతముడు. సత్య, శీల, శమ, దమాది గుణాల్ని విశేషంగా బోధిస్తారు. వేద పురాణాల్ని విశ్వసించరు. వర్ణాశ్రమ భేదాలు ఒప్పుకోరు. నిరీశ్వరవాదులు.

బ్రధ్నాశ్వుడు : రాజు. అగస్త్యు డొకసారి ధన మడగడానికి ఇతడి దగ్గరికి వెళ్తాడు. చూ. అగస్త్యుడు.

బ్రహ్మ : 1. త్రిమూర్తులలో ఒకడు. సృష్టికర్త. నివాసం సత్యలోకం. విష్ణువు నాభినుంచి పుట్టాడు. వాల్మీకికి రామాయణం రాయమని చెప్తాడు. రావణుడి కనేకవరా లిస్తాడు. శివు డితడి తలల్లో ఒకదాన్ని ఖండిస్తాడు. అదే శివుడి కపాలమైంది. హిమవంతుడి కూతురు 'కుటిల' ను నీరుగా మారమని శపిస్తాడు. పార్వతికి నలుపురంగు పోయి బంగారురంగు వచ్చేట్లు వరమిస్తాడు. తన భార్య స్వరాదేవి శాపంవల్ల కుకుద్మతి నదిగా మారతాడు. - పద్మ.పు శివుణ్ణి దురాశతో పెద్ద కోరికలు కోరినందువల్ల

అతడు. బ్రహ్మకు పూజార్హత లేదని శపిస్తాడు. – కథాసరి.

మహామేరు పర్వతం మీద ఇతడి నివాసస్థానముంది. ఇతడి వాహనం హంస. బ్రహ్మత్వం అనేది ఒక పదవి. బ్రహ్మలు తొమ్మిదిమంది. వాలఖిల్యులు బ్రహ్మ కొడుకులే. – బ్ర.వై. ఇతడివల్లే కర్కటి అనే రాక్షసి విషూచికగా మారుతుంది. 2. జగదాత్మను బ్రహ్మ అంటారు. దీన్ని అంతిమ సత్యంగా భావిస్తారు. గుణరహితమైంది. ఇంద్రియ జ్ఞానాతీతమైనది. దీన్ని పొందడానికి మార్గాలు అతీంద్రియ జ్ఞానం, సాధనలు.

బ్రహ్మకల్పం : సృష్టిలో ఒక కాలం. మధుకైటభుల మెదడు నుంచి భూమి ఏర్పడి సృష్టి జరిగిన కాలం. ఇతర కల్పాలు పద్మ కల్పం, వరాహ కల్పం. – బ్ర.వై.

బ్రహ్మకైవర్తం : ఒక పురాణం. వశిష్ఠ ప్రోక్తం. (స్రష్ట) సృష్టి వివరణ, విష్ణు ధర్మాలు దీంట్లో చెప్పారు.

బ్రహ్మచర్యం : జీవితాన్ని ఆదర్శవంతంగా గడపడానికి ఉపయోగపడే నాలుగు విధానాల్లో/దశల్లో మొదటిది. బ్రహ్మచర్యంలో ఈ నియమాలు పాటించాలి: సూర్యోదయం కన్నా ముందరే స్నానం చేసి సంధ్యావందనం చెయ్యాలి. తేనె, మాంసం మొదలైనవి స్వీకరించకూడదు. ఒంటరిగానే పడుకోవాలి. వేదాల్ని, యాగాల్ని నమ్మేవారి ఇంటినుంచే భిక్ష స్వీకరించాలి. వరుసగా ఏడురోజులు బ్రహ్మచారి నియమాల్ని పాటించకపోతే అతడి బ్రహ్మచర్యవ్రతం భంగమైన ట్లవుతుంది.

బ్రహ్మచారి : 1. ప్రధ, కశ్యపుల కొడుకు. దేవగంధర్వుడు. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొన్నాడు. – భార. 2. చూ. బ్రహ్మచర్యం.

బ్రహ్మజిత్తు : కాలనేమి కొడుకు. – బ్రహ్మ.

బ్రహ్మతీర్థం : బ్రహ్మ ఐదో ముఖాన్ని శివుడు ఖండించి నపు డది పడ్డ ప్రదేశం. – బ్రహ్మ. శూద్రు డిక్కడ స్నానం చేస్తే బ్రాహ్మణు డవుతాడు. – భార.

బ్రహ్మతుంగం : ఒక పర్వతం. శ్రీకృష్ణార్జును లిద్దరూ కలిసి శివుడి దగ్గరకు వెళ్తున్నట్లు అర్జునుడు కలగన్నప్పుడు దారిలో దీన్ని చూస్తాడు. – భార.

బ్రహ్మదత్తుడు : 1. అనఘుడనే రాజు కొడుకు. ఇతడి కన్ని పక్షుల స్వరాలు, వాటి భాషలు తెలుసు. పూర్వం ఇతడు కౌశికుడనే బ్రాహ్మణుడి కొడుకు. అప్పు డితడి పేరు పితృవర్తి. గర్గుడి శిష్యుడు. తోటివారితో కలిసి శ్రాద్ధం పేరుతో ఆవును చంపి తింటాడు. దానివల్ల వ్యాధుడిగా పుట్టి, తర్వాత చక్రవాకంగా, తర్వాత రాజుగా పుట్టాడు. మత్స్య. 2. ఒకరాజు. చూ. పూజని. 3. నీపుడి కొడుకు. గోదేవికి, ఇతడికి విష్వక్సేనుడు పుడతాడు. – భాగ. 4. రాజు. గౌతము డితడి ఇంట్లో ఉన్నప్పుడు అన్నంలో మాంసం వస్తుంది. అందుకని గద్దగా పుట్టమని శపించి శ్రీరామస్పర్శ వల్ల నిజరూపం వస్తుందంటాడు. – ఉ.రా. 5. సాల్వదేశాధిపతి. ఇతడికి ఇద్దరు భార్యలు. శివానుగ్రహంవల్ల ఇతడికి హంసడిభకులు పుడ్తారు. – ఉ.హరి. 6. చూళి, సోమదల కొడుకు. కాంపిల్య దేశానికి రాజవుతాడు. కుశనాభుడు తన వందమంది కూతుళ్ళనూ ఇతడికిచ్చి పెండ్లి చేస్తాడు. ఇతడి స్పర్శవల్ల వారి వికృతరూపాలు పోయాయి. – రామా.

బ్రహ్మదేవుడు : 1. సృష్టికర్త. త్రిమూర్తులలో ఒకడు. 2. కురుక్షేత్రంలో పాండవుల పక్షాన పోరిన యోధుడు. – భార.

బ్రహ్మధన : శండుడనే కపి కూతురు. బ్రహ్మ.

బ్రహ్మపుత్ర : హరివర్షంలోని నది. బ్రహ్మ శాంతనవుడనే ముని భార్యను కామిస్తాడు.

ఆమె తిరస్కరిస్తుంది. ఇతడు తన రేతస్సును ఆశ్రమం ముందర వదిలి వెళ్తాడు. ముని ఇది విని ఆ రేతస్సును తాను గ్రహించి భార్యవల్ల ఒక శిశువును పొంది దాన్ని పర్వతాలమధ్య పెంచుతాడు. అదే బ్రహ్మపుత్ర. తల్లిని చంపిన పరశురాము డిందులో స్నానం చేసి తన పాతకం పోగొట్టుకుంటాడు. - కాళికా.

బ్రహ్మపురాణం/బ్రాహ్మపురాణం : ఇరవై అయిదువేల శ్లోకాలున్న గ్రంథం. బ్రహ్మ మరీచికి బోధించాడు. వైశాఖమాసంలో పౌర్ణమి రోజున ఈ గ్రంథాన్ని, గోవును, జలాన్ని బ్రాహ్మణుడికి దానమిస్తే స్వర్గం వస్తుంది. - అగ్ని.

బ్రహ్మపురి : బ్రహ్మ నివాసస్థలం. ఇది మేరు శిఖరం మీద ఉంది. వైశాల్యం పధ్నాలుగువేల యోజనాలు. - విష్ణు.

బ్రహ్మప్రళయం : ముప్పైఆరులక్షల మానవ సంవత్సరాలు ఒక చతుర్యుగం. అంటే పన్నెండు వేల దేవవర్షాలు. డెబ్బైఒక్క చతుర్యుగాలు ఒక మన్వంతరం. పధ్నాలుగు మన్వంతరాలు ఒక కల్పం. ఈ కల్పం బ్రహ్మకు ఒక పగలు. రెండు కల్పాలు ఒక రోజు. ఇట్లాంటివి 360 రోజులు ఒక బ్రహ్మవర్షం. నూటఇరవై బ్రహ్మవర్షాల తర్వాత బ్రహ్మ ప్రళయం వస్తుంది.

బ్రహ్మబలి : దేవదర్శుడివల్ల అథర్వవేదాన్ని ఉపదేశం పొందాడు. - భాగ.

బ్రహ్మం : చూ. త్రిమూర్తులు.

బ్రహ్మమేధ్య : ఒక నది. - భార.

బ్రహ్మయజ్ఞం : బ్రాహ్మణులే చెయ్యాల్సిన యజ్ఞం. నోటిని మూడుసార్లు పుక్కిలించి రెండు సార్లు కరుక్కొని, ఒకసారి మొహం కరుక్కొని నీళ్ళు నెత్తిన చల్లుకొని "నేను బ్రహ్మయజ్ఞం చేస్తున్నాను" అని దీన్ని మొదలెట్టాలి. - దే.భా.

బ్రహ్మయోని : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడస్నానం చేస్తే బ్రహ్మలోకం సిద్ధిస్తుంది. - భార.

బ్రహ్మర్షిదేశం : కురుక్షేత్ర, మత్స్య, పాంచాల, శూరసేన దేశాలను బ్రహ్మర్షిదేశం అంటారు.

బ్రహ్మవిద్య : దేవుడనే మనువు కొడుకైన ప్రజాపతి భార్య. ఈమె కొడుకు ధ్రువుడు. -భార.

బ్రహ్మవేధ్య : ఒక నది. - భార.

బ్రహ్మవైవర్త పురాణం : అష్టాదశ పురాణాల్లో ఒకటి. సావర్ణి మనువు దీన్ని నారదుడికి చెప్తాడు. రథంధరుడి కథ దీని ఇతివృత్తం. దీంట్లో పద్దెనిమిది వేల శ్లోకాలున్నాయి. - అగ్ని.

బ్రహ్మశాల : ఒక పవిత్రస్థలం. దీని దర్శన మాత్రం చేతనే స్వర్గం వస్తుంది.

బ్రహ్మ శిరం : ఒక అస్త్రం. దీని ప్రయోగాన్ని మొదట అగస్త్య అగ్నివేశుడికి నేర్పిస్తాడు. దాన్నే ద్రోణుడు అర్జునుడికి నేర్పిస్తాడు. అశ్వత్థామ దీన్ని ప్రయోగించి ఉత్తర గర్భంలోని శిశువుకి హాని కలగజేస్తాడు. - భార.

బ్రహ్మశిరస్సు : చూ. బ్రహ్మాస్త్రం.

బ్రహ్మసరస్సు : ధర్మారణ్యంలోని పవిత్ర స్థలం. ఒకరాత్రి ఇక్కడ ఉపవాసం ఉంటే బ్రహ్మలోకానికి వెళ్తారు. బ్రహ్మ స్వయంగా పాతిన కొయ్య ఇక్కడుంది. దీనిచుట్టూ ప్రదక్షిణం చేస్తే వాజపేయయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. గయలో కూడా ఈపేరుతోనే ఇంకో పుణ్యస్థలముంది. - భార.

బ్రహ్మసావర్ణి : పదోమనువు. సుధామనులు, విశుద్ధులు దేవతలు. ఇంద్రుడు, శాంతి, హవిష్మానుడు మొదలైన వారు సప్తర్షులు. - విష్ణు.

బ్రహ్మస్థానం : పవిత్రస్థలం. దీన్ని దర్శించిన వారికి అశ్వమేధయాగ ఫలం వస్తుంది. - భార.

బ్రహ్మసూత్రం : వ్యాసుడు చేసిన/రచించిన బ్రహ్మమీమాంస. స్రష్ట సృష్టి సంబంధాన్ని తెలుపుతుంది.

బ్రహ్మహత్య : ఒక పాతకం. వృత్రుణ్ని చంపడం వల్ల ఇంద్రుడికి వచ్చింది. ఇంద్రుడి ప్రార్థన వల్ల బ్రహ్మ దీన్ని జలానికి, వృక్షాలకు, అగ్నికి, స్త్రీలకు పంచుతాడు. - భార. పన్నెండేళ్ళు అడవిలో ఉండిగాని, శివశిరోధ్వజాన్ని నెత్తిన పెట్టుకొని అడుక్కోవడం వల్లగాని, మూడుసార్లు అగ్నిలోకి దూకిగాని, అశ్వమేధాది యాగాలు చేసిగాని, తన ధనమంతా వేదపండితులకిచ్చిగాని దీన్ని నివారించుకోవచ్చు. - అగ్ని.

బ్రహ్మాంజలి : గురువుకు శిష్యుడు నమస్కరించే విధానాన్ని బ్రహ్మాంజలి అంటారు. - మనుస్మృతి.

బ్రహ్మాండపురాణం : అష్టాదశ పురాణాల్లో ఒకటి. బ్రహ్మాండం గొప్పతనం గురించి బ్రహ్మ చెప్పింది దీంట్లో ఉంటుంది. - అగ్ని.

బ్రహ్మాండం : విశ్వావిర్భావానికి మూలమైంది. లోకాలన్నీ దీన్లోనే ఉన్నాయి. - దే.భా.

బ్రహ్మోదుంబరం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇది బ్రహ్మ కనుకూలమైన, ఇష్టమైన ప్రదేశం.

బ్రహ్మావర్తం : కురుక్షేత్రంలోని పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే బ్రహ్మలోకం వస్తుంది. మనుస్మృతిలో దీని ప్రస్తావన ఉంది. సరస్వతి, దృషద్వతి నదులమధ్య ఉన్న భూభాగాన్ని బ్రహ్మావర్తం అంటారు. - భార.

బ్రహ్మాస్త్రం : దీన్నే బ్రహ్మశిరోస్త్రమనీ అంటారు. దీన్ని శివుడు అగస్త్యుడి కిస్తాడు. తర్వాత అగస్త్యుడు అగ్నివేశుడికి, అతడు ద్రోణుడికి ఇస్తారు. ద్రోణుడు అర్జునుడికిస్తూ - మానవేతరుడైన శత్రువు వస్తేనే ఉపయోగించమని, అక్రమంగా ఉపయోగిస్తే మూడులోకాలూ నాశనమౌతాయని చెప్తాడు. - భార.

బ్రాహ్మణం : వేదవిభాగం. సంహితలు, బ్రాహ్మణాలు వేద విభాగాలు/శాఖలు. ఆరణ్యకాలనేవి బ్రాహ్మణాలకు అనుబంధాలు. ఉపనిషత్తులు ఆరణ్యకాల అనుబంధాలు. వీటన్నిటినీ కలిపి వేదసాహిత్య మంటారు. బ్రాహ్మణాలు యజ్ఞాలకు సంబంధించిన మంత్రతంత్రాలను గురించి చెబుతాయి.

బ్రాహ్మం : ఒక పురాణం. దీంట్లో బ్రహ్మ మరీచ్యాదులకు చెప్పిన బ్రహ్మకల్ప విషయాలున్నాయి.

బ్రాహ్మముహూర్తం : సూర్యోదయానికి ముందున్న నలభైఎనిమిది నిమిషాల కాలాన్ని బ్రాహ్మముహూర్త మంటారు. ఈసమయంలో ప్రార్థనల్లో, ధ్యానంలో ఉండాలి. - భార.

బ్రాహ్మహుతం : యజ్ఞం. అయిదు రకాల యజ్ఞాలు ఉన్నాయి. అవి అహుత, హుత, ప్రహుత, బ్రాహ్మహుత, ప్రాశితలు. అహుత బ్రహ్మకు, హుత దేవతలకు, ప్రహుత భూతాలకు, బ్రాహ్మహుతం మానవులకు, ప్రాశిత పితృదేవతలకు సంబంధించిన యజ్ఞాలు. - మనుస్మృతి.



భక్షకుడు : శూద్రుడు. పాపి అయినా తులసితీర్థం తాగి ముక్తి పొందుతాడు. పూర్వజన్మలో రాజు. ఒక స్త్రీని బలాత్కరించి శూద్రుడుగా పుడతాడు. - పద్మ.పురా.

భక్తి : 1. ద్రావిడదేశంలో పుట్టిన దేవి. ఈమె కొడుకులతో సంచారంచేస్తూ వృద్ధురాలౌతుంది. కొడుకులు కూడా వృద్ధులౌతారు. వీరు గోకులంలో, బృందావనంలో అడుగు పెట్టగానే 'భక్తి'కి ముసలితనంపోయి యౌవనం వస్తుంది. కొడుకు లలానే ఉంటారు. సనకసనందుల సలహామీద నారదుడు భాగవతం చదివి వినిపిస్తే వారు కూడా యువకులౌతారు. - పద్మ.పురా. 2. ప్రేమతో, ఆరాధనతో భగవంతుణ్ని సేవించే అత్యంత సులభమైన మార్గం. భగవద్గీత ఈ మార్గాన్ని మొదటిసారిగా వైశ్యులు, శూద్రులు, స్త్రీల

కోసం ప్రతిపాదించింది. వీరు వేదాధ్యయనానికి అర్హతలేనివారు కాబట్టి వీరికోసం భక్తిమార్గం అవసరమైంది. 12వ శతాబ్దంనుంచి ఇది ఉద్యమంగా మారింది.

భగద : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

భగదత్తుడు : నరకాసురుడి కొడుకు. ప్రాగ్జ్యోతిషం ఇతడి రాజధాని. పాండురాజు భక్తుడు. యుద్ధంలో దుర్యోధనుడి పక్షాన పోరాడతాడు. తన తండ్రి ఇచ్చిన వైష్ణవాస్త్రాన్ని అర్జునుడి మీద ప్రయోగిస్తాడు. ఇతడి వాహనం సుప్రతీకం. అర్జునుడు దాన్నీ, అతణ్ణీ సంహరిస్తాడు. - భార.

భగనంద : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

భగవంతుడు : సంభర్తృత్వం, భర్తృత్వం, నేతృత్వం, గమయితృత్వం, స్రష్టృత్వం, సర్వ శరీరత్వం, సర్వ భూతాంతరాత్మత్వం, నిరస్త నిఖిలదోషత్వం, షాడ్గుణ్యపూర్ణత్వం మొదలైన గుణాలున్నవాడు భగవంతుడు.

భగవతి : భగవంతుడు, భగవతి అనే పదాలకు పరమాత్మ, ప్రకృతి అని అర్థం. ప్రకృతినే శక్తి అనీ పిలుస్తారు. - దే.భా.

భగవద్గీత : కృష్ణార్జునుల మధ్య సంభాషణాత్మకంగా సాగిన పద్దెనిమిది అధ్యాయాలున్న గ్రంథం. కర్మ, జ్ఞాన, భక్తి మార్గాల్ని బోధిస్తుంది. క్రీ॥పూ॥ 100 - క్రీ॥శ॥200 మధ్య వచ్చిన గ్రంథం.

భగిని : స్త్రీనుద్దేశించి చెప్పే పదం. ఇతరుల భార్యలను, బంధువులు కాని వారిని భవతి/సుభగే/భగినీ అని పిలవాలి.-మనుస్మృతి.

భగీరథుడు : అంశుమంతుడి కొడుకు. తన పూర్వులైన సగరపుత్రుల్ని ఉద్ధరించాలని బ్రహ్మనారాధిస్తాడు. తర్వాత గంగను ప్రార్థిస్తాడు. ఈమె భూలోకానికి రావడానికి శివుణ్ణి గురించి తపస్సుచేసి ఒప్పిస్తాడు. మధ్యలో జహ్నుడు గంగనంతా తాగడంతో అతణ్ణి ప్రార్థించి గంగను విడిపించి సగరపుత్రులు స్వర్గం పొందేట్లు చేస్తాడు. ఇతడి కొడుకులు నాభాగుడు, శ్రుతుడు. భాగ./బ్రహ్మ.

భగుడు : 1. సౌభాగ్య, సౌఖ్యాలకు అధిపతి. ఋగ్వేదంలోని ఆరుగురు ఆదిత్యుల్లో ఇతడొకడు. - ఋగ్వేదం. 2. అదితి, కశ్యపుల సంతానమైన ద్వాదశాదిత్యుల్లో ఒకడు. వీళ్ళను తుషితులంటారు. భార్య సిద్ధి. మహిమాన, విభు, ప్రభులు కొడుకులు. సువ్రత, వరారోహ, ఆశిసులు కూతుళ్లు. - భార.

భగోళం : సూర్యుడు. ఇతడు ద్వాదశ రాశులలో చేసే షష్ఠాంశ సంచారం పొందిన సమయాన్ని ఋతువని, అర్ధాంశ సంచారంలో రాశిషట్కభోగాన్నిపొందినకాలం అయన మని చెప్తారు.

భగ్నరథుడు : చిత్రరథుడి పేరు. చూ చిత్రరథుడు.

భంగకారుడు : 1. అవీక్షిత్తు కొడుకు. - భార. 2. యదువంశ రాజు. భార.

భంగం : తక్షకుడి వంశంలోని సర్పం. సర్ప యాగంలో మరణిస్తుంది. - భార.

భంగాశ్వనుడు : రాజు. ఇతడు స్త్రీగా మారతాడు. చూ. ఇంద్రుడు.

భంగాసురి : ఋతుపర్ణుడి పేరు.

భంగాస్వనుడు : ఒకరాజు. కొడుకులకోసం యాగం చేస్తే వందమంది పుడతారు. వేటకెళ్ళి ఇంద్రుడి మాయవల్ల దూరంగా పోయి దాహమై ఒక కొలనులో దిగి స్త్రీగా మారి బైటకు వస్తాడు. స్త్రీగాకూడా పిల్లల్ని కని రాజ్యానికి పంపిస్తాడు. ఇంద్రుడు వారిమధ్య వైరం కల్పించి వారందరూ మరణించేట్లు చేస్తాడు. ఈమె ఇంద్రుడిని శరణు వేడుతుంది. అందర్నీ బతికించి పురుషత్వం కూడా ఇస్తానంటాడు. సురతంలో సుఖం స్త్రీకే ఎక్కువ కాబట్టి ఆమె

పురుషత్వాన్ని కోరుకోదు. - భార.

భజమానుడు : 1. సాత్వతుడి కొడుకు. యాదవరాజు. సృంజయుడి కూతుళ్లు బాహ్యక, ఉపబాహ్యకల్ని వివాహమాడతాడు. నిమ్రోచి, కంకణుడు, వృష్ణి, శతజిత్తు, సహస్రజిత్తు, అయుతజిత్తు ఇతడి కొడుకులు. - భాగ. 2. అంధకుడి కొడుకు.

భజి : సాత్వతుడి కొడుకు.

భజ్యుడు : వ్యాసుడి శిష్యులలో ఒకడు. బాష్కలి దగ్గర వాలఖిల్య సంహిత నేర్చుకున్నారు. - భాగ.

భట్టి : చంద్రగుప్తుడనే బ్రాహ్మణుడు ధనగుప్తుడనే భాండాగారాధీశ్వరుడి కూతురు సుమతిని వివాహమాడతాడు. వీరికొడుకే భట్టి. చంద్రగుప్తుడికి ఇతర భార్యల్లో పుట్టిన కొడుకులు విక్రమార్కుడు, వరరుచి, భర్తృహరి. - విక్ర.చ.

భద్ర : 1. శ్రుతకీర్తి కూతురు. కృష్ణుడి భార్య. - భాగ 2. వ్యుషితాశ్వుడనే రాజు భార్య. వీరికి సంతానం కలగకముందే రాజు మరణిస్తాడు. దానికోసం ఈమె భర్త శవంపై పడి ఏడుస్తుంటే "నువ్వు రుతుమతివైన 8, 14 రోజుల్లో భర్తను తల్చుకో; సంతానం కలుగుతుందని" అశరీరవాణి చెప్తుంది. ఆమెకలాగే సంతానం కలుగుతుంది. - భార. 3. కుబేరుడి భార్యల్లో ఒకతె. - భార. 4. శ్రీకృష్ణుడి చెల్లెలు. సుభద్ర మారుపేరు. - భార. 5. విశాలదేశపు రాజుకూతురు. - భార. 6. సోముడి కూతురు. ఉతథ్యుడి కోసం తపస్సుచేసి అతణ్నే పొందుతుంది. వరుణుడు ఈమెను కామించి తీసుకపోతాడు. కానీ ఉతథ్యుడు నీరు మొత్తం తాగి ఆమెను రక్షించుకొంటాడు. 7. వసుదేవుడి భార్య. 8. కాశీరాజు కూతురు. - బ్రహ్మాండ. 9. అగ్నీధ్రుడి భార్య. కురువు కూతురు. - భాగ.

భద్రకర్ముడు : శుక్రపుత్రుడు. దైత్య గురువు.

భద్రకర్ణేశ్వరం : పవిత్రస్థలం. దీన్ని దర్శించిన వారి కెప్పటికీ దురదృష్టం పట్టదు. - భార.

భద్రకారుడు : భారతదేశపు రాజు. జరాసంధుడికి భయపడి దేశాన్ని వదిలి పారిపోతాడు. - భార.

భద్రకాళి : పార్వతి అవతారం. శ్రీకృష్ణుడి స్థానంలో ఉంచినా (కంసుడి చేతిలో మరణించకుండా) తప్పించుకుంది ఈమే. - అగ్ని. లంకాలక్ష్మి కూడా ఈమె అవతారమే.

భద్రకుడు : 1. వసుమిత్రుడనే రాజు కొడుకు. ఇతడి కొడుకు పుళిందుడు. - భాగ. 2. అంగదేశపు రాజు. - అగ్ని. 3. వెలికి గురయిన బ్రాహ్మణుడు. ప్రయాగలో మూడురోజులు మాఘస్నానం చెయ్యడంవల్ల పవిత్రుడయ్యాడు. - పద్మ.పు.

భద్రచారువు : ప్రద్యుమ్నుడి కొడుకు. భాగ.

భద్రతనుడు : నీతిలేని బ్రాహ్మణుడు. దంతుడ సలహాప్రకారం విష్ణువును పూజించి మోక్షం పొందుతాడు. - పద్మ.పు.

భద్రతుంగం : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే బ్రహ్మలోకానికి వెళ్తారు. - భార.

భద్రదేహుడు : రాజు. దేవకీవసుదేవుల కొడుకు. - విష్ణు.

భద్రబాహువు : పూరువంశపు రాజు. - భాగ.

భద్రం : 1. చూ. భద్రకాళి. 2. కక్షీమంతుడి కూతురు. వ్యుషితాశ్వుణ్నే వివాహమాడుతుంది. భర్త మరణానంతరం అతడి ఆశీర్వచనం వల్ల ఆరుగురు కొడుకుల్ని కంటుంది. - భార. 3. కుబేరుడి భార్యల్లో ఒకతె. ఒకసారి ద్రౌపదికీమెను గురించి కుంతి చెబుతుంది. - భార. 4. సుభద్రను (శ్రీకృష్ణుడి చెల్లెలు) ఇలా కూడా పిలుస్తారు. - భార. 5. విశాలరాజు కూతురు. 6. సోముడి కూతురు. ఉతథ్యుడు భర్తగా

లభించడానికి తపస్సు చేస్తుంది. వరుణుడు ఈమెను అపహరిస్తాడు. ఉతథ్యుడు సముద్రజలాన్నంతా తాగి వరుణుణ్నీ క్షమించి భద్రను తెచ్చుకుంటాడు. - భార. 7. వసుదేవుడి నలుగురు భార్యల్లో ఒకతె. సహగమనం చేస్తుంది. - భార. 8. కాశీరాజు కూతురు. సగరుడి మనమడు ఈమెను పెండ్లి చేసుకుంటాడు. - బ్రహ్మాండ. 9. మేరువు కూతురు. అగ్నీధ్రుడి భార్య. ఈమెకు ఎనిమిదిమంది సోదరులు. - భాగ 10. చూ. విదూషక.

భద్రమత/భద్రమన : క్రోధవశ, కశ్యపుల కూతురు. - వా.రామా.

భద్రమతి : పేద బ్రాహ్మణుడు. ఇతడికి భార్యలు ఆరుగురు. కూతుళ్ళు రెండు వందలనలభైనలుగురు. - నారదపు. ఇతడికి పేదబ్రాహ్మణులకు భూమి దానం చెయ్యాలని ఉండేది. కౌశాంబి రాజుతో ఈవిషయం చెప్తాడు. అత డంగీకరిస్తాడు. దీనివల్ల ఇతడికి ముక్తి లభిస్తుంది. - స్కంద.

భద్రరథుడు : అంగదేశపు రాజు. చంపుడి పౌత్రుడు. బృహత్కర్ణుడి తండ్రి.

భద్రవటం : పార్వతీ పరమేశ్వరుల నివాసస్థలం. - భార.

భద్రశాకుడు : సుబ్రహ్మణ్యస్వామి పేరు. - భార.

భద్రశారుడు : కాశ్మీర దేశపురాజు. ఒకే కొడుకైన సుధర్ముడు నిత్యం శివపూజలో గడిపేవాడు. తండ్రి దీన్ని నివారింప ప్రయత్నించి విఫలుడయ్యాడు. పరాశరుడి సలహాప్రకారం కొడుకునలాగే వదిలేస్తాడు. - స్కాంద.

భద్రశాలం : భద్రాశ్వవర్షమనే పర్వతం మీది అరణ్యం. దీంట్లో కాలామ్రమనే వృక్షం ఉంది. దీన్ని వృద్ధచారణులు కూడా పూజిస్తారు. దీని ఆకుల రసం తాగిన స్త్రీలు నిత్యయౌవనవతులుగా ఉంటారు. - భార.

భద్రశీలుడు : గాలవుడి కొడుకు. పూర్వజన్మలో ధర్మశీలుడనే రాజు. - నార.

భద్రశ్రవసుడు : ద్వాపరయుగంలో సౌరాష్ట్రాన్ని పాలించిన రాజు. ఇతడి భార్య పుణ్యవ్రతాన్ని ఆచరించడం వల్ల సౌభాగ్యవంతురా లవుతుంది. మధ్యలో దాన్ని విస్మరించి పేదరాలై కూతురు 'శ్యామబాల' సూచన ప్రకారం మళ్ళీ దీన్ని ఆచరించి ధనవంతురా లవుతుంది. - పద్మ. పురా.

భద్రశ్రేణ్యుడు : మాహిష్మతిని రాజధానిగా చేసుకొని పరిపాలించిన హైహయరాజు. దివోదాసుతో చాలాసార్లు యుద్ధం చేస్తాడు. చూ. దివోదాసు.

భద్రసేనుడు : ఒకరాజు. ఉద్దాలకు డితణ్నీ నాశనం చెయ్యడానికి భయంకరమైన యాగం చేస్తాడు. - శతపథ బ్రాహ్మణం.

భద్రాయువు : 1. కీర్తిమాలిని భర్త. శివభక్తుడు. ఇతడికి కుష్ఠువ్యాధి ఉంది. ఇతడి పదహారో ఏట శివుడు ప్రత్యక్షమై రాజధర్మాలు తెలిపి, కొన్ని ఆయుధాలిచ్చి పన్నెండు వేల ఏనుగులిస్తాడు. - శివ. ఒకసారి తన రాజ్యంలోని బ్రాహ్మణుడి భార్యను శివుడే మారువేషంలో తీసుకెళ్తాడు. భద్రాయువు ఆ బ్రాహ్మణుడికి తన భార్యనిచ్చి బ్రాహ్మణుడి భార్యను వెదకటానికి వెళ్తాడు. శివు డితడి శౌర్యానికి మెచ్చి బ్రాహ్మణుడి భార్యను వెనక్కిస్తాడు. పూర్వజన్మలో ఇతడు 'మందర' రాజు. - స్కాంద. 2. సుమతి, వజ్రబాహుల కొడుకు. రోగంతో బాధపడే వీరిని రాజు అడవుల్లో వదిలిపెట్టి రమ్మంటాడు. వారు ఒక వైశ్యుడి పంచనచేరి బతుకుతుంటారు. ఈలోగా భద్రాయువు మరణిస్తాడు. కానీ రుషభయోగి కరుణవల్ల పునర్జన్మిస్తాడు. ఇతడోసారి వజ్రబాహువును పరరాజుల బారినుంచి రక్షిస్తాడు. ఇతడి భార్య కీర్తిమాలిని.

భద్రావతి : యౌవనాశ్వుడనే రాజు పాలించిన దేశం. - జైభా.

- కర్ణుడితణ్ని

భద్రాశ్వం : మేరుపర్వత
ధర్మరాజు దీన్ని పాలించా ుడు సార్థి
దీన్నిగురించి ధృతరాష్ట్రుడికి చెప్తా - భా

భద్రాశ్వుడు : 1. అగ్నీధ్రుడి కొడుకు. ఇతడు పాలించాడు కాబట్టే ఇతడి రాజ్యానికి భద్రాశ్వవర్షమనే పేరు వచ్చింది - విష్ణు 2. పూరువంశపు రాజు రహోవాది కొడుకు ఇతడికి పదిమంది కొడుకులు - అగ్ని

భద్రుడు : 1 అయోధ్యలో కాపురమున్న వాడు సీతను తెచ్చి ఇంట్లో పెట్టుకోవడంతో ప్రజలాక్షేపణ చేస్తున్నారన్న మాట శ్రీరాముడికి చెప్పిం దితడే - ఉరా 2 నటుడు నాట్యంతో రుషులను మెప్పించి కామరూపాన్ని వరంగా పొందాడు - హరి 3 ఇతడూ అనుభద్రుడూ రుద్రుడి అనుచరులు వీరు దితి కశ్యపులకు రాక్షసులుగా పుట్టారు - భాగ. 4. పాండవుల పక్షాన పోరిన చేదిరాజు కర్ణుడితణ్ని వధిస్తాడు - భార 5 పాతాళంలో ఉండే నాలుగేనుగుల్లో ఒకటి 6 శ్రద్ధ కొడుకు 7 కుబేరుడి మంత్రుల్లో ఒకడైన యక్షుడు గౌతముడి శాపంవల్ల సింహంగా పుడతాడు 8 ఒకరుషి ప్రమతి కొడుకు ఉపమన్యువు తండ్రి 9 కాళిందీకృష్ణుల కొడుకు - భాగ

భనందనుడు . కన్యాకుబ్జపు రాజు ఇతడు కూతురు కళావతిని వృషభానుడికిచ్చి వివాహం చేశాడు - బ్ర వై

భనందుడు నాభాగుడి కొడుకు తల్లి సుప్రభ ఈమె వైశ్యకాంత అందువల్ల నాభాగుడు కూడా వైశ్యవృత్తినే అవలంబిస్తాడు భనందు డొక రాజ్యాన్ని జయించి తన తండ్రిని పరిపాలించమంటాడు కానీ తండ్రి తిరస్కరిస్తాడు - మార్క

భయ : రాక్షసి కాల సోదరి హేతి భార్య వీరి కొడుకు విద్యుత్కేశుడు ఇతడు శాలకంటకను వివాహమాడతాడు - ఉరామా

భాగీరథి : గంగపేరు చూ గంగ.

- ౨ : సర్వశాస్త్ర పండితుడు వ్యాకరణకారుడు కోశకారుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు జయద్రథుడు అనుచరుడు ద్రౌపదిని ... ద్రథుడు ఎత్తుకొని ... సాయం చేస్తాడు అర్జును డితణ్ని వధిస్తాడు - భార 2 సనాతన విశ్వేదేవుడు - భార

భయం : అ... భార్య హింస వీరి కొడుకు అనృతుడు కూతురు నికృతి వీరికి భయ నరక, మాయ, వేదనలు పుడతారు. - అగ్ని

భయుడు · యవన రాజు ఇతడి దగ్గరకు వరుడి కోసం కాలపుత్రిని నారదుడు పంపిస్తాడు కాలపుత్రి ఇతణ్ని వరించమన్ని వేడుతుంది కానీ ఈమెను తీసుకొని తిరుగుతూ పురంజనుడి నగరానికి వచ్చి అక్కడ ఈమె నతడి కిస్తాడు - భాగ

భరణి · ఇరవైఏడు నక్షత్రాల్లో రెండోది. ఈ నక్షత్రం ఉన్న రోజున గోదానం చేస్తే పుణ్యం వస్తుంది - భార

భరతుడు : 1 శకుంతల దుష్యంతుల కొడుకు ఇతణ్ని సర్వదమను డంటారు దుష్యంతుడికి ఆకాశవాణి ఇతణ్ని భరించు అని చెప్పడంతో ఇతడు భరతు డయ్యాడు - భాగ భార్య సునంద కొడుకు భుమన్యుడు - భార 2 సూర్యవంశపు రాజైన ధ్రువసంధి కొడుకు ఇతడి కొడుకు అసితుడు - రామా 3 - రుషభుడి కొడుకు తల్లి జయంతి భార్య పంచజని సుమతి రాష్ట్రభుక్కు సుదర్శనుడు ఆవరణుడు ధూమ్రకేతువు వీరి సంతానం మూడు జన్మల తర్వాత ముక్తి పొందుతాడు ఇతడి కొడుకు సుమతి పాషండమతావలంబకు డయ్యాడు - భాగ 4 కైక దశరథుల కొడుకు భార్య మాండవి రాముణ్ని అరణ్యాలకు పంపించినందుకు తల్లిని నిందించి రాముణ్ని వెతుక్కుంటూ ...

భామమంతుడు : 1 శ్రుతాయువు తమ్ముడు భీము డితణ్ని సంహరిస్తాడు – భార 2 ... క్ష్యుడి కొడుకు ఇతడి కొడుకు శతద్యుమ్నుడు ... వంద గ్రామంలో ఉండి ... ప్రతినిధిగా రాజ్యం చేశాడు దక్షుడు పు... ఇతడి కొడుకులు చివరకు రాముడితోబాటు సరయూనదిలో మునిగి పరమపదిస్తాడు – 5 సత్యా శంయుడి కొడుకు భ... డి సోదరుడు – భార 6 ఒక ముని నాట్యశాస్త్ర కర్త సంగీతశాస్త్రం కూడా రచించాడు

భరద్వాజుడి విందు : అరణ్యానికి వెళ్ళిన శ్రీరాముణ్ని పిల్చుకురావడానికి పోయిన భరతుడు భరద్వాజుడి ఆశ్రమంలో ఉంటాడు. భరద్వాజుడు దేవతల్ని ప్రార్థించగా వారు విందు ఏర్పాటు చేస్తారు దాంట్లో దేవతాస్త్రీలే వడ్డిస్తారు అప్సరసలు నాట్యం చేస్తారు అది అపూర్వం అందుకని భరద్వాజుడి విందు అంటారు – భార

భరద్వాజుడు ... బృహస్పతి కొడుకు సోదరుడి భార్య మమతను కామించి బృహస్పతి బలాత్కరిస్తాడు "ద్వాజుడైన ఇతణ్ని నువ్వు భరించమంటే నువ్వు భరించమని" వదిన మరదులు పోట్లాడుకోవడంవల్ల ఇతడు భరద్వాజుడయ్యాడు ఇతడి కొడుకు మన్యువు – భాగ 2 సత్యాశంయుడి కొడుకు భరతుడి సోదరుడు ఇతడి భార్య వీర వీరి కొడుకు వీరుడు – భార 3 యవక్రీతుడి తండ్రి రైభ్యుడితణ్ని సంహరిస్తాడు అర్వావసుడు దేవతల్ని ప్రార్థించడంవల్ల ఇతడు తిరిగి బతుకుతాడు – భార 4 దీర్ఘతముడి మరోపేరు 5 అగ్ని పెద్దకొడుకు 6 పూర్వమన్వంతరంలో ఒక బ్రహ్మర్షి ఇతడివల్ల ఘృతాచికి శ్రుతవతి పుడుతుంది 7 సర్వశాస్త్ర పారంగతుడు ధర్మసూత్రాలనూ శ్రౌతసూత్రాలనూ రాశాడు ... చేతిరాతతో పాండులిపిలో ఉన్న పుస్తకం ... 8 ... ఆయుర్వేదాన్ని

భారద్వాజీ ... ఉపనిషత్ ... చదివి మానవుడు

భరుకచ్ఛం : ... లోని ఒక గ్రామం ఇక్కడ శూద్రులు వసించేవారు. ధర్మరాజు రాజసూయం చేస్తున్నప్పుడు వీరు బహుమానాలతో వచ్చారు – భార

భరుకుడు : సూర్యవంశపురాజు సుదేవుడి కొడుకు బాహుకుడి తండ్రి – భాగ

భరుడు : ఆర్ష్టిషేణుడి కొడుకు

భర్గం : భారతదేశంలోని గ్రామం – భార

భర్గుడు : 1 దివోదాసుడి మనమడు ప్రతర్దనుడి కొడుకు వత్సుడి సోదరుడు – అగ్ని 2 శివుడి పేరు

భర్తృస్థానం : భారతదేశంలో పవిత్రస్థలం దీన్ని దర్శించిన వాళ్ళకే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది సుబ్రహ్మణ్యస్వామి ఇక్కడే నివసించేవాడు – భార

భర్మ్యాశ్వుడు పురుజుడి కొడుకైన అర్కుడి కొడుకు

భర్మ్యాశ్వుడు : ఇతడే హర్యశ్వుడు ముద్గలుడు యవీనరుడు బృహదిషుడు కాంపిల్యుడు సృంజయుడు ఇతడి కొడుకులు

భలందనుడు : రాజు జన్మతః బ్రాహ్మణుడైనా చేసే పనులనుబట్టి వైశ్యుడయ్యాడు నాభాగుడి కొడుకు – మార్క

భల్లాటం : నివాస ప్రదేశం భీముడు దీన్ని జయిస్తాడు – భార

భల్లాటుడు : భరతుడి వంశంలోనివాడు విష్వక్సేనుడి కొడుకు బృహదశ్వుడి తండ్రి – భాగ

భల్లాణుడు : సింధు కటకదేశాల రాజు ఇతడి ఇష్టదానవ్రతాన్ని పరీక్షింపదలచి శివుడు ఇతడి ఇంటికి అతిథిగా వచ్చి వేశ్య కావాలంటాడు అతడి రాజ్యంలో వేశ్యలే లేరు చివరకు తన భార్యనే పంపిస్తాడు శివుడు సంతోషించి వరాలిస్తాడు

భల్లాదుడు : ఉదక్సేను - కర్ణుడితణ్ని వధిస్తాడు - భార

భవద : స్కందుడి అనుచరుడు - భార

భవన్మన్యుడు · పూరువంశరాజు ఇతడికి ఐదుగురు కొడుకులు - విష్ణు

భవాని : పార్వతి

భవిష్యపురాణం · మనువుకి సూర్యుడిచ్చిన సూచనలే ఈ పురాణం దీంట్లో పధ్నాలుగు వేల పుస్తకాలున్నాయి ఇవి సృష్టి కాలమాన గోదాన ఆశ్రమధర్మ లింగశాస్త్ర విషచికిత్స ఆయుర్వేదాది విషయాలను ప్రస్తావిస్తాయి - అగ్ని

భవిష్య రామాయణం : ఉత్తర రామాయణం తర్వాతి భాగం

భవుడు : 1 ఏకాదశ రుద్రులలో ఒకరు స్థాణువు కొడుకు బ్రహ్మ మనమడు - భార 2 సనాతన వైశ్వదేవుడు 3 సురభి కశ్యపుల కొడుకుల్లో ఒకరు

భవ్యుడు . 1 ధ్రువుడి కొడుకు భార్య శంభు శిష్టి భవ్యలు కొడుకులు - విష్ణు 2 రైవతమన్వంతరంలో ఒక దేవగణ సభ్యుడు - బ్రహ్మాండ 3 దక్షసావర్ణి మన్వంతరంలోని సప్తర్షుల్లో ఒకడు 4 ప్రియవ్రతుడి కొడుకు. శాకద్వీపానికి రాజు - మార్క

భస్మం : చూ దుర్జయుడు

భస్మాసురుడు : ఒక రాక్షసుడు శివుడి ఒంటి మీది భస్మంనుంచి పుట్టాడు ఎవరి తల మీద చెయ్యిపెట్టినా బూడిదయ్యేట్టు శివుడినుంచి వరం పొందుతాడు విష్ణువు మోహినీ రూపంలో వచ్చి నృత్యం చేస్తూ ఇతణ్ని ఆకర్షించి తన తలమీదే తన చెయ్యి పెట్టుకొనేట్టు చేస్తాడు భస్మాసురుడు వెంటనే బూడిదవుతాడు - శివలీలామృతం

భాగవతం : అష్టాదశ పురాణాల్లో ఒకటి దీని ప్రధానేతివృత్తం గాయత్రి చూ పురాణం

భాగీరథి : గంగపేరు చూ గంగ

[illegible] : సర్వశాస్త్ర పండితుడు వ్యాకరణకారుడు కోశకారుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు స్మృతికారుడు

భాండాయని : మహర్షి దేవలోకంలో ఉండి ఇంద్రుణ్ని పూజిస్తుంటాడు - భార

భాండీరం . పురాతనమైన అరణ్యం కృష్ణుడు ఆలమందలతో విహరించిం దిక్కడే ఇక్కడే భాండీర మనే వృక్ష ముంది శ్రీకృష్ణుడు దీనికిందే గోపబాలకుల్ని కలుసుకునేవాడు - భార

భానవి . నది చిత్రకూటంనుంచి వెళ్ళేటప్పుడు రామలక్ష్మణులు దీన్ని దాటుతారు - వా రామా

భానుకోపుడు : శూరపద్మాసురుడి కొడుకు. - స్కాంద

భానుడు : 1 సత్యభామ, కృష్ణుల కొడుకు - భాగ 2 సూర్యుడి గురువు ఆకాశపుత్రుడు - భార 3 ప్రాధా కశ్యపుల కొడుకు దేవగంధర్వుడు భార . పాంచజన్యుడనే అగ్ని కొడుకు ఇతణ్నే మనువని బృహద్భానువని అంటారు - భార 5 రాజు ద్రోణార్జున యుద్ధాన్ని ఇంద్రుడి విమానం మీదనుంచి చూస్తాడు - భార 6 యాదవుడు ప్రద్యుమ్నుడి దగ్గర ధనుర్విద్య నేర్చుకుంటాడు సహదేవుడి భార్య భానుమతి ఇతడి కూతురు - హరివంశం

భానుదత్తుడు : శకుని సోదరుడు భీముడితో పోరాడి మరణిస్తాడు - భార

భానుదేవుడు : పాంచాల దేశపు యోధుడు. కర్ణు డితణ్ని వధిస్తాడు - భార

భానుమతి : 1 కృతవీర్యుడి కూతురు అహంయాతి భార్య సార్వభౌముడి తల్లి - భార 2 దుర్యోధనుడి భార్య 3 సహదేవుడి భార్య - విష్ణు 4 అంగిరసుడి కూతురు -భార

భానుమంతుడు : 1. శ్రుతాయువు తమ్ముడు. భీము డితణ్ని సంహరిస్తాడు. - భార. 2. ఖాండిక్యుడి కొడుకు. ఇతడి కొడుకు శతద్యుమ్నుడు. - భాగ.

భానుసేనుడు : కర్ణుడి కొడుకు. భీముడితణ్ని వధిస్తాడు. - భార.

భామిని : వైశాలిరాజు అవీక్షిత్తు భార్య. వీరి కొడుకు మరుత్తు. ఈమె ఒకసారి నాగలోకం వెళ్ళింది. - మార్క.

భారతం : వ్యాసుడు రాసిన మహాకావ్యం. భరతవంశంలోని అన్నదమ్ముల మధ్యయుద్ధం దీని ప్రధాన ఇతివృత్తం. దీన్ని రాయడానికి మూడేళ్ళు పట్టింది. వ్యాసుడు దీంట్లో 8800 శ్లోకాలు రాశాడు. దీన్ని 'జయ' మంటారు. వైశంపాయనుడు దీనికి 15,200 శ్లోకాలు చేర్చి మొత్తం సంఖ్యను 24,000 కు చేర్చాడు. దీన్ని 'భారతసంహిత' అంటారు. సూతుడు దీనికింకా కొన్ని చేర్చాడు. మానవలోకంలో వైశంపాయనుడు, దేవలోకంలో నారదుడు, పితృ, రాక్షసలోకాల్లో దేవలుడు, గరుడ, గంధర్వ, యక్ష, రాక్షస లోకాల్లో శుకుడు, నాగలోకంలో సుమంతుడు దీన్ని విస్తరింపజేశారు. - భార.

భారతవర్షం/భరతవర్షం : హిమాలయాలకు దక్షిణాన ఉన్న దేశం. దీనికి పూర్వం అజనాభం అనిపేరు. ఋషభుడి కొడుకు భరతుడు పాలించడంతో 'భారతవర్ష'మని పేరు వచ్చింది. పురాణాల్లో దీన్ని జంబూద్వీపమని, ఆర్యావర్తమనీ పిలుస్తారు. - భాగ.

భారతసంహిత : మహాభారతానికింకో పేరు.

భారతి : 1. భరతుడి కూతురు. శంయుత మనమరాలు. 2. ప్రసిద్ధమైన నది. అగ్ని దీంట్లోంచే పుట్టింది. - భార.

భారద్వాజం : ఒక తీర్థం. చూ. నారీతీర్థాలు.

భారద్వాజి : భారతదేశంలోని ప్రసిద్ధమైన నది. - భార.

భారద్వాజీపుత్రుడు : వ్యాసుడి శిష్యుడు. బృహదారణ్యకోపనిషత్తులో ఇతణ్నే వాత్సీమాండవీ పుత్రుడని వ్యవహరించారు.

భారద్వాజుడు : 1. మహర్షి. అతడి కొడుకు సత్యవంతుడు దీర్ఘకాలం బతుకుతాడని ద్యుమత్సేనుణ్ని ఓదార్చిం దితడే. - భార. 2. ఉపనిషత్తుల్లో ఉన్న ఒక తెగవాడు. 3. వ్యాకరణవేత్త. ఋక్ప్రాతిశాఖ్య ప్రకారం వ్యాకరణాన్ని ఇతడు ఇంద్రుడి దగ్గర్నుంచి నేర్చుకున్నాడు.

భారు : దక్షుడి కూతురు. ఈమెను దక్షుడు విశ్వదేవతల కిస్తాడు. - హరివంశం.

భారుండం/భేరుండం : ఉత్తర కురువర్షంలోని ఒకరకం పక్షి. శవాలను ముక్కుతో కరచుకొని తీసుకొనిపోయి తింటుంది. - భార.

భార్గభూమి : భర్గుడి కొడుకు. క్షత్రవృద్ధుడి వంశంలోనివాడు. 'కాశులు' అనేవారిలో చివరివాడు. - భాగ.

భార్గవం : 1. ఉపపురాణాల్లో ఒకటి. 2. భారతదేశంలోని ఒక పట్టణం. - భార.

భార్గవుడు : 1. భృగువంశానికి చెందినవాడు. 2. పరశురాముడి మరోపేరు.

భాలుకి : 1. ఒక ఋషి. - భార. 2. పాండవులతో ద్వైతవనానికి వెళ్ళిన మహర్షి. - భార. 3. ఆచార్యుడు. లాంగలి శిష్యుడు. - వాయు.

భావనిక : మృగముకావతి అనుచరి. చూ. శ్రీదత్తుడు.

భావం : పురాణాల్లోని ప్రసిద్ధమైన అరణ్యం. ఇది వేణుమంద పర్వతం దగ్గరుంది. ఈ పర్వతం ద్వారక దగ్గరుంది. - భార.

భావయవ్యుడు : ఋగ్వేదం ప్రస్తావించిన ముని. బృహస్పతి కూతురు రోమశను వివాహమాడతాడు. రోమశ సంభోగ నిమిత్తం దగ్గరకు వస్తే అతడు నవ్వుతాడు. - ఋగ్వేదం.

భావిని : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.

భావుకుడు : సూర్యవంశపురాజు రవీయుడి కొడుకు చక్రోద్ధతుడి తండ్రి - భాగ

భావులు : దివ్య భృగులకు పుట్టిన ఒకానొక దేవగణం

భాసకర్ణుడు : రావణుడి సైనికాధికారి హనుమంతు డితణ్ని వధిస్తాడు - వా రామా

భాసి : దక్షుడి మనమరాలు తామ్ర కశ్యపుల కూతురు భాసి కొడుకులను భాసులు లంటారు దేవతల్లో వీరొక తెగవారు

భాస్కర పంతులు · ఒక బ్రాహ్మణుడు పెనుగొండ కొండవీడు మొదలైన ప్రదేశాల్లో ఉన్న కోమట్లను ఆచార్యుడిగా ఉండి కన్యకాపరమేశ్వరి చరిత్రను కన్యకాపురాణం అనే పేరుతో రచించాడు ఆమెను విష్ణువర్ధనుడనే రాజు లవమానించాడు తనను ధిక్కరించిన కోమట్లను వర్ణభ్రష్టులను చేసేవాడు

భాస్కర రామాయణం భాస్కరుడు రచించిన రామాయణం దీన్ని భాస్కరుడు ఇతడి కొడుకు మల్లికార్జునుడు శిష్యుడు కుమార రుద్రదేవుడు స్నేహితుడు అయ్యలార్యుడు కలిసి రచించారు దీన్ని రాజుకు కాక ఆతడి రౌతుకు అంకితమిస్తాడు

భాస్కరాచార్యుడు . జ్యోతిశ్శాస్త్రప్రవీణుడు భూమి గుండ్రంగా ఉంటుందని అందరికన్నా ముందు ప్రకటించిం దితడే

భాస్కరి మహర్షి భీష్ముడు అంపశయ్యమీద ఉన్నప్పుడు వచ్చిన ఋషుల్లో ఇతడుకూడా ఉన్నాడు - భార

భాస్కరుడు · అదితి కశ్యపులకు పుట్టిన ద్వాదశాదిత్యుల్లో ఒకడు - భార

భాస్వరుడు సుబ్రహ్మణ్యస్వామికి సూర్యుడిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు ఇంకొకడి పేరు సుభ్రాజుడు - భార

భాస్వరులు · గణదేవతా భేదం వీళ్ళు అరవైనాలుగుమంది

భిక్షుతాడిత · ఒక కుక్క భిక్షువు తనను కొట్టాడని శ్రీరాముడికి చెప్పుకుంటుంది భిక్షువు కూడా తనను శిక్షించమంటాడు ఏ శిక్షవెయ్యాలని రాము డాలోచిస్తుంటే కుక్కే ఇతణ్ని కాలాంజన గిరి మీదున్న దేవాలయాన్ని పాలించడానికి పంపించమంటుంది ఇది శిక్ష ఎలా లవుతుందని శ్రీరాముడంటాడు నేనక్కడే దేవ బ్రాహ్మణుల ధనమపహరించి ఈ జన్మలో ఇలా పుట్టాను కాబట్టి ఇతడికి ఇంతకన్నా శిక్షేముందంటుంది తర్వాత అది కాశీకి వెళ్ళి ప్రాణాలు విడిచి స్వర్గం చేరుకుంటుంది - ఉరా

భీమకుడు . కుండినగరపు రాజు ఇతడి కూతురే రుక్మిణి రుక్మరథుడు రుక్మబాహువు రుక్మకేశి రుక్మనేత్రుడు ఇతడి కొడుకులు - భాగ

భీమజానువు : రాజు యమసభలో ఉంటాడు - భార

భీమబలుడు/భూరిబలుడు : 1 ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార 2 పాంచజన్యుడనే రాక్షసుడినుంచి పుట్టిన ఐదుగురు వినాయకుల్లో ఒకడు వీళ్ళు దేవతల యజ్ఞాలకు విఘాతం కలిగిస్తుంటారు - భార

భీమభటుడు · ఒక గంధర్వుడు పూర్వం శీలధరుడనేవాడు శివుడి వరంవల్ల గంధర్వుడుగా మారాడు - కథాసరి

భీమరథి/భీమ · ఒక నది దీంట్లో స్నానంచేసిన వారి పాపాలు పోతాయి పండరిపురమనే పవిత్రస్థలం దీని ఒడ్డునే ఉంది - భార

భీమరథుడు 1 విశ్వామిత్రుడి వంశానికి చెందిన రాజు తండ్రి కేతుమంతుడు కొడుకు దివోదాసు దివోదాసు మొదటిపేరు ద్యుమంతుడు - భాగ 2 ధృతరాష్ట్రుడి కొడుకు యుద్ధంలో ఇతణ్ని భీముడు సంహరిస్తాడు -

భార. 3. కౌరవపక్షాన పోరిన యోధుడు. గరుడవ్యూహం మధ్యలో ఉన్నదితడే. సాళ్వుణ్ని సంహరిస్తారు. - భార.

భీమవేగుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

భీమశరుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

భీమసేనుడు : 1. జనమేజయుడి తమ్ముడు. సత్రయాగం చేసేచోటుకి కుక్క (సారమేయం) వస్తే దాన్ని కొడతారు. 'సరమ' ఈ విషయం జనమేజయుడికి చెప్పుకుంటుంది. - భార. 2. గంధర్వుడు. 'ముని' అనే దాని కొడుకు. - భార. 3. అనశ్వుడి కొడుకైన పరీక్షిత్తు కొడుకు. భార్య కుమారిక. కొడుకు ప్రతిశ్రవసుడు. - భార. 4. భీముడి పేరు.

భీమాక్షుడు : కాశి, కోసల దేశాలమీద తరచూ దాడిచేసే రాక్షసుడు. చివరకు ఈ రాజ్యాల వాళ్ళందరూ కలిసి ఇతణ్ని హతమారుస్తారు. హర్యశ్వుడి చేతిలో ఇతడు మరణిస్తాడు. - బ్ర.పు.

భీమాసురుడు : కుంభకర్ణుడి కొడుకు. లోకాలకు ఉపద్రవం కలిగిస్తుంటే శివు డితణ్ని సంహరిస్తారు.

భీముడు : 1. విదర్భరాజు. సంతానం లేకపోవడంతో దమనుడనే మునివి ప్రార్థిస్తాడు. తర్వాత ఇతడికి దముడు, దాంతుడు, దమనుడు, అనే కొడుకులు, దమయంతి అనే కూతురు పుట్టారు. - భార. 2. పాండవులలో ఒకడు. వాయుదేవుడి అనుగ్రహం వల్ల కుంతికి పుట్టినవాడు. దుర్యోధను డితణ్ని బంధించి ఒక సరస్సులో పడేస్తాడు. ఇతడికేమీ కాదు. లక్క ఇంటినుంచి పాండవుల్ని తీసుకెళ్తున్నప్పు డితణ్ని హిడింబి మోహిస్తుంది. వీరికి ఘటోత్కచుడు పుడతాడు. బకాసురుణ్ని సంహరిస్తాడు. ఇతడికి ద్రౌపదితోబాటు జలంధర అనే భార్యకూడా ఉంది. వీరి కొడుకు సర్వగుడు. ద్రౌపదికి, భీముడికి పుట్టినవాడు శ్రుతసోముడు. కాళి, భీములకు సర్వగతుడు పుడతాడు. భీముడు జరాసంధ, కిమ్మీర, జటాసుర, కీచకాదుల్ని సంహరిస్తాడు. హనుమంతు డితణ్నోసారి పరాభవిస్తాడు. ఇతడి శంఖం పౌండ్రం. ధృతరాష్ట్రుడే కౌగిట్లో చావవలసిన ఇతణ్ని శ్రీకృష్ణుడు రక్షిస్తాడు. - భార.

భీరు : పుణ్యజని, మణిభద్రుల కొడుకు.

భీషణుడు : బకుడి కొడుకు. తండ్రిని వధించాడని భీముడి మీద పగతీర్చుకోవాలనుకుంటాడు. వీరుచేసే అశ్వమేధయజ్ఞానికి ఏకచక్రపురం దగ్గర విఘాతం కలిగించాలని ప్రయత్నిస్తాడు. అర్జును డితణ్ని వధిస్తాడు. - జైభా.

భీషదుడు : భైరవుల్లో ఒకడు. చూ. భైరవులు.

భీష్మకుడు : భోజవంశంలో పుట్టాడు. విదర్భరాజు. రుక్మిణి తండ్రి. ఇతడి కైదుగురు కొడుకులు. సహదేవు డితణ్ని ఓడిస్తాడు. ఇతణ్నే హిరణ్యరోముడనీ పిలుస్తారు. - భార.

భీష్ముడు : పూర్వజన్మలో ప్రభాసుడనే వసువు. ఇతడు గంగా, శంతనుల కొడుకు. వశిష్ఠు డితడి గురువు. శంతనుడు వరించిన సత్యవతిని అతడికి తెచ్చి ఇవ్వాలని సత్యవతి తండ్రి దాశరాజు పెట్టిన నియమాలన్నీ అంగీకరించి తాను బ్రహ్మచర్యవ్రతం పూని, రాజ్యాన్ని వదిలేస్తాడు. శంతనుడితడికి స్వచ్ఛంద మరణాన్ని వరంగా ఇస్తాడు. సత్యవతి కొడుకు చిత్రాంగదుణ్ని రాజును చేస్తాడు. కాని ఇతణ్ని అదే పేరున్న గంధర్వు డొకడు సంహరిస్తాడు. ఇతడు విచిత్రవీర్యుణ్ని రాజును చేసి తాను వ్యవహారాలు చూస్తుండేవాడు. కాశీరాజు కూతుళ్ళ నెత్తుకొనివచ్చి విచిత్రవీర్యుడికిచ్చి వివాహం చేస్తాడు. పరశురాముడితో పోరాడతాడు. తర్వాత అంబిక, వ్యాసుల కొడుకు ధృతరాష్ట్రుణ్ని రాజును చేస్తాడు. చివరకు యుద్ధంలో కౌరవపక్షాన పోరాడి, తనను జయించాలంటే శిఖండి నడ్డుపెట్టుకొని యుద్ధం చేయాలని సూచిస్తాడు. కౌరవులకు

సర్వసేనాధిపతిగా పదిరోజులు యుద్ధం చేసి, చివరకు శరతల్పగతుడై ఉత్తరాయణ పుణ్య సమయందాకా వేచివుండి తనువు చాలిస్తాడు. స్వర్గానికి వెళ్ళేముందు ధర్మరాజుకు నీతిబోధ చేస్తాడు. దేవవ్రతుడన్నా ఇతడే. – భార.

భుజకేతువు : కురుక్షేత్రంలో దుర్యోధనుడి పక్షాన పోరినరాజు.

భుజంగుడు : కద్రూ కశ్యపుల కొడుకు.

భుజ్యువు : ఒక రాజర్షి. తుగ్రుడి కొడుకు. తుగ్రుడు శత్రునివారణ కోసం కొడుకును పంపిస్తాడు. ఇతడి నౌక సముద్ర మధ్యంలో తుఫానులో చిక్కుకుంటుంది. ఇత డశ్వినీదేవ తల్ని ప్రార్థిస్తాడు. వా రితణ్నే రక్షిస్తారు. – ఋగ్వేదం.

భుమన్యుడు : 1. భరతుడి కొడుకు. దుష్యం తుడి మనమడు. భరద్వాజుడి ఆశీస్సులవల్ల పుడతాడు. తల్లి సునంద. భార్య పుష్కరిణి. ఇతడికి ఆరుగురు కొడుకులున్నారు. విజయ అనే స్త్రీ వల్ల సుహోత్రుడనే కొడుకు కూడా పుడతాడు. – భార. 2. ధృతరాష్ట్రుడి కొడు కైన కురురాజు కొడుకు. 3. దేవగంధర్వుడు. అర్జునుడి జన్మోత్సవాల్లో పాల్గొంటాడు. – భార.

భువన : బృహస్పతి సోదరి. అష్టవసువులలో ఒకడైన ప్రభాసుణ్నే వివాహమాడుతుంది. – బ్రహ్మాం.పు.

భువనుడు : 1. అంపశయ్యమీద ఉన్న భీష్ముడిని దర్శించిన మహర్షులలో ఒకడు. – భార. 2. ఒక విశ్వదేవుడు. – భార.

భువనేశుడు : 1. చూ. భద్రశ్రవసుడు. 2. రాజు. తన రాజ్యంలో విష్ణుకీర్తన చేసుకొనే బ్రాహ్మణుణ్నే తనను గురించి గానం చెయ్య మంటాడు. బ్రాహ్మణుడు నిరాకరిస్తే అతణ్నే హింసిస్తాడు. ఇతడికి ఉలూక జన్మ వస్తుంది. చూ. గానబంధుడు.

భువనేశ్వరి : ఒక స్త్రీ దేవత. ఓఢ్రదేశంలో ఉంటుంది.

భుశుండం : కల్పవృక్షం మీద నివసించే కాకి. అలంబుస, సరస్వతి వాహనాలకు పుట్టిన ఇరవైఒక్కమందిలో ఇది ఒకటి. వశిష్ఠుడికి గతకాలంలోని విశేషాలెన్నో చెప్తుంది. – జ్ఞానవాసిష్ఠం.

భూకంపం : పూర్వం విరూపాక్షుడనే ఏనుగు భూమిని మోసేదని, దానికి బరువుగా ఉన్న ప్పుడు తల కదిలించేదని అందువల్ల భూకంపం వచ్చేదని నమ్మేవారు. – వా.రామా.

భూతకర్ముడు : కురుక్షేత్రయుద్ధంలో కౌరవుల పక్షాన పోరాడిన యోధుడు. నకులుడి కొడుకు శతానీకు డితణ్నే వధిస్తాడు. – భార.

భూతజ్యోతి : నృగువంశంలోని సుమతి కొడుకు. ఇతడి కొడుకు వసువు. – భాగ.

భూతదాముడు : ఒక ఇంద్రుడు. – భార.

భూతమథనుడు : సుబ్రహ్మణ్యస్వామి అను చరుడు. – భార.

భూతలయం : పురాణాలలో ప్రసిద్ధమైన గ్రామం. దొంగలకు, దోపిడీదార్లకు నిలయం. ఈ గ్రామంనుంచి ప్రవహించే నదిలో శవాలు తేల్తుండేవి. దీంట్లో స్నానం చెయ్యడం శాస్త్రవిరుద్ధం. – భార.

భూతశర్మ : కౌరవుల పక్షాన ఉండి ద్రోణు డేర్పాటుచేసిన గరుడవ్యూహంలో పాల్గొని పోరాడిన యోధుడు. – భార.

భూతసంతాపనుడు : హిరణ్యాక్షుడి కొడుకు. – మత్స్య.

భూతాలు : రుద్రుడు సృష్టించిన ప్రాణులు. మానవుల్లోని ఒక తెగ. మానవులు నాలుగు తెగలు. 1. ధర్మప్రజ, 2. ఈశ్వరప్రజ, 3. కాశ్యపీయప్రజ, 4. పులహప్రజ. వీరు పులహ లలో ఒక రకంవారు. వారి అధిపతి రుద్రుడు. అందుకే ఇతణ్నే భూతనాయకుడంటారు. వీరి

సంఖ్య పదకొండు కోట్లు. - బ్రహ్మాండ.

భూరివర్మ : రాక్షసుడు. కాణభూరి స్నేహితుడు. - కథాసరి.

భూతుడు : యదువంశంవాడు. వసుదేవుడి కొడుకు. సుభద్రుడి సోదరుడు.

భూపతి : ఒక విశ్వదేవుడు.

భూమి : 1. పురాణాలు దీన్ని దేవతగా పరిగణిస్తాయి. బ్రహ్మ కూతురు. విష్ణువు భార్య. వీరి కొడుకు మంగళుడు. హిరణ్యాక్షుడివల్ల ఈమెకు నరకాసురుడు పుడతాడు. - భాగ. ఈమె ప్రహ్లాదుణ్ని రక్షిస్తుంది. - బ్ర.పు. 2. ధ్రువుడి భార్య. శిశుమారుడి కూతురు. ఈమెకు కల్పుడు, వత్సలుడు అని ఇద్దరు కొడుకులు. - భాగ. 3. భూమిపతి భార్య. - భార.

భూమింజయుడు : 1. ఉత్తరుడు. 2. కౌరవపక్షాన పోరిన యోధుడు. యుద్ధంలో ద్రోణుడు పన్నిన గరుడవ్యూహం మధ్యలో ఉంటాడు. - భార.

భూమిదేవి : విష్ణువు యోగనిద్రావసానంలో ఉండగా ఈమె అతణ్ని కామించి అతడి దగ్గరికి వెళ్తుంది. విష్ణు వామెకు వరాలిస్తాడు. ఆమె వైష్ణవాస్త్రం తన కొడుకైన నరకుడి వశమయ్యేట్టు కోరుకుంటుంది. - భార.

భూమిపతి : ఒక రాజు. - భార.

భూమిపాలుడు : ఒక రాజు. క్రోధవశుడి అంశతో జన్మిస్తాడు. - భార.

భూమిశయుడు : రాజు. అమూర్త రాయసు డితడి కోఖడ్గం బహూకరిస్తాడు. దాన్నితడు భరతుడికి ఇస్తాడు. - భార.

భూరి : 1. రాజు. పరశురాముడికి భయపడి గృధ్రకూటశైలంలో దాక్కుంటాడు. - భార. 2. కురువంశరాజు. సోమదత్తుడి కొడుకు. భారతయుద్ధంలో సాత్యకి ఇతణ్ని వధిస్తాడు. - భార. 3. శుకమహర్షి కొడుకు. - దే.భా.

భూరికీర్తి : రాజు. చంపిక, సుమతి అనే ఇద్దరు కూతుళ్ళున్నారు. వీరి భర్తలు లవకుశులు. - ఆనంద.రామా.

భూరితేజసుడు : రాజు. క్రోధవశుడి అంశతో జన్మిస్తాడు. - భార.

భూరిద్యుమ్నుడు : 1. యమసభలోని రాజు. గోదానాలు చెయ్యడం వల్ల స్వర్గానికి వెళ్ళాడు. - భార. 2. ఒక మహర్షి. శాంతిదూతగా హస్తినాపురం వెళ్తాడు. దారిలో శ్రీకృష్ణుణ్ని కలుసుకుంటాడు. 3. వీరద్యుమ్నుడి ఒకేఒక కొడుకు. అడవిలో తప్పిపోతాడు. - భార.

భూరిబలుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

భూరిశ్రవుడు : సోమదుడి కొడుకు. పాండవుల్తో సంధి చేసుకోమని దుర్యోధనుడికి చెప్తాడు. యుద్ధంలో ఒక అక్షౌహిణి సైన్యంతో దుర్యోధనుడికి సహాయం చెయ్యడానికి వస్తాడు. పదిమంది సాత్యకి కొడుకుల్ని వధిస్తాడు. సాత్యకి చేతిలో మరణిస్తాడు. - భార.

భూరిసేనుడు : ఇక్ష్వాకుడి తమ్ముళ్ళలో ఒకడైన శర్యాతి కొడుకుల్లో ఒకడు.

భూరిహనుడు : రాక్షసుడు. పూర్వం రాజు. - భార.

భూలింగం : హిమాలయాల దవతల నివసించే పక్షి . దీని అరుపు "మా సాహస" అని వినిపిస్తుంది. కానీ ఇది సింహం నోటిలోని మాంసం తిని బతుకుతుంటుంది. - భార.

భృగుడు : 1. భాగీరథీ నదీతీరంలో ఉండే గ్రామంలోని బ్రాహ్మణుడు. ఇతడెంతకీ ఆత్మావలోకనం చేసుకోలేకపోతుంటే పద్ముడనే నాగరాజు నడగమని ఒకడు చెప్తాడు. "సర్వభూతాలూ ఒక్కటే" అనే విషయాన్ని పద్ము డితడికి చెప్తాడు. - భార. 2. ముని. బ్రహ్మ హృదయంనుంచి పుట్టాడు. భార్య దితి. కూతురు దేవవర్ణిని విశ్వవో బ్రహ్మ కిచ్చి చేస్తాడు. విష్ణువు

తన భార్యను చంపాడని అతణ్ణి మానవుడిగా పుట్టమని భృగుడు శపిస్తాడు విష్ణువు రాముడుగా పుడతాడు - రామా ఇతడు ఖ్యాతిని వివాహమాడి ధాత విధాతలకు జన్మనిస్తాడు ఇతడికి పులోమ అనే భార్య ఉంది ఈమెను పులోముడెత్తుకుపోతాడు కానీ వారి కొడుకైన చ్యవనుడి చూపులవల్ల వాడు మరణిస్తాడు. ఆమెకు కాపుగా నిల్చిన అగ్ని సర్వభక్షకుడు క్రూరుడూ అయ్యేట్లు భృగుడు శపిస్తాడు. బ్రహ్మ పూజార్హుడు కారాదని శపిస్తాడు శివరూపానికి పూజలేకుండేట్లు శపిస్తాడు మునులకు విష్ణువొక్కడే మోక్షమివ్వగలడని చెప్తాడు. ఇతడు తపస్సు చేసిన ప్రాంతం భృగుతీర్థం వరుణుడి కొడుకుగా కూడా పుడతాడు - వేంక

భృగుతీర్థం : భృగు మహర్షి తపస్సు చెయ్యడంవల్ల పవిత్రమైన స్థలం చూ భృగుడు

భృగుతుంగం వృగువు తపస్సు చేసిన పర్వతశిఖరం దీనికి దిక్కడ భార్యాపిల్లల్తో నివసించేవాడు - వారామా

భృగువు ముని తండ్రి వరుణుడి దగ్గరకెళ్ళి బ్రహ్మం గురించి తెలుసుకొనే మార్గం చెప్పమంటాడు. తండ్రివల్ల అన్న ప్రాణ చక్షు రానందాదులు బ్రహ్మమని తెలుసుకుంటాడు. - వాడ

భృగుస్రవణం · హిమాలయాల్లో సగరుడు తపస్సుచేసిన కొండ

భృంగి · 1 శివారాధకుడైన రుషి భృంగిరూపంలో కైలాసానికి వెళ్ళి పార్వతిని నిర్లక్ష్యం చేసి శివుడిచుట్టూ తిరిగి ప్రార్థిస్తుంటాడు పార్వతి ఇతణ్ణి బలహీనుడయ్యేట్లు శపిస్తుంది తనకాళ్ళమీద తాను నిలబడలేడు శివు డితడికి మూడో కాలు ప్రసాదిస్తాడు 2 శివుడి ద్వారపాలకుడు శివుడి వీర్యాన్ని అగ్ని ధరించినప్పుడు రెండు బిందువులు గిరిప్రస్థంమీద పడతాయి అక్కడినుంచి శిశువు లేర్పడతారు వీరే భృంగి మహాకాళి విగతవస్త్రగా ఉన్న పార్వతి నితడు చూసినందుకు ఆమె ఇతణ్ణి నరయోనిలో పుట్టమని శపిస్తుంది ఇతడు భైరవుడుగా పుట్టి ఆ తర్వాత అంధకాసురుడై శివసాయుజ్యం పొందుతాడు - కాళి

భృశాశ్వుడు : ఒక ప్రజాపతి దక్షుడి కూతుళ్ళు జయ సుప్రభలను వివాహమాడతాడు వీరి సంతానం అస్త్రాలౌతాయి వీటిని విశ్వామిత్రుడు పొందుతాడు - రామా విశ్వామిత్రుడి అస్త్రగురువు - ఉరా

భృశుంది : జాలరి దొంగతనం చేసి ఒతికేవాడు ఒకసారి ముద్గలుణ్ణి కూడా ఆపుతాడు ముద్గలుడితడికి గణేశుణ్ణి పూజించమని చెప్తాడు ఇతడికి ఏకాగ్రారాధన వల్ల గణేశుడి రూపం వస్తుంది - గణేశ

భేది · సుబ్రహ్మణ్యస్వామి అనుచరి - భార

భేరీస్వత . సుబ్రహ్మణ్యస్వామి అనుచరి - భార

భేరుశంకుడు : యదువంశంవాడు రుశంకుడి పేరు శ్వాహితుడి కొడుకు శశిబిందువు పితామహుడు

భేరుశేకుడు . క్రోష్టువు వంశంవాడు ఇతడి కొడుకు చిత్రరథుడు - భాగ

భేల · ఆయుర్వేదాచార్యుడయిన పునర్వసువు ఆత్రేయుడి శిష్యుడు అగ్నివేశుడి సమకాలికుడు భేలసంహిత ఇతడి రచన

భేషజం : వైద్య చికిత్సా విధానం

భైరవి : ఎనిమిది అంబలలో ఒకతె ఆమె దేవి అవతారం చూ దేవి

భైరవుడు : 1 ధృతరాష్ట్రవంశానికి చెందిన నాగుడు జనమేజయుడి సర్పయాగానికి ఇది ఒలి అవుతుంది - భార 2 శివుడి పారిషదుడు పుట్టూనే దేవతల్ని జయించడంతో శివు డితణ్ణి వృక్షంగా మారమని శపిస్తాడు - అగ్ని శివుడి కోపాగ్నినుంచి పుట్టి బ్రహ్మ పంచమ శిరస్సును ఖండించినవాడు - లింగపు

ఎన్నో ప్రదేశాలు తిరిగి తిరిగి కాశీలో ఇతడు బ్రహ్మహత్యా పాతకం పోగొట్టుకుంటాడు. ఆ ప్రదేశానికి కపాలమోచన తీర్థమనే పేరుంది. ఇతడు పూర్వజన్మలో భృంగి. – భవి.

భైరవులు : గోలోకంలో శ్రీకృష్ణుడి ఎడమ కంటినుంచి పుట్టినవారు. వీరు త్రినేత్రులు. దిగంబరులు. చంద్రశేఖరులు. రురువు, సంహారుడు, కాలుడు, అసితుడు, క్రోధుడు, భీషణుడు, మహాభైరవుడు ఇత్యాంగుడూ భైరవులు. – బ్ర.వై.

భోగవతి : 1. నాగలోకం లేదా పాతాళం. వాసుకి ఇక్కడే నివసిస్తాడు. – భార. 2. పాతాళంలోని గంగ. – భార. 3. ప్రయాగలోని పుణ్యతీర్థం. దీన్నే వాసుకితీర్థమనీ అంటారు. – భార. 4. సరస్వతీనదికున్న ఇంకోపేరు. – భార. 5. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.

భోగవంతం : పర్వతం. భీముడు దీన్ని వశపరుచుకున్నాడు. – భార.

భోజ : సౌవీరదేశపు కన్య. సాత్యకి ఈమెను వివాహమాడతాడు. – భార.

భోజకటం : విదర్భ రాజధాని. సహదేవుడు దీన్ని జయిస్తాడు. ఇక్కడే రుక్మిణికోసం శ్రీకృష్ణుడు రుక్మిని ఓడిస్తాడు. దీని అసలుపేరు కుండినపురం. – భార.

భోజం/భోజవంశం : యదువంశంలో ఒక భాగం. – భార.

భోజికుడు : ఒక బ్రాహ్మణుడు. చూ. పాటలీపుత్రం.

భోజుడు : 1. రాజు. ద్రౌపదీ స్వయంవరానికి వస్తాడు. యుద్ధంలో అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. – భార. 2. యదువంశ రాజు. ఉశీనరుడి ఖడ్గప్రహారంవల్ల మరణిస్తాడు. భోజవంశం ఇతడినుంచే మొదలౌతుంది. 3. సంస్కృత పాండిత్యం ఉన్న రాజు. ధారానగరం ఇతడి రాజధాని. సరస్వతీ కంఠాభరణం, శృంగారప్రకాశిక – ఇతడి రచనలు. అవంతి, మాగధి అనే కొత్త 'రీతుల్ని' ప్రవేశపెట్టాడు. 4. సుదాసుడి అనుచరుడు. అశ్వమేధయాగ నిర్వహణలో విశ్వామిత్రుడికి సాయపడ్డాడు. – రుగ్వేదం. 5. కన్యాకుబ్జపు రాజు. తలమాత్రం లేడిరూపంలో ఉన్న ఒక స్త్రీ తటస్థపడితే ఇతడందుకు కారణమడుగుతాడు. తన శరీరంలో తలతప్ప తక్కిన భాగాలు ఒకసారి ఒక నదిలో మునిగాయని, అవి స్త్రీ అవయవాలుగా మారాయని ఆమె చెప్తుంది. రాజు ఆమెను అదేనదిలో పూర్తిగా ముంచి ఆమె పూర్ణస్త్రీగా మారిన తరువాత పెండ్లి చేసుకుంటాడు. – స్కాంద.

భోజులు : యాదవులలో ఒక తెగవారు. సాత్వతుడి కొడుకైన భోజుడి వంశస్థులు. వీళ్ళ ముఖ్యపట్టణం ధారాపురం.

భోజ్య : భోజ రాజకుమారి. జ్యామఘుడీమెను కొడుకు విదర్భుడి కిచ్చి వివాహం చేస్తాడు. చూ. జ్యామఘుడు.

భౌమాదిత్యుడు : రాజర్షి. శత్రువులందర్నీ చంపగలిగే గదని ఇతడు మయుడికిస్తే అతడు దాన్ని భీముడి కిస్తాడు. – భార.

భౌముడు : 1. పద్నాలుగో మనువు. ఇతడి కాలంలో శుచి అనేవాడు ఇంద్రుడు. ఇతడి అధీనంలో ఐదు దేవగణాలుంటాయి. – విష్ణు. 2. నరకాసురుడి పేరు. 3. సింహిక, విప్రచిత్తుల కొడుకు. రాక్షసుడు. పరశురాముడితణ్ణి వధిస్తాడు. – బ్రహ్మాండ.

భ్రమరాంబ : శ్రీశైలంలో ఉండే పరాశక్తి అవతారం.

భ్రమరుడు : సౌవీరదేశపు రాకుమారుడు. జయద్రథుడి సోదరుడు. అర్జునుడితణ్ణి వధిస్తాడు. – భార.

భ్రమి : శింశుమారుడనే రాజు కూతురు. ధ్రువుడి భార్య. ఈమెకు వత్సరుడు, కల్పుడు అనే కొడుకు లున్నారు. – భాగ

భ్రామరి : జంభాసురుడి అనుచరి. రాక్షసి. అతడి సలహామీద గణేశుణ్ని వధించడానికి కశ్యపుడి ఇంట్లో ప్రుదుతుంది. అతణ్ని చంపాలని ప్రయత్నిస్తుంది. గణేశు డిది గమనించి ఆమెనే వధిస్తాడు. – గణేశ.

భ్రాసకర్ణుడు : రాక్షసుడు. కేతుమతి, సుమాలుల కొడుకు. వీరికి పదిమంది కొడుకులు. నలుగురు కూతుళ్ళు. – ఉ.రామా.



మకరగిరి : మహామేరువు దగ్గరున్న పర్వతం. – దే.భా.

మకర దంష్ట్ర : మధురలోని వేశ్య. ఈమె కూతురు రూపిణిక. తల్లి ఈమెను కూడా వేశ్యగా మార్చా లనుకుంటుంది. ఒకసారి తల్లి ఆజ్ఞ ప్రకారం రూపిణిక చాలా దూరానున్న గుడికి వెళ్లి అక్కడ లోహజంఘుడనే బ్రాహ్మణుణ్ని చూసి ఆకర్షితురా లౌతుంది. ఇంటికి రమ్మని చెలికత్తె ద్వారా కబురు పంపిస్తుంది. అత డింటికి వస్తాడు. తల్లికి ఇదంతా నచ్చక లోహజంఘుణ్ని కొట్టించి ఆ స్థానంలో ఒక రాకుమారుణ్ని ఉంచుతుంది. లోహజంఘుడు నానా కష్టాలు పడి మళ్లీ అదే పట్టణానికి వచ్చి విష్ణువు రూపంలో మకరదంష్ట్ర ఇంటికి వచ్చి రూపిణికను కలుసుకొని 'నేను విష్ణువును; నీ అదృష్టం కొద్దీ నిన్ను కలుస్తున్నా'నని చెప్తాడు. ఆమె ఇదంతా తల్లికి చెప్తుంది. తల్లి బొందితో స్వర్గానికి పోవాలనే దురాశతో మాయా విష్ణువుకు కుమార్తెద్వారా చెప్పిస్తుంది. అతడు పగతీర్చుకోడానికి ఇదే మంచి అవకాశమని అందు కంగీకరిస్తాడు. అతడి సూచన మేరకు జుట్టు గొరిగించుకొని వివస్త్రగా ఒంటికి రంగులు పూసుకున్న తల్లిని ఒక గుడి గోపురం మీద కూచో బెడ్తాడు. తర వాత నగర ప్రజలను "దరిద్రదేవత భూమ్మీద పడుతుంది. అది సర్వానర్థాలకు మూలం కాబట్టి మీరు పోయి ప్రార్థనలు చేయండి." అని ప్రోత్సహిస్తాడు. తెల్లవారిన తరువాత ప్రజలు మకరదంష్ట్రను గుర్తించి గేలిచేస్తారు. ఆమెకు గర్వభంగ మవుతుంది. రాజుకు ఈ విషయం తెలుస్తుంది. అతడు ఈ పని చేసిందెవరో బయటపడి ఒప్పుకుంటే రాజ్యమిస్తా నంటాడు. లోహజంఘుడు ముందుకు వచ్చి రాజ్యం స్వీకరిస్తాడు. – కథాసరి.

మకరధ్వజుడు : 1. హనుమంతుడి కొడుకు. హనుమంతుడి చెమట బిందువులు మొసలి మీద పడగా ఇతడు పుట్టాడు. – ఆనంద. రామా. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. – భార. 3. చంద్రహాసుడి కొడుకు. – జైభా. 4. మన్మథుడి పేరు.

మకరాక్షుడు : ఖరుడి కొడుకు. రామరావణ యుద్ధంలో రాము డితణ్ని వధిస్తాడు. – రామా.

మకరి : పురాణ ప్రసిద్ధమైన నది. – భార.

మక్షోపేతుడు : రాక్షసుడు. కార్తికమాసంలో విష్ణువనే ఆదిత్యుడితో తిరుగుతుంటాడు. భాగ.

మఖ : ఇరవైయేడు నక్షత్రాల్లో ఒకటి. చంద్రుడు దీనికి దగ్గరగా ఉండటం అశుభసూచకం.

మగధ : పూర్వం ప్రసిద్ధమైన నగరం. దక్షిణబీహార్ ప్రాంతం. బుద్ధుడి కాలం నుంచి ఈ పేరు ఉంది. ఇప్పుడు దీన్ని రాజగృహ అని పిలుస్తున్నారు. బృహద్రథుడు, జయత్సేనుడు, జరాసంధుడు, సహదేవుడు మొదలైన వాళ్లు దీన్ని పాలించారు. బృహద్రథుడి పరిపాలనలో ఆ దేశ ప్రజలందరు 'జర' అనే రాక్షసినే తమ ఇలవేల్పుగా పూజించాలనే శాసనముండేది. భారతయుద్ధంలో ఈదేశంవాళ్లు పాండవుల పక్షాన పోరాడారు. – భార.

మగలు : శక ద్వీపంలో నివసించే బ్రాహ్మణులను ఇలా పిలుస్తారు. – భవిష్య./సాంబ.

మఘం : పవిత్ర స్థలం. దీన్ని దర్శిస్తే అగ్నిష్టోమ, అతిరాత్రాల వంటి యజ్ఞాలు చేసిన ఫలితం వస్తుంది.–భార.

మంక : శకద్వీపంలోని నివాసస్థలం ఇక్కడ ఎక్కువగా బ్రాహ్మణులు నివసించే వారు - భార

మంకణుడు · 1 విష్ణుశ్వరుడి భక్తుడు వారణాసి నివాసి మంగిలి విష్ణుశ్వరుడి ఆజ్ఞ ప్రకారం ఊరి బయట ఇతడికి గుడి కట్టిస్తాడు ప్రజలు తండోపతండాలుగా వచ్చి పోతుంటారు వారి కోరికలన్నీ నెరవేరుతాయి కానీ రాజు కోరిక నెరవేరదు రాజు గుడి కూలగొట్టిస్తాడు దేవుడు రాజ్యం నాశనం చేస్తాడు - బ్రహ్మం 2 ఋషి ఇతడి వేలిదర్భ కంటికి తగిలి శాకరసం కారుతుంది అది చూసి ఇతడు తాండవం చేస్తుంటాడు అది తన మహిమేనని శివుడు ముని రూపంలో వచ్చి ఇతడి నృత్యాన్ని ఆపుతాడు దీన్ని ప్రణవతీర్థ మంటారు - భార స్నానం చేస్తున్న స్త్రీని చూసి ఇతడికి రేత పతన మౌతుంది దాన్నుంచి ఎదుగురు పురుషులు పుడ్తారు వారే మరుద్గణం పుట్టడానికి కారకులు వాయువేగుడు వాయుబలుడు వాయుహాడు వాయుమండలుడు వాయుజ్వాలుడు వాయురేతసుడు వాయుచక్రుడు ఇతడి కొడుకులు

మంకి : 1 ఋషి రెండెద్దుల్ని కొని వ్యవసాయం చేస్తుంటే అవి పారిపోతాయి వాటి గురించి దుఃఖిస్తాడు ఇదే మంకి గీతంగా ప్రసిద్ధి చెందింది చివరకు కోరికల్ని విడిచి మోక్షం పొందుతాడు - భార 2 త్రేతాయుగంలోని ఋషి ఇతడికి సురూప విరూప అని ఇద్దరు భార్యలు ఇతడు పిల్లల కోసం తపస్సు చేసిన ప్రదేశం మంకి తీర్థంగా ప్రసిద్ధి చెందింది దీన్నే సప్తసారస్వతమనీ అంటారు - పద్మపు

మంగళచండిక : ఒక దేవి భక్తుల కోరికలన్నీ తీరుస్తుంటుంది కాబట్టి మంగళ చండిక అన్నారు మంగళుడు పూజించాడు కాబట్టి మంగళ చండిక అని ఇంకొందరన్నారు సప్తద్వీపాధిపతి మంగళుడు పూజించాడు కాబట్టి ఈ పేరు వచ్చిందని మరికొందరన్నారు శివుడు కూడా త్రిపురాసుర సంహారానికి వెళ్ళేటప్పుడు ఈమెను పూజించాడు - దే భా

మంగళుడు . కుజుడి ఆకారంలోని దైవం దక్ష యజ్ఞ ధ్వంసం తర్వాత శివుడు తపస్సు చేస్తున్నప్పుడు అతడి ఫాలభాగం నుంచి వచ్చిన స్వేదబిందువునుంచి పుట్టిన వాడు - శివపురా హిరణ్యాక్షుడి కూతురు వికేశికి శివుడికి పుట్టిన వాడు - స్కందపురా
శివుడి రక్తబిందువుల నుంచి పుట్టిన వాడు - భవిష్య భరద్వాజుడి కొడుకు - గణేశ భూమి కొడుకు - దేభా

మచక్రుతం · కురుక్షేత్రానికి సమీపాన ఉన్న పవిత్రస్థలం మచక్రుతుడనే యక్షుడు దీనికి కాపుగా ఉంటాడు ఇతడికి నమస్కరిస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది - భార

మజ్జనుడు సుబ్రహ్మణ్యస్వామి యోధుడు

మంజుఘోష ఒక అప్సరస మేధావి అనే ముని ఈమెను శపించి పిశాచంగా మారుస్తాడు చూ మేధావి

మంజుల · పురాణ ప్రసిద్ధమైన నది - భార

మంజువంతం · హిమవత్పర్వతానికి ఉత్తరాన ఉండే పర్వతం ఇక్కడ శతయోజనాల విస్తీర్ణం కల సరస్సుంది ఈ సరస్సులోని కమలాల నాళంలోనే పదభ్రష్టుడైన దేవేంద్రుడు దాక్కుంది

మణి . 1 ధృతరాష్ట్రుడి వంశంలో జన్మించిన సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార 2 ఒక ఋషి బ్రహ్మ సభలో ఉంటాడు - భార 3 సుబ్రహ్మణ్యస్వామికి చంద్రుడిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు ఇంకొకడు సుమణి - భార 4 కద్రూ కశ్యపుల కొడుకు గిరివ్రజ పురానికి దగ్గర్లో నివసించేవాడు శివుణ్ణి పూజించి గరుడుడి నుంచి అపాయాన్ని

తప్పించుకొనే వరం పొందుతాడు. - బ్రహ్మం.

మణికర్ణిక : కాశీ పట్టణం లోని కోనేరు. దీన్ని విష్ణుమూర్తి చక్రంతో తవ్వాడు. తన చెమటతో దాన్ని నింపి, శివుడి కోసం తపస్సు చేశాడు. శివుడు ఆ పుష్కరిణిని మెచ్చుకొని వంగి దాన్ని చూస్తుంటే అతడి చెవి ఆభరణం జారి దాంట్లో పడుతుంది. దాంతో దానికి 'మణికర్ణిక' అనే పేరొచ్చింది. ఇది గంగానదిలా పుణ్యతీర్థ మౌతుందని శివుడు వరమిచ్చాడు. - కాశీ.

మణికాంచనం : శకద్వీపంలోని శ్యామగిరి దగ్గర ఉన్న స్థలం. - భార.

మణికుట్టిక : సుబ్రహ్మణ్యస్వామికి అనుచరుడు. - భార.

మణిగ్రీవుడు : కుబేరుడి కొడుకు. చూ. నలకూబరుడు.

మణిచరుడు : 1. యక్షుడు. రావణ కుబేరు లకు జరిగిన యుద్ధంలో కుబేరుడికి సహాయపడి రావణుడి సైన్యాన్ని నాశనం చేస్తాడు. - ఉ.రామా. 2. ఒక రాక్షసుడు. ఇతడికి పార్శ్వమౌళి అనే పేరుకూడా ఉంది.

మణిద్వీపం : దేవి నివాసస్థానం. కైలాసానికి చాలా దూరంగా ఉన్న ఈ ప్రదేశంలో దేవి నివసిస్తుంది. - దే.భా.

మణినాగం : ఒక పవిత్ర స్థలం. ఇక్కడ ఒక రాత్రి నిద్రిస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది. ఇక్కడ దేవుడికి నైవేద్యం పెట్టి స్వీకరిస్తే ఏ పాము విషంవల్లా హాని జరగదు. - భార.

మణినాగుడు : 1. కద్రూ కశ్యపుల సంతానం. సర్పం. ఇది గిరివ్రజందగ్గర ఉంటుంది. - భార. 2. శేషుడి కొడుకు. శివుణ్ని ప్రార్థించి గరుడుడి వల్ల భయం లేకుండా వరం పొందుతాడు. ఇతణ్ని ఓసారి గరుడు డెత్తుకు పోతాడు. అతడు శివుణ్ని ప్రార్థిస్తాడు. శివుడు నందితో, నంది విష్ణుమూర్తితో, విష్ణు మూర్తి గరుడుడితో చెప్పడంవల్ల ఇతడు బంధ విముక్తు డౌతాడు. - బ్రహ్మ.

మణిపర్వతం : పురాణ ప్రసిద్ధమైన పర్వతం. నరకాసురుడు తాను అపహరించిన పదహారువేల ఒకవందమంది కన్యలను ఈ పర్వతం మీదే దాచిపెట్టాడు. - భార.

మణిపూరం : చిత్రవాహనుడి నగరం. తీర్థ యాత్రలు చేస్తూ అర్జును డిక్కడికి వస్తాడు. అర్జునుడి భార్య చిత్రాంగద జన్మస్థల మిదే. అర్జును డిక్కడ మూడేళ్లుంటాడు. వీరి కొడుకు బభ్రువాహనుడు.

మణిపుష్పకం : సహదేవుడి శంఖం. - భార.

మణిమతిపురం : వాతాపి ఇల్వలుల నగరం. - భార. నివాతకవచు లిక్కడే దాక్కున్నారు. రావణుడు దీని ముందుకువచ్చి వారిని యుద్ధానికి రమ్మని సవాలు చేస్తాడు. - ఉ.రా.

మణిమంతం : పర్వతం. శివుణ్ని ప్రసన్నుణ్ని చేసుకోవడానికి కృష్ణుడు తపస్సు చేసింది దీనిమీదనే. - భాగ.

మణిమంతుడు : యక్షుడు. కుబేరుడి స్నేహి తుడు. పుష్పకం మీద కుబేరుడితో తిరుగుతూ ఉమ్మేస్తే అది అగస్త్యుడి మీద పడుతుంది. అతడు 'నరుడి చేతిలో మృతిపొంద'మని శపిస్తాడు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

మణిమయుడు : సుకేశుడనే రాక్షసుడి మామ. మణిమయుడి కూతురు దేవవతిని సుకేశుడు వివాహం చేసుకుంటాడు. మాల్యవంతుడు, సుమాలి, మాలి వీరి కొడుకులు. - ఉ.రామా

మణిమానం : 1. ఒక సర్పం. యముడి సభలో ఉంటుంది. - భార. 2. పవిత్ర స్థలం ఇక్కడ ఒక రాత్రి గడిపితే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. - భార. 3. ఒక పర్వతం. కృష్ణుడితో బాటు తాను శివుడి దగ్గరకు వెళ్తున్నట్లు అర్జునుడు కలగంటున్నప్పుడు దీన్ని చూస్తాడు. - భార.

మణిమానుడు : 1 రాజు వృత్రాసురుడి అంశతో జన్మించాడు దనాయువు కొడుకు. పాండవుల పక్షాన పోరాడతాడు. భూరిశ్రవుడి చేతిలో మరణిస్తాడు - భార 2 యక్షుడు కుబేరుడి స్నేహితుడు అగస్త్యుడి శాపంవల్ల మానవుడి చేతిలో మరణం సంభవిస్తుంది - భార మా అగస్త్యుడు 3 శివుడి పారిషదుడు వీరభద్రుడితో స్నేహం చేసి భృగు మహర్షిని గాయపరచాలని ప్రయత్నిస్తాడు

మణివక్త్రుడు . అపుడనే వసువు కొడుకు. - మత్స్య

మణివట్టాప్పారం పురాణ ప్రసిద్ధమైన శిల రావణుడు దీనిమీదే రంభతో ఒక రాత్రి గడుపుతాడు - ఉ రామా

మణివరుడు : మణివర రజతనాభుల కొడుకుల్లో ఒకడు. ఇతడి భార్య దేవజని వీరి కొడుకులే గుహ్యకులు - బ్రహ్మాం

మణివాహనుడు : 1 ఉపరిచర వసువు కొడుకు - భార 2 కుశాంబుడి వేరే పేరు - భార

మణిస్కంధం : ధృతరాష్ట్రుడి వంశంలో జన్మించిన సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

మణిజలం శకద్వీపంలోని ప్రసిద్ధమైన నది - భార

మండకుడు . పుణ్యజని మణిభద్రుల కొడుకు

మండలకం : తక్షకుడి వంశంలో జన్మించిన సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

మండూకం ఒక జాతి గుర్రం అర్జునుడికి దిగ్విజయ యాత్రలో ఈ జాతి గుర్రాలు లొద్దబడ్డాయి - భార

మండూకసులు : ఒక తెగవారు ఈ తెగకు రాజు ఆయుస్సు ఇతడి కూతురు సుశోభ పరీక్షిత్తు భార్య శల దల ఒలలు వారి కొడుకులు - భార

మతంగకేదారం పవిత్ర స్థలం ఇక్కడి కొలనులో స్నానం చేస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది - భార

మతంగముని : ప్రసన్నుడి తండ్రి ధర్మవ్యాధుడి వియ్యంకుడు

మతంగుడు/మాతంగుడు : 1 ఒక సంగీతశాస్త్ర కర్త 2 ఋష్యమూక పర్వతం మీద తపస్సు చేసుకొనే ముని వాలి దుందుభిని చంపి అతడి శరీరాన్నెగర వేయగా ఆ రక్తం మతంగుడి మీద పడుతుంది వాలి ఈ పర్వతం మీదకు వస్తే మరణిస్తాడని ముని శపిస్తాడు శబరి ఇక్కడే తపస్సు చేసుకునేది - రామా 3 త్రిశంకుడి ఇంకో పేరు - భార 4 శబరి గురువు - రామా 5 మంగలికి బ్రాహ్మణ స్త్రీకి పుట్టిన వాడు ఆ విషయం ఒక గాడిద వల్ల తెలుసుకొని బ్రాహ్మణత్వం పొందటానికి తపస్సు చేస్తాడు ఇంద్రుడు దది అసాధ్యమని ఛందోదేవుడు/చండదేవుడనే పేరుతో ప్రసిద్ధి కెక్కుతావని వరమిస్తాడు - భార

మతి : ధరణి దక్షుల కూతురు ధర్ముడనే మనువు ఈమె భర్త - భార

మతినారుడు · పూరువంశపు రాజు ఋక్షుడి కొడుకు ఇతడు పన్నెండేళ్లు సరస్వతీ తీరంలో తపస్సు చేస్తాడు ఆ నది ఇతడికి భార్య అవుతుంది వీరి కొడుకు—త్రసుడు. - భార

మతిసారుడు·· పూరు వంశస్థుడు అంతిసారుడి పేరు రుచేయువు కొడుకు

మత్స్కాలికుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు - భార

మత్తమయూరులు : ఒక ప్రత్యేకమైన తెగకు చెందిన క్షత్రియులు నకులుడు వీరిని జయిస్తాడు - భార

మత్తుడు . రాక్షసుడు సుందరీ మాల్యవంతుల కొడుకు ఇతడికి ఆరుగురు సోదరులు రామరావణ యుద్ధంలో ఇతడు మరణిస్తాడు - అగ్ని

మత్స్యకాలుడు : పూరువంశపు రాజు. గిరికా పుత్రులుగా ప్రసిద్ధి చెందిన ఏడుగురు రాజుల్లో ఒకడు. - అగ్ని.

మత్స్యగంధి : ఉపరిచరవసువు రేతస్సు వల్ల ఒక చేపకు పుట్టిన బాలిక. జాలరి ఈమెను దాశరాజు కిస్తాడు. పరాశరు డీమెను మోహిస్తాడు. వీరికి వ్యాసుడు పుడతాడు. ఈమెను యోజన గంధి, గంధవతి అంటారు. 'సత్యవతి' అనీ అంటారు. శంతను డీమెను మోహిస్తాడు. వీరికి చిత్రాంగద విచిత్రవీర్యులు పుడతారు. వీరి భార్యలు అంబికా, అంబాలికలు. సత్యవతి వ్యాసుణ్నే రప్పించి అంబిక, అంబాలికలకు సంతానాన్ని కనమంటుంది. వ్యాసుడివల్ల అంబికకు ధృతరాష్ట్రుడు, అంబాలికకు పాండు రాజు జన్మిస్తారు. ఈమె పూర్వం అచ్ఛోదం. - బ్ర.వై. చూ.అచ్ఛోదం.

మత్స్యపురాణం : అష్టాదశ పురాణాల్లో ఒకటి. దీన్ని సత్యవ్రతు డనే మనువుకు విష్ణువు మత్స్యంగా ఉన్నప్పుడు చెప్పాడు. దీంట్లో పదమూడువేల శ్లోకా లున్నాయి. - అగ్ని.

మత్స్యయంత్రం : ద్రుపదుడు ద్రౌపది స్వయంవరానికి పన్నిన యంత్రం. దీన్ని భేదించిన వారికి ద్రౌపది నిచ్చి వివాహం చేస్తానని ప్రకటిస్తాడు. అర్జును డొక్కడే ఆ పని చేశాడు.

మత్స్యరాజు : యమునానదిలోని చేప గర్భాన ఉపరిచర వసువు వీర్యం వల్ల జన్మించిన వాడు. ఇతణ్ని జాలరులు దాశరాజు కిస్తారు. ఇతడు మత్స్యదేశాని కధిపతి అయ్యాడు. - భార.

మత్స్యాలు: అద్భుతనాముడనే అగ్ని ఇంద్రాది దేవతలకు హవిస్సు మోసి మోసి దాన్ని అథర్వుడి కప్పగించి సముద్రంలో దాక్కుంటాడు. దేవత లితడి కోసం వెదుకుతుంటే మత్స్యా లితడి గురించి చెప్తాయి. ఇతడు కోపించి 'జనులు నిర్దయులై మిమ్ము వధింతురు గాక' అని శపిస్తాడు. - భార.

మత్స్యావతారం : వైవస్వత మనువు అర్ఘ్యమిస్తుంటే మత్స్యం అతడి దోసిట్లో పడుతుంది. (ద్రవిళదేశపు రాజు సత్యవ్రతుడు కృతమాలిక ఒడ్డున జలతర్పణం చేస్తుంటే ఒక మత్స్యం అతడి దోసిట్లో పడుతుంది). అది తన్ను రక్షించమంటుంది. అది రోజురోజుకు పెరగటం చూసి రాజు నువ్వెవరవని అడుగుతాడు. అది తాను జనార్దనుణ్నని, ఇంకో వందేళ్లలో ప్రళయం రాబోతున్నదని అప్పుడు మహా సత్వాల్ని, వేదాల్ని నావలో ఉంచి తన శృంగానికి కట్టమని చెప్పి అతడికో నావనిచ్చి అదృశ్య మౌతుంది. రాజలాగే చేస్తాడు. - మత్స్య./భాగ.

మత్స్యోదరి : వ్యాసుడి తల్లి సత్యవతికి మరొక పేరు. చూ.సత్యవతి.

మథన ద్వాదశీవ్రతం : ఆశ్వయుజ శుక్లపక్ష ఏకాదశి మొదలు కార్తీక శుక్లపక్ష ఏకాదశి వరకు విధి పూర్వకంగా విష్ణువును తులసి దళాలతో పూజచేసి, కార్తీక శుద్ధ ద్వాదశిన అనుష్ఠించే వ్రతం. దీన్ని నారదుడు కృష్ణుడికి ఉపదేశిస్తాడు.

మథనుడు : తారకాసురుడికి సంబంధించిన రాక్షసుడు. మహా విష్ణువు ఇతణ్నే వధిస్తాడు. - మత్స్య.

మథుర : శ్రీకృష్ణుడి జన్మస్థలం.

మదధార : ఒక పర్వతం. భీముడు తన తూర్పు దిగ్విజయ యాత్రలో దీన్ని వశపరచుకుంటాడు. - భార.

మదనమంచుక : వత్సరాజు చరిత్రలోని నాయిక. ఈమె తల్లి పూర్వజన్మలో ఒక అప్సరస. ఈమె ఇంద్రుడి శాపంవల్ల కళింగసేనగా జన్మించి ఉదయనుణ్నే ప్రేమించి మదనవేగుడనే గంధర్వుడి మాయకు లోబడి చివరి కతణ్నే వివాహ మాడుతుంది. వీరికి మదనమంచుక పుడుతుంది. ఆమే రతీదేవి.

ఆమె ఉదయనుడి కొడుకు నరవాహన దత్తుణ్ని వివాహమాడుతుంది - కథాసరి

మదనమాల : ప్రతిష్ఠానపురంలోని వేశ్య ఈమె నరసింహుడనే రాజు దేశంలో ఉంటే విక్రమాదిత్యుడు వచ్చి తీసుకెళ్తాడు - కథాసరి

మదనరేఖ : శృంగారశేఖరుడి దండనాయకు డొకడు శూద్రుడున్నాడు అతడి పేరు వీర వర్ముడు అతడి కూతురు మదనరేఖ ఈమె చంద్రగుప్తుడనే బ్రాహ్మణుణ్ని వివాహమాడు తుంది వీరి కొడుకు భర్తృహరి - విక్రమ

మదనవేగుడు : ఒక గంధర్వుడు మా మదనమంజరి

మదనికి . విద్యుద్రూపుడనే రాక్షసుడి భార్య అతణ్ని కందరుడనే పక్షి సంహరించగా ఈమె పక్షి- మారి కందరుడికి భార్య అవుతుంది వీరికొడుకు తార్క్షి - మార్క

మదనుడు · దుష్టబుద్ధి కొడుకు ఇతడి సోదరి విషయ తండ్రి రాసిన ఉత్తరం చూసుకొని విషయ ను చంద్రహాసుడికిచ్చి వివాహం చేస్తాడు చంద్రహాసుడికి బదులు ఇతడు చండిక గుడికి వెళ్తాడు అక్కడ చంద్రహాసుణ్ని చంపడానికి దుష్టబుద్ధి నియమించిన తలవరులు ఇతణ్ని వధిస్తారు కానీ చంద్రహాసుడి భక్తికి సంతోషించి చండి ఇతణ్ని బతికిస్తుంది - జైమి

మదయంతి · 1 కల్మాషపాదుడి భార్య ఈమె అశుచిగ ఉన్న వాళ్లను కనపడదు ఉదం కుడి కీమె కుండలా లిస్తుంది కల్మాషపాదుడికి భార్యను కలిస్తే మరణిస్తాడని శాపముంది అందుకని భార్యను నియోగించి వశిష్ఠుడి వల్ల అశ్మకుడనే కొడుకును పొందుతాడు 2 మిత్రసహుడి భార్య వశిష్ఠుడు మిత్రసహుణ్ని శపిస్తాడు అతడు కూడా వశిష్ఠుణ్ని శపించబో తాడు ఈమె గురువును శపించడం తగదని వారిస్తుంది - భాగ 3 సృంజయుడి కూతురు నారదుణ్ని ప్రేమిస్తుంది వివాహం చేసుకుంటుంది - దేభా

మదాలస 1 చంపుడు/చంపకుడనే విద్యాధరుడి భార్య 2 ఋతుధ్వజుడి భార్య ఈమెను పాతాళకేతు వనే రాక్షసు డెత్తుకు పోతాడు ఋతుధ్వజు డతణ్ని ఓడించి ఈమెను తీసుకొస్తాడు వీరి కొడుకు అలర్కుడు - మార్క

మదిర · వసుదేవుడి భార్య భార

మదిరాక్షుడు/మదిరాశ్వుడు . 1 మత్స్య రాజు విరాటుడి సోదరుడు ధనుర్వేద నిపుణుడు భారతయుద్ధంలో ద్రోణు డితణ్ని సంహరిస్తాడు - భార 2 ఇక్ష్వాకు వంశానికి చెందిన రాజు దశాశ్వుడి కొడుకు ధనుర్విద్యా నిపుణుడు కొడుకు ద్యుతిమాపుడు కూతురు సుమధ్య - భార

మదుడు 1 రాక్షసుడు చ్యవనుడి యజ్ఞ కుండం నుంచి ఇంద్రుణ్ని సంహరించడానికి బైటకొస్తాడు - మా చ్యవనుడు 2 బ్రహ్మ మానసపుత్రుల్లో ఒకడు - మత్స్య

మదోత్కటం : పంచతంత్రంలోని సింహం మా పంచతంత్రం

మద్యం : మద్యసేవనం వల్ల మత్తు కలగడానికో కారణ ముంది ఇంద్రుడు అశ్వినీదేవతలకు సోమరసాన్ని ఇవ్వకుండా బహిష్కరిస్తాడు వీళ్లు చ్యవనుణ్ని ఆశ్రయిస్తారు చ్యవనుడు యజ్ఞం నిర్వహించి యజ్ఞాంశలను స్వీకరించమని వీరినడు గుతాడు దీనికి ఇంద్రుడు ఒప్పుకోక యుద్ధానికి తలపడతాడు చ్యవనుడు యజ్ఞకుండంనుంచి మదనుడనే వాణ్ని సృష్టిస్తాడు ఇంద్రుడు భయ పడి చ్యవనుణ్ని శరణువేడతాడు చ్యవను డారాక్షసుణ్ని ఉపసంహరించి నాలుగుభాగాలు చేసి జూదం వేట మద్యం స్త్రీలలో ఉంచుతాడు అందుకని ఇవన్నీ మత్తును కలిగిస్తాయి - అగ్ని

మద్ర : అత్రి మహర్షి పదిమంది భార్యల్లో ఒకతె. వీరి కొడుకు సోముడు. - బ్రహ్మాం.

మద్ర కలంగం : పూర్వం భారతదేశంలోని నివాస స్థలం. - భార.

మద్రకుడు : 1. రాజు. క్రోధవశుడి అంశతో జన్మించాడు. - భార. 2. మద్ర దేశపు సైనికుల్ని మద్రకు లంటారు. వీళ్లు కౌరవుల పక్షాన పోరాడారు. - భార.

మద్రం : భారతదేశంలోని నివాసస్థలం. ఇది జీలమ్ నది దగ్గరుంది. పాండు రాజు భార్య మాద్రి ఇక్కడిదే. - భార.

మధుకుంభుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

మధుపర్కుడు : గరుడుడి సంతానంలో ఒకడు.

మధురస్వర : దేవకన్య. ఒకసారి అర్జునుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది. - భార.

మధురుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

మధువటి : కురుక్షేత్రం దగ్గరి పవిత్రస్థలం. ఇక్కడి స్నానం వెయ్యి గోదానాల ఫలితాన్నిస్తుంది. - భార.

మధువర్ణుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

మధువిద్య : దేవతలకు సంబంధించిన రహస్యమైన విద్య. ఇంద్రుడు దీన్ని దధ్యుడికి (దధ్యనుడికి) చెప్తాడు. చూ. దధ్యనుడు.

మధువి(బి)లం : కర్దమిల క్షేత్రం పక్కగా ప్రవహించే నది. దీన్నే సమంగ అనీ అంటారు. ఇంద్రు డిక్కడ స్నానం చేసి బ్రహ్మహత్యాపాతకాన్ని పోగొట్టుకుంటాడు. అష్టావక్రుడు ఇక్కడ స్నానం చేసే తన వంకరలు పోగొట్టుకుంటాడు. - భార.

మధుశక్తుడు : రాక్షసుడు. పృథు చక్రవర్తి కాలంలో భూమి గోవుగా మారినపుడు ఇతడు రాక్షసుల కోసం పాలు పితుకుతాడు.

మధుశ్రవం : పృథూదకం దగ్గరున్న కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యి గోదానాలు చేసిన ఫలితం వస్తుంది.-భార.

మధుసూదనుడు : శ్రీకృష్ణుడి పేరు. మధు వనే రాక్షసుణ్ని సంహరించాడు కాబట్టి ఈపే రొచ్చింది. - భార.

మధుస్యందుడు : విశ్వామిత్రుడి కొడుకు. రుషి. - వా.రామా.

మధూలిక : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మధ్యదేశం : విపాశకు తూర్పున, ప్రయాగకు పశ్చిమాన ఉండే హిమవద్వింధ్య మధ్యగత దేశం.

మధ్వాచార్యులు : 13, 14 వ శతాబ్దాలకు చెందిన వేదాంతి. ద్వైత మత స్థాపకుడు. ఉడిపి దగ్గరి పాచక క్షేత్రంలో పుష్య శుద్ధ నవమిన జన్మించాడు. శంకరుడి అద్వైతాన్ని తీవ్రంగా నిరసించాడు. చూ. ద్వైతం.

మనస్వి : రుషి. దేవలుడి రెండో కొడుకు. క్షమావర్తుడి తమ్ముడు.

మనువు : 1. పాంచజన్యుడనే అగ్ని కొడుకు. - భార. 2. పృథ, కశ్యపుల కూతురు. అప్సరస. 3. స్వాయంభువాది మనువులు పద్నాలుగుమంది ఉన్నారు.

మనుకన్యక : చ్యవనుడి భార్య. ఔర్వుడి తల్లి.

మనుర్దేవుడు : బ్రహ్మ కొడుకుల్లో ఒకడు.

మనుష్యుడు : పురాణాలు మనిషి ఉత్పత్తి వికాసాలను గురించి విపులంగా చర్చించలేదు. మను, కశ్యపుల నుంచి మానవులు జన్మించారని వాల్మీకి రామాయణం చెబుతున్నది. మానవ పరిణామక్రమాన్ని గురించి ఆధునికులు (డార్విన్ మొ॥) చెప్పిన సిద్ధాంతాలకు, దశావతార పరిణామ క్రమానికి కొంత సామ్యం ఉంది.

ఇద్దరూ మొదట్లో నీరు ఉందని అక్కడే ప్రాణి ఉద్భవించిందని చెప్పారు.

మనుస్మృతి : మనువు రాసిన గ్రంథం. దీంట్లో పన్నెండు అధ్యాయాలున్నాయి. సృష్టి, స్మృతుల ప్రారంభం; ఇంద్రియ నిగ్రహ ప్రాధాన్యం, బ్రాహ్మణుల గుణాలు; గృహస్థ ధర్మాలు, భార్యాపిల్లల్ని రక్షించే విధానం; బ్రాహ్మణుడి ధర్మాలు; స్త్రీల బాధ్యతలు, ఆహారం పరిశుభ్రం చేసే విధానం; వానప్రస్థాశ్రమంలోని వాళ్లు నిర్వహించాల్సిన ధర్మాలు; రాజధర్మాలు; న్యాయం, ధర్మానికి సంబంధించిన విషయాలు; భార్యాభర్తల ధర్మాలు; కులధర్మాలు; తపోనియమాలు, శిక్షా స్మృతులు; ఆత్మ జ్ఞానానికి, మోక్షానికి మార్గాలు ఇందులోని విషయాలు. దీన్ని క్రీ.పూ. 500 లో రచించారని నమ్ముతున్నారు. అష్టాదశ స్మృతులలో ఒకటి. దీనికి కుల్లూక భట్టు 'మన్వర్థ ముక్తావళి' అనే పేరుతో వ్యాఖ్యానం రచించాడు.

మన్యుమానుడు : భానుడనే అగ్ని రెండో కొడుకు. – భార.

మన్వంతరాధిపులు : మనువులు: స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష, వైవస్వతులు. ఇంద్రులు: విపశ్చిత్తు, సుశాంతుడు, శిబి, వసువు, మనోజవసుడు, పురందరుడు.

దేవతలు: తుషితులు, సుధాములు, సురాయాదులు, వైకుంఠాదులు, ఆద్యాదులు, ఆప్యాదులు, ఆదిత్యాదులు.

ఋషులు: ఉర్జాదులు, రజోఘ్నాదులు, జ్యోతిర్ధామాదులు, హిరణ్యరోమాదులు, సుమేధాదులు, వశిష్ఠాదులు. వీరు వరుసక్రమంలో ఉంటారు. ఉదాహరణకు స్వారోచిష మనువు కాలంలో ఇంద్రుడు విపశ్చిత్తు. దేవతలు తుషితులు. ఋషులు ఉర్జాదులు.

మధుకైటభులు : విష్ణువు నీటిపై శయనించిన ప్పుడు అతడి నాభినుంచి బ్రహ్మ, చెవులనుంచి మధుకైటభులు పుట్టారు. 'శక్తి'ని ప్రార్థించి బలవంతులై బ్రహ్మను యుద్ధానికి పిలుస్తుండేవారు. వీరిని విష్ణువు కూడా గెలవలేక పోతుండేవాడు. చివరకు విష్ణువే వీరివల్ల వరం పొంది వీరిని సంహరిస్తాడు. వీరి మేదస్సే భూమిగా మారుతుంది. – దే.భా.

మధుచ్ఛందుడు : విశ్వామిత్రుడి వందమంది కొడుకుల్లో యాభై ఒకటో వాడు. శునశ్శేపుడిని అన్నగా అంగీకరించడానికి ఇతడూ మరికొంత మందీ ఒప్పుకుంటారు. ఋగ్వేదంలోని మొదటి సూక్తాన్ని ఇతడు రచించాడు. – భాగ.

మధుడు : 1. రాక్షసుడు. యమునా నదీ తీరంలో ఆది దేవుణ్ని గురించి తపస్సు చేసి సిద్ధిపొందాడు. అదే మధురానగరమైంది.-విష్ణు. 2. రాక్షసుడు. శివారాధకుడు. శివుడో శూలాన్నిస్తాడు. అది శత్రువును చంపి తిరిగి ప్రయోగించినవాడి దగ్గరకు వస్తుంది. కానీ ధర్మం తప్పితే ఇతణ్ని విడిచి వెళ్తుందని శివుడు చెప్తాడు. ఇతడు రావణుడి చెల్లెలు కుంభీనసను వివాహమాడతాడు. వీరికి లవణుడు పుడతాడు. మధు శూలాన్ని లవణుడి కిస్తాడు. అత డధర్మప్రవర్తనుడుగా ఉంటాడు. ఇతడు కొడుక్కి హితాన్ని ఉపదేశించి తాను వారిధిని ప్రవేశిస్తాడు. – ఉ.రా.

మధుమంతం : వింధ్యపర్వతం దగ్గర దండు డనేవాడు నిర్మించిన పట్టణం.-ఉ.రా.

మధురాపురం : కాళిందీతీరంలో మధువనం ఉంది. 'మధు' వనేవాడు దాన్ని పాలించాడు. అతడి పురమే మధురాపురం. ఇతడి కొడుకు లవణుణ్ని శత్రుఘ్నుడు చంపి దాన్ని తన కొడుకులైన పుష్కర, పుష్కరాక్షుల కిస్తాడు. సూర్యవంశం నశించిన తర్వాత దాన్ని యాదవులు వశపరచుకుంటారు. ఇది శూరసేనుడి రాజధాని అయింది. – దే.భా.

మధువనం : 1. సుగ్రీవుడి వనం. సీత గురించిన సమాచారం తెలిసిన తర్వాత అంగదాదులు దీంట్లో ప్రవేశించి తృప్తిగా మధుసేవనం చేస్తారు.

- వా.రామా. 2. వాలి వనం. దుందుభి దీంట్లో ప్రవేశించి వాలి తనతో యుద్ధం చెయ్యడానికి దీన్ని పాడుచేస్తాడు. - రామా.

మధువు : రాక్షసుడు. చూ.మధుకైటభులు.

మనస్యుడు : పూరు వంశపు రాజు. ప్రవీరుడి కొడుకు. తల్లి శూరసేని. భార్య సౌవీరి. శక్త, సంహాన, వాంగ్మిలు కొడుకులు. - భార.

మనస్విని : 1. దక్షప్రజాపతి కూతురు. ధర్మ రాజు భార్య అవుతుంది. ఈమెకు 'చంద్రుడు' పుడతాడు. - భార. 2. మృకండుడి భార్య. - మార్క.

మనోగుణం : గంగానది ఒడ్డున ఒక బ్రాహ్మణుడు, ఒక చండాలుడు తపస్సు చేసుకుంటున్నారు. కొన్నాళ్ళాహారం లేకుండా తపస్సు చేసిన తర్వాత పక్కనే ఉన్న జాలర్లను చూసి బ్రాహ్మణుడు "వీళ్లెంత అదృష్టవంతులో! మంచి మంచి చేపల్ని కడుపు నిండా తింటున్నారు." అనుకుంటాడు. కానీ చండాలుడు "వీళ్లెంత క్రూరులు; ఆహారం కోసం ఎన్ని అమాయక ప్రాణుల్ని హింసిస్తున్నారో" అనుకుంటాడు. తర్వాత బ్రాహ్మణుడు జాలరిగా, చండాలుడు రాకుమారుడిగా పుడతారు. అప్పుడు బ్రాహ్మణుడు పశ్చాత్తాపపడతాడు. ఈకథ మనోగుణానికున్న ప్రాధాన్యం తెలియజేస్తుంది. - కథాసరి.

మనోజవం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చెయ్యి గోదానాల ఫలిత మిస్తుంది. - భార.

మనోజవుడు : 1. అనిలుడనే వసువు పెద్ద కొడుకు. 'శివ' అనే ఆమెవల్ల అనిలుడి కితడు పుడతాడు. - భార. 2. చాక్షుష మనువు కాలంలో ఇంద్రుడే మనోజవుడు. - విష్ణు.పు. 3. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు.

మనోదరి : దారుకాసురుడి భార్య.

మనోనుగం : క్రౌంచ ద్వీపంలోని వామన పర్వతానికి దగ్గర ఉన్న స్థలం. - భార.

మనోరథ : శ్రీకృష్ణుడు తన శక్తులతో సృష్టించిన ఆవుదూడ. చూ. సురభి.

మనోరమ : 1. కోసల రాజు ధ్రువసంధి భార్య. వీరసేనుడి కూతురు. - దే.భా. 2. దేవకన్య. ప్రధ, కశ్యపుల కూతురు. - భార. 3. కుబేరుడి వామ పార్శ్వం నుంచి పుట్టిన కన్య. ఈమె కుబేరుడి భార్య అయింది. - బ్ర.వై.

మనోవతి : బ్రహ్మ పట్టణం. మహామేరువు మీద ఉన్న తొమ్మిది పట్టణాల మధ్య ఉంది. దీని చుట్టూ అష్టదిక్పాలకుల పట్టణా లున్నాయి. - దే.భా.

మనోహర : 1. సోముడనే వసువు భార్య. వీరికి వర్చస్సు, శిశురుడు, ప్రాణుడు, రమణుడనే కొడుకులు; ప్రధ అనే కూతురు పుట్టారు. 2. అలకాపురి దేవకన్య. అష్టావక్రుడి గౌరవార్థం కుబేరుడి సభలో నాట్యం చేసింది. - భార.

మంథర : 1. కైకేయి దాసి. పూర్వం ఈమె దుందుభి అనే గంధర్వస్త్రీ. పరమేష్ఠి ఆజ్ఞప్రకారం దేవకార్యం నిర్వర్తించడానికి ఈ రకంగా పుట్టి కైకేయికి దుర్బుద్ధి పుట్టించి రాముణ్ని అరణ్యాలకు పంపిస్తుంది. - రామా. 2. విరోచనుడి కూతురు. ఇంద్రు డీమెను సంహరిస్తాడు. - రామా.

మంథిని : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

మందకం : పురాణప్రసిద్ధ మైన నివాస స్థలం. - భార.

మందగ : 1. పురాణ ప్రసిద్ధమైన నది. భార. 2. శక ద్వీపంలోని ఒక ప్రాంతం. ఇక్కడ నివసించే శూద్రులు జ్ఞానులు. - భార.

మందపాలుడు : ముని. బ్రహ్మచర్యాన్ని పాటించాడు. యోగాభ్యాసంతో దేహం వదిలి పైకెళ్తాడు. పుణ్యలోకంలో ప్రవేశించలేదు. సంతానం లేక పోతే పుణ్యలోకాలు పొందలేరని దేవతలు చెప్తారు.

అప్పు డితడు పక్షిగా మారి 'చరిత' అనే పక్షితో రమించి సంతానాన్ని పొందుతాడు. లపిత ఇతడి రెండో భార్య. - భార.

మందప్రజ్ఞుడు : రుతుపర్ణుడి దగ్గరున్న బాహుకుడు భార్యా వియోగంతో విలపిస్తుంటాడు. సుదేవు డనేవాడు ఎందుకు విలపిస్తున్నావని అడుగుతాడు. మందప్రజ్ఞుడనే వాడలా విలపించాడనీ, దాన్ని తాననుకరిస్తున్నానని బాహుకుడు చెప్తాడు. - భార.

మందరం : 1. పంచతంత్ర గ్రంథంలోని పాత్ర. తాబేలు. చూ.పంచతంత్రం. 2. విశ్వకర్మ భార్యల్లో ఒకతె. నలుడనే వానరం ఈమె కొడుకు. - వా.రామా. 3. ఒక పర్వతం. దీన్ని క్షీరసాగర మథనంలో కవ్వంగా ఉపయోగిస్తారు. ఇది ఒకసారి సముద్రంలో పడుతుంది. నారాయణుడు తాబేలుగా మారి దీన్ని పైకెత్తుతాడు. - భాగ. అష్టావక్రుడు, అర్జునుడు ఒకసారి దీని మీద విశ్రాంతి తీసుకున్నారు. - భార.

మందరుడు : ఒక బ్రాహ్మణుడు. పూర్వజన్మలో అజామిళుడు. వేశ్యాలోలుడు. రుషభయోగికి సేవ చేసి తర్వాత జన్మలో భద్రాయువుగా జన్మిస్తాడు. ఇతడి భార్య పింగళ అనే వేశ్య, కీర్తిమాలినిగా పుడుతుంది. - బ్రహ్మం.

మందవాహిని : శుక్తిమంతంలో పుట్టిన నది.

మందవిసర్పిణి : పేను. పంచతంత్ర గ్రంథంలో ఒక పాత్ర. చూ.పంచతంత్రం.

మందాకిని : 1. భర్తృహరి ప్రేమలో పడ్డ కన్య. చూ.భర్తృహరి. 2. చిత్రకూట పర్వతం దగ్గర ప్రవహించే నది .- భార. 3. కేదార పర్వతాల నుంచి ప్రవహించే నది. దీన్నే మందాగ్ని/ కాళీగంగ అనీ పిలుస్తారు. - భార. 4. కుబేరుడి ఉద్యానవనం. గంగతో కలిసిన తర్వాత దీన్ని మందాకిని అని పిల్చారు. - భార. 5. ఆకాశగంగ. 6. విశ్రవసుడి ఇద్దరు భార్యల్లో ఒకతె. శివుడి దయవల్ల ఈమెకు కుబేరుడు పుట్టాడు. - పద్మ.పు.

మందారలక్ష్మి : సింహధ్వజుడి రాణి. చూ. సింహధ్వజుడు.

మందారవతి : కథాసరిత్సాగరంలో నాయిక. రెండో వేతాళుడు త్రివిక్రమసేనుడికి చెప్పే కథలో ఈమె నాయిక.

మందారుడు : 1. హిరణ్యకశిపుడి పెద్ద కొడుకు. శివానుగ్రహంతో ఇంద్రుడితో కోట్ల సంవత్సరాలు పోరాడతాడు. వజ్రాయుధం, సుదర్శన చక్రం ఇతడి శరీరాన్ని తాకి బూడిద అవుతాయి. - భార. 2. ధౌమ్యుడనే రుషి కొడుకు. శమీకను వివాహమాడతాడు. - గణేశ పురాణం.

మందుడు : 1. చ్యవనుడు చేసిన హోమ గుండం నుంచి పుట్టిన రాక్షసుడు. ఇంద్రుణ్ని సంహరించడానికి చ్యవను డితణ్ని పుట్టిస్తాడు. ఇతడు దేవతల్ని కబళింపబోతాడు. ఇంద్రుడు చ్యవనుణ్ని శరణు వేడి ఆపద నుంచి బైటపడతాడు. - భార. 2. సుగ్రీవుడి మంత్రి. 3. ఇతడిని మైందుడనీ పిలుస్తారు. ఇతడి సోదరుడు ద్వివిదుడు.

మందేహాసులు : ఒక రాక్షస తెగ. సంధ్యాసమయంలో సూర్యుణ్ని కబళించాలని ప్రయత్నిస్తారు. ప్రజాపతి శాపం వల్ల ప్రతిరోజూ మరణిస్తుంటారు. బ్రాహ్మణులు సంధ్యావందనం చేసేటప్పుడు పలికే ఓంకారం, చల్లే నీళ్ల వజ్రాయుధంగా మారి వీరిని సంహరిస్తాయి. - విష్ణు.

మందోదరి : 1. రావణుడి భార్య. హేమ, మయులకు శివుడి వరంవల్ల పుట్టిన కూతురు. ఈమె పార్వతి శాపంవల్ల పన్నెండేళ్లు కప్పగా ఉండి తర్వాత ఇలా జన్మించింది. ఈమెకు రావణుడికి మేఘనాదుడు, అతికాయుడు, అక్ష కుమారుడు పుట్టారు. - రామా. 2. సింహళ దేశపు రాకుమార్తె. అవివాహితగా ఉండాలని

ఈమె నిశ్చయం అందుకే తండ్రి కంబుగ్రీవుణ్ని చేసుకోమన్నా వీరసేనుడు స్వయంగా అడిగినా తిరస్కరిస్తుంది కానీ చెల్లెలి స్వయంవరంలో వ్యసన పరుడైన చారుదేష్ణుడి అందానికి ముగ్ధురాలై వివాహమాడుతుంది అతడి వ్యసనాలు భరించలేక తపస్సు చేసుకోడానికి వెళ్తుంది - వేభా

మంత్రపాలుడు దశరథుడి ఎనిమిది మంది మంత్రులలో ఒకడు జయంతుడు ధృష్టి విజయుడు ఉసిద్ధార్థుడు అర్థసాధకుడు అశోకుడు సుమంత్రుడు మిగిలిన వాళ్లు - వాలామా

మన్మధకరుడు సుబ్రహ్మణ్యస్వామి యోధుడు - భార

మన్మధుడు : విష్ణుమూర్తి కొడుకు విష్ణుమూర్తి సంతానం కోసం శివుణ్ని ప్రార్థించాడు పార్వతిని ప్రార్థించలేదని ఆమెకు కోపం వస్తుంది విష్ణువు కొడుకు శివుడి నేత్రాగ్నికి భస్మమౌతాడని శపిస్తుంది విష్ణువు పార్వతిని ప్రార్థిస్తే ఉతడు తిరిగి బతుకుతాడని చెప్తుంది ఇతడే మన్మధుడు ఇతడికి కుసుమేషువు కంతుడనే పేర్లు కూడా ఉన్నాయి సౌందర్యరాశి ఇతడి భార్య రతీదేవి ఈమె మన్మధుడి వామభాగంనుంచి పుట్టింది ఇతడి వాహనం చిలుక పుష్పా లితడి బాణాలు ఇతడు బ్రహ్మను బాధించడంవల్ల ఉతడు కూతురితోనే రమిస్తాడు బ్రహ్మ ఇతడు భస్మమయ్యేట్లు శపిస్తాడు యదువంశంలో తిరిగి జన్మిస్తావని లనుగ్రహిస్తాడు మన్మధుడు - శివుడు పార్వతిని వివాహమాడేట్టు చేయడానికి ప్రయత్నించి ఉతడి కోపాగ్నికి భస్మమౌతాడు ఉతడే ప్రద్యుమ్నుడూ పుడతాడు - శివ

మన్యువు · 1 భరద్వాజుడి కొడుకు ఇతడికి భయుడు మహావీర్యుడు నరుడు గర్గుడు మొదలైనవారు పుడతారు ఇతడి మనముడు రంతిదేవుడు 2 శివుడి త్రినేత్రం నుంచి పుట్టాడు ఇతడి సహాయంతో దేవతలు రాక్షసుల్ని జయిస్తారు - బ్రహ్మాం

మమత . ఉతథ్యుడి భార్య ఈమె గర్భిణిగా ఉండగా ఈమె మరిది బృహస్పతి అతిథిగా వచ్చి కామిస్తాడు ఒలవంతంగా రమిస్తాడు గర్భంలోని బాలుడు బృహస్పతిపై కోపిస్తాడు బృహస్పతి అతణ్ని గుడ్డివాడవు కమ్మని శపిస్తాడు ఇతడే దీర్ఘతముడు - భార

మయుడు మయాసురుడు గొప్ప శిల్పి సాల్వుడికి సౌభకమనే ఎగిరే నగరాన్ని నిర్మించి ఇస్తాడు పాండవులకు మయసభ కట్టిస్తాడు కామగమనం గల త్రిపురాలను నిర్మించి అసురులకిస్తాడు ఇతడి కొడుకు వ్యోముడు దేవతలితడికి హేమను భార్యగా ఇస్తారు వీరికి మండోదరి మాయావి దుందుభి పుడతారు నముచి సోదరుడు ఖాండవవనంలో ఉండేవాడు ఖాండవ దహనసమయంలో అర్జునుణ్ని శరణు వేడితే ధర్మజుడి దగ్గరకు తీసుకెళ్తాడు దానికి కృతజ్ఞతగా ఏదన్నా ఇస్తానంటే - కృష్ణుడు సభను నిర్మించి ఇమ్మంటాడు ధర్మజుడికి సభ భీముడికి గద లర్జునుడికి శంఖం ఇస్తాడు - భాగ

మయూరధ్వజుడు · రత్ననగర రాజు ఎడశ్వమేధాలు చేసి ఎనిమిదోది నర్మదానది తీరంలో ప్రారంభిస్తాడు ఇతడి కొడుకు తామ్రధ్వజుడు ధర్మజుడి యాగాశ్వాన్ని పట్టుకొంటాడు కృష్ణార్జును లితణ్ని ఓడించలేక బ్రాహ్మణవేషాల్లో మయూరధ్వజుడి దగ్గరకుపోయి - దారిలో ఒక సింహం తన బాలుణ్ని పట్టుకుందని అది రాజు శరీరంలో సగభాగం ఇస్తేగాని వదలనని చెప్పిందని చెప్తారు రాజు తన శరీరంలో సగభాగం ఇవ్వడానికంగీకరిస్తాడు అదికూడా భార్య కొడుకు కలిసి కోసివ్వాలని వీరు నియమం పెడతారు వారలాగే చేస్తారు కృష్ణుడు వారికి తన విశ్వరూపం చూపి అనుగ్రహిస్తాడు -జైభా

మయూరుడు : సుబ్రహ్మణ్యస్వామికి వ్యతిరేకంగా పోరాడిన రాక్షసుడు ఇతడు సుబ్రహ్మణ్యుడి

చేతిలో మరణించి విశ్వుడనే రాజుగా పుడతాడు. - స్కంద.

మరణం : దేవత. ఈమెకు పూర్వం మరణ మనేదిలేదు. భూభారాన్ని సహించలేక భూమి బ్రహ్మ దగ్గరకు వెళ్తుంది. అప్పుడు మృత్యుదేవతను సృష్టిస్తారు.

మరీచి : 1. బ్రహ్మ మానసపుత్రుడు. ఇతడికి సంభూతి, కళ, ఊర్ణ, దేవవ్రత, మొదలైన భార్యలున్నారు. పూర్ణిమంతుడు, కశ్యపుడు, పౌర్ణమాస మొదలైన కొడుకులున్నారు. అకారణంగా తనను శపించాడని ఇతడి భార్య దేవవ్రత ఇతణ్ణి శపిస్తుంది. 2. 'ధర్మశాస్త్ర' కర్త. 3. దేవకన్య. అప్సరస.

మరీచుడు : రాక్షసుడు. ఉత్తరరామాయణంలో ఇతడి ప్రస్తావన ఉంది.-ఉ.రా.

మరుడు : 1. ఇక్ష్వాకు వంశపురాజు. ప్రశుశ్రుతుడి తండ్రి. శీఘ్రుడి కొడుకు. యోగశక్తివల్ల చిరంజీవి అయ్యాడు. కలికాలంలో క్షత్రియు లందరూ నశించినప్పుడు ఇతడాజాతిని ఉద్ధరించడానికి జన్మిస్తాడు. - భాగ. 2. నిమి వంశానికి చెందిన విదేహరాజు. - భాగ. 3. నరకాసురుడి ముఖ్య సైన్యాధిపతి. శ్రీకృష్ణుడితణ్ణి వధిస్తాడు. 4. మన్మథుడు.

మరుత్తు : 1. అవీక్షిత్తు, విశాలల కొడుకు. ఇతడు యజ్ఞం చెయ్యదల్చుకొని బృహస్పతిని దాన్ని నిర్వహించమని కోరతాడు. అతడు నిరాకరిస్తాడు. నారదు డితణ్ణి సంవర్తుడి దగ్గరకు పంపుతాడు. అతడం గీకరిస్తాడు. ఇంద్రాదు లీయజ్ఞాన్ని భగ్నం చెయ్యాలని 'అగ్ని' మొదలైనవారిని పంపిస్తారు. కానీ అది ఫలించదు. ఇతడు యజ్ఞం చేస్తున్నప్పుడు రావణుడు వచ్చి యజ్ఞభాగాన్ని ఇమ్మంటాడు. ఇతడు తిరస్కరిస్తాడు. ప్రభావతి, సుకేశిని, కైకేయి, సైరంధ్రి, పుష్పవతి, సుశోభ ఇతడి భార్యలు. నరిష్యంతాదు లితడి కొడుకులు. నాగుల విషయంలో తండ్రితో యుద్ధం చేస్తాడు. ఇతడి తర్వాత నరిష్యంతుడు రాజౌతాడు. - భార./మార్క. 2. కుశుని వంశంవాడు. శీఘ్రుడి కొడుకు. ఇతడి కొడుకు ప్రశుశ్రుడు. - భాగ.

మరుత్తులు : దితి, కశ్యపుల కొడుకులు. ఇంద్రుడు దితి కొడుకుల్ని చంపుతుండేవాడు. దితి ఇంద్రుణ్ణి జయించే కొడుకుకోసం భర్తను ప్రార్థిస్తుంది. కశ్యపు డనుగ్రహిస్తాడు. ఇంద్రుడది తెలుసుకొని ఒకసారి దితి గర్భంలో ప్రవేశించి శిశువును ఖండఖండాలుగా చేస్తాడు. దితి వద్దని ప్రార్థిస్తుంది. వీళ్ళుకూడా నీ మిత్రులే అని చెబుతుంది. ఇంద్రుడు వీరికి 'మరుత్తు'లని పేరు పెడతాడు. వీరే మరుద్గణం. - బ్రహ్మ./మత్స్య. వీళ్ళు గాలికి, తుఫానులకు ప్రతినిధులు.

మరుత్వతి : మరుత్వానుడి తల్లి. దక్షుడి కూతురు. ధర్ముడి భార్య. - విష్ణు.

మరుత్వానుడు : చూ. మరుత్వతి.

మరుత్వామలం : సహ్యాపర్వతాలమీద ఉన్న పర్వతాల్లో ఒకటి. ద్రోణం మొదలైన ఔషధాల మూలికలు ఇక్కడ బాగా దొరుకుతాయి. - ఉ.రామా.

మరుదేశం : భారతయుద్ధమప్పుడు కురుసైన్యానికి విడిదల.

మరుభూమి/మరుధన్వం : ఇప్పటి రాజస్థాన్ పూర్వనామం. నకులు డోసారి దీన్ని జయిస్తాడు. కామ్యకవనం దీంట్లోనే ఉంది. దీన్నే 'మార్వాట' అనికూడా అంటారు. శ్రీకృష్ణుడిక్కడ ఉత్తంకుడనే మునికి తన విశ్వరూపం చూపెడతాడు. - భార.

మరువు : శీఘ్రుడి కొడుకు. ఇతడు యోగసిద్ధుడై కలాపగ్రామంలో ఉండేవాడు. కలియుగాంతంలో క్షయమయ్యే సూర్యవంశాన్ని ఇతడుద్ధరిస్తాడు. ఇతడి కొడుకు ప్రశుశ్రుడు. - భాగ

మర్యాద : 1. విదర్భ రాకుమారి. అవాచీనుడి భార్య. అరిహుడి తల్లి. - భార. 2. విదేహ

రాకుమారి. దేవాతిథి భార్య. రుచికుడి తల్లి. - భార.

మలజం : పురాణ ప్రసిద్ధమైన పట్టణం. దీన్నే అంగమలజమనీ అంటారు. చూ. అంగమలజం.

మలద కరూశాలు : అంగదేశానికి దగ్గరగా గంగకు దక్షిణాన ఉండే రెండు దేశాలు. వృత్రుణ్ని వధించిన ఇంద్రుడి మలాన్నీ, కరూశాన్నీ గంగాభిషేకంతో దేవత లిక్కడ తొలగించారు. అందుకని వీటిని మలద, కరూశాలని పిలుస్తారు. వీటిని పుణ్యక్షేత్రాలుగా పరిగణిస్తారు.

మలదం : ఒక దేశం.

మలదులు : పూర్వం భారతదేశంలో నివసించిన ఒక తెగ ప్రజలు. వీళ్లు కౌరవుల పక్షాన ఉండేవాళ్ళు. - భార.

మలయధ్వజుడు : పాండ్యరాజు. కులశేఖరుడి కొడుకు. ఇతడి భార్య కాంచనమాల. ఇతడి కూతురికి మూడు కుచా లుండడం చూసి నివ్వెరపోతుంటే శివుడు ప్రత్యక్షమై "ఈమెకు తటాతక అని పేరుపెట్టండి; వివాహానంతరం మూడోకుచం పోతుంది" అని చెప్తాడు. పార్వతే మలయధ్వజుడికి ఇలా పుట్టింది. ఇత డశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - స్కాం./భార.

మలయుప్రభుడు : పురాణ ప్రసిద్ధుడైన రాజు. కురుక్షేత్రాన్ని పరిపాలించాడు. ఈ దేశంలో కరువువస్తే ప్రజలను పన్నులనుంచి విముక్తుణ్ని చేస్తాడు. మంత్రులు దీనికి అంగీకరించరు. ఇతడి కొడుకు ఇంద్రప్రభుడు కల్పవృక్షమై ప్రజల కోరికలు తీరుస్తాడు. - కథాసరి.

మలయం : 1. దక్షిణభారతదేశంలోని ఒక పర్వతం. ముఖ్యమైన ఏడు పర్వతాల్లో ఇదొకటి. వానరసైన్యం సీతను వెదకటానికి వెళ్తూ దీన్ని దాటుతుంది. - భార. 2. ఊర్వశీవిప్రచిత్తులు రోజూ నాట్యంచేసే పర్వతస్థలం. - భార.

మలయుడు : 1. ప్రియవ్రతుడి వంశానికి చెందిన రుషభదేవుడి కొడుకు. - భాగ. 2. గరుడుడి కొడుకు. - భార.

మల్లయ్య : శివభక్తుడు. పూర్తి పేరు బల్లేసు మల్లయ్య. ఇత దారాధించిన కుంచంకూడా లింగమై బల్లేశ్వరుడని పేరుపొందింది.

మల్లరాష్ట్రం : భరతవర్షం లోని ఒక దేశం. ఇప్పటి 'కుశి' నగరం అప్పటి మల్ల రాష్ట్రపు రాజధాని. మహాభారతకాలంలో దీన్ని పార్థివుడనేవాడు పరిపాలించాడు. భీము డితణ్ని జయిస్తాడు. - భార.

మల్లికార్జునుడు : శివుడు. శ్రీశైలం దగ్గర చంద్రగుప్తుడనే రాజున్నాడు. అతడికి చంద్రవతి అనే కూతురుంది. ఆమె రూపలావణ్యాదులకు తండ్రి కూడా మోహితు డవుతాడు. దాంతో ఆమె శ్రీశైలం వెళ్ళి శివుణ్ని ప్రార్థించి "నీలో నన్ను కలుపుకోమంటుంది". అప్పుడామె శివుడికి మల్లికాదామాన్నిస్తుంది. అది తీసుకొని ఇతడర్జునత వహించాడు కాబట్టి మల్లికార్జును డయ్యాడు. - శ్రీమ.

మశకం : శకద్వీపంలోని స్థలం. పూర్వం రాజులు తమ కోరికలు తీరడానికి ఇక్కడ నివసించేవారు. - భార.

మశర్శారుడు : రుగ్వేద కాలంలోని రాజు. ఆర్యులను బాధించే వాడు. - రుగ్వేదం.

మసీరం : పూర్వం భారతదేశంలోని నివాసస్థలం. - భార.

మహతి : నారదుడి-వీణ.

మహత్తరుడు : పాంచజన్యుడనే అగ్ని ఐదుగురు కొడుకుల్లో ఒకడు. - భార.

మహర్లోకం : ధ్రువపదానికి కోటియోజనాల దూరాన ఉన్న లోకం. భృగువు మొదలైన రుషులు కల్పాంతందాకా నివసించే దిక్కుడే విష్ణు.

మహోకదంబం : సుపార్శ్వ పర్వత శిఖరాగ్రం మీదున్న వృక్షం. ఐదు వదులు దీని మూలంనుంచి ప్రవహిస్తుంటాయి. ఇక్కడ నివసించే దేవిని

ధారేశ్వరి అని పిలుస్తారు. - దే.భా.

మహాకపాలుడు : 1. దూషణుడనే రాక్షసుడి మంత్రి. - వా.రామా. 2. పంచవటిదగ్గర రామలక్ష్మణుల నెదుర్కొన్న రాక్షసుడు. - వా.రామా.

మహాకర్ణి : 1. మగధరాజు మంత్రి. కుటిలుడు. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మహాకాయుడు : రావణుడి సేనాపతి. ధూమ్రాక్షుడి మరణం తర్వాత ఇతడే బాగా యుద్ధం చేశాడు. అంగదుడు ఇతణ్నే సంహరిస్తాడు. - రామా.

మహాకాలం : ఉజ్జయినిలో శిప్రానది లోయదగ్గరి పవిత్రస్థలం. ఇక్కడి శివలింగాన్ని మహాకాలమంటారు. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

మహాకాలుడు : శివుడి పారిషదుడు. మహాకాలులనే శివుడి పారిషదులు కుబేరుడి ఆస్థానంలో ఉంటారు. - భార.

మహాకాశం : శకద్వీపంలోని ఒక ఉపఖండం. - భార.

మహాక్రౌంచం : క్రౌంచద్వీపంలోని ఒక పర్వతం. - భార.

మహాగంగ : ఒక పవిత్రస్థలం. - భార.

మహాగోణం : ఒక నది. దీన్నే శోణభద్ర, మహాశోణ అనీ అంటారు. - భార.

మహాగౌరి : భారతదేశంలోని ప్రసిద్ధమైన ఒకనది. - భార.

మహాచూడ : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మహాజయుడు : వాసుకి సుబ్రహ్మణ్యస్వామికిచ్చిన ఇద్దరు పారిషదుల్లో ఒకరు. ఇంకొకడిపేరు జయుడు. - భార.

మహాజవ : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మహాజానుడు : బ్రాహ్మణుడు. ప్రమద్వర పాముకాటుకు గురైనప్పుడు ఇతడు బాధపడతాడు.

మహాజ్వాల : ఒక నరకం.

మహాతపుడు : ముని. ప్రజాపాలుడికి మోక్షసాధన మార్గాన్ని బోధిస్తాడు. విష్ణువును ప్రార్థించమని సుప్రభుడికి చెప్తాడు. - మా.పు.

మహాతలం : పాతాళంలోని ఒక విభాగం. కద్రువ సంతానం ఇక్కడ నివసిస్తుంది. కహక, తక్షక, సుషేణ, కాళీయాదు లిక్కడుంటారు. - దే.భా.

మహాతేజసుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

మహాదానం : పదారు మహాదానా లున్నాయి: 1. తులాపురుష, 2. హిరణ్యగర్భ, 3. బ్రహ్మాండ, 4. కల్పకవృక్ష 5. గోసహస్ర, 6. హిరణ్యకామధేను, 7. హిరణ్యాశ్వ, 8. హిరణ్యాశ్వరథ, 9. హేమహస్తిరథ, 10. పంచలాంగలక, 11. ధారా, 12. విశ్వచక్ర, 13. కల్పలత, 14. సప్తసాగరక, 15. రత్నధేను, 16. మహాభూతఘుట - దానాలు. - అగ్ని.

మహాదేవుడు : చూ. శివుడు.

మహాద్యుతి : ఒక రాజు. - భార. పుణ్యజని, మణిభద్రుల కొడుకు.

మహాధృతి : సూర్యవంశపురాజు. - భాగ.

మహానది : 1. ఉత్కళ (ఒరిస్సా) ప్రాంతంలో ప్రవహించే పురాణ ప్రసిద్ధమైన నది. ఇక్కడ స్నానం చేసినవారికి అక్షయలోకం ప్రాప్తిస్తుంది. - భార. 2. శకద్వీపంలోని నది. - భార.

మహానందం : ఒక పవిత్రస్థలం. ఇక్కడ పూజచేసినవారు నందనవనంలో ప్రవేశిస్తారు. - భార.

మహానంది : మగధరాజు. నందివర్ధనుడి కొడుకు. శిశునాగ వంశపు చివరిరాజు. నందుడితడి కొడుకే.

ఇతడు నలభైఆరు ఏళ్ళు పరిపాలించాడు. - మత్స్య/వాయు/బ్రహ్మాండ/భాగ.

మహానందుడు : మద్రదేశాధిపతి. సుమన స్వయంవరంలో నరిష్యంతుడి కొడుకు దముడు ఇతణ్ని సంహరిస్తాడు. - మార్కం.

మహానాదుడు : రాక్షసుడు. రావణుడి బంధువు, మంత్రి. - వా.రామా.

మహానాభుడు : హిరణ్యాక్షుడి కొడుకు. - మత్స్య.

మహానుడు : 1. పూరువంశపు రాజు. మతినారుడి కొడుకు. - భార. 2. భరతుడనే అగ్ని కొడుకు. - భార.

మహాపగ : భారతదేశంలో ప్రసిద్ధమైన నది. - భార.

మహాపద్మపురం : గంగానదికి దక్షిణాన ఉన్న పురాతన స్థలం. - భార.

మహాపద్మపతి : మహానందికి శూద్రస్త్రీవల్ల పుట్టినవాడు. ఇతడితో క్షత్రియవంశ మంతరించింది. ఇతడి కొడుకు సుమాల్యుడు. నందులు వీళ్ళ తర్వాత రాజు లయ్యారు.-భాగ.

మహాపారిషదేశ్వరుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

మహాపార్శ్వుడు : రావణుడి సేనానాయకుడు. సీతతో సుఖించమని రావణుడికి చెప్తాడు. - రామా.

మహాపుమారసం : ఒక పర్వతం. - భార.

మహాపురం : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేసి మూడురాత్రులు పవిత్రమైన జీవితాన్ని గడిపితే భయరహితు లౌతారు. - భార.

మహాబలి : చూ. బలి.

మహాబలుడు : 1. శ్రీదత్తుడి మంత్రి. చూ. శ్రీదత్తుడు. 2. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార.

మహాబాహుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

మహాభయుడు : రాక్షసుడు. నిర్‌ృతి, అధర్ముల కొడుకు. భయ, మృత్యువు లితడి సోదరులు. - భార.

మహాభిషుడు : ఇక్ష్వాకువంశపురాజు. అశ్వమేధాలు చేసి దేవలోకానికి వెళ్లాడు. ఇతడింద్రసభలో ఉన్నప్పుడు గంగ స్త్రీరూపంలో అక్కడికి వస్తుంది. అప్పు డామె పమిట తొలగుతుంది. ఇత డాసక్తితో చూస్తాడు. బ్రహ్మ ఇతణ్ని మర్త్యలోకంలో పుట్టమని శపిస్తాడు. ఇతడు ప్రతీపుడి కొడుకు శంతనుడిగా పుడతాడు.

మహాభైరవుడు : భైరవుల్లో ఒకడు. - భాగ. చూ. భైరవులు.

మహాభోజుడు : యాదవరాజు. సాత్వతుడి కొడుకు. - భాగ.

మహాభౌముడు : అరిహుడి కొడుకు. ఇతడి భార్య సుపుష్ప/సుయజ్ఞ. వీరి కొడుకు అయుతానీకుడు. - భార.

మహాభ్రకుడు : మిథిలుడి వంశస్థుడైన రాజు. కీర్తిరాతుడి తండ్రి.

మహాముఖుడు : జయద్రథుడి యోధుడు. నకులు డితణ్ని వధిస్తాడు. - భార.

మహామఘం : సింహరాశిలో బృహస్పతి ప్రవేశించిన సంవత్సరంలోని మాఘశుద్ధపౌర్ణమి. ఈ రోజున కుంభేశ్వర తీర్థంలో స్నానం పుణ్యప్రదం.

మహామతి : అంగిరసుడి ఏడో కొడుకు. - భార.

మహామనసుడు : జనమేజయుడి మనమడు. మహాశాల కొడుకు. ఉశీనరుడి తండ్రి. - అగ్ని.

మహామాయుడు : అధోలోకాల్లో ఒకటైన అతలానికి రాజు.

మహామాలి : రావణుడి సైన్యంలోని వాడు. పంచవటి దగ్గర రామలక్ష్మణుల చేతిలో మరణిస్తాడు. - వా.రామా.

మహోయశస్సు : సుబ్రహ్మణ్యస్వామికి అనుచరి. - భార.

మహాయానం : బౌద్ధమతంలోని శాఖ. దీని ప్రవేశంతో బౌద్ధంలో సంస్కరణాభిలాష నశించింది. బౌద్ధం మూఢవిశ్వాసాల్లో కూరుకుపోయింది.

మహాయుగం : నాలుగు యుగాలు కలిస్తే మహాయుగమవుతుంది. 4,31,000 సంవత్సరాల కాలం.

మహారవుడు : యదువంశపురాజు. రైవతక పర్వతం దగ్గర యాదవులు నిర్వహించిన ఉత్సవంలో పాల్గొంటాడు. - భార.

మహారాజికులు : గణదేవతాభేదం. వీళ్ళ సంఖ్య రెండువందల రెండు.

మహారాష్ట్రం : ఘూర్జర దేశానికి దక్షిణాన, కర్ణాటకానికి ఉత్తరాన, ఆంధ్రదేశానికి పశ్చిమాన ఉండే దేశం. ఈ దేశ భాషనికూడా ఇట్లానే పిలుస్తారు. దాన్నే ప్రాకృత మంటారు.

మహారాష్ట్రులు : మహారాష్ట్ర దేశస్థులు. పంచద్రావిడులలో ఒకరు.

మహారోముడు : సూర్యవంశపు రాజు. కృతిరాతుడి కొడుకు. స్వర్ణరోముడి తండ్రి. - భాగ.

మహారౌద్రుడు : రాక్షసుడు. ఘటోత్కచుడి స్నేహితుడు. కురుక్షేత్ర యుద్ధంలో దుర్యోధనుడితన్ని వధిస్తాడు. - భార.

మహారౌరవం : ఒక నరకం. తొమ్మిదివేల యోజనాల విశాలమైన స్థలం.

మహాలయం : పవిత్రస్థలం. ఇక్కడ నెలరోజుల పాటు ఉపవాసముంటే పాపరహితు లౌతారు. - భార.

మహావీతుడు : పుష్కర ద్వీపానికి రాజైన సవనుడి కొడుకు. ఇతన్నే బట్టే పుష్కర ద్వీపానికి మహావీతఖండ మనేపేరు వచ్చింది. - బ్రహ్మ.

మహావీరుడు : 1. సురూప ప్రియవ్రతుల కొడుకు. - దేభా. 2. క్రోధవశుడనే రాక్షసుడే మహావీరుడిగా జన్మిస్తాడు. - భార.

మహావీర్యుడు : 1. పూరు వంశస్థుడు. భుమన్యుడి కొడుకు. ఋక్షయుడి తండ్రి. 2. మిథిలాపతి. బృహద్రథుడి కొడుకు. 3. మన్యువు కొడుకు. ఇతడి కొడుకు ఉరుక్షయుడు. - భాగ.

మహావేగుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు.

మహాశంఖం : 1. పురాణ ప్రసిద్ధమైన మొసలి. దీని భార్య పేరు శంఖిణి. స్వారోచిష మన్వంతరంలో దీనికి పుట్టిన ఏడుగురు సంతానం మరుత్తు లవుతారు. - వామన. 2. సర్పం. మార్గశిర మాసంలో సూర్యుడితోబాటు ప్రదక్షిణేస్తుంది. - భాగ.

మహాశని : హిరణ్యుడనే రాక్షసుడి కొడుకు. ఇంద్రుడితో యుద్ధంచేసి పాతాళానికి పంపిస్తాడు. వరుణు డితడికి భయపడి కన్యాదానం చేస్తాడు. వరుణుడి కోరికమీద ఇంద్రుణ్ని దేవలోకానికి పంపిస్తాడు. చివరి కితణ్ని శివుడు సంహరిస్తాడు. - బ్రహ్మ.

మహాశిరసుడు : 1. ఒక ఋషి. ధర్మరాజు సభలో ఉండేవాడు. - భార. 2. ఒక సర్పం. వరుణుడి సభలో ఉంటూ అతణ్ని ఆరాధిస్తుంటుంది. - భార.

మహాశ్రమం : పవిత్రస్థలం. ఇక్కడ ఉపవాసంతో ఒక రాత్రి గడిపితే 'శుభలోకా' నికి వెళ్తారు. ఇలా మూణ్నెల్లు గడిపితే పరమసిద్ధు లౌతారు. - భార.

మహాశ్వనుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు.

మహాశ్వుడు : పురాణ ప్రసిద్ధమైన రాజు. యముడి సభలో ఉంటాడు. - భార.

మహాసాలుడు : అంగవంశపురాజు. జనమేజయుడి కొడుకు. మహామనసుడి తండ్రి. - అగ్ని.

మహాసురుడు : రాక్షసుడు. సురసతంద్రి. - స్కాంద.

మహాసేనుడు : 1. సుబ్రహ్మణ్యస్వామి పేరు. - భార. 2. ఉజ్జయిని రాకుమారుడు. చూ. అంగారకుడు.

మహాస్వంతుడు : అమర్షణుడి కొడుకు. ఇతడి కొడుకు విశ్వసాహ్వుడు. - భాగ.

మహాహనువు : తక్షకుడి వంశంలోని సర్పం. జనమేజయుడి సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

మహాహనుస్సు : రోహిణీవసుదేవుల కొడుకు. - మత్స్య.

మహాహయుడు : యయాతి వంశపురాజు. - భాగ.

మహాహ్రాదం : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే ఎప్పుడూ దురదృష్టం దరిచేరదు. ఒకనెల ఉపవాసం ఉంటూ ఇక్కడ గడిపితే మోక్షం వస్తుంది. - భార.

మహిమానుడు : ఒక ఆదిత్యుడు. సిద్ధి, భగుల కొడుకు.

మహిలారోప్యం : చూ. పంచతంత్రం.

మహిషకం/మాహిషకం : 1. ఒక తెగ. ఒకప్పుడు వీళ్ళు క్షత్రియులు. కానీ దుర్మార్గ వర్తనంవల్ల శూద్రు లయ్యారు. అర్జునుడు తన దిగ్విజయయాత్రలో వీరిని ఓడిస్తాడు. - భార. 2. ఇప్పటి మైసూరుని పూర్వులు ఇలా పిలిచేవారు. - భార.

మహిషాక్షుడు : సుబ్రహ్మణ్యస్వామితో తలపడిన రాక్షసుడు. - స్కంద.

మహిషాద : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మహిషాననుడు : సుబ్రహ్మణ్యస్వామికి అనుచరుడు. - భార.

మహిషాసురమర్దిని : చూ. త్రికళ, మహిషాసురుడు.

మహిషాసురుడు : శాపంవల్ల మహిష్మతి అనే ఆమె మహిషమై ఉంది. కొలనులో పడ్డ సింధుద్వీపుడనే రాజు రేతస్సును అదిమింగి, గర్భం ధరించి మహిషాసురుణ్ని కంటుంది. - వరా. రంభుడు మహిషంతో రమించగా పుట్టిన వాడు - దే.భా. ఇతడు శివుణ్ని మరణం లేకుండేట్లు వర మిమ్మంటాడు. అది అసాధ్యమని చెప్తే స్త్రీచేతిలో మరణించేట్లు వర మిమ్మంటాడు. ఇతడి అకృత్యాలకు తాళలేక దేవతలందరూ తమ 'నారితేజాల్ని' ఒకచోట కలిపి ప్రార్థిస్తారు. దేవి ప్రత్యక్షమై ఇతణ్ని సంహరిస్తుంది. ఇతడి కొడుకు గజాసురుడు. మంత్రి ఉదర్కుడు.

మహిషుడు : అనుహాతుడి కొడుకు. ఇతడి తల్లి సూర్మి. - భాగ.

మహిష్మతి/మాహిష్మతి : 1. అంగిరసుడి ఆరోకూతురు. ఈమెనే అనుమతి అనికూడా అంటారు. 2. నర్మదానది తీరాన ఉన్న పట్టణం. ఇక్ష్వాకుడి కొడుకు దశాశ్వుడు, కార్తవీర్యార్జునుడు దీన్ని తమ రాజధానిగా చేసుకొని పరిపాలించారు. - భార.

మహిష్మానుడు : 1. హేహయ వంశానికి చెందిన రాజు. కార్తవీర్యార్జునుడు రాజధానిగా చేసుకొని పరిపాలించిన 'మాహిష్మతీపురాన్ని' నిర్మించిం దితడే. మహిష్మానుడు కట్టించాడు కాబట్టే దీన్ని మాహిష్మతీ పురమన్నారు. - బ్రహ్మ. 2. వృష్ణి వంశపురాజు. కుణి అనే రాజు కొడుకు. - భాగ.

మహీజిత్తు : ద్వాపరయుగంలో నివసించాడు. మాహిష్మతీ పురపు రాజు. సంతానం లేకపోవ డంతో శ్రావణమాసంలో ఏకాదశి వ్రతం చేసి సంతానం పొందుతాడు. - పద్మ. పురా.

మహీదాసుడు : ఒక ఆచార్యుడు. ఐతరేయ బ్రాహ్మణ, ఐతరేయ అరణ్యాకాలను రాశాడవి ప్రతీతి. ఇతడు నూటపదహారు

ఏర్పు బలికాదని ఛాన్దోగ్యోపనిషత్తూ జైమినీయ ఉపనిషద్బ్రాహ్మణమూ చెప్తున్నాయి.-ఛాన్దో.ఉ.

మహీరథుడు : వైశాఖ మాసంలో వ్రతాన్ని ఆచరించి గొప్పవాడైన రాజు. నరకంలో ఉన్న వాళ్ళకు ఒక రోజు పుణ్యాన్ని ధారపోస్తాడు. వాళ్ళందరూ నరకంనుంచి విముక్తులౌతారు. ఇతడి గురువు కశ్యపుడు. - పద్మ.పురా.

మహేంద్రం : పవిత్ర పర్వతాల్లో ఒకటి. క్షత్రియవధ తరువాత పరశురాముడు ఇక్కడ కొంతకాలం నివసించాడు. - భార.

మహేంద్రుడు : పాటలి అనే రాకుమారి తండ్రి. చూ. పాటలీపుత్ర.

మహేశుడు : శివుడి అవతారం. శివుడి ద్వారపాలకుడు వేతాళుడు భూమిమీద జన్మించినప్పుడు పార్వతీ పరమేశ్వరులు శారదా, మహేశులుగా జన్మించారు. - శివపురాణం.

మహేశ్వరపురం : పవిత్రస్థలం. ఇక్కడ శివుణ్ని ఆరాధిస్తే అన్ని కోరికలూ నెరవేరుతాయి. - భార.

మహేశ్వరీధార : పవిత్రస్థలం. దన్ని దర్శిస్తేనే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

మహేశ్వరుడు : శివుడి పేరు.

మహోత్థం : ఒక జనపదం. నకులుడు దీన్ని జయిస్తాడు. - భార.

మహోదయపురి : కుబేరుడి రాజధాని. దీన్నే అలకాపురి అనికూడా అంటారు. - దే.భా.

మహోదయుడు : వశిష్ఠుడి కొడుకుల్లో ఒకడు. త్రిశంకుడు విశ్వామిత్రుడి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహిస్తాడు. దీనికి విశ్వామిత్రుడు వశిష్ఠుణ్నీ, మహోదయుణ్నీ కూడా ఆహ్వానిస్తాడు. మహోదయు డీఆహ్వానాన్ని తిరస్కరించి విశ్వామిత్ర, త్రిశంకులను చండాలురుగా చిత్రిస్తూ వర్తమానం పంపిస్తాడు. విశ్వామిత్రుడు కోపించి ఇతణ్నే శూద్రుడుగా మారమని శపిస్తాడు. - వా.రామా.

మహోదరుడు : 1. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార. 2. కద్రువ కొడుకు. శివభక్తుడు. పరశురాముణ్నే పిల్చుకొని రావడానికి శివు డితణ్నే పంపిస్తాడు. - బ్రహ్మ. 3. రుషి. రాము డీపేరే ఉన్న రాక్షసుణ్నే వధిస్తే అతడి తల ఇతడి పాదాని కంటుకొని ఎంతకీ రాదు. రాము డితణ్నే 'సరస్వతీ నౌశన' మనే తీర్థంలో స్నానం చెయ్యమంటాడు. అప్పు డాకపాల మూడి వస్తుంది. - భార. 4. రావణుడి సేనలోని రాక్షసుడు. - ఉ.రా. 5. ఘటోత్కచుడి మిత్రుడు. - స్కాం.పు. 6. రావణుడి కొడుకు. నీలుడి చేతిలో హతుడు. - రామా. 7. సుమాలి మంత్రి. - రామా. 8. పుష్పోత్కట, విశ్రవసుల కొడుకు. హనుమంతు డితణ్నే వధిస్తాడు.-రామా.

మహోదర్యుడు : ప్రతిరోజు ఉదయాన్నే స్మరింపదగిన రాజు. - భార.

మహౌజసం : ఒక క్షత్రియవంశం. వరయుడు ఈ వంశంలో పుట్టాడు. - భార.

మహౌజసుడు : భారతదేశానికి చెందిన రాజు. కురుక్షేత్రయుద్ధానికి రమ్మని పాండవు లితడికి ఆహ్వానం పంపిస్తారు. - భార.

మాకంది : ద్రుపదుడి పట్టణం. ఇది గంగానది తీరంలో ఉంది. చూ. కపటభిక్షువు.

మాగధి : ఐదునదుల మధ్యనుంచి ప్రవహించే నది. - వా.రామా.

మాగధులు : ఒక తెగవారు. ముఖస్తుతి చెయ్యడం వీరి వృత్తి. ఈవృత్తిని వీరి కిచ్చింది బ్రహ్మ. పృథు చక్రవర్తి జన్మించినప్పుడు మాగధు డతణ్నే స్తుతిస్తాడు. అప్పట్నుంచీ వీరికీ వృత్తి వచ్చింది. - విష్ణు.

మాఘ(మాస)ం : నెలల్లో ఒకటి. పౌష్య, ఫాల్గుణాల మధ్య వస్తుంది. ఈనెల్లో ప్రయాగలో స్నానం చేస్తే పాపాలన్నీ పోతాయి. ఈ

నెలంతా ఒంటిపూట భోజనం చేస్తే వచ్చే జన్మలో ధనవంతులుగా పుడతారు. భీష్ముడు మరణించిం దీనెలలోనే. - భార.

మాణిధరుడు : ఒక యక్షుడు. చూ. దేవారణ్యం.

మాణిభద్రుడు/మణిభద్రుడు : 1. ఒక యక్షుడు. తామ్రలిప్తి పట్టణం దగ్గరుండేవాడు. ఎవరన్నా వ్యభిచారం చేస్తే ఆ రాత్రికి తన గుళ్ళో ఉంచి మరుసటి రోజు ఆదేశపు రాజు దగ్గర హాజరు పరిచేవాడు. ఒకసారి సముద్రదత్తు డనే వైశ్యుడు వ్యభిచారం చేసి పట్టుబడి భార్య తెలివితేటలవల్ల బైటపడతాడు. - కథాసరి. 2. చంద్రవంశపురాజు. భార్య కవిక. వీరి కొడుకులు ఏడుగురు ఇంద్రజాలం నేర్చుకొని అగస్త్యుణ్ని పరిహాసం చేయబోయి అతడి శాపానికి గురై ఏడు తాడిచెట్లై శ్రీరామబాణంవల్ల శాపవిముక్తు లౌతారు. 3. యక్షుడు. - భార. 4. శివుడి పారిషదుడు. 5. కుండధారుడి దగ్గరుండే గంధర్వుడు. ఇతడో బ్రాహ్మణుడికి ధనానికున్న అనిత్యత్వాన్ని, మనిషి అనిత్యత్వాన్ని గురించి చెప్పి అతడికి ధనమివ్వకుండానే పంపిస్తాడు. - భార. 6. కుబేరుడి దళవాయి. ప్రహస్తుడితో యుద్ధం చెయ్యడంలో ఇతడి తల వంకర తిరుగుతుంది. అందుకని ఇతడిని 'పార్శ్వమౌళి' అని అంటారు. - ఉ.రా.

మాణివరుడు : యక్షుడు. మందర పర్వతం మీద ఉంటాడు. - భార.

మాండవి : దశరథుడి కొడుకైన భరతుడి భార్య. ఈమె కుశధ్వజుడి కూతురు. ఊర్మిళ, శ్రుతకీర్తుల సోదరి. సుబాహు, శూరసేనులు వీరి కొడుకులు. వీళ్ళు సింధునది దగ్గర గంధర్వుల నోడించి పట్టణాల్ని నిర్మించుకుంటారు. - ఉ.రా.

మాండవ్యుడు : 1. ఋషి. ఇతణ్నే అణిమాండవ్యు డనీ అంటారు. ఇతణ్నే ఒకసారి రావణుడు బాధపెడతాడు. "నువ్వే కోతివల్ల ఇలాగే బాధపడతావని" ఇతడు శపిస్తాడు. - కంబ.రామా. 2. ముని. దొంగలొకసారి రాజు ధన మపహరించి ఇతడి ఆశ్రమంలో ఉంచి వెళ్తారు. రాజభటు లితడే దొంగ అనుకొని ఇతణ్ని రాజాజ్ఞ ప్రకారం కొరత వేస్తారు. కానీ తప్పు తెలుసుకొని క్షమించమని కోరతారు. ఇతడు కొరత అనుభవిస్తున్నప్పుడు కౌశికుడి కాలు తగిలి పుండు రేగుతుంది. నాకీ బాధ కలిగించినవాడు సూర్యోదయంలోపల మరణిస్తా డని శపిస్తాడు. కౌశికుడి భార్య సూర్యోదయం కాకుండా చేస్తుంది. చిన్నప్పుడు తూనీగలను పట్టుకొని కొరతవేయటంవల్ల ఇలాటి శిక్షను యముడు ఇతడికి విధిస్తాడు. మాండవ్యుడు కోపించి శూద్రస్త్రీకి పుట్టమని యముణ్ని శపిస్తాడు. యముడే విదురుడుగా జన్మిస్తాడు. - భార./మార్క.

మాండూకేయుడు : పైలుడి శిష్యుడైన ఇంద్ర ప్రమితికి శిష్యుడు. ఋగ్వేద సంహిత నుపదేశం పొందాడు. దాన్ని దేవమిత్రుడి కుపదేశించాడు. - భాగ.

మాతంగి : ఏనుగులకు ఆదిమాత. క్రోధవశ కూతురు. దక్షుడి మనమరాలు. కశ్యపుడి భార్య. వీరు తొమ్మిదిమంది అక్కచెల్లెళ్ళు. ఈమెనుంచే ఏనుగులు జన్మించాయి. - వా.రామా.

మాతంగుడు : మతంగ ఋషినే మాతంగుడనీ పిలుస్తారు. చూ. మతంగుడు.

మాతరిశ్వుడు : ఒక దేవత. అగ్ని జన్మ గురించి వేదాల్లో భిన్న కథలున్నాయి. ఇది మేఘాల్లో పుట్టి కాంతి రూపంలో భూమిని చేరుతున్నా మనుషులకు కనిపించకుండా అదృశ్యంగా ఉండేది. దీన్ని భూమినుంచి సేకరించి భృగువు కుటుంబానికిచ్చి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఏర్పరచుకొనే సౌకర్యం కలిగించింది మాతరిశ్వుడే. - ఋగ్వేదం.

మాతలి : ఇంద్రుడి సారథి. ఇతడి కూతురు గుణకేశి. ఈమెను ఆర్యకుడి మనమడు

సుముఖుడి కిచ్చి వివాహం చెయ్యాలనుకొని ఆర్యకుణ్ణే అడుగుతారు. అతడు గరుత్మంతుడు తన కుమారుణ్ణే అపహరించాడని, అలానే మనమడిని కూడా అపహరిస్తాడని కాబట్టి వివాహం చెయ్యనని అంటాడు. కానీ మాతలి ఇంద్రుడి ద్వారా విష్ణువుకి చెప్పించి సుముఖుణ్ణే చిరాయువుని చేసి తన కూతుర్నిచ్చి పెండ్లి చేస్తాడు. - భార.

మాతృకలు : అంధకాసురుడితో యుద్ధం చేసేటప్పుడు రుద్రుడి అంగం నుంచి, నృసింహ మూర్తి అయిన విష్ణువు అంగం నుంచి పుట్టిన కొందరు స్త్రీ గణదేవతలు. ముల్లోకాల్లో బలి, పూజాదులు ఇచ్చేవాళ్ళను వీళ్ళు రక్షిస్తుంటారు. వీరిలో బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనే ఏడుగురు ముఖ్యులు. వీరిని సప్తమాతృక లంటారు.

మాతృతీర్థం : కురుక్షేత్రానికి సమీపాన ఉన్న పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే సంతానం ఎక్కువగా కలుగుతుంది. - భార.

మాథర వనం : దక్షిణ భారతంలోని పవిత్ర స్థలం. - భార.

మాథరుడు : 1. సూర్యుడికి సేవ చేయడానికి ఇంద్రుడు నియమించినవాడు. ఇతడు ఎప్పుడూ సూర్యుడికి కుడివైపున కూర్చొని ఉంటాడు. - భవిష్య. 2. అష్టదశ వినాయకులలో ఒకడు. 3. ఒక ఆచార్యుడు. సాంఖ్యకారికావృత్తి ఇతడి రచనే నంటారు. - కౌషీతకీ బ్రాహ్మణం.

మాద్రవతి : 1. పరీక్షిత్తు భార్య. జనమేజయుడి తల్లి. - భార. 2. మాద్రి పేరు. - భార.

మాద్రి : పాండురాజు రెండో భార్య. మద్రదేశపు రాజు కూతురు. శల్యుడి సోదరి. నకుల సహదేవుల తల్లి. ఈమెతో రమించబోయి పాండురాజు ముని శాపంవల్ల మరణిస్తాడు. ఈమె సహగమనం చేస్తుంది. - భార.

మార్ద్రేయు జాంగలం : పూర్వం భారతదేశంలోని నివాసస్థలం. - భార.

మాధవి : 1. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార. 2. ధర్మధ్వజుడి భార్య. ఈమె కూతురు తులసి. - బ్ర.వై. 3. యయాతి కూతురు. ఈమెను గుర్రాలకు బదులుగా గాలవ, గరుడలకిచ్చి ఈమె దగ్గరనుంచి గుర్రాల్ని సంపాదించుకోమంటాడు. గాలవు డీమెను ఇక్ష్వాకుడికిచ్చి గుర్రాల్ని పొందుతాడు. వీరికి వసుమనస్సు పుడతాడు. ఇక్ష్వాకుడు తిరిగి ఈమెను గాలవుడికిస్తాడు. అప్పుడత డీమెను దివోదాసు కిస్తాడు. వీరికి ప్రవర్ధనుడు పుడతాడు. దివోదాసు తిరిగి గాలవుడి కిస్తాడు. గాలవు డీమెను మళ్ళీ ఔశీనరుడి కిస్తాడు. వీరి కొడుకు శిబి. ఔశీనరుడుకూడా మాధవిని గాలవుడి కిస్తాడు. ఈ గుర్రాల్నీ, మాధవినీ గాలవుడు విశ్వామిత్రుడి కిస్తాడు. వీరికి అష్టకుడు పుడతాడు. - భార.

మాధవుడు : 1. శ్రీకృష్ణుడి పేరు. మనన, ధ్యాన, యోగాలతో అర్థమౌతాడు కాబట్టి మాధవు డన్నారు. - భార. 2. విక్రముడి కొడుకు. చంద్రకాలను వివాహమాడా లనుకుంటాడు. కానీ ఆమె సలహా ప్రకారం ప్లక్ష ద్వీపానికి వెళ్లి సులోచనను వివాహమాడతాడు. - పద్మ.పురా. 3. ధూమ్రవర్ణ, యదువుల కొడుకు. - హరివంశం. 4. బ్రాహ్మణుడు. యజ్ఞంలో ఒక మేక సలహాననుసరించి గీతలో నవమాధ్యాయాన్ని చదివి బలిఇస్తాడు. అది మోక్షాన్ని పొందుతుంది. - పద్మ.పురా. 5. 14వ శతాబ్దానికి చెందిన వేదాంతి.

మాధ్యమికవాదం : క్రీ॥శ॥ 2వ శతాబ్దానికి చెందిన నాగార్జునుడు ప్రారంభించిన మహాయాన బౌద్ధశాఖ. దీని ప్రకారం జగత్తు శూన్యం.

మానగర్వ : బ్రహ్మ శాపంవల్ల ఆడకోతిగా పుట్టిన గంధర్వకన్య. కేసరి అనే వానరానికి భార్య అవుతుంది. ఈమె పేరు అంజన. వీరి సంతానం హనుమంతుడు. చూ. హనుమంతుడు.

మానవం : ఉపపురాణాల్లో ఒకటి.

మానవర : అర్ధలోభు డనేవాడి భార్య. ఇంకొకర్ని వివాహమాడటానికి భర్తకు విడాకు లిస్తుంది. - కథాసరి.

మానవర్ధకం : భారతదేశంలోని నివాస స్థలం. - భార.

మానవి : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

మానసద్వారం : మానస సరస్సు దగ్గరి పర్వతం. ఈ సరస్సులోకి వెళ్ళాలంటే పర్వతం నుంచే వెళ్ళాలి. అందుకని దీనికీ పేరువచ్చింది. దీని మధ్య పరశురాముడి ఆశ్రమం ఉంది. - భార.

మానసపుత్రులు : బ్రహ్మ తన నుంచి సృష్టించిన ప్రజాపతులను మానసపుత్రు లంటారు. వీళ్ల భృగు, పులస్త్య, పులహ, క్రతు, అంగిరస, మరీచి, దక్ష , అత్రి, వశిష్ఠులు. వీళ్ల తొమ్మిది మంది - విష్ణు. వీళ్ల భార్యలు వరసగా ఖ్యాతి, భూతి, సంభూతి, క్షమ, ప్రీతి, సన్నతి, ఊర్జ, అనసూయ, ప్రసూతులు.

మానసం : హాటకదేశంలోని కొలను. హంస లిక్కడ నివసిస్తాయి. - భార.

మానసాదేవి : కశ్యపుడి మానస పుత్రిక. ఈమెను జరత్కారువని కూడా పిలుస్తారు. చూ. జరత్కారువు.

మానిని : 1. రాజ్యవర్ధనుడి భార్య. భర్తకు తలంటి పోస్తూ తెల్ల వెంట్రుకలు చూసి అతడికి ముసలితనం వచ్చిందని దుఃఖిస్తుంది. జనులు, ఈమె కలిసి రాజు ఆయుష్యం పెంచమని సూర్యుణ్ని ప్రార్థిస్తారు. 2. విశ్రవసు తల్లి. తృణబిందు కూతురు.

మానుషతీర్థం : కురుక్షేత్రానికి సమీపాన ఉన్న కొలను. ఒకసారి ఒక జింకను వేటగాడు గాయపరుస్తాడు. జింక పరుగెత్తి ఈ కొలనులో పడుతుంది. దాంట్లోంచి పైకి రాగానే అది మనిషి అవుతుంది. అప్పట్నుంచే దీనికి మానుషతీర్థ మని పేరు వచ్చింది. - భార.

మానుషాదం : ఒక వృషభం. దీని చర్మంతో చేసిన భేరులు జరాసంధుడి చైత్రక గిరి శృంగాల్లో ఉన్నాయి. అక్కడకు ఇతరులు ప్రవేశిస్తే ఆ భేరులు వాటంతట అవే మోగుతాయి.

మాందకర్ణి : ముని. ఇతడి తపస్సు విఘ్నం చెయ్యడానికి దేవతలు అప్సరసల్ని పంపుతారు. ఇతడు ఒక కొలనులో భవనం నిర్మించి అందులో వారితో రమిస్తుండేవాడు. దీనివల్లే ఆ సరస్సుకు పంచాప్సరసం అనే పేరు వచ్చింది. - రామా.

మాంధాత : యువనాశ్వుడు ఇంద్రదైవతమనే యజ్ఞం చెయ్యడంవల్ల పుట్టిన కొడుకు. భార్య బిందుమతి. ఇతడికి పురుకుత్సుడు, అంబరీషుడు, ముచికుందుడు అనే కొడుకు లున్నారు. ఇతడి కూతుళ్ళను సౌభరి కిచ్చి వివాహం చేస్తాడు. రావణుణ్ని బంధిస్తాడు. బ్రహ్మ కోరిన ప్రకారం వదిలేస్తాడు. లవణుడి చేతిలో ఓడిపోతాడు. వసుహోముడనే రాజు దగ్గర 'దండోత్పత్తి క్రమం' గురించి తెలుసుకుంటాడు. - భార.

మాన్యవతి : అవీక్షిత్తు భార్య. - మార్క.

మాఘ్రి : 1. గౌతముడి శిష్యుడు. ఆత్రేయుడి గురువు. - బ్రహ్మ. 2. శివభక్తుడు. కాలభీతి తండ్రి చూ. కాలభీతి.

మాయ : 1.పుణ్యక్షేత్రం. దీన్నే గంగాద్వార మంటారు. 2.విష్ణువు సహవాసిని. అనృత, నికృతులను పుట్టింది. ఈమె 'మృత్యువు' కు జన్మనిచ్చింది. దీని తత్త్వాన్ని విష్ణువు నారదుడుకి బోధిస్తాడు.- అగ్ని.

కోసల దేశంలోని గాధి అనే బ్రాహ్మణుడు తనను 'మాయ' ను చూపించమని విష్ణువును ప్రార్థిస్తాడు. విష్ణువు అంగీకరిస్తాడు. కొన్నాళ్ల తర్వాత మాయాతత్వం అతడికర్థమై సంసారాన్ని వదిలి విష్ణువును పూజిస్తాడు. - జ్ఞానవాసిష్ఠం. 3.వేదకాలం మొదట్లో ఈ పదానికి 'భ్రమ'

అన్న అర్థం లేదు. ఉపనిషత్తుల భావవాద విజృంభణ తర్వాత ఈ జగత్తు 'భ్రమ' అన్న అర్థంతో 'మాయ' అనే పదాన్నుపయోగించారు. తొమ్మిదో శతాబ్దంలో శంకరుడు 'మాయా' పదాన్ని 'భౌతికసత్యం' అనే అర్థంలో ఉపయోగించారు. అతడి దృష్టిలో సత్యం రూపరహితమైన, అగోచరమైనబ్రహ్మమాత్రమే.

మాయాకేకి : రావణుడు అందరు రాజులను జయించాలనుకొని పుష్పక విమానం మీద బయల్దేరి ఉశీరవీర పర్వతం మీద దిగుతాడు. అక్కడ మరుత్తుడనే రాజు మాహేశ్వర మనే యజ్ఞం చేస్తుంటాడు. దేవతలు కూడా హవిర్భాగాలను స్వీకరించడానికి వస్తారు. రావణుణ్ని చూడంగానే దేవతలంతా మారువేషాల్లో పారిపోతారు. ఇంద్రుడు నెమలిగా మారతాడు. ఇంద్రుడు ఆ రూపానికి ముచ్చటపడి దానికి తన కళ్లు కూడా ఇస్తాడు. – ఉ.రామా.

మాయాధరుడు : రాక్షసుడు. ఇతణ్ని వధించమని ఇంద్రుడు పురూరవుణ్ని అడుగుతాడు. పురూరవు డితణ్ని ఓడిస్తాడు. ఇంద్రుడు పురూరవుడి గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తాడు. ఆ విందులో రంభ నృత్యం చేస్తుంటుంది. పురూరవు దాన్నృత్యంలోని లోపాన్ని ఎత్తి చూపడం సహించలేని రంభ గురువు తుంబురుడు, ఇతడికి భార్యా వియోగం కలిగేట్లు శపిస్తాడు. అందుకనే ఊర్వశి నొకసారి గంధర్వు లెత్తుకొని పోతారు. – కథాసరి.

మాయాపురి : రాక్షసుల నగరం. చూ. క్రౌంచ ద్వీపం

మాయామృగం : సీతను సమ్మోహ పరచడానికి మారీచుడు లేడి రూపాన్ని ధరించి ఆశ్రమం చుట్టు పక్కల తిరుగుతుంటాడు. ఇదే మాయామృగం. చూ. మారీచుడు

మాయావతి : మన్మథుడి పునర్జన్మ కోసం రతీదేవి ఎదురు చూస్తుంటే నారదుడు వచ్చి అతడు ప్రద్యుమ్నుడుగా పుట్టడం, శంబరాసురు డతణ్ని సముద్రంలో పడవెయ్యడం, అతణ్నో చేప మింగటం వంటివన్నీ చెప్తారు. అప్పుడామె దాసీ వేషంలో 'మాయావతి' అనేపేరుతో శంబరు డింటికి వస్తుంది. చేప కడుపులోని బాలుణ్ని పెంచి పెద్ద చేసి భార్యలా ప్రవర్తిస్తుంటుంది. తర్వాత బాలుడి కీవిషయమంతా చెప్తుంది. అతడికి సర్వశత్రు మాయావినాశని అనే విద్య నేర్పిస్తుంది. దాంతో అతడు శంబర సంహారం చేస్తాడు. ఈమే అతణ్ని ద్వారకకు తీసుకు పోతుంది. – విష్ణు.

మాయావశిష్ఠుడు : సూర్యవంశపు రాజులలో మిత్రసహుడనే వాడు అయోధ్యను పరిపాలించేవాడు. ఒకసారి అతడు వేటకువెళ్లి ఇద్దరు రాక్షసులను చూసి వారిలో ఒకణ్ని వధిస్తాడు. రెండోవా డితడిమీద పగ తీర్చుకోడానికి ఎదురుచూస్తుంటాడు. మిత్రసహుడు వశిష్ఠుడు గురువుగా అశ్వమేధ యాగం చేస్తుంటే మాయా వశిష్ఠుడి వేషంతో రాజు దగ్గరకు వెళ్ళి మాంసం వండి పెట్టమని చెప్పి వెళ్తాడు. నిజమైన వశిష్ఠుడు దాన్ని తిని రాజును రాక్షసుడవు కమ్మని శపిస్తాడు. చూ. కల్మాషపాదుడు.

మాయావాదం : ఇంద్రియ గోచరమైన భౌతిక ప్రపంచం మాయ అని చెప్పే సిద్ధాంతం.

మాయావి : 1.మయుడి కొడుకు. 2.దుందుభి కొడుకు. దుందుభిని వాలి సంహరించాడు. ఆ కోపంతో మాయావి వాలితో యుద్ధానికి వెళ్లి అతడి చేతిలో మరణిస్తాడు. – రామా.

మాయాశివుడు : జలంధరుడనే రాక్షసుడు పార్వతిని మోహించి ఆమె దగ్గరకు శివుడి రూపంలో వస్తాడు. ఇతడే మాయా శివుడు. ఇతడి మాయలకు పార్వతి లోబడదు. ఐనా దీనికి ప్రతిగా విష్ణువు జలంధరుడి భార్య బృంద దగ్గరకు జలంధరుడి రూపంలో వెళ్లి ఆమెతో సుఖించి ఆమె శాపానికి గురౌతాడు. – పద్మపురాణం.

మాయాసీత : సీతారామ లక్ష్మణులు అరణ్యవాసం చేస్తున్నపుడు రావణుడు సీతనెత్తుకొని పోవడానికి వస్తాడు. అప్పుడు సీత అగ్నిలో ప్రవేశిస్తుంది. మాయాసీత రావణుడి ముందు ఆవిర్భవిస్తుంది. రావణుడు లంకకు తీసుకొని వెళ్లిందీ, రావణుడి మరణం దాకా లంకలో ఉన్నదీ రాము డగ్నిలో ప్రవేశించమని అడిగిందీ ఈమాయా సీతనే. ఈమె అగ్నిలో ప్రవేశించగానే అసలు సీత బైటకు వస్తుంది.

మాయాసురుడు : రాక్షసుడు. ఇతడి కూతురు సోమప్రభ. - కథాసరి.

మారిష : 1. కంథుడనే మునితో రమించి అతడి కోపానికి భయపడి, అప్పుడు తన శరీరం నుండి బైటకు వచ్చిన అతడి వీర్యాన్ని చెట్ల చిగుళ్లకు పూసి వెళ్లిన ప్రమ్లోచన కూతురు. చంద్రుడీమెను ప్రచేతసుల కిచ్చి వివాహం చేస్తాడు. వీరికి దక్షుడు పుడతాడు. ఈమె చంద్రవతి అనే నదిని కూడా కంటుంది. పూర్వజన్మలో బాలవిధవ ఐన ఈమె కామాతురతతో భర్తల నిమ్మని కోరడంతో ఈ జన్మలో ప్రచేతసు లందరూ భర్త లయ్యారు. - విష్ణు./మత్స్య. 2. దేవమీఢుడి భార్య. అతన్నే శూరు డంటారు. వీరికి వసుదేవుడు, పృథ మొదలైన వాళ్లు పుడతారు.

మారీచం : ఉపపురాణాల్లో ఒకటి.

మారీచుడు : పూర్వం జితుడనే వాడు సనక సనందాదుల శాపం వల్ల తాటక, సునందలకు ఇలా పుట్టాడు. ఇతడి సోదరుడు సుబాహుడు. అగస్త్యుణ్ని మింగబోయి అతడి శాపానికి గురౌతాడు. రావణుడి ఆజ్ఞప్రకారం బంగారు లేడిగా మారి రాముడి ఆశ్రమం చుట్టుపక్కల తిరుగుతుంటాడు. మాయలతో రాముణ్ని దూరంగా తీసుక పోయి చివరి కతడి చేతిలో మరణిస్తాడు. ఇతడి కొడుకు కాలనేమి. - రామా.

మారుత : నలభై తొమ్మిది వాయువులు. మా. దిరి.

మారుత గణ తీర్థం/మరుద్గణ తీర్థం : ఒక పవిత్ర స్థలం. - భార.

మారు తంతవ్యుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

మారుతం : దక్షిణ భారతదేశంలోని ఒక నివాస స్థలం. ఈ దేశ ప్రజలు కౌరవుల పక్షాన పోరాడారు. క్రౌంచారుణ వ్యూహంలో కౌరవులకు సహాయపడ్డారు. - భార.

మారుతస్కంధం : దేవతల సైన్యం. దాని నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి. - భార.

మారుతాశనుడు : సుబ్రహ్మణ్య స్వామి యోధుడు. - భార.

మారుధం : పురాణ ప్రసిద్ధమైన దేశం సహదేవుడు దీన్ని జయిస్తాడు. - . భార

మార్కండేయ పురాణం : అష్టాదశ పురాణాల్లో ఒకటి. ధర్మాధర్మ విచక్షణ ఇందులోని ప్రధానాంశం. కార్తీక మాసంలో పౌర్ణమి రోజున దీన్ని దానమివ్వడం చాలా మంచిది. - అగ్ని.

మార్కండేయం : ప్రసిద్ధమైన పవిత్ర స్థలం. గంగా గోమతీ నదులు కలిసే చోట కాశీకి పదహారు మైళ్ల దూరాన ఇది ఉంది. దీన్ని దర్శించిన వారికి అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

మార్కండేయుడు : మనస్విని, మృకండుల కొడుకు. శివభక్తుడు. శివుడి ఆజ్ఞ ప్రకారం ఇతడు పదహారేళ్లవరకే జీవించి ఉంటాడు. కాని ఇతడు శివుణ్ని ప్రార్థించి మృత్యువును ఎదిరించి మృత్యుంజయు డయ్యాడు. ఇతడి భార్య ధూమ్రవతి. కొడుకు వేదశిరుడు. ప్రళయ సమయంలో కూడా ఇతడు బతికే ఉంటాడు. పుణ్యతోయ అనే నదిని చూస్తాడు. - భాగ.

మార్గణ ప్రియ : పృథ, కశ్యపుల కూతురు. - భార.

మార్గశీర్ష మాసం : పురాణ ప్రసిద్ధమైనది. ఈ నెలంతా కేవలం ఆహారం తీసుకుంటూ జీవిస్తే అన్ని వ్యాధులనుంచి పాపాల నుంచి విము క్తులౌతారు. ఈనెల్లో ద్వాదశి రోజు కేశవుణ్ని పూజించి ఉపవాసం ఉంటే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది.-భార.

మార్దమహర్షి : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

మార్జారుడు : జాంబవంతుడి కొడుకు. ఇత డినుంచే పిల్లి జాతి ఉద్భవించింది.-బ్రహ్మ.

మార్తాండుడు : 1. దేవతల హవిర్భాగాలు వారి కందాలని అదితి సూర్యుణ్ని ఆరాధిస్తుంది. సూర్యుణ్నుంచి సుషుమ్న అనే రశ్మి అదితి గర్భంలో ప్రవేశిస్తుంది. దీనివల్లే మార్తాండుడు పుడతాడు. ఇతడి తేజస్సుకు అనేక మంది రాక్షసులు దగ్ధమౌతారు. - మార్క. 2. బ్రహ్మాండం బద్దలై నప్పుడు పుట్టాడు. అందువల్ల ఆ పేరు వచ్చింది. - మత్స్య. 3. విశ్వకర్మ ఒక పురుషుణ్ని ఒక స్త్రీ నీ సృష్టిస్తాడు. పురుషు డామెను చూసి మోహ పరవశుడై ఉన్నప్పుడు బ్రహ్మ వచ్చి 'మూర్తో భవ!' అని ఆ కన్య నిస్తాడు. కాబట్టే ఇతణ్ని మార్తాండు డన్నారు. వీరికి ఏకాదశ రుద్రులు పుడతారు. - భార.

మార్తికావనం : భారతదేశంలోని ఒక ప్రాంతం. పాండవుల కాలంలో దీన్ని శల్యుడు పరి పాలించాడు. ఈ రాజ్యంలో క్షత్రియులందర్నీ పరశురాముడు వధించాడు. అర్జును డోసారి కృతవర్మ కొడుకును దీనికి రాజుగా చేస్తాడు. - భార.

మాల : పూర్వకాలం లోని భారతీయుల నివాసస్థలం.

మాలతికుడు : సుబ్రహ్మణ్య స్వామి అనుచ రుడు. - భార.

మాలవం : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

మాలవతి : 1. ఉపబర్హణుడనే గంధర్వుడి భార్య. అతడి కోసారి రంభను చూడగానే రేతఃపతన మౌతుంది. బ్రహ్మ ఇతణ్ని శపిస్తాడు. ఇతడు ప్రాణాలు వదుల్తాడు. ఈమె తన భర్తను బతికించమని దేవతలందర్నీ అడిగినా వారు మాట్లాడరు. అప్పు డామె దేవత లందర్నీ శపించబోతుంది. అప్పుడు దేవత లతణ్ని బతికిస్తారు. తర్వాతి జన్మలో ఈమె సృంజయుడి కూతురు జాతస్మర గా పుట్టి ఉపబర్హణుణ్నే భర్తగా పొందుతుంది. - బ్ర.వై. 2. కుశధ్వజుడి భార్య. వేదవతి తల్లి. - బ్ర.వై.

మాలి : దేవవతి, సుకేశుల కొడుకు. సుమాలి, మాల్యవంతుల సోదరుడు. ఇతడి భార్య వసుధ. అనిలుడు, హరుడు, సంపాతి ఇతడి కొడుకులు. స్వర్గం మీదకు దండెత్తి వెళ్లి గరుత్మంతుడి చేతిలో మరణిస్తాడు. - ఉ.రా.

మాలిని : 1. కణ్వాశ్రమ సమీపంలోని నది. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామి ఏడుగురు తల్లుల్లో ఒకతె. - భార. 3. విశ్రవసుకు పరిచర్యలు చెయ్యడానికి పంపిన ముగ్గురు రాక్షస స్త్రీలలో ఒకతె. విశ్రవసు, మాలినులకు విభీషణుడు పుడతాడు. - భార. 4. అంగదేశంలోని పట్టణం. జరాసంధుడు దీన్ని కర్ణుడికిస్తాడు. - భార. 5. పూర్వజన్మలో శబరి పేరు. చూ. శబరి. 6. ప్రమ్లోచ, పుష్కరుల కూతురు. ఈమెను 'రుచి' వివాహమాడతాడు. వీరి కొడుకు రౌచ్యుడు. అతడు 'మనువు' అయ్యాడు. - మార్క. 7. శ్వేతకర్ణుడి భార్య అజపార్శుడి తల్లి. - హరి. 8. అజ్ఞాతవాసంలో ద్రౌపది పేరు. - భార.

మాలేయుసులు/మాలేయులు : విభీషణుడి మంత్రివర్గంలోని వారి పేరు. అనల, అనిల, హర సంపాతులు నలుగురు విభీషణుడి మంత్రులు. - వా.రామా.

మాల్యపిండకం : కశ్యపుడి వంశంలో జన్మించిన సర్పం. - భార.

మాల్యవంతం : ఒక కొండ. కిష్కింధ దగ్గర ఉంది. వాలిని సంహరించిన తర్వాత వర్షాకాలమంతా రామలక్ష్మణులిక్కడే ఉన్నారు.

మాల్యవంతుడు : దేవవతి, సుకేశుల కొడుకు. గరుత్మంతుడికి భయపడి పాతాళానికి పారిపోతాడు. రావణుడు లంకను పరిపాలించేప్పుడు మళ్లీవచ్చి ఇతడి మంత్రిగా ఉంటాడు. రావణుడికి రాముడి విషయంలో సంధి చేసుకోమని చెప్తాడు. కానీ రావణుడు వినడు. ఇతడు నర్మద అనే గంధర్వ స్త్రీ కూతురు సుందరిని వివాహ మాడతాడు. అనల అనే కూతురు, అనిశ, క్రోధాదులైన కొడుకులు ఇతడికి పుడతారు. - ఉ.రామా.

మాళవి : అశ్వపతి భార్య. సావిత్రి తల్లి. - భార.

మాళవులు : మాళవి, అశ్వపతులకు జన్మించినవారిని మాళవులంటారు.-భార.

మావసుడు : అచ్ఛోద తండ్రి. - అచ్ఛోద.

మావెల్లకం : పూర్వం భారతీయుల నివాస స్థలం. త్రిగర్త రాజు సుశర్మ మావెల్లకులతో కలిసి అర్జునుడితో పోరాడతాడు. అర్జునుడు వీరందర్నీ వధిస్తాడు. - భార.

మావెల్లుడు : ఉపరిచర వసువు నాలుగో కొడుకు. ఇతడు ధర్మరాజు రాజసూయ యజ్ఞానికి వస్తాడు. - భార.

మాసం/మాషం : పూర్వం బరువుకు సంబంధించిన కొలత. చూ. త్రసరేణువు.

మాసవ్రతోపవాసం : ఏయే నెలల్లో ఏయే వ్రతాలు చెయ్యాలనే విషయాన్ని పురాణాలు చెప్పాయి. అశ్వయుజ మాసంలో పగలు/రాత్రి ఉపవాసం ఉంటే సంతానం కలుగుతుంది. కార్తీక మాసంలో ద్వాదశి నాడు విష్ణువును పూజిస్తే గోదాన యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. ఇట్లాంటివి చాలా ఉన్నాయి. - భార.

మాహికం : పూర్వం భారతదేశంలోని నివాస స్థలం. - భార

మాహిష్మతి : విప్రజిత్తి అనే రాక్షసుడి కూతురు. సింధుద్వీపుడనే రాజును ప్రేమిస్తుంది. విరహం తాళలేక వనాల్లో సంచరిస్తుంది. అక్కడి మునుల బాధకు ఓర్చుకోలేక మహిషరూపం ధరించి వారి హోమకుండాల్ని పాడుచేస్తుంది. శంబరుడనే వాడు 'నీవు నూరేళ్లు ఇలాగే ఉండమని' శపిస్తాడు. కొడుకు పుట్టినతర్వాత శాపవిమోచన మౌతుం దంటాడు. దీనికే సింధుద్వీపుడి రేతఃప్రభావంవల్ల మహిషాసురుడు పుడతాడు. ఈమెకు శాప విమోచన మౌతుంది. - వరా.

మాహిష్మతీపురం : నిషదుడి నగరం. అగ్ని దేవుడి వరం కారణంగా ఇక్కడి స్త్రీలు జారిణులైనా దోషాన్ని పొందరు. సహదేవుడు దీన్ని జయిస్తాడు. నీలుడు దీన్ని రాజధానిగా చేసుకొని పరిపాలిస్తాడు. కార్తవీర్యార్జునుడికి ఇదే రాజధాని. - భార.

మాహేయం : పూర్వం భారతదేశంలోని ఒక నివాస స్థలం. - భార.

మాహేయులు : ఇప్పుడు 'ముల్తాన్' అనే చోట ఉన్న ప్రాచీనులు.

మాహేశ్వరం : ఉపపురాణాల్లో ఒకటి.

మితధ్వజుడు : విదేహ రాజు. ధర్మధ్వజ జనకుడి తండ్రి. - భాగ.

మిత్ర : పార్వతి పరిచారిక. - భార.

మిత్రుడు : ద్వాదశాదిత్యులలో ఒకడు. మిత్రావరుణుల్ని ఇద్దరినీ కలిపి పూజిస్తే వర్షాలు కురుస్తాయి. ఇతడు సువ్రత, సత్యసంధులనే వారిని సుబ్రహ్మణ్యస్వామికి ఇచ్చాడు. - భార.

మిత్రఘ్నుడు : రామ రావణ యుద్ధంలో రావణుడి పక్షాన పోరాడిన రాక్షసుడు. శ్రీరాము

డితణ్ని వధిస్తారు. - వా.రామా.

మిత్రజ్ఞుడు : పాంచజన్యుడనే అగ్ని కొడుకు. ఐదుగురు దేవ వినాయకుల్లో ఒకరు. - భార.

మిత్రదేవుడు : సుశర్మ సోదరుడు. అర్జును డితణ్ని వధిస్తారు. - .భార

మిత్ర ధర్ముడు : పాంచజన్యుడనే అగ్ని కొడుకు. - భార.

మిత్రభేదం : చూ. పంచతంత్రం.

మిత్రవర్ధనుడు : పాంచజన్యుడనే అగ్ని కొడుకు పంచదేవ వినాయకుల్లో ఒకరు. - భార. చూ. మిత్రజ్ఞుడు.

మిత్రవర్మ : త్రిగర్త రాజు సుశర్మ సోదరుడు. అర్జును డితణ్ని వధిస్తారు. - భార.

మిత్రవానుడు : 1. పాంచజన్యుడనే అగ్ని కొడుకు. పాంచదేవ వినాయకుల్లో ఒకరు. - భార. 2. సొపురంలో నివసించిన తపస్వి. శివాలయంలో కూచొని గీత చదివి సంపూర్ణ మానసిక ప్రశాంతతని పొందారు. - పద్మ.పురా.

మిత్రవింద : అవంతి రాజులైన విందానువిం దుల చెల్లెలు. శ్రీకృష్ణుడి మేనత్త రాజాధిదేవి కూతురు. శ్రీకృష్ణుణ్ని వరిస్తుంది.

మిత్రవిందుడు : ఒక దేవుడు. రథంతర మనే హవిస్సు ఇతడికి చెందుతుంది. - భార.

మిత్రసఖుడు : సూర్య వంశపురాజు. సుదా సుడి కొడుకు. భార్య మదయంతి. తనకు నరమాంసం పెట్టాడని చెప్పి వశిష్ఠ డితణ్ని రాక్షసుడయ్యేట్లు శపిస్తారు. ఇతడు వశిష్ఠుడికి ప్రతిశాపమివ్వబోయి కూడా, గురువని తలచి శాప జలాన్ని తన కాళ్ల మీదే పోసుకుంటారు. అందుకని కల్మాషపాదు డయ్యారు. వశిష్ఠుడి కొడుకు కూడా ఇతణ్ని శపిస్తారు. సంభోగిస్తున్న బ్రాహ్మణ దంపతుల్లోని బ్రాహ్మణుణ్ని చంపి బ్రాహ్మణి శాపానికి గురౌతారు. సతీ సంగమం చేస్తే మరణిస్తావని ఆమె శపిస్తుంది. ఉదంక స్పర్శతో శాపవిమోచన మౌతుంది. ఇతడి భార్యకు వశిష్ఠుడివల్ల అశ్మకుడు పుడతారు. - భార./విష్ణు.

మిత్రసహుడు : సూర్య వంశపు రాజు. ఇతడినే కల్మాషపాదు డనీ అంటారు. చూ. మిత్రసఖుడు, కల్మాషపాదుడు.

మిత్రసేనుడు : సుశర్మ సోదరుడు. త్రిగర్తా ధిపతి. ఇత డర్జునుడి చేతిలో మరణిస్తారు. - భార.

మిత్రాయువు : పాంచాల దేశపు రాజు. దివోదాసుడి కొడుకు.

మిత్రావరుణులు : ద్వాదశాదిత్యులలో ఇద్దరికీ కలిపి పెట్టిన పేరు. వీళ్లిద్దరూ ఎప్పుడూ కలిసే ఉండేవారు. అగస్త్య, వశిష్ఠులు మిత్రావరుణుల కొడుకులుగా పుడతారు.

మిత్రుడు : రాజు. ఇతడి భార్య గిరిభద్ర. చాక్షుషమను వితడి కొడుకు. - మార్క.

మిత్రేయుడు : చంద్రవంశపు రాజు. దివోదాసు కొడుకు. చ్యవనుడి తండ్రి.

మిథి : జనకుడు. నిమిని మథింపగా పుట్టారు కాబట్టి మిథి అనే పేరొచ్చింది.

మిథిల : మిథి పాలించిన దేశం. దీన్నిప్పుడు 'తిర్హట్' అంటున్నారు. జనకుడు దీన్ని పాలించాడు. ఇది విదేహ దేశపు రాజధాని. - కంబ. రామా.

మిథువు : 1. అరిష్టసేనుడి కొడుకు. భరతుడు అశ్వమేధయాగం చెయ్యబోతుంటే ఇతణ్నీ, యజ్ఞనిర్వాహకుడు ఉపమన్యువునూ పాతాళానికి తీసుకెళ్లారు. ఉపమన్యువు కొడుకు దేవాపి ఇతణ్ని జయించి వారిని విడిపిస్తారు. - బ్రహ్మం. 2. ఆర్షషేణుడు యాగం చేస్తుంటే అతణ్నీ అతడి భార్యనీ రుత్విజుణ్నీ ఇతడు తీసుకెళ్లారు.

మిశ్రకం : 1. ఒక జాతి గుర్రం. నేటి ఈజిప్టు ప్రాంతానిది. - భార. 2. ద్వారకలోని ఉద్యానవనం. - భార. 3. కురుక్షేత్రంలోని పవిత్ర స్థలం. ఇక్కడ స్నానం చేస్తే భారత

దేశంలోని అన్ని పుణ్యతీర్థాల్లో స్నానం చేసిన ఫలితం వస్తుంది - భార

మిశ్రకేశి : 1 దేవతా స్త్రీ పృథ కశ్యపుల కూతురు భర్త రౌద్రాశ్వుడు కొడుకు అవ్యగ్రానుడు ఇతడే కాక ఇంకో తొమ్మిది మంది కొడుకు లున్నారు - భార 2 వాసుదేవుడి సోదరుడు వత్సకుడి భార్య - భాగ.

మిశ్రి : ఒక సర్పం - భార

మీఢ్వాంశుడు : దక్షుడనే రాజు కొడుకు ఇతడి కొడుకు శర్వుడు - భాగ.

మీనాంకుడు · మన్మధుడు

మీనాక్షి : రెండో మధురలోని దేవి

మీమాంస : వేదార్థం ఇది అని నిశ్చయింప తగిన న్యాయాన్ని తెలిపే శాస్త్రం దీంట్లో కర్మకాండని పూర్వ మీమాంస అని బ్రహ్మ కాండని ఉత్తర మీమాంస అని అంటారు వీటినే కర్మమీమాంస బ్రహ్మమీమాంస అంటారు

ముకుటం క్షత్రియ వంశం విహాసుడనే క్రూరుడు పుట్టిం దీవంశంలోనే - భార

ముకుటుడు సుబ్రహ్మణ్య స్వామి అనుచరుడు - భార

ముకులుడు . పూరు వంశపు రాజు బాహ్యాశ్వుడి కొడుకు ఇతడి సోదరులు సృంజయ బృహదిషు యవీనర కృములు వీరిని పాంచాలు లంటారు ముకులుడి కొడుకు పంచాశ్వుడు - అగ్ని

ముక్తాఫలకేతువు · విద్యాధర యువకుడు విద్యుత్ప్రభుడి కొడుకు విద్యుద్ధ్వజుణ్ని సంహరించడానికి పుట్టాడు ముక్తావళి చంద్ర కేతువులు తల్లిదండ్రులు గంధర్వ రాజు పద్మశేఖరుడి కూతురు పద్మావతి అనేక కష్టాలను అధిగమించి ఇతణ్నే వివాహమాడుతుంది - కథాసరి

ముఖకర్ణి : సుబ్రహ్మణ్య స్వామి అనుచరుడు - భార

ముఖమండిక : ఒక బాల గ్రహం దీన్నే దితి అని కూడా అంటారు - భార

ముఖరం · కశ్యపుడి వంశంలోని సర్పం - భార

ముఖసేచకం . ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

ముచికుందుడు : సూర్య వంశపు రాజు మాంధాత కొడుకు ఇతడికి చంద్రముఖి అనే కూతురుంది ఆమె భర్త శోభనుడు అతడోసారి వీరింటికి వచ్చి ఏకాదశి ఉపవాసం ఉండి మరణిస్తాడు కుబేరుణ్నే జయిస్తాడు పరశురాము డితడికి ధర్మోపదేశం చేస్తాడు ప్రాతఃస్మరణీయుల్లో ఇత డొకడు దేవతలను యుద్ధంలో సహాయంచేస్తే వా రితణ్నే వరం కోరుకోమంటారు ఇత డలసి ఉండటంవల్ల తనను నిద్రాభంగం కలిగించిన వార్ని చూస్తేనే భస్మమయ్యేట్లు వర మడుగుతాడు దానివల్లే కాలయవను డితడి చూపులకు భస్మమౌతాడు - విష్ణు /భాగ

ముంజకేతువు : రాజు ధర్మరాజు సభలో ఉండేవాడు - భార

ముంజకేశుడు రాజు రివంద్రుడనే రాక్షసుడి అంశతో జన్మించాడు యుద్ధంలో పాల్గొనమని పాండవు లితడికి ఆహ్వానం పంపిస్తారు - భార

ముంజపృష్ఠం హిమాలయాల్లోని ఒక ప్రదేశం రుద్రు డిక్కడ తపస్సు చేస్తాడు

ముంజవటం · 1 కురుక్షేత్రం దగ్గరున్న పవిత్ర స్థలం ఇక్కడో రాత్రి గడిపితే గణపతికి సమానం అవుతారు - భార 2 గంగానది తీరాన ఉన్న పవిత్ర స్థలం ఇక్కడ శివుణ్నే ఆరాధించడం గంగాస్నానం చేయడం అనే రెండు పనుల వల్ల సర్వ పాపాల నుంచి విముక్తులౌతారు - భార

ముంజవానం . పర్వతం హిమాలయాల్లో

ఉంది శివుడు తరచూ ఇక్కడే తపస్సు చేస్తుండే వాడు సాధ్య రుద్ర విశ్వదేవ వాయు యమ వరుణ భూత నాసత్య గంధర్వ యాతుధానాదులు శివుణ్ణి ఆరాధించడానికి ఇక్కడికి వచ్చేవారు -భార

ముంజావటం . హిమాలయాల్లోని ఒక ప్రదేశం ఒకసారి ఇక్కడికి పరశురాముడు విచ్చేసి అక్కడి మునులకు జడలు ముడివేసుకొండని చెప్పాడు - భార

ముంజుడు · రుషి ధర్మరాజును గౌరవించాడు - భార

ముండకం · అరణ్యం శ్రీరాము డరణ్య వాసం చేస్తున్నప్పుడు దీంట్లో ప్రవేశిస్తాడు అగస్త్యు డిక్కడే ఉండేవారు - కంబ రామా

ముండవేదాంగం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

ముండి : సుబ్రహ్మణ్య స్వామి అనుచరి - భార

ముండుడు : చూ చండముండులు

ముదావతి విదూరథుడనే రాజు కూతురు ఈమెను కుజంభుడు పాతాళంలో దాచిపె డతాడు ఇతడి ముసలం సునంద / సౌనంద మనేది స్త్రీ స్పర్శ తగిలితే శక్తిహీనమౌతుంది ముదావతి దాన్ని స్పృశిస్తుంది ఈమె సోదరులు సుమతి సునీతులను కూడా ఇతడు బంధిస్తాడు వత్సంధ్రుడనే రాజు వీరిని విడిపిస్తాడు ఈమె వత్సంధ్రుణ్ణే వివాహమాడుతుంది ప్రాంశుడు బలి చందుడు మొదలైన వారు వీరి కొడుకులు - మార్క

ముదావర్తుడు : హేహయ వంశంలోని రాజు - భార

ముదిత · సహాదనే అగ్ని భార్య - భార

ముద్గరపర్ణకం : కశ్యపుడి వంశంలోని సర్పం - భార

ముద్గర పిండకం : సర్పం కద్రూ కశ్యపుల సంతానం - భార

ముద్గలుడు · 1 తక్షక వంశంలోని సర్పం సర్పయాగంలో మరణించింది - భార 2 రుషి సాధుశీలి ధాన్యం పోగు చేసి పర్వదినాల్లో దానం చేస్తుండేవాడు దుర్వాసు డితడి ఆతిథ్యానికి సంతోషించి నీకు స్వర్గం వస్తుం దని చెప్పి వెళ్తాడు ఇతడి కలాగే స్వర్గం లభిస్తుంది కాని దాని అనిత్యత్వం గురించి తెలుసుకొని వదిలేస్తాడు - భార 3 భర్మ్యాశ్వుడి కొడుకు వీరి కొడుకులు మౌద్గ ల్యులు అవీనరుడు సృంజయుడు కాంపిల్యుడు ఇతడి సోదరులు ఇతడి కొడుకు దివోదాసుడు గౌతముడి భార్య అహల్య ఇతడి కూతురే - భాగ.

ముద్రలు : మాంత్రికుడు మంత్రోచ్చారణ చేసేటప్పుడు కొన్ని భంగిమలను ఉపయో గించాలి వీటిని ముద్ర లంటారు అంజలి వందిని ఊర్ధ్వ వరాహాది భేదాలతో ఇవి చాలా రకాలుగా ఉంటాయి - అగ్ని

ముని . 1 యుష్మం తల్లి ఈమె భర్త కశ్యప ప్రజాపతి ఈమె గంధర్వులక్కూడా జన్మనిచ్చింది - భార 2 అహహ్ అనే వసువు కొడుకు - భార 3 కురు రాజు కొడుకు ఇతడి తల్లి వాహిని - భార 4 ద్యుతిమంతుడి ఏడుగురు కొడుకుల్లో ఒకడు - మార్క

మునిదేశం : క్రౌంచద్వీపంలోని దేశం - భార

ముని వీర్యుడు . విశ్వదేవతల్లో ఒకడు - భార

ముముచుడు : దక్షిణ భారతంలో నివసించిన రుషి - భార

మురి తొమ్మిదో నందుడి భార్య ఈమె శూద్ర స్త్రీ కొడుకు చంద్రగుప్తుడు

మురాసురుడు : 1. రాక్షసుడు. దనువు కశ్యపుల కొడుకు. బ్రహ్మ గురించి తపస్సు చేసి తన చెయ్యి ఎవరిమీద పడితే వారు భస్మమయ్యేట్లు వరం పొందుతాడు. - వామన. ఇతడికి నాలుగు వేల మంది కొడుకులు. ఇతడు వరప్రభావం వల్ల యక్ష గంధర్వుల్ని ఓడించి దేవేంద్రుణ్ని భూమికి పంపించి యముడి మీద దండెత్తాడు. యముడు విష్ణువును ప్రార్థిస్తాడు. విష్ణు వితణ్ని ఇతడి కొడుకులు అంతరిక్ష నరకాసురుల్ని వధిస్తాడు. - భాగ. 2. తాళజంఘుడి కొడుకు. విష్ణు వితడి చేతిలో ఓడిపోయి బదరికాశ్రమంలోని గుహలో దూరి యోగమాయతో అక్కడ ఇతణ్ని వధిస్తాడు. - పద్మ. 3. యాదవ రాజు. ఘటోత్కచుడి మామయ్య. - స్కాంద.

ముర్మురం : నది. దీన్నుంచే అగ్ని జన్మించాడు. - భార.

ముష్టికుడు : చూ. చాణూరుడు.

ముహూర్త : రెండో దక్ష ప్రజాపతి కూతురు. ధర్ముడి భార్య. వీరి సంతానాన్ని మౌహూర్తికులని పిలుస్తారు.

మూకాంబ : సహ్యా పర్వతం దగ్గర ఆవిర్భవించి ఉండే పరాశక్తి అవతారం.

మూకుడు : 1. రాక్షసుడు. శివభక్తుడు. అర్జునుణ్ని పరీక్షించడానికి శివుడు కిరాత రూపంలో వచ్చినప్పుడు ఇతడు పంది రూపంలో అర్జునుడిపై పడతాడు. చూ. అర్జునుడు. 2. తక్షక వంశంలోని సర్పం. జనమేజయుడి సర్ప యాగంలో మరణిస్తుంది. - భార. 3. చండాలుడు. నరోత్తముడనే బ్రాహ్మణు డితడి దగ్గర నీతిసూత్రాలు నేర్చుకుంటాడు. - పద్మ.పు.

మూర్తి : దక్షుడి పదముగ్గురు కూతుళ్లలో ఒకతె. ఈమె భర్త ధర్ముడు. వీరి సంతానమే నరనారాయణులు. - భాగ.

మూర్తులు : చూ.అష్టమూర్తులు.

మూలకుడు : 1. అశ్మకుడి కొడుకు. పరశురాముడికి భయపడి స్త్రీల మధ్య దాక్కోవటంతో నారీకవచు డనేపేరువచ్చింది. రవి వంశానికి మూలమైన వాడు కాబట్టి మూలకుడనే పేరొచ్చింది. ఇలబిలుడు, విశ్వసహుడు ఇతడి కొడుకులు. - భాగ./విష్ణు. 2. కుంభకర్ణుడి కొడుకు. 'మూలా' నక్షత్రాన పుట్టాడు కాబట్టి కుంభకర్ణు డితణ్ని పారవేస్తాడు. తేనెటీగ లితణ్ని పెంచుతాయి. రాముడి సహాయంతో సీత ఇతణ్ని సంహరిస్తుంది. - ఆనంద.రామా.

మూషకం : భారత దేశంలోని ఒక నివాస స్థలం. - భార.

మూషకాదం : కద్రూ కశ్యపుల సంతానం. సర్పం. వరుణుడి ఆస్థానంలో ఉండి అతణ్ని పూజిస్తుంటుంది. ఒకసారి నారదుడు దీన్ని మాతలికి పరిచయం చేస్తాడు. - భార.

మూషికం : ఒక దేశం. ఇప్పటి కొచ్చిన్ ఉన్న ప్రదేశం.

మూషిక (స్త్రీ) : చూ. పంచతంత్రం.

మూషికుడు : వర్తకుడు. ఏ పెట్టుబడి లేకుండా ధనం సంపాదించవ చ్చనడానికి ఇతడు ఉదాహరణ. చచ్చిన ఎలుకను పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేసి ధనవంతుడయ్యాడు. కాబట్టి ఈ పేరువచ్చింది. చచ్చిన ఎలుకను ధనవంతుడి పిల్లికి ఆహారంగా అమ్మి అతడి నుంచి సెనగలు తీసుకుంటాడు. వాటిని రుచికరంగా చేసి కట్టెల వాళ్ల కమ్మి వారి దగ్గరనుంచి పెద్ద ఎత్తున కట్టెలు కొని వాటిని వర్షాకాలంలో అమ్మి ధనం సంపాదించి కిరాణా కొట్టు పెడతాడు. ఆ రకంగా వ్యాపారం అభివృద్ధి చెందింది. - కథాసరి.

మృకండుడు : నియతి, విధాతల కొడుకు. ఇతడి భార్య మనస్విని. వీరి కొడుకు మార్కండేయుడు. చూ. మార్కండేయుడు.

మృగధూమం : కురుక్షేత్ర సమీపంలోని పవిత్ర

స్థలం. ఇక్కడి మహాదేవుణ్ని పూజిస్తే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

మృగమంద : కశ్యపుడి కూతురు. చూ. మృగాలు

మృగవ్యాధుడు : 1. ధనుర్విద్య నేర్చుకోవాలని తపస్సు చేస్తున్న పరశురాముణ్ని పరీక్షించడానికి మారువేషంలో వచ్చిన శివుడు. - బ్రహ్మ. 2. ఏకాదశ రుద్రులలో ఒకరు. - భార.

మృగాలు : మృగాలన్నీ కశ్యప ప్రజాపతి నుంచే జన్మించాయి. మరీచి కొడుకు కశ్యపుడు. ఇతడి భార్య క్రోధవశ. వీరి కూతురు మృగి. మృగి నుంచి మృగాలు జన్మించాయి. - వా.రామా.

మృగాంకకం : ఖడ్గం. కుబేరుడొక యక్షుణ్ని శపించి సింహంగా మార్చి దాన్ని మహాబలి ద్వారపాలికగా ఉండమంటాడు. ఏ మానవుడైనా నిన్ను జయించినప్పుడు నీకు శాపవిముక్తి కలుగుతుందని చెప్తాడు. ఒకసారి శ్రీదత్తుడనే బ్రాహ్మణుడు దీన్ని జయించి యక్షుడికి శాపవిముక్తి కలిగిస్తాడు. ఆ యక్షుడు శ్రీదత్తుడికిచ్చిన ఖడ్గం పేరే మృగాంకకం. - . కథాసరి.

మృగాంకవతి : శ్రీబింబకి అనే రాజు కూతురు. చూ. శ్రీదత్తుడు.

మృగావతి : చూ. ఉదయనుడు.

మృగి : లేళ్ల/జింకల తల్లి. చూ. మృగాలు

మృచ్ఛకటిక : శూద్రకుడి నాటకం.

మృడుడు : రుద్రుడి పేరు. సుఖింప చేసే వాడని అర్థం.

మృతం : చూ. ప్రమృతం.

మృతసంజీవని : మరణించిన వారిని బతికించే ఓషధి. లక్ష్మణుణ్ని బతికించడానికి హనుమంతుడు దీన్ని తీసుకొస్తాడు. ఇది ఋషభాద్రి మీద ఉంది. దీంతోబాటు శల్యకరణి, విశల్యకరణి, సంధానకరణి వంటి ఓషధులు కూడా ఉన్నాయి. - కంబ.రామా.

మృత్తికావతి : ప్రాచీన భారతదేశంలోని ఒక నివాస స్థలం. - భార.

మృత్యువు : 1. మరణ దేవత. అధర్ముడి భార్య హింస. వీరి కొడుకు అనృతుడు. కూతురు నికృతి. వీరికి భయ, నరక, మాయా, వేదనలు పుడతారు. పదార్థాన్ని నశింపజేసే మృత్యువుకు వీరిలోని మాయ జన్మనిస్తుంది. - అగ్ని. 2. భూభారాన్ని భరించలేని భూమి బ్రహ్మను ప్రార్థిస్తుంది. దాన్ని తగ్గించే ఉపాయం దొరక్క బ్రహ్మకు కోపం వస్తుంది. ఆ కోపంలోనుంచి స్త్రీ పుడుతుంది. ఆమె మృత్యువు. - భార.

మృదుకుడు : యదువంశం వాడు. అక్రూరుడి తమ్ముడు.

మృదుపత్తు : యదువంశం వాడు. అక్రూరుడి తమ్ముడు.

మృష : అధర్ముడి భార్య. వీరి సంతానం దంభ, మాయలు. - భాగ.

మేక పెంటిక : 1. కాటకోటడు అనే గొల్లవాడు మేక పెంటికనే శివ లింగంగా భావించి దానికి క్షీరాభిషేకం చేస్తుండేవాడు. ఇతడి తండ్రి దాన్ని ఎగతాళి చేస్తూ ఆ మేక పెంటికను తంతాడు. ఇతడు తండ్రి తల నరుకుతాడు. అప్పుడే కైలాసం లోని హర్మ్య కటకాలు విరిగిపడతాయి. ఆ పెంటిక శివలింగమై ప్రకాశించింది. - బస. 2. కోటడనే గొల్లడికి కూటడనే కొడుకున్నాడు. వీరిదగ్గరకో బ్రాహ్మణుడు వచ్చి కోటణ్ని శివపూజకు పాలిమ్మంటాడు. కోటడు కూటడికి చెప్తాడు. కూటడు శివపూజ ఎలాఉంటుందో చెప్తే తప్ప పాలివ్వనంటాడు. బ్రాహ్మణు డొక మేకపెంటిక మీద పాలు పోసి ఇదే శివ పూజ అని చెప్తాడు. కూటడు అప్పట్నుంచి శివపూజ స్వయంగా చేస్తుంటాడు. ఇది విని తండ్రి అక్కడికి వెళ్లి

చూస్తే విజంగానే లింగ ముంటుంది. దీన్నే కోటకూటేశ్వర లింగ మంటారు.

మేఖల : పురాణ ప్రసిద్ధమైన దేశం. ఈ దేశీయుర్ని మేఖలు లంటారు. వీరు భీష్ముడి అంగరక్షకులు. మౌలికంగా క్షత్రియులైనా బ్రాహ్మ ణులపట్ల ఈర్ష్య వహించడంతో శూద్రు లయ్యారు. - భార.

మేఖలకన్యక : నర్మదా నది. మేఖల పర్వతంలో పుట్టింది. కాబట్టి దీని కీపేరువచ్చింది.

మేఖలుడు : వింధ్య పర్వత ప్రాంతంలో ఉన్న రుషి.

మేఘకర్ణి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మేఘనాదుడు : చూ. ఇంద్రజిత్తు.

మేఘపుష్ప : శ్రీకృష్ణుడి రథాన్ని లాగే గుర్రం. - భార.

మేఘమాల : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మేఘమాలి : 1. రామలక్ష్మణులతో పోరాడిన రాక్షసుడు. ఖరుడి సైన్యాధిపతి. - వా.రామా. 2. సుబ్రహ్మణ్యుడికి మహామేరు విచ్చిన ఇద్దరు పారిషదుల్లో ఒకడు. ఇంకొకడు కాంచనుడు. - భార.

మేఘవర్ణుడు : 1. పంచతంత్రంలో ఒక పాత్ర. చూ. పంచతంత్రం. 2. ఘటోత్కచుడి కొడుకు. యౌవనాశ్వుడి నగరంలోని యాగా శ్వాన్ని ధర్మజుడి యాగంకోసం తన రాక్షస మాయతో తెస్తాడు.

మేఘవాసుడు : రాక్షసుడు. వరుణుడి సభలో ఉండి అతణ్నే ఆరాధిస్తుంటాడు. - భార.

మేఘవాహనుడు : రాజు. జరాసంధుడి అనుచరుడు. - భార.

మేఘవాహిని/మేఘవాసిని : స్కందుడి అనుచరి.

మేఘవేగుడు : కౌరవుల పక్షాన ఉండి పాండ వులకు వ్యతిరేకంగా పోరాడిన సైనికుడు. అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భార.

మేఘశర్మ : బ్రాహ్మణుడు. సూర్యారాధకుడు. శంతనుడు రాజ్యాన్ని పరిపాలిస్తున్నప్పుడు కరువు వస్తే ఇతడు సూర్యుణ్నే ఆరాధించి వర్షాలు పడేలా చేస్తాడు. - భవిష్య.

మేఘస్వన : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

మేఘసంధి : జరాసంధుడి పౌత్రుడు. సహదే వుడి కొడుకు. రాజగృహపుర మితడి రాజధాని. - భార. మగధరాజకుమారుడు. అర్జునుడితో పోరాడి ఓడిపోతాడు. - భార.

మేఘహాసుడు : రాహువు కొడుకు. తండ్రికి వచ్చిన ఆపదను తప్పించడానికి గౌతమీనది తీరంలో తపస్సు చేస్తాడు. దీనివల్ల ఆకాశంలో గ్రహ మవుతాడు. - బ్రహ్మ.

మేద/మేథ : 1. ఐరావత వంశానికి చెందిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 2. ప్రసూతి, దక్షులకు పుట్టిన ఇరవైనలుగురు కూతుళ్ళలో ఒకతె. ధర్మదేవుడి భార్య. - విష్ణు.

మేదిని : భూమికి ఉన్న ఇంకోపేరు. మధు కైటభులనే రాక్షసుల మేదస్సు నీటిలో పడి అదే భూమి అయింది. అందువల్ల భూమికి మేదిని అనే పేరువచ్చింది. - దే.భా.

మేధ : ధర్మదేవుడి భార్య. ప్రసూతి, దక్షులకు పుట్టిన ఇరవైనలుగురు కూతుళ్ళలో ఒకతె. - విష్ణు

మేధాతిథి : 1. స్వాయంభువమనువు మనమడు. సరూప, ప్రియవ్రతుల కొడుకు. అగ్నీధ్రుడు మొదలైనవా ళ్ళితడి సోదరులు ప్రియవ్రతుడి మరణం తర్వాత ప్లక్షద్వీప రాజ య్యాడు. ఇతడి కేడుగురు కొడుకులు. - బ్రహ్మ. 2. పూరువంశపు రాజు. కణ్వుడి

కొడుకు. ఇతడి కొడుకులు దుష్యంత, ప్రవీరులు. శకుంతలను వివాహం చేసుకుం దీ దుష్యంతుడే. - భార. 3. అరుంధతి తండ్రి. జ్యోతిష్టోమ యజ్ఞం చేశాడు. - కాళికాపురాణం. 4. ఒకనది. దీంట్లోనే అగ్ని పుట్టింది. - భార. 5. చిరకారి తండ్రి. ఒకసారి భార్యమీద కోపంవచ్చి ఆమెను చంపమని కొడుకు నాజ్ఞాపిస్తారు. చంపాలా వద్దా అని కొడుకు ఆలోచిస్తుంటాడు. ఈలోగా తండ్రి కోపం తగ్గిపోతుంది. కొడు కామెను చంపనందుకు సంతోషిస్తాడు. - భాగ.

మేధానిధి : ఋషి. మనుధర్మశాస్త్రానికి వ్యాఖ్యానం రాశాడు. చూ. చిరకారి.

మేధావి : 1. బాలధి అనే ముని కొడుకు. మంజుఘోష ఇతణ్ని ప్రేమిస్తుంది. కొన్నాళ్ళు కలిసి ఉంటారు. ఇత డొసారి సాయంసంధ్యవార్చేదాకా ఎదురుచూడమంటే ఇప్పటికి 55 సంవత్సరాల, 9 నెలల, 3 రోజులుగా వార్చని సంధ్య ఇప్పుడే వార్చాలా! అంటుంది. అప్పుడతడికి తన తపస్సు గుర్తుకు వచ్చి ఆమెను శపించి చైత్రకృష్ణైకాదశిన ఉపవాసముంటే శాపవిమోచన మౌతుందని చెప్తాడు. - పద్మ. 2. బ్రాహ్మణ బాలుడు. తండ్రికి తత్త్వోపదేశం చేస్తాడు. - భార.

మేధ్య : పవిత్రస్థలం. ఇక్కడో నది ప్రవహిస్తున్నది. ఇక్కడే అగ్ని పుట్టాడు. ప్రాతస్సాయంకాలాల్లో స్మరించుకోదగ్గ నదుల్లో ఇదొకటి. - భార.

మేన : 1. హిమవంతుడి భార్య. మహామేరువు కూతురు. ఈమె కూతుళ్ళు గంగ, ఉమ. వీళ్ళిద్దరూ శివుణ్ని వివాహమాడతారు. - వా.రామా. కొడుకు సునాభుడు. - వామన.పురా. 2. పితరుల కూతురు. పితరులు అనగ్నులు, సాగ్నులు అని రెండు రకాలు. అనగ్నులను అగ్నిష్వాత్తులని, సాగ్నులను బర్హిష దులని పిలుస్తారు. వీరందరికి భార్య స్వధ. ఈమె కూతుళ్ళు మేన, ధారిణి. - విష్ణు.

మేనక : 1. కపిల అనే అప్సరస కూతురు. విశ్వామిత్ర, మేనకలకు శకుంతల పుడుతుంది. విశ్వావసు డనే గంధర్వరాజుకు, ఈమెకు ప్రమద్వర పుడుతుంది. - భార. 2. దక్షుడి మనమరాలు. స్వధ కూతురు. సనత్కుమారుల శాపానికి గురై హిమవంతుడి భార్యగా పుడుతుంది. పార్వతి పుట్టంగానే ఈమెకు శాపవిమోచనమౌతుంది. 3. వైరాజు లనే పితృదేవతల మానసపుత్రిక. హిమవంతు డీమెను వివాహమాడతాడు. వీరికి మైనాకుడు, క్రౌంచుడు మొదలైన కొడుకులు, అపర్ణ, ఏకపర్ణ, ఏకపాటల అనే కూతుళ్ళు పుడతారు. - బ్రహ్మ.

మేరుదానం : ధాన్యాది మేరువులను (రాశులను) దానం చెయ్యడంవల్ల మంచి ఫలితాలు కలుగుతాయి. ధాన్య, లవణ, గుడ, స్వర్ణ, తిల, కార్పాస, ఘృత, రజిత, శర్కరాది మేరువులను దానం చెయ్యడంవల్ల సత్ఫలితాలు కలుగుతాయి. - అగ్ని.

మేరుదేవి : మహామేరు కూతురు. నాభి భార్య. వీరికి విష్ణుమూర్తి ఋషభుడనే పేరుతో పుట్టి ప్రసిద్ధి చెందాడు. - భాగ.

మేరుప్రభ : అరణ్యం. ద్వారక దగ్గరున్న లతావేష్ట పర్వతంమీద మూడు అందమైన అరణ్యాలుండేవి. వాటిలో ఇదొకటి. మిగతావి తాళవన, పుష్పక వనాలు. - భార.

మేరుభూతం : పూర్వ భారతదేశంలోని నివాస స్థలం. - భార.

మేరుమందరం : ఒక పర్వతం. - భాగ.

మేరువు : బంగారు పర్వతం. ఇది భూమి చుట్టూ ఒడ్డాణంలా ఉంటుంది. దీనిచుట్టూ సూర్యచంద్రులు తిరుగుతుంటారు. దీని శిఖరాలపైన దేవతలు విహరిస్తుంటారు. దీనికి ఆయతి, నియతి అనే కూతుళ్ళుంటారు. వీరిని ధాత, విధాతల కిచ్చి వివాహం చేస్తుంది. - బ్రహ్మ.

మేరుధ్రజ . భారతదేశంలోని ఒక పట్టణం విరూపాక్షుడనే రాక్షసుడిక్కడే నివసించేవాడు - భార

మేరుసావర్ణి : ఒక మనువు ఇతడి కూతురు స్వయంప్రభను సీతను వెదకడానికి వెళ్తున్న హనుమంతుడు కలుసుకుంటాడు - వా రామా

మేషహృత్తు : గరుడుడి కొడుకు - భార

మేషుడు : 1 ఇంద్రుడి పేరు మేధాతిథి సోమరసాన్ని ఇంద్రు డీరూపంలో వెళ్ళి స్వీకరి స్తాడు అందువల్ల ఇంద్రుడికీ పేరు వచ్చింది - ఋగ్వేదం 2 సుబ్రహ్మణ్యస్వామి యోధుడు - భార

మైత్ర · 1 ఒక రాక్షసజాతి లోమశుడనే ఋషి వీళ్ళ నెదుర్కోమ్మని ధర్మరాజుకు చెప్తాడు 2 ఒక ముహూర్తం శ్రీకృష్ణుడు హస్తినాపురానికి బయలుదేరిం దీముహూర్తంలోనే - భార 3 ఒక తారాగణం - భార

మైత్రావరుణుడు · పులస్త్యుడి మానస పుత్రుడు

మైత్రావరుణులు · ద్వాదశాదిత్యుల్లో ఇద్దరి పేర్లు అగస్త్యవశిష్ఠులు ఇలా పుట్టారు

మైత్రి : దక్షుడి కూతురు ధర్మదేవుణ్ణి వివాహమాడిన దక్షుడి పదముగ్గురు కూతుళ్ళలో ఈమె ఒకతె వీరి కొడుకు అభయుడు - భాగ.

మైత్రేయి : యాజ్ఞవల్క్యుడి భార్య అతడికి కాత్యాయని అని ఇంకోభార్య ఉంది తప స్సుకు వెళ్ళబోతున్న ఇతణ్నుంచి మైత్రేయి శాశ్వతానందాన్నిచ్చే ఆధ్యాత్మిక విషయాలను నేర్చుకుంటుంది - బృహ

మైత్రేయుడు : ముని వనవాసం చేస్తున్న పాండవుల కుశలాన్ని ధృతరాష్ట్రుడికి చెప్తాడు దుర్యోధను డపహాస్యం చేశాడని భీము డతడి తొడలు విరగ్గొట్టేట్టు శాపమిస్తాడు విదురుడికి ధర్మాన్ని బోధించమని ఇతడికి శ్రీకృష్ణుడు చెప్తాడు విదురు డితడి దగ్గర తత్త్వం నేర్చుకుంటాడు - భాగ.

మైనాకం : 1 పర్వతం మేనకాహిమవం తుల కొడుకు ఇంద్రుడికి భయపడి దక్షిణ సముద్రంలో దాక్కుంటాడు అందుకని ఇతడి రెక్కలు మిగిలే ఉంటాయి లంకకు వెళ్తున్న హనుమంతుణ్ని తనపై విశ్రమించమని కోరతాడు. అత డాకోరిక తీరుస్తాడు - రామా భగీరథుడు దీనిమీదే తపస్సు చేస్తాడు ఇది సువర్ణశిఖరాలతో అలరారుతుంటుంది 2 నర్మదాతీరాన ఉన్న పవిత్రప్రదేశం 3 ఇంకో పర్వతం ఇది క్రౌంచద్వీపంలో ఉంది - భార

మైందుడు : నందుడు

మొగలిపువ్వు : బ్రహ్మ విష్ణుమూర్తి తమ ఎదుట ఆవిర్భవించిన శివలింగం ఆద్యంతాలు చూడ్డానికి వెళ్తారు బ్రహ్మ పైకి వెళ్తుంటే అతడికో మొగలిపువ్వు కనబడుతుంది అది బ్రహ్మకు ఈ లింగం మొదలు చూడటానికి వస్తున్నానని చెప్తుంది నేను లింగం అంతం చూశానని విష్ణువుకు చెప్పమని బ్రహ్మ అడిగితే ఒప్పుకుంటుంది విష్ణువది విని బ్రహ్మకు నమస్కరిస్తాడు అపుడు శివుడు ప్రత్యక్షమై వీరిద్దరూ అబద్ధం ఆడినందుకు మొగలిపువ్వుకు పూజార్హత లేకుండా శపిస్తాడు - శివ

మోక్షం : 1 ప్లక్షద్వీపంలోని ఏడు విభాగాల్లో ఒకటి - భాగ 2 విముక్తి స్వేచ్ఛ జీవాత్మ పరమాత్మతో కలవడాన్ని మోక్ష మంటారు

మోఘవంతుడు : నృగుడి వంశస్థుడైన రాజు

మోఘవతి : 1 మోఘవంతుడి కూతురు భర్త సుదర్శనుడు ఈమెతో నృగుడి వంశం ముగుస్తుంది 2 కురుక్షేత్రం దగ్గరి నది దీన్ని ఓఘవతి అనీ అంటారు

మోదాకి . శకద్వీపంలోని కేసర పర్వతం దగ్గరున్న విస్తారమైన ప్రదేశం - భార

మోదాగిరి : భారతదేశంలోని ఒక ప్రాంతం. ఈ దేశాధిపతిని భీముడు సంహరిస్తాడు. - భార.

మోదాపురం : భరతఖండంలోని ఒక ప్రాంతం. ఈ దేశాధిపతిని అర్జునుడు ఓడిస్తాడు. - భార.

మోదుడు : 1. హిరణ్యాక్షుడి అనుచరుడు. రాక్షసుడు. దేవాసుర యుద్ధంలో వాయువు ఇతణ్ణి సంహరిస్తాడు. 2. ఐరావత వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

మోహకుడు : శ్రీరామభక్తుడైన సురథుడి కొడుకు. శ్రీరాముడి యాగాశ్వాన్ని సుర థుడు ఆటంకపరిచినపుడు జరిగిన యుద్ధంలో మోహకుడు కూడా పాల్గొంటాడు. - పద్మ.పురా.

మోహన : సుగ్రీవుడి భార్య. శ్రీరాముడి యాగాశ్వాన్ని శుద్ధి చేయడానికి సుగ్రీవుడు సర యూనది నుంచి నీళ్ళు తెస్తుంటే ఈమెకూడా అతడికి సహాయం చేస్తుంది. - భార.

మోహనం : భారతదేశంలోని నివాసస్థలం. ఈ స్థలాన్ని కర్ణుడు జయిస్తాడు. - భార.

మోహిని : మహావిష్ణువు అవతారం. దేవదాన వులు అమృతంకోసం పోట్లాడుకొనే సమయంలో విష్ణువు మోహిని అవతారం ఎత్తి రాక్షసుల్ని మాయలో పడవేసి అమృతం దేవతలకు పంచిపెడతాడు. ఇంతటి సౌందర్యానికి శివుడు కూడా ఆకర్షితు డౌతాడు. వీరి సంయోగంవల్ల కాలభైరవుడు/శాస్తుడు పుడతాడు. - భాగ.

మోహుడు : బ్రహ్మ కొడుకు. - భాగ.

మౌంజాయనుడు : మహర్షి. ధర్మరాజు సభలో ఉంటాడు. - భార.

మౌద్గల్యుడు : 1. రావణుణ్ణి శపించిన ముని. కదంబవనంలో స్వస్తికాసనంలో ఉన్న ఇతణ్ణి, ఇతడి శిష్యుల్ని తన చంద్రహాసంతో రావణుడు అవమానపరుస్తాడు. అప్పటినుంచి ఇతడి చంద్రహాసం పనికిరాకుండేట్లు ముని శపిస్తాడు. - కంబ.రా. 2. ముని. ఇతడి భార్య ఇంద్రసేన. ఇతడికి కుష్ఠువ్యాధి ఉన్నా భార్య పరిచర్యలు చేస్తుండేది. ఈమె సేవలకు సంతోషించి ముని వరం కోరుకోమంటే ఈమె ఐదురూపాల్లో వచ్చి తనను రమించమంటుంది. ముని ఆ కోరికతీర్చి, తపస్సు చేసి బ్రహ్మలోకానికి వెళ్తాడు. - భార. 3. శాకల్యుడి శిష్యుడు. జాతుకర్ణికి ఋగ్వేదసంహితను ఉపదేశిస్తాడు. - భాగ.

మౌద్గల్యులు : ముద్గల గోత్రంలో పుట్టిన బ్రాహ్మణులు. చూ. ముద్గలుడు.

మౌనేయులు : ముని, కశ్యపుల సంతానం. గంధర్వులు. వీళ్ళను నాగలోకంనుంచి పురుకుత్సుడు తరిమికొట్టాడు.

మౌర్యులు : చంద్రగుప్తుడి వంశస్థులైన మగ ధరాజులు. పదిమంది. నూటముప్పై ఏడేళ్ళు రాజ్యం చేశారు.

మౌర్వి : ఒక రకం గడ్డి. దీంతోనే ఋషులు మేఖలలు తయారు చేస్తారు. - భార.

మౌహూర్తికాగతి : సూర్యుడు పుష్కర ద్వీపం మధ్యమంచి ప్రయాణిస్తున్నప్పుడు భూమిలో ముప్ఫయ్యవవంతుతో సమానమైన మార్గాన్ని ఆక్రమిస్తాడు. ఇటువంటి సూర్య గమనాన్ని మౌహూర్తికాగతి అంటారు. చూ. సూర్యుడు.

మౌహూర్తికులు : ముహూర్త, ధర్ములకు జన్మించిన దేవగణం.

మ్లేచ్ఛులు : పూర్వం భారతదేశంలో ఒక జాతికి చెందినవారు. స్వర్గంలోని గోవైన నందిని తోకనుంచి వీళ్లు పుట్టారు. భీముడు వీరిని జయిస్తాడు. వీళ్ల రాజు భగదత్తుడు. విష్ణువు అవతారమైన కల్కి వీరిని సంహరిస్తాడు. - భార.



యక్షల్లోమం : ఒక భారతీయ పట్టణం. - భార.

యక్షగ్రహం : యక్షులకు సంబంధించిన దుష్ట గ్రహం. దీని ప్రభావంవల్ల మానవులు పిచ్చివాళ్ళవుతారు. - భార.

యక్షప్రశ్నలు : యమధర్మరాజు బ్రాహ్మణవేషంలో వచ్చి తన అరణిని మృగం తీసికొని వెళ్తున్నదని, దాన్ని తెచ్చివ్వమని ధర్మరాజు నడుగుతారు. అతడు తన సోదరులకు చెప్తారు. వారామృగాన్ని తరిమి అలసిపోతారు. దగ్గర్లోని నీటికోసం ధర్మరాజు నకులుణ్ణి పంపిస్తారు. అతడో కొలనుచూసి దాంట్లో దిగబోతుంటే అశరీరవాణి ఒకటి 'నాప్రశ్నలకు సమాధానం చెప్పి దాంట్లో దిగ'మంటుంది. అతడు దాన్ని పట్టించుకోకుండా దిగి స్పృహతప్పి పడి పోతాడు. మిగతా ముగ్గురుకూడా అలాగే చేస్తారు. ధర్మజుడు అతడు యక్షుడని తెలుసుకొని అతడి ప్రశ్నలకు సమాధానమిచ్చి సోదరులను బతికించుకుంటాడు.

యక్షవాటం : పురాణ ప్రసిద్ధమైన స్థలం. రంభుడనే రాక్షసుడు ఇక్కడే ఒక మహిషిని తన భార్యగా స్వీకరించాడు. - దే.భా.

యక్షి/యక్షిణి : యక్షులలో స్త్రీజాతి. దేవాలయాల్లో ప్రతిష్ఠించే యక్షిణులకు దీర్ఘమైన కళ్ళు ఉండాలి. - అగ్ని. యక్షిణీదేవి నైవేద్యాన్ని స్వీకరిస్తే బ్రహ్మహత్యాపాతకంనుంచి విముక్తులు కావచ్చు. - భార.

యక్షిణీతీర్థం : కురుక్షేత్ర సమీపంలోని ప్రసిద్ధ పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసిన వారి కోరికలు ఫలిస్తాయి. ఇక్కడ పితరులకు తర్పణం వదలడం శ్రేష్ఠం. దీన్ని దర్శిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం లభిస్తుంది. - భార.

యక్షుడు : యక్షు డనేవాడు క్రతుస్థల అనే ఆమెని వివాహమాడా లనుకుంటాడు. కానీ ఆమె వసురుచి అనే గంధర్వుణ్ణి ప్రేమించి ఇతణ్ణి తిరస్కరిస్తుంది. అందుకని ఇతడు వసురుచి రూపంలో వచ్చి ఈమెను వివాహమాడతాడు. వీరికి రజితనాభుడనే కొడుకుకూడా పుడతాడు. అప్పుడితడు తన నిజరూపం ప్రదర్శిస్తాడు. ఆమె చేసేదిలేక ఇతడితోనే కాపురం చేస్తుంది. - బ్రహ్మ.

యక్షులు : ఉపదేవతలు. స్వర్గంలో ప్రధానంగా మూడురకాల తెగలున్నాయి. దేవతలు, గణదేవతలు, ఉపదేవతలు. గణదేవతల్లో ద్వాదశాదిత్యులు, పదిమంది విశ్వదేవతలు, అష్టవసువులు, ముప్పయ్యారుగురు తుషితులు, అరవైనలుగురు ఆభాస్వరులు, నలభైతొమ్మిదిమంది అనిలులు, రెండువందల ఇరవైమంది మహారాజికులు, పన్నెండుమంది సాధ్యులు, పదకొండుమంది రుద్రులు ఉన్నారు. ఉపదేవతలలో పది ఉపవిభాగాలున్నాయి. 1. విద్యాధరులు, 2. అప్సరసలు, 3. యక్షులు, 4. రాక్షసులు, 5. గంధర్వులు, 6. కిన్నరులు, 7. పిశాచులు, 8. గుహ్యకులు, 9. సిద్ధులు, 10. భూతాలు. యక్షులు 'ముని'(మూ). నుంచి ఉద్భవించారు.

యక్షేశ్వరుడు : శివుడి అవతారం. అమృతం తాగిన తర్వాత దేవతలకు వచ్చిన గర్వాన్ని అణచడానికి శివుడీ అవతారం ఎత్తాడు. ఒకసారి ఒక గడ్డిపరక నెత్తమని దేవతలకు చెప్తాడు. వాళ్ళు దాన్ని కనీసం కదపలేరు. అప్పుడు వాళ్ళ బలహీనత వాళ్ళకు తెలిసివచ్చింది. - శివ.

యక్ష్మ/రాజయక్ష్మ(ం) : క్షయరోగం. దీన్ని దక్షుడు సృష్టించాడు. - భార.

యజతుడు : ఒక యజ్ఞకర్త. - ఋగ్వేదం.

యజుర్వేదం : ఋగ్యజుస్సామ, అథర్వణ వేదాల్ని చతుర్వేదాలంటారు. వైశంపాయనుడు యజుర్వేదాన్ని ఇరవైఏడు విభాగాలు చేశాడు. దీన్ని వైశంపాయనుడికి బోధించింది వ్యాసుడు.

యజ్ఞకోపుడు : మాల్యవంతుడి కొడుకు. - రామా.

యజ్ఞఘ్నుడు : దను వంశస్థుడు. యజ్ఞమూర్తి అయిన విష్ణు ఇతణ్ని సంహరిస్తాడు.

యజ్ఞదత్తుడు : 1. బ్రాహ్మణ బాలుడు. సరయూనది తీరాన దశరథుడి బాణాఘాతానికి మరణిస్తాడు. - అగ్ని.

ఏనుగనుకొని శబ్దాన్నిబట్టి దశరథుడు కొట్టింది శ్రవణుడనే బాలుణ్నని రామాయణం చెప్తున్నది. 2. మహత్తు అనే గ్రామంలోని బ్రాహ్మణుడు. యమభటుడోసారి ఇంకో యజ్ఞదత్తుడి బదులు ఇతణ్ని నరకానికి తీసుకెళ్తాడు. యము డితణ్ని తిరిగి భూలోకం వెళ్ళమంటాడు. కానీ ఇత డొప్పుకోడు. 3. చూ. పాటలీపుత్రం.

యజ్ఞదత్తుడి కుమారుడు : యజ్ఞదత్తుడనే సద్బ్రాహ్మణుడికి దుర్మార్గుడైన కొడుకు పుడతాడు. భార్యాబిడ్డ ల్నితడు వదిలేస్తాడు. కొడుకోసారి తిండిలేకపోతే ప్రసాదాన్ని దొంగిలించి తింటాడు. అతణ్ని విష్ణుదూతలు తీసుకువెళ్తారు. తర్వాతిజన్మలో ఇతడు అరిందముడికి దముడుగా పుడతాడు.-శివ.

యజ్ఞపురుషుడు : యజ్ఞమూర్తి. విష్ణువు అవతారం. యజ్ఞవిధ్వంసకుడైన జంభుడనే రాక్షసుణ్ని సంహరిస్తాడు. - భార.

యజ్ఞబాహువు : ఋషి. ప్రియవ్రతుడి కొడుకు. తల్లి సురూప. - భాగ.

యజ్ఞం : దేవతల ప్రీతికోసం చేసే అగ్నిహోత్రకార్యం. ఇది ఇరవైఒక్క రకాలు. 1. సప్త పాక యజ్ఞాలు, 2. సప్త హవిర్యజ్ఞాలు, 3. సప్త సోమసంస్థలు. ఇవి నిత్యాలు. అంటే అకరణ ప్రత్యవాయ జనకాలు. ఇవికాక అశ్వమేధం, రాజసూయం, పౌండరీకం, బృహస్పతి మొదలైన అభ్యుదయకారి యజ్ఞాలు చాలా ఉన్నాయి. ఆపస్తంబ సూత్రాల్లో యజ్ఞవిధాన వివరణం ఉంది. ఇవికాక బ్రాహ్మణుడు నిత్యం దేవ, పితృ, భూత, మనుష్య, బ్రహ్మ యజ్ఞాలు చెయ్యాలి.

యజ్ఞవరాహం : సృష్టిని పెంచి భూమిని పరిపాలించమని బ్రహ్మ స్వారోచిషమనువుకు చెప్తాడు. అపుడు భూమి రసాతలంలో నీటిలో మునిగిఉంది. బ్రహ్మ పరమేశ్వరుణ్ని ప్రార్థిస్తే అతడు భూమిని పైకితెస్తాడు.-భాగ.

యజ్ఞవరాహావతారం : వరాహావతారం. చూ. వరాహావతారం.

యజ్ఞవాహుడు : స్కందుడి యోధుడు. - భార.

యజ్ఞశత్రువు : రామలక్ష్మణులకు వ్యతిరేకంగా పోరాడిన రాక్షసుడు. ఖరుడి సేనానాయకుడు. - వా.రామా.

యజ్ఞశర్మ : పురాణప్రసిద్ధమైన బ్రాహ్మణుడు. శివశర్మ కొడుకు. చూ. శివశర్మ.

యజ్ఞసేనుడు : 1. పాంచాలరాజు కొడుకు. ద్రుపదుడు. చూ. ద్రుపదుడు. 2. చూ. పంచతంత్రం.

యజ్ఞుడు : 1. ఆకూతి, రుచి ప్రజాపతుల కొడుకు. ఇతడు తండ్రి ఇచ్చిన రాజ్యాన్ని తిరస్కరించి తపస్సుకు వెళ్తాడు. విష్ణ్వంశ కలవాడు. ఇతడి తోబుట్టువు దక్షిణ. ఈమె లక్ష్మి అంశతో పుడుతుంది. వీరిద్దరికీ వివాహమౌతుంది. వీరికి తోషుడు, ప్రతోషుడు మొదలైనవారు పుడతారు. - భాగ. 2. స్వాయంభువ మనువు దౌహిత్రుడు. ఇతడు రుచి దగ్గర పెరిగేవాడు. ఆమె ఇతణ్ని భర్తగా పొందా లనుకుంటుంది. స్వాయంభువుని, అతడి భార్యని తింటానికి వచ్చిన రాక్షసుల్ని ఇతడు వధిస్తాడు. - భాగ.

యతి : 1. నహుషుడి కొడుకు. యయాతి సోదరుడు. ఇతడు యోగి. - భార. 2. విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార. 3. ఒక తెగ. వీరు బహుశా యజ్ఞాల శత్రువులు.

ఋగ్వేదంలో వీళ్ళ ప్రస్తావన ఉంది.

యతినాథుడు : శివావతారం. ఆహుకుడనే బోయవాడూ అతడి భార్యా ఇతడి ఆశీస్సులు పొందడంవల్ల తర్వాతిజన్మలో నలదమయంతులుగా పుడతారు. - శివ.

యతిరాజు : చూ. రామానుజాచార్యులు.

యథావాసుడు : వానప్రస్థ ధర్మాన్ని అనుసరించిన ఋషి. స్వర్గానికి వెళ్తాడు.-భార.

యదుగిరి : మైసూరు దగ్గర ఉన్న విష్ణుక్షేత్రం. ఇది మేలుకోటకు పూర్వపు పేరు. దీన్ని యాదవగిరి అంటారు.

యదువు : 1. యాదవరాజు. ఋగ్వేదం మొదటి మండలంలో ఇతడి ప్రస్తావన ఉంది. 2. ఉపరిచరవసువు కొడుకు. ఇత దెవరి చేతిలోనూ ఓడిపోలేదు. - భార. 3. దేవయాని, యయాతుల కొడుకు. తండ్రి వార్ధక్యాన్ని తీసుకోవడానికి నిరాకరిస్తాడు. తండ్రి ఇతడికీ, ఇతడి వంశంవారికీ రాజ్యార్హత లేకుండేట్లు శపిస్తాడు. —భార.—

యమకం : ఒక ప్రాంతం. ఈ ప్రాంతంలో నివసించేవాళ్ళు యమకులు. ధర్మజుడి రాజసూయానికి వీరు కానుకలతో వస్తారు. - భార.

యమజిహ్వ : వేశ్య. చిత్రకూటంలో రత్నవర్మ అనే కోమటి ఉండేవాడు. ఇతడి కొడుకు ఈశ్వరవర్మ. ఇతడు వేశ్యల వలలో పడకూడదని తండ్రి, యమజిహ్వ చేత 'వేశ్యాతంత్రాన్ని' నేర్పిస్తాడు. కానీ ఈశ్వరవర్మ సుందరి అనే వేశ్య వ్యామోహంలో పడి నిర్ధనుడౌతాడు. కానీ యమజిహ్వ ఉపాయంతో 'అల' అనే కోతిద్వారా తన ధనాన్నంతా తిరిగి రాబట్టుకుంటాడు. - భార.

యమదూత : విశ్వామిత్రుడి కొడుకు. - భార.

యమసభ : యముడి సభ. దీని నిర్మాత విశ్వకర్మ. నూరుయోజనాల పొడుగు, అంతే వెడల్పు కలది. విచారం, వృద్ధాప్యం, ఆకలి దప్పికలు ఇక్కడి వారికి తెలీవు.

యమి : సూర్యుడి కూతురు. - విష్ణు.

యముడు : 1. దిక్పాలకులలో ఒకడు. దక్షిణ దిక్కుకి అధిపతి. సూర్యుడి కొడుకు. తల్లి సంజ్ఞ. తల్లిని నిరాదరించి ఆమె శాపానికి గురౌతాడు. కానీ ధర్మాచరణం వల్ల పితృలోకాధిపత్యం పొందుతాడు. - మార్క./బ్రహ్మ. ధూమోర్ణ, విజయ ఇతడి భార్యలు. వటవృక్షమంటే ఇతడికిష్టం. ఇతడి అంశవల్లే కుంతికి ధర్మరాజు పుడతాడు. మాండవ్యుడి శాపంవల్ల విదురుడుగా పుడతాడు. అప్పుడితడి స్థానంలో అర్యముడు ఉండేవాడు. - భాగ. కృతాంతుడు, కాలుడు మొదలైన పేర్లున్నాయి. 2. యమి భర్త.

యమున : కాళిందీనదికి వేరే పేరు. సతీదేవి విరహంలో పిచ్చివాడుగా తిరుగుతున్న శివుడిందులో దూకినప్పు డీనది నీళ్ళు నల్లగా అయ్యాయి. - వామన. దీంట్లో స్నానం చేస్తే స్వర్గం వస్తుంది. - పద్మ.పు. సూర్యుడి కూతురు. నదీరూపంలో ప్రవహిస్తుండేది. బలరాము డీమెను పిలుస్తానంటే భయపడి స్త్రీరూపంలో వచ్చి రత్నాదు లిచ్చి వెళ్తుంది. - భాగ.

యమునాతీర్థం : సరస్వతీనదీ తీరాన ఉన్న పుణ్యస్థలం. అదితి కొడుకు వరుణుడు ఇక్కడ రాజసూయయజ్ఞంచేస్తాడు.-భార.

యమునాద్వీపం : యమునానదిలోని ఒక ద్వీపం. వ్యాసుడు జన్మించిం దిక్కడే. - భార.

యమునాప్రభవ : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. స్వర్గానికి వెళ్తారు. - భార.

యములు : స్వాయంభువ మన్వంతరంలోని ఒక దేవతాగణం.

యయాతి : 1. చంద్రవంశపురాజు. ప్రియం

వద, నహుషుంకొడుకు. శుక్రాచార్యుడి కూతురు దేవయానిని, వృషపర్వుడి కూతురు శర్మిష్ఠను వివాహమాడతాడు. దేవయానికి యదువు, తుర్వసుడు, శర్మిష్ఠకు ద్రుహ్యువు, అనువు, పూరుడు పుడతారు. శుక్రాచార్యుడి శాపంవల్ల ముసలివాడై, ఆ ముసలితనాన్ని కొడుకుల్ని స్వీకరించమంటాడు. పూరుడు తప్ప ఇతరులు తిరస్కరించడంతో వారికి తలా ఒక శాపమిస్తాడు. తర్వాత పూరుడి యౌవనాన్ని అతడికిచ్చి బ్రహ్మలోకానికి వెళ్తాడు. ఇతణ్నే 'మహారథి' అనీ అంటారు. - భార. 2. ప్రతిష్ఠాన పురాధీశ్వరుడు. మాధవి తండ్రి. గాలవుడు, గరుడుడు ఇతడి దగ్గరకు వచ్చి చెవులు నీలంగా ఉండే తెల్లగుర్రాల నిప్పించమంటారు. ఇతడవి తనదగ్గర లేవని, బదులుగా తన కూతురి నిచ్చి ఆమెద్వారా వాటిని సంపాదించుకోమంటాడు.

యయాతి పతనం : పుణ్యస్థలం. దీన్ని దర్శిస్తే అశ్వమేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

యవక్రీతుడు : 1. అంగిరసుడి కొడుకు. - భార. 2. రుషి. చూ. అర్వావసుడు.

యవక్ష : భారతదేశంలో ప్రసిద్ధమైన నది. - భార.

యవనం : ఒకదేశం. ఇప్పటి అరేబియా.

యవనాశ్వుడు : విశ్వగంధుడి కొడుకైన చంద్రుడి కొడుకు. ఇతడి కొడుకు శవస్తుడు. - భాగ

యవనులు : యయాతి కొడుకు తుర్వసుడి నుంచి యవనులు జన్మించారు. - భార. నందినినుంచి జన్మించారు. - భార. వీళ్ళు మొదట క్షత్రియులు. బ్రాహ్మణుల శాపంవల్ల శూద్రు లౌతారు. - భార.

యవసం : ప్లక్షద్వీపంలోని ప్రాంతం. - భాగ

యవీనరుడు : 1. పూరువంశపు రాజు బాహ్యాశ్వుడి కొడుకు. యవీనరుడూ, ఇతడి నలుగురు సోదరులూ పాంచాలురు అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. - అగ్ని. 2. పూరుని వంశస్థుడు. ద్విమీఢుడి కొడుకు. 3. రెండో ముద్గలుడి తమ్ముడు.

యశఃకేతువు : శోభావతి నగరపు రాజు. - కథాసరి.

యశస్విని : 1. స్కందుడి అనుచరి. - భార. 2. పాంచాలి సోదరి. - భాగ.

యశస్సు : కల్కి తండ్రి. - అగ్ని.

యశోద : కృష్ణుడిని పెంచిన తల్లి. గోపకాంత. పూర్వజన్మలో ఈమె ధర అనే ద్రోణుడి భార్య. - భాగ.

యశోధర : 1. త్రిగర్తరాజు కూతురు. భర్త హస్తి. కొడుకు వికంఠుడు. - భార. 2. శాక్యరాజు శుద్ధోధనుడి కోడలు. బుద్ధుడు కాకముందు గౌతముడి భార్య.

యశోధరుడు : 1. రుక్మిణి, శ్రీకృష్ణుల కొడుకు. - భార. 2. పాండవుల పక్షాన పోరాడిన ద్రుమకుడి కొడుకు. - భార.

యశోభద్రుడు : మనోభద్రుడి కొడుకు. పూర్వజన్మలో గంగాస్నానం చెయ్యడంవల్ల రాజవంశంలో జన్మించాడు. - పద్మ.

యశోమతి/యశోవతి : ఏకావళి చెలికత్తె. ఏకావళిని కాలకేతు డెత్తుకొని పోయినప్పుడు ఈమెకూడా పాతాళానికి వెళ్తుంది. హైహయు డిని పాతాళానికి తీసుక వెళ్ళిం దీమే. - దే.భా.

యశోవతి : 1. ఈశానుడి పట్టణం పేరు. అత డిక్కడే నివసిస్తుంటాడు. - దే.భా. 2. చూ. యశోమతి.

యాజి : ఒక బ్రాహ్మణుడు. ఇతడి సోదరుడు ఉపయాజి. ద్రుపదుడు పుత్రేష్టి చేయించమని ఉపయాజిని అడుగుతాడు. అతడు యాజిని అడగమంటాడు. ద్రుపదుడు యాజిని అడుగు తాడు. అతడు యాగం చేయించి ద్రుపదుడివల్ల

గోవుల్ని పొందుతారు. చూ. ఉపయాజి. ఈ యాగంలో ఉపయాజికూడా పాల్గొంటారు. - భార.

యాజుడు : 1. ఒకముని. ఇతడి అనుగ్రహం వల్లే ద్రుపదుడికి అగ్నికుండంలో ధృష్టద్యుమ్ను డనే కొడుకు, కృష్ణ అనే కూతురు పుట్టారు. 2. కశ్యపగోత్రంలోని రుషి.

యాజ్ఞవల్క్యం : అష్టాదశ స్మృతులలో ఒకటి. దీనికి విజ్ఞానేశ్వరయోగి 'మితాక్షర'మనే వ్యాఖ్యానం రాశారు. దీన్ని విజ్ఞానేశ్వరీయం అనికూడా అంటారు.

యాజ్ఞవల్క్యుడు : జనకుడి ఆస్థానంలో ఉండే రుషి. దేవరాతుడనే ముని కొడుకు. జనకు డోసారి యాగంచేసి మునులకు దానం చెయ్యాలనుకొని ఎవరు ఉత్తములో తేల్చుకోలేక ఇవ్వదలచుకున్న ధనం/గోవులు ఒకచోటపెట్టి మీలో ఉత్తములైనవారు దాన్ని తీసుకోవచ్చని చెప్తాడు. యాజ్ఞవల్క్యుడు వాటిని శిష్యులకిచ్చి తీసుకెళ్ళమంటాడు. అప్పుడు అర్ధభాగుడు, కోహలుడు, అంతర్యామి, గార్గి, (దేవమిత్ర) శాకల్యుడు మొదలైనవారు వివిధప్రశ్నలు వేస్తారు. వాటన్నిటికీ ఇతడు సమాధానం చెప్తాడు. కల్యాణి/కాత్యాయని, మైత్రేయి ఇతడి భార్యలు. 'మితాక్షర' మనే గ్రంథం రచించాడు. సూర్యుడు, వైశంపాయనుడు ఇతడి గురువులు. - భార. చూ. తైత్తిరీయం.

యాతుకర్ణుడు : దేవగురువు. చూ. గురుపరంపర.

యాతుధాని : వృషాదర్భి చేసిన యాగంవల్ల యజ్ఞకుండం నుంచి పుట్టిన రాక్షసి. సప్త ర్షులను నాశనం చెయ్యడానికి బయల్దేరుతుంది. శునస్సఖుడి చేతిలో మరణిస్తుంది. - భార.

యాతుధానుడు : సురస, కశ్యపుల కొడుకు. ఈ వంశంలోని రాక్షసులందర్నీ యాతుధా నులంటారు.

యాదవం : యదువంశం.

యాదవకుల ముసలం : శ్రీకృష్ణుణ్ని దర్శించ డానికి విశ్వామిత్ర, దుర్వాసాదులు పిండారకమనే పుణ్యక్షేత్రానికి వెళ్లారు. అక్కడ యదుకుమా రులు సాంబుడికి గర్భవతి వేషంవేసి "ఆడపిల్ల పుడుతుందా? మగపిల్లవాడు పుడతాడా?" అని వీరిని అడుగుతారు. వీళ్ళు ముసలం పుడుతుందని చెప్తారు. నిజంగానే 'ముసలం' కిందపడుతుంది. వాళ్ల దాన్ని ముక్కలుచేసి సముద్రంలో పడేస్తే ఓ చిన్నముక్కని చేప మింగుతుంది. దాన్నో బోయ వలవేసి పట్టుకొని, కోసి దాంట్లోని ఉక్కుముక్కని తన బాణపు ముక్కుగా చేసుకుంటాడు. - భాగ.

యాదవి : సగరుడి తల్లి. చూ. సగరుడు.

యాదవులు : యదువంశస్థులు. వీరిలో అనేక శాఖల వారున్నారు. సహస్రజిత్తునుంచి హేహయ వంశం మొదలైంది. మాహిష్మతి వీరి ముఖ్యపట్టణం. ఈ వంశంలో కార్తవీర్యార్జునుడు ప్రసిద్ధి చెందినవాడు. క్రోష్టువు వంశం, చేది వంశం, భోజ వంశం, అంధక, వృష్ణి వంశాలు దీనిలోవే.

యానం : సంధి, విగ్రహాది గుణాలలాంటి గుణం. చూ. షడ్గుణాలు.

యామి/యమి : 1. యముడి భార్య. వీరే ఆదిదంపతులు. వీళ్ళకాలంలో పగలుతప్ప రాత్రిలేదు. యముడు మరణిస్తే ఎప్పుడూ ఈరోజే నాభర్త పోయాడని యామి దుఃఖి స్తోంది. అందువల్ల దేవతలు రాత్రిని కల్పించారు. తర్వాతిరోజు యామి భర్తను మరిచిపోయింది. - విష్ణు. 2. ధర్మదేవుడి భార్య. ధర్మదేవుడికి పదిమంది భార్యలు. అరుంధతి, వసువు, యామి, లంబ, భాను, మరుత్వతి, సంకల్ప, ముహూర్త, సాధ్య, విశ్వలు. - విష్ణు.

యామిని : దక్షుడి కూతురు. కశ్యపుడి భార్యలలో ఒకతె. - భాగ

యామినీ పూర్ణతిలక : మదనాభిరాముడనే రాజుకూతురు. రాజీమెకు బిల్హణుడనే గురువును కుదిర్చి వారు ప్రేమికు లౌతారని భయపడి గురువు గుడ్డివాడని శిష్యురాలికీ, శిష్యురాలు కుష్ఠురోగంతో ఉన్నదని గురువుకు చెప్తాడు. వాళ్ళు తర్వాత నిజం తెలుసుకొని ప్రేమించుకుంటారు. రాజు కూడా వారికి వివాహం జరిపిస్తాడు.

యామునం : 1. భారతదేశంలో ఒక పట్టణం. - భార. 2. పురాణప్రసిద్ధమైన గంగాయమునల మధ్యనున్న పర్వతం. - భార.

యాములు : యజ్ఞుడి కొడుకులు. వీళ్ళు పన్నెండుమంది. స్వాయంభువ మన్వంతరంలోని దేవతలు.

యాయాతం : భారతదేశంలోని పుణ్యస్థలం. యయాతి ఇక్కడ యాగం చేశాడు. - భార.

యాయావరులు : బ్రాహ్మణులలో ఒక తెగ వారు. సంచార జీవితాన్ని గడుపుతుంటారు. జరత్కారువు యాయావరీయుడే. - భార.

యాస్కుడు : సంస్కృత వ్యాకరణవేత్త. నిరుక్తాన్ని రచించాడు. - భార.

యుక్తాశ్వుడు : ఋషి. వేదపండితుడు. ఒకసారి కర్దమ శిశువుల్ని వధిస్తాడు. దానివల్ల వేదజ్ఞాన మంతా పోతుంది. తిరిగి దాన్ని పొందడానికి తపస్సు చేస్తాడు. - పంచవింశ బ్రాహ్మణం.

యుగంధరుడు : 1. పాండవుల పక్షాన పోరిన యోధుడు. ద్రోణుడితో పోరాడి మరణిస్తాడు. - భార. 2. వత్సరాజు మంత్రి. 3. ప్రతాపరుద్రుడి మంత్రి.

యుగంధరులు : యుగంధర పర్వతం దగ్గర నివసించేవాళ్ళు. ఒంటె/గాడిద పాలు తాగుతారు. - భార.

యుగపుడు : దేవగంధర్వుడు. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటాడు. - భార.

యుతజిత్తు : యదువంశానికి చెందిన భోజుడి కొడుకు. - భాగ

యుధాజితుడు/యుధాజిత్తు : 1.కేకయరాజు. కైకేయి సోదరుడు. భరతుడి మేనమామ. - వా.రామా. 2.అవంతిరాజు. ఇతడి కూతురు లీలావతి ఇక్ష్వాకువంశస్థుడైన సుదర్శనుణ్ణి వివాహమాడుతుంది. చూ. ధ్రువసంధి.

యుధామన్యుడు : ద్రుపదుడి కొడుకు. పాండవశిబిరంలో నిద్రిస్తుంటే అశ్వత్థామ వధిస్తాడు. - భార.

యుద్ధం : పూర్వం యుద్ధాన్ని రాజధర్మంగా భావించేవారు. దీనికో చట్టముంది. దీనికి లోబడి చేసేయుద్ధం ధర్మయుద్ధం. శరణువేడినవారిని, నిద్రించేవారిని, నగ్నంగా ఉన్నవారిని, వేరేవారితో యుద్ధం చేసేవారిని, నిరాయుధులను సంహరించకూడదు.-మనుస్మృతి.

యుయుత్సుడు : 1.ఒకవైశ్యస్త్రీకి, ధృతరాష్ట్రుడికి పుట్టినవాడు. ఇతణ్ణే కరణుడనీ అంటారు. వివక్షగాలలో పాండవపక్షంలో చేరాడు. యుద్ధం తర్వాత ధృతరాష్ట్రుడి కొడుకుల్లో ఇతడే మిగిలాడు. - భార. 2.గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార.

యుయుధానుడు : సాత్యకి పేరు. చూ. సాత్యకి.

యువకేతుడు : రాజర్షి. ఇతడి రేతస్సు జలంలో పడుతుంది. దాన్నో కన్య తాగుతుంది. ఆమె గర్భవతి అవుతుంది. - బ్రహ్మ.

యువనాశ్వుడు : 1.ఇక్ష్వాకు వంశపురాజు. మాంధాత తండ్రి. ప్రసేనజిత్తు కొడుకు. భృగు మహర్షి ఇతడి భార్యలకోసం ఉంచిన జలాన్ని ఇతడు తాగడంవల్ల ఇతడికే గర్భం వస్తుంది. మాంధాత పుడతాడు. - భార. 2.అద్రి కొడుకు. శ్రవుడి తండ్రి. - భార. 3.వృషదర్భుడి కొడుకు. - భార. 4.మాంధాత మనుమడు. ఋగ్వేదంలో ఇతడి ప్రస్తావన ఉంది. - భార. 5.సాత్యకి మరోపేరు. - భార.

యూథిక : ధర్మరాజు భార్య.

యూపాక్షుడు : 1. రావణుడి సైనికాధికారి. హనుమంతు ఇతణ్ని వధిస్తాడు. - వా.రామా. 2. రాక్షసుడు. మైందుడి చేతిలో మరణిస్తాడు. - వా.రామా.

యోగమాయాదేవి : యోగస్థితిలోని దేవి రూపం. దేవకి ఏడోసంతానాన్ని రోహిణి దగ్గరకు చేర్చిం దీమే. - దే.భా.

యోగవతి : మేన మూడో కూతురు. జైగీషవ్యుడి భార్య. - పద్మ.

యోగసిద్ధి : అంగిరసుడి కూతురు. బృహస్పతి చెల్లెలు. ప్రభాసుడనే వసువు భార్య. ఈమె కొడుకు విశ్వకర్మ. - భాగ

యోగీశ్వరులు : ప్రసిద్ధ యోగుల సమూహం. కవి, హరి, అంతరిక్ష, ప్రబుద్ధ, పిప్పలాయన, ఆవిర్హోత్ర, ద్రుమిల, చమస, కరభోజనులు ఇందులో ఉన్నారు. వీళ్ళు ఋషభుడి కొడుకులు. నగ్నంగా ఉంటారు. - భాగ.

యోగుడు : ధర్మ, శ్రద్ధల కొడుకు.- భాగ

యోజనగంధి : చూ. మత్స్యగంధి.

యోతిమత్సకుడు/పోతిమత్సకుడు : పూర్వకాలపు రాజు. యుద్ధానికి రమ్మని పాండవు లితణ్ని ఆహ్వానిస్తారు. - భార.

యోధ్యం : భారతదేశంలోని ఒక రాజ్యం. కర్ణుడు దీన్ని జయిస్తాడు. - భార.

యోనితీర్థం : ఉత్తర భారతదేశంలోని పుణ్య స్థలం. ఇక్కడ స్నానం చేస్తే శారీరక సౌందర్యం పెరుగుతుంది. - భార.

యోనిద్వారం : ఉదయపర్వతం మీది పుణ్య స్థలం. - భార.

యౌగంధ రాయణుడు : ఉదయనుడి మంత్రి. ఇతడి కూతురు అవంతిక. - కథాసరి.

యౌధేయుడు : దేవిక ధర్మరాజుల కొడుకు. - భాగ

యౌనులు : ఒక తెగ. ఖండాలురు. అజ్ఞానులు. - భార.

యౌయుధాని : యాదవరాజు సాత్యకి కొడుకు. - భార.

యౌవనాశ్వుడు : 1. అంబరీషుడి కొడుకు. ఇతడి కొడుకు హారీతుడు. - భాగ. 2. భద్రావతి నగరాధిపతి. ధర్మరాజు యాగానికి అర్హమైన అశ్వాన్ని ఇతడి దగ్గరినుంచే భీమాదులు తీసు కుంటారు. ఇతడు మొదట ప్రతిఘటించినా, తర్వాత అంగీకరించి తానుకూడా యాగానికి వెళ్తాడు. - జైభా.

యౌవనుడు : ప్రియవ్రతుడి వంశస్థుడు. ధీమంతుడి కొడుకు.



రక్తజుడు : శివుడి చేతిలోని కపాలంలోకి విష్ణువు వెయ్యేళ్ళపాటు రక్తాన్ని ప్రవహింపజేస్తాడు. దాన్నుంచి పుట్టినవాడే రక్తజుడు. ఇతడే నరుడు. స్వేదజుడనే వాణ్ణి సంహరించడానికి శివుడు, విష్ణువు రక్తజుణ్ణి సృష్టిస్తారు. వీళ్లే కర్ణార్జునులుగా పుడతారు.

రక్తబీజుడు : మహిషాసురుడి తండ్రి రంభుడే రక్తబీజుడుగా జన్మించాడు. - వామన./దే.భా. ఇతడి రక్తబిందువు నేలమీద పడితే అక్కడినుంచి ఇంకో రాక్షసుడు పుట్టేట్టు శివుడు వరమిస్తాడు. - దే.భా. దేవి చండిని పంపించి అతడి రక్తం భూమిమీద పడకుండా తాగించి ఇతణ్ని సంహరిస్తుంది. - దే.భా.

రక్తాంగం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

రక్తుడు : మహిషాసురుడి కొడుకు. బల, అతిబల ఇతడి కొడుకులు. - స్కంద.

రక్షిత : అప్సరస. ప్రధ, కశ్యపుల కూతురు. - భార.

రక్షోఘ్నం : ఒక నరకం.

రక్షోవాహం • భారతదేశంలోని రాజ్యం ఇక్కడి క్షత్రియుల్ని పరశురాముడు నిర్మూలిస్తాడు - భార

రఘువు • 1 దిలీపుడి కొడుకు ఇతడి తల్లి సుదక్షిణ విశ్వజిత్తు అనే యాగం చేసినపుడు తన దగ్గర ధనమేకాక కుబేరుడి ధనంకూడా దానం చేస్తాడు దిలీపుడు యాగాశ్వాన్ని అపహరించిన ఇంద్రుడి మీదకు యుద్ధానికి వెళ్ళి అతడినుంచి వరాలు పొందుతాడు ఇతడి కొడుకు అజుడు రఘువు ప్రాతస్మరణీయుడు - భాగ 2 దీర్ఘబాహుడి కొడుకు ఇతడి కొడుకు పృథుశ్రవుడు - భాగ

రంగదాసుడు • సూద్రుడు దైవభక్తుడు - వెంకటాచలం మీద అనేక దేవాలయాలు నిర్మిస్తాడు - స్కాంద

రంగవిద్యాధరుడు ఒక గంధర్వుడు

రచన దితి కూతురు త్వష్ట భార్య

రజతనాభుడు యక్షుడు అనుహ్రాదుడి కూతురు మణివరను వివాహమాడతాడు మణివరుడు మణిభద్రుడు వీరి కొడుకులు

రజస్సు . అనేనస్సు వంశస్థుడు భార్య త్వష్ట

రజి • పూరువంశపురాజు స్వర్భాను ఆయువుల కొడుకు దేవదానవులకు యుద్ధం వస్తుంది రజి ఎవరివైపు ఉంటాడో వాళ్ళు గెలుస్తారని బ్రహ్మ చెప్తాడు దేవతల అభ్యర్థన వల్ల రజి వారి పక్షమే వస్తాడు యుద్ధంలో దేవతలే గెలుస్తారు ఇంద్రుడు ఇతడికి తన పదవిన్నిస్తాడు ఇతడి కొడుకులు ఇంద్రుడు అడిగినా దాన్నివ్వకుండా యాగఫలా లనుభవిస్తుంటారు రజి ఇంద్రుడికి రాజ్యమిప్పించి తపస్సుకు వనాలకు వెళ్తారు - మత్స్య

రజుడు ప్రియవ్రతుడి వంశస్థుడు విరజుడి కొడుకు 2 సుబ్రహ్మణ్యుడి యోధుడు - భార 3 ఋషి ఊర్జ వశిష్ఠుల కొడుకు

రజ్జుకంఠుడు • వ్యాకరణకర్త వేదాల్లో అపరిమిత విజ్ఞానం కలవాడని ఇతడి గురించి అష్టాధ్యాయిలో ఉంది - అష్టాధ్యాయి

రణుడు • రాక్షసుడు వాయుదేవు డితణ్ని వధిస్తాడు - పద్మ

రణోత్కటుడు సుబ్రహ్మణ్యుడి యోధుడు - భార

రత దక్షుడి కూతురు భర్త ధర్ముడు కొడుకు అహరుడు - భార

రతి • 1 దక్షుడి కూతురు మన్మథుడి భార్య ఈమె శివుడు మన్మథుణ్ని దగ్ధం చేసిన తర్వాత నారదుడి సలహాప్రకారం శంబరాసురుడి దగ్గర మాయావతి అనేపేరుతో దాసిగా ఉంటుండేది - అలకాపురిలోని అప్సరస్త్రీ కుబేరుడు అష్టావక్రుణ్ని ఆహ్వానించినపు డీమె నృత్యం చేస్తుంది - భార 3 విభువు భార్య పృథుసేన తల్లి - భాగ 4 ప్రజాపతి భార్య నహుషుడి తల్లి

రతిగుణుడు . పృథ కశ్యపుల కొడుకు దేవగంధర్వుడు - భార

రతివిదగ్ధ • హస్తినాపురానికి చెందిన వేశ్య బ్రాహ్మణులకు భోజనం పెట్టడంవల్ల వైకుంఠానికి వెళ్ళగలుగుతుంది - పద్మ

రత్నకూట అత్రిమహర్షి భార్యల్లో ఒకతె - పద్మ •

రత్నగ్రీవుడు . కాంచననగరి రాజు విష్ణుభక్తుడు వైకుంఠానికి వెళ్తాడు - పద్మ

రత్నమాల • బలి కూతురు ఈమె వామనుణ్ని చూసి తన కలాంటి కొడుకు ఉండాలని కోరుకోవడం వల్ల తర్వాతి జన్మలో పూతనగా పుట్టింది - బ్రవై

రత్నసానువు : మేరుపర్వతం పేరు రత్నా లుండే చరియలు కలది

రత్నాకరుడు • 1 వైశ్యుడు ఒక ఎద్దువల్ల మరణిస్తాడు ధర్మాత్ముడనే బ్రాహ్మణుడు చల్లిన పవిత్రజలంవల్ల వైకుంఠానికి వెళ్తాడు

పద్మ 2 సముద్రుడు

రథకృతుడు • యక్షుడు చైత్రమాసంలో సూర్యుడితోబాటు ఉంటాడు - భాగ

రథచిత్ర . పురాణప్రసిద్ధమైన నది -భార

రథధ్వజుడు కుశధ్వజుడి తండ్రి

రథధ్వానుడు • విరాగ్ని పేరు - భార

రథంతరి • ఇలలుడి భార్య దుష్యంతుడి తల్లి . - భార

రథంతరుడు పాంచజన్యుడనే అగ్ని కొడుకు ఇతన్నే తరసాహరుడనీ పిలుస్తారు - భార

రథంతర్య/రథంతరి . దుష్యంతుడి తల్లి ఓ.లినుడి కూతురు - భార

రథప్రభువు • సంయుడి కొడుకు విరాగ్నిపేరు - భార

రథవాహనుడు విరాటరాజు సోదరుడు పాండవులకు వ్యతిరేకంగా పోరాడతాడు - భార

రథవీతి . మహర్షి హిమాలయాలకు దూరంగా ఉన్న పర్వతప్రాంతాల్లో నివసించేవాడు తరంతుడు చేసే యాగానికి రమ్మని శ్యావాశ్వుడనే ముని ఇతన్ని ఆహ్వానిస్తాడు ఇతడు కూతుర్ని కూడా తీసుకొని వెళ్తాడు శ్యావాశ్వుడి తండ్రి ఇతడి కూతురును తన కొడుకు కిచ్చి వివాహం చెయ్యమంటాడు తరంతుడుకూడా ఒడిగేసరికి చివరకు ఒప్పుకుంటాడు - ఋగ్వేదం

రథసేనుడు పాండవుల పక్షాన పోరాడిన యోధుడు ఇతడివి దివ్యాశ్వాలు - భార

రథస్థుడు . జ్యేష్ఠమాసంలో మిత్రుడనే ఆదిత్యుడితోబాటు తిరిగే యక్షుడు - భాగ

రథాక్షుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు - భార

రథాగ్రణి యోధుడు అశ్వమేధయాగాశ్వం వెంట వెళ్తున్న శత్రుఘ్నుడితోబాటు ఉంటాడు - పద్మ

రథావర్తం శాకంభరీదేవికి కుడివైపునుండే పవిత్రస్థలం దీన్ని దర్శించిన వారికి శివానుగ్రహంవల్ల ముక్తి లభిస్తుంది - భార

రథికుడు కురువంశస్థుడు జయత్సేనుడి కొడుకు

రథీతర గోత్రులు రథీతరుడి భార్యయందు లంగిరసుడనే ముని పుట్టించిన బ్రహ్మతేజోధనుల సంతతివారు

రథీతరుడు పృషదశ్వుడి కొడుకు ఇతడికి కొడుకులు లేరు లంగిరసుడివల్ల ఇతడి భార్యకు ఆంగిరసులు పుడతారు - భాగ

రంతిదేవుడు సంకృతి/సంస్కృతి కొడుకు ఒకసారి అతడు చేసేయాగంలో వేల్ల మని గోవులు ఒడుగుతాయి దానికత డంగీకరిస్తాడ ఆ గోవుల రక్తమే చర్మణ్వతీనది అయింది ఇతడు గొప్ప దాత తనకాహారం లేనంతవరకూ తన ధనాన్నంతా దానంచేశాడు ఆహారం లేకుండా నలభైరోజు లున్నాడు ఆ తర్వాత దొరికిన ఆహారాన్ని తినబోతుంటే ఒక అతిథి వస్తాడు అతడికి సగం పెడతాడు తర్వాత శూద్రుడు చండాలుడు కుక్క వస్తారు తన ఆహారమంతా వాటికే పెడతాడు దేవతలు సంతోషించి ఇతడడిగిన వరాలిస్తారు ఉదయం రాత్రి తల్చుకోవాల్సిన మహారాజుల్లో ఇతడొకడు - భార

రఫేణకం : తక్షక వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

రభసుడు 1 శ్రీరాముడి సైన్యంలోని వానరుడు - వా రామా 2 రావణుడి పక్షాన ఉన్న రాక్షసుడు - వా రామా

రభ్యుడు 1 రాజు భార్య రుక్మరేఖ కూతురు ఏకావలి కొడుకులు లేరు - దే భా 2 మా ఏకవీరుడు

రమ : మహాలక్ష్మి పేరు ఈమె కళ్ళతో సూర్యుడి కొడుకు దేవతుడితో అతడి అశ్వంతో

రమించింది కాబట్టి రమ అనే పేరొచ్చింది

రమణకుడు . ప్రియవ్రతుడి కొడుకు యజ్ఞ. నాభుడి మూడో కొడుకు - భాగ

రమణచీనం భారతదేశంలోని ఒక ప్రాంతం - భార

రమణ(క)ం ద్వారక దగ్గరున్న ద్వీపం కద్రూ వినతలు నివసించిం దిక్కడే - భాగ

రమణుడు · సోముడనే వసువు మనోహర ధరుల కొడుకు - భార/మత్స్య

రమణ్వతుడు జమదగ్ని పెద్దకొడుకు తన తల్లిని వధించడానికి నిరాకరిస్తాడు.

రమధులు మాంధాత రాజ్యంలో నివసించిన మ్లేచ్ఛులు - భార

రంభ · 1 అప్సరస ప్రధ కశ్యప ప్రజాపతుల కూతురు విశ్వామిత్రుడి శాపానికి గురై పదివేల ఏళ్ళు శిలగా ఉంటుంది రావణు డీమెను బలాత్కరిస్తాడు నలకూబరుడు రావణాసురుణ్ని శపిస్తాడు - భార ఈమె నాట్యాన్ని ఈమె గురువు ముందే తప్పుపట్టినందుకు తుంబురుడు పురూరవుణ్ని శపిస్తాడు - కథాసరి సుషేణుడి వల్ల సులోచన అనే కూతురు కీమెకు పుడుతుంది - కథాసరి 2 మాయాసురుడి భార్య - బ్రహ్మాం

రంభుడు 1 రాక్షసుడు కరంభుడి సోదరుడు. ఇతడు శివుడి కోసం తపస్సుచేసి దేవతల్ని గెలవగలిగే కొడుకు నిమ్మంటాడు. శివు డావర మిస్తాడు ఇతడు మహిషంతో రమించడంవల్ల మహిషాసురుడు పుడతాడు - దేభా 2 వివింశతి కొడుకు ఇతడి కొడుకు ఖనినేత్రుడు - భాగ

రమ్యగ్రామం : రాజధానీనగరం సహదేవుడు దీన్ని జయిస్తాడు - భార

రమ్యుడు : అగ్నీధ్రుడి కొడుకు భార్య పూర్వచిత్తి ఇతడికి తొమ్మిదిమంది కొడుకులు నీలగిరి దగ్గర రమ్యక వర్షాన్ని పరిపాలించారు

ఉక్షప ఉతణ్ని ఓడిస్తాడు - భార/విష్ణు

రయుడు చంద్రవంశపురాజు పురూరవుడి కొడుకు తల్లి ఊర్వశి ఆయుష్షు శ్రుతాయుష్షు సత్యాయుష్షు విజయుడు జయుడు మొదలైనవా రితడి సోదరులు - భాగ

రవి సౌవీర రాకుమారుడు జయద్రథుడి వెనక కేతనం పట్టుకొని నిల్చొని అర్జునుడి చేతిలో మరణిస్తాడు - భార 2 ధృతరాష్ట్రుడి కొడుకు యుద్ధంలో భీముడి చేతిలో మరణిస్తాడు - భార

రశ్మికేతుడు రావణుడి పక్షాన పోరాడిన రాజు - వా రామా

రశ్మివాహుడు విశ్వదేవుడు - భార

రస . ప్రజాపతి భార్య ఊహుడనే వసువు తల్లి

రసాతలం · పాతాళంలో నివాత కవచులుండే స్థలం కృత్య దుర్యోధనుణ్ని ఇక్కడకు తీసుకవచ్చింది గోమాత సురభి నివసించేది ఇక్కడే హయగ్రీవావతారంలో విష్ణువిక్కడకు వచ్చి మధుకైటభుల్ని సంహరిస్తాడు ఇది అనంతుడి నివాసస్థలం భార

రహస్యవేదం ఉపాసనవనే ముని రూపొందించిన వేదం ఇది సాహ్యపివరించి చెప్తుంది - భార

రహూగణుడు 1 ఋగ్వేద కాలంలో నివసించిన ఋషి ఋగ్వేదంలోని మొదటి మండలంలోని డెబ్బైనాలుగో సూక్తాన్ని ఇతడి కొడుకు గౌతముడు రచిస్తాడు 2 సింధుదేశపు రాజు వేదాంతం నేర్చుకోడానికి కపిలుడి దగ్గరకు సవారి మీద పోతుంటాడు దారిలో బోయీలు అలసి పల్లకిని ఒక బ్రాహ్మణుడి మీద పెడతారు ఇతడు దాని భారాన్ని లెక్కచేయక డొంకలవెంబడి వెళ్తుంటే రాజుకు కోపంవచ్చి సరిగా మోయమని దూషిస్తాడు బ్రాహ్మణుడు దూషణ తిరస్కారాదులు శరీరానికేగాని

ఆత్మకు చెందవు అంటాడు. రాజు పల్లకి దిగి ఇతడికి నమస్కరిస్తాడు. - భాగ.

రహోవాది : పూరువంశపురాజు. సంయాతి కొడుకు. భద్రాశ్వుడి తండ్రి. - అగ్ని.

రాక : 1. పూర్ణచంద్రాధిదేవత. స్మృతి, అంగిరసుల కూతురు. - విష్ణు. 2. రాక్షస బాలిక. మహర్షి విశ్రవసువల్ల ఈమెకు ఖరుడు, శూర్పణఖ పుడతారు. - భార.

రాక్షసగ్రహం : రాక్షసులకు సంబంధించిన దుష్టగ్రహం. దీని ప్రభావంవల్ల మనిషి వెంటనే పిచ్చివా డవుతాడు. - భార.

రాక్షసం : ఒక వివాహ పద్ధతి. చూ. వివాహం.

రాక్షసయజ్ఞం : ఒకసారి పరాశరుడు రాక్షసు లందర్నీ నిర్మూలించే యజ్ఞం చేస్తాడు. దీనికి కారణం కల్మాషపాదుడు. చివరకు పులస్త్య, పులహాదుల మాటలవల్ల పరాశరుడు దీన్ని ఆపేస్తాడు.

రాక్షసుడు : పాటలీపుత్రరాజు నందుడి మంత్రి. చాణక్యుణ్ణి సంహరించాలని అనేక ప్రయత్నాలు చేసి విఫలుడై చివరి కతడి సలహా ప్రకారమే చంద్రగుప్తుడికి మంత్రి అవుతాడు. -ముద్రా.

రాక్షసులు/రక్షస్సులు : రాక్షసగణం. ముని, కశ్యపుల సంతానం - అగ్ని. రాక్షస జాతి. సంధ్యాసమయంలో వీరిని వధించకూడదు. కృత యుగారంభంలో బ్రహ్మ వేదాల్ని పఠిస్తున్నప్పుడు కలిగిన ఆకలివల్ల అతడి నోట్లోంచి వచ్చిన వాళ్ళే రాక్షసులు. ప్రహేతి, హేతి మొదటి రాక్షసులు.

రాగ : బృహస్పతి ఏడుగురు కూతుళ్ళలో ఒకతె. అన్ని ప్రాణులూ ఈమెను ప్రేమించడంతో ఈమెకు 'రాగ' అనే పేరొచ్చింది. - భార.

రాగఖాండవం : దిలీపుడు చేసిన యజ్ఞంలో ఏర్పడిన రొట్టెలాంటి పదార్థం/వస్తువు. - భార.

రాగమంజరి : శృంగార శేఖరుడనే రాజు కూతురు. ఈమె చంద్రగుప్తుణ్ణి ప్రేమిస్తుంది. వీరి కొడుకు విక్రమార్కుడు. - విక్ర.చ.

రాగిణి : హిమవంతుడి కూతురు. దేవకన్య. పార్వతి సోదరి.

రాజగృహ(పుర)ం/గిరివ్రజం : భారతదేశం లోని ప్రాచీన నగరం. మగధ రాజధాని. దీర్ఘ, అంబవీచుల తర్వాత దీన్ని జరాసంధుడు పరిపాలించాడు. జరాసంధుడి పౌత్రుడైన మేఘ సంధుడికి ఇది రాజధాని. ఇక్కడ కొలనులో స్నానం చేస్తే కక్షీవానుడిలా నిర్మలదృక్కులు వస్తాయి. - భార.

రాజధర్ముడు : కొంగ. బ్రహ్మ స్నేహితుడు. కశ్యప ప్రజాపతి కొడుకు. ఇతణ్నే నాడీజంఘుడనీ పిలుస్తారు. చూ. నాడీజంఘుడు.

రాజని : భారతదేశంలోని పవిత్రమైన నది. - భార.

రాజనీతి : దీనిగురించిన చర్చ ఎక్కువగా అగ్నిపురాణంలో, మనుస్మృతిలో ఉంది. రాజు మూలబల, భూతబల, శ్రేణిబల, సుహృద్బల, శత్రుబల, ఆటవికబలా లనే ఆరు రకాల సైన్యాల్ని ఏర్పరచాలి. వీటిని ఎలా నడపాలి, సైన్యంలో ఎవరు ఎక్కడ ఉండాలి, ఏనుగుల్ని ఎక్కడ ఉంచాలి మొదలైన చర్చ ఇందులో ఉంటుంది. - అగ్ని.

రాజన్యుడు : ఉపరిచరవసువు కొడుకు. - భార.

రాజపురం : 1. కాంభోజదేశంలోని నగరం. కర్ణు డిక్కడ కాంభోజుల్ని జయిస్తాడు. - భార. 2. కళింగదేశపు రాజు చిత్రాంగదుడి రాజధాని. - భార.

రాజముఖి : దేవకన్య. - స్కంద.

రాజయోగం : ఇంద్రియ నిగ్రహంతో ప్రజ్ఞ సాధించడమే/ఉత్థానం చెయ్యడమే రాజయోగం.

రాజరాజనరేంద్రుడు : 1. రాజమహేంద్రవ రాన్ని ఏలిన రాజు. ఇతడి భార్య రత్నాంగి. కొడుకు సారంగధరుడు. అతడికి వివాహం

చెయ్యడానికి చిత్రాంగి అనే కన్యను తెచ్చి ఆమెను మోహించి తానే వివాహమాడతాడు చిత్రాంగి సారంగధరుణ్ని మోహించి తన కోరిక తీర్చమంటుంది అతడు తిరస్కరిస్తాడు ఆమె కోపంతో సారంగధరుడు తన నవమానించాడని రాజుకు చెప్తుంది రాజు కొడుకు కాళ్ళుచేతులు నరికించి తర్వాత ఈమె మోసం తెలుసుకొని ఈమెనుకూడా చంపిస్తాడు ఇది చారిత్రకం కాదు 2 చాళుక్యరాజు భారతాన్ని తెలుగులో రాయడానికి ప్రోత్సహించాడు - భాగ

రాజవర్ధనుడు · దముడి కొడుకు ఇతడి కొడుకు సుధృతి - భాగ

రాజవానుడు : భృగువంశంలో పుట్టిన ముని తండ్రి ద్యుతిమానుడు. - విష్ణు

రాజశ్రవసుడు · నాచికేతుడి తండ్రి గోవు లన్నీ దానం చేస్తుంటే కొడుకు నన్నెవరి కిస్తావంటాడు ఇతడు కోపించి యముడి కిస్తా నంటాడు కొడుకు యమపురికి వెళ్లి యముడి అనుగ్రహంవల్ల తిరిగి వస్తాడు

రాజసావర్ణి · దేవసావర్ణి కొడుకు ఇతడి కొడుకు వృషధ్వజుడు - బ్రవై

రాజసూయం : గొప్ప యజ్ఞం హరిశ్చంద్రుడు ధర్మరాజు దీన్ని నిర్వహించారు - భార

రాజాధిదేవి : వసుదేవుడి తోబుట్టువు ఈమె భర్త జయత్సేనుడు విందానువిందులు వీరి కొడుకులు కూతురు మిత్రవింద రాజాధిదేవి తల్లిదండ్రులు మారిష శూరులు. - భాగ

రాజు : 1 సూర్యుడి ద్వారపాలకుల్లో ఒకడు - భవిష్య 2 చంద్రుడిపేరు

రాజు(లు) : జీవకోటికంతటికీ వాటివాటి రాజులు ఉంటారు మొదట రాజత్వాన్ని పొందినవాడు బ్రహ్మ రాజు సర్వసేనాపతిగా క్షత్రియుణ్ని కాని బ్రాహ్మణుణ్ని కాని నియమిం చాలి రాజు తెల్లవారడానికి మూడుగంటలు ముందే లేవాలి వెంటనే గూఢచారులతో మాట్లాడాలి కాలకృత్యాలు పూజాదికాలు అయిన తర్వాత బ్రాహ్మణులకు గోసువర్ణాలను దానం చెయ్యాలి ఆ తర్వాత ఔషధసేవ చేసి సభకు హాజరుకావాలి - అగ్ని

రాజ్ఞి : వివస్వానుడి ముగ్గురు భార్యల్లో రెండోది. వీరి కొడుకు రేవతుడు

రాజ్యవర్ధనుడు . వైశాలి రాజు కాలజ్ఞాని మరణ మాసన్నమైందని తపస్సుకెళ్తాడు. ప్రజలుకూడా సూర్యుణ్ని ఆరాధించి ఇతడికి పదివేల సంవత్సరాలదాకా మరణం లేకుండేట్లు వరం పొందుతారు ఆ విషయం రాజుకు చెప్తారు రాజు తపస్సు చేసి తన జీవితకాలంలో ఎవరూ మరణించకుండేట్లు వరం పొందుతాడు - మార్క

రాణాయని : వ్యాసుడి శిష్యగణంలోవాడు సామవేద శాఖకు సంబంధించినవాడు జైమినీయ గృహ్యసూత్రం

రాత్రి : యమీ యములలో యముడు మర ణించినప్పుడు యమి దుఃఖాన్ని పోగొట్టడానికి దేవతలు రాత్రిని సృష్టించారు

రాధ : 1 శ్రీకృష్ణుడి సహచరి లక్ష్మి అవతారం - దేభా కళావతి వృషభానుల కూతురు - బ్రవై ఈమె రోమకూపాల నుంచి గోపికలు పుట్టారు 2 అతిరథుడనే సూతుడి భార్య కర్ణుడి సవతి తల్లి - భార 3 శతగోపుడి కూతురు - పాండు

రామకం : పర్వతం సహదేవుడు దక్షిణ దిగ్విజయయాత్రలో దీన్నిజయిస్తాడు -భార

రామగిరి : నాగపురం దగ్గరుండే కొండ

రామణీయకం : రమణక ద్వీపాన్నే ఇట్లాకూడా పిలుస్తారు చూ రమణకం

రామతీర్థం : 1 గోమతీనది తీరంలోని పుణ్యస్థలం ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార 2 పరశురాముడు నివసించిన మహేంద్రపర్వతం

మీది పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార. 3. సరస్వతీనది తీరాన ఉన్న పుణ్యస్థలం. - భార.

రామధులు : పురాణకాలంనుంచి దక్షిణ భారతదేశంలో నివసిస్తున్న మ్లేచ్ఛులు. నకులుడు వీరిని జయిస్తాడు. రాజసూయ యాగానికి రమ్మని వీరినికూడా పాండవు లాహ్వానిస్తారు. - భార.

రామహ్రదం : కురుక్షేత్రానికి సమీపాన ఉన్న పుణ్యస్థలం. కాశీరాజు కూతురు అంబ ఇక్కడ స్నానం చేసింది. - భార.

రామానుజాచార్యులు : విశిష్టాద్వైత మతోద్ధారకుడు. తండ్రి ఆసూరి కేశవాచార్యులు. తల్లి కాంతిమతి. వ్యాససూత్ర భాష్యం, గీతా భాష్యం, తర్క భాష్యం, వేదార్థ సంగ్రహం, న్యాయామృతం, వేదాంత ప్రదీపం, గద్యత్రయం మొదలైనవి ఈయన రచనలు. యతిరాజు అనీ అంటారు. సరోయోగి మొదలైన పన్నెండుమంది ఈయనకు ముందే విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించారు. వీళ్ళనే పన్నిద్దరాళ్వార్లు అంటారు.

రామాయణం : ఆదికావ్యం. దీనికర్త వాల్మీకి. బోయవాడు పక్షుల్ని కొట్టడం చూసి విచారించి వాల్మీకి అతణ్ణి శపిస్తాడు. అదే ఛందోబద్ధశ్లోకమై రామాయణ రచనకు ప్రేరకమైంది. వాల్మీకి రామకథనే కుశలవులకు చెప్పి శ్రీరాముడి ఎదుట పాడిస్తాడు. - రామా.

రాముడు/శ్రీరాముడు : విష్ణువు ఏడో అవతారం. దశరథుడి కొడుకు. రావణసంహార నిమిత్తం ఈ అవతారం ఎత్తాడు. కౌసల్య ఇతడి తల్లి. సవతి తల్లి కైకేయి కోరిక ప్రకారం వనవాసానికి వెళ్తాడు. విశ్వామిత్రుడివల్ల బల అనే విద్య నేర్చుకుంటాడు. తాటకిని సంహరిస్తాడు. ఇతడి పాదస్పర్శవల్ల అహల్యకు శాపవిమోచనమౌతుంది. సీతను వివాహమాడతాడు. పరశురాముడి గర్వభంగం చేస్తాడు. వనవాసం చేసేప్పుడు పంచవటిలో నివసిస్తాడు. ఖరాదుల్ని సంహరిస్తాడు. బంగారులేడి వేవడానికి వెళ్ళి సీతను పోగొట్టుకుంటాడు. కబంధ శబరులకు మోక్షం ప్రసాదిస్తాడు. సుగ్రీవుడితో స్నేహం చేస్తాడు. వాలిని చంపుతాడు. సంపాతిని కలుస్తాడు. హనుమంతుడు సీతజాడ చెప్పిన తర్వాత లంకమీదకు యుద్ధానికి పోయి రావణసంహారం చేసి సీతను తెచ్చి పట్టాభిషిక్తుడౌతాడు. అశ్వమేధం చేస్తాడు. చివరకు సరయూనదిలోదిగి అవతార సమాప్తి చేస్తాడు. - రామా./ఉ.రా./వి.రా.

రామేశ్వరం : రాముడు నిర్మించిన ఆలయం. సముద్రానికి వారధి కట్టాలని నిశ్చయించుకొని శ్రీరాముడు దానికన్నా ముందు శివాలయం నిర్మిద్దామనుకుంటాడు. హనుమంతుణ్ణి కైలాసానికి వెళ్ళి విగ్రహం తీసుకురమ్మంటాడు. ముహూర్త సమయం మించిపోతున్నా హనుమంతుడు రాడు. ముహూర్త సమయంరాగానే అక్కడ విగ్రహం దానంతట అదే వస్తుంది. అదే రామేశ్వరం.

రాయణుడు : శ్రీకృష్ణుడి తల్లి యశోద సోదరుడు. - బ్రహ్మ వైవర్త.

రావణుడు : కైకసి, విశ్వవోబ్రహ్మల కొడుకు. ఇతడి మొదటి పేరు దశకంఠుడు/ దశగ్రీవుడు. ఇతడి పురోహితుడు శౌష్కలుడు. పూర్వజన్మలో ఇతడు హిరణ్యకశిపుడు. బ్రహ్మగురించి తపస్సుచేసి అనేక వరాలు పొందాడు. కుబేరుణ్ణి వెళ్ళగొట్టి లంకకు తానే రాజౌతాడు. శివుడి చేతిలో పరాభవం పొంది కైలాసం కిందపడి నలిగి పెద్దగా అరుస్తాడు. అప్పట్నుంచీ ఇతణ్ణి రావణుడని పిలిచారు. శివుడి అనుగ్రహం వల్ల చంద్రహాసాన్ని పొందుతాడు. వేదవతిని పరాభవిస్తాడు. కార్తవీర్యార్జునుడు, వాలి ఇతణ్ణి పరాభవిస్తారు. రంభను బలాత్కరించి నలకూబరుడి శాపానికి గురౌతాడు. సీతను

తీసుకొనివచ్చి, రాముడి చేతిలో మరణిస్తారు. దశముఖ రావణుడు, దశాననుడు అన్నా ఇతడే. - రామా./వి.రా.

రాశులు : లగ్నాలు. ఇవి పన్నెండు. మేషం, వృషభం, మిధునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం. ఇవి సౌరమానంలో 'మాసాలు' అవుతాయి.

రాష్ట్రపాలిక : ఉగ్రసేనుడి ఐదో కూతురు. సృంజయుడి భార్య.

రాష్ట్రపాలుడు : యదువంశంవాడు. కంసుడి తమ్ముడు.

రాష్ట్రవర్ధనుడు : దశరధుడి మంత్రి. - అగ్ని.

రాష్ట్రుడు : కాశి కొడుకు. ఇతడి కొడుకు దీర్ఘతపుడు. - భాగ.

రాహువు : సింహిక కొడుకు. రాక్షసుడు. విష్ణువు మాయచేసి అమృతాన్ని దేవతలకే ఇస్తున్నాడని రాహువు గ్రహించి దేవతల వరసలో కూచుంటాడు. దీన్ని సూర్యచంద్రులు గ్రహించి విష్ణువుతో చెప్తారు. ఇతడు చక్రంతో రాహువు తల నరికేస్తాడు. అమృతం తాగాడు కాబట్టి తల సజీవంగానే ఉంటుంది. అప్పట్నుంచి అప్పుడప్పుడు ఇతడు సూర్యచంద్రుల్ని కబళిస్తుంటాడు. ఇతడి కొడుకు మేఘహాసుడు. - భార./బ్ర.వై.

రాహోదరుడు : ఋషి. శ్రీరాముడు దండకారణ్యంలో రాక్షసులను వధిస్తున్నప్పుడు ఒక రాక్షసుడి తల ఇతడి మెడమీద పడుతుంది. అప్పట్నుంచీ ఊడి కిందపడదు. చివరకు ఔశనశ తీర్థాన్ని దర్శించగానే ఊడి నీళ్ళలో పడుతుంది. అందుకని ఈ తీర్థానికి కపాలమోచనతీర్థ మనేపేరువచ్చింది.

రాళ్ళవాన : నందాదులు ఇంద్రయాగం చెయ్యబోతుంటే కృష్ణుడు అంతా కర్మాధీనమై ఉంటుందని చెప్పి దాన్ని మాన్పిస్తాడు. ఇంద్రుడు కోపించి రాళ్ళవాన కురిపిస్తాడు. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్నెత్తి గో, మనుష్య సంరక్షణ చేస్తాడు. ఈ రకంగా ఏడురోజులు గడుస్తాయి. ఇంద్రుడు తప్పు తెలుసుకొని కృష్ణుణ్ణి శరణువేడతాడు. - భాగ.

రిపుంజయుడు : 1. కుండల దేశపురాజు సురధుడి కొడుకు. సురధుడికి, శత్రుఘ్నుడికి శ్రీరాముడి యాగాశ్వం విషయంలో యుద్ధం జరుగుతుంది. - పద్మ.పు. 2. సుచ్ఛాయా శిష్టుల కొడుకు. భార్య వీరిణి - మత్స్య. 3. బృహద్రధుడి వంశంలో చివరివాడు. మగధదేశాధిపతి. ఇతణ్ణి చంపి ఇతడి మంత్రి సునీకుడు రాజయ్యాడు. ఇతడి తర్వాత ప్రద్యోతుడు రాజౌతాడు. 4. కాశీరాజుగా పుట్టిన బ్రాహ్మణుడు. - కాశీ./స్కాంద.

రిపుడు : 1. యదువు నాలుగో కొడుకు. - భాగ. 2. భద్రుడి కొడుకు. చక్షుషుడి భార్య బృహతికి చాక్షుషుణ్ణి కన్నాడు. - బ్రహ్మ.

రిభులు : చేతివృత్తులకు ప్రసిద్ధిచెందిన రుగ్వేదకాలపు తెగ.

రుకుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. విజయుడి కొడుకు. వృకుడి తండ్రి.

రుక్మకేశుడు : విదర్భరాజు భీష్మకుడి ఐదుగురు కొడుకుల్లో చిన్నవాడు. - భాగ.

రుక్మధరుడు : రుక్మి తమ్ముడు.

రుక్మనేత్రుడు : రుక్మి తమ్ముడు.

రుక్మబాహువు : రుక్మి సోదరుడు. - భాగ.

రుక్మరథుడు : 1. శల్యుడి కొడుకు. అభిమన్యుడితో పోరాడి ఓడిపోతాడు. - భార. 2. ద్రోణుడి పేరు. బంగారు రథంపై వెళ్ళేవాడు కాబట్టి ఈ పేరువచ్చింది. - భార.

రుక్మరథులు : త్రిగర్తరాజుల్లో ఒక తెగవారు. కౌరవులపక్షాన పోరాడినవాళ్ళు. - భార.

రుక్మరేఖ : రైభ్యుడి భార్య. ఈమె కూతురు ఏకావళి. – దే.భా.

రుక్మలోచన : రుక్మి మనమరాలు. అనిరుద్ధుడి భార్య. – అనిరుద్ధ చరిత్ర.

రుక్మవతి : రుక్మి కూతురు. ఈమె భర్త ప్రద్యుమ్నుడు. వీరి కొడుకు అనిరుద్ధుడు. – భాగ.

రుక్మశుక్రుడు : ప్రియవ్రతుడి కొడుకు. – దే.భా.

రుక్మాంగదుడు : 1. రాజు. ఏకాదశీవ్రతం చేస్తుండేవాడు. వ్రతభంగం చెయ్యడానికి దేవతలు మోహినిని పంపిస్తారు. అత డీమెను మోహిస్తాడు. కానీ వ్రతం చేస్తూనే ఉంటాడు. చివరికితడికి దేవతలు ప్రత్యక్షమై వరాలిస్తారు. – రుక్మా. 2. శల్యుడి కొడుకు. – భార. 3. ధర్మాంగదుడి తండ్రి. రుతధ్వజుడి కొడుకు.

రుక్మి : రుక్మిణి సోదరుడు. క్రోధవశుడి అంశవల్ల జన్మించాడు. శివుడి దగ్గర వరాలు పొందుతాడు. ఇతడి తండ్రి భీమకుణ్ని హిరణ్యరోముడనీ పిలుస్తారు. రుక్మి శిశుపాలుడి స్నేహితుడు. ఇతడు తన కూతురు శుభాంగిని ప్రద్యుమ్నుడి కిచ్చి వివాహం చేస్తాడు. ఇతడూ, బలరాముడూ జూదమాడతారు. బలరాముడు గెల్చినా ఇత డొప్పుకోడు. బలరాము డితణ్ని సంహరిస్తాడు. – భార.

రుక్మిణి : భీష్మకుడి కూతురు. రుక్మి, రుక్మరథుడు, రుక్మబాహువు ఈమె సోదరులు. కృష్ణుడికి రాక్షసవివాహ పద్ధతిలోనైనా సరే తనని తీసుకొని వెళ్ళమని ఒక బ్రాహ్మణుడితో వర్తమానం పంపిస్తుంది. శ్రీకృష్ణుడలాగే చేస్తాడు. ఈ సందర్భంలో ఈమె సోదరుడు రుక్మిని శ్రీకృష్ణుడు సంహరింపబోతాడు. కానీ ఈమె ప్రార్థన విని అవమానించి విడిచిపెడ్తాడు. ఈమె కృష్ణుడి పెద్దభార్య. వీరికి ప్రద్యుమ్నుడు, చారుదేష్ణుడు, చారుభద్రుడు, సుదేష్ణుడు, సుచారువు, చారుదేహుడు, చారుగుప్తుడు, చారుచంద్రుడు, విచారువు, చారువు అనే కొడుకు లున్నారు. కృష్ణతులాభార సమయంలో ఈమె తులసిదళం వేసి సత్యభామ పరువు కాపాడుతుంది. చివరకు శ్రీకృష్ణుడి మరణవార్త విని అగ్నిప్రవేశం చేస్తుంది.

రుక్ముడు : 1. అర్జునుడి సారథి. ధర్మరాజు చేసే యాగానికి కావలసిన యజ్ఞోపకరణాలు తేవడానికి ఇతణ్ని నియమించారు. – భార. 2. యదువంశంవాడు. రుచికుడి కొడుకు. జ్యామఘుడి సహోదరుడు.

రుక్మేషువు : యదువంశంవాడు. రుచికుడి కొడుకు. జ్యామఘుడి సహోదరుడు.

రుక్షుడు : 1. రుచీకుడి కొడుకు. ఇతడి కొడుకు మతినారుడు. – భార. 2. అజమీఢుడి కొడుకు. ఇతడి కొడుకు సంవరణుడు. – భాగ. 3. సుదేవ, హరిహుల కొడుకు. భార్య జ్వాల. కొడుకు మతినారుడు. – భార.

రుక్ష : చంద్రవంశపు రాజైన అజమీఢుడి మూడో భార్య. – భార.

రుక్షదేవుడు : శిఖండి కొడుకు. ఇతడి గుర్రం తెలుపు,ఎరుపు రంగుల్లోఉంటుంది.–భార.

రుక్షం : ఒక పర్వతం. మాళవ దేశ సమీప ప్రాంతంలో ఉంది.

రుక్షయుడు : పూరువంశస్థుడు. మహావీర్యుడి కొడుకు. ఇతడికి పుష్కరారుణి, కవి, త్రయ్యారుణి అని ముగ్గురు కొడుకులు. వీరి సంతతివాళ్ళు బ్రాహ్మణు లైనారు.

రుక్షరజసుడు : వాలి సుగ్రీవుల పెంపుడు తండ్రి. కిష్కింధరాజు. చాలాకాలం వరకు సంతానం లేకపోయేసరికి ఇంద్రుడి ఆజ్ఞతో గౌతముడి ఆశ్రమం దగ్గరున్న వాలిసుగ్రీవుల్ని తెచ్చి పెంచుకుంటాడు. – ఉ.రా. బ్రహ్మ కన్నీటినుంచి ఇతడు జన్మించాడు. ఒకసారి కొలనులో దప్పిక తీర్చుకోబోయి దాన్లో తన

ప్రతిబింబాన్ని చూసుకొని శత్రువని భ్రమించి నీళ్ళలోకి దూకుతాడు. కానీ కాదని గ్రహించి బైటకివచ్చి తాను స్త్రీగా మారానని గ్రహిస్తాడు. అప్పుడే ఇంద్రుడి వల్ల వాలి, సూర్యుడి వల్ల సుగ్రీవుడు పుడతారు. – వా.రామా.

ఋక్షవానం : భారతదేశంలోని సప్తపర్వతాల్లో ఒకటి. – భార.

ఋక్షవిరజుడు : ఆదిమ వానరుడు. బ్రహ్మ కన్నీళ్ళనుంచి పుట్టాడు. అడవిలో తిరుగుతూ ఒక కొలనులో దిగి స్త్రీగా మారతాడు. ఇతణ్ని/ఈమెను సూర్యేంద్రులు మోహించగా వరుసగా సుగ్రీవుడు, వాలి పుడతారు. మరుసటిరోజు ఆమె పురుషుడుగా మారుతుంది. బ్రహ్మ దగ్గరకువెళ్లి కారణ మడిగితే పార్వతి శాపకారణంగా ఆ కొలనులో దిగినవాళ్ళు ఒకరోజు స్త్రీలౌతారని చెప్పి, అతణ్ని కిష్కింధకు వెళ్ళి రాజ్యమేలమంటాడు. ఇతడు తన కొడుకుల్ని తీసుకొనిపోయి కొన్నాళ్ళు రాజ్యమేలి రాజ్యం వాలికప్పగించి తాను తపస్సుకోసం అడవులకు వెళ్తాడు. – ఉ.రా.

ఋక్షశృంగుడు : దీర్ఘతపసుడి చిన్నకొడుకు. చిత్రసేను డితణ్ని వధించాడని మిగిలినవారు కూడా ఆత్మహత్య చేసుకుంటారు. వీళ్ళందరికీ స్వర్గప్రాప్తి కలుగుతుంది. – స్కంద.

ఋక్షాంబిక : స్కందుడి అనుచరి. – భార.

ఋగ్వేదం : మానవ జాతులన్నిట్లో మొదటగా లభించే పురాతన రచన. దాదాపు క్రీ॥పూ॥ 1500–1000 కాలానికి చెందినదిగా పరిగణిస్తారు. దీన్ని పది మండలాలుగా విభజించారు. ఒక వెయ్యి పదిహేడు సూక్తాలున్నాయి. పదివేల నాలుగువందల పైచిలుకు రెండు ఋక్కులున్నాయి. దాదాపు ఇవన్నీ స్తుతులు. చతుర్వేదాల్లో ఇది మొదటిది. – భాగ.

రుచక పర్వతం : మహామేరువు దగ్గరున్న పర్వతం. – దేభా.

రుచకుడు : ఉశనుడి కొడుకు. జ్యామఘాదులు ఇతడి కొడుకులు. – భాగ.

రుచి : 1. బ్రహ్మ కొడుకు. ప్రజాపతి. ఆకూతి భర్త. యజ్ఞుడు, దక్షిణ వీరి సంతానం. దక్షిణ, యజ్ఞులకు తుషితులు పుడతారు. – భాగ. 2. రౌచ్యమనువు తండ్రి. పితృదేవతల్ని నరకాన్నుంచి తప్పించడానికి ప్రమోచనను వివాహమాడి రౌచ్యుణ్ని కంటాడు. – మార్క. 3. బ్రహ్మముఖంనుంచి పుట్టాడు. – బ్ర.వై. 4. దేవశర్మ భార్య. ఇంద్రు డీమెను కామిస్తాడు. కానీ దేవశర్మ శిష్యుడు విపులుడికి భయపడి దూరంగానే ఉంటాడు. – భార. 5. అలకాపురి దేవకన్య. 6. ఆప్తవానుడి భార్య. ఔర్వుడి తల్లి. – బ్రహ్మ.

రుచికుడు/అజీగర్తుడు : 1. ప్రసిద్ధుడైన ఋషి. ఊర్వుడి కొడుకు. జమదగ్ని తండ్రి. భార్య సత్యవతి. రుచికుడి యాగంవల్ల సత్యవతికి విశ్వామిత్రుడు పుడతాడు. ఇంకా ఇతడికి శునఃపుచ్ఛుడు, శునశ్శేఫుడు, శునోలాంగూలుడు అనే కొడుకు లున్నారు. – భార. 2. ద్వాదశాదిత్యులలో ఒకడు. – భార. 3. రాజు. ద్యుమన్యుడి కొడుకు. – భార. 4. ముని శునశ్శేఫుడి తండ్రి. అంబరీషుడనే ముని ఋచికుడికి లక్షగోవులిచ్చి శునశ్శేఫుడిని తీసుకవెళ్తాడు. – రామా.

రుచిపర్వుడు : ఆకృతి కొడుకు. భీముణ్ని రక్షించబోయి భగదత్తుడి చేతిలో మరణిస్తాడు. – భార.

రుచిరథుడు : పూరువంశస్థుడు.

రుచిరాశ్వుడు : చంద్రవంశపురాజు. సేనజిత్తు కొడుకు. ఇతడి కొడుకు ప్రాజ్ఞుడు. – భాగ.

రుచీకుడు : 1. అజీగర్తుడనే పేరుంది. జమదగ్ని తండ్రి. చెవి మాత్రమే నల్లనయి వెయ్యి గుర్రాల్ని గాధి కిచ్చి సత్యవతిని వివాహం చేసుకుంటాడు. క్షత్రియుల్ని చంపాలనుకున్న

విశ్వామిత్రుణ్ణి ఆ ప్రయత్నంనుండి విరమింపజే స్తాడు శరీరంతో వైకుంఠానికి చేరుకుంటాడు భార్యతో సహ తర్వాత సత్యవతి కౌశికి అనే నదిగా మారుతుంది - భార 2 ద్వాదశాదిత్యుల్లో ఒకడు - భార 3 భరతుడి మనమడు ద్యుమన్యుడి కొడుకు - భార

రుచేయువు : పూరువంశపురాజు అతిసారుడి తండ్రి రుచేయువు తల్లి మిశ్రకేశి అనావృష్టి అన్వగభాను వనేవి ఇతడి మారుపేర్లు ఇతడి కొడుకు మతినారుడు -భార

రుజీశ్వుడు : రుగ్వేదం ప్రస్తావించిన రాజు ఇంద్రుడి సహాయంతో వంగృదుడి నగరాన్ని ముట్టడిస్తాడు - రుగ్వేదం.

రుజ్రాశ్వుడు : రుగ్వేదం ప్రస్తావించిన రుషి తండ్రి ఇతణ్ణి గుడ్డివాణ్ణి చేస్తాడు వృషాగిరుడు ఇతడి తండ్రి ఇతడికి కురుటుడనే పేరుకూడా ఉంది - రుగ్వేదం

రుతధాముడు : శ్రీకృష్ణుడి పేరు - భార

రుతధ్వజుడు : 1 ఇక్ష్వాకువంశపురాజు అద్రి కొడుకు ఇతణ్ణి కువలయాశ్వుడనీ కువలాశ్వుడనీ ధుంధుమారుడనీ పిలుస్తారు ధుంధుడనే రాక్షసుడిని సంహరించాడు కాబట్టి ధుంధుమారుడనే పేరు వచ్చింది ఇతడికి ఇరవై ఒక్క వేలమంది కొడుకులున్నారు వారితోబాటు దృఢాశ్వుడు కపిలాశ్వుడు చంద్రాశ్వుడు/భద్రా శ్వుడు అనే కొడుకులున్నారు గాలవ మహర్షి కృపకు పాత్రుడై పాతాళకేతు వనే రాక్షసుణ్ణి చంపుతాడు - భార 2 జాబాలి తండ్రి ఒక మహర్షి

రుతంభరుడు : రాజు కామధేనువు నారాధించి విష్ణుభక్తుడైన కొడుకును పొందుతాడు ఇతడి పేరు సత్యవానుడు - పద్మ

రుతవాక్కు : ఇతడికి రేవతీనక్షత్రం నాలుగో పాదంలో ఒక కొడుకుపుట్టి దుష్టుడౌతాడు ఇతడు కోపించి రేవతీనక్షత్రం భూమిమీద పడేట్లు శపిస్తాడు

రుతస్తుభుడు : రుగ్వేదం ప్రస్తుతించిన రుషి - భార

రుతాయువు : కళింగదేశపురాజు ద్రౌపది స్వయంవరానికి వస్తాడు రుక్మి ఇతడి సాయంతో బలరాముడితో జూదమాడతాడు ఇతడి భార్యకు దీర్ఘతమసుడనే రుషికి పుట్టినవాడే కక్షీవానుడు - రుగ్వేదం

రుతుకాలం : స్త్రీభర్తతో సంభోగించడానికి అనుకూలమైన సమయం స్త్రీ గర్భం ధరించ డానికి పూర్వులు కొన్ని రోజులను సూచించారు బైటచేరిన తర్వాత మగపిల్లవాడు కావాలంటే 4, 6 8 10 12 14 రోజులు ఆడపిల్ల కావాలంటే 5 7, 9 11 13 15 రోజులు మంచివి - అగ్ని

రుతుడు : 1 మిథిలాధిపతి విజయుడి కొడుకు 2 ఏకాదశరుద్రుల్లోఒకడు -భార

రుతుపర్ణుడు · అయుతాయువు కొడుకు అయోధ్యరాజు ఇక్ష్వాకువంశస్థుడు ఇతడి వద్దే నలుడు బాహుకుడనే పేరుతో వంటలవాడిగా ఉన్నాడు అక్షహృదయం నలుడి కిచ్చి అశ్వవి ద్యను అతడినుంచి నేర్చుకున్నాడు దమయంతి రెండో స్వయంవరానికి వెళ్తాడు ఇతడి కీర్తనం కలినాశకం ఇతడి కొడుకు సర్వకాముడు - భార /విష్ణు

రుతువంతుడు : ఒక ముని వార్ధక్యంలో ఒక కొడుకు పుడతాడు పరమదుర్మార్గు డౌతాడు. అతడి దుర్మార్గాన్ని చూసి చింతతో రోగపీడితు డౌతాడు కొడుకు దుర్మార్గానికి కారణం తెలుసుకోవడానికి గర్గుడి దగ్గరకు వెళ్తే రేవ తీనక్షత్ర చతుర్థపాదంలో పుట్టడంవల్ల ఇలా జరిగిందని చెప్తాడు కారణం రేవతికాబట్టి అది కిందపడాలని శపిస్తాడు. రేవతి నక్షత్రమండలం విడిచి కుముదగిరిమీద పడుతుంది - మార్క

రుతుస్థల • దేవకన్య అర్జునుడి జన్మదినోత్స వాలలో పాల్గొంటుంది - భార

రుతేయువు : 1 చంద్రవంశపురాజు 2 పశ్చిమ దేశానికి చెందిన మహర్షి వరుణుడి ఋత్విక్కు - భార

రుత్వ : దేవ గంధర్వస్త్రీ అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటుంది - భార

రుర్విక్కు : యజ్ఞాన్ని నిర్వహించే పురోహి తుడు/ఆచార్యుడు - మనుస్మృతి

రుద్రకేతువు • రాక్షసుడు భార్య శారద కొడుకులు దేవాంతక నరాంతకులు నారదుడు వీరికి పంచాక్షరీ మహావిద్య బోధిస్తాడు వీళ్ళిద్దరూ గణపతి చేతిలో మరణిస్తారు - గణేశ పురాణం

రుద్రకోటి : ఉత్తరభారతదేశంలోని పవిత్ర స్థలం శివారాధనకు ఋషులందరూ ఇక్కడ చేరతారు శివుడు సంతోషించి లింగాకారాల్లో దర్శనమిస్తాడు చెప్పబడ్తుంది ఇది రుద్రకోటి అయింది - భార

రుద్రపదం . పుణ్యస్థలం ఇక్కడ శివుణ్ణి ఆరాధిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది - భార

రుద్రపర్వతం : గంగ సమీపాన ఉన్న పర్వతం

రుద్రప్రయాగ : మందాకినికి అలకనందకు మధ్య ఉండే క్షేత్రం

రుద్రమార్గం • పుణ్యస్థలం ఒక పగలు రాత్రి ఇక్కడ ఉపవాసం ఉంటే ఇంద్రలోకానికి వెళ్తారు - భార

రుద్రరోముడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచ రుడు - భార

రుద్రసావర్ణి పన్నెండో మనువు ఇతడి మన్వంతరంలో రుతధాము ఇంద్రుడు ద్యుతి తపస్వి సుతపుడు తపోమూర్తి తపోధనుడు తపోనిధి తపోధృతి సప్తర్షులు దేవవంతాదులు రాజులు - మార్క

రుద్రసేనుడు : రాజు ధర్మరాజు సహాయకుడు - భార

రుద్రాక్ష . భక్తులు ధరించే పవిత్ర వస్తువు శివుడి కన్నీటినుంచి రుద్రాక్షచెట్టు ఆవిర్భవిం చింది ఒకటి నుంచి 14 ముఖాలు ఉన్న రుద్రాక్షలున్నాయి 32 మెడలో 40 తలమీద చెవులకు ఆరేసి చేతులకు పన్నెండేసి కంటిమీద ఒకటి ధరించాలి

రుద్రాణి • పార్వతిపేరు చూ పార్వతి

రుద్రావర్తం : పుణ్యస్థలం ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది - భార

రుద్రుడు సృష్టివిధానం తెలీలేదన్న కోపంలో ఉన్న బ్రహ్మ కనుబొమలనుంచి రుద్రుడు పుడతాడు బ్రహ్మ దక్షుడి కూతురు సతిని తెచ్చి రుద్రుడి కిచ్చి సృష్టి చెయ్యమంటాడు అతడు తపస్సుకు వెళ్తాడు ఈలోపల బ్రహ్మ మానసపుత్రులు దక్షుడి కూతుళ్ళని వివాహమాడి సంతానం పొందుతారు దక్షుడు సంతోషించి యజ్ఞం చేస్తాడు దానికి రుద్రుడు వస్తాడు అతణ్ణి వీరు గౌరవించరు దక్షుడు విష్ణువును ప్రార్థిస్తాడు అతడు నారాయణాస్త్రం ప్రయో గిస్తాడు బ్రహ్మ వీరిద్దర్నీ శాంతపరచి ఇతడికి గౌరి నిస్తాడు దక్షుడి దగ్గరకు పోయి మేము పశువుల మయ్యాము మమ్మల్ని రక్షించమని దేవత లితణ్ణి అడుగుతారు చెప్పబడ్తుంది ఇతడు పశుపతి అనిపించుకున్నాడు

రుద్రులు • బ్రహ్మ మానసపుత్రులు వీళ్ళు పదకొండుమంది 1 అజుడు 2 ఏకపాదుడు 3 అహిర్బుధ్న్యుడు 4 హరుడు 5 శంభుడు 6 త్ర్యంబకుడు 7 అపరాజితుడు 8 ఈశానుడు 9 త్రిభువనుడు 10 త్వష్ట 11 రుద్రుడు

రుధిరాంధసం ఒక నరకం

రుధిరాశనుడు : ఖరుడితోబాటు శ్రీరాము డితో యుద్ధానికి వచ్చిన రాక్షసుల్లో ఒకడు

శ్రీరాముడి చేతిలో మరణిస్తాడు. - వా.రామా.

రుధిరుడు : రాక్షసుడు. వశిష్ఠుడి కొడుకులైన శక్తి మొదలైనవాళ్ళనిమింగిం దితడే.-లింగ.

రుద్ధి : వరుణుడి భార్య. - భార.

రుద్ధిమానం : గొప్ప సర్పం. గరుడుడి చేతిలో మరణిస్తుంది. - భార.

రుభుక్షుడు : ఇంద్రుడు.

రుభుమహర్షి : ఒక రుషి. బ్రహ్మ కొడుకు. నిదాఘుడికి గురువై అన్ని విద్యలూ ఉపదేశిస్తాడు. - విష్ణు. తపస్సులో దైవత్వాన్ని పొందిన ఒక గణాన్ని రుభువు లంటారు. అన్యదేవతలుకూడా వీరిని పూజిస్తారు.-భార. సుధన్వుడి ముగ్గురు కొడుకులు (రుభుక్షణుడు, విభావనుడు, వాజ) రుభువులు - రుగ్వేదం. రుభువులు ఒక రుషిగోవును బతికిస్తారు. వార్ధక్యంలో ఉన్న వారి తల్లిదండ్రులకు యౌవనాన్ని ప్రసాదిస్తారు. - రుగ్వేదం.

రుభులు : తపస్సుచేసి దైవత్వాన్ని పొందినవాళ్లు. ఇతర దేవతలు కూడా వీరిని పూజిస్తారు అంగిరసుడి కొడుకు సుధన్వుడు. సుధన్వుడికి రుభుక్షానుడు, విభవానుడు, వాజ అని ముగ్గురు సంతానం. వీళ్లే రుభులు. - రుగ్వేదం.

రుభువు : రుషి. బ్రహ్మ కొడుకు. పులస్త్యుడి కొడుకు నిదాఘుడికి గురువు అవుతాడు. అన్నివిద్యలూ నేర్పిస్తాడు. మొదట్లో నిదాఘుడికి అద్వైతంలో ఆసక్తి ఉండదు. ఐనా చివరకు దాంట్లో ఆసక్తి కలిగేలా చేస్తాడు. - విష్ణు

రుమ : 1. సుగ్రీవుడి భార్య. పనస అనే వానరం కూతురు. - బ్రహ్మ.

సుగ్రీవుణ్నే దేశంనుంచి గెంటివేసిన తరువాత వాలి ఈమెను బలవంతంగా తీసుకొనివెళ్తాడు. వాలి మరణానంతరం ఈమె తిరిగి సుగ్రీవుణ్నే చేరుతుంది. - వా.రామా. 2. క్షీరసాగర మథన సమయంలో పుట్టింది. - కంబరా.

రుమణ్వానుడు : 1. రేణుక, జమదగ్నుల పెద్ద కొడుకు. తల్లిని చంపమన్న తండ్రి ఆజ్ఞను ధిక్కరించి తండ్రి శాపానికి గురౌతాడు. - భార. 2. ఉదయనుడి సైన్యాధిపతి. మంత్రిగాకూడా ఉన్నాడు. సుప్రతీపుడి కొడుకు. చూ. ఉదయనుడు.

రురుకుడు : ఇక్ష్వాకు వంశపురాజు. విజయుడి కొడుకు. వృకుడి తండ్రి. అర్థశాస్త్రంలో, పరిపాలనలో నిష్ణాతుడు. - హరి/భాగ.

రురుడు : 1. రుషి. ఘృతాచి, ప్రమతుల కొడుకు. ఇతడు ప్రమద్వరను వివాహం చేసుకుందామనుకొనే లోపునే ఆమె పాముకాటువల్ల మరణిస్తుంది. ఇతడు తన ఆయుష్యంలో సగమిచ్చి ఆమెను బతికించుకుంటాడు. - దే.భా. ఇతడు కనబడ్డ సర్పాన్నల్లా వధిస్తుండేవాడు. దుందుభుడి సలహామీద వధించడం మానేస్తాడు. - దే.భా./భార. 2. రాక్షసుడు. శక్తి తన కాలిగోటికొనతో ఇతణ్ని సంహరిస్తుంది. - పద్మ.పు.

రురువు : భైరవులలో ఒకడు. చూ. భైరవులు.

రుశంకుడు : భేరుశంకుడి మరోపేరు.

రుశముడు : క్షుణ్ణంగా వేదాధ్యయనం చేసిన ఆచార్యుడు. కురుక్షేత్రం చుట్టూ తిరిగిరావడం వల్ల ప్రపంచ పర్యటనచేసిన ఫలితం పొందాడు. - పంచవింశ బ్రాహ్మణం.

రుషంగుడు : రుషి. అరిష్టసేమ డితడి ఆశ్రమంలో తపస్సుచేశాడు. విశ్వామిత్రు డిక్కడ తపస్సు చేసే బ్రాహ్మణత్వాన్ని పొందాడు. ఇక్కడ తపస్సు చేసిన వారికి మరణానంతర బాధలుండవు. - భార.

రుషగిరి : మగధదేశంలో వరాహ పర్వతం ఎదుట ఉండే పర్వతం.

రుషద్రథుడు : అంగవంశపు రాజు. తితిక్షువు కొడుకు. పైలుడి తండ్రి. - అగ్ని.

రుషద్రుడు : రాజు. యమసభలో ఉండేవాడు. - భార.

రుషభకూటం : రుషభ పర్వతం చూ రుషభ పర్వతం

రుషభతీర్థం : అయోధ్యలోని పవిత్రస్థలం ఇక్కడ స్నానంచేసి ఉపవాసముంటే వెయ్యి గోదానాలుచేసి వాజపేయయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార

రుషభద్వీపం : సరస్వతీ నదీతీరాన ఉన్న పవిత్రస్థలం ఇక్కడ స్నానం చేసిన వారికి దేవవిమానం లభిస్తుంది - భార

రుషభ పర్వతం : మహామేరువుకు నాలుగు పక్కలా ఇరవై పర్వతాలున్నాయి వాటిలో ఇదొకటి. సుగ్రీవుడు వానరసైన్యానికి సీతను వెదికే గుర్తులు చెప్పేటప్పుడు దీన్ని ప్రస్తావిస్తాడు - వా రామా

రుషభుడు : 1 అగ్నీధ్రుడి మనమడు. మేరుదేవి నాభుల కొడుకు ఇతడి భార్య జయంతి ఇంద్రుడు నాభిరాజ్యంలో అనావృష్టి కలగజేస్తే రుషభుడు దాన్ని నివారిస్తాడు ఇతడికి నూరుగురు కొడుకులు పెద్దవాడు భరతుడు - భాగ. ఇతడు తపస్సు చేసిన పర్వతానికి రుషభకూటమనే పేరొచ్చింది ఇతడికి నిశ్శబ్దం ఇష్టం శివారాధకుడు దావానలంలో శరీరాన్ని త్యజించి శివలోకం చేరుకుంటాడు - శివ 2 కుశాగ్రుడి కొడుకు ఇతడి కొడుకు సత్యహితుడు - భాగ. 3 ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో హత మవుతుంది - భార

రుషర్థికుడు : సౌరాష్ట్రవంశపు రాజు క్రూరుడు - భార

రుషాభాన : హిరణ్యాక్షుడి భార్య - భాగ.

రుషికం : ఉత్తర భారతంలోని ఒక పట్టణం ఇక్కడ రుషికుడికీ అర్జునుడికీ భయంకరయుద్ధం జరిగింది - భార

రుషికుడు : రాజర్షి అర్కుడనే రాక్షసుడే ఇలా జన్మించాడు - భార

రుషికుల్య : భారతదేశంలోని పవిత్రమైన నది ఇక్కడ స్నానం చేసినవారికి మోక్షం లభిస్తుంది - భార

రుషిగిరి : మగధరాజధాని గిరివ్రజం దగ్గర ఉన్న పర్వతం దీన్ని మాతంగపర్వతమనీ అంటారు - భార

రుష్యమూకం . కిష్కింధ సమీపంలోని ఒక పర్వతం రామలక్ష్మణులు ఈ పర్వతం మీద ఉన్న మార్కండేయుణ్ని దర్శించారు దీనిమీదే వారు సుగ్రీవుణ్ని కలుసుకున్నారు వాలి దుందుభి అనే రాక్షసుణ్ని చంపి వాడి శరీరాన్ని ఎగరవేయగా అది రుష్యమూకం మీద తపస్సు చేసుకుంటున్న మతంగుడి మీద పడుతుంది అందుకని వాలి ఈ పర్వతం ఎక్కితే మరణిస్తా డని మతంగుడు శపిస్తాడు వాలికి భయపడిన సుగ్రీవుడు దీనిమీదే ఉండేవాడు ఇక్కడనుండే పంపానది ఉద్భవించింది - రామా

రుష్యశృంగుడు . విభాండకుడి కొడుకు ఊర్వశిని చూసిన విభాండకుడికి రేత పతనమై అది నదిలో పడుతుంది అది నీళ్ళు తాగుతున్న ఒక జింక గర్భంలోకి వెళ్తుంది అది గర్భవతియై రుష్యశృంగుణ్ని కంటుంది ఇతడు ఎక్కడ ఉంటే అక్కడ సుభిక్షంగా ఉంటుంది అంగదేశాన్ని పాలిస్తున్న రో/లోమపాదుడి రాజ్యంలో దుర్భిక్షం రావడంతో కొందరు వేశ్యల సహాయంతో ఇతణ్ని పట్టణానికి తీసికెళ్తారు నావ్యాశ్రమంలో ఉంచుతారు అక్కడ కరువు పోతుంది రో/లోమపాదుడు ఇతడికి తన కూతురు శాంతనిస్తాడు వీరికి చతురంగుడు పుడతాడు రాబోయే సూర్యసావర్ణి కాలంలో ఇతడు సప్తర్షుల్లో ఒక డౌతాడు - భాగ

రుహా : సురస కూతురు లతల వృక్షాదులు ఈమె సోదరీమణులు - భార

రూప . శుక్తిమంతంనుంచి వెలువడే నది

రూపవతి : త్రేతాయుగంలో నివసించిన వేశ్య ఈమె ప్రియుడు దేవదాసుడు వీళ్ళిద్దరికీ

మోక్షం లభిస్తుంది. - పద్మ.పురా.

రూపవాహిక : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

రూపవాహికులు : రూపానదీ తీరవాసులు.

రూపవిద్య : దేవి స్వరూపం. పన్నెండు చేతులుండి, కూచున్నట్టున్న విగ్రహాన్ని ఈ పేరుతో పిలుస్తారు. - అగ్ని.

రూపాశ్వుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. కృతాశ్వుడి మరోపేరు.

రూపిణుడు : కేశిని, అజమీఢుల కొడుకు. జహ్నువు, వ్రజుడు ఇతడి సోదరులు. - భార.

రేణుక : 1. ప్రసేనజిత్తు కూతురు. జమదగ్ని భార్య. నదికి వెళ్ళి సాల్వుణ్ణి/చిత్రరథుణ్ణి చూసి ఆలస్యంగా ఇంటికి వస్తుంది. తండ్రి ఆజ్ఞప్రకారం ఈమె కొడుకు పరశురాముడు ఈమెను వధించి, తల్లిని బతికించమని కోరుకుంటాడు. భర్తతో సహగమనం చేస్తుంది. - భార./బ్రహ్మ. 2. రేణువు కూతురు. - భాగ. 3. కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. - భార.

రేణుకం : గొప్ప సర్పం. విధి, నీతి మొదలైన వాటిగురించి దిగ్గజాల్ని ప్రశ్నిస్తుంది.-భార.

రేణు(డు) : 1. విశ్వామిత్రుడి కొడుకు. ఆచార్యుడు. ఋగ్వేదంలో ఒక సూక్తాన్ని రచించాడు. - ఐతరేయ బ్రాహ్మణం. 2. ఇక్ష్వాకు వంశపురాజు. కూతురు రేణుక. ఈమె జమదగ్ని భార్య. విశ్వామిత్రుడి తల్లి. ఇతణ్నే ప్రసేనజిత్తు, ప్రసేన, సువేణులనే పేర్లతో పిలుస్తారు. - భార.

రేణుమతి : నకులుడి భార్య. వీరి కొడుకు నిరమిత్రుడు. - భార.

రేపుడు : ఋగ్వేదకాలపు ఋషి. ఒకసారి రాక్షసు లితణ్నే నీళ్ళలోకి విసిరేస్తారు. పూర్వజన్మలో ఇతడు చేసిన పాపాల కిది శిక్ష - ఋగ్వేదం.

రేవతి : 1. రేవతుడి/కకుద్మి కూతురు. బలరాముడి భార్య. - విష్ణు./భాగ. 2. ఇరవైఏడో నక్షత్రం. దీని నాలుగోపాదంలో ఋతుమంతుడనే మునికి కొడుకుపుట్టి దుర్మార్గుడౌతాడు. దానికి ఋతుమంతుడు కోపించి దీన్ని కిందపడమని శపిస్తాడు. ఇది కుముదగిరి మీద పడుతుంది. ప్రముచుడు దాన్ని తీసి పెంచుతాడు. దుర్దముడి కిచ్చి వివాహం చేస్తాడు. తన తపశ్శక్తితో తిరిగి దీన్ని నక్షత్రమండలంలో పెడతాడు. ఈమె కొడుకు రైవతుడు. అతడు మనువు. - మార్క.

రేవతుడు : బలరాముడి భార్య రేవతి తండ్రి. ఆనర్తుడి కొడుకు. - దే.భా.

రేవంతుడు : సూర్యుడి కొడుకు. తల్లి అశ్వరూపంలోని సంజ్ఞ. సోదరులు అశ్వినీకుమారులు. లక్ష్మీదేవి ఇతడి అందాన్ని చూసి ఆశ్చర్యపడుతుంది. - విష్ణు.

రేవుడు : వతుడి తండ్రి.

రైక్వపరాలు : రైక్వుడి కిచ్చిన భూములు. భార.

రైక్వుడు : చూ. జానశ్రుతి.

రైభ్యుడు : 1. ముని. భరద్వాజుడి స్నేహితుడు. అర్వావసు, పరావసు లితడి కొడుకులు. ఇతడంగిరసు కొడుకు. ఇతడి శిష్యుడు అవక్రీతుడు. ఇతడు పరావసుడి భార్య కృష్ణను కామించి రైభ్యుడు సృష్టించిన రాక్షసుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. అంతిసారుడి మనమడు. సుమతి కొడుకు. దుష్యంతుడి తండ్రి. - భాగ. 3. ఋషి. విరజుడి దగ్గర్నుంచి సాత్వత ధర్మాన్ని నేర్చుకొని తన కొడుకు దిక్పాలుడికి దీన్ని బోధిస్తాడు. - భార.

రైవతకుడు : ప్రియవ్రతుడి కొడుకు. ప్రియవ్రతుడికి సురూప, బర్హిష్మతులు ఇద్దరు భార్యలు. బర్హిష్మతికి పుట్టినవాడు రైవతకుడు.

రైవతం : పర్వతం. దీని మొదటిపేరు కుముదగిరి. ఋతుమంతుడి శాపంవల్ల రేవతీనక్షత్రం దీనిమీద పడింది కాబట్టి దీని కీపేరువచ్చింది. - మార్క.

రైవతుడు • 1 ఏకాదశ రుద్రులలో ఒకరు 2 ఆనర్తుడి కొడుకు సముద్రమధ్యంలో కుశస్థలి అనే పట్టణం నిర్మించాడు కూతురు రేవతి కొడుకు కకుద్మి - భాగ 3 రేవతి దుర్దముల కొడుకు మనువు ఇతడి మన్వంతరంలో విభువు ఇంద్రుడు హిరణ్యరోమాదులు సప్తర్షులు బలాదు లితడి కొడుకులు - భాగ/మార్క ఇతడి కాలంలో విష్ణువు వికుంఠ శుభ్రులకు పుడతాడు - భాగ 4 రాజు ప్రాతస్సంధ్యాసమయాల్లో స్మరణీయుడు - భార

రోచనాముఖుడు : రాక్షసుడు గరుడుడి చేతిలో మరణిస్తాడు - భార

రోచనుడు : స్వారోచిషమనువు కాలంలో ఇంద్రుడు - భాగ

రోచమానుడు • 1 క్షత్రియరాజు అశ్వగ్రీవుడనే రాక్షసుడి అంశతో జన్మించాడు అశ్వమేధదేశానికి రాజు భీము డితన్ని ఓడిస్తాడు పాండవుల ఆహ్వానాన్ని అందుకొని కురుక్షేత్రయుద్ధంలో పాల్గొంటాడు కర్ణుడి చేతిలో మరణిస్తాడు - భార 2 రాజు అర్జునుడి చేతిలో ఓడిపోతాడు - భార 3 ద్రోణుడి చేతిలో మరణించిన వాడు మరో రోచమానుడు - భార 4 స్కందుడి అనుచరుడు - భార

రోచిష్మతుడు : స్వాయంభువ మనువు కొడుకు - భాగ

రోధం : ఒక నరకం

రోమకం • భారతదేశంలోని రాజ్యం ఈ దేశీయుల్ని రోమకసులని పిల్చేవాళ్ళు. వీళ్ళు ధర్మరాజు రాజసూయయాగానికి వచ్చి కానుకలు సమర్పిస్తారు - భార

రోమపాదుడు . 1 దివిరథుడి మనమడు ధర్మరథుడి కొడుకు ఇతడి మొదటిపేరు చిత్రరథుడు దశరథుడి స్నేహితుడు బ్రాహ్మణశాపంవల్ల ఇతడి దేశానికి కరువు వస్తుంది ఋష్యశృంగుణ్ని రప్పించి శాంతనిచ్చి వివాహం చేస్తాడు వీరికి చతురంగుడు పుడతాడు రోమపాదుడి రాజ్యంలో కాటకం పోతుంది - విరా/భాగ/రామా 2 జ్యాముఖుడి మనమడు విదర్భుడి కొడుకు ఇతడి కొడుకు బభ్రువు

రోమశుడు • 1 ముని ఇంద్రు డితడిద్వారా ధర్మరాజుకు కబురు పంపిస్తాడు - భార/భాగ 2 ఒక పిల్లి చూ పలితుడు.

రోమహర్షణి . ముని వ్యాసుడి శిష్యుడు ఉగ్రశ్రవసుడి తండ్రి - భాగ

రోమహర్షణుడు • వ్యాసుడి శిష్యుడు సూతుడి తండ్రి - భాగ

రోహిణం 1 ఒక పర్వతం ఇక్కడ రత్నాల గనులు ఎక్కువగా ఉంటాయి 2 ఒక వృక్షం అలంబ తీర్థం గట్టున ఉంటుంది ఇక్కడే వాలఖిల్యాదులు అధోముఖంగా వేలాడుతూ తపస్సు చేస్తుంటారు చూ గరుడుడు

రోహిణి . 1 నక్షత్రం చంద్రుడి భార్య 2 వసుదేవుడి భార్య బలరాముడు గదుడు సారణుడు దుర్మదుడు విపులుడు ధ్రువుడు వీరి కొడుకులు పూర్వజన్మలో ఈమె సురభి/కద్రువ 3 గోమాత విమల అనలలు ఈమె కూతుళ్ళు. గోగణమంతా వీరినుంచి పుట్టింది 4 నిశ ఉగ్రుల కూతురు హిరణ్యకశిపుడి భార్య - భార 5 ఉతథ్యుడి తల్లి

రోహితకం/రోహితకారణ్యం • పురాణ ప్రసిద్ధ మైన పర్వతం దీనిచుట్టూ ఉన్న ప్రదేశాన్నికూడా రోహితక మనే అంటారు నకులుడు దీన్ని జయించాడు ప్రస్తుతం దీనిపేరు రోహతక్ హర్యానాలో ఉంది - భార

రోహితుడు హరిశ్చంద్రుడి కొడుకు ఇతడి కొడుకు హారీతుడు - భాగ

రౌహితం : ఒక అడవి భారతయుద్ధ సమయంలో కౌరవసైన్యానికి విడిదల

రౌచ్యుడు : మనువు. రుచి కొడుకు. తల్లి మాలిని. ఇతడి కాలంలో బృహస్పతి ఇంద్రుడు. మనువు కొడుకులైన చిత్రసేనాదులు రాజులు. - మార్క.

రౌద్రకర్ముడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

రౌద్రాశ్వుడు : 1. సంయాతి కొడుకు. ఇతడికి, ఘృతాచికి కక్షేపువు, రుతేపువు మొదలైనవారు పుడతారు. 2. పౌష్టి, పూరుల కొడుకు. ప్రవీర, ఈశ్వరు లితడి సోదరులు. ఇతడు మిశ్రకేశిని ప్రేమిస్తాడు. అన్వగ్భానాదులు పదిమంది వీరి సంతానం. - భార. 3. కాత్యాయనుడి శిష్యుడు. ఇతడి తపస్సు భంగం చెయ్యడానికి మహిషాసురుడు అందమైన స్త్రీరూపంలో వస్తాడు. మహిషాసురుడు స్త్రీవల్ల మరణించేట్లు ఇతడు శపిస్తాడు. - కాళికాపురాణం.

రౌద్రుడు : గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

రౌప్య : భారతదేశానికి చెందిన, పురాణ ప్రసిద్ధమైన నది. జమదగ్నికి సంబంధించిన ప్రసర్పణమనే కొలను ఈనదీతీరాన్నే ఉంది. - భార.

రౌభ్యుడు : ఋషి. లంకనుంచి తిరిగి వచ్చే శ్రీరాముణ్ని ఆహ్వానిస్తాడు. - ఉ.రామా.

రౌమ్యులు : శివుడి గణాలలో ఒకరు. వీరభద్రుడి జటలనుంచి జన్మిస్తారు. - భార.

రౌరవం : ఇరవై ఎనిమిది నరకాల్లో ఒకటి.

రౌహిణం : ఒక వృక్షం. గజకచ్ఛపాల్ని తీసి కెళ్లే గరుత్మంతుణ్ని తనపై విశ్రమించమని కోరుతుంది. దీని కొమ్మలకే వాలఖిల్యాదులు అంటుకొని ఉంటారు. ఆ కొమ్మమీదే గరుత్మంతుడు కూచుంటాడు. అది విరుగుతుంది. గరుత్మంతుడు వాళ్ల కిందపడకుండా పైకి తీసుకొని వెళ్తాడు. - భార.



లక్షణ : 1. శ్రీకృష్ణుడి ఎనిమిదిమంది భార్య ల్లో ఒకతె. ఈమె మద్రదేశపు రాజు బృహత్సేనుడి కూతురు. - విష్ణు. వీరికి ప్రఘోషుడు, గాత్రవంతుడు మొదలైన పదిమంది కొడుకులు పుడతారు. - భాగ. 2. దుర్యోధనుడి కూతురు. సాంబుడి భార్య. - భాగ. 3. ఒక అప్సరస. - భార.

లక్ష్మణవతి : గౌడపురి పేరు.

లక్ష్మణుడు : 1. సుమిత్ర, దశరథుల కొడుకు. ఇత డనంతుడి అవతారం. రామలక్ష్మణు లిద్దరూ రాక్షససంహారానికి విశ్వామిత్రుడి వెంట వెళ్తారు. రాముడి వివాహ సమయంలోనే ఇతడికి ఊర్మిళతో వివాహమవుతుంది. సకలసుఖాల్ని వదిలి రాముడితో అరణ్యవాసానికి వెళ్తారు. శూర్పణఖ ముక్కు,చెవులు కోసేస్తాడు. రాక్ష సమాయ అని తెలిసినా సీతచేత నిందలు పడలేక ఆమెను వదిలి రాముడికోసం వెళ్తాడు. సీతను వెదకడానికి సుగ్రీవసేనను సంసిద్ధం చేస్తాడు. యుద్ధంలో మూర్ఛపోయి సంజీవనివల్ల బతుకుతాడు. చివరకు రాముడివల్ల దేశబ హిష్కారశిక్షకు గురై సరయూనదిలో మునిగి మరణిస్తాడు. - రామా 2. దుర్యోధనుడి కొడుకు. లక్ష్మణకుమారు డనికూడా పిలుస్తారు. భారత యుద్ధంలో క్షత్రదేవుడితో పోరాడుతాడు. అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భార.

లక్ష్మి : 1. కృష్ణుడి వామభాగంనుంచి వచ్చిన స్త్రీ. రెండుగా మారింది. వారే రాధ, లక్ష్మి. - బ్ర.వై.

దుర్వాసుడి శాపంవల్ల ఈమె సముద్రంలో పడి క్షీరసాగరమథనంలో బైటికివస్తుంది. విష్ణువుతోబాటు ఈమెకూడా అవతారాలెత్తుతూ ఉంటుంది. ఈమె శాపంవల్ల విష్ణుమూర్తి తల ఊడిపోతుంది. అప్పుడే హయగ్రీవం అతికించారు. - దే.భా.

విష్ణువు శాపంవల్ల ఈమె గుర్రమౌతుంది. ఈమె శివుణ్ని ప్రార్థిస్తే అతడు విష్ణువును కూడా గుర్రం రూపంలో పంపిస్తాడు. వీరికి హైహయుడు పుడతాడు. ఇతణ్ని తుర్వసుడు పెంచుతాడు. - దేభా. 2. ధరణీదక్షుల కూతురు. ధర్ముడి భార్య. - భార.

లక్ష్మీదాసుడు : శుక సందేశాన్ని రచించిన సంస్కృత కవి. బాల్యంలో మందబుద్ధిగా ఉండేవాడు. గురుకృపవల్ల పండితుడయ్యాడు.

లఘుపతన(క)ం : పంచతంత్రంలోని ఒక పాత్ర. కాకి. చూ. పంచతంత్రం.

లంక : రావణుడి రాజధాని. త్రికూట పర్వతంమీద ఉంది. కుబేరుడి కోసం విశ్వకర్మ ఒక పట్టణం కడతాడు. దాన్ని రావణుడి తల్లి కైకసి కావాలంటుంది. రావణుడు కుబేరుణ్ని గెంటి వేసి లంక నాక్రమించుకుంటాడు. రోహిణవృక్ష శాఖమీద కట్టారు కాబట్టి దీనిమీద ఇసక ఉండదు. - కథాసరి.

దీన్ని బ్రహ్మ కుబేరుడికి ఇచ్చాడు. రావణుడి తర్వాత దీన్ని విభీషణుడు పరిపాలించాడు. - భార.

లంకాలక్ష్మి : హనుమంతుడి చేతిదెబ్బతో శాపవిమోచనం పొందిన దేవి. పూర్వజన్మలో ఈమె విజయలక్ష్మి. బ్రహ్మ నిధికి కాపలాదారు. విధినిర్వహణలో ఈమె నిర్లక్ష్యాన్ని గమనించి బ్రహ్మ ఈమెను రావణుడి ద్వారపాలకురాలిగా ఉండమని శపించి హనుమంతుడి చేతిదెబ్బ వల్ల శాపవిమోచనమౌతుందని చెప్తాడు. ఈమె లంకలో ఉండి హనుమంతుణ్ని అడ్డగిస్తుంది. హనుమంతుడు కొడతాడు. శాపవిమోచనమౌతుంది. - కంబ.రామా.

లంకిణి/లంకిని : లంకను కాపాడే రాక్షసి. హనుమంతుడు లంకలో ప్రవేశించకుండా అడ్డుపడి పోరాడి ఓడిపోతుంది.

లంగలి : పురాణప్రసిద్ధమైన నది. ఇది దేవిరూపంలో వరుణుణ్ని ఆరాధిస్తుంటుంది. - భార.

లంఘతి : పురాణ ప్రసిద్ధమైన నది. ఇది వరుణుడి ఆస్థానంలో ఉండి అతణ్ని ఆరాధిస్తుంటుంది.

లజ్జ : ధరణీదక్షుల కూతురు. ధర్ముడి భార్య. - భార.

లత : అప్సరస. వంద, సమీచి మొదలైనవా రీమె చెలికత్తెలు. భూలోకానికి వచ్చి ఒక బ్రాహ్మణుడి శాపానికి గురై మొసళ్ళుగా ఉంటారు. ఇవి ఉన్న తీర్థాన్ని నారీతీర్థా లనేవారు. అర్జునుడివల్ల వీరికి శాపవిమోచన మౌతుంది.

లతావేష్టం : ద్వారకకు దక్షిణాన ఉన్న పర్వతం. ఇది ఐదు రంగులతో ఇంద్రచాపంలా కనిపిస్తుంది. - భార.

లపిత : మందపాలుడి రెండోభార్య. - భార. చూ. మందపాలుడు.

లపేటికం : పవిత్రస్థలం. దీన్ని దర్శించినవారికి వాజపేయయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

లబ్ధనాశం : చూ. పంచతంత్రం.

లంపాక(ం) : పురాణ ప్రసిద్ధమైన స్థలం. ఇక్కడ నివసించేవారు భారతయుద్ధంలో కౌరవుల పక్షాన పోరాడతారు. వీళ్ళు సాత్యకిని ఎదిరించి అతడిచేతిలో మరణిస్తారు.-భార.

లంబ : దక్షుడి కూతురు. ధర్మదేవుడి భార్య. ఈమెతోపాటు అసిక్ని, దక్షులకు పుట్టిన ఇంకో తొమ్మిదిమందికూడా ధర్మదేవుడికి భార్య లయ్యారు. - విష్ణు పురాణం.

లంబని : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

లంబపయోధరి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

లంబోదరుడు : వినాయకుడు.

లయుడు · పూర్వపు రాజు యమాస్థానంలో ఉండేవాడు - భార

లలాటాక్షం . భరతవర్షంలోని ఒక ప్రాంతం ఈదేశపు రాజు ధర్మరాజుకు రాజసూయయాగ సందర్భంలో కానుకలు సమర్పిస్తాడు - భార

లలామ . గుర్రాల్లో ఒక తెగ గుర్రపు నుదుటిమీది తెల్లని మచ్చని లలామ అని పిలుస్తారు అందుకని ఈ రకపు గుర్రాల్నికూడా లలామ అని పిలుస్తారు - భార

లలిత . చూ పుండరీకముఖుడు

లలితకం : భారతదేశంలోని పవిత్రస్థలం ఇక్కడి స్నానం సర్వపాపాల్నీ హరిస్తుంది - భార

లలితుడు ఒక గంధర్వుడు శాపంవల్ల మనిషిగా పుట్టి కామదా ఏకాదశి వ్రతాన్ని ఆచరించి శాపవిముక్తు డౌతాడు - పద్మ పురా

లలిత్థం · ఒక దేశం ఈ దేశీయుల్ని లలిత్థులంటారు భారతయుద్ధంలో వీళ్ల కౌరవు లపక్షాన పోరాడతారు యుద్ధంలో అర్జునుణ్ని సంహరిస్తామని బీరాలు పలికి అతడి చేతిలోనే మరణిస్తారు - భార

లవణం : ఒక నరకం

లవణాశ్వుడు . రుషి ధర్మరాజును చాలా గౌరవించాడు - భార

లవణుడు 1 రాక్షసుడు మధుని కొడుకు తల్లి కుంభీనస దేవతల్ని బాధించేవాడు శత్రుఘ్నుడి చేతిలో మరణిస్తాడు - ఉరా 2 హరిశ్చంద్రుడి మనమడు రాజసూయం తప్పుగాచేసి ఇతడు చండాలు డౌతాడు - జ్ఞాన వాసిష్ఠం. భార్య హోరకేయూరి 3 రాక్షసుడు 4 హరిశ్చంద్రుడి వంశంలోని ఇంకోరాజు ఇతడు చాలా రాజసూయయాగాలు చేశాడు

లవుడు : శ్రీరాముడి కొడుకు చూ కుశుడు

లాక్షాగృహం · లక్క ఇల్లు ఇక్కడే పాండవులను తుదముట్టించే ప్రయత్నం చేశాడు దుర్యోధనుడు

లాట . క్షత్రియులలో ఒక తెగ బ్రాహ్మణులమీద ఈర్ష్యను ప్రదర్శించి వారు ఇలా మారారు - భార

లాలాభక్షం : ఒక నరకం

లావాణకం/లావానకం . పురాణప్రసిద్ధమైన స్థలం మగధ దగ్గర ఉంది ఇక్కడ వేటాడటానికి అనుకూలమైన అరణ్యాలున్నాయి

లిఖితుడు : 1 బాహుదానదీతీరంలో ఉండే బ్రాహ్మణుడు ఇతడి అన్న శంఖుడు శంఖుడు ఆశ్రమంలో లేనప్పుడు లిఖితుడు కొన్ని ఫలాలు భక్షించి సోదరుడు వచ్చిన తరువాత ఆ విషయం చెప్తాడు శంఖుడు శిక్షకోసం రాజు దగ్గర కెళ్తాడు. రాజు వద్దన్నా బలవంతంగా శిక్షవేయించుకొని చేతులు నరికించుకొని సోదరుడి దగ్గరకువస్తాడు శంఖుడితణ్ని నదిలో స్నానం చేసి రమ్మంటాడు అప్పు డతడి చేతులు తిరిగి వస్తాయి - భార 2 హంసధ్వజుడి పురోహితుడు దుష్టబుద్ధి - జైభా

లింగపురాణం : చూ పురాణాలు

లింగం · 1 దారుకావనంలో శివుడు మునుల తపస్సుకు భంగం కలిగిస్తుండేవాడు వారి శాపంకూడా ఫలించేది కాదు ఇతడు లింగాకారంలో వీరి ఎదుట నిలుస్తాడు బ్రహ్మ లింగాన్ని కొలవమని మునులకు చెప్తాడు - బ్రహ్మ 2 శివుడి మూర్తి శివుడి రూపానికి పూజలేదు. లింగాకారంలోనే అతణ్ని పూజిస్తారు శివుడికి భృగువిచ్చిన శాపమే ఇందుకు కారణం

లీలాధ్యుడు : విశ్వామిత్రుడి కొడుకు బ్రహ్మవాది - భార

లీలావతి : 1 యుధాజిత్తు కూతురు ధ్రువసింధువనే రాజు భార్య ఈమె కొడుకు శత్రుజిత్తు - దేభా 2 హిరణ్యకశిపుడి భార్య ఇతడు తపస్సుకు వెళ్ళినప్పుడు ఇంద్రుడు రాక్షస సంహారం ప్రారంభించి లీలావతి గర్భంలోని బాలుణ్నికూడా చంపబోతే నారదు డడ్డుపడి

లీలావతికి విష్ణుమాహాత్మ్యం బోధిస్తారు. - భార. 3. శుక్లాష్టమీవ్రతాన్ని చూసి స్వర్గానికి వెళ్ళిన వేశ్య. - పద్మ.పు.

లుశుడు : ఋగ్వేద కాలంలోని ఋషి. లుశ, కుత్సులు ఇంద్రుడి దయను పొందడానికి పోటీపడతారు. ఒకసారి ఇంద్రుడు వీరిద్దర్నీ ఆహ్వానించి లుశుణ్ణి బంధిస్తారు. ఐనా లుశుడు ఇంద్రుణ్ణే ప్రార్థిస్తూనే ఉంటాడు. - ఋగ్వేదం.

లేఖులు : ఒక దేవగణం. రైవత మన్వంతరానికి సంబంధించినవాళ్ళు. ఈ గణంలో ధ్రువుడు, ధ్రువక్షితి, ప్రభాసుడు, ప్రచేతసుడు, బృహస్పతి, మనోజవుడు, మహాయశసుడు, యువనశుడు అనే వాళ్ళుండేవారు. - బ్రహ్మం.

లైంగం : ఒక పురాణం. ఈశానకల్ప విషయాలను తెలిపేది. నందికేశ్వర ప్రోక్తం.

లోకపాలుడు : ఇంద్రాగ్ని యమ వరుణుల్ని లోకపాలు రంటారు. - భార.

లోక(ం) : విశ్వావిర్భావాన్ని గురించి రకరకాల వాదాలున్నాయి. సప్తకోశాలతో బ్రహ్మాండం ఏర్పడింది. దీనికి మూలం విష్ణువు నాభి. విష్ణువు అనుజ్ఞతో బ్రహ్మ సృష్టిని ప్రారంభించి మానసపుత్రుల్ని రుద్ర, నారద, దక్ష, సనకాదుల్ని సృష్టిస్తారు. విశ్వం అంతమయ్యే విషయంలో కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. భాగవతం ప్రళయ సమయంలో భౌతిక వస్తువులన్నీ అదృశ్య మౌతాయని, అగ్నివల్ల లోకాలన్నీ మాడిపోతాయని చెప్తుంది.

లోకాలోకం : లోక, అలోక పర్వతాల మధ్య నున్న పర్వతాన్ని లోకాలోక పర్వతమని, దాని పక్కనున్న ప్రదేశాన్ని లోకాలోకమని పిలుస్తారు. త్రిలోకాలకు సరిహద్దుగా భగవంతుడు దీన్ని సృష్టించాడు. - దే.భా.

లోకోద్ధారం : పురాణ ప్రసిద్ధమైన స్థలం. విష్ణువు లోకా లన్నిటిని ఉద్ధరించిం దిక్కడే. ఇక్కడ స్నానంచేస్తే అన్యజీవుల పాపాల్ని విముక్తం చేసే శక్తికూడా లభిస్తుంది. - భార.

లోపాముద్ర : 1. కవేరుడనే రాజకూతురు. ఈమె కావేరినది, లోపాముద్ర అనే రెండు రూపాలుగా మారుతుంది. లోపాముద్ర అగస్త్యుడి భార్య. ఈమె కోరినవి తేవడానికి అగస్త్యుడు రాజులదగ్గర ధనం సంపాదిస్తారు. వీరికి దృఢాశ్వుడు పుడతాడు. - భార. పూర్వ జన్మలో బ్రాహ్మణుడు. త్రిపురసుందరీదేవిని ఆరాధించి స్త్రీ అవుతాడు. మంత్రోపదేశం పొందిగానీ అగస్త్యుడు ఈమెను స్పృశించలేక పోతాడు. - యోగశాస్త్రం. 2. దధీచి భార్య. ఈమె గర్భవతిగా ఉన్నప్పుడే దధీచి ప్రాణాలు విడుస్తారు. ఈమె కొడుకును కని సహగమనం చేస్తుంది. - బ్రహ్మ.

లోభుడు : బ్రహ్మ మానసపుత్రుల్లో ఒకడు. ఇతడు బ్రహ్మ అధరంనుంచి పుట్టాడు. - మత్స్య. ఇతడు మాయ కొడుకు. - భాగ.

లోమపాదుడు/రోమపాదుడు : 1. అంగదేశపురాజు. దశరథుడి స్నేహితుడు. ఋష్యశృంగుణ్ణి తన దేశానికి రప్పిస్తారు. చూ. ఋష్యశృంగుడు/శాంత. 2. యదువంశపు రాజు. విదర్భుడి కొడుకు. - పద్మ.పురా.

లోమశుడు/రోమశుడు : ఋషి. కథకుడు. ధర్మరాజుకు శ్రీరామ, పరశురాముల కథలు చెప్తారు. వృత్రాసురుణ్ణి చంపే రహస్యం దేవతలకు చెప్తారు. పాండవులకు మాంధాత గురించి చెప్తారు. చాలామంది అప్సరసల్ని శాపవిముక్తుల్ని చేస్తారు. - భార.

లోమహర్షణుడు : సూతుడి తండ్రి. యుధిష్ఠిరుడి సభలో సభ్యుడు. - భార.

లోలార్కుడు : సూర్యుడు. దివోదాసుని వంచించమని శివుడు సూర్యుణ్ణి పంపిస్తారు. సూర్యుడి కది సాధ్యంకాదు. శివుడికి ముఖం చూపించలేక లోలార్క ఉదయార్కాది రూపాల్లో కాశీలోనే ఉండేవాడు. కాశీ నివాస

కారణంగా మనసు లోలమవడంతో సూర్యుడికి లోలార్కుడనే పేరువచ్చింది. - కాశీ.

లోలుడు : సిద్ధవీరుడనే ముని కొడుకు. తర్వాతి జన్మలో ఉత్పలావతిగా పుడతాడు. అప్పు డతడి పేరు తామసమ. - మార్క.

లోహజంఘుడు : చూ. మకరదంష్ట్రుడు.

లోహం : ఒక ప్రాచీనస్థలం. అర్జునుడు తన దిగ్విజయయాత్రలో దీన్ని వశపరచుకుంటాడు. - భార.

లోహమేఖలుడు : సుబ్రహ్మణ్యస్వామి అనుచ రుడు. - భార.

లోహవక్త్రుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార.

లోహితగంగ : పురాణ ప్రసిద్ధమైన స్థలం. శ్రీకృష్ణుడు ఐదుగురు ప్రసిద్ధ రాక్షసులను ఇక్కడే వధిస్తాడు. - భార.

లోహితాక్షి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

లోహితాక్షుడు : 1. బ్రహ్మ సుబ్రహ్మ ణ్యుడి కిచ్చిన నలుగురు పారిషదుల్లో ఒకరు. మిగిలినవాళ్ళు నందిసేనుడు, ఘంటాకర్ణుడు, కుముదమాలి. - భార. 2. జనమేజయుడి సర్పయాగంలో ఋత్విక్కుగా ఉన్న ముని. - భార.

లోహితాయని : ఎర్రసముద్రం కూతురు. కుమారస్వామి పెంపుడు తల్లులలో ఒకతె. ఈమె కదంబ వృక్షారాధకురాలు. - భార.

లోహితారని : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

లోహితాశ్వుడు/రోహితాశ్వుడు : హరిశ్చం ద్రుడి కొడుకు. చూ. హరిశ్చంద్రుడు.

లోహితాస్య : కుమారస్వామిని సంహరించమని ఇంద్రుడు సప్తమాతృకల్ని పంపిస్తాడు. వా రితడి తేజస్సుకు తట్టుకోలేక శరణువేడతారు. వీరి క్రోధంవల్ల ఒక స్త్రీ పుడుతుంది. ఆమే లోహితాస్య. ఈమె కుమారస్వామిని లాలిస్తుంది. - భార.

లోహితాస్యుడు : హరిశ్చంద్రుడి కొడుకు. తండ్రి సాన్నిహిత్యం లభించక తల్లితోబాటు కాలకౌశికుడికి అమ్ముడుపోయి అతడు చెప్పిన పనులు చేస్తుండేవాడు. ఒకసారి వనంలో సమిధలు కోస్తూ పాముకరచి మరణిస్తాడు. విశ్వామిత్రాదులు ఇతణ్ని తిరిగి బతికిస్తారు. ఇత డయోధ్యకు రాజౌతాడు. ఇతడి కొడుకు హరితుడు. - మార్క.

లోహిత్య : నది. ఇప్పుడు దీన్ని బ్రహ్మపుత్ర అంటున్నారు. ఈమె/ఇది వరుణుడి ఆస్థా నంలో ఉండి అతణ్ని ఆరాధిస్తుంటుంది. - భార.

లోహుడు : 1. రాక్షసుడు. పాండవులు ఆయుధాలన్నీ ఒకచోట దాటిపెట్టుకోవడం గమనించి వారిని ఎదిరిస్తాడు. దేవత లితణ్ని అంధుణ్ని చేసి పాండవులను కాపాడతారు. ఈ ప్రదేశాన్ని తర్వాత లోహణపురమని పిలిచారు. - స్కంద.

లౌహిత్యం : 1. పురాణప్రసిద్ధమైన దేశం. శూద్రులుండే ఈ దేశాన్ని భీముడు వశ పరచుకొని రకరకాల వజ్రాల్ని సేకరిస్తాడు. - భార. 2. శ్రీరాముడి శక్తులతో నిర్మించిన పవిత్రస్థలం. ఇక్కడి కొలనులో స్నానంచేసిన వారు బంగారురంగులోకి మారతారు.-భార.



వ(బ)క దాల్భ్యుడు : ఋషి. ధర్మరాజు సభలోనివాడు. బ్రాహ్మణుల గొప్పతనాన్ని గురించి ధర్మరాజుకు వివరిస్తాడు. శ్రీకృష్ణుడితో సంభాషిస్తాడు. - భార.

వ(బ)కనఖుడు : వేదవిస్తారకులైన/వ్యాఖ్యాత లైన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకరు. - భార.

వ(బ)కుదు : చూ. బకుదు.

వక్త్రయోధి : దను వంశస్థుదు. విప్రచిత్తి కొడుకు.

వక్రుదు : రాజు. ఇతణ్నే దంతవక్త్రుడనీ అంటారు. చూ. దంతవక్త్రుదు.

వక్త్రగ్రీవుదు : వేద వ్యాఖ్యాత/విస్తారకుడైన విశ్వామిత్రుడి కొడుకు. – భార.

వంక్షు : పురాణ ప్రసిద్ధమైన నది. దీని తీరంలో నివసించే ప్రజలు ధర్మరాజు రాజ సూయయాగానికి వచ్చికానుక లిస్తారు.-భార.

వంగకాయలు : బసవన్న జంగాలకు అర్చనచేసి భోజనం పెదుతూ లింగధారులే అర్హులు అని చెప్తాదు. కొందరు దొంగలు వంకాయలు కొంగులలో ముదేసుకొని వస్తారు. బసవన్న ఈశ్వరాంగణానికి కూదా లింగధారుల్ని ఆహ్వా నిస్తాదు. వీరు దొరికిపోయీ మనుకుంటారు. బసవన్నకు భయపడికూదా ఈశ్వరార్చన చెయ్య మంటారు. బసవడి ప్రభావంవల్ల వంకాయలు ప్రాణలింగా లౌతాయి. – బస.

వంగం : భారతదేశంలో ముఖ్యమైన రాజ్యం. ప్రస్తుతం ఇది బెంగాల్. కర్ణుదు దీన్ని జయిస్తాదు. – భార.

వంగుదు : అను వంశస్థుదు. బలి రెండో కొడుకు. వంగదేశం అనేపేరు ఇతడి వల్లే వచ్చింది.

వచక్నువు : గార్గి తండ్రి.

వజ్ర : ఒక అప్సరస. చూ. నారీతీర్థాలు.

వజ్రకంటకసాలి : ఒక వరకం.

వజ్రజ్వాల : కుంభకర్ణుడి భార్య. వైరోచనుడి కూతురు. – రామా. మహాబలి కూతురు. – ఉ.రా.

వజ్రదంష్ట్రుదు : రావణుడి మంత్రి. రాముడితో యుద్ధం చెయ్యమని రావణుడికి చెప్తాదు. – రామా.

వజ్రదత్తుదు : ప్రాగ్జ్యోతిషపురపు రాజు. భగదత్తుడి కొడుకు. ధర్మజుడి యాగాశ్వాన్ని పట్టుకొని అర్జునుడి చేతిలో ఓడిపోతాదు. – భాగ.

వజ్రనాభుదు : 1. సుబ్రహ్మణ్యస్వామి యోధులలో ఒకదు. – భార. 2. చలుడి కొడుకు. శంఖనభుడి తండ్రి. – భాగ 3. రాక్షసుదు. వజ్రపురాధిపతి. ఇతడి కూతురు ప్రభావతి. ఈమె ప్రద్యుమ్నుణ్ని ప్రేమిస్తుంది. వీరిద్దరి మధ్యా సందేశా లందిస్తున్న శుచిముఖి అనే హంస వజ్రనాభుడికి భద్రుడనే నటుణ్ని చూదాలనే కుతూహలం కలగజేసి ప్రద్యుమ్నుణ్ని భద్రుడిరూపంలో తీసుకొస్తుంది. ఇతదంతఃపురంలో ప్రభావతిని వివాహమాడతాదు. వీరికి కొడుకుకూడా పుడతాదు. అప్పుడు వజ్రనాభుడికి తెలిసి యుద్ధంచేసి ప్రద్యుమ్నుడి చేతిలో మరణిస్తాదు. 4. మధురరాజు. పరీక్షిత్తు స్నేహితుదు.

వజ్రప్రాసాదం : స్వర్గంలోని భవనం. – దే.భా.

వజ్రబాహుదు : 1. దశార్ణదేశపు రాజు. పెద్దభార్య సుమతి. ఈమె గర్భవతి కాగానే చిన్నభార్యలు మందుపెడతారు. వారికి రోగం వస్తుంది. రాజు వారిని అడవిలో దించి రమ్మంటాదు. ఇతడి కొడుకే భద్రాయువు. 2. రాక్షసుదు. చంచలాక్షి, సహస్రముఖుల కొడుకు. ఇంద్రుడి సింహాసనాన్ని లాక్కుంటాదు. శివుడివల్ల పాశుపతాన్ని పొందుతాదు. సుబ్రహ్మణ్యస్వామి ఇతణ్నే సంహరిస్తాదు. – కంబరా. 3. వానరం. యుద్ధంలో కుంభకర్ణుదు దీన్ని తింటాదు. – భార.

వజ్రమిత్రుదు : ఘోషుడనే రాజు కొడుకు. భాగవతుడి తండ్రి. – భాగ

వజ్రముష్టి : రాక్షసుదు. సుందరి, మాల్యవంతుల కొడుకు. ఇతడికి ఆరుగురు సోదరులు. – ఉ.రామా.

వజ్రవిష్కంభం : గరుడుడి సంతానం - భార

వజ్రవేగుడు : రాక్షసుడు త్రిశిర ఖరదూషణుల సోదరుడు రామరావణ యుద్ధంలో కుంభకర్ణుడి అనుచరుడిగా ఉండి శ్రీరాముడితో పోరాడుతూ హనుమంతుడి చేతిలో మరణిస్తాడు - భార

వజ్రశీర్షుడు : భృగు మహర్షి ఎడుగురు కొడుకుల్లో ఒకడు - భార

వజ్రాంగి : దితి వంశస్థురాలు వజ్రాంగుడి భార్య తారకుడి తల్లి

వజ్రాంగుడు : దితికశ్యపుల కొడుకు భార్య వరాంగి తారకాసురుడి తండ్రి - శివ

వజ్రాయుధం : ఇంద్రుడి ప్రసిద్ధ ఆయుధం వృత్రాసురుణ్ని సంహరించడానికి బ్రహ్మ సలహాప్రకారం దధీచి ఎముకలతో దీన్ని చేశారు ఇంద్రు డోసారి దీంతో సుబ్రహ్మణ్యస్వామిని గాయపరుస్తాడు - కథాసరి

వజ్రి : 1 ఇంద్రుడు 2 విశ్వదేవుడు - భార

వజ్రుడు 1 విశ్వామిత్రుడి కొడుకు వేదాలకు వ్యాఖ్యానం చెప్తాడు - భార 2 శ్రీకృష్ణుడి మనమడు అనిరుద్ధుడి తండ్రి - అనిరుద్ధ చరిత్రం

వంచులం : ఒక పక్షి దీని అరుపు విజయాన్ని సూచిస్తుందని నమ్ముతారు - వారామా

వంజుల . మా విదురుడు

వటస్థానం భారతయుద్ధసమయంలో కురు సేనకు విడిదల

వటుడు : అంశుడనే దేవుడు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఐదుగురు అనుచరుల్లో ఒకడు - భార

వడముడి : భీముడి పేరు

వత్సకుడు : యదువంశంవాడు వసుదేవుడి తమ్ముడు

వత్సనాభుడు . రుషి ధర్ము డితణ్నే వర్షంనుంచి రక్షిస్తాడు - భార

వత్సంధ్రుడు : వనందుడి కొడుకు విదూరథుడి కొడుకుల్ని కూతురు ముదావతిని కుజంభుడు పాతాళంలో ఒంధిస్తే ఇతణ్నే ఓడించి ముదావతిని వివాహమాడతాడు వీరికి చందుడు బలి మొదలైనవారు పుడతారు - మార్క

వత్సప్రీతి : హలంధనుడి కొడుకు ఇతడి కొడుకు ప్రాంశువు - భాగ

వత్సరాజు : రాజు రాజ్యాన్ని కోల్పోయి వశిష్ఠాశ్రమానికి వెళ్తాడు వశిష్ఠుడు నారసింహవ్రతం చెయ్యమంటాడు అది చెయ్యగానే ఇతడి రాజ్యం ఇతడికి వస్తుంది - వరా

వత్సరుడు : భ్రమి ధ్రువుల కొడుకు ధ్రువుడి తర్వాత ఇతడే రాజ్యం చేశాడు ఇతడి సోదరుడు ఉత్కలుడు భార్య సర్వర్ధి పుష్పార్ణుడు చంద్రకేతుడు ఊర్జువు వసువు జయుడు ఇతడి కొడుకులు - భాగ

వత్సలుడు : స్కందుడి అనుచరుడు - భార

వత్సాసురుడు : రాక్షసుడు యమునా తీరంలో ఉన్న రామకృష్ణులను చంపడానికి లేగదూడ రూపంలో వస్తాడు కృష్ణు డితణ్నే గుర్తించి సంహరిస్తాడు - భాగ

వత్సుడు 1 ప్రతర్దనుడి కొడుకు పరశురాముడి ధాటికి ఆగలేక అడవిలో పశువులు కాస్తుండేవాడు - భార 2 శర్యాతివంశపు రాజు తాలజంఘ హైహయుల తండ్రి - భార

వధూసరి : చ్యవనుడి ఆశ్రమ పరిసర ప్రాంతాల్లో ప్రవహించేనది భృగువు భార్య పులోమ కన్నీటివల్ల ఇది ఏర్పడింది దీంట్లో స్నానం చెయ్యడంవల్ల పరశురాముడి శరీరం ప్రకాశవంతమైంది - భార

వదాన్యుడు : సుప్రభ తండ్రి ముని అష్టావక్రు డితడి దగ్గరకువచ్చి సుప్రభను తనకిచ్చి వివాహం

చెయ్యమంటాడు. ఇతడు అష్టావక్రుణ్ణి ఉత్తరది శకు వెళ్ళి రమ్మని చెప్పి అతడి నిష్టను పరిశీలించి అప్పుడు కూతుర్నిచ్చి వివాహం చేస్తాడు.

వధ్యశ్వుడు : భారతదేశపు రాజు. యమసభ లోనివాడు. - భార.

వధ్రం : భారతదేశంలోని ఒక రాజ్యం. - భార.

వధ్రిమతి : ఋగ్వేదం ప్రస్తావించిన రాకుమారి. ఈమె ఒక నపుంసకుణ్ణి వివాహమాడుతుంది. అశ్వినీదేవతలను ప్రార్థించి హిరణ్యహస్తుడనే కొడుకును కంటుంది. - ఋగ్వేదం.

వధుడు : యాతుధానుడనే రాక్షసుడి కొడుకు. విఘ్న, శములు ఇతడి కొడుకులు. - బ్రహ్మా.

వననాసికం : భారతదేశంలోని రాజ్యం. - భార.

వనస్పతి : 1. పూలు పూయకుండా పళ్లు లభించే చెట్టును వనస్పతి అంటారు. - మనుస్మృతి. 2. ఘృతపృష్టుడి ఏడుగురు కొడుకుల్లో ఒకడు. - భాగ.

వనాయువు : 1. దను, కశ్యపుల కొడుకు. దనువు పదిమంది కొడుకుల్లో ఇతడొకడు. - భార. 2. ఊర్వశి, పురూరవుల కొడుకు. - భార. 3. భారతదేశంలో ఒక ప్రాంతం. - భార.

వనేయుడు : రాజు. రుద్రాశ్వుడి కొడుకు. తల్లి మిశ్రకేశి. - భార.

వంద : అప్సరస. చెలికత్తెలతో భూలోకానికి వచ్చి ఒక బ్రాహ్మణుడి తపస్సు భగ్నం చెయ్యబోయి అతడి శాపానికి గురై ఒక నదిలో మొసలిగా ఉంటుంటుంది. చెలికత్తెలుకూడా మొసళ్ళరూపంలో ఈమె వెంటే ఉంటారు. అర్జునుడివల్ల వీరికి శాపవిమోచన మౌతుంది. - భార.

వందన : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

వందనుడు : ఋగ్వేదం ప్రస్తావించిన ఋషి. ఒకసారి రాక్షసు లితణ్ని బావిలోకి తోస్తారు. అయితే అశ్వినీదేవతలు రక్షిస్తారు. - ఋగ్వేదం.

వంది : వరుణుడి కొడుకు. ఇతడినే వాందీ నుడనీ అంటారు. జనకుడి సభలో ఉండి పండితుల్ని ఓడించి నీటిలో ముంచుతుండేవాడు. అష్టావక్రు డితణ్ని ఓడిస్తాడు. - భార.

వపువు : అప్సరస. ఇంద్రసభలోని అప్సరసల్లో ఎవరు గొప్ప అనే ప్రశ్న వచ్చినపుడు దాన్ని తీర్చమని ఇంద్రుడు నారదుడికి చెప్తాడు దుర్వాసుణ్ణి చలింపజేయగలిగినవారు గొప్ప అని నారదుడు చెప్తాడు. ఈమె దుర్వాసుడి దగ్గరకువెళ్ళి శాపానికి గురై ఆర్క్షి అనే పక్షిగా పుడుతుంది. - మార్క.

వపుష్ట(మ) : జనమేజయుడి భార్య. కాశీరాజు సువర్ణవర్మ కూతురు. - దే.భా. శతానీకుడు, శంకుకర్ణుడు వీరి కొడుకులు. - భార.

వపుష్మతి : సింధురాజు కూతురు. మరుత్తుడి భార్య. - మార్కండేయ.

వపుష్మంతుడు : ప్రియవ్రతుడి కొడుకు. శాల్మలీ ద్వీపానికి రాజు. శ్వేతుడు, హరితుడు, జీమూతుడు, వైద్యుతుడు, రోహితుడు, మానసుడు, సుప్రభువు ఇతడి కొడుకులు.-బ్రహ్మ

వమ్రి : కీటకం. ఎక్కుపెట్టిన ధనుస్సుపై విష్ణువు నిద్రిస్తుంటే ఇది ఆ వింటినారిని కొరుకుతుంది. ఆదెబ్బతో విష్ణుమూర్తి తల ఊడిపోతుంది. - దే.భా.

వంశమూలకం : కురుక్షేత్రం దగ్గరి పుణ్యస్థలం. దీంట్లో స్నానం చేసినవారి వంశం అభివృద్ధి చెందుతుంది. - భార.

వంష : పృథ, కశ్యపుల కూతురు. - భార.

వంషగుల్మ : పుణ్యస్థలం. సోన, నర్మద నదులు ఇక్కడే ప్రారంభమౌతాయి. దీన్ని దర్శించినవారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. - భార.

వరణ : పురాణప్రసిద్ధమైన నది. చూ. వారాణసి.

వరతనుడు : కరూశదేశపు రాజు. భార్య శంకరి. ఒకసారి పిల్లవాడు నీళ్ళలో మునిగి పోతూ రక్షించమని అడిగినా పట్టించుకోకుండా వెళ్ళిపోతారు. అందువల్ల తర్వాతి జన్మలో శ్రీధర, (హేమ) ప్రభావతులుగా పుట్టిన వీరికి సంతానం ఉండదు. అప్పుడు వ్యాసుడి సలహాప్రకారం బాలవ్రతం చేసి ఈ పాపా న్నుంచి విముక్తులౌతారు. అప్పుడు సంతానం కలుగుతుంది. - పద్మ.

వరతంతుడు : కౌత్సుడనే రుషికి గురువు. చూ. కౌత్సుడు.

వరత్రి : శుకుడి నలుగురు కొడుకుల్లో ఒకరు. దేవేంద్రుడు వీరిని సంహరిస్తాడు. - బ్రహ్మ.

వరద : ఒకనది. విదర్భదేశంలో ప్రవహించి పూర్వదక్షిణ వాహిని అయి గోదావరి నదితో సంగమిస్తుంటుంది.

వరదానం : ద్వారక దగ్గరి పవిత్రక్షేత్రం. ఇక్కడే దుర్వాసుడికి శ్రీకృష్ణుడు వరాలిచ్చాడు. అప్ప ట్నుంచీ ఇది పవిత్రక్షేత్రంగా మారి, దీనికీ పేరు వచ్చింది. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యిగోదానా లిచ్చిన ఫలితం వస్తుంది. - భార.

వరదాసంగమం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారు వెయ్యిగోవుల్ని దానం చేసిన ఫలితాన్ని పొందుతారు. - భార.

వరదుడు : స్కందుడి యోధుడు. - భార.

వరమణి : మణిమయ ఆయుధం. దీన్ని నోట్లో ఉంచుకుని పోరాడిన వారే పాతాళ రావణుడిని జయించగలరని బ్రహ్మ వరమిస్తాడు. ఇది రావణాది రాక్షసులకే తెలుసు. ఈ మణిని వీళ్ళు పాతాళంలో దాచిపెడతారు. రామ, పాతాళరావణులకు యుద్ధం జరుగుతున్నప్పుడు పాతాళరావణుడు రామలక్ష్మణుల్ని పాతాళంలో దాచిపెడతాడు. ఈ విషయం విభీషణుడు తెలుసుకొని అతడి రహస్యం హనుమంతు డికి చెప్తాడు. హనుమంతుడా మణిని నోట్లో ఉంచుకొని పాతాళరావణుణ్ని వధిస్తాడు. - కంబరామా.

వరమిత్రుడు : బ్రాహ్మణుడు. సారస్వతు డనే వాడి స్నేహితుడు. ఇతడి కొడుకు సుమేధుడు.

వరయుడు : మహారాజస వంశంలోని రాజు. - భార.

వరరుచి : 1. పుష్పదంతుడనే గణనాయకుడు పార్వతిశాపంవల్ల ఈరకంగా పుట్టాడు. ఇతణ్ని కాత్యాయను డనీ అంటారు. తండ్రి సోమద త్తుడు. తల్లి వసుదత్త. ఇత డేకసంధాగ్రాహి. ఏకశ్రుతుడు. వాలి, ఇంద్రదత్తు లనేవా రితణ్ని వర్షుడి శిష్యుడిగా చేరుస్తారు. ఇంద్రోత్సవం చూడ్డానికి వెళ్ళి ఉపవర్షుడి (వర్షుడి సోదరుడు) కూతురు ఉపకోశను మోహించి వివాహ మాడతాడు. గురుదక్షిణకోసం రాజును ధన మడగడానికి వెళ్తే రాజు అప్పుడే మరణిస్తాడు. వీరి ముగ్గురిలో ఇంద్రదత్తుడు రాజు శరీరంలో ప్రవేశించి వరరుచికి కోటి వరహా లిమ్మని మంత్రితో చెప్తాడు. మంత్రి శకటాలుడు అనుమానించి దేశంలోని శవాలన్నీ తగలబెట్టించి అప్పుడు ధనమిస్తాడు. ఫలితంగా ఇంద్రదత్తుడు రాజు శరీరంలోనే ఉండాల్సివస్తుంది. వరరుచి మంత్రి అవుతాడు. కొన్నాళ్ళ తర్వాత రాజు దుర్గుణాలవల్ల ఇతడి మంత్రి పదవిపోయి పూర్వ పువాడే మంత్రి అవుతాడు. రాజు భార్యకు ఇతడికి సంబంధం ఉందని రాజు అనుమానించి ఇతడికి మరణశిక్ష విధిస్తాడు. ఇతడు రహస్యంగా బతికేఉండి తన ఇంటికి చేరుకుంటాడు. అక్కడ భార్య, తల్లి మరణిస్తారు. చివరకు తపస్సుచేసి శరీరం విడచి మళ్ళీ పుష్పదంతు డౌతాడు. 2. శీలవతి, చంద్రగుప్తుల కొడుకు. - విక్ర.చ.

వరలక్ష్మీవ్రతం : శ్రావణమాసంలో శుక్లప క్షంలో శుక్రవారాన ముత్తైదువలు లక్ష్మీదేవిని అర్చించి చేసే వ్రతం.

వరస్త్రీ : బృహస్పతి సోదరి ప్రభాసుడనే వసువు ఈమెను వివాహమాడతాడు ఈమె సృష్టిని విస్తరింపజేస్తుంది - భార

వరాంగి : 1 వజ్రాంగుడి భార్య - శివ 2 చంద్రవంశపురాజు సంయాతి భార్య దృశద్వంతుడి కూతురు అహంయాతి తల్లి - భార

వరాహకం ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది -భార

వరాహకర్ణుడు · ఒక యక్షుడు కుబేరుడి సభలోనివాడు - భార

వరాహకల్పం సృష్టిలో ఒకకాలం ఒకసారి భూమి రసాతలందాకా కుంగిపోతే విష్ణుమూర్తి వరాహరూపంలోవచ్చి దాన్ని పైకెత్తుతాడు అప్పట్నుంచి వరాహకల్పం ప్రారంభమైంది - బ్రవై

వరాహతీర్థం : ఒక తీర్థం ఇక్కడే విష్ణువు ఆదివరాహ మయ్యాడు

వరాహపురాణం : మా పురాణం

వరాహం · 1 మగధరాజధాని గిరివ్రజం దగ్గరున్న పర్వతం - భార 2 కురుక్షేత్రంలోని పుణ్యస్థలం విష్ణు విక్కడ వరాహరూపంలో నివసిస్తాడు ఇక్కడి స్నానం అగ్నిష్టోమయజ్ఞం చేసిన ఫలిత మిస్తుంది - భార

వరాహమిహిరుడు . ఒక జ్యోతిషుడు ఇతడు 1400 సం॥ల కు ముందున్నాడు బృహత్సంహిత బృహజ్జాతకం ఇతడి రచనలు

వరాహేంయుడు : ఒక రాక్షసుడు - భార

వరాహావతారం · హిరణ్యాక్షుడు భూమిని సముద్రంలో ముంచుతాడు విష్ణువు వరాహ రూపం ఎత్తి దాన్ని పైకి తీసుకొస్తాడు శివుడు శరభమై వరాహం కొమ్ములాగేస్తాడు యజ్ఞవరాహావతారమన్నా ఇదే - భాగ/స్కాంద

వరాహుడు : 1 రుషి ధర్మరాజు సభలోనివాడు - భార 2 దశావతారాల్లో ఒకటి దేవదానవుల మధ్య ఉన్న విభేదాల కారణంగా హిరణ్యాక్షుడు భూమిని సముద్రం లోకి తీసుకవెళ్తాడు దాన్ని రక్షించడానికి విష్ణువీ అవతారాన్నెత్తి భూమిని రక్షించి హిరణ్యాక్షుడిని నందకమనే తన గదతో వధిస్తాడు - భాగ

వరి . విశ్వదేవుడు - భార

వరిష్ఠుడు చాక్షుషమనువు కొడుకు ఇతడు పదివేల నూటపద్దెనిమిది సంవత్సరాలు జంతువుగా సంచరించమని గృత్సమదుణ్ని శపిస్తాడు - భార

వరీతాక్షుడు : ఒక రాక్షసుడు

వరుణద్వీపం పురాణప్రసిద్ధమైన ద్వీపం - భార

వరుణస్రోతసం దక్షిణ భారతదేశంలోని మాధవారణ్యంలోని పుణ్యస్థలం - భార

వరుణాని వరుణుడి భార్య

వరుణుడు 1 అష్టదిక్పాలకుల్లో ఒకడు పశ్చిమదిక్కు కధిపతి అదితి కశ్యపుల కొడుకు ద్వాదశాదిత్యుల్లో ఒకడు ఇతడిపేరు సువిష్కంతుడు - వాయు గౌరి సునాదేవి వరుణాని చార్షణి జ్యేష్ఠాదేవి మొదలైన వారితడి భార్యలు - వాయు భార రామా ఉతథ్యుడి భార్యను ఎత్తుకవెళ్ళి అతడికి భయపడి తిరిగి ఇచ్చేస్తాడు కశ్యపు డితడి గోవును తీసుకవెళ్ళినందుకు అతణ్ని శపిస్తాడు - భార 2 ముని కశ్యపుల కొడుకు దేవగంధర్వుడు

వరూధిని దేవకన్య అర్జునుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది - భార

వరూధిని గంధర్వస్త్రీ హిమాలయాల్లో ప్రవరుణ్ని చూసి మోహిస్తుంది అత డీమెను తిరస్కరిస్తాడు తన ఊరికెళ్తాడు ఈమె నింతకుముందే ప్రేమించిన గంధర్వు డొకడు ఇదంతాచూసి ప్రవరుడి వేషంలో వచ్చి ఈమెను కలుస్తాడు సురత సమయంలో తన నిజరూపం బయటపడుతుంది కాబట్టి ఆకాసేపూ కళ్ళు

మూసుకోవాలంటాడు. ఈమె అంగీకరిస్తుంది. వీరికి స్వరోచి పుడతాడు.-మార్క.

వరూధుడు : అంగవంశపురాజు. - అగ్ని.

వరేణ్యుడు : భృగువు ఏడుగురు కొడుకుల్లో ఒకడు. - భార.

వర్గ : దేవకన్య. ఒక ముని తపస్సును భగ్నం చెయ్యబోయి సౌరభేయి మొదలైన చెలికత్తెలతో సహా మొసలిగా మారి పంచతీర్థంలో (సౌభద్రకతీర్థంలో) ఉంటూ చివరికి అర్జునుడివల్ల శాపవిముక్తురాలౌతుంది.-భార.

వర్చస్సు : సోముడనే వసువు కొడుకు.

వర్ణం : కులం. చూ. చాతుర్వర్ణ్యం. చూ. ఏకాదశ సంకరవర్ణాలు.

వర్ణసంకరం : చూ. ఏకాదశ సంకరవర్ణాలు.

వర్ధనుడు : మిత్రవింద, శ్రీకృష్ణుల కొడుకులలో ఒకడు. - భాగ.

వర్ధమానం : పంచతంత్రంలో ఒక పాత్ర. చూ. పంచతంత్రం.

వర్మ : పూర్వం క్షత్రియుల పేర్లచివర ఈ పదాన్ని చేర్చేవారు. - అగ్ని.

వర్మచిత్తుడు : చంద్రవంశపురాజు. - భాగ.

వర్మధృక్కు : యదువంశంవాడు. అక్రూరుడి తమ్ముడు.

వర్ష : మరీచి భార్య. ఈమె కారుగురు కొడుకులు. బ్రహ్మ తన కూతురుతో రమించడంచూసి వీరు నవ్వారని అతడు వీరిని శపిస్తాడు. చూ. దేవకీసుతులు.

వర్షకేతువు : పూరువంశపురాజు. క్షేమకుడి కొడుకు. ఇతడి కొడుకు విపుడు. - అగ్ని.

వర్షుడు : వరరుచి గురువు.

వలలుడు : అజ్ఞాతవాసంలో ఉన్న భీముడిపేరు. బల్లవుడు (వల్లవుడు) అనీ అంటారు. - భార.

వ(బ)లాకుడు : ఆటవికుడు. చూ. బలాకుడు.

వలీముఖుడు : శ్రీరాముడి సైన్యంలోని ప్రముఖ వానరుడు. - వా.రామా.

వ(బ)లుడు : రాక్షసుడు. సముద్రతీరాన పూజచేస్తూ ప్రకాశిస్తున్న ఇతణ్ని ఇంద్రుడు వజ్రాయుధంతో సంహరిస్తాడు. చూ. బలుడు.

వల్గుజంఘుడు : విశ్వామిత్రుడి కొడుకు. బ్రహ్మవాది.

వల్లభి : రాజపుత్ర స్థానంలోని పట్టణం.

వల్లభుడు : 1. హేమప్రభ అనే శీలంలేని యువతి భర్త. 2. బలాకాశ్వుడి కొడుకు. సీలిగల రాజు. ఇతడి కొడుకు కుశికుడు. - భార.

వవ్ర్యుడు : ఋగ్వేదకాలపు ఋషి. - ఋగ్వేదం.

వశవర్తి/వశవర్తులు : ఒక దేవగణం.

వశాతలం : పురాణప్రసిద్ధమైన దేశం. ధర్మజుడికి రాజసూయయాగ సందర్భంలో ఈదేశపు రాకుమారుడు కానుకలు సమర్పిస్తాడు. - భార.

వశిష్ఠాశ్రమం : నిశ్చిరాసంగమం దగ్గరున్న పుణ్యస్థలం. త్రిలోక ప్రసిద్ధమైంది. ఇక్కడ స్నానం చేసినవారికి వాజపేయయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

వశిష్ఠుడు : బ్రహ్మ కొడుకు. ఇతడికి మూడు జన్మలున్నాయి. మొదట బ్రహ్మ మానసపుత్రుడుగా పుడతాడు. భార్య అరుంధతి. ఈమెకు 'ఊర్జ' అనే పేరుకూడా ఉంది. ఈజన్మ ముగిసింతర్వాత నక్షత్రాలుగా మారతారు. బ్రహ్మ అగ్నికార్యం నిర్వహించే కుండంనుంచి రెండో జన్మ ఎత్తుతాడు. భార్య అక్షమాల. మూడో జన్మలో మిత్రావరుణుల కొడుకుగా కుండనుంచి పుడతాడు. ఈ జన్మలో ఇత డగస్త్యభ్రాత. భార్య నారదుడి సోదరి అరుంధతి. వశిష్ఠ విశ్వామిత్రుల మధ్య తగువు లుండేవి. నిమిని విదేహుడవు కమ్మని శపిస్తాడు. - దే.భా. ఇతడు సూర్యవంశపు రాజుల కులగురువు. సంవరణాదుల కితడే పురోహితుడు. మిత్రసహుణ్ని

శపించి అతడి కోరికప్రకారం అతడి భార్యతో రమించి అశ్మకుడనే వాడికి జన్మనిస్తాడు. - భార.

వశుడు : ఋగ్వేదం ప్రస్తుతించిన ఋషి. - ఋగ్వేదం.

వసంతకుడు : ఉదయనుడి కథలోని పాత్ర. చూ. ఉదయనుడు.

వసంతసేన : వారకాంత. చారుదత్తుడనే బ్రాహ్మణుణ్ని ప్రేమిస్తుంది. ఇతడు నిర్ధను డౌతాడు. ఈమె ఒక నగ ఇచ్చి దాన్ని దాచి ఉంచమని చెప్తుంది. దాన్ని శర్విలకు డనేవాడు దొంగిలించి వసంతసేన పరిచారికా, తన ప్రియు రాలూ అయిన మదనిక కిస్తాడు. చారుదత్తుడు తన భార్య నగను వసంతసేనకు పంపిస్తాడు. మదనిక కూడా ప్రియుణ్ని దూషించి నగ వసంతసేన కిస్తుంది. వసంతసేన రెండునగలు రావడంచూసి వీరందరి నిజాయితీకి మెచ్చుకొని మదనికా, శర్విలకులకు వివాహం జరిపించి, చారుదత్తుణ్ని పొగుడుతుంది. శకారుడనే వాడీమెను అనుభవించబోయి ఈమె తిరస్క రించడంతో గొంతుపిసికి చంపబోతాడు. ఆమె మూర్ఛపోతుంది. ఆ నేరం చారుదత్తుడిమీదకు వస్తుంది. చివరకు నిజం తెలిసి చారుదత్తుడికి శిక్ష తప్పుతుంది. వీరిద్దరికీ వివాహమౌతుంది.

వసాతికుడు : కౌరవపక్షాన పోరాడిన యోధుడు. అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భార.

వసాతి : ఒక భారతీయ రాజ్యం. ఈదేశప్రజలు కౌరవుల పక్షంలో చేరి భీష్ముణ్ని రక్షించే ప్రయత్నం చేస్తారు. - భార.

వసాతుడు : 1. చంద్రవంశపురాజు. జన మేజయుడి ఎనిమిదో కొడుకు. - భార. 2. దుర్యోధనుడి పక్షాన పోరాడిన రాజు. అభి మన్యుణ్ని సంహరించ లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి అతడితో పోరాడుతూ మరణిస్తాడు. - భార.

వసాయువు : ఊర్వశీ పురూరవుల కొడుకు. - పద్మ.

వసిష్ఠాపవాహం : సరస్వతీ నదీతీరాన ఉన్న పుణ్యస్థలం.

వసుచంద్రుడు : ధర్మరాజు సహాయకుడు. రాజు. ఇంద్రుడంతటి శక్తిశాలి. - భార.

వసుజ్యేష్ఠుడు : రాజు. పుష్యమిత్రుడి కొడుకు. - మత్స్య.

వసుద : నర్మద అనే గంధర్వస్త్రీ కూతురు. మాలి భార్య. ఈమెకు నలుగురు కొడుకులు. - ఉ.రా.

వసుదత్త : వరరుచి తల్లి. చూ. వరరుచి.

వసుదానపుత్రుడు : కౌరవుల పక్షాన పోరా డిన రాజు. కాశీరాజు కొడుకు అభిమన్యును సంహరిస్తాడు. - భార.

వసుదానుడు : 1. రాజు. పాంశుదేశాధిపతి. ధర్మరాజు సభలోనివాడు. ద్రోణుడిచేతిలో మర ణిస్తాడు. - భార. 2. పాండవుల పక్షాన పోరాడిన పాంచాల రాజకుమారుడు. ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

వసుదాముడు : స్కందుడి అనుచరుడు. - భార.

వసుదుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. త్రసదస్యుడి పేరు.

వసుదేవ : వికంఠనుడి భార్య. అజమీఢుడి తల్లి.

వసుదేవుడు : శ్రీకృష్ణుడి తండ్రి. కశ్యపుడే ఇలా పుట్టాడు. భార్య రోహిణీ/ దేవకి. సోదరి కుంతి. ఇతడు ఉగ్రసేనుడి మంత్రి. మారిష, దేవమీఢుల కొడుకు. కంసు డితణ్ని కారాగృ హంలో పెడతాడు. ఇతడు శ్రీకృష్ణుణ్ని తీసుకొని యశోద దగ్గరకు వెళ్ళబోయే ముందు ఒక గాడిద అరుస్తుంది. కావలివాళ్ళు లేస్తారనే భయంతో అరవవద్దని ఇతడు దాని కాళ్ళుపట్టుకుంటాడు. పూర్వం ఇతడు సుతపుడనే ప్రజాపతి. - భాగ.

వసుధ : నర్మద అనే గంధర్వస్త్రీ కూతురు. చూ. పుష్పోత్కటుడు.

వసుధార : పుణ్యస్థలం. దీన్ని దర్శించినవారికి అశ్వమేధయాగ ఫలితం వస్తుంది. ఇక్కడ స్నానం చేసి పితరులకు తర్పణం వదిలితే విష్ణులోకం ప్రాప్తిస్తుంది. - భార.

వసుపదుడు : శుక్తిమతి, కోలాహలుల కొడుకు. శుక్తిమతి ఇతణ్ని ఉపరిచరవసువు కిస్తుంది. ఇతడు ఉపరిచరవసువుకి సేనాధిపతి అవుతాడు. - భార.

వసుప్రభుడు : స్కందుడి యోధుడు. - భార.

వసుమనుడు : మాధవి, ఇక్ష్వాకుల కొడుకు. ఇతణ్ని దానపతి అంటారు. ఇతడితో మాట్లాడి నందువల్ల (సజ్జన సాంగత్యంవల్ల) యయాతికి తిరిగి స్వర్గం లభిస్తుంది. బృహస్పతి ఇతడికి రాజధర్మాల గురించి చెప్తాడు. - భార.

వసుమిత్రుడు : 1. శుంగవంశపు రాజు. తండ్రి సుజ్యేష్ఠుడు. భద్రకుడు/ ఉదంకుడు ఇతడి కొడుకే. - భాగ. 2. రాజు. విక్షరుడనే రాక్షసుడి అంశవల్ల జన్మించాడు.

వసురాతుడు : ధనందుడి పినతండ్రి కొడుకు. రాజ్యమంతా ఇతడే పరిపాలిస్తుంటే ధనందుడు తండ్రి భాగం తన కిమ్మంటాడు. వసురాతుడు నిరాకరిస్తాడు. ధనందు డతణ్ని సంహరిస్తాడు. - మార్క.

వసువు : 1. చూ. ఉపరిచరవసువు. 2. భూతజ్యోతి కొడుకు. ప్రతీతుడి తండ్రి. - భాగ. 3. వైదర్భి, కుశుల కొడుకు. గిరివ్రజపురరాజు. - రామా. 4. జమదగ్ని కొడుకు. తల్లిని వధించలేదని తండ్రి శపిస్తాడు. కానీ పరశురాముడి కోరికమీద శాపవిముక్తుణ్ని చేస్తాడు. - భార./బ్ర.పు. 5. మురాసురుడి కొడుకు. - భాగ. 6. కృమి వంశపు రాజు. - భార. 7. రథంతరి, ఈలినుల కొడుకు. - భార. 8. పైలుడి తండ్రి. - భార. 9. శివుడి పేరు. 10. విష్ణువు పేరు. 11. సూనృత ఉత్తానపాదుల కొడుకు. బ్రాహ్మణు లితణ్ని శపిస్తారు. తపస్సుచేసి స్వర్గానికి వెళ్తాడు. - మత్స్య. 12. కాశ్మీర రాజు. రాజ్యాన్ని కొడుకులకు ఇచ్చి తపస్సు చేసుకుంటుంటే అతడి శరీరంనుంచి ఒక వికృతరూపుడు బైటికివస్తాడు. ఇతడు నువ్వెవరని అడిగితే పూర్వజన్మవృత్తాంతం చెప్పి తాను బ్రహ్మహత్యనని, పుండరీకాక్షమంత్రం చదవడంవల్ల బైటకు వచ్చానని చెప్తాడు. వసు వితణ్ని ధర్మవ్యాధుడుగా ఉండమని చెప్పి స్వర్గానికి వెళ్తాడు. - వరా.

వసువులు : ఆపుడు, ధ్రువుడు, సోముడు, ధరుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు, ప్రభాసుడు అనే ఎనిమిదిమంది వసువులు. వీరు భార్యలతో వశిష్ఠుడి ఆశ్రమానికి వెళ్తారు. ప్రభాసుడి భార్య అక్కడి దేనువు 'నందిని'ని తన పరిచారికకు ఇవ్వా లనుకుంటుంది. వీరంతా కలిసి దాన్ని దొంగిలిస్తారు. వశిష్ఠుడు వీరిని మనుషులుగా పుట్టమని శపిస్తాడు. వారి ప్రార్థన విని అందరూ తొందరగా తిరిగివస్తారని, ప్రభాసుడు చాలాకాలం అక్కడే ఉంటాడని చెప్తాడు. అతడే భీష్ముడు.

వసుశర్మ : చూ. ధర్మశర్మ.

వసుశ్రీ : స్కందుడి అనుచరుడు. - భార.

వసుసేనుడు : కర్ణుడిపేరు. - భార.

వసుహోముడు : అంగదేశపు రాజు. మాంధాతకు నీతి బోధిస్తాడు. - భార.

వసోర్ధార : అగ్ని అనే వసువు భార్య. - భాగ.

వస్త్రపులు : క్షత్రియులలో ఒకతెగవారు. వీళ్లు రాజసూయయాగ సందర్భంగా ధర్మజుడికి కానుకలు సమర్పిస్తారు. - భార.

వస్వనంతుడు : యుయుధుడి తండ్రి. ఉపగుప్తుడి కొడుకు. ఇతడు విదేహరాజు. - భాగ.

వస్ఫోకసార : గంగానది ఏడు విభాగాల్లో ఒకటి. - భార.

వహి : విపాశానదిలో నివసించే ప్రేతం. దీనికి 'హీకు' డనే స్నేహితు డుండేవాడు. వీరి సంతానమే వాహికులు. - భార.

వహీనరుడు : యమసభలో నివసించే రాజు. - భార.

వహ్ని : 1. రాక్షసుడు. పూర్వం ఇతడు లోకపాలుడు. - భార. 2. తుర్వసుడి కొడుకు. ఇతడి కొడుకు భర్గుడు. - భాగ. 3. మిత్రవింద, కృష్ణుల కొడుకు. - భాగ.

వహ్నిజ్వాలం : ఒక నరకం.

వాక : మాల్యవంతుడి కూతురు. ఈమెను విశ్రవసుడు వివాహమాడతాడు. త్రిశిరసుడు, దూషణుడు, విద్యుజ్జిహ్వుడు అనే కొడుకులు, అనుపాలిక అనే కూతురు వీరి సంతానం. - బ్రహ్మ.

వాక్పారుష్యం : ఒక దోషం. ఎదుటివారిని అవహేళన చెయ్యడం మొదలైనవి దీంట్లోకి వస్తాయి. దీనికి శిక్ష 25 పణాలు కట్టడం. ఉన్నత కుటుంబాల స్త్రీలను, ప్రజలను దూషిస్తే ఇది రెట్టింపవుతుంది. - అగ్ని.

వాగింద్రుడు : ప్రకాశకుడనే రాజు కొడుకు. ప్రమితి తండ్రి. - భార.

వాగ్దుష్టుడు : కౌశికుడి ఏడుగురు కొడుకుల్లో ఒకడు. - మత్స్య.

వాజ్మి : సౌవీరి, మనస్యుల కొడుకు. శక్తుడు, సంహననుడు ఇతడి సోదరులు. - భార.

వాజపేయం : ఒక యజ్ఞం.

వాజశ్రవసుడు : నచికేతుడి కొడుకు. - బృహదారణ్యక.

వాజసనేయం : మతం/మతగ్రంథం. కలియుగాంతంలో ప్రజలు ధర్మరహితు లౌతారు. అప్పుడు దీనిని ఒక్కదాన్నే అంగీకరిస్తారు. - అగ్ని.

వాజసనేయశాఖ : చూ. యాజ్ఞవల్క్యుడు.

వాజసనేయి/వాజసనేయులు : ఆచార్య వర్గం. యాజ్ఞవల్క్యుడి శిష్యులు. - బృహదారణ్యకోపనిషత్.

వాజసని : దేవరాతుడు.

వాజుడు : సుధన్వుడి కొడుకు. - ఋగ్వేదం.

వాటధానుడు : క్షత్రియుడు. క్రోధవశుడి అంశతో జన్మించాడు. - భార.

వాటధాన్యం : ఒక రాజ్యం. ఈ రాజ్యప్రజల్ని వాటధాను లంటారు. నకులుడు వీరిని జయిస్తాడు. - భార.

వాటరోధం : ఒక నరకం.

వాతఘ్నుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

వాతజం : భారతదేశంలోని ఒక రాజ్యం. - భార.

వాతవేగుడు : 1. వాయువేగుడనీ అంటారు. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార. 2. గరుడుడి కొడుకుల్లో ఒకడు. - భార.

వాతశిఖి : కద్రువ కొడుకు. - భాగ.

వాతస్కంధుడు : ఋషి. ఇంద్రసభలోనివాడు. - భార.

వాతాధిపుడు : పురాణ ప్రసిద్ధుడైన రాజు. సహదేవు డితణ్ని జయిస్తాడు. - భార.

వాతాపి : 1. దమని, హ్లాదుల కొడుకు. - భాగ. 2. రాక్షసుడు. సింహిక, విప్రచిత్తుల కొడుకు. మణిమతిపురంలో ఉండేవాడు. సోదరుడు ఇల్వలుడు. బ్రాహ్మణులను సంహరిస్తుండేవాడు. అగస్త్యుడు వీరి గురించి తెలుసుకొని వాతాపిని తిని జీర్ణం చేసుకుంటాడు. - విష్ణు./భాగ.

వాతికుడు : స్కందుడి యోధుడు. - భార.

వాతుడు : స్వారోచిష మన్వంతరంలోని సప్తర్షుల్లో ఒకడు. ఈ మన్వంతరంలో దేవేంద్రుడు విపశ్చిత్తు. - విష్ణు.

వాత్స్యుడు : శాకల్యుడి శిష్యుడు. ఋగ్వేదశాఖను జాతుకర్ణికి ఉపదేశిస్తాడు.

వాత్స్యాయనుడు : గౌతమసూత్రాలకు భాష్యం చేసిన ముని.

వాది : పృథువు కొడుకు. సోదరుడు అంతర్ధానుడు. - విష్ణు.

వానప్రస్థం : చూ. ఆశ్రమం.

వానరం : పురాణాల్లో వీటికి ప్రముఖస్థానం ఉంది. కొంతమంది ఇవి హనుమంతుడి సంతతి అని వీటిని పూజిస్తుంటారుకూడా. వాలి, సుగ్రీవ, అంగద, మైంద, నల, కుముదాదులు వానర నాయకులు. మహేంద్ర, హిమాలయ, వింధ్య, కైలాసాది పర్వతాలు వీటి నివాసస్థానాలు. ఇవి ఎరుపు, సీలం, నలుపు, బూడిద రంగుల్లో ఉంటాయి.

వానవం : పురాణ ప్రసిద్ధమైన దేశం. - భార.

వాందీనుడు : వందినే వాందీనుడనీ అంటారు. చూ. వంది.

వాభ్రవాయణి/బాభ్రవాయణి : విశ్వామిత్రుడి కొడుకు. బ్రహ్మవాది. - భార.

వామదేవుడు : 1. ఋషి. దశరథుడి పురోహితుడు. ఋగ్వేదంలో నాలుగో మండలాన్ని రచించాడు. ఇతడి దగ్గర వేగంగా వెళ్ళే గుర్రాలుండేవి. పరీక్షిత్తు కొడుకు శలు ఓసారి వీటిని తీసుకొని తిరిగి ఇవ్వడు. వామదేవుడు రాక్షసులచేత అతణ్ని చంపిస్తాడు. శలుడి సోదరుడు దలుడు రాజౌతాడు. ఇతడు శిష్యుడితో కబురు పంపిస్తాడు. దలుడు యుద్ధానికి వచ్చి ఓడిపోయి గుర్రాలు తిరిగి ఇస్తాడు. - భార. 2. శతరూప, మనువుల కొడుకు. శివుడి అవతారం. చంద్రుడితో పోరాడతాడు. - మత్స్య.

వామనం : 1. అష్టాదశ పురాణాలలో ఒకటి. శ్వేతవారాహ కల్ప సంబంధాన్ని, వేదత్రయ విషయాన్ని, త్రివిక్రమాధి వర్ణన మొదలైన విషయాల్ని కలది. ఇది బ్రహ్మప్రోక్తం. 2. దక్షిణ దిక్కున ఉండే ఏనుగు.

వామనికుడు : స్కందుడి అనుచరుడు. భార.

వామనుడు : 1. అదితి కశ్యపుల కొడుకు. విష్ణువే వామనుడిగా పుడతాడు. బలిచక్రవర్తిని మూడడుగుల భూమి కోరతాడు. బలి ఇస్తాడు. ఇతడు విశ్వరూపం ధరించి భూమ్యాకాశాల్ని రెండుపాదాలతో కప్పి మూడోపాదాన్ని బలి నెత్తిన పెట్టి అతణ్ని రసాతలానికి అణగదొక్కుతాడు. - భాగ. 2. కద్రువ కొడుకు. 3 అష్టదిగ్గజాల్లో ఒకటి. - భార.

వాముడు : స్కందుడి అనుచరుడు. - భార

వామ్య : వామదేవుడి గుర్రం పేరు. - భా

వాయసవిద్య : భూతభవిష్యత్తులు కాకి ద్వార చెప్పించే విద్య. చూ. కాలకవృక్షీయుడు.

వాయుచక్రుడు : ఋషి. మంకణుడి వ జన్మించాడు. వాయుబల, వాయుజ్వాలాదుల ఇతడి సోదరులు. చూ. మంకణుడు.

వాయుజ్వాలుడు : చూ. వాయుచక్రుడు.

వాయుపురాణం : అష్టాదశపురాణాల్లో ఒకటి చూ. పురాణాలు.

వాయుబలుడు : చూ. వాయుచక్రుడు.

వాయుభక్షుడు : ఋషి. ధర్మరాజు సభలో వాడు. - భార.

వాయుమండలుడు : మంకణుడి కొడుకు చూ. మంకణుడు.

వాయురేతసుడు : మంకణుడి కొడుకు. చూ మంకణుడు.

వాయువు : అష్టదిక్పాలకుల్లో ఒకడు. పూర్వ పూతాత్ముడనే బ్రాహ్మణుడు. శివు డితడి దిక్పతిత్వ మిస్తాడు. - కాశీ. పరబ్రహ్మన సమీపించడంతో దేవతలలో శ్రేష్ఠుడయ్యాడు - కే.ఉ. ఒకసారి వాయువు, శేషుడు పోట్లా డుకుంటారు. ఇంద్రుడు తన కొడుకును

వజ్రాయుధంతో కొట్టాడని తన రూపాన్ని ఉప సంహరించుకుంటాడు. బ్రహ్మాదుల సలహావల్ల మళ్ళీ వ్యాపిస్తారు. కుంతికి ఇతడివల్ల భీముడు పుడతాడు. కుశనాభుడి కూతుళ్ళను వివాహ మాడదా మనుకుంటాడు. వారు తిరస్కరిస్తారు. ఇతడు వారిని శపిస్తాడు. - భార. మైనాకుణ్ణి ఇంద్రుడి బారినుంచి రక్షిస్తాడు. - రామా. దేవతల వార్తాహరుడు. - భార.

వాయువేగుడు : 1. రాజు. క్రోధవశుడి అంశతో జన్మించాడు. - భార. 2. మంకణుడి కొడుకు. మా. మంకణుడు. 3. ధృతరాష్ట్రుడి కొడుకుల్లో ఒకడు. ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. - భార.

వాయుహుడు : మంకణుడి కొడుకు. మా. మంకణుడు.

వారణం : భారతదేశంలోని ఒక రాజ్యం. కౌరవసేనలు దీన్నిముట్టుముడతాయి.-భార.

వారణావతం : పాండవులకోసం దుర్యోధనుడు లక్కఇల్లు నిర్మించిన ప్రదేశం.-భార.

వారణాసి/వారాణసి : కాశి. మొదట ఇది ప్రయాగ. తర్వాత వారణాసిగా, ఆత ర్వాత కాశిగా మారింది. వరణ, అసి అనే రెండు నదుల మధ్యప్రదేశం కాబట్టి వారణాసి అయింది. - వామన. ఇక్కడి కపిలతీర్థంలో స్నానం చేస్తే రాజసూయయాగం చేసిన ఫలితం వస్తుంది. శివుడు జైగీషుడికి అష్టసిద్ధులను ప్రసాదించిందిక్కడే. - భార.

వారాహం : 1. ఒక కల్పం. చతుర్ముఖ బ్రహ్మ ఆయుఃప్రమాణంలో చివరిసగం. మొదటిసగాన్ని పాద్మకల్ప మంటారు. ఇపుడు జరుగుతున్నది వరాహకల్పమే. 2. ఒక పురాణం. వరాహరూప నారాయణప్రోక్తం. మానకల్ప విచారాదులు కలది.

వారిసారుడు : చంద్రగుప్తుడి కొడుకు. అశోకుడి తండ్రి. - భాగ.

వారిసేనుడు : రాజు. యమసభలో ఉండి అతణ్ణే ఆరాధిస్తుంటాడు. - భార.

వారుణతీర్థం : సింధునదీ ముఖానున్న పుణ్య తీర్థం. ఇక్కడ స్నానం చేస్తే వరుణలోకానికి వెళ్తారు. - భార.

వారుణం : ఒక ఉపపురాణం.

వారుణహ్రదం : వరుణుడికి చెందిన సరస్సు. అగ్ని నిత్యం దీంట్లో నివసిస్తుంటాడు. - భార.

వారుణి : 1. దక్షయజ్ఞంలో మరణించిన ఋషి. వారుణిభృగు వని పిలుస్తారు. వరుణుడి యజ్ఞంవల్ల మళ్ళీ జన్మిస్తాడు. మా. భృగువు. 2. వరుణుడి కూతురు. క్షీరసాగరమథన సందర్భంలో జన్మించింది. - పద్మ. 3. మద్యానికి అధిదేవత. వరుణుడివల్ల కలిగింది.

వారుణీతీర్థం : దక్షిణభారతంలోని పాండ్యదే శంలోని పుణ్యస్థలం. - భార.

వారుణులు : అంగిరసుడి కొడుకులు. మా. పయస్యుడు.

వార్క్ష్యి : కండుడనే మహర్షి కూతురు. ఈమె ప్రచేతసుల భార్య. దక్షుడి తల్లి. - భార.

వార్తుడు : రాజు. యమసభలో అతణ్ణే ఆరాధిస్తూ ఉంటాడు. - భార.

వార్ధక్షేమి : వృష్ణివంశపురాజు. పాండవుల పక్షాన పోరాడుతాడు. కృపుణ్ణే ఎదిరించి అతడి చేతిలో మరణిస్తాడు. - భార.

వార్షగణ్యుడు : ఋషి. గంధర్వరాజు విశ్వా వసుడు ఆత్మ పరమాత్మల సంబంధాన్ని గురించి ఇతడిదగ్గరే నేర్చుకున్నాడు. - భార.

వార్ష్ణేయుడు : 1. విష్ణువుపేరు. 2. నలుడి సారథి. నలదమయంతుల సంతానాన్ని కుండినపురం చేర్చిం దితడే. తర్వాత ఋతుప ర్ణుడి కొలువులో చేరతాడు. కాని బాహుకుణ్ణి గుర్తించలేదు. - భార.

వాలఖిల్యులు : బ్రహ్మ కొడుకులు. పార్వతీ పరమేశ్వరుల వివాహం చూస్తుంటే బ్రహ్మకు రేతఃపతన మౌతుంది. అక్కణ్ణుంచి వాలఖిల్యులు పుడతారు. – బ్ర.వై. క్రతువనే మునికి, సన్నతికి పుట్టినవారు. – భార. నిత్యబ్రహ్మచారులు. ఊర్ధ్వరేతస్కులు. సూర్యరథంలో సంచరిస్తుంటారు. – బ్రహ్మ. వీరు అంగుష్ఠప్రమాణదేహాలు (బొటనవేలంత ఉంటారు.) తలకిందులుగా తపస్సు చేస్తుంటారు. – భార.

వాలి : వానరుడు. ఋక్షవిరజుడనే వానరుడు స్త్రీరూపంలో ఉన్నప్పుడు ఇంద్రుడు మోహిస్తాడు. అతడి వీర్యం ఋక్షవిరజుడి తోకమీద పడుతుంది. అక్కడినుంచే వాలి పుడతాడు. ఇతడి తమ్ముడు సుగ్రీవుడు. – ఉ.రా. అహల్య, ఇంద్రుల కొడుకు. – వి.రా. భార్య తార. కొడుకు అంగదుడు. రావణుణ్ని ఓడిస్తాడు. దుందుభిని సంహరిస్తాడు. మతంగముని ఋష్యమూకపర్వతం మీదకు వస్తే ఇతడి తలపగులుతుందని శపిస్తాడు. మాయావి అనే రాక్షసుణ్ని చంపుతాడు. చివరకు రాముడి చేతిలో మరణిస్తాడు. – రామా.

వాలిశిఖుడు (బాలిశిఖుడు) : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. – భార.

వాల్మీకి : 1. ప్రచేతసుడి కొడుకు. – రామా. బ్రహ్మకొడుకు. – ఉ.రా. వరుణుడి కొడుకు. – రామా. బ్రహ్మశాపానికి గురై బోయవా డౌతాడు. భార్యాబిడ్డలకోసం దారికొట్టి బాటసారుల్ని హింసిస్తుండేవాడు. సప్తర్షు లోసారి ఇతణ్ని చూసి నీభార్యాబిడ్డలు నీపాపంలో కూడా పాలుపంచుకుంటారేమో అడిగి రమ్మంటారు. వాళ్ళు నిరాకరిస్తారు. వాల్మీకి సప్తర్షుల్ని శరణువేడితే వారు రామనామాన్ని తలకిందులుగా ఉపదేశిస్తారు. ఇతడు తపస్సుచేసే స్థలం దగ్గరి చెట్టుచేమలకు నారదుడు రామకథ చెప్తాడు. దాన్ని విని బ్రహ్మసలహా ప్రకారం వాల్మీకి రామకథ రాసి దాన్ని కుశలవులచేత పాడించి రాముణ్నే ఓదార్చి యాగం పూర్తి చేయిస్తాడు. – ఉ.రా. 2. చర్షిణి వరుణుల కొడుకు. – భాగ.

వాసన : అర్కుడనే వసువు భార్య. – భాగ.

వాసవదత్త : ఉదయనుడి భార్య. ఈమె అనుచరి బంధుమతి. చూ. ఉదయనుడు.

వాసవి : వ్యాసుడి తల్లి సత్యవతిపేరు. – భార.

వాసవుడు : ఇంద్రుడు.

వాశిష్ఠం : ఒక అగ్ని. – భార.

వాసుకి : కద్రువ కొడుకు. దేవతలు క్షీరసాగర మథన సమయంలో ఇతణ్నే కవ్వపుతాడుగా ఉపయోగిస్తారు. జరత్కారువుకి తన సోదరిని ఇస్తాడు (నాగుల సంరక్షణార్థం). భూభారం వహించే ఏడుగురిలో ఇత డొకడు. – భార.

వాసుకి తీర్థం/భోగవతీ తీర్థం : ప్రయాగలోని గంగానదీ తీరాన ఉన్న పుణ్యస్థలం. దీన్నే భోగవతీ తీర్థం అంటారు. ఇక్కడ స్నానం చేస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. – భార.

వాసుదేవుడు : పందిగా జన్మించిన సుదేవ తండ్రి. చూ. సుదేవ.

వాస్తుపురుషుడు : పూర్వం ఒక ప్రేతం ఉండేది. దాన్ని దేవతలందరూ భూమిలో పాతిపెడతారు. అదే వాస్తుపురుషుడు. భూమి మీద మనం నిర్మించే దేనికైనా ఇత డధిదేవత. ఇతడికి సమర్పించే దాన్ని 'పురావాస్తుబలి' అంటారు. – అగ్ని.

వాహనాలు : రుద్రయమాదుల వాహనాలు. వివరాలకు చూ. జలధి.

వాహీకుడు : వేదశాస్త్ర పారంగతుడైన బ్రాహ్మణుడు. ఉప్పు అమ్మి జీవించేవాడు. అనేక పాపాలుచేసి సింహంవల్ల మరణిస్తాడు. ఇతడి మాంసం గంగానదిలో పడటంవల్ల పాపవిముక్తు డౌతాడు. – స్కంద.

వాహిని : 1. ఒక సైనిక విభాగం. చూ. *అక్షౌహిణి.* 2. చంద్రవంశపురాజు కురువు భార్య. వీరికి అశ్వవానాదులు జన్మిస్తారు. - భార.

వాహ్యకలు : సృంజయుడి ఇద్దరు కూతుళ్ళు. వీరి భర్త యాదవరాజైన భజమానుడు. నిమి, క్రిమిలుడు, వృష్ణి వీరి సంతానం. - మత్స్య.

విందానువిందులు : కృష్ణుడి మేనత్త కొడుకులు. - భార. తండ్రి జయత్సేనుడు. తల్లి రాజాధిదేవి. అవంతీదేశాన్ని పాలించారు. దుర్యోధనుడి పక్షంవహించి అర్జునుడి చేతిలో మరణిస్తారు. - భార.

విందుడు : గాంధారీధృతరాష్ట్రుల కొడుకు. - భాగ.

విందుమానుడు : భరతవంశపురాజు. మరీచి కొడుకు. మధు తండ్రి. - భాగ.

వింధ్యచూళికం : ప్రాచీన భారతంలోని దేశం. - భార.

వింధ్యపర్వతం : ఆర్యావర్తానికి దక్షిణాన ఉన్న పర్వతం. దీనిమీద దేవతలు సంచరిస్తుంటారు. కులపర్వతాల్లో ఇది ఒకటి. సూర్యుడు మేరువు చుట్టూ తిరుగుతున్నాడేకానీ తన చుట్టూ తిరగడంలేదని ఇది సూర్యచంద్రుల గమనాలకు అవరోధం కలిగేంతగా పెరుగుతుంది. మునులె వరూ దీన్నాపలేక అగస్త్యుణ్ని శరణువేడతారు. అతడు "నేను దక్షిణదేశానికి తీర్థయాత్రల కోసం వెళ్ళాలి. దారి ఇ"మ్మని అడుగుతాడు. వింధ్య అణగి దారిస్తుంది. నేను వచ్చేదాకా లేవవద్దని అగస్త్యుడు చెప్తాడు. ఆ దారిన మళ్ళీరాడు. - భార.

వింధ్యావళి : బలిభార్య. బాణుడనే కొడుకు, కుంభీనసి అనేకూతురు వీరికి పుడతారు. - మత్స్య.

వింశుడు : ఇక్ష్వాకు పెద్ద కొడుకు. ఇతడి కొడుకు వివింశుడు. - భార.

వికంకత పర్వతం : మేరుపర్వతం దగ్గరి పర్వతం. - దే.భా.

వికట : రావణుడి పక్షాన ఉన్న ఒక రాక్షసి. - వా.రామా.

వికటుడు : 1.ప్రహస్తుడి సోదరుడు. చూ. అకంపనుడు. 2.పంచతంత్రంలోని పాత్ర. చూ. పంచతంత్రం. 3.ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు. భారతయుద్ధంలో భీముణ్ని గాయపరుస్తాడు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

విక్రువు : ఒక యాదవుడు. జరాసంధుడు పద్దెనిమిదవసారి మధురాపురి మీద దండె త్తుతున్నా డన్న విషయాన్ని కృష్ణుడికి చెప్పిం దితడే. - భార.

వికర్ణం : ఒకదేశం. అక్కడి యోధులు శకుని తోచేరి పాండవులమీదకు యుద్ధానికి వెళ్తారు. - భార.

వికర్ణుడు : 1.గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. ద్రౌపదిని వివస్త్రను చెయ్యడాన్ని గర్హిస్తాడు. భీము డితణ్ని వధిస్తాడు. - భార. 2.శివభక్తుడు. ఋషి. - భార.

వికర్తనుడు : సూర్యవంశపురాజు. కుష్ఠువ్యాధిగ్రస్తుడు. సాభ్రమతి నదిలో స్నానంచేసి రోగవిముక్తు డౌతాడు. - పద్మ.

వికల్పం : పురాణప్రసిద్ధమైన దేశం. - భార.

వికాథిని : స్కందుడి అనుచరుడు. - భార.

వికుంజం : ఒక రాజ్యం. ఈదేశపౌరులు కౌరవుల పక్షాన పోరాడతారు. - భార.

వికుంఠ : 1.రైవతమన్వంతరంలోని దేవగణంలో పద్నాలుగుమంది దేవతలున్నారు. వీరితల్లి వికుంఠ. - బ్ర.పు. 2.రైవతమను కాలంలో శుభ్రుడనే వాడిభార్య. విష్ణుమూర్తి ఈమెకు కొడుకుగా పుట్టి వైకుంఠుడనే పేరు పొందాడు.

వికుంఠనుడు : యశోధర, హస్తుల కొడుకు. (వ)సుదేవ ఇతడి భార్య. కొడుకు అజమీఢుడు.-భార.

వికుండలుడు : చూ. శ్రీకుండలుడు.

వికుక్షి : చూ. శశాదుడు.

వికృతి : యయాతి వంశంలోని రాజు. తండ్రి జీమూతుడు. కొడుకు భీమరథుడు. - భాగ.

వికృతుడు : మన్మథుడు మారువేషంలో ఇక్ష్వాకుడితో సంభాషించేటప్పుడు పెట్టుకున్న పేరు. - భార.

విక్రమశీలుడు : మార్కండేయ పురాణం ప్రస్తావించిన రాజు. భార్య కాళింది. కొడుకు దుర్గముడు. - మార్క.

విక్రమార్కుడు : రాగమంజరి, చంద్రగుప్తుల కొడుకు. - విక్ర.చ. ఉజ్జయినిని పాలించాడు. సోదరుడు భర్తృహరి. భర్తృహరి వైరాగ్యానికి మూలమైన జరామరణ నివారిణి అయిన ఫలాన్నికూడా విక్రమార్కుడి కిచ్చి వెళ్తాడు. ఇత డోసారి ఊర్వశీరంభల నాట్యాన్నిచూసి ఊర్వశీ నాట్యమే బాగుందని నిర్ణయిస్తాడు. ఇంద్రు డపుడు ముప్పైరెండు సాలభంజికలున్న సింహాసనా న్నితడి కిస్తాడు. ఇతడు నిజఖడ్గంతో మరణిస్తాడు. తర్వాత ఇతడి సింహాసనాన్ని భోజ రాజు స్వీకరిస్తాడు. - విక్ర. మాల్యవంతుడే శివుడి ఆజ్ఞానుసారం ఇలా పుట్టాడు. - కథాసరి.

విక్రాంతుడు : 1. రాజు. భార్య హైమిని. వీరి శిశువును జాతహారిణి అనే పిల్లి తీసుకొనివెళ్ళి విశాలపురంలో బోధుడనే బ్రాహ్మణుడి ఇంట్లో పెట్టి, గిరిభద్ర కుమారుణ్ని తెచ్చి ఈమె పక్కలో పెడుతుంది. విక్రాంతు డితడికి ఆనందుడని పేరుపెడతాడు. ఇతడు పెరిగి పెద్దవాడై తాను వారి పిల్లవాడు కానని చెప్తాడు. అప్పుడు విక్రాంతుడు బోధుడి ఇంట్లో ఉన్న చైత్రుణ్ని రప్పించుకుంటాడు. - మార్క. 2. సుధృతి తండ్రి. దముడి కొడుకు. - వాయు.పురా.

విక్షరుడు : 1. అనాయువు కొడుకు. - భార. 2. రాక్షసుడు. దను, కశ్యపుల కొడుకు. ఇతడే తర్వాత వసుమిత్రుడిగా పుడతాడు. - భార.

విఖనసుడు : ఒక రుషి. వైఖానసాగ మాన్ని రూపొందించాడు. దీన్ని నడిపేవారు వైఖానసులు.

విగాహనుడు : ముకుటవంశంలోని ప్రసిద్ధమైన రాజు. - భార.

విగ్రహం : 1. రాజుల కుండవలసిన ఆరు గుణాల్లో ఇదొకటి. చూ. షడ్గుణాలు. 2. దేవతావిగ్రహం. ఇది సాలగ్రామ, బాణలింగాదుల రూపంలో ఉంటుంది.

విగ్రహుడు : సముద్రుడు స్కందుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు సంగ్రహుడు. - భార.

విఘనుడు : రావణుడి పక్షంలోని రాక్షసుడు. - వా.రామా.

విఘ్నేశ్వరుడు : 1. శివుడి కొడుకు. ఒకసారి పార్వతి బాలుణ్ని ఎత్తుకొని శివుణ్ని చూడమంటుంది. శివుడు చూడగానే అతడి శిరస్సు పగిలిపోతుంది. దేవతలందరూ వెళ్ళి ఏనుగుతల తెచ్చి ఇతడికి అతికిస్తారు. ఇతడే విఘ్నేశ్వరుడు. - బ్ర.వై. 2. పార్వతి పిండిబొమ్మ చేసి ప్రాణంపోసి గడపదగ్గర పెట్టి తాను స్నానానికి వెళ్తుంది. శివుడు తనను లోపలికి పోనివ్వలేదని ఇతణ్ని వధిస్తాడు. పార్వతి ఇతణ్ని బతికించమంటుంది. శివుడు ఏనుగుతల అమర్చి బతికిస్తాడు. ఇతడే విఘ్నేశ్వరుడు. 3. ఆకాశం నుంచి పుడతాడు. ఇతణ్ని చూసి పార్వతి మనసుకూడా చలిస్తుంది. శివుడు కోపించి ఏనుగుతల, బొజ్జకడుపు ఉండేట్లు, సర్పాలు జంధ్యాలయ్యేట్లు శపిస్తాడు. అతడే విఘ్నేశ్వరుడు. - వరా. ఇతడు పార్వతీపరమే శ్వరులకు ప్రదక్షిణంచేసి అందువల్ల భూలోకం చుట్టి వచ్చినంత ఫలితం వస్తుందని చెప్పడంతో ఇతడికే ముందు వివాహం చేస్తారు. సిద్ధి, బుద్ధి, ఇతడి భార్యలు. క్షేముడు, లాభుడు కొడుకులు.

- శివ. పరశురాముడితో జరిపిన యుద్ధంలో ఒక దంతాన్ని పోగొట్టుకుంటాడు. అప్పట్నుంచీ ఏకదంతుడు అవుతాడు. - బ్రహ్మ. తన భుక్తాయాసం చూసి నవ్విన చంద్రుణ్ని శపిస్తాడు. శివు డితణ్ని గణాధిపతిగా నియమిస్తాడు. ఇతడి వాహనం ఎలుక. ప్రతిశుభకార్యానికి ముందర వినాయకపూజ చెయ్యాలి.

విచఖ్నుడు : భారతదేశపు రాజు. అహింసావాది. మద్యం, మత్తు కలిగించే ఔషధాలు, తేనె, మాంసం మొదలైనవి నిషేధించాలని ఇతడి అభిప్రాయం. - భార.

విచారుడు : రుక్మిణి, కృష్ణుల కొడుకు. - భాగ.

విచిఖ్యుడు : రాజు. యజ్ఞంలో బ్రాహ్మణులు వృషభాన్ని హింసించడంచూసి జాలిపడి గోవులకు స్వస్తి అగుగాక అంటాడు. - భార.

విచిత్రవీర్యుడు : సత్యవతి, శంతనుల రెండో కొడుకు. చిత్రాంగదుడు ఇతడి అన్న. చిత్రాంగదుడి మరణం తర్వాత ఇతడే రాజౌతాడు. భోగలాలసుడై మరణిస్తాడు. తర్వాత శంతనుడి వంశం నిలపడానికి సత్యవతి ఆజ్ఞప్రకారం అంబిక, అంబాలికలు వ్యాసుడివల్ల ధృతరాష్ట్ర పాండురాజుల్ని కంటారు. వీరు ఆరకంగా విచిత్రవీర్యుడి కొడుకులు. - భార.

విచిత్రుడు : రాజు. క్రోధవశుడి అంశతో జన్మించాడు. - భార.

విచింత్యుడు : సాల్వుడి సేనానాయకుల్లో ఒకడు. యుద్ధంలో చారుదేష్ణుడు ఇతణ్నీ ఓడిస్తాడు. - భార.

విజయ : 1. దాశార్హుడి కూతురు. భుమన్యుడి భార్య. సుహోత్రుడి తల్లి. - భార. 2. ద్యుతిమంతుడి కూతురు. సహదేవుడి భార్య. సుహోత్రుడి తల్లి. - భార. 3. దుర్గపేరు. - భార.

విజయదశమి : భారతీయుల ఉత్సవం. ఈ రోజే దుర్గ మహిషాసురుణ్ని సంహరించింది. తొమ్మిదిరోజులు జరుపుతారు కాబట్టి నవరాత్రి అంటారు. కళాభ్యాసారంభానికి ఇది సుదినం. ప్రజలు మహిషాసురుణ్ని అజ్ఞానానికి చిహ్నంగా భావించేవారు. అందరూ తమతమ ఆయుధాలను దేవిదగ్గర పెట్టి పూజిస్తారు.

విజయం : 1. శివుడి త్రిశూలం. - భార. 2. ఇంద్రుడి ధనుస్సు. 3. కర్ణుడి ధనుస్సు.

విజయలక్ష్మి : అష్టలక్ష్ములలో ఒకతె. బ్రహ్మ కోశాగారాన్ని పరిరక్షిస్తుంటుంది. ఒకసారి విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. బ్రహ్మ కోపించి రావణుడి సింహద్వారానికి కాపలాకాయుమని శపిస్తాడు. ఈమే లంకాలక్ష్మి. హనుమంతుడి వల్ల శాపవిముక్తురాలౌతుంది. చూ. లంకాలక్ష్మి.

విజయాశ్వుడు : పృథు చక్రవర్తి కొడుకు అంతర్ధానుడి పేరు.

విజయుడు : 1. దశరథుడి మంత్రి. రామా. 2. వైకుంఠంలో ద్వారపాలకుడు. చూ. జయుడు. 3. పురూరవుడి కొడుకు. తల్లి ఊర్వశి. - భాగ. 4. కోసల దేశపురాజు. పరశురాముణ్ని ఎదిరించి ఓడిపోతాడు. - బ్రహ్మ. 5. అర్జునుడి పేరు. - భార. 6. ధృతరాష్ట్రుడి కొడుకు. జయు, దుర్జయులతో చేరి నీల, కాశ్య, జయత్సేనులతో పోరాడతాడు. - భార. 7. శివుడిపేరు. - భార. 8. విష్ణువు పేరు. - భార. 9. వారణాసిని పాలించిన రాజు. - కాళికాపురాణం. 10. సుదేవుడి కొడుకు. ఇతడి కొడుకు రురుకుడు. - భాగ. 11. శూరసేనుడు వంచించిన రాజు. ఈ రాజు తన కూతుర్ని శూరసేనుడికి పుట్టిన సర్పానికి ఇచ్చి వివాహం చేస్తాడు. - బ్రహ్మ.

విజితాశ్వుడు : పృథుచక్రవర్తి పెద్దకొడుకు. ఇతడి తల్లి అర్చి. ధూమ్రకేశుడు, హర్యశ్వుడు, ద్రవిణుడు, వృకుడు ఇతడి సోదరులు. పృథుచక్రవర్తి వందో అశ్వమేధం చేస్తుంటే

ఇంద్రుడు ఓర్వలేక యాగాశ్వాన్ని అపహరిస్తాడు. ఇతడింద్రుణ్ణి జయించి గుర్రం తెస్తాడు. అందుకని విజితాశ్వుడనే పేరు వచ్చింది. ఇతణ్ణి అంతర్ధానుడనీ అంటారు. భార్య శిఖండిని. పావకుడు, పవమానుడు, శుచి వీరి కొడుకులు. నభస్వతి రెండోభార్య. ఆమె కొడుకు హవిర్ధానుడు. - భార.

విజ్వలుడు : కుంజలుడనే పక్షి కొడుకు.

విటకుడు : రాక్షసుడు. సుమాలి కొడుకు.

విటభూతుడు : రాక్షసుడు. వరుణుడి సభ లోనివాడు. - భార.

వితత్యుడు : విహవ్యుడి కొడుకు. సత్యుడనే రాజు తండ్రి. - భార.

వితథుడు : భరద్వాజుడు.

విత్రద్రువు : యాదవుడు. యదువంశంలోని ప్రముఖులైన ఏడుగురు రాజుల్లో ఇతడు ఒకడు. - భార.

వితర్కుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. - భార.

వితలం : పాతాళంలోని ఒక భాగం. చూ. పాతాళం.

వితస్త : పురాణ ప్రసిద్ధమైన నది. ఇక్కడ స్నానం చేసి ఏడురోజులు ఉపవసిస్తే ఋషితుల్యు లౌతారు. - భార.

విత్తదుడు : స్కందుడి అనుచరుడు. - భార.

విదండుడు : భారతదేశపు రాజు. కొడుకు దండుడు. వీళ్ళిద్దరూ ద్రౌపది స్వయంవరానికి వస్తారు. - భార.

విదముడు : రాక్షసుడు. శతశృంగుడి కొడుకు. దముడు, సదముడు ఇతడి సోదరులు. అంబ రీషుడి రాజ్యంపై దండెత్తుతారు. సుదేవుడు వీరిని వధిస్తాడు.

విదర్భుడు : 1. ఇతడు తనకు సంతానం లేకపోవడంతో ఒక కన్యను వివాహమాడదలచి తీసుకొస్తాడు. ఇతడి భార్య శైబ్య కోపిస్తుంది. ఆ కన్య కోడలుగాక అంటాడు. తర్వాత శైబ్యకు, ఇతడికి విదురుడు జన్మిస్తాడు. 2. జ్యామఘుడి కొడుకు. ఇతడు పుట్టకముందు జ్యామఘుడు శత్రురాజుల్ని ఓడించి తెచ్చిన కన్యనే ఇతడికిచ్చి వివాహం చేస్తారు. వీరికి కైశికుడు, లోమపాదుడు పుడతారు.-మత్స్య.

విదల్లుడు : ధ్రువసంధి మంత్రి. చూ. ధ్రువసంధి.

విదిశ : నది. వరుణుడి సభలో ఉంటుంది. - భార.

విదురుడు : అంబిక దాసికి, వ్యాసుడికి పుట్టినవాడు. మాండవ్యుడి శాపంవల్ల యముడే విదురుడుగా పుడతాడు. పాండవుల పట్ల కౌరవులు చేసే దురాగతాలు తెలిసికూడా మౌనంగా ఉండేవాడు. పాండవులను లక్క ఇంటినుంచి రక్షిస్తాడు. మాయాద్యూతానికి అంగీకరించడు. కానీ ధృతరాష్ట్రుడులు వినకపోవడంతో వెళ్ళి పాండవులను తీసుకొస్తాడు. ద్రౌపదిని సభకు తీసుకురావడానికి తిరస్కరిస్తాడు. యుద్ధసమయంలో తీర్థయాత్రలకు వెళ్తాడు. తర్వాత తపస్సుచేసి చివరకు ధర్మజుడిలో లీనమౌతాడు. - భార.

విదుల : క్షత్రియస్త్రీ. యుద్ధంనుంచి పారిపోయిన కొడుకును తిరిగి యుద్ధభూమికి పంపిస్తుంది. - భార.

విదుషుడు : అంగవంశపురాజు. పృథుడి కొడుకు. ప్రచేతసుడి తండ్రి. - అగ్ని.

విదూరథుడు : 1. రాజు. సుమతి సునీతి ఇతడి కొడుకులు. కూతురు ముదావతి. ఈమెను కుజంభుడనే రాక్షసుడు తీసుకొనిపోయి పాతాళంలో ఉంచుతాడు. ఇతడు కొడుకుల్ని పంపిస్తాడు. వాడు వీళ్ళనుకూడా బంధిస్తాడు. అప్పుడు వీరిని విడిపించినవారికి కూతుర్నిచ్చి వివాహం చేస్తానని చాటిస్తాడు. వత్సంధ్రుడు ఆపని చేస్తాడు. ఇతడు వత్సంధ్రుడికి తన కూతుర్నిచ్చి వివాహం చేస్తాడు. - మార్క.

2. కురువంశస్థుడు. సురథుడి కొడుకు. 3. వృష్ణివంశపురాజు. యదు వంశంలోని ఏడుగురు ప్రసిద్ధరాజుల్లో ఇతడొకడు. శిశుపాల జరా సంధాదులకు స్నేహితుడు. శ్రీకృష్ణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 4. పూరువంశపు రాజు. ఋక్షవానుడు ఇతడి కొడుకును పరశురాముడి బారినుంచి రక్షిస్తాడు. - భార. 5. రాజు. భలందుడి స్నేహితుడు. - మార్క.

విదూరుడు : కురువంశపురాజు. సుభాంగి, కురుల కొడుకు. భార్య సంప్రియ. కొడుకు అనశ్వుడు. - భార.

విదేహ మాధవుడు : మధువంశంలోని రాజు. ఇతడు నోటిలో అగ్నినుంచుకొని మౌనంగా ఉంటాడు. ఆ అగ్నిని ఏదోరకంగా బైటకు రప్పించాలని, మాట్లాడించాలని పురోహితుడు రహూగణుడు ప్రయత్నిస్తుంటాడు. చివరకది ఫలిస్తుంది. అగ్ని విజృంభించి లోకాలను ఆక్రమిస్తుంటుంది. మళ్ళీ విదేహుడే దాన్ని వశపరచుకుంటాడు. - శతపథ బ్రాహ్మణం.

విదేహుడు : 1. చూ. నిమి. 2. రాజు. ఋషభుడి కొడుకులైన కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు మొదలైనవా రితడికి భగవద్విషయా లుపదేశిస్తారు. - భాగ.

విదైవతం : పిశాచం. పూర్వజన్మలో ఇతడు హరిహరుడనే రాజు. రాజుగా ఉన్నప్పుడు నాస్తికు డవటంవల్ల పిశాచంగా మారాడు. - పద్మ.

విద్య : 1. ఉమ పరిచారిక. - భార. 2. దేవత. మూడువేదాలకు అధిదేవత. సాయణుడు రాసిన ఋగ్వేదభాష్యంలో ప్రస్తావన ఉంది. - ఋగ్వేదభాష్యం.

విద్యాతీర్థం : భారతదేశంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానంచేసిన వారికి విజ్ఞానం వస్తుంది. - భార.

విద్యాధరులు : ఉపదేవతలు. పూలమాలలు కట్టడం వీరి పని. - అగ్ని. సర్పయాగానికి ఇంద్రుడివెంట వెళ్లారు.

విద్యారాయణుడు : మాధవాచార్యుడు.

విద్యావతి : విశ్వావసుడనే గంధర్వుడి కూతురు. ఈమె దేవతాస్త్రీలలో ఉత్తము రాలెవరని తండ్రినడిగితే మధురమీనాక్షి అని చెప్తాడు. ఈమె మీనాక్షిని ప్రార్థించి తన కూతురుగా పుట్టమంటుంది. ఆమె "నువ్వు మలయధ్వజుడి భార్యవైనప్పుడు పుడతా"నని చెప్తుంది. విద్యావతే కాంచనమాలగా పుట్టి మలయధ్వజుడి భార్య అవుతుంది. - స్కాంద.

విద్యాసాగరుడు : భర్తృహరి తండ్రి.

విద్యుజ్జిహ్వుడు : 1. రాక్షసుడు. ఘటోత్కచుడి స్నేహితుడు. దుర్యోధనుడితణ్ని వధిస్తాడు. - భార. 2. శూర్పణఖ భర్త. వీరి కొడుకు శంబుకుమారుడు. ఇతడు రావణుడితో కలిసి కాలకేయుల మీదకు యుద్ధానికి వెళ్లాడు. రావణుడే పొరపాటున ఇతణ్ని చంపుతాడు. - రామా. రావణుడి అనుచరుల్లో ముఖ్యుడు. - రామా. 3. వాక, విశ్రవసుల కొడుకు. పాతాళంలో నివసించేవాడు. రాక్షసుడు.

విద్యుత : అలకాపురి దేవకన్య. అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది. - భార.

విద్యుతాక్షుడు : స్కందుడి యోధుడు. - భార.

విద్యుత్పర్ణ : ప్రధ, కశ్యపుల కూతురు. దేవకన్య. - భార.

విద్యుత్ప్రభ : సుప్రతీకుడి భార్య. దుర్దముడి తల్లి. - వరా.

విద్యుత్ప్రభుడు : 1. చూ. ముక్తాఫలకేతుడు. 2. ఒక ఋషి. - భార. 3. రాక్షసుడు. రుద్రుణ్ని తపస్సుచేసి మెప్పించి లక్షసంవత్సరాలు త్రిలోకాధిపత్యం మొదలైన వరాలు పొందుతాడు. - భార.

విద్యుత్కేశి/విద్యుత్కేశుడు : రాక్షసరాజు. చూ. ప్రహేతి.

విద్యుద్వర్చసుడు : విశ్వదేవుడు. - భార.

విద్యుద్రూపుడు : రాక్షసుడు. భార్యతో విహరిస్తుంటే కంఠుడనే పక్షి అక్కడకు వస్తుంది. దాన్ని అతడు వధిస్తాడు. ఈవార్త కందరుడు విని విద్యుద్రూపుణ్ని సంహరిస్తాడు. విద్యుద్రూపుడి భార్య మదనిక పక్షిరూపం ధరించి కందరుడి భార్య అవుతుంది. - మార్క.

విద్యుద్ధరుడు : ఒక దేవగంధర్వుడు.

విద్యున్మతి : స్త్రీ. దిగంబరంగా కొలనులో స్నానం చేస్తుంటే సింధుద్వీపుడనే రాజు చూస్తాడు. అతడికి చిత్తం చలించి రేతఃపతన మౌతుంది. - వరా.

విద్యున్మాలి : 1. తారకాసురుడి కొడుకు. త్రిపురాసురులలో ఒకడు. 2. రావణుడి స్నేహితుడు. రాక్షసుడు. శ్రీరాముడి యాగాశ్వాన్ని అపహరిస్తాడు. శత్రుఘ్నుడి చేతిలో మరణిస్తాడు. - పద్మ.పు.

విద్రావణుడు : మను కశ్యపుల కొడుకుల్లో ఒకడు. - మత్స్య.

విద్రుతుడు : యయాతి వంశంలోని రాజు. రుచకుడి కొడుకు. - భాగ.

విద్రుముడు : బ్రాహ్మణుడు. అనంతుడి తండ్రి. విద్రుముడికి వార్ధక్యంలో ఒక కొడుకు పుడతాడు. కానీ షండు డౌతాడు. ఇతడికి పుంస్త్వం రావడానికి విద్రుముడు శివుడిని ప్రార్థిస్తాడు. అనంతుడికి పుంస్త్వం వస్తుంది. అతడు సముద్రంలో స్నానం చేస్తుంటే మొసలి లాక్కొనిపోతుంది.

విద్యోత : అలకాపురి దేవకన్య. అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది. - భార.

విద్యోతుడు : లంబ, ధర్ముల కొడుకు. - భాగ.

విధాత : భృగువు కొడుకు. ధాత ఇతడి సోదరుడు. ఇతడు మేరువు కూతురు నియతిని వివాహమాడతాడు. వీరి కొడుకు మృకండుడు. ధాత, విధాతలు స్వర్గంలో స్త్రీరూపాల్ని ధరించి ఉత్తంకుడు చూడటానికి అనుమతిస్తారు. - భార./విష్ణు.

విధిసారుడు : రాజు. క్షేత్రజ్ఞుడి కొడుకు. ఇతడి కొడుకు అజాతశత్రువు. - భాగ.

విధువు/విధుడు : చంద్రుడి పేరు.

విధృతుడు : ఖగణుడి కొడుకు. హిరణ్యనాభుడి తండ్రి. రాజు. - భాగ.

వినత : ధరణీదక్షుల కూతురు. కశ్యప ప్రజాపతి భార్య. కద్రువ ఈమె సవతి. తన సవతికి సంతానం కలుగుతున్నా తనకు కలగలేదనే దుగ్ధతో ఈమె అండాన్ని పగలగొడుతుంది. కిందిభాగం లేని బాలుడు బైటకువచ్చి ఈమె తొందరపాటుకు కోపించి వెయ్యేళ్ళు సవతికి దాసిగా ఉండమని శపిస్తాడు. ఇతడే అనూరుడు. ఈమె రెండో కొడుకు గరుత్మంతుడు. శాపకారణంగా ఈమె కద్రువకు దాసి అవుతుంది. గరుత్మంతు డీమెను దాసీత్వంనుంచి తప్పిస్తాడు. - భార.

వినతాశ్వుడు : ఇలుడి కొడుకు. - వాయు.

వినతుడు : సీతను వెదకడానికి సుగ్రీవుడు తూర్పుకు పంపిన వానరుడు. - రామా.

వినది : పురాణ ప్రసిద్ధమైన భారతదేశపు నది. - భార.

వినాయక చతుర్థి : హిందువుల ముఖ్యమైన పండగల్లో ఒకటి. ఇది గణపతి జన్మదినం. ఈ రోజు చంద్రుణ్ని చూసినవారు అవమానం పాలౌతారు. నీలాపనిందలకు గురౌతారు. ఈరోజు భక్తులు సమర్పించిన 'మోదకాలు' స్వీకరించి నడవలేక పడిపోయిన గణపతి పొట్ట పగులుతుంది. దాన్నిచూసి చంద్రుడు నవ్వుతాడు. గణపతి కోపించి ఈరోజు నిన్నెవ్వరూ చూడకుందురుగాక అని శపిస్తాడు. - బ్ర.వై.

వినాయకుడు : 1. గణపతి. 2. ఒక గణదేవత. - భార.

వినశనం : 1. ఒక తీర్థం. సరస్వతి అదృశ్యంగా ఇక్కడ నివసిస్తుంటుంది. - భార. 2. పవిత్ర తీర్థం. దీన్ని చూసినవారికి వాజపేయయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

విపశ్చిత్తు : 1. స్వారోచిషమనువు కాలంలో ఇంద్రుడి పేరు. 2. పీవరి భర్త. భార్యకు చేసిన పాపపు పనులవల్ల నరకానికి వెళ్తాడు. - మార్క.

విపాఠుడు : కర్ణుడి సోదరుడు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

విపాప్మ : విశ్వదేవుడు. - భార.

విపాఠ : ఒక బాణం. చాలా శక్తిమంతమైనది. - భార.

విపాశ : పురాణ ప్రసిద్ధమైనది. పంజాబ్ లోనిది. వశిష్ఠుణ్ణి ఆత్మహత్యాప్రయత్నం నుంచి రక్షిస్తుంది. అప్పట్నుంచి దీని పేరు విపాశ. బహి, హీకువులనే పిశాచా లందులో నివసిస్తున్నాయి. - భార.

విపులుడు : 1. బలభద్ర రాముడి సోదరుడు. రోహిణీ వసుదేవు లితడి తల్లిదండ్రులు. - భార. 2. బ్రాహ్మణుడు. దేవశర్మ అనే ముని శిష్యుడు. దేవశర్మ భార్య రుచిని ఇంద్రుడు కామిస్తాడు. దేవశర్మ భార్యను విపులుణ్ణి కాపలా పెట్టి యాగానికి వెళ్తాడు. విపులు డీమె శరీరంలో ప్రవేశించి రక్షిస్తూ ఇంద్రుణ్ణి నిందించి పంపిస్తాడు. గురు వితణ్ణి మెచ్చుకుంటాడు. తర్వాత ఇత డడవికి వెళ్తూ జూదమాడేవారిని చూసి "ఓడిన వారికి విపులుడి గతే పడుతుంది" అనే వారి మాటలు విని గురువు దగ్గరకు వచ్చి గురు భార్యాశరీరంలో ప్రవేశించడం మొదలైన విషయాలన్నీ చెప్పి ఆ జూదమాడే వారెవరని అడుగుతాడు. దేవశర్మ వారు రాత్రి, పగలు అనీ, ఎంత రహస్యాన్నైనా చూస్తారని చెప్తాడు. 3. ముని. ఇతడి కొడుకులు సుకృతుడు, తుంబురుడు. - మార్క.

విపృథుడు : వృష్ణి వంశపురాజు. ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. ధర్మరాజు సభలోని వాడు. - భార.

విప్రచిత్తి : దనువు, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. శంబరాదులు ఇతడి సోదరులు. హిరణ్యకశిపుడి సోదరి సింహిక ఇతడి భార్య. శల్యుడు, నభుడు, వాతాపి, ఇల్వలుడు, అంధకుడు, నరకుడు, స్వర్భానుడు, దంభుడు ఇతడి కొడుకులు. కూతురు మాహిష్మతి. - విష్ణు./శివ./వరా. ఇతడే జరాసంధుడుగా పుడతాడు. - భార. ఇంద్రు డితణ్ణి సంహరిస్తాడు. - భార.

విప్రుడు : ధ్రువుడి వంశంలోని రాజు-సుచ్ఛాయ, శిష్టుల కొడుకు. - విష్ణు.

విభండకుడు : చూ. విభాండకుడు.

విభాండకుడు/విభండకుడు : కశ్యపుడి కొడుకు. ఊర్వశిని చూసేసరికి రేతః పతన మౌతుంది. అది నీటిలో పడుతుంది, వాటినో మృగం తాగుతుంది. దానికో మనిషి పుడతాడు. అతడే ఋష్యశృంగుడు. ఇతడు వేశ్యలతోబాటు అంగదేశానికి వెళ్లి అక్కడి కరువును నిర్మూలించి, భార్యతో ఆశ్రమానికి తిరిగి వస్తాడు. - భార.

విభావరి : బ్రహ్మ మానసపుత్రి. నిశకు సంకేతం. బ్రహ్మ ఆజ్ఞ ప్రకారం 'ఉమ' శరీరంలోకి ప్రవేశిస్తుంది. అప్పట్నుంచి ఉమ నల్లగా మారుతుంది. - మత్స్య.

విభావసి : మందారుడనే విద్యాధరుడి కూతురు. స్వరోచికి మృగ, పక్షిజాతుల భాషలు తెలుసుకొనే విద్యను ఒకటి ఇచ్చి అతణ్ణి వివాహమాడుతుంది.

విభావసుడు : 1. బ్రాహ్మణుడు. పిత్రార్జితాన్ని పంచియిమ్మని తమ్ముడు సుప్రతీకు డడుగుతాడు. ఇతడు కోపించి ఏనుగుగా మారమని

శపిస్తాడు. తమ్ముడుకూడా ఇతణ్ని తాబేలుగా మారమని శపిస్తాడు. గరుత్మంతుడు వీరిద్దర్నీ భుజిస్తాడు. - భార. 2. ముని. ధర్మరాజుని గౌరవిస్తాడు. - భార. 3. దనువు, కశ్యపుల కొడుకు. ఇంద్ర, వృత్రాసురయుద్ధంలో పాల్గొంటాడు. - భాగ.

విభిందుడు : రాజు. మేధాతిథికి నలభైఎనిమిదివేల గోవుల్ని దానం చేస్తాడు. - ఋగ్వేదం.

విభీషణుడు : 1. రావణుడి సోదరుడు. మాలిని, విశ్రవసుల కొడుకు. తపస్సుచేసి సిరిమంతుడుగా బతికేట్టు వరాన్ని పొందుతాడు. భార్య సరళ. - ఉ.రా. రావణుడికి రాముడితో యుద్ధం వద్దని, సీతను తిరిగి ఇవ్వమని చెప్తాడు. రావణుడితణ్ని వెళ్ళగొడతాడు. విభీషణుడు రాముడి దగ్గరికి వెళ్ళి రావణుడి సైనిక రహస్యాలన్నీ చెప్తాడు. చివరకు లంకకు రాజౌతాడు. కైకసీ, విశ్రవసోబ్రహ్మల కొడుకు. - వా.రామా. 2. స్కందుడి అనుచరుడు. - భార.

విభుడు : స్వారోచిషమనువు కాలంలో వేదశిరుడనే బ్రాహ్మణుడి కూతురు తుషితకు విభుడనే పేరుతో విష్ణువే పుడతాడు. అతడు 'కౌమారిక బ్రహ్మచారి' అవుతూ వ్రతం చేస్తాడు. - భాగ.

విభువు : ప్రత్యూషుడనే వసువు కొడుకు. - మత్స్య.

విభూతి : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

విభూరసి : అద్భుతుడనే అగ్ని కొడుకు. - భార.

విభ్రాజరాజుడు : శుకుడి కూతురి మామ. - దే.భా.

విభ్రాజుడు : యయాతివంశంవాడు. కృతి కొడుకు. అణుహుడి తండ్రి. - భాగ.

విభ్వుడు : సుధన్వుడి కొడుకు. - ఋగ్వేదం.

విమదుడు : నిజాయితీగల రాజు. కమద్యు అనే రాకుమారి తన స్వయంవరంలో ఇతణ్నే వరిస్తుంది. మిగిలిన వాళ్ళు భరించలేక ఇతడిమీదకు యుద్ధానికి వస్తారు. ఇతడు అశ్వినీదేవతలను ప్రార్థించి వారినుంచి రక్షణను పొందుతాడు. - ఋగ్వేదం.

విమర్దుడు : రాజు. సురాష్ట్రుణ్ని ఓడించి అతడిరాజ్యం ఆక్రమించుకుంటాడు.-మార్క.

విమల : సురభికూతురు రోహిణికి జన్మించిన సంతానం. - భార.

విమల తీర్థం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే పాపరహితులై ఇంద్రలోకానికి వెళ్తారు. - భార.

విమల పిండకం : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

విమలాశోకతీర్థం : పుణ్యస్థలం. ఇక్కడోరాత్రి గడిపితే స్వర్గప్రాప్తి కలుగుతుంది. - భార.

విమలుడు : 1. రాజు. సుద్యుమ్నుడి కొడుకు. - భాగ. 2. రత్నాతటమనే పట్టణపు రాజు. శ్రీరాముడు అశ్వమేధయాగం చేసేటప్పుడు శత్రుఘ్నుడికి సహాయం చేస్తాడు. - పద్మ.

విమలోదకం : ఒకసారి బ్రహ్మ హిమాలయాల మీదో యాగం చేస్తాడు. దీనికి సరస్వతికూడా వస్తుంది. అప్పుడామెకు విమలోదకమనే పేరు వస్తుంది. - భార.

విముఖుడు : ప్రాచీన ఋషి. ఇంద్రసభలోనివాడు. - భార.

విముచుడు : దక్షిణ భారతదేశపు ఋషి. - భార.

విమోచనం : కురుక్షేత్ర సమీపంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసి శాంతంగా జీవిస్తుంటే లంచం తీసుకోవడంవల్ల వచ్చిన పాపం పోతుంది. - భార.

వియతి : నహుషుడి కొడుకు. - భాగ.

వియుముడు : శతశృంగుడి ముగ్గురి కొడుకుల్లో ఒకడు. యుద్ధంలో సుదేవుణ్ని సంహరించి

తానుకూడా మరణిస్తారు. - భార.

విరజ : గోలోకపు స్త్రీ. ఈమె కొడుకులే సప్తసముద్రా లయ్యారు. ఈమె కృష్ణుణ్ని ప్రేమిస్తుంది. కానీ రాధకు భయపడి నదీరూపం దాలుస్తుంది. కృష్ణుడివల్ల ఈమెకు ఏడుగురు కొడుకులు పుడతారు. కొడుకుల అల్లరి తీర్చి వచ్చేలోపే కృష్ణుడు మాయమౌతాడు. ఆ కోపంతో కొడుకులను నదులుగా మారమని శపిస్తుంది. సుదాముణ్ని కూడా రాక్షసుడుగా పుట్టమని శపిస్తుంది. ఇతడే శంఖచూడుడుగా పుడతాడు. - బ్ర.వై.

విరజం : ద్వారకలోని శిఖరం/గోపురం. శ్రీకృష్ణుడు ఒంటరిగా ఉండాలనుకున్నప్పుడు ఇక్కడకు వస్తుండేవాడు. - భార.

విరజుడు : 1. కద్రువ కొడుకు. - భార. 2. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భార. 3. గంగ కొడుకు. - భాగ. 4. జాతుకర్ణి శిష్యుడు. ఋగ్వేదభాగాన్ని ఉపదేశం పొందాడు. - భాగ. 5. విష్ణుమానసపుత్రుడు. నీతిశాస్త్రాన్ని అమలు పరచడానికి విష్ణు వితణ్ని భూలోకానికి వెళ్ళమంటాడు. కానీ ఇత డంగీకరించడు. ఇతడి కొడుకు కర్దముడు/కీర్తిమంతుడు. - భార. 6. కవి ఎనిమిదిమంది కొడుకుల్లో ఒకడు. - భార. 7. కురువంశపురాజు. అవీక్షిత్తు కొడుకు. - భార.

విరసం : కశ్యపుడి వంశంలోని సర్పం. - భార.

విరాజ : పశువులకాపరిగా ఉన్న ఒక స్త్రీ. రాధ కన్నుగప్పి శ్రీకృష్ణు డీమెతో విహరిస్తుంటాడు. ఒక చెలికత్తె రాధ కీసంగతి చెప్తుంది. ఆమె వీరున్నచోటుకు వస్తుంది. కృష్ణు డదృశ్యమౌతాడు. ఈమె భయంతో కరిగినీరై నదిగా మారుతుంది. - దే.భా.

విరాటనగరం : మత్స్యదేశానికి ముఖ్యపట్టణం. త్రిగర్తులు, కౌరవులు దీనిపై దాడిచేస్తారు. - భార.

విరాటం : మత్స్యదేశం. దీని పాలకుడు విరాటుడు. చూ. విరాటుడు.

విరాటుడు : 1. చూ. ధర్మపక్షులు. 2. మత్స్యదేశపు రాజు. భార్య సుదేష్ణ. ఉత్తరుడు, శంఖుడు కొడుకులు. ఉత్తర కూతురు. ఇతడి దగ్గరే పాండవు లజ్ఞాతవాసాన్ని గడిపారు. ఈ విషయం విరాటుడికి తెలీదు. గోగ్రహణమప్పుడు కౌరవులతో యుద్ధంచేసి ఓడిపోతాడు. కంకుణ్ని కొట్టి తర్వాత వాళ్ళు పాండవులని తెలిసి పశ్చాత్తాపపడతాడు. తన కూతుర్ని అభిమన్యుడికిచ్చి వివాహం చేస్తాడు. యుద్ధంలో ద్రోణు డితణ్ని సంహరిస్తాడు. - భార.

విరాట్టు : 1. ప్రియవ్రతుడి కూతురి కొడుకు. తండ్రి కర్దముడు. - అగ్ని. 2. బ్రహ్మ మొదటి అవతారాన్ని విరాట్పురుషుడంటారు.

విరాధుడు : 1. రాక్షసుడు. ఇతడు తుంబురుడనే గంధర్వుడు. కుబేరుడి శాపంవల్ల ఇలా పుట్టాడు. దండకారణ్యంలో ఉండేవాడు. రామలక్ష్మణు లితణ్ని వధిస్తారు. దానితో శాపవిమోచన మౌతుంది. శరభంగుడనే మునిదగ్గరికి వెళ్ళమని రామలక్ష్మణులకు చెప్పి వెళ్తాడు. - రామా. 2. జయుడి కొడుకు. ఇతడి తల్లి శతహ్రద. - రామా.

విరావం : ఒక గుర్రం. దీనితోటి గుర్రం సురావం. ఇవి ఇల్వలుడు అగస్త్యుడి కిచ్చిన గుర్రాలు. - భార.

విరూపకుడు : రాక్షసుడు. ఇతడు ఒకానొకప్పుడు ప్రపంచాన్నంతా పరిపాలించాడు. - భార.

విరూపాక్షుడు : 1. అష్టదిగ్గజాల్లో ఒకటి. చూ. అష్టదిగ్గజాలు. 2. దనువు, కశ్యపుల కొడుకు. ఇతడే చిత్రవర్మగా జన్మించాడు. - భార. 3. నరకాసురుడి అనుచరుడు. లోహిత గంగాతీరంలో మరణించాడు. - భార. 4. రాక్షసుడు. ఘటోత్కచుడి స్నేహితుడు. -

భార. 5. రాజధర్ముడి స్నేహితుడు. - భార. 6. ఏకాదశ రుద్రులలో ఒకరు. 7. మాల్యవంతుడి కొడుకు. రావణుడి పక్షాన పోరాడి సుగ్రీవుడి చేతిలో మరణిస్తాడు. - రామా. 8. మధువ్రజ పురంలోని రాక్షసుడు. నాడీజంఘుడనే బకానికి స్నేహితుడు. ఈ బకం ఓ బ్రాహ్మణుణ్ని ఇతడి దగ్గరకు ధనంకోసం పంపిస్తుంది. బ్రాహ్మణుడు దుర్మార్గుడని తెలిసినా స్నేహితుడి మాటమీద అతడికి ధనమిచ్చి పంపిస్తాడు. ఆ బ్రాహ్మణుడే నాడీజంఘుణ్ని వధించాడని తెలుసుకొని అతణ్ని వధించమని రాక్షసుల నాజ్ఞాపించి నాడీజంఘుడికి అగ్నిసంస్కారాలు చేస్తాడు. కానీ బ్రహ్మ దయవల్ల నాడీజంఘుడు తిరిగి బతుకుతాడు. - భార.

విరూపాశ్వుడు : ఒకరాజు. ఇతడెప్పుడూ మాంసం తినలేదు. - భార.

విరూపుడు : 1. అంబరీషుడి కొడుకు. ఇతడి కొడుకు. వృషదశ్వుడు. 2. క్రోధం విరూపుడని పేరుపెట్టుకొని ఇక్ష్వాకువుతో సంభాషిస్తుంది. 3. రాక్షసుడు. శ్రీకృష్ణు డితణ్ని వధిస్తాడు. - భార. 4. అంగిరసుడి ఎనిమిదిమంది కొడుకుల్లో ఒకరు. వీళ్ళనే వారుణులు లేక ఆగ్నేయులు అనేవాళ్ళు. - భార.

విరోచన : 1. సుబ్రహ్మణ్యస్వామి పరిచారిక. - భార. 2. ప్రహ్లాదుడి కూతురు. భర్త త్వష్ట. కొడుకు విరజుడు. - భాగ.

విరోచనుడు : 1. రాక్షసుడు. ప్రహ్లాదుడి కొడుకు. బలి తండ్రి. తల్లి ధృతి. సుధన్వ, విరోచనలలో ఎవరు గొప్ప అనే వివాదంవచ్చి ప్రహ్లాదుడి దగ్గరికి వెళ్తారు. ప్రహ్లాదుడు సుధన్వుడే గొప్ప అని చెప్తాడు. తారకాసురుడితో జరిగిన యుద్ధంలో ఇంద్రుడిచేతిలో ఇతడు మరణిస్తాడు. - బ్రహ్మ. విష్ణువు స్త్రీరూపంలో ఇతణ్ని సంహరిస్తాడు. - గణేశపురాణం. దేవి, విశాలాక్షి ఇతడి భార్యలు. - బ్రహ్మ.పు. 2. దుర్జయుడనే రాజు మంత్రి. రాజుతో వేటకెళ్ళి గౌరముఖుడి ఆశ్రమానికి వెళ్తాడు. ముని ఆతిథ్యానికి కారణమైన మణి నిమ్మని అడుగుతాడు. 3. ధృతరాష్ట్రుడి కొడుకు. ఇతణ్నే దుర్విరోచనుడనీ అంటారు. - భార.

విరోహణం : తక్షక వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

విలాసుడు : ఋషి. భాసుడి స్నేహితుడు. పశ్చిమతటంలో తపస్సు చేశారు. విలాస, భాసులు తపస్సువల్లే స్వర్గాన్ని పొందారు. - యోగవాసిష్ఠం.

విలోమతనయుడు : యదువంశంవాడు. కుకురుడి పౌత్రుడైన వృష్ణి కొడుకు.

విలోముడు : రాజు. వహ్ని కొడుకు. - భాగ. కపోతరోముడి కొడుకు. - విష్ణు.

విలోహితం : ఒక నరకం.

విలోహితుడు : రాక్షసుడు. కశ్యపుడి కొడుకు. ఇతడికి మూడు తలలు, మూడు కాళ్ళు, మూడు చేతులు ఉన్నాయి. - వాయు.

వివర్తవాదం : శంకరుడి సిద్ధాంతం. ఇంద్రియగోచరమైన ప్రపంచం మాయ కాబట్టి మార్పుకూడా మాయేనని ఈ సిద్ధాంతం చెబుతుంది.

వివర్ధనుడు : రాజు. ధర్మరాజు సభలోనివాడు. - భార.

వివస్వానుడు : 1. మొదటగా యజ్ఞంచేసిన మానవుడు. మనువు, యముల తండ్రి. - ఋగ్వేదం. 2. సూర్యుడు. చంద్రుడి శాపంవల్ల మృతిచెంది కశ్యపుడి ఆశీస్సులవల్ల తిరిగి బతికాడు కాబట్టి మార్తాండుడనే పేరొచ్చింది. భార్య సంజ్ఞ. వైవస్వతమనువు, యముడు, యమి సంతానం. - భార. 3. రాక్షసుడు. గరుడుడి చేతిలో మరణిస్తాడు. - భార. 4. విశ్వదేవుడు. - భార.

వివహం : వేగంగా వీచే ఒక గాలి. ప్రళయ కాలంలో ఇది వినాశనాన్ని సృష్టిస్తుంది. - భార.

వివాహం : పూర్వం వివాహాన్ని పవిత్ర క్రతు

వుగా భావించేవారు. తండ్రికాని, గురువుకాని విద్య ముగిసిన తర్వాత 'సమావర్తనం' చేస్తారు. దీంతో బ్రహ్మచర్యం ముగిసి వివాహార్హత లభిస్తుంది. బ్రాహ్మ, ఆర్ష, ప్రాజాపత్య, దైవ, గాంధర్వ, అసుర, రాక్షస, పైశాచ భేదాలతో వివాహం ఎనిమిది రకాలు.

వివిక్తుడు : కుశద్వీపపు రాజు. హిరణ్యరేతసుడి కొడుకు. - భాగ.

వివిత్సుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

వివిదుడు : రాక్షసుడు. కంసుడి అనుచరుడు. - భాగ.

వివింధ్యుడు : రాక్షసుడు. రుక్మిణి కొడుకు చారుదేష్ణుడితో పోరాడి మరణిస్తాడు. - భార.

వివింశతి : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. ద్వైతవనంలో గంధర్వు లితణ్ని బంధిస్తారు. అర్జునుడితణ్ని ఓడిస్తాడు. భీముడితణ్ని వధిస్తాడు. - భార. 2. చాక్షుషుడి కొడుకు. ఇతడి కొడుకు రంభుడు. - భాగ.

వివింశుడు : వింశుడి కొడుకు. ఇతడికి పది/పదిహేనుమంది కొడుకులు. పెద్దవాడు ఖనీనేత్రుడు. - భార.

విశదుడు : రాజు. జయద్రథుడి కొడుకు. సేనజిత్తు తండ్రి. - భాగ.

విశల్యకరణి : ఒక ఔషధం. ఇంద్రజిత్తు రామలక్ష్మణులను కొట్టగా సుగ్రీవుడు ఈ ఔషధంతోనే వారిని బాగుచేస్తాడు. ఇది వృషభాద్రిమీద ఉంటుంది. - భార.

విశాఖయూపం : ఒక పవిత్రస్థలం. ఇంద్రవరుణాదులు తపస్సు చేసినందువల్ల ఇది పవిత్రమయింది.

విశాఖయూపుడు : కర్కి దగ్గర ధర్మాలు నేర్చుకున్నవాడు.

విశాఖ రూపుడు : ప్రద్యోతనుడనే రాజు కొడుకు. ఇతడి తర్వాత ఇతడి కొడుకు నందివర్ధనుడు రాజ్యం పరిపాలిస్తాడు. - భాగ.

విశాఖుడు : 1. స్కందదేవుడి సోదరుడు. ఒకసారి పార్వతి, శివుడు, అగ్ని, గంగలు ఒకేసారి స్కందదేవుడు తమ దగ్గరకు రావాలని కోరుకుంటారు. వీరి కోరికను గ్రహించి ఇతడు నాలుగురూపాలుగా మారి (స్కందుడు, విశాఖుడు, శాఖుడు, నైగమేయుడు) ఒకేసారి వారి దగ్గరకు వెళ్తాడు. - భార. 2. ఇంద్రుడు కుమారస్వామితో పోరాడి అతడిపై వజ్రాయుధం వేస్తాడు. అది కుమారస్వామిని తాకుతుంది. అప్పుడే విశాఖుడు పుడతాడు. - భార.

విశాల : 1. విశాలరాజు కూతురు. ఈమె భర్త కరంధముడి కొడుకు అవీక్షిత్తు. కొడుకు మరుత్తు. పూర్వజన్మలో ఈమె భామిని. వైశాలిని అనీ పిలుస్తారు. - మార్క. 2. అజమీఢుడి భార్య. - భార. 3. గయలో గయుడనే రాజు యుద్ధంచేసినప్పుడు సరస్వతి విశాల అనే పేరుతో ఈ యజ్ఞానికి వచ్చింది. 4. మహావీర్యుడి కొడుకు భీముడి భార్య. వీరికి త్రయ్యారుణి, పుష్కరి, కపులు పుడతారు. - వాయు.

విశాలకుడు : 1. యక్షుడు. కుబేరుడి సభలోని వాడు. - భార. 2. రాజు. కూతురు భద్ర. ఈమె భర్త వసుదేవుడు. వివాహం తర్వాతే శిశుపాలు డీమెను ఎత్తుకుపోతాడు. - భార.

విశాలపురం : విశాల రాజ్యపు రాజధాని.

విశాలపురి : గంగానది తీరంలోని పుణ్యస్థలం. ఇది బదరీవనంలో ఉంది. నరనారాయణుల ఆశ్రమం ఇక్కడే ఉంది. దీన్ని విశాలరాజు నిర్మించాడు. చూ. విశాల.

విశాలం : గిరివ్రజంనుండి మిథిలానగరానికి పోయేమార్గంలో ఉండే దేశం.

విశాలాక్షి : 1. కాశీవిశ్వేశ్వరుడి భార్య. 2. స్కందుడి అనుచరి. - భార.

విశాలాక్షుడు : 1. ధృతరాష్ట్రుడి కొడుకు. 2.

విరాటుడి సోదరుడు ఇతణ్ణే మదిరాక్షుడనీ అంటారు - భార 3 గరుడుడి కొడుకు - భార 4 మిథిల రాజు ధర్మరాజు రాజసూయానికి వస్తాడు - భార 5 విరూపాక్షుడే ఈ నామంతో పుట్టి నీతిశాస్త్రాన్ని పదివేల అధ్యాయాలకు కుదిస్తాడు - భార

విశాలుడు : అలంబుస ఇక్ష్వాకుల కొడుకు ఇతడు విశాలానగరాన్ని నిర్మిస్తాడు కొడుకు హేమచంద్రుడు ఇక్కడే అహల్య రాయిగా పడి ఉంది - రామా అలంబుస తృణబిందుల కొడుకు వైశాలి అనే నగరాన్ని నిర్మించి పాలించాడు కొడుకు హేమచంద్రుడు - విష్ణు/భార విశాలదేశపు రాజు ఎంతకూ కొడుకులు పుట్టకపోవడంతో బ్రాహ్మణుల సలహా మీద గయలో పిండప్రదానంచేసి పితరులను నరకంనుంచి తప్పిస్తాడు - వరా

విశాల్య : 1 పురాణ ప్రసిద్ధమైన నది వరుణసభలో ఉంటుంది దీంట్లో స్నానం చేస్తే అగ్నిష్టోమయజ్ఞం చేసిన ఫలితం వస్తుంది - భార 2 ఔషధం శరీరంలో ఇరుక్కున్న బాణపు మొనల్ని తియ్యడానికి దీన్ని ఉపయోగిస్తారు - భార

విశిఖుడు పక్షిరాజు శుకి గరుడుల కొడుకు - బ్రహ్మా

విశిరుడు స్కందుడి అనుచరుడు - భార

విశుండి కశ్యపుడి వంశంలో జన్మించిన సర్పం - భార

విశోకుడు 1 భీముడి సారథి భగదత్తుడు ఇతణ్ణే స్పృహతప్పేట్లు చేస్తాడు - భార 2 కేకయ రాజకుమారుడు భారతయుద్ధంలో కర్ణుడితణ్ణే సంహరిస్తాడు - భార 3 త్రివక్ర కృష్ణుల కొడుకు యాదవ రాజకుమారుడు నారదుడి శిష్యుడు సాత్వతతంత్ర మనేది ఇతడి రచన - భాగ

విశ్రవసుడు : రావణుడి తండ్రి హవిర్భుక్కు పులస్త్యుల కొడుకు ఇలబిలవల్ల ఇతడికి వైశ్రవణుడు కుబేరుడు కైకసివల్ల రావణాదులు పుడతారు - భార పులస్త్యుడి కొడుకైన వైశ్రవణుడు బ్రహ్మను గురించి తపస్సు చెయ్యడంతో పులస్త్యుడికి కోపంవచ్చి తన శరీరంలో విశ్రవసుణ్ణే సృష్టించి వైశ్రవణుడికి అపకారం చెయ్యమంటాడు ఇది ఆ వైశ్రవణుడికి (కుబేరుడికి) తెలిసి విశ్రవసు దగ్గరకు వచ్చి శరణువేడి పుష్పోత్కట మాలిని పాక అనే స్త్రీలనిస్తాడు ఇతడికి పుష్పోత్కటవల్ల రావణ కుంభకర్ణులు మాలినివల్ల విభీషణుడు పాకవల్ల ఖరుడు శూర్పణఖ పుడతారు - భార

విశ్రవాశ్రమం : ఆనర్త దేశ సమీపాన ఉన్న పుణ్యస్థలం కుబేరు డిక్కడే జన్మించాడు - భార

విశ్వ : దక్షుడి కూతురు ధర్ముడి భార్య విశ్వదేవతల తల్లి - మత్స్య

విశ్వకర్మ 1 వస్తువు అనే వసువుకి అంగిరసకు పుట్టినవాడు ఇతడికి ఆకృతిద్వారా చాక్షుడనే మనువు పుడతాడు - భాగ 2 ప్రజాపతి ప్రియవ్రతుడి భార్య బర్హిష్మతి ఇతడి కూతురు - భాగ 3 దేవశిల్పి ప్రభాసుడనే వసువు కొడుకు భార్య ప్రహ్లాది సూర్యుడి భార్య సంజ్ఞ విశ్వకర్మ కూతురు నలుడనే వానరుడితడి కొడుకు విశ్వరూపుడనే ఇంకో కొడుకున్నాడు ఘృతాచి విశ్వకర్మలు పరస్పరం శాపాలు పెట్టుకొని భూలోకంలో పుట్టి కంసరుల వడ్రంగుల స్వర్ణకారుల జన్మలకు కారకు లౌతారు - బ్రవై

విశ్వకుడు : ఋగ్వేదకాలపు ఋషి ఇతడి కొడుకు విష్ణాపుడు తప్పిపోతాడు కానీ అశ్వినీదేవతలను ప్రార్థించి కొడుకును వెదికించుకుంటాడు - ఋగ్వేదం

విశ్వకృత్తు : విశ్వదేవుడు - భార

విశ్వగంధుడు : అనేనసుడి కొడుకైన పృథుడి

కొడుకు ఇతడి కొడుకు చంద్రుడు - భాగ

విశ్వజిత్తు 1 అంగ వంశపురాజు జయద్రథుడి కొడుకు - అగ్ని 2 యయాతి వంశపురాజు సువ్రతుడి కొడుకు రిపుంజయుడి తండ్రి - భాగ 3 బృహస్పతి మూడోకొడుకు విశ్వప్రాణుల అన్నిటిగురించి ఇతడికి తెలుసు అందుకే ఇతణ్ణి విశ్వజిత్తు అంటారు - భార 4 రాక్షసుడు ప్రపంచాన్ని పరిపాలించాడు - భార

విశ్వదంష్ట్రుడు రాక్షసుడు ఇతడు ప్రపంచాన్ని పరిపాలించాడు - భార

విశ్వదేవులు ఒక దేవగణం విశ్వ ధర్మదేవుల సంతానం - విష్ణు

విశ్వపతి • మనువనే అగ్ని రెండో కొడుకు - భార

విశ్వభుక్కు 1 భూమిమీద పాండవులుగా జన్మించిన పంచేంద్రులలో ఒకరు - భార 2 బృహస్పతి నాలుగో కొడుకు మానవుల జీవుల ఆహారం జీర్ణం కావడానికి కారణం ఇతడే ఈ అగ్ని భార్య గోమతి అనే నది - భార

విశ్వరంధి • సూర్యవంశపు రాజైన పృథువు కొడుకు చంద్రుడి తండ్రి - దేభా

విశ్వరుచి గంధర్వరాజు - భార

విశ్వరూప దక్షుడి భార్య వీరి కూతురు దక్షవ్రత - వాయు

విశ్వరూపుడు • 1 విశ్వకర్మ కొడుకు సూర్యుడి కూతురు విష్టి ఇతడి భార్య గండాదు ఇతడి కొడుకులు హర్షణ కూతురు ప్రమతి అనే కొడుక్కూడా ఉన్నాడు - బ్రహ్మ 2 రాక్షస స్త్రీ రచన కొడుకు దేవత ఇతణ్ణి తమ పురోహితుడుగా తెప్పించుకొని రాక్షస బాధల్నుంచి తప్పించుకుంటారు - భాగ 3 త్వష్ట్ర ప్రజాపతి కొడుకు ఇతణ్ణే త్రిశిరుడనీ అంటారు ఇంద్రుడు ఇతడి శిరస్సులు ఖండిస్తాడు

ఒకటి కపింజల పక్షి అవుతుంది రెండు తిత్తిరిపిట్ట లౌతాయి

విశ్వవేది శౌరి అనే రాజు మంత్రి రాజు సోదరుడి మీదకు దుష్టగ్రహాన్ని పంపి దానికి తానే బలి అవుతాడు - మార్క

విశ్వశంభువు ఒక అగ్ని నీటిలో ఉంటుంది - ఋగ్వేదం

విశ్వసఖుడు వృషితాశ్వుడి కొడుకు ఇతడి కొడుకు హిరణ్యానాభుడు - రఘు

విశ్వసహుడు మూలకుడి కొడుకు ఇతడి కొడుకు ఖట్వాంగుడు - భాగ

విశ్వసాహ్వుడు మహస్వంతుడి కొడుకు ఇతడి కొడుకు మహాలుడు - భాగ

విశ్వాచి దేవకన్య అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటుంది కుబేరుడి సభలో ఉంటుంది - భార

విశ్వానరుడు రాజు సంతానం లేక బాధ పడ్డాడు భార్య శుచిష్మతి శివానుగ్రహంవల్ల గృహపతి అనే కొడుకు పుట్టాడు ఇతడికి మూడేళ్ళే ఆయుర్దాయం ఉంది ఈ మూడేళ్ళలో వేదమంతా నేర్చుకొని పూర్ణాయుర్దాయాన్ని శివుడినుంచి వరంగా పొందాడు - స్కాంద

విశ్వామిత్ర వైడూర్య పర్వతంనుంచి ఉత్పన్నమయ్యే నది

విశ్వామిత్రం కురుక్షేత్ర సమీపంలోని పుణ్య స్థలం ఇక్కడ స్నానం చేస్తే బ్రాహ్మణుల స్థాయి వస్తుంది - భార

విశ్వామిత్రాశ్రమం . కౌశికీనదితీరంలో ఉన్న పుణ్యస్థలం విశ్వామిత్రుడి ఆశ్రమం ఇక్కడే ఉంది - భార

విశ్వామిత్రుడు గాధికొడుకు ఋచీకుడిచ్చిన ఫలాలను తినడంలో గాధి భార్య సత్యవతులు చేసిన పొరపాటువల్ల ఇతడు క్షత్రియుడైనా బ్రాహ్మణస్వభావం కలవాడయ్యాడు ఇతడు కృశాశ్వుడి దగ్గర అస్త్రవిద్య నవ్యసించాడు

ఇతడి ఆశ్రమంపేరు సిద్ధాశ్రమం. వశిష్ఠుడు తన హోమధేనువును తన కివ్వలేదని ఇతడికి కోపం. - భార. మేనకావిశ్వామిత్రుల కూతురు శకుంతల. మాధవీ విశ్వామిత్రుల కొడుకు అష్టకుడు. - భార. ఆకలికి తాళలేక కుక్కమాంసం తింటాడు. త్రిశంకువును బొందితో స్వర్గానికి పంపితే నిరాకరించారని తాను వేరే స్వర్గాన్ని నిర్మించబోయి ఇంద్రుడి ప్రార్థన విని ఆపేస్తాడు. - రామా. హరిశ్చంద్రుణ్ణి నానాకష్టాలు పెడతాడు. హరిశ్చంద్రుడి భార్య చంద్రమతిని నగరంనుంచి పొమ్మని కసురుతుంటే విశ్వులనే దేవతలు 'ఇతడెంత నిర్దయుడు' అనుకుంటారు. వాళ్ళను భూలోకంలో పుట్టమని శపిస్తాడు. వారే ఉపపాండవులు. - మార్క. రంభను రాయిగా మారమని శపిస్తాడు. రామలక్ష్మణులకు ధనుర్విద్య నుపదేశిస్తాడు. రామలక్ష్మణులను మిథిలకు తీసుకొనివెళ్ళి జనకుడికి పరిచయం చేసి రాముడిచేత శివచాపం ఎక్కుపెట్టిస్తాడు. సీతారాముల వివాహం చేయిస్తాడు. - రామా.

విశ్వాయువు : విశ్వదేవుడు. - భార.

విశ్వావసుడు : 1. గంధర్వుడు. దేవహూతిని చూసి విమోహితుడై ఆ పాపంవల్ల స్థానం తప్పి కిందపడ్డాడు. - భాగ. 2. గంధర్వరాజు. ఇతడికీ మేనకకూ ప్రమద్వర పుట్టింది. ఇతడి వీణ బృహతి. - భార.

విశ్వావసువు : జమదగ్ని కొడుకు. తల్లి వ్యభిచరించింది కాబట్టి వధించమని తండ్రి ఆజ్ఞాపిస్తాడు. ఇతడు నిరాకరిస్తాడు. తండ్రి శపిస్తాడు. పరశురాముడివల్ల శాపవిముక్తుడౌతాడు. - భార.

విశ్వుడు : రాజు. మయూరుడనే రాక్షసాంశతో జన్మించాడు. - భార.

విశ్వేదేవతలు : శ్రాద్ధకాలంలో అర్చించే దేవతలు. శ్రాద్ధాగ్రంలో ప్రవేశించే వాళ్ళని అర్థం. వీళ్ళు పదిమంది - వసుబంధులు, క్రతుదక్షులు, కాలకాములు, ధురి విరోచనులు, పురూరవార్ద్రవులు.

విశ్వేశ్వరుడు : కాశిలోని చంద్రశేఖరస్వామి. అన్నపూర్ణ, విశాలాక్షి లితడి భార్యలు.

విషధుడు : రేవతీ, బలరాముల కొడుకు. - వాయు.

విషయ : దుష్టబుద్ధి కూతురు. నిద్రిస్తున్న చంద్రహాసుణ్ణి చూసి ప్రేమించి అతడి దగ్గరి లేఖ చదువుతుంది. అతడికి వచ్చే ప్రమాదాన్ని నివారించడానికి లేఖలోని (విషము) అనే పదాన్ని 'విషయ'గా మార్చి చంద్రహాసుడి భార్య అవుతుంది. - జైమి.

విషువత్తు : రాత్రింబగళ్ళు సమానంగా ఉండే కాలం. - విష్ణు.

విషూచిక : రోగం. కర్కటి అనే రాక్షసి బ్రహ్మ వరంవల్ల రోగంగా మారింది. అప్పుడు విషూచిక అనేపేరు పొందింది.

విష్కరుడు : ఒకానొకప్పుడు ప్రపంచాన్నంతా పరిపాలించిన రాక్షసుడు. - భార.

విష్టరకుడు : బోయవాడు. సంయమునుడనే ముని ఇతణ్ణి జీవహింస చెయ్యవద్దని నివారిస్తుంటే విష్టరకుడు "ఇదంతా ఈశ్వరాజ్ఞ. ఎవరి కర్మఫలాన్ని వారు అనుభవించక తప్పదు" అని వేదాంతమార్గంలో బదులు చెప్తాడు. - వరా.

విష్టి : సూర్యుడి కూతురు. కురూపి. భర్త విశ్వరూపుడు. గండుడు, అతిగండుడు, రక్తాక్షుడు, క్రోధనుడు, దుర్ముఖుడనే కొడుకులు, హర్షణ అనే కూతురు వీరికున్నారు. - బ్రహ్మ.

విష్ణాపుడు : ఋషి. విశ్వకుడి కొడుకు. విష్ణాపుడు ఒకసారి తప్పిపోయి అశ్వినీదేవతలవల్ల దొరుకుతాడు. - ఋగ్వేదం.

విష్ణుచిత్తుడు : తమిళనాడులో నివసించిన వైష్ణవభక్తుడు. విల్లిపుత్తూర్ నివాసి. గరుడుడి అవతారం. ఇతణ్ణే పెరియాళ్వార్ అంటారు. ఆళ్వార్లలో ప్రసిద్ధిచెందిన ఆండాళ్ ఇతడి కూతురు. ఇతడి స్తోత్రాన్ని 'పల్లాండు' అంటారు.

విష్ణుజ్వరం : వ్యాధి దీనికి ఔషధం శివజ్వరం - భాగ

విష్ణుదత్తుడు : వసుదత్తుడనే బ్రాహ్మణుడి కొడుకు అశుభశకునాల వల్ల కలిగే దుష్ఫలితాలను చెప్పడానికి ఇతడి కథ నుదాహరిస్తారు తల్లిదండ్రులకు తెలీకుండా ఒక పట్టణానికి వెళ్ళామని ఇతడు ఇతడి స్నేహితులు అనుకుంటారు అశుభ శకునాలు ఎదురౌతాయి ఐనా బయల్దేరి వెళ్తారు ఆ రాత్రికి ఒక స్త్రీఇంట్లో ఆశ్రయం పొంది వెళ్దామనుకుంటే ఆమె వీరిమీద హత్యాపరాధం మోపుతుంది దాన్నించి బైటపడి తిరిగి ఇల్లుచేరతారు - కథాసరి

విష్ణుదాసుడు . విష్ణుభక్తుడు విష్ణుభక్తితో తన రాజు చోళుణ్ని ఓడిస్తాడు ఒకసారి చోళరాజు వజ్రవైడూర్యాదులతో పూజించిన విష్ణువును ఇతడు తులసీదళంతో పూజిస్తాడు ఇద్దరూ వాగ్వివాదానికి దిగి ఎవరు విష్ణుసాయుజ్యాన్ని ముందు పొందుతారో వారికి భక్తి ఎక్కువ ఉన్నట్లనే ఒప్పందానికి వస్తారు రాజు యజ్ఞం ప్రారంభిస్తాడు ఇతడు నిత్యంచేసే పూజలే చేస్తుంటాడు ఇతడి నైవేద్యాన్ని ఒక అధమ కులం వాడు అపహరించడం ప్రారంభిస్తాడు కొన్నాళ్ళు తర్వాత ఇతడు కాపలాకాసి వాడి దీనస్థితినిచూసి జాలిపడి అపహరించినా ఏమీ అనడు పైగా ఒట్టి అన్నం ఎట్లాతింటావు? అని అడుగుతుంటే వాడు భయపడి పారిపోతూ స్పృహతప్పి పడిపోతాడు ఇతడు వెళ్ళి వాడికి సేదతీర్చాలని ప్రయత్నిస్తాడు విష్ణువే ఆ రూపంలో వచ్చి ఇతణ్ని పరీక్షిస్తాడు మొదటగా ఇతడే దివ్యవిమానంలో విష్ణువు దగ్గరకు వెళ్తాడు - పద్మ

విష్ణుధర్మ గరుడుడి సంతానం - భార

విష్ణుపంజరం : శివుడు కాత్యాయనికి ఉపదేశించిన మంత్రం

విష్ణుపదతీర్థం · పుణ్యస్థలం ఇక్కడ స్నానంచేసి వామనుణ్ని పూజిస్తే విష్ణులోకం ప్రాప్తిస్తుంది ఇది విపాశానదీతీరంలో ఉంది - భార

విష్ణుపదం · గంగానదీతీరంలోని ప్రదేశం మా గంగ

విష్ణుపురాణం . అష్టాదశపురాణాల్లో ఒకటి దీంట్లో ఇరవైమూడు గ్రంథాలున్నాయి దీన్ని ఆషాఢమాసంలో పౌర్ణమిరోజున గోవుతోబాటు దానంఇస్తే విష్ణులోకం ప్రాప్తిస్తుంది మా పురాణం

విష్ణుపూజ విష్ణుపూజా విధానం లక్ష్మి గంగ ధాత విధాత యమున నవనిధులు వాస్తుపురుషుడు శక్తి కూర్మం అనంతుడు పృథ్వి ధర్ముడు మొదలైన క్రమంలో పూజించాలి ఇట్లా పూజిస్తే కోరిన కోరికలన్నీ తీరతాయి - అగ్ని

విష్ణుమతి శతానీకుడి రాణి వీరి కొడుకు సహస్రానీకుడు - కథాసరి

విష్ణుమూర్తి ప్రళయం తర్వాత విశ్వం నూట ఇరవై బ్రహ్మసంవత్సరాల కాలంపాటు నిశ్శబ్దంగా ఉంటుంది అప్పుడు విష్ణుమూర్తి వటపత్రంమీద ప్రత్యక్షమౌతాడు అదే సృష్ట్యాదికి చిహ్నం నీటిమీద ఉంటాడు కాబట్టి నారాయణుడన్నారు ఇతడి వాహనం గరుడుడు నివాసం వైకుంఠం ఆయుధం చక్రం భార్య లక్ష్మి కళ్ళు సూర్యచంద్రులు లక్ష్మి భృగువు బృంద తులసి పర్వత నారదులు ఇతణ్ని శపిస్తారు అంధక మధుకైటభ రాహు వృత్రాసురాదుల్ని సంహరిస్తాడు శివలింగపు ఆద్యంతాలు చూసే విషయంలో బ్రహ్మతో పోటీపడతాడు - శివ

విష్ణుయశుడు కల్కి తండ్రి ఇతడి భార్య సుమతి - కల్కి

విష్ణురాతుడు ద్వాదశాదిత్యుల సంచారక్రమాన్ని శుకుణ్ని అడిగి తెలుసుకున్నవాడు - భాగ

విష్ణులోకం : వైకుంఠం. మేరుపర్వతంమీద ఉంది.

విష్ణువర్ధనుడు : చూ. భాస్కర పంతులు.

విష్ణువృద్ధుడు : రాజు. త్రసదస్యుడి కొడుకు. తపస్సుచేసి బ్రాహ్మణు డౌతాడు. – బ్రహ్మ.

విష్ణువ్రతం : విష్ణువు నారాధించే వ్రతం. దీన్ని ఆచరిస్తే అనుకున్నది జరుగుతుంది. దీన్ని నాలుగురోజులు ఆచరించాలి. రాజులు, దేవతలు, స్త్రీలు ఆచరించే విధానమిది. పుష్య మాసంలో ఔషధాదులతో విష్ణువును అర్చిస్తారు. – అగ్ని.

విష్ణుశర్మ : 1. శృంగార శేఖరుడి పురోహితుడు. (వరరుచి మాతామహుడు). ఇతడి కూతురు శీలవతిని చంద్రగుప్తుడనే బ్రాహ్మణుడికిచ్చి వివాహం చేస్తాడు. ఆమెకు వరరుచి పుడతాడు. – వి.క్ర.చ. 2. ద్వారకలో నివసించే గుణవతి, శివశర్మల కొడుకు. – పద్మ. పురాణం. 3. కలియుగంలో బ్రాహ్మణుడుగా పుట్టే విష్ణువుపేరు. – భాగ.

విష్ణుసావర్ణి : ధర్మసావర్ణి కొడుకు. ఇతడి కొడుకు దేవసావర్ణి. – బ్ర.వై.

విష్వక్సేనుడు : 1. విష్ణువు నామాంతరం. 2. విష్ణువు సేనాధిపతి. – భాగ. 3. శుకుడి దౌహిత్రుడైన బ్రహ్మదత్తుడికీ గోదేవికీ పుట్టినవాడు. ఇతడి కొడుకు ఉదక్సేనుడు.

విష్వగశ్వుడు : 1. భారతదేశపురాజు పృథువు కొడుకు. అద్రి తండ్రి. గోదానం చేసి ప్రసిద్ధుడయ్యాడు. శాకాహారి. – భార. 2. పూరువంశపు రాజు. అర్జునుడి చేతిలో ఓడిపోతాడు. – భార.

విష్వగ్జ్యోతి : ప్రియవ్రతుడి వంశస్థుడైన రాజు.

విష్వాచుడు : రాక్షసుడు. ఇతడి వంశాన్ని అశ్వినీదేవతలు నిర్మూలిస్తారు. – ఋగ్వేదం.

విస్పష్టుడు : యదువంశంవాడు. కంసుడి తమ్ముడు.

విహంగం : ఐరావత వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. – భార.

విహంగముడు : ఖరుడి సోదరుడు. – వా.రామా.

విహవ్యుడు : వర్చసుడి కొడుకు. ఇతడి కొడుకు వితత్యుడు. – భార.

విహారం : ఒక దేశం. వంగదేశానికి ఉత్తరాన ఉంది.

విహుండుడు : రాక్షసుడు. హుండుడి కొడుకు. హుండుడు నహుషుడి చేతిలో మరణిస్తాడు. అప్పట్నుంచీ విహుండుడు దేవతలను జయించాలని విష్ణుమూర్తి గురించి తపస్సు చేస్తాడు. విష్ణుమూర్తి కన్యారూపంలో వచ్చి ఏడుకోట్ల కామోద పుష్పాలతో శివుణ్ణి ఆరాధిస్తే నిన్ను వరిస్తానని చెప్తాడు. నారదుడు విహుండుడి కోరిక తీరకుండా చెయ్యడానికి ప్రయత్నిస్తాడు. విహుండుడు చివరికా పుష్పాల్ని సేకరించినా శివానుచరుడివల్ల మరణిస్తాడు. – పద్మ.

వీట : చెక్కబంతి. కౌరవులు దీనితో ఆడుకుంటుంటే ఇది బావిలో పడుతుంది. ద్రోణుడు దీన్ని బాణాలతో పైకి తీస్తాడు. – భార.

వీణ : తపతీనదిపేరు.

వీతధ్వజుడు : జనకవంశపురాజు. ధర్మధ్వజుడి కొడుకు. కృతధ్వజుడి సోదరుడు. కొడుకు ఖాండిక్యుడు. – భాగ.

వీతభయుడు : పూరువంశపురాజు. మనస్యు కొడుకు. శుండుడి తండ్రి. – అగ్ని.

వీతహవ్యుడు : శర్యాతి వంశపురాజు. ఇతణ్ణి ఏకవీరుడనీ, హైహయుడనీ అంటారు. వత్స దేశాన్ని పాలించాడు. పదిమంది భార్యలు, వందమంది కొడుకులు ఉన్నారు. ప్రతర్దనుడికి భయపడి భృగుమహర్షి ఆశ్రమంలో దాగి అతడి వాక్శక్తివల్ల బ్రాహ్మణుడయ్యాడు. కొడుకు కృత్సమదుడు. – భార.

వీతి : ఒక అగ్ని. – భార.

వీతిహోత్రుడు : 1. ఇంద్రసేనుడనే రాజుకొడుకు. ఇతడి కొడుకు సుమతి. - భాగ. 2. సుకుమారుడి కొడుకు. ఇతడి కొడుకు భర్గుడు. - భాగ. 3. కార్తవీర్యుడి వంశంలోనివాడు. తాళజంఘుడికి ఔర్వుడి తేజంవల్ల పుట్టినవాడు. - భార. 4. పూర్వజన్మలో శబరి భర్త. - రామా.

వీర : 1. భరద్వాజుడనే అగ్ని భార్య. - భార. 2. పురాణ ప్రసిద్ధమైన భారతదేశపు నది. - భార. 3. కరంధముడి భార్య. అవీక్షిత్తు తల్లి. - మార్క.

వీరకం : ఒక దేశం.

వీరకుడు : అంగదేశపురాజు. శిబి కొడుకు. - అగ్ని.

వీరకేతువు : 1. ద్రుపదుడి కొడుకు. భారతయుద్ధంలో ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. అయోధ్య రాజు.

వీరణకం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

వీరణి : 1. బ్రహ్మ కూతురు. ఈమె బ్రహ్మ ఎడమ బొటనవేలినుంచి పుడుతుంది. భర్త దక్షుడు. - దే.భా. 2. ఆచార్యుడు. యాజ్ఞవల్క్యుడి శిష్యుడు. - వాయు.

వీరణుడు : ప్రజాపతి. సనత్కుమారుడినుంచి విద్యనేర్చుకొని దాన్ని రైభ్యుడికి నేర్పిస్తాడు. - భార.

వీరదాసు : హరిశ్చంద్రుడు వీరబాహుడికి దాసుడిగా ఉన్నప్పుడు పెట్టుకున్న పేరు.

వీరద్యుమ్నుడు : రాజు. కొడుకు భూరిద్యుమ్నుడు. తప్పిపోయిన కొడుకు కోసం అడవిలో వెదుకుతూ ఒక మునిని కలుసుకొని మానవమేధను గురించి మాట్లాడతాడు. - భార.

వీరధన్వుడు : 1. త్రిగర్త దేశపు యోధుడు. కౌరవుల పక్షానచేరి ధృష్టద్యుమ్నుడితో పోరాడి మరణిస్తాడు. - భార. 2. ఒక గంధర్వుడు. చూ. పుండరీక ముఖుడు.

వీరధర్ముడు : ఒక రాజు. - భార.

వీరనగరం : దేవికానది తీరంలో పులస్త్య బ్రహ్మ తపస్సు చేసినచోటు.

వీరపాండ్యుడు : మధురానగరపు రాజు. ఉగ్రపాండ్యుడి కొడుకు. - స్కాంద.

వీరబాహుడు : 1. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. - భాగ. 2. హరిశ్చంద్రుణ్నే కొన్న శ్మశాన పాలకుడు.

వీరభద్రుడు : దక్షుడి యజ్ఞం ధ్వంసం చేయడానికి శివుడి జటనుంచి పుట్టినవాడు. గణాధిపతి. ఇత డాకాశంలో గ్రహమయ్యేట్లు శివుడు వరమిస్తాడు. - భాగ.

వీరమణి : రాజు. శివారాధకుడు. భార్య శ్రుతవతి. ఇతడి కోరిక ప్రకారం శివుడు యోగినులతో పోరాడి ఓడిపోతాడు.

వీరమహేంద్రం : నాగుడనే రాక్షసుడి నివాసస్థలం. చూ. నాగాస్త్రం.

వీరమోక్షం : పుణ్యస్థలం. దీన్ని దర్శిస్తే పాపాలన్నీ నశిస్తాయి. - భార.

వీరవర్మ : 1. స్త్రీరూపంలోని నారదుడికి తాళధ్వజుడికి పుట్టిన కొడుకు. 2. సారస్వత పురాన్నేలిన రాజు. ధర్మరాజు యాగాశ్వాన్ని పట్టుకొని యముడి సహాయంతో పాండవులతో యుద్ధంచేస్తాడు. ఇతడికి ఐదుగురు కొడుకులు. కూతురు 'సుమాలిని' యముణ్నే వరిస్తుంది. - జై.భా.

వీరవ్రతుడు : భరతవంశపు రాజు. మధువు కొడుకు. మంధు, అమంధులు ఇతడి కొడుకులు. - భాగ.

వీరసింహుడు : 1. వ్యాలిముఖుడనే రాక్షసుడి సైన్యాధిపతి. - స్కాంద. 2. వీరమణి కొడుకు. శ్రీరాముడి యాగాశ్వాన్ని బంధించి శత్రుఘ్నుడితో పోరాడతాడు. - పద్మ.

వీరసేనుడు : 1 నిషధదేశపు రాజు నలుడి తండ్రి - భార 2 రాజు వేటకువెళ్ళి పొరపాటున సంవర్తుని కొడుకుల్ని చంపుతాడు పాపాన్ని నివారించుకోవడానికి వరాహవ్రతం చేసి మోక్షం పొందుతాడు - వరా

వీరాశ్రమం : పుణ్యాశ్రమం దాన్ని దర్శించినవారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది - భార

వీరిణి : రిపుంజయుడి భార్య

వీరుడు . 1 దను కశ్యపుల కొడుకు రాక్షసుడు - భార 2 ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు - భార 3 అగ్ని వీర భరద్వాజుల కొడుకు ఆజ్యభాగం ఇతడికి వస్తుంది భార్య సరయు కొడుకు సిద్ధి - భార 4 పాంచజన్యుడనే అగ్ని కొడుకు వినాయకుల్లో ఒకరు - భార 5 రాజు చిత్రాంగదుడి కూతురు స్వయంవరానికి వస్తాడు - భార 6 పూరువంశపురాజు తల్లి గిరిక - అగ్ని 7 అనాయువు కొడుకు

వీరుత్తు వీరుధనే వీరుత్తంటారు చూ వీరుధ

వీరుధ · నాగమాత సురస ముగ్గురు కూతుళ్ళలో ఒకతె మిగిలిన ఇద్దరు అనల రుహాలు వీరుధనుంచి లతలు గుల్మాదులు ఉద్భవిస్తాయి - భార

వీర్యానుడు విశ్వదేవుడు - భార

వీర్యశుల్కం పూర్వం రాజులు తమ కూతుళ్ళను వీరులకిచ్చి వివాహం చెయ్యాలనుకునేవారు దీనివల్ల ధనమివ్వడంకన్నా శౌర్యప్రదర్శనే ముఖ్యమైంది ఈ రకమైన వివాహ విధానాన్ని వీర్యశుల్కమంటారు - అగ్ని

వృంద · కాలనేమి కూతురు జలంధరుడి భార్య విష్ణువీమెను మోసగించి పాతివ్రత్య భంగం కలిగిస్తాడు ఈమె విష్ణువును శపించి దగ్ధమౌతుంది - శివ

వృందారకుడు : 1 ధృతరాష్ట్రుడి కొడుకు భీముడి చేతిలో మరణిస్తాడు - భార 2 కౌరవుల పక్షాన పోరాడిన యోధుడు అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు - భార

వృకతేజసుడు : 1 సుచ్ఛాయాశిష్టుల కొడుకు - మత్స్య 2 వృకల సోదరుడు

వృకరధుడు : కర్ణుడి తమ్ముడు భీముడితన్ని ఓడిస్తాడు

వృకలుడు : ఉత్తానపాదుడి కొడుకు. - విష్ణు

వృకుడు 1 శకుని తమ్ముడు అర్జునుడితన్ని సంహరిస్తాడు - భార 2 రురుకుడి కొడుకు ఇతడి కొడుకు బాహుకుడు - భాగ 3 సుచ్ఛాయాశిష్టుల కొడుకు - మత్స్య 4 పాంచాలరాజు కొడుకు పాండవులకు సహాయంగా వెళ్ళి ద్రోణుడి చేతిలో మరణిస్తాడు - భార 5 కుండనే రాక్షసుడి కొడుకు శివుడివల్ల వరంపొంది ఆతన్నే సంహరించాలని యత్నించి చివరికి తనవల్ల తానే మరణిస్తాడు - భాగ 6 ధృతకేతువు కొడుకు - భాగ 7 మిత్రవింద శ్రీకృష్ణుల కొడుకు - భాగ 8 మారిష సూరుల కొడుకు భార్య దూర్వాక్షి తక్ష పుష్కరులు కొడుకులు - భాగ

వృకోదరుడు · భీముడి పేరు

వృష్ణుడు · మనువు కొడుకు ఇతడికి వందమంది కొడుకులు వారిలో పెద్దవాడు వృష్ణి

వృక్షక భృగువు కూతురు చిన్నతనంలోనే వైధవ్యంపొంది మాఘస్నానాలు చేసి పుణ్యాలోకాలకు వెళ్తుంది సుందోపసుందుల సంహారార్థం ఈమె సుందరాకారంతో వస్తుంది బ్రహ్మ ఈమెకు తిలోత్తమ అని పేరు పెడతాడు - పద్మ

వృక్షప్రతిష్ఠ . చెట్లు నాటుటంవల్ల పాపాలు పోయి స్వర్గం లభిస్తుందని పూర్వులు నమ్మేవారు తర్వాత బ్రాహ్మణులకు గోవులు మొదలైనవి దానం చెయ్యాలి - అగ్ని

వృక్షవాసి : యక్షుడు. కుబేరుడి సభలోనివాడు. - భార.

వృక్షాయుర్వేదం : నివాసస్థలాల దగ్గర చెట్లు నాటే విధానాన్ని చెప్పేది వృక్షాయుర్వేదం. ఇంటికి ఉత్తరాన ఇత్తిచెట్టు నాటాలి. తూర్పున అరటి, దక్షిణాన మామిడి, పశ్చిమాన అరటి ఉండాలి. దక్షిణాన ముళ్ళచెట్లు నాటంతట అవే పెరగాలి. క్షీణిస్తున్న చెట్లకు ఏమి చెయ్యాలనే విషయంకూడా వృక్షాయుర్వేదంలో ఉంటుంది. - అగ్ని.

వృక్షాలు : అనల, కశ్యపుల సంతానం. - వా.రామా.

వృజినీవానుడు : క్రోష్టుడి కొడుకు. ఉషంగుడి తండ్రి. - భార.

వృతుడు : అనాయువు కొడుకు. - భార.

వృత్తుడు : 1. సుచ్ఛాయా శిష్టుల కొడుకు. - మత్స్య. 2. కద్రూకశ్యపుల కొడుకు. - భార.

వృత్రాసురుడు : చిత్రకేతువనే రాజే పార్వతి శాపంవల్ల వృత్రాసురుడుగా పుట్టాడు. - భాగ. ఇతణ్నే కశ్యపుడగ్నినుంచి సృష్టించాడని, త్వష్టకొడుకని రెండురకాలుగా చెప్తారు. - పద్మపురాణం; దే.భా. ఇంద్రుడు ఓితడికి భయ పడి సప్తర్షుల సహాయంతో వృత్రాసురుడితో స్నేహంచేసి మోసంతో అతణ్నే వధిస్తాడు. - ప.పు. ఇతడే తరువాత మణిమంతుడనే రాజుగా పుడతాడు. - భార.

వృద్ధకన్య : కుణిగర్గుడనే ముని కూతురు. చూ. కుణిగర్గుడు.

వృద్ధ కన్యాశ్రమం : ఒక తీర్థం. గర్గవంశపు ముని ఖని అనేవాడు తపస్సుతో ఒక కన్యను పొంది పెంచి పెద్దచేసి స్వర్గానికి వెళ్తాడు. ఆమెకూడా తపస్సు చేస్తూనే వృద్ధురాలై స్వర్గానికి వెళ్ళాలనుకుంటుంది. నారదుడు వచ్చి అవివాహితులు స్వర్గానికి వెళ్లడానికి అనర్హులు అని చెప్తాడు. ఆమె ఒకరాత్రి మాత్రమే సహవాసం చేసేట్లు ఒక మునితో ఒప్పందం కుదుర్చుకుని ఆ ప్రకారంగానే చేసి స్వర్గానికి వెళ్తుంది. అందువల్ల దీన్ని వృద్ధకన్యాశ్రమం అంటారు. - భార.

వృద్ధక్షత్రుడు : 1. సైంధవుడి తండ్రి. యుద్ధంలో ఏమరుపాటుగా ఉన్నప్పుడు సైంధవుడు మరణిస్తాడనే ఆకాశవాణి మాటలు విని చింతించి ఇతడి తలను నేలగూల్చినవారి శిరస్సు నూరుముక్కలయ్యేట్లు శపిస్తాడు. ఇది శ్రీకృష్ణుడికి తెలుసు. అందుకే అర్జునుణ్నే ఇతడి తలనేలమీద పడకుండా వధించమంటాడు. అర్జునుడు పాశుపతాస్త్ర ప్రభావంతో అతడి తల వృద్ధక్షత్రుడి మీద పడేట్లు చేస్తాడు. ఇత డులికిపడి దాన్ని కిందపడేసి తల నూరుముక్కలై మరణిస్తాడు. - భార. 2. పూరువంశపు రాజు. పాండవ పక్షపాతి. అశ్వత్థామ ఇతణ్నే వధిస్తాడు. - భార. 3. వృష్ణివంశపు రాజు. పాండవ పక్షపాతి. బాహ్లికు డితణ్నే వధిస్తాడు. - భార.

వృద్ధక్షేముడు : త్రిగర్త దేశపురాజు. సుశర్మ తండ్రి. - భార.

వృద్ధగార్గ్యుడు : ప్రాచీన రుషి. పితరులతో సంభాషిస్తాడు. - భార.

వృద్ధశర్మ : 1. కరూష వంశంవాడు. శ్రుతదేవిని వివాహమాడతాడు. వీరి కొడుకు దంతవక్త్రుడు. - భార. 2. ఆయువు స్వర్భానుల కొడుకు. నహుషుడి సోదరుడు. - భార. 3. బ్రాహ్మణుడు. సముద్రం ఒడ్డున పడివున్న అనంతుణ్నే తీసికెళ్ళి పెంచి కూతురు చారుమతినిచ్చి వివాహం చేస్తాడు.

వృద్ధిక : ఒకరకం ప్రేతం. చెట్లపై పడ్డ శివుడి రేతస్సునుంచి ఇది జన్మించింది. పిల్లలు కావాలనుకునేవాళ్ళు దీన్ని పూజించాలి. - భార.

వృషంకుదు . ప్రాచీన రుషి శ్రీరాముదు వనవాసంనుంచి తిరిగి వచ్చినపుడు అతడికి అభివాదం చేస్తాదు – ఉరామా

వృష · పురాణ ప్రసిద్ధమైన భారతదేశపు నది – భార

వృషకుదు : 1 శకుని సోదరుదు అర్జును డితణ్ని ఓడిస్తాదు సుబలుడి కొదుకు – భార 2 కలింగ రాకుమారుదు భారతయుద్ధంలో మరణిస్తాదు

వృషకేతుదు : కర్ణుడి కొదుకు ధర్మరాజ యాగానికి యౌవనాశ్వుడి దగ్గరున్న అశ్వాన్ని తీసుకొని రావడానికి భీముదు మేఘవర్ణుదు వెళ్తారు వీరికి యుద్ధం జరుగుతుంది ఆ యుద్ధంలో వృషకేతుదు యౌవనాశ్వుణ్ని ఓడిస్తాదు ప్రద్యుమ్నుడితో వెళ్ళి యాగాశ్వాన్ని బంధించిన అనుసాళ్వుణ్ని కూడా ఓడిస్తాదు చివరకు బభ్రువాహనుడి చేతిలో మరణిస్తాదు – జైభార

వృషక్రాథుదు · కౌరవుల యోధుదు గరు డవ్యూహంలో ఉంటాదు – భార

వృషణశ్వుదు : రుగ్వేదం ప్రస్తుతించిన రాజు ఇంద్రుదు ఒకసారి ఇతడి కూతురుగా పుడతాదు అప్పు డతడి పేరు మేన – రుగ్వేదం

వృషణుదు · యదువంశంవాదు కార్తవీర్యా ర్జునుడి మూడో కొదుకు

వృషదంశం · మందర పర్వతందగ్గరి పర్వతం – భార

వృషదర్పుదు : శిబి కొదుకు – భాగ

వృషదర్భుదు : 1 రాజర్షి యమసభలో నివాదు – భార 2 కాశీరాజు ఉశీనరుడి పేరు

వృషద్భానువు . హిరణ్యాక్షుడి భార్య

వృషధ్రుదు · మనువు కొదుకు వేటలో పొరబాటున హోమధేనువును వధిస్తాదు దాన్ని కాపలాకాస్తున్న బాభ్రవ్యు డితణ్ని శూద్రుడవు కమ్మని శపిస్తాదు ఇతదు ప్రతిశాప మిస్తాదు – మార్క

వృషధ్వజుదు : 1 రాజసావర్ణి కొదుకు ఈశ్వరభక్తుదు సూర్యుణ్ని హింసించబోతాదు ఇతడి కొదుకు హంసధ్వజుదు – బ్రవై 2 ప్రవీరవంశపురాజు – భార

వృషపర్వుదు · 1 రాక్షసుదు దనుజ కశ్యపుల కొదుకు శర్మిష్ఠ తండ్రి ఇతడి దగ్గర శుక్రు దుండేవాదు శర్మిష్ఠ శుక్రుడి కూతురి నవమానించడంతో ఆమె వృషపర్వుడి నగరానికి రానంటుంది శుక్రుదుకూడా నగరాన్ని వదిలి వెళ్తాదు వృషపర్వుదు శర్మిష్ఠను దేవయానికి దాసిగా పంపి వారిని నగరానికి తీసుకొని వస్తాదు – భార 2 రాజర్షి అరణ్యవాసం చేస్తున్న పాండవులు ఇతడి దగ్గర కొన్నాళ్ళుంటారు – భార

వృషప్రస్థగిరి : పుణ్యస్థలం పాండవులు అరణ్యవాససమయంలో దీన్ని దర్శిస్తారు – భార

వృషభగిరి : ఒక పర్వతం ప్రస్తుతం దీన్ని రత్నగిరి అంటున్నారు

వృషభధ్వజుదు : చూ శివుదు

వృషభాద్రి : ఒక పర్వతం వేంకటాచలం వృషభుడనే రాక్షసు డిక్కడ హతుడయినందువల్ల ఈపేరు వచ్చింది

వృషభానుదు : హరివంశంలో పుట్టిన రాజు భనందుడి కూతురు కళావతిని వివాహమాడ తాదు కూతురు రాధ – బ్రవై

వృషభాసురుదు : 1 రాక్షసుదు విష్ణుమూ ర్తిని ప్రార్థించి తనతో యుద్ధం చెయ్యమని కోరతాదు విష్ణు వితణ్ని సంహరిస్తాదు – వేంక 2 రాక్షసుదు కొండ ఎత్తున వృషభరూపంలో ఉండేవాదు గోపికాజనంలో విహరిస్తున్న శ్రీకృష్ణుణ్ని సంహరించడానికి వచ్చి అతడి చేతిలో మరణిస్తాదు – భాగ

వృషభుడు : 1. నాభి, మేరువు (సుదేవి)లకు విష్ణ్వంశవల్ల పుట్టినవారు. మహర్షులకు జ్ఞానాన్ని ఉపదేశిస్తారు. - భాగ. 2. శకుని సోదరుడు. సుబలుడి కొడుకు. - భార. 3. అరిష్టుడనే పేరున్న రాక్షసుడు. చూ. అరిష్టుడు. 4. అవమిత్రుడి కొడుకు. యాదవరాజు. జయంతిని వివాహమాడతారు. - మత్స్య.

వృషభేక్షణుడు : శ్రీకృష్ణుడి పేరు. - భార.

వృషరథుడు : కర్ణుడి తమ్ముడు.

వృషలాక్షుడు : భరతవంశపు రాజు. చతురంగుడి కొడుకు. - భాగ.

వృషలి : అజామిళుడనే బ్రాహ్మణుడి దాసి. ఇతడు భార్యను విడచి ఈమెతోనే సుఖిస్తుం దేవాడు. - భాగ.

వృషలుడు : 1. ఆంధ్రుడు. కణ్వవంశంవాడైన సుశర్మ డనేవాడి సేవకుడు. రాజును చంపి ఇతడు రాజౌతాడు. తర్వాత ఇతడి తమ్ముడు కృష్ణుడు రాజౌతాడు. - భాగ. 2. రాజు. కాళికి బలి ఇవ్వడానికి మనిషిని తీసుకొని రమ్మని సేవకుల్ని పంపితే వారు అంగిరసుడి కొడుకును తీసుకొస్తారు. కాళి ఇతణ్నే విడిచి మిగిలిన వారందర్నీ సంహరిస్తుంది. - భాగ.

వృషసేనుడు : 1. కర్ణుడి కొడుకు. అర్జును డితణ్నే సంహరిస్తారు. - భార. 2. యముడి సభలోని రాజు. - భార.

వృషాండుడు : రాక్షసుడు. భూమినంతా పాలించాడు. - భార.

వృషాకపి : 1. ఏకాదశ రుద్రులలో ఒకరు. - అగ్ని. 2. రుషి. దేవతలు చేసే యజ్ఞానికి మిగిలిన రుషులతో కలిసి వెళ్తారు. - భార. 3. విష్ణువు పేరు. - భార.

వృషాగీరుడు : రాజర్షి. కొడుకు రుజాశ్వుడు. చూ. రుజాశ్వుడు.

వృషాదర్భి : 1. రాజు. కాటకం వచ్చినపుడు శవాన్ని తినబోతున్న సప్తర్షులను, అరుంధతిని పిల్చి పోషిస్తాను రమ్మంటారు. రాజుల సొమ్ము తినగూడదని వా రీతవ్వానాన్ని తిరస్కరిస్తారు. ఇతడు 'కృత్తి'ని సృష్టించి వారిమీదకు వదుల్తాడు. వారితోపాటున్న ఇంద్రుడు దాన్ని సంహరించి వీరిని ఇంద్రలోకానికి తీసుకెళ్తాడు. - భార. 2. యువనాశ్వుణ్నే వృషాదర్భి అనీ అంటారు. - భార.

వృషామిత్రుడు : రుషి. ధర్మరాజును గౌరవిస్తాడు. ప్రేమిస్తాడు. - భార.

వృషుడు : 1. స్కందుడి యోధుడు. - భార. 2. రాక్షసుడు. - భార. 3. భరతవంశపురాజు. శకుంతల కొడుకు. ఇతడి సోదరుడు దుర్మర్షణుడు. - భాగ. 4. వృషభాకారంగా ఉన్న శివావతారం. - శివ. 5. కార్తవీర్యార్జునుడి కొడుకు. పరశురాముడి చేతినుంచి తప్పించుకుంటాడు. - బ్రహ్మ.

వృష్ణి : 1. సాత్వతుడి కొడుకు. - భాగ. 2. భజమానుడి కొడుకు. నిమ్రోచి, కంకణుడు ఇతడి సోదరులు. - భాగ. 3. వృష్ణుడి వందమంది కొడుకుల్లో పెద్దవాడు. - భాగ. 4. కురుని కొడుకు. విలోమ తనయుడు. - భాగ.

వెంకటుకు : బరువును తూచే/కొలిచే సాధనం. చూ. త్రసరేణు.

వేక : రాక్షస తెగకు చెందిన స్త్రీ. పుష్పోత్కట, కైకసుల సోదరి. చూ. అకంపనుడు.

వేగవంతుడు : సాల్వుడి సైన్యంలో ఒక సేనాని. సాంబు డితణ్నే ఓడిస్తాడు. - భార.

వేగవాహిని : పురాతన నది. వరుణుడి సభలో ఉంటుంది. - భార.

వేంకటాచలం : మేరుపర్వతం కొడుకు. దీన్నే త్రేతాయుగంలో వృషభాద్రి అనేవాళ్లు. దీనిమీద విష్ణువు నివసిస్తుంటాడు. ఇతడే వేంకటేశ్వరుడు. దీన్ని అంజనాద్రి అనికూడా అంటారు. - వేంక.

వేంకటేశ్వరుడు : భృగువు విష్ణుమూర్తిని అవమానించినా విష్ణువు మౌనంగానే ఉండటంతో లక్ష్మి కోపించి కొల్లాపురం వెళ్తుంది విష్ణువు శేషాద్రికి వచ్చి ఒక పుట్టలో ఉంటారు అతడే వేంకటేశ్వరుడు లక్ష్మి ఇతడికి సహాయం చేస్తుంది వేంకటేశ్వరుడు లక్ష్మిని పద్మావతిని వివాహం చేసుకుంటారు లక్ష్మి కొల్లాపురం వెళ్తుంది వేంటేశ్వరుడికి ఆకాశరాజు గుడి కట్టిస్తాడు - వేంక

వేణ పురాణ ప్రసిద్ధమైన నది వరుణుడి సభలో ఉంటుంది ప్రాతస్సాయంసంధ్యల్లో స్మరించదగింది - భార

వేణాటు : భారతదేశంలో దక్షిణానున్న రాజ్యం

వేణాసంగమం : పుణ్యస్థలం ఇక్కడ స్నానం చేసినవారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది - భార

వేణి . కౌరవ వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

వేణిక : పురాణ ప్రసిద్ధమైన శాక ద్వీపంలోని పుణ్యనది - భార

వేణిస్కందం . కౌరవ వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

వేణుజంఘుడు · రుషి ధర్మరాజు సభలోని వాడు - భార

వేణుదారి · యాదవుడు ఒకసారి అక్రూరుడి భార్యను ఎత్తుకుపోతాడు - భార

వేణుదారిసుతుడు · యాదవుడు కర్ణుడి చేతిలో ఓడిపోతాడు - భార

వేణుపం : భారతదేశంలోని రాజ్యం - భార

వేణుమండలం · కుశద్వీపంలోని ఏడు విభాగాల్లో ఒకటి. ఇక్కడ దేవ యక్ష కిన్నర గంధర్వ మానవాదులు కలిసి నివసిస్తుంటారు ఇక్కడ మృత్యువుకు ప్రవేశంలేదు - భార

వేణుమంతం : పురాణ ప్రసిద్ధమైన పర్వతం శ్వేత వర్ణంలో ఉంటుంది - భార

వేణువీణాధరుడు : స్కందుడి అనుచరుడు - భార

వేణుహయుడు : చంద్రవంశపురాజు శతజిత్తు కొడుకు మహాహయ హేహయుల సోదరుడు - భాగ

వేతసవనం : పురాతన పుణ్యస్థలం మృత్యుదేవత ఒకసారి ఇక్కడ తపస్సు చేసింది - భార

వేతసిక : బ్రహ్మ స్తుతించిన పుణ్యస్థలం దీన్ని దర్శించిన వారికి అశ్వమేధయాగఫలం శుక్రాచార్యలోకం లభిస్తాయి - భార

వేతాళజనని : స్కందుడి అనుచరి - భార

వేతాళపంచవింశతి : వేతాళుడు చెప్పిన ఇరవైఅయిదు కథలు

వేతాళం : దుష్టశక్తి కల్పనాకథలలో దీనిపాత్ర ఎక్కువ జ్ఞానవాసిష్ఠంలో ముక్తికోసం పాటుపడే పాత్రగా కనిపిస్తుంది - జ్ఞానవాసిష్ఠం

వేత్రకీయగృహం . ఏకచక్రపురం దగ్గరి స్థలం - భార

వేత్రకీయవనం : ఒక అరణ్యం భీముడు బకాసురుణ్ణి వధించిం దిక్కడే - భార

వేత్రవతి : పురాణప్రసిద్ధమైన నది - భార

వేత్రికం : భారతదేశంలోని రాజ్యం ఈ దేశప్రజలు భారతయుద్ధంలో భీష్ముణ్ని రక్షించడానికి ప్రయత్నిస్తారు - భార

వేదకల్పం అథర్వవేదంలో భాగం ముంజికేశుడు అథర్వవేదాన్ని ఐదు భాగాలు చేస్తాడు వాటిలో ఇదొకటి - విష్ణు

వేదగర్భ : దేవిపేరు ఇంద్రుడు దేవిని ఇట్లా సంబోధించాడు - అగ్ని

వేదదర్శుడు · శౌల్కాయని బ్రహ్మబలి నిర్దోషుడు పిప్పలాయనుడు అనేవారికి అథర్వణవేదాన్ని ఉపదేశించినవాడు దీన్నితడు సుమంతుడి శిష్యుడిదగ్గర నేర్చుకున్నాడు - భాగ

వేదదిషుడు : చేదిరాజు బృహద్రథుడి కొడుకు. - భాగ

వేదన : జీవకోటికి బాధ కలిగించే దేవత. వేదన కొడుకు దుఃఖం. - అగ్ని.

వేదనిధి : రుషి. చూ. ప్రమోహిని.

వేదరాశి : బ్రాహ్మణుడు. చంద్రకాంత భర్త. ఇతడి భార్య జారిణి అవుతుంది. ఇతడామె నింటినుంచి వెళ్ళగొడతారు. - (తులాకావేరీ మాహాత్మ్యం)

వేదవతి : మాలావతి, కృశధ్వజుల కూతురు. రాక్షసు డొకడు వీరి కూతుర్ని తన కివ్వలే దని ఇద్దర్నీ చంపుతాడు. ఈమె అరణ్యంలో తపస్సు చేసుకుంటుంటుంది. రావణు డీమెను మోహించి స్పృశిస్తాడు. ఆమె సివంశాన్ని నాశనం చేస్తానని ప్రతిజ్ఞ చేసి యోగాగ్నిలో దగ్ధమౌతుంది. - బ్ర.వై.

వేదవంతుడు : బంధుమంతుడి కొడుకు. ఇతడి కొడుకు బంధుడు. - భాగ.

వేదవ్యాసుడు : మహాభారత కర్త. సత్యవతి, పరాశరుల కొడుకు. ఇతడి ఆశ్రమం శమ్యా ప్రాసం. తల్లి కోరికమీద అంబిక, అంబాలికలకు, ధృతరాష్ట్ర, పాండురాజుల్ని కంటాడు. అంబిక దాసికి ఇతడివల్ల విదురుడు పుడతాడు. ద్రుపద నగరానికి వెళ్ళమని పాండవులకు చెప్తాడు. ధర్మరాజుకు ప్రతిస్మృతి అనే విద్యనేర్పిస్తాడు. యుద్ధం జరిగేటప్పుడు ధర్మరాజు, అశ్వత్థామ, గాంధారీధృతరాష్ట్రులు, కుంతి మొదలైనవారికి దుఃఖోపశమనం చేస్తాడు. వేదాల్ని విభజి స్తాడు. పౌష్యంజి, పైల, వైశంపాయనాదు లితని శిష్యులు. శుక రూపంలోని ఘృతాచి వల్ల శుకుడు పుడతాడు. భాగవతం రాసి శుక్రుడిచేత చదివిస్తాడు. రాబోయే సూర్యసావర్ణికాలంలో ఇతడు సప్తర్షుల్లో ఒకడౌతాడు. - భాగ. కాశీలో ఇతడున్న ప్రదేశాన్నే వ్యాసకాశి అంటారు. ఇతడికి ద్వైపాయనుడనే పేరుకూడా ఉంది. - భార., భాగ, బ్ర.వై., ఉ.రా.

వేదశర్మ : శివశర్మ అనే బ్రాహ్మణుడి కొడుకు. చూ. శివశర్మ.

వేదశిరుడు : 1. భృగువంశపు రుషి. మూర్ధన్య (ధూమ్ర) మార్కండేయులకు పుడతాడు. ఇతడి భార్య పీవరి. శుచి అనే అప్సరస ఇతడికి తపోభంగం చేస్తుంది. వీరికి ధూతపాప అనే కూతురు పుడుతుంది. - స్కాంద., కాశీ. 2. స్వారోచిష మనువు కాలంలోని బ్రాహ్మణుడు. ఇతడి కూతురు తుషిత. విభుడనే పేరుతో విష్ణుమూర్తి ఈమెకు జన్మించాడు. - భాగ. 3. ధిషణ, కృశాశ్వుల కొడుకు. నాగుల దగ్గర్నుంచి విష్ణుపురాణాన్ని నేర్చుకొని దాన్ని ప్రమతికి నేర్పిస్తాడు. - విష్ణు.

వేదశ్రుతి : పురాణ ప్రసిద్ధమైన నది. రాముడు దీన్ని దాటి అగస్త్యాశ్రమానికి వెళ్తాడు. - వా.రామా.

వేదస్పర్శుడు : కబంధుడనే రుషి శిష్యుడు. ఆచార్యుడు. అధర్వవేదాన్ని నాలుగు విభాగా లుచేసి తన నలుగురు శిష్యులకు ఇస్తాడు. - వాయు.

వేదస్మృత : ఒక నది. - భార.

వేదాంగం : చూ. వేదం.

వేదాంతుడు : చూ. వేదం.

వేదాశ్వ : పురాతనమైన నది. భారతీయులీనది నీటిని తాగారు. - భార.

వేది : బ్రహ్మ భార్య. - భార.

వేదిక : ధర్మరాజు భార్య.

వేదితీర్థం : 1. చేరుకోడానికి అశక్యమైన పుణ్యతీర్థం. సింధునది మొదలైనచోట ఉంది. దీన్ని దర్శించిన వారికి అశ్వమేధయాగఫలితం వస్తుంది. స్వర్గానికి వెళ్తారు. - భార. 2. కురుక్షేత్రందగ్గరి పుణ్యస్థలం. దీంట్లో స్నానం చేసినవారికి వెయ్యిగోవుల్ని దానమిచ్చిన ఫలితం వస్తుంది. - భార.

వేదుడు : అయోధధౌమ్యుడి కొడుకు. చూ. అయోధధౌమ్యుడు.

వేధ : బ్రహ్మ.

వేనుడు : 1. సునీథ, అంగుల కొడుకు. అధార్మికుడు. ప్రజల్ని యజ్ఞాలు చెయ్యవద్దని, బ్రాహ్మణపూజ పనికిరాదని శాసిస్తాడు. ఇతని ఎడమచేతినుంచి నిషధుడు, కుడిచేతినుంచి పృథువు పుడతారు. - బ్రహ్మ. 2. అనంగుడి కొడుకైన నీతి అనేరాజు కొడుకు. - భాగ. 3. వైవస్వత మనువు పదిమంది కొడుకుల్లో ఒకడు. - భార.

వేల : మేరువు కూతురు. సముద్రుడి భార్య.

వేహతం : శరీరానికి కొవ్వుపట్టేలా చేసే ఔషధం. - భార.

వైకర్తనుడు : కర్ణుడిపేరు.

వైకుంఠుడు : విష్ణుమూర్తి రైవతమనువు కాలంలో శుభ్రుడి భార్య వికుంఠకు కొడుకుగా పుడతాడు. అతడు వైకుంఠలోకాన్ని నిర్మిస్తాడు. - భాగ.

వైఖానసులు : వేదకాలంలోని రుషిగణం. దీంట్లో వందమంది రుషులున్నారు - రుగ్వే. వీళ్ల బ్రహ్మ ఉంగరపు వేలినుంచి పుడతారు. - తైత్తిరీయ.

వైజయంతం : 1. తిమిధ్వజుడనే రాక్షసుడి రాజధానీ నగరం. ఇతణ్నే శంబరుడనీ అంటారు. చూ. తిమిధ్వజుడు. 2. ఇంద్ర కేతనం పేరు. - భార. 3. క్షీరసముద్రం మధ్యలోని పర్వతం. ధ్యానం చేసుకోవడానికి బ్రహ్మ నిత్యం దీనిమీదకు వస్తుంటాడు. - భార.

వైజయంతి : ఐరావతపు గంటలు. వీటిని ఇంద్రుడు సుబ్రహ్మణ్యుడికిస్తే అతడు వీటిలో ఒకదాన్ని విశాఖుడి కిస్తాడు. - భార.

వైడూర్య పర్వతం : శూర్పారక దేశంలోని గోకర్ణతీర్థం దగ్గరున్న పర్వతం. అగస్త్యుడు దీని మీద ఆశ్రమాన్ని నిర్మిస్తాడు. దీన్ని దర్శించి నర్మదానదిలో స్నానం చేస్తే పుణ్యలోకాలకు వెళ్తారు. - భార.

వైతండుడు : అష్టవసువులలో ఒకడైన ఆపుడి కొడుకు. - విష్ణు.

వైతరణి : 1. ఒక నరకం. 2. నరకంలో ఉండే ఏరు. ఇది పాపులు పుణ్యలోకానికి పోకుండా అడ్డంగా ప్రవహిస్తుంటుంది. 3. స్వధ, పితరుల రెండో కూతురు. 4. కళింగదేశంనుంచి ప్రవహించేనది. 5. పితృలోకంనుంచి ప్రవహింపచేటప్పుడు గంగానది పేరు. 6. వరుణుడి సభలోని నది.

వైతాళి : స్కందుడి యోధుడు. - భార.

వైతాళుడు : జాతుకర్ణి శిష్యుడు. - భాగ.

వైదర్భి : 1. సగరుడి భార్య. ఈమెనే సుమతి అనీ పిలుస్తారు. వీరికి అరవైవేలమంది కొడుకులు పుట్టారు. చూ. సగరుడు. 2. కుశుడి భార్య. వీరికి కుశాంబుడు, కుశనాభుడు, అసూర్త రజసుడు, వసువు అనే కొడుకులు పుడతారు. - వా. రామా. 3. ఒక రాజు. కూతురు లోపాముద్రను అగస్త్యుడి కిచ్చి వివాహం చేస్తాడు. - భార.

వైదేహం : విదేహరాజ్యానికి మరోపేరు. - భార.

వైదేహుడు : 1. విదేహరాజు కొడుకు. 2. బ్రాహ్మణ స్త్రీకి, వైశ్యుడికి పుట్టినవాణ్ని ఇలా పిలుస్తారు.

వైద్యుడు : సునాదేవి, వరుణుల కొడుకు. ఇతడి కొడుకులు ఘృణి, మునులు పరస్పరం కలహించుకొని మరణిస్తారు. - వాయు.

వైనతేయుడు/వైనతేయం : 1. వినత కొడుకు. చూ. గరుడుడు. 2. గరుడుడి సంతానం. - భార.

వైభ్రాజకం : ఒక ఉద్యానవనం. ఇది సుపార్శ్వ పర్వతంమీద ఉంది.

వైమానికం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం

చేసినవారికి సులభంగా స్వర్గం లభిస్తుంది. - భార.

వైమిత్ర : సప్తమాతృకలలో ఒకతె. - భార.

వైరాజుడు : ఏడుగురు పితరుల్లో ఒకరు. - భార.

వైరాటుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు. భీము డితణ్నే వధిస్తాడు. - భార.

వైరామసులు : భారతదేశంలోని ఒక తెగ ప్రజలు. ధర్మరాజు రాజసూయయాగా నికివచ్చి అనేకకానుకలు సమర్పిస్తారు.-భార.

వైవస్వత తీర్థం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారు పుణ్యతీర్థాంతో సమానమైన వారవుతారు. - భార.

వైవస్వతుడు : సూర్యుడి (వివస్వంతుడి) కొడుకు. తల్లి సంజ్ఞ. ఇతడి పేరు శ్రాద్ధదేవుడు. ఇతడు మనువు. ఇతడి మన్వంతరంలో ఓజస్వి ఇంద్రుడు, కాశ్యప గౌతమాదులు సప్తర్షులు. శ్రద్ధకు నాభాగాదులు పుడతారు. ఇతడు పూర్వం సత్యవ్రతుడనే ద్రవిడ దేశాధిపతి. ప్రళయకాలంలో చరాచరాల్ని రక్షించగలిగేట్లు వరం పొందుతాడు. - భాగ.

వైశంపాయనుడు : ముని. వ్యాసుడి శిష్యుడు. యజుర్వేదాన్ని పఠించాడు. జనమేజయుడికి భారతకథలు చెప్పడానికి వ్యాసు డితణ్నే భూలోకానికి పంపిస్తాడు. ఉగ్రశ్రవసుడికి వైశంపాయను డనేక పురాణకథలు చెప్తాడు. యాజ్ఞవల్క్యు డితడి శిష్యుడు. - భార. ఇతడో బాలుణ్నే పొరపాటున వధించి ఆ బ్రహ్మహత్యాపాతకాన్ని తపస్సుతో పోగొట్టుకుంటాడు. - భాగ

వైశాఖం : ఒక మాసం/నెల. ఈనెలంతా ఒంటిపూట భోజనం చేస్తే తనకులంలోనూ, బంధువర్గంలోనూ ప్రసిద్ధుడౌతాడు. - భార.

వైశాఖవ్రతం : చూ. ధృష్టబుద్ధి.

వైశాలం : పట్టణం. విశాలు డనేవాడు దీన్ని నిర్మించాడు.

వైశాలాక్షం : బ్రహ్మ ఆచారసూత్రాలు. విశాలాక్షుడు దీన్ని సంకలనం చేశాడు కాబట్టి వైశాలాక్ష మైంది. - భార.

వైశాలిని : విశాలరాజు కూతురు. ఈమె కుకూడా విశాల అనే పేరుంది. చూ. విశాల.

వైశేషికం : అణువాదం మీద ఆధారపడ్డ భారతీయ భౌతికవాద ఆలోచనా సరళి - ప్రా.భా.సం.ప్ర.

వైశ్య : ధృతరాష్ట్రుడి భార్య. ఈమె కొడుకే యుయుత్సుడు. - భార.

వైశ్రవణుడు : చూ. కుబేరుడు.

వైశ్వదేవం : ఒక యజ్ఞం. బ్రాహ్మణుడు నిత్యకృత్యంలో చేసే పనులవల్ల కలిగే పాపం నుంచి విముక్తుడు కావటానికి దీన్ని ఆచరించాలి. ఫలాలు, దుంపలు, నెయ్యి మొదలైనవి హోమ కుండంలో వెయ్యాలి. ఇది పూర్తికాగానే గోవుకు ఆహారం ఇవ్వాలి.

వైశ్వానరుడు : 1. రుషి. ఇంద్రభవనంలో ఉంటాడు. - రుగ్వేదం. 2. భానువనే అగ్ని మొదటి కొడుకు. చాతుర్మాస్య వ్రతం చేసేటప్పుడు పర్జన్యమనే అగ్నితోబాటు దీన్ని (ఇతణ్నే) కూడా పూజిస్తారు. - భార. 3. మను, కశ్యపుల కొడుకు. - భాగ. కాలక, పౌలోమ ఇతడి కూతుళ్ళు. - విష్ణు. 4. విశ్వానరుడి కొడుకు. చూ. అగ్ని.

వైష్ణవచాపం : విష్ణుచాపం.

వైహాయసం : నరనారాయణుల ఆశ్రమం దగ్గరున్న పుణ్యకుండం. - భార.

వైహారం : ఒక పర్వతం. గిరివ్రజానికి చుట్టూ ఉన్న ఐదుకొండల్లో ఒకటి.

వ్యశ్వుడు : రాజు. యమసభలోనివాడు. - భార.

వ్రజనుడు : కేశిని, అజమీఢుల కొడుకు. - భార.

వ్రజీరవానుడు/వృజినవానుడు : యదువంశపురాజు. క్రోష్టువు కొడుకు. కుశంకుడి తండ్రి. - భాగ.

వ్రజుడు : స్వాయంభువ మన్వంతరంలోని రాజు. హవిర్ధానుడి కొడుకు. తల్లి ధిషణ. - అగ్ని. పృథు వంశంలోని రుషి. ధిషణ, హవిర్ధానుల కొడుకు. - విష్ణు.

వ్రతం : వైదిక సంహితలు విధించిన నియమాలు. - అగ్ని.

వ్యాఘ్రకేతువు : పాండవ పక్షాన పోరాడిన పాంచాలదేశపు యోధుడు. కర్ణు డితణ్ని గాయపరుస్తాడు. - భార.

వ్యాఘ్రదత్తుడు : 1. పాండవపక్షాన పోరిన రాజు. ద్రోణుడితో పోరాడి మరణిస్తాడు. - భార. 2. మగధ రాజకుమారుడు. కౌరవపక్షాన చేరి సాత్యకి చేతిలో మరణిస్తాడు. - భార.

వ్యాఘ్రపాదుడు : ప్రాచీన రుషి. ఉపమన్యువు తండ్రి. - భార.

వ్యాఘ్రభటుడు : శ్రీదత్తుడి మంత్రి. - కథాసరి.

వ్యాఘ్రాక్షుడు : స్కందుడి అనుచరుడు. - భార.

వ్యాఘ్రేశ్వరుడు : శివుడు. కాశీలో గుడికి వచ్చేవాళ్ళని దుందుభి అనే రాక్షసుడు చంపి తింటుండేవాడు. శివుడు వ్యాఘ్రరూపంలో దుందుభిని సంహరిస్తాడు. ఇతడే వ్యాఘ్రేశ్వరుడు. - విష్ణు.

వ్యాధి : వ్యాధి, జర, శోక, తృష్ణ, క్రోధాలు మృత్యువు సంతానం. - అగ్ని.

వ్యాలీముఖుడు : స్కందుడితో పోరాడి మరణించిన రాక్షసుడు. - స్కంద.

వ్యాసకాశి : చూ. వేదవ్యాసుడు.

వ్యాసవనం : కురుక్షేత్రందగ్గరి అరణ్యం. ఇక్కడి మనోజవతి తీర్థంలో స్నానం చేస్తే సహస్రగోదాన ఫలితం వస్తుంది. - భార.

వ్యాసస్థలి : కురుక్షేత్రందగ్గరి పుణ్యస్థలం. వ్యాసుడు కొడుకు ఎడబాటు సహించలేక ఇక్కడే ఆత్మహత్య చేసుకుందామనుకుంటాడు. దీన్ని దర్శించినవారికి సహస్రగోదాన ఫలితం వస్తుంది. - భార.

వ్యాసుడు : చూ. వేదవ్యాసుడు.

వ్యుషితాశ్వుడు : 1. పూరువంశపు రాజు. భార్య భద్ర. కామాసక్తుడై అకాలంలో మరణిస్తాడు. భార్య శోకాన్ని చూసిన వ్యుషితాశ్వుడి శవం - రుతుమతి ఐన ఎనిమిది, పధ్నాలుగు రోజుల్లో భర్తను తల్చుకుంటే సంతానం కలుగుతుందని చెప్తుంది. ఆ రకంగా వీరికి పుట్టిన కూతురు కాక్షీవతి. - భార. 2. రఘువంశపురాజు. శంఖణుడి కొడుకు. విశ్వేశ్వరుణ్ని ఆరాధించి విశ్వసఖుడనే కొడుకును పొందుతాడు. - రఘు.

వ్యుష్టి : 1. దోష, పుష్పార్ణుల చివరి కొడుకు. భార్య పుష్కరిణి. కొడుకు సర్వతేజస్సు. ప్రదోషుడు, నిశీథుడు అన్నలు. 2. పగటికి పేరు.

వ్యుష్టుడు : ధ్రువుడి వంశంలోని రాజు. పుష్పార్ణుడి కొడుకు. తల్లి ప్రభ. - భాగ.

వ్యూకం : భారతదేశంలోని ఒక రాజ్యం. - భార.

వ్యూఢోరుడు/వ్యూఢోరస్కుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. భార.

వ్యూహం : యుద్ధంలో సైన్యాన్ని విభజించే విధం. అర్ధచంద్ర, గరుడ, క్రౌంచ, చక్ర, మకర, మండల, మండలార్ధ, వజ్ర, శకట, శ్యేన, సర్వతోభద్ర, సుపర్ణ, సూచీముఖాది వ్యూహాలున్నాయి. - భార.

వ్యోమారి : విశ్వదేవుడు. - భార.

వ్యోమాసురుడు : మయాసురుడి కొడుకు. చూ. కృష్ణుడు.

వ్యోముడు : 1. భరతవంశపు రాజు. దుష్యంతుడి కొడుకు. భాగవతంలో వ్యోముడు దాశార్హుడి కొడుకనీ జీమూతుడి తండ్రి అనీ ఉంది. - భాగ. 2. మయాసురుడి కొడుకు. రాక్షసుడు. కృష్ణుణ్ని వధించడానికి కంసు డితణ్ని పంపిస్తాడు. వీడు గోపబాలకుల్ని గుహలో బంధిస్తాడు. కృష్ణు డితణ్ని సంహరించి వారిని విడిపిస్తాడు. - భాగ.



శకటాలుడు : వివేకంగల మంత్రి. చూ. వరరుచి.

శకటుడు : రాక్షసుడు. చూ. కృష్ణుడు.

శకంధర : ఆంధ్రదేశంలోని ఒక సామంతరాజు పట్టణం. ఒక ప్రాంతంకూడా.

శకం : ఒకదేశం. సింధునదీ సంగమస్థానంలోని పశ్చిమ దిగ్భాగం. ఈ దేశంలో నివసించేవారు శాకులు.

శకుని : 1. హిరణ్యాక్షుడి కొడుకు. - మత్స్య. 2. ధృతరాష్ట్రుడి వంశంలో పుట్టిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 3. భీమరథుడి కొడుకు. ఉరుద్భి తండ్రి. - భాగ. 4. ఇక్ష్వాకు కొడుకు. 5. మహర్షి. ఇతడికి తొమ్మిదిమంది కొడుకులు. 6. దుర్యోధనుడి మేనమామ. వృషకుడు, అచలుడు ఇతడి సోదరులు. కొడుకు ఉలూకుడు. ధర్మరాజును జూదంలో వంచనచేస్తాడు. నకులసహదేవుల చేతిలో మరణిస్తాడు. - భార.

శకునిక : సుబ్రహ్మణ్యుడి అనుచరి.-భార.

శకుని గ్రహం : వినతే శకుని గ్రహం. బ్రాహ్మణులు దీన్నే స్కందాపస్మారమనీ పిలుస్తారు. - భార.

శకుంతల : మేనక, విశ్వామిత్రుల కూతురు. తల్లిదండ్రులు వదిలేస్తే కణ్వుడు పెంచుతాడు. దుష్యంతుణ్ని గాంధర్వవివాహం చేసుకుంటుంది. అతణ్నే తల్చుకుంటూ దుర్వాసుడి శాపానికి గురౌతుంది. తర్వాత దుష్యంతుడి దగ్గరకుపోయి అతడి తిరస్కారానికి గురై చివరకు ఆకాశవాణి పలుకులవల్ల భర్తను కలుస్తుంది. ఈమె కొడుకు భరతుడు. అతనిపేరే ఈదేశానికి వచ్చింది. - భార.

శకుంతుడు : విశ్వామిత్రుడి కొడుకు. ఇతడు వేదాంతి. - భార.

శకులు : ఒక తెగ ప్రజలు. వశిష్ఠుడి గోవు నందినినుంచి పుట్టారు. భీమ నకులాదులు వీరిని జయిస్తారు. - భార.

శకృద్గ్రహం : భారతదేశంలోని గ్రామీణ ప్రాంతం. - భార.

శక్తి : 1. వశిష్ఠుడి పెద్దకొడుకు. భార్య అదృశ్యంతి. ఈమె గర్భవతిగా ఉన్నప్పుడు ఇతణ్ని రుధిరుడనే రాక్షసుడు మింగేస్తాడు. ఇతడి కొడుకు పరాశరుడు. అరుంధతి, వశిష్ఠు లతణ్ని పెంచుతారు. - లింగ. 2. బ్రాహ్మణుడు. దారినివ్వలేదని కల్మాషపాదుడు ఇతణ్నే రాక్షసుడవు కమ్మని శపిస్తాడు. మరో బ్రాహ్మణుడు కల్మాషపాదుణ్నే రాక్షసుడయ్యేట్లు శపిస్తాడు. అది ఇతడివల్లే వచ్చిందని కల్మాషపాదుడు శక్తిని, అతడి వందమంది తమ్ముళ్ళని మింగేస్తాడు. భార. 3. సుబ్రహ్మణ్యస్వామి ఆయుధం. విష్ణు.

శక్తిమతి : సురథుడనే రాజు పాలించిన పట్టణం. - జైభా.

శక్తుడు : మనస్వి కొడుకు తల్లి సౌవీరి. సంహననుడు, వాఙ్మి ఇతడి సోదరులు. - భార.

శక్రకుమారిక : పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేసినవారు స్వర్గానికి వెళ్తారు. - భార.

శక్రదేవుడు : కళింగరాజైన శ్రుతాయువు కొడుకు. దుర్యోధనుడి పక్షాన పోగాడతాడు. భీము డితణ్ణి వధిస్తాడు. – భార.

శక్రవాపి : గిరివ్రజానికి దగ్గరున్న అరణ్యంలో నివసించే సర్పం. ఇది గౌతముడి ఆశ్రమం దగ్గరుంది. – భార.

శక్రావర్తం : పుణ్యస్థలం. ఇక్కడ దేవతల్ని, పితరుల్ని ప్రార్థిస్తే పుణ్యలోకాలకు వెళ్తారు. – భార.

శక్రుడు : ఇంద్రుడి పేరు. చూ. ఇంద్రుడు.

శంకరస్వామి : ఉపవర్షుడి తండ్రి. చూ. ఉపవర్షుడు.

శంకరాచార్యుడు : అద్వైత మతాచార్యుడు. ఆర్యాంబ, శివగురుల సంతానం. సుమారు 1200 సం॥లకు ముందు మలయాళదేశంలో ఒక నంబూద్రి బ్రాహ్మణుడికి జన్మించి జైన బౌద్ధాది మతాల్ని ఖండించి స్మార్తం, వైష్ణవం, సౌరం, శాక్తేయం, గాణపతం, పాశుపతం అనే షణ్మతాలను స్థాపించాడు. గోవింద భగవత్పాదాచార్యుల శిష్యుడు. బ్రహ్మసూత్ర, భగవద్గీతాదులకు వ్యాఖ్యానం రచించాడు. శృంగేరి, జగన్నాథ, ద్వారక, బదరీనాథ పీఠాల్ని స్థాపించాడు. సనందనాదు లితడి శిష్యులు.

శంకరి : వరతనువనే బ్రాహ్మణుడి భార్య. చూ. వరతను.

శంకరుడు : 1. శివుడి పేరు. 2. భార్య చేతిలో మరణించిన వెర్రిబ్రాహ్మణుడు. ఆమె పేరు కలిప్రియ. భర్తను చంపి విటుడితో కలిసి పారిపోతుంది. అడవిలో ఈమె ప్రియుడు జంతువులకు చిక్కి మరణిస్తాడు. ఈమె ఇంటికి తిరిగి వచ్చి కార్తీకవ్రతం చేసేవాళ్లతో ఉండటం వల్ల పాపరహితయై స్వర్గాన్ని పొందుతుంది. – పద్మ.పురా.

శంకుకర్ణుడు : 1. వారణాసిలోని కపర్దీశ్వర తీర్థంలో నివసించిన ముని. ఒక బ్రాహ్మణుణ్ణి పిశాచత్వంనుంచి రక్షిస్తాడు. – పద్మ. 2. ధృతరాష్ట్ర వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. – భార. 3. శివుడి అనుచరుడు. కుబేరుడి ఆస్థానంలో ఉండేవాడు. – భార. 4. పార్వతి సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు పుష్పదంతుడు. – భార.

శంకుకర్ణేశ్వరుడు : ఒక శివమూర్తి. దీన్ని పూజిస్తే అశ్వమేధయాగం చేసిందానికి పదిరెట్లు ఫలితం వస్తుంది. – భార.

శంకుడు : 1. హిరణ్యాక్షుడి కొడుకు. – అగ్ని. 2. ద్రౌపది స్వయంవరానికి వచ్చిన యాదవరాజు. ఇతడు మహారథి. – భార. 3. పాండవవంశంలోని జనమేజయుడి కొడుకు. – భార.

శంకురోమ : కద్రూ కశ్యపుల సంతానం. సర్పం. దీనికి వెయ్యి తలలున్నాయి. – మత్స్య.

శంకు శిరస్సు : దను పుత్రులలో ఒకడు.

శంఖచూడుడు : 1. కుబేరుడి సేవకుడు. బలరామకృష్ణులు గోపికలతో విహరిస్తుంటే గోపికలను మాయం చెయ్యాలనిచూసి కృష్ణుడి చేతిలో మరణిస్తాడు. కృష్ణు డితడి శిరో రత్నాన్ని బలరాముడి కిస్తాడు. – భాగ. 2. రాక్షసుడు. దంభుడి కొడుకు. బ్రహ్మవల్ల కృష్ణకవచం పొంది, తులసిని వివాహమాడతాడు. దేవతలమీద యుద్ధానికి వెళ్ళబోతుంటే విష్ణువు బ్రాహ్మణ రూపంలో వచ్చి కృష్ణకవచమడుగుతాడు. అప్పుడు శివు డితణ్ణి సంహరించాడు. పూర్వం ఇతడు సుదాముడు. శాపవశాన ఇలా పుట్టాడు. ఇతడి ఎముకలనుంచే శంఖాలు పుట్టాయి. – శివ, బ్ర.వై.

శంఖణుడు : వజ్రనాభుడి కొడుకు.

శంఖతీర్థం : సరస్వతీ నదీతీరానున్న పుణ్యస్థలం. – భార.

శంఖనఖం : వరుణుణ్ని ఆరాధిస్తూ అతడి సభలో ఉండే సర్పం. - భార.

శంఖపదుడు : స్వారోచిష మనువు కొడుకు. ఇతడి కొడుకు సువర్ణాభుడు. - భార.

శంఖపర్వతం : మేరు పర్వతం దగ్గరున్న పర్వతం. చూ. కురంగ పర్వతం.

శంఖపాలుడు : నలుగురు లోకపాలకులలో ఒకడు.

శంఖపిండం : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

శంఖం : ఒక ఏనుగు. ప్రభాసతీర్థంలో మునులను బాధిస్తుంటే కేసరి అనే వానరం దీన్ని చంపుతుంది. - రామా.

శంఖమేఖలుడు : మహర్షి. ప్రమద్వరను చూడటానికి స్థూలకేశుడి ఆశ్రమానికి వెళ్లారు. - భార.

శంఖలిక : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

శంఖశిరసుడు/శంఖశీర్షుడు : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

శంఖస్రవస : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

శంఖాలు : శంఖచూడుడి ఎముకలనుంచి పుట్టినవి. - బ్ర.వై.

శంఖిని : 1. కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే సౌందర్యం అధికమౌతుంది. - భార. 2. మహాశంఖుడనే మొసలి భార్య.

శంఖుడు : 1. కద్రూకశ్యపుల కొడుకు. సర్పం. నారదు డితణ్నే మాతలికి పరిచయం చేస్తారు. - భార. 2. విరాటరాజు కొడుకు. గోగ్రహణ సందర్భంలో దుర్యోధనుడితో పోరాడతాడు. భారతయుద్ధంలో ద్రోణుడితణ్నే వధిస్తారు. - భార. 3. లిఖితుడి సోదరుడు. రుషి. లిఖితుడు తన వనంలో పండ్లను తన ఆజ్ఞలేకుండా తిన్నందుకు రాజు దగ్గరకు పోయి శిక్ష అనుభవించి రమ్మంటాడు. రాజు చేతులు నరికిస్తారు. ఇతడా చేతుల్ని మళ్ళీ రప్పిస్తారు. - భార. 4. కేకయదేశపు రాజు. - భార. 5. హయగ్రీవుడనే రాక్షసుడు.

శచి : పులోమకూతురు. కాబట్టి పౌలోమ అంటారు. ఇంద్రుడి భార్య. కొడుకు జయంతుడు. కూతురు జయంతి. నహుషుడు ఇంద్రుడైనప్పుడు శచీదేవిని తన కోరిక తీర్చమంటాడు. ఆమె సప్తర్షులు మోసుకొనివచ్చే పల్లకీమీదవస్తే ఆహ్వానిస్తా నంటుంది. నహుషుడు సప్తర్షులను ఆ రకంగా చెయ్యమంటాడు. వారితణ్నే శపిస్తారు. ఆవిధంగా ఈమె ఆపద తప్పించుకుంటుంది.

శచీదేవి : కన్యాకాంబై వెలసింది. చూ. కన్యాకాంబ. - భార.

శం(చం)డామార్కులు : చండుడు, అమార్కుడు అనే ఇద్దరు రుషులు రాక్షసుల గురువులు. వీళ్ళవల్లే రాక్షసులు అజేయులయ్యారు. సోమరసం ఆశచూపించి దేవతలు వీరిని తమవైపు ఆకర్షించుకొని రాక్షసులను నిర్వీర్యులను చేస్తారు. చివరకు వీరిద్దరికీ సోమ రసం ఇవ్వరు. - తైత్తిరీయ సంహిత.

శతకుంభ : పవిత్రమైన నది. అగ్ని జన్మస్థానం ఇదే అని భావిస్తారు. - భార.

శతగామి : జటాయువు కొడుకు.

శతగోపుడు : గొల్లవాడు. నందుడి బావమరిది. రాధ తండ్రి. - పాండు.

శతఘంట : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

శతచంద్రుడు : శకుని సోదరుడు. కౌరవుల పక్షాన పోరాడి భీముడి చేతిలో ఓడిపోతాడు. - భార.

శతజిత్తు : 1. యాదవవంశపు రాజు. సహస్రజిత్తు కొడుకు. మహాహయుడు, వేణుహయుడు, హేహయుడు ఇతడి కొడుకులు. కార్తవీర్యార్జును డితడి సంతతివాడే. - భాగ. 2.

జాంబవతి శ్రీకృష్ణుం కొడుకు ప్రభాసతీర్థంలో యాదవులతో పోరాడి మరణిస్తాడు - భాగ

శతజ్యోతి : సుభ్రాటుడి కొడుకు ఇతడికి లక్షమంది కొడుకులు - భార

శతద్యుమ్నుడు : చాక్షుషమనువు కొడుకు - మత్స్య ముద్గలుడికి స్వర్ణభవనమిచ్చి ముక్తి పొందుతాడు - భార

శతద్రు : ఒక నది దీన్నిప్పుడు సట్లజ్ నది అంటున్నారు వశిష్ఠుడు పుత్రశోకం భరించలేక నదిలోపడి ఆత్మహత్య చేసుకుందామని దూకుతాడు ఆ నది ఇతడి తీవ్రతను భరించలేక అప్పుదిక్కులకు ప్రవహిస్తుంది అప్పట్నుంచి దీనికి శతద్రు అనే పేరొచ్చింది ఋగ్వేదంలో కూడా దీని ప్రస్తావన ఉంది - భార

శతధన్వుడు . 1 అశోకుడి వంశం వాడైన సోమశర్మ కొడుకు ఇతడి కొడుకు బృహద్రథుడు - భాగ 2 రాజు సత్రాజిత్తు తన కూతుర్ని మొదట ఇతని కిస్తానని తరువాత శ్రీకృష్ణుడి కిస్తాడు ఇతడు కృతవర్మ అక్రూరుల మాటలు విని సత్రాజిత్తును సంహరిస్తాడు శ్రీకృష్ణుడితణ్ని వధిస్తాడు - భాగ

శతధృతి : 1 బ్రహ్మ 2 ప్రాచీన బర్హి భార్య సముద్రుడి కూతురు ప్రచేతసుల తల్లి

శతపత్రవనం : ద్వారకకు పశ్చిమానున్న అరణ్యం సుకక్ష అనే పర్వతం ఈ అరణ్యం మధ్యలో ఉంది - భార

శతపర్వ . శుక్రాచార్యుడి భార్య - భార

శతబల కుముద పర్వతంమీది రావిచెట్టు మీనాక్షీదేవి ఇక్కడ నివసిస్తుంది దీన్నుంచి వచ్చేపాలు తాగితే ఆకలిదప్పులుండవు -దేభా

శతబలి : సుగ్రీవుడి నాయకత్వంలో ఉన్న వానరం ఒక వానరసైన్యానికి అధిపతి - వా రామా

శతబిందువు : బిందుమతి తండ్రి ఇతడు తన కూతుర్ని మాంధాత కిచ్చి వివాహం చేస్తాడు - భాగ

శతభిష(క్కు) : ఒక నక్షత్రం ఈ నక్షత్రమున్న రోజున సుగంధ ద్రవ్యాలు దానం చేస్తే మరణం తర్వాత అప్సరసల్తో సుఖించవచ్చు - భార

శతమఖుడు : ఇంద్రుడు నూరు యజ్ఞాలు చేసినవాడని అర్థం

శతముఖుడు/శతముఖ రావణుడు : 1 సహస్రముఖ రావణుడి భార్య ఇందుముఖి తండ్రి ఇతడు పాతాళ రావణుణ్ని ఓడిస్తాడు కఠోర కుఠారమనే దివ్యాస్త్రాన్ని కూతురు పెళ్ళిలో కట్నంగా ఇస్తాడు మా సహస్రముఖ రావణుడు 2 శివభక్తుడు రాక్షసుడు వందల సంవత్సరాలు శివుడి గురించి తపస్సుచేసి అనేకవరాలు పొందాడు - భార

శతయూపుడు కేకయవంశపు రాజర్షి సింహాసనాన్ని కొడుకులకిచ్చి కురుక్షేత్రానికి తపస్సుకు వెళ్ళి అక్కడ ధృతరాష్ట్రుడులవల్ల ఆశ్రమ జీవనం గడిపే విధానం తెలుసుకుంటాడు ఇతడి తాత సహస్రచిత్యుడు - భార

శతరథుడు . భారతదేశపు రాజు యమసభలో ఉండి అతణ్ని ఆరాధిస్తుంటాడు - భార

శతరుద్రుడు జీవితం భ్రమ అనే విషయాన్ని చెప్పడానికి వ్యాసు డితడి కథను శ్రీరాముడికి చెప్తాడు జీవటుడిగా ఉండే ఇతడికి స్వప్నంలో అనేక జన్మలు గడిచిపోతుంటాయి చివరకు రుద్రుడిగా ఉన్నప్పుడు ఇతడికి స్వస్వరూప జ్ఞానం కలిగి మాయాప్రభావానికి ఆశ్చర్యపడతాడు - జ్ఞానవాసిష్ఠం

శతరూప . బ్రహ్మ మనస్సునుంచి సగం స్త్రీరూపంగా సగం పురుషరూపంగా పుట్టిన శక్తి - మత్స్య

శతలోచనుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార

శతవని : రాజర్షి. ఇతడి కొడుకును శాతవనేయు డంటారు. – ఋగ్వేదం.

శతవలి : సుగ్రీవుడి సేనలో ఒక నాయకుడు. సీతను వెదకడానికి ఉత్తరదిశగా వెళ్లాడు. – రామా.

శతశీర్ష : నాగరాజు వాసుకి భార్య. – భార.

శతశృంగం : పర్వతం. పాండురా జిక్కడే తపస్సు చేశాడు. – భార.

శతశృంగుడు : 1. రాక్షసుడు. ఇతడి కొడుకులు సదముడు, విదముడు, దముడు అనేవాళ్ళు. – భార. 2. శతశృంగ పర్వతంమీద నివసించే ముని. పాండురాజును శపించిం దితడే. – భార.

శతసహస్రం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడి స్నానం వెయ్యిగోదానాల ఫలితా న్నిస్తుంది. మిగతా పుణ్యస్థలాలకన్నా ఇది వెయ్యిరెట్లు మహిమ కలది. – భార.

శతసాహస్రకం : గోమతీ నదీ తీరానున్న రామతీర్థంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసి భుజిస్తే వెయ్యిగోదానా లిచ్చిన ఫలితం వస్తుంది. – భార.

శతసేనుడు : యదువంశంవాడు. కృష్ణుడి వంశస్థుడైన ఉగ్రసేనుడి కొడుకు.

శతహ్రద : జయుడనే రాక్షసుడి భార్య. విరాధుడి తల్లి. – రామా.

శతాక్షి : దేవి మరోరూపం.

శతానంద : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. – భార.

శతానందుడు : 1. అహల్య, గౌతముల కొడుకు. జనక రాజుకు పురోహితుడు. ఇతడి కొడుకు సత్యధృతి. – భార. 2. ఒక ఋషి. – భార.

శతానీకుడు : 1. ఉపపాండవులలో ఒకడు. ద్రౌపదీ నకులుల కొడుకు. – భార. 2. విరాటరాజు తమ్ముడు. యుద్ధంలో భీష్ముడితణ్ని వధిస్తాడు. – భార. 3. జనమేజయుడి కొడుకు. భూమి, వసుమతి భార్యలు. శాండిల్యుడితో పుత్రకామేష్టి చేయించిన తర్వాత సహస్రానీకుడు పుడతాడు. ఇతడిని అశ్వమేధ దత్తుడనీ అంటారు. ఇంద్రుడికి సహాయం చెయ్యడానికి వెళ్ళి మరణిస్తాడు. – భార./భాగ. 4. యయాతి వంశంవాడు. బృహద్రథ, దుర్దముల తండ్రి. – భాగ. 5. నకులుడి కొడుకు. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. – భార. 6. కురువంశంలోని ఒక రాజర్షి.

శతాయువు : ఊర్వశీ పురూరవుల కొడుకు. – భార.

శతోదరి : సుబ్రహ్మణ్యుడి అనుచరి. – భార.

శత్రుఘాతి : శత్రుఘ్నుడి కొడుకు. ఇతడు వైదిశం అనే పట్టణానికి రాజు. – రామా.

శత్రుఘ్నుడు : సుమిత్ర, దశరథుల కొడుకు. సోదరుడు లక్ష్మణుడు. కాని ఇతడు భరతుడితో కలిసి ఉండేవాడు. భార్య శ్రుతకీర్తి. సుబాహుడు, శ్రుతసేనుడు కొడుకులు. సరయూనదిలో పడి మరణిస్తాడు. – రామా.

శత్రుజిత్తు : 1. రాజు. ఋతధ్వజుడి (కువలయాశ్వుడి) తండ్రి. 2. లీలావతి, ధ్రువసింధుల కొడుకు. ధ్రువసింధువు మరణం తర్వాత రాజ్యాన్ని సుదర్శనుడనే ఇంకో కొడుక్కి ఇవ్వా లనుకుంటాడు. కానీ లీలావతి తండ్రి యుధాజిత్తు దీన్ని వ్యతిరేకించి యుద్ధంచేసి రాజ్యాన్ని శత్రుజిత్తు కిప్పిస్తాడు. – దే.భా.

శత్రుంజయుడు : 1. సౌవీర రాకుమారుడు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. – భార. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. – భార. 3. యోధుడు. కర్ణుడి సోదరుడు. కౌరవపక్షాన పోరాడి అర్జునుడిచేతిలో మరణిస్తాడు. – భార. 4. యోధుడు. కౌరవపక్షాన పోరాడి అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. – భార. 5. ద్రుపదుడి కొడుకు. అశ్వత్థామ

ఇతణ్ని వధిస్తాడు. - భార. 6. సౌవీర రాజు. కణికు డితడికి రాజనీతిని నేర్పిస్తాడు. - భార.

శత్రుతపనుడు : దను, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. - భార.

శత్రుంతపుడు : దుర్యోధనుడి పక్షాన పోరిన రాజు. గోగ్రహణ సమయంలో అర్జును డితణ్ని వధిస్తాడు. - భార.

శత్రుమర్దనుడు : మదాలస, రుతధ్వజుల మూడో కొడుకు. - మార్కండేయ.

శత్రుసహుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

శథుడు : దను. కశ్యపుల కొడుకు. రాక్షసుడు.

శని : ఛాయ, సూర్యుల కొడుకు. మను, తపతులు ఇతడి సోదరులు. రాబోయే యుగంలో శనే మనువుగా అవతరిస్తాడు. ఛాయాసుతుడనే పేరుంది. - భార.

శంతనుడు : భీముడి కొడుకైన ప్రతీపుడి కొడుకు. దేవాపి, బాహ్లీకు లితడి సోదరులు. దేవాపి రాజ్యాన్ని విడిచి వెళ్తాడు. ఇతడు రాజౌతాడు. గంగాతీరంలో గంగ స్త్రీరూపంలో రాగా మోహించి ఆమె షరతుల కంగీకరించి వివాహమాడతాడు. ఆమె ఏడుగురు శిశువుల్ని గంగపాలు చేస్తుంది. ఎనిమిదోవాడిని కూడా అలాగే చేయబోతుంటే ఇత డడ్డుపడతాడు. గంగ ఇతణ్ని వదలివెళ్తుంది. ఆ శిశువే భీష్ముడు. సత్యవతిని మోహించి ఆమె తండ్రి విధించిన షరతులు ఒప్పుకోలేక వెనక్కి వచ్చి దిగులుపడుతుంటాడు. భీష్ము డిది గమనించి సత్యవతి తండ్రి షరతులను అంగీకరించి ఆమెను తెచ్చి తండ్రికి ఇస్తాడు. శంతనుడు ఇతడికి ఇష్టం వచ్చినపుడు మరణించేట్లు వరమిస్తాడు. సత్యవతీ శంతనులకు చిత్రాంగదుడు, విచిత్రవీ ర్యుడు పుడతారు. పూర్వం ఇతణ్ని మహాభిషు డనేవారు. - భార.

శబరి : బోయకాంత. పూర్వం ఈమె చిత్ర కవచుడనే గంధర్వుడి కూతురు. వీతిహోత్రుడి భార్య. ఇతడు నిత్యం ధ్యానంలోనే ఉండటంవల్ల కల్మాషుడనే వేటగాణ్ని ప్రేమిస్తుంది. భర్తకిదితె లిసి బోయకాంతగా పుట్టమని శపిస్తాడు. ఆమే శబరి. శ్రీరాముడికి తాను తిని పరీక్షించిన ఫలాల నిస్తుంది. శ్రీరాముడవే స్వీకరించి ఆమెకు మోక్షాన్నిస్తాడు. - కంబరామా.

శబరిమల : దక్షిణ భారతదేశంలోని పవిత్రస్థలం. ఇక్కడి దేవుడు అయ్యప్ప. మొదట ఇతడు మధుర రాజు ఆహ్వానం మీద అతడి ఆస్థానానికి వెళ్ళి సర్వసైన్యాధ్యక్షుడిగా ఉండేవాడు. ఆ తర్వాత దాన్ని వదలి కేరళలోని శబరిమలమీద వెలిశాడు. చూ. శాస్త.

శబరులు : మ్లేచ్ఛజాతి. వశిష్ఠుడి ధేనువు నందినినుంచి పుట్టారు. మొదట్లో మాంధాత రాజ్యంలో ఉండేవారు. హత్యలు, దొంగతనాలు వీరి వృత్తి. పరశురాముడికి భయపడి దాక్కున్న రాజులు చాలామంది శబరులుగా మారారు. - భార.

శబలం : 1. కద్రూ కశ్యపుల సంతానం. సర్పం. - భార. 2. ఏనుగు. ప్రభాసతీర్థంలో మునులను బాధిస్తుంటే కేసరి అనే వానరం దీన్ని వధిస్తుంది.

శబలాక్షుడు : దివ్యమహర్షి. ఒకసారి భీష్మణ్ని దర్శిస్తాడు. - భార.

శబలాశ్వుడు : కురువంశపురాజు. తండ్రి అవీక్షిత్తు. - భార.

శబలాశ్వులు : అసిక్నీ, దక్షుల కొడుకులు. తండ్రి సృష్టి చెయ్యమంటే వారు బయల్దేరు తారు. నారదుడు వచ్చి "మీ అన్నలు హర్యశ్వులు సృష్టి చెయ్యలేదు; ఈ సంసార బంధం మీకు మాత్రం ఎందు"కంటాడు. వీరు సృష్టి చెయ్యాలనే ఆలోచన మానుకొని తపస్సుకు వెళ్తారు. - భాగ./విష్ణు.

శబస్తుడు • ఇక్ష్వాకు వంశస్థుడు మొదటి యువనాశ్వుడి కొడుకు బృహదశ్వుడి తండ్రి గౌడదేశంలో శాబస్తి అనే పట్టణాన్ని నిర్మించాడు

శమంతక మణి : సూర్యుడు సత్రాజిత్తు కిచ్చిన మణి ఇది ప్రతిరోజూ ఎనిమిది బారువుల బంగారాన్ని ఇస్తుంటుంది ఇది చేతులు మారి చివరకు కృష్ణుడి దగ్గరకు చేరుతుంది

శమంతపంచకం క్షత్రియుల్ని సంహరించిన తర్వాత పరశురాముడు వారి రక్తాన్ని ఐదు మడుగులు చేసి పితృతర్పణం చేస్తాడు దీన్నే శమంతపంచక మంటారు - భార

శమరుడు : ముని ధర్మరాజుకు గయామా హాత్మ్యం చెప్తాడు - భార

శమి : రాజు ఉశీనరుడి కొడుకు - భాగ

శమీకుడు 1 ద్వారకలోని ఎడుగురు మహారథుల్లో ఒకరు వృష్ణివంశపు యోధుడు - భార 2 ముని సమాధిలో ఉండి దాహమిమ్మన్న పరీక్షిత్తు మాటలు వినడు రాజు కోపించి చచ్చిన పామును మెడలోవేసి వెళ్తాడు శమీకుడి కొడుకు ఏడురోజుల్లో ఈ పామును వేసినవాడు మరణిస్తాడని శపిస్తాడు ఇతడు కొడుకు అలా చేసినందుకు విచారించి ఆ విషయాన్ని పరీక్షిత్తుకు చెప్పిస్తాడు లొఝ్మి గర్భంనుంచి పడ్డ గుడ్లని కాపాడతాడు - భాగ

శమీవృక్షం • చూ అగ్ని

శముడు : ధర్ముడనే మనువు కొడుకు భార్య ప్రాప్తి - భార

శంపాకుడు . పవిత్ర బ్రాహ్మణుడు సర్వ సంగ పరిత్యాగం గొప్ప విషయమని ఇతడి అభిప్రాయం - భార

శంబరాసురుడు . 1 రాక్షసుడు దేవతల్ని అడవులకు వెళ్ళగొట్టాడు వాళ్ళక్కడ్నుంచే ఏదిరి స్తుంటే దముడు వ్యాళుడు ఘుటుడు అనేవారిని సృష్టించాడు బ్రహ్మ ప్రోత్సాహంతో దేవతలు వీరందర్నీ సంహరిస్తారు - జ్ఞానవాసిష్ఠం దస్యుల రాజు - (ఋగ్వేదం) దనువు కశ్యపుల కొడుకు 2 జటాసురుడి కొడుకు కృష్ణుడి కొడుకు ప్రద్యుమ్నుడి వల్ల తనకు మరణముందని విని పుట్టిన వెంటనే అతణ్ణి సముద్రంలో పడేస్తాడు అతణ్ణి ఓ చేప మింగుతుంది దాన్నో జాలరి పట్టుకొని శంబరాసురుడి కూతురు కిస్తాడు ఆమె చేపనుకోసి పిల్లవాణ్ణి చూసి పెంచుతుంటుంది ఒతడే ప్రద్యుమ్నుడు అతడే శంబరాసురుణ్ణి సంహరిస్తాడు - విష్ణు

శంబరుడు . ముని మాహిష్మతిని మహిష రూపంలోనే ఉండమని శపిస్తాడు కొడుకు పుట్టి నతర్వాత శాపవిమోచనమౌతుందని చెప్తాడు - వరా

శంబళపురం కలియుగంలో విష్ణుమూర్తి విష్ణువర్మ అనేపేరుతో అవతరించే పట్టణం - భార

శంబుకుడు శూద్రయోగి శ్రీరాముడు పరిపాలిస్తున్నప్పుడు ఇతడు తపస్సుచేసి ఇంద్రలో కానికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాడు దీనిఫలితంగా బ్రాహ్మణ బాలుడు మరణిస్తాడని శ్రీరాము డితణ్ణి సంహరిస్తాడు - ఉరా

శంబుడు . శాకల్యుడు హస్తినాపురంలోని బ్రాహ్మణుడు ధృతరాష్ట్రుడడవికి వెళ్ళ పోతున్నప్పుడు ఇతడు పురజనుల తరపున సంతాపవాక్యాలు చెప్తాడు - భార

శంభుడు : 1 అంబరీషుడి కొడుకు - భార 2 సురభి కశ్యపుల కొడుకు ఏకాదశ రుద్రుల్లో ఒకడు - అగ్ని 3 శూర్పణఖ విద్యుజ్జిహ్వుల కొడుకు లక్ష్మణుడి చేతిలో మరణిస్తాడు - రామా 4 ఒక అగ్ని - భార 5 రుక్మిణీ కృష్ణుల కొడుకు - భార 6 భరతవంశపు రాజు ఉగ్రసేనుడి ఎనభైమంది కొడుకుల్లో ఒకడు - భాగ

శంభువు ధ్రువుడి భార్య శిష్టి భవ్యుడు ఈమె కొడుకులు - విష్ణు

శమ్యాకుడు బ్రాహ్మణుడు భీష్ముడితో ధనాన్ని గురించి వాదిస్తాడు - భార

శంయానిపాతం • దూరాన్ని కొలిచే సాధనం బలవంతుడైన మానవుడు ఎదన్నా వస్తువును దూరంగా విసిరేస్తే ఆ మనిషికి వస్తువుకు మధ్య ఉన్న దూరాన్ని శంయా ని పాత మంటారు - భార

శమ్యాప్రాసం వేదవ్యాసుడి ఆశ్రమం పేరు సరస్వతీ నదికి పశ్చిమాన ఉంది వ్యాసుడు భాగవతం రాసిం దిక్కడే - భాగ

శంయుడు : బృహస్పతి కొడుకు భార్య సత్య భరద్వాజుడు భరతుడు కొడుకులు - భార

శయుడు • ఒక మహర్షి - ఋగ్వేదం

శరగుల్మ—.—రాముదండులోని వానరం - వా రామా

శరణుడు . వాసుకి వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

శ(స)రణ్య సూర్యుడిభార్య -ఋగ్వేదం

శరద్వంతుడు గౌతముడి కొడుకు చిన్నప్ప ట్నుంచీ ధనుర్వేద మంటే ఆసక్తి ఎక్కువ ఇంద్రుడు పంపిన జానపదిని చూసి ఇత డికి రేత పతన మౌతుంది దీన్నించే కృపి కృపులు పుడతారు ఇతడు కృపుడికి విలువిద్య నేర్పుతాడు - భార

శరభంగాశ్రమం పుణ్యస్థలం దీన్ని దర్శిం చినవారి కుటుంబాలు పవిత్ర మౌతాయి - భార

శరభంగుడు శ్రీరాముడరణ్యవాసం చేసే టప్పుడు దండకారణ్యంలో నివసించిన ముని ఇంద్రుడు స్వర్గానికి రమ్మంటాడు కానీ శ్రీరా ముణ్ని చూడాలని తిరస్కరిస్తాడు రాము డితడు ఉండేచోటు చూపించమంటే సుతీక్ష్ణుడి దగ్గరకు వెళ్ళమంటాడు తర్వాత ఇతడు అగ్నిలో ప్రవేశించి స్వర్గానికి వెళ్తాడు - రామా

శరభం : 1 తక్షక వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార 2 ఐరావత వంశంలోని సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

శరభుడు . 1 దను కశ్యపుల కొడుకు రాక్షసుడు - భార 2 యముణ్ని ఆరాధించే ఒక మహర్షి - భార 3 చేదిరాజు ధృష్టకేతువు సోదరుడు పాండవపక్షపాతి - భార 4 శకుని సోదరుడు భీముడి చేతిలో మరణిస్తాడు - భార 5 వీరభద్రుడు నృసింహమూర్తిని ఓడించడానికి శరభుడుగా అవతరించాడు శివపురాణం

శరలోమ మహర్షి దాశూరుడి తండ్రి ప్రపంచం భ్రమ అనే విషయాన్ని చెప్పడానికి వశిష్ఠుడు దాశూరుడి (శ్వేతుడి) కథను రాము డికి చెప్తాడు ప్రపంచపు అనిత్యత్వాన్ని గురించి దాశూరుడు తన కొడుకును విశదపరుస్తుంటే దాన్ని వశిష్ఠుడు రహస్యంగా వింటాడు - జ్ఞానవాసిష్ఠం

శరవణం • 1 పార్వతీపరమేశ్వరులు రహ స్యంగా విహరించే అరణ్యం ఒకసారి వీరిద్దరూ క్రీడిస్తున్నప్పుడు కొందరు పురుషులు అక్కడికి వస్తారు పార్వతి వీరిని చూసి ఈ అరణ్యం చుట్టుపక్కలకు వచ్చేవారు స్త్రీలౌతారని శపి స్తుంది ఇక్కడికి ఇలుడు వచ్చి స్త్రీగా మారతాడు - మత్స్య 2 సుబ్రహ్మణ్యస్వామి జన్మించిన ప్రదేశం

శరవిందుదు/శశబిందుదు • భరతవంశంలో జన్మించిన రాజు చిత్రరథుడి కొడుకు ఇత డికి పదివేలమందికి పైగా భార్యలున్నారు ఒక్కొక్కళ్ళకు లక్షలమంది పిల్లలున్నారు - భాగ

శరస్తంబం : పురాతన పుణ్యస్థలం ఇక్కడ స్నానంచేస్తే అప్సరసలతో సేవ చేయించుకుం టారు - భార

శరారి : సీతను వెదకడానికి వెళ్ళిన వానరాల్లో ఒకటి - వా రామా

శరావతి : ఒక ఏరు. దీని ఒడ్డున రెల్లు ఎక్కువగా మొలిచి ఉంటుంది. కాబట్టి శరావతి అనే పేరు వచ్చింది.

శరాసనుడు : చూ. చిత్రశరాసనుడు.

శరుడు : దేవగంధర్వుడు. అర్జునుడి జన్మది నోత్సవాలలో పాల్గొంటాడు. - భార.

శర్కుడు : కుశాంబుడి కొడుకు. ఇతడి సోదరుడు గాని. - బ్రహ్మాండ.

శర్యాతివనం : పవిత్రారణ్యం. శ్రీకృష్ణుడితో కైలాసానికి వెళ్తున్నట్లు కలగన్న అర్జునుడు కలలో దీన్ని చూస్తాడు. దాటుతాడు. - భార.

శర్మకం : ప్రసిద్ధమైన గ్రామీణప్రాంతం. భీష్ముడు దీన్ని వశపరచుకుంటాడు. - భార.

శర్మి : బ్రాహ్మణుడు. పండితుడు. చూ. పర్ణశాల.

శర్మిష్ఠ : వృషపర్వుడనే రాక్షసుడి కూతురు. ఈమె స్నానం చేసివచ్చి పొరపాటున దేవ యాని బట్టలు కట్టుకుంటుంది. దేవయాని కోపిస్తుంది. ఈమె దేవయానిని బావిలోకి తోసి ఇంటికెళ్తుంది. తర్వాత శర్మిష్ఠ తండ్రి ఈమెను దేవయానికి దాసిగా పంపి శుక్రుణ్ణీ, దేవయానినీ తన నగరాని కాహ్వానిస్తాడు. యయాతి, దేవయానులతో దాసిగా వెళ్ళి అతడివల్ల ద్రుహ్యు, అనువు, పూరుడు అనే కొడుకుల్ని కంటుంది. యయాతి తర్వాత పూరుడే రాజౌతాడు. - భార.

శర్యాతి : 1. బహుగవుడి కొడుకు. 2. వైవస్వత మనువు కొడుకు. భార్య స్థవిష్ఠ. కూతురు సుకన్య. కొడుకు ఆనర్తుడు. కూతురిని చ్యవనుడికిచ్చి వివాహం చేస్తాడు. చ్యవనుడు శర్యాతిచేత యజ్ఞం చేయిస్తాడు. - భార./భాగ/మత్స్య. 3. పూరువంశపురాజు. అహంయాతి తండ్రి. - భార.

శర్యుడు : నరిష్యంతుడి వంశస్థుడైన రాజు.

శర్వ : ఒక పవిత్రనది. - భార.

శర్వుడు : 1. మీఢావంశుడి కొడుకు. ఇతడి కొడుకు ఇంద్రసేనుడు. - భాగ. 2. ఏకాద శరుద్రుల్లో ఒకడు. - భాగ. 3. శ్రీకృష్ణుడి పేరు. - భార.

శలకరం : తక్షక వంశంలోని సర్పం. జన మేజయుడి సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

శలభ : అత్రి మహర్షి భార్య. - బ్రహ్మాండ.

శలభి : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

శలభుడు : 1. దను, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. తర్వాత జన్మలో బాహ్లికరాజు ప్రహ్లాదుడుగా పుడతాడు. - భార. 2. పాండ వుల పక్షాన పోరిన యోధుడు. కర్ణు డితణ్ణి వధిస్తాడు. - భార.

శలాక : వశిష్ఠ గోత్రానికి చెందిన ధనంజయుడి భార్య. చూ. ధనంజయుడు.

శలావంతుడు : శిలకుడి తండ్రి. - ఛాన్దో.ఉ.

శలుడు : 1. గాంధారి కొడుకు. 2. సుశోభన, పరీక్షిత్తుల కొడుకు. వేటకు వెళ్ళి మృగాన్ని తరిమికొట్టలేక వామదేవుడి గుర్రాలు వేగం కలవని విని వెళ్ళి అడిగి తీసుకుంటాడు. కానీ తిరిగి ఇవ్వడు. వామదేవుడు అడిగినా ఇవ్వక అతణ్ణి శూలాలతో పొడిపించబోతాడు. వామదేవుడు సృష్టించిన రాక్షసులు శలుణ్ణీ, ఇతడి తమ్ముడు తలుణ్ణీ వధిస్తారు. - భార.

శల్యసారథ్యం : చూ. శల్యుడు.

శల్యహరణి : చూ. మృతసంజీవని.

శల్యుడు : సంహ్లాదుడే శల్యుడిగా పుడతాడు. భార. మద్రదేశపురాజు. మాద్రి ఇతడి సోదరి. కొడుకు రుక్మరథుడు. దుర్యోధనుడి సేవలకు సంతోషించి కౌరవపక్షాన చేరి కర్ణుడి సారథిగా ఉండి అతడి మనస్సు వికలం చేస్తాడు. కర్ణుడి మరణం తర్వాత ఇతడే సేనాధిపతి అవుతాడు. ధర్మజుడి చేతిలో మరణిస్తాడు. శల్యసారథ్యం అనేమాట వెన్నుపోటుకు పర్యాయంగా వచ్చింది. - భార.

శవస్తుడు : యువనాశ్వుడి కొడుకు. శావస్తి అనే నగరంలో జన్మించాడు. ఇతడి కొడుకు బృహదశ్వుడు. - భాగ.

శశకం : ఒక కులం. కర్ణుడు తన దిగ్విజయ యాత్రలో ఈ శశకుల రాజును ఓడిస్తాడు. - భార.

శశబిందుడు : చూ. శరవిందుడు.

శశయానం : పుణ్యస్థలం. ఈ స్థలంలోని సరస్వతీ నది నీటిలో పౌర్ణమినాటి చంద్రుడు కుందేలు ఆకారంలో కనిపిస్తాడు. ఇక్కడ స్నానం చేస్తే చంద్రుడికున్నంత ప్రకాశిత్వం వస్తుంది. - భార.

శశలోముడు : పురాణ ప్రసిద్ధుడైన రాజు. కురుక్షేత్రంలో తపస్సుచేసి స్వర్గాన్ని పొందుతాడు. - భార.

శశాంకుడు : చంద్రుడు. శశాన్ని (కుందేలును) చిహ్నంగా కలవాడని వ్యుత్పత్తి.

శశాదుడు : ఇక్ష్వాకు పెద్ద కొడుకు. ఇతడిపేరు వికుక్షి . శ్రాద్ధంకోసం తెమ్మన్న శశాల మాంసాన్ని తిని ఎంగిలిది తెచ్చాడు. కాబట్టి శశాదు డయ్యాడు. తండ్రి ఇతనికి దేశబహిష్కార శిక్ష విధిస్తాడు. ఇతడి కొడుకు పురంజయుడు. - విష్ణు/భాగ.

శశికం : భారతదేశంలోని గ్రామీణ ప్రాంతం. - భార.

శశికళ : సుబాహువనే కాశీరాజు కూతురు. ధ్రువసింధుడి కొడుకు సుదర్శనుణ్ని ప్రేమిస్తుంది. తండ్రి స్వయంవరాన్ని ప్రకటించి యుద్ధంవచ్చే సూచనలు గమనించి దాన్ని రద్దుచేసి ఆ రాత్రే వీరిద్దరికి వివాహం చేస్తాడు. - మార్క.

శశిబిందుడు : రాజు. ఇతడికి లక్షమంది భార్య లున్నారు. వీరిలో ఒక్కొక్కరికీ చాలామంది కొడుకులున్నారు. ఇతడనేక యాగాలు చేశాడు.

శశోలూకముఖి : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.-భార.

శాకటాయనుడు : ప్రసిద్ధ వ్యాకరణవేత్త. యాస్క, పాణినుల కన్నా ముందువాడు. 'ఉణాది సూత్రపార' కర్త. - పాణినీయం.

శాకద్వీపం : సప్తద్వీపాల్లో ఒకటి. దీనిగురించి సంజయుడు ధృతరాష్ట్రుడికి చెప్తాడు. దే.భా.

శాకం : శాకద్వీపంలోని వృక్షం. ఈ వృక్షాన్ని బట్టే ఈ ద్వీపానికీ పేరు వచ్చింది. - భార.

శాకంభరి : దేవికి ప్రీతిపాత్రమైన స్థలం. ఇక్కడ మూడురాత్రులు ఉపవసిస్తే పన్నెండేళ్ళు శాకాన్ని తిన్న ఫలితం పొందుతారు. - భార.

శాకయన్యుడు : మహర్షి. చూ. బృహద్రథుడు.

శాకలద్వీపం : రాజ్యం. దీని రాజు ప్రతివింధ్యుడు. అర్జును డితణ్ని జయిస్తాడు. - భార.

శాకలం : పురాణ ప్రసిద్ధమైన పట్టణం. ఒకప్పుడిది మద్రదేశ రాజధాని. దీన్నిప్పుడు 'సియాల్కోట్' అంటున్నారు. - భార.

శాకల్యం : మద్రదేశానికి రాజధాని.

శాకల్యముని : రుషి. పరశువనే రాక్షసు డితణ్ని మింగడానికి వస్తే తన విశ్వరూపం చూపి అతణ్ని గౌతమీ తీరానికి వెళ్ళి సరస్వతిని ప్రార్థించమంటాడు. యాజ్ఞవల్క్యుడితో వాదించి ఓడి ప్రాణత్యాగం చేస్తాడు.

శాకల్యుడు : సౌభరి కొడుకు. రుగ్వేదశాఖను ఐదు విధాలుగా విభజించి వాత్స్యుడు, మౌద్గల్యుడు, శాలీయుడు, గోముఖుడు, శిశిరుడు అనేవారికి ఉపదేశిస్తాడు. వీళ్ళు దాన్ని జాతుకర్ణి అనేవాడి కుపదేశిస్తారు. - భాగ

శాకవక్త్రుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

శాకుని : మహర్షి. మధువనంలో నివసించేవాడు. ఇతడికి తొమ్మిదిమంది కొడుకులు. - పద్మ.

శాకులు సింధునదీ సంగమస్థానపు పశ్చిమ దిగ్భాగం శాకదేశం ఈ దేశప్రజలు శాకులు

శాక్తేయులు : తంత్రోపాసకులు వామా చార సంప్రదాయాన్ని అవలంబిస్తారు సర్వం శక్తిమయం జగత్ అని విశ్వసిస్తారు

శాక్యముని బృహద్బలుడి వంశంవాడు తండ్రి గోతముడు కాబట్టి ఇతడు గౌతముడు క్రీ॥శ॥ 600 సం॥ ముందు ఉన్నాడు ఇతడికి ఎడోతరంవాడు సుమిత్రుడు ఇతణ్నే బుద్ధుడు అని చెప్తారు

శాఖుడు సుబ్రహ్మణ్యుడి సోదరుడు - విష్ణు

శాంఖాయుడు . ఋగ్వేదశాఖలో పనిచేసిన ఆచార్యుడు

శాండిలి ప్రజాపతి భార్య అగ్ని తల్లి - భార

శాండిల్యుడు . 1 ముని ధాన్యమాలినిని మోహిస్తాడు ఆమె రజస్వల కావడంతో స్నానం చేసి వస్తానంటుంది స్నానం చెయ్యగానే రావణు డామెతో రమిస్తాడు ఇతడు ఈమెను రావణుణ్నే శపించి హనుమంతుడివల్ల ఈమెకు శాపవిమోచన మౌతుందని చెప్తాడు - రామా 2 ఋషి ఇతడి వరంవల్లే విష్ణుమతి శతానీకులకు సహస్రానీకుడు పుడతాడు - కథాసరిత్సాగారం 3 ఋషి భక్తి సూత్రాలు రాశాడు

శాతకర్ణుడు . ముని దర్భలకొసలు తింటూ తపస్సు చేస్తుండేవాడు ఇంద్రుడు పంపిన ఐదుగురు అప్సరసలకు లొంగి వారితో ఒక కొలనులో విహరిస్తుండేవాడు దాన్నే పంచాప్సర మనేవారు - రఘు

శాతాతపుడు : ఆరధ్యాయాల్లో గద్యపద్యాల్లో ఒక స్మృతిని రచించినవాడు

శాంత సురభి అనుగ్రహంవల్ల దశరథుడికి పుట్టిన కూతురు ఈమె లో/రోమపాదుడి దగ్గర పెరుగుతుంది పరశురాముడికి భయపడి దశరథు డీమెను ఋష్యశృంగుడి కిచ్చి వివాహం చేస్తాడు - విరా

శాంతకర్ణుడు ఆంధ్రరాజు శ్రీకృష్ణుడి కొడుకు ఇతడి కొడుకు పౌరమాసుడు భాగ

శాంతనవుడు వ్యాకరణవేత్త పాణినికన్నా ముందువాడు ఫిట్సూత్రం ఇతడి రచన ఇది వేదాల్లోని స్వరాల్ని గురించి ప్రస్తావిస్తుంది దీన్ని నాలుగు అధ్యాయాలుగా విభజించాడు

శాంతమయుడు . ఒక పూర్వకాలపు రాజు - భార

శాంతరజసుడు · కాశీరాజు త్రికకల్పవుడి కొడుకు రాజి అనే రాజు తండ్రి - భాగ

శాంతి 1 దేవహూతి కర్దముల కూతురు అధర్వుడి భార్య - భాగ 2 ప్రసూతి దక్షుల కూతురు - విష్ణు

శాంతికల్పం అధర్వవేదంలోని ఐదు సంహి తల్లో ఒకటి అధర్వవేద కర్త ముంజికేశుడు శాంతికల్పంలో యజ్ఞయాగాదులు పూజలు చేసే విధానం ఉంటుంది

శాంతిదేవ/శాంతిదేవి దేవకుడి కూతురు వసుదేవుడి భార్య - వాయు

శాబస్తి గౌడదేశంలో శబస్తుడు నిర్మించిన పట్టణం

శాభాక/శలాక · చూ ధనంజయుడు

శాంబుడు . ఆపుడనే వసువు కొడుకు మత్స్య

శామ యముణ్నే అనుసరించే కుక్క ఇది సరమ సంతానం - బ్రహ్మ

శామిత్రం · ఒక యజ్ఞంలో నిర్వహించే విధి/హక్కు - భార

శారద బ్రాహ్మణుడి కూతురు వివాహం కాగానే ఈమె భర్త పాముకాటుతో మరణిస్తాడు ఒక బ్రాహ్మణుడీమెను ఉమామహేశ్వర వ్రతం

చెయ్యమంటాడు. ఆమె చేస్తుంది. పార్వతి ప్రత్యక్షమై ఈమె పూర్వజన్మ విశేషాలను చెప్పి స్వప్న సంభోగంవల్ల పూర్వజన్మలోని భర్తవల్ల కొడుకు పుడతాడని చెప్తుంది. తర్వాత వీరు గోకర్ణక్షేత్రంలో కలుసుకుంటారు. - బ్రహ్మ.

శారదాండాయని : రాజ. భార్య శ్రుతసేన. ఈమె కుంతి సోదరి. భార్య అనుమతితో పుంసవన యజ్ఞాన్ని చేస్తాడు. అప్పుడు దుర్జయాదులు పుడతారు. - భార.

శారద్వతి : అప్సరస్త్రీ. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంది.

శార్ఙ్గం : శ్రీకృష్ణచాపం. ఇంద్రుడి చాపం 'విజయ'తో ఇది సరితూగుతుంది. మూడు దివ్యచాపాల్లో ఇదొకటి. దీన్ని బ్రహ్మ నిర్మించి కృష్ణుడి కిచ్చాడు. - భార.

శార్ఙ్గరవుడు : మహర్షి. సర్పయాగ పురోహితుల్లో ఇత డొకడు. - భార.

శార్ఙ్గికులు : మందపాలుడి కొడుకులు. ఖాండవ దహనమప్పుడు వీరి కేమీకాదు.

శార్దూలి : క్రోధవశ, కశ్యపుల కూతురు. ఈమెనుంచే పులి, చిరుతపులి జాతులు ఉద్భవించాయి. - వా.రామా.

శార్దూలుడు : రావణుడి కొలువులో ఉండే వేగువాడు. సముద్రందాటి వచ్చే రాముణ్ని చూసి ఆ విషయం రావణుడికి చెప్తాడు. - రామా.

శాలంకాయనుడు : కన్యకాపురాణాన్ని చెప్పిన ముని. - కన్య.

శాలకటంకటం/సాలకటలంక : అలంబుస పేరు. చూ. అలంబుస.

శాలి : గురుపరంపరలోని మహర్షి. చూ. గురుపరంపర.

శాలికుడు : దివ్య మహర్షి. శ్రీకృష్ణుణ్ని దర్శించి సంభాషిస్తాడు. - భార.

శాలిపిండం : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

శాలివాహనుడు : ఒక శక పురుషుడు. విక్రమార్కుణ్ని వధించాడు. విక్రమార్కుణ్ని నర్మద వరకు తరుముకొని పోయాడు కాబట్టి నర్మదకు దక్షిణాన శాలివాహన శకం, ఉత్తరాన విక్రమార్క శకం వాడుకలో ఉంది. వైద్య, అశ్వశాస్త్రాలే కాక సప్తశతి అనే సంకలిత కావ్య గ్రంథాన్ని రచించాడు.

శాలిశిరసుడు : దేవగంధర్వుడు. ముని, కశ్యపుల కొడుకు. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటాడు. - భార.

శాలిశూకుడు : అశోకుడి మనమడైన సంయుతుడి కొడుకు. ఇతడి కొడుకు సోమశర్ముడు. - భాగ.

శాలిసూర్యం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. శాలిహోత్రుడు ఇక్కడే నివసించాడు. ఇక్కడ స్నానం చేస్తే సహస్రగోదాన ఫలితం వస్తుంది. - భార.

శాలిహోత్రుడు : ముని. తపః ప్రభావంవల్ల కొలను, చెట్టు సంపాదిస్తాడు. కొలనులో నీళ్ళు తాగితే ఆకలిదప్పిక లుండవు; చెట్టుకింద ఉంటే వర్షం, ఎండ రావు. పాండవులకు నీతిశాస్త్రం బోధిస్తాడు. - భార.

శాలూకుని : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడి దశాశ్వతీర్థంలో స్నానం చేసినవారికి పది అశ్వమేధయాగాలు చేసిన ఫలితం వస్తుంది. -భార.

శాల్మలి : చంద్రవంశపురాజు. కురుమహారాజు మనమడు. అవీక్షిత్తు కొడుకు. ఇతడికి ఏడుగురు సోదరులు. - భార.

శాల్మలీద్వీపం : సప్తద్వీపాల్లో ఒకటి. దీని చుట్టూ ఇక్షురస సముద్రం ఉంది. దీంట్లో ఏడు పర్వతాలు, ఏడు నదులు ఉన్నాయి. ఇక్కడ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను కపిల, అరుణ, పీత, కృష్ణులని పిలుస్తారు. ఇక్కడ

మనశ్శాంతినిచ్చే శాల్మలి అనే వృక్షం ఉంది. - విష్ణు.

శాల్వసేని : దక్షిణ భారతదేశంలోని పురాతన స్థలం. - భార.

శాల్వాయనుడు : ప్రాచీన భారతదేశపు రాజు. జరాసంధుడికి భయపడి దక్షిణభారతదేశానికి పారిపోతాడు. - భార.

శావంతుడు : పృథువంశంలోని రాజు. యువనాశ్వుడి కొడుకు. బృహదశ్వుడి తండ్రి. - దే.భా.

శావస్తి/శ్రావస్తి : శవస్తుడు నిర్మించిన నగరం. - భాగ.

శాశ్వతుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. విశ్వగంధుడు, విశ్వకుడు అనేపేర్లు ఉన్నవాడు. పృథుడి కొడుకు.

శాస్త : జగన్మోహిని, శివుల కొడుకు. ఇతడే అయ్యప్ప. దేవతలను కాపాడుతుంటాడు. ఇతడి కొడుకు కాలభైరవుడు. - స్కాంద.

శిక్షకుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

శిఖండం : వృత్రాసురుడి రక్తంనుంచి పుట్టిన వస్తువు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకీ వస్తువులు తినడం నిషిద్ధం. - భార.

శిఖండి : 1. అనమిత్రుడి కొడుకు. 2. శూరుడి కొడుకు. విదూరథుడి పౌత్రుడు. - భాగ. 3. అంతర్ధానుడి భార్య. హవిర్ధానుడి తల్లి. - విష్ణు. 4. ద్రుపదరాజు కూతురు. తల్లిదండ్రులు తమకు పుట్టింది కొడుకే అని ప్రకటించి వివాహ ప్రకటన చేస్తారు. హేమవర్మ కూతురు ఇతణ్ని వివాహం చేసుకోబోయి ఇతడు పురుషుడు కాడని గ్రహించి తండ్రితో చెప్తుంది. అతను దండయాత్రకు వస్తాడు. శిఖండి ప్రాయోపవిష్టుడు కాబోతుంటే ఒక యక్షుడు తన పుంస్త్వాన్ని శిఖండి కిచ్చి, ఇతడి స్త్రీత్వాన్ని తాను తీసుకుంటాడు. భారతయుద్ధంలో భీష్ముడికి ఎదురుగా ఉండి అతడి మరణానికి కారకు డౌతాడు. - భార. పూర్వజన్మలో అంబ. అంబకు భీష్ముడిపై కోపం ఉంది. ఆకోపా న్నిరకంగా తీర్చుకుంది. - భార.

శిఖండిని : 1. విజితాస్యుడి భార్య. పావకుడు, పవమానుడు, శుచి అనే త్రేతాగ్ను లీమెకు పుట్టారు. - భాగ. 2. అర్చి భార్య. ఈమె కొడుకు హవిర్ధానుడు. - బ్రహ్మ.

శిఖావర్తుడు : యక్షుడు. కుబేరుడి ఆస్థానంలో ఉంటూ అతణ్ని ఆరాధిస్తుంటాడు. - భార.

శిఖావానుడు : మహర్షి. ధర్మరాజు సభలోనివాడు. - భార.

శిఖి : కశ్యపుడి వంశంలోని సర్పం. - భార.

శిఖిధ్వజుడు : ఏడో మన్వంతరంలో పూర్వ ద్వాపరయుగంలో మాళవదేశాన్ని పాలించిన రాజు. భార్య చూడాల. వీళ్ళిద్దరూ రాజయోగాన్ని ఆచరిస్తారు. చూడాలే ముందు సిద్ధి పొందుతుంది. - జ్ఞానవాసిష్ఠం.

శిగ్రులు : ఒక కులానికి చెందినవారు. దాశరాజ్ఞ యుద్ధంలో సుదాసులకు వ్యతిరేకంగా పోరాడి ఓడిపోతారు. - ఋగ్వేదం.

శితికంఠుడు : సర్పం. బలరాముణ్ని పాతాళానికి తీసుకొని వెళ్ళడానికి ఎదురువచ్చిన వాటిలో ఇదికూడా ఉంది. - భార.

శితికేశుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

శిని : 1. యుధాజిత్తు కొడుకు. ఇతడి సోదరు డనమిత్రుడు. వసుదేవుడి కిచ్చి పెళ్ళి చెయ్యడానికి శిని దేవకిని తెస్తుంటే దారిలో సోమదత్తు డడ్డగిస్తాడు. సోమదత్తుణ్ని ఓడించి అవమానించి శిని దేవకిని వసుదేవుడి కిచ్చి వివాహం చేస్తాడు. - భాగ./భార. 2. విదూరథుడి కొడుకు. ఇతడి కొడుకు భోజుడు. - భాగ. 3. అనమిత్రుడి కొడుకు. ఇతడి

కొడుకు సత్యకుడు. - భాగ. 4 రాజు గర్గుడి కొడుకు - భాగ.

శిఫ : ఋగ్వేదం ప్రస్తావించిన నది ధనాన్నప హరించినందువల్ల కుయవుడిందులో పడతాడు - ఋగ్వేదం

శిబి : 1 ప్రహ్లాదుడి కొడుకు 2 మాధవి ఉశీనరుల కొడుకు ఇతడి పరిపాలనలో రాజ్యం సుభిక్షంగా ఉండేది శరణాగత రక్షణకు ప్రసిద్ధి చెందాడు ఇంద్రుడు అగ్ని ఇతణ్ని డేగ పావురాల రూపాలు ధరించి పరీక్షిస్తారు ఇతడు తన శరీరాన్నికూడా కోసి ఇవ్వడానికి వెనకా డకపోవడానికి సంతోషించి వరాలిచ్చి వెళ్తారు వృషదర్భ సువీర మద్ర, కేకయులు శిబి కొడుకులు - భార/భాగ. 3 ఉశీనరుడి వంశంవాడు - భాగ. 4 ఒక ఇంద్రుడు 5 ఒక రాజర్షి

శింశుపాయనుడు ఒక పౌరాణికుడు

శింశుమ గాంధార రాజు కూతురు ఈమెనే సుకేశి అనికూడా అంటారు శ్రీకృష్ణుడీమెను వివాహమాడతాడు - భార

శింశుమారం జ్యోతిశ్చక్రం భగోళంలో అన్నిటికన్నా పైన ఉంటుంది ఇది సర్వదేవ తామయమైన పుండరీకాక్షుడి దివ్యదేహం

శింశుమారుడు . రాజు ఇతడి కూతురు భ్రమ ఈమె భర్త ధ్రువుడు

శియాలి : తంజావూరులోని పురాణ ప్రసి ద్ధమైన స్థలం శూరపద్మాసురుడికి భయపడి ఇంద్రుడిక్కడ తపస్సు చేస్తాడు - స్కాంద

శిరీషకం . కశ్యప వంశంలోని సర్పం - భార

శిరీషి • విశ్వామిత్రుడి కొడుకు - భార

శిల : ధర్మర్షి కూతురు మరీచి భార్య గయ దేవాలయంలో ఈమె ఒక రాయిగా పడిఉంది మహర్షి శాపమే దీనికి కారణం - వాయు

శిలకుడు : శలావతుడి కొడుకు మా ప్రవాహణుడు.

శిలవానుడు : దివ్యముని శ్రీకృష్ణ శిలవాను లోకహారి మాట్లాడుకుంటారు - భార

శిలాదుడు • ముని అయోనిజుడైన కొడుకు కోసం శివుణ్ని ప్రార్థిస్తాడు శివుడనుగ్రహిస్తాడు నందే శిలాదుడి కొడుకుగా పుడతాడు - శ్రీశై

శిలాయూపుడు : విశ్వామిత్రుడి కొడుకు - భార

శిలి : తక్షక వంశంలో జన్మించిన సర్పం సర్పయాగంలో మరణిస్తుంది - భార

శిలుడు : రాజు పారియాత్రుడి కొడుకు కోరి కలు తీరకముందే ఇతడికి ముసలితనంవస్తుంది ఇతడి కొడుకు ఉన్నాభుడు - రఘు.

శిలోద్భేదం : ఒక తీర్థం

శివ అనలుడనే వసువు భార్య మనోజ వుడు అవిజ్ఞాతగతి ఈమెకొడుకులు -భార

శివగంగ : అగ్ని పెద్ద కొడుకైన అంగిరసుడి భార్య

శివజ్వరం • మా జ్వరం

శివదూతి • దేవి ఈమే కౌశిక శుంభ నిశుంభులు బాధపెడుతున్న విషయాన్ని దేవ తలు ఈశ్వరుడితో చెప్తారు శుంభనిశుంభులకు దూతగా శివుడీమెను పంపిస్తాడు అందుకే ఈమెను శివదూతి అంటారు - మార్క

శివధర్మం : ఉపపురాణాల్లో ఒకటి

శివపూజ • శివారాధనకు కొన్ని నియమా లున్నాయి నందికేశ మహాకాలుల్ని మొదట పూజించాలి తర్వాత గంగ యమునలను గణాలను వాస్తుపురుషుణ్ని శక్తిని ధర్మాలను పూజించాలి ఆ తర్వాత నవశక్తుల్ని (వామ జ్యేష్ఠ రౌద్రి కాళి కాలవికరిణి బాలవికరిణి బలప్రమాథిని సర్వభూతదమని మనోన్మను లను పూజించాలి) అప్పుడు శివపూజ చెయ్యాలి - అగ్ని

శివబ్రాహ్మణుడు : శివభక్తుడు శ్రీకాళహస్తిలో శివలింగార్చన చేసేవాడు దీన్నే తిన్నడుకూడా పూజించేవాడు తిన్నడి పూజను ఈ బ్రాహ్మణు డసహ్యించుకొనేవాడు శివు డతన్నే రహస్యంగా ఉండమని చెప్పి తిన్నడి భక్తిని చూపెడతాడు ఒకసారి ఈ ప్రదేశంలో కరువు వచ్చింది అప్పుడు మధురను నక్కీరుడు పరిపాలిస్తు న్నాడు శివు డీబ్రాహ్మణుడికి పద్యాలుచెప్పి వాటిని నక్కీరుడి సభలో చదవమంటారు నక్కీరుడు శివబ్రాహ్మణుణ్నే ఆక్షేపిస్తారు ఈ విషయాన్ని శివబ్రాహ్మణుడు శివుడికి చెప్తాడు శివు డితడికి సాయుజ్యం ప్రసాదిస్తాడు

శివభస్మం . ఇది విష్ణువుని కూడా శివభక్తుడిగా మార్చింది విష్ణువుకు స్వస్వరూప జ్ఞానం కలగడానికి శివభస్మం తోడ్పడుతుంది

శివం • ప్లక్షద్వీపంలోని ఏడు విభాగాల్లో ఒకటి. - భా ౕ

శివరాత్రి శివరాత్రి పుణ్యదినం చతుర్దశిన ఇది వస్తుంది ఈరోజున నిద్రాహారాలు మాని శివపూజ చెయ్యాలి బ్రహ్మ విష్ణువులకు జరిగిన యుద్ధాన్ని నివారించడానికి శివుడు మాఘమాసంలోని చతుర్దశిన వారిద్దరిమధ్య ఆవిర్భవిస్తాడు అందుకని శివరాత్రి సిరోజు జరుపుకుంటారు - కల్లూరి రామాయణం

శివరాత్రి రోజు శివపూజ చేసి అనేక పాపాలు చేసిన సుకుమారుడు కూడా స్వర్గానికి వెళ్లాడు - శివరాత్రి మాహాత్మ్యం

శివలింగం : శివలింగానికి అర్చనలో అధిక ప్రాధాన్యం ఉంది దారుకావనంలో ఋషిపత్నుల ప్రవర్తనచూసి ఆగ్రహించిన మునులు శివుణ్నే శిక్షిస్తారు ఇది భూలోకంలో శివలింగావిర్భా వానికి కారణమౌతుంది

శివశర్మ : సర్వశాస్త్ర పారంగతుడైన బ్రాహ్మ ణుడు భార్య గుణవతి యజ్ఞశర్మ వేదశర్మ ధర్మశర్మ విష్ణుశర్మ సోమశర్మ అనే ఐదు గురు కొడుకులున్నారు ఐదుగురిలో నలుగురిని రకరకాలుగా పరీక్షించి వారిని విష్ణులోకానికి పంపిస్తారు ఐదోవాడి చేత అనేక సేవలు చేయించుకొని భార్యతో సహా వైకుంఠానికి వెళ్తారు ఐదోవాడైన సోమశర్మ తీవ్రతపస్సు చేసి మృత్యుఘడియల్లో రాక్షసులకు భయప డుతూ మరణిస్తారు అందుకని తర్వాతి జన్మలో ప్రహ్లాదుడిగా పుడతాడు - పద్మపురా

శివుడిచాపం దక్షుడి యజ్ఞంలో శివుడికి భాగమివ్వక దేవతలే హవ్యాలు తీసుకున్నారు శివుడు కోపించి చాపాన్ని తీసుకొనివెళ్ళి దక్షయజ్ఞ ధ్వంసం చేసి దేవతల్నికూడా బాధిస్తాడు దేవతలు శరణువేడతారు శివుడు శాంతించి చాపాన్ని వారికిస్తాడు వారు దేవరాతుడికి అతడు వారి సంతానానికి ఇస్తాడు అదే జనకుడి దగ్గర ఉంటుంది దాన్నే శ్రీరాముడు విరుస్తాడు - రామా

శివుడు : త్రిమూర్తులలో ఒకడు లయకారకుడు నివాసం కైలాసం భార్య పార్వతి ఉమా రస్వామి వినాయకుడు కొడుకులు వాహనం ధ్వజం నంది బ్రహ్మకు పూజ లేకుండేట్లు శపిస్తాడు - శివ క్షీరసాగర మథన సమయంలో వచ్చిన హాలాహలాన్ని—కంఠంలో —నిలుపుకొని నీలకంఠు డయ్యాడు ఇతడి ధనుస్సు పినాకం - భార విష్ణువు మోహినీ అవతారం ధరించినప్పుడు దాన్ని మోహిస్తాడు వీరికి కాల భైరవుడు శాస్త్ర పుడతారు - స్కాంద సతిని తనను అవమానించాడని దక్షయజ్ఞ ధ్వంసం చేస్తాడు అప్పుడే చంద్రుణ్నే శిరస్సుపై ఉంచుకుంటాడు - మార్క వీరికి పుట్ట బోయే కొడుకుల బలపరాక్రమాలను దృష్టిలో ఉంచుకొని దేవతలు భయపడి వీరి సురతానికి ఆటంకం కలిగిస్తుండేవారు త్రిపురాసురులను సంహరించడానికి శివుడు దేవతల తేజస్సును స్వీకరించాడు అప్పుడితడికి భూమి రథమైంది వేదాలు గుర్రా లైనాయి సూర్యచంద్రులు చక్రాలయ్యారు బ్రహ్మ రథసారథి అయ్యాడు

– భార. గజాసురుణ్నే సంహరించడంవల్ల కృత్తివాసు డనే పేరు వచ్చింది. – శివ. ఇతడి కేశ్వరుడనే పేరుకూడా ఉంది. కైలాసాన్ని ఎత్తిన రావణుడికి గర్వభంగం చేస్తాడు. – రామా. భృగువు శాపంవల్ల శివుడి శరీ రాన్ని కాక లింగాన్నే పూజిస్తారు. – వేంక. విషాన్ని కంఠంలో నిలిపినందువల్ల కాలకంఠుడనే పేరువచ్చింది. మహాదేవు డనికూడా పిలుస్తారు.

శివోద్భేదం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసిన వారికి వెయ్యి గోవుల్ని దానమిచ్చిన ఫలితం వస్తుంది. – భార.

శిశిర పర్వతం : మేరు పర్వతం దగ్గరున్న పర్వతం.

శిశిరుడు : మనోహర, సోముల కొడుకు. – భార.

శిశునాగుడు : శిశునాగ వంశంలో మొదటి వాడు. మగధరాజు నందివర్ధనుణ్నే జయించి ఈ వంశాన్ని స్థాపిస్తాడు. కొడుకు కాకవర్ణుడు. – మత్స్య.

శిశుపాలుడు : దమఘోషుడి కొడుకు. తల్లి సాత్వతి. ఈమె శ్రీకృష్ణుడి మేనత్త. పూర్వం ఇతడు హిరణ్యకశిపుడు. ఈ జన్మలో వికృత రూపంలో పుడతాడు. ఇతణ్నే ఎత్తుకుంటే వికృతరూపం పోతుందని, ఎత్తుకున్నవారే ఇతణ్నే సంహరిస్తారని ఆకాశవాణి చెప్తుంది. శ్రీకృష్ణు డెత్తుకోగానే ఇతడి వికృతరూపం పోతుంది. ఇత డనేక అకృత్యాలు చేస్తుంటాడు. కాని శ్రీకృ ష్ణుడు సహిస్తాడు. చివరకు రాజసూయంలో శ్రీకృష్ణుణ్నే నిందించినపు డితణ్నే వధిస్తాడు. శిశుపాలుడి కొడుకు ధృష్టకేతుడు. శిశుపాలుణ్నే సునీధు డనీ పిలుస్తారు. – భార.

శిశుమారం : మొసలిరూపంలోని నక్షత్రాల సముదాయం. – విష్ణు

శిశుమార ముఖి : సుబ్రహ్మణ్యుడి అనుచరి. – భార.

శిశుమారుడు : ఋషి. మొసలి రూపంలో నీళ్ళలో నివసిస్తుంటాడు. ఇంద్రుణ్నే పొగడ టానికి ఒప్పుకోడు. తపశ్శక్తివల్ల సామవిద్యను పొందుతాడు. – పంచవింశ బ్రాహ్మణం.

శిశురోమ : తక్షకుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. – భార.

శిశువు : సుబ్రహ్మణ్యుడి వరంవల్ల సప్తమా తృకలకు పుట్టినవాడు. ఇతడి కళ్ళు రక్తపు రంగులో ఉంటాయి. – భార.

శిష్ట : ధన్య, ధ్రువుల కొడుకు. శిష్ట భార్య సుచ్ఛాయ. వీరికి కృప, రిపుంజయ, వృత్త, వృకులు పుడతారు. – మత్స్య.

శిష్టి : శంభువు (ధన్య), ధ్రువుం కొడుకు. ఇతడి భార్య సుచ్ఛాయ. వీరికి రిపుంజయుడు, కృపుడు, వృత్తుడు, వృకతేజసుడు పుడతారు. – విష్ణు./మత్స్య.

శీఘ్రగుడు : సంపాతి కొడుకు. – మత్స్య.

శీఘ్రుడు : అగ్నివర్ణుడి కొడుకు. ఇతడి కొడుకు మరువు. యోగసిద్ధుడై కలాప గ్రామంలో ఉండేవాడు. – భాగ.

శీతపూతన : భయంకరమైన పిశాచి. ఇది స్త్రీలకు గర్భస్రావం కలిగిస్తుంటుంది.–భార.

శీతాశి : శాకద్వీపంనుంచి ప్రవహించే నది. – భార.

శీర్కాలి : దక్షిణ భారతదేశంలోని పుణ్యస్థలం. తంజావూరు జిల్లాలోని కుంభకోణానికి దగ్గరున్న దీన్ని బ్రహ్మపురమనీ పిలుస్తారు.

శీలవతి : విష్ణుశర్మ కూతురు. చంద్రగుప్తుడి భార్య. ఈమె కొడుకు వరరుచి. – విక్ర.చరి.

శుకనాభుడు : రావణుడి పక్షాన ఉన్న రాక్షసుడు. – వా.రామా.

శుక సంగీతి : ఒక గంధర్వుడు. చూ. ప్రమోహిని.

శుకసారణులు : రావణుడి చారులు. రాముణ్నే

విడిచి రమ్మని సుగ్రీవుడికి చెప్పటానికి ప్రయత్నం చేస్తారు. రాముడి బలాన్ని అంచనా వెయ్యడానికి వానర రూపంలో వస్తారు. విభీషణుడు వీరిని గుర్తిస్తారు. వానరులు వీరిని సంహరింపబోతారు. కానీ శ్రీరాముడు వద్దనటంతో ఆగిపోతారు. - రామా.

శుకి : కశ్యపుడి కూతురు. తల్లి తామ్ర. ఈమె నత, వినతలకు జన్మనిచ్చింది. - వా.రామా.

శుకుడు : 1. వృషుడి తండ్రి. - భాగ. 2. వ్యాసుడి కొడుకు. ఘృతాచిని చూసి రేతఃపతనం పొందిన వ్యాసుడి కితడు పుడతాడు. - (దే.భా.) జనకుడి దగ్గర కొంత విద్య నేర్చుకుంటాడు. - భార. పీవరిని వివాహమాడి కృష్ణుడు, గౌరప్రభుడు, భూరి, దేవశ్రవుడు అనే కొడుకుల్ని, కీర్తి అనే కూతుర్ని కంటాడు. పరీక్షిన్మహారాజుకు ఏడు రోజులు భాగవతం చెప్తాడు. నారదు డితడికి తత్త్వోపదేశం చేసిన తర్వాత కైలాసానికి వెళ్ళడానికి ఆకాశాని కెగిరి కొంతదూరం వెళ్ళి ప్రకృతిలో కలిసిపోతాడు. - భార./భాగ.

శుక్తిమతి : చేదిదేశం దగ్గర ప్రవహించే నది. కోలాహల పర్వతం దీన్ని కామిస్తుంది. వీరి సంగమంవల్ల వసుపదుడనే కొడుకు, గిరిక అనే కూతురు పుడతారు. శుక్తిమతి ప్రవాహానికి కోలాహలం అడ్డంగా ఉండగా వసువు ఈ పర్వతాన్ని తొలగిస్తాడు. దీనికి బదులుగా నది తన కూతుర్ని, కొడుకును రాజు కిస్తుంది. - భార.

శుక్తిమానం : భీముడు ఆక్రమించిన ఒక పర్వతం. - భార.

శుక్రుడు : 1. రాక్షసుల గురువు. ఉశన భృగువు (కవి)ల కొడుకు. భార్య ఊర్జస్వతి. చండుడు, అమర్కుడు, త్వాష్ట్రుడు, ధరాత్రుడు ఇతడి కొడుకులు. గురువు బృహస్పతి తండ్రైన అంగిరసుడు. గురువు విద్య నేర్పడంలో వ్యత్యాసం చూపడంతో గౌతముడి దగ్గరకు వెళ్తాడు. అతడు శివుణ్ణి ప్రార్థించమంటాడు. శివు డితడికి 'మృతసంజీవని' నేర్పుతాడు. దీన్ని ఇతడు రాక్షసులను బతికించడానికి ఉపయోగి స్తుండటంతో శివుడితణ్ణి మింగుతాడు. ఇతడు శుక్లరూపంలో బైటకొస్తాడు. - కాశీ. ఇతడికి జయంతి ద్వారా దేవయాని పుడుతుంది. - మత్స్య. కచు డితడి దగ్గరకు మృతసంజీవనీ విద్య నేర్చుకోవడానికి వచ్చి ఇతడి మరణానికి కారకు డవుతాడు. కూతురికోసం వృషపర్వుడి నగరాన్ని విడిచిపెడతాడు. - భాగ. బలి వామనుడికి దానమివ్వకుండా అడ్డు పడతాడు. వామనుడు దర్భపుల్లతో పొడిచి ఇతడి కంటిని చిదుపుతాడు. అప్పటినుంచీ ఇతడు ఏకాక్షి అవుతాడు. - భాగ. 2. హవిర్ధానుడి కొడుకు. - మత్స్య.

శుక్లుడు : పాండవుల పక్షాన పోరాడిన యోధుడు. పాంచాల దేశంవాడు. భారతయు ద్ధంలో కర్ణుడిచేతిలో మరణిస్తాడు. - భార.

శుంగుడు : అశోకుడి వంశంలోని బృహద్రథుడి సేనాపతి. రాజును చంపి రాజ్యం కైవసం చేసుకుంటాడు. ఇతడి కొడుకు అగ్నిమిత్రుడు. - భాగ.

శుచంతి/శుచంతుడు : ముని. అత్రి మహర్షి అభిమాని. ఋగ్వేదంలో ఇతడి ప్రస్తావన ఉంది. - ఋగ్వేదం.

శుచి : 1. అగ్నివంశంలో పుట్టిన దేవుడు. పావక, పవమాను లితడి సోదరులు. - విష్ణు. 2. నద్వల, మనువుల కొడుకు. - విష్ణు. 3. తామ్ర, కశ్యపుల కూతురు. - అగ్ని. 4. సూర్యవంశపురాజు. శక్రద్యుమ్నుడి కొడుకు. వనధ్వజుడి తండ్రి. - భాగ. 5. యముణ్ణి ఆరాధించే ఒక రాజు. - భార. 6. దమయంతిని సుబాహుపురం చేర్చిన వర్తకుడు. - భార. 7. విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార. 8. భృగుమహర్షి కొడుకు. - భార.

9 అంగిరసుడి వంశంలోనివాడు వశిష్ఠుడి శాపంవల్ల విజితాశ్వుడి కొడుకుగా పుడతాడు - భాగ

శుచిక : అప్సరస అర్జునుడి జన్మదినోత్సవా లలో పాల్గొన్నది - భార

శుచిముఖం : ఒక నరకం

శుచిముఖి : ప్రభావతి చెలికత్తె వజ్రనాభుడి కూతురు

శుచిరథుడు : భరతవంశపురాజు చిత్రరథుడి కొడుకు ధృష్ణుడి తండ్రి - భాగ

శుచివ్రతుడు : పూర్వకాలపు రాజు - భార

శుచిష్మంతుడు : మా వరుణుడు

శుచిస్మిత : 1 బ్రాహ్మణి భర్త సేవకు అంకితమైన స్త్రీ మా ధనంజయుడు 2 అప్సరస .కుబేరుడి సభలోఉంటుంది -భార

శుండికం పురాణ ప్రసిద్ధమైన నగరం కర్ణుడు దీన్ని జయిస్తాడు - భార

శుందుడు : పూరు వంశపు రాజు వితభయుడి కొడుకు బహువిధుడి తండ్రి - అగ్ని

శుద్ధుడు . భృగువంశపురాజు అనేనసుడి కొడుకు శుచి తండ్రి - భాగ

శునఃపుచ్ఛుడు శునశ్శేపుడి సోదరుడు

శునకుడు 1 సముద్రుడి కొడుకు ఇతడి కొడుకు శౌనకుడు - భార 2 పురంజయు డనే రాజు మంత్రి రాజును చంపి రాజ్యాన్ని పరిపాలిస్తాడు ఇతడి కొడుకు ప్రద్యోతనుడు - భాగ 3 పథ్యుడి శిష్యుడు అథర్వణవేదాన్ని పఠించాడు - భాగ 4 కృత్స్నమదుడి కొడుకు ఇతడి కొడుకు శౌనకుడు - భాగ 5 కృతుడి కొడుకు వీతిహోత్రుడి తండ్రి - భాగ

శునశ్శేపుడు : 1 రుచికుడి రెండో కొడుకు అంబరీషుడనే రాజు రుచికుడికి లక్ష గోవులను ఇచ్చి ఇతణ్ని యాగపశువుగా తీసుకొని వెళ్తాడు విశ్వామిత్రు డితణ్ని రక్షింపదలచి ఇతడికి బదు లుగా తన కొడుకుల్లో ఒకణ్ని వెళ్లమంటాడు ఎవరూ ఒప్పుకోరు విశ్వామిత్రు డితడికో మంత్రాన్ని ఉపదేశించి దాన్నే పఠించమంటాడు దీని ఫలితంవల్ల అంబరీషుడికి ఇంద్రుడు యాగ ఫలాన్నిచ్చి ఇతణ్ని విడిపిస్తాడు - రామా 2 అజీగర్తుడి కొడుకు కరువు రావడంతో అజీగర్తుడు ఇతణ్ని హరిశ్చంద్రుడికి అమ్ముతాడు దేవత లితణ్ని విడిపిస్తారు అందుకని దేవరాతుడనే పేరు వచ్చింది తర్వాత తపస్సు చేసి ఇతడ తండ్రికి కలిగిన పిశాచబాధను పోగొడతాడు

శునస్సఖుడు ఇంద్రుడు ఇంద్రు డోసారి సన్యాసి వేషం వేసుకొని ఒక కుక్కను వెంట బెట్టుకొని ప్రయాణిస్తుంటాడు అప్పుడు బ్రహ్మ సరస్సునుంచి తామర పువ్వును దొంగిలించా లని ప్రయత్నించి విఫలుడౌతాడు అప్పట్నుంచీ ఇతడికి శునస్సఖుడనే పేరు వచ్చింది - భార

శునాదేవి : వరుణుడి భార్య - వాయు

శుని : చంద్రవంశపురాజు వివస్వుడి కొడుకు శ్రుతుడి తండ్రి - భాగ

శుభ గాంధారి తోబుట్టువు ఈమెను కూడా ధృతరాష్ట్రుడు వివాహమాడతాడు - భార

శుభదంతి పుష్పదంతమనే దిగ్గజం భార్య

శుభదత్తుడు . పాటలీపుత్రంలో కట్టెలు కొట్టేవాడు చెట్లపై చిత్రాలు చెక్కేవాడు ఒకసారి అడవిలో కట్టెలు కొడుతూ నలుగురు యక్షులను చూస్తాడు వాళ్ళితణ్ని సేవకుడి- నియమించుకుంటారు కొన్నాళ్ళిలా సేవ చేసిన తర్వాత అతడు తన ఇంటికి వెళ్తానంటాడు వాళ్ళ దగ్గరున్న అక్షయపాత్రను కోరుకుంటాడు వాళ్ళు అది పగిలితే పనికిరాదని చెప్పి ఇస్తారు దాన్ని ఇంటికి తెచ్చుకొని కొన్నాళ్ళు సుఖం- జీవిస్తాడు తర్వాత కుండ పగిలిపోతుంది ఇతడు మళ్ళీ కట్టెలు కొట్టుకునేవాడిగా మారతాడు - కథాసరి

శుభవక్త్ర . సుబ్రహ్మణ్యుడి అనుచరి - భార

శుభాంగి 1 రుక్మి కూతురు ఈమె ప్రద్యుమ్నుణ్ని వరిస్తుంది - భాగ 2 కురుని భార్య విదూరథుడి తల్లి - భాగ 3 చిత్రాంగదుడి కూతురు దుర్యోధనుణ్ని వరించకుండా ముందుకు పోవడంతో ఇతడీమెను ఎత్తుకొని పోతాడు దండెత్తివచ్చిన రాజులను కర్ణుడు ఓడిస్తాడు - భార

శుభ్రుడు హవిర్ధానుడి కొడుకు - మత్స్య

శుంభనిశుంభులు రాక్షసులు శివుడి వల్ల అనేక వరాలు పొందారు పురుషులవల్ల మరణం రాకుండా వరం పొందారు వీరు యజ్ఞభాగా లపహరిస్తుండటంతో గౌరి శరీరంనుంచి కౌశిక అనే దేవి పుడుతుంది శుంభనిశుంభులు చండముండుల మాటలతో ఈమెను వివాహ మాడా లనుకొని కబురుపెడతారు యుద్ధంలో గెల్చినవారిని వివాహమాడతానని దేవి (కౌశిక) చెప్తుంది చివరకు వారీమె చేతిలో మరణిస్తారు - దేభా/మార్క

శుష్కుడు . ముని మహేంద్ర పర్వతం దగ్గర తపస్సు చేసుకొనే పరశురాముడి దగ్గరకు వెళ్ళి సముద్రుడు లోకకష్టాన్ని ముంచేశాడు నీవు వచ్చి రక్షించు దుష్ట సంహారార్థం ఆయుధం చేపట్టినా పాతకం రాదు" అని చెప్తాడు - బ్రహ్మో

శుష్ణుడు . రాక్షసుడు ఇంద్రుడితణ్ని ఓసారి ఓడిస్తాడు - ఋగ్వేదం

శూకరం . పురాణ ప్రసిద్ధమైన దేశం ఈ దేశపు రాజు కృతి ధర్మరాజుకు రాజసూయయాగ సందర్భంలో వేల ఏనుగుల్ని బహూకరిస్తాడు - భార

శూన్యపాలుడు . మహర్షి దివ్యలోక నివాసి - భార

శూన్యబంధుడు : తృణబంధుడి కొడుకు - భాగ

శూన్యవాదం మాధ్యమిక బౌద్ధులవాదం ఇది ప్రపంచం శూన్యమని చెప్తుంది

శూరతరుడు పటచ్చరుడనే రాక్షసుణ్ని సంహరించిన రాజు భారతయుద్ధంలో కౌరవుల పక్షాన ఉండేవాడు - భార

శూర పద్మాసురుడు రాక్షసుడు సురస కశ్యపుల కొడుకు త్వష్ట్ర ప్రజాపతి కూతురు పద్మకోమలను వివాహమాడాడు శివుడి గురించి తపస్సు చేశాడు కుమారస్వామితో యుద్ధం చేసి మరణిస్తాడు ఇతడి కొడుకు భానుకోపుడు సోదరుడు సింహవక్త్రుడు - స్కాంద

శూరసేన పురం మథురా పట్టణం

శూరసేనుడు 1 యాదవరాజు శత్రుఘ్నుడి- ఇద్దరు కొడుకుల్ని వధించి యాదవ రాజ్యస్థాపన చేశాడు కొడుకు వసుదేవుడు కూతురు కుంతి ఇతడి తండ్రి దేవమీఢుడు ఇతణ్ని చిత్రరథుడనీ అంటారు 2 కార్తవీర్యార్జునుడి కొడుకు పరశురాముణ్ని తప్పించుకొని బతికాడు - భాగ 3 రాజు కాంచనమాల తండ్రి 4 కౌరవపక్షాన పోరిన రాజు భీష్ముడేర్పరచిన క్రౌంచవ్యూహంలో ఉంటాడు 5 సితంతుడి కొడుకు ఇతడు ఇతడి సోదరులు అజిత లనే ఆమెను వివాహమాడతారు - భార 6 మాథురం శూరసేనం అనే దేశాల్ని పరిపాలించిన రాజు రాజధాని మధుర కొడుకు వసుదేవుడు - భాగ 7 చంద్రవంశపురాజు సంతానంలేదు అనేక వ్రతాలు చేసిన తర్వాత సర్పం పుడుతుంది దానికి మనుషుల మాటలు వస్తాయి అది తనకు ఉపనయనం చెయ్యమం టుంది శూరసేనుడు చేస్తాడు తర్వాత సర్పం వివాహం చెయ్యమంటుంది శూరసేనుడలానే చేస్తాడు వివాహానంతరం ఇతడికి శాపవిమోచన మౌతుంది - బ్రహ్మో

శూరుడు 1 కార్తవీర్యుడి కొడుకు జమదగ్నిని వధించి పరశురాముడి చేతిలో మరణిస్తాడు - బ్రహ్మో 2 యాదవరాజు కుంతి తండ్రి 3

ష్నుది కొడుకైన దేవమీఢుడు. ఇతణ్నే శూరు డంటారు. భార్య మారిష. వసుదేవుడు, దేవభాగుడు మొదలైన వా రితడి కొడుకులు. - భాగ.

శూర్పకుడు : రాక్షసుడు. మన్మథుడి చేతిలో మరణిస్తాడు. ఇందుకే మన్మథుడికి శూర్పకారాతి అనే పేరొచ్చింది.

శూర్పణఖ : కైకసి, విశ్వవోబ్రహ్మల కూతురు. రావణుడి చెల్లెలు. భర్త విద్యుజ్జిహ్వుడు. కొడుకు జంబుకాసురుడు. లక్ష్మణుడు పొరపాటున ఇతణ్నే వధిస్తాడు. శూర్పణఖ వీరిని మింగాలని వచ్చి మోహించి అవమానం పొందుతుంది. దానికి ప్రతీకారంగా సీతనెత్తుకు రమ్మని రావణుడికి చెప్తుంది. - రామా.

శూర్పారకం : కేరళపేరు. గోకర్ణంనుంచి పర శురాముడు విసిరిన 'శూర్పం' ఎక్కడ పడిందో అక్కడినుంచి గోకర్ణందాకా ఉన్న భూమిని శూర్పారకమని పిలుస్తారు. - భార.

శూలప్రోతం : ఇరవైఎనిమిది నరకాల్లో ఒకటి.

శృగాలుడు : స్త్రీ రాజ్యాధిపతి. - భార.

శృంగం : శివుడి వాద్య పరికరం. - భార.

శృంగవానం : పర్వతం. సిద్ధ, చారణుల నివా సభూమి. అర్జునుడు దీన్నోసారి దాటుతాడు. - భార.

శృంగవానుడు : ఒక రుషి. గాలవుడి కొడుకు. వృద్ధకన్య అనే స్త్రీని బలవంతంగా పెళ్ళాడుతాడు. ఆ మరునాడే ఆమె ఇతణ్నే వదిలి వెళ్తుంది. ఇత డామె వెంటనే వెళ్తాడు. - భార.

శృంగవిషుడు : రుషి. ఇంద్రు డితడి ఉదరం మంచి జన్మించాడు. - ఋగ్వేదం.

శృంగవేరం : కౌరవ్యకులంలోని సర్పం. సర్ప యాగంలో మరణిస్తుంది. - భార.

శృంగార శేఖరుడు : రాజు. రాగమంజరి తండ్రి. కూతురు చంద్రగుప్తుణ్నే ప్రేమించిందని తెలిసి అతడికిచ్చి వివాహం చేస్తాడు. ఈమె కొడుకే విక్రమార్కుడు. - విక్ర.చరి.

శృంగి : పరీక్షిత్తును శపించిన రుషి.

శృంగిబేరిపురం : రాముడి స్నేహితుడు గుహుడున్న స్థలం.

శృంగుడు : శమీకుడనే ముని కొడుకు. సమాధి (యోగస్థితి)లో ఉన్న తండ్రి శరీరం మీద పరీక్షిత్తు చచ్చిన పాముని వేశాడని విని ఏడురోజుల లోపు అతడు మరణిస్తాడని శపిస్తాడు. శమీకు డిది తెలుసుకొని ఆ రకంగా చెయ్యడం మంచిది కాదని చెప్తాడు. - భార.

శృంగులు : పుష్యమిత్రుడి వంశస్థులైన మగధదేశపు రాజులు. వీళ్ల పదిమంది. నూటపన్నెండేళ్ళు రాజ్యపాలన చేశారు.

శృంగేరి : శంకరాచార్యులు స్థాపించిన మఠం. చూ. శంకరాచార్యుడు.

శేషాద్రి : ఒక పర్వతం. చూ. శేషుడు.

శేషుడు : కద్రువ కొడుకు. తండ్రి కశ్యపుడు. తల్లి, సోదరులు వినతకు చేసిన ద్రోహాన్ని నిరసించి బ్రహ్మ గురించి తపస్సు చేస్తాడు. బ్రహ్మ ఇతణ్నే భూభారం వహించమంటాడు. - భార. ఒకసారి వాయు, శేషులకు యుద్ధం జరుగుతుంది. దాంట్లో శేషుడు ఓడిపోతాడు. - వేంక.

శైఖావత్యుడు : రుషి. సాల్వుడు తిరస్కరించిన అంబని ఓదారుస్తాడు. - భార.

శైబ్య : రుచికుడి కొడుకైన జ్యామఘుడి భార్య. చూ. జ్యామఘుడు.

శైబ్యం : కృష్ణుడి రథాశ్వాలలో ఒకటి. - భార.

శైబ్యుడు : 1. భారతదేశపు రాజు. సృంజయుడి తండ్రి. నారదపర్వతుల స్నేహితుడు. - భార. 2. శిబి దేశపురాజు. ఉశీనరుడి మనమడు. - భార. 3. వృష్ణి వంశంలో జన్మించిన రాజు. అర్జునుడి దగ్గర ధనుర్వేదం నేర్చుకున్నాడు. -

భార 4 రాజు శ్రీకృష్ణు డితన్ని ఓడిస్తాడు - భార 5 కౌరవుల పక్షాన పోరిన యోధుడు - భార 6 సౌవీర దేశపురాజు ఇతడి కూతురు రత్న అక్రూరుణ్ని వివాహమాడుతుంది - భార

శైబ్యులు ఉశీనరుడి కొడుకైన శిబి వంశస్థులు

శైరీషకం పురాణ ప్రసిద్ధమైన ప్రాంతం నకులుడు దీన్ని జయిస్తాడు - భార

శైలకంపి • సుబ్రహ్మణ్యుడి యోధుడు - భార

శైలాభ : సనాతన విశ్వదేవుడు - భార

శైలాలయుడు : రాజు భగదత్తుడి తాత తపస్సుచేసి ఇంద్రలోకాన్ని పొందుతాడు - భార

శైలూషుడు : గంధర్వుడు విభీషణుడి భార్య సరమ తండ్రి - ఉరా

శైలోద : మేరు మందర పర్వతాల మధ్య ప్రవహించే నది ఈ ప్రాంత ప్రజల్ని అర్జునుడు జయిస్తాడు వీరు ధర్మరాజు రాజసూయయాగ సందర్భంలో బంగారం మొదలైనవి కానుకలుగా తెస్తారు - భార

శైవ : అనిలుడి భార్య

శైవచాపం : శివుడి చాపం దీన్ని విశ్వకర్మ చేశాడు దక్షయాగ ధ్వంసం తర్వాత శివుడు దీన్ని విదేహరాజుకు బహూకరిస్తాడు - కంబరామా

శైవం : 1 ఒక పురాణం వాయుదేవ ప్రోక్తం 2 శివ ప్రాశస్త్యాన్ని తెలిపే గ్రంథం ఈ మతస్థులను శైవు లంటారు

శైవాలం . భారతదేశంలోని పట్టణం - భార

శైశవం : పురాణ ప్రసిద్ధమైన ప్రాంతం ఈ ప్రాంతపు రాజులు ధర్మరాజుకు కానుకలు సమర్పిస్తారు - భార

శైశిరాయణుడు : మహర్షి భార్య గోపాలి కొడుకు కాలయవనుడు శైశిరాయణుడు త్రిగర్తుడి పురోహితుడు త్రిగర్తు డితణ్ని తన భార్యతో సంగమించమని ఆజ్ఞాపిస్తాడు - హరి

శైశిరింధరం • భారతదేశంలోని ఒక ప్రాంతం - భార

శైశిరేయుడు : శాకల్యుడి శిష్యుడు ఆచార్యుడు ఇతడి రచన శైశిరీయ సంహిత

శైశునాగులు . శిశునాగుడి వంశస్థులు వీళ్ళు పదిమంది ప్రద్యోతుల తర్వాత మగధదేశాన్ని మూడువందల అరవైరెండేళ్ళు పరిపాలించారు

శోణపురం : బాణాసురుడి నగరం - భాగ

శోణానది • పురాణ ప్రసిద్ధమైన నది దీంట్లో వంశగుల్మ తీర్థమనే పుణ్యస్థలముంది విశ్వామిత్ర రామలక్ష్మణులు ఒకసారి దీని తీరాన విశ్రమిస్తారు - వా రామా

శోణాశ్వుడు సుశర్మచక్రరక్షకుడు -భార

శోణితపురం • బాణాసురుడి రాజధాని శివుడు కార్తికేయుడు భద్రకాళి అగ్ని మొదలైనవాళ్ళు దీన్ని రక్షిస్తుంటారు శ్రీకృష్ణు డితణ్ని జయించి ఉష అనిరుద్ధుల్ని విడిపిస్తాడు - భార

శోణితోదుడు : యక్షుడు కుబేరుణ్ని ఆరాధిస్తూ అతడిసభలో ఉంటాడు -భార

శోభనుడు • ముచికుందుడి అల్లుడు చూ ముచికుందుడు

శౌతి • రోమహర్షణుడి కొడుకు ఇతడి అసలు పేరు ఉగ్రశ్రవసుడు భారతానికి హరివంశమనే అనుబంధాన్ని చేరుస్తాడు చూ భార

శౌనకుడు : 1 మహర్షి ఋగ్వేద అనుక్రమణి ఆరణ్యకం ఋక్ప్రాతిశాఖ్య మొదలైన రచనలు చేశాడు ఆశ్వలాయనుడు కాత్యాయనుడు పతంజలి మొదలైనవా రితడి శిష్యులు ఇతడి అసలుపేరు గృత్సమదుడు శునకుడి కొడుకు కాబట్టి శౌనకు డన్నారు 2 ధర్మరాజుతోబాటు అరణ్యానికి వెళ్ళిన బ్రాహ్మణుడు - భార 3. ఋషి కపి గోత్రుడు ఇతడు అధిప్రతారి

భోజనానికి కూచున్నప్పుడు ఒక బ్రహ్మచారి భిక్షకు వస్తాడు. వీరతణ్ని సంవర్గ విద్యలో పరీక్షించి భిక్ష ఇచ్చి పంపిస్తారు. – భార.

శౌనహోత్రుడు : శునహోత్రుడి కొడుకు. ఇతడు యాగం చేస్తుంటే ఇంద్రుడు వస్తాడు. ఇంద్రుణ్ని పట్టుకోవడానికి రాక్షసులు వస్తారు. వాళ్ళనుచూసి ఇంద్రుడు శౌనహోత్రుడి రూపం ధరిస్తాడు. రాక్షసులు నిజమైన శౌనహోత్రుణ్ని పట్టుకుంటారు. అతడు భయపడి ఇంద్రుణ్ని చూపెడతాడు. అతడు తర్వాత గత్స్నమదుడుగా, శౌనకుడుగా పుడతాడు. – భార.

శౌరి : శూరసేనుడి కొడుకు. వాసుదేవుడు.

శౌల్కాయని : 1. వ్యాసుడి శిష్యగణంలోని వాడు. రుషి. 2. వేదదర్శుడి శిష్యుడు. అథర్వవేదం పఠించినవాడు. – భార.

శౌష్కలుడు : రావణుడి పురోహితుడు. రావణుడికి సీతనిమ్మనడానికి జనకుడి దగ్గరకు వస్తాడు. – మురారి.

శౌశల్యం : పురాణ ప్రసిద్ధమైన దేశం. – భార.

శౌశ్రుతి : త్రిగర్త రాజు సుశర్మ సోదరుడు. యుద్ధంలో కౌరవుల పక్షాన పోరాడి అర్జునుడి చేతిలో మరణిస్తాడు. – భార.

శ్యమంతకమణి : మణి. మొదట సూర్యుడు సత్రాజిత్తు కిస్తాడు. దీనివల్ల రోజుకు ఎనిమిది బారువుల బంగారం లభిస్తుంది. సత్రాజిత్తు దీన్ని తన సోదరుడు ప్రసేనజిత్తు కిస్తాడు. ఒకసారి ప్రసేనుణ్ని సింహం చంపి మణిని లాక్కుపోతుంది. ఆ సింహాన్ని జాంబవంతుడు చంపి మణిని తన కూతురు జాంబవతి కిస్తాడు. ఈ మణినిమ్మని అంతకుముందే శ్రీకృష్ణుడు సత్రాజిత్తును అడుగుతాడు. పై విషయం జరిగిన తర్వాత మణికోసం కృష్ణుడే ప్రసేనుణ్ని సంహరించాడనే వదంతి పుడుతుంది. దీన్ని నివారించుకోవడానికి శ్రీకృష్ణుడు జాంబవంతుణ్ని ఓడించి మణిని తెచ్చి సత్రాజిత్తుకు ఇస్తాడు. దీనివల్లే శ్రీకృష్ణ బలరాముల మధ్య వైరం వస్తుంది. ఊరకంగా ఇది మరణాలకు, వైరాలకు కారణమైంది. భాగ./బ్రహ్మ.

శ్యాపర్ణులు : మతాచార్యుల తెగ. విశ్వం తరుడనే రాజు పురోహితులు. విశ్వంతరుడు ఒకసారి సోమయాగం చెయ్యాలనుకొని శ్యాపర్ణులను వదిలి అన్యులను యాగాని కాహ్వానిస్తాడు. అప్పుడు శ్యాపర్ణులలో ఒకడైన రామభార్గవేయుడు సోమయాగానికి సంబంధించి వేరే విధానాన్ని కల్పిస్తాడు. – ఐతరేయ బ్రాహ్మణం.

శ్యామ : శాక ద్వీపంలోని పర్వతం. మేఘాలంత నల్లగా చాలా ఎత్తుగా ఉంటుంది. – భార.

శ్యామకుడు : మారిష, శూరుల కొడుకు. – భాగ.

శ్యామబల : ఒక నాయిక. చూ. భద్రశ్రవ.

శ్యామరశ్మి : రుషి. కపిలుడి శిష్యుడు. వేదాల్ని మొదట అనాదరించి కపిలుడివల్ల వాటి గొప్పదనాన్ని తెలుసుకుంటాడు.

శ్యామలాదేవి/ఉచ్ఛిష్ట : పరాశక్తి అవతారం. మతంగుడి కుమార్తె. కాబట్టే మాతంగి అనీ పిల్చేవారు. నిర్మాల్యంతో పూజించబట్టే ఉచ్ఛిష్ట శ్యామలాదేవి అనీ అంటారు. – పు.నా.చం.

శ్యామాయనుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. – భార.

శ్యామాశ్రమం : ప్రాచీన పుణ్యస్థలం. షష్ఠి రోజులపాటు ఇక్కడ స్నానం చేసి, నివసిస్తే 'అంతర్ధాన శక్తి' వస్తుంది. – భార.

శ్యావాశ్వుడు : అర్చనానసుడి కొడుకు. చూ. అర్చనానసుడు.

శ్యేనగామి : ఖరుడనే రాక్షసుడి సైన్యాధికారి. – వా.రామా.

శ్యేనచిత్రుడు : భారతదేశంలోని రాజు. శాకాహారి. – భార.

శ్యేనజిత్తు : 1. ఇక్ష్వాకు వంశపు రాజైన దలుడి కొడుకు. తండ్రికి విధేయుడు. - భార. 2. భీముడి మామ. - భార.

శ్యేని : అనూరుడి భార్య. సంపాతి జటాయువుల తల్లి. - భార.

శ్యేనుడు : రుషి. ఇంద్రసభలోని వారు. - భార.

శ్యేనులు : ఒకజాతి పక్షులు. తామ్ర, కశ్యపుల కూతురు శ్యేని. ఆమె కొడుకులే శ్యేనులు. - భార.

శ్రద్ధ : 1. కర్దమ ప్రజాపతి కూతురు. అంగిరసుడి భార్య. సినీవాలి, గుహువు, రాక, అనుమతి ఈమె కూతుళ్ళు. 2. వైవస్వతుడి భార్య. వీరికి ఇక్ష్వాకుడు, నృగుడు, శర్యాతి, దిష్టుడు, ధృష్టుడు, కరూశకుడు, నరిష్యంతుడు, పృషధ్రుడు, నభగుడు, కవి అనేవారు పుడతారు. - భాగ. 3. సూర్యుడి కూతురు.

శ్రద్ధావతి : వరుణుడి పట్టణం. చూ. అష్టదిక్పాలకులు.

శ్రముడు : అష్టవసువుల్లో ఒకడైన ఆపుడి కొడుకు. వైరుండ, శాంత, ధ్వనులు ఇతడి సోదరులు. - విష్ణు.

శ్రవణం : ఇరవైఏడు నక్షత్రాల్లో ఒకటి. శ్రవణానక్షత్రమున్న సమయంలో శ్రాద్ధంపెడితే స్వర్గం లభిస్తుంది. - భార.

శ్రవణుడు : మురాసురుడి కొడుకు. మురాసురుడి ఏడుగురు కొడుకుల్నీ శ్రీకృష్ణుడు వధిస్తాడు. - భాగ.

శ్రవుడు : సంతుడి కొడుకు. తమసుడి తండ్రి. - భార.

శ్రాద్ధదేవుడు : సంజ్ఞ, సూర్యుల కొడుకు. ఇతడే వైవస్వతమనువు. - భాగ.

శ్రాద్ధం : పితరులకు చేసే అర్పణ. పితరులంటే ఒక దేవగణం.

శ్రావణ : చూ. దశరథుడు.

శ్రావణద్వాదశి : పుణ్యదినం. ఈ రోజున రెండు నదులు సంగమించే చోట స్నానం చేసి ఉపవాసముంటే మోక్షం వస్తుంది.

శ్రావశౌచం : శ్రావశౌచ విధానా లిలా ఉన్నాయి. నాలుగోనెల్లో స్రావమైతే మూడురోజులు బైట ఉండాలి. ఐదోనెల్లో ఐతే పదిరోజులుండాలి. క్షత్రియుల్లో ఐదోనెల్లో ఐతే నాలుగురోజులుండాలి. వైశ్యస్త్రీ ఐదురోజులుండాలి. శూద్రస్త్రీ ఎనిమిదిరోజులుండాలి.

శ్రావస్తి : చూ. శావస్తి.

శ్రావస్తుడు : యువనాశ్వుడి కొడుకు. ఇతడే శ్రావస్తి అనే పట్టణాన్ని నిర్మించాడు. ఇతడి కొడుకు బృహదశ్వుడు. - భాగ.

శ్రావితం : రాముడి కొడుకైన లవుడి రాజధాని.

శ్రావుడు : ఇక్ష్వాకు వంశపు రాజు యువనాశ్వుడి కొడుకు. శ్రావస్తుడి తండ్రి. - భార.

శ్రీ : ఒక సాలెపురుగు. పూర్వజన్మలో ఊర్ణనాభుడు. గజారణ్యంలో బిల్వవనంలో ఉండేది. తిన్నడు శివపూజకు బిల్వదళాలు కోస్తుంటే వాటిమధ్య ఉండి శివలింగాన్ని చేరింది. దీనివల్లే ఆ క్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరువచ్చింది.

శ్రీకంఠుడు : శివుడు.

శ్రీకాళహస్తి : పూర్వం దీన్ని గజారణ్య మనేవాళ్ళు. ఇక్కడే వశిష్ఠుడి ఆశ్రమం ఉండేది. కొడుకుల మరణవార్త విని అతడాత్మహత్య చేసుకోబోతే భూదేవి కాపాడుతుంది. శివుణ్నే ప్రార్థించమంటుంది. శివుణ్నే బ్రహ్మవిద్య బోధించమని, లింగాకారంలో అక్కడే ఉండమని కోరతాడు. దీన్నే అమృతలింగమంటారు. ఇక్కడ పార్వతిని జ్ఞానప్రసూనాంబ అంటారు. ఇక్కడ లింగానికి శ్రీ అనే సాలెపురుగు, హస్తి అనే ఏనుగు, కాళమనే పాము సేవలు చేస్తుండేవి. వీటివల్లే ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది. దీన్ని దక్షిణకాశి అంటారు.

శ్రీకుంజం : కురుక్షేత్రంలోని సరస్వతీ తీర్థం. ఇక్కడ స్నానం చేస్తే అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

శ్రీకుండం : పుణ్యస్థలం. ఇక్కడ బ్రహ్మను ఆరాధించిన వారికి వెయ్యిగోవుల్ని దానం చేసిన ఫలితం వస్తుంది. - భార.

శ్రీకుండలుడు : హేమకుండలుడనే వైశ్యుడి కొడుకు. ఇతడూ ఇతడి సోదరుడు వికుండలుడూ దుష్టులై పాముకాటువల్ల మరణిస్తారు. కానీ వికుండలుడు స్వర్గానికి వెళ్తాడు. మాఘ మాసంలో స్నానం చెయ్యడంవల్ల వికుండలుడికి ఆఫలితం వస్తుంది. - పద్మ.

శ్రీకృష్ణుడు : చూ. కృష్ణుడు.

శ్రీఖండం : మలయ పర్వతం.

శ్రీతీర్థం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడి స్నానం పుణ్యప్రదం. - భార.

శ్రీదత్తుడు : కాలనేమి కొడుకు. ఇతడి స్నేహితుడు బాహుశాలి. లక్ష్మీదేవి దయవల్ల పుట్టాడు కాబట్టి శ్రీదత్తుడని పేరు పెట్టారు. ధనుర్విద్యాపారంగతుడు. మృగాంకక మనే ఖడ్గాన్ని ఒక యక్షుడినుంచి బహుమతిగా పొందుతాడు. అనేక కష్టాలకోర్చి (మృగముకావతి) మృగాంకవతిని వివాహమాడుతాడు. ఈమె అనుచరి భావనిక. ఇతడి మంత్రి మహాబలుడి కొడుకు ఉపేంద్రబలుడు. - కథాసరి.

శ్రీదాముడు : చూ. సుదాముడు.

శ్రీదేవ : దేవకుడి కూతురు. భర్త వాసుదేవుడు. వీరికి ఆరుగురు కొడుకులు. వారిలో వందకుడు ఒకడు. - భాగ.

శ్రీదేవి : 1. లక్ష్మీదేవి. 2. దేవకుడి కూతురు. వసుదేవుడి భార్య. దేవకి తోబుట్టువు.

శ్రీధరుడు : త్రేతాయుగంలో నివసించిన రాజు. చూ. వరతనువు.

శ్రీపర్వతం : పవిత్రమైన పర్వతం. ఇక్కడ శంకరుణ్ని ఆరాధించడం అశ్వమేధయాగం చెయ్యడంతో సమానం. - భార.

శ్రీబింబకి : మృగాంకవతి తండ్రి.

శ్రీభానుడు : సత్యభామ కొడుకు. ఇతడితో కలిసి సత్యభామకు పదిమంది కొడుకులు. భాగ.

శ్రీమతి : 1. ఇక్ష్వాకు రాజు అంబరీషుడి కూతురు. ఈమెను పర్వతుడు, నారదుడు ప్రేమిస్తారు. కానీ ఈమె విష్ణుమూర్తిని వరిస్తుంది. - లింగ. 2. గంధర్వకన్య. ఈమెకు లక్ష్మీదేవి కల్పకపుష్పాలతో చేసిన దండను బహూకరిస్తుంది. దీన్నీమె దుర్వాసుడికి కానుకగా ఇస్తుంది. దాన్నతడు ఇంద్రుడికిస్తే, ఇంద్రుడు ఐరావతానికి వేస్తాడు. అది విసిరి అవతల కొడుతుంది. దుర్వాసుడు కోపించి దేవతలందరూ వృద్ధులయ్యేట్లు శపిస్తాడు. ఆ శాప నివారణార్థమే క్షీరసాగరమథనం మొదలౌతుంది. ఈరకంగా ఈమె క్షీరసాగరమథనానికి కారకురా లౌతుంది. - కంబరామా. 3. సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార. 4. కపిలుడి భార్య. - రామా.

శ్రీమాత : బ్రాహ్మణుడి వేషంలో రుషిపత్నులను అపహరించే కర్ణాటకుడనే రాక్షసుణ్ని సంహరించడానికి దేవి ఎత్తిన అవతారం. స్కంద.

శ్రీమానుడు : నిమి కొడుకు.

శ్రీరంగం : దివ్యక్షేత్రం. కావేరి, కొల్లడములకు మధ్య ఉంది. దీనికి నాథుడు కాబట్టి ఇక్కడి విష్ణుమూర్తిని శ్రీరంగనాథుడంటారు. విభీషణుడు రోజూ ఇక్కడకు వచ్చి పూజచేసి వెళ్తుండేవాడు.

శ్రీరామనవమి : చైత్రశుక్ల నవమి. ఈ రోజే విష్ణువు రాముడుగా అవతరించాడు. అందుకని ఇది వ్రతదినమైంది.

శ్రీరాముడు : చూ. రాముడు.

శ్రీవత్సం : మహావిష్ణువు వక్షస్థలం మీది పుట్టుమచ్చ. చూ. భృగువు.

శ్రీవహం : కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార.

శ్రీశైలం : ఒక పర్వతం. శిలాదుడి కొడుకు పర్వతుడు శివుడిగురించి తపస్సుచేసి తాను పర్వతాకారం పొందేట్లు, శివుడు తనదగ్గరే ఉండేట్లు వరం పొందాడు. వసుమతి అనే మునికన్య 'శ్రీ' అనే పేరుతో ఇక్కడ తపస్సు చేసింది. అందుకని దీనికి శ్రీశైలమనే పేరొచ్చింది. - శ్రీశై.

శ్రుతకర్ముడు : 1. ఛాయ, సూర్యుల కొడుకు. ఇతడే శనిగ్రహ మయ్యాడు. 2. సహదేవుడి కొడుకు. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార. 3. అర్జునుడి కొడుకు. చూ. శ్రుతకీర్తి.

శ్రుతకీర్తి : 1. శత్రుఘ్నుడి భార్య. కుశధ్వజుడి కూతురు. - కంబ రామా. 2. అర్జునుడి కొడుకు. - అగ్ని. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార. 3. చూ. శ్రుతదేవి. 4. వసుదేవుడి తోబుట్టువు. ఈమె కేకయ రాజైన ధృతకేతుణ్ని వివాహమాడుతుంది. ప్రతర్దనాదు లీమె కొడుకులు. - భాగ. 5. ప్రజాపాలుడి తండ్రి. - వరా.

శ్రుతంజయుడు : సుశర్మ సోదరుడు. భారతయుద్ధంలో అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

శ్రుతదేవ : వసుదేవుడి తోబుట్టువు. క(కా)రూష వంశంవాడైన వృద్ధశర్మని వివాహమాడింది. ఈమె కొడుకే దంతవక్త్రుడు.

శ్రుతదేవి : శ్రీకృష్ణుడి తండ్రి వసుదేవుడి సోదరి. మానిని, పృథ, శ్రుతదేవి, శ్రుతకీర్తి, శ్రుతశ్రవసలు వసుదేవుడి అక్కచెల్లెళ్ళు. - భాగ.

శ్రుతదేవుడు : మిథిలానగరంలోని బ్రాహ్మణుడు. శ్రీకృష్ణుడితడి ఆతిథ్యాన్ని, మిథిలరాజు బహుళాశ్వుడి ఆతిథ్యాన్ని కొన్నాళ్ళు స్వీకరించాడు. - భాగ.

శ్రుతధ్వజుడు : విరాటరాజు సోదరుడు. పాండవ పక్షపాతి. - భార.

శ్రుతనాభుడు : సూర్యవంశపు రాజు. భగీరథుడి కొడుకు. సింధుద్వీపుడి తండ్రి. - భాగ.

శ్రుతపర్వుడు : రాజు. అగస్త్యుడితణ్నే ధనమడుగుతాడు. ఇతడి దగ్గర ఉండదు. ఇద్దరూ కలిసి బ్రధ్నశ్వుడి దగ్గర ధనం సంపాదిస్తారు. - భార.

శ్రుతముఖ్యుడు : వసుదేవుడి కొడుకుల్లో ఒకడు. తల్లి సహదేవి.

శ్రుతయజ్ఞుడు : భరతవంశానికి చెందిన రాజు. ఇతడు కర్మజిత్తు కొడుకు. - భాగ.

శ్రుతర్యుడు : ఋషి. అశ్వినీదేవత లితణ్నోసారి రక్షిస్తారు. - ఋగ్వేదం.

శ్రుతర్వుడు : 1. అగస్త్యుడి కాలంలో నివసించిన రాజు. ధనంకోసం అగస్త్యుడు ఇతడి దగ్గరకు వస్తాడు. ఇతడు తన దగ్గర ధనంలేదని వినయంగా చెప్తాడు. - భార. 2. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీముడితో భయంకరంగా యుద్ధంచేసి మరణిస్తాడు. - భార.

శ్రుతవర్మ : ధృతరాష్ట్రుడి కొడుకు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

శ్రుతశ్రవస : వసుదేవుడి చెల్లెలు. దమఘోషుడి భార్య. శిశుపాలుడి తల్లి.-భాగ.

శ్రుతశ్రవసువు : 1. సోమశ్రవసుడి తండ్రి. - భార. 2. ముని. సరమ వాక్యాలకు భయపడి జనమేజయుడు శాంతిక్రియలు చేయగోరి తగిన పురోహితుణ్నే వెదుకుతూ ఇతణ్నే చూసి ఇతడి పుత్రుణ్నే పంపమని కోరతాడు. ఇతడంగీకరిస్తాడు. - భార.

శ్రుతశ్రవుడు : ఛాయ, సూర్యుల కొడుకు. ఇతడే సావర్ణి. - బ్రహ్మ.

శ్రుతశ్రీ : రాక్షసుడు. గరుడుడి చేతిలో మరణిస్తాడు. - భార.

శ్రుతసేన : శారదండాయుని అనే రాజు భార్య. కుంతి చెల్లెలు.

శ్రుతసేనుడు : 1. జనమేజయుడి సోదరుడు. ఇతడు కుక్కను బాధించగా అది యాగం చేస్తున్న జనమేజయుడి దగ్గరకు వస్తుంది. 2. తక్షకుడి సోదరుడు. - భార. 3. సహదేవుడి కొడుకు. ఇతణ్ని శ్రుతకర్ముడనీ అంటారు. 4. ఒక రాక్షసుడు. గరుడు డితణ్ని వధిస్తాడు. 5. కౌరవపక్షాన పోరాడే యోధుడు. అర్జును డితణ్ని వధిస్తాడు. - భార. 6. సితంతుడి కొడుకు. ఇతడు, ఇతడి సోదరులు బిందుసారాదులు అజిత అనే ఒక స్త్రీనే వివాహమాడతారు. - భార.

శ్రుతసోముడు : ఉపపాండవులలో ఒకడు. ద్రౌపదీ సహదేవుల కొడుకు. - భార.

శ్రుతాంతుడు/చిత్రాంగుడు : ధృతరాష్ట్రుడి కొడుకు. భీము డితణ్ని వధిస్తాడు. - భార.

శ్రుతానీకుడు : విరాటరాజు సోదరుడు. పాండవ పక్షపాతి. - భార.

శ్రుతాయుధుడు : రాజు. వరుణుడి కొడుకు. వరుణుడు ఇతడికో గదనిస్తాడు. దాన్ని అనుచితంగా ప్రయోగిస్తే ప్రయోగించిన వాడినే సంహరిస్తుంది. శ్రుతాయుధుడు దీన్ని శ్రీకృష్ణుడి మీదకు ప్రయోగించి దానివల్లే మరణిస్తాడు. - భార.

శ్రుతాయువు : 1. కళింగాధిపతి. ఇతడి కొడుకు నియుతాయువు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. పురూరవుడి కొడుకు. 3. కౌరవ పక్షాన పోరిన యోధుడు. అయుతాయువు సోదరుడు. అర్జునుడు వీరిద్దర్నీ వధిస్తాడు. - భార. 4. క్రోధవశుడనే రాక్షసుడే శ్రుతాయువుగా పుట్టాడు. - భార.

శ్రుతావతి : భరద్వాజుడి కూతురు. భరద్వాజుడు ఘృతాచిని మోహిస్తాడు. అప్పుడీమె పుడుతుంది. ఇంద్రుణ్ని భర్తగా కోరి తీవ్రమైన తపస్సు చేస్తుంది. చూ. ఇంద్రుడు.

శ్రుతాహ్వుడు : పాండవుల పక్షాన ఉన్న రాజు. భారతయుద్ధంలో అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార.

శ్రుతిగీతలు : జగదవసాన సమయంలో యోగ నిద్రావశుడైన సర్వేశ్వరుణ్ని వేదాలు చేసిన స్తోత్రం. ఇది పరమ తత్వార్థ ప్రతిపాదకమై ఉంటుంది.

శ్రుతుడు : 1. భగీరథుడి కొడుకు. ఇతడి కొడుకు నాభావరుడు. - భాగ. 2. భీముడి కొడుకు. - అగ్ని. 3. సూర్యవంశపు రాజు. సుభాషణుడి కొడుకు. జయుడి తండ్రి. - భాగ. 4. భరతవంశపు రాజు. ధర్మనేత్రుడి కొడుకు. దృఢసేనుడి తండ్రి. - భాగ. 5. భారతదేశపు రాజు. - భార.

శ్రుతులు : చూ. వేదాలు.

శ్రేణిమానుడు : రాజర్షి. కుమార దేశాన్ని పాలించాడు. భీము డితణ్ని ఓడించాడు. భారతయుద్ధంలో ద్రోణు డితణ్ని వధిస్తాడు. - భార.

శ్లేష్మకం/శ్లేష్మాతకం : అరణ్యం. కైకసీ, విశ్రవసులకు రావణ, కుంభకర్ణ, విభీషణ, శూర్పణఖలు పుట్టిం దిక్కడే. - కంబరామా.

శ్వఫల్కుడు/స్వఫల్కుడు : అక్రూరుడి తండ్రి ఇతడున్న చోట కరువుకాటకాలు ఉండవు. కాశీలో క్షామం వస్తే రా జితణ్ని తీసుకొనిపోతాడు. క్షామం పోతుంది. రాజు సంతోషించి తన కూతురు గాందినిని ఇతడికిచ్చి వివాహం చేస్తాడు. - హరి./భాగ.

శ్వన : ప్రజాపతి భార్య. అనిలుడి తల్లి. భార.

శ్వనుడు : సత్యుడనే అగ్ని కొడుకు. - భార.

శ్యావిల్లోమాపహం : కురుక్షేత్రంలోని పుణ్య స్థలం. - భార.

శ్వాస : దక్షుడి కూతురు. ధర్మదేవుడి భార్య. అనిలుడనే వసువు వీరి కొడుకుగా జన్మిస్తాడు. - భార.

శ్వాహితుడు : యదువంశంవాడు. వృజినవం తుడి కొడుకు.

శ్విత్రాపుత్రుడు : చూ. శ్విత్రేయుడు.

శ్వేతకర్ణుడు : సత్యకర్ణుడి కొడుకు. భార్య మా(లి)నిని. ఇతడి కొడుకు అజపార్శ్వుడు. - హరి.

శ్వేతకి : రాజర్షి. ఒకేసారి నిరంతరం నూరేళ్ళు సత్రయాగం చెయ్యాలనుకుంటాడు. ఋత్విజు లొప్పుకోరు. శివుణ్ని ప్రార్థిస్తాడు. శివుడు ప్రత్యక్షమై పన్నెండేళ్ళు అగ్నిని నేతితో సంప్రీ తుణ్ని చెయ్యమంటాడు. ఇతడలా చెయ్యగానే దుర్వాసుడు ఋత్విజుడుగా వస్తాడు. - భార.

శ్వేతకేతుడు : ఉద్దాలకుడి కొడుకు. అష్టావ క్రుడితడి మేనత్తకొడుకు. పరపురుష సంగమం పాపమని శాసించిం దితడే. - భార. ప్రవాహను డనేరా జితణ్ని ఆక్షేపిస్తాడు. ఇతడు తండ్రిని తనకు విద్య సంపూర్ణంగా ఎందుకు నేర్పలే దంటాడు. తండ్రి అది నాకు తెలియదని చెప్పి స్వయంగా ప్రవాహనుడి దగ్గరకుపోయి మరణానంతరం జీవుడి స్థితిగురించి తెలుసుకుం టాడు. ఇతడు తండ్రివల్లే బ్రహ్మజ్ఞానోపదేశం పొందుతాడు. - ఛా.ఉ.

శ్వేతద్వీపం : ద్వీపం. బ్రహ్మ విద్యను పొందడానికి విష్ణువు తపస్సు చేసిందిక్కడే. క్షీరసముద్రానికి ఉత్తరాన ఉంది. ఇక్కడి ప్రజలందరూ దృఢ కాయులు, పుణ్యశీలురు, శివారాధకులు. - భార.

శ్వేతపర్ణుడు : భద్రావతీ పట్టణాధిపతి. ధర్మ రాజు అశ్వమేధయాగానికి భీముడు అశ్వాన్ని తీసుకొని వచ్చిం దితడి దగ్గర్నుంచే. - భార.

శ్వేతభద్రుడు : గుహ్యకుడు. కుబేరుడి సేవకుడు. కుబేరుడి నిధి రక్షకుడు. - భార.

శ్వేతరశ్మి : ఏనుగు. ఒక గంధర్వుడు శాపవశాన ఇలా పుట్టాడు. ఇది రత్నకూట రాజు రత్నద్వీపుడి దగ్గరకు వెళ్తుంది. అతడు దీన్ని అధిరోహించి గాలిలో తేలుతూ భూమండ లాన్నంతా జయిస్తాడు. ఒకసారి ఇది స్పృహతప్పి పడి పోతుంది. శీలవతి అయిన స్త్రీస్పర్శవల్ల మేల్కొంటుందని ఆకాశవాణి చెప్తుంది. రాజు భార్యలందరూ స్పృశించినా దీనికి స్పృహ రాదు. చివరకు 'శీలవతి' అనే వైశ్యస్త్రీ వల్ల మేల్కొంటుంది. రాజు సంతోషించి ఆమె సోదరి రాజదత్తను వివాహమాడతాడు. ఆమె కూడా పరపురుషుడితో ఉండటం చూసి విరక్తి చెంది తపస్సు చేసుకోవడానికి వెళ్తూ గజాన్ని అధిరోహించబోతాడు. అది గంధర్వుడిగా మారి తన వృత్తాంతమంతా చెప్తుంది. అపుడు రాజదత్త, రత్నద్వీపులకు కూడా శాపవిముక్తి కలుగుతుంది. - కథాసరి.

శ్వేతవక్త్రుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

శ్వేతవాహనుడు : అర్జునుడి పేరు. చూ. అర్జునుడు.

శ్వేతసిద్ధుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. భార.

శ్వేతాశ్వతరుడు : 'శ్వేతాశ్వతర' ఉపనిషత్కర్త. దీంట్లో ఆధ్యాత్మిక, తాత్త్విక విషయాల చర్చ ఉంది. దీన్ని ఆరు అధ్యాయాలుగా విభజించారు.

శ్వేతుడు : 1. సుదేవుడి కొడుకు. స్వర్గానికి వెళ్ళినా ఆకలితో బాధపడుతుంటాడు. నివా రణోపాయం బ్రహ్మ నడుగుతాడు. అగస్త్యుడు వచ్చేవరకు నీవు విడిచిన శరీరాన్ని నువ్వే తింటుండమని బ్రహ్మ చెప్తాడు. ఇత డలాగే చేస్తుంటాడు. అగస్త్యుడు కనపడిన తర్వాత

అతడికి తన మణినిచ్చి వెళ్తారు. - ఉ.రా. 2. ధృష్టద్యుమ్నుడి పేరు. - భార. 3. కృతయుగంలో ఒక రాజు. కపాలగౌతముడి కొడుకును బతికిస్తారు. - బ్ర.వై. 4. ఒక గుహ్యకుడు. దివ్యజలాన్ని శ్రీరాముడి కిచ్చి ఇంద్రజిత్తు మాయలు కనిపించేట్లు చేస్తారు.

శ్వైత్రేయుడు : శ్విత్రుడి కొడుకు. శత్రువులకు భయపడి నీటిలో దాక్కుంటారు. - ఋగ్వేదం.

శ్వైత్యుడు : రాజు. - చూ. శరలోమ.



షట్చక్రవర్తులు : హరిశ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవ, సగర, కార్తవీర్యార్జునులు.

షడర్భకులు : మరీచి ఆరుగురు కొడుకులు. శాపవశాన అనేకజన్మ లెత్తుతుంటారు. చివరకు దేవకిపిల్లలుగాపుట్టివాళ్ళ పూర్వ రూపాన్నిపొం దుతారు.-చూ.కంసుడు.

షడ్గుణాలు : 1. భగవంతుడికి సంబంధించిన ఆరుగుణాల్ని షడ్గుణా లంటారు. ఐశ్వర్య, వీర్య, వైరాగ్య, విజ్ఞాన, శ్రీ, యశస్సులు షడ్గుణాలు. 2. రాజనీతి ధర్మాల్ని షడ్గుణాలంటారు. అవి సంధి, విగ్రహ, యాన, ఆసన, ద్వైధ, ఆశ్రయాలు. శత్రువుతో శాంతియుతంగా మెలగడం సంధి. యుద్ధం చెయ్యడం విగ్రహం. యుద్ధం చెయ్యడానికి వెళ్ళడం యానం. ఏమీ చెయ్యకపోవడం ఆసనం. ఇరుపక్షాలా మాట సాయం చెయ్యడం ద్వైధం. ఇంకొకర్ని ఆశ్రయించడం ఆశ్రయం. - అగ్ని.

షణ్ముఖుడు : షడాననుడు. కుమారస్వామి.

షష్ఠీదేవి : మూలప్రకృతిలోని ఆరోభాగం నుంచి జన్మించిన దేవి. అందుకనే షష్ఠీదేవి అన్నారు. దేవసేన అనికూడా అంటారు. ఈమె పిల్లల్ని రక్షిస్తుంటుంది. యోగంవల్ల సిద్ధులు పొందుతుంది. అష్టమాతృకలలో ఉత్తమురాలు. సుబ్రహ్మణ్యుడి భార్య.

షష్ఠీప్రాదం : పుణ్యస్థలం. అన్నదానం కన్నా ఇక్కడ స్నానం చెయ్యడం మిన్న. - భార.

షోడశ మహారాజులు : గయుడు, శశిబిందువు, పృథువు, సుహోత్రుడు, భరతుడు, దిలీపుడు రంతిదేవుడు, మాంధాత, అంగుడు, శిబి, అంబరీషుడు, మరుత్తు, నృగుడు, రాముడు, యయాతి, భగీరథుడు.

షోడశ రాజకం : పదహారుగురు రాజుల కథలు. అభిమన్యుడు మరణించిన తర్వాత యుద్ధవిముఖుడైన ధర్మరాజుకు వ్యాసుడు వీటిని చెప్తారు. మరుత్తుడు, సుహోత్రుడు, పౌరవుడు శిబి, శ్రీరాముడు, భగీరథుడు, దిలీపుడు మాంధాత, యయాతి, అంబరీషుడు, శశిబిందుడు, గయుడు, రంతిదేవుడు, భరతుడు పృథువు, పరశురాముల గురించి చెప్పిన కథలివి - భార.



సక్తుప్రస్థుడు : బ్రాహ్మణుడు. పేదవాడు. ఉంఛ వృత్తితో జీవించేవాడు. ఒకరోజు పేలపిండిని కుటుంబసభ్యులతో పంచుకుంటూ ఉండగా అతిథి వస్తారు. అతడికి సగభాగం ఇస్తారు. ఐనా అతడి ఆకలి తీరదు. మిగిలిన సగంకూడా ఇచ్చేస్తారు. అప్పుడు అతిథి రూపంలో ఉన్న ధర్మదేవత మెచ్చి స్వర్గానికి తీసుకెళ్తారు. - భార.

సగరుడి పుత్రులు : కేశినీ సగరులకు అసమంజసుడు, సుమతీ సగరులకు అరవైవేల మంది కొడుకులు పుడతారు. అసమంజసుడు దుష్కార్యాలు చేస్తున్నాడని దేశంనుంచి వెళ్ళగొడతారు. అంతమంది కొడుకుల్ని యాగాశ్వం వెంట పంపుతారు. వాళ్ళు అది కనిపించలేదని తిరిగి వస్తారు. దాన్ని తెస్తేగాని ఊళ్ళోకి అడుగు పెట్టనివ్వనని తండ్రి చెప్తారు. వీళ్ళు సముద్రాన్ని తవ్వి కపిలుడి దగ్గర గుర్రాన్నిచూసి అతడే

దాన్ని దొంగిలించాడని తలచి అతణ్ని దూషించి కోపం తెప్పించి అతడి కోపానికి భస్మమౌతారు. వీరిని అంశుమంతుడి కొడుకు భగీరథుడు స్వర్గానికి పంపిస్తాడు. సగరుడు సముద్రాన్నికూడా తన కొడుకుగా భావించడంవల్ల సముద్రానికి సాగరమనే పేరువచ్చింది. – బ్రహ్మ.

సగరుడు : అయోధ్యను పరిపాలించిన సూర్య వంశపురాజు. తండ్రి బాహుకుడు (సుబాహుడు). తల్లి యాదవి. భార్యలు కేశిని, సుమతి, వైదర్భి, శైబ్యలు. వైదర్భి, సగరులకు అరవైవేల మంది కొడుకులు పుడతారు. కేశిని కొడుకు అసమంజసుడు దుష్కృత్యాలు చెయ్యడంతో దేశాన్నుంచి బహిష్కరిస్తాడు. తర్వాత అసమంజసుడి కొడుకు అంశుమంతుడికి పట్టంకట్టి తాను తపోవనానికి వెళ్తాడు. షట్చక్రవర్తుల్లో ఇతడుఅయిదోవాడు.–బ్రహ్మ.

సంకటుడు : కకుద్దేవి, ధర్ముల కొడుకు.

సంకర్షణుడు : బలరాముడు. చూ.బలభద్ర రాముడు.

సంకల్పుడు : 1. సంకల్ప, ధర్మదేవుల కొడుకుల్లో ఒకడు. – భాగ. 2. బ్రహ్మ మానసపుత్రుల్లో ఒకడు.

సంకోచుడు : పూర్వం భూమిని పరిపాలించిన రాక్షసుల్లో ఒకడు. ఎంత గొప్పవాళ్ళైనా ఎప్పుడో ఒకప్పుడు మరణించాల్సిందే అనే విషయాన్ని చెప్పడానికి భీష్ముడితడి కథను ధర్మరాజుకు చెప్తాడు. – భార.

సంకృతి : మన్యువు కొడుకైన నరుడి కొడుకు. ఇతడి కొడుకే రంతిదేవుడు. – భాగ.

సంక్రముడు : విష్ణువు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ముగ్గురు సేవకుల్లో ఒకడు. మిగిలిన వారు చక్రవిక్రములు. – భార.

సంగతుడు : మౌర్యవంశపు రాజు. సుయశసుడి కొడుకు. శాలిశూకుడి తండ్రి. – భాగ.

సంగవుడు : దుర్యోధనుడి పశుశాల పర్యవేక్షకుడు. కౌరవ పాండవుల మధ్య జరిగిన యుద్ధంలో ఇతడు కౌరవుల పక్షం వహించి దుర్యోధనుడికి సహాయం చేస్తాడు. – భార.

సంగ్రహుడు : సముద్రుడు సుబ్రహ్మణ్యుడికిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు విక్రముడు. – భార.

సంగ్రామజిత్తు : భద్ర, శ్రీకృష్ణుల పదిమంది కొడుకుల్లో ఒకడు. – భార.

సంచారకుడు : సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. – భార.

సంజయంతి : దక్షిణ భారతదేశంలోని పట్టణం. సహదేవుడు దీన్ని వశపరచుకొని పన్ను వసూలు చేస్తాడు. – భార.

సంజయుడు : 1. సూతపుత్రుడు. ధృతరాష్ట్రుడికి సేవచేస్తుండేవాడు. యుద్ధవిశేషాలు చెప్పేవాడు. ధృతరాష్ట్రు డితడిచేతనే రాయబారం పంపిస్తాడు. చివరకు ధృతరాష్ట్రాదులతో కలిసి అరణ్యానికి వెళ్ళి ఆ మీదట హిమాలయాలకు తపస్సు చేయడానికి వెళ్తాడు. – భార. 2. ప్రీతి కొడుకు. ఇతడి కొడుకు జయుడు. – భాగ. 3. సభానరుడి కొడుకైన కాలానలుడి కొడుకు. ఇతడి కొడుకు పురంజయుడు.

సంజీవకుడు : పంచతంత్రంలోని ఒక పాత్ర. చూ. పంచతంత్రం.

సంజీవన మణి : సర్పాల శిరస్సుమీదుండే మణి. బభ్రువాహనుడు అర్జునుణ్ని పునరుజ్జీవితుణ్ని చేసింది ఈ మణి మహిమవల్లే. చూ బభ్రువాహనుడు.

సంజీవని : ఓషధి. మరణించిన వారిని బతికించగలదు. ద్రోణ, చంద్ర పర్వతాలపై ఉంటుంది. సుషేణాదులకు ఈ విషయం తెలుసు. రామరావణయుద్ధంలో లక్ష్మణాదులు మూర్ఛిల్లినపుడు హనుమంతుడు దీన్ని తీసుకొనివచ్చి వారిని బతికిస్తాడు. – రామా.

సంజ్ఞ : విశ్వకర్మ కూతురు. భర్త సూర్యుడు.

వీరికి యముడనే కొడుకు, యమున అనే కూతురు పుడతారు. భర్తవేడికి తాళలేక తన ఛాయను తన స్థానంలో ఉంచి పుట్టింటికి వెళ్తుంది. అక్కడినుంచి ఉత్తరకురుదేశాలకు పోయి అక్కడ బడబ రూపంలో ఉంటుంది. సూర్యుడిది గమనించి అశ్వరూపంలో వస్తారు. వీరికి అశ్వినీకుమారులు పుడతారు. - బ్రహ్మ.

సణువు : భారతదేశంలోని ఒక ప్రాంతం. - భార.

సతి : దక్షుడి పెద్ద కూతురు. తల్లి అసిక్ని. భర్త శివుడు. శివుడు తనను నిర్లక్ష్యం చేస్తున్నాడన్న కోపంతో దక్షుడు మిగిలిన కూతుళ్ళనేగాని సతిని గౌరవించేవాడు కాదు. ఈమె స్వయంగా పుట్టింటికి వెళ్ళినా ఆదరించడు. ఈ అవమానాన్ని భరించలేక ఆమె యోగాగ్నిలో పడి శరీరత్యాగం చేసి పార్వతిగా పుడుతుంది. - బ్రహ్మ.

సత్కృతుడు/సత్కృతి : సూర్యవంశపు రాజు. జయత్సేనుడి కొడుకు. - భార.

సత్య : శంయుడి భార్య. భరద్వాజ భరతులు వీరి కొడుకులు. - భార.

సత్యకర్ణుడు : చంద్రాపీడుడి కొడుకు. హస్తినాపురాన్ని పరిపాలించారు. తర్వాత రాజ్యాన్ని కొడుకు శ్వేతకర్ణుడి కిచ్చి తపోవనానికి వెళ్తారు. - భవిష్య.

సత్యకర్ముడు : 1. త్రిగర్తాధిపతి సుశర్మ సోదరుడు. అర్జునుణ్ని వధిస్తానని శపథం చేసి అతడి చేతిలో మరణిస్తారు. - భార. 2. భరతవంశపు రాజు. ధృతవ్రతుడి కొడుకు. అనురథుడి తండ్రి. - భాగ.

సత్యకాముడు : రుషి. తండ్రి మరణిస్తారు. తల్లి జాబాలి పెంచుతుంది. గురువు దగ్గరకు విద్య నేర్చుకుందామని వెళ్తే గోత్రం అడుగుతారు. అది ఇతడికి తెలియకపోవడంతో గురువే ఉపనయనం చేసి కొన్ని గోవులనిచ్చి వాటిని రక్షిస్తుండమని చెప్తారు. దేవత లితణ్ని చూసి జాలిపడి బ్రహ్మజ్ఞానం ఉపదేశిస్తారు. తర్వాత ఇతడు గురువువల్ల కూడా బ్రహ్మజ్ఞానాన్ని పొందుతారు. ఇతడి శిష్యుడు ఉపకోసలుడు. - ఛాన్దో.

సత్యకీర్తి : హరిశ్చంద్రుడి మంత్రి.

సత్యకుడు : యాదవవంశపురాజు. సాత్యకి తండ్రి. అనమిత్రుడి కొడుకైన శని తనయుడు. - హరి.

సత్యకేతువు : 1. సూర్యవంశపురాజు. ధర్మకేతువు కొడుకు. ధృష్టకేతువు తండ్రి. - భాగ. 2. పాంచాల రాజు. - బ్రహ్మ. 3. పూరువంశపురాజు. సుకుమారుడి కొడుకు. - అగ్ని.

సత్యజిత్తు : 1. ద్రుపదుడి సోదరుడు. ద్రుపదుణ్ని పట్టుకోవడానికి అర్జునుడు వచ్చినపుడు అతడితో పోరాడతారు. భారతయుద్ధంలో ద్రోణుడి చేతిలో మరణిస్తారు. - భార. 2. యయాతి వంశంవాడు. సునీతుడి కొడుకు. క్షేముడి తండ్రి. - భాగ.

సత్యతపుడు : 1. గోడిలుడనే ముని శాపంవల్ల సర్పంగా మారిన బ్రాహ్మణ బాలుడు. తర్వాత ఇతడే దేవి దయవల్ల గొప్ప పండితు డౌతాడు. - భార. 2. రుషి. తన తపస్సు భంగపరచాలని ప్రయత్నించిన దేవకన్యను వృక్షంగా మారమని శపిస్తారు. తర్వాత శాపవిముక్తి కలిగిస్తారు. - పద్మపురా. 3. బోయవాడు. అరుణి అనే ముని నిర్భీతిని చూసి ఆశ్చర్యపడి అతడికి శిష్యు డౌతాడు. ఇంద్ర, ఉపేంద్రులు ఇతడి సత్యనిష్ఠకు మెచ్చుకొని అనేకవరా లిస్తారు. - వరా.

సత్యదేవి : దేవకుడి కూతురు. వసుదేవుడి ఏడుగురు భార్యల్లో ఈమె ఒకతె. - మత్స్య.

సత్యదేవుడు : కళింగ దేశసైన్యంలో ప్రసిద్ధమైన యోధుడు. కౌరవుల పక్షాన పోరాడి భీముడి చేతిలో మరణిస్తారు. - భార.

సత్యధర్ముడు : 1. చంద్రవంశపురాజు. ధర్మరాజు సహాయకుడు. - భార. 2. త్రిగర్తరాజు సుశర్మ సోదరుడు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సత్యధృతి : 1. అహల్య కొడుకైన శతానందుడి కొడుకు. ధనుర్వేదం నేర్చుకున్నాడు. ఊర్వశిని చూసి ఇతడికి రేతఃపతన మౌతుంది. దాంట్లోంచి కృపి, కృపాచార్యుడు పుడతారు. 2. సత్యానందుడి కొడుకు. - అగ్ని. 3. పాండవపక్షాన పోరిన యోధుడు. తండ్రి సుచిత్రుడు. ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సత్యపాలుడు : ఋషి. ధర్మరాజు సభలోని వాడు. - భార.

సత్యభామ : శ్రీకృష్ణుడి భార్య. సత్రాజిత్తు కూతురు. పూర్వజన్మలో ఈమెపేరు గుణవతి. భర్తను, తండ్రిని పోగొట్టుకొని ఉపవాసాలుచేస్తూ జీవితాన్ని గడుపుతుంది. ఆ పుణ్యఫలంవల్ల శ్రీకృష్ణుడి భార్య అవుతుంది. భర్తతో కలిసి పారిజాతాన్ని తెచ్చుకొని ఇంట్లో నాటుకుంటుంది. భీముడు వీరి కొడుకు. ద్వారకలో ఈమెకో శ్వేతభవన ముంది. శ్రీకృష్ణుడి నిర్యాణవార్త విని తపస్సుకు వెళ్తుంది. - భార.

సత్యయజ్ఞుడు : పులుషుడి కొడుకు. వేద వేదాంగాల్ని చదివినా బ్రహ్మ స్వరూపం తెలుసుకోలేదు. దాన్ని తెలుసుకోవడానికి ఇతడు, ప్రాచీనశాలుడు ఉద్దాలకుడి దగ్గరకు వెళ్తారు. చూ. ఉద్దాలకుడు.

సత్యయుగం : కృతయుగం పేరు. చూ. కృతయుగం.

సత్యరత : కేకయ రాకుమారి. అయోధ్య రాజు సత్యవ్రతుడు ఈమెను వివాహమాడతాడు. - వాయు.

సత్యరథ : త్రిశంకుడి భార్య. - బ్రహ్మ.

సత్యరథుడు : 1. ధర్మగుప్తుడనే రాజు తండ్రి. యుద్ధంలో ఇతణ్ని దుర్మర్షణుడు వధిస్తాడు. - బ్రహ్మా. 2. త్రిగర్తాధిపతి సుశర్మ సోదరుడు. - భార.

సత్యలోకం : బ్రహ్మ లోకాన్ని సత్యలోకమంటారు. చూ. బ్రహ్మ.

సత్యవతి : 1. చూ. మత్స్యగంధి. 2. గాధి కూతురు. ఋచీకుడి భార్య. కొడుకు జమదగ్ని. - భార. ఈమే కౌశికీనది. - భాగ. 3. వ్యాసుడి తల్లి. అద్రిక కూతురు. కస్తూరిగంధి అనేపేరుకూడా ఉంది. పరాశరుడివల్ల వ్యాసుణ్ని కంటుంది. ఈమెకు శంతనుడివల్ల చిత్రాంగద, విచిత్రవీర్యులు పుడతారు. - భార. 4. విశ్వామిత్రుడి సోదరి. 5. కేకయదేశపు రాకుమారి. త్రిశంకు భార్య. హరిశ్చంద్రుడి తల్లి. - భార. 6. నారదుడి భార్య. - భార.

సత్యవంతుడు : 1. ద్యుమత్సేనుడి కొడుకు. ఇతణ్నే చిత్రాశ్వుడనీ అంటారు. తండ్రి రాజ్యం పోగొట్టుకోవడంవల్ల అరణ్యంలోనే చదువుకుంటుంటాడు. ఇతణ్ని సావిత్రి వరిస్తుంది. మరణించిన ఇతణ్ని తిరిగి సజీవుణ్ని చేసుకుంటుంది. - భార.

సత్యవర్మ : త్రిగర్త రాజు సుశర్మ సోదరుడు. - భార.

సత్యవాక్కు : 1.చాక్షుష మనువు కొడుకు. తల్లి నడ్వల.-అగ్ని. 2.దేవగంధర్వుడు. ముని, కశ్యపుల కొడుకు.-భార.

సత్యవానుడు : 1. సావిత్రి భర్త. చూ. సావిత్రి. 2. చూ. ఋతంభరుడు. 3. కౌరవ సైన్యాధిపతుల్లో ఒకడు. - భార.

సత్యవ్రత : గాంధారి సోదరి. ధృతరాష్ట్రుడి భార్య. - భార.

సత్యవ్రతుడు : 1. త్రిశంకుడి పేరు. చూ. త్రిశంకువు. 2. సత్యతపసుడనే బ్రాహ్మణ బాలుడు. చూ. సత్యతపుడు. 3. ధృతరాష్ట్రుడి కొడుకు. ఇతణ్నే సత్యసేనుడు, సత్యసంధుడు, సంధుడు మొదలుగా పిలుస్తారు.

మా. సత్యసంధుడు. 4. త్రిగర్తాధిపతి సుశర్మ సోదరుడు. - భార.

సత్యశ్రవుడు : 1. పాండవులకు వ్యతిరేకంగా పోరిన యోధుడు. అభిమన్యు డితణ్ని వధిస్తాడు. - భార. 2. వ్యాసుడి శిష్యుల్లో ఒకడు. మార్కండేయుడి కొడుకు. - వాయు. 3. సుమతి కొడుకు. ఇతడి కొడుకు ఉరుశ్రవుడు. - భాగ.

సత్యసంధుడు / సత్యవ్రతుడు / సత్యసేనుడు / సంధుడు : 1. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. యుద్ధంలో శల్య రక్షకుడుగా ఉండి భీముడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. మిత్రుడు సుబ్రహ్మణ్యుడికిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు సువ్రతుడు. - భార. 3. రాజు. తన ప్రాణత్యాగంచేసి ఒక బ్రాహ్మణుణ్ని కాపాడతాడు. - భార.

సత్యసేన : గాంధారి సోదరి. ధృతరాష్ట్రుడి భార్య. - భార.

సత్యసేనుడు : 1. ఉత్తమ మనువు కాలంలో విష్ణుమూర్తే ఈ పేరుతో అవతరించాడు. - భాగ. 2. కర్ణుడి కొడుకు. భారతయుద్ధంలో నకులుడి చేతిలో మరణిస్తాడు. - భార. 3. మా. సత్యసంధుడు. 4. త్రిగర్తాధిపతి సుశర్మ సోదరుడు. - భార.

సత్యహితుడు : పూరువంశపురాజు. ఋషభుడి కొడుకు. సుధన్వుడి తండ్రి. - అగ్ని.

సత్యాయుస్సు : ఊర్వశీపురూరవుల ఆరుగురు కొడుకుల్లో ఒకడు. - భాగ.

సత్యుడు : 1. ఋషి. ధర్మరాజు ఆస్థానంలోని వాడు. - భార. 2. అగ్ని. నిశ్చ్యవనుడి కొడుకు. ఇతణ్నే నిష్కృతి అనికూడా అంటారు. ఇతడి కొడుకు స్వనుడు. - భార. 3. కళింగరాజు సైన్యంలోనివాడు. కౌరవుల పక్షాన పోరాడి భీముడిచేతిలో మరణిస్తాడు. - భార. 4. విదర్భదేశంలోని ముని. ఒకసారి అహింసాయుత యజ్ఞాన్ని నిర్వహిస్తాడు. ధర్ము డితణ్నిపరీక్షిస్తాడు.-భార.

సత్యులు : దేవతలు. వీళ్లు మూడో మన్వంతరంలో నివసించారు. అప్పటి మనువు ఉత్తముడు. సుశాంతి ఇంద్రుడు. - విష్ణు.

సత్యేయుడు : పూరు వంశపురాజు. ఘృతాచి, రౌద్రాశ్వులకు పుట్టిన పదిమంది కొడుకుల్లో ఒకడు. - భాగ.

సత్యేషుడు : 1. త్రిగర్త రాజు సుశర్మ సోదరుడు. అర్జును డితణ్ని వధిస్తాడు. - భార. 2. రాక్షసుడు. విధిని తప్పించడం ఎవరితరమూ కాదని చెప్పడానికి ఇతడి కథను చెప్తారు. - భార.

సత్రాజిత్తు : యాదవరాజు. నిమ్నుడి కొడుకు. ప్రసేనుడి సోదరుడు. భాస్కరస్తోత్రం చెయ్యడం వల్ల శ్యమంతకమణి లభిస్తుంది. దాన్ని ఇతడు శ్రీకృష్ణు డడిగినా ఇవ్వడు. ప్రసేనుడు దాన్ని ధరిస్తుండేవాడు. ఒకసారి ఇతణ్ని సింహం చంపుతుంది. సత్రాజిత్తు శ్రీకృష్ణుడే ప్రసేనుణ్ని చంపాడనుకుంటాడు. శ్రీకృష్ణుడు దానికోసం వెదికి జాంబవంతుడి దగ్గర ఉంటే తీసుకొనివచ్చి ఇస్తాడు. సత్రాజిత్తు తన తప్పు తెలుసుకొని తన కూతుర్ని శ్రీకృష్ణుడి కిచ్చి వివాహంచేస్తాడు. ఈమణికోసమే శతధన్వుడు సత్రాజిత్తును వధిస్తాడు. - భాగ.

సత్వదంతుడు : యాదవ రాకుమారుడు. భద్ర, వసుదేవుల కొడుకుల్లో ఒకడు. - వాయు పురాణం.

సదముడు : రాక్షసుడు. విదముడి సోదరుడు. చూ. విదముడు.

సదశ్వుడు : భారతదేశపురాజు. యముణ్ని స్తుతిస్తూ అతడి సభలో ఉంటాడు. - భార.

సదస్యోర్మి : రాజు. యముణ్ని ఆరాధిస్తాడు.

సదాకాంత : భారతదేశంలోని నది. పురాణ ప్రసిద్ధమైనది. - భార.

సదాజిత్తు : భరతవంశపురాజు. కుంతి కొడుకు. మాహిష్మానుడి తండ్రి. - భాగ.

సదానీర : పురాణ ప్రసిద్ధమైన నది. ఇదే ఇప్పటి కరతోయానది. - భార.

సనందనుడు : 1. సనకాదులలో ఒకడైన రుషి. 2. శంకరాచార్యుడి శిష్యుడు. చూ. శంకరాచార్యుడు.

సనక సనందనాదులు : మహర్షులు. ధర్మ ప్రజాపతి కొడుకులు. వీరి తల్లి హింస. సృష్టిని పెంచమని బ్రహ్మ వీరిని కోరతాడు. కానీ వీరు తపస్సుకు వెళ్తారు, వీళ్ళు సనక, సనందన, సనాతన, సనత్కుమారులని పలుగురు. వీరు జయవిజయుల్ని శపిస్తారు. - వామ./కూర్మ./భాగ./దే.భా./భవిష్య.

సనత్కుమారం : ఉపపురాణాల్లో ఒకటి.

సనత్కుమారులు : బ్రహ్మ మానసపుత్రులు. సృష్టి చెయ్యడానికి తపస్సుచేసి బ్రహ్మ 'సన' అని పలకడంతో వీళ్ళు పుట్టారు. వీళ్లెప్పుడూ కౌమార దశలోనే ఉంటారు. - బ్రహ్మ.

సనత్సుజాతుడు : సనకాదులలో ఒకడైన సనత్కుమారుడి పేరు. చూ. సనత్కుమార.

సనాజిత్తు : యదువంశంవాడు. హేహయుడి పౌత్రుడైన కుంతి కొడుకు. ఇతణ్నే సోభంజి అనికూడా పిలుస్తారు.

సనాతనుడు : 1. రుషి. ధర్మరాజు సభలోని వాడు. - భార. 2. సనకాదులలో ఒకడు.

సనీయం : దక్షిణ భారతదేశంలోని రాజ్యం. పురాణ ప్రసిద్ధమైనది. - భార.

సంతర్జనుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సంతర్దనుడు : కేకయరాజు ధృష్టకేతువు కొడుకు. ధర్మరాజు రాజసూయానికి వస్తాడు. - భాగ

సంతాన గోపాలుడు : బ్రాహ్మణుడి మృతపుత్రుడు. అర్జునుడు కాపాడాడు. చూ. అర్జునుడు.

సంతానిక : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

సంతుడు : వీతహవ్యుడి వంశంలో పుట్టిన సత్యుడి కొడుకు. ఇతడి కొడుకు శ్రవసుడు. - భార.

సంతురోధుడు : పూరువంశపు రాజు. మతినారుడి కొడుకు. - అగ్ని.

సందంశం : ఒక నరకం.

సంధానకరణి : చూ. మృతసంజీవని.

సంధి : ప్రసుశ్రుతుడి కొడుకు. ఇతడి కొడుకు అమర్షణుడు. - భాగ

సంధ్య : 1. అరుంధతిని పూర్వజన్మలో ఈ పేరుతో పిల్చేవాళ్ళు. 2. విద్యుత్కేశుణ్నే వివాహమాడిన సాలకటంకట తల్లి. - ఉ.రామా.

సంధ్యారాగం : సాయంకాలాల్లో ఆకాశంలో కనిపించే ఎర్రరంగును సంధ్యారాగమంటారు. హిమవంతుడి కూతురు రాగిణిని తన మాట వినలేదని బ్రహ్మ శపించి ఈ రూపానికి మారుస్తాడు.

సంధ్యావళి : రుక్మాంగదుడనే రాజు భార్య. చూ. ధర్మాంగదుడు.

సన్నతమంతుడు : పూరు వంశస్థుడు. నాలుగో సుమతి కొడుకు. కృతి తండ్రి.

సన్నతి : 1. దక్షప్రజాపతి కూతురు. క్రతువు అనే ముని భార్య. వాలఖిల్యులు వీరి కొడుకులే. -అగ్ని./బ్రహ్మ. 2. బ్రహ్మదత్తుడి భార్య. మానస సరస్సు దగ్గర భార్యాభర్తలిద్దరూ తపస్సు చేస్తారు. - పద్మపు. 3. అలర్కుడి కొడుకు. ఇతడి కొడుకు సునీతుడు. - భాగ

సన్నతేయుడు : మిశ్రకేశి, రౌద్రాశ్వుల కొడుకు. ఇతడికి తొమ్మిదిమంది కొడుకులు. - భార.

సన్నివేశుడు : రచన, త్వష్టల కొడుకు. - భాగ.

సన్నిహతి తీర్థం : పురాతన పుణ్యస్థలం.

బ్రహ్మాదులు నెలకోసారి ఇక్కడకు వచ్చేవాళ్ళు. సూర్యగ్రహణ సమయంలో ఇక్కడ స్నానం చేస్తే ఆరు అశ్వమేధయాగాలు చేసిన ఫలితం వస్తుంది. – భార.

సన్నిహితుడు : ఒక అగ్ని. జీవుల్లో చైతన్యానికి కారణభూత మైంది. మనువు మూడో కొడుకు. – భార.

సన్న్యస్తపాదం : పురాణ ప్రసిద్ధమైన ప్రాంతం. ఈ దేశపు రాజు జరాసంధుడికి భయపడి కొడుకుతోసహా దక్షిణానికి పారిపోతాడు. – భార.

సప్తకులాచలాలు : మహేంద్ర, గంధమాదన, మలయ, సహ్య, శుక్తిమంత, వింధ్య, పారి యాత్రాలను సప్తకులాచలాలని, కులపర్వతాలనీ పిలుస్తారు.

సప్తకృత్తు : ఒక శ్రాద్ధదేవుడు. – భార.

సప్తగంగ : పురాతన పుణ్యస్థలం. ఇక్కడ దేవతల్ని, పితరుల్ని ఆరాధిస్తే దైవసము లౌతారు. – భార.

సప్తగోదావరం : శూర్పారక దేవాలయం దగ్గ రున్న పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారు స్వర్గాన్ని పొందుతారు. – భార.

సప్తచరువు : పుణ్యస్థలం. దేవ, గంధర్వాది గణాలన్నీ ఇక్కడ విష్ణువు గురించి తపస్సు చేశాయి. విష్ణువు వాళ్ళకు అష్టైశ్వర్యాలిస్తాడు.

సప్త జనాశ్రమం : ఏడుగురు ఋషులు తలకిం దులుగా నీళ్ళలో ఉండి స్వర్గానికి వెళ్ళిన ప్రదేశం. శ్రీరామ సుగ్రీవు లిక్కడినుంచే కిష్కింధకు వెళ్ళారు. – వా.రామా.

సప్తజిత్తు : దను కశ్యపుల కూతురు. – మత్స్య.

సప్తద్విజులు : కుండినీపురంలోని ఒక ఆచా ర్యుడి శిష్యులు. గురువు కోసం తెచ్చే గోవును తాము చంపి తింటారు. – కథాసరి.

సప్తద్వీపాలు : జంబూ, ప్లక్ష, శాల్మలీ, కుశ, క్రౌంచ, శాక, పుష్కర ద్వీపాలు సప్తద్వీపాలు. వీటిచుట్టూ ఇక్షు, రస, మద్య, ఘృత, దధి, క్షీర, జల సముద్రా లున్నాయి. ప్రియవ్రతుడి రథచక్రాల రాపిడివల్ల ఇవి ఏర్పడ్డాయి.

సప్తనాగులు : అనంత, తక్షక, కర్క, పద్మ, మహాపద్మ, శంఖక, గులికలు సప్తనాగులు. – అగ్ని.

సప్తమాతృకలు : 1. కాళి, కౌశిక, ఉద్ధత, హవిషి, శారిక, ఆర్య, వైధారి అనేవాళ్ళు. కుమారస్వామిని వీళ్ళు తమను లోకమాతృకలుగా చెయ్యమని కోరతారు. ఆయన వీరిని బాలగ్ర హాలుగా చేస్తాడు. – భార. 2. బ్రహ్మాణి, వైష్ణవి, మాహేశ్వరి, కౌమారి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనేవాళ్ళు.

సప్తరావ/సప్తవార : గరుడుడి సంతానంలో ఒకరు. – భార.

సప్తర్షి కుండం : కురుక్షేత్రంలోని పుణ్యతీర్థం. ఇక్కడ స్నానంచేస్తే సత్కార్యాలు చేసిన ఫలితం వస్తుంది. – భార.

సప్తర్షులు : ఒక మునిగణం. ప్రతి మన్వంత రంలో సప్తర్షులు మారుతుంటారు. మొత్తం పద్నాలుగు మన్వంతరాల్లో తొంభైఎనిమిది మంది రుషులుంటారు. ప్రస్తుత మన్వంతరంలోని సప్తర్షులు మరీచి, అంగిరస, అత్రి, పులస్త్య, వశిష్ఠ, పులహ, క్రతువులు. వీరి తండ్రి బ్రహ్మ.

సప్తలోకాలు : భూలోక, భువర్లోక, స్వర్గలోక, మహాలోక, జనలోక, తపోలోక, సత్యలోకాలు. భూలోకంలో మనుష్యులు, భువర్లోకంలో యక్ష రాక్షస, గంధర్వ, కిన్నర, కింపురుషులు, స్వర్గ లోకంలో దేవతలు నివసిస్తారు. పుణ్యవిశేషాన్ని బట్టి ఇంకా పైలోకాలకు పోవడమంటూ ఉంటుంది.

సప్తసముద్రాలు : 1. సూర్యుడు మేరు పర్వతం చుట్టూ తిరుగుతూ అపరదిశను చేరినప్పుడు చీకటి కలుగుతుండేది. దాన్ని పోగొట్టుకోడానికి ప్రియంవదుడు తపస్సు చేస్తూ

రథమెక్కి తిరిగారు. ఆ రథనేమి మార్గాలే సప్తసముద్రా లయ్యాయి. - భాగ. 2. గోలోకంలో విరజ, కృష్ణులకు ఏడుగురు కొడుకులు పుడతారు. వీళ్ళలో ఒకరు ఏడుస్తుంటే విరజ సముదాయించడానికి వెళ్తుంది. ఈలోపల కృష్ణుడు మాయమౌతాడు. విరజ శ్రీకృష్ణుడి ఎడబాటుకు దుఃఖించి ఈ విరహానికి కారణం పిల్లలేనని భావించి వారిని సప్తసముద్రాలుగా మారమని శపిస్తుంది. - బ్ర.వై.

సప్త సారస్వతం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం.

సప్తసాలాలు : శపించబడిన మణిభద్రుడి ఏడుగురు కొడుకుల రూపాలు. అగస్త్యుడి శాపంవల్ల వృక్షాలుగా మారారు. విష్ణువు శ్రీరామావతార మెత్తినపుడు వీరికి శాపవిమోచన మౌతుంది.

సప్తాశ్వాలు : సూర్యుడి రథానికి కట్టిన ఏడుగుర్రాలు. గాయత్రి, బృహతి, ఉష్ణిక్కు, జగతి, త్రిష్టుప్పు, అనుష్టుప్పు, పంక్తి అనేవి. ఇవి వైదిక ఛందస్సులు. - విష్ణు.

సప్తోపాయాలు : చతురుపాయాలు కాకుండా ఇంకోమూడు ఉపాయాలున్నాయి. వీటన్నింటిని కలిపి సప్తోపాయా లంటారు.

సభానరుడు : భరతవంశపురాజు. అనుద్రుహ్యుడి కొడుకు. కాలనరుడి తండ్రి. - భాగ.

సభానలుడు : యయాతి పౌత్రుడు. అణువు పెద్ద కొడుకు.

సభాపతి : కౌరవుల పక్షాన పోరాడిన ఒక రాకుమారుడు. అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సమంగం : 1. ఒక నది. ఇక్కడ స్నానం చేసి అష్టావక్రుడు తన కురూపాన్ని పోగొట్టుకుంటాడు. చూ. అష్టావక్రుడు. 2. దక్షిణ భారతదేశంలోని ఒక రాజ్యం. - భార.

సమంగుడు : 1. దుర్యోధనుడి పశువుల కాపరి. - భార. 2. ప్రాచీన రుషి. ఒకసారి నారదుడితో సంభాషిస్తాడు. - భార.

సమంతరం : భారతదేశంలోని రాజ్యం. - భార.

సమం : పుష్కరద్వీపానికి మధ్యనున్న ప్రసిద్ధ క్షేత్రం. దేవాదు లిక్కడ నివసిస్తుంటారు. - భార.

సమరథుడు : విరాటుడి సోదరుడు. భారతయుద్ధంలో పాండవులకు బాగా సహాయం చేశాడు. - భార.

సమరుడు : భరతవంశానికి చెందిన పృథుసేనుడి వందమంది కొడుకుల్లో ఒకరు. భాగ.

సమవేగవశం : దక్షిణ భారతదేశంలోని రాజ్యం. - భార.

సమసౌరభుడు : వేదవేదాంగాల్లో పండితుడైన బ్రాహ్మణుడు. సర్పయాగానికి ఇతణ్ని ఆహ్వానిస్తారు. - భార.

సమాధిచెట్టి : దేవి దయవల్ల ఆత్మజ్ఞానం కలిగిన వైశ్యుడు. ఇతడి భార్యాపిల్లలు ధనాన్నే గౌరవించేవారు. దాన్ని దుబారా చెయ్యడమే వారి ధ్యేయం. దానికి ఇతడు అవరోధంగా ఉన్నాడని అనుకొని ఇతణ్నే చంపడానికి ప్రయత్నిస్తారు. దాన్నితడు తెలుసుకొని పారిపోయి సుమేధసుడనే మునిని కలిసి అతడి సలహా ప్రకారం దేవిని ప్రార్థించి ఆత్మజ్ఞానం పొందుతాడు. - దే.భా.

సమితింజయుడు : యాదవ గణంలో రథికుడుగా పోరాడిన ఏడుగురు వీరులలో ఒకడు. - భార.

సమీచి : 1. చూ. నారీతీర్థాలు. 2. దేవకన్య. వర్గ ఈమె స్నేహితురాలు.

సముడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీము డితణ్నే యుద్ధంలో వధిస్తాడు. - భార.

సముద్రవేగుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సముద్రసేనుడు : రాజు. అర్థికశాస్త్రంలో ప్రవీణుడు. కాలేయు డనే రాక్షసుడు ఈరకంగా జన్మించాడు. భీముడి చేతిలో ఓడిపోతాడు. భారత యుద్ధంలో పాండవులితణ్ణి వధిస్తారు. - భార.

సముద్రి : ప్రాచీనబర్హి భార్య. ప్రచేతసుల తల్లి. - మత్స్య.

సముద్రుడు : ఒకసారి సగరుడికి కొడుకుగా ఉండటానికి అంగీకరిస్తాడు. అప్పట్నుంచీ సాగరు డయ్యాడు. బ్రహ్మని, కశ్యపుణ్ణితడుపుతాడు. బ్రహ్మ ఇతణ్ణి రాజుగా పుట్టమని చెప్పి, రాజైనా భార్యగా గంగే వస్తుందని చెప్తాడు. - భార.

సముద్రోన్మాదుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సమూహుడు : ఒక విశ్వదేవుడు. - భార.

సమృద్ధ : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

సమేడి : సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార.

సంపాతి : 1. పక్షి. జటాయువు సోదరుడు. శ్యేని, అనూరుల కొడుకు. సంపాతి, జటా యువులు ఎవరు సూర్యుడి దగ్గరకు తొందరగా వెళ్తారో చూద్దామని పందెం వేసుకుంటారు. జటాయువును రక్షించడానికి సంపాతి రెక్కలు విప్పి కాపాడి తాను కిందపడపోతాడు. వానరులకు సీతవృత్తాంతం చెప్తాడు. అప్పుడు రెక్కలు తిరిగి వస్తాయి. సుపార్శ్వుడు, బభ్రువు, శీఘ్రుడు సంపాతి సంతానం. - రామా./మత్స్య. 2. రాక్షసుడు. కైకసి సోదరి కుంభీనది కొడుకు. చూ. కైకసి. 3. కౌరవుల పక్షాన పోరిన యోధుడు. - భార. 4. మాలి కొడుకు. - ఉ.రా.

సంప్రియ : విదూరథుడి భార్య. అనశ్వుడి తల్లి. - భార.

సంప్రీతి : శముడి భార్య.

సంభవ : గాంధారి తోబుట్టువు. ధృతరాష్ట్రుడి భార్య. - భార.

సంభవాశ్వుడు : బర్హిణాశ్వుడు.

సంభవుడు : పూరువంశపురాజు. ఊర్జ కొడుకు. జరాసంధుడి తండ్రి. - అగ్ని.

సంభూతి : 1. మరీచి భార్య. వీరి కొడుకు పౌర్ణమాసుడు. - అగ్ని. 2. జయద్రథుడి భార్య. వీరి కొడుకు విజయుడు. - భాగ.

సంభూతుడు : రాజు. త్రసదస్యుడి కొడుకు. అనరణ్యుడి తండ్రి. - వాయు.

సమ్మర్దనుడు : దేవకీ వసుదేవుల కొడుకుల్లో ఒకడు. - భాగ.

సమ్మితేయుడు : పూరువంశపు రాజు. భద్రా శ్వుడి పదిమంది కొడుకుల్లో ఒకడు. అగ్ని.

సంయమని : యముడి రాజధాని పట్టణం. చూ. అమరావతి.

సంయమనుడు : 1. సోమదత్తుడనే రాజు పేరు. - భార. 2. కాశీరాజు. సాంఖ్య, యోగాల్ని అధ్యయనం చేసి సర్వసంగ పరిత్యాగి అవుతాడు. - భార.

సంయముడు : శతశృంగుడనే రాక్షసుడి కొడుకు. అంబరీషుడి సైన్యాధిపతి సుదేవుడి తణ్ణి వధిస్తాడు. - భార.

సంయాతి : 1. ప్రాచీకుడి కొడుకు. ఇతడి భార్య వరాంగి. వీరి కొడుకు అహంయాతి. - భార. 2. నహుషుడి కొడుకు. యయాతి సోదరుడు. - భార. 3. శర్యాతి కొడుకు. ఇతడి కొడుకు రౌద్రాశ్వుడు. - భాగ.

సంయోధ కంటకుడు : యక్షుడు. కుబేరుడి అనుచరుడు. రావణుడు అలకాపట్టణంపై దండెత్తినపుడు అతడితో పోరాడి ఓడిపోతాడు. - ఉ.రా.

సంరాజుడు : ఊర్ణ, చిత్రరథుల కొడుకు. భార్య ఉత్కల. కొడుకు మరీచి. - భాగ.

సమ్రాట్టు : ప్రియవ్రతుడి కూతురు. - విష్ణు.

సంవరణుడు : చంద్రవంశపు రాజు. ఋక్షుడి కొడుకు. సూర్యుడి కూతురు తపతిని వివాహ మాడతాడు. కురువు ఇతడి కొడుకు. సంవరణుడు సూర్యారాధకుడు. ఇతడంత సౌందర్యవంతు డంతవరకు పుట్టలేదు. ప్రాతస్సాయంసంధ్యల్లో స్మరించదగినవాడు. - భార.

సంవర్తకుడు : 1. కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార. 2. మాల్యవంత పర్వతం మీద నిత్యం ప్రజ్వరిల్లే అగ్ని. - భార.

సంవర్తనుడు : అంగిరసుడి కొడుకు. బృహస్పతి సోదరుడు. రావణుడితో యుద్ధం చేయడా నికి బయల్దేరిన మరుత్తు అనే రాజును ఆపి, యాగంలో ఉన్నవాళ్ళు యుద్ధం చేయగూడదని చెప్పి ఆ ప్రయత్నంనుంచి విరమింపజేస్తాడు. - రామా.

సంవర్తవాపి : పుణ్యతీర్థం. ఇక్కడ స్నానం చేసినవారు సుందరు లౌతారు. - భార.

సంవర్తుడు : అంగిరసుడి కొడుకు. ఇంద్రసభలో ఉంటాడు. సంవర్త, బృహస్పతులకు ఒకరంటే ఒకరికి పడదు. భీష్ముడు అంపశయ్యమీద ఉన్నప్పుడు దర్శిస్తాడు. - భార.

సంవహుడు : దివ్య రథాల్ని కదిలించే వాయువు.

సంవేద్య : పుణ్యస్థలం. - భార.

సంవృత్తం : కశ్యపవంశంలోని సర్పం. - భార.

సంవృత్తి : బ్రహ్మ నారాధించే ఒక దేవత.

సంశతి : పవమానుడనే అగ్ని భార్య. సభ్యావసత్యులు వీరి కొడుకులు. - మత్స్య.

సంశప్తకులు : త్రిగర్తాధిపతి సుశర్మ, అతడి సోదరులు భారతయుద్ధంలో దుర్యోధనుడికి సహాయం చేస్తారు. వీళ్ళందరూ కలసి అర్జునుణ్ని ఓడించాలనుకొని తామే ఓడిపోతారు. - భార.

సంశ్రుతుడు : మిథిల వంశస్థుడైన ఒక రాజు.

సంశ్రుత్యుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

సంసారుడు : గురుపరంపరలో ఒకడు. చూ. గురుపరంపర.

సంస్థానం : పురాణాలు పేర్కొన్న భారతదే శంలోని ఒక ప్రాంతం. ఈ ప్రాంతపు సేనలు భీష్ముణ్ని రక్షిస్తాయి. - భార.

సంహత : ధృతరాష్ట్రుడి రెండో భార్య. గాంధారి మేనకోడలు.

సంహతాపం : ఐరావత వంశంలో జన్మించిన సర్పం.సర్పయాగంలోమరణిస్తుంది.-భార.

సంహతాశ్వుడు : చూ. బర్హిణాశ్వుడు.

సంహనుడు : పూరువంశపు రాజు. పూరువు మనమడు. మనస్యుడి కొడుకు. తల్లి సౌవీరి. - భార.

సంహాద్రి : రాక్షసుడు. సుమాలి కొడుకు.

సంహారుడు : భైరవులలో ఒకడు. చూ. భైరవులు.

సంహిత : 1. గాంధారి సోదరి. ధృతరాష్ట్రుడి భార్య. - భార. 2. ఋక్కుల సంకలనం. వీటిలో ప్రకృతి దేవతల్ని ఆరాధించడం కనిపిస్తుంది. ఇవి మంత్రాల రూపంలో ఉంటాయి. చూ. వేదాలు.

సంహితాకల్పం : అథర్వవేదంలోని ఒక భాగం. దీన్నీ, ఇంకో నాలుగిటినీ ముంజికేశుడు రూపొం దించాడు. చూ. వేదాలు.

సంహితాశ్వుడు : భృగువంశపు రాజు. నికుం భుడి కొడుకు. ఇతడి మనమరాలు రేణుకను జమదగ్ని వివాహమాడతాడు. - బ్రహ్మ.

సంహ్లాదుడు : హిరణ్యకశిపుడి కొడుకు. తల్లి జంభాసురుడి కూతురు దత్త. సంహ్లాదుడి భార్య గతి. కొడుకు పంచజనుడు. ఇతడే (సంహ్లాదుడే) తర్వాతి జన్మలో శల్యుడుగా పుడతాడు. భాగ./మత్స్య./భార.

సర : పార్వతి పేరు.

సరకతీర్థం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం.

చతుర్దశి నాడిక్కడ స్నానం చేసి ఉపవసించి శివారాధన చేస్తే అన్ని కోరికలు తీరి స్వర్గానికి వెళ్తారు. - భార.

సరమ : 1. విభీషణుడి భార్య. శైలూషుడనే గంధర్వుడి కూతురు. అశోకవృక్షం కింద ఏడుస్తూ కూచున్న సీతను ఈమె ఓదారుస్తుంది. - రామా. 2. దేవతల శునకం. శ్యామ, శబలలు దీని సంతానం. సరమ సంతానం కాబట్టి సారమేయులని పిలుస్తారు. ఇవి యమదూతలు. వీటికి ఒక్కోదానికి నాలుగు కళ్ళుంటాయి. సరమ దస్యులకు లొంగి ఇంద్రుణ్ని మోసగించి అతడివల్ల శిక్ష అనుభవిస్తుంది. - రుగ్వేదం. 3. అశిక్ని, దక్షుల కూతురు. కశ్యపుడి భార్య. - భాగ.

సరయూనది : ప్రసిద్ధమైన నది. హిమాల యాల్లో పుట్టింది. ఇది గంగానదిలో కలుస్తుంది. శ్రీరామాదులు తమ శరీరాలను త్యజించిం దిందులోనే.ప్రాతస్సాయంసంధ్యల్లో స్మరించా ల్సిన నదుల్లో ఇదొకటి. అయోధ్యానగరం ఈ నదీతీరంలోనే ఉంది. - వా.రామా.

సరస్వతి : 1. చదువుల దేవత. బ్రహ్మ మానస పుత్రిక. బ్రహ్మ ముఖంనుంచి పుట్టింది. కుంభకర్ణుడికి వరాలడిగే సమయంలో మాట తడబడేటట్లు చేస్తుంది. బడబాగ్నిని సము ద్రంలోకి పంపిస్తుంది. సరస్వతి, బ్రహ్మలకు స్వాయంభువుడు పుడతాడు. 2. నది. ఈనదీ తీరంలో మతినారుడు యజ్ఞం చేస్తాడు. సరస్వతి ప్రత్యక్షమై అతణ్ని తన భర్తగా ఎన్నుకుంటుంది. వీరికి 'తంసుడు' పుడతాడు. 3. మనువు భార్య. 4. దధీచి భార్య.

సరస్వతీ సంగమం : పుణ్యస్థలం. బ్రహ్మాదులు ఇక్కడ విష్ణువును పూజిస్తారు. ఇక్కడ స్నానం చేసినవారు బ్రహ్మలోకాన్ని పొందుతారు. - భార.

సరస్వతీ సాగరసంగమం : సరస్వతీనది సము ద్రంలో సంగమించే స్థలం. దక్షుడి శాపంవల్ల మందుడై, కళావిహీనుడైన చంద్రుడు మళ్ళీ ప్రకాశత్వాన్ని పొందిం దిక్కడే. చూ. చంద్రుడు.

సరస్వత్యరుణాసంగమం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానంచేసి మూడు రాత్రులు పవసిస్తే బ్రహ్మహత్యాపాతకంనుంచి విముక్తు లౌతారు. - భార.

సరిద్ద్వీపుడు : గరుడుడి సంతానంలో ఒకడు. - భార.

సర్గ/సృష్టి : అనేక రకాల సర్గలను గురించి అగ్ని పురాణం ప్రస్తావిస్తున్నది. మొదటిది బ్రహ్మసృష్టి. రెండోది భూతసృష్టి. మూడోది ఐంద్రియిక సృష్టి. ఈ మూడిటిని ప్రాకృతిక సృష్టి అంటారు. నాలుగోది ముఖ్యసృష్టి. ముఖ్య లంటే అచరాలు. ఐదోది తిర్యగ్యోని సృష్టి. ఆరోది దేవసృష్టి. ఏడోది మానుష సృష్టి. ఎనిమిదోది అనుగ్రహ సృష్టి. ఇవి వైకృత సృష్టులు. తొమ్మిదోది కౌమార సర్గ/సృష్టి. ఇది ప్రాకృత, వైకృతుల సమ్మేళనం. విశ్వావిర్భావా నికి బ్రహ్మ చేసిన ఈ నవసృష్టులే కారణం. నిత్య, నైమిత్తిక, దైనిక భేదాలతో ప్రాకృతిక సృష్టి మూడురకాలు. - అగ్నిపురాణం.

సర్పదేవి : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. దీన్ని నాగతీర్థమనీ అంటారు. ఇక్కడి స్నానం అగ్నిష్టోమయజ్ఞంతో సమానం. - భార.

సర్పబలి : సర్పశాంతికి దక్షిణ భారతదేశంలోని హిందువులు చేసే అర్చన.

సర్పమాలి : దివ్యశక్తులున్న మహర్షి. శ్రీకృ ష్ణుడు హస్తినకు వెళ్లేటప్పుడు అతడితో సంభాషిస్తాడు. - భార.

సర్పయాగం : పరీక్షిత్తును తక్షకుడు కాటేసి చంపుతాడు. పరీక్షిత్తు కొడుకు జనమేజయుడు ఉదంకాదులతో కలిసి సర్పయాగం మొదలెడ తాడు. అనేక సర్పాలు దాంట్లోపడి మరణిస్తూ ఉంటాయి. చివరకు ఆస్తీకుడివల్ల ఈ యాగం ఆగిపోతుంది. - భార.

సర్పసత్రం : చూ. జనమేజయుడు.

సర్పాంత : గరుడుడి సంతానానికి జన్మించిన పక్షి . - భార.

సర్పాలు : కద్రూకశ్యపుల సంతానం. వీళ్ళలో కొంతమంది మంచివాళ్ళు. శేషుడు విష్ణువుకు తల్పంకావడం, భూభారం వహించడం మొదలైన పనులు చేశారు. వాసుకి మందర పర్వతానికి అల్లైతా డవుతుంది. ఇవి ఆకలితో బాధపడుతూ తల్లినే భక్షించాలనుకొని తండ్రి శాపానికి గురౌతాయి. - బ్రహ్మ.

సర్పాస్యుడు : రాక్షసుడు. ఖరదూషణుల సైన్యాధిపతి. - వా.రామా.

సర్పిర్మాలి : ధర్మరాజు సభలోని మహర్షి. - భార.

సర్పుడు : త్వష్ట కొడుకు. త్వష్ట కొడుకుల్ని ఏకాదశరుద్రు లంటారు. - అగ్ని.

సర్వ : పురాణ ప్రసిద్ధమైన నది. - భార.

సర్వకర్ముడు : సౌదాసుడి కొడుకు. పరశురాముడి దాడికి తాళలేక పరాశరుణ్ని ఆశ్రయిస్తాడు. - భార.

సర్వకామదుఘ : సురభి కూతురు. - భార.

సర్వకాముడు : రుతుపర్ణుడి కొడుకు. ఇతడి కొడుకు సుదాముడు. - భాగ./బ్రహ్మ.

సర్వగతుడు : కాళి, భీముల కొడుకు. - భాగ.

సర్వగుడు : జలంధర, భీముల కొడుకు. - భార.

సర్వతేజుడు : పుష్కరిణి, వ్యుష్టుల కొడుకు. ఇతడికి, ఆకూతికి చాక్షుషమనువు పుడతాడు. - భాగ

సర్వదమనుడు : శకుంతల కొడుకు. భరతుడు. చూ. భరతుడు.

సర్వదేవతీర్థం : కురుక్షేత్రంలోని పవిత్రస్థలం. ఇక్కడ స్నానం చేస్తే వెయ్యిగోవుల్ని దానమిచ్చిన ఫలితం వస్తుంది. - భార.

సర్వపాపప్రమోచన కూపం : సర్వపాపాల్ని హరించే కూపం/బావి. ఇక్కడ స్నానంచేస్తే ఎప్పుడూ దురదృష్టం వెంటాడదు. - భార.

సర్వర్తుకం : రైవతక పర్వతం దగ్గరున్న అందమైన అరణ్యం. - భార.

సర్వర్ధి : వత్సరుడి భార్య. పుష్పార్ణుడు, చంద్రకేతుడు, ఉర్జువు, వసువు, జయుడు, ఈమె కొడుకులు.

సర్వసారంగం : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం.సర్పయాగంలోమరణిస్తుంది.-భార.

సర్వసేనుడు : కాశీరాజు. కూతురు సునంద. ఈమె భర్త భరతుడు. వీరి కొడుకు భుమన్యుడు. - భార.

సర్వుడు : శ్రీకృష్ణుడి పేరు. - భార.

సవనుడు : 1. ప్రియవ్రతుడి కొడుకు. భార్య సువేద. పుష్కరద్వీపానికి రాజు. ఇతడికి మహావీతుడు, ధాతకి అనే కొడుకులున్నారు. ఇతడి వల్లే మరుత్తులు జన్మిస్తారు. - బ్రహ్మ. 2. భృగుముని ఏడుగురు కొడుకుల్లో ఒకడు. - భార.

సవర్ణ : ప్రాచీన బర్హిసుడి భార్య. ఈమె సముద్రుడి కూతురు. - విష్ణు. వీరి కొడుకులు పదిమంది. ధనుర్వేదంలో ప్రవీణులైన వారిని ప్రచేతసు లంటారు. చూ. ప్రాచీనబర్హిసుడు.

సవితుడు : అదితి, కశ్యపుల పన్నెండుమంది కొడుకుల్లో ఒకడు. వీళ్ళనే ఆదిత్యులు అంటారు. ఇతడి భార్య పృశ్ని. సావిత్రి, వ్యాహృతి, త్రయీ అనే ముగ్గురు వీరి కూతుళ్ళు. - విష్ణు.

సవ్యసాచి : అర్జునుడి పేరు. - భార.

సవ్యసివ్యుడు : సింహిక, విప్రచిత్తుల కొడుకుల్లో ఒకడు. రాక్షసుడు. పరశురాముడి చేతిలో మరణిస్తాడు. - బ్రహ్మ.

సవ్యుడు : అంగిరసుడి కొడుకు. నిజాని కితడు ఇంద్రుడు. అంగిరసుడు ఇంద్రసమానుడైన

కొడుకుకోసం దేవతలను ప్రార్థిస్తున్నాడని విని, తనతో సమానమైన వారుండకూడదని తానే అంగిరసుడి కొడుకుగా పుడతాడు. – రుగ్వేదం.

ససేమిరా : విశాల నగరాధీశుడు నందుడికి జయంతుడనే కొడుకున్నాడు. ఒకసారి వేటకు వెళ్తాడు. పులి వెంటాడుతుంది. భయపడి చెట్టెక్కుతాడు. అక్కడ భల్లూకం ఉంటుంది. అది ఇతడికి అభయం ఇచ్చి నిద్రపుచ్చుతుంది. కింద ఉన్న పులి అతణ్ని కింద పడవేయమంటుంది. భల్లూకం ఒప్పుకోదు. తర్వాత భల్లూకం నిద్రపోయి, రాజకుమారుడు మేలుకొని ఉంటాడు. పులి భల్లూకాన్ని కిందకు తోయమంటుంది. రాకుమారుడు తోద్దామనుకుంటాడు. కానీ అది కిందపడదు. భల్లూకం ఇతణ్ని మతిభ్రష్టుడయ్యేట్లు శపిస్తుంది. అప్పట్నుంచీ ఇతడికి 'ససేమిరా' అనేమాట తప్ప వేరేది రాదు. చివరకు శతానందుడనే మంత్రివల్ల మతిస్థిమితం కలుగుతుంది. – వి.చ.

సహ : దేవకన్య. ఇంద్రలోకంలో అర్జునుణ్ని ఆహ్వానించిన వారిలో ఈమెకూడా ఉంది. – భార.

సహజన్య : అప్సరస్త్రీ. ఆరుగురు ఉత్తమ అప్సరస్త్రీలల్లో ఈమె ఒకతె. మిగిలినవారు ఊర్వశి, పూర్వచిత్తి, మేనక, ఘృతాచి, విశ్వాచులు. కుబేరుడి ఆస్థానంలో నర్తకి. – భార.

సహజిత్తు : భరతవంశపురాజు. మహాభోజుడి కొడుకుల్లో ఒకడు. – భాగ.

సహజుడు : చేదిరాజు. – భార.

సహదేవి : వసుదేవుడి భార్య. దేవకుడి కూతురు.

సహదేవుడు : 1. ఇంద్రసభలోని రుషి. – భార. 2. రాజు. యమసభలో ఉండేవాడు. – భార. 3. జరాసంధుడి కొడుకు. పాండవ పక్షపాతి. కొడుకు మేఘసంధి. – భార. 4. ధూమ్రాక్షుడి కొడుకు. రాక్షసుడు. కృశాశ్వుడి తండ్రి. – భాగ. 5. సుదాసుడి కొడుకు. ఇతడి కొడుకు సోమకుడు. – భాగ. 6. సృంజయుడి కొడుకు. – రామా. 7. పాండురాజు క్షేత్రజ కుమారుడు. మాద్రికి అశ్వినులవల్ల పుడతాడు. భార్య విజయ. కొడుకు సుహోత్రుడు. – భార. ద్రౌపదివల్ల శ్రుతసేనుడు పుడతాడు. శకుని చంపుతానని ప్రతిజ్ఞ చేస్తాడు. అజ్ఞాతవాస సమయంలో ఇతడిపేరు తంత్రీపాలుడు.

సహభోజ : గరుడుడి సంతానంలోని పక్షి – భార.

సహస్రకంఠుడు : దశకంఠ రావణుడి సోదరుడు. పుష్కరద్వీపంలో ఉండేవాడు. ఇతణ్ని సీత వధిస్తుంది.

సహస్రచిత్త్యుడు : శతయూపుడి తాత. కేకయ రాజు. నీతిమంతుడు. శరీరాన్ని బ్రాహ్మణుడి కోసం త్యాగంచేసి స్వర్గాన్ని పొందుతాడు. – భార.

సహస్రజిత్తు : 1. భరతవంశపురాజు. మహాభోజుడి కొడుకు. బ్రాహ్మణులకోసం జీవితాన్ని అంకితం చేసి స్వర్గాన్ని పొందుతాడు. – భార. 2. యదువు పెద్ద కొడుకు. ఇతడి కొడుకు శతజిత్తు. – భాగ.

సహస్రజ్యోతి : సమ్రాటుడి ముగ్గురు కొడుకుల్లో ఒకడు. ఇతడికి పదిలక్షల సంతానం ఉంది. – భార.

సహస్రపాదుడు : బ్రాహ్మణుడు. పరిహాసం కోసం సహాధ్యాయుడైన ఖగముఖు డనే వాడిమీద గడ్డిపాముని వేసి అతడి శాపానికి గురై డుండుభమనే సర్పంగా మారతాడు. రురు డితణ్ని కొట్టవచ్చినపుడు ఇతడికి శాపవిమోచన మౌతుంది. – భార.

సహస్రబాహువు : సుబ్రహ్మణ్యస్వామికి యోధుడు. – భార.

సహస్రముఖ రావణుడు : రాక్షస రాజు.

త్రిలోకపురిని పాలించాడు. ఇతడికి వెయ్యి తలలు, రెండువేల చేతులున్నాయి. సత్యలోకానికి వెళ్ళి ఘోరమైన తపస్సుచేసి బ్రహ్మవల్ల అనేక వరాలు పొందుతాడు. స్వర్గ, పాతాళ, కైలాస, వైకుంఠాల్నీ భూమినీ జయిస్తాడు. పాతాళరావణుణ్ని జయించి అతడి ఏకైక కూతురు ఇందుముఖిని వివాహమాడతాడు. చంచలాక్షి అనే విద్యాధర యువతిని బలాత్కరించి లక్ష్మీదేవివల్ల మరణించేట్లు శాపం పొందుతాడు. ఇతడి కొడుకు వజ్రబాహువు. – కంబరామా.

సహస్రవాక్కు/సదఃసువాక్కు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. – భార.

సహస్రాక్షుడు : పాండుదేశపు రాజు. నిరంతరం స్త్రీలతో ఉండేవాడు. తుంగభద్ర నదిలో వెయ్యిమంది స్త్రీలతో దిగంబరంగా స్నానం చేస్తుంటే అక్కడికి దుర్వాసుడు వస్తాడు. ఇతడు గౌరవించక పోవడంతో దుర్వాసుడితణ్ని రాక్షసుడవు కమ్మని శపిస్తాడు. ఇతడే తృణావర్తుడుగా జన్మిస్తాడు. శ్రీకృష్ణ తాడనంతో శాపవిమోచన మౌతుంది. – బ్ర.వై.

సహస్రానీకుడు : చంద్రవంశపురాజు. జనమేజయుడి కొడుకైన శతానీకుడి కొడుకు. ఇతడి కొడుకు అశ్వమేధజుడు. – భాగ.

సహిష్ణువు : క్షమ, పులహాల ముగ్గురు కొడుకుల్లో ఒకడు. మిగిలినవాళ్ళు కర్దమ, ఉర్వరీయానులు. – విష్ణు.

సహుడు : 1. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భారతయుద్ధంలో భీముడి చేతిలో మరణిస్తాడు. – భార. 2. శక్తిమంతమైన అగ్ని. – భార.

సహోఢ : వివాహానికి ముందే గర్భవతిగా ఉండి వివాహమైన తర్వాత ప్రసవించిన స్త్రీల సంతానాన్ని సహోఢ అంటారు.

సహ్యం : పర్వతం. సప్తకుల పర్వతాల్లో ఇదొకటి. నహుషుడొసారి దీనిమీద అప్సరస్త్రీలతో విహరిస్తాడు. సీతను వెదకడానికి వెళ్ళిన వానరాలు దీన్ని అధిరోహిస్తాయి. – భార.

సహ్యు(హ్యా)డు : భరతవంశపురాజు. బలి కొడుకు. ఇతడు బలి క్షేత్రజ పుత్రుడు. బలి భార్యకు, దీర్ఘతమసుడికి ఆరుగురు కొడుకులు పుడతారు. వారిలో ఇత డొకడు. – భాగ.

సాకేతపురి : అయోధ్యపేరు. శ్రీరాముడి రాజధాని.

సాగరకుడు : సాగరమనే ప్రాంతంలో నివసించే రాజు. ధర్మరాజు రాజసూయ యాగంలో పాల్గొంటాడు. – భార.

సాగరం : సముద్రం. సగరుడి కొడుకులు సముద్రాన్ని తవ్వి కపిలుడివల్ల మరణిస్తారు. దీన్ని నారదుడు సగరుడికి చెప్తాడు. సగరుడు అసమంజసుడి కొడుకు అంశుమంతుణ్ని యాగాశ్వంకోసం పంపిస్తాడు. ఇతడు కపిలుడిని బతిమాలి అశ్వం తెస్తాడు. అప్పట్నుంచి సగరుడు సముద్రుణ్ని కొడుకుగా స్వీకరిస్తాడు. అప్పట్నుంచీ సముద్రానికి సాగరమనే పేరొచ్చింది.

సాగరోదకం : పవిత్రమైన సముద్రపు నీరు. దీంట్లో స్నానం చేసినవారు దేవవిమానమెక్కి స్వర్గానికి వెళ్తారు. – భార.

సాగ్నులు : బ్రహ్మ కొడుకులు. పితరులు. అగ్నిష్వాత్తులు, బర్హిషదులు, అనగ్నులు, సాగ్నులను పితరు లంటారు. – అగ్ని.

సాంకాశ్యపురం : రాజ్యం. ఈదేశపు రాజు సుధన్వుడు మిథిలమీద దాడి చేస్తాడు. – వా.రామా.

సాంకాశ్యుడు : యముడి సభలోని రాజు. భార.

సాంఖ్యయోగశాస్త్రం : అత్యంత ప్రాచీన భౌతికవాదం. ప్రపంచం ప్రకృతినుంచి ఆవిర్భవించిందని చెప్తుంది. చూ. కపిలుడు.

సాంఖ్యాయనుడు : ఆచార్యుడు. సనత్కుమారుడి శిష్యుడు. - భాగ.

సాంగుడు : హవిర్ధానుడి కొడుకు. - మత్స్య.

సాందీపుడు : అవంతీపుర నివాసి. బ్రాహ్మణుడు. కుచేలుడు, బలరామకృష్ణులు ఇతడి దగ్గరే విద్య నేర్చుకుంటారు. ఇతడు గురుదక్షిణగా ప్రభాసతీర్థంలో మునిగిపోయిన తన కొడుకును తీసుకురమ్మంటాడు. బలరామకృష్ణులు వెళ్ళి యముడి దగ్గరున్న అతణ్ణి తీసుకొని వచ్చి ఇతడి కిస్తారు. - భాగ.

సాతవాహనుడు : రాజు. బృహత్కథను రాసిన గుణాఢ్యు డితడి మంత్రి. చూ. గుణాఢ్యుడు.

సాతుడు : వైశ్రవణుడి స్నేహితుడు. యక్షుడు. చూ. దీవక్లి.

సాత్యకి : వృష్ణి వంశంలోని యోధుడు. శ్రీకృష్ణుడి స్నేహితుడు. శిని కుమారుడైన సత్యకి కొడుకు. ఇతణ్నే యుయుధానుడనీ అంటారు. పాండవ పక్షపాతి. ఇతడి కొడుకు జయుడు. - భార.

సాత్వతి : శ్రీకృష్ణుడి మేనత్త. దమఘోషుడి భార్య. వీరి కొడుకు శిశుపాలుడు. ఇతడు పుట్టినపుడు అధికంగా ఉన్న అవయవాలు శ్రీకృష్ణు డెత్తుకోగానే పోతాయి. శిశుపాలుడికి శ్రీకృష్ణుడి చేతిలోనే మరణ మున్నదని గ్రహించిన సాత్వతి శిశుపాలుడి వందతప్పుల్ని క్షమించమని శ్రీకృష్ణుణ్ని వేడుకుంటుంది. ఈమె రెండో కొడుకు సాల్వుడు. - భాగ.

సాత్వతుడు : 1. పురుహోత్రుడి కొడుకైన అంశువు కొడుకు. భజమానాదు లితడి కొడుకులు. - భాగ. 2. యదువంశపు రాజు. దేవక్షత్రుడి కొడుకు. ఇతడికి ఏడుగురు కొడుకులు. - భార. 3. శ్రీకృష్ణుడి పేరు.

సాత్వికుడు : స్వర్గంలో ప్రవేశించిన తర్వాత శాపవశాన రాక్షసుడిగా మారిన బ్రాహ్మణుడు. గౌడదేశంలోని ఈ బ్రాహ్మణుడు చేసిన తపస్సుకు మెచ్చి దేవతలు విమానాన్ని పంపిస్తారు. ఇతడు జంబూద్వీపంలో చాలామంది మహర్షుల్ని చూసి వారికి తానే గురువు ననుకొని వారి కసౌకర్యం కలిగించే పనులుచేసి శాపానికి గురౌతాడు. శ్రీరామకథ విన్న తర్వాత శాపవిముక్తు డౌతాడు. - పద్మ.

సాద్యస్కం : రాజర్షులు చేసే యజ్ఞం. దీన్ని ఒక రోజులో చెయ్యాలి. - భార.

సాధువు : శివావతారం. హిమాలయ, మైనాక పర్వతాలు శివుణ్నే గురించి ఘోరతపస్సు చేస్తుంటే శివుడే సాధురూపంలో వెళ్ళి దాన్ని ఆటంకపరుస్తాడు. - బ్రహ్మ.

సాధ్య : సాధ్యుల తల్లి. చూ. సాధ్యులు.

సాధ్యులు : గణదేవతలు. వీళ్ళు విరాట్పురుషుడి నుంచి జన్మించారు. విష్ణుపురాణం వీళ్ళు దక్షుడి మనమలని చెప్తుంది. సాధ్య, ధర్మదేవుల కొడుకులే సాధ్యులు. - భార.

సామగులు : వ్యాసుడి శిష్యగణంలోనివారు. చూ. గురుపరంపర.

సామం : చతురుపాయాల్లో ఒకటి. చూ. చతురుపాయాలు.

సామవేదం : ఇదొక ప్రత్యేక వేదం కాదు. ఋగ్వేదంలోని చాలా ఋక్కులకు ఇందులో చక్కటి స్వరకల్పన చేశారు. ఋక్కుల శక్తి వాటికి సామవేదం ఇచ్చిన స్వరం మీద ఆధారపడి ఉంటుందని విశ్వసిస్తారు. దీన్ని భారతీయ సంగీతానికి మూలంగా భావిస్తారు.

సాముద్రక తీర్థం : అరుంధతీ వటానికి దగ్గరున్న పుణ్యతీర్థం. ఇక్కడ స్నానం చేసి మూడురోజులు ఉపవసిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. వెయ్యిగోవుల్ని దానం చేసిన ఫలితం కూడా వస్తుంది. - భార.

సాముద్ర నిష్కుటం : పురాణప్రసిద్ధమైన నగరప్రాంతం. - భార.

సాంబుడు : 1. జాంబవతి, శ్రీకృష్ణుల కొడుకు.

అర్ధనారీశ్వరుడైన (సాంబుడి) శివుడి దయవల్ల పుట్టారు కాబట్టి సాంబుడని పేరుపెట్టారు. భార్య లక్షణ. సుమిత్రాదులు కొడుకులు. - భాగ. యాదవవంశ నాశనకరమైన ముసలానికి జన్మనిచ్చిం దితడే. కృష్ణుడి శాపంవల్ల కుష్ఠువ్యాధి వస్తుంది. వేగవానుడనే రాక్షసుణ్ని వధిస్తారు. - భార. 2. బ్రాహ్మణుడు. పండితుడు. ధృతరాష్ట్రుడు అడవులకు వెళ్తున్నప్పుడు ఓదారుస్తారు. - భార.

సాంయుమని : సోమదత్తుడి కొడుకు శలుడి పేరు. - భార.

సాయంవైశ్వదేవం : భార్య సాయంకాలం అన్నంతో చేసే అర్చన. దీన్ని మౌనంగా చెయ్యాలి. - మనుస్మృతి.

సామ్రాజ్ఞి : ప్రియంవ్రతుడి కూతురు. - బ్రహ్మ.

సాయణుడు : వేదాల్ని విస్తరించిన రుషి. యాస్క, సాయణు లిద్దరూ కలిసి ఈ పని చేశారు. వేదార్థప్రకాశం ఇతడి రచన.

సారణుడు : 1. రోహిణీవసుదేవుల కొడుకు. - భాగ. 2. రావణుడి మంత్రి. చూ. శుకసారణులు.

సారమేయాశనం : ఒక నరకం.

సారమేయుడు : 1. భరతవంశపురాజు. శ్వఫల్కుడి/స్వవల్కుడి కొడుకు. - భాగ. 2. సరమ అనే శునకపు సంతానం. చూ. సరమ.

సారసుడు : 1. గరుడుడి సంతానం. - భార. 2. యదువు కొడుకు. క్రౌంచపుర నిర్మాత. - హరివంశం.

సారస్వతం : సరస్వతీనది తీరదేశం.

సారస్వతుడు : 1. దధీచి వీర్యాన్ని సరస్వతీనది ధరించడంవల్ల పుట్టినవాడు. క్షామ నివారకుడు. - బ్రహ్మ. 2. అవంతీనగరంలోని బ్రాహ్మణుడు. విష్ణుమూర్తిని ప్రార్థించిన తర్వాత నారదుడుగా పుడతాడు. - వరా. 3. బ్రాహ్మణుడు. ఇతడి కొడుకు సోమవంతుడు.

సారస్వతులు : సరస్వతీ నదీతీర దేశస్థులు. వీళ్ళు పంచగౌడులలో ఒకరు.

సారికుడు : మహర్షి. ధర్మరాజు సభలోనివాడు. - భార.

సారిమేజయుడు : పూర్వకాలపు రాజు. ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. - భార.

సారిసృక్కుడు : మందపాలు డనే పక్షి కొడుకు.

సార్ఞ్జయుడు : సృంజయరాజు. భరద్వాజుడి పక్షాన ఉండేవాడు. ఇతడి ప్రస్తావన రుగ్వేదంలో ఉంది. - రుగ్వేదం.

సార్వభౌముడు : 1. భరతవంశపురాజు. విదూరథుడి కొడుకు. జయత్సేనుడి తండ్రి. - భాగ. 2. భానుమతి, అహంయాతుల కొడుకు. భార్య సునంద. - భార. 3. ఏనుగు. - భార. 4. సావర్ణి ఒక అవతారం. - భాగ.

సాలకటంకటి : హిడింబ పేరు. చూ. హిడింబ.

సాలగ్రామం : విష్ణుస్వరూపమైన రాయి. గండకీనదిలో ఉంటుంది. తులసిని మాయచేసి శంఖచూడుడి రూపంలోవచ్చిన విష్ణువు ఆమెతో రమిస్తాడు. ఇది తెలిసిన తులసి విష్ణువుమ రాయివి కమ్మని శపిస్తుంది. శివుడు వచ్చి తులసి గండకీనది అవుతుందని, విష్ణుమూర్తి సాలగ్రామ మౌతాడని చెప్తాడు. - శివ.

సాలపోతకుడు : సర్పరాజు. ఉత్తముడి భార్య బహుళను వలచి తన భవనానికి తీసుకొనివెళ్తాడు. ఇతడి కూతురు ఆమెను దాచిపెడుతుంది. తండ్రి ఎన్నిసా ర్లడిగినా చెప్పదు. తండ్రి ఈమెను మూగదానివి కమ్మని శపిస్తాడు. చివరకు బలాకుడనే వాడు బహుళను ఉత్తముడికి అప్పగిస్తాడు.- భార.

సాలెపురుగు : చూ. శ్రీ.

సాల్వుడు : 1. దమఘోషుడి కొడుకు.

శిశుపాలుడి తమ్ముడు. కాశీరాజు కూతురు అంబను ప్రేమిస్తాడు. అంబను భీష్ముడెత్తుకొని పోతాడు. అంబ సాళ్వుణ్ని ప్రేమిస్తున్న సంగతి భీష్ముడికి చెప్తుంది. అత డామెను విడిచి పెడతాడు. అంబ సాల్వుడి దగ్గరికి వస్తుంది. కాని అతడు తిరస్కరిస్తాడు. శివుడి వరంవల్ల సౌంభకమనే నగరాన్ని/వాహనాన్ని పొందుతాడు. – భాగ./భార. 2. తక్కువ కులపువారి రాజు. దుర్యోధను డితణ్ని ఆదరిస్తాడు. సాత్యకి చేతిలో మరణిస్తాడు. – భార. 3. కుశధ్వజుడి సమకాలికుడు. – ఉ.రా. 4. జమదగ్ని భార్య రేణుక మరణానికి కారకుడు. ఇతడి సౌందర్యాన్ని చూస్తూ ఆమె ఇంటికి ఆలస్యంగా వెళ్తుంది. అందువల్లే మరణిస్తుంది. చూ. రేణుక.

సాల్వేయుడు : నితంతుడి కొడుకు. ఇతడు, ఇతడి సోదరులు అజిత అనే ఒక స్త్రీనే వివాహమాడతారు. – భార.

సాళ్వం : ఒక దేశం. ఆర్యావర్తంలోని మధ్యదేశాల్లో ఒకటి.

సావర్ణ : 1. ఎనిమిదో మనువు. 2. ఋషి. ఇంద్రసభలోనివాడు. సత్యయుగంలో ఆరువేల సంవత్సరాలు తపస్సు చేశాడు. – భార.

సావర్ణుడు : 1. ఋషి. ధర్మరాజు సభలోనివాడు. – భార. 2. ఒక మనువు.

సావిత్రి : 1. సూర్యసుత. తపతి సోదరి. వీరిని బ్రహ్మ వివాహమాడతాడు. తన అనుమతి లేకుండా దేవతల సమక్షంలో బ్రహ్మ గాయత్రిని వివాహమాడాడని బ్రహ్మను, మిగిలిన దేవతలందర్నీ శపిస్తుంది. వీటన్నిటికి ప్రత్యామ్నాయాన్ని గాయత్రి చెప్తుంది. – భార. 2. ఉమాదేవి అవతారం. – భార. 3. ఒక రాజు భార్య. చెవి కమ్మలు/పోగులు దానంచేసి స్వర్గాన్ని పొందుతుంది. – భార. 4. సత్యవంతుడి భార్య. మాలతి, అశ్వపతుల కూతురు. యముడి వెంట వెళ్లి అతణ్ని మెప్పించి అనేక వరాలు పొంది తన భర్త ప్రాణాలు కూడా దక్కించుకుంటుంది. భార.

సావిత్రుడు : 1. ఏకాదశ రుద్రులలో ఒకడు. – భార. 2. అష్టవసువులలో ఒకడు. – భార. 3. సుమేరు శిఖరాగ్రం. దీన్నే జ్యోతిష్కమనీ అంటారు. శివుడికోసం గంగ తపస్సు చేసిం దిక్కడే. – భార.

సాశ్వుడు : భారతదేశపు రాజు. యమసభలో ఉండి అతణ్ని స్తుతిస్తుంటాడు. – భార.

సాహసికుడు : బలి కొడుకు. శ్రీకృష్ణుడి కోసం తపస్సు చేస్తూ చంద్రుడి గురించి వెళ్తున్న తిలోత్తమను ఆపి ఆమెతో సుఖిస్తుంటాడు. పక్కనే తపస్సు చేసుకుంటున్న దుర్వాసుడి కిది ఇబ్బందిగా ఉండి ఇతణ్ని గాడిదవు కమ్మని శపిస్తాడు. బృందావనంలో తిరిగేటప్పుడు కృష్ణుడి చేతిలో మరణిస్తాడని, అప్పుడు శాపవిముక్తి కలుగుతుందని చెప్తాడు. – బ్ర.వై.

సాహస్రకం : పవిత్రమైన తీర్థయాత్రాస్థలం. ఇది కురుక్షేత్రంలో ఉంది. ఇక్కడ స్నానం చేస్తే సహస్రగోదాన ఫలితం వస్తుంది.-భార.

సికటాక్షం : పుణ్యస్థలం. దీన్ని ధర్మరాజొకసారి దర్శిస్తాడు. – భార.

సికటుడు : ప్రాచీన ఋషి. భారతయుద్ధం జరగబోతున్నప్పుడు ద్రోణుడి దగ్గరికి వెళ్ళి యుద్ధం ఆపమంటాడు. – భార.

సితధ్వజుడు : మిథిలాపతి. అజుడి కొడుకు. కుని తండ్రి.

సితుడు :సుబ్రహ్మణ్యుడియోధుడు.-భార.

సిద్ధ : దేవి. చూ. దేవి.

సిద్ధగ్రహం : దుష్టగ్రహం. సిద్ధులు శపించిన వాళ్ళు దీని బారినపడి దుఃఖపడతారు. భార.

సిద్ధపాత్రుడు:సుబ్రహ్మణ్యుడి యోధుడు.-భార.

సిద్ధార్థుడు : 1. రాజు. క్రోధవశుడి అంశలో జన్మిస్తాడు. - భార. 2. సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార. 3. చిన్నప్పుడు బుద్ధుడి పేరు. చూ. బుద్ధుడు. 4. దశరథుడి మంత్రి.

సిద్ధాశ్రమం : విష్ణుమూర్తి తపస్సుచేసి సిద్ధిపొందిన ప్రదేశం. కశ్యపు డిక్కడ విష్ణువుకోసం తపస్సుచేసి తన కొడుకుగా పుట్టి దేవతలను రక్షించమని కోరతాడు. విష్ణు వంగీకరించి వామనుడుగా పుడతాడు. కశ్యపుడి తపస్సిద్ధి జరిగింది కాబట్టి సిద్ధాశ్రమ మైంది. దీన్ని శ్రీరాముడికి విశ్వామిత్రుడు చెప్తాడు. - రామా.

సిద్ధి : 1. దక్షుడి కూతురు. ఈమెతోబాటు పదమూడుమందిని ధర్మదేవుడు వివాహమాడతాడు. - విష్ణు. 2. దేవత. ఈమే కుంతిగా జన్మిస్తుంది. - భార. 3. వీరుడనే అగ్నికొడుకు. తల్లి సరయు. - భార.

సిద్ధుడు/సిద్ధులు : 1. దేవగంధర్వుడు. ప్రధ, కశ్యపుల కొడుకు. - భార. 2. ఒక దేవగణం. కణ్వాశ్రమం దగ్గర హిమాలయాల్లో వీరు నివసిస్తారు. - భార. వీళ్ళు యముణ్ని సేవిస్తుంటారు. - భార.

సినీవాక్కు : ఋషి. ధర్మరాజు సభలోనివాడు. - భార.

సినీవాలి : 1. అంగిరసుడి కూతురు. తల్లి స్మృతి. కుహూ, రాక, అనుమతి, సినీవాలీలు వీరి కూతుళ్ళు. - విష్ణు. ఈమెనే దృశ్యాదృశ్యమని పిలుస్తారు. రుద్రసుత అనికూడా అంటారు. భర్త మహావిష్ణువు. - భార. 2. సుభ, బృహస్పతుల కూతురు. భర్త కర్దముడు. కానీ అతణ్ని వదిలేసి చంద్రుడితో ఉంటుంది. - వాయు.

సింధుతమం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే చాలా బంగారం లభిస్తుంది. - భార.

సింధుద్వీపుడు : 1. రాజు. పార్శ్వుడి కొడుకు. మాహిష్మతి ఇతణ్ని ప్రేమిస్తుంది. ఇతడికి కొలనులో దిగంబరంగా స్నానం చేస్తున్న విద్యున్మతిని చూసి రేతఃపతన మౌతుంది. దాన్ని మాహిష్మతి స్వీకరిస్తుంది. వీరి కొడుకే మహిషాసురుడు. - వరా. 2. నాభాగుడి కొడుకు. ఇతడి కొడుకు అయుతాయువు. - భార. 3. పూర్వజన్మలో వృత్రాసురుడు. శివుడికోసం తపస్సు చేస్తుంటే వేత్రవతీనది స్త్రీరూపంలో వస్తుంది. వీరికి వేత్రుడు పుడతాడు. - వరా. 4. సూర్యవంశపురాజు. జహ్నువు కొడుకు. బలాకాశ్వుడి తండ్రి. పృథూదక తీర్థంలో తపస్సు చేశాడు. బ్రహ్మత్వాన్ని పొందాడు. - భార. 5. శ్రుతనాభుడి కొడుకు. - భాగ.

సింధుపులిందం: పురాణప్రసిద్ధమైన రాజ్యం. - భార.

సింధుప్రభవ : పుణ్యస్థలం. సింధునది ఇక్కడినుంచే మొదలౌతుంది. సిద్ధులు, గంధర్వులు ఇక్కడ చరిస్తుంటారు. ఇక్కడ ఐదురోజులు స్నానం చేసి ఉపవసిస్తే రాశులకొద్దీ బంగారం లభిస్తుంది. - భార.

సింధువు : 1. పురాణ ప్రసిద్ధమైన నది. గంగానది కిది ఉపనది. దీంట్లోంచే అగ్ని జన్మించింది. ఇక్కడ స్నానం చేస్తే స్వర్గం వస్తుంది. ప్రాతస్సాయం సంధ్యల్లో స్మరించదగ్గ వాటిలో ఇదొకటి. ఋగ్వేదం దీన్ని ప్రస్తావించింది. - భార. 2. పురాణ ప్రసిద్ధమైన దేశం. దీని రాజు జయద్రథుడు. ఇతడు ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. - భార.

సింధు సౌవీరం : పురాణ ప్రసిద్ధమైన స్థలం ఈదేశప్రజలు ధర్మ (కర్తవ్య) రహితులు.

సింహకేతువు : పాండవ పక్షాన పోరాడిన యోధుడు. కర్ణు డితణ్ని వధిస్తాడు. - భార.

సింహచంద్రుడు : ధర్మరాజుకు సహాయపడ్డ రాజు. - భార.

సింహపురం : పురాణ ప్రసిద్ధమైన నగరం. ఉత్తర భారతదేశంలో పర్వత ప్రాంతాల్లో ఉంది. దీనిరాజు చిత్రాయుధుడు. అర్జునుడు ఇతణ్ని ఓడిస్తాడు. - భార.

సింహబలుడు : కీచకులలో పెద్దవాడు. సుదేష్ణ తమ్ముడు. సుదేష్ణ ఇంట్లో ద్రౌపదిని చూసి మోహిస్తాడు. ఆమెకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడతాడు. సుదేష్ణ ఇతడి స్థితిచూసి ద్రౌపదిని కల్లు తెమ్మని కీచకుడి ఇంటికి పంపిస్తుంది. అక్కడ ఇతడు బలాత్కారం చెయ్యబోతాడు. ఈమె తప్పించుకుంటుంది.భీముడితో కలిసి నాటకమాడి ఇతణ్ని చంపిస్తుంది.-భార.

సింహళం : ఒక ద్వీపం. సగరపుత్రులు యాగాశ్వంకోసం వెదుకుతూ జంబూద్వీపాన్ని తవ్వినపు డిది ఏర్పడింది. - భార. ఇప్పుడిది సిలోన్. భారతయుద్ధంలో సింహళీయులు కౌరవపక్షంలో చేరతారు. - భార.

సింహవక్త్రుడు : రాక్షసుడు. సురస, కశ్యపులకు పుడతాడు. తారకుడు. శూరపద్మా సురుడు ఇతడి నాదయులు. - స్కాంద.

సింహసేనుడు : 1. కార్తవీర్యార్జునుడి సైన్యాధిపతి. రావణుణ్ని బంధిస్తాడు. - బ్రహ్మ. 2. పాంచాల దేశపు యోధుడు. పాండవుల పక్షాన పోరాడి ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 3. పాంచాలదేశపు యోధుడు. కర్ణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సింహిక : రాక్షసి. - విష్ణు. హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు అనే కొడుకులు, సింహిక అనే కూతురు దితి, కశ్యపులకు జన్మిస్తారు. సింహిక భర్త విప్రచిత్తి. వీరి కొడుకులు రాహుకేతువులు. సింహిక కొడుకులు కాబట్టి వీళ్ళని సైంహికేయులనేవారు.

సింహిత : 1. హిరణ్యకశిపుడి కూతురు. రాహువు తల్లి. - భాగ. 2. ధరణీదక్షుల కూతురు. కశ్యపుడి భార్య. - భార. 3. హిరణ్యకశిపుడి సోదరి. విప్రచిత్తి భార్య. శల్యుడు, నభుడు, వాతాపి, ఇల్వలుడు, నముచి వీరి కొడుకులు. - విష్ణు.

సిరియాళుడు : చిరుతొండడనే వైశ్యుడి కొడుకు. ఇతడి తల్లి తిరువెంగనాంచి. వీళ్ళు శివభక్తులు. పార్వతీ పరమేశ్వరులు వీళ్ళను పరీక్షింపదలచుకొని ముసలివాళ్ల వేషాల్లో వచ్చి సిరియాళుడి మాంసం వండి పెట్టమంటారు. తల్లిదండ్రులు అంగీకరిస్తారు. సిరియాళుడు కూడా సంతోషంగా ఒప్పుకుంటాడు. పార్వతీ పరమేశ్వరులు వీరి భక్తికి సంతోషించి సిరియాళుణ్ని బతికించి అనేక వరాలిచ్చి వెళ్తారు. - హర.

సీత : 1. శ్రీరాముడి భార్య. మహాలక్ష్మి అవతారం. పూర్వజన్మలో దేవవతి. శ్రీరాముడితో బాటు అరణ్యవాసానికి వెళ్ళి అక్కడ రావణుడి అపహరణకు గురౌతుంది. శ్రీరాముడు యుద్ధంచేసి రావణుణ్ని వధిస్తాడు. కానీ సీతను స్వీకరించడు. సీత అగ్ని ప్రవేశం చేసి పునీతురాలనని నిరూపించుకుంటుంది. శ్రీరాము డామెను స్వీకరిస్తాడు. సీత గర్భవతి అవుతుంది. ప్రజల మాటలు సహించలేక శ్రీరాముడు సీతను అరణ్యాల్లో వదిలి రమ్మని లక్ష్మణుడికి చెప్తాడు. అక్కడ ఆమెకు కుశలవులు పుడతారు. మళ్ళీ శ్రీరాము డశ్వమేధయాగం చేసేటప్పుడు శత్రుఘ్ను డామెను తీసుకొని వస్తాడు. అప్పుడామె భూదేవిలో కలిసిపోతుంది. - రామా. 2. ఒక నది. - భార.

సీమంతిని : చిత్రవర్మ కూతురు. జ్యోతిషులీమెకు వైధవ్యం కలుగుతుందని చెప్తారు. చిత్రవర్మ ఈమెను చంద్రాంగదుడి కిచ్చి వివాహంచేసి, ఇద్దర్నీ తనదగ్గరే ఉంచుకుంటాడు. చంద్రాంగదు డోసారి నదిలో మునిగి పాతాళలోకానికి వెళ్తాడు. అక్కడ చిత్రవర్మ స్నేహితుడు తక్షకుడు ఇతణ్ని చూసి మళ్ళీ చిత్రవర్మ దగ్గరికే పంపిస్తాడు. వారంతా కలిసి సుఖంగా ఉంటారు. - స్కా.బ్ర.

సీరధ్వజుడు : సీత తండ్రి. జనకుడు. చూ. జనకుడు.

సుకక్షం : పర్వతం. ద్వారకకు పశ్చిమాన ఉంది. - భార.

సుకందకం:భారతదేశంలోని రాజ్యం.-భార.

సుకన్య : 1. శర్యాతి కూతురు. అడవిలో పొరపాటున చ్యవనుణ్ని బాధిస్తుంది. చ్యవనుడు శర్యాతి సైనికుల మూత్రపురీషాలు బంధిస్తాడు. శర్యాతి మునిని క్షమించమని ప్రార్థిస్తాడు. ముని సుకన్యను తనకిచ్చి వివాహం చెయ్యమంటాడు. శర్యాతి వెనకాడినా సుకన్య ఒప్పుకుంటుంది. తర్వాత అశ్వినీదేవతల అనుగ్రహంవల్ల చ్యవనుడికి యౌవనం, చూపు వస్తాయి. వీరి కొడుకు ప్రమతి. - భార./భాగ. 2. మాతరిశ్వుడి భార్య. వీరి కొడుకు మంకణుడు.

సుకమలుడు : యక్షుడు. దేవజని, మణివరుల కొడుకు. - బ్రహ్మాండ.

సుకర్ముడు : 1. జైమిని మనమడు. సుత్వ కొడుకు. వేదశాస్త్రవేత్త. ఇతడికి సహస్రుడు, పౌష్యంజి, కౌశల్యుడు మొదలైన శిష్యులున్నారు. - బ్రహ్మ. 2. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార. 3. తల్లిదండ్రులను సేవించి కీర్తిపొందిన బ్రాహ్మణుడు. చూ. పిప్పలాదుడు.

సుకల : భర్తను ప్రేమించి, గౌరవించిన స్త్రీ.

సుకీనకుడు : బార్హద్రథ వంశస్థుడైన రిపుంజయుడి మంత్రి. చూ. రిపుంజయుడు.

సుకుండలుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. - భార.

సుకుటం : పురాణప్రసిద్ధమైన దేశం. ఈ దేశప్రజల్ని సుకుటు లనేవాళ్ళు. - భార.

సుకుమారి : 1. శకద్వీపంలోని నది. - భార. 2. సృంజయుడి కూతురు. నారదుడి భార్య. - భార.

సుకుమారుడు : 1. సుమంతుడి కొడుకు. 2. ధర్మరాజు చక్రరక్షకుడు. - భార. 3. పులింద రాజు. సుచి/మిత్రుడి కొడుకు. భారతయుద్ధంలో పాండవుల పక్షాన చేరతాడు. - భార. 4. తక్షకుడి వంశంలోని నాగం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార. 5. పూరువంశపు రాజు. విభువు తండ్రి. ఇతడి కొడుకు సత్యకేతువు. - అగ్ని. 6. శకద్వీపపు రాజు. భవ్యుడి కొడుకు. - భార. 7. సంస్కృత కవి. తనని తిడుతున్న గురువును చంపాలని గురువు ఇంటికి వెళ్ళి అక్కడ గురువే తనని పొగడటం చూసి పశ్చాత్తాపపడతాడు. తర్వాత రోజు గురువధ చెయ్యాలనుకున్న వారికి శిక్ష ఏమిటో తెలుసుకొని ఆ ప్రకారం మరణిస్తాడు. "శ్రీకృష్ణవిలాసం" ఇతడి రచన.

సుకుసుమ : సుబ్రహ్మణ్యుడి అనుచరి. భార.

సుకృతి : బృహదిషుడి వంశస్థుడు. పృథువు కొడుకు.

సుకృశుడు : ముని. విపులుడి కొడుకు. ఇంద్రుడు పెట్టిన పరీక్షను నిలిచి అతడి అనుగ్రహానికి పాత్రుడౌతాడు. ఇతడి కొడుకులు ధర్మపక్షులు. - మార్క.

సుకేతనుడు : 1. భృగువంశంలోని వాడు. సునీతుడి కొడుకు. ధర్మకేతువు తండ్రి. భాగ. 2. యక్షుడు. సంతానం కోసం బ్రహ్మను ప్రార్థిస్తాడు. వేయి ఏనుగుల బలం కలిగిన తాటక జన్మిస్తుంది. సుకేతను ఈమెను సుందుడి కిచ్చి వివాహం చేస్తాడు.

సుకేతుడు : 1. ఒక పాంచాల కుమారుడు. యుద్ధంలో కృపాచార్యుడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. క్షేముడి కొడుకు. 3. సూర్యవంశపురాజు. నందివర్ధనుడి కొడుకు. దేవరాతుడి తండ్రి. - భాగ 4. పూరువంశపురాజు. ఇతణ్ని విరాధు డనేవారు. భరతుడి ఐదుగురు కొడుకుల్లో ఒకడు. - అగ్ని. 5. శిశుపాలుడి కొడుకు. ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 6. తక్షకుడి తండ్రి. చూ. తక్షకుడు.

సుకేశి : 1. గాంధార రాజు కూతురు. శ్రీకృష్ణుడి భార్య. - భార. 2. అలకాపురి దేవకన్య. అష్టావక్రుడు కుబేరుడి దగ్గరకు వచ్చినపుడు ఈమె నృత్యం చేస్తుంది. - భార. 3. విదర్భరాజు కూతురు. సగరుడి భార్య. - విష్ణు. 4. హేతు కూతురు. దుర్జయుణ్ని ప్రేమించి వివాహమాడుతుంది. వీరి కొడుకు సుప్రభుడు. - వరా.

సుకేశుడు : సాలకటంక, విద్యుత్కేశుల కొడుకు. రాక్షసుడు. భార్య దేవవతి. మాలి, సుమాలి, మాల్యవంతులు వీరి కొడుకులు. - ఉ.రామా. శివుడి అనుగ్రహంవల్ల ఇతడికో నగరం వస్తుంది. దానిమీద ఎక్కడికి కావా లంటే అక్కడికి వెళ్ళవచ్చు. సూర్యుడివల్ల ఇది ఆకాశంనుంచి కిందపడుతుంది. - వామన పురాణం.

సుక్షత్రుడు : పాండవుల పక్షాన పోరాడిన యోధుడు. ఇతడు కోసలరాజు కొడుకు. - భార.

సుక్రతువు : భారతదశపురాజు. పూర్వరాజుల వైభవాన్ని చెబుతూ సంజయుడు ఇతణ్ని గురించి కూడా చెప్తాడు. - భార.

సుగంధ : 1. దేవకన్య. అర్జునుడి జన్మదినోత్సవాలలో నృత్యం చేస్తుంది. - భార. 2. పుణ్యస్థలం. దీన్ని దర్శించినవారు పాపరహితులై స్వర్గాన్ని పొందుతారు. - భార.

సుగంధి : వసుదేవుడి పదమూడుమంది భార్యల్లో ఒకతె. వీరికి పుండ్రు డనేవాడు పుడతాడు. - వాయు.

సుగంధుడు : రాక్షసుడు. హిరణ్యాక్షుడికి, అగ్నికి మధ్య జరిగిన యుద్ధంలో ఇతడు మరణిస్తాడు. - పద్మ.

సుగతి/సుగతుడు : భరతవంశపు రాజు. గయుడి కొడుకుల్లో ఒకడు. - భాగ.

సుగుణుడు : పాండుపుత్రుడైన భీమసేనుడికి, జలధరకు పుట్టినవాడు.

సుగోప్త : విశ్వదేవుడు. - భార.

సుగ్రీవం : కృష్ణుడి రథాశ్వాలలో ఒకటి - భార.

సుగ్రీవి : తామ్ర, కశ్యపుల కూతురు. గుర్రం, ఒంటె, గాడిద లీమెనుంచే జన్మించాయి. - మత్స్య.

సుగ్రీవుడు : 1. స్త్రీరూపంలో ఉన్న ఋక్ష విరజుడికి, సూర్యుడికి పుట్టిన వానరుడు. వాలి తమ్ముడు. వాలి కిష్కింధను పరిపాలిస్తుంటే ఇతడు సహాయం చేస్తుంటాడు. మాయావి చేసిన మాయవల్ల రాజ్యం విషయంలో, స్త్రీవిషయంలో ఇద్దరికీ గొడవలు వస్తాయి. వాలి సుగ్రీవుణ్ని నగరంనుంచి వెళ్ళగొడతాడు. శ్రీరాముడితో స్నేహం ఏర్పడుతుంది. రాముడికి యుద్ధంలో సహాయంచేసి కిష్కింధను పరిపాలిస్తుంటాడు. - రామా. 2. రాక్షసుడు. శుంభనిశుంభులు కౌశికుడి దగ్గరకు ఇతణ్ని పంపిస్తారు. మార్క.

సుఘోషం : నలుడి శంఖం.

సుచంద్రుడు : 1. హేమచంద్రుడి కొడుకు. విశాలదేశపు రాజు. ఇతడి కొడుకు ధూమ్రా శ్వుడు. - రామా. ఇక్ష్వాకు వంశపురాజు. కొడుకు విశాలనీలి. - బ్ర.వై. 2. క్రూర అనే దాసి కొడుకు. - భార. 3. కళావతి భర్త. చాలాకాలం రమించి వైరాగ్యంతో అగస్త్యుడి ఆశ్రమానికి వెళ్తాడు. 4. సింహిక కొడుకు. - భార. 5. గంధర్వుడు. ప్రధ, కశ్యపుల కొడుకు. - భార.

సుచక్షుషం : గంగ ఏడు పాయల్లో ఒకటి చూ. సింధువు.

సుచక్రుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సుచారువు : 1. రుక్మిణీ కృష్ణుల కొడుకు. - భాగ. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. తన ఏడుగురు

సోదరులతో అభిమన్యుణ్ని ఎదుర్కొంటారు. - భార.

సుచిత్ర : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

సుచిత్రుడు : 1. పుళిందరాజ సుకుమారుడి తండ్రి. మా. సుకుమారుడు. 2. ధృతరాష్ట్రుడి కొడుకు. యుద్ధంలో అభిమన్యుణ్ని ఎదుర్కొంటాడు. - భార. 3. పాండవుల పక్షాన యుద్ధం చేసిన రాజు. ద్రోణుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సుచిరోషితుడు : దశరథుడి మంత్రి. - వా.రామా.

సుచేతసుడు : వీతహవ్యుడి వంశంలో జన్మించిన గృత్సమదుడి కొడుకు. సుచేతసుడి కొడుకు. వర్చస్సు. - భార.

సుచ్ఛాయ : అగ్ని కూతురు. శిష్టి భార్య. ఈమెకు కృపుడు, రిపుంజయుడు, వృత్తుడు, వృకుడు, వృకతేజసుడు, చక్షుషువు అనే కొడుకులు పుట్టారు. - మత్స్య/విష్ణు.

సుజన్మకృత్తు : సోమకుడి కొడుకు. ఇతడికి వందమంది కొడుకులు. చివరివాడైన పృషతుడి కొడుకు ద్రుపదుడు. - భాగ.

సుజాత : 1. ఏకపాదుడి భార్య. అష్టావక్రుడి తల్లి. - భార. 2. ఉద్దాలకుడి కూతురు.

సుజానువు : ఋషి. శ్రీకృష్ణుడితో సంభాషిస్తాడు. - భార.

సుజ్యేష్ఠుడు : అగ్నిమిత్రుడనే రాజు కొడుకు. ఇతడి కొడుకు వసుమిత్రుడు. - భాగ.

సుతను : 1. అశ్వసుతుడి భార్య. యుధిష్ఠిరుడి కూతురు. - వాయు. 2. ఆహుకుడి (ఉగ్రసేనుడి) కూతురు. అక్రూరుడి భార్య. - భార.

సుతపుడు : 1. స్వాయంభువ మన్వంతరంలో ఒక ప్రజాపతి. భార్య పృశ్ని. శ్రీహరిని ప్రార్థించి అతడు తమ కొడుకయ్యేట్లు అనుగ్రహించమని కోరతారు. ఇతడే కశ్యపుడుగా, వసుదేవుడుగా పుడతాడు. - భాగ. 2. భరద్వాజ గోత్రపు బ్రాహ్మణుడు. ఇతడి భార్యను సూర్యుడి కొడుకు అశ్విని బలాత్కరిస్తాడు. ఈమె గోదావరి నదిగా మారుతుంది. పితృదేవతల కూతురుకు, ఇతడికి కల్యాణమిత్రుడనే కొడుకు పుడతాడు. - బ్ర.వై. 3. ఉపమన్యువు తండ్రి. - భాగ. 4. నివృత చక్షుడి కొడుకు. మృగాన్ని కామించి మృగరూపంలో రమిస్తుంటాడు. అప్పుడు ఉత్పలావతి అనే ఆమె వీరిని బెదిరిస్తుంది. ఇతడు నిజరూపం ధరించి పరిణయం కమ్మంటాడు. ఉత్పలావతి అంగీకరించకపోవడంతో మృగివి కమ్మని శపించి గర్భం ధరించిన తర్వాత శాపవిమోచన మౌతుందని చెప్తాడు. - మార్క. 5. వశిష్ఠుడి కొడుకుల్లో ఒకడు. ఉత్తమ మనువు కాలంలో సప్తర్షుల్లో ఒక డౌతాడు. - మార్క. 6. హేముడి కొడుకు. 7. హోముడి కొడుకు. బలుడి తండ్రి. - భాగ.

సుతలం : పాతాళంలో ఒక భాగం. మా పాతాళం.

సుతసోముడు : ద్రౌపది భీమసేనుల కొడుకు. చంద్రుడి ఆశీస్సులవల్ల జన్మించాడు. కాబట్టి సుతసోము డని పిల్చారు. భారతయుద్ధంలో మొదటిరోజు వికర్ణుడితో తలపడతాడు. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార.

సుతార : అభిశప్త అయిన గంధర్వ కన్య. మా. ప్రమోహిని.

సుతీక్ష్ణుడు : దండకారణ్యంలో తపస్సు చేసుకొనే ముని. ఇతడి దగ్గరకు శ్రీరాముడువచ్చి అరణ్యంలో ఉండదగిన చోటు చెప్పమని అడుగుతాడు. - రామా. అగస్త్యుడి సోదరుడు. శిష్యుడు. గంగాజలం చల్లి దుష్పణ్యు డనేవాణ్ని మంచివాడుగా మారుస్తాడు. - వా.రామా.

సుతీర్థ : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ పితరులను ఆరాధిస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. - భార.

సుతేజనుడు : రాజు. ధర్మరాజు స్నేహితుడు. - భార.

సుతేజసుడు : వశిష్ఠుడి కొడుకుల్లో ఒకడు. ఉత్తమమనువుకాలంలో సప్తర్షుల్లో ఒక డయ్యాడు. -మార్క.

సుత్రాముడు : దేవేంద్రుడి పేరు.

సుత్వ/సుత్వుడు : సామవేదాచార్యుడైన సుమంతుడి కొడుకు. చూ. గురుపరంపర.

సుదక్షిణ : దిలీపుడి భార్య. సంతానం కోసం వీరు నందినిని ప్రార్థిస్తారు. వీరి కొడుకు రఘువు. - రఘు.

సుదక్షిణుడు : 1. పుండరీకుడి కొడుకు. కృష్ణుణ్ని చంపాలని శివుడికోసం తపస్సు చేస్తాడు. శివుడి సలహా ప్రకారం కృత్యను సృష్టించి కృష్ణుడిమీదకు వదుల్తాడు. కృష్ణుడి చక్రం కృత్యను, ఇతణ్నికూడా సంహరిస్తుంది. - భాగ. 2. కాంభోజరాజు. కౌరవులకు సహాయం చేస్తాడు - భార 3. పాండవ పక్షాన పోరిన యోధుడు. - భాం.

సుదండిక : చూ. సూర్యప్రభ.

సుదత్త : శ్రీకృష్ణుడి భార్యలలో ఒకతె. ద్వారకలోని కేతుమానమనే భవనం ఈమెదే. -భార.

సుదర్శన : దుర్యోధనుడనే మనువంశపు రాజుకు నర్మదకు పుట్టిన కూతురు. ఈమెను అగ్ని మోహించి వివాహమాడతాడు. వీరి కొడుకు సుదర్శనుడు. - భార.

సుదర్శన ద్వీపం : చూ. జంబూద్వీపం.

సుదర్శనం : 1. విష్ణుమూర్తి చక్రం. సూర్య రేణువులతో విశ్వకర్మ చేశాడు. - భార. 2. జంబూద్వీపం పేరు. - భార. 3. జంబూద్వీపంలోని వృక్షం. పదకొండువేల యోజనాల ఎత్తుంది. - భార. 4. ఇంద్రుడి రథం. - భార. 5. అగ్ని భార్య.

సుదర్శనుడు : 1. మిత్రకేశి, దుర్జయుల కొడుకు. 2. రాజు. శ్రీకృష్ణుడి సమకాలికుడు. ఇతణ్ని నాగ్నజితి బంధిస్తాడు. శ్రీకృష్ణుడు నాగ్నజితిని ఓడించి ఇతణ్ని విడిపిస్తాడు. భార. 3. కౌరవ పక్షాన పోరిన యోధుడు. సాత్యకి చేతిలో మరణిస్తాడు. - భార. 4. మాళవ దేశపు రాజు. పాండవ పక్షపాతి. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. - భార. 5. ధృతరాష్ట్రుడి కొడుకు. భీమసేనుణ్ని ఎదిరించి అతడి చేతిలో మరణిస్తాడు. - భార. 6. కోసల రాజు ధ్రువసంధి కొడుకు. భీముణ్ని ఎదిరించి మరణిస్తాడు. ఇతడి కొడుకు అగ్నివర్ణుడు. - భార. 7. భరతుడి ఐదుగురు కొడుకుల్లో ఒకడు. తల్లి పంచజని. - భాగ. 8. సుదర్శన, అగ్నుల కొడుకు. భార్య ఓఘవతి. 9. ఒక విద్యాధరుడు. అంగిరసుడి శాపంవల్ల కొండచిలువగా మారతాడు. శ్రీకృష్ణుడి వల్ల శాపవిమోచన మౌతుందని అంగిరసుడు చెప్తాడు. - భాగ. 10. త్రేతాయుగంలోని ఒక బ్రాహ్మణుడు. పాపి. విష్ణువు పాదాలు కడుక్కున్న నీటిని తాకి వైకుంఠానికి వెళ్తాడు. - పద్మపురా.

సుదామని : వసుదేవుడి తమ్ముడైన అనీకుడి భార్య.

సుదాముడు/శ్రీదాముడు/సుదామ్నుడు : 1. జనకుడి మంత్రి. - వా. రామా. 2. దశార్ణ దేశపు రాజు. ఇతడి ఇద్దరు కూతుళ్ళను విదర్భరాజు భీముడు, చేదిరాజు వీరబాహువు చేసుకుంటారు. - భార. 3. సుబ్రహ్మణ్యస్వామి అనుచరుడు. - భార. 4. గోవులను కాసేవాడు. రాధ శాపంవల్ల రాక్షసుడుగా పుడతాడు. 5. పాండవ పక్షాన పోరిన యోధుడు. - భార. 6. కంసుడి ఉద్యానవనం కాపరి. శ్రీకృష్ణబలరాములంటే భక్తి. - భాగ. 7. కుచేలుడి అసలుపేరు. 8. సర్వకాముడి కొడుకు.

సుదామ్నుడు : చూ. సుదాముడు.

సుదాసుడు : 1. కోసలదేశపురాజు. ప్రాత

స్నాయం సమయాల్లో స్మరణీయుడు. - భార. 2. ఆర్యరాజు. విశ్వామిత్రు డితన్నే ఒక ఆపదమంచి రక్షించాడని ఋగ్వేదం చెబుతోంది. - ఋగ్వేదం. 3. అయోధ్యరాజు. సర్వకాముడి కొడుకు. కల్మాషపాదుడి తండ్రి. - భాగ.

సుదినం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేస్తే సూర్యలోకానికి వెళ్తారు. - భార.

సుదివుడు : వానప్రస్థాశ్రమాన్ని మాత్రమే స్వీకరించి స్వర్గానికి వెళ్ళిన ఋషి. - భార.

సుదేవ : 1. అరిహుడనే అంగదేశపు రాజు కూతురు. ఈమె కొడుకు ఋక్షుడు. - భార. 2. దాశార్హ వంశపు రాకుమారి. భర్త వికుంఠుడు. కొడుకు అజమీఢుడు. - భార. 3. దేవాతిథి కొడుకైన రుచీకుడి భార్య. ఋక్షుడి తల్లి. - భార. 4. ఇక్ష్వాకు భార్య. దేవరాతుడి కూతురు. సుదేవ, ఇక్ష్వాకులు లక్ష్మీవిష్ణుల అవతారాలు. ఒక సంవత్సరంపాటు తానుచేసిన పుణ్యఫలితాన్ని ఒక పందికి దానం చేసి దాన్ని శాపవిముక్తను చేస్తుంది. - పద్మ.

సుదేవి : నాభి భార్య. హరి ఈమెకు వృషభ రూపంలో జన్మిస్తాడు. అతడి పేరు వృషభుడు. - భాగ.

సుదేవుడు : 1. విదర్భరాజుకు ప్రీతిపాత్రుడైన బ్రాహ్మణుడు. దమయంతిని వెదకటానికి ఇతన్నే పంపిస్తారు. చూ. దమయంతి. 2. అంబరీషుడి సైన్యాధిపతి. వీరమరణం పొంది స్వర్గానికి వెళ్తాడు. - భార. 3. కాశీరాజు హర్యశ్వుడి కొడుకు. రాజ్యాధికారం చేపట్టానే శత్రువులకు లొంగిపోతాడు. - భార. 4. రాజు. ఇతడి కూతురు సుప్రభను నాభాగుడు వివాహం చేసుకుంటాడు. 5. విదర్భరాజు. శ్వేతుడి తండ్రి. ఇతడి రెండో కొడుకు సురథుడు. - ఉ.రా. 6. చంపుడి కొడుకు. ఇతడి కొడుకు విజయుడు. - భాగ.

సుదేష్ణ : 1. విరాటరాజు భార్య. సోదరుడు కీచకుడు ద్రౌపదిని మోహించడం చూసి అది తగదని చెబుతుంది. చివరకు తమ్ముడి మీద దయతలచి ఈమెను అతడి ఇంటికి పంపుతుంది. అజ్ఞాతవాసం తర్వాత ద్రౌపదిని గౌరవిస్తుంది. ఈమె కొడుకు ఉత్తరుడు. కూతురు ఉత్తర. - భార. 2. గాంధారి తోబుట్టువు. ఈమెనుకూడా ధృతరాష్ట్రుడు వివాహమాడతాడు. - భార. 3. బలి అనేరాజు భార్య. ఈమెకు దీర్ఘతముడి వల్ల అంగరాజు పుడతాడు. - భార.

సుద్యుడు : యయాతి వంశపురాజు. చారుపాదుడి కొడుకు. బహుగవుడి తండ్రి. - భాగ.

సుద్యుమ్నుడు : 1. రాజు. లిఖితుణ్ని దండించి అపవర్గం పొందుతాడు. - భార. 2. వైవస్వతుడి కొడుకు. మొదట స్త్రీగా జన్మిస్తాడు. కాని వశిష్ఠుడు శివుణ్ని ఆరాధించి మగవాణ్ని చేస్తాడు. పార్వతి శాపంవల్ల మళ్ళీ స్త్రీగా మారి బుధుడి వల్ల పురూరవుణ్ని కంటాడు. - భాగ. 3. చాక్షుష మనువు కొడుకు. - మత్స్య. 4. సుప్రతీకుడి కొడుకు. తల్లి కాంతిమతి. - వరా.

సుద్యువు : పూరువంశంవాడైన చారువు కొడుకు. ఇతడి కొడుకు బహుగతుడు. - భాగ.

సుధనుషుడు : 1. పురువంశపురాజు. కురు మహారాజు కొడుకు. - అగ్ని. 2. పాండవుల పక్షాన పోరాడిన యోధుడు. ద్రుపదుడి కొడుకు. ద్రోణు డితన్ని వధిస్తాడు. - భార.

సుధన్వానుడు : యదువంశంవాడు. శ్రీదేవి, వసుదేవుల మూడో కొడుకు.

సుధన్వుడు : 1. అంగిరసుడనే బ్రాహ్మణుడి కొడుకు. ఇతడూ, విరోచనుడూ సుగుణాలలో ఎవరు పెద్ద అని పందెం వేసుకొని ప్రహ్లాదుడి దగ్గరకు వెళ్తారు. ప్రహ్లాదుడు వీరిని కశ్యపుడి దగ్గరకు పొమ్మంటాడు. కానీ వీరొప్పకోరు.

సుపర్ణుడు : 1. గరుత్మంతుడు. వజ్రాయుధం దెబ్బతో కూడా ఇతడి రెక్కలకు ఏమీకాదు. అందుకని సుపర్ణుడన్నారు. 2. విష్ణువు పేరు. - భార. 3. ముని, కశ్యపుల కొడుకు. - భార. దేవ గంధర్వుడు. - భార. 4. ప్రధ, కశ్యపుల కొడుకు. - భార. 5. మయూరుడి సోదరుడు. ఇతడే కాలకీర్తిగా పుడతాడు. - భార. 6. వాయువుకు మోక్షమార్గాన్ని ఉపదేశించిన ఋషి. - భార.

సుపర్వసుడు : భగదత్తుడి పేరు. చూ. భగదత్తుడు.

సుపారులు : తామస మన్వంతరంలోని దేవగణం.

సుపార్శ్వకుడు : 1. యాదవరాజు. అశ్విని, అక్రూరుల కొడుకు. - మత్స్య. 2. రోహిణీ వసుదేవుల కొడుకు. - వాయు.

సుపార్శ్వుడు : 1. కపటుడనే రాక్షసుడే ఇలా పుట్టాడు. - భార. 2. యయాతి వంశంలో పుట్టిన రాజు. దృఢనేమి కొడుకు. సుమతి తండ్రి. - భాగ. 3. రాక్షసుడు. ప్రహస్తుడి సోదరుడు. 4. సంపాతి కొడుకు. సంపాతిని ముసలితనంలో చూసిం దితడే. - వా.రామా.

సుపుంజికుడు : సింహిక, విప్రచిత్తుల కొడుకు. పరశురాము డితణ్ని వధిస్తాడు. - బ్రహ్మ.

సుపుణ్య : పురాణ ప్రసిద్ధమైన భారతదేశపు నది. - భార.

సుపుష్ప : మహాభౌముడి భార్య. అయుతానీకుడి తల్లి. - భార.

సుప్తఘ్నుడు : సుందరి, మలయవానుల ఏడు గురు కొడుకుల్లో ఒకడు. చూ.

సుప్రజ : భానుడనే అగ్ని భార్య. వీరికి ఆరుగురు పిల్లలు. - భార.

సుప్రతర్దనుడు : భారతదేశపురాజు. అర్జున కృపాచార్యుల మధ్య జరుగుతున్న యుద్ధం చూడటానికి ఇంద్రుడితోబాటు భూమిమీదకు వస్తాడు. - భార.

సుప్రతిముడు : భారతదేశంలోని ముఖ్యమైన రాజుల గురించి సంజయుడు చెబుతున్నప్పుడు ఇతడి గురించికూడా చెప్తాడు. - భార.

సుప్రతిష్ఠ : సుబ్రహ్మణ్యుడి అనుచరి. భార.

సుప్రతీకం : భగదత్తుడి ఏనుగు. భగదత్తుడు దీన్ని పాండవ సేనపై తోలించి కొంతసే వను చెల్లాచెదురు చేస్తాడు. అర్జునుడు దాన్ని సంహరిస్తాడు. - భాగ.

సుప్రతీకుడు : 1. రాజు. కాంతిమతి, విద్యు త్ప్రభలు భార్యలు. చాలాకాలం కొడుకులు లేకపోవడంతో తపస్సు చేస్తాడు. ఇతడి దగ్గరకు దుర్వాసుడు వస్తాడు. అప్పుడే ఇంద్రుడు కూడా వస్తాడు. ఇంద్రుడు దుర్వాసుణ్ని చూసి కూడా ఏనుగు దిగలేదని ముని ఇంద్రుణ్ని శపిస్తాడు. ఇంద్రుడే విద్యుత్ప్రభ, సుప్రతీకు లకు దుర్జయుడుగా పుడతాడు. కాంతిమతి సుప్రతీకుల కొడుకు సుద్యుమ్నుడు. - వరా 2. బ్రాహ్మణుడు. పిత్రార్జితాన్ని పంచిఇమ్మని అడిగినందుకు సోదరుడు కోపించి ఏనుగుగా మారమని శపిస్తాడు. ఇతడు సోదరుణ్ని తాబేలు కమ్మని ప్రతిశాపమిస్తాడు. ఈ రెంటినీ గరు త్మంతుడు భక్షిస్తాడు. - భార. 3. ఒక యక్షుడు.

సుప్రభ : 1. వదాన్యుడి కూతురు. అష్టావక్రుడి భార్య. - భార. 2. శ్రీకృష్ణుడి భార్య. - భార. 3. స్వర్భాను, కశ్యపుల కూతురు. రాక్షసి. - అగ్ని. 4. పుష్కరతీర్థం మంచి ప్రవహించే సరస్వతి నదిని సుప్రభ అంటారు. 5. దక్షుడి కూతురు. 6. సురథుడి కూతురు. నాభాగుడి భార్య. - మార్క.

సుప్రభుడు : సుకేశీ దుర్జయుల కొడుకు. వరా.

సుప్రమోగ : భారతదేశంలోని పురాణప్రసిద్ధమైన నది. అగ్ని దీనినుంచే ఆవిర్భవించింది. - భార.

సుప్రవృద్ధుడు : సౌవీర రాకుమారుడు. జయద్రథుడి వెనక కేతనం పట్టుకు నిల్చొని అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సుప్రసాదుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సుప్రియ : ప్రధ, కశ్యపుల కూతురు. అప్సరస. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటుంది. - భార.

సుబంధుడు : అసమాతి అనే రాజుకు ప్రధానాచార్యుడు. రాజు ఒకసారి ఇతణ్ణి పదవీచ్యుతుణ్ణి చేసి కిరాతుడు, ఆకులి అనేవారిని నియమిస్తాడు. వీళ్ళిద్దరూ సుబంధుణ్ణి సంహరిస్తారు. కానీ సుబంధుడి సోదరులు ముగ్గురు ఇతణ్ణి మళ్ళీ బతికిస్తారు.-ఋగ్వేదం.

సుబలుడు : 1. గాంధారదేశపు రాజు. శకుని తండ్రి. - భార. 2. ఇక్ష్వాకు వంశపురాజు. ఇతడి కొడుకు జయద్రథుడి స్నేహితుడు. - భార. 3. గరుడుడి కొడుకు. - భార.

సుబాహుడు : 1. అనిరుద్ధుడి వంశంవాడు. ప్రతిబాహుని కొడుకు. ఇతడి కొడుకు ఉగ్రసేనుడు. - భాగ. 2. కద్రూకశ్యపుల సంతానం. సర్పం. - భార. 3. రాజు. హరుడనే రాక్షసు డిలా జన్మించాడు. 4. క్రోధవశుడి అంశతో జన్మించిన రాజు. - భార. 5. ధృతరాష్ట్రుడి కొడుకు. 6. కాశీరాజు. కూతురు శశికళ. అల్లుడు సుదర్శనుడు. 7. రాక్షసుడు. 8. చేదిరాజు. వీరబాహు కొడుకు సునందుడి సోదరుడు. - భార. 9. పాండవులకు వ్యతిరేకంగా పోరిన యోధుడు. యుయుత్సు డితడి చేతులు నరికివేస్తాడు. - భార. 10. సుబ్రహ్మణ్యుడి యోధుడు. 11. సగరుడి తండ్రి. 12. చోళరాజు. విష్ణుభక్తుడు.

సుబాహువు : 1. వీరబాహుడి కొడుకు. దమయంతికి పినతల్లి కొడుకు. చేది దేశాధిపతి. ఇతడి తల్లి సైరంధ్రిగా ఉన్న దమయంతిని గౌరవిస్తుంది. - భార. 2. కువలయాశ్వుడి కొడుకు. అలర్కుడి సోదరుడు. అలర్కుడు స్త్రీలోలుడై రాజ్యకార్యాలు విస్మరించాడు. అపుడు సుబాహువు కాశీరాజు సహాయంతో సోదరుడి పైకి దాడివెళ్ళి రాజ్యం వశపరచుకుంటాడు. - మార్క.

సుబేల : లంక దగ్గరున్న పర్వతం. - భార.

సుబ్రహ్మణ్యుడు : దను, కశ్యపుల కొడుకు వజ్రాంగుడు. ఇతడి భార్య వరాంగి. వీరి కొడుకు తారకాసురుడు. ఇతడు చేసే అకృత్యాలను నివారించడానికి సుబ్రహ్మణ్యుడు పుడతాడు. తారకాసురుణ్ణి సంహరిస్తాడు. భార్య దేవసేన. ఇంద్రుడి వజ్రాయుధం దెబ్బకి ఇతడి భుజం నుంచి విశాఖుడు పుడతాడు. రౌద్రగ్రహం/స్కందాపస్మారం/శకునిగ్రహం/పూతనాగ్రహం కూడా ఇతడి నుంచే పుట్టింది. ఇతడు మహిషాసురుణ్ణి కూడా సంహరిస్తాడు. శివు డితణ్ణి భూతపతిని చేస్తాడు. స్కందు డనీ పిలుస్తారు. - భార.

సుభ : అంగిరసుడి భార్య. వీరికి ఏడుగురు పిల్లలు. వాళ్లలో బృహత్కీర్తిఒకడు.-భార.

సుభగ : 1. ప్రధ, కశ్యపుల కూతురు. - భార. 2. ఇతర స్త్రీలను పిలవాల్సి వచ్చినపుడు వాడాల్సిన పదం.

సుభగుడు : శకుని సోదరుడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

సుభద్ర : 1. రోహిణీ వసుదేవుల కూతురు. అర్జునుడి గుణగణాలు విని అతణ్ణి ప్రేమిస్తుంది. బలరాముడికి ఇది ఇష్టం ఉండదు. శ్రీకృష్ణుడి కిష్టమే. అందుకనే అర్జునుణ్ణి యతిరూపంలో తీసుకొని వస్తాడు. అతడి కుపచారాలు చేయడానికి సుభద్రను నియమిస్తాడు. వీరు ఒకరినొకరు తెలుసుకుంటారు. వీరి కొడుకు

అభిమన్యుడు. - భార. 2. సురభి కూతురు. - భార.

సుభద్రుడు : యదువంశంవాడు. వసుదేవుడి కొడుకు. తల్లి పౌరవి.

సుభాంగదుడు : రాజు. ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. - భార.

సుభానుడు : సత్యభామ పదిమంది కొడుకుల్లో ఒకడు. మిగిలినవాళ్ళు భాను, స్వర్భాను, ప్రభాను, భానుమాన, చంద్రభాను, బృహద్భాను, హవిర్భాను, శ్రీభాను, ప్రతిభానులు. - భాగ.

సుభార్య/సుదార్య : పృష్ణి కొడుకు శ్వఫల్కుడి కూతురు.అక్రూరుడిసోదరి.-భాగ.

సుభాషణుడు : సూర్యవంశపురాజు. యుయుధానుడి కొడుకు. శ్రుతుడి తండ్రి. - భాగ.

సుభీముడు : తపుడనే పాంచజన్యాగ్ని కొడుకు. యజ్ఞాలకు విఘ్నాలు కలిగించే పదిహేను అగ్నులలో ఇతడొకడు. సుభీమ, అతిభీమ, భీమ, భీమబల, బల, సుమిత్ర, మిత్రవాన, మిత్రజ్ఞ, మిత్రవర్ధన, మిత్రధర్మ, సురప్రవీర, వీర, సువర్చస, వేశ, సురహంతులనే అగ్నులు యజ్ఞాలకు విఘ్నాలు కలిగిస్తుంటారు. - భార.

సుభువు : యదువంశంవాడు. కంసుడి తమ్ముడు.

సుభూమిక : సరస్వతీనది తీరాన ఉన్న పుణ్యస్థలం. అప్సరసాదులు నిత్యం ఇక్కడ స్నానం చేస్తుండేవారు. ఒకసారి శ్రీకృష్ణుడిక్కడ స్నానం చేసి బ్రాహ్మణులకు ధనం దానమిస్తాడు. - భార.

సుభ్రాజుడు : సూర్యుడు సుబ్రహ్మణ్యుడికి ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు భాస్వరుడు. - భార.

సుభ్రూ : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

సుమంగళ : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

సుమణి : చంద్రుడు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు మణి. - భార.

సుమండలుడు : ప్రాచీన భారతదేశపురాజు. అర్జును డితణ్ని జయిస్తాడు. - భార.

సుమతి : 1. అతిసారుడి కొడుకు. ఇతడి కొడుకు రైభ్యుడు. - భాగ. 2. భరతుడి కొడుకు. భార్య ధ్రువసేన. - భాగ. 3. విదూరథుడి కొడుకు. సోదరి ముదావతిని కుజంభు డనే రాక్షసుడినుంచి తప్పించబోయి తానుకూడా బంధితు డౌతాడు. - మార్క. 4. వినత, కశ్యపుల కూతురు. సగరుడి భార్య. ఈమెకు అరవైవేలమంది కొడుకులు. - విష్ణు./బ్రహ్మ. 5. అరిష్టనేమి కూతురు. 6. మకరధ్వజుడనే బ్రాహ్మణుడి కూతురు. కౌశికుడి భార్య. - వి.రా. 7. విష్ణుయశుడి భార్య. కల్కి తల్లి. - కల్కి. 8. ధనగుప్తుడి కూతురు. చంద్రగుప్తుడి భార్య. భట్టి తల్లి. - విక్ర.చరి. 9. నృగుడి వంశంవాడు. ఇతడి కొడుకు భూతజ్యోతి. - భాగ. 10. దుష్యంతుడి వంశంవాడు. వీతిహోత్రుడి కొడుకు. సత్యశ్రవుడి తండ్రి. - భాగ. 11. సోమదత్తుడి కొడుకు. ఇతడి కొడుకు జనమేజయుడు. - భాగ. 12. సోమదత్తుడి కొడుకైన కకుత్థ్సుడి కొడుకు. విశాల దేశాధిపతి. రామలక్ష్మణుల కాతిథ్యం ఇస్తాడు. - రామా. 13. వజ్రబాహుడి పెద్దభార్య. సవతుల ఈర్ష్యవల్ల గర్భవతిగా ఉన్న ఈమెకు రోగం రావడంతో భర్త అరణ్యాల్లో వదిలేస్తాడు. ఋషభయోగి ఈమెను, ఈమె కొడుకును కాపాడి కొడుకుకు భద్రాయువని పేరు పెడతాడు. తర్వాత ఇతడే తండ్రి రాజ్యాన్ని కాపాడతాడు. - బ్రహ్మ. 14. ఒక సాధువు. ఇతడి పేరుతో ఒక కవి నీతుద్వాలు రాశాడు. 15. వరుణుడి సభలోని రాక్షసుడు.

సుమదుడు : విశ్వామిత్రుడి నూరుగురు కొడుకుల్లో ఒకడు. శునశ్శేపుణ్ని అన్నగా అంగీకరించక

తండ్రి శాపానికి గురౌతాడు. - భాగ.

సుమన : సోమశర్మ అనే బ్రాహ్మణుడి భార్య.

సుమనసుడు : ఊరుని కొడుకు. - మత్స్య.

సుమనోముఖం : కశ్యప వంశంలోని సర్పం. - భార.

సుమంతుడు : 1. వ్యాసుడి శిష్యుడు. అథర్వవేదాన్ని పఠించాడు. - భార. 2. వ్యాసుడి శిష్యుడైన జైమిని కొడుకు. తండ్రి దగ్గర సామవేదాన్ని నేర్చుకొని దాన్ని వెయ్యి శాఖలుగా విభజించి కోసలుడి కొడుకు హిరణ్యనాభుడికి, తన కొడుకు పౌష్పంజికి ఉపదేశిస్తాడు. - భాగ

సుమంత్రుడు : దశరథుడి రథసారథి. శ్రీరాముడికి కూడా ఇతడే రథసారథి. సీతనరణ్యంలో దింపడానికి రథం నడిపింది కూడా ఇతడే. - రామా. దశరథుడికి, శ్రీరామ భరతులకు ముఖ్యమంత్రి. రుష్యశృంగుణ్ని తెప్పించడానికి వేశ్యలను పంపిం దితడే. - రామా.

సుమందుడు : దుష్యంతుడి సోదరుడు. తండ్రి సంతురోధుడు. - అగ్ని.

సుమన్యుడు : భారతదేశపు రాజు. శాండిల్యుడికి సమృద్ధిగా ఆహారధాన్యాలు బహూకరిస్తాడు. - భార.

సుమల్లిక : పురాణ ప్రసిద్ధ మైన నగర ప్రాంతం - భార.

సుమహుడు : పరశు రాముడి రథ సారథి. - భార.

సుమాలి : 1. సుకేశి కొడుకు. మాలి, మాల్యవంతులు సోదరులు. వీళ్ల బ్రహ్మ వల్ల చాలా వరాలు పొందారు. విశ్వకర్మ నిర్మించిన లంకా పట్టణంలో ఉండేవారు. ఇతడు కేతుమతిని వివాహ మాడతాడు. ప్రహస్త, ధూమ్రాక్షులితడి కొడుకులు. బాల, పుష్పోత్కట, కైకసి, కుంభీనస ఇతడి కూతుళ్లు. మాలి, సుమాలులు ఇంద్రలోకం మీదకు యుద్ధానికి వెళ్తారు. గరుత్మంతుడు మాలిని వధిస్తాడు. ఇతడు పాతాళానికి పారిపోతాడు. - రామా. 2. పాతాళ రావణుడి కొడుకు. - కంబరామా. 3. ప్రహేతి కొడుకు. - భాగ.

సుమాలిని : వీరవర్మ కూతురు. తండ్రితో యముణ్ని వివాహమాడతానని చెప్తుంది. యముడు నర రూపంలో వచ్చి వివాహమాడి ఏమి కావాలో కోరుకోమంటే శ్రీకృష్ణ పాద దర్శనం కావాలంటుంది. ఆమె కోరిక నెరవేరుతుంది. - శైలా.

సుమాల్యుడు : మహా పద్ముడి కొడుకుల్లో ఒకడు. ఇతడు ఇతడి సోదరులు ఏడుగురు భూమిని పరిపాలిస్తారు.

సుమిత్ర : 1. దశరథుడి భార్య. ఈమె కొడుకులు లక్ష్మణ శత్రుఘ్నులు. - రామా. 2. శ్రీకృష్ణుడి భార్య. - భార.

సుమిత్రుడు : 1. రాజు. వేటకు పోయి తప్పించుకొన్న మృగం కోసం వెదుకుతూ ఒక రుష్యాశ్రమం చేరుకుంటాడు. అక్కడ రుషభుడనే ముని ఇతడికి ఆశ లేకపోవడం వల్లకలిగే సుఖంగురించి చెప్తాడు. - భార. 2. ముని. గోవులవల్ల గోలోకాన్ని పొందుతాడు. - భార. 3.రుణకుడి మనమడు. సురథుడి కొడుకు. ఇతడితో సూర్య వంశ మంతరించింది. - భాగ.

సుమీఢుడు : సూర్య వంశపు రాజు. సుహోత్రుడి కొడుకు. భార్య ఇక్ష్వాకి. సుమీఢ, అజమీఢ, పురుమీఢులు కొడుకులు. - భార.

సుముఖి : 1. అశ్వసేన మనే సర్పం తల్లి. - భార. 2. అలకాపురికి చెందిన అప్సరస్త్రీ. అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది. భార.

సుముఖుడు : 1. ఆర్యకుడనే భుజంగ రాజు మనమడు. చికురుడి కొడుకు. గరుత్మంతుడు చికురుణ్ని చంపి, ఇంకో నెలలో సుముఖుణ్ని

కూడా చంపుతానంటారు. కానీ ఇంద్రుడి సలహావల్ల మానేస్తారు. ఇతడి భార్య గుణకేశి. - భార. 2. ఒక విద్యాధరుడు. ఒకసారి ఇంద్రుణ్ని చూసి నవ్వుతుంటే పూర్వకర్మవల్ల ఇతడి ముఖం పులిముఖ మౌతుంది. భృగుమహర్షి దయవల్ల మామూలు రూపం వస్తుంది. - పద్మ.

సుమేధుడు : వరమిత్రుడనే బ్రాహ్మణుడి కొడుకు. తండ్రి ఇతడికి, ఇతడి స్నేహితుడు సోమవంతుడికి ఉపనయనం చేసి వేదాభ్యాసం చేయించి ధనార్జనకు ఆ దేశపు రాజును చూడటానికి వెళ్ళమంటారు. రాజు వీరికి దంపతుల వేషంలో సీమంతిని దగ్గరకు వెళ్ళమని చెప్తారు. వీరు వెళ్తారు. వీళ్ళలో స్త్రీవేషం వేసుకున్నవాడు నిజంగా స్త్రీగా మారతాడు. - స్కాంద./బ్రహ్మ.

సుమేరువు : మహామేరువు దగ్గరున్న పర్వతం.

సుయజుడు : రాజు. భుమన్యుడి కొడుకు. తల్లి పుష్కరిణి. - భార.

సుయజ్ఞ : పూరు వంశానికి చెందిన ప్రసేన జిత్తు కూతురు. భర్త మహాభౌముడు. కొడుకు అయుత నాయుడు. - భార.

సుయజ్ఞుడు : 1. ఉశీనర దేశపురాజు. యుద్ధంలో మరణించిన ఇతడికోసం భార్యలు విలపిస్తుంటే యముడు బాలుడి వేషంలోవచ్చి జననమరణాల గురించి బోధిస్తారు. - భాగ. 2. ఆకూతి, రుచిప్రజాపతుల కొడుకు. విష్ణుమూర్తి. భార్య దక్షిణ. - భాగ.

సుయముడు : శతశృంగుడి మూడో కొడుకు. అంబరీషుడి సేనానాయకుడైన సుదేవుడు ఇతణ్ని వధిస్తాడు. - భార.

సుయశ : 1. పరీక్షిత్తు భార్య. అనశ్వుడి కోడలు. ఈమె కొడుకు భీమసేనుడు. - భార. 2. నందికేశ్వరుడి భార్య.

సుయశస్సు : అశోకుడి కొడుకు. ఇతడి కొడుకు సంయుతుడు. - భాగ.

సురకృత్తు : విశ్వామిత్రుడి కొడుకు. - భార

సురక్షకుడు : గంధర్వరాజు తక్షకుడి రాత చూ. తక్షకుడు.

సురజ : అప్సరస్త్రీ. ప్రధ కశ్యపుల కూతురు అర్జునుడి జన్మదినోత్సవాలలో నృత్యం చేస్తుంది - భార.

సురత : ప్రధ, కశ్యపుల కూతురు. అప్సరస అర్జునుడి జన్మదినోత్సవాలలో నృత్యం చేస్తుంది - భార.

సురథ : శిబి తల్లి. - భార.

సురథాకారం : కుశద్వీపంలో ఒక ప్రాంతం. - భార.

సురథుడు : 1. సుదేవుడి కొడుకు. శ్వేతుడి తమ్ముడు. - ఉ.రా. 2. భారతదేశపు రాజు. 3. పూరువంశపు రాజు. జహ్నువు కొడుకు. - అగ్ని. 4. జనమేజయుడి కొడుకు ఇతడి కొడుకు విదూరథుడు. - అగ్ని. చిత్రాంగద భర్త. చూ. విశ్వకర్మ. క్రోధవశుడి అంశతో జన్మించిన రాజు. భార. 7. కోటికాస్యుడి తండ్రి. - భార 8. త్రిగర్త రాజు. భార. 9. కౌరవపక్షాన పోరిన రాజు. - భార. 10. ద్రుపదుడి కొడుకు. అశ్వత్థామ ఇతణ్ని సంహరిస్తారు. - భార. 11. పాంచాల మహారథుడు. పాండవుల పక్షాన పోరి అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు - భార. 12 దుస్సల, జయద్రథుల కొడుకు - భార. 13. కుండలనగరిని పాలించిన రాజు. శ్రీరాముడి యాగాశ్వాన్ని పట్టుకొని అతడిచేతిలో మరణిస్తాడు. - పద్మ.పురా.

సురదుడు : శ్వేతుడి తమ్ముడు. శ్వేతుడి తర్వాత విదర్భదేశానికి రాజౌతాడు.

సురనిందని : జ్యేష్ఠాదేవి, వరుణుల కూతురు అధర్ముడి చెల్లెలు.

సురప్రవీరుడు : తపుడి కొడుకు. - భార

సురభి : 1. దేవతల గోవు. దేవతలకు, ఆకలై బ్రహ్మ దగ్గరకు వెళ్తారు. బ్రహ్మ వారికి అమృతం ఇస్తారు. ఆ సురభిత్వ సంపదచేత సురభి పుడుతుంది. దానికి మార్తాండుడి వల్ల ఏకాదశ రుద్రులు జన్మించారు. - భార. 2. విశ్వకర్మ మనోవృత్తితో కల్పించుకున్న కన్య. - భార.

సురభి పట్టణం : దక్షిణ భారతదేశంలోని నగర ప్రాంతం. సహదేవుడు దీన్ని వశపరచుకుంటాడు. - భార.

సురభిమానం : ఒక అగ్ని. - భార.

సురభువు : ఉగ్రసేనుడి నాలుగో కూతురు. శ్యామకుడి భార్య.

సురవీధి : ఇంద్రలోకంలోని నక్షత్ర మండలం. - భార.

సురస : 1. మహాసురుడనే రాక్షసుడి కూతురు. శుక్రాచార్యుడి దగ్గర మాయ విద్యలు నేర్చుకుంటుంది. కాబట్టే శుక్రు డీమెకు మాయ అని పేరుపెట్టారు. కశ్యపు డీమెను మోహిస్తారు. వీరికి శూరపద్మాసురుడు, తార కుడు, సింహవక్త్రుడు అనే కొడుకులు, అజముఖి అనే కూతురు పుట్టారు. - స్కాంద. 2. నాగమాత. లంకకు వెళ్ళే హనుమంతుణ్ని దారికాచి పరీక్షిస్తుంది. - రామా.

సురహంతుడు : తపుడి కొడుకు. - భార.

సురాదేవి/వారుణి : వరుణుడి సోదరుడి భార్య దేవికీ, వరుణుడికీ జన్మించిన కూతురు. బ్రహ్మ సభలో ఉంటుంది. - భార.

సురారి : భారతదేశపురాజు. భారతయుద్ధానికి రమ్మని పాండవు లితణ్ని ఆహ్వానిస్తారు. - భార.

సురావానం : ఇల్వలుడు అగస్త్యుడి కిచ్చిన రథానికి కట్టేసే గుర్రం. - భార.

సురాష్ట్రం : 1. పురాణ ప్రసిద్ధమైన రాజ్యం. ఈ దేశపు రాజు ఆకృతిని సహదేవుడు జయిస్తాడు. చమసోద్భేదం, ప్రభాసక్షేత్రం, పిండారకం మొదలైన పుణ్యస్థలా లిక్కడే ఉన్నాయి. - భార. 2. క్షత్రియవంశం. రుషర్థికుడనే క్రూరమైన రాజు ఈ వంశంలోనే పుట్టారు. - భార.

సురాష్ట్రుడు : రాజు. ఇతడికి వందమంది భార్యలు. ఉత్పలావతి పట్టమహిషి. వీళ్ళందరూ సంతానం కలగకముందే మరణిస్తారు. విమర్దుడ నేవాడు ఇతణ్ని నగరంనుంచి వెళ్ళగొడతాడు. ఒకసారి అరణ్యంలో వెళ్తుంటే విపరీతంగా వర్షం కురుస్తుంది. ఒక నదిలో ఈదుకొని వెళ్తుంటే లేడి తగులుతుంది. దానితోకను పట్టుకొని వెళ్తూ దాన్ని కామిస్తారు. అది పద్ధతికాదని లేడి చెప్తుంది. తర్వాత తాను ఉత్పలావతినని శాపవశాన ఇలా అయ్యానని కూడా చెప్తుంది. - మార్క.

సురుచి : ఉత్తానపాదుడి భార్య. ఉత్తముడి తల్లి. ధ్రువుడికి సవతితల్లి. ఒకసారి ఉత్తానపాదుడి తొడమీద ఈమె కొడుకు కూర్చొని ఉంటే ధ్రువుడు కూడా ఇంకో తొడమీద కూచోబో తాడు. ఈమె ధ్రువుణ్ని తోసేస్తుంది. అందుకే ధ్రువుడు తపస్సు చేయడానికి వెళ్తాడు. ఈమె కొడుకు ఉత్తముణ్ని యక్షులు సంహరిస్తారు. భాగ.

సురుచుడు : గరుడుడి కొడుకు. - భార.

సురూప : విశ్వకర్మ కూతురు. ప్రియవ్రతుడి భార్య. వీరికి పదిమంది సంతానం. - దే.భా.

సురేణువు : మయుడి భార్య. - బ్రహ్మ.

సురేశుడు : 1. తలుడనే అగ్ని కొడుకు. - భార. 2. సనాతన విశ్వదేవుడు. - భార.

సురేశ్వరుడు : ఏకాదశ రుద్రులలో ఒకడు. - భార.

సురోచన : సుబ్రహ్మణ్యస్వామి అనుచరి. - భార.

సురోచిషుడు : అరుంధతి, వశిష్ఠుల కొడుకు. - భాగ.

సురోద : సప్త సముద్రాల్లో ఒకటి సురస ముద్రం. - భార.

సురోమనం : తక్షకుడి వంశానికి చెందిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

సులక్షణ : కాశీనగరంలోని ప్రియవ్రతుడి కూతురు. తల్లి శుభవ్రత. సులక్షణ కన్యగం డంలో పుట్టిందన్న దిగులుతో తండ్రి మరణిస్తాడు. తర్వాత తల్లి మరణిస్తుంది. ఈమె శివుడి గురించి తపస్సు చేస్తుంది. అతడి దయవల్ల పార్వతి చెలికత్తెలలో ఒకతె అవుతుంది. - కాశీ.

సులక్షణుడు : రాజు. గుర్రం దొంగతనం చేసి నందుకు మాండవ్య మహర్షిని శిక్షించిందితడే. - పద్మ.

(సు)లక్ష్మి : క్షీరసముద్రంనుంచి ఉద్భవించిన నలుగురు దివ్యకన్యలలో ఒకతె. వారుణి, కామోద, శ్రేష్ఠలు మిగిలినవాళ్ళు. - పద్మ.

సులభ : పరమ తత్వార్థం తెలిసిన స్త్రీ. సుందరాకారమైన స్త్రీలాగా ఈమె జనక మహారాజు సభకు వచ్చి అతడితో వేదాంత విషయాలగురించి చర్చిస్తుంది. అతణ్ని పరీక్షిం పగోరి తన బుద్ధిబలంతో అతడి మనస్సులో ప్రవేశిస్తుంది. - భార.

సులోచనుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

సువక్త్రుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సువర్చల : 1. పరమేష్ఠి భార్య. ఈమె కొడుకు ప్రతీహుడు. - భాగ. 2. హనుమంతుడి భార్య. 3. దేవలుడి కూతురు. శ్వేతకేతు భార్య. - భార. 4. సూర్యుడి భార్య. - భార.

సువర్చస : దధీచి భార్య. వీరి కొడుకు పిప్పలాదుడు. - భార.

సువర్చసుడు : 1. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార. 2. సుకేతుడి కొడుకు. తండ్రి కొడుకు లిద్దరూ ద్రౌపది స్వయంవరానికి వస్తారు. - భార. 3. తపుడనే అగ్ని కొడుకు. - భార. 4. సత్యవ్రతుడైన రుషి. ద్యుమంతు డితడి ఆశ్రమంలో ఉండేవాడు. - భార. 5. గరుడుడి కొడుకు. - భార. 6. కౌరవుల పక్షాన పోరిన యోధుడు. అభిమన్యుడి చేతిలో మరణిస్తాడు. - భార. 7. హిమవంతుడు సుబ్రహ్మణ్యుడికి ఇచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు అతివర్చసుడు. 8. ఖనీనేత్రుడి కొడుకు. ఇతణ్ని కరంధముడనీ పిలుస్తారు. చూ. కరంధముడు.

సువర్ణ : 1. అగ్ని కూతురు. అగ్ని శివుడి వీర్యాన్ని ధరిస్తాడు. దాన్ని కొంత తన భార్య స్వాహాదేవిలో ఉంచుతాడు. అగ్ని, శివుల వీర్యాలవల్ల సువర్ణ జన్మిస్తుంది. కాబట్టి ఈమె జారిణి అవుతుంది. శివుడి కటాక్షంవల్ల సద్వర్తనం కలిగిన దౌతుంది. - స్కాంద. 2. ఇక్ష్వాకు వంశపు రాకుమారి. సుహోత్రుడి భార్య. హస్తి తల్లి. - భార.

సువర్ణచూడుడు : గరుడుడి కొడుకు. భార.

సువర్ణతీర్థం : భారతదేశంలోని పుణ్యస్థలం. ఇక్కడ విష్ణువు శివుడికోసం తపస్సు చేశాడు. ఇక్కడ శివారాధన చేస్తే అశ్వమేధయాగం చేసినట్టే. - భార.

సువర్ణముఖి : నది. దీన్నే సువర్ణముఖీ అనీ అంటారు. శ్రీకాళహస్తి దగ్గర ఉంది. అగస్త్యుడు దక్షిణ కాశిని సేవించడానికి వచ్చి నది లేకపోవడంవల్ల శివుణ్ని ప్రార్థించి ఆకాశగంగను తెప్పిస్తాడు. అదే సువర్ణముఖి. - శ్రీకాళహస్తి

సువర్ణవర్మ : కాశీరాజు. ఇతడి కూతురు

వపుష్టమను జనమేజయుడు వివాహమాడతాడు. చూ. జనమేజయుడు.

సువర్ణష్ఠీవి : సృంజయుడి కొడుకు. నారదుడి వరంవల్ల పుట్టాడు. సృంజయుడు మూత్రపు రీషాశ్రుస్వేదాలు సువర్ణమయంకాగల కొడుకు కావాలని కోరడంతో రాజు అనుగ్రహిస్తాడు. అందుకే సువర్ణష్ఠీవి అని పేరు పెట్టారు. ఇత డల్పాయుష్కు డని పర్వతుడు చెప్తాడు. సువర్ణష్ఠీవి దొంగలవల్ల, ఇంద్రుడివల్ల రెండు సార్లు మరణించి నారదుడి దయవల్ల బతికి అనేకసంవత్సరాలు రాజ్యం చేస్తాడు. - భార.

సువర్ణశిరసుడు : రుషి. తండ్రి పింగళవర్మ. సామవేదగానం చేస్తూ పశ్చిమ భారతదేశంలో నివసించేవాడు. - భార.

సువర్మనుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు. భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

సువర్ణాభుడు : రాజు. శంఖపాదుడి కొడుకు. శంఖపాదు డితడికి ఒకసారి సాత్వతధర్మాల గురించి బోధిస్తాడు. - భార.

సువర్ణుడు : 1. శివుడి రేతస్సును అగ్ని స్వాహాదేవి గర్భంలో ఉంచడంవల్ల పుట్టినవాడు. - బ్రహ్మ. 2. దేవగంధర్వుడు. 3. రుషి. ఒకసారి పాపపుణ్యాల గురించి మనువుతో చర్చిస్తాడు. - భార. 4. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు.

సువస్త్ర : పురాణ ప్రసిద్ధమైన భారతదేశపు నది. - భార.

సువాక్కు : మహర్షి. ధర్మరాజును గౌరవిస్తాడు. - భార.

సువామ : పురాణ ప్రసిద్ధమైన పుణ్యనది. - భార.

సువాస్తు : రుగ్వేదం ప్రస్తావించిన భారతదేశపు నది.

సువాస్తుకుడు : భారతదేశపు రాజు. యుద్ధానికి రమ్మని పాండవు లితనికి కూడా ఆహ్వానం పంపిస్తారు. - భార.

సువాహుడు : సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార.

సువిశాల : సుబ్రహ్మణ్యుడి అనుచరి. - భార.

సువీరం : ఒక క్షత్రియవంశం. ఇందులోనే అజబిందుడనే క్రూరుడైన రాజు జన్మించాడు. - భార.

సువీరుడు : 1. భరతవంశపురాజు. క్షేమ్యుడి కొడుకు. రిపుంజయుడి తండ్రి. - భాగ. 2. క్రోధవశుడి అంశతో జన్మించిన రాజు. - భార. 3. ద్యుతిమానుడి కొడుకు. ఇంద్రు డంతటివాడు. - భార.

సువేగుడు : యౌవనాశ్వుడి కొడుకు. భీము డితో గదాయుద్ధం చేసినపుడు ఇద్దరూ మూర్ఛపోతారు. - జై.భా.

సువేణ : పురాణప్రసిద్ధమైన నది. ఒకసారి మార్కండేయుడు దీన్ని కృష్ణుడి కడుపులో చూస్తాడు. - భార.

సువేద : ప్రియవ్రతుడి కొడుకు సవనుడి భార్య. చూ. సవనుడు.

సువేల : పశ్చిమ సముద్ర తీరానున్న పర్వతం. లంకలో ప్రవేశించబోయే ముందు రామలక్ష్మ ణులు ఈ పర్వతాన్నెక్కి నగరాన్ని పరిశీలిస్తారు. - వా.రామా.

సువ్రత : వీరణి, దక్షుల కూతురు. ఈమెకు నలుగురు కొడుకులు. దక్ష , ధర్మ, బ్రహ్మ, రుద్ర సావర్ణులు. - బ్రహ్మ.

సువ్రతుడు : 1. భరతవంశపురాజు. క్షేముడి కొడుకు. విశ్వజిత్తు తండ్రి. - భాగ. 2. అంగవంశపు రాజు. ఉశీనరుడి కొడుకు. - అగ్ని. 3. సోమశర్మ అనే బ్రాహ్మణుడి కొడుకు. చూ. ధర్మాంగదుడు. 4. ఉత్తర భారతదేశంలో నివసించే ముని. - భార. 5. మిత్రదేవుడు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఇద్దరు

అనుచరుల్లో ఒకరు. ఇంకొకరు సత్యసంధుడు. - భార.

సుశర్మ : 1. బ్రాహ్మణుడు. రాక్షస సంహారం నిమిత్తం యజ్ఞం చెయ్యబోతుంటే బలాకుడనే రాక్షసుడు సుశర్మ భార్యనపహరించి దాచిపెడతాడు. సుశర్మ రాజైన ఉత్తముణ్ని ఆశ్రయిస్తాడు. ఉత్తముడు ఇతడి భార్యను తెచ్చి ఇస్తాడు. ఆ కృతజ్ఞతతో ఇతడు రాజుచేత మిత్రకామేష్టి చేయించి అతడి భార్య దుశ్శీలాన్ని హరింపచేస్తాడు. - మార్క. 2. కర్ణుడి కొడుకు. యుద్ధంలో నకులు డితణ్ని వధిస్తాడు. - భార. 3. త్రిగర్త దేశాధిపతి. సత్యవ్రతుడు, సత్యకర్ముడు, సత్యవర్ముడు ఇతడి సోదరులు. వీరు దుర్యోధనుడి మిత్రులు. అజ్ఞాతవాసంలో ఉన్న పాండవులను గుర్తుపట్టడానికి గోగ్రహణో పాయం చెప్పిం దితడే. యుద్ధంలో అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార. 4. కణ్వరాజుల్లో చివరివాడు. మంత్రి బలి చేతిలో మరణిస్తాడు. - భాగ.

సుశాంతి : 1. ఉత్తమ మనువు కాలంలో ఇంద్రుడు. - మార్క. 2. భరతవంశపు రాజు. శాంతి కొడుకు. పురుజుడి తండ్రి. - భాగ.

సుశీల : 1. గంధర్వ స్త్రీ. చూ. ప్రమోహిని. 2. గోవు. సురభి సోదరి. జమదగ్ని భార్యను సంహరించి మళ్ళీ బతికించినా ఒకసారి చంపినం దుకు పరితపిస్తాడు. అందుకని గోలోకానికి వెళ్ళి సురభిని ప్రార్థించి సుశీలను తెచ్చి రేణుక కిస్తాడు. కార్తవీర్యార్జునుడు బలవంతంగా తీసికొనివెళ్ళింది దీన్నే. - బ్రహ్మ. 3. కాశీలోని హరిస్వామి అనే బ్రాహ్మణుడి కూతురు. నిత్యం శివుణ్ని ప్రార్థించేది. సౌందర్యవతి. ఈమె సౌందర్యాన్ని చూసి విద్యాధరుడెత్తుకొని పోయి మలయపర్వ తంలో ఉంచుతాడు. అపుడే విద్యున్మాలి అనే రాక్షసు డీమెను చూసి కామించి విద్యాధరుడితో పోరాడతాడు. ఇద్దరూ మరణిస్తారు. ఈమె విద్యాధరుడినే భర్తగా తలచి సహగమనం చేస్తుంది. వీళ్ళిద్దరూ తర్వాత జన్మలో మలయకేతుడు, కళావతులుగా పుడతారు. - కాశీ. 4. గంధర్వ స్త్రీ.

సుశోభన : అయువనే మండూకరాజు కూతురు. స్త్రీరూపంలో వచ్చి రాజులను మోహపెడుతుండేది. పరీక్షిత్తు కూడా ఈమెకు వశమౌతాడు. తనెప్పుడూ నీటిలోకి రమ్మని అడుగకపోతే వివాహాని కొప్పుకుంటానంటుంది. రాజు అంగీకరిస్తాడు. ఒకసారి పొరపాటున కొలనులోకి రమ్మని ఆహ్వానిస్తాడు. ఈమె కొలనులో అదృశ్యమౌతుంది. రాజు కొలనులో కప్పల్ని చంపుతుంటే అయువు అడ్డుకొని తన కూతుర్ని రాజుకిచ్చి ఆమె కొడుకులు కపటవర్తను లయ్యేట్లు శపిస్తాడు. శలుడు, దలుడు, నలుడు వీరి కొడుకులు. - భార.

సుశ్యామ : అప్సరస్త్రీ. ఋతధ్వజుడి భార్య. వీరి కూతురు వృద్ధ. - బ్రహ్మ.

సుశ్రవ : గాంధారి సోదరి. ధృతరాష్ట్రుడి భార్య. - భార.

సుశ్రవస : 1.విదర్భరాజకుమారి. జయత్సేనుడి భార్య. అవాచీనుడి తల్లి.-భార.

సుశ్రవసుడు : 1. ఋగ్వేదకాలంలోని రాజు. శత్రువులు చుట్టుముట్టినపుడు ఇంద్రుణ్ని ప్రార్థించి ఆపదనుంచి బయటపడతాడు. - ఋగ్వేదం. 2. దేవతల గూఢచారి. కాత్యాయనుడు చేసే తపస్సుగురించి సరస్వతికి చెప్తాడు. ఆమె సారస్వతుడి దగ్గరకు పొమ్మని కాత్యాయనుడికి చెప్తుంది.

సుశ్రుతుడు : 1. శస్త్రచికిత్సలో నిపుణుడు. విశ్వామిత్రుడి కొడుకు. గాధి మనమడు. ఆయుర్వేదానికి చెందిన 'సుశ్రుత సంహిత'ను రచించిం దితడే. - భార. 2. మిథిల రాజుల్లో ఒకరు. జయుడి తండ్రి.

సుషేణుడు : 1. ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. - భార. 2. ధృతరాష్ట్రుడి కొడుకుల్లో

ఒకరు. - భార. 3. పూరువంశపురాజు. అవీక్షిత్తు మనమడు. పరీక్షిత్తు కొడుకు. - భార. 4. జమదగ్ని కొడుకు. - భార. 5. వాలి మామ. - రామా. 6. కర్ణుడి కొడుకు. - భార. 7. భరతవంశపురాజు. - భాగ. 8. రంభను వివాహమాడిన రాజు. చూ. రంభ.

సుసంకకులం : ఉత్తర భారతదేశంలోని పట్టణ ప్రాంతం. అర్జును డొసారి దీన్ని జయిస్తాడు. - భార.

సుసామనుడు : ధనంజయగోత్రంలో జన్మించిన బ్రాహ్మణుడు. ధర్మరాజు చేసిన రాజసూయంలో పాల్గొంటాడు. - భార.

సుస్థల : పురాణ ప్రసిద్ధమైన స్థలం. ఇక్కడ నివసించేవారు సుస్థలులు. - భార.

సుస్వర : గంధర్వస్త్రీ. చూ. ప్రమోహిని.

సుహనుడు : వరుణుడి సభలో ఉండే రాక్షసుడు. - భార.

సుహవి : భరతవంశపురాజు. భుమన్యుడి కొడుకు. తల్లి పుష్కరిణి. - భార.

సుహస్తుడు : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకడు. భీముడిచేతిలో మరణిస్తాడు. - ద్రోణ.

సుహస్త్యుడు : ఋగ్వేదం ప్రస్తావించిన ఋషి. ఘోషుడి కొడుకు. - ఋగ్వేదం.

సుహు : యాదవరాజు. ఉగ్రసేనుడి కొడుకు. - భాగ.

సుహోత : చూ. సుహోత్రుడు.

సుహోత్రుడు : 1. విజయ సహదేవుల కొడుకు. - భార. 2. క్షత్రవృద్ధుడి కొడుకు. కాశ్యుడు, కుశుడు, కృత్స్నమదుడు ఇతడి కొడుకులు. - భాగ. 3. భుమన్యుడి కొడుకు. ఇతడి భార్య సువర్ణ. హస్తినాపురం నిర్మించిన హస్తి ఇతడి కొడుకే. ఇతడి రాజ్యంలో బంగారు చేపలతో వర్షం కురుస్తుండేది. - భార. 4. జమదగ్ని కొడుకు. - బ్రహ్మపురా. 5. భరతుడి కొడుకు సుహోతాదు లితడి కొడుకులు. - అగ్ని. 6. ఒక మహర్షి. - భార. 7. కురువంశపురాజు శిబి మార్గానికి అవరోధం కల్పించి, నారదుడు నచ్చచెప్పడంతో తొలగిపోతాడు. చూ. శిబి. 8. రాక్షసుడు.

సుహ్మ : పురాణ ప్రసిద్ధమైన దేశం. పాండురాజు దీన్ని వశపరచుకుంటాడు. - భార. ఉత్తర భారతదేశంలోని ఒక పర్వత ప్రాంతం దగ్గరి దేశం. అర్జును డీదేశాన్ని జయించాడు. - భార.

సూకరం : ఒక నరకం.

సూకర ముఖం : ఒక నరకం.

సూక్ష్ముడు : దను, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. జయద్రథుడు ఇతడి అంశతో జన్మించినవాడు. - భార.

సూచి : శుద్ధుడి కొడుకు. అనేనసుడి మనమడు. సూచి కొడుకు త్రికల్పవుడు. - భాగ.

సూచి/సూది : శ్రీరాముడు విభీషణుణ్ని లంకకు అధిపతిని చేస్తాడు. ఇతడి పరిపాలనలో లంక బాగా అభివృద్ధి చెందుతుంది. లంకలో బంగారం తప్ప వేరే లోహం ఉండేదికాదు. అందుకని భారతదేశంలో దొరికిన ఒక ఇనప సూదిని అపురూపంగా దాచిపెట్టుకున్నాడు విభీషణుడు. ఒకసారి భారతదేశం నుంచి లంకకు వచ్చిన ఒక బ్రాహ్మణుడికి తాను అపురూపంగా ఉంచుకున్న దాన్ని బహూకరిస్తాడు. అదిచూసి బ్రాహ్మణు డాశ్చర్యపోతాడు.

సూచీవక్త్రుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

సూతుడు : 1. పృథు చక్రవర్తి పితామహ సంబంధమైన యజ్ఞాలు చేస్తుంటే హరి వచ్చి పౌరాణికుడై సూతుడనే పేరుతో ఉన్నాడు. అతడి సంతతి వాళ్ళందరికీ ఈపేరే వచ్చింది. 2. రోమహర్షణుడి కొడుకైన ఉగ్రశ్రవసుడు ఇతడే శౌనకాదులకు సకల పురాణ కథలను తెలిపాడు. - బ్రహ్మ./భాగ. 3. విశ్వామిత్రుడి కొడుకు. - భార.

సూత్రం/వేదసూత్రం : చూ. వేదం.

సూత్రాలు : శుభాశుభ కర్మల గురించి ఏర్పరిచిన విధులు. ఇవి పద్దెనిమిది : బోధాయన, ఆపస్తంబ, సత్యాషాఢ, ద్రాహ్యాయన, అగస్త్యశాకల్య, ఆశ్వలాయన, శాంభవీయ, కాత్యాయన, వైఖానస, శౌనకీయ, భారద్వాజ, అగ్నివైశ్య, జైమినీయ, వాధూల, మాధ్యందిన, కౌండిన్య, కౌషీతక, హిరణ్యకేశి అనేవి.

సూనృత : ధర్ముడి కూతురు. ఉత్తానపాదుడి భార్య. వీరికి ధ్రువుడు, కీర్తిమంతుడు, ఆయుష్మంతుడు, మహాద్యుతి అనే కొడుకులు పుడతారు. – హరి.

సూరసేని : ప్రవీరుడి భార్య. మనస్యుడు వీరి కొడుకు. – భార.

సూరిశర్మ : శివదత్తుడనే బ్రాహ్మణుడి నాలుగో కొడుకు. అడవిలో సమిధ లేరడానికి పోయి పులి ఒక మృగాన్ని చంపడంచూసి భయపడి పరిగెత్తుతూ రాళ్ళమీదపడి మరణిస్తాడు. మరణించేటప్పుడు మృగాన్ని తల్చుకోవడంవల్ల మృగమై పుడతాడు. పులివల్ల చచ్చిన మృగికూడా మృగమై పుడుతుంది. ఇవి దంపతు లౌతాయి. పరశురాముడివల్ల శ్రీకృష్ణ స్తోత్రం విని స్వర్గం చేరుకుంటాయి. – బ్రహ్మ.

సూర్యకేతువు : రాక్షసుడు. దేవలోకాన్ని జయిస్తాడు. ఇంద్రుడు అయోధ్య రాజైన పురంజయుడి సహాయాన్ని కోరతాడు. పురంజయుడు ఇంద్రుడు ఎద్దుగా మారితే దానిమీద కూచొని సూర్యకేతువును సంహరిస్తానంటాడు. ఇంద్రు డంగీకరిస్తాడు. అప్పట్నుంచీ ఈ రాజ వంశం వాళ్ళను కకుస్థులు/కకుత్థ్సులు అని పిలిచేవాళ్ళు. – కంబరామా.

సూర్యగ్రహణం : చూ. చంద్రుడు.

సూర్యతీర్థం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానంచేసి పితరులను ఆరాధిస్తే అగ్నిష్టోమ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. వాళ్ళు సూర్యలోకానికి కూడా వెళ్తారు. – భార.

సూర్యదత్తుడు : విరాటరాజు తమ్ముడు. యుద్ధంలో ద్రోణు డితణ్ని సంహరిస్తాడు. – భార.

సూర్యధ్వజుడు : భారతదేశపురాజు. ద్రౌపది స్వయంవరానికి వస్తాడు. – భార.

సూర్యనేత్ర : గరుడుడి వంశంలో జన్మించిన పక్షి . – భార.

సూర్యభానుడు : కుబేరుడి దౌవారికుడు. ఇతణ్ని తుత్తినియలుగ నరికి రావణుడు లోపలకు ప్రవేశిస్తాడు. – ఉ.రా.

సూర్యమాసుడు : భారతయుద్ధంలో కౌరవుల పక్షాన పోరాడి అభిమన్యుడి చేతిలో మరణించిన యోధుడు. – భార.

సూర్యవంశం : భారతదేశానికి చెందిన ప్రముఖ వంశం. సూర్యుడు కశ్యపుడి కొడుకు. ఇక్ష్వాకు, నాభాగ, ధృష్ట, శర్యాతి, నరిష్యంత, ప్రాంశు, నృగ, దిష్ట, కరూష, పృషధ్రులు సూర్యుడి కొడుకులు. వీళ్ళలో ఇక్ష్వాకు రాజౌతాడు. ఈ ఇక్ష్వాకు వంశపు రాజులనే సూర్యవంశపు రాజులని పిల్చేవాళ్ళు.

సూర్యవర్చసుడు : దేవగంధర్వుడు. కశ్యపుడికి జన్మించాడు. అర్జునుడి జన్మదినోత్సవాలలో పాల్గొంటాడు. – భార.

సూర్యవర్మ : త్రిగర్త దేశాధిపతి. ధర్మజుడి యాగాశ్వాన్ని పట్టవద్దని అర్జునుడు చెప్తున్నా వినక ఇతడూ ఇతడి సోదరులు కేతువర్మ, ధృతవర్మ మొదలైన వారూ పోరి ఓడిపోతారు. – భార.

సూర్యసావర్ణి : ఛాయ, సూర్యుల కొడుకు. ఇతడు మనువు అవుతాడు. నిర్మోహ వారజస్కాదు లితడి కొడుకులు. వీరు రాజులౌతారు. ఇతడి కాలంలో గాలవుడు, దీప్తిమంతుడు, పరశురాముడు, అశ్వత్థామ, కృపుడు, వ్యాసుడు,

రుష్యశృంగుడు సప్తర్షులు. బలి ఇంద్రుడు. - భాగ.

సూర్యశ్రీ : ఒక విశ్వదేవుడు. - భార.

సూర్యసావిత్రుడు : ఒక విశ్వదేవుడు. - భార.

సూర్యాక్షుడు : రాజు. ఇతడు క్రథుడనే రాజు అంశతో జన్మించాడు. - భార.

సూర్యాపీడుడు : కాశ్య, జనమేజయుల కొడుకు.

సూర్యారణ్యుడు : ఇక్ష్వాకు వంశస్థుడు. త్రిధన్వుడి కొడుకు. సత్యవ్రతుడి/త్రిశంకుడి తండ్రి. ఇతణ్ణే త్రయారణ్యుడనీ పిలుస్తారు.

సూర్మి : అనుహ్లాదుడి భార్య. భాష్కలుడు, మహిషుడు ఈమె కొడుకులు. - బ్రహ్మ.

సూర్యుడు : 1. లోకాలకు కాంతినిచ్చే దేవుడు. అదితి కశ్యపుల కొడుకు. అందువల్ల ఆదిత్యుడని పిలుస్తారు. ఇతడి రథం తొమ్మిదివేల యోజనాల పొడవైంది. దీనికి సప్తాశ్వా లుంటాయి. ఇవి వైదిక ఛందస్సులు. మందేహాసులనే రాక్షసు లితడిపై రోజూ దాడి చేస్తారు. విశ్వకర్మ కూతురు సంజ్ఞను వివాహమాడతాడు. మనువు, యమి, యముడు వీరి సంతానం. హనుమంతుడు, యాజ్ఞవల్క్యుడు ఇతడి దగ్గర వేదశాస్త్రాలు నేర్చుకుంటారు. ఇతడూ, వరుణుడూ ఊర్వశిని చూస్తారు. ఇద్దరికీ రేతఃపతన మౌతుంది. అపుడు వశిష్ఠాగస్త్యులు పుడతారు. - ఉ.రా. స్త్రీరూపంలోని ఋక్షవిరజుడిని చూడటంవల్ల సుగ్రీవుడు పుడతాడు. కుంతి, సూర్యులకు కర్ణుడు పుడతాడు. - భార. 2. రాక్షసుడు. కద్రూకశ్యపుల కొడుకు. 3. చూ. ద్వాదశాదిత్యులు.

సృగాల వాసుదేవుడు : కరవీర పట్టణంలో ఉండేవాడు. జరాసంధుడి స్నేహితుడు. జరాసంధుడితో కలిసి శ్రీకృష్ణుణ్ణి ఎదిరించాడు. శ్రీకృష్ణు డితణ్ణి వధిస్తాడు. - హరి.

సృంజయుడు : 1. రాజు. ఇతడి దగ్గరకు పర్వతనారదులు వస్తే వారి పరిచర్యకు తన కూతురు శుచిస్మిత/సుకుమారి/మదయంతిని నియోగిస్తాడు. నారదు డామెను ప్రేమించడంతో అతడికిచ్చి వివాహం చేస్తాడు. ఇతడికి నారదుడి వరంవల్ల సువర్ణష్ఠీవి అనే కొడుకు పుడతాడు. - భార. 2. యయాతి వంశం వాడు. కాలనాథుడి కొడుకు. ఇతడి కొడుకు పురంజయుడు. - భాగ. 3. రాజర్షి. అంబ తల్లికి తండ్రి. పరశురాముడి స్నేహితుడు. - భార.

సృమరం : చిన్న జింక. కశ్యపుడి కూతురు మృగమంద ఋక్షాలకు, సృమరాలకు, చమరులకు జన్మనిస్తుంది. - భార.

సృష్ట్యాధిపత్యం : 1. భూమికి - పృథువు, 2. ఓషధి, యజ్ఞ, వ్రత, నక్షత్రాదులకు - చంద్రుడు, 3. ఉదకానికి - వరుణుడు, 4. ధనానికి - కుబేరుడు, 5. యక్షులకు - కుబేరుడు, 6. ద్వాదశాదిత్యులకు - విష్ణువు, 7. వసువులకు - అగ్ని, 8. ప్రజాపతులకు - దక్షుడు, 9. దేవతలకు - శుక్రుడు, 10. దైత్యదానవులకు - ప్రహ్లాదుడు. 11. పితరులకు - యముడు, 12. పిశాచ, రక్షఃపశు యక్షభేతాళులకు - శివుడు, 13. పర్వతాలకు - హిమవంతుడు, 14. నదులకు - సముద్రుడు, 15. గంధర్వాదులకు - చిత్రరథుడు, 16. సర్పాలకు - వాసుకి, 17. దిగ్గజాలకు - ఐరావతం, 18. గుర్రాలకు - ఉచ్చైశ్రవం, 19. పక్షులకు - గరుత్మంతుడు, 20. మృగాలకు - సింహాలను అధిపతులుగా సృష్ట్యాదిలోనే ఈశ్వరుడు ఏర్పరిచాడు.

సేకం : భారతదేశంలోని ఒక రాజ్యం. తన దక్షిణ దిగ్విజయ యాత్రలో సహదేవుడు దీన్ని జయిస్తాడు. - భార.

సేచకం : ధృతరాష్ట్రుడి వంశంలో జన్మించిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార

సేతుదు : భరతవంశపురాజు. బభ్రువు కొడుకు. అనారబ్దుడి తండ్రి. - భాగ.

సేతువు : శ్రీరాముడు రావణాసురుడితో యుద్ధం చెయ్యడానికి సముద్రానికి కట్టించిన అడ్డకట్ట. ఇక్కడ స్నానం మహాపాతక నివారిణి.

సేదుకుదు : ప్రాచీన భారతదేశంలోని రాజు. కొంతమంది బ్రాహ్మణులు తమ గురుదక్షిణలు సమర్పించుకోడానికి ఇతణ్ని ధనమడుగుతారు. ఇతదు వాళ్ళను వృషాదర్భి దగ్గరకు పొమ్మని చెప్తాదు. - భార.

సేనాచిత్తుదు : భరతవంశపురాజు. విశదుడి కొడుకు. రుచిరాశ్వుడి తండ్రి. - భాగ.

సేనాజిత్తు : 1. రాజు. భారతయుద్ధ సమయంలో పాండవు లితడికి ఆహ్వానం పంపిస్తారు. - భార. 2. రాజు. కొడుకు పోయినందుకు దుఃఖిస్తుంటాదు. చివరకు ఒక బ్రాహ్మణుడి మాటలు విని శాంతిస్తాదు. - భార. 3. రుచిరాశ్వుడి తండ్రి. రాజధర్మాల మీద ఒక గ్రంథం రచిస్తాదు. - భార.

సేనాబిందుదు : 1. దేవప్రస్థానికి రాజు. దిగ్విజయార్థం వచ్చిన అర్జునుణ్ని ఎదిరించి మరణిస్తాదు. - భార. 2. పాండవ పక్షాన పోరి కర్ణుడి చేతిలో మరణించిన రాజు. - భార.

సేనాముఖం : సైన్యంలో ఒక విభాగం. మా. అక్షౌహిణి.

సేనాని/సేనాపతి : 1. ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకదు. భీముడి చేతిలో మరణిస్తాదు. - భార. 2. కుమారస్వామి.

సేనుదు : రుషభుడి కొడుకు. రుషభుడికి పందొమ్మిదిమంది కొడుకులు. - భాగ.

సేయుదు : వేద విస్తారకులైన విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకదు. - భార.

సేశ్వరసాంఖ్యం : భగవంతుణ్ని అంగీకరించిన సాంఖ్యతత్త్వం.

సైంధవారణ్యం : పవిత్రమైన తీర్థయాత్రాస్థలం. - భార.

సైంధవుదు : వృద్ధక్షత్రుడి కొడుకు. ఇతడిపేరు జయద్రథుదు. "ఇత దేమరుపాటుగా ఉన్నప్పుడు ఇతడి తల తెగిపోతుంద"ని ఆకాశవాణి చెప్పడంతో ఇతడి తల నేలపై పడవేసినవారి శిరస్సు మారుముక్కలౌతుందని వృద్ధక్షత్రుదు శపిస్తాదు. భార్య దుస్సల. ద్రౌపది నపహరించబోతే పాండవులు పరాభవిస్తారు. వారిని గెలవడానికి శివుడి గురించి తపస్సు చేస్తాదు. చివరకు అర్జునుడి చేతిలో మరణిస్తాదు. ఇతడి తల వృద్ధక్షత్రుడి మీద పడుతుంది. అతదు తలని నేలమీద పడెయ్యగానే వృద్ధక్షత్రుడి తల నూరుముక్కలౌతుంది. - భార.

సైంహికేయులు : సింహిక కొడుకులు. రాక్షసులు. సింహిక భర్త విప్రచిత్తి. రాహువు వీరి మొదటి కొడుకు. - అగ్ని.

సైరంధ్రి : అజ్ఞాతవాసంలో ద్రౌపది పేరు. - భార.

సోదర్యావానం : ఇంద్రుడి రథం. దీంట్లో ఒకేసారి ఇద్దరు రథికులు కూర్చోవచ్చు. ఇంద్రుదు దీంట్లో కూర్చొని తొంభయితొమ్మిదిమంది రాక్షసుల్ని వధించాదు. ఇంద్రుడి తర్వాత దీన్ని ఉపరిచరవసువు, బృహద్రథుదు, జరాసంధుదు వాడారు. తర్వాత ఇంద్రుడే స్వీకరించాదు. - భార.

సోభకం : శిశుపాలుడి స్నేహితుడైన సాల్వుదు శివుడి గురించి తపస్సుచేసి గరుడ, గంధర్వ రాక్షసాదులకు సాధ్యపడని, ఆకాశంలో తిరిగే, వాహనాన్ని వరంగా పొందాదు. శివుదు దీన్ని నగరరూపంలో నిర్మించమని మయుడికి చెప్తాదు. దానిపేరే సౌభకం. చివరకు శ్రీకృష్ణుదు దీన్ని తన గదతో తుత్తునియలు చేస్తాదు. - భాగ.

సోభంజి : యదువంశంవాదు. సనాజిత్తు పేరు.

సోమ : దేవకన్య. అర్జునుడి జన్మదినోత్సవాలలో నృత్యం చేస్తుంది. - భార.

సోమకీర్తి : ధృతరాష్ట్రుడి వందమంది కొడుకుల్లో ఒకరు. - భార.

సోమకుడు : 1. రాజర్షి. భార్యలు వందమంది. కొడుకు ఒక్కడు. ఒకసారి కొడుక్కి చీమకుట్టి ఏడుస్తుంటే తల్లులందరూ వచ్చి ఏడుస్తుంటారు. ఇతడు మంత్రులను ఇంకా కొడుకులు కలిగే ఉపాయం చెప్పమంటాడు. అతడి కొడుకును యజ్ఞపశువును చేస్తే కొడుకులు పుడతారని ఋత్విజుడు చెప్తాడు. రాజలాగే చేసి వందమంది కొడుకుల్ని కంటాడు. - భార. 2. పాంచాల రాజు. సహదేవుడి కొడుకు.

సోమగిరి : పర్వతం. ప్రాతస్సాయం సంధ్యల్లో స్మరించదగింది. - భార.

సోమతీర్థం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడి స్నానం విశేషఫలితాన్ని ఇస్తుంది. - భార. ఇక్కడ స్నానం చేస్తే చంద్రలోకానికి వెళ్తారు. చూ. ప్రభాసతీర్థం.

సోమద : ఊర్మిళ అనే గంధర్వస్త్రీ కూతురు. చూళి అనే మునికి పరిచర్యలు చేస్తుండేది. వీరికి బ్రహ్మదత్తుడు పుడతాడు. - రామా.

సోమదత్తుడు : 1. బాహ్లికుడి కొడుకు. భూరిశ్రవుడి తండ్రి. దేవకి స్వయంవరానికి శిని వెళ్ళి వసుదేవుడి కామె నిచ్చి వివాహం చెయ్యడానికి ఆమెను తీసుకొని వస్తుంటే ఇతడడ్డుపడతాడు. ఓడిపోతాడు. ఇతడి కొడుకు భూరిశ్రవుడు. - భార. 2. కృశాశ్వుడి కొడుకు. ఇతడి కొడుకు కకుత్స్థుడు. - రామా. సుమతి, సోమదత్తుడు అశ్వమేధం చేసి పుణ్యం పొందుతారు. - భాగ.

సోమధేయం : ఒక దేశం. భీము డీదేశ ప్రజల్ని జయిస్తాడు. - భార.

సోమపదం : పుణ్యస్థలం. ఇక్కడి మాహేశ్వరపాదంలో స్నానం చేస్తే అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుంది. - భార.

సోమపుడు : 1. సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార. 2. విశ్వదేవుడు. - భార.

సోమపుడు/సోమలుడు : సప్త పితరుల్లో ఒకరు. బ్రహ్మలోకంలో నివసిస్తుంటారు. భార.

సోమరసం : వేదకాలానికి చెందిన మత్తుపదార్థం. చాలా పవిత్రమైనదిగా భావించేవారు.

సోమవతీ సోమవంతులు : సారస్వతుడి సోమవంతుడూ, వరమిత్రుడనే బ్రాహ్మణుడి కొడుకు సుమేధుడూ కలిసి చదువుకున్నారు. అన్ని శాస్త్రాలు అభ్యసించారు. వీళ్ళను వీరి తండ్రులు విదర్భరాజు దగ్గరకు వెళ్ళి ధనం తెచ్చుకొమ్మంటారు. రాజు నిషధ దేశపురాణి సీమంతిని దగ్గరకు దంపతుల వేషంలో వెళ్ళి ధనం తెచ్చుకోమంటాడు. సోమవంతుడు స్త్రీవేషం వేసుకొని రాణి దగ్గరకు వెళ్తాడు. తర్వాత నిజంగా స్త్రీగానే మారతాడు. సుమేధుడితో సోమవంతుడు కలసి బ్రహ్మచర్యవ్రతం చేస్తున్న బాలకుడని జ్ఞాపకం చేశారు. సోమవంతుడు స్త్రీయై సోమవతి అనేపేరుతో ఉండటంకూడా తెలియజేశారు. వాళ్ళట్లానే ఇళ్ళకెళ్తారు. సారస్వతుడు రాజు దగ్గరకెళ్ళి విషయం చెప్తాడు. అతడు పార్వతీ పరమేశ్వరుల్ని ప్రార్థిస్తాడు. పార్వతి ప్రత్యక్షమై సోమవంతుడు మళ్ళీ పురుషుడుగా మారడం సాధ్యం కాదని, కానీ వీరికి యోగ్యుడైన కొడుకు పుడతాడని చెప్తుంది. - బ్రహ్మ.

సోమవర్చస్సు : విశ్వదేవుడు. - భార.

సోమశర్ముడు : 1. అశోకవంశంలోనివాడైన శాలిశూకుడి కొడుకు. ఇతడి కొడుకు శతధన్వుడు. - భాగ. 2. ఒక బ్రాహ్మణుడు. 3. శివశర్మ అనే బ్రాహ్మణుడి కొడుకు. చూ. శివశర్మ.

సోమశ్రవం : పుణ్యతీర్థం. పాంచాలదేశం దగ్గరుంది. అర్జునుడు అంగారపర్ణుణ్ణి ఓడించిందిక్కడే.

సోమశ్రవసువు : శ్రుతశ్రవసుడి కొడుకు. జనమేజయుడి పురోహితుడు. - భార.

సోమసంస్థలు : శ్రౌతాగ్నిలో వేల్చే యజ్ఞ భేదాలు. ఇవి అగ్నిష్టోమ, అత్యగ్నిష్టోమ, ఉక్థ్యమ, షోడశి, అతిరాత్ర, అప్తోర్యామ, వాజపేయాలని ఏడు రకాలు.

సోమాశ్రమం : పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారిని ఎదుటివారు స్తుతిస్తుంటారు. - భార.

సోముడు : మనస్వినీ ప్రజాపతుల కొడుకు. ఇతడి భార్య మనోహర. వర్చస్సు, శిశిరుడు, ప్రాణుడు, రమణుడు, ఇతడి కొడుకులు. ప్రథ ఇతడి కూతురు. ఇత డష్టవసువులలో ఒకడు. - భార./మత్స్య.

సోమాశ్రయాయణం : గంగాతీరానున్న పుణ్య స్థలం. పాండవు లోసారి దీన్ని దర్శించారు. చిత్రరథుడు కన్యలతో జలకేళి కొనసాగించిం దిక్కడే. - భార.

సౌగంధికం : 1. మంచి పరిమళం కలిగిన ఒక పుష్పం. ద్రౌపది దీన్ని కోరడంతో భీముడు తేవడానికి వెళ్లాడు. ఈ పుష్పాలున్న వనాన్ని యక్షులు కాపలా కాస్తుంటారు. వాళ్లతో పోట్లాడి భీముడు దీన్ని తెచ్చిస్తాడు. - భార. 2. కుబేరుడి పుష్పోద్యాన వనం. - భార.

సౌగంధికవనం : పుణ్యస్థలం. బ్రహ్మ, మునులు, సిద్ధులు, చారణులు, గంధర్వులు, కిన్నరులు, మహానాగులు మొదలైన వాళ్ళిక్కడ నివసిస్తారు. దీన్ని దర్శిస్తేనే పాపాలన్నీ పోతాయి. - భార.

సౌండికసులు : ఒక కులం. మౌలికంగా వీళ్ళు క్షత్రియులు. బ్రాహ్మణుల శాపంవల్ల శూద్రు లయ్యారు. - భార.

సౌదాసుడు : ఇక్ష్వాకువంశపురాజు. ఇతన్నే కల్మాషపాదుడనీ అంటారు. చూ. కల్మాషపా దుడు.

సౌధృతేయుడు : సుధృతి కొడుకు. ఇతడి కొడుకు కేవలుడు. - భాగ.

సౌనంద : చూ. ముదావతి.

సౌబలుడు : ఉపరిచర వసువు కొడుకు. - భార.

సౌభద్రం : నారీతీర్థాల్లో ఒకటి. చూ. నారీతీర్థాలు.

సౌభపతి : సాళ్వరాజు. సౌభ అనే విమానం ఉండటంవల్ల సౌభపతి అనే పేరొచ్చింది.

సౌభరం : ఒక అగ్ని. వర్చస్సు నుంచి జన్మించింది. - భార.

సౌభరి : 1.రుషి. కాళిందీనది ఒడ్డున కూర్చొని తపస్సు చేశాడు. చూ. గరుడుడు. 2.దేవమిత్రుడి శిష్యుడు. రుగ్వేదశాఖను ఉపదేశం పొందాడు. ఇతడి కొడుకు శాకల్యుడు. - భాగ. 3.ముని. మాంధాతను నీ కూతుళ్ళనిచ్చి వివాహం చెయ్యమంటాడు. రాజు తనకూతుళ్ళు ఒప్పుకోరని చెప్తాడు. కానీ ఇతడు తపశ్శక్తివల్ల సుందరాకారుడై వాళ్ళందర్నీ వరిస్తాడు. చివరకు వైరాగ్యంతో తపస్సు కెళ్తాడు.- విష్ణు.

సౌభాగ్యగౌరి : పార్వతీదేవి ప్రత్యేకాకృతి. - అగ్ని.

సౌభాగ్యసుందరి : నారదుడి స్త్రీరూపం. చూ. తాళధ్వజుడు.

సౌమదత్తి : సోమదత్తుడి కొడుకు. ఇతడి పేరు భూరిశ్రవసుడు. చూ. భూరిశ్రవసుడు.

సౌమనసం : 1.అష్టదిగ్గజాల్లో ఒకటి. చూ. అష్టదిగ్గజాలు. 2.ఒక శిఖరాగ్రం. విష్ణువు వామనావతారంలో తన మొదటి అడుగు పెట్టిం దిక్కడే. - వా.రామా.

సౌమిని : బ్రాహ్మణస్త్రీ. భర్త మరణించిన తర్వాత జారిణిగా మారి గోమాంసాన్ని కూడా భక్షిస్తుంది. తర్వాతి జన్మలో చండాలకన్యగా జన్మిస్తుంది. శివరాత్రి తీర్థవాసులను ముష్టి అడుగుతుంది. ఒకడు దండ ఇస్తాడు. అది తినడానికి పనికిరాదని విసిరికొడుతుంది. అది శివలింగంపై పడుతుంది. ఈమెకు పుణ్యలోకం వస్తుంది.-శివ.

సాంభకం : సాళ్వుడి విమానం. శివాజ్ఞతో మయుడు నిర్మించి సాళ్వుడి కిస్తాడు. చూ. సాళ్వుడు.

సామ్యం : ఒక ఉపపురాణం.

సామ్యాక్ష ద్వీపం : పురాణ ప్రసిద్ధమైన ద్వీపం. - భార.

సారభి : గోవు. సురభి కూతురు. షడ్రుచుల సారమైన అమృతాన్ని అధికంగా తాగి బ్రహ్మ వాంతి చేసుకుంటాడు. అప్పు డతడి ముఖం నుంచి సౌరభి ఉద్భవించింది. ఇది ఫేనపులనే మునుల్ని రక్షిస్తుంటుంది. - భార.

సౌరభేయి : ఒక అప్సరస. వంద, సమీచి, బుద్బుద, లతలు ఈమె చెలికత్తెలు.

సౌరం : ఒక ఉపపురాణం.

సౌరాష్ట్రం : ఒక దేశం. ఇప్పటి సూరత్ చుట్టూ ఉన్న దేశం. దీన్ని సురాష్ట్రమనీ అంటారు.

సౌవర్ణ : ప్రాచీన బర్హి భార్య. ప్రచేతసుల తల్లి. - విష్ణు.

సౌవీరం : సింధునది దగ్గరున్న దేశం. ఈ దేశపు రాజు అర్జునుడి చేతిలో మరణిస్తాడు. - భార.

సౌవీరి : ప్రవీరుడి కొడుకు మనస్యుడి భార్య. - భార.

సౌహృదం : పురాణ ప్రసిద్ధమైన దక్షిణ భారత రాజ్యం. - భార.

సౌహ్నం : ఒక పట్టణం. బలి కొడుకు సుహ్నుడు నిర్మించాడు.

స్కందగ్రహం : దుష్టగ్రహం. మగపిల్లల్ని పద హారేళ్ళు వచ్చేవరకు బాధిస్తుంటుంది. దీన్నే మాతృకాగ్రహం, పురుషగ్రహం అని అంటారు.

స్కందాపస్మారుడు : సుబ్రహ్మణ్యుడి శరీరం నుంచి వచ్చిన రాక్షసుడు. గర్భంలోని శిశువులను బాధిస్తుంటాడు. - భార.

స్కందుడు : సుబ్రహ్మణ్యుడు. కార్తికేయుడనీ పిలుస్తారు. చూ. సుబ్రహ్మణ్యుడు.

స్కంధ : ధృతరాష్ట్రుడి వంశంలోని సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

స్కంధాక్షుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

స్కాందం : 1. ఒక పురాణం. శివమాహాత్మ్య ధర్మాదిబోధకం. 2. ఉపపురాణాల్లో ఒకటి.

స్తనకుండం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారికి వాజపేయ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. - భార.

స్తనపోషికం : దక్షిణ భారతదేశంలోని రాజ్యం. - భార.

స్తనవాల : దక్షిణ భారతదేశంలోని పుణ్యస్థలం. - భార.

స్తంబమిత్ర : ఒక పక్షి. జరిత, మందపాలులు తల్లిదండ్రులు.

స్తంభుడు : స్వారోచిష మన్వంతరంలోని సప్త ర్షుల్లో ఒకడు. ఊర్జ, స్తంభ, ప్రాణ, వాత, వృషభ, నిరయ, పరీపానులు స్వారోచిష మన్వంతరంలో సప్తర్షులు.

స్తుభుడు : భామడనే అగ్ని కొడుకు. - భార.

స్త్రీరాజ్యం : భారతదేశంలోని రాజ్యం. ఈదేశపురాజు ధర్మరాజు నిర్వహించిన రాజ సూయయాగంలో పాల్గొంటాడు. - భార.

స్త్రీలు - రహస్యం : అలంకారం 1. కర్ణుడి జన్మరహస్యం చెప్పనందుకు ధర్మరాజు కుంతిపై కోపించి స్త్రీలు రహస్యాన్ని దాచలేరని శపిస్తాడు. - భార. 2. ప్రద్వేషిణి దీర్ఘత ముణ్ని వివాహమాడి గౌతమాదులను కంటుంది. ఐనా అసంతృప్తిని ప్రకటిస్తూనే ఉంటుంది. దీర్ఘతముడు కారణ మడిగితే భర్త భార్యను పోషించాలి; కానీ నేనే నిన్ను పోషిస్తున్నాను. ఇక నావల్లకాదు. ఎక్కడికన్నా వెళ్ళమం టుంది. దీర్ఘతముడు కోపించి పతిహీనలయిన

స్త్రీలు అతిధనవంతులైనా అనలంకృతులు, మాంగల్యరహితు లయ్యేట్లు శపిస్తారు. - భార.

స్థండిలేయుడు : రౌద్రాశ్వుడి కొడుకు. తల్లి మిశ్రకేశి. ఇతడు గొప్ప విలుకాడు. - భార.

స్థవిష్ట : శర్యాతి భార్య. - బ్రహ్మ.

స్థాణుడు : 1. బ్రహ్మ కొడుకు. శివుడు. ఏకాదశ రుద్రులు స్థాణుడి నుంచే పుట్టారు. - భార. 2. ఏకాదశరుద్రులలో ఒకడు. - భార. 3. రుషి. ఇంద్రసభలో ఉంటాడు. - భార.

స్థాణుతీర్థం/స్థాణువటం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. స్నానం చేసి ఇక్కడొరాత్రి గడిపితే రుద్రలోకం చేరుకుంటారు. - భార.

స్థాణుస్థానం : పుణ్యస్థలం. సరస్వతీ నదితీరాన ఉంది. వశిష్ఠు డిక్కడ ఆశ్రమాన్ని నిర్మించాడు. స్థాణుడిక్కడ తపస్సు చేసినప్పటినుంచి ఇది పవిత్రమైంది. దేవతలు సుబ్రహ్మణ్యుణ్ని సైన్యాధిపతిగా నియమించిం దిక్కడే. - భార.

స్థిరుడు : మేరువు సుబ్రహ్మణ్యుడి కిచ్చిన ఇద్దరు అనుచరుల్లో ఒకడు. ఇంకొకడు అతిస్థిరుడు. - భార.

స్థుణాకర్ణుడు : యక్షుడు. శిఖండికి పుంస్త్వాన్నిచ్చిందితడే. చూ. అంబ.

స్థూణకర్ణుడు : ధర్మరాజు సభలోని రుషి. - భార.

స్థూణుడు : విశ్వామిత్రుడి కొడుకుల్లో ఒకడు. - భార.

స్థూలకర్ణుడు : యక్షుడు. ఇతడి అరణ్యానికి శిఖండి వచ్చి ప్రాయోపవేశం చేయబోతుంటే ఇతడు జాలిపడి కారణ మడుగుతాడు. శిఖండి తాను స్త్రీ అవడం, తాను పురుషుడని చెప్పి తనకో కన్యనిచ్చి పెళ్ళి చెయ్యడం నమ్మి దుఃఖిస్తాడు. స్థూలకర్ణుడు శిఖండికి సహాయం చెయ్యడానికి తన పుంస్త్వాన్ని శిఖండికిచ్చి అతడి స్త్రీత్వం తాను తీసుకుంటాడు. శిఖండి పదిరోజుల్లో వచ్చి అతడి పుంస్త్వం తిరిగి ఇస్తానని వెళ్తుంది. ఈ లోపలే ఆ అరణ్యానికి కుబేరుడు వచ్చి తన దర్శనం చేసుకోని స్థూలకర్ణుడిపై కోపించి శిఖండి జీవించి ఉన్నంతకాలం స్థూలకర్ణుడికి స్త్రీత్వమే ఉండేట్లు శపిస్తాడు. శిఖండి తిరిగి వచ్చినా నీ తప్పేమీలేదని చెప్పి స్థూలకర్ణుడు శిఖండిని వెనక్కు పంపిస్తాడు. - భార.

స్థూలకేశుడు : ముని. విశ్వావసుడనే గంధర్వుడికి, మేనకకు పుట్టిన ప్రమద్వర ఇతడి ఆశ్రమంలోనే పెరిగింది. - భార.

స్థూలవాలుక : పురాణ ప్రసిద్ధమైన నది. భార.

స్థూలశిరుడు : 1. అశ్వశిరుడి కొడుకు. వరా. 2. ఒక రాక్షసుడు.

స్థూలాక్షుడు : 1. రాక్షసుడు. రామలక్ష్మణులు పంచవటిలో నివసిస్తున్నప్పుడు వారితో పోరాడిన రాక్షసుల్లో ఒకడు. - వా.రామా. 2. రుషి. భీముడు అంపశయ్యమీద ఉన్నప్పుడు అతణ్ని దర్శించిన వారిలో ఇతడూ ఉన్నాడు. - భార.

స్నుష : జ్యామఘుడి కోడలు. విదర్భుడి భార్య.

స్మరదూతి : జలంధరుడి భార్య వృంద చెలికత్తె. - పద్మ.

స్మార్తం : శ్రౌత సాహిత్యం తర్వాత వచ్చిన హిందూమత సాహిత్యం. స్మార్తం అన్న పదానికి స్మృతి (జ్ఞాపకశక్తి) మీద ఆధారపడింది అనే అర్థం ఉంది.

స్మృతి : స్మృతి దేవత. ఈమె సుబ్రహ్మణ్యుడి సైన్యం ముందు నడిచింది. భర్త అంగిరసుడు. సినీవాలి, కుహు, రాక, అనుమతులు వీరి కూతుళ్ళు. - విష్ణు.

స్మృతులు : ధర్మశాస్త్రాలు. వేదార్థ ప్రతిపాదక గ్రంథాలు. మనుస్మృతి ప్రసిద్ధి చెందింది. కలియుగ విహితధర్మాలు పరాశ

రస్మృతిలో ఉన్నాయి. మొత్తం స్మృతులు 18; 1.మను, 2.బృహస్పతి, 3.దక్ష, 4.గౌతమ, 5.యమ, 6.అంగీరస, 7.యాజ్ఞవల్క్య, 8.ప్రచేత, 9.శాతాతప, 10.పరాశర, 11.సంవర్త, 12.ఔశన, 13.శంఖ, 14.లిఖిత, 15.ఆత్రేయ, 16.విష్ణు, 17.ఆపస్తంబ, 18.హారీత స్మృతులు. ఉపస్మృతులు పద్దెనిమిది; కణ్వ, కపిల, లోహిత, దేవల, కాత్యాయన, లోకాక్షి, బుధ, శాతాతప, అత్రి, ప్రచేత, దక్ష, విష్ణు, వృద్ధవిష్ణు, వృద్ధమను, ధౌమ్య, నారద, పౌలస్త్య, ఉత్తరాంగిస స్మృతులు.

స్యందిక : కోసలదేశంలోని నది. పురాణ ప్రసిద్ధమైనది. శ్రీరాముడు వనవాసం చెయ్యబోతూ దీన్ని దాటుతాడు. – వా.రామా.

స్యూమరశ్మి : ఋషి. ఒక గోవులో ప్రవేశించి కర్మ, మోక్షం మొదలైన వాటిగురించి కపిలుడితో వాదానికి దిగుతాడు. తర్వాత అతడికి శిష్యుడౌతాడు. – భార.

స్రక్షం : భారతదేశంలోని పురాణప్రసిద్ధమైన ఒక ప్రాంతం. – భార.

స్రజుడు : విశ్వదేవుడు. – భార.

స్వనయుడు : భావయవ్యుడి కొడుకు. ఇతడి కూతుర్ని కక్షీవానుడు వివాహమాడతాడు. చూ. కక్షీవానుడు.

స్వభోజనం : ఒక నరకం.

స్వయంజాతుడు : మానవుడికి తన సొంత భార్యవల్ల పుట్టిన వాణ్ణి స్వయంజాతుడంటారు. – భార.

స్వయంప్రభ : 1. మేరుసావర్ణి కూతురు. హేమ చెలికత్తె. వీళ్ళిద్దరూ మయుడు నిర్మించిన ఋక్షబిలంలో ఉండేవారు. సీతను వెదుకుతున్న వానరులు ఈ బిలంలో పడితే ఈమె వారిని బయటకు తీసుకొనివస్తుంది. – రామా. 2. మయాసురుడి కూతురు. రంభ చెలికత్తె. – కథాసరి.

స్వయంభువు : ఆచార్యుడు. శ్రాద్ధాన్ని మొదటిసారిగా గౌరవించాడు. – భార.

స్వయంవరం : రాకుమార్తెలు తమంతటతామే వరుణ్ణి ఎన్నుకొనే క్షత్రియ విధానం. ఇవి మూడు రకాలు. ఇచ్ఛా స్వయంవరం, సవ్యవస్థా స్వయంవరం, శౌర్యశుల్క స్వయంవరం. – దే.భా.

స్వరవేది : దేవకన్య.

స్వరాష్ట్రం : పురాణప్రసిద్ధమైన రాజ్యం. – భార.

స్వరూపుడు : రాక్షసుడు. వరుణుడి సభలో ఉండి అతణ్ణి ఆరాధిస్తుంటాడు. – భార.

స్వరోచి : వరూధునికి, ప్రవరాఖ్యుడి రూపంలో వచ్చిన గంధర్వుడి వల్ల పుట్టిన కొడుకు. అటవికుల రాజు. మనోరమ అనే కన్యను రాక్షసుడి రూపంలో ఉన్న ఆమె తండ్రి నుంచి కాపాడతాడు. విభావసి, కళావతుల బాధలు పోగొట్టి వారిని వివాహమాడతాడు. ఇతడివల్ల మనోరమకు విజయుడు, విభావసికి మేరునందనుడు, కళావతికి విభావసుడు పుడతారు. వనదేవతవల్ల స్వారోచిషమనువు పుడతాడు. – మార్క.

స్వర్గతీర్థం : పుణ్యస్థలం. నైమిశారణ్యంలో ఉంది. ఇక్కడో నెల ఉండి, పితరులను సేవించిన వారికి పురుషమేధ యజ్ఞం చేసిన ఫలితం వస్తుంది. – భార.

స్వర్గద్వారం : కురుక్షేత్రంలోని పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారికి స్వర్గం లభిస్తుంది. – భార.

స్వర్గమార్గతీర్థం : పుణ్యస్థలం. ఇక్కడ స్నానం చేసినవారు బ్రహ్మలోకానికి వెళ్తారు. – భార.

స్వర్ణ : దేవకన్య. స్వర్ణకు క్రౌంచుడి ఆశీస్సులవల్ల వృంద జన్మిస్తుంది. – పద్మ.

స్వర్ణగ్రీవుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. – భార.

స్వర్ణబిందుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

స్వర్ణముఖి : శ్రీకాళహస్తి దగ్గరున్న ఒక నది. దక్షిణాన నది లేకపోవడంతో అగస్త్యుడు నదికోసం తపస్సు చేస్తాడు. శివు డాకాశగంగను కొంత ఇస్తాడు. అదే స్వర్ణముఖీనది అవుతుంది. - శ్రీకాళ.

స్వర్ణరోముడు : సూర్యవంశపురాజు. మహా రోముడి కొడుకు. హ్రస్వరోముడి తండ్రి. - భాగ.

స్వర్భానవి : స్వర్భాను కూతురు. ఆయువు భార్య. నహుషుడు, గయుడు, అనేనసుడు, వృద్ధశర్మ ఈమె కొడుకులు. - భార.

స్వర్భానుడు : 1. దను, కశ్యపుల కొడుకు. రాక్షసుడు. కంసుడి తండ్రి ఉగ్రసేనుడే ఇలా జన్మించాడు. - భార. 2. సత్యభామ, శ్రీకృష్ణుల కొడుకు. - భాగ.

స్వవత్కుడు/శ్వఫల్కుడు : అక్రూరుడి తండ్రి. చూ. శ్వఫల్కుడు.

స్వాశ్వుడు : ఋగ్వేదం ప్రస్తుతించిన రాజు. సూర్యుడే ఇతడి కొడుకుగా పుడతాడు. - ఋగ్వేదం.

స్వస్తికం : గిరివ్రజంలో నివసించే సర్పం. ఇది వరుణుడి సభలో నివసించేది. - భార.

స్వస్తికుడు : సుబ్రహ్మణ్యుడి యోధుడు. - భార.

స్వస్తిమతి : సుబ్రహ్మణ్యుడి అనుచరుడు. - భార.

స్వస్తిరూప తీర్థం : కురుక్షేత్రంలోని ప్రాచీన పుణ్యస్థలం. దీన్ని దర్శించిన వారికి సహస్రగోదాన ఫలితం వస్తుంది. - భార.

స్వస్త్యాత్రేయుడు : ఋషి. దక్షిణభారతదేశ నివాసి. - భార.

స్వాతి : చాక్షుష మనువు మనమడు. తండ్రి ఊరువు. తల్లి ఆగ్నేయి. అంగ, సుమనస, క్రతు, అంగిరస, గయులు ఇతడి సోదరులు. - అగ్ని.

స్వాయంభువు : బ్రహ్మ కొడుకు. ఇతడే మొదటి మనువు. ఇతడి భార్య శతరూప/అనంతి. కొడుకులు ప్రియవ్రత, ఉత్తానపాదులు. సూతి/ఆకూతి, ప్రసూతి, దేవహూతులు కూతుళ్లు. - మత్స్య./మార్క. ఇతడి కాలంలో ఇంద్రుడు రోచనుడు. - భాగ. విష్ణుమూర్తి యజ్ఞుడు, కపిలుడు అనేవాళ్ళుగా అవతరించి ధర్మజ్ఞానబోధ చేశాడు. - భాగ.

స్వారోచిష మనువు : వనదేవతకు, స్వరోచికి పుట్టినవాడు. విష్ణుమూర్తి గురించి తపస్సు చేస్తాడు. రెండో మనువు అయ్యేట్లు వరం పొందుతాడు. ఇతడి కాలంలో విపశ్చితు డింద్రుడు. - మార్క./భాగ.

స్వాహా : 1. దక్షుడి కూతురు. అగ్ని భార్య. అగ్ని ఋషిపత్నులను మోహించడం చూసి వారి రూపంలో వచ్చి అతణ్ని సుఖపెడుతుంది కానీ అరుంధతి రూపంలో రాలేకపోతుంది మునిపత్నుల రూపంలో వెళ్ళడంవల్ల వారికి చెడ్డపేరు వస్తుంది. మునులు వారిని విడిచిపెడతారు. అప్పుడీమె మునుల దగ్గరకు పోయి నిజం చెబుతుంది. అగ్ని వామపార్శ్వం నుంచి పుట్టిన కన్య. - భార. అగ్నికి పత్ని అవుతుంది. - బ్ర.వై. 2. అగ్నివంశంలోని రసుని కూతురు. - భార. 3. బృహస్పతి కూతురు. కొడుకు కాముడు. - భార.

స్వాహాదేవి : అగ్నిదేవుడి భార్య. బ్రాహ్మణులు అర్పించే హవిస్సులు అగ్ని జీర్ణం చేసుకొని దేవతల కందించలేకపోవడంతో బ్రహ్మ మూల ప్రకృతిని ప్రార్థించి అగ్ని భార్యగా చేస్తాడు. ఆమే స్వాహాదేవి. పావక, పవమాన, శుచులు వీరి కొడుకులు. - విష్ణు./దే.భా.

స్విష్టకృత్తు : 1. అగ్నిపేరు. ఇతడు బృహస్పతి ఆరో కొడుకు. - భార. 2. విశ్వపతి అనే అగ్ని పేరు. ఇతడు మనువు రెండో కొడుకు

మనువు రెండో కూతురు రోహిణిని కూడా ఈ పేరుతో పిలుస్తారు. అగ్నిలో అర్పించే జంతువుల కొవ్వు పదార్థాల్ని స్వీకరించే దితడే. - భార.

స్వేదజుడు : రాక్షసుడు. చూ.- రక్తజుడు.



హతహవ్యుడు : ధరుడి కొడుకు. ద్రవిళుడి సోదరుడు. - భాగ

హనుమంతుడు :పూర్వం 'మానగర్వ' అనే గంధర్వకన్య ఐన అంజన కొడుకు. అందువల్ల ఆంజనేయు డని పిలుస్తారు. ఆమె కేసరి భార్య. కేసరి సలహా ప్రకారం అంజన వాయుదేవుణ్ణి పూజిస్తుంది. వాయు విచ్చిన శివుడి రేతస్సువల్ల ఈమెకు ఆంజనేయుడు పుడతాడు. సూర్యు డితడి గురువు. హనుమంతుడు సుగ్రీవుడి మంత్రి. రామలక్ష్మణులకు, సుగ్రీవుడికి స్నేహం కుదురుస్తాడు. లంకలో సీతను గుర్తుపడతాడు. అక్కడ జంబుమాలి, అక్షయకుమారుడు మొదలైనవారిని సంహరిస్తాడు. రామరావణయుద్ధంలో రాముడికి వాహన మౌతాడు. సంజీవని ఉన్న ద్రోణ పర్వతం తెచ్చి లక్ష్మణుణ్ణి బతికిస్తాడు.-రామా.

హన్యమానం : దక్షిణభారతదేశంలోని పవిత్ర స్థలం. - భార.

హంస : మేరువుకు ఉత్తరాన ఉండే కొండ.

హంసకాయుడు : జన్మతః క్షత్రియుడైన ఇతడు ధర్మరాజు రాజసూయయాగానికి వస్తాడు. -భార.

హంసకూటం : 1. హస్తినాపురానికీ, శతశృంగ పర్వతానికీ మధ్యనున్న పర్వతం. శతశృంగానికి వెళ్తూ పాండు మహారాజు దీన్ని దాటుతాడు. శ్రీకృష్ణు డోసారి ఈ పర్వత శిఖరాల్లో ఒక దాన్ని ద్వారకలో స్థాపిస్తాడు. - భార. 2. ఒక కొలను.

హంసగీత : హంసరూపధరు డైన బ్రహ్మ సాధ్యులకు ఉపదేశించిన ధర్మప్రకారాన్ని తెలిపే గ్రంథం.

హంసచూడుడు : కుబేరుడి సభలో ఉంటూ అతణ్ణి ఆరాధించే యక్షుడు. - భార.

హంసజుడు : సుబ్రహ్మణ్యస్వామి దగ్గరుండే యోధుడు. - భార.

హంసధ్వజుడు : 1. రాజు. ధర్మజుడి యాగాశ్వాన్ని పట్టాడు. అర్జునుడు యుద్ధానికివస్తే తన కొడుకు సుధన్వుణ్ణి కూడా రమ్మంటాడు. ఇత డాలస్యంగా రావడంతో కాగుతున్న నూనెలో వేయమంటాడు. కానీ విష్ణుభక్తివల్ల సుధన్వుడి కేమీ కాదు. హంసధ్వజు డితణ్ణి సైన్యాధిపతిని చేస్తాడు. - జైభా. 2. వృషధ్వజుడి కొడుకు. ధర్మధ్వజుడు, కృశధ్వజుడు ఇతడి కొడుకులు. - బ్ర.వై.

హంసప్రపతన తీర్థం : గంగానది తీరంలో ప్రయాగ దగ్గరున్న పుణ్యస్థలం. - భార.

హంసవక్త్రుడు : సుబ్రహ్మణ్యస్వామి వైపున ఉండి రాక్షసులను ఓడించిన యోధుడు. - భార.

హంసి : భగీరథుడి కూతురు. కౌత్సుడి భార్య. - భార.

హంసిక : సురభి కూతురు. - భార.

హంసుడు : 1. సాళ్వరాజు బ్రహ్మదత్తుడి కొడుకు. డిభకుడి సోదరుడు. జరాసంధుడికి వీళ్ళిద్దరూ స్నేహితులు. శివుడి గురించి తపస్సు చేసి ఇంద్రుడి వల్లకూడా పరాజయం పొందకుండా ఉండేట్లు వరంపొందారు. శ్రీకృష్ణుడు వీళ్ళను ఉపాయంతో గెలవాలని తలచి ఒకరు మరణించిన ట్లింకొకరికి తెలియజేస్తాడు. చివరకు వాళ్ళు ఎవరికి వారే స్వయంగా మరణిస్తారు. - ఉ.హ./భార. 2. గంధర్వరాజు. అరిష్టాపుత్రుడు. ఇతడే ధృతరాష్ట్రుడుగా పుడతాడు. - భార.

హయగ్రీవుడు/హయశిరసుడు : 1. విష్ణు

మూర్తి. లక్ష్మీ శాపంవల్ల ఒకసారి విష్ణుమూర్తి తల తెగిపడుతుంది. దేవతలు హయం (గుర్రం) తలతెచ్చి ఈ మొండేనికి అతికిస్తారు. ఇతడు హయగ్రీవుడనే రాక్షసుణ్ని సంహరిస్తారు. - దే.భా. 2. రాక్షసుడు. దేవిని ప్రార్థించి 'హయగ్రీవు'డనే వాడి వల్లే మరణం వచ్చేట్లు వరం పొందుతాడు. ఇతణ్ని సంహరించడంకోసం విష్ణువు హయగ్రీవు డయ్యాడు. - దే.భా. 3. రాక్షసుడు. నరకాసురుడి సేవకుడు. శ్రీకృష్ణుడి చేతిలో మరణిస్తాడు. - భార. 4. విదేహ వంశపురాజు. - భార. 5. రాజర్షి. ఎంతటి వీరులకైనా బలగం ఉండాలనే నీతిని ధర్మరాజుకు బోధిస్తూ వ్యాసు డితడి కథ చెప్తాడు. - భార.

హయజ్ఞానం : అశ్వనిరోధక శాస్త్రం. - భార.

హయశిర : దను వంశస్థురాలు. వైశ్వానరుడి కూతురు. క్రతువు భార్య.

హయశిరసుడు : - చూ. హయగ్రీవుడు.

హయహయుడు : లక్ష్మి, విష్ణుమూర్తి అశ్వరూపాల్లో ఉండి సంభోగించినపుడు పుట్టినవాడు. ఇతణ్ని తుర్వసుడి ఆశ్రమంలో విడిచిపెడతారు. చపుడనే విద్యాధరుడు ఇంద్రుడి సలహామీద ఇతణ్ని కాళిందీ తీరంలో విడిచిపెడతాడు. యయాతి కొడు కితణ్ని పెంచుకుంటాడు. కాలకేతుని సంహరించి ఏకావళిని వివాహమాడతాడు. - దే.భా.

హరకల్పుడు : సింహి, విప్రచిత్తుల కొడుకు. పరశురాముడి చేతిలో మరణిస్తాడు. - వాయుపురా.

హరి : 1. విష్ణువు పేరు. చూ. విష్ణు. 2. సుబ్రహ్మణ్యస్వామి యోధుడు. - భార. 3. పాండవుల పక్షాన పోరి, కర్ణుడి చేతిలో మరణించిన యోధుడు. - భార. 4. తారకాక్షుడి కొడుకు. మృతసంజీవని విద్యను బ్రహ్మనుంచి వరంగా పొందుతాడు. - భార. 5. అకంపనుడి కొడుకు. - భార. 6. రావణుడి సేవకబృందం. వానర సైన్యాన్ని ఎదుర్కొంటారు. - భార. 7. గరుడవంశంలోని పక్షి . - భార. 8. ఒక జాతి గుర్రం. మెడమీద జూలు ఎక్కువగా ఉంటుంది. బంగారు రంగులో ఉంటుంది. - భార. 9. క్రోధవశ కశ్యపుల కూతురు. ఈమె నుంచి కోతులు, సింహాలు ఉద్భవించాయి. - వా.రామా. 10. ధర్మదేవుడి కొడుకు. - దే.భా. 11. ఒకజాతి దేవతలు.

హరికేశుడు : యక్షుడు. పూర్ణభద్రుడి కొడుకు. శివుడి గురించి తపస్సు చేస్తాడు. శివుడు కాశీ నగరానికి దండనాయకు డయ్యేట్లు వరమిస్తాడు. - భార.

హరిగ్రామం : విదర్భ దేశంలోని ఒక పట్టణం.

హరిజట : అశోకవనంలో సీతకు కాపలా ఉంచిన రాక్షసస్త్రీలలో ఒకతె. - వా. రామా.

హరిణం : ఐరావత వంశానికి చెందిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

హరిణాంకుడు : చంద్రుడు. హరిణం (లేడి) చిహ్నంగా కలవాడని అర్థం.

హరిణాశ్వుడు : రాజు. రఘుమహారాజు దగ్గర్నుంచి ఒక ఖడ్గాన్ని తీసుకొంటాడు. మళ్ళీ దాన్ని శునకుడికి బహూకరిస్తాడు.-భార.

హరిణి : హిరణ్యకశిపుడి కూతురు. ఈమెనే రోహిణి అనీ అంటారు. విశ్వపతి అనే రాక్షసుణ్ని వివాహమాడుతుంది. - భార.

హరితాలం : సాయంసంధ్యలో మేఘాల మెరుపులా ఉండే, పర్వతాలనుంచి లభించే, ఒక లోహం. - భార.

హరితాశ్వుడు : సూర్యవంశపురాజు. సంగీత విద్యలో నారదుణ్ని ఓడిస్తాడు. సరస్వతి సిగ్గుపడేలా చేస్తాడు. బ్రహ్మను సంతోషపెడతాడు. విష్ణువును నిద్రపుచ్చుతాడు. ఇదిచూసి శివశంకరుడికి ఈర్ష్య కలుగుతుంది. హరితాశ్వుడు అంధకాసురుణ్ని సంహరిస్తాడు. - కంబ రామా.

హరితుడు : 1. రోహితుడి కొడుకు. ఇతడి

కొడుకు చంపుతు. - భాగ. 2. వపుష్మంతుడి కొడుకు. శాల్మలీ ద్వీపంలోని హరిత వర్షానికి అధిపతి. - మార్క. 3. ధూమ్రవర్ణ, యదువుల సంతానం. - హరి.

హరిదాసుడు : శ్వేత, పులహుల కొడుకు. వానరరాజు. - బ్రహ్మాండ.

హరిద్రకం : కశ్యపుడి వంశంలో పుట్టిన సర్పం. - భార.

హరిద్వారం : గంగాద్వారం. క్షేత్రం. విష్ణువు దీన్ని నిర్మించాడు. దక్షు డిక్కడే యజ్ఞం చేశాడని చెప్తారు.

హరిధాముడు : ఋషిగా ఉన్నప్పుడు ఇరవై అక్షరాలున్న కృష్ణమంత్రాన్ని పఠించడంవల్ల రంగవేణి అనే గోపికగాపుట్టినఋషి.-పద్మ.

హరిపిండ :సుబ్రహ్మణ్యస్వామి అనుచరి.-భార.

హరిబభ్రుడు : ఋషి. ధర్మరాజు సభలోనివాడు. - భార.

హరిభద్ర : క్రోధ, కశ్యపుల కూతురు. ఈమెను పులహుడి కిచ్చి వివాహం చేస్తారు. వీరికి వానర, కిన్నర, కింపురుషాదులు పుడతారు. - బ్రహ్మాండ.

హరిమిత్రుడు : యమునానది తీరంలో ఆశ్రమమున్న బ్రాహ్మణుడు. వికుండలు డనే స్నేహితుడికి స్వర్గానికి వెళ్ళడానికి సూచనలు సలహాలు ఇస్తాడు. - పద్మ.

హరిమేధసుడు : రాజు. యజ్ఞం చేశాడు. ధ్వజవతి అనే కూతురు పుట్టింది. - భార.

హరివంశం : మహాభారతానికి అనుబంధం. విష్ణుస్తుతి దీంట్లో ముఖ్యమైన విషయం. హరివంశ, విష్ణు, భవిష్యాలని దీంట్లో మూడు పర్వా లున్నాయి. దీన్ని కూడా వ్యాసుడే రచించాడు. - భార.

హరివర్షం : హేమ పర్వతపు ఉత్తరభాగం. అర్జునుడు దీన్ని ఓడించి విలువైన రత్నాలు తీసుకపోతాడు. - భార.

హరివర్షుడు : అగ్నీధ్రుడి కొడుకు. ఇతడు పాలించినందుకే ఇతడి దేశాన్ని హరివర్షమని పిల్చారు. - విష్ణు.

హరివాసం : ఉత్తరదేశంలో ఒక పట్టణం. దిగ్విజయార్థం వెళ్ళిన అర్జునుడు ఇక్కడికి వస్తాడు. - భార.

హరివీరుడు : చూ. ధనశర్మ.

హరిశ్చంద్రుడు : సూర్యవంశపురాజు. త్రిశంకుడి కొడుకు. అయోధ్యను పరిపాలించాడు. భార్య చంద్రమతి/చంద్రావతి. సంతానం లేకపోవడంతో నారదుడి సలహాప్రకారం వరుణవ్రతం చేసి రోహితుణ్ని కంటాడు. ఇతణ్ని యాగపశువుగా చేసి వరుణయాగం చేస్తానని మొక్కుకుంటాడు. కానీ కొడుకుమీది ప్రేమతో దాన్ని వాయిదా వేస్తుంటాడు. కొడుకు ఇల్లు వదిలి మళ్ళీ వచ్చిన తర్వాత శునశ్శేపుణ్ని యాగపశువుగా చేసి యజ్ఞం చేస్తాడు. - భాగ. ఇంద్రసభలో వచ్చిన ఒక వాదం ఇతడి సత్యనిష్ఠను పరీక్షించడానికి కారణ మౌతుంది. విశ్వామిత్రుడు హరిశ్చంద్రుడి చేత అబద్ధం ఆడిస్తానంటాడు. ఇతడి దగ్గరకు వచ్చి యాగానికి ధనం కావాలని అడిగి ఇస్తానన్న తర్వాత మళ్ళీ తీసుకుంటానంటాడు. మతంగకన్యల విషయంలో గొడవ వచ్చి మొత్తం రాజ్యాన్ని హరిశ్చంద్రుడి దగ్గర్నుంచి అడుగుతాడు. భార్యను, తనను అమ్ముకొని విశ్వామిత్రుడి కిస్తానన్న ధనమిస్తాడు. విశ్వామిత్రుడు ఏదోరకంగా అబద్ధం ఆడించాలని భార్యమీద హత్యానేరం మోపించడం వంటివి చేసి చివరకు ఓడిపోతాడు. షట్చక్రవర్తుల్లో మొదటివాడు. - మార్క.

హరుడు : 1. ధర్ముడనే మనువు కొడుకు ఇతడి భార్య నంద. - భాగ. 2. దనువు, కశ్యపుల కొడుకు. ఇతడే సుబాహుగా పుడతాడు - భార. 3. ఏకాదశ రుద్రులలో ఒకడు. - భార. 4. శివుడు.

హర్యంకుడు : అంగ వంశంలో పుట్టిన రాజు. చంపుడనే రాజు కొడుకు. బృహద్రథుడి తండ్రి. - అగ్ని.

హర్యశ్వుడు : 1. దృఢాశ్వుడి కొడుకు. ఇతడి కొడుకు నికుంభుడు. - భాగ. 2. అనరణ్యుని కొడుకు. ఇతడి కొడుకు అరుణుడు. - భాగ. 3. సుదేవుడి తండ్రి వీతహవ్యుడి కొడుకుల చేతిలో మరణిస్తాడు. - భార.

హర్యశ్వులు : అసిక్ని, దక్షుల కొడుకులు. తండ్రి సృష్టి చెయ్యమని చెప్తాడు. కొడుకులు సమ్మతిస్తారు. కానీ నారదుడు వీరికి వైరాగ్యం కలిగిస్తాడు. - భాగ.

హర్షుడు : ధర్మదేవుడి ముగ్గురు కొడుకుల్లో ఒకడు. మిగిలిన వారు శమ, కాములు. ఇతడు నందను వివాహమాడతాడు. - భార.

హలంధనుడు : నాభాగుడి కొడుకు. ఇతడి కొడుకు వత్సప్రీతి. - భాగ .

హలధరుడు : బలరాముడి పేరు. చూ. బలభద్ర రాముడు.

హలికం : కశ్యపుడి వంశంలో పుట్టిన సర్పం. - భార.

హలిమ : సప్తమాతృకలలో ఒకతె.-భార.

హలీమకం : వాసుకి వంశంలో జన్మించిన సర్పం.సర్పయాగంలో మరణిస్తుంది.-భార.

హవనుడు : ఏకాదశ రుద్రులలో ఒకడు. - భార.

హవిఘ్నుడు : ప్రాత స్సంధ్యా సమయాల్లో స్మరించుకో దగ్గ ఋషి. - భార.

హవిర్ధానుడు : 1. విజితాశ్వుడి కొడుకు. భార్య హవిర్ధాని. విజితాశ్వుడి తర్వాత రాజౌతాడు. బర్హిష్మంతుడు, గయుడు, శుక్లుడు, కృష్ణుడు, సత్యుడు, జితవ్రతుడు ఇతడి కొడుకులు.- భాగ. 2. పృథువు కొడుకు. భార్య ధిషణ. ప్రాచీనబర్హి, సాంగుడు, యముడు మొదలైనవారితని కొడుకులు. - మత్స్య. 3. అంతర్ధానుడి కొడుకు. - భాగ. 4.అర్చి కొడుకు. - బ్రహ్మ.

హవిర్ధామనుడు : మను వంశానికి చెందిన అనంతర్ధామనుడి కొడుకు. - భార.

హవిర్భుక్కు : ప్రీతి పేరు. పులస్త్యుడి భార్య. వీరి కొడుకు విశ్రవసుడు.

హవిర్భువు : కర్దముడి కొడుకయిన పులస్త్యుడి భార్య. - భాగ .

హవిశ్రవసుడు : కురు వంశంలో పుట్టిన రాజు. చంద్ర వంశం వాడు. - భార.

హవిష్మంతుడు : ఇంద్ర సభలో సభ్యుడైన ఋషి. - భార.

హవిష్మతి : అంగిరసుడి కూతురు. - భార

హవ్యఘ్నుడు : పైఠీనసి, భరద్వాజుడు చేసిన యజ్ఞపు పొగలో నుంచి పుట్టాడు. భరద్వాజుడి వల్లే శాపవిముక్తి పొందుతాడు. - బ్రహ్మాండ

హవ్యవాహనుడు : 1. గృహపతి. 2. అగ్ని శుచి కొడుకు.

హవ్యవాహుడు : ధరుడనే వసువు కొడుకు. - మత్స్య.

హవ్యుడు : ప్రియవ్రతుడి కొడుకు. శాక ద్వీపానికి రాజు. సుకుమారుడు, మణీవకుడు, కుసుమోత్తరుడు, మోదకుడు, మహాద్రుమ్రుడు ఇతడి కొడుకులు. - బ్రహ్మ.

హస్తామలకుడు : శ్రీ శంకరుడి శిష్యుడు.

హస్తి : 1. చంద్రవంశపు రాజు. తండ్రి సుహోత్రుడు. తల్లి సువర్ణ. భార్య యశోధర. కొడుకు వికంఠుడు.ఇతడు నిర్మించిన నగరం హస్తినాపురం. - భార. 2. ఏనుగు. పూర్వజన్మలో ఇదే పేరున్న శివకింకరుడు ప్రమథుడు. శివారాధన చేస్తూ సాయుజ్యాన్ని పొందుతుంది. చూ. శ్రీకాళహస్తి.

హస్తికశ్యపుడు : చాలాకాలం కిందట ఉత్తర భారత దేశంలో నివసించిన ఋషి. శ్రీకృష్ణుడితణ్ణే కలిశాడు. - భార.

హాస్తికుడు : పూరు వంశస్థుడు. సుహోత్రుడి కొడుకు. అజమీఢ, ద్విమీఢ, పురుమీఢు లితడి కొడుకులు. హాస్తినాపుర మనే పేరు ఇతణ్నే బట్టే వచ్చింది.

హాస్తినాపురం : పాండవుల రాజధానీనగరం. చూ. హస్తినాపురం.

హాస్తిపదం : కశ్యప వంశంలో జన్మించిన సర్పం. - భార.

హాస్తిపిండం : కశ్యప వంశంలో పుట్టిన సర్పం. - భార.

హాస్తిపురం : హస్తినాపురం. కౌరవుల రాజధాని. ఇప్పుడు గంగానదిలో ఉంది. ఢిల్లీకి అరవై మైళ్ల దూరంలో ఉంది.

హాస్తిభద్రం : కశ్యప వంశంలో పుట్టిన సర్పం. - భార.

హాస్తిసోమ : ప్రసిద్ధమైన నది. - భార.

హాస్తుడు : యదువంశంవాడు. రోచన, వసు దేవుల కొడుకు.

హాటక దేశం : హిమాలయాలకు ఉత్తరానున్న ప్రాంతం. ఇక్కడ గుహ్యాకులు నివసిస్తారు. అర్జునుడు దిగ్విజయార్థం బయలు దేరినప్పుడు ఇక్కడికి కూడా వస్తాడు. ఇక్కడే మానసం అనే కొలను ఉంది. - భార.

హాటకి : ఒక నది. పరమేశ్వరుడి రేతస్సే ఈ నదిగా మారింది. - భాగ .

హారకేయూరకం : చూ. లవణ.

హారం : ఒక ప్రాంతం. నకులుడీ ప్రాంతపు రాజును కేవలం నోటిమాటతో వశపరుచుకుంటాడు. - భార.

హారవుడు : బ్రహ్మ కన్నీటి నుంచి పుట్టిన రాక్షసుడు. శివలింగంనుంచి పుట్టిన మంటలవల్ల మరణిస్తాడు.-స్కంద.

హారీతుడు : 1. ముని. మోక్ష ధర్మాన్ని చెప్పాడు. దీన్నే హారీత గీత అంటారు. - భార. 2. స్మృతులను రాసిన వాడు. లఘు, వృద్ధ హారీత స్మృతుల్ని రచించాడు. - భార. 3. విశ్వామిత్రుడి కొడుకుల్లో మొదటి యాభైమందిలోని వాడు. శునశ్శేఫుణ్ని అన్నగా అంగీకరించక విశ్వామిత్రుడి శాపానికి గురౌతాడు. - భాగ. 4. యౌవనాశ్వుడి కొడుకు. - భాగ.

హార్దికుడు : 1. అశ్వపతి అనే రాక్షసుడి అంశవల్ల జన్మించిన రాజు. - భార. 2. కృతవర్మ. యదు వంశానికి చెందిన హృదికుడి కొడుకు కాబట్టి హార్దికుడని పిలుస్తారు. చూ. కృతవర్మ.

హార్దిక్యుడు : యదు వంశం వాడు. కృతవర్మ.

హాలాస్యం : ఒక పుణ్య క్షేత్రం. మధురా నగరపు పూర్వపు పేరు. సుందరేశ్వరు డిక్కడి దేవుడు. - స్కాంద.

హాలాహలం : క్షీరసాగరాన్ని మథిస్తున్నపుడు పుట్టిన విషం. అది పుట్టగానే దేవ దానవు లందరూ భయపడి శివుణ్ని ప్రార్థిస్తారు. ఇది లోకాలను దహించకుండా ఉండటం కోసం శివుడు దాన్ని తన కంఠంలో ఉంచుకుంటాడు. అందువల్ల శివుడు నీలకంఠు డయ్యాడు. - భాగ.

హాలాహలులు : ఒక రాక్షస జాతి. త్రిలోకాల్నీ జయిస్తారు. వెయ్యేళ్ల యుద్ధం తర్వాత హరిహరులు వీళ్లను ఓడిస్తారు. - దే.భా.

హారిద్రుమతుడు : సత్యకాముడి గురువు. చూ. సత్యకాముడు. - మత్స్య./భాగ.

హాసిని : అలకాపురి అప్సరస. అష్టావక్రుడి గౌరవార్థం నృత్యం చేస్తుంది. - భార.

హాహా : ప్రధ, కశ్యపుల కొడుకు. గంధర్వుడు. కుబేరుడి సభలో ఉంటాడు. - భార.

హింగుళం : పర్వత ప్రాంతాల్లో లభించే లోహం. సూర్యాస్తమయంలో ఆకాశ మున్నట్లు దీని రంగు ఉంటుంది. - భార.

హిడింబవనం : హిడింబ నివాసమున్న అరణ్యం. చూ. ఘటోత్కచుడు.

హిడింబి : హిడింబుడి చెల్లెలు. ఈమెను సాలకటంకటి అనీ అంటారు. లాక్షాగృహం నుంచి బైటకువచ్చిన పాండవులను చూసి వాళ్లను పట్టుకొని చంపి వండిపెట్టమంటారు. ఈమె వెళ్లి భీముణ్ని ప్రేమించి, వివాహం చేసుకొని ఘటోత్కచుణ్ని కంటుంది.-భార.

హిడింబుడు : రాక్షసుడు. హిడింబి సోదరుడు. పాండవులను చంపమని సోదరిని ఆదేశిస్తాడు. ఆమె మాట వినకపోవడంతో తానే వారిని వధించబోయి భీముడి చేతిలో మరణిస్తాడు. - భార.

హితోపదేశం : పంచతంత్రం ఆధారంగా చేసుకొని సంస్కృతంలో రాసిన గ్రంథం. ఇది నలభై మూడు కథల సంపుటం. వీటిలో ఇరవై ఐదు పంచతంత్రంలో కూడా కపిపిస్తాయి. దీని కర్త నారాయణ పండితుడని నమ్మకం. దీంట్లో మిత్రలాభం, సుహృద్భేదం, విగ్రహం, సంధి అనే భాగాలున్నాయి.

హిమవంతుడు/హిమాలయం : భారతదేశానికి ఉత్తరానున్న పర్వత రాజు. ఇతడు తపస్సు చేసి వంశాన్ని విస్తరింపచేసుకోవా లనుకున్నాడు. దేవతలు పితరుల దగ్గరకు వెళ్లి మేనకను వివాహమాడి మైనాకాదులను కంటాడు. ఇతడికి పార్వతి పుట్టి శివుడి భార్య అవుతుంది. - శివ

హిరణ్మయం : జంబూ ద్వీపంలోని ఒక ప్రాంతం - భాగ

హిరణ్యకశిపుడు : దితి కొడుకు. ఇతడూ ఇతడి సోదరుడు హిరణ్యాక్షుడూ పూర్వ జన్మలో విష్ణుమూర్తికి జయ విజయులనే ద్వారపాలకులు. శాపవశాన ఇలా జన్మించారు. బ్రహ్మ గురించి తపస్సు చేసి జీవం ఉన్నవాడితో గాని, లేనివాడితో గాని, దేవదానవులవల్లగాని మనుషులవల్లగాని, రాత్రిగాని, పగలు గాని, జలంలోగాని, నేలపై గాని మరణం లేకుండేట్లు వరం పొందారు. ఇతడు తపస్సు చేస్తున్న కాలంలో ఇతడి భార్య లీలావతి నారదుడి ఆశ్రమంలో ఉండి ప్రహ్లాదుణ్ని కంటుంది. ఇతడికి జంభాసురుడి కూతురు దత్త ఇంకో భార్య. అనుహ్లాద, సంహ్లాద, హ్లాదులు కొడుకులు. తపస్సు చేసి వచ్చి ముల్లోకాల్నీ బాధిస్తూ, విష్ణుపూజ చేసిన వారిని శిక్షిస్తుండేవాడు. కొడుకు విష్ణుభక్తుడని అనేక రకాలుగా బాధించి చివరకు నృసింహావతారంలోని విష్ణువు చేతిలో మరణిస్తాడు. - భాగ.

హిరణ్యగర్భుడు : శ్రీకృష్ణుడి పేరు. - భార.

హిరణ్యధన్వుడు : ఎరుకల రాజు. ఏకలవ్యుడి తండ్రి. - భార.

హిరణ్యనాభుడు : 1. కోసలుడి కొడుకు. జైమిని కొడుకైన సుమంతుడి దగ్గర సామవేదం నేర్చుకొని బ్రహ్మ వేత్తలైన ఆవంత్యులు, ఉదీచ్యాదులకు ఉపదేశిస్తాడు. - భాగ. 2. విధృతి కొడుకు. జైమిని శిష్యుడైన యాజ్ఞవల్క్యముని వలన 'అధ్యాత్మ యోగం' నేర్చి యోగాచార్యుడయ్యాడు. ఇతడి కొడుకు పుష్యుడు. - భాగ. 3. రఘువంశపు రాజు. వ్యుషితాశ్వుడి కొడుకు. ఇతడు సోమయాజి కొడుకు కౌశల్యుడు. - రఘు. 4.సృంజయుడి కొడుకు. ఇతణ్ని సువర్ణష్ఠీవి అనీ పిల్చేవారు. మరణించి బతికి వెయ్యేళ్లు జీవించాడు. - భార.

హిరణ్యపురం : రాక్షసుల పట్టణం. ఇది పులోమ(కాలక)కు బ్రహ్మ వరంవల్ల లభిస్తుంది. - భార.

హిరణ్య బంధువు : ఒక తీర్థం. - భార.

హిరణ్యబాహువు : వాసుకి వంశంలో పుట్టిన సర్పం. సర్పయాగంలో మరణిస్తుంది. - భార.

హిరణ్యరేతసుడు : ప్రియవ్రతుడి కొడుకుల్లో ఒకడు. కుశద్వీప రాజు. ఇతడికి ఏడుగురు కొడుకులు. - భాగ

హిరణ్యరోముడు : విదర్భ రాజు. ఇతన్నే భీష్మకుడనీ అంటారు. చూ. భీష్మకుడు.

హిరణ్యవర్మ : దశార్ణ దేశపు రాజు. ఇతడి కూతుర్ని శిఖండి వివాహమాడింది. చూ. అంబ.

హిరణ్య శృంగం : పెద్ద పర్వతం. బంగారానికి నిధి. - భార.

హిరణ్య సరస్సు : ప్రాచీన తీర్థం. ఇక్కడ స్నానం చేసి చంద్రుడు తన పాపాల్ని పోగొట్టుకుంటాడు. - భార.

హిరణ్యస్తూపుడు : రుషి. అంగిరసుడి కొడుకు. - రుగ్వేదం.

హిరణ్య హస్తుడు : అశ్వినీ దేవుల దయవల్ల వధ్రిమతికి పుట్టిన కొడుకు. ఒక నపుంసకు డిమెను వివాహమాడతాడు. అందుకని అశ్వినీ దేవులని ప్రార్థిస్తే హిరణ్యహస్తుడు పుడతాడు. ఇతడు మదిరాశ్వ దేశపు రాకుమారిని వివాహమాడతాడు. - భార.

హిరణ్యాక్షుడు : దితి కొడుకు. హిరణ్యకశిపుడి సోదరుడు. భార్య ఉపదానవి. వైశ్వానరుడి కూతురు. ఉలూకుడు, శకుని, భూతసంతాప నుడు, మహానాభుడు ఇతడి కొడుకులు. ఇంకో భార్య పృషద్భానువు. విష్ణుమూర్తి చేతిలో మరణిస్తాడు. - భాగ.

హిరణ్యుడు : రాక్షసుడు. మహాశని తండ్రి. - బ్రహ్మ.

హిరణ్వంతుడు : అగ్నీధ్రుడి కొడుకు. హిరణ్య వర్షాన్ని పాలించాడు. - విష్ణు.

హిరణ్వతి : ఒక నది. దీని తీరాన్నే పాండవుల సేన యుద్ధం చేసింది. - భార.

హీకుడు : విపాశ అనే నదిలో నివసించే రాక్షసుడు. ఇతడి స్నేహితుడు బహి అని ఇంకో రాక్షసు డున్నాడు. వీళ్లిద్దరికీ కలిపి బహీకుడనే కొడుకు పుడతాడు. - భార.

హీహి : ఒక జాతి పిశాచం. - భాగ

హుండం : భారతదేశంలోని నగర ప్రాంతం. ఈ ప్రాంతపు ప్రజల్ని హుండు అంటారు. భారత యుద్ధంలో వీరు పాండవుల పక్షాన పోరాడతారు. నకుల, సహదేవులు పన్నిన క్రౌంచారుణ వ్యూహంలో సహాయపడతారు. - భార.

హుండుడు : రాక్షసుడు. విప్రచిత్తి కొడుకు. - పద్మ.పు.

హుతం : ఐదు యజ్ఞాల్లో ఒకటి. చూ. ప్రహుతం.

హుతహవ్యవాహుడు : ధరుడనే వసువు ఇద్దరు కొడుకుల్లో ఒకడు. ఇంకొకడు ద్రవిణుడు. భార.

హుతాశనుడు : అగ్ని పేరు.

హూణులు : ఒక తెగ. వశిష్ఠుడి ఆశ్రమంలోని ఆవు నందిని నోట్లోని నురుగు నుంచి పుట్టారు. - భార. నకులుడు వీరిని జయిస్తాడు. వీళ్లు ధర్మజుడి రాజసూయ యాగంలో పాల్గొని కానుకలు సమర్పిస్తారు. - భార.

హూహూ : గంధర్వుడు. తనకు అపకారం చేశాడని మొసలివి కమ్మని దేవలుడు శపిస్తాడు. ఇతడు మొసలై గజేంద్రుణ్ని పట్టుకొని హరి సంహరించినప్పుడు శాప విమోచనం పొందుతాడు. - భాగ.

హృదీకుడు : ఒక యాదవుడు. కృతవర్మ తండ్రి. - భార.

హృద్యుడు : రుషి. ఇంద్ర సభలో ఉండేవాడు. - భార.

హృషీకేశుడు : భగవంతుడు. హృషికమంటె విషయేంద్రియ ప్రపంచం. దీని కతీతుడై ఉన్మిషితంగా ధరించడంతో ఈ పేరు వచ్చింది. హరి.

హేతి : స్వాయంభువ మనువు కొడుకు. ప్రహేతి సోదరుడు. వీళ్లిద్దరూ ఇంద్రాదుల నోడించారు. విష్ణుమూర్తి వీరిని ఓడిస్తాడు.

కాలుడి సోదరి భయను వివాహమాడతాడు. కూతురు సుకేశి. కొడుకు విద్యుత్కేశుడు. అల్లుడు దుర్జయుడు. – వరా./ఉ.రా.

హేమ : మయుడి భార్య. దేవతలు మయుడి గుణాలకు మెచ్చుకొని వాని కీమె నిస్తారు. ఈమె పేరుతో మయుడో నగరాన్ని నిర్మిస్తాడు. ఈమెకు మాయావి, దుందుభి అనే కొడుకులు; మండోదరి అనే కూతురు పుడతారు. దేవతలు పిలిచారని ఈమె వీరందర్నీ వదలి వెళ్తుంది.– ఉ.రా.

హేమకాంతుడు : వంగ దేశపు రాజు కుశకేతుడి కొడుకు. శతార్చసుణ్ణి వధించి నందువల్ల బ్రహ్మ హత్యాపాతకం చుట్టుకుంటుంది. బ్రాహ్మణుడికి జలదాన మిచ్చి దాన్నించి విముక్తు డౌతాడు. – స్కాంద.

హేమకుండలుడు : కృతయుగంలో నైషధ పురంలో ఉన్న వైశ్యుడు. – పద్మ.

హేమకూటం : ఒక పర్వతం.

హేమగుహం : కశ్యపుడి వంశంలో పుట్టిన సర్పం. – భార.

హేమచంద్రుడు : విశాలుడి కొడుకు. ఇతడి కొడుకు సుచంద్రుడు. – రామా.

హేమనాథుడు : ఒక పర్వత రాజు. మైనాకుడి పేరు.

హేమ నేత్రుడు : ఒక యక్షుడు. కుబేరుడి సభలో ఉంటాడు. – భార.

హేమపద్మాకరం : మథురాపురానికి ఆగ్నేయ మూలనున్న సరస్సు. శివలింగాభిషేకానికి నీళ్ల దొరకటం లేదని అక్కడి ప్రజలు శివుణ్ణి ప్రార్థిస్తే శివుడు త్రిశూలంతో నీటిని రప్పిస్తాడు. అక్కడ తన శిరస్సు మీది గంగను ప్రవేశపెట్టి బంగారు పద్మాలు మొలిచేట్లు చేస్తాడు. అదే హేమ పద్మాకరం. – స్కాంద.

హేమప్రభ : చూ. వల్లభుడు.

హేమప్రభావతి : చూ. ఎరతమ్ముడు.

హేమమాలి : 1. కుబేరుడికి పుష్పాలందించే వాడు. భార్య విశాలాక్షి ఒకసారి ఈమె ప్రేమలో పడి రాజుకు పూలివ్వడంలో జాప్యం చేస్తాడు. కుబేరు డితణ్ణి కుష్ఠు వ్యాధి గ్రస్తు డయ్యేట్లు శపిస్తాడు. మార్కండేయుడి సలహా ప్రకారం ఆషాఢ కృష్ణైకాదశి వ్రతం చూసి శాప విముక్తుడౌతాడు. – పద్మ. 2. ద్రుపదుడి కొడుకు. అశ్వత్థామ చేతిలో మరణిస్తాడు. – భార.

హేమరథుడు : సూర్యవంశపు రాజు. చిత్రరథుడి మనుమడు. క్షేముడి కొడుకు. సత్యరథుడి తండ్రి. – భాగ.

హేమవర్మ : 1.విరాట రాజు తమ్ముడు. – భార. 2. దశార్ణ దేశాధిపతి. ఇతడి కూతురు శిఖండి భార్య అవుతుంది. ఇతడు కోపంతో ద్రుపదుడి మీదకు దండెత్తుతాడు. ఈ లోపల స్థూలకర్ణుడి దయ వల్ల శిఖండికి పుంస్త్వం వస్తుంది. ఇతడు వెనుదిరిగిపోతాడు.–భార.

హేమవర్ణుడు : రోచమానుడి కొడుకు. భారత యుద్ధంలో పాండవుల పక్షాన పోరాడతాడు. – భార.

హేమాంగదుడు : యదువంశం వాడు. రోచన, వసుదేవుల రెండో కొడుకు.

హేముడు : అను వంశస్థుడు. జయద్రథుడి కొడుకు. బలి పితామహుడు.

హేరంబకం : దక్షిణ భారతదేశంలో ఒక ప్రాంతం. సహదేవుడు ఇక్కడి వారిని ఓడిస్తాడు. – భార.

హేహయుడు : యదువంశం వాడైన శత్రుజిత్తు కొడుకు. – భాగ.

హైమవతం : హిమాలయాలకు ఉత్తరానున్న ప్రాంతం. శుకుడు మేరువు నుంచి మిథిలకు పోతూ దీన్ని దాటుతాడు. – భార.

హైమవతి : 1. శతద్రు నది పేరు. 2. విశ్వామిత్రుడి భార్యల్లో ఒకతె. – భార. 3.

శ్రీకృష్ణుడి భార్య. అతడితోబాటు సహగమనం చేస్తుంది. - భార.

హైరణ్యవతి : హిరణ్మయమనే ప్రదేశంనుంచి ప్రవహించే నది. - భార.

హైరంబం : ఒక పర్వతం. మణిపురానికి దక్షిణాన ఉంటుంది. కపిలానది దీన్నుంచే పుడుతుంది.

హైహయం : కార్తవీర్యార్జునుడు పరిపాలించిన దేశం. నర్మదానదీ తీర ప్రదేశం.

హైహయుడు : 1. లక్ష్మి ఒక రాజు గుర్రాన్నెక్కి వెళ్తుంటే చూసిందని విష్ణు ఆమెను గుర్రం కమ్మని శపిస్తాడు. తర్వాత విష్ణువు అశ్వరూపంలో లక్ష్మితో భోగిస్తాడు. వీరికి పుట్టినవాడు హైహయుడు. ఇతడు కాలకేతుని చంపి ఏకావళిని వివాహమాడతాడు. 2. హైహయ దేశపురాజు. ఇతడే కార్తవీర్యార్జునుడు. పరశురాముడి చేతిలో మరణిస్తాడనే శాపం ఉంది. అప్పుడి ఆశ్రమం ఇతడివల్ల తగలబడటంవల్ల అతడి శాపానికి గురౌతాడు.

హోత్రవాహనుడు : రాజర్షి. అంబ మాతామహుడు. సాల్వుడు నిరాకరించిన అంబను అడవుల్లో మునులదగ్గర చూసి ఆమె వృత్తాంతం తెలుసుకొని పరశురాముడితో చెప్తాడు. - భార.

హోమధేనువు : యజ్ఞానికి కావలసిన పాలిచ్చే ఆవు.

హోముడు : భరతవంశానికి చెందిన రాజు. కృశద్రథుడి కొడుకు. సుతపసుడి తండ్రి. - భాగ.

హ్రాదోదరుడు : దేవాసురులకు జరిగిన యుద్ధంలో సుబ్రహ్మణ్యస్వామి చేతిలో మరణించిన రాక్షసుడు. - భార.

హ్రస్వరోముడు : మిథిలాపతి. స్వర్ణరోముడి కొడుకు. రెండో జనకుడి తండ్రి.

హ్రాదుడు/హ్లాదుడు : 1. హిరణ్యకశిపుడి కొడుకు. చూ. అనుహ్లాదుడు. 2. సర్పం. - భార.

హ్రీ : శతరూప, స్వాయంభువ మనువులకు పుట్టిన పదహారుమంది కూతుళ్ళలో ఒకతె. బ్రహ్మదేవుడి సభలో ఉంటూ అతన్నే ఆరాధిస్తుండేది. - భార.

హ్రీనిషేవుడు : రాక్షసవంశంలో పుట్టిన రాజు. - భార.

హ్రీమంతుడు : సనాతన విశ్వదేవుడు. - భార.

హ్లాదిని : హిరణ్యకశిపుడి కొడుకు హ్రాదుడి పేరు. చూ. హ్రాదుడు

హ్లాదుడు : హిరణ్యకశిపుడి కొడుకు. భార్య దమని. వాతాపి ఇల్వలులు కొడుకులు. ఇతన్నే హ్లాదిని అనీ అంటారు. - భాగ.

4.1689

● ● ●

అనుబంధం

వంశవృక్షాలు


మహావిష్ణువు

↓


బ్రహ్మ

1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23

1. అంగిరసుడు.
2. అత్రి
3. పులస్త్యుడు
4. పులహుడు
5. క్రతువు
6. కర్దముడు
7. విక్రీతుడు
8. శేషుడు
9. సంశ్రయుడు
10. స్థాణుడు
11. ప్రచేతసుడు
12. దక్షుడు
13. వివస్వానుడు
14. అరిష్టనేమి
15. మరీచి
16. భృగువు
17. వశిష్ఠుడు
18. హేతి
19. ప్రహేతి
20. అధర్ముడు
21. ధర్ముడు
22. స్వాయంభువ మనువు
23. కశ్యపుడు





అత్రి (భా.అనసూయ) (వీరిని ఆత్రేయులంటారు)




పురూరవుడు (భా.ఊర్వశి)

- ఆయుస్ (స్వర్భానువు)
  - నహుషుడు
    - 1.యతి
    - 2.యయాతి (దేవయాని,శర్మిష్ఠ)
    - 3.సంయాతి
    - 4.ఆయాతి
    - 5.వియతి
    - 6.కృతి
  - క్షత్రవృద్ధుడు
    - సుహోత్రుడు
      - కార్శ్యుడు → కాశి → రాష్ట్రుడు → దీర్ఘతమసుడు → ధన్వంతరి → కేతుమానుడు → భీమరథుడు → దివోదాసు → ప్రతర్దనుడు → అలర్క → సంతతి → సునీథ → సుకేతనుడు → ధర్మకేతువు → సత్యకేతువు → ధృష్టకేతువు → సుకుమారుడు → వీతిహోత్రుడు → భర్గుడు → భార్గభూమి
      - కుశుడు → ప్రతిక్షత్రుడు → సంజయుడు → జయుడు → కృతుడు → హర్యశ్వుడు → సహదేవుడు → జయత్సేనుడు → సంకృతి → జయుడు → క్షత్రధర్ముడు
      - గృత్సమదుడు
  - రజి
    - 500మంది కొడుకులు
  - రంభుడు → రంభసుడు → క్రియ
  - అనేనసుడు → శుద్ధుడు → శుచి → త్రికకుప్ → శాంతరయుడు
- శ్రుతాయుసుడు → వసుమానుడు
- సత్యాయుసుడు → శ్రుతంజయుడు
- రయుడు → ఏకుడు
- విజయుడు
  - భీముడు
  - కాంచనుడు
  - హోత్రకుడు → జహ్నువు → పూరుడు → బలాకుడు → అజకుడు → కుశుడు
    - కుశనాభుడు
    - అసూర్తరయుడు
    - వసువు
    - కుశాంబుడు → గాధి → సత్యవ్రతుడు (ఋచీకుడు)
- జయుడు


యదువు (ఇతడి సంతానాన్ని యాదవులంటారు)
సహస్రజిత్తు
క్రోష్టుదు
నలుడు(చూ.పే.460)
రిపుదు
శతజిత్తు
మహాహయుదు
వేణుహయుదు
హేహయుదు (or) ఏకవీరుదు
ధర్ముదు
కుణి
సదాజిత్తు
మాహిష్మానుదు
భద్రసేనుదు
దుర్దముదు
ధనకుదు
కృతవీరుదు
కృతాగ్ని
కృతవర్మ
కృతౌజసుదు
కార్తవీర్యార్జునుదు
జయధ్వజుదు
శూరసేనుదు
వృషభుదు
మధువు
ఊర్జితుదు
తాళజంఘుదు
వృష్ణి(పే.461)
వీతిహోత్రుదు
అనంతుదు
దుర్జయుదు


నలుడు
క్రోష్టుడు
వ్రజిన వాముడు
శ్వాహి
రుశేకుడు
చిత్రరథుడు
శశబిందుడు
పృథుశ్రవసుడు
ధర్ముడు
రుచకుడు
జ్యామలుడు
విదర్భుడు
కరుడు
క్రథుడు
రోమపాదుడు
కుణి
రుషి
నిర్వృతి
దశార్హుడు
వ్యోముడు
జీమూతుడు
వికృతి
భీమరథుడు
శకుని
కరంభి
దేవరాతుడు
దేవక్షత్రుడు
పాత్వతుడు


వృష్ణి (ఇతడి సంతానాన్ని వార్ష్ణేయులంటారు)
సుమిత్ర
సుధాజిత్తు
వసువు
సార్వభౌముడు
శిని
నిమ్న
సత్యకుడు
సత్రాజిత్తు
ప్రసేనుడు
సాత్యకి(OR) యుయుధానుడు
జయుడు
కుని
అనమిత్రుడు
పృశ్ని
చిత్రరథుడు
శ్వఫల్కుడు
విదూరథుడు
కుకూరుడు
1.అక్రూరుడు
2.అసంగుడు
3.సారమేయుడు
4.మృదురుడు
5.మృదువర్ధిరి
6.ధర్మవృద్ధుడు
7.సుకర్ముడు
8.క్షత్రోపేక్షుడు
9.అరిమర్దనుడు
10.శత్రుఘ్నుడు
11.గంధమాదనుడు
12.ప్రతిబాహువు
శూరుడు
శిని
భోజుడు(భోజ వంశం మొదలౌతుంది.)
హృదికుడు
దేవబాహుడు
గదాధన్వుడు
కృతపర్వ
శూరుడు
(మారిష)
వహ్ని
విలోమ
కపోత రోముడు
తుంబురుడు
దుందుభి
దరిద్రుడు
వసువు
నాహుకుడు
ఆహుకుడు
దేవకుడు
ఉగ్రసేనుడు
(కొడుకులు)
కంసుడు
1.దేవలుడు
2.ఉపదేవుడు
3.సద్యుడు
(కూతుళ్లు)
4.శ్రుతదేవ
5.శాంతిదేవ
6.ఉపదేవ
7.శ్రీదేవ
8.దేవరక్షిత
9.సహదేవ
10.దేవకి
1.వసువు
2.దేవభాగుడు
3.దేవశ్రవసుడు
4.ఆనకుడు
5.సృంజయుడు
6.కాకానీకుడు
7. శ్యామకుడు
8.వత్సుడు
9.కవ్వాకుడు
10.వసుదేవుడు(దేవకి)
కృష్ణుడు
ప్రద్యుమ్నుడు
అనిరుద్ధుడు
వజ్రుడు

తుర్వసుడు
వహ్ని
భర్గుడు
భానుడు
త్రిభానుడు
కరంధముడు
మరుత్తు
దుష్యంతుడు.(దత్తత)
వరూథుడు
గాండీరుడు
గాంధారుడు
కేరళుడు
చోళుడు
పాండ్యుడు
కోలుడు
ద్రుహ్యుడు
బభ్రుసేతుడు
పురోవసుడు
గాంధారి
ధర్ముడు
ధృతుడు
విదుషుడు
ప్రచేతసుడు

అనద్రుడు సభానరుడు చాక్షుషుడు పరమేష్ఠి

కాలనరుడు
సృంజయుడు
పురంజయుడు
జనమేజయుడు
మహాశాలుడు

మహామనసుడు
ఉశీనరుడు

(భా)నృగ (భా)నర (భా)క్రిమి (భా)దశ (భా)దృషద్వతి

నృగుడు నరుడు క్రిమి సువ్రతుడు శిబి తితిక్షుడు

వృషదర్భుడు సువీరుడు కేకయుడు భద్రుడు

రుషద్రథుడు
హైలుడు
సుతపసుడు

మహాయోగి బలి

అంగుడు వంగ కళింగుడు పుండ్రుడు బలేయుడు బాలయోగి

దధివాహనుడు
ద్రవిరథుడు
ధర్మరథుడు
చిత్రరథుడు
సత్యరథుడు
లోమపాదుడు(రోమపాదుడు)
చతురంగుడు
పృథులాక్షుడు
చంప
హర్యంగుడు
భద్రరథుడు

బృహత్కర్మ బృహద్భానువు బృహద్రథుడు


బృహత్కర్మ
బృహద్భానువు
బృహదాత్మ
జయద్రథుడు
బృహద్రథుడు
విశ్వజిత్
కర్ణుడు
వృషసేనుడు
పృథుసేనుడు


బృహద్రథుడు
బృహన్మనుడు
జయద్రథుడు
విజయుడు
ధృతవ్రతుడు
సత్యకర్మ
అతిరథుడు
కర్ణుడు
వృషసేనుడు


- పూరుడు (ఇతడి సంతానాన్ని పౌరవులంటారు)
- జనమేజయుడు
- ప్రాచిన్వానుడు
- ప్రవీరుడు
- నమస్యువు
- వీతభయుడు
- శుంధుడు
- బహువిధుడు
- సంయాతి
- రహోవాది
- రౌద్రాశ్వుడు(మిశ్రకేశి)


1. రుక్షేయువు
2. క్షేయువు
3. సన్నతేయువు
4. ఘృతేయువు
5. చితేయువు
6. స్థండిలేయువు
7. ధర్మేయువు
8. సమ్మితేయు
9. రుతేయువు(అన్వగ్ద్రుష్టి)
   - అన్వగ్భానువు
     - సంతురోధుడు
       - దుష్యంతుడు (శకుంతల)
         - భరతుడు(వితదుడు)
         - సుహోత్రుడు
         - గలుడు(చూ.పే.464)
       - ప్రవీరుడు
       - సుమంతుడు
     - ప్రతిరథుడు
       - కణ్వుడు
       - మేధాతిథి
10. మతినారుడు


- గలుడు
  - గర్దుడు
    - మకేతుడు
      - బృహత్క్షత్రు
        - వరుడు
          - సంకృతి
            - రంతిదేవుడు
            - కురుడు
        - మహావీరుడు
          - పావక్షయుడు
        - గర్గుడు
          - శని
        - హస్తి
          - పురుమీఢుడు
            - విప్రుడు
          - అజమీఢుడు
            - రుక్షుడు(కౌరువంశం)
              - సంవరణుడు
                - తుంబురుడు
                  - పరీక్షిత్తు
                  - సుధమనుడు
                    - సుహోత్రుడు
                      - చ్యవనుడు
                        - కృతి
                          - ఉపరిచరవసువు
                            - బృహద్రథుడు
                              - కుశాగ్రజుడు
                                - రుషదుర్దు
                                  - పుష్పవామడు
                                    - జాహుడు
                              - జరాసంధుడు
                                - 1.సోముడు
                                - 2 తుర్యుడు
                                - 3.సహదేవుడు
                                - 4.శ్రుతశ్రు
                            - కుశాంబ
                            - మావేలవసు
                  - జనుడు
                    - సురథుడు
                      - విదూరథుడు
                        - సార్వభౌముడు
                          - జయత్సేనుడు
                            - జయత్సేనుడు
                              - రవీయానుడు
                                - భావుకుడు
                                  - చక్రోద్ధతుడు
                                    - దేవాతిథి
                                      - ఋక్ష
                                        - ఠీమ(మా.పే.465)
                                          - దేవాపి
                                          - శంతనుడు (మహాభిషక్)
                                          - బాహ్లికుడు
                  - నిషధాశ్వుడు
            - బృహదిష్ణుడు
              - బృహద్ధానువు
                - బృహత్కాయుడు
                  - జయద్రథుడు
                    - విశదుడు
                      - సేనజిత్తు
                        - రుచిరాశ్వుడు
                          - దృఢహనువు
                          - కాశ్యుడు
                          - వత్సుడు
            - నీలుడు
              - శాంతి
                - సుశాంతి
                  - పురుజుడు
                    - అర్కుడు
                      - భర్మ్యాశ్వుడు
                        - పాంచాలుడు
                          - ముద్గలుడు
                            - దివోదాసు
                              - మిత్రేయుడు
                                - వృషతుడు
                                  - సుదాముడు
                                    - సహదేవుడు
                                      - సోమకుడు
                                        - ద్రుపదుడు
                                          - దృష్టద్యుమ్నుడు
                                            - దృష్టకేతువు
                                            - ధృతకేతువు
                                          - కృష్ణ లేక పాంచాలి
                            - అహల్య(గౌతముడు)
                              - శతానందుడు
                                - సత్యధృతి
                                  - శరద్వానుడు
                          - యవీనరుడు
                          - కాంపిల్యుడు
                          - బృహదిష్ణుడు
                          - సంజయుడు
          - ద్విమీఢుడు


భీమసేనుడు
ప్రతీపుడు
దేవాపి
శంతనుడు
బాహ్లీకుడు
(మహాభిషక్)
వ్యాసుడు
భీష్ముడు
చిత్రాంగదుడు
విచిత్ర వీర్యుడు
ధృతరాష్ట్రుడు(గాంధారి)
పాండురాజు(కుంతి,మాద్రి)
విదురుడు
నకులుడు
సహదేవుడు
(రేణుమతి)
శతానీకుడు
దుర్యోధనాది
దుస్సల
100మంది
కొడుకులు
శ్రుతశ్రవసుడు
అయుతాయువు
నిరమిత్రుడు
సునక్షత్రుడు
బృహత్సేనుడు
కర్మజిత్తు
శ్రుతంజయుడు
విప్రుడు
శుచి
క్షేముడు
దృఢసేనుడు
సుమతి
సునీత
సత్యజిత్తు
క్షేముడు
సువ్రతుడు
విశ్వజిత్తు
పురంజయుడు
ధర్మరాజు
భీముడు
అర్జునుడు
ఘటోత్కచుడు
దేవకుడు
ప్రతివింధ్యుడు
అభిమన్యుడు
పరీక్షిత్తు
జనమేజయుడు
శతానీకుడు
సహస్రానీకుడు
అశ్వమేధుడు
అసీమకృష్ణుడు
గుప్తుడు
చిత్రరథుడు
శుచిరథుడు
వృష్టిమానుడు
సుషేణుడు
సునీతుడు
త్రిచక్షుడు
నలుడు
ఉపరిప్లవుడు
మేధావి
నృపంజయుడు
దుషుడు
నిమి
బృహద్రథుడు
శతానీకుడు
దుర్దముడు
వహీనరుడు
దండపాణి
నిమి
క్షేమకుడు


పులస్త్యుడు (ఇతడి సంతానాన్ని పౌలస్త్యులంటారు)
(భా)హవిర్భు
(భా)ప్రీతి
దత్తోలి
(భా)మానిని
విశ్రవసుడు
(భా)కైకశి
(భా)దేవవర్ణిని(ఇలబిల)
వైశ్రవణుడు(కుబేరుడు)
రావణుడు
(మండోదరి)
కుంభకర్ణుడు
(వజ్రమాల)
విభీషణుడు
(సరమ)
శూర్పణఖ
కుంభుడు
నికుంభుడు
ఏడుగురు కూతుళ్లు
మేఘనాధుడు/
ఇంద్రజిత్తు
అతికాయుడు
అక్షకుమారుడు


పులహుడు (క్షమ)
కర్దముడు
ఉర్వరీయానుడు
సహిష్ణుడు
సమ్రాట్
కుక్షి
విరాట్


5.క్రతువు (సంతతి / క్రియ)
అరుంధతి
వాలఖిల్యులు(60వేలు)




స్థాణుడు

1. స్థాణుడు
2. భర్గుడు
3. కపాలి
4. ఈశ్వరుడు
5. దహనుడు
6. సర్వుడు
7. అజైకపాత్తు
8. పినాకి
9. అహిర్బుధన్యుడు
10. నిర్బృతి
11. మృగవాసుడు

దక్షుడు

1. కద్రువ
2. ముని
3. కపిల
4. వినత
5. ప్రధ
6. క్రోధ
7. సింహిక
8. దను
9. దనాయు
10. ఖశ
11. దితి
12. అదితి

వివస్వానుడు (ఇది సూర్యవంశం)



(----) దిష్టుడు
|
నాభాగుడు
|
భలందనుడు
|
వత్సప్రీతి
|
ప్రాంశువు
|
ప్రమతి
|
ఖనిత్రుడు
|
చక్షుషుడు
|
రంభుడు
|
ఖనీనేత్రుడు
|
కరంధముడు
|
వీక్షితుడు
|
మరుత్తుడు
|
దమయుడు
|
రాజ్యప్రవర్ధనుడు
|
సుధృతి
|
నరుడు
|
కేవలుడు
|
బంధుమానుడు
|
వేగవానుడు
|
తృణబిందువు (అలంబుస)

తృణబిందువు సంతానం: ఇలబిల, విశాల, శూన్యబంధువు, ధూమ్రకేతువు

ఇలబిల
(విశ్రవసుడు)
|
కుబేరుడు


విశాల
|
హేమచంద్రుడు
|
ధూమ్రాక్షువు
|
సృంజయుడు
|
సహదేవుడు
|
కృశాశ్వుడు
|
సోమదత్తుడు
|
కకుత్థ్సుడు
|
సుమతి
|
జనమేజయుడు


(----) నరిష్యంతుడు
|
చిత్రసేనుడు
|
రక్షుడు
|
మీఢ్వానుడు
|
కూర్చుడు
|
ఇంద్రసేన
|
వీతిహోత్రుడు
|
శ్రుతశ్రవసుడు
|
ఉరుశ్రవసుడు
|
దేవదత్తుడు
|
అగ్నివేశుడు
|
అగ్ని

(----) నాభాగుడు
|
అంబరీషుడు


అంబరీషుడు సంతానం: విరూప, కేతుమానుడు, శంభు

విరూప
|
వృషదాశ్వుడు
|
రథీతరుడు


ఇక్ష్వాకుడు (ఇతడి సంతానాన్ని ఇక్ష్వాకులంటారు)
దండుడు
వికుక్షి
నిమి
శశాదుడు
కకుత్థ్సుడు (పురంజయుడు)
అనేనసుడు
పృధులాశ్వుడు
విశ్వగశ్వుడు
ప్రసేనజిత్తు
అద్రి
యువనాశ్వుడు
యువనాశ్వుడు
మాంధాత
శ్రావస్తుడు
అంబరీషుడు
ముచుకుందుడు
పురుకుత్సుడు
యాభైమంది కూతుళ్లు
(సౌభరి)
బృహదశ్వుడు లేదా శత్రుజిత్తు
కువలయాశ్వుడు
త్రసదస్యుడు
అనరణ్యుడు
హర్యశ్వుడు
వసుమనసుడు
సుతన్వ
త్రయ్యారుణుడు
సత్యవ్రతుడు/త్రిశంకుడు
హరిశ్చంద్రుడు
రోహితాశ్వుడు
చుంచు
సుదేవుడు
భరుకుడు
బాహుకుడు
సగరుడు
(భా) కేశిని
(భా) సుమతి
అసమంజసుడు
అరవైవేలమంది
కొడుకులు
అంశుమానుడు
భగీరథుడు
శ్రుతునాభుడు
సింధుద్వీపుడు
అయుతాయువు(చూ.పే.471)





అయుతాయువు
రుతుపర్ణుడు
సర్వకాముడు
సుదాసుడు
మిత్రసఖుడు (కల్మాషపాదుడు)
అశ్మకుడు
మూలకుడు
ఖట్వాంగుడు
దిలీపుడు (దీర్ఘబాహుడు)
రఘువు (ఇక్కడి నుంచి రఘువంశం మొదలౌతుంది)
అజుడు
దశరథుడు
(భా) కౌసల్య
(భా) కైకేయి
(భా) సుమిత్ర
రాముడు
భరతుడు
లక్ష్మణుడు
శత్రుఘ్నుడు
లవుడు
కుశుడు





వశిష్ఠుడు (ఊర్జ, అరుంధతి)

1. సుతపసుడు
2. అనిలుడు
3. సవనుడు
4. ఊర్ధ్వబాహువు
5. గోత్రుడు
6. రజసుడు
7. శక్తి(అదృశ్యంతి) — పరాశరుడు — కాళి — వ్యాసుడు
8. ద్యుమానుడు
9. వసుభ్రుతుడు
10. ఉల్బణుడు
11. విరజసుడు
12. సురజిత్తు
13. చిత్రకేతువు


హేతి (భయ)
విద్యుత్కేశుడు
సాలకటంకట
సుకేశ (దేవవతి)
మాల్యవానుడు
(సుందరి)
సుమాలి
(కేతుమతి)
మాలి
1.నలుడు
2.ఉన్మత్తుడు
3.మత్తుడు
4.యజ్ఞకోశుడు
5.సుప్తఘ్నుడు
6.దుర్ముఖుడు
7.విరూపాక్షుడు
8.వజ్రముష్టి
1.కుంభీనది/కుంభీనసి
2.కైకసి
3.పుష్పోత్కట
4.వేక
5.భాసకర్ణుడు
6.ప్రక్వాతుడు
7.సంప్రోదుడు
8.సుపార్శ్వుడు
9.ధూమ్రాక్షుడు
10.కాలకాముఖుడు/కార్ముకుడు
11.వికటుడు
12.అకంపనుడు
13.ప్రహస్తుడు


అధర్ముడు (హింస)
అనృతుడు
నికృతి
వేదన(రౌరవ)
భయుడు
నరకుడు
మాయ (మృత్యువు)
దుఃఖం
1. వ్యాధి
2. జర
3. శోకం
4. తృష్ణ
5. క్రోధ


ధర్ముడు
ప్రభాసుడు
ప్రత్యూష
అగ్ని
అనిలుడు
ధర్ముడు
సోముడు
ధ్రువుడు
కాలుడు
అపుడు
(వరస్త్రీ)
విశ్వకర్మ
(సురభి)
దేవలుడు
(శివ)
మనోజవుడు-అవిజ్ఞాతగతి
వర్చస్సు
(మనోరమ)
కుమారుడు శాఖుడు విశాఖుడు నైగమేయుడు
1.బర్హిష్మతి(ప్రియవ్రతుడు)
2.రుద్రుడు
3.త్వష్ట
విశ్వరూపుడు
4.అహిర్బుధన్యుడు
5.అజైక పాత్తు
6.సంజ్ఞ(సూర్యుడు); సూర్యుడు(ఛాయ)
అశ్వినీ దేవతలు
రేవంతుడు
యముడు యమి
మనువు
శనైశ్చరుడు
మనువు
తపతి
1.ద్రవిణుడు
2.హుతహవ్యుడు
3.శిశిరుడు
4.ప్రాణుడు
5.వరుణుడు
1.వైతండుడు
2.శ్రమ
3.శాంతి
4.ధ్వని


స్వాయంభువ మనువు (శతరూప)
ప్రియవ్రతుడు
(చూ.పే.476)
ఉత్తానపాదుడు
ఆకూతి
దేవహూతి
(భా)సురుచి
(భా)సునీతి
ఉత్తముడు
ధ్రువుడు(శంభు)
భవ్యుడు
శిష్టి(సుచ్ఛాయ)
వృకతేజసుడు
వృకలుడు
విప్రుడు
రిపుంజయుడు
రిపుడు(బృహతి)
చాక్షుషుడు
పుష్కరిణి(వీరణి)
చాక్షుషమనువు(నడ్వల)
అభిమన్యుడు
సుద్యుమ్నుడు
అతిరథుడు
అగ్నిష్టుడు
శుచి
సత్యవాక్కు
తపస్వి
ఉరువు
పూరుడు
సత్యద్యుమ్నుడు
కురు (ఆత్రేయ (OR) ఆగ్నేయి)
అంగుడు(సునీథ)
సుమనసుడు
స్వాతి
క్రతువు
అంగిరసుడు
గయుడు
శిబి
వేనుడు
పృథువు
అంతర్ధానుడు(శిఖండిని)
వాది
సూతుడు
మాగధుడు
పాలితుడు
హవిర్ధానుడు(ధిషణ)
ప్రాచీన బర్హిసుడు(సవర్ణ)
శుక్రుడు
గయుడు
కృష్ణ
వ్రజుడు
అజినుడు

ప్రియవ్రతుడు (బర్హిష్మతి)

1.అగ్నీధ్రుడు (పూర్వచిత్తి)
  - 1.నాభి(మేరుదేవి)
    - రుషభుడు
      - జయంతి(చూ.పే.477)
  - 2.కింపురుషుడు(ప్రతిరూప)
  - 3.హరి(ఉగ్రదంష్ట్రి)
  - 4.ఇలావృతుడు(లత)
  - 5.రమ్యకుడు(రమ్య)
  - 6.హిరణ్మయుడు(శ్యామ)
  - 7.కురువు(నారి)
  - 8.భద్రాశ్వుడు(భద్ర)
  - 9.కేతుమాల(దేవావీధి)

2.ఇధ్మ జిహ్వుడు

3.యజ్ఞబాహువు

4.మహావీరుడు

5.హిరణ్య రేతసుడు

6.ఘృతప్రస్థుడు

7.సవనుడు

8. మేధాతిధి

9.వీతిహోత్రుడు

10.కవి

11.ఊర్జస్వతి(శుక్రుడు)
  - దేవయాని(యయాతి)


12.ఉత్తముడు


13.తామసుడు

14.రైవతుడు

జయంతి

1.కరభాజనుడు
2.చమసుడు
3.ద్రవిడుడు
4.అవిర్హోత్రుడు
5.పిప్పలాయనుడు
6.ప్రబుద్ధుడు
7.అంతరిక్షుడు
8.హరి
9.కవి
10.కీకటుడు
11.వికటుడు
12.విదర్భుడు
13.ఇంద్రస్పృక్
14.భద్రసేనుడు
15.కేతువు
16.మలయుడు
17.ఆర్యావర్తుడు
18.ఇలావృతుడు
19.కుశవర్తుడు
20.భరతుడు





కశ్యపుడు (ఇతడి సంతానాన్ని కాశ్యపులంటారు)

(భార్యలు)

1.అదితి
2.దితి *
3.దనువు
4.కాళిక
5.తామ్ర
6.క్రోధవశ } (చూ.పే.479)
7.మను(మానవులు)
8.అనల(వృక్షాదులు)
9.అరిష్ట
10.ఖశ
11.సురభి
12.ఇర
13.సురస

1.అదితి:

ద్వాదశాదిత్యులు	అష్టవసువులు	ఏకాదశరుద్రులు
1.ధాత	1.ధరుడు	1.అజైకపాత్తు
2.అర్యముడు	2.ధ్రువుడు	2.అహిర్బుధన్యుడు
3.మిత్రుడు	3.సోముడు	3.విరూపాక్షుడు
4.శక్రుడు	4.అహసుడు	4.సురేశ్వరుడు
5.వరుణుడు	5.అనిలుడు	5.జయంతుడు
6.అంశ	6.ప్రత్యూషుడు	6.బహురూపుడు
7.భగుడు	7.ప్రభాసుడు	7.అపరాజితుడు
8.వివస్వానుడు	8.అనలుడు	8.సావిత్రుడు
9.పూషుడు		9.త్ర్యంబకుడు
10.సవితుడు		10.వైవస్వతుడు
11.త్వష్ట		11.హరుడు
12.విష్ణువు		

* కశ్యపుడు (దితి)

- శూరపద్ముడు (మదుమతి)
  - దనుకోపుడు
    - అగ్నిముఖుడు
      - వజ్రబాహువు
        - హిరణ్యకుడు
- సింహవక్త్రుడు (విభూతి)
  - మహాశూరుడు
- వజ్రాంగుడు (వరాంగి)
  - తారకాసురుడు
- గోముఖుడు
- హిరణ్యాక్షుడు
  - శంబరుడు
    - శకుని
      - ద్విమూర్ధనుడు
        - శంకువు
          - అశ్వుడు
- హిరణ్యకశిపుడు
  - అనుహ్లాదుడు
    - హ్రాదుడు
      - సంహ్రాదుడు
        - ఆయుష్మానుడు
        - శిబి
        - బాష్కలుడు
      - ప్రహ్లాదుడు
        - విరోచనుడు
          - మహాబలి
            - బాణుడు
              - నివాతకవచులు (వీరిసంఖ్య మూడు కోట్లు)
- సింహిక (విప్రచిత్తి)
  - రాహువు
  - కేతువు
- అజాముఖి

కశ్యపుడు(దనువు)
|
మయుడు
(భా)హేమ — మాయావి — దుందుభి
(భా)మధుర — మండోదరి

కశ్యపుడు(కాళిక)
|
నరకుడు
|
కాలకుడు

కశ్యపుడు (తామ్ర)
|
క్రౌంచి — గుడ్లగూబలు
భాసి — భాసులు
శ్యేని — గద్దలు
ధృతరాష్ట్రి — హంసలు
శుకి — నత — వినత
వినత — అరుణుడు, గరుడుడు
సంపాతి, జటాయువు, బలి, సుగ్రీవుడు

కశ్యపుడు (క్రోధవశ)
|
1.మృగికి జంతువులు
2.మృగమందకు రుక్ష, సృమర, చమరాలు
3.హరికి సింహాలు, కోతులు పుట్టాయి.
4.భద్రమతకు ఐరావతి, (ఈమెకు ఐరావతం)
5.మాతంగికి ఏనుగులు
6.శార్దూలికి పులులు, చిరుతపులులు
7.శ్వేతకు అష్టదిగ్గజాలు పుట్టాయి.
8.సురభికి రోహిణి, గంధర్వి; వీటికి మళ్లీ క్రమంగా పశువులు, గుర్రాలు పుట్టాయి
9.సురసకు నాగులు
10.కద్రువకు పాకే జంతు జాలమంతా పుట్టింది.